

ఉపనిషత్ కల్పతరువు

108 ఉపనిషత్తులు సంపూర్ణముగా సమగ్రముగా
మూలమంత్రములతో తాత్పర్యములతో 3 సంపుటములు

తృతీయ సంపుటము

ప్రార్థనాగాన ప్రచార సంఘము

ఉపనిషత్ కల్పతరువు

(108 ఉపనిషత్తులు సంపూర్ణముగా సమగ్రముగా
మూల మంత్రములతో తాత్పర్యములతో - 3 సంపుటములు)

— వర్ధతాం బ్రహ్మ విద్యాచ లోకేభ్యః సుఖమేధతామ్ —

తృతీయ సంపుటము




ప్రధానాచార్యులు :
విద్వాన్ గట్టి సత్యనారాయణ గుప్త

ప్రార్థనాగాన ప్రచార సంఘము
23 - 27 - 19 రాణాప్రతాప్ వీధి
సత్యనారాయణపురం
విజయవాడ-520 011

(ఈ గ్రంథములోని ఉపనిషత్తులన్నియు పండితులచే పరిష్కరింపబడినవి)

సంగ్రాహకులు :
విద్వాన్ గట్టె సత్యనారాయణ గుప్త
ప్రధానాచార్యులు : ప్రార్థనాగాన ప్రచారసంఘము



ప్రార్థనాగాన ప్రచారసంఘము
23-27-19 రాజాప్రతాప్ వీధి
సత్యనారాయణపురం - విజయవాడ - 520 011

మహాయంత్రములు, చక్రములు మున్నగు శాస్త్రీయ చిత్రపటములు చివర పేజీలలో చూడగలరు.

PUBLISHED BY :
విద్వాన్ గట్టె సత్యనారాయణ గుప్త

విషయసూచిక

ఇంతకు పూర్వము ఉపనిషత్తులకు ప్రసిద్ధముగా తెలుగులో తాత్పర్యములను, వ్యాఖ్యానములను, రచించియున్న మహాత్ములు, మహాపండితులు :

1. శ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారు, 2. జగద్గురు శ్రీ బోధానందమహర్షులువారు, 3. శ్రీ విఠలదేవుని సుందరశర్మగారు, 4. శ్రీవిద్యా ప్రకాశానందగిరి స్వాములువారు, 5. శ్రీసత్యానందమహర్షులువారు, 6. శ్రీ కల్యాణానంద భారతీమాంతాచార్య మహాస్వాములువారు, 7. శ్రీ నిర్వికల్పానంద స్వాములువారు, 8. శ్రీపోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, 9. శ్రీసోమయాజుల వేంకట శివశాస్త్రిగారు, 10. శ్రీవారణాశి గంగాధరశాస్త్రిగారు, 11. శ్రీ చదలవాడ సుందరరామ శాస్త్రులుగారు, 12. శ్రీ పాలావజ్ఝుల శ్రీరామశర్మగారు, 13. శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రి గారు, 14. Dr. W. రాధాకృష్ణయ్యగారు, 15. శ్రీ పండిత గోపదేవ్‌గారు, 16. పూజ్యపాదులు శ్రీ రామకృష్ణానంద స్వాములువారు, 17. మహర్షి శ్రీ మళయాల స్వాములువారు, 18. శ్రీ శంకరానందగిరిస్వాములువారు, 19. శ్రీపుల్లెల శ్రీరామచంద్రుడుగారు, 20. బ్రహ్మశ్రీ నోరి శ్రీనాథ వేంకట సోమయాజులుగారు, 21. శ్రీ శుద్ధచైతన్య స్వాములువారు, 22. తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M.A:Phd., గారు, 23. సాహిత్య సుధాకర, సాహిత్య శిరోమణి శ్రీ శివచరణముగారు, 24. మహామండలేశ్వర్ శ్రీరామశరణ్ శ్రీ కుందుర్తి వేంకట నరసయ్యగారు, 25. శ్రీ శంకరానందగిరి స్వాములు (గంజిగుంట) వారు, 26. పూజ్యపాద శ్రీ శారదా ప్రియానంద స్వామినివారు, 27. శ్రీ సుందర చైతన్యానందస్వాములువారు.

(ఉపనిషత్తులను బహుకాలము పఠించి ప్రార్థనాగాన సంఘములకు ఎనలేని సేవను చేసియున్న కీ॥శే॥ దివ్యశ్రీ బొట్టుముత్తు వెంకట సుబ్బారావు అడ్వకేట్ (యలమంచిలి)గారికి కృతజ్ఞతా నమస్కారములను సమర్పించు కొనుచున్నాను.)

తైత్తిరీయోపనిషత్తునకు, బృహదారణ్యకోపనిషత్తునకు అర్థతాత్పర్య వ్యాఖ్యానములను రచించిన మహాత్ములలో అగ్రగణ్యులు, మహాపండితులు దివ్యశ్రీ సోమయాజుల వేంకట శివశాస్త్రి గారు; శ్రీ వేంకట శివశాస్త్రిగారు బ్రహ్మవిద్యా జిజ్ఞాసువులకు అమృతభిక్షను పెట్టియున్నారు.

ఉపనిషత్తులకు ఆంగ్లభాషలో వ్యాఖ్యానములను (Commentaries) రచించియున్న మహాత్ములు

1) Professor Sri V. M. Bedekar, 2) Professor Sri J. B. Palsula, 3) Schopen Hauer. 4) Sri Swamy Swahananda, 5) Robert Ernest Hume (New yark) 6) Paul Dewssen, 7) Sri Swamy Vimalananda.

పైన తెలిపియున్న మాన్య మహాత్ములందరికి భక్తిపూర్వక సాష్టాంగ ప్రణామములను సమర్పించు కొనుచున్నాను.

—గట్టి సత్యనారాయణ గుప్త

(ఈ ఉపనిషత్ కల్పతరువు గ్రంథమును 3 సంపుటములలో ప్రచురించియున్నాము)

ప్రథమ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు:-

1. ఈశావాస్య, 2. కేనోపనిషత్, 3. కఠోపనిషత్, 4. ప్రశ్నోపనిషత్, 5. ముండకోపనిషత్, 6. మాండూక్య, 7. తైత్తిరీయ, 8. ఐతరేయోపనిషత్ 9. ఛాందోగ్య, 10. బృహదారణ్యక, 11. బ్రహ్మోపనిషత్, 12. కైవల్య, 13. జాబాలోపనిషత్, 14. శ్వేతాశ్వతర, 15. హంసోపనిషత్, 16. ఆరుణిక, 17. గర్భోపనిషత్, 18. నారాయణ. 19. పరమహంస, 20. అమృతబిందు, 21. అమృతనాద, 22. అథర్వశిర, 23. అథర్వశిఖ, 24. మైత్రాయణి 25. కౌషీతకిబ్రాహ్మణ.

ద్వితీయ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు:-

26. బృహజ్జాబాల, 27. నృసింహతాపిని (పూర్వతాపిని, ఉత్తరతాపిని) 28. కాలాగ్నిరుద్ర, 29. మైత్రేయోపనిషత్, 30. సుబాలోపనిషత్ 31. క్షురిక, 32. మంత్రిక, 33. సర్వసార, 34. నిరాలంబ, 35. శుకరహస్య, 36. వజ్రసూచి, 37. తేజోబిందు, 38. నాదబిందు, 39. ధ్యానబిందు, 40. బ్రహ్మవిద్య, 41. యోగతత్త్వ, 42. ఆత్మబోధోపనిషత్, 43. నారదపరివ్రాజక, 44. త్రిశిఖిబ్రాహ్మణ, 45. సీతోపనిషత్, 46. యోగచూడామణి, 47. నిర్వాణోపనిషత్, 48. మండల బ్రాహ్మణ, 49. దక్షిణామూర్తి, 50. శరభోపనిషత్, 51. స్కందోపనిషత్, 52. మహానారాయణ, 53. అద్వయతారక, 54. రామరహస్య, 55. రామతాపిని, (పూర్వతాపిని, ఉత్తరతాపిని) 56. వాసుదేవోపనిషత్, 57. ముద్గలోపనిషత్, 58. శాండిల్యోపనిషత్.

తృతీయ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు:-

59. పైంగలోపనిషత్, 60. భిక్షుకోపనిషత్, 61. మహోపనిషత్, 62. శారీరకోపనిషత్, 63. యోగశిఖోపనిషత్, 64. తురీయాతీత, 65. సన్న్యాస, 66. పరమహంస పరివ్రాజక, 67. అక్షమాలిక, 68. అవ్యక్తోపనిషత్, 69. ఏకాక్షర, 70. అన్నపూర్ణ, 71. సూర్యోపనిషత్, 72. అక్ష్యుపనిషత్, 73. అధ్యాత్మ, 74. కుండికోపనిషత్, 75. సావిత్రి, 76. ఆత్మోపనిషత్, 77. పాశుపతబ్రహ్మ, 78. పరబ్రహ్మ, 79. అవధూతోపనిషత్, 80. త్రిపురతాపిని, 81. శ్రీదేవ్యుపనిషత్, 82. త్రిపురోపనిషత్, 83. కఠరుద్ర, 84. భావనోపనిషత్, 85. రుద్రహృదయ, 86. యోగకుండలి, 87. భస్మజాబాల, 88. రుద్రాక్షజాబాల, 89. గణపతి, 90. దర్శనోపనిషత్, 91. తారసార, 92. మహావాక్య, 93. పంచబ్రహ్మ, 94. ప్రాణాగ్నిహోత్ర, 95. గోపాలతాపిని, 96. కృష్ణోపనిషత్, 97. యాజ్ఞవల్క్య, 98. వరాహోపనిషత్, 99. శాట్యాయనోపనిషత్, 100. హయగ్రీవ, 101. దత్తాత్రేయ, 102. గారుడోపనిషత్, 103. కలిసంతారణ, 104. జాబాలి, 105. సౌభాగ్యలక్ష్మి, 106. సరస్వతీరహస్య, 107. బహ్వృచ, 108. ముక్తికోపనిషత్.

1}

108 ఉపనిషత్తుల వివరములు

ఋగ్వేదీయములు - 11

1. ఐతరేయ 2. కౌషీతకిబ్రాహ్మణ 3. నాదబిందు 4. ఆత్మబోధ 5. నిర్వాణ 6. ముద్గల 7. అక్షమాలిక 8. త్రిపుర 9. సౌభాగ్యలక్ష్మి 10. సరస్వతీరహస్య 11. బహ్వృచ.

శుక్లయజుర్వేదీయములు - 19

1. ఈశావాస్య 2. బృహదారణ్యక 3. జాబాల 4. హంస 5. పరమహంస 6. సుబాల 7. మంత్రిక 8. నిరాలంబ 9. త్రిశిఖిబ్రాహ్మణ 10. మండలబ్రాహ్మణ 11. అద్వయతారక 12. పైంగల 13. భిక్షుక 14. తురీయాతీత 15. అధ్యాత్మ 16. తారసార 17. యాజ్ఞవల్క్య 18. శాట్యాయని 19. ముక్తిక.

కృష్ణయజుర్వేదీయములు - 31

1. కఠవల్లి 2. తైత్తిరీయ 3. బ్రహ్మ 4. కైవల్య 5. శ్వేతాశ్వతర 6. గర్భ 7. నారాయణ 8. అమృతబిందు 9. అమృతనాద 10. కాలాగ్నిరుద్ర 11. క్షురిక 12. సర్వసార 13. శుకరహస్య 14. తేజోబిందు 15. ధ్యానబిందు 16. బ్రహ్మవిద్య 17. యోగతత్త్వ 18. దక్షిణామూర్తి 19. స్కంద 20. శారీరక 21. యోగశిఖ 22. ఏకాక్షర 23. అక్షి 24. అవధూత 25. కఠశ్రుతి 26. హృదయ 27. యోగకుండలినీ 28. పంచబ్రహ్మ 29. ప్రాణాగ్నిహోత్ర 30. వరాహ 31. కలిసంతారణ.

సామవేదీయములు - 16

1. కేన 2. ఛాందోగ్య 3. ఆరుణిక 4. మైత్రాయణి 5. మైత్రేయ 6. వజ్రసూచిక 7. యోగచూడామణి 8. వాసుదేవ 9. మహత్ 10. సన్న్యాస 11. అవ్యక్త 12. కుండిక 13. సావిత్రి 14. రుద్రాక్షజాబాల 15. దర్శన 16. జాబాలి.

అథర్వణ వేదీయములు - 31

1. ప్రశ్న 2. ముండక 3. మాండూక్య 4. అథర్వశిర 5. అథర్వశిఖ 6. బృహజ్జాబాల 7. నృసింహతాపిని 8. నారద పరివ్రాజక 9. సీత 10. శరభ 11. మహానారాయణ 12. రామరహస్య 13. రామతాపిని 14. శాండిల్య 15. పరమహంసపరివ్రాజక 16. అన్నపూర్ణ 17. సూర్య 18. ఆత్మ 19. పాశుపతబ్రహ్మ 20. పరబ్రహ్మ 21. త్రిపురతాపిని 22. దేవి 23. భావన 24. భస్మజాబాల 25. గణపతి 26. మహావాక్య 27. గోపాలతాపిని 28. కృష్ణ 29. హయగ్రీవ 30. దత్తాత్రేయ 31. గరుడ.

(నిర్ణయ సాగర్ ప్రెస్ బొంబాయివారు ప్రచురించిన శుద్ధప్రతి ప్రకారము ముక్తికోపనిషత్తులో ఈ వివరములు కలవు)

మహత్తరమైన ఉపనిషత్తులు నాలుగు వేదములలోను కలిపి 1180 (ఋగ్వేదములో 21, యజుర్వేదములో 109, సామవేదములో 1000, అథర్వణ వేదములో 50) ఉన్నవి. వానిలో నుండి శ్రీరామచంద్రమూర్తి తన ముఖ్యభక్తుడును, శిష్యుడునుఅగు హనుమంతునికి 108 ఏరి ఉపదేశించి నాడనియు, అందుచేత ఆ 108 ఉపనిషత్తులు ఇప్పుడు అమలులో నున్నవనియు ప్రసిద్ధము. ఈ 108 లోను ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యకములను 10 యును ముఖ్యముగా పరిగణింపబడి త్రిమతాచార్యులచే రచింబడిన భాష్యములచే ప్రకాశించుచున్నవి.

ప్రతి ఉపనిషత్తులోను మామూలు వాక్యములకు తోడుగా కొన్ని మహావాక్యములు కలవు. 108 ఉపనిషత్తులలోనుండి శ్రీరామచంద్రమూర్తి తన పట్టాభిషేకములో తనకు మహోపకారముగావించిన హనుమంతునికి 108 మహావాక్యములను ఏరి ఒక మాలగా ఉపదేశించి ఇచ్చినాడు అని ఒక గాథ కలదు. 108 ఉపనిషత్తులలోనుండి 108 మహావాక్యములు సుప్రసిద్ధములు.

సన్న్యాసమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. ఆరుణికోపనిషత్ 2. సన్న్యాసోపనిషత్ 3. కఠోపనిషత్ 4. కుండికోపనిషత్ 5. పరమహంసోపనిషత్ 6. మైత్రేయోపనిషత్ 7. బ్రహ్మోపనిషత్ 8. జాబాలోపనిషత్ 9. నారదపరివ్రాజకోపనిషత్ 10. నిర్వాణోపనిషత్ 11. భిక్షుకోపనిషత్ 12. తురీయాతీతోపనిషత్ 13. పరమహంసపరివ్రాజకోపనిషత్ 14. పరబ్రహ్మోపనిషత్ 15. అవధూతోపనిషత్ 16. యాజ్ఞవల్క్యోపనిషత్ 17. శాట్యాయనీయోపనిషత్.

యోగవిద్యలను ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అద్వయతారకోపనిషత్ 2. అమృతనాదోపనిషత్ 3. క్షురికోపనిషత్ 4. తేజో బిందూపనిషత్ 5. త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్ 6. దర్శనోపనిషత్ 7. ధ్యానబిందూపనిషత్ 8. నాదబిందూపనిషత్ 9. బ్రహ్మవిద్యోపనిషత్ 10. మండలబ్రాహ్మణోపనిషత్ 11. యోగ కుండల్యుపనిషత్ 12. యోగచూడామణ్యుపనిషత్ 13. యోగతత్త్వోపనిషత్ 14. యోగ శిఖోపనిషత్ 15. వరాహోపనిషత్ 16. శాండిల్యోపనిషత్ 17. హంసోపనిషత్.

వేదాంత విజ్ఞానమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అక్ష్యుపనిషత్ 2. అధ్యాత్మోపనిషత్ 3. అన్నపూర్ణోపనిషత్ 4. ఆత్మోపనిషత్ 5. ఆత్మబోధోపనిషత్ 6. ఏకాక్షరోపనిషత్ 7. కౌషీతకి బ్రాహ్మణోపనిషత్ 8. గర్భోపనిషత్ 9. నిరాలంబోపనిషత్ 10. పైంగలోపనిషత్ 11. ప్రాణాగ్నిహోత్రోపనిషత్ 12. మంత్రి కోపనిషత్ 13. మహోపనిషత్ 14. ముక్తికోపనిషత్ 15. ముద్గలోపనిషత్ 16. మైత్రా యణ్యుపనిషత్ 17. వజ్రసూచికోపనిషత్ 18. శుకరహస్యోపనిషత్ 19. సర్వసారోపనిషత్ 20. సావిత్ర్యుపనిషత్ 21. సుబాలోపనిషత్ 22. సూర్యోపనిషత్ 23. స్కందోపనిషత్ 24. శారీరకోపనిషత్.

వైష్ణవ సిద్ధాంతమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అవ్యక్తోపనిషత్ 2. కలిసంతారణోపనిషత్ 3. కృష్ణోపనిషత్ 4. గారుడోపనిషత్ 5. గోపాలతాపిన్యుపనిషత్ 6. తారసారోపనిషత్ 7. మహానారాయణోపనిషత్ 8. దత్తాత్రేయో పనిషత్ 9. నారాయణోపనిషత్ 10. నృసింహతాపిన్యుపనిషత్ 11. రామతాపిన్యుపనిషత్ 12. రామరహస్యోపనిషత్ 13. వాసుదేవోపనిషత్ 14. హయగ్రీవోపనిషత్.

శైవసిద్ధాంతమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. అక్షమాలికోపనిషత్ 2. అథర్వశిరోపనిషత్ 3. కాలాగ్నిరుద్రోపనిషత్ 4. అథర్వశిఖోపనిషత్ 5. కైవల్యోపనిషత్ 6. గణపత్యుపనిషత్ 7. జాబాల్యుపనిషత్ 8. దక్షిణామూర్త్యుపనిషత్ 9. పంచబ్రహ్మోపనిషత్ 10. బృహజ్జాబాలోపనిషత్ 11. భస్మ జాబాలోపనిషత్ 12. రుద్రాక్షజాబాలోపనిత్ 13. శరభోపనిషత్ 14. శ్వేతాశ్వతరోపనిషత్ 15. రుద్రహృదయోపనిషత్తు.

శక్తి (దేవీ) సిద్ధాంతమును ప్రధానముగా బోధించిన ఉపనిషత్తులు :-

1. త్రిపురోపనిషత్ 2. త్రిపురతాపిన్యుపనిషత్ 3. దేవ్యుపనిషత్ 4. బహ్వృచో పనిషత్ 5. భావనోపనిషత్ 6. సరస్వతీ రహస్యోపనిషత్ 7. సీతోపనిషత్ 8. సౌభాగ్య లక్ష్మ్యుపనిషత్.

ఉపనిషత్తుల పంచశాంతి మంత్రములు

(ఈ క్రింద తెలుపబడిన శాంతిమంత్రములను ఆయా ఉపనిషత్తులయొక్క ప్రారంభమందును, సమాప్తమందును విధిగా పఠించవలెను.)

1. ఋగ్వేదాంతర్గతమైన (ఐతరేయాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా-మనో మే వాచి ప్రతిష్ఠితం, ఆవి రావీ ర్మ ఏధి, వేదస్య మ ఆణీ స్థః-శ్రుతం మే మా ప్రహాసీః అనేనాధీతేన అహోరాత్రాన్ సందధామి - ఋతం వదిష్యామి - సత్యం వదిష్యామి - తన్మా మవతు - తద్వక్తార మవతు - అవతుమాం అవతువక్తారం. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం - వాక్ - మే - మనసి - ప్రతిష్ఠితా - మనో - మే - వాచి - ప్రతిష్ఠితం - ఆవిః - ఆవీః - మే - ఏధి - వేదస్య - మే - ఆణీ - స్థః - శ్రుతం - మే - మా - ప్రహాసీః - అనేన - అధీతేన - అహోరాత్రాన్ - సందధామి - ఋతం - వదిష్యామి - సత్యం - వదిష్యామి - తత్ - మాం - అవతు - తత్ - వక్తారం - అవతు - అవతు - మాం - అవతు - వక్తారం.

తా :- నాయొక్కవాక్కు నిరంతరము మనస్సునందు స్థిరమగునుగాక ! నాయొక్క మనస్సు వాక్కునందు నెలకొని యుండుగాక ! ఓ జ్యోతిస్వరూపమైన పరమాత్మా! నా అజ్ఞానమును పోగొట్టి (జ్ఞాన) ప్రకాశము కలుగునట్లను గ్రహింపుము. ఓ మనోవాక్కులారా! నాకు విజ్ఞానము నొసంగుటకు సమర్థులగుదురుగాక । నాచే వినబడిన గ్రంథమును దాని అర్థమును మఱువకయుందునుగాక! అధ్యయనముచేసి మరువకయుండు గ్రంథమును నేను రాత్రింబవళ్ళు అనుసంధానము చేయుదునుగాక ! యథార్థవస్తువగు పరమాత్మను గూర్చి తెలిసికొందును. వాచికసత్యమును, మానసిక సత్యమును వచించెదను. ఆ పరమాత్మ నన్ను రక్షించుగాక! నా గురువును రక్షించుగాక! త్రివిధతాపములను శాంతింపజేయునుగాక!

2. శుక్లయజుర్వేదాంతర్గతమైన(ఈశావాస్యాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం పూర్ణ మదః పూర్ణ మిదం, పూర్ణా త్పూర్ణ ముదచ్యతే।
పూర్ణ స్య పూర్ణ మాదాయ, పూర్ణమే వావశిష్యతే॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం - పూర్ణం - అదః - పూర్ణం - ఇదం - పూర్ణాత్ - పూర్ణం - ఉదచ్యతే - పూర్ణస్య - పూర్ణం - ఆదాయ - పూర్ణం - ఏవ - అవశిష్యతే.

తా :- ఆ బ్రహ్మము పూర్ణమైనది ఈ జీవజగత్తుగూడ (అధిష్ఠానదృష్టిచే) పూర్ణమైనది. ఆ పూర్ణ వస్తువు నుండి యీ పూర్ణవస్తువు వచ్చినది ఈ పూర్ణవస్తువు (జ్ఞానముచే) పూర్ణత్వమును గ్రహించి ఆ పూర్ణవస్తువుగనే శేషించును త్రివిధతాపములును శాంతింపబడును గాక !

3. కృష్ణయజుర్వేదాంతర్గతమైన (కఠ, తైత్తిరీయాది) ఉపనిషత్తులకు శాంతి మంత్రములు:-

ఓం- సహ నావవతు-సహ నౌ భునక్తు- సహవీర్యం కరవావహై-
తేజస్వి నావధీత మస్తు-మా విద్విషావహై॥ ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః॥

పదవిభాగము :- ఓం - సహ - నౌ - అవతు - సహ - నౌ - భునక్తు - సహ - వీర్యం - కరవావ హై - తేజస్వి - నౌ - అధీతం - అస్తు - మా విద్విషావహై

తా :- (గురు శిష్యులమగు) మమ్ము ఆ పరమాత్మ రక్షించుగాక మాకు పోషణమును కలుగజేయునుగాక! మేము కలిసి విద్యకు సామర్థ్యమును కలుగజేయుదముగాక మా చదివిన విద్య తేజస్వంతమగుగాక మేము పరస్పరము ద్వేషింపక యుందుముగాక ! త్రివిధతాపములు శాంతింపబడునుగాక

ఓం-శం నో మిత్ర శ్శం వరుణః శం నో భవ త్వర్యమా శం స ఇంద్రో బృహస్పతిః శం నో విష్ణు రురుక్రమః నమో బ్రహ్మణే। నమస్తే వాయో। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి। ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి తన్మా మవతు తద్వక్తార మవతు। అవతు మామ్। అవతు వక్తారమ్। ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

పదవిభాగము : ఓం - శం - నః - మిత్రః - శం - వరుణః - శం - నః - భవతు - అర్యమా - శం - నః - ఇంద్రః - బృహస్పతిః - శం - నః - విష్ణుః - ఉరుక్రమః - నమః - బ్రహ్మణే - నమః - తే - వాయో - త్వం - ఏవ - ప్రత్యక్షం - బ్రహ్మ - అసి - త్వాం - ఏవ - ప్రత్యక్ష్యం - బ్రహ్మ - వదిష్యామి - ఋతం - వదిష్యామి - సత్యం - వదిష్యామి - తత్ - మాం - అవతు - తత్ - వక్తారం - అవతు - అవతు - మాం - అవతు - వక్తారం

తా :- మిత్రుడును వరుణుడును, అర్యముడును, ఇంద్రుడును బృహస్పతియును, విష్ణువును - వీరలు క్రమముగా ప్రాణమునందును అపానమునందును నేత్రమునందును, బలమునందును, వాగ్బుద్ధులయందును, పాదముల యందును బ్రహ్మవిద్యా శ్రవణధారణ సమర్థమగునటుల మాకు అనుకూలము చేయుదురుగాక పరబ్రహ్మమా! నమస్కారము వాయుదేవా నీకు నమస్కారము నీవే ప్రత్యక్ష బ్రహ్మముగా నుంటివి (మమ్మాటికి) నీవే ప్రత్యక్ష బ్రహ్మగా చెప్పుచున్నాను అప్రయత్న సత్యముగా వచ్చు వాక్యరూపముగా (నిన్నే) చెప్పుచున్నాను సత్యరూపమైన వాక్కుతో (నిన్నే) చెప్పుచున్నాను (ఆ నీవు) నన్ను రక్షించు వాడవుగా నగుదువు గాక ! (ఆ నీవు) ఆచార్యుని రక్షించు వాడవుగా నగుదువుగాక ! నన్ను కాపాడువాడవుగా అగుగాక (ఆ నీవు) వక్తను రక్షింమవాడవుగా నగుదువుగాక ! (ఓ ప్రణవ బ్రహ్మమా) ఆధ్యాత్మిక ఆధిభౌతిక, ఆధిదైవికములైన తాపత్రయములు (మాకు) శాంతింపబడును గాక !

4. సామవేదాంతర్గతమైన (ఛాందోగ్యాది) ఉపనిషత్తులకు శాంతి మంత్రము :-

ఓం అప్యాయన్తు మమాంగాని. వాక్ ప్రాణ శ్చక్షు శ్శ్రోత్ర మథో బల మిన్ద్రియాణిచ సర్వాణి; సర్వం బ్రహ్మౌపనిషదం; మాహం బ్రహ్మ నిరాకుర్యాం; మా మా బ్రహ్మ నిరాకరోత్; అనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు; తదాత్మని; నిరతే య ఉపనిషత్సు ధర్మాః తే మయిసన్తు తే మయిసన్తు. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం అప్యాయన్తు - మమ - అంగాని - వాక్ - ప్రాణః - చక్షుః - శ్రోత్రం - అథో - బలం - ఇంద్రియాణి - చ - సర్వాణి - సర్వం - బ్రహ్మ - ఔపనిషదం - మా - అహం - బ్రహ్మ - నిరాకుర్యాం - మా - మా - బ్రహ్మ - నిరాకరోత్ - అనిరాకరణం - అస్తు - అనిరాకరణం - మే - అస్తు - తత్ - ఆత్మని - నిరతే - యే - ఉపనిషత్సు - ధర్మాః - తే - మయి సన్తు - తే మయి సన్తు.

తా :- ఉపనిషత్తులచే ప్రబోధింపబడిన బ్రహ్మము, నాయొక్క అంగములు వాక్కు నేత్రములు శ్రోత్రములు ప్రాణములు, బలము, ఇంద్రియములు మొదలగువానిని రక్షించుగాక ! బ్రహ్మము నన్ను నిరాదరణచేయక యుండును గాక ! నేను బ్రహ్మమును నిరాదరణ చేయకుండునట్లు అనుగ్రహించుగాక ! నా విషయమున బ్రహ్మమునకు ఆదరము కలుగుగాక ! నేను ఆత్మజ్ఞాన నిరతుడనై యుండునుగాక ! ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు నాలో స్థిరపడి యుండును గాక ! త్రివిధతాపములును శాంతింపబడునుగాక !

5. అథర్వణ వేదాంతర్గతమైన (మాండూక్యాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః, భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః, స్థిరై రంగై స్తుష్టువాగ్ంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః। స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః। స్వస్తి నః పూషా విశ్వవేదాః, స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతి ర్దదాతు। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం - భద్రం కర్ణేభిః - శ్రుణుయామ - దేవాః - భద్రం - పశ్యేమ - అక్షభిః - యజత్రాః - స్థిరైః - అంగైః - తుష్టువాగ్ంసః - తనూభిః - వ్యశేమ - దేవహితం - యత్ - ఆయుః - స్వస్తి - నః - ఇంద్రః - వృద్ధశ్రవాః - స్వస్తి - నః - పూషా - విశ్వ వేదాః - స్వస్తి - నః - తార్క్ష్యః - అరిష్టనేమిః - స్వస్తి - నః - బృహస్పతిః - దదాతు.

తా :- దేవతలారా ! మేము (జ్ఞాన) ప్రకాశ యుక్తులమై శుభమైన దానినే చెవులతో విందుముగాక ! యజన శీలురమైయుండి శుభమునే కన్నులతో చూతుము గాక ! బలమైన అవయవాలతో ఆరోగ్యముగా ఉండి మిమ్ము స్తుతించుచు మాకు విధించిన ఆయుష్కాలము వరకు జీవించెదముగాక ! పురాతనుడు ప్రసిద్ధుడు, అధికకీర్తి గలవాడు అయిన ఇంద్రుడు, సర్వమును తెలిసిన సూర్యుడు (పూషా), మిక్కిలి వేగముగల వాయుదేవుడు, మాలోని ఆధ్యాత్మిక సంపదను రక్షించు బృహస్పతి, వీరందరు మాకు విషయమును గ్రహించగల బుద్ధి కౌశల్యమును, వాటిని అనుసరించగల హృదయధైర్యమును ఇచ్చి అనుగ్రహింతురుగాక ! త్రివిధతాపములు శాంతింపబడునుగాక !

108 ఉపనిషత్తులలో నిగూఢముగానున్న మహావాక్యనక్షత్రమాల

1. ఈశావాస్యమిదం సర్వం (ఈశ) 2. మనస్తత్ర లయం యాతి తద్విష్ణోః పరమం పదం (నాదబిందు) 3. ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ (ఐతరేయ) 4. సర్వం ఖల్విదం బ్రహ్మ (ఛాందోగ్య) 5. ఏకోదేవస్సర్వ భూతేషు గూఢః (కైవల్య) 6. మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః (అమృతబిందు) 7. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ, ఓమిత్యేతేన రేచయేత్ (అమృతనాద) 8. చిత్తమేవహి సంసారం (మైత్రాయణి) 9. యస్మిన్సర్వమిదం ప్రోతం బ్రహ్మ స్థావర జంగమం (మంత్రిక) 10. బ్రహ్మైవాహం సర్వ వేదాంత వేద్యం (సర్వసార) 11. ప్రజ్ఞానం బ్రహ్మ (ఐతరేయ) 12. తత్త్వమసి (ఛాందోగ్య) 13. అహంబ్రహ్మాఽస్మి (బృహదారణ్యక) 14. అయమాత్మాబ్రహ్మ (మాండూక్య) 15. ఏకమేవాఽద్వితీయం సన్నామరూపవివర్జితమ్ (శుకరహస్య) 16. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ధ్యేయం సర్వముముక్షుభిః (ధ్యానబిందు) 17. సోఽహం చిన్మాత్రమేవేతి చిన్తనం ధ్యానముచ్యతే (త్రిశిఖిబ్రాహ్మణ) 18. యావత్ దృష్టిః భ్రువోర్మధ్యే తావత్కాలం భయం కుతః? (యోగచూడామణి) 19. బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా (శరభ) 20. ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ (పైంగల) 21. అహం సచ్చిత్పరానంద బ్రహ్మైవాఽస్మి (మహోపనిషత్) 22. సఏష సర్వభూతాన్తరాత్మా (అధ్యాత్మ) 23. త్యాగేనైకే అమృతత్వమానశుః (అవధూత) 24. బ్రహ్మవిదాప్నోతిపరం (భస్మజాబాల) 25. హరేరామ హరేరామ రామరామ హరేహరే। హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరే హరే॥ (కలిసంతారణ) 26. అస్తిభాతిప్రియం రూపం నామచేత్యంశపంచకమ్ (సరస్వతీరహస్య) 27. అశబ్దమస్పర్శమరూప మవ్యయం తథాఽరసం నిత్యమగంధ వచ్చయత్ (ముక్తిక)

పైఙ్గలోపనిషత్ - 59

(శుక్లయజుర్వేదాంతర్గతము)(శుక్లయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ 1063చూడుము)

శ్లో॥ పైంగలోపనిషద్వేద్యం పరమానంద విగ్రహమ్।
పరితః కలయే రామం పరమాక్షరవైభవమ్॥

ప్రథమోఽధ్యాయః

మం. శ్లో॥ అథాహ పైఙ్గలో యాజ్ఞవల్క్య ముపసమేత్య ద్వాదశవర్ష శుశ్రూషా పూర్వకం పరమరహస్య కైవల్య మనుబ్రూహీతి పప్రచ్ఛ [1]

తా:- పైంగలుడనుముని, యాజ్ఞవల్క్యమునీంద్రుని దగ్గరకుపోయి 12 సంవత్సరములు గురు శుశ్రూష చేసెను. ఆ పిమ్మట నొకసారి యాజ్ఞవల్క్యమునీంద్రుని సమీపించి యీ రీతిగా ప్రశ్నించెను, "గురుదేవా! పరమ రహస్యమగు కైవల్యము (జీవబ్రహ్మైక్యము)ను గురించి బోధించుము" అని.

మం.శ్లో॥ స హోవాచ యాజ్ఞ వల్క్యః, సదేవ సౌమ్యేదమగ్ర ఆసీత్, తం నిత్య ముక్త మవిక్రియం సత్యజ్ఞానాఽనందం పరిపూర్ణం సనాతన మేకమేవాఽద్వితీయం బ్రహ్మ, తస్మి న్మరు శుక్తికా స్థాణు స్ఫటికాదౌ జల రౌప్య పురుష రేఖాదివ ల్లోహిత శుక్ల కృష్ణ గుణ మయీ గుణసా మ్యాఽనిర్వాచ్యా మూలప్రకృతిరాసీత్, తత్ప్రతిబింబితం యత్తత్సాక్షి చైతన్య మాసీత్, సా పున ర్వికృతిం ప్రాప్య సత్వోద్రి క్తాఽవ్యక్తాఽఖ్యావరణశక్తిరాసీత్, తత్ప్రతిబిమ్బం యత్తదీశ్వరచైతన్య మాసీత్ [2]

తా:- ఆ యాజ్ఞవల్క్యముని ఈ విధంగా చెప్పెను. ఓ సౌమ్యా! (పైంగలా) ఈయనంత సృష్టికి పూర్వము పరమాత్మ (సద్వస్తువు) ఒక్కడే యుండెను. ఆ సద్వస్తువు (ఆత్మ) నిత్యముక్తమైనది. వికారములేనిది. సత్యజ్ఞానానందమయమైనది. పరిపూర్ణమైనది. సనాతనముగానున్నది. ఏకముగానున్నది. అద్వితీయమైనది. అయ్యదియే పరబ్రహ్మము.— ఆ బ్రహ్మమునందు, మరుభూములయందు జలమువలెను. ముత్యపుచిప్పయందు వెండివలెను, స్థాణువు

(బెట్టు మోడు) నందు దొంగవానివలెను, స్ఫటికాదులయందు రేఖలు మున్నగువానివలెను. (తోచును), ఎరుపు తెలుపు నలుపుగల సమాన త్రిగుణములుగలిగి అనిర్వాచ్యమగు మూల ప్రకృతియుండెను. ఆ మూల ప్రకృతియందు ప్రతిబింబించిన పరబ్రహ్మమే సాక్షిచైతన్యముగానుండెను. ఆ మూలప్రకృతి మరల వికారము పొంది. సత్వగుణముచేత ఉద్రేకమునుపొంది "అవ్యక్తము" అనునామముగల ఆవరణశక్తిగానుండెను. ఆ యావరణశక్తియందు ప్రతిబింబించిన పరబ్రహ్మము "ఈశ్వర" చైతన్యమైయుండెను.

మం.శ్లో. స స్వాధీనమాయ స్సర్వజ్ఞః సృష్టి స్థితి లయానా మాదికర్తా జగదంకురరూపో భవతి, తస్మి న్విలీనం సకలం జగదావిర్భావయతి, ప్రాణికర్మవశాదేష పటో యద్వ త్ప్రసారితః, ప్రాణికర్మక్షయా త్పున స్తిరోభావయతి, తస్మి న్నేవాఽఖిలం విశ్వం సంకోచిత పటవ ద్వర్తతే, ఈశాఽధిష్ఠితావరణశక్తితో రజో ద్రిక్తా మహదాఽఖ్యా విక్షేపశక్తి రాసీత్, తత్ప్రతిబిమ్బితమ్, యత్త ద్ధిరణ్యగర్భచైతన్య మాసీత్, స మహత్తత్వా ఽభిమానీ స్పష్టా స్పష్ట వపు ర్భవతి [3]

తా:- అవ్యక్తమాయను స్వాధీనములో నుంచుకొనినవాడును, సర్వజ్ఞుడును నగు నా ఈశ్వరుడు, సృష్టి స్థితి లయములకు ఆదికర్తయగుచు జగదంకుర రూపుడుగానున్నాడు. ఆ ఈశ్వరుడు తనయందే విలీనమైయున్న సకల జగత్తులో అంతటా తానే ఆవిర్భవింపజేసియున్నాడు. ఈ ఈశ్వరుడే ప్రాణులకు సంబంధించిన స్వీయవాసనారూప కర్మముల ననుసరించి యీ జగత్తునంతయు ప్రసారింపజేయుచున్నాడు. ఆయా ప్రాణులకు సంబంధించిన సంస్కార రూపకర్మలు క్షీణించినప్పుడు, ఆ ప్రాణులను మరల తిరోభవింపజేయుచున్నాడు. ఆ ఈశ్వరునిలోనే యీ అఖిల విశ్వమును సంకోచిత వస్త్రమువలె దాగియున్నది - ఈశ్వరుడే అధిష్ఠానముగానున్న అపరశక్తినుండి రజోగుణముతో సుద్రిక్తమైన మహత్తు అను పేరుగల విక్షేపశక్తి యేర్పడెను. ఆ మహత్తునందు ప్రతిఫలించిన బ్రహ్మము హిరణ్యగర్భ చైతన్యముగా నుండెను. ఆ హిరణ్యగర్భుడు మహత్తత్వమునందు అభిమానము గలవాడై, స్పష్టమైనదియు, అస్పష్టమైనదియునగు శరీరమును ధరించియున్నాడు.

మం.శ్లో॥ హిరణ్యగర్భా ఽధిష్ఠిత విక్షేపశక్తి త స్తమో ద్రిక్తాఽహంకారాఽభిధా స్థూలశక్తి రాసీత్, తత్ప్రతిబిమ్బితమ్, యత్త ద్విరాట్చైతన్య మాసీత్, స తదభిమానీ స్పష్ట వపు స్సర్వస్థూల పాలకో విష్ణుః ప్రధానపురుషో భవతి, తస్మా దాత్మన ఆకాశ స్సమ్భూతః, ఆకాశా ద్వాయుః, వాయోరగ్నిః, అగ్నే రాపః, అద్భ్యః పృథివీ, తాని పఞ్చతన్మాత్రాణి త్రిగుణా భవంతి, స్రష్టుకామో జగద్యోని స్తమోగుణ మధిష్ఠాయ సూక్ష్మతన్మాత్రాణి భూతాని స్థూలీకర్తుం సోఽకామయత, సృష్టేః పరిమితాని భూతాన్యేకమేకం ద్విధా విధాయ పున

శ్చతుర్ధా కృత్వా స్వే స్వేతర ద్వితీయాంశైః పంచధా సంయోజ్య పంచీకృతభూతై రనంతకోటి బ్రహ్మాండాని తత్తదండోచిత చతుర్దశ భువనాని తత్తద్భువనోచిత గోళక స్థూలశరీరా ణ్యసృజత్ [4]

తా:- హిరణ్యగర్భునిచే అధిష్ఠింపబడిన మహత్తు (విక్షేపశక్తి) నుండి తమోగుణో ద్రిక్తమగు అహంకారము (స్థూలశక్తి) పుట్టెను. అట్టి అహంకారమునందు ప్రతిబింబించిన పరబ్రహ్మము, విరాట్ అను చైతన్యముగానుండెను. ఆ విరాట్టు దానియందు అభిమానముగలవాడై, సమస్తస్థూలదేహములను పరిపాలించువాడును, ప్రధాన పురుషుడుననగు శ్రీమహావిష్ణువుగా నున్నాడు. ఆ యాత్మ (విష్ణువు) నుండి సూక్ష్మాకాశభూతము పుట్టెను. ఆయాకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలము, జలమునుండి పృథివి పుట్టెను. సూక్ష్మభూతములుగానున్న ఈ పంచ తన్మాత్రలు త్రిగుణసహితముగా నున్నవి. సృష్టి సంకల్పము కలిగియున్న ఆ జగత్కర్త, తమోగుణము నధిష్ఠించి, సూక్ష్మ తన్మాత్రసహిత సూక్ష్మ (పంచ) భూతములను స్థూలభూతములుగా చేయవలెనని సంకల్పించెను. సృష్టికి పరిమితములైన సూక్ష్మపంచభూతములలో ఒక్కొక్కభూతమును రెండుభాగములుగా చేసెను. ప్రతి భూతములోనున్న ప్రథమ భాగమును విభజన చేయక, రెండవభాగమును 4 భాగములుగా విభజించెను. ఆ రీతిగా నాలుగుగా విభజించిన భూతభాగములలో నొక్కొక్క భాగమును ఆ భూతముయొక్క మొదటి అర్ధభాగములో చేర్చక, వేరుగానున్న 4 భూతములయొక్కయు (విభాగముకాని) మొదటిభాగములో కలిపి ప్రతిభూతమును ఐదేసి భాగములుగా పంచీకరించెను. పంచీకరణ పద్ధతి:- పృథివిని 2 భాగములుగాజేసి అందు మొదటిభాగమును విభజింపక, రెండవభాగమును 4భాగములుగనట్లు విభజింపవలెను. ఈ రీతిగా మిగిలిన నాలుగు భూతములనుగూడ విభాగింపవలెను. విభాగింపని భూమియొక్క అర్ధభాగమునందు, భూమియొక్క ద్వితీయాంశ భాగములను చేర్చక, జల తేజో వాయ్వాకాశముల భాగములను జేర్చవలెను, ఇట్లు పంచీకృతమగు భూమి-స్థూలభూతమగును. ఇట్లే మిగిలిన భూతములనుగూడ పంచీకరింపవలయును.

భూమి భాగము	= $\frac{1}{2}$
జలభాగము	= $\frac{1}{8}$
తేజోభాగము	= $\frac{1}{8}$
వాయుభాగము	= $\frac{1}{8}$
ఆకాశభాగము	= $\frac{1}{8}$
(భూమి భూతము, మొత్తము)	1

ఇది పృథ్వీభూత పంచీకరణము. ఇదేరీతిగా జల తేజో వాయ్వాకాశ పంచీకరణములను తెలియవలెను.

ఈ విధముగా పంచీకరింపబడిన భూతములతో, అనంతకోటి బ్రహ్మాండములను; ఆయా బ్రహ్మాండములకు దగిన 14 లోకములను, ఆయా లోకములకు దగిన గోళకస్థూలశరీరములను, సృష్టిచేసెను.

మం.శ్లో॥స పఞ్చభూతానాం రజోఽంశాంశ్చతుర్ధాకృత్వా భాగత్రయాత్పంచ వృత్త్యాఽత్మకం ప్రాణ మసృజత్, అథ తేషాం తుర్యభాగేన కర్మేంద్రియా ణ్యసృజత్, స తేషాం సత్వాఽంశం చతుర్ధా కృత్వా భాగత్రయ సమష్టితః పఞ్చవృత్యాఽత్మక మన్తఃకరణ మసృజత్, స తేషాం సత్వతురీయభాగేన జ్ఞానేన్ద్రియాణ్యసృజత్, సత్వ సమష్టిత ఇన్ద్రియ పాలకా నసృజత్, తాని సృష్టా న్యణ్డే ప్రాచిక్షిపత్, తదాజ్ఞయా సమష్ట్యణ్డం వ్యాప్య తా న్యతిష్ఠన్, తదాజ్ఞయాఽహఙ్కారసమన్వితో విరాట్సర్వస్థూలా న్యసృజత్, హిరణ్యగర్భ స్తదాజ్ఞయా సూక్ష్మా ణ్యపాలయత్ [5]

తా:- ఆ ఈశ్వరుడు పంచమహాభూతముల యొక్క రజోగుణభాగములను నాలుగు భాగములుగ చేసి, ఆ భాగములలో 3 భాగములనుండి ప్రాణశక్తిని సృష్టి చేసెను. తదుపరి ఆ పంచభూతములయొక్క 4వ భాగములతో 5 కర్మేంద్రియములను సృష్టిచేసెను. ఆ పిమ్మట ఆ ఈశ్వరుడు ఆ పంచభూతములయొక్క సత్వాంశములను 4 భాగములుగా చేసి, 3 భాగములవలన పంచవృత్త్యాత్మకమగు అంతఃకరణమును సృష్టిచేసెను. ఆ పిమ్మట ఈశ్వరుడు ఆ పంచభూతములయొక్క నాలుగవ సత్వభాగముతో జ్ఞానేంద్రియములను సృష్టిచేసెను. సత్వసమష్టివలన ఇంద్రియ పాలకులైన దేవతలను సృష్టిచేసెను. ఆ రీతిగా సృష్టింపబడిన ఇంద్రియాదులను అండము లోపల వ్యాపింపచేసెను. ఆ ఈశ్వరుని ఆజ్ఞతో సృష్టింపబడినవన్నియు అండమునంతటను పూర్తిగా వ్యాపించియున్నవి. ఆ ఈశ్వరుని ఆజ్ఞతో అహంకారసహిత విరాట్టు సమస్త స్థూలములను సృష్టిచేసెను. ఆ ఈశ్వరుని ఆజ్ఞతో హిరణ్యగర్భుడు సూక్ష్మభూతములను పరిపాలించెను.

మం.శ్లో॥ అణ్డస్థాని తాని తేన వినా స్పన్దితుం చేష్టితుం వా న శేకుః, తాని చేతనీకర్తుం సోఽకామయత, బ్రహ్మాండం బ్రహ్మరంధ్రాణి సమస్త వ్యష్టిమస్తకాని విదార్య తదేవాఽను ప్రావిశత్, తదా జడాన్యపి తాని చేతనవత్స్వస్వకర్మాణి చక్రిరే, సర్వజ్ఞేశో మాయాలేశ సమన్వితో వ్యష్టి దేహం ప్రవిశ్య తయామోహితో జీవత్వమగమత్, శరీరత్రయతాదా త్మ్యాత్ కర్తృ భోక్తృత్వతామగమత్, జాగ్రత్స్వప్న సుషుప్తి మూర్ఛా మరణ ధర్మ యుక్తో ఘటీయంత్రవ దుద్విగ్నో జాతో మృత ఇవ కులాలచక్రన్యాయేన పరిభ్రమతీతి [6]

తా:- అండస్థితములైన దేహేంద్రియాదులు, చైతన్యమూర్తియగు నీశ్వరుడు లేకుండ, స్పందన కలిగి యుండుటకు, పనిచేయుటకు సమర్థతలేనివిగా నుండెను. ఈశ్వరుడు ఆ దేహాదులను చేతనవంతములుగా చేయుటకు సంకల్పించెను. బ్రహ్మాండములను, బ్రహ్మరంధ్రములను, సమస్తవ్యష్టిశరీరములయొక్క మస్తకములను, బ్రద్దలుచేసి, వాటన్నిటియందు చైతన్యరూపములో ప్రవేశించెను. ఆ శరీరములు మొట్టమొదట జడములుగానున్నను, ఈశ్వర

చైతన్యము ప్రవేశించగనే చైతన్యవంతములైనవి. ఆ పిమ్మట తమ తమ కార్యములను చేయుటకు పూనుకొన్నవి.— సర్వజ్ఞుడైన ఈశ్వరుడు మాయాలేశసమన్వితుడై, మోహపెట్టబడి జీవత్వమునుపొందెను. దేహత్రయ తాదాత్మ్యమువలన కర్తృత్వమును భోక్తృత్వమును కలవాడయ్యెను. జీవుడుగానున్న ఈశ్వరుడు, స్థూల సూక్ష్మకారణదేహములను (దేహమే తానను భ్రాంతితో) తానుగా భావించుటవలన, మేలుకొనుట, స్వప్నములనుగాంచుట, నిద్రపోవుట, మూర్ఛిల్లుట, మరణముపొందుట, అను ధర్మములను కలిగినవాడై, కులాలచక్రము (కుమ్మరియంత్రము) రీతిగా పరిభ్రమించుచున్నాడు.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ అథ పైంగలో యాజ్ఞవల్క్యమువాచ—సర్వలోకానాం సృష్టి స్థిత్యంతకృ ద్విభు రీశః కథం జీవత్వ మగమదితి, సహోవాచ యాజ్ఞవల్క్యః, స్థూల సూక్ష్మ కారణ దేహోద్భవ పూర్వకం జీవేశ్వరస్వరూపం వివిచ్య కథయామీతి, సావధానేనైకాఽగ్రతయా శ్రూయతామ్, ఈశః పఞ్చీకృత మహాభూత లేశానాదాయ వ్యష్టి సమష్ట్యాఽత్మక స్థూలశరీరాది యథాక్రమ మకరోత్, కపాలచర్మాఽన్త్రాఽస్థి మాంస నఖాని పృథివ్యంశాః, రక్త మూత్ర లాలా స్వేదాఽదికా అబంశాః, క్షుత్ తృష్ణోష్ణ మోహ మైథునా అగ్న్యంశాః, ప్రచారణోత్తారణ శ్వాసాది వాయ్వంశాః, కామక్రోధాదయో వ్యోమాంశాః, ఏతత్సఙ్ఘాతం కర్మణి సంచితం త్వగాదియుక్తం బాల్యాఽద్యవస్థాఽభిమానాఽస్పదం బహుదోషాఽశ్రయం స్థూలశరీరం భవతి [1]

తా॥ ఆ పిమ్మట పైంగలముని యాజ్ఞవల్క్యుని ఈ రీతిగా అడిగెను. (స్థూలశరీరమునుగురించి) సకల లోక సృష్టి స్థితి లయకారుడగు ఈశ్వరుడు జీవభావమును ఏ విధముగా పొందెను ?— యాజ్ఞవల్క్యు:. స్థూల సూక్ష్మ కారణదేహములయొక్క జన్మతోగూడ జీవేశ్వరుల స్వరూపమును విచారణ సహితముగా చెప్పుచున్నాను. సావధానముగా ఏకాగ్రతతో శ్రవణముచేయుము. ఈశ్వరుడు పంచీకృత మహాభూతములను స్వీకరించి, వ్యష్టిరూపములోను, సమష్టి రూపములోను స్థూలదేహములను యథాప్రకారముగా సృష్టిచేసెను. వానిలో కపాలము, చర్మము, నరములు, ఎముకలు, మాంసము, నఖములు, మున్నగునవన్నియు పృథివియొక్క అంశముగానున్నవి. రక్తము, మూత్రము, లాలాజలము, స్వేదము మున్నగునవి జలముయొక్క అంశములుగానున్నవి. ఆకలి, దప్పిక, ఉష్ణము, మోహము, మైథునము మున్నగునవి అగ్నియొక్క అంశములుగానున్నవి. నడచుట, దాటుట, శ్వాస విడుచుట పీల్చుట మున్నగునవి వాయువుయొక్క అంశముగానున్నవి. కామక్రోధాదులు ఆకాశాంశములు. కర్మసంచితమును, చర్మాదులతోకూడియున్న దియు

భార్యాది అవస్థలను అభిమానించు నిలయమును, బహుదోషాశ్రయమును అగు (పైనచెప్పినవన్నియుకలసి) మొత్తము స్థూలదేహముగానున్నది.

మం. శ్లో॥ అథాఽపఞ్చీకృత మహాభూత రజోఽంశభాగత్రయసమష్టితః ప్రాణ మసృజత్, ప్రాణాఽపాన వ్యానోదాన సమానాః ప్రాణవృత్తయః నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయా ఉపప్రాణాః, హృదాసన నాభి కంఠ సర్వాంగం స్థానమ్, ఆకాశాది రజోగుణ తుర్యభాగేన కర్మేంద్రియమసృజత్, వాక్పాద పాణి పాయూపస్థా స్తద్వృత్తయః, వచనాఽదాన గమన విసర్గాఽనందా స్తద్విషయాః, ఏవం భూతసత్వాంశ భాగత్రయ సమష్టితః అంతఃకరణ మసృజత్, అంతఃకరణ మనో బుద్ధి చిత్తాఽహఙ్కారా స్తద్వృత్తయః, సఙ్కల్ప నిశ్చయ స్మరణాఽభిమానాఽనుసంధానా స్తద్విషయాః, గళ వదన నాభి హృదయ భ్రూ మధ్యం స్థానమ్, స భూత సత్వ తురీయభాగేన జ్ఞానేంద్రియ మసృజత్, శ్రోత్ర త్వక్చక్షుర్జిహ్వా ఘ్రాణాని తద్వృత్తయః, శబ్దస్పర్శ రూప రస గంధా స్తద్విషయాః, దిగ్వాతాఽర్క ప్రచేతోఽశ్వి వహ్నీంద్రోపేంద్ర మృత్యుకాః, చంద్రో విష్ణు శ్చతుర్వక్త్రః శమ్భుశ్చ కరణాఽధిపాః [2]

తా:- (సూక్ష్మశరీరమునుగురించి) తదుపరి అపంచీకృతములగు (పంచీకరింపబడని) పంచమహాభూతముల యొక్క రజోగుణాంశముల మూడిందియొక్క సమష్టి భాగముతో ప్రాణమును సృష్టిచేసెను.— ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము, ఈ 5 ప్రాణముయొక్క వృత్తులు.— నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము, ఈ 5 ఉపప్రాణములు.- హృదయము, గుదము, నాభి, కంఠము, సర్వాంగము, అనునివి ప్రాణముయొక్క స్థానములు.— ఆకాశాది పంచభూతములయొక్క రజోగుణ చతుర్థభాగముతో కర్మేంద్రియములను సృష్టిచేసెను.— వాక్కు, పాణి, పాదము, గుదము, ఉపస్థ, అనునవి కర్మేంద్రియవృత్తులు.—మాట్లాడుట, అర్పించుట, నడచుట, విసర్జించుట, ఆనందించుట అనునివి కర్మేంద్రియముయొక్క విషయములు.— ఈ పంచభూతములయొక్క సత్వ గుణాంశముల మూడింటి మొత్తముతో అంతఃకరణము సృష్టిచేసెను. మనోబుద్ధి చిత్తాహంకారములు అంతఃకరణవృత్తులు. ఆలోచించుట, నిశ్చయముచేయుట, స్మరించుట, అభిమానించుట, అనుసంధానముచేయుట, అనునివి అంతఃకరణ విషయములు.— గళము, వదనము, నాభి హృదయము, భ్రూమధ్యము, అనునివి అంతఃకరణస్థానములు.—పంచ భూతములయొక్క సత్వగుణాంశ సంబంధమగు నాల్గవభాగముతో జ్ఞానేంద్రియములను సృష్టిచేసెను. శ్రోత్రము, త్వక్కు, చక్షుస్సు, జిహ్వ, ఘ్రాణము, అనునివి ఆయావృత్తులవలన నామభేదములతో నేర్పడిన జ్ఞానేంద్రియములు. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు, ఇవి జ్ఞానేంద్రియములకు విషయములు.— దిక్కులు, వాయువు, భానుడు,

వరుణుడు, అశ్వినీదేవతలు, జ్ఞానేంద్రియములకు అధిష్ఠానదేవతలు, అగ్ని, దేవేంద్రుడు, ఉపేంద్రుడు, మృత్యువు. ప్రజాపతి కర్మేంద్రియములకు దేవతలు. చంద్రుడు, విష్ణువు, చతుర్ముఖబ్రహ్మ, శంభుడు, అంతఃకరణమునకు క్రమముగా (మనోబుద్ధి చిత్తాహంకారములకు) అధిదేవతలు.

మం.శ్లో॥ అథాఽన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయాఽఽనందమయాః పఞ్చ కోశాః, అన్నరసేనైవ భూత్వాఽన్నరసేనాఽభి వృద్ధిం ప్రాప్యాఽన్నరసమయ పృథివ్యాం యద్విలీయతే సోఽన్నమయకోశః, తదేవ స్థూలశరీరమ్, కర్మేంద్రియైః సహ ప్రాణాది పఞ్చకం ప్రాణమయకోశః, జ్ఞానేన్ద్రియైస్సహ మనోమయకోశః, జ్ఞానేంద్రియైః సహ బుద్ధి ర్విజ్ఞానమయకోశః, ఏతత్కోశత్రయం లిఙ్గశరీరమ్, స్వరూపాజ్ఞాన మానంద మయకోశః, తత్కారణ శరీరమ్ (3)

తా:- (పంచకోశాత్మక దేహత్రయము) ఆ పిమ్మట; అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములగు పంచకోశములు కలవు. అన్నరసముతో జన్మించి, అన్నరసముతో అభివృద్ధినిపొంది, అన్నరస మయమగు పృథ్విలోనే విలీనము అగునది అన్నమయకోశము; ఇదియే స్థూలదేహము. కర్మేంద్రియ సహిత మనస్సు మనోమయకోశము. జ్ఞానేంద్రియసహితబుద్ధి విజ్ఞానమయకోశము. ఈ 3 కోశముల సమూహమును (సూక్ష్మ) లింగదేహ మని చెప్పెదరు. స్వస్వరూపముయొక్క అజ్ఞానము ఆనందమయకోశము. ఈ ఆనందమయకోశమే కారణదేహమని చెప్పెదరు.

మం.శ్లో॥ అథ జ్ఞానేంద్రియపఞ్చకం కర్మేంద్రియ పఞ్చకం ప్రాణాదిపంచకం వియదాది పంచక మంతఃకరణ చతుష్టయం కామకర్మతమాంస్యష్టపురమ్, ఈశాఽజ్ఞ యా విరాట్ వ్యష్టిదేహం ప్రవిశ్య బుద్ధి మధిష్ఠాయ విశ్వత్వ మగమత్, విజ్ఞానాఽత్మా చిదాభాసో విశ్వో వ్యావహారికో జాగ్రత్ స్థూల దేహాఽభిమానీ కర్మభూ రితి చ విశ్వస్య నామభవతి, ఈశాఽజ్ఞయా సూత్రాఽత్మా వ్యష్టిసూక్ష్మశరీరం ప్రవిశ్య మన అధిష్ఠాయ తైజసత్వ మగమత్, తైజసః ప్రాతిభాసికః స్వప్నకల్పిత ఇతితైజసస్యనామ భవతి, ఈశాఽజ్ఞయా మాయోపాధి రవ్యక్తసమన్వితో వ్యష్టి కారణశరీరం ప్రవిశ్య ప్రాజ్ఞత్వ మగమత్, ప్రాజ్ఞ అవిచ్ఛిన్నః పారమార్థిక సుషుప్త్యభిమానీతి ప్రాజ్ఞస్య నామ భవతి [4]

తా:- ఆ పిమ్మట; (1) జ్ఞానేంద్రియపంచకమును, (2) కర్మేంద్రియపంచకమును, 3) ప్రాణాది పంచకమును, (4) ఆకాశాదిపంచకమును, (5) అంతఃకరణ చతుష్టయమును, (6) కామము, (7) కర్మము, మస్సు (అవిద్య) ఈ యెనిమిదియుగల దేహము అష్టపురము అని చెప్పబడును.—ఈశ్వరాజ్ఞచేత విరాట్పురుషుడు

ఒక్కొక్క (వ్యష్టి) శరీరమునందు ప్రవేశించి, బుద్ధినధిష్ఠించి విశ్వుడుగానాయెను. విజ్ఞానాత్ముడనియు, చిదాభాసుడనియు, విశ్వుడనియు, వ్యావహారికుడనియు, జాగ్రత్ స్థూలశరీరాభిమానియనియు, కర్మభవుడనియు, విరాట్టునకు నామములు కలవు.—ఈశ్వరాజ్ఞతో ఒక్కొక్క (వ్యష్టి) సూక్ష్మదేహమునందు ప్రవేశించిన సూత్రాత్మ మనస్సు నధిష్ఠించి తైజసుడుగా నయ్యెను. తైజసునకు, తైజసుడు, ప్రాతిభాసికుడు, స్వప్నకల్పితుడు అనిగూడ నామములుకలవు.— ఈశ్వరాజ్ఞతో మాయోపాధికుడగు నా ఈశ్వరుడే అవ్యక్తసహితుడై ఒక్కొక్క (వ్యష్టి) కారణదేహమునందు ప్రవేశించి ప్రాజ్ఞత్వమును పొందెను (ప్రాజ్ఞుడయ్యెను). ప్రాజ్ఞుడు, అవిచ్ఛిన్నుడు, పారమార్థికుడు, సుషుప్త్యభిమాని, అనునవి ప్రాజ్ఞునకు పర్యాయనామములు.

మం. శ్లో॥ అవ్యక్తలేశాఽఽచ్ఛాదిత పారమార్థికజీవస్య తత్త్వమస్యాది వాక్యాని బ్రహ్మైకతాం జగుః, నేతరయోః వ్యావహారిక ప్రాతిభాసికయోః అన్తఃకరణ ప్రతిబిమ్బిత చైతన్యం యత్తదేవాఽవస్థాత్రయభాగ్భవతి, స జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థాః ప్రాప్య ఘటీయన్త్రవదుద్విగ్నో జాతో మృత ఇవ స్థితో భవతి అథ జాగ్రత్స్వప్న సుషుప్తి మూర్ఛా మరణావస్థాః పఞ్చ భవన్తి, తత్తద్దేవతాఽనుగ్రహాన్వితైః శ్రోత్రాఽఽది జ్ఞానేన్ద్రియైశ్శబ్దార్థ విషయగ్రహణ జ్ఞానం జాగ్రదవస్థా భవతి, తత్ర భ్రూమధ్యంగతో జీవ ఆపాదమస్తకం వ్యాప్య కృషి శ్రవణాద్యఖిల క్రియా కర్తా భవతి, తత్తత్ఫలభుక్చ భవతి, లోకాన్తరగతః కర్మి తత్ఫలం స ఏవ భుంక్తే స సార్వభౌమవ ద్వ్యవహారా చ్ఛ్రాన్తోఽన్తర్భవనం ప్రవేష్టుం మార్గమాశ్రిత్య తిష్ఠతి [౫]

తా॥ వేదాంత శ్రవణాదులవలన ప్రాప్తించుఫలము ప్రాజ్ఞునికే చెందును. అజ్ఞానముచే ఆచ్ఛాదింపబడిన పారమార్థిక జీవునకు తత్త్వమస్యాది మహావాక్యములు జీవబ్రహ్మైక్యమును బోధించుచున్నవి. అంతకంటె వేరుగానున్న వ్యావహారిక ప్రాతిభాసికులకు జీవ బ్రహ్మైక్యము చెప్పలేదు.— అవిద్యలో ప్రతిబింబించిన చైతన్యమునకు (జీవునకు) మాత్రమే అవస్థాత్రయములు చెప్పబడినవి. ఆ జీవుడే జాగ్రత్ స్వప్నసుషుప్త్యవస్థలను అనుభవించి ఘటీయన్త్రమువలె ఉద్వేగమునుపొంది, జన్మించినవానివలెను, మరణించినవానివలెను, ఇచ్చటనున్న వాడగుచున్నాడు.— పిమ్మట; ఈజీవునికి జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, మూర్ఛ, మరణము, అను ౫ అవస్థలున్నవి. ఆయా దేవతలయొక్క అనుగ్రహముతో, శ్రోత్రాదిజ్ఞానేంద్రియములతో, శబ్దాది విషయగ్రహణ జ్ఞానము జాగ్రదవస్థ యగుచున్నది. ఆ జాగ్రదవస్థలో, భ్రూమధ్యమునందు చేరిన జీవుడు ఆపాదమస్తక పర్యంతము వ్యాపించి, కృషి శ్రవణాదులగు సమస్త క్రియలకును కర్తయగుచున్నాడు. ఆయా కర్మలయొక్క ఫలములను అనుభవించువాడుగూడనగుచున్నాడు. కర్మయగు నా జీవుడే, శరీరమును విడిచిన పిమ్మట, లోకాంతరమునకుపోయి, అక్కడ కర్మార్జితఫలములను అనుభవించుచున్నాడు. అతడు సార్వభౌమునివలె, వ్యవహారముతో నలసిపోయి, నిద్రపోవు నిమిత్తమై శయనించుచున్నాడు. (అంతర్భవనమును ప్రవేశించుటకు మార్గము నాశ్రయించుచున్నాడు.)

మం.శ్లో॥ కరణోపరమే జాగ్రత్సంస్కారార్థ ప్రబోధవత్ గ్రాహ్య గ్రాహక రూప స్ఫురణం స్వప్నావస్థా భవతి, తత్ర విశ్వ ఏవ జాగ్రద్వ్యవహారలోపా న్నాడీమధ్యం చరన్ తైజసత్వమవాప్య వాసనారూపకం జగద్వైచిత్ర్యం స్వభాసా భాసయన్ యథేప్సితం స్వయం భుంక్తే, చిత్తైకకరణా సుషుప్త్యవస్థా భవతి, భ్రమ విశ్రాన్త శకునిః కుక్షౌ సంస్పృత్య నీడాభిముఖం యథా గచ్ఛతి, తథా జీవోఽపి జాగ్రత్ స్వప్న ప్రపంచే వ్యవహృత్య శ్రాన్తోఽజ్ఞానం ప్రవిశ్య స్వానన్దం భుంక్తే[6]

తా:- వాగాదికరణములు ఉపరమించియున్నప్పుడు, గ్రాహ్య గ్రాహకరూపములు స్ఫురించుటయే స్వప్నావస్థ. స్వప్నావస్థయందు, జాగ్రదవస్థలోనున్న వ్యవహారములు లోపించియున్నందువలన, విశ్వుడుగానున్న ఆ జీవుడే నాడీమండల మధ్యలో సంచరించుచు, తైజసత్వభావమునుపొంది, వాసనారూపములోనున్న జగత్ వైచిత్ర్యమును స్వకీయభాసతో ప్రకాశింపజేయుచు, స్వేచ్ఛానుసారముగా, స్వయముగా (విషయములను) అనుభవించుచున్నాడు— చిత్తమను ఒకే సాధనముకలది సుషుప్తి అవస్థ. ఆహారసందారము నుండి తిరిగివచ్చిన పక్షి పక్షములను పొట్టలోనికి ముడుచుకొని గూటి లోనికి పోవురీతిగా, ఈ జీవుడు జాగ్రత్స్వప్న ప్రపంచ విషయముల ననుభవించి, అలసిపోయి, వాటన్నిటినుండి విరమించి, అజ్ఞాన భూమికలోచేరి స్వాత్మానందమును అనుభవించుచున్నాడు.

మం.శ్లో॥ అకస్మాన్ముద్గరదణ్డాఽద్యైః స్తాడితవద్భయాఽజ్ఞావాభ్యా మిన్ద్రియ సంఘాతైః కమ్పన్నివ మృతితుల్యా మూర్ఛాభవతి, జాగ్రత్ స్వప్న సుషుప్తిమూర్ఛావస్థానా మన్యా బ్రహ్మాది స్తమ్భపర్యన్తం సర్వం జీవభయ ప్రదా స్థూలదేహ విసర్జనీ మరణావస్థా భవతి. కర్మేన్ద్రియాణి జ్ఞానేన్ద్రియాణి తత్తద్విషయా న్ప్రాణాన్ సంహృత్య కామకర్మాఽన్వితాఽవిద్యా భూతవేష్టితో జీవో దేహాన్తరం ప్రాప్య లోకాన్తరం గచ్ఛతి, ప్రాక్కర్మ ఫలపాకేనాఽవర్తాన్తర కీటవ ద్విశ్రాంతిం నైవ గచ్ఛతి, సత్కర్మ పరిపాకతో బహూనాం జన్మనా మన్తే నృణాం మోక్షేచ్ఛా జాయతే, తదా సద్గురు మాశ్రిత్య చిరకాలసేవయా బన్ధాన్మోక్షం కశ్చిత్ప్రయాతి, అవిచారకృతో బన్ధో విచారాన్మోక్షో భవతి, తస్మాత్సదా విచారయేత్, అధ్యారోపాఽపవాదతః స్వరూపం నిశ్చయీకర్తుం శక్యతే, తస్మాత్సదా విచారయే జ్జగజ్జీవ పరమాత్మనః, జీవభావ జగద్భావ బోధే ప్రత్యగభిన్నం బ్రహ్మైవాఽవశిష్యత ఇతి[7]

5)

తా.. అకస్మికముగా ఇనుపగుదియతోను, దండముతోను, ఇంకను ఇతరవస్తువులతోను కొట్టబడినవానివలె భయాజ్ఞానసహితుడై సర్వేంద్రియములతో కంపముచెందుచున్నచో, అట్టివాని అవస్థను మరణసన్నిభమగు మూర్ఛావస్థ అనెదరు — జాగ్రత్ స్వప్న సుషుప్తి మూర్ఛావస్థలకంటె వేరుగానున్నదై బ్రహ్మ మొదలు స్తంభమువరకునున్న సమస్త జీవకోటికిని భయప్రదమైనదై స్థూలదేహమును విడిపించుచున్నదైయుండునట్టి స్థితి మరణావస్థయగుచున్నది — కర్మేంద్రియములను జ్ఞానేంద్రియములను వాని వృత్తులగు విషయములను ప్రాణపంచకమును విసర్జించి, కామకర్మలతోడను అజ్ఞానముతోడను పంచభూతములతోడను కలిసియున్న జీవుడు పునర్జన్మనుపొంది లోకాంతరమునకు పోవుచున్నాడు పూర్వకర్మఫల పరిపాకముచే నతడు సుడిగుండమునందలి కీటకమువలె విశ్రాంతిలేక తిరుగుచుండును. సత్కర్మపరిపాకముచే బహుజన్మలు జరిగిన పిమ్మట జనులకు మోక్షేచ్ఛ కలుగుచున్నది అప్పుడు మనుష్యుడు సద్గురువు నాశ్రయించి, బహుకాలము సేవచేసి, మోక్షమును పొందును. విచారణ లేకపోవుటచే బంధము కలుగును. విచారణవలన మోక్షము ప్రాప్తించును. అందువలన విజ్ఞుడు సర్వదా విచారణ చేయవలెను అధ్యారోప, అపవాదములచే ఆత్మస్వరూపమును నిశ్చయింపవలెను విజ్ఞుడు జగత్తును, జీవుని పరమాత్మను గురించి సర్వదా విచారణచేయవలయును జీవుని తత్త్వమును జగత్తత్త్వమును తెలిసినయెడల ప్రత్యక్స్వరూపమైన బ్రహ్మమే మిగిలియుండును

తృతీయోఽధ్యాయః

మం శ్లో॥ అథ హైనం పైంగలః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం మహావాక్య వివరణ మనుబ్రూహీతి, సహోవాచ యాజ్ఞవల్క్యః, తత్త్వమసి, త్వం తదసి-త్వం బ్రహ్మాఽసి అహం బ్రహ్మాఽస్మీత్యనుసంధానం కుర్యాత్ తత్ర పారోక్ష్య శబళ స్సార్వజ్ఞత్వాదిలక్షణో మాయోపాధి సచ్చిదానన్ద లక్షణో జగద్యోని స్తత్పదవాచ్యో భవతి, స ఏవాఽంతఃకరణ సమ్భిన్న బోధోఽస్మత్ప్రత్యయాఽవలమ్బన స్త్వంపదవాచ్యో భవతి పరజీవోపాధీ మాయావిద్యే విహాయ తత్త్వం పదలక్ష్యం ప్రత్యగభిన్నం బ్రహ్మ[1]

తా.. (మహావాక్యవిచారణ) ఆ పిమ్మట పైంగలముని యాజ్ఞవల్క్యుని గురించి 'మహావాక్య వివరణమును బోధించుము' అని అడిగెను ఆ యాజ్ఞవల్క్యముని ఈ రీతిగా చెప్పెను "ఆ బ్రహ్మము నీవే అయియున్నావు నీవే ఆ బ్రహ్మముగా నున్నావు నీవు బ్రహ్మమవై యున్నావు నేనుగూడ బ్రహ్మమనై యున్నాను" అని యీ రీతిగా అనుసంధానము చేయవలెను — ఆ మహావాక్యమునందు పరోక్ష శబలుడై యున్నవాడును సర్వజ్ఞత్వాది లక్షణయుక్తుడును, మాయ (అవ్యక్తము) యే ఉపాధిగా కలవాడును, సచ్చిదానందలక్షణుడును, అగు జగత్కర్త, తత్పదవాచ్యు (ఈశ్వరుడు) డగుచున్నాడు ఆ ఈశ్వరుడే అంతఃకరణ సహితుడై, "నేను అను జ్ఞానమునకు విషయమైనవాడై, నీవు (త్వమ్) అను పదమునకు వాచ్యుడగుచున్నాడు.— ఈశ్వరజీవులయొక్క శరీరములైన మాయావిద్యలను విడిచిపెట్టి "తత్-త్వం" అను పదములకు లక్ష్యమైయున్న ప్రత్యగాత్మ, బ్రహ్మమే యగుచున్నది. (ప్రత్యగభిన్న పరబ్రహ్మమును తెలియవలెను.)

మం. శ్లో॥ తత్త్వమసీత్యహం బ్రహ్మాస్మీతి వాక్యాఽర్థవిచార శ్రవణం భవతి, ఏకాంతేన శ్రవణాఽర్థానుసంధానం మననం భవతి, శ్రవణ మనన నిర్విచికిత్సేఽర్థే వస్తున్యేకతానతయా చేతస్స్థాపనం నిదిధ్యాసనం భవతి, ధ్యాతృ ధ్యానే విహాయ నివాతస్థిత దీపవద్ధ్యేయైకగోచరం చిత్తం సమాధిర్భవతి, తదానీమాత్మగోచరా వృత్తయ స్సముత్థితా అజ్ఞాతా భవంతి, తాస్స్మరణా దనుమీయన్తే, ఇహాఽది సంసారే సంచితాః కర్మకోటయ అనేనైవ నిలయం యాంతి, తతోఽభ్యాసపాటవా త్సహస్రశ స్సదాఽమృతధారా వర్షతి, తతో యోగవిత్తమా స్సమాధిం ధర్మం మేఘం ప్రాహుః, వాసనాజాలే నిశ్శేషమమునా ప్రవిలాపితే కర్మ సంచయే పుణ్యపాపే సమూలోన్మీలితే ప్రాక్పరోక్షమపి కరతలాఽమలకవ ద్వాక్యమ ప్రతిబద్ధాపరోక్ష సాక్షాత్కారం ప్రసూయతే, తదా జీవన్ముక్తో భవతి [2]

తా :- "తత్త్వమసి" "అహం బ్రహ్మాఽస్మి" అను మహావాక్యముయొక్క అర్థమును విచారణచేయుట శ్రవణము. ఏకాంతములో పరమార్థము (శ్రవణార్థమును) అనుసంధానము చేయుట మననము. శ్రవణ మననముల వలన, సంశయరహితార్థమునందు ఏకాగ్రముగా మనస్సును నిలిపియుండుట నిదిధ్యాసనము.— ధ్యాతృధ్యానములను త్యజించి, నివాతస్థిత దీపము రీతిగా ధ్యేయైక గోచరమగు చిత్తమును కలిగియుండుటయే సమాధి. అట్టి సమాధి సమయములో అనాది సంసారసంచితములైయున్న కర్మరాసులన్నియు లయించి (నశించి) పోవును. ఆ పిమ్మట అభ్యాస బలమువలన, సహస్రములుగా అమృతధారలు వర్షించును. అందువలన యోగవేత్తలు సమాధిని "ధర్మమేఘము" అని పలుకుదురు. సమాధివలన సర్వవాసనలు నశించగా, కర్మసంచయము (పుణ్యపాపములు) సమూలముగా నశించిపోగా, వేదాంతవాక్యము కరతలామలకము రీతిగా, అపరోక్ష సాక్షాత్కారము సంభవించును. అప్పుడు ఆ ఆత్మజ్ఞాని జీవన్ముక్తుడగును.

మం. శ్లో॥ ఈశః పంచీకృతభూతానా మపంచీకరణం కర్తుం సోఽకామయత, బ్రహ్మాండం తద్గతలోకాన్కార్య రూపాంశ్చ కారణత్వం ప్రాపయిత్వా తత స్సూక్ష్మాంగం కర్మేంద్రియాణి ప్రాణాశ్చ జ్ఞానేంద్రియా ణ్యన్తఃకరణ చతుష్టయం చైకీకృత్య సర్వాణి భౌతికాని కారణ భూతపంచకే సంయోజ్య భూమిం జలే జలం వహ్నౌ వహ్నిం వాయౌ వాయుమాకాశే చాఽకాశమహఙ్కారే చాఽహంకారం మహతి మహ దవ్యక్తేఽవ్యక్తం పురుషే క్రమేణ విలీయతే, విరాడ్ఢిరణ్యగర్భేశ్వరా ఉపాధి విలయా త్పరమాత్మని లీయంతే [3]

తా:- పంచీకృతమైన పంచమహాభూతములను, ఈశ్వరుడు అపంచీకరణముచేయుట భావించెను. కార్య రూపములోనున్న బ్రహ్మాండమును, బ్రహ్మాండములో నంతర్గతములుగానున్న లోకములను, కారణత్వమును పొందించి,

ఆ పిమ్మట సూక్ష్మాంగములైన కర్మేంద్రియములను, ప్రాణములను, జ్ఞానేంద్రియములను, అంతఃకరణ చతుష్టయమును ఏకము (ఒక్కటిగా)గా చేసి, భూతములకు సంబంధించినవాని నన్నింటిని, కారణభూతపంచకములో లీనముచేసి, పృథ్విని జలమునందును, జలమును అగ్నియందును, అగ్నిని వాయువునందును వాయువును ఆకాశమునందును, ఆకాశమును అహంకారమునందును, అహంకారమును మహత్తత్వమునందును, మహత్త్వమును అవ్యక్తమునందును, అవ్యక్తమును పురుషుని (పరమాత్మ) యందును క్రమముగా విలీనము సలుపుచున్నాడు. విరాట్టు, హిరణ్యగర్భుడు, ఈశ్వరుడు, ఉపాధులు లయమైపోయినందువలన పరమాత్మలో విలీనమగుచున్నారు. (అజ్ఞానము నశించుటయే లయమగుట అని తెలియపరెను.)

మం. శ్లో॥ పంచీకృత మహాభూత సంభవ కర్మసంచిత స్థూలదేహః కర్మక్షయాత్సత్కర్మ పరిపాకతోఽ పంచీకరణం ప్రాప్య సూక్ష్మేణైకీభూత్వా కారణరూపత్వమాసాద్య తత్కారణం కూటస్థే ప్రత్యగాత్మని విలీయతే, విశ్వ తైజస ప్రాజ్ఞాః స్వస్వోపాధిలయాత్ప్రత్యగాత్మని లీయంతే, అండం జ్ఞానాగ్నినా దగ్ధం కారణైస్సహ పరమాత్మని లీనం భవతి, తతో బ్రాహ్మణ స్సమాహితో భూత్వా తత్త్వం పదైక్యమేవ సదా కుర్యాత్, తతో మేఘాఽపాయేఽంశుమాని వాఽత్మాఽవిర్భవతి [4]

తా:- పంచీకృత స్థూల మహాభూతములవలన సంభవించిన కర్మచేత సంపాదింపబడిన స్థూలదేహము, కర్మక్షయమువలనను సత్కర్మపరిపాకమువలనను, అపంచీకరణమునుపొంది (సూక్ష్మరూపమును ధరించి) సూక్ష్మ తత్వములో ఐక్యమును చెంది ఆ పిమ్మట కారణరూపత్వమును పొందును (కారణములో విలీనమగును). ఆ పిమ్మట ఆ కారణతత్త్వము కూటస్థమగు ప్రత్యగాత్మయందు విలీనమగును.— విశ్వతైజస ప్రాజ్ఞులుగూడ తమ ఉపాధులు లయమగుటచే, ఆ పరమాత్మయందు లయమును చెందుచున్నారు.- జ్ఞానాగ్నితో బ్రహ్మాండము దహింపబడునపుడు ఆ బ్రహ్మాండము సూక్ష్మకారణ తత్త్వసహితముగా పరమాత్మయందు విలీనమగుచున్నది. అందువలన బ్రాహ్మణుడు సమాహితుడయి సర్వదా తత్; త్వం; పదార్థముల విజ్ఞానమును అనుసంధానము చేయుచుండవలెను. అప్పుడు మేఘములు తొలగినప్పుడున్న సూర్యునివలె; అజ్ఞానము తొలగిపోగా; ఆత్మ ఆవిర్భవించును.—

మం. శ్లో॥ ధ్యాత్వా మధ్యస్థమాత్మానం కలశాఽంతరం దీపవత్, అంగుష్ఠమాత్ర మాత్మాన మధూమ జ్యోతిరూపకమ్. ప్రకాశయంత మంతస్థం ధ్యాయే త్కూటస్థ మవ్యయమ్, ధ్యాయన్నాస్తే మునిశ్చైవ చాఽసుప్తేరామృతేస్తు యః. జీవన్ముక్తః సవిజ్ఞేయః స ధన్యః కృతకృత్యవాన్ జీవన్ముక్తపదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే, విశత్య దేహ ముక్తత్వం పవనోఽస్పందతామివ. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్య మగంధవచ్చ యత్, అనాద్యనంతం మహతః పరం ధ్రువం తదేవ శిష్యత్యమలం నిరామయమితి [5]

తా:- అందువలన హృదయములో, ధూమరహిత కలశాంతరదీపమురీతిగా ప్రకాశించు అంగుష్ఠమాత్రాత్మను ధ్యానము చేయవలెను. తనలో ప్రకాశించుచున్న కూటస్థ అవ్యయ పరమాత్మను నిరంతరము జీవితకాలమంతయు ధ్యానముచేయుచుండవలెను. అట్టి ముని జీవించియున్నను జీవన్ముక్తుడై యున్నందువలన ధన్యుడు కృతార్థుడు. అట్టి వాని శరీరము కాలసాత్కృతమైయున్నందున, ప్రాప్తించిన జీవన్ముక్త పదవిని త్యజించి, చలనరహిత వాయువువలె నాతడు విదేహముక్తిని పొందును — అశబ్దము, అస్పర్శము, అరూపము, అవ్యయము, అరసము, నిత్యము, అగంధము అనాది, అనన్తము, మహత్పరము, అమలము, నిరామయమునగు సత్యపదార్థమొక్కటియే మిగిలియుండును.

చతుర్థోఽధ్యాయః

మం.శ్లో॥అథహ పైంగలః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం జ్ఞానినః కింకర్మ కాచ స్థితి రితి, సహోవాచ యాజ్ఞవల్క్యః, అమానిత్వాది సంపన్నో ముముక్షు రేకవింశతి కులం తారయతి, బ్రహ్మ విన్మాత్రేణ కుల మేకోత్తరశతం తారయతి, ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవచ, బుద్ధింతు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవచ. ఇంద్రియాణి హయానాహు ర్విషయాం స్తేషు గోచరాన్, జంగమాని విమానాని హృదయాని మనీషిణః. ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యాహు ర్మహర్షయః, తతో నారాయణ స్సాక్షాద్ధృదయే సుప్రతిష్ఠితః. ప్రారబ్ధకర్మ పర్యంత మహి నిర్మోకవ ద్వ్యవహ రతి, చంద్రవచ్చరతే దేహీ సముక్త శ్చానికేతనః. తీర్థే శ్వపచ గృహే వా తనుం విహాయ యాతికైవల్యమ్ ప్రాణా నవకీర్య యాతికైవల్యమ్[1]

తా:- ఆ పిమ్మట పైంగలముని యాజ్ఞవల్క్యమునిని ఈ విధముగా అడిగెను. "జ్ఞానియొక్క కర్మ యెట్లుండును? ఆతని స్థితి యెట్లుండు?' అని. ఆ యాజ్ఞవల్క్యుడిరీతిగా చెప్పెను. అమానిత్వాది ఆత్మజ్ఞానసంపన్నుడగు ముముక్షువు 21 తరములను (వంశములను) తరింపజేయును. బ్రహ్మజ్ఞాన మాత్రముతో మానవుడు 101 తరములను తరింపజేయును.— జీవాత్మరథికుడుగా, జీవాత్మయుతశరీరము రథముగా తెలిసికొనవలెను. స్వీయబుద్ధి సారధిగా మనస్సును ప్రగ్రహముగా తెలియవలెను. ఇంద్రియములను అశ్వములుగా విషయములను మార్గములుగా తెలిసికొనవలెను. మనీషుల హృదయములను జంగమ విమానములుగా దర్శించవలెను. ఆత్మేంద్రియ మనోయుక్తుడగు శ్రీమన్నారాయణుడే భోక్తయనియు, ప్రత్యగాత్మయనియు, హృదయమునందు సుప్రతిష్ఠుడై యుండువాడనియు మహర్షులు చెప్పుచున్నారు. ఆత్మవేత్త, ప్రారబ్ధకర్మమున్నంతవరకు, పాము కుబుసమునకు వేరుగా నున్నట్లుగా, వ్యవహారమును చేయును. అనికేతనుడు, జీవన్ముక్తుడునగు దేహి, గగనతలమున చంద్రునివలె అంతట సంచరించును.— అట్టి

యతి శ్వపచుని గృహమునందో, తీర్థమునందో, ఎచ్చటనైనను, దేహమును విడిచి, ప్రాణములను వర్జించి, పరమపదమగు కైవల్యమును చెందును.

మం. శ్లో॥ తం పశ్చాద్దిగ్బలిం కుర్యాదథవా ఖననం చరేత్, పుంసః ప్రవ్రజనం ప్రోక్తం నేత రాయ కదాచన, నాశౌచం నాఽగ్ని కార్యంచ నపిండం నోదకక్రియా. న కుర్యాత్పార్వణా దీని బ్రహ్మ భూతాయ భిక్షవే, దగ్ధస్య దహనం నాస్తి పక్వస్యపచనం యథా. జ్ఞానాగ్ని దగ్ధదేహస్య న చ శ్రాద్ధం న చ క్రియా, యావచ్ఛోపాధి పర్యంతం తావచ్ఛుశ్రూషయే ద్గురుమ్. గురువద్గురుభార్యాయాం తత్పుత్రేషు చ వర్తనమ్, శుద్ధమానస శ్శుద్ధచిద్రూప సహిష్ణు స్సోఽహ మస్మీతి, ప్రాప్తే జ్ఞానేన విజ్ఞానే జ్ఞేయే పరమాత్మని హృది సంస్థితే దేహే లబ్ధశాంతిపదం గతే తదా ప్రభా మనోబుద్ధి శూన్యం భవతి[2].

తా :- (విదేహముక్తుడు దేహము చాలించినపుడు) అట్టివాని శరీరమునకు దిగ్బలినిగాని, ఖననముగాని చేయవలెను. బ్రహ్మవేత్త అయినవానికి మాత్రమే ప్రవ్రజన దీక్ష తగియున్నది; తదితరులకు ప్రవ్రజన దీక్షపనికిరాదు. బ్రహ్మభూతుడగు భిక్షువు దేహము త్యజించినప్పుడు అగ్నికార్యములు, అశౌచములు, పిండోదకములు, శ్రాద్ధములు, పార్వణాదులు, ఇట్టివేమియు జరుపగూడదు.— దహించినదానికి దహనముతో పనిలేదు. పక్వమైనదానిని పచనము చేయనక్కరలేదు. అదే రీతిగా జ్ఞానాగ్నితో దహింపబడిన దేహముకలవానికి శ్రాద్ధముగాని, క్రియగాని ఉండవు. ఉపాధి (శరీరము) ఉన్నంతవరకు సద్గురువునకు శుశ్రూష చేయుచుండవలెను. గురువు గృహస్థుడైయున్నచో, గురువును సేవించిన విధముగా గురుపత్నికిగూడ సేవచేయవలెను. గురువుగారి పుత్రులనుగూడ సేవించవలెను. శుద్ధమనస్సు, శుద్ధ చిద్రూపము గలిగి, సహిష్ణువైన బ్రహ్మనిష్ఠుడు 'పరమాత్మనే నేను' అనుజ్ఞానము కలుగగా దానిచే విజ్ఞానము కలుగగా, జ్ఞేయమైన పరమాత్మను హృదయములో దర్శించి శాంతినొందగా, అపుడాతడు మనోబుద్ధి శూన్యమైన బ్రహ్మస్వరూపమే యగుచున్నాడు.

మం. శ్లో॥ అమృతేన తృప్తస్య పయసా కింప్రయోజనం? ఏవం స్వాత్మానం జ్ఞాత్వా వేదైః ప్రయోజనం కిం భవతి, జ్ఞానామృతతృప్త యోగినో న కించిత్కర్తవ్యమస్తి, తదస్తిచే న్నస తత్త్వవిద్భవతి, దూరస్థోఽపి న దూరస్థః పిండవర్జితః పిండస్థోఽపి ప్రత్యగాత్మా సర్వవ్యాపీ భవతి, హృదయం నిర్మలం కృత్వా చింతయిత్వాఽప్యనామయమ్, అహమేవ పరం సర్వ మితి పశ్యే త్పరంసుఖమ్, యథా జలే జలం క్షిప్తం, క్షీరం క్షీరే ఘృతం ఘృతే, అవిశేషో భవేత్తద్వ జ్జీవాత్మ పరమాత్మనోః[3].

తా :- అమృతపానముచే సంతృప్తిపడువానికి పాలతో ప్రయోజనమేమున్నది? స్వాత్మానందము నెరింగిన వానికి వేదములతో ప్రయోజనమేమున్నది? జ్ఞానామృత సంతృప్తుడగు యోగీంద్రునకు కర్తవ్యకర్మలేమియులేవు. ఆత్మజ్ఞానము తెలిసినవాడు తత్త్వవేత్త యగుచున్నాడు. బ్రహ్మవేత్త దూరస్థుడైయున్నను, దూరముగాలేడు. ప్రత్యగాత్మ, పిండస్థుడై (శరీరమునందు) ఉన్నను పిండవర్జితుడై సర్వవ్యాపిగానున్నాడు. హృదయమును నిర్మలము చేసికొని అనామయమగు పరమాత్మను ధ్యానించి 'ఆ పరమాత్మ నేనే' అని తెలిసి జీవుడు పరమానందమును పొంద వలయును. జలముతో చేర్పబడిన జలము, క్షీరముతో చేర్పబడిన క్షీరము, నేతితో చేర్చిన నెయ్యివలె, జీవాత్మ పరమాత్మలో నేకమై భేదము లేనిదగుచున్నది.

మం.శ్లో॥దేహే జ్ఞానేన దీపితే బుద్ధిరఖండాకార రూపా యదా భవతి, తదా విద్వాన్ బ్రహ్మ జ్ఞానాఽగ్నినా కర్మబంధం నిర్దహేత్, తతః పవిత్రం పరమేశ్వరాఖ్య మద్వైతరూపం విమలాంబ రాభమ్, యథోదకే తోయమనుప్రవిష్టం తథాత్మరూపో నిరుపాధి సంస్థితః. ఆకాశవత్సూక్ష్మశరీర ఆత్మా న దృశ్యతే వాయువదంతరాత్మా, స బాహ్యమభ్యంతర నిశ్చలాత్మా జ్ఞానోల్కయా పశ్యతి చాంతరాత్మా. యత్ర యత్ర మృతో జ్ఞానీ యేనవా కేన మృత్యునా, యథా సర్వగతం వ్యోమ తత్ర తత్ర లయం గతః. ఘటాఽకాశ మివాత్మానం విలయం వేత్తి తత్త్వతః, స గచ్ఛతి నిరాలంబం జ్ఞానాలోకం సమన్తతః[4]

తా :- దేహమునందు జ్ఞానదీపము ప్రకాశించగా, బుద్ధి అఖండాకార రూపమగును. అప్పుడు విద్వాంసుడు బ్రహ్మజ్ఞానమను అగ్నితో కర్మబంధమును దహించును.— ఆ పిమ్మట ఆ బ్రహ్మవేత్త, పవిత్రుడును విమలాంబరా భుడును అద్వైతరూపుడునునగు పరమేశ్వరునిలో ఆత్మైక్యమునుపొంది, జలములో జలము కలసిపోయిన రీతిగా, స్వాత్మ రూపుడై నిరుపాధిసంస్థితుడగును.— ఆకాశమువలె ఆత్మ సూక్ష్మశరీరము కలది. అది వాయువువలె దృష్టికి గోచరము కాదు ఆత్మ బాహ్యాభ్యంతరములందును నిశ్చలమైనది. జ్ఞానమను దీపముద్వారా జ్ఞాని అంతరాత్మను దర్శించుచున్నాడు.- బ్రహ్మవేత్త ఎక్కడ యే ప్రదేశములో మరణించినను, అక్కడనే, సర్వగతమగు ఆకాశమువలె, లయమును పొందు చున్నాడు.- మహాకాశములో ఘటాకాశము లయమును పొందురీతిగా, తత్త్వజ్ఞాని ఆ పరమాత్మయందు ఆత్మను లయముచేసి నిరాలంబయోగదర్శనమును చెందును.

మం.శ్లో॥తపేద్వర్ష సహస్రాణి ఏకపాదస్థితో నరః, ఏతస్య ధ్యానయోగస్య కలాం నార్హతి షోడశీమ్, ఇదం జ్ఞానమిదం జ్ఞేయం తత్సర్వం జ్ఞాతు మిచ్ఛతి, అపి వర్ష సహస్రాయు శ్శాస్త్రాంతం నాఽధిగచ్ఛతి, విజ్ఞేయోఽక్షర తన్మాత్రో జీవితం చాఽపి చంచలమ్, విహాయ శాస్త్రజాలాని య త్సత్యం తదుపాస్యతామ్, అనంతకర్మ శౌచం చ జపో యజ్ఞ స్తథైవచ. తీర్థయాత్రాఽభిగమనం యావత్తత్వం న విందతి, అహం బ్రహ్మేతి నియతం మోక్ష

హేతు ర్మహాఽత్మనామ్, ద్వేపదే బంధమోక్షాయ న మమేతి మమేతిచ, మమేతి బధ్యతే జంతు ర్న మమేతి విముచ్యతే. మనసో హ్యున్మనీభావే ద్వైతం నైవోపలభ్యతే, యదా యా త్యున్మనీభావ స్తదా తత్పరమం పదమ్, యత్ర యత్ర మనో యాతి తత్ర తత్ర పరం పదమ్, తత్ర తత్ర పరం బ్రహ్మ సర్వత్ర సమవస్థితమ్, హన్యా న్ముష్టిభిరాకాశం క్షుధార్తః ఖండయేత్తుషమ్, నాఽహం బ్రహ్మేతి జానాతి తస్య ముక్తిర్న జాయతే [౫].

తా:- సహస్రాది సంవత్సరములు, ఏకపాదస్థితుడై తపస్సుచేసినను, ఒక్క ధ్యానయోగముయొక్క 16వ భాగముతోగూడ సమానముకాలేదు. ఇదియే తెలియదగిన జ్ఞానము; ఇదియే జ్ఞేయము. సర్వమును తెలిసికొనుటకు ప్రయత్నించు మానవుడు, వేలాది సంవత్సరములు జీవించి కృషిచేసినను శాస్త్రములయొక్క పారమును గ్రహించలేడు.— అక్షరపరమాత్మను తెలిసికొనవలెను. జీవితము బహుచంచలమైనది. శాస్త్రజాలములను విడిచిపెట్టి సత్యమగు బ్రహ్మమును ఉపాసించవలెను.— మానవుడు బ్రహ్మతత్త్వమును తెలియకయున్నంతవరకు, అనంతములగు కర్మలు శౌచము జపము యజ్ఞము తీర్థయాత్రాదిగమనము మున్నగునవి ఆచరించుచుండును. మహాత్ములకు 'అహంబ్రహ్మ' (నేను బ్రహ్మమును) అను భావమే నియతముగ మోక్షహేతువైయున్నది. బంధమునకు మోక్షమునకు 'మమ' (నాది), 'నమమ' (నాదికాదు) అను రెండు పదములే కారణములగుచున్నవి. జీవుడు 'మమ' అనుభావముచే బంధమును 'నమమ' అను భావముచే మోక్షమును చెందుచున్నాడు. మనస్సు ఉన్మనీభావమును (మనస్సునుదాటినస్థితిని) జెందగా ద్వైతభావము కలుగదు. మనస్సు ఉన్మనీభావముజెందగనే జీవునకు పరమాత్మపదము లభించును.— మనస్సు ఏయే ప్రదేశమునకు పోవునో, అచ్చటనే పరమపదను ప్రాప్తించును, పరంబ్రహ్మ సర్వత్ర సమవస్థితమైయున్నది, సమస్తము బ్రహ్మమే. బ్రహ్మము కాని వస్తువులేదు.—ఆకాశమును ముష్టులతో త్రుంచవచ్చునేమో, క్షుధార్తుడు ఆకలి అసలు రాకుండచేసికొనవచ్చునేమో, (అసంభవమగు నియ్యవి ఒకప్పుడు సంభవముకావచ్చును); కాని "నేను బ్రహ్మమునుకాను" అని భావించు జడుడు ఎప్పుడును మోక్షమును పొందలేడు.

మం. శ్లో॥ య ఏతదుపనిషదమధీతే సోఽగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి, స ఆదిత్యపూతో భవతి, స బ్రహ్మపూతో భవతి, స విష్ణుపూతో భవతి, స రుద్రపూతో భవతి, స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి, స సర్వేషు వేదేష్వధీతో భవతి, స సర్వవేద వ్రత చర్యాసు చరితో భవతి, తేనేతిహాస పురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి, ప్రణవానా మయుతం జప్తం భవతి, దశ పూర్వాన్ దశోత్తరాన్ పునాతి, స పంక్తి పావనో భవతి, సమహాన్ భవతి, బ్రహ్మహత్యా సురాపాన స్వర్ణస్తేయ గురుతల్పగమన తత్సం యోగి పాతకేభ్యః పూతో భవతి [౬]

తా :- ఎవడు ఈ యుపనిషత్తును అధ్యయనముచేయుచుండునో, అతడు అగ్నితో పవిత్రుడగువానివలె పవిత్రుడగుచున్నాడు. అతడు వాయువుతో పవిత్రుడుగా చేయబడినవాడగుచున్నాడు. అతడు ఆదిత్యునితో పవిత్రుడుగా చేయబడినవాడగుచున్నాడు అతడు బ్రహ్మపూతుడగుచున్నాడు. అతడు విష్ణుపూతుడగుచున్నాడు. అతడు రుద్రపూతుడగుచున్నాడు అతడు సకల తీర్థములయందును స్నానముచేసినవాడగుచున్నాడు. అతడు సకలవేదములను అధ్యయనము చేసినవాడగుచున్నాడు అతడు సకల వేదవ్రత చర్యలను ఆచరించినవాడగుచున్నాడు. ఇతిహాస పురాణములను, రుద్రములను శతసహస్రములుగా జపించిన ఫలితములను పొందుచున్నాడు. తనకుముందు గడచిన పది వంశములను (తరములను), భవిష్యత్తులో పది వంశములను పవిత్రము చేసినవాడగుచున్నాడు అతడు పంక్తి పావనుడగుచున్నాడు. మహాత్ముడగుచున్నాడు బ్రహ్మహత్య, సురాపానము, స్వర్ణస్తేయము గురుపత్నీ గమనము, తత్సంయుక్తులగు పాపులతో సంబంధము మొదలగు పాతకములనుండి విడువబడి పవిత్రుడగుచున్నాడు.

మం.శ్లో॥ తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః, దివీవ చక్షురాతతమ్, తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే, విష్ణోర్యత్పరమం పదమ్, ఓం సత్యమిత్యుపనిషత్ [7] (పైఙ్గలోపనిషత్సమాప్తా)

తా :- దినమునందు వ్యాపించిన చక్షువు రీతిగా, పండితులు, సౌందర్యశోభగలది, పరమశుభకరమైనది అగు విష్ణుపదమును, బ్రహ్మాత్మను, ప్రత్యగాత్మను చూచినరీతిగా దర్శించుచున్నారు. ప్రణవమయమైనది, సత్యమైనది, ఈ యుపనిషత్తు. (పైంగలోపనిషత్తు సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము 1063 పేజీ చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని—గట్టి సత్యనారాయణగుప్త)

భిక్షుకోపనిషత్ - 60

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో॥ భిక్షూణాం పటలం యత్ర విశ్రాంతి మగమత్సదా।
తత్త్రైపదం బ్రహ్మతత్త్వం బ్రహ్మమాత్రం కరోతు మామ్॥

తా :- భిక్షువుల సముదాయమెక్కడ ఎల్లప్పుడును విశ్రాంతి గైకొనునో, అట్టి బ్రహ్మతత్త్వము నన్ను బ్రహ్మమాత్రుని జేయుగాక !

మం.శ్లో॥ అథ భిక్షూణాం మోక్షార్థినాం కుటీచక బహూదక హంస పరమహంసాశ్చేతి చత్వారః, కుటీచకోనామ గౌతమ భరద్వాజ యాజ్ఞవల్క్య వసిష్ఠ ప్రభృతయోఽష్టౌ గ్రాసాంశ్చరంతో యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే [1]

తా : మోక్షార్థులైన భిక్షువులలో నాలుగు భేదములు-కుటీచక, బహూదక, హంస, పరమహంసలని. కుటీచకుడనగా-ఎన్మిది గ్రాసముల (ముద్దలు) భుజించుచు, యోగమార్గమునఉండి, మోక్షమునే ప్రార్థించు, గౌతమ, భరద్వాజ, యాజ్ఞవల్క్య, వసిష్ఠ ప్రభృతులు.

మం.శ్లో॥ అథ బహూదకానామ త్రిదండ కమండలు శిఖా యజ్ఞోపవీత కాషాయవస్త్రధారిణో బ్రహ్మర్షిగృహే మధుమాంసం వర్జయిత్వాఽష్టౌ గ్రాసాన్ భైక్షాఽచరణం కృత్వా యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే, అథ హంసానామ గ్రామైకరాత్రం నగరే పంచరాత్రం క్షేత్రే సప్తరాత్రం తదుపరి న వసేత్, గోమూత్ర గోమయాహారిణో నిత్యం చాంద్రాయణ పరాయణా యోగమార్గే మోక్ష మేవ ప్రార్థయన్తే, అథ పరమహంసా నామ సంవర్తకాఽరుణి శ్వేతకేతు జడభరత దత్తాత్రేయ శుక వామదేవ హారీతక ప్రభృతయోఽష్టౌ గ్రాసాన్ చరంతో యోగమార్గే మోక్షమేవ ప్రార్థయంతే, వృక్షమూలే శూన్యగృహే శ్మశానవాసినో వాసామ్బరావా దిగమ్బరావా న తేషాం ధర్మాఽ ధర్మౌ లాభాఽలాభౌ శుద్ధాఽశుద్ధౌ ద్వైత వర్జితా స్సమలోష్టాఽశ్మ కాంచనా స్సర్వవర్ణేషు భైక్షాచరణం కృత్వా సర్వత్రాఽత్మైవేతి పశ్యంతి [2]

తా :- ఇక, బహూదకులనగా-త్రిదండ, కమండలు, శిఖా, యజ్ఞోపవీతములను ధరించినవారలై, కాషాయ వస్త్రధారులై, బ్రహ్మర్షి గృహమందు మధుమాంసములనువదలి, ఎనిమిది ముద్దలు తినుచు, భిక్షాచర్యమునుచేయుచు, యోగమార్గమున ఉండి, మోక్షమునే కోరువారు. మరి, హంసలనగా - పల్లెటూరిలో ఒక్కరాత్రి; నగరమున అయిదు రాత్రులు, క్షేత్రమున ఏడు రాత్రులు మాత్రమే ఉండవలెను. అటుపై నుండరాదు. గోమూత్రము, గోమయమును ఆహారముగాకలవారై, నిత్యము చంద్రాయణవ్రత పరాయణులై, యోగమార్గమున చరించుచు, మోక్షమునే కోరువారు. పరమహంసలనగా-సంవర్తకుడు, అరుణి, శ్వేతకేతువు, జడభరతుడు, దత్తాత్రేయుడు, శుకుడు, వామదేవుడు, హారీతకుడు-మొదలైనవారు, ఎనిమిది ముద్దలను మాత్రమే భక్షించుచు, యోగమార్గమునఉండి, మోక్షమునే కోరువారు. చెట్టు మొదట, శూన్యగృహమున, శ్మశానమున నివసించువారలై, గోచిపెట్టుకొన్న వారైకాని, లేక దిగంబరులైకానిఉండి, వారికి

ద్వంద్వములులేవు. ధర్మాధర్మములు, లాభాలాభములు, శుద్ధాశుద్ధములు, మున్నగు ద్వంద్వాతీతులై, ద్వైతభావము లేనివారై, మట్టి- రాయి- బంగారములను సమముగా చూచువారై. అన్ని వర్ణములవారివద్ద భిక్షమును గైకొనుచు, అంతటను ఆత్మనే చూచుచుందురు. (గోమూత్రము, గోమయము ఆహార పదార్థములు కావు. అయినను యోగమహిమతో వానిని అమృతమయముచేసి భుజించు వారు హంసులు.)

మం.శ్లో॥అథ జాతరూపధరా నిర్ద్వంద్వా నిష్పరిగ్రహా శుక్ల ధ్యానపరాయణా ఆత్మనిష్ఠాః ప్రాణ సంధారణార్థం యథోక్తకాలే భైక్షమాచరంత శ్శూన్యాఽగార దేవగృహ తృణ కూట వల్మీక వృక్షమూల కులాలశాలాఽగ్ని హోత్రశాలా నదీపులిన గిరికందర కుహర కోటర నిర్ఝర స్థండిలే తత్ర బ్రహ్మమార్గే సమ్య క్సమ్పన్నా శ్శుద్ధమానసాః పరమహంసాచరణేన సన్న్యాసేన దేహత్యాగం కుర్వంతి, తే పరమహంసా నామేత్యుపనిషత్ [౬] (భిక్షుకోపనిషత్సమాప్తా)

తా:- ఇంకను పరమహంసలన్నవారు- జాతరూపధర్ములై (దిగంబరులై), ద్వంద్వములులేనివారై, ఏమియు పరిగ్రహించక, శుక్ల (ఆత్మ) ధ్యానపరాయణులై, ఆత్మనిష్ఠులై, ప్రాణములు నిల్పుటకొరకుని యథోక్తకాలమున భైక్షవృత్తిచేయుచు, పాడుపడిన యిల్లు, గుడి, గడ్డియున్న చోటు, పుట్ట, చెట్టుమొదలు, కుమ్మరియిల్లు, అగ్నిహోత్ర శాల, నదిలోని యిసుక తిన్నెలు, కొండగుహలు, చెట్లతొర్రలు, సెలయేళ్ళగట్లు మున్నగుచోట్ల నివసించుచు, అక్కడ బ్రహ్మమార్గమున బాగుగా సంపన్నులై (నిష్ఠాతులై) పరిశుద్ధమైన మనస్సుకలవారై, పరమహంసవలె ఆచరించు సన్న్యాసముచే దేహత్యాగము చేయుదురు. వారు పరమహంసలు. ఇది ఉపనిషత్తు (భిక్షుకోపనిషత్తు సంపూర్ణము.) (శుక్లయజుర్వేద శాంతిపాఠము పేజీ 1063 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యము వ్రాసిన పండితులు : తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A., P.hd.,గారు)

మహోపనిషత్ - 61

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ యన్మహోపనిషద్వేద్యం చిదాకాశతయాస్థితమ్।
పరమాద్వైతసామ్రాజ్యం తద్రామ బ్రహ్మ మే గతిః॥

తా :- మహోపనిషద్వేద్యమైనదియు, చిదాకాశస్థితమైయున్న దియు, పరమాద్వైత సామ్రాజ్యముగా నున్నదియు నగు రామబ్రహ్మము నాకు శరణ్యము.

ప్రథమోఽధ్యాయః

మం.శ్లో॥ అథాతో మహోపనిషదం వ్యాఖ్యాస్యామ స్తదాహు రేకోహ వై నారాయణ ఆసీ న్న బ్రహ్మ నేశానో నాపో నాగ్ని షోమౌ నేమే ద్యావా. వృథివీ ననక్షత్రాణి న సూర్యో న చంద్రమా స్స ఏకాకీ న రమేత, తస్య ధ్యానాంతస్థస్య యజ్ఞస్తోమముచ్యతే తస్మి న్పురుషా శ్చతుర్దశ జాయంతే. ఏకా కన్యా ద శేంద్రియాణి మన ఏకాదశం తేజో ద్వాదశ మహంకార స్త్రయోదశః ప్రాణ శ్చతుర్దశ ఆత్మా పంచదశీ బుద్ధి ర్భూతాని పంచతన్మాత్రాణి పంచమహాభూతానిచ స ఏకః పంచవింశతిః పురుషః తత్పురుషం పురుషో నివేశ్య నాస్య ప్రధానసంవత్సరా జాయంతే సంవత్సరాదధిజాయంతే. అథ పునరేవ నారాయణ స్సోఽన్యత్కామో మనసాధ్యాయత, తస్య ధ్యానాంతస్థస్య లలాటా త్త్ర్యక్ష శ్శూలపాణిః పురుషో జాయతే. బిభ్రచ్ఛ్రియం యశ స్సత్యం బ్రహ్మచర్యం తపో వైరాగ్యం మన ఐశ్వర్యం సప్రణవా వ్యాహృతయః ఋగ్యజు స్సామాథర్వాంగిరస స్సర్వాణి ఛందాంసి తాన్యంగే సమాశ్రితాని తస్మా దీశానో మహాదేవో మహాదేవః; అథ పునరేవ నారాయణ స్సోన్యత్కామో మనసా ధ్యాయత. తస్య ధ్యానాంతస్థస్య లలాటాత్ స్వేదోఽపత త్తా ఇమాః ప్రతతా అప స్తత్తేజో హిరణ్మయమండం తత్ర బ్రహ్మ చతుర్ముఖోఽజాయత. సోఽధ్యాయ త్పూర్వాభిముఖో భూత్వా భూరితి వ్యాహృతి ర్గాయత్రం ఛందః ఋగ్వేదో ఽగ్ని ర్దేవతా, పశ్చిమాభిముఖో భూత్వా భువ రితి వ్యాహృతి స్త్రైష్టుభం ఛందో యజు ర్వేదో వాయుర్దేవతా; ఉత్తరాభిముఖో భూత్వా స్వరితి వ్యాహృతిర్జాగతం ఛంద స్సామ వేద స్సూర్యో దేవతా, దక్షిణాభిముఖో భూత్వా మహ ఇతి వ్యాహృతి రానుష్టుభం ఛందో ఽథర్వవేదస్సోమో దేవతా; సహస్రశీర్షం దేవం సహస్రాక్షం విశ్వశంభువమ్, విశ్వతః పరమం నిత్యం విశ్వం నారాయణం హరిమ్; విశ్వ మే వేదం పురుష స్తద్విశ్వముపజీవతి; పతిం విశ్వేశ్వరం దేవం సముద్రేకం విశ్వరూపిణమ్; పద్మకోశ ప్రతీకాశం లంబ త్యాకోశ సన్నిభమ్; హృదయం చాప్యధోముఖమ్, సంతత్యైసీత్కరాభి శ్చ; తస్యమధ్యే మహానర్చి

ర్విశ్వార్చి ర్విశ్వతోముఖమ్; తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితా; తస్యా శ్శిఖాయా మధ్యే పురుషః పరమాత్మా వ్యవస్థితః: స బ్రహ్మ స ఈశాన స్సేంద్ర స్సోక్షరః పరమస్స్వరా డితి మహోపనిషత్.

తా :- ఇప్పుడు మహోపనిషత్తుయొక్క వ్యాఖ్యానముచేయుచున్నాము. ఈ సృష్టికిముందు, నారాయణాఖ్య పర బ్రహ్మతత్త్వము ఒక్కటిమాత్రమే యుండెను. ఆ సమయములో బ్రహ్మలేదు; రుద్రుడులేడు; నీరులేదు; అగ్ని లేదు; వాయువులేదు; ఈ భూమి ఆకాశములేవు; నక్షత్రములులేవు; సూర్యుడులేడు; చంద్రుడులేడు; ఏకాకిగానున్న ఆ పరమపురుషుడు తనయొక్క వైభవమును తాను అనుభవించకపోవుట లోపముగానున్న దేమోనని భావనచేసి, స్తోమమను పేరుగల మహాయజ్ఞమునుచేసి ఈ సృష్టి రచనను చేసియుండెను.— ఆ పరమపురుషునినుండి 14 మంది పురుషులును, ఒక కన్యకయు జన్మించిరి. పది యింద్రియములు, 11వ సంఖ్యగలదియు తేజోవంతమైనదియునగు మనస్సు పుట్టెను. 12వ దగు అహంకారము, 13వ దగు ప్రాణము, 14వ దగు దేహము, 15వ దగు బుద్ధి, సూక్ష్మభూతములగు పంచ తన్మాత్రలు, పంచమహాభూతములు; ఈ రీతిగా 25 తత్త్వములతో నిండిన సృష్టిగా విరాట్ పురుషుడు జన్మించెను ఈ సృష్టిలో పరమాత్మ (పురుషుడు) అధిష్ఠానరూపములో ప్రవేశించెను.— ఆ పిమ్మట 25 తత్త్వములతో వొప్పుచున్న విరాట్పురుషునినుండి ప్రధాన సంవత్సరములు కాలస్వరూపములో పుట్టెను.— ఆ పిమ్మట శ్రీమన్నారాయణుడు మరియొక సంకల్పముతో హృదయములో ధ్యానముచేసెను. ధ్యానములోనున్న నారాయణుని లలాటమునుండి త్రినేత్రుడును, త్రిశూలపాణియునగు పురుషుడు జన్మించెను. తేజోవంతుడగు ఆ పురుషునియందు యశస్సు, సత్యము బ్రహ్మచర్యము తపస్సు వైరాగ్యము ప్రత్యేకవిలక్షణ మనస్సు ఐశ్వర్యము ప్రణవసహిత వ్యాహృతులు ఋగ్యజు స్సామాథర్వణవేదములు సకల ఛందస్సులు- ఇవి అన్నియు ప్రకాశించుచుండెను. ఇందువలననే ఈ పురుషుడు ఈశానుడు; మహాదేవుడు; మహాదేవుడు.— ఆ పిమ్మట మరియొక సంకల్పముతో శ్రీమన్నారాయణుడు మరల తన మనస్సులో ధ్యానముచేసెను. ధ్యానములోనున్న నారాయణుని లలాటమునుండి స్వేదముపుట్టెను. ఆ స్వేదమే సర్వత్ర వ్యాపించిన జలములుగానయ్యెను. ఈ యుదకమునుండి స్వర్ణకాంతితోనున్న ఒక అండము పుట్టెను. ఆ యండమునుండి చతుర్ముఖబ్రహ్మ జన్మించెను.— ఈ బ్రహ్మ పూర్వాభిముఖముగానుండి ధ్యానముచేసెను. అప్పుడు భూః అను వ్యాహృతి, గాయత్రీ ఛందస్సు, ఋగ్వేదము, అగ్ని దేవత ఆవిర్భవించెను. ఆ పిమ్మట మరల పశ్చిమాభిముఖుడై ధ్యానముచేసెను. అప్పుడు భువః అనువ్యాహృతి, త్రిష్టుప్ ఛందస్సు, యజుర్వేదము, వాయుదేవత ఆవిర్భవించెను. ఆ పిమ్మట మరల ఉత్తరాభిముఖుడై ధ్యానముచేసెను. అప్పుడు స్వః అనువ్యాహృతి, జగతీ ఛందస్సు, సామవేదము, సూర్యదేవత జన్మించెను. ఆ పిమ్మట దక్షిణాభిముఖుడై ధ్యానముచేయగా మహః అను వ్యాహృతి, అనుష్టుప్ ఛందస్సు, అథర్వణవేదము, సోమదేవత ప్రభవించెను.— ఆ పిమ్మట మరల బ్రహ్మధ్యానముచేసి క్షీరసాగర మధ్యభాగములో ఒక దేవుని దర్శించెను. సహస్రాది శీర్షములతో ప్రకాశించు ఆ దేవునకు సహస్రాది నేత్రములుండెను. ఆ దేవత విశ్వ కళ్యాణ కారకమై, విశ్వాతీతమై, నిత్యమై, సర్వస్వరూపమై, విలసిల్లుచుండెను. ఆతడే శ్రీహరి, శ్రీమన్నారాయణుడు, ఈ సమస్త జగత్తు ఆ పరమపురుషుడే. ఈ సకల జగత్తునకు ఆ శ్రీమన్నారాయణుడు జీవనాధారమై యున్నాడు.

ఆ నారాయణుడే విశ్వపతి, విశ్వేశ్వరుడు, విశ్వరూపుడు, అధోముఖముగానున్న పద్మపుమొగ్గ రీతిగా, పద్మకోశ సమానముగా (మానవుని) హృదయము క్రిందికి వ్రేలాడుచుండును. ఆ హృదయమధ్యమున అనేక నాడులు కలిసియున్నవి. దానిమధ్యభాగములో నాలుగు ప్రక్కలయందును మహాజ్వాలలతో వైశ్వానరాగ్ని వెలుగుచుండును. ఆయగ్ని యొక్క మధ్యభాగములో అతిసూక్ష్మ దీపశిఖవలెనున్న ఒకజ్వాల ఊర్ధ్వముఖముగా వెలుగుచుండును. దాని శిఖామధ్య భాగములో పరమాత్మ ప్రకాశించుచున్నాడు. అతడే బ్రహ్మ, అతడే ఈశానుడు అతడే దేవేంద్రుడు, అతడే అక్షరుడు, పరతత్త్వము, స్వరాట్టు; అని మహోపనిషత్తు. (సృష్టి క్రమము విషయములో బ్రహ్మర్షులు విభిన్న విధానములలో వర్ణించియున్నారు. సృష్టి పరిణామమంతము మాయా కార్యము గావున, దేనికదియే సత్యముగా భావించవలెను.)

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ శుకో నామ మహాతేజా స్స్వరూపానందతత్పరః, జాతమాత్రేణ మునిరా డ్యత్సత్యం తదవాప్తవాన్. తేనాసౌ స్వవివేకేన స్వయమేవ మహామనాః, ప్రవిచార్య - చిరం సాధు స్వాత్మనిశ్చయ మాప్నుయాత్, అనాఖ్యత్వా దగమ్యత్వా న్మన ష్షష్ఠేంద్రియస్థితేః, చిన్మాత్ర మేవ మాత్మాణు రాకాశాదపి సూక్ష్మతః॥ [1]

తా :- మహాతేజోవంతుడును, స్వరూపానంద తత్పరుడును, అయిన శ్రీ శుకుడను మునిరాట్ నివసించుచుండెను. ఆ మునీశ్వరుడు జన్మతోనే సత్యపదార్థమును పొందెను.— అందువలన ఆ మహాత్ముడగు శ్రీ శుకుడు స్వకీయ వివేకముతో, ఇతరులయొక్క ఉపదేశమును పొందకయే, బహుకాలము స్వయముగా తనకుతానే చక్కగా ఆత్మవిచారణచేసి, మనస్సుతోగూడిన 6 ఇంద్రియములను నిగ్రహించి ఆత్మస్వరూప నిశ్చయజ్ఞానమును పొందెను. అనిర్వాచ్యమైయున్నందువలనను, అగమ్యముగానున్నందువలనను, అణుమాత్ర స్వరూపమగుటవలనను, చిన్మాత్రమగు నీ పరమాత్మ ఆకాశముకంటె అతిసూక్ష్మముగానున్నది.

మం.శ్లో॥ చిదణోః పరమస్యాంతః కోటిబ్రహ్మాండరేణవః, ఉత్పత్తి స్థితి మభ్యేత్య లీయంతే శక్తి పర్యయాత్, ఆకాశం బాహ్యశూన్యత్వా దనాకాశంతు చిత్త్వతః, న కించి ద్య దనిర్దేశ్యం వస్తుసత్తేతి కించన, చేతనోఽసౌ ప్రకాశత్వా ద్వేద్యాభావా చ్ఛిలోపమః, స్వాత్మని వ్యోమని స్వచ్ఛే జగదున్మేషచిత్రకృత్, తద్భామాత్రమిదం విశ్వమితి న స్యా త్తతః పృథక్, జగద్భేదోఽపి తద్భానమితి భేదోఽపి తన్మయః, సర్వగ స్సర్వసంబంధో గత్యభావా న్నగచ్ఛతి, నాస్త్యసావాశ్రయాభావా త్సద్రూపత్వా దథాస్తిచ [2]

తా :- పరమసూక్ష్మమగు నీ చిద్వస్తువునందు మాయాశక్తియొక్క విషమగుణములతో, అనంత కోటి

బ్రహ్మాండ రేణువులు ఉత్పత్తిస్థితి లయములను పొందుచుండును. — బాహ్యముగా శూన్యమువలె కనిపించుచున్నందువలన, పరబ్రహ్మమును ఆకాశమని చెప్పబడుచున్నది. చిత్ స్వరూపముగా నున్నందువలన ఆ బ్రహ్మము ఆకాశమునందు విలక్షణమైయున్నది. ఆ బ్రహ్మము ఆకాశముకాదు, ఆకాశములేనిది. ఇట్టి దీని నిర్దేశించుటకు వీలుకానిది. అదియే సత్తు, చిత్తు.— ఈ ఆత్మవస్తువు ప్రకాశస్వరూపము; చేతనము; విజ్ఞానఘనమై శిలాసదృశ్యమైయున్నది. ఆకాశమువలె స్వస్వరూపములో తదధిష్ఠానముగా అనుభూతమైయున్నది. చిత్రవిచిత్రముగానున్న జగత్తుయొక్క వికాసమును ఛేదించుచున్నది. — ఈ విశ్వము, తత్పద లక్ష్యముగానున్న పరమాత్మయొక్క ప్రకాశమాత్రము. అందువలన ఈ విశ్వము, ఆత్మకంటె ప్రత్యేకముగా సత్తకలదికాదు. జగత్తుయొక్క భేదభావముగూడ ఆత్మయందే భాసమగుచున్నది (ప్రకాశించుచున్నది). అందువలన ఈ భేదమంతయు ఆత్మమయమైయున్నది. — అధిష్ఠానరూపములో ఈ యాత్మ సర్వముతో సంబంధముగలదైయున్నది; సర్వవ్యాపకమై గమనక్రియలేకయున్నది. జాతి గుణ క్రియాదులు ఈయాత్మకులేవు. త్రికాలాబాధ్యమై సత్యమైయున్నది.

మం.శ్లో॥ విజ్ఞానమానందం బ్రహ్మ రాతేర్దాతుః పరాయణమ్, సర్వసంకల్పసన్న్యాసశ్చేతనా యాః పరిగ్రహః, జాగ్రతః ప్రత్యయాభావం యస్యాహుః ప్రత్యయం బుధాః యత్సంకోచ వికాసాభ్యాం జగత్ప్రళయ సృష్టయః, నిష్ఠా వేదాంతవాక్యానా మథవాచామగోచరః, అహం సచ్చిత్పరానంద బ్రహ్మైవాస్మి న చేతరః, స్వయైవ సూక్ష్మయా బుద్ధ్యా సర్వం విజ్ఞాతవాన్ శుకః, స్వయం ప్రాప్తే పరే వస్తు న్యవిశ్రాంతమనాస్థితః ఇదం వస్త్వితి విశ్వాసం నాసావాత్మ న్యుపాయయౌ, కేవలం విరరామాస్య చేతో విషయ చాపలమ్, భోగేభ్యో భూరి భంగేభ్యో ధారాభ్య ఇవ చాతకః, ఏకదాసోఽమల ప్రజ్ఞో మేరావేకాంత సంస్థితమ్, పప్రచ్ఛ పితరం భక్త్యా కృష్ణద్వైపాయనం మునిమ్[౬]

తా:- అయ్యదియే విజ్ఞానానంద స్వరూపమగు పరబ్రహ్మము. త్యాగమూర్తులకు అది పరమగతిగానున్నది. సర్వసంకల్ప సన్న్యాసపూర్వకముగా శుద్ధమనస్సుతో ఆ బ్రహ్మమును గ్రహించవలెను. అయ్యది భావాతీతము, భావరహితము. — జాగ్రదవస్థలోనున్నపుడు ఎవరికి దృశ్యమాన జ్ఞానము నశించునో, వానియొక్క స్థితినే జ్ఞానమని పెద్దలు చెప్పెదరు. వృత్తిజ్ఞాన శూన్యజ్ఞానమే జ్ఞానమని బుధులు చెప్పుదురు. జగదుత్పత్తి ప్రళయములు వృత్తిజ్ఞానముయొక్క వికాససంకోచములు. — "వాక్కులకు అగోచరమైన సచ్చిదానంద పరబ్రహ్మమే నేను; తదితరము నేనుగాను—" అను సిద్ధాంతమే వేదాంతవచనముల పర్యవసానము. - స్వయముగా సూక్ష్మబుద్ధితో శ్రీశుకమునీంద్రుడు సర్వమును తెలిసికొనెను. అట్లు తెలిసికొనినను స్వయంప్రాప్త పరతత్త్వమునందు సంతృప్తిగల మనోవిశ్రాంతిని మాత్రము అనుభవించలేకపోయెను. — శ్రీ శుకుడు "ఇయ్యదియే సత్యవస్తువు" అను విశ్వాసమును తనలో పొందలేకపోయెను. మేఘ జలధారనుండి చాతకపక్షి బయటకురాని రీతిగా, బహువిధ భోగములనుండి, విషయ - చాపల్యముల

నుండి ఉపరతినిపొందినవారై ఆత్మయందే నిలకడగలవారై యుండెను. — ఒకప్పుడు మేరుపర్వత ప్రాంతమున ఒంటరిగానున్నవాడును, విమలప్రజ్ఞావంతుడునునగు ఆ శుక బ్రహ్మ, తన తండ్రియగు శ్రీకృష్ణద్వైపాయనుని (వ్యాసులవారిని) దర్శించి భక్తి ప్రపత్తులతో నీరీతిగా ప్రశ్నించెను.

మం.శ్లో॥సంసారాడంబరమిదం కథమభ్యుత్థితం మునే, కథంచ ప్రశమం యాతి కియత్కస్య కదా వద, ఏవం పృష్టేన మునినా వ్యాసే నాఖిల మాత్మజే, యథావదఖిలం ప్రోక్తం వక్తవ్యం విదితాత్మనా, అజ్ఞాసిషం పూర్వమేవమహ మిత్యథ తత్పితుః, స శుకః స్వకయా బుద్ధ్యా న వాక్యం బహుమన్యతే, వ్యాసోఽపి భగవాన్బుద్ధ్వా పుత్రాభిప్రాయ మీదృశమ్, ప్రత్యువాచ పునః పుత్రం నాహం జానామి తత్త్వతః, జనకో నామ భూపాలో విద్యతే మిథిలాపురే, యథావద్వేత్త్యసౌ వేద్యం తస్మాత్సర్వ మవాప్స్యసి, పిత్రేత్యుక్త శ్శుకః ప్రాయాత్సుమేరో ర్వసుధాతలమ్, విదేహనగరీం ప్రాప జనకేనాభిపాలితామ్, ఆవేదితోఽసౌ యాష్టీకై ర్జనకాయ మహాత్మనే, ద్వారి వ్యాససుతో రాజన్ శుకోఽత్ర స్థిత వానితి [4]

తా:- మునిపుంగవా! ఈ సంసారాడంబరము ఏ రీతిగా ఉత్పత్తి అయినది? దీని రూపమెయ్యది? మరియు నీ సంసారము ఎటువంటివారికి, ఎప్పుడు ఏ విధముగా ఉపశమించును? తెలియజేయుము. — ఈ రీతిగా ప్రశ్నించిన పిమ్మట బ్రహ్మవేత్తయగు వ్యాసమహర్షి తన పుత్రుడగు శ్రీ శుకునకు యథావిధముగా వక్తవ్యమంతయు వివరించి చెప్పెను. — ఆ పిమ్మట ఆ శుకుడు, ఈ సర్వవిషయములు స్వబుద్ధి వలన నాకు పూర్వమే తెలిసియున్నవి అని భావించి తన తండ్రి వచనములను గౌరవించలేదు. — భగవంతుడగు వ్యాసమహర్షి ఈ రీతిగానున్న శ్రీ శుకుని అభిప్రాయమును తెలిసికొని తన పుత్రునితో నిట్లు చెప్పెను: తత్త్వతః నాకీ విషయములు తెలియవు, అని.— మిధిలా పట్టణమునందు జనకభూపాలుడొకడున్నాడు, ఆ జనకుడు నీ ప్రశ్నలన్నింటికి సరియగు సమాధానములను చెప్పగలడు. పుత్రా! నీవు ఆ జనకుని దగ్గరకుపోయి తెలిసికొనదగిన విషయములన్నియు తెలిసికొనవచ్చును. — తన తండ్రి యీ విధముగా చెప్పిన పిమ్మట శ్రీ శుకుడు సుమేరుపర్వతమునుండి క్రిందకు దిగి, వసుధాతలములో ప్రయాణముచేసి, జనకుడు పరిపాలించున్న విదేహ (మిధిలా) నగరమునకు చేరెను. - అక్కడ ద్వారపాలకులు మహాత్ముడగు జనక మహారాజుతో రాజా! వ్యాసమహర్షి పుత్రుడగు శ్రీ శుకమునీంద్రుడు వచ్చి మన సింహద్వారము దగ్గరనున్నాడు, అని తెలియజేసిరి.

మం.శ్లో॥జిజ్ఞాసార్థం శుకస్యాసావాస్తామేవేత్యవజ్ఞయా, ఉక్త్వా బభూవ జనకస్తూష్ణీం సప్తదినాన్యథ, తతః ప్రవేశయామాస జనక శ్శుక మంకణే, తత్రాహాని స సప్తైవ తథై వావస

దున్మనాః, తతః ప్రవేశయామాస జనకోఽంతః పురాజిరే. రాజా న దృశ్యతే తావదితి సప్తదినాని తమ్, తత్రోన్మదాభిః కాంతాభిర్భోజనై ర్భోగసంచయైః, జనకో లాలయామాస శుకం శశి నిభాననమ్, తే భోగాస్తాని భోజ్యాని వ్యాసపుత్రస్య తన్మనః, నాజహ్రుర్మంద పవనో బద్ధపీఠమివాచలమ్, కేవలం సుసమః స్వచ్ఛో మౌనీ ముదితమానసః, సంపూర్ణ ఇవ శీతాంశు రతిష్ఠదమలశ్శుకః [౭]

తా:- అప్పుడు జనకుడు శ్రీ శుకుని పరీక్షనిమిత్తమై అవజ్ఞతో చేసిన రీతిగా ఏవిధమైన గౌరవమర్యాదలు చేయలేదు. ఆ శుకుడు అచ్చటనే యుండనిమ్ము అని చెప్పి 7 రోజులు తూష్ణీభావమును వహించెను. .. ఆ పిమ్మట జనకుడు శ్రీ శుకుని రాజప్రాసాద ప్రాంగణమునందు ప్రవేశపెట్టెను. ఆ భవనములోగూడ మరల 7 రోజులవరకు జనక మహారాజు శ్రీ శుకునికి దర్శనమీయలేదు.... తదుపరి యవ్వనవతులగు సుందరస్త్రీలతో, శశి నిభాననుడగు శ్రీశుకునికి బహువిధ రాజభోగములతో, మంచి భోజనములతో, సత్కారములను చేయించెను.... బద్ధపీఠముగానున్న పర్వతమును, మందపవనములు కదలింపజాలని రీతిగా, ఈ సకల భోగభోజ్యాది సత్కారములు వ్యాసపుత్రుడగు శ్రీశుకుని మనస్సును కొంచెముగూడ చలింపజేయలేకపోయెను.... శ్రీ శుకుడు కేవలమగు సమసంకల్పముతో, పవిత్రభావముతో, ప్రసన్న మనస్సుతో మౌనదీక్షతో నిర్మల పూర్ణచంద్రునివలె నిశ్చలముగా నుండెను.

మం.శ్లో॥పరిజ్ఞాతస్వభావం తం శుకం స జనకో నృపః, ఆనీయ ముదితాత్మాన మవలోక్య ననామహ, నిశ్శేషితజగత్కార్యః ప్రాప్తాఖిలమనోరథః, కిమీప్సితం తవేత్యాహ కృత స్వాగత మాహ తమ్, సంసారాడమ్బరమిదం కథమభ్యుత్థితం గురో, కథం ప్రశమమాయాతి యథావత్కథయాశు మే, యథావ దఖిలం ప్రోక్తం జనకేన మహాత్మనా, తదేవ యత్పురా ప్రోక్తం తస్య పిత్రా మహాధియా, స్వయమేవ మయా పూర్వ మభిజ్ఞాతం విశేషతః, ఏతదేవహి పృష్టేన పిత్రా మే సముదాహృతమ్, భవతా ప్యేష ఏవార్థః కథితో వాగ్విదాం వర, ఏష ఏవహి వాక్యార్థ శ్శాస్త్రేషు పరిదృశ్యతే, మనోవికల్పసంజాతం తద్వికల్ప పరిక్షయాత్, క్షీయతే దగ్ధసంసారో నిస్సార ఇతి నిశ్చితః [౮]

తా:- జనకమహారాజు శ్రీ శుకుని స్వభావమును పరికించిచూచి, స్వయముగ భవనములోనికి తీసుకొనివచ్చి ముదితాత్ముడగునా శుకునికి నమస్కారముచేసెను.... జనకుడు శుకునకు స్వాగతమిచ్చి, శుభాగమనమును చెప్పి "శ్రీ శుకేంద్రా! ఈ లోకములో మీకు కర్తవ్యకార్యమెద్దియు శేషించియుండలేదు. ప్రాప్తాఖిల మనోరథులై యున్నారు.

సంసారసంగము మీకులేదు. మీకు కోరదగినది యేమియున్నది?" అని పలికెను.... అప్పుడు శ్రీ శుకుడు ఈ రీతిగా వచించెను, "గురుదేవా! ఈ సంసారాడంబరము ఏ రీతిగా వచ్చినది? ఈ సంసారము ఏ రీతిగా లయించుచున్నది? నాకీ విషయమును యథాతథముగా తెలియజేయవలెను."--- అప్పుడు మహాత్ముడగు జనకుడు శ్రీ శుకునకు ఉన్నదున్నట్లు సమస్తమును తెలియజేసెను. మహాజ్ఞానసంపన్నుడగు వ్యాసభగవానుడు, తన తండ్రిగూడ ఈ విధముగనే పూర్వము బోధచేసియుండెను.... అప్పుడు శ్రీ శుకుడిట్లు చెప్పెను. ఇంతకుపూర్వమే స్వయముగ ఈ విషయములను తెలిసికొని యుంటిని. నేను ప్రశ్నించినప్పుడు మానాన్నగారుగూడ ఈ విషయమును విపులముగా బోధచేసియుండిరి--- మహా వక్తలు జ్ఞానసంపన్నులగు మీరుగూడ ఈ విషయములనే బోధచేసియున్నారు. ఈ వాక్యార్థమే శాస్త్రములయందును గనిపించుచున్నది.--- ఈ సంసారము మనోవికల్పమువలన పుట్టుచున్నదై, ఆ వికల్పరాహిత్యము వలననే నశించుచున్నదైయున్నది. దగ్ధమగు నీ సంసారము (పాడుసంసారము) నిస్సారముగానున్నది. దీనికి ఉనికిలేదు. ఇయ్యదినా నిశ్చితాభిప్రాయము.

మం.శ్లో॥తత్కిమేతన్మహాభాగ సత్యం బ్రూహి మమాచలమ్, త్వత్తో విశ్రమ మాప్నోమి చేతసా భ్రమతా జగత్, శృణు తావ దిదానీం త్వం కథ్యమానమిదం మయా, శ్రీశుకజ్ఞాన విస్తారం బుద్ధిసారాంతరాంతరమ్, యద్విజ్ఞానాత్పుమాం త్సద్యో జీవన్ముక్తత్వ మాప్నుయాత్, దృశ్యం నాస్తీతి బోధేన మనసో దృశ్యమార్జనమ్, సంపన్నం చేత్తదుత్పన్నా పరా నిర్వాణ నిర్వృతిః, అశేషేణ పరిత్యాగో వాసనా యాయ ఉత్తమః, మోక్ష ఇత్యుచ్యతే సద్భిస్స ఏవ విమల క్రమః, యే శుద్ధవాసనా భూయో న జన్మానర్థభాగినః, జ్ఞాతజ్ఞేయాస్త ఉచ్యంతే జీవన్ముక్తా మహాధియః, పదార్థభావనాదార్ఢ్యం బంధ ఇత్యభిధీయతే, వాసనాతానవం బ్రహ్మన్ మోక్ష ఇత్యభిధీయతే [7]

తా:- మహాత్మా! ఈ సంసారమెట్టిది? సంసార విషయములో సత్యమగు మీ అభిప్రాయమును తెలుపుడు. పారమార్థిక సత్యముగూడ తెలుపుడు. భ్రాంత చిత్తముగల నేను మీ బోధవలన విశ్రాంతిని పొందగలను....అప్పుడు శుకుని గురించి జనకమహారాజు ఈ రీతిగాచెప్పెను. శుకమునీంద్రా! జ్ఞాన విస్తారమును సారాంశములను విపులముగా చెప్పుచున్నాను. శ్రవణముచేయుము.... ఈ విషయములను అర్థముచేసికొనినచో జీవుడు వెంటనే జీవన్ముక్తదశను పొందుచున్నాడు.--- దృశ్యములేనేలేదు. అనెడు ఆత్మజ్ఞానముతో, మనస్సులోనున్న దృశ్యభావములను తుడిచివేసినచో తక్షణమే మహోన్నతమగు నిర్వాణ సుఖము ఉత్పన్నమగును--- వాసనలను (రాగద్వేషాదులను) సంపూర్ణముగ పరిత్యజించుటయే ఉత్తమమోక్షము, అని సజ్జనులు వచించుచున్నారు. మోక్షమునకు ఇయ్యదియె సరియైన మార్గము.--- ఎవరైతే పరిశుద్ధవాసనలతో నిండియున్నారో, వారు తిరిగి జననమరణాదిగాగల అనర్థమును పొందరు. అట్టివారే యథార్థమును తెలిసికొనినవారు. అట్టివారే జీవన్ముక్తులు, మహాత్ములు అని చెప్పబడెదరు... హే బ్రహ్మన్! దృఢ

తరమగు విషయచింతనయే బంధమని చెప్పబడును. వాసనాక్షయమే మోక్షమని చెప్పబడును. (దేహ, లోక, శాస్త్ర వాసనలే, సర్వవాసనలు.)

మం.శ్లో॥ తపః ప్రభృతినా యస్మై హేతునైవ వినా పునః. భోగా ఇహ న రోచంతే స జీవన్ముక్త ఉచ్యతే, ఆపతత్సు యథాకాలం సుఖదుఃఖేష్వనారతః. న హృష్యతి గ్లాయతి యస్స జీవన్ముక్త ఉచ్యతే, హర్షామర్షభయక్రోధ కామ కార్పణ్య దృష్టిభిః, న పరామృశ్యతే యోఽంత స్సజీవన్ముక్త ఉచ్యతే. అహంకారమయీం త్యక్త్వా వాసనాం లీలయైవ యః, తిష్ఠతి ధ్యేయ సంత్యాగీ స జీవన్ముక్త ఉచ్యతే, ఈప్సితానీప్సితే న స్తో యస్యాంతర్వృత్తి దృష్టిషు, సుషుప్తివ ద్యశ్చరతి స జీవన్ముక్త ఉచ్యతే. అధ్యాత్మరతిరాసీనః పూర్ణః పావన మానసః, ప్రాప్తా నుత్తమవిశ్రాంతి ర్న కించి దిహ వాంఛతి. యో జీవతి గతస్నేహ స్స జీవన్ముక్త ఉచ్యతే [8]

తా:- తపస్సు మున్నగు సాధనలు చేయకయే, సహజముగా ఎవరికి భోగములు రుచింపవో అతడు జీవన్ముక్తుడని చెప్పబడును,— కాలానుగుణ్యంగా నిరంతరము సుఖదుఃఖములు సంభవించుచుండినను ఎవడు హర్ష విషాదములను పొందడో అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— హర్షము, అమర్షము, భయము, క్రోధము, కామము, కార్పణ్యము, ఈ సంకల్పవృత్తులు ఎవని అంతఃకరణమును స్పృశింపజాలవో అతడే జీవన్ముక్తుడని చెప్పబడును.— అహంకారసహిత వాసనను అవలీలగా త్యజించి ఎవడు దృశ్యమును త్యాగముచేయునో అతడు జీవన్ముక్తుడని చెప్ప బడును.— ఎవని అంతర్ముఖ దృష్టిలో ఇష్టానిష్టములులేక యుండునో, ఎవడు సుషుప్తావస్థలోనున్నవానివలె సంచ రించునో, అతడే జీవన్ముక్తుడని చెప్పబడును.— ఎవడు సర్వదా ఆత్మానందమును పొందుచుండునో, ఎవని మనస్సు పూర్ణముగా పావనముగా నుండునో, ఎవడు సర్వోత్తమ విశ్రాంతినిపొంది యే విషయమును వాంఛించక గత స్నేహుడై జీవించునో అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.

మం.శ్లో॥ సంవేద్యేన హృదాకాశే మనాగపి న లిప్యతే, యస్యాసావజడా సంవి త్స జీవన్ముక్త ఉచ్యతే, రాగద్వేషౌ సుఖం దుఃఖం ధర్మాధర్మౌ ఫలాఫలే, యః కరో త్యనపేక్షైవ స జీవన్ముక్త ఉచ్యతే. మౌనవా న్నిరహంభావో నిర్మానో ముక్తమత్సరః, యః కరోతి గతో ద్వేగ స్సజీవన్ముక్త ఉచ్యతే. సర్వత్ర విగతస్నేహో య స్సాక్షివదవస్థితః, నిరిచ్ఛో వర్తతే కార్యే స జీవన్ముక్త ఉచ్యతే. యేన ధర్మ మధర్మం చ మనో మననమీహితమ్ సర్వమంతః పరిత్యక్తం స జీవన్ముక్త ఉచ్యతే. యావతీ దృశ్యకలనా సకలేయం విలోక్యతే,

సా యేన సుష్ఠు సంత్యక్తా స జీవన్ముక్త ఉచ్యతే. కట్వామ్లం లవణం తిక్త మమృష్టం మృష్టమేవచ, సమమేవ చ యో భుంక్తే స జీవన్ముక్త ఉచ్యతే. జరా మరణ మాపచ్చ రాజ్యం దారిద్ర్యమేవచ, రమ్యమిత్యేవ యో భుంక్తే స జీవన్ముక్త ఉచ్యతే [9]

తా:- ఎవనియొక్క హృదయము ఆకాశమురీతిగా దృశ్యవిషయములయందు కొంచెముగూడ సంగము పెట్టుకొనకయుండునో, ఎవని బుద్ధి జడముకాకనుండునో, ఎవడు చైతన్యమయుడై యుండునో, అతడే జీవన్ముక్తుడని చెప్పబడును.—ఎవడు రాగద్వేషములను, సుఖదుఃఖములను, ధర్మాధర్మములను, ఫలాఫలములను లక్ష్యముచేయక, అపేక్షారహితుడై నిష్కామభావముతో సత్కర్మలను చేయుచుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.—ఎవడు, మౌనదీక్షగలవాడై, అహంకారరహితుడై, మానములేనివాడై, ముక్తమత్సరుడై, ఉద్వేగరహితుడై, నిస్సంకల్పుడై కర్తవ్యకర్మలను చేయుచుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.—ఎవడు సర్వత్ర విగత స్నేహితుడై, సాక్షి భావముతో నుండునో, ఇచ్ఛారహితుడై సత్కర్మలు చేయుచుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.—ఎవడు తన మనస్సులో ధర్మాధర్మములను, సమస్త సంకల్పములను, ఇష్టములను, సర్వమును పరిత్యజించియున్నాడో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.—ఎవడు కనిపించుచున్న ఈ సమస్త దృశ్యములను సమ్యక్ దృష్టితో పరిత్యజించి యుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.—కారము, పులుపు, ఉప్పు, చేదు, రుచి, అరుచి—వీటన్నింటిని సమభావముతో నెవడు భుజించుచున్నాడో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును. — వృద్ధాప్యము, మరణము, ఆపద, రాజ్యము, దరిద్రము అను వీటన్నింటిని సమభావముతో ప్రీతిగ నెవడు అనుభవించునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును. (దృశ్యమాన ప్రపంచమంతయు మిథ్యగా భ్రాంతిగా భావించువాడు జీవన్ముక్తుడు.)

మం.శ్లో॥ ధర్మాధర్మౌ సుఖం దుఃఖం తథా మరణజన్మనీ, ధియా యేన సుసంత్యక్తం స జీవన్ముక్త ఉచ్యతే. ఉద్వేగానందరహితః సమయా స్వచ్ఛయా ధియా, న శోచతి న చోదేతి స జీవన్ముక్త ఉచ్యతే. సర్వేచ్ఛా సకలా శ్శంకా స్స ర్వేహా స్సర్వనిశ్చయాః, ధియా యేన పరిత్యక్తా స్స జీవన్ముక్త ఉచ్యతే. జన్మ స్థితి వినాశేషు సోదయా స్తమయేషుచ, సమమేవ మనో యస్య స జీవన్ముక్త ఉచ్యతే. న కించ న ద్వేష్టి తథా న కించిదపి కాంక్షతి, భుంక్తేయః ప్రకృతాన్ భోగాన్ స జీవన్ముక్త ఉచ్యతే. శాంతసంసారకలనః కలావానపి నిష్కళః, యస్స చిత్తోఽపి నిశ్చిత్త స్స జీవన్ముక్త ఉచ్యతే. యస్సమస్తా ర్జజాలేషు వ్యవహార్యపి నిస్స్పృహః, పరార్థేష్వివ పూర్ణాత్మా స జీవన్ముక్త ఉచ్యతే [10]

తా:- ధర్మాధర్మములు, సుఖదుఃఖములు, జననమరణములు, ఇవన్నియు ఎవడు బుద్ధితో పూర్ణముగా త్యాగముచేయుచున్నాడో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— ఉద్వేగానందరహితుడై స్వచ్ఛమగు సమత్వబుద్ధితో,

పొంగిపోవుట, క్రుంగిపోవుటలేకయుండునో అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— సర్వేచ్ఛలను, సకల సంశయములను, సర్వప్రయత్నములను, సర్వనిశ్చయములను ఎవడు జ్ఞానబుద్ధితో పరిత్యజించియున్నాడో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— సృష్టి స్థితి లయములయందును, ఉదయాస్తమయములయందును (భావాభావముల యందును) ఎవని మనస్సు సమభావముతో నుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— ఎవడు కొంచెముగూడ ద్వేషింపడో, కాంక్షింపడో, రాగద్వేషరహితుడో, ఎవడు ప్రారబ్ధభోగములను అనుభవించుచుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— ఎవడు సంసార సంకులములో శాంతుడై యుండునో, కళాయుక్తుడైగూడ నిష్కళుడై యుండునో, మనస్సు ఉండిగూడ అమనస్కుడై యుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.— ఎవడు సమస్త సంపదలయందుండియు, సమస్త వ్యవహారములయందుండియు, స్పృహలేనివాడై యుండునో, పూర్ణబోధస్వరూపుడుగా నుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.

మం.శ్లో॥ జీవన్ముక్తపదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే, విశత్యదేహముక్తత్వం పవనోఽస్పందతా మివ. విదేహముక్తో నోదేతి నాస్తమేతి న శామ్యతి, న సన్నాసన్న దూరస్థో న చాహం న చ నేతరః. తతః స్తిమితగంభీరం న తేజో న తమస్తతమ్, అనాఖ్యమనభివ్యక్తం సత్కించిదవశిష్యతే. న శూన్యం నాపి చాకారి న దృశ్యం నాపి దర్శనమ్, న చ భూతపదార్థౌఘః సదసంతతయా స్థితమ్, కిమప్య వ్యపదేశాత్మా పూర్ణాత్పూర్ణతరాకృతిః, న సన్నాసన్న సదసన్నా భావో భావనం నచ. చిన్మాత్రం చైత్యరహిత మనంత మజరం శివమ్, అనాదిమధ్యపర్యంతం యదవాది నిరామయమ్, ద్రష్టృదర్శనదృశ్యానాం మధ్యే యద్దర్శనం స్మృతమ్, నాతః పరతరం కించిన్నిశ్చయోఽస్త్యపరో మునే, స్వయమేవ త్వయా జ్ఞాతం గురుతశ్చ పునశ్శ్రుతమ్, స్వసంకల్ప వశాద్బద్ధో నిస్సంకల్పాద్విముచ్యతే [11]

తా :- జీవన్ముక్తుడు తన శరీరము పడిపోయిన సమయములో శ్వాస ఆగిపోయిన వెంటనే, జీవన్ముక్తపదవినిదాటి విదేహముక్తపదవిని అధిష్ఠించుచున్నాడు. విదేహముక్తుడు జన్మించడు. మరణించడు. అతడు నిర్వికారుడై యున్నాడు. సత్తుకాదు, అసత్తుకాదు, దూరముకాదు, దగ్గరకాదు, అహముకాదు, తదితరమునుకాదు. - ఆ జీవన్ముక్తుని స్థితి యెట్టిదనగా, అత్యంత నిశ్చలము, మహాగంభీరమునయియుండును. అది ప్రకాశముగాదు, చీకటియుగాదు, మహావ్యాపకమై, అద్వితీయమై సర్వత్ర నిండియుండును. అనాఖ్యముగా, అనభివ్యక్తముగా, అతీతముగా నొక్కటి శేషించి యుండును.— అది శూన్యముగాదు, సాకారమునుగాదు. దృశ్యముకాదు, దర్శనముగూడకాదు, భూతపదార్థ సముదాయము కాదు. కేవల సత్తామాత్రము. అనంతరూపములో సంస్థితమైయుండును.— ఇదమిత్థమని వచించుటకు సాధ్యముకాక

యుండును.— పూర్ణముకంటే అధికపూర్ణముగానుండును, అది సత్తుకాదు, అసత్తుగాదు. సదసత్తుగూడకాదు. భావము కాదు, భావనయుగూడకాదు... అది కేవల చిత్పదార్థము. మహాచైతన్యము, అనంతమై, అజరమై, శివమై, ఆదిమధ్యాంత రహితమై నిరామయమైయున్నది. అనాది సత్యపదార్థము... ద్రష్టృ దర్శన దృశ్యములనెడి త్రిపుటి మధ్యభాగములో కేవలదర్శనమేదికలదో అదే అది. దీనికంటె గొప్పది ఉత్తమమైనది మరి యేదియునులేదు. శుకమునీంద్రా! ఇదియే నిశ్చయము, ఇదియే సిద్ధాన్తము. ఇంతకుమించి యెద్దియునులేదు... ఈ తత్త్వరహస్యమును నీవు స్వయముగా తెలిసికొని యున్నావు. మరియు నీ తండ్రినుండిగూడ ఈ తత్త్వమే వినియున్నావు. జీవుడు తన సంకల్పముతో బద్ధుడగుచున్నాడు! సంకల్పశూన్యుడై ముక్తుడగుచున్నాడు.

మం.శ్లో॥ తేన స్వయం త్వయా జ్ఞాతం జ్ఞేయం యస్య మహాత్మనః; భోగేభ్యో హ్యరతిర్జాతా దృశ్యాద్వా సకలాదిహ. ప్రాప్తం ప్రాప్తవ్యమఖిలం భవతా పూర్ణచేతసా, స్వరూపే తపసి బ్రహ్మన్ముక్తస్త్వం భ్రాంతి ముత్సృజ. అతిబాహ్యం తదాఽబాహ్యమన్తరాభ్యంతరం ధియః, శుక పశ్యన్న పశ్యేస్త్వం సాక్షీ సంపూర్ణ కేవలః. విశశ్రామ శుక స్తూష్ణీం స్వస్థే పరమవస్తుని, వీతశోకభయా యాసో నిరీహ శ్ఛిన్న సంశయః. జగామ శిఖరం మేరోః సమాధ్యర్థ మఖండితమ్. తత్ర వర్షసహస్రాణి నిర్వికల్ప సమాధినా, దేశే స్థిత్వా శశామాసా వాత్మన్య స్నేహదీపవత్. వ్యపగతకలనా కళంకశుద్ధ స్స్వయ మమలాత్మని పావనే పదేఽసౌ, సలిలకణ ఇవాంబుధౌ మహాత్మా విగళితవాసన మేకతాం జగామేతి మహోపనిషత్ [12]

తా:. అందువలన నీవు స్వయముగా జ్ఞేయతత్త్వము తెలిసికొన్నవాడవైతివి. ఏ మహాత్మునకు సర్వభోగవిరక్తికలిగియున్నదో, సర్వ దృశ్యవస్తువులయందును విరక్తికలిగియున్నదో, అట్టివానికిగూడ నియ్యది స్వసంవేద్యమే— పూర్ణహృదయముగల నీకు ప్రాప్తవ్యమంతయు ప్రాప్తించియున్నది. బ్రహ్మన్! నీ స్వరూపమే తపస్సైయున్నది. నీవు ముక్తుడవై యున్నావు. భ్రాంతిని విడిచిపెట్టుము. ఓ శుకమునీ! బాహ్యము నతిక్రమించినదియు, బాహ్యరహితమైనదియు. బుద్ధిలోపలనున్న దియునగు తత్త్వమును దర్శించుచు దర్శించినవాడవుగానగుము. సాక్షిగానున్న నీవు పరిపూర్ణుడవుగానున్నావు... అప్పుడు శుకుడు ఛిన్నసంశయుడయి, ఇచ్ఛారహితుడయి, శోకభయాది శూన్యుడయి, తూష్ణీం స్థితిలో (తానుతానుగానుండి) విశ్రాంతిని పొందెను. ఆ పిమ్మట శుకముని అఖండ సమాధి నిమిత్తము మేరుపర్వతశిఖరమునకు పోయెను.— ఆ మేరుపర్వతశిఖరమునందు శుకుడు సహస్రవర్షములు నిర్వికల్ప సమాధిలోనున్నవాడై, తైలరహిత దీపమురీతిగా ఆత్మయందు (స్వరూపస్థితిలో) విశ్రమించినవాడయ్యెను.... జలబిందువు సముద్రములోచేరి అభేదమునుపొందిన రీతిగా, నిర్వాసనాస్థితిని పొందినవాడై, సంకల్పదోషములు పోయినవాడై, పరిశుద్ధుడై ఆ శుకుడు పరమపావనమగు పరమపదముతో ఏకత్వమునుపొందెను.

తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥ నిదాఘో నామ మునిరాట్ ప్రాప్తవిద్యశ్చ బాలకః, విహృత స్తీర్థ యాత్రార్థం పిత్రాను జ్ఞాతవాన్ స్వయమ్. సార్ధత్రికోటి తీర్థేషు స్నాత్వా గృహముపాగతః, స్వోదంతం కథయామాస ఋభుం నత్వా మహాయశాః. సార్ధత్రికోటితీర్థేషు స్నానపుణ్యప్రభావతః, ప్రాదుర్భూతో మనసి మే విచార స్సోఽయమీదృశః. జాయతే మృతయే లోకో మ్రియతే జననాయ చ, అస్థిరాస్సర్వ ఏవేమే న చరాచరచేష్టితాః, సర్వాపదాం పదం పాపా భావా విభవభూమయః. అయశ్శలాకాసదృశాః పరస్పరమసంగినః, శ్లిష్యంతే కేవలాభావా మనః కల్పనయాఽనయా. భావేష్వరతిరాయాతా పథికస్య మరుష్వివ, శామ్యతీదం కథం దుఃఖ మితి తప్తోస్మి చేతసా [1]

తా :- నిదాఘుడను పేరుతో ఒక మునీశ్వరుడు నివసించుచుండెను. అతడు బాల్యమునందే విద్యాభ్యాసమును పూర్తిచేసినవాడై, తన తండ్రియొక్క అనుమతిని తీసుకొని, తీర్థయాత్ర నిమిత్తమై బయలుదేరెను.. 3½ కోట్ల తీర్థములలో స్నానముచేసి కొన్నాళ్ళకు తిరిగి తన తండ్రియొద్దకు ఆశ్రమమునకు చేరెను. మహాయశస్సంపన్నుడగు నిదాఘుడు తన తండ్రియగు ఋభునకు నమస్కారముచేసి తన వృత్తాంతమును ఈ రీతిగా చెప్పుటకుప్రక్రమించెను.... జనకా! 3½ కోట్ల తీర్థములలో స్నానముచేసియుంటిని. అట్టి తీర్థస్నాన పుణ్యప్రభావముతో నామనస్సులో ఈ విధమగు జ్ఞానవిచారణ కలిగియున్నది... సర్వజీవసముదాయము పుట్టుచున్నది. మరియు మరణించుచున్నది. మరల మరల జనన మరణమును పొందుచున్నది. ఇవి అన్నియు అస్థిరములేగదా. సమస్త కష్టములకు పాపములే నిలయమైయున్నవి. సమస్త సత్కర్మలు విభవమునకు స్థానము.... బహువిధరూపములోనున్నవియు, ఇనుపమేకులవలెనుండునవియునగు దుష్టకర్మలు జ్ఞానభావనతో నశించును. పుణ్యపాపకర్మలన్నియు మనఃకల్పిత కర్మలు. పరస్పర విరుద్ధమగు కర్మగతి విచిత్రమైయున్నది.... మరుభూములయందు నడచి నడచి పథికునకు ఆయాసము కలుగురీతిగా, విషయ సుఖము యందు నాకు విరక్తి కలిగియున్నది. ఈ సంసార దుఃఖము ఏరీతిగా తీరునో అను ఆలోచనతో నామనస్సు పరితపించుచున్నది.

మం.శ్లో॥ చింతా నిచయచక్రాణి నానందాయ ధనాని మే, సంప్రసూతకళత్రాణి గృహా ణ్యుగ్రాపదామివ. ఇయమస్మిం స్థితో దారా స్సంసారే పరిపేలవా, శ్రీర్మునేః పరిమోహాయ సాపి నూనం నశర్మదా. ఆయుః పల్లవకోణాగ్ర లంబాంబుకణభంగురమ్, ఉన్మత్త ఇవ సంత్యజ్య యాత్యకాండే శరీరకమ్. విషయాశీ విషాసంగపరిజర్ఝర చేతసామ్, అప్రౌఢాత్మ

వివేకానా మాయురాయాసకారణమ్. యుజ్యతే వేష్టనం వాయో రాకాశస్యచ ఖండనమ్, గ్రంథనంచ తరంగాణామాస్థానాయుషి యుజ్యతే. ప్రాప్యం సంప్రాప్యతే యేన భూయో యేన న శోచ్యతే, పరాయా నిర్వృతేః స్థానం యత్త జ్జీవితముచ్యతే, తరవోఽపి హి జీవంతి జీవంతి మృగపక్షిణః, స జీవతి మనో యస్య మననే నోపజీవతి [2]

తా:- ఐహికచింతలకు నిలయముగానున్న ధనములు నాకు ఆనందమునిచ్చుటలేదు. స్త్రీలు, సంతానము, గృహాది సమస్త విషయములు ఉగ్రమైన ఆపదలకే మూలముగానున్నట్లు నాకు కనుపించుచున్నవి.... మునీశ్వరా! ఈ సంసారములో సానుకూలముగానుండునది, అత్యంత ప్రియమైనది అగు సంపద ఉన్నదిగదా? అని భావించినచో అది యధార్థముగా మహామోహమును కలిగించుచున్నది. అందువలన ఈ భాగ్యము ఆనందమునీయలేదు.- ఆయుర్దాయము పల్లవకోణాగ్రముననుండు నీటిబిందువురీతిగా క్షణభంగురమై యున్నది. ఉన్మత్తుడు (పిచ్చివాడు) యోగ్యవస్తువును విడిచి పెట్టినరీతిగా, ఈ శరీరముగూడ అకాలములో అన్నిందిని విడిచిపెట్టిపోవుచున్నది.--- నిరంతరము విషయములను విషముతో మనస్సుచెడిపోయి ఆత్మజ్ఞానమును పోగొట్టుకున్న మూర్ఖులకు, ఆయుర్దాయము ఆయాస కారణమగుచున్నది.. గాలిని పిడికిలిలో పట్టవచ్చును. గగనమును ముక్కలు ముక్కలుగా చేయవచ్చును. జలతరంగములను ప్రోగుచేయ వచ్చును. కాని ప్రాణమును నిలుపుటకు ఎవ్వరికిని సాధ్యముకాదు.... ఏ జీవి, ప్రాప్తమైయున్న అపరోక్షజ్ఞానమును ఆర్జించి దుఃఖమును పోగొట్టుకొని అతిహర్షమును అనుభవించునో, ఆ జీవియొక్క జీవితమే ధన్య (ఉత్తమ) జీవితము... వృక్షములు జీవించుచున్నవి. మృగములు పక్షులుగూడ జీవించుచున్నవి. (అట్టి జీవనము జీవనముకాదు) ఎవని మనస్సు ఆత్మానుసంధానములో నిండియున్నదో అతని జీవితమే ఉత్తమ జీవితము. అతడే నిజముగా జీవించియున్నవాడు.

మం.శ్లో॥ జాతా స్త ఏవ జగతి జన్తవ స్సాధుజీవితాః యే పునర్నేహ జాయంతే శేషా జరత గర్దభాః భారోఽ వివేకినశ్శాస్త్రం భారో జ్ఞానంచ రాగిణః, అశాంతస్య మనోభారో భారోఽ నాత్మ విదోవపుః. అహంకారవశాదాప దహంకారా ద్దురాధయః, అహంకారావశాదీహా నాహంకారాత్పరోరిపుః. అహంకారవశా ద్యద్య న్మయా భుక్తం చరాచరమ్, తత్తత్సర్వ మవస్త్వేవ వస్త్వహంకారరిక్తతా. ఇతశ్చేతశ్చ సువ్యగ్రం వ్యర్థమేవాభిధావతి, మనో దూరతయా యాతి గ్రామే కౌలేయకో యథా. క్రూరేణ జడతాం యాతః తృష్ణా భార్యానుగామినా, వశః కా లేయ కేనైవ బ్రహ్మన్ ముక్తోఽస్మి చేతసా, అప్యబ్ధిపానాన్మ హత స్సుమేరూ న్మూల నాదపి, అపి వహ్న్యశనాద్బ్రహ్మ న్విషమ శ్చిత్త నిగ్రహః [3]

తా:- ఎవరు ఈ జగత్తులో తిరిగి జననమును పొందరో, సాధుజీవితముగల ఆ సజ్జనులే ధన్యజీవులు. అట్టివారి జన్మయే ఉత్తమజన్మ. తదితరులందరు వృద్ధ గార్దభములతో సమానులు... అవివేకికి శాస్త్రము భారము. రాగ యుక్తునకు జ్ఞానము భారము. అశాంత చిత్తునకు మనస్సుభారము. ఆత్మజ్ఞానశూన్యునకు దేహము భారము.--

అహంకారవశముననే ఆపదలు; అహంకారము వలననే దుష్టచింతలు; అహంకారము వలననే సర్వవాంఛలు. అహంకారముకంటే మరియొక శత్రువులేదు.— అహంకారవశమున చరాచరాత్మకమగు ఏ వస్తువులను నేను అనుభవించుచున్నానో, ఆ వస్తువులన్నియు అవస్తువులే, సర్వమూ మిథ్యయే. అహంకార రహితమైనదే వస్తువు...- గ్రామ శునకమువలె ఈ మనస్సు వ్యాకులము చెందుచు, వ్యర్థముగ దూర దూరముగా పరుగెత్తుచున్నది... ఆశ అనెడి ఆడు కుక్కను వెంబడించి పరుగెత్తుచున్న మగకుక్కరీతిగా, క్రూరమైన ఈ మనస్సు వెంబడి పరుగెత్తుచు నేను జడునివలె తిరుగుచుంటిని. బ్రహ్మన్! నేనిప్పుడు ఈ మనస్సుయొక్క దాసుడనుకాక ముక్తుడనైయున్నాను.... మహత్తర సముద్రమును త్రాగుటకంటె, మేరుపర్వతమును పెళ్ళగించుటకంటె, అగ్నిని భుజించుటకంటె, ఈ మనస్సును నిగ్రహించుట కష్టతరము.

మం.శ్లో॥ చిత్తం కారణ మర్థానాం తస్మిం త్సతి జగత్త్రియమ్, తస్మిన్ క్షీణే జగత్ క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః, యాం యామహం మునిశ్రేష్ఠ సంశ్రయామి గుణశ్రియమ్, తాంతాం కృంతతి మే తృష్ణా తంత్రీమివ కుమూషికా, పదం కరోత్యలం ఘ్యేఽపి తృప్తాపి ఫల మీహతే, చిరం తిష్ఠతి నైకత్ర తృష్ణా చపలమర్కటీ, క్షణ మాయాతి పాతాళం క్షణం యాతి నభఃస్థలం, క్షణం భ్రమతి దిక్కుంజే తృష్ణా హృత్పద్మషట్పదీ, సర్వసంసార దుఃఖానాం తృష్ణైకా దీర్ఘదుఃఖదా, అంతఃపురస్థమపి యా యో జయత్యతిసంకటే, తృష్ణా విమూచికా మంత్ర శ్చింతా త్యాగో హి స ద్విజ, స్తోకేనానంద మాయాతి స్తోకేనాయాతి ఖేదతామ్ [4]

తా:. చిత్తమే అర్థములకు కారణము. మనస్సున్నప్పుడే జగత్త్రియమంతయునున్నది. చిత్తము క్షీణించినచో జగత్తుగూడ క్షీణించుచున్నది. అందువలన ప్రయత్నముచేసి మనస్సనెడివ్యాధికి చికిత్సచేయవలెను.... మునీశ్వరా! చిట్టెలుక వీణెయొక్క తంత్రులను కొరికివేసినరీతిగా, నాయొక్క తృష్ణ (ఆశ-ఇచ్ఛ) నేను ఆశ్రయించియున్న గుణముల నన్నింటిని ఖండించివేయుచున్నది.... నా హృదయపద్మములోనున్న తృష్ణఅనెడి తుమ్మెద, క్షణకాలములో పాతాళమునకు పోవును; క్షణకాలములో గగనమునకు ఎగురును; క్షణకాలములో దిక్కులనెడి కుంజములలో (పొదరిండ్లలో) సంచరించివచ్చును.... సంసారసంబంధ సర్వదుఃఖములకు ఈ తృష్ణయే ముఖ్యకారణముగానున్నది. దీర్ఘదుఃఖముల నిచ్చుచున్నది ఈ తృష్ణయే. అంతఃపురములో నివసించు దానినిగూడ ఈ తృష్ణ అత్యంత సంకటములలో పడవేయుచున్నది.... ఈ తృష్ణారూపములోనున్న విషూచిని (మహావ్యాధిని) నివారించుటకు మహామంత్ర మొకటి యున్నది. అయ్యది యేదనగా చింతాత్యాగము (విషయ సంకల్పమును విడుచుట). ఓ ద్విజోత్తమా! ఈ తృష్ణ అంతలో ఆనందమునందును. అంతలో ఖేదమునందును.

మం.శ్లో॥ నాస్తి దేహసమ శ్శోచ్యో నీచోగుణ వివర్జితః, కళేబరమహంకార గృహస్థస్య మహా గృహమ్, లఠత్వభ్యేతు వా స్థైర్యం కిమనేన గురో మమ. పంక్తిబద్ధేంద్రియ వశుం వల్గ త్తృష్ణా గృహాంగనామ్, చిత్తభృత్యజనాకీర్ణం నేష్టం దేహ గృహం మమ, జిహ్వామర్కటి కా క్రాంత వదనద్వార భీషణమ్, దృష్ట దంతాస్థి శకలం నేష్టం దేహగృహం మమ రక్త మాంసమయస్యాస్య స్వ బాహ్యాభ్యంతరే మునే, నాశైకధర్మిణో బ్రూహి కైవ కాయస్య రమ్యతా. తటిత్సు శరదభ్రేషు గంధర్వ నగరేషు చ, స్థైర్యం యేన వినిర్ణీతం సవిశ్వసతు విగ్రహే. శైశవే గురుతో భీతిః మాతృతః పితృత స్తథా, జనతో జ్యేష్ఠబాలాచ్చ శైశవం భయమందిరమ్ [5]

తా:- ఈ దేహమువంటి గుణశూన్యమైన, నీచమైన శోచనీయమైన పదార్థము మరియొకటిలేదు. ఈ దేహమే మహాగృహము; ఈ గృహములో అహంకారమనెడి గృహస్థు నివసించుచున్నాడు. హే సద్గురూ! ఈ దేహము నశించును గాక! లేక బహుకాలముండునుగాక! ఈ దేహముతో నాకేమికార్యము కలదు? దశేంద్రియములను పశువులతోనున్నదియు. తిరుగుచున్న తృష్ణ అను భార్యతో నున్నదియు, చిత్తవృత్తులను భృత్యులతో నిండియున్నదియు, అగు నీ శరీర గృహము నాకు ఇష్టముగాలేదు.... జిహ్వ అను మర్కటముతో ఆక్రమింపబడిన ముఖద్వారము గలిగి భీషణ ముగా నున్నదియు, దంతాస్థిశకలములతో కనిపించుచున్నదియనగు ఈ శరీర భవనము నాకు ఇష్టముగాలేదు. హే మునిపుంగవా! బాహ్యాభ్యంతరములలో రక్తమాంసమయమైయున్నట్టిదియు, మరణ ధర్మము గలిగియున్నదియు నగు ఈ దేహముయొక్క సౌందర్యము ఏదియో తెలుపుడు.... శరత్కాల మేఘములయొక్క మెఱుపులలోను, గంధర్వ నగరములయందును, శాశ్వతత్త్వమును ఎవడు నిశ్చయించుకొనునో అతడు ఈ దేహమును నమ్ముకొనుగాక.., శైశవములో గురువువలన భయము, మరియు తల్లిదండ్రులవలన భయము, (అంతకంటె) పెద్ద పిల్లలవలన భయము- అన్యప్రజలవలన భయము, ఈ విధముగా శైశవమంతయు భయమందిరమైయున్నది.

మం.శ్లో॥ స్వచిత్తబిలసంస్థేన నానావిభ్రమకారిణా, బలాత్కామపిశాచేన వివశః పరిభూయతే, దాసాః పుత్రాః స్త్రియశ్చైవ బాంధవా స్సుహృద స్తథా; హసంత్యున్మత్తకమివ నరం వార్ధకకంపితమ్. దైన్యదోషమయీ దీర్ఘా వర్ధతే వార్ధకే స్పృహా, సర్వాపదామేకసఖీ హృది దాహప్రదాయినీ. క్వచిద్వా విద్యతే యైషా సంసారే సుఖభావనా, ఆయు స్తంబ మివా సాద్యకాలస్తామపి కృంతతి. తృణం పాంసుం మహేంద్రంచ సువర్ణం మేరుసర్షపమ్, ఆత్మం భరితయా సర్వమాత్మసాత్కర్తుముద్యతః, కాలోఽయం సర్వసంహారీ తేనాక్రాంతం జగత్త్రియమ్. మాంసపాంచాలికాయాస్తు యంత్రలోలేఽంగపంజరే, స్నాయ్వస్థి గ్రంధి శాలిన్యాః స్త్రియః కిమివ శోభనమ్ [6]

తా:- యౌవ్వనములోనున్నప్పుడు స్వచిత్తములో దాగియున్నది, అనేక భ్రమలకు కారణమైనదియునగు కామపిశాచమునకు బలాత్కారముగ వశుడై మానవుడు మోసపోవుచున్నాడు.— వార్ధక్యములో వణకు ఏర్పడును, పుత్రమిత్ర కళత్రాదులు బంధువులు ఉన్మత్తునిచూచినట్లు చూచెదరు. సేవకులుగూడ పరిహాసము చేసెదరు. అంతే గాక వార్ధక్యములో దైన్యదోషమయమైనదియు, సుదీర్ఘమైనదియునగు ఆశ అభివృద్ధియగును. ఈ పేరాశ హృదయములో తాపమును పుట్టించును. మరియు ఈ ఆశ సకల దుఃములకు స్నేహితురాలు — సంసారములో ఎక్కడనైన సుఖభావన ఉన్నదా? ఒకవేళ సుఖముకలదని భావనచేసినచో, యముడువచ్చి తృణమువలె ఆయుర్దాయమును త్రుంచుకొని పోవు చున్నాడు.— తృణము, ఆవగింజ, బంగారము, మహేంద్ర మేరుపర్వతములు, చిన్న వస్తువులు, పెద్దవస్తువులు ఇవి అన్నింటిని కుక్షింభరుడగు కాలుడు భస్మముచేయుచున్నాడు. సర్వసంహారియగు కాలరూపయముడు మూడు లోకము లను ఆక్రమించియున్నాడు.— యంత్రము రీతిగా కదలుచున్నదియు, నాడులు ఎముకలు కీళ్ళు మొదలగువానితో సంధి యుండినదియు, మాంసపుబొమ్మయునగు స్త్రీయొక్క దేహపంజరమునందు సౌందర్యమెక్కడయున్నది?

మం.శ్లో॥ త్వఙ్మాంస రక్త బాష్పాంబు పృథక్కృత్వా విలోచనే, సమాలోకయ రమ్యం చేత్కిం ముధా పరిముహ్యసి. మేరుశృంగ తటోల్లాసి గంగాజలమా రయోప, దృష్టా యస్మిన్మునే ముక్తాహారస్యోల్లాస శాలితా, శ్మశానేషు దిగంతేషు స ఏవ లలనా స్తనః, శ్వభిరాస్వా ద్యతే కాలే లఘు పిండ ఇ వాంధసః. కేశకజ్జలధారిణ్యో దుస్పర్శా లోచనప్రియాః, దుష్కృతాగ్నిశిఖా నార్యో దహంతి తృణవన్నరమ్. జ్వలతా మతిదూరేఽపి సరసా అపి నీరసాః, స్త్రియో హి నరకాగ్నీనామింధనం చాతిదారుణమ్. కామనామ్నా కిరాతేన వికీర్ణా ముగ్ధచేతసః, నార్యో నరవిహంగానా మంగబంధనవాగురాః, [7]

తా:- చర్మము, మాంసము, రక్తము, బాష్పజలము, వీటిని వేరుచేసి నీ కళ్ళతో చూడుము! అందులో రమ్యత్వమెక్కడకలదు? వృధాగా మోహములో పడెదవేల? — మేరుపర్వతశిఖరమునందును ఆ పర్వతముయొక్క చరియలయందును జలజల ప్రవహించు జలప్రవాహము రీతిగా తళతళ మెఱయుచుండు ముక్తాహారముతో ప్రకాశించు స్త్రీ యొక్క స్తనము, కాలక్రమములో శ్మశానములందు, దిగంతములందు కుక్కలతో అన్నపుముద్దవలె భక్షింపబడు చున్నది — పొడవైన కేశములను నేత్రములకు కజ్జలముకలిగి చూచుటకు సుందరముగానుండినను స్త్రీలను స్పృశించ గూడదు. ఎందువలన ననగా అట్టి సుందరస్త్రీలు దుష్కృతాగ్ని శిఖలు. పురుషుని తృణమువలె దహించుచున్నారు.— స్త్రీలు శృంగారరస సహిత లయ్యును, స్వరూపముతో రసరహితలే. అట్టి సుందర స్త్రీలు ఈ లోకములోనున్నను అతి దూరములోనున్న ఆ నరకాగ్నులనుగూడ బాగుగ జ్వలింపజేయు సుందర దారుణ సమిధలు.— కామనామ కిరాతకుడు, పురుషులను పక్షులను బంధించు నిమిత్తమై, సుందరస్త్రీలనే వలలను విసరుచున్నాడు.—

మం.శ్లో॥ జన్మపల్వల మత్స్యానాం చిత్తకర్దమచారిణామ్, పుంసాం దుర్వాసనా రజ్జు ర్నారీబడిశ

పిండికా. సర్వేషాం దోషరత్నానాం సుసముద్గికయాఽనయా, దుఃఖశృంఖలయా నిత్య మల మస్తు మమ స్త్రియా. యస్యస్త్రీతస్య భోగేచ్ఛా నిః స్త్రీకస్య క్వభోగభూః, స్త్రియం త్యక్త్వా జగత్త్యక్తం జగత్త్యక్త్వా సుఖీభవేత్. దిశోఽపి నహి దృశ్యన్తే దేశోఽప్యన్యోప దేశ కృత్, శైలా అపి విశీర్యంతే శీర్యంతే తారకా అపి. శుష్యంత్యపి సముద్రాశ్చ ధ్రువోఽప్య ధ్రువజీవనః, సిద్ధా అపి వినశ్యంతి జీర్యంతే దానవాదయః. పరమేష్ఠ్యఽపి నిష్ఠావాన్ హీయతే హరిరప్యజః. భవోఽప్యభావ మాయాతి జీర్యంతే వై దిగీశ్వరాః [౮]

తా:- జన్మ అను చెరువులో, చిత్తమనెడి బురదలో, తిరుగుచున్న పురుషులను మత్స్యములను పట్టుకొను నిమిత్తము మన్మథుడు దుర్వాసన (కామము) అను వలత్రాడిని త్రిప్పుచున్నాడు. ఆ వలలో సుందరనారీ రత్నమును ఎరగా పెట్టియున్నాడు.— సర్వ దోషములు (పాపములు) నిండుగానున్న రత్నాలపెట్టె సుందరస్త్రీ, నిత్యము దుఃఖముల నొసంగు సంకెళ్ళు స్త్రీ. ఇట్టి సుందరకాంతలతో సంబంధము నాకింకచాలును.— ఎవనికి తన సొంతముగా స్త్రీయుండునో అతనికే భోగేచ్ఛయుండును. స్త్రీనిలేనివానికి భోగములయొక్క భావన యేముండును? స్త్రీని త్యాగముచేసినచో ఈ జగత్తునే త్యాగముచేసినవాడగుచున్నాడు. స్త్రీని త్యజించిన జగత్తును త్యజించినట్లు. జగత్తును త్యజించి సుఖవంతుడగును.— దిక్కులన్నియు అదృశ్యములగుచున్నవి. దేశములన్నియు నశించుచు, అన్యులకు పాఠములను నేర్పుచున్నవి. పర్వతములు శీర్ణములగుచున్నవి. నక్షత్రములు జీర్ణములగుచున్నవి.— సముద్రములు శుష్కించిపోవుచున్నవి. ధ్రువనక్షత్రము స్థానము తప్పుచున్నది. సర్వసిద్ధులును నశించుచున్నవి, దేవతలు, దానవులు మున్నగు వారందరును జీర్ణమై పోవుచున్నారు.— మహోన్నతపదవులలోనున్న బ్రహ్మేంద్రాదులుగూడ అదృశ్యమగు చున్నారు. భావము అభావమగుచున్నది. అభావము భావమగుచున్నది, దిక్పాలకులగు దేవతలుగూడ అదృశ్యమగుచున్నారు.

మం.శ్లో॥ బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ సర్వావా భూతజాతయః, నాశమేవానుధావంతి సలిలానీవ బాడబమ్. ఆపదః క్షణమాయాంతి క్షణమాయాంతి సంపదః, క్షణం జన్మాథ మరణం సర్వం నశ్వరమేవ తత్, అశూరేణ హతాశ్శూరా ఏకేనాపి శతం హతమ్. విషం విషయవైషమ్యం న విషం విష ముచ్యతే. జన్మాంతరఘ్నా విషయా ఏకజన్మహరం విషమ్, ఇతి మే దోష దావాగ్ని దగ్ధే సంప్రతి చేతసి. స్ఫురంతి హీన భోగాశా మృగతృష్ణా సరస్స్వపి, అతో మాం బోధ యాశు త్వం తత్త్వ జ్ఞానేన వై గురో. నోచేన్మౌనం సమాస్థాయ నిర్మానో గత మత్సరః, భావయ న్మనసా విష్ణుం లిపికర్మార్పితోపమః [9]

తా:- సాగరజలము బడబానలములో ఏరీతిగా విలీనమగుచున్నదో ఆ రీతిగా సకల భూత సముదాయమును నశించుచున్నది. త్రిమూర్తులగు బ్రహ్మ విష్ణు మహేశ్వరులుగూడ స్వరూపస్థితిలో లీనమగుచున్నారు. క్షణములో ప్రమాదములు సంభవించుచున్నవి. క్షణములో సంపదలు వచ్చుచున్నవి. క్షణములో జన్మ, క్షణములో మరణము కలుగుచున్నవి. ఈ దృశ్యమాన సృష్టి అంతయు నశ్వరమే. క్షణభంగురమే ఒకప్పుడు భీరువు శూరులను హతము చేయుటకూడ చూచుచున్నాము. ఒక్కడు వందలమందిని హతముచేయుటగూడ చూచుచున్నాము.--- విషము విషము కాదు. విషయవాసనలే విషమగును. ఏలయనిన విషము ఒక్క జన్మనే నశింపజేయును. విషయములు అనేక జన్మలను నశింపజేయును.--- దోషదావాగ్నిచే దహింపబడిన నా చిత్తమునందు ఇట్టి భావనలు స్ఫురించుచున్నవి. అందుచే సరస్సులందు మృగతృష్ణవలె నాకు భోగవాంఛ కలుగుటలేదు. అందువలన ఓ గురుదేవా! మీరు నాకు తత్త్వజ్ఞాన బోధచేయుడు.--- మీరు అట్లు బోధచేయనిచో, మానమును త్యజించి గత మత్సరుడనై, పరమాత్మను మనసా భావన చేయుచు, చిత్రపటమున లిఖింపబడిన చిత్రము రీతిగా చలనరహితుడనై ఉండిపోయెదను.

చతుర్థోఽధ్యాయః

మం.శ్లో॥నిదాఘ తవ నాస్త్యన్యత్ జ్ఞేయం జ్ఞానవతాంవర, ప్రజ్ఞయా త్వం విజానాసి ఈశ్వరాను
గృహీతయా,చిత్తమాలిన్యసంజాతం మార్జయామి భ్రమం మునే. మోక్షద్వారే ద్వారపాలా
శ్చత్వారః పరికీర్తితాః, శమో విచారస్సంతోష శ్చతుర్థస్సాధుసంగమః, ఏకం వా సర్వ
యత్నేన సర్వముత్సృజ్య సంశ్రయేత్, ఏకస్మిన్వశగే యాంతి చత్వారోఽపి వశంగతాః.
శాస్త్రైస్సజ్జన సంపర్క పూర్వకైశ్చ తపోదమైః, ఆదౌ సంసారముక్త్యర్థం ప్రజ్ఞామేవాభి
వర్ధయేత్. స్వానుభూతేశ్చ శాస్త్రస్య గురోశ్చైవైకవాక్యతా, యస్యాభ్యాసేన తేనాత్మా
సతతం చావలోక్యతే [1]

తా:- జ్ఞానవంతులలో నుత్తముడవగు నిదాఘా! నీవింక తెలిసికొనవలసిన జ్ఞానము ఎద్దియునులేదు. ఈశ్వరానుగ్రహముతో సర్వమును తెలిసికొనియుంటివి. మునీశ్వరా! నీవు జ్ఞానివైనను మనోమాలిన్యసంభూతమగు భ్రమను తొలగించెదను.--- మోక్షద్వారములో నలుగురు ద్వారపాలకులున్నారని చెప్పబడినది. వారే శమము, విచారణ, సంతుష్టి, సజ్జనసాంగత్యము.--- ఆ మోక్ష ద్వారపాలురలో ఒకరినైనను, సర్వ ప్రయత్నములచేతను, సమస్తమును వదలియైనను, గట్టిగ ఆశ్రయింపవలెను. ఒకరు వశమైనచో, తక్కిన ముగ్గురును నీకు వశమయ్యెదరు. శాస్త్రాభ్యాసము, సజ్జన సంపర్కము అను తపస్సుచేతను, దమముచేతను ముందు సంసారబంధవిముక్తి నిమిత్తము, ప్రజ్ఞను గట్టిగా

అభివృద్ధి చేయవలెను.— ఎవరికి అభ్యాసవశమువలన స్వానుభవము, శాస్త్రవాక్యము, సద్గురువాక్యము అను ఈ మూడును సమన్వయత్వములో ఆత్మలో నిరంతరము దర్శనమొసంగునో ఆతనికి పరమాత్మ దర్శనమిచ్చును.

మం.శ్లో॥ సంకల్పాశానుసంధాన వర్జనంచేత్ ప్రతిక్షణమ్, కరోషి తదచిత్తత్త్వం ప్రాప్త ఏవాసి పావనమ్. చేతసో య ద కర్తృత్వం తత్సమాధానమీరితమ్, తదేవ కేవలీ భావం సా శుభా నిర్వృతిః పరా. చేతసా సంపరిత్యజ్య సర్వభూతాత్మ భావనామ్, యథా తిష్ఠసి తిష్ఠత్వం మూకాన్ధ బధిరోపమః. సర్వం ప్రశాంతమజ మేక మనాదిమధ్యమా భాస్వరం స్వదనమాత్ర మచైత్య చిహ్నమ్, సర్వం ప్రశాంత మితి శబ్దమయీ చ దృష్టి ర్బోధార్థమేవ హి ముధైవ తదోమితీదమ్. సర్వం కించి దిదం దృశ్యం దృశ్యతే చి జ్జగద్గతమ్, చిన్నిష్పందాంశ మాత్రత్వం నాన్యదస్తీతి భావయ [2]

తా:- ప్రతి క్షణము సంకల్పములు, ఆశలు, విషయములను విస్మరించుట అను వీనిని త్యజించుచున్నచో, పరమపావనమగు అమనస్కసిద్ధిని సాధించినవాడవగుదువు.- మనస్సు అకర్తగానుండునట్టి తూష్ణీంస్థితియే సమాధి. అదియే కేవలభావ స్థితి. అయ్యది శుభంకరమగు ఉత్తమనిర్వాణము.. మనస్సుతో సకలసంకల్పములను పరిత్యజించి, మూగవానివలెను, అంధునివలెను బధిరునివలెను సంచరింపుము.- ఈ సర్వము ప్రశాంతము, అజము ఏకము, ఆదిమధ్యాంతరహితము, ప్రకాశస్వరూపము, దృశ్యభావములేని అనుభవరూపము. ఈ సమస్తము ఓంకారమే అని చెప్పుటగూడ భ్రాంతియే.. ఈ సకల దృశ్యప్రపంచమంతయు చిద్వస్తువే. చైతన్యముతప్ప యిక్కడ మరియొకటి లేదని భావనచేయుము.

మం.శ్లో॥ నిత్యప్రబుద్ధచిత్తస్త్వం కుర్వన్నాపి జగత్ క్రియామ్, ఆత్మైకత్వం విదిత్వా త్వం తిష్ఠాక్షుబ్ధ మహాబ్ధివత్. తత్త్వావబోధ ఏవాసౌ వాసనా తృణపావకః, ప్రోక్తస్సమాధి శబ్దేన న తు తూష్ణీ మవస్థితిః. నిరిచ్ఛే సంస్థితే రత్నే యథా లోకః ప్రవర్తతే, సత్తా మాత్రే పరే తత్త్వే తథైవా యం జగద్గణః. అతశ్చాత్మని కర్తృత్వ మకర్తృత్వంచ వైమునే, నిరిచ్ఛత్వాదకర్తాఽసౌ కర్తా సన్నిధిమాత్రతః. తే ద్వే బ్రహ్మణి విందేతే కర్తృతాఽకర్తృతే మునే, యత్రైవైష చమత్కార స్తమాశ్రిత్య స్థిరో భవ. తస్మా న్నిత్య మకర్తాఽహ మితి భావన యేద్ధయా, పరమామృతనామ్నీసా సమతైవావశిష్యతే. నిదాఘ శృణు సత్వస్థా జాతా భువి మహాగుణాః, తే నిత్యమేవాభ్యుదితా ముదితాః ఖ ఇవేందవః [3]

తా:- ఈ రీతిగా నీవు సర్వదా జాగరూకతతో నిండుమనస్సుతో, ఆత్మ అద్వితీయమని తెలిసికొని

జగత్కార్యము నాచరించుచునే నిస్తరంగ సముద్రమువలె నిశ్చలుడవై యుండుము.- వాసనలను తృణమునకు అగ్ని వంటిదైన ఆత్మతత్త్వావబోధయే 'సమాధి' యని చెప్పబడినది. అంతియేగాని సమాధియనగా తూష్ణీంస్థితికాదు.- జాతి రత్నము ఇచ్ఛాశూన్యమైయున్నను దానినుండి ప్రకాశము ప్రకటమగుచున్న రీతిగా, పరబ్రహ్మ తత్త్వము సత్తా మాత్రమైయున్నను, బ్రహ్మభావముగా ఈ జగత్సర్వము ప్రకటమగుచున్నది.- అందువలన ఓ మునీ! ఆత్మయందు కర్తృత్వమున్నది. మరియు అకర్తృత్వముగూడ ఉన్నది. ఇచ్ఛలేకయున్నది గావున అకర్త, సన్నిధానమాత్రమున కర్తగాగూడనయియున్నది.- ఓ మునీ! ఈ రీతిగా పరస్పర విరోధముగల కర్తృత్వరూపములోనున్న చమత్కారము ఏ పరబ్రహ్మమున నున్నదో తెలిసికొని, ఆ బ్రహ్మమునే ఆశ్రయించి ఆ బ్రహ్మములోనే స్థిరుడవుగానుండుము.- 'నేను నిత్యము అకర్తనైయున్నాను' అను భావనతో ఒప్పునదియు, పరమామృత మనబడునదియు అగు సమత్వమే జ్ఞానికి శేషించి మిగులుచున్నది.- నిదాఘా! వినుము. ఎవరు ఈ భువిలో సత్తామాత్రస్థితిలోనున్నారో, అట్టివారలే మహా గుణవంతులు. అట్టివారి స్థితి శాశ్వతమైనది, మహోన్నతమైనది. అట్టివారు గగనతలములో పూర్ణచంద్రునివలె ప్రసన్న వదనముతో నుందురు. వారికే శాశ్వత శాంతి, సుఖము.

మం.శ్లో॥ నాపది గ్లానిమాయాంతి నిశి హేమాంబుజం యథా, నేహంతే ప్రకృతాదన్యద్రమంతే శిష్టవర్త్మని. ఆకృత్యైవ విరాజంతే మైత్ర్యాది గుణవృత్తిభిః, సమా స్సమరసా స్సౌమ్యా స్సతతం సాధువృత్తయః. అబ్ధివ ద్ధృతమర్యాదా భవంతి విశదాశయాః, నియతిం న విముంచంతి మహాంతో భాస్కరా ఇవ. కోఽహం కథమిదం చేతి సంసారమలమాతతమ్, ప్రవిచార్య ప్రయత్నేన ప్రాజ్ఞేన సహసాఽధునా. నా కర్మసు నియోక్తవ్యం నానార్యేణ సహ వసేత్, ద్రష్టవ్య స్సర్వసంహర్తా న మృత్యురవహేళయా. శరీరమస్థిమాంసం చ త్యక్త్వా రక్తాద్య శోభనమ్, భూతముక్తావలీ తంతు చిన్మాత్ర మవలోకయేత్ [4]

తా:- సమభావము సిద్ధించిన మహాత్ములు, రాత్రి సమయములో స్వర్ణపద్మమువలె, ఆపదలయందు కృశించిపోరు. శిష్టాచారులు పోవుమార్గములో సత్ప్రవర్తనలో సంతోషముగా నుందురు.- అట్టివారి దేహములు స్వభావముగా మైత్రి మున్నగు సద్గుణములతో శోభించుచుండును. సౌమ్యా! వారలు సమత్వభావముగలవారై సర్వదా సాధువృత్తిగలవారలై సమరసులై మార్పులేకయుందురు. నిర్మలాత్ములగు మహాత్ములు సముద్రమురీతిగా మర్యాదను అతిక్రమించకయుందురు. మరియు భాస్కరునివలె నియమమును విడిచిపెట్టకయుందురు.- నేను ఎవరిని? ఈ సంసార మాలిన్యము ఏ రీతిగా వ్యాపించియున్నది? అని ప్రాజ్ఞుడును సాధువును అగు మహాత్ముని సన్నిధిలో చక్కగ ఆత్మ విచారణ చేయవలెను.- నిషిద్ధ కర్మలను చేయగూడదు. అనార్యులతో కలిసి నివసించగూడదు. సర్వసంహార సంహర్తయగు మృత్యువును అలక్ష్యముగా హేళనచేయరాదు.- ఈ దేహము ఎముకలు, మాంసము, రక్తము మొదలగు అశోభన పదార్థముల సమూహమేయని గ్రహించి, యీ దేహమునందు మమకారమును విడిచిపెట్టి, యీ సకల జీవులను ముత్యాలహారమునందు దారమువలెనున్న చిన్మాత్రపరమాత్మను దర్శించవలెను.

మం.శ్లో॥ఉపాదేయానుపతనం హేయైకాంతవిసర్జనమ్, యదేతన్మనసో రూపం తద్బాహ్యం విద్ధి నేతరత్. గురుశాస్త్రోక్తమార్గేణ స్వానుభూత్యాచ చిద్ఘనే, బ్రహ్మైవాహమితి జ్ఞాత్వా వీతశోకో భవేన్మునిః. యత్ర నిశితాసి శతపాతన ముత్పలతాడనవ త్సోఢవ్య మగ్నినా దాహో హిమసేచన, మివాగారావర్తనం చందనచర్చేవ నిరవధి నారాచ వికిరపాతో నిదాఘ వినోదన ధారాగృహశీకర వర్షణ మివ స్వశిరశ్ఛేద స్సుఖనిద్రేవ మూకీకరణ మానన ముద్రేవ బాధిర్యం మహానుపచయ ఇవేదమ్ నావహేళనయా భవితవ్యమేవం దృఢ వైరాగ్యాద్బోధో భవతి, గురువాక్య సముద్భూత స్వానుభూత్యాతిశుద్ధయా, యస్యాభ్యాసేన తేనాత్మా సతతం చావలోక్యతే [5]

తా:- 'ఇదికావలెను' అని దానినే అనుసరించుట 'ఇదివలదు' అని దానిని ద్వేషించుట, ఇదియే మనస్సు యొక్క స్వరూపము. మరియొకటికాదు. ఆత్మ అట్టి మనస్సు కంటె వేరుగానున్నదని గ్రహించుము.... సద్గురువులు, శాస్త్రములు చూపిన మార్గమును అనుసరించుచు; స్వానుభవముతో 'నేను చిద్ఘనమగు బ్రహ్మమునే అయియున్నాను' అని తెలిసికొని ముని శోకములేనివాడగును...- జీవన్ముక్తుని దుఃఖాతీతస్థితి అద్భుతమైనది. నిశితఖడ్గముతో నరకుచున్నను కలువపూలు పైన చల్లినరీతిగా భావించును. అగ్నితో దహించినప్పుడు హిమబిందువులు పడునట్లు తలంచును. నిప్పులలో త్రిప్పినప్పుడు చందనశీతలము ననుభవించును. బాణవర్షము కురిపించినప్పుడు ఎండలో నిర్మించిన జలయంత్రము నీళ్ళు చల్లుచున్నదనుకొనును. శిరచ్ఛేదము చేసినచో సుఖనిద్రగా భావించును. వాగ్బంధనముచేసినచో మౌనముద్రగా భావించును. శ్రోత్రమును బంధించినచో నిశ్శబ్దస్థితి ననుభవించును. ఇట్టి మహోన్నత స్థితి ఉపేక్షతో ప్రాప్తించునది గాదు; దృఢవైరాగ్య సాధనతో నిట్టిస్థితి సిద్ధించును.... గురువాక్యముచే సముద్భూతమైన స్వానుభవము మున్నగు వానిచేత పరిశుద్ధమైన బుద్ధితో నిరంతరము అభ్యాసముచేయుటచేత, ఆత్మ చక్కగ దర్శింపబడుచున్నది.

మం.శ్లో॥వినష్టదిగ్భ్రమస్యాపి యథాపూర్వం విభాతి దిక్, తథా విజ్ఞానవిధ్వస్తం జగన్నాస్తీతి భావయ. న ధనాన్యుపకుర్వంతి న మిత్రాణి న బాంధవాః, న కాయక్లేశ వైధుర్యం నతీర్థాయతనాశ్రయః, కేవలం తన్మనోమాత్ర జయేనాసాద్యతే పదమ్. యాని దుఃఖాని యా తృష్ణా దుస్సహా యే దురాధయః, శ్రాంతచేతస్సు తత్సర్వం తమోఽర్కేష్వివ నశ్యతి. మాతరీవ పరం యాంతి విషమాణి మృదూనిచ, విశ్వాసమిహ భూతాని సర్వాణి శమశాలిని. న రసాయనపానేన న లక్ష్మ్యాలింగితేన చ, న తథా సుఖమాప్నోతి శమేనాంత ర్యథా జనః. శ్రుత్వా స్పృష్ట్వాచ భుక్త్వాచ దృష్ట్వా జ్ఞాత్వా శుభాశుభమ్, న హృష్యతి గ్లాయతి య స్సశాంతఇతి కథ్యతే [6]

తా:- దిగ్భ్రమ పూర్తిగాపోయినను పూర్వము రీతిగా దిక్కుయొక్క జ్ఞానముండును. అదే రీతిగా బ్రహ్మ జ్ఞానముతో జగత్తులేదని తెలిసియున్నప్పటికిని జగత్తు కనుపించుచునే యుండును. అట్లు కనిపించినను జగత్తు లేదనియే భావించుము.— ఆత్మసాక్షాత్కారమునందు ధనాదులు సహాయము చేయలేవు. అదే విధముగా స్నేహితులు కాని, బంధువులుకాని, శరీరకష్టముకాని, తీర్థ క్షేత్రాదులలో నివసించుటగాని, నీకు సహాయపడజాలవు. కేవలము పరమాత్మలో తన్మయమునుపొందు మనస్సుకలవాడే బ్రహ్మానందము ననుభవించగలడు.— దుఃఖములు, తృష్ణ సహింపరాని చింతలు, ఎన్నెన్నియున్నవో అవన్నియు, శాంతచేతస్కులగు మహాత్ములకు, సూర్యకిరణములతో అంధకారము నశించురీతిగా, నశించును.— క్రూరజంతువులు, సౌమ్యజంతువులు అన్నియు శమముగల మహాత్ముని కన్నతల్లిని చేరునట్లు విశ్వాసముతో సమీపించుచున్నవి... మనుష్యుడు శమమువలన పరమ సుఖమును అనుభవించుచున్నాడు. అట్టి పరమ సుఖము అమృతపానముతో లభించదు, లక్ష్మియొక్క ఆలింగనమువలనగూడ లభించదు.... ఎవడు శుభా శుభములను శ్రవణముచేసియు, స్పృశించియు, అనుభవించియు, దర్శించియు, తెలిసికొనియు, సంతోష దుఃఖములను పొందడో, అట్టివాడే శాంతస్వరూపుడు.

మం.శ్లో॥ తుషారకరబింబాచ్ఛం మనో యస్య నిరాకులమ్, మరణోత్సవయుద్ధేషు స శాన్త ఇతి కథ్యతే. తపస్విషు బహుజ్ఞేషు యాజకేషు నృపేషు చ, బలవత్సు గుణాఢ్యేషు శమవానేవ రాజతే. సంతోషామృతపానేన యే శాంతా స్తృప్తి మాగతాః, ఆత్మారామా మహాత్మాన స్తే మహాపద మాగతాః. అప్రాప్తం హి పరిత్యజ్య సంప్రాప్తే సమతాం గతః, అదృష్టఖేదా ఖేదో య స్సంతుష్ట ఇతి కథ్యతే. నాభినందత్యసంప్రాప్తం భుంక్తే యథేప్సితమ్, య స్సౌమ్యసమాచార స్సంతుష్ట ఇతి కథ్యతే. రమతే ధీ ర్యథా ప్రాప్తే సాధ్వీ వాంతః పురాజిరే, సా జీవన్ముక్తతో దేతి స్వరూపానంద దాయినీ [7]

తా:- ఎవరి మనస్సు మరణసమయమునందును, ఉత్సవసమయమునందును, యుద్ధసమయమునందును, నిరాకులమై చంద్రబింబము రీతిగా స్వచ్ఛముగానుండునో అట్టివాడు శాంతుడని చెప్పబడును.— తపస్సంపన్నుల యందును, బుద్ధిశాలురయందును, యజ్ఞములు చేసినవారియందును, చక్రవర్తులయందును, బలవంతులయందును, సద్గుణ సంపన్నులయందును శమముగలిగియుండువాడే ప్రశస్తిని పొందుచున్నాడు.— సంతోషామృతపానముతో ఎవరు శాంతులును, సంతృప్తిగలవారును అగుచున్నారో, ఆత్మారాములగు అట్టి మహాత్ములే పరమపదమును పొందుచున్నారు... ఎవడు ప్రాప్తముకానివానికై దుఃఖించడో, సంప్రాప్తించినవానితో సంతృప్తిని చెందునో, ఎవనికి ఖేదా ఖేదములు కనిపించవో, ఆతడు సంతుష్టుడని చెప్పబడును.— ఎవడు ప్రాప్తముకానివానిని వాంఛించక, ప్రాప్తమైనవానిని అనుభవించుచుండునో, అట్టివాడే సౌమ్యసమాచారుడు, సంతుష్టుడు.— అంతఃపురములో నివసించు సాధ్వి ఏరీతిగా భర్తనుండి

లభించిన వానితో తృప్తిచెంది ఆనందముగానుండునో అదేరీతిగా ప్రాప్తమగువానితో ఏ బుద్ధి సంతృప్తిని చెందునో ఆ బుద్ధి జీవన్ముక్తస్థితిని పొందినదని తెలియవలెను. అయ్యదియే స్వస్వరూపానందము.

మం.శ్లో॥ యథాక్షణం యథాశాస్త్రం యథాదేశం యథా సుఖమ్, యథాసంభవ సత్సంగ మిమం మోక్షపథక్రమమ్, తావద్విచారయేత్ప్రాజ్ఞో యావద్విశ్రాంతిమాత్మని. తుర్యవిశ్రాంతి యుక్తస్య నివృత్తస్య భవార్ణవాత్, జీవతోఽజీవతశ్చైవ గృహస్థస్యాథ వా యతేః. నాకృతేన కృతేనార్థో న శ్రుతి స్మృతివిభ్రమైః, నిర్మందర ఇవాంభోధి స్తిష్ఠతి యథా స్థితః. సర్వాత్మవేదనం శుద్ధం య దోదేతి తదాత్మకమ్, భాతి ప్రసృతి దిక్కాలబాహ్యం చిద్రూపదేహకమ్. ఏవ మాత్మా యథా యత్ర సముల్లాసముపాగతః, తిష్ఠత్యాశు తథా తత్ర తద్రూపశ్చ విరాజతే. యదిదం దృశ్యతే సర్వం జగత్ స్థావర జంగమమ్, తత్సుషుప్తా వివ స్వప్నః కల్పాంతే ప్రవినశ్యతి. ఋతమాత్మా పరంబ్రహ్మ సత్య మిత్యాదికా బుధైః, కల్పితా వ్యవహారార్థం యస్య సంజ్ఞా మహాత్మనః [8]

తా:- ప్రాజ్ఞుడు శాస్త్రములను దేశమును కాలమును అనుసరించి ఏది సుఖమో, ఎట్లు ప్రాప్తించునో, ఆ రీతిగా సత్సంగమును చేయుచు, ఆత్మలో విశ్రాంతి లభించునంతవరకు మోక్షపథక్రమమును విచారణచేయుచుండవలెను:— సంసారార్ణవమునుండి బయటపడి ఎవరు తురీయస్థితిలో విశ్రాంతిని పొందునో, అతడు గృహస్థుడుగాని, సన్యాసిగాని, జీవించియుండనీ, మరణించియుండనీ, అతడు కృతకృత్యుడేయగును.— అట్టి జీవన్ముక్తుడు కర్మలుచేసినందువలన ప్రయోజనములేదు; చేయనందువలన అపకారములేదు. మందరపర్వతరహితమై క్షోభరహితమైయుండు క్షీరసముద్రము రీతిగా ఆత్మస్థితుడు ఉన్న విధముగానే ఆనందముగానుండును.— దృశ్యపదార్థము లన్నియు పరమాత్మగనే దర్శించు జ్ఞానము నీకు ఎప్పుడు ఏర్పడునో, అప్పుడు దేశకాలవస్తు పరిచ్ఛేద శూన్యమును, శుద్ధచిద్రూపమునకు స్వస్వరూపము ప్రకాశించును.— ఈ రీతిగా ఆత్మ ఏ రీతిగా ఎక్కడ ప్రభావితమగునో ఆ రీతిగా అక్కడ తక్షణమే ఆ యాత్మ స్థిరముగానుండును. నీవు భావించిన రూపములో ఆత్మ ప్రత్యక్షమగును.— ఈ స్థావరజంగమ సమస్త దృశ్య ప్రపంచము గాఢనిద్రలో స్వప్నమురీతిగా, ప్రళయసమయములో నశించుచున్నది.— ఆత్మ, ఋతము, సత్యము, పరబ్రహ్మము, అను పదములు పరబ్రహ్మమునకు వ్యవహార సంజ్ఞలు. వీనిని మహాత్ములు వ్యవహారార్థము కల్పించి యేర్పరచిరి.

మం.శ్లో॥ యథా కటకశబ్దార్థః పృథగ్భావో న కాంచనాత్, నహేమకటకా త్తద్వజ్జగచ్ఛబ్దార్థతా పరా. తేనేయమింద్రజాల శ్రీర్జగతి ప్రవితన్యతే, ద్రష్టుర్దృశ్యస్య సత్తాంతర్బంధ ఇత్యభిధీయతే. ద్రష్టా దృశ్యవశాద్బద్ధో దృశ్యాభావే విముచ్యతే, జగత్త్వ మహమిత్యాది సర్గాత్మా దృశ్య ముచ్యతే. మనస్తే నేంద్రజాల శ్రీర్జగతి ప్రవితన్యతే, యావ దేత

త్సంభవతి తావన్మోక్షో న విద్యతే. బ్రహ్మణా తన్యతే విశ్వం మనసైవ స్వయంభువా, మనోమయమతో విశ్వం యన్నామ పరిదృశ్యతే. న బాహ్యే నాపి హృదయే స ద్రూపం విద్యతే మనః, యదర్థప్రతిభానం తన్మన ఇత్యభిధీ యతే. సంకల్పనం మనోవిద్ధి సంకల్పస్తం న విద్యతే, యత్ర సఙ్కల్పనం తత్ర మనోస్తీత్యవగమ్యతామ్. సంకల్ప మనసీ భిన్నే న కదాచన కేనచిత్, సంకల్పజాతేగళితే స్వరూపమవశిష్యతే [9]

తా:- కటకశబ్దార్థము సువర్ణమేగాని మరియొకటికాదు. కడియమనగా బంగారము ప్రత్యేకముగా లేని రీతిగా ఈ జగత్తనునది పరమాత్మయే అగును. జగత్తే బ్రహ్మము, బ్రహ్మమే జగత్తు.— ఆ చిత్ బ్రహ్మమునుండియే జగత్తుగా కనిపించు ఈ యింద్రజాలము విస్తారముగానున్నది. దృశ్యముయొక్క స్థితియే ద్రష్టయగు ఆత్మకు బంధమని చెప్పబడుచున్నది.-- ద్రష్ట దృశ్యపదార్థములవలన బద్ధుడగుచున్నాడు. దృశ్యముయొక్క అభావముతో జీవన్ముక్తుడగు చున్నాడు. జగత్తు, నేను, నీవు, అను నీ భేదములతోనున్న సృష్టియే దృశ్యమని వచింపబడును.— మనస్సుతోడనే ఈ జగత్తను ఇంద్రజాలము విస్తరించియున్నది. ఈ మనస్సునే కల్పిత భావము ఎన్నాళ్ళుండునో అంతవరకు మోక్షము ప్రాప్తించదు.— స్వయంభువగు బ్రహ్మయొక్క మానసిక సృష్టియే ఈ దృశ్యమాన విశ్వము. కావున నామరూపములు గల దృశ్యమాన జగత్తంతయు మనస్సే అయియున్నది. మనస్సులేనప్పుడు జగత్తులేదు.— మనస్సు హృదయము యొక్క లోపలగాని బయటగాని మరొకచోటగానిలేదు. దానికి సత్యమగు ఉనికిలేదు. విషయసంకల్పమే, స్ఫురణయే మనస్సు.— సంకల్పమే మనస్సుయొక్క రూపమని తెలిసికొనుము. సంకల్పమే మనస్సు. ఎక్కడ మనస్సుండునో అక్కడ సంకల్పముండునని తెలిసికొనుము.— సంకల్పము, మనస్సు, ఇవి రెండును ఎప్పుడు వేరువేరుగానుండవు. సంకల్పమే మనస్సు. సంకల్పములన్నియు నశించినపుడు పరమాత్మ స్వరూపము శేషించును.

మం. శ్లో॥ అహం త్వం జగ దిత్యాదౌ ప్రశాంతే దృశ్యసంభ్రమే, స్యాత్తాదృశీ కేవలతా దృశ్యే సత్తాముపాగతే. మహాప్రళయసంపత్తౌ హ్యసత్తాం నముపాగతే, అశేషదృశ్యే సర్గాదౌ శాంత మేవావశిష్యతే. అస్త్య నస్తమితో భాస్వానజో దేవో నిరామయః, సర్వదా సర్వకృత్సర్వః పరమాత్మే త్యుదాహృతః. యతో వాచో నివర్తంతే యో ముక్తై రవగమ్యతే, యస్య చాత్మాదికా స్సంజ్ఞాః కల్పితా న స్వభావతః. చిత్తాకాశం చిదాకాశ మాకాశం చ తృతీయ కమ్, ద్వాభ్యాం శూన్యతరం విద్ధి చిదాకాశం మహామునే, దేశాద్దేశాంతరప్రాప్తౌ సంవిదో మధ్యమేవ యత్, నిమేషేణ చిదాకాశం తద్విద్ధి మునిపుంగవ [10]

తా:- నేను, నీవు, జగత్తు-ఈ మున్నగు దృశ్యభ్రమ శమింపగా, దృశ్యమంతయు అసత్తుకాగా, మిగిలి యున్న స్థితియే కైవల్యము; అదియే ఆత్మస్థితి.— మహాప్రళయ సమయమున సకలదృశ్య జగత్తు సత్తాశూన్యమై

పోవును. అప్పుడు సృష్టికి పూర్వములోనున్న శాంతరూపమగు అద్వితీయ పరమాత్మయే శేషించియుండును. ఈ సృష్టికి పూర్వము ఏది యున్నదో అదియే ప్రళయము పిమ్మట మిగిలియుండును.... అట్టి ఆత్మ తానుదు ఎప్పుడును అస్తమించదు. సర్వదా తేజోవంతుడై యుండును. ఆ పరమాత్మ అజుడు (జన్మలేనివాడు), దేవుడు, సమస్తదోషరహితుడు. ఆ పరమాత్మయే సర్వకర్త సర్వ స్వరూపుడు.... ఎచ్చటనుండి వాక్కులు వెనుకకు తిరిగివచ్చుచుండునో, దేనిని ముక్తపురుషులు తెలిసికొనియున్నారో, దానికి ఆత్మ మొదలగు సంజ్ఞలు ఏర్పరుపబడెను. ఇవి బోధనిమిత్తము మాత్రమే చెప్పబడినవి. స్వభావ జన్మములుకావు... చిత్తాకాశము, చిదాకాశము, ఆకాశము అని ఆకాశములు 3 కలవు. వానిలో చిత్తాకాశముకంటె, ఆకాశముకంటె చిదాకాశము అత్యంత సూక్ష్మమైనదని తెలియుము.... మునిపుంగవా! మనస్సు ఒక చోటునుండి మరియొకచోటునకు పోవునపుడు, ఆ మధ్యసమయములో రెప్పపాటుకాలములో అనుభూతమగు ఆనందమే చిదాకాశమని తెలియవలెను. రెండు వృత్తుల (దృశ్యముల) మధ్యలోనుండు ఉనికియే చిదాకాశము.

మం.శ్లో॥ తస్మి న్నిరస్త నిశ్శేష సంకల్పస్థితిమేషి చేత్, సర్వాత్మకం పదం శాంతం తదా ప్రాప్నో ష్యసంశయః. ఉదితౌదార్య సౌందర్య వైరాగ్య రసగర్భిణీ, ఆనందస్యందినీ యైషా సమాధి రభిధీయతే. దృశ్యాసంభవబోధేన రాగద్వేషాదితానవే, రతిర్బలోదితాయాఽసౌ సమాధి రభిధీయతే. దృశ్యాసంభవ బోధోహి జ్ఞానం జ్ఞేయం చిదాత్మకమ్, తదేవ కేవలీ భావం తతోఽన్య త్సకలం మృషా. మత్త ఐరావతో బద్ధ స్సర్ష పీకోణకోటరే, మశకేన కృతం యుద్ధం సింహౌఘై రణుకోటరే, పద్మాక్షే స్థాపితో మేరు ర్నిగీర్ణో భృంగసూనునా, నిదాఘా విద్ధి తాదృక్త్వం జగదేత ద్భ్రమాత్మకమ్. చిత్తమేవ హి సంసారో రాగాదిక్లేశ దూషితమ్, తదేవ తై ర్వినిర్ముక్తం భవాంత ఇతి కథ్యతే [11]

తా:- సర్వసంకల్పములు త్రోసిపుచ్చిన స్థితిలో నీవెప్పుడు స్థిరముగానుందువో, అప్పుడు సర్వాత్మక శాంతపదమును సంశయరహితముగా పొందగలవు.... ఔదార్యము, సౌందర్యము, వైరాగ్యము, వీనితోగూడిన పరమానంద పరిస్థితియే సమాధి అని చెప్పబడును.... దృశ్యములేనేలేదు అను బోధతో రాగద్వేషాదులు నశించును; ఆ సమయంలో మహత్తర స్వరూపానందము కలుగును; అట్టిస్థియే సమాధి.... దృశ్యములేనేలేదు అను బోధయే సత్యమైన (బోధ) జ్ఞానము. అదియే కేవలభావము, చిదాత్మక జ్ఞేయము. అదియే కైవల్య స్థితి. అంతకంటె అన్యమైన దంతయు మిథ్యయే... మదించిన ఐరావతము ఆవగింజయొక్క రంధ్రములో బంధించబడినది. చిన్నదైన చెట్టుతొర్రలో ఒక దోమ సింహముల సముదాయముతో యుద్ధముచేసినది; పద్మాక్షము (తామరపూస)లో మేరుపర్వతము పెట్టబడినది. ఆ పద్మాక్షమును తుమ్మెదపిల్ల మ్రింగినది; ఇవన్నియు అసంభవములు, భ్రమతోగూడిన వాక్యములు. ఈ జగత్ భ్రమగూడ అట్టిదే. ఈ జగత్తునకు అస్తిత్వములేదు....రాగద్వేషాదులతో దూషితమగు చిత్తమే సంసారము. ఆ చిత్తము ఎప్పుడు రాగద్వేషాది దోషరహితమగునో, అప్పుడు మోక్షము, సంసారనివృత్తి అని చెప్పెదరు.

మం.శ్లో॥మనసా భావ్యమానో హి దేహతాం యాతి దేహకః, దేహవాసనయా ముక్తో దేహ ధర్మైర్న లిప్యతే. కల్పం క్షణీ కరోత్యంతః క్షణం నయతి కల్పతామ్, మనోవిలాస స్సంసార ఇతి మే నిశ్చితా మతిః. నావిరతో దుశ్చరితా న్నాశాంతో నాసమాహితః, నాశాంతమానసోవాఽపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్. తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్య చిద్ఘనమ్, విదిత్వా స్వాత్మనో రూపం నబిభేతి కదాచన. పరాత్పరం యన్మహతో మహాంతం స్వరూపతేజోమయ శాశ్వతం శివమ్, కవిం పురాణం పురుషం సనాతనం సర్వేశ్వరం సర్వదేవై రుపాస్యమ్. అహం బ్రహ్మేతి నియతం మోక్షహేతు ర్మహా త్మనామ్[12]

తా:- మనస్సుతో భావింపబడినవాడై జీవుడు దేహవాసన కలిగియుండును. దేహవాసనపోయినపుడు ఆ పిమ్మట అతడు దేహధర్మములతో అంటుకొనడు.— మనస్సు ఒక కల్పముయొక్క మహాకాలమును, ఒక్క క్షణముగా చేయును. ఒక్క క్షణమును ఒక కల్పకాలము అనుభవింపజేయును. ఈ సంసారమంతయు మనోవికాసముమాత్రమే అని నా నిశ్చయాభిప్రాయము.— దుష్ప్రవర్తనను విడిచిపెట్టనివాడు, అశాంతుడు, సమాధానములేనివాడు, అశాంత మనస్కుడు, కేవలము ప్రజ్ఞానముతో ఆత్మసాక్షాత్కారమును పొందలేడు.— ద్వంద్వరహితమై, నిర్గుణమై, సత్యమై చిద్ఘన మైనట్టి బ్రహ్మానందమును తన ఆత్మరూపముగ తెలిసికొని ఇంక మానవుడు ఎప్పుడును భయపడడు.— ఉత్త మోత్తమమైనదియు, మహత్తరమైనదియు, తేజోమయమైనదియు, కల్యాణకారకమైనదియు, శాశ్వతమైనదియు, సర్వజ్ఞ మును, పురాణమును, సనాతమును, సకలదేవతాబృందముతో ఉపాస్యమైనదియు నగు సర్వేశ్వర స్వరూపము తెలిసి కొనినచో ఆ పిమ్మట ఎప్పుడును భయములేదు.

మం.శ్లో॥ద్వేపదే బంధమోక్షాయ నిర్మమేతి మమేతిచ, మమేతి బధ్యతే జంతు ర్నిర్మ మేతి విముచ్యతే. జీవేశ్వరాదిరూపేణ చేతనాచేతనాత్మకమ్, ఈక్షణాది ప్రవేశాంతా సృష్టి రీశేన కల్పితా, జాగ్రదాది విమోక్షాంత స్సంసారో జీవకల్పితః. త్రిణాచికాది యోగాంతా ఈశ్వర భ్రాంతి మాశ్రితాః, లోకాయతాదిసాంఖ్యాంతా జీవవిభ్రాంతి మాశ్రితాః. తస్మా న్ముముక్షుభి ర్నైవమతి ర్జీవేశ వాదయోః, కార్యా కింతు బ్రహ్మతత్త్వం నిశ్చలేన విచార్యతామ్. అవిశేషేణ సర్వంతు యః పశ్యతి చిదన్వయాత్, స ఏవ సాక్షా ద్విజ్ఞానీ స శివ స్సహరి ర్విధిః. దుర్లభో విషయత్యాగో దుర్లభం తత్త్వదర్శనమ్, దుర్లభా సహ జావస్థా సద్గురోః కరుణాం వినా[13]

తా:- "మమ-నమమ" ఈ రెండు పదములు బంధమునకు మోక్షమునకు కారణములైయున్నవి. మమ అనుకొని జీవుడు బద్ధుడగును; నమమ అనుకొని ముక్తుడగును — చేతనా చేతనాత్మకమగు ఈ జగత్తు జీవేశ్వరాది రూపమున ప్రకాశించుచున్నది — ఈక్షణాది ప్రవేశాంతమగు ఈ సృష్టి ఈశ్వరకల్పితమైయున్నది. జాగ్రదవస్థనుండి మోక్షమువచ్చువరకునున్న సంసారము జీవకల్పితమైయున్నది — త్రిణాచికేతాగ్ని మొదలుకొని యోగమువరకునున్న మతములన్నియు ఈశ్వరుని విషయములో భ్రాంతిని ఆశ్రయించియున్నవి (పొరపాటుపడియున్నవి) లోకాయత (చార్వాక) మతము మొదలుకొని సాంఖ్యమతమువరకునున్న మతములన్నియు జీవభ్రాంతిని ఆశ్రయించియున్నవి — అందువలన ముముక్షువులు జీవేశ్వర సిద్ధాంతములో బుద్ధిని ప్రవేశింపనీయగూడదు. నిశ్చలబుద్ధితో బ్రహ్మతత్త్వ విచారణమును సలుపవలెను — అన్వయవ్యతిరేక సిద్ధాంతముల ద్వారా ఎవడు ఈ సర్వమును నిర్విశేష చిదాత్మగా దర్శించునో, అతడే సాక్షాత్తు విజ్ఞాని, అతడే శివుడు అతడే శ్రీహరి, అతడే బ్రహ్మ.— సద్గురువుయొక్క కరుణలేనిచో విషయములను త్యాగముచేయుట దుర్లభము తత్త్వదర్శనము దుర్లభము సహజావస్థ దుర్లభము

మం.శ్లో॥ ఉత్పన్నశక్తిబోధస్య త్యక్తనిశ్శేషకర్మణః, యోగిన స్సహజాఽవస్థా స్వయమేవోపజాయతే. యదాహ్యేవైష ఏతస్మిన్నల్పమప్యన్తరం నరః, విజానాతి తదా తస్య భయం స్యాన్నాత్రసంశయః. సర్వగం సచ్చిదానందం జ్ఞానచక్షుర్నిరేక్షతే, అజ్ఞానచక్షుర్నేక్షేత భాస్వంతం భానుమంధవత్. ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్యప్రజ్ఞానలక్షణం, ఏవం బ్రహ్మ పరిజ్ఞానాదేవ మర్త్యోఽమృతో భవేత్. భిద్యతే హృదయగ్రంధి శ్ఛిద్యంతే సర్వసంశయాః, క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్‌దృష్టే పరావరే. అనాత్మతాం పరిత్యజ్య నిర్వికారో జగత్ స్థితౌ, ఏక నిష్ఠతయాంతస్థ స్సంవిన్మాత్రపరో భవ. మరుభూమౌ జలం సర్వం మరుభూమాత్రమేవతత్, జగత్త్రయ మిదం సర్వం చిన్మాత్రం స్వవిచారతః [14]

తా:- ఈశ్వర ప్రసాద (ఉత్పన్నశక్తి) జ్ఞానము కలిగినవాడును, సర్వకర్మలకు త్యాగము చేసినవాడును నగు యోగికి సహజావస్థ సహజముగనే కలుగును.— మనుష్యుడు ఎప్పుడు ఈ లోకములో కొంచెమైనను భేదభావమును దర్శించుచుండునో! ఆ సమయములో ఆతనికి భయముకలుగుచుండును. ఈ విషయములో సంశయములేదు — సర్వవ్యాపకమైన సచ్చిదానందమును జ్ఞాననేత్రము దర్శించుచున్నది. ప్రకాశించు సూర్యుని అంధుడు దర్శింపలేని రీతిగా అజ్ఞాననేత్రము దర్శించలేదు.— ప్రజ్ఞానమే బ్రహ్మము, ఆ బ్రహ్మము సత్యజ్ఞానాది లక్షణములు కలది అట్టి బ్రహ్మమును గూర్చిన జ్ఞానమువలననే మనుజుడు అమృతుడగుచున్నాడు —. పరాపరరూపమగు పరబ్రహ్మముయొక్క సాక్షాత్కారమైన పిమ్మట మనుజునియొక్క హృదయగ్రంథులు వీడిపోవును. సర్వసంశయములు నశించును అన్ని కర్మలు క్షీణించును.— అనాత్మ సంకల్పమును పరిత్యజించుము. జగత్ విషయములలో నిర్వికారుడవై యుండుము. అంతర్ముఖుడవై ఏకనిష్ఠతో కేవల సంవిన్మాత్రపరుడవైయుండుము — మరుభూములయందు భ్రమతో ప్రతీతియగు జలమంతయు మరుభూమియేయగు రీతిగా, జాగ్రత్ స్వప్న సుషుప్తులకు సంబంధించిన జగత్ త్రయమంతయు ఆత్మదృష్టిలో చిన్మాత్రయే అయియున్నది.

మం.శ్లో॥లక్ష్యా లక్ష్యమతిం త్యక్త్వా యస్తిష్ఠేత్కేవలాత్మనా, శివ ఏవ స్వయం సాక్షాదయం బ్రహ్మవిదుత్తమః. అధిష్ఠాన మనౌపమ్య మవాఙ్మానసగోచరమ్, నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మంచ తదవ్యయమ్. సర్వశక్తేర్మహేశస్య విలాసో హి మనోజగత్, సంయమా సంయమాభ్యాంచ సంసారం శాంతిమన్వగాత్. మనోవ్యాధేశ్చికిత్సార్థ ముపాయం కథయామి తే, యత్తత్స్వాభిమతం వస్తు తత్త్యజ న్మోక్ష మశ్నుతే. స్వాయత్త మేకాంత హితం స్వేప్సిత త్యాగవేదనమ్, యస్య దుష్కరతాం యాతం ధిక్తం పురుషకీటకమ్. స్వపౌరుషైకసాధ్యేన స్వేప్సితత్యాగరూపిణా, మనఃప్రశమమాత్రేణ వినా నాస్తి శుభా గతిః[15]

తా:- లక్ష్యా లక్ష్య బుద్ధులను త్యజించి కేవలము ఆత్మమాత్రుడుగా నెవడుండునో అతడు సాక్షాత్తు శివుడే అయి యున్నాడు. అతడే ఉత్తముడగు బ్రహ్మజ్ఞాని.– పరబ్రహ్మము సర్వమునకు అధిష్ఠానము, ఉపమానములేనిది, అవాఙ్మానస గోచరము, నిత్యము, విభువు, సర్వగతము, సూక్ష్మాతి సూక్ష్మము, అవ్యయము అయియున్నది.... ఈ జగత్తు సర్వశక్తియుతుడగు మహేశునియొక్క మనోవిలాసముగాన్నది. సంయమాసంయమములతో ఈ సంసారము శాంతిని పొందుచున్నది.... మనోవ్యాధియొక్క చికిత్సనిమిత్తము నీకు ఉపాయము చెప్పుచున్నాను వినుము. ఏ యే వస్తువు నీకు ప్రియమైనదో ఆ యా వస్తువును త్యజించుచుపోయినచో మోక్షము లభించును.... స్వాధీనములో నున్నదియు, ఏకాంతహితమైనదియు, నగు ఇష్టవస్తువు పరిత్యాగ జ్ఞానము ఎవరికి కష్టముగా నుండునో ఆ పురుష కీటకమునకు ధిక్కారము.... కేవలము తనయొక్క పురుషప్రయత్నముతో సాధింపవలసినదియు, తనయొక్క యిష్ట వస్తు పరిత్యాగరూపముగానున్నదియునగు మనః ప్రశమన మాత్రముతప్ప మరియొక శుభమార్గము లేనేలేదు.

మం.శ్లో॥అసంకల్పన శస్త్రేణ ఛిన్నం చిత్త మిదం యదా. సర్వం సర్వగతం శాంతం బ్రహ్మ సంపద్యతే తదా. భవభావనయా ముక్తో యుక్తః పరమయా ధియా, ధారయాత్మాన మవ్యగ్రో గ్రస్తచిత్తం చితః పదమ్. పరం పౌరుష మాశ్రిత్య నీత్వా చిత్తమ చిత్తతామ్, ధ్యానతో హృదయాకాశే చితి చిచ్చక్రధారయా, మనో మారయ నిశ్శంకం త్వాం ప్రబధ్నంతి నారయః. అయం సోఽహ మిదం తన్మే ఏతావన్మాత్రకం మనః, తదభావన మాత్రేణ దాత్రేణేవ విలీయతే. ఛిన్నాభ్రమండలం వ్యోమ్ని యథా శరద ధూయతే వాతేనాకల్పకేనైవ తథాంతర్ధూయతే మనః[16]

తా:- అసంకల్పమను శస్త్రముతో ఈ చిత్తమును ఛేదింపవలెను. అప్పుడే సర్వరూపమగు, సర్వగతమగు,

శాంతమయమగు పరబ్రహ్మము ప్రాప్తించును.... లోకవిషయ భావనను విడిచియుండుము. విశాలమగు బ్రహ్మ బుద్ధియుక్తుడవై యుండుము. మనోనిగ్రహము కలిగియుండుము. శాంతమనస్కుడవై యుండుము. మనస్సు మ్రింగి వేయబడిన పరిస్థితియే బ్రహ్మపదము.... పరమమగు పురుష ప్రయత్నము నాశ్రయించి, చిత్తమును అచిత్తముగ చేసి, హృదయాకాశములో ఆత్మను ధ్యానించుచు, జ్ఞానచక్రముతో మనస్సును సంతోషములేకుండ ఛేదించవలెను. అప్పుడు కామరూపములోనున్న శత్రువులు నిన్ను బంధించలేరు.... నేను, నాది, అనునట్టి సంకల్పమే మనస్సు. అట్టి సంకల్పములు లేకుండచేసి, నిస్సంకల్పమను కొడవలితో మనస్సును ఛేదించవలెను.... శరత్కాల గగనము నందలి మేఘమండలము, వాయువేగముతో ఏ రీతిగా భిన్నాభిన్నమై విలీనమైపోవునో, అదే రీతిగా చక్కని ఆత్మ విచారముతో, మనస్సు అమనస్సు కావలెను. అదియే మనస్సు అంతర్ధానమైన స్థితి, అమనస్కము.

మం.శ్లో॥కల్పాన్త పవనావాంతు యాంతు చైకత్వమర్ణవాః, తపంతు ద్వాదశాదిత్యా నాస్తి నిర్మనసః క్షతిః. అసంకల్పనమాత్రైకసాధ్యే సకలసిద్ధిదే, అసంకల్పాది సామ్రాజ్యే తిష్ఠావష్టబ్ధ తత్పదః. నహి చంచలతాహీనం మనః క్వచన దృశ్యతే, చంచలత్వం మనో ధర్మో వహ్నేర్ధర్మో యథోష్ణతా. ఏషాహి చంచలాస్పంద శక్తి శ్చిత్తత్వసంస్థితా, తాం విద్ధి మానసీం శక్తిం జగదాడంబరాత్మికామ్. యత్తు చంచలతాహీనం తన్మనోఽమృత ముచ్యతే, తదేవచ తపశ్శాస్త్ర సిద్ధాంతే మోక్ష ఉచ్యతే. తస్య చంచలతా యైషా త్వవిద్యా వాసనాత్మికా, వాసనాపరనామ్నీం తాం విచారేణ వినాశయ. పౌరుషేణ ప్రయత్నేన యస్మిన్నేవ పదే మనః, యోజ్యతే తత్పదం ప్రాప్య నిర్వికల్పో భవానఘ[17]

తా:- ప్రళయకాల పవనములు వీచినను, సముద్రములన్నియు ఏకమైనను, 12 గురు సూర్యులు ఏక కాలమున తపించినను, మనోనాశమైన మహనీయునకు ఏ విధమైన క్షతియులేదు.... సంకల్పరాహిత్యము చేతనే సాధ్య మైనదియు, సమస్తమును సిద్ధింపజేయునదియు అగు అసంకల్ప మోక్షసామ్రాజ్యమునందు ఆసీనుడవై యుండుము.... మనస్సు ఎప్పుడును చలనరహితముగానుండుట కనిపించదు. అగ్నికి ఉష్ణత్వము ధర్మముగానున్నట్లు మనస్సునకు చంచలత్వమే ధర్మముగానున్నది.... చిత్తును ఆధారముగా చేసికొనియున్నదియు, చంచలముగానున్నదియునగు స్పందన శక్తియే ఈ మనోసంబంధ చిత్తశక్తి అని తెలిసికొనుము. ఈ జగదాడంబరము ఈ మనస్సునకు సంబంధించినదే.... చలనరహితమగు మనస్సు అమృతమని చెప్పబడుచున్నది. అయ్యది తపస్సు. శాస్త్ర సిద్ధాన్తములో దానినే మోక్షమని చెప్పుచున్నారు.... మనస్సుయొక్క చంచలత్వమే వాసనారూపమగు అవిద్య. వాసన అను మారుపేరుగల ఈ అవిద్యను విచారణద్వారా నశింపజేయవలెను.... పాపరహితుడవగు విదాఘా! పురుషప్రయత్నముతో పరమపదమునందు నీ మనస్సును లీనముచేసి, ఆ పరమపదమును పొంది నిర్వికల్పుడవుగా నగుము. (ప్రపంచ రహితుడవగుము.)

మం.శ్లో॥అతః పౌరుష మాశ్రిత్య చిత్త మాక్రమ్య చేతసా,విశోకం పదమాలంబ్య నిరాతంకః స్థిరో

భవ. మనఏవ సమర్థం హి మనసో దృఢనిగ్రహే, అరాజా కస్సమర్థ స్స్యాత్ రాజ్ఞో నిగ్రహకర్మణి. తృష్ణాగ్రాహ గృహీతానాం సంసారార్ణవ పాతినామ్, ఆవర్తై రూహ్యమానానాం దూరం స్వమన ఏవ నౌః. మనసైవ మనశ్ఛిత్వా పాశం పరమబంధనమ్, భవాదుత్తారయాత్మానం నాసా వన్యేన తార్యతే. యా యోదేతి మనో నామ్నీ వాసనా వాసితాంతరా, తాం తాం పరిహరేత్ప్రాజ్ఞ స్తతోఽవిద్యాక్షయో భవేత్. భోగైకవాసనాం త్యక్త్వా త్యజత్వం భేదవాసనామ్. భావాభావౌ తత స్త్యక్త్వా నిర్వికల్ప స్సుఖీ భవ. ఏష ఏవ మనోనాశ స్త్వవిద్యానాశ ఏవచ, య త్తత్సంవేద్యతే కించి త్తత్రాస్థా పరిమార్జనమ్[18]

తా:- పురుషప్రయత్నము నాశ్రయించి, శుద్ధచిత్తముతో మలిన చిత్తమును జయించి, విశోకపదము నవలంబించి, నిరాతంకుడవై స్థిరుడవుకమ్ము.- మనస్సును దృఢముగా నిగ్రహించు విషయములో మనస్సే సమర్థమై యున్నది. రాజును జయించుటకు రాజే సమర్థుడు, మరొకడు సమర్థుడుకాడు.- సంసారసముద్రమధ్యలో చిక్కుకొని, ఆశ అనెడి గ్రహముచే పట్టుకొనబడినవారికి తనయొక్క శుద్ధమనస్సే పడవగానున్నది.- వివేకమనస్సుతో గొప్ప బంధ రూపములోనున్న మనస్సును పాశమును ఖండించి సంసార సాగరమునుండి నిన్ను నీవే సంరక్షించుకొనవలెను. తన్ను తానే ఉద్ధరించుకొనవలెను. ఇతరులు కాపాడలేరు.- తన లోపల ఇష్టము రూపములో ఏ యే వాసన జనించునో, ఆయా వాసనలను ప్రాజ్ఞుడు నశింపజేసికొనవలెను. దానితో అవిద్య నశించును.- భోగవాసనను విడిచిపెట్టి, భేదవాసనను త్యజించి, తదుపరి భావాభావములనుగూడ పరిత్యజించి, నిర్వికల్పుడవై సుఖముగా నుండుము.- ఏదేది నీకు అనుభవము నకు వచ్చునో, అద్దిదానికి నీలోపల అవకాశమీయవలదు. అద్ది అనుభవమునకు స్థానమీయగూడదు. ఇయ్యదియే మనోనాశము, ఇదియే అవిద్యానాశము.

మం.శ్లో॥అనాస్థైవహి నిర్వాణం దుఃఖ మాస్థా పరిగ్రహః, అవిద్యావిద్యమానైవ నష్ట ప్రజ్ఞేషు దృశ్యతే, నామ్న్యైవాంగీకృతాకారా సమ్యక్ప్రజ్ఞస్య సా కుతః. తావ త్సంసార భృగుషు స్వాత్మనా సహ దేహినమ్, ఆందోళయతి నీరంధ్రం దుఃఖకంటకశాలిషు. అవిద్యా యావ దస్యాస్తు నోత్పన్నా క్షయకారిణీ, స్వయమాత్మావలోకేచ్ఛా మోహ సంక్షయకారిణీ. అస్యాః పరం ప్రపశ్యంత్యాః స్వాత్మనాశః ప్రజాయతే, దృష్టే సర్వగతే బోధే స్వయం హ్యేషా విలీయతే. ఇచ్ఛామాత్ర మవిద్యేయం తన్నాశో మోక్షఉచ్యతే, స చా సంకల్పమాత్రేణ సిద్ధోభవతి వై మునే[19]

తా:- దృశ్యవిషయములయందు విశ్వాసము ప్రీతి విడిచిపెట్టి యుండుటయే మోక్షము. దృశ్యమునందు విశ్వాసము ప్రీతికలిగియుండుటయే దుఃఖము.— అవిద్యయనునది లేనేలేదు. అయినను నష్టప్రజ్ఞులయందు అవిద్య కనిపించుచున్నది. నామమాత్రమే ఉన్నదియగు నీ అవిద్య, సమ్యక్ ప్రజ్ఞకలవారియందు ఏ రీతిగా ఉండగలదు.— సమ్యక్ ప్రజ్ఞ సిద్ధించునంతవరకు, ఈ అవిద్య అమాయకుడగు జీవుని తనవెంట తీసికొనిపోయి దుఃఖములచే ముండ్ల పొదలలో పడద్రోయును. (సమ్యక్ ప్రజ్ఞకలవారిని అవిద్యయేమీ చేయలేదు.)— ఎంతవరకు మోహసంశయకారకమగు ఆత్మావలోకేచ్ఛ తీవ్రముగా కలుగదో, అంతవరకు అవిద్య యీ జీవిని వెంబడించుచునేయుండును.— పరతత్త్వము నవలోకించినవెంటనే అవిద్య స్వాత్మనాశనమునందును. సర్వగతమగు జ్ఞానమును దర్శించినచో అవిద్య తనకుతానే నశించిపోవును.— ఈ అవిద్య ఇచ్ఛామాత్రముగానున్నది. అవిద్య పోయినచో మోక్షము సిద్ధించును, అటువంటి స్థితి, సంకల్పములు నశించినచో సిద్ధించును.

మం.శ్లో॥మనాగపి మనోవ్యోమ్ని వాసనా రజనీ క్షయే, కాళికా తనుతామేతి చిదాదిత్యప్రకాశనాత్. చైత్యానుపాతరహితం సామాన్యేనచ సర్వగమ్, యచ్చిత్తత్త్వ మనాఖ్యేయం స ఆత్మా పరమేశ్వరః. సర్వంచ ఖల్విదం బ్రహ్మ నిత్యచిద్ఘన మక్షతమ్, కల్పనాఽన్యా మనో నామ్నీ విద్యతే నహి కాచన. న జాయతే న మ్రియతే కించి దత్ర జగత్త్రయే, నచభావ వికారాణాం సత్తా క్వచన విద్యతే. కేవలం కేవలాభాసం సర్వసామాన్యమక్షతమ్, చైత్యానుపాత రహితం చిన్మాత్ర మిహ విద్యతే. తస్మి న్నిత్యేతతే శుద్ధే చిన్మాత్రే నిరుపద్రవే, శాంతే సమ సమాభోగే నిర్వికారే చిదాత్మని. యైషా స్వభావాభిమతం స్వయం సంకల్ప్య ధావతి, చిచ్చైత్యం స్వయం మమ్లానం మననాన్మన ఉచ్యతే, అత స్సంకల్ప సిద్ధేయం సంకల్పేనైవ నశ్యతి [20]

తా:- చిత్తాకాశములో వాసనారూపములోనున్న రాత్రి నశించిన పిమ్మట, చిదాదిత్య ప్రకాశమువలన చంద్రకళ (జీవభావము) వెలవెలపోవుచున్నది.— విషయములను దృశ్యసంబంధము లేనట్టిదియు సామాన్యరూపములో సర్వవ్యాపకమును, అనిర్వచనీయమునగు ఏ చైతన్యము కలదో అదియే ఆత్మ; పరమేశ్వరుడు. ఈ సమస్తము నిత్యమై, చిద్ఘనమై, అక్షయమైనట్టి బ్రహ్మమే అయియున్నది. మనస్సను పేరుగల మఱియొక కల్పన ఎట్టిదియు లేనేలేదు.— ఈ జగత్ త్రయమునందును, ఏదిగూడ జన్మించుటలేదు, మరణించుటలేదు. అందువలన షడ్భావ వికారములు కనిపించుచున్న వీటన్నిటికి కొంచెముగూడ అస్తిత్వములేదు.— ఏకముగానున్నదియు, కేవల సర్వతేజోరూపమును, స్వరూపమును, సర్వసామాన్యమును, అవ్యయమును, చైత్యానుపాతరహితమును, చిన్మాత్రమునగు పరబ్రహ్మమే యిచ్చటనున్నది.— అట్టి నిత్యమైన, వ్యాపకముగానున్న, శుద్ధమైన, చిన్మాత్రముగానున్న, నిరుపద్రవమైన, శాంత శమపూర్ణ నిర్వికారమైన చిదాత్మయందు మనస్సు విహరించుచున్నది.— మనస్సు తన స్వభావమునకు అనుగుణ్యమైన

దానిని సంకల్పించుచు, ఆయాసమును చెందక, అన్ని దిక్కులకు పరుగులెత్తుచున్నవి. సదా మననముచేయుచుండుటచే దీనిని మనస్సని చెప్పుచున్నారు. అందువలన నీ మనస్సు సంకల్పముచేతనే సిద్ధించుచున్నది. సంకల్పముచేతనే నశించుచున్నది.

మం.శ్లో॥నాహం బ్రహ్మేతి సంకల్పాత్సుదృఢా ద్బధ్యతే మనః, సర్వం బ్రహ్మేతి సంకల్పాత్సుదృఢాన్ముచ్యతే మనః. కృశోఽహం దుఃఖబద్ధోఽహం హస్తపాదాదిమానహమ్- ఇతి భావానురూపేణ వ్యవహారేణ బద్ధ్యతే. నాహం దుఃఖీ నమే దేహో బంధః కోఽస్యాత్మని స్థితః, ఇతి భావానురూపేణ వ్యవహారేణ ముచ్యతే. నాహం మాంసం నచాస్థీని దేహాదన్యః పరోఽస్మ్యహమ్, ఇతి నిశ్చితవానంతః క్షీణావిద్యో విముచ్యతే. కల్పితేఽయమవిద్యేయమనాత్మ న్యాత్మ భావనాత్, పరం పౌరుష మాశ్రిత్య యత్నా త్పరమయా ధియా, భోగేచ్ఛాం దూరత స్త్యక్త్వా నిర్వికల్ప స్సుఖీ భవ. మమ పుత్రో మమ ధన మహం సోఽయమిదం మమ, ఇతీయ మింద్రజాలేన వాసనైవ వివల్గతి[21]

తా:- నేను బ్రహ్మమునుకాను, అను ఆలోచనలతో మనస్సు బంధింపబడుచున్నది. సర్వమూ బ్రహ్మమయమే అను దృఢసంకల్పముతో మనస్సు విముక్తమగుచున్నది.- నేను కృశించినవాడను, దుఃఖముతో బంధింపబడినవాడను, హస్తములు, పాదములు మున్నగునవి కలవాడను, అను నిట్టి భావములతో వ్యవహారము చేయుచున్నచో జీవుడు బద్ధుడగుచున్నాడు.- నేను దుఃఖినికాను, నాకు దేహములేదు, ఆత్మయందు బంధమెక్కడ ఉన్నది? అను ఈ విధమగు భావములతో జరుగు వ్యవహారములలో జీవుడు ముక్తుడగుచున్నాడు.— నేను మాంసమునుకాను, ఎముకలనుకాను, దేహముకంటె అన్యుడను, నేను పరతత్త్వమును.- అని అంతరంగమున నిశ్చయించుకొనువాడు అవిద్యారహితుడై విముక్తిని పొందును.- అనాత్మయందు ఆత్మభావన చేయుటచే ఈ అవిద్య కల్పింపబడినది. తీవ్ర పురుషప్రయత్నము నాశ్రయించి ఉత్తమబుద్ధితోగూడి, భోగేచ్ఛను దూరముగ వదలి నిర్వికల్పుడవై సుఖవంతుడవగుము.- నా పుత్రుడు, నా ధనము, నేను, అతడు, ఇదినాది- ఈ ప్రకారమైన ఇంద్రజాలమువలె వాసనయే విజృంభించుచున్నది.

మం.శ్లో॥మాభవాజ్ఞో భవజ్ఞస్త్వం జహి సంసారభావనామ్, అనాత్మన్యాత్మభావేన కి మజ్ఞ ఇవ రోదిషి. క స్తవాయం జడో మూకో దేహో మాంసమయోఽశుచిః, యదర్థం సుఖదుఃఖాభ్యా మవశః పరిభూయసే. అహో సుచిత్రం య త్సత్యం బ్రహ్మతద్విస్మృతం నృణాం, తిష్ఠత స్తవ కార్యేషు మాస్తు రాగానురంజనమ్. అహోను చిత్రం పద్మోత్థై ర్బద్ధా తంతుభిరద్రయః, అవిద్యమానా యాఽవిద్యా తయా విశ్వం ఖిలీకృతమ్. ఇదం తద్వజ్రతాం యాతం తృణమాత్రం జగత్త్రియ మిత్యుపనిషత్[22]

తా:- నీవు అజ్ఞానుడవు కాకుము, విజ్ఞుడవుకమ్ము, సంసార భావనను విడిచిపెట్టుము. అనాత్మయందు ఆత్మ భావము కలిగి అజ్ఞునివలె ఎందుకు ఏడ్చుచున్నావు?.. ఎందువలన నీవు అపకుడవై సుఖదుఃఖములతో పరాభవమును పొందుచున్నావో అట్టి జడమైన మూగదైన మాంసమయమైన అశుచియైన ఈ శరీరము నీకు ఏరీతిగా ప్రాప్తించినది?– ఆహా! ఎంత చిత్రమైనది? ఏ బ్రహ్మము సత్యమైయున్నదో, ఆ బ్రహ్మమునే ప్రజలు విస్మరించియున్నారు. లౌకిక కార్యములలోనున్న నీకు రాగానురంజనము లేక యుండునుగాక! ఆహా! ఎంత చిత్రము! తామరకాడలోనున్న దారముతో మహాపర్వతములు బంధింపబడియున్నవి. యథార్థముగాలేనట్టి అవిద్యతో ఈ విశ్వమంతయు చిన్నాభిన్నమైపోయినది. తృణమాత్రముగనున్న జగత్త్రియము, అవిద్యా ప్రభావమువలన వజ్రము రీతిగా, స్థిరముగా తోచుచున్నది.

పంచమోఽధ్యాయః

మం.శ్లో॥ఋభురువాచ-అథాపరం ప్రవక్ష్యామి శృణుతాత యథాతథమ్, అజ్ఞాన భూ స్సప్త ప దాజ్ఞ భూ స్సప్తవదైవ హి. పదాంతరాణ్యసంఖ్యాని ప్రభవన్త్యన్యథైతయోః, స్వరూపావ స్థితిర్ముక్తి స్తద్భ్రంశోఽహంత్వవేదనమ్. శుద్ధసన్మాత్రసవింత్తేః స్వరూపాన్న చలంతి యే, రాగద్వేషాదయో భావాః తేషాం నాజ్ఞత్వ సంభవాః. యత్స్వరూపపరిభ్రంశ శ్చైత్యార్థే చితిమజ్జనమ్, ఏతస్మా దపరో మోహో న భూతో న భవిష్యతి. అర్థాదర్థాన్తరం చిత్తే యాతి మధ్యే మయా స్థితిః, సా ధ్వస్తమననాకారా స్వరూపస్థితి రుచ్యతే, సంశాన్త సర్వ సఙ్కల్పా యా శిలా వ దవస్థితిః, జాగ్రన్నిద్రా వినిర్ముక్తా సార్వరూపస్థితిః పరా[1]

తా:- ఋభువు చెప్పెను: తండ్రీ! ఉన్నదున్నట్లుగా మరియొకటి యిప్పుడు చెప్పుచున్నాను. అజ్ఞాన భూమికలు 7, జ్ఞాన భూమికలు 7 ఉన్నవి.– ఈ రెండు భూమికలనుండి అన్యములగు అనేక భూమికలు పుట్టుచున్నవి. స్వరూప స్థితిలో నుండుటయే మోక్షము. అహంకార భావనయే తత్ చ్యుతి (భ్రంశము)... శుద్ధము సత్తామాత్రమునగు జ్ఞానమే స్వస్వరూపము. స్వరూపస్థితినుండి యెవరు చలింపకయుందురో, వారియందు అజ్ఞత్వముగాని, రాగద్వేషాది సంకల్పములుగాని సంభవించవు.... దృశ్యవిషయములందు దృక్కు నిమగ్నమగుటయే స్వరూపభ్రంశ మనబడును. దీనికంటె వేరైన మోహము పూర్వములేదు. ఇకమీదటగూడ నుండబోదు.... సంకల్ప పరంపరలో మనస్సు ఒక విషయమునుండి మరియొక విషయముపైకి వెళ్ళునపుడు ఆ రెండు సంకల్పముల మధ్యలోగలుగు స్థితి (మనస్సులేని స్థితి)యే, స్వరూపస్థితి, ఆత్మస్థితి అని చెప్పబడును.... సమస్త సంకల్పములు నశించినదియు, శిలవలె నిశ్చలమైనదియు, జాగ్రత్తు, నిద్రకానిదియునగు స్థితియే, స్వరూపస్థితి యనబడును. అది సర్వోత్తమమగు ఆత్మస్థితి.

మం.శ్లో॥అహంతాంఽశే క్షతే శాన్తే భేదనిష్పన్ద చిత్తతా, అజడా యా ప్రచలతి తత్స్వరూప మితీరితమ్.. బీజ జాగ్ర త్తథా జాగ్ర న్మహాజాగ్ర త్తథైవచ, జాగ్రత్స్వప్న స్తథా స్వప్నః

స్వప్నజాగ్ర త్సుషుప్తికమ్. ఇతి సప్తవిధో మోహః పునరేష పరస్పరమ్, శ్లిష్టో భవత్య నేకాగ్ర్యం శృణు లక్షణ మస్యతు. ప్రథమం చేతనం య త్స్యా దనాఖ్యం నిర్మలం చితః, భవిష్యచ్చిత్త జీవాది నామ శబ్దార్థ భాజనమ్. బీజరూప స్థితం జాగ్ర ద్బీజజాగ్ర త్తదు చ్యతే, ఏషా జ్ఞప్తేర్న వావస్థా త్వం జాగ్ర త్సంస్థితిం శృణు[2]

తా:- అహం ప్రవృత్తి తొలంగిపోగా, ద్వైతము నశింపగా, భేదభావము చిత్తములో రహితముకాగా, అజడ మగు ఏ స్థితికలదో అదియే స్వరూపస్థితి అని చెప్పబడును.- అజ్ఞానము 7 అవస్థలుగా పరిణామము చెందుచున్నది. (1) బీజజాగ్రదవస్థ, (2) జాగ్రదవస్థ, (3) మహాజాగ్రదవస్థ, (4) జాగ్రత్స్వప్నావస్థ, (5) స్వప్నావస్థ, (6) స్వప్న జాగ్రదవస్థ, (7) సుషుప్త్యవస్థ- ఈఏడు అవస్థలు ఒకటొకటి మరొకదానితో కలిసి అనేక రూపములుగా అగుచున్నవి. వివిధ రూపములలోనున్న వీని లక్షణములను వినుము.- మొట్టమొదట సృష్టికి పూర్వము, చేతనమే పుట్టకముందు, నామరహితమును. నిర్మలమునునగు ఏచైతన్యమున్నదో, ఆచైతన్యమే భవిష్యత్తులో కల్పింపబడు చిత్తజీవాది శబ్దము లకు, అర్థములకు, విషయములకు, ఆశ్రయమగుచున్నది.- బీజరూపములోనున్న జాగ్రదవస్థ యేదికలదో, అదే బీజ జాగ్రత్తు అని చెప్పబడును. ఇయ్యదియే జ్ఞప్తికి, భావమునకు, అహంకారమునకు క్రొత్త అవస్థ అయియున్నది. దీనినే అవ్యక్తమందురు. ఇంక నీవు జాగ్రత్తుయొక్క స్థితిని శ్రవణము చేయుము.

మం.శ్లో॥నవప్రసూతస్య పరాదయం చాహ మిదం మమ, ఇతి యః ప్రత్యయః స్వచ్ఛ స్తజ్జాగ్రత్ ప్రాగభావనాత్. అయం సోఽహ మిదం తన్మ ఇతి జన్మాన్తరోదితః, పీవరః ప్రత్యయః ప్రోక్తో మహాజాగ్ర దితి స్ఫుటమ్. అరూఢ మథవా రూఢం సర్వథా తన్మ యాత్మకమ్, యజ్జాగ్రతో మనో రాజ్యం తజ్జాగ్రత్ స్వప్న ఉచ్యతే. ద్విచంద్రశుక్తి కారూప్య మృగతృష్ణాది భేదతః, అభ్యాసం ప్రాప్య జాగ్రత్త త్స్వప్నో నానావిధో భవేత్. అల్పకాలం మయాదృష్ట మేత న్నో దేతియత్రహి, పరామర్శః ప్ర బుద్ధస్య సస్వప్న ఇతి కథ్యతే. చిరం సన్దర్శనాభావా దప్రఫుల్లం బృహద్వచః, చిరకాలాను వృత్తిస్తు స్వప్నో జాగ్రదివోదితః, స్వప్నజాగ్రదితి ప్రోక్తం జాగ్రత్యపి పరిస్ఫురత్[3]

తా:- మొట్టమొదట లేదా ఆ పిమ్మట ఈ బీజ జాగ్రత్తునండి క్రొత్తగా (సూక్ష్మముగా) లేచివచ్చిన నేను, నాది, ఇతడు, అతడు, అది, ఇది, అనునట్టి వృత్తి జ్ఞానమే, జాగ్రత్తు అని చెప్పబడును.- జాగ్రత్తు అని చెప్పుచున్న జన్మాంతరసంబంధమగు నేను, నాది, అతడు, ఇతడు, అది, ఇదియని స్ఫుటముగ దర్శనమిచ్చుచున్న స్థూల జ్ఞానమే మహా జాగ్రత్తు అని చెప్పబడును.... రూఢిగలవి, రూఢిలేనివి, జాగ్రదవస్థకు సంబంధించినవి, జాగ్రద్వికారమైనవి,

సర్వప్రకారమైనవి, మనస్సుతో కల్పింపబడినవి, ఇట్టి వీనితోనిండిన సృష్టి, జాగ్రత్ స్వప్నమనబడును....ఒకే చంద్రుడు ఇద్దరు చంద్రులుగను, ముత్యపుచిప్ప వెండిగను, మరుభూములు జలవాహినులుగను కనిపించుట, ఇటువంటి భేదభ్రాంతి మనకు అనుభవములోనున్నది. అదే రీతిగ ఆత్మయందు వివిధ భంగిములతో దృశ్యజగత్తు కనిపించుచున్నది. దీనినే జాగ్రత్ స్వప్నమని చెప్పెదరు.... ఈ దృశ్యము అల్పకాలము నాకు కనిపించినది; ఇయ్యది సత్యముగా పుట్టినదిగాదు; అని యీ విధముగ నిద్రనుండి మేల్కొనినవాడు దృశ్యమును గురించి చెప్పుచుండుట మనము చూచుచున్నాము. దీనినే స్వప్నమని చెప్పుదురు. అందువలన ఇచ్చట ఆత్మయందు ఈ దృశ్యజగత్ సంకల్పమే స్వప్నముగా నున్నది.... చాలాకాలము వేదాంతవిజ్ఞానమును వినియు, ఆత్మసాక్షాత్కారము కానందున పెద్దల బోధలు అర్థము కానివిగానున్నవి. అందువలన ప్రయత్నముచేసి ఇహకాలము మహాత్ములను అనుసరించుట స్వప్నజాగ్రత్తు. అంతేగాక జాగ్రదవస్థలోగూడ స్ఫురించునట్టి అవస్థను స్వప్నజాగ్రత్తని చెప్పెదరు.

మం.శ్లో॥షడవస్థాపరిత్యాగే జడా జీవస్య యా స్థితిః, భవిష్య ద్దుఃఖ బోధాఢ్యా సౌషుప్తి స్సోచ్యతే గతిః, జగ త్తస్యా మవస్థాయా మన్త స్తమసి లీయతే. సప్తావస్థా ఇమాః ప్రోక్తా మయాఽజ్ఞానస్యవై ద్విజ, ఏకైకా శతసంఖ్యాత్ర నానావిభవరూపిణీ. ఇమాం సప్తపదాం జ్ఞానభూమి మాకర్ణయానఘ, నానయాజ్ఞాతయా భూయో మోహపంకే నిమజ్జతి. వదన్తి బహుభేదేన వాదినో యోగభూమికాః, మమ త్వభిమతా నూన మిమా ఏవ శుభప్రదాః, అవబోధం విదుర్ జ్ఞానం తదిదం సాప్తభూమికమ్, ముక్తిస్తుజ్ఞేయ మిత్యుక్తా భూమికా సప్తకాత్పరమ్[4]

తా:. ఈ 6 అవస్థలయొక్క త్యాగరూపమైన జీవిని జడస్థితిని భవిష్యత్తులో దుఃఖానుభవముతోనున్న స్థితిని, సుషుప్తి అవస్థ అని చెప్పెదరు. తమోరూపములోనున్న ఈ సుషుప్త్యవస్థలో సర్వజగత్తు లీనమైయుండును. (దీనినే అవ్యక్తమందురు.) ద్విజోత్తమా! నేనింతవరకు అజ్ఞానభూమికలు ఏడింటిని చెప్పియుంటిని. వానిలో ఒక్కొక్కటి మరియొక భూమికతో కలసి వందలాది అవస్థాభూమికలుగా ఏర్పడుచున్నది. అనఘా! వేటిని తెలిసికొనిన పిమ్మట తిరిగి మోహపంకమున మునిగిపోవుటయుండదో, అట్టి 7 రకములుగానున్న జ్ఞానభూమికలను గురించి చెప్పెదను, శ్రవణముచేయుము.— యోగభూమికలను గురించి వాదిజనులు భిన్న భిన్న సిద్ధాన్తములను చెప్పుచున్నారు. కాని ఇప్పుడు నేను చెప్పబోవు 7 భూమికలే నాకు సమ్మతముగానున్నవి. నిశ్చయముగా ఈ భూమికలే శుభప్రదములు.... ఈ 7 భూమికలకు సంబంధించిన జ్ఞానమే యథార్థజ్ఞానమని మహాత్ములు చెప్పుచున్నారు. సప్తభూమికలకు పరముగా నున్న జ్ఞేయ వస్తువే మోక్షము.

మం.శ్లో॥జ్ఞానభూమి శ్శుభే చ్ఛాఖ్యా ప్రథమా సముదాహృతా, విచారణా ద్వితీయాతు తృతీయా తనుమానసీ. సత్త్వాపత్తి శ్చతుర్థీస్యాత్తతో సంసక్తినామికా, పదార్థభావనా షష్ఠీ

సప్తమీ తుర్యగా స్మృతా. అసా మన్తస్థితాముక్తి ర్యస్యాం భూయో న శోచతి, ఏతాసాం భూమికానాం త్వ మిదం నిర్వచనం శృణు. స్థితః కింమూఢఏవాస్మి ప్రేక్షేఽహం శాస్త్ర సజ్జనైః, వైరాగ్యపూర్వ మిచ్ఛేతి శుభేచ్ఛేత్యుచ్యతే బుధైః. శాస్త్ర సజ్జన సమ్పర్క వైరాగ్యాభ్యాస పూర్వకమ్, సదాచార ప్రవృత్తి ర్యా ప్రోచ్యతే సా విచారణా. విచారణా శుభేచ్ఛాభ్యా మింద్రియార్థేషు రక్తతా, యత్ర సా తనుతా మేతి ప్రోచ్యతే తను మానసీ[5]

తా:- సప్తజ్ఞాన భూమికలలో మొదటిది శుభేచ్ఛ; రెండవది విచారణ; మూడవది తనుమానసీ; నాల్గవది సత్త్వాపత్తి: అయిదవది అసంసక్తి: అరవది పదార్థభావన; ఏడవది తుర్యగ.--- ఈ భూమికలను ఆచరించినవారికి మోక్షముకలదు. ఈ మోక్షస్థితియందున్న మనుజుడు మరల దుఃఖమును పొందడు. ఈ భూమికలను గురించిన నిర్వచనమును నీవిప్పుడు శ్రవణముచేయుము.... అయ్యో! నేనెందుకు ఇప్పటివరకు మూఢుడనై పడియుంటిని? ఇంక మీదనైనను శాస్త్ర సజ్జన సాంగత్యాదులను ఆచరించి యథార్థజ్ఞానమును తెలిసికొనెదను; అని వచించు వైరాగ్యసహిత వాంఛను శుభేచ్ఛ అని బుధులు చెప్పుదురు.--- శాస్త్రసజ్జన సాంగత్యముతోడను, వైరాగ్యాభ్యాసముచేతను, ఏర్పడు సదాచార ప్రవృత్తి ఆత్మవిచారణ అని పలుకబడును.... శుభేచ్ఛచేతను, జ్ఞానవిచారణలచేతను, ఇంద్రియార్థములయందు ప్రీతి కృశించిపోవు స్థితిని తనుమానసి అని చెప్పెదరు....

మం.శ్లో॥భూమికా త్రితయాభ్యాసా చిత్తేతు విరతే ర్వశాత్, సత్వాత్మని స్థితే శుద్ధే సత్వాపత్తి రుదాహృతా. దశా చతుష్టయాభ్యాసా దసంసర్గఫలాతు యా, రూఢ సత్వచమత్కారా ప్రోక్తాఽసంసక్తినామికా. భూమికా పంచకాభ్యాసాత్ స్వాత్మారామ తయా దృఢమ్, అభ్యన్తరాణాం బాహ్యానాం పదార్థానా మభావనాత్. పరప్రయుక్తేన చిరం ప్రయత్నే నావబోధనమ్, పదార్థభావనానామ షష్ఠీ భవతి భూమికా. భూమిషట్కచిరాభ్యాసాద్భే దస్యా నుపలమ్భనాత్, యత్స్వభావై కనిష్ఠత్వం సాజ్ఞేయా తుర్యగా గతిః[6]

తా:- ఈ 3 భూమికలయొక్క అభ్యాసముచే చిత్తమందు ఉత్తమ వైరాగ్య మేర్పడి, చిత్తము శుద్ధసత్వ స్థితినిపొంది స్వాత్మయందు నిలకడబొందుట సత్త్వాపత్తి యనబడును.... ఈ 4 భూమికల అభ్యాసముచే సత్త్వారూఢ స్థితినిపొంది విషయవాసనారహితమగు అసంగస్థితియం దుండుటే అసంసక్తియనబడును.... ఈ 5 భూమికలయొక్క అభ్యాసముతో బాహ్యాభ్యంతర పదార్థభావనా శూన్యుడై, స్వాత్మయందు దృఢమైన స్థితిని అనుభవించుచు, ఇతరులతో ప్రయత్నపూర్వకముగ అవబోధనము చేయింపబడునట్టి స్థితి "పదార్థభావన" అనంబడును. ఇది 6వ భూమిక.--- ఈ 6 భూమికల నిరంతరాభ్యాసమువలన భేదభావము నశించగా స్వభావముగ సంభవించు ఆత్మనిష్ఠనే "తుర్యగ" అని చెప్పెదరు. ఇయ్యదియే తురీయావస్థ. (జీవన్ముక్తులకే విదేహముక్తియని చెప్పబోవు చున్నాడు.)

మం.శ్లో॥ఏషా హి జీవన్ముక్తేషు తుర్యావస్థేతి విద్యతే, విదేహముక్తి విషయం తుర్యాతీత మతః పరమ్. యే నిదాఘ మహాభాగాః సప్తమీం భూమి మాశ్రితాః, ఆత్మాఽఽరామా మహాత్మానస్తే మహాపదమాగతాః జీవన్ముక్తా న మజ్జన్తి సుఖదుఃఖరస స్థితే ప్రకృతేనాథ కార్యేణ కించిత్కుర్వన్తి వా నవా. పార్శ్వస్థ బోధితాః సన్తః పూర్వాచార క్రమాగతమ్, ఆచార మాచరంత్యేవ సుప్తబుద్ధవ దుత్థితాః. భూమికా సప్తకంచైత ద్ధీమతామేవ గోచరమ్, ప్రాప్య జ్ఞానదశా మేతాం పశుమ్లేచ్ఛాదయోఽపి యే[7]

తా:- తుర్యగ అను తురీయావస్థమే జీవన్ముక్తులయందుండును. ఈ అవస్థకుపైన తురీయాతీతావస్థ అనునది విదేహముక్తికి సంబంధించినది. తురీయాతీతమనగా తురీయవ్యవహారముగూడ దాటియున్నదని భావము....నిదాఘా! మహాత్ములును, ఆత్మారాములును మహాధన్యులును. వీరిలో ఎవరు సప్తమ భూమికను చేరెదరో వారే మహత్ పదమును (విదేహముక్తిని) పొందినవారగుచున్నారు. జీవన్ముక్తులు సుఖదుఃఖ పరిస్థితులలో మునిగిపోరు. అట్టివారు ప్రాప్తించిన కార్యములను మాత్రమే కొంచెముగా చేయుదురు, లేదా యేమియు చేయకయుందురు.— సత్పురుషులు ప్రక్కనున్న వారిచే బోధితులై, నిద్రనుండి లేచినవారి రీతిగా, పూర్వాచారక్రమాగతములైన ఆచారములను ఆచరించుచుందురు.... ధీమంతులకు మాత్రమే ఈ 7 భూమికలు అర్థమగును. (జన్మాంతర పుణ్యబలముతో) పశువులు, మ్లేచ్ఛులు మున్నగు జీవులుగూడ ఈ జ్ఞానభూమికలను పొందినవారు ముక్తులయ్యెదరు.

మం.శ్లో॥సదేహా వా వ్యదేహా వా తేముక్తా నాత్ర సంశయః, జ్ఞప్తి ర్హిగ్రన్థి విచ్ఛేద స్తస్మి స్సతి విముక్తతా. మృగతృష్ణామ్బు బుద్ధ్యాది శాన్తిమాత్రాత్మక స్త్వసౌ, యేతు మోహార్ణ వాత్తీర్ణా స్తైఃప్రాప్తం పరమం పదమ్. తే స్థితా భూమికాస్వాను స్వాత్మలాభ పరాయణాః, మనఃప్రశమనోపాయో యోగ ఇత్యభిధీయతే. సప్తభూమి స్సవిజ్ఞేయః కథితాస్తాశ్చ భూమికాః, ఏతాసాం భూమికానాంతు గమ్యం బ్రహ్మాభిదం పదమ్. త్వత్తాఽహన్తాఽత్మతా యత్ర పరతా నాస్తి కాచన, న క్వచిద్భావ కలనా న భావా భావ గోచరా. సర్వం శాన్తం నిరాలమ్బం వ్యోమస్థం శాశ్వతం శివమ్ అనామయ మనాభాస మనామక మకారణమ్[8]

తా:- ఈ జ్ఞానభూమికలలో సంచరించువారు శరీరసహితులైనను, శరీరరహితులైనను వారు ముక్తులే అగుచున్నారు. ఇందులో సంశయములేదు. హృదయగ్రంథి విచ్ఛేదమే జ్ఞానము. అట్టి సిద్ధి ప్రాప్తించుటయే ముక్తి.- గ్రంథి విచ్ఛేద రూపమగు విముక్తిస్థితిఅనగా,మృగతృష్ణలో జలములున్నట్లుభ్రాంతిరీతిగా మహదాది స్థూలాంతభ్రాంతి,అహమాదిదేహాంత భ్రాంతి మున్నగు సర్వభ్రాంతులు నశించినట్టి స్థితి. అజ్ఞాన సాగరమును దాటినవారే పరమపదమును పొందినట్టివారు.—

స్వాత్మలాభపరాయణులే ఈ సప్తభూమికలలోనున్నవారలగుచున్నారు. మనస్సు నశించు ఉపాయమే, యోగమని చెప్పబడును.... అట్టి యోగము 7 భూమికలు కలదిగా తెలియవలెను. అట్టి 7 భూమికలు విపులముగా వివరింపబడినవి. ఈ సప్తభూమికలకు లక్ష్యము ఆ పరబ్రహ్మ పదమే అయియున్నది.-- నీవు, నేను, తాను, ఇతరుడు, అను వృత్తులు. ఇట్టి వృత్తి ఎక్కడలేదో, సంకల్పరూపజ్ఞానము కొంచెమైనగూడ ఎక్కడలేదో, ఉన్నది, లేదు అను వృత్తులకు అగోచరమో, దృశ్యముగాని, అదృశ్యముగాని కానిదేదో (అదియే మోక్షము)-- సర్వము శాంతించునట్టిది, నిరాలంబమైనది, ఆకాశము నందుండునది, శాశ్వతమైనది, శివమైనది, నిరామయమైనది, అనాభాసమైనది, అనామకమైనది, కారణములేనిది (అదియే ముక్తి).

మం.శ్లో॥ నసన్నాసన్న మధ్యాన్తం న సర్వం సర్వమేవచ, మనో వచోభి రగ్రాహ్యం పూర్ణాత్పూర్ణం సుఖాత్సుఖమ్. అసంవేదన మాశాన్త మాత్మవేదన మాతతమ్, సత్తా సర్వపదార్థానాం నాన్యా సంవేదనాదృతే. సమ్బన్ధే ద్రష్టృదృశ్యానాం మధ్యేదృష్టిర్హి యద్వపుః, ద్రష్టృ దర్శన దృశ్యాది వర్జితం తదిదం పరమ్. దేశాద్దేశం గతే చిత్తే మధ్యే యచ్చేతసో వపుః, అజాడ్య సంవిన్మననం తన్మయో భవ సర్వదా. అజాగ్రత్స్వప్న నిద్రస్య యత్తే రూపం సనాతనమ్, అచేతనం చాజడఞ్చ తన్మయో భవ సర్వదా. జడతాం వర్జయిత్వైకం శిలాయాం హృదయంహి తత్, అమనస్కస్వరూపం యత్తన్మయోభవ సర్వదా, చిత్తం దూరే పరిత్యజ్య యోఽసి సోఽసి స్థిరో భవ [9]

తా:- సత్తుకానిది, అసత్తుకానిది, ఆదిమధ్యాన్తరహితమైనది, సర్వముకానిది, సర్వమూ అయినది, మనోవాక్కులకు అగోచరమైనది, పూర్ణముకంటె పూర్ణమైనది, సుఖముకంటె సుఖమైనది; అసంవేదనము, అశాంతము, ఆత్మవేదనము, ఆతతము, సర్వపదార్థములకు సత్తా అయినది, అదితప్ప అన్యమేమియులేనిది; (పరమపదము) ద్రష్ట, దృశ్యము, వీనికి సంబంధము కలుగుచుండగా ఆ మధ్యలోనున్న దృష్టి దేని స్వరూపమో అదియే, ద్రష్ట, దర్శనము, దృశ్యము ఇత్యాదులులేని పరమపదము.... చిత్తము ఒకచోటనుండి మరియొక చోటికి పరుగిడుచుండగా, ఏ తన్మధ్యముననుండు చిత్తమునకు ఏది స్వరూపమో, జడముగానుండుటగాని, గ్రహించుటగాని, భావించుటగాని లేనిదో అదియే పరమపదము. నిరంతరము తద్రూపుడవుగానగుము.... జాగ్రత్ స్వప్న సుషుప్తి అవస్థలులేని నీయొక్క సనాతనమైనట్టియు, జడచేతనములు కానట్టియు, ఏ పరమాత్మరూపముకలదో, ఆ రూపమునందే సర్వదా తన్మయుడవై యుండుము.... జడమగు స్థితివాొకటిని విడిన శిలాహృదయమే అది (ఆత్మస్థితి). అట్టి అమనస్క ఆత్మస్వరూపములో సదా తన్మయుడవై యుండుము. చిత్తమును దూరముగ పరిత్యజించి ఏది నీవై యున్నావో, అట్టి ఆత్మస్వరూపమందు స్థిరుడవై యుండుము.

సం.శ్లో॥పూర్వం మన స్సముదితం పరమాత్మతత్త్వా త్తేనాతతం జగదిదం సవికల్పజాలమ్, శూన్యేన శూన్యమపి విప్ర యథామ్బరేణ నీలత్వ ముల్లసతి చారుతరాభిధానమ్. సఙ్కల్ప సంక్షయవశా ద్గళితేతు చిత్తే సంసారమోహ మిహికా గళితా భవన్తి. స్వచ్ఛం విభాతి శరదీవ ఖమాగతాయాం చిన్మాత్ర మేక మజ మాద్య మనాద్య మన్తః. అకర్తృక మరంగం చ గగనే చిత్రముత్థితమ్, అద్రష్టృకం స్వానుభవ మనిద్ర స్వప్నదర్శనమ్. సాక్షిభూతే సమే స్వచ్ఛే నిర్వికల్పే చిదాత్మని, నిరిచ్ఛం ప్రతిబిమ్బన్తి జగన్తి ముకురే యథా[10]

తా:- విప్రా! రూపములేని గగనమునుండి శూన్యమును, అత్యంత రమణీయమును అగు నీలత్వము కనిపించురీతిగా, పరమాత్మ తత్త్వమునుండి ముందుగా మనస్సు పుట్టినది. ఆ మనస్సుతో దృశ్యరూప జగత్తు వ్యాప్త మైనది. ఆకాశములో నీలత్వము అధ్యారూపము. నీలవర్ణములేదు. ఆకాశమే ఉన్నది అనుట అపవాదము. అట్లే మనస్సే లేదు. చిదాకాశమే ఉన్నది.... సంకల్పములు నశించినప్పుడు చిత్తముగూడ నశించును. శరత్కాలము వచ్చినప్పుడు ఆకాశము తనయొక్క సహజ నిర్మల స్వరూపముతో ప్రకాశించు రీతిగా, ఏకమై జన్మరహితమై ఆద్యమై అనంతమైనట్టి చిన్మాత్ర బ్రహ్మము తనలోనే అనుభవమగును.... చిత్రకారుడుగాని, పలురకములు రంగులుగాని ఏమియులేకయే గగనతలమునందు చిత్రవిచిత్ర చిత్రములు కనిపించు రీతిగా, ద్రష్టలేకయే దృశ్యప్రపంచము వచ్చెనా, నిద్రలేకయే స్వప్నము వచ్చెనా అన్నట్లు అనుభవమగుచున్నది.... సాక్షిభూతమై సమమై స్వచ్ఛమై నిర్వికల్పమైయున్న చిదాత్మ యందు, ఇష్టములేకయే అద్దములో వస్తువులు కనిపించుచున్నట్లు ఈ జగత్తులన్నియు ప్రతిబింబించుచున్నవి.

సం.శ్లో॥ఏకం బ్రహ్మ చిదాకాశం సర్వాత్మకమఖండితమ్, ఇతి భావయ యత్నేన చేత శ్చాంచల్య శాంతయే, రేఖోపరేఖావళితా యథైకా పీవరీ శిలా, తథా త్రైలోక్యవళితం బ్రహ్మైక మిహ దృశ్యతామ్. ద్వితీయ కారణాభావా దనుత్పన్న మిదం జగత్, జ్ఞాతం జ్ఞాతవ్య మధునా దృష్టం ద్రష్టవ్య మద్భుతమ్. విశ్రాంతోఽస్మి చిరం శ్రాంత శ్చిన్మాత్రా న్నాస్తి కిఞ్చన. పశ్య విశ్రాన్తసందేహం విగతాశేషకౌతుకమ్, నిరస్తకల్పనాజాల మచిత్తత్వం పరంపదమ్. త ఏవ భూమతాం ప్రాప్తా స్సంశాన్తాశేషకిల్బిషాః, మహాధియ శ్శాన్తధియో యే యాతా విమనస్కతామ్. జన్తోః కృత విచారస్య విగళద్వృత్తిచేతసః, మననం త్యజతో నిత్యం కించిత్పరిణతం మనః[11]

తా:- ఏకమై చిదాకాశమై సర్వాత్మకమై అఖండమైయున్న పరబ్రహ్మమును, చిత్తచాంచల్యము నశించుట కొరకు ప్రయత్నముతో భావనచేయుము.... ఒకే ఒక పెద్ద శిలాఖండము రేఖలతోడి, చిన్న రేఖలతోడి కనిపించు

రీతిగా. (వ్యవహారములో) ఒకే పరబ్రహ్మము మూడు లోకములతో నిండియున్నదని దర్శించుము.— మనస్సుచేసి యున్న కల్పనయే జగత్తు. మరియొక కారణములేదు. అందువలన జగత్తునకు జన్మములేదు. (ఈ సృష్టి లేనేలేదు). ఇప్పుడు తెలిసికొనదగిన విషయమంతయు తెలిసికొంటిని. ఆశ్చర్యము. దర్శించవగినదంతయు దర్శించియుంటిని.— నిదాఘా! బహుకాలమునకు ఇప్పుడు శ్రమపడి విశ్రాంతిని చెందితిని. చిన్మాత్రమగు ఆత్మతప్ప ఇంకేమియులేదు.— పరమపదము సంశయశూన్యమని, సర్వకామనారహితమని, నిర్విశేషమని, మనస్సు లేనిదని తెలిసికొనుము.— సర్వ పాపములు నశించినవారును, మహత్తరబుద్ధిగాలురును, ప్రశాంత చిత్తులును, అమనస్కయోగశీలురును అగు మహాత్ములే భూమత్వప్రాప్తిని పొందినవారగుచున్నారు....నిత్యము ఆత్మ విచారణచేసి, చిత్తవృత్తులు జారిపోయి, మనస్సుయొక్క స్థాయిని దాటిపోయి, మనస్సును త్యజించినవానికి బ్రహ్మభావము అనుభవమగును.

మం.శ్లో॥దృశ్యం సంత్యజతో హేయ ముపాదేయ ముపేయుషః, ద్రష్టారం పశ్యతో నిత్య మద్రష్టార మపశ్యతః. విజ్ఞాతవ్యే పరే తత్త్వే జాగరూకస్య జీవతః, సుప్తస్య ఘనసమ్మోహ మయే సంసారవర్త్మని, అత్యన్తపక్వ వైరాగ్యా దరసేషు రసేష్వపి. సంసారవాసనాజాలే ఖగజాలమివాధునా, త్రోదితే హృదయగ్రంథౌ జ్ఞానవైరాగ్యరంహసా. కాతకం ఫలమా సాద్య యథా వారిప్రసీదతి, తథా విజ్ఞానవశత స్స్వభావ స్సంప్రసీదతి. నీరాగం నిరుపాసఙ్గం నిర్ద్వంద్వం నిరుపాశ్రయమ్, వినిర్యాతి మనో మోహా ద్విహంగః పంజరా దివ. శాంత సందేహదౌరాత్మ్యం గతకౌతుకవిభ్రమమ్. పరిపూర్ణాంతరంచేతః పూర్ణేందురివ రాజతే, నాహం నచాన్య దస్తీహ బ్రహ్మైవాస్మి నిరామయమ్, ఇత్థం సదసతో ర్మధ్యే యః పశ్యతి స పశ్యతి[12]

తా:- హేయమగు దృశ్యమును త్యజించువాడును, గ్రహింపదగిన ఆత్మవస్తువును గ్రహించువాడును, దృక్ స్వరూపమును చూచువాడును, దృక్కుకంటె అన్యమును చూడనివాడును, తెలియదగిన పరతత్త్వమందు జాగరూకుడై జీవించువాడును, ఘనమోహమయమగు సంసారమార్గమందు నిద్రితుడై నవాడును, రస, అరసపదార్థములన్నిటి యందు అత్యంత పరిపక్వ వైరాగ్యముకలవాడును, పక్షికి వలవలె ఉన్నట్టి ఈ సంసారవాసన యనెడి వలను వైరాగ్య తీవ్రతతో త్రెంచివేసినవాడును,హృదయ గ్రంథి తెగిపోయినవాడును,చిల్లగింజచే జలము నిర్మలమగునట్లు విజ్ఞానవశమున అవిద్య తొలగినవాడునగు మహనీయునకు స్వస్వభావము. (ఆత్మస్థితి) ప్రసన్నమగును.- ఎప్పుడు మనస్సు రాగ శూన్యమును, ఆసక్తిరహితమును, ద్వంద్వరహితమును, నిరుపాశ్రయమును అగునో, దృశ్యమును ఆశ్రయింపక యుండునో, అప్పుడు పంజరమునుండి బయటకువచ్చిన పక్షివలెనే ఆ మనస్సు బంధమునుండి బయటకువచ్చును. సందేహము దుఃఖస్వభావము పోయినట్టియు, కౌతుకవిభ్రమములు నశించునట్టియు, లోపల కోరికలేనిదియు, పూర్వభావము కలదియునగు హృదయము పూర్ణిమనాటి చంద్రునివలె ప్రకాశించును.... ఇక్కడ నేను లేదు; ఇతరములేదు.

నిరామయమగు బ్రహ్మమే నేనుగానున్నాను; అని యీ రీతిగా సదసత్తులనడుమ సత్తామాత్రమగు స్థితిని ఎవడు దర్శించునో అతడే జ్ఞాని.

మం.శ్లో॥ అయత్నోపనతే ష్వక్షి దృగ్ద్రవ్యేషు యథా మనః, నీరాగమేవ పతతి తద్వత్కార్యేషు ధీరధీః. పరిజ్ఞాయోపభుక్తోహి భోగో భవతి తుష్టయే, విజ్ఞాయ సేవిత శ్చోరో మైత్రీ మేతి నచోరతామ్. అశంకితాపి సంప్రాప్తా గ్రామయాత్రా యథాఽధ్వగైః, ప్రేక్ష్యతే తద్వదేవజ్ఞై ర్భోగశ్రీ రవలోక్యతే. మనసో నిగృహీతస్య లీలాభోగోఽల్పకోఽపి యః, తమే వాలబ్ధవిస్తారం క్లిష్టత్వా ద్బహు మన్యతే. బంధముక్తో మహీపాలో గ్రాసమాత్రేణ తుష్యతి, పరై రబద్ధో నాక్రాంతో న రాష్ట్రం బహుమన్యతే. హస్తం హస్తేన సంపీడ్యదంతై ర్దంతా న్విచూర్ణ్యచ, అంగాన్యంగై రివాక్రమ్య జయే దాదౌ స్వకం మనః. మనసో విజయా న్నాన్యా గతిరస్తి భవార్ణవే [13]

తా:- నేత్రాదింద్రియములకు అప్రయత్నముగనే గోచరించు విషయములందు మనస్సు ఏ రీతిగ రాగ రహితముగనే వ్యాపించునో, అదే విధముగ ధీరుని బుద్ధి కర్తవ్యకార్యములందు రాగశూన్యముగనే ప్రవృత్తిగలిగి యుండును... తెలిసికొని అధీనములోనున్న ఇంద్రియములద్వారా ధర్మబద్ధముగ అనుభవించుచున్న సర్వవిషయములు సంతోషమునే కలిగించును; బంధమును కలిగించవు. మైత్రిగలిగి సేవచేసియున్న చోరుడు తన స్నేహితునకు ఉపకారము చేయునేగాని, అపకారము చేయజాలడు.... తాను తలంచకున్నను ప్రయాణము చేయుచున్న బాటసారులకు గమ్యస్థానము ప్రాప్తించును. (మార్గమధ్యములో కొన్ని సౌందర్యదృశ్యములుగూడ కనిపించును.) అదేరీతిగా జ్ఞానులకు వారు భావించకున్నను, భోగసంపదలు మరియు పరమ సుఖమను లక్ష్మి (మోక్షలక్ష్మి)నిస్సందేహముగా ప్రాప్తించును. మనో నిగ్రహముగలవారికి లీలాభోగములు లేకున్నను ఆనందమే, ఉన్నను ఆనందమే. అనాయాసముగా ప్రాప్తించిన స్వల్పభోగములనే ఆనందముగా అనుభవించి సంతృప్తిని చెందుచుందురు... బంధవిముక్తుడగు చక్రవర్తి కబళమాత్ర భోజనముతోడనే సంతృప్తిని చెందుచున్నాడు. శత్రురాజుల భయములేని రాజ్యమునుగూడ అధికముగా భావించడు... హస్తములతో హస్తమును గట్టిగా నలిపి, దంతములను దంతములతో గట్టిగా కొరికి, అంగములను అంగములతో చరిచి (గట్టి పట్టుదలతో) తన మనస్సును జయించవలెను. భవార్ణవమును దాటుటకు మనస్సుయొక్క విజయముతప్ప మరియొక మార్గములేదు.

మం.శ్లో॥ మహానరకసామ్రాజ్యే మత్తదుష్కృతవారణాః, ఆశా శర శలాకాఢ్యా దుర్జయాహీంద్రియారయః. ప్రక్షీణచిత్త దర్పస్య నిగృహీతేంద్రియద్విషః, పద్మిన్య ఇవ హేమంతే క్షీయంతే భోగవాసనాః. తావన్నిశీవ వేతాళా వల్గంతి హృది వాసనాః. ఏకతత్త్వ

దృఢాభ్యాసా ద్యావన్న విజితం మనః. భృత్యోఽభిమతక ర్తృత్వా న్మంత్రీ సర్వార్థ కారణాత్, సామంతశ్చేంద్రియాక్రాంతేర్మనో మన్యే వివేకినః. లాలనాత్స్నిగ్ధలలనా పాలనా త్పాలకః పితా, సుహృదుత్తమ విన్యాసాన్మనో మన్యే మనీషిణః. స్వాలోకత శ్శాస్త్రదృశా స్వబుద్ధ్యా స్వానుభావితః, ప్రయచ్ఛతి పరాం సిద్ధిం త్యక్త్వాత్మానం మనః పితా [14]

తా:- (జనన మరణ రూపములోనున్న) నరక సామ్రాజ్యములో పాపములనే మదించిన యేనుగులు విచ్చలవిడిగా సంచరించుచున్నవి. ఆశలనే అస్త్రశస్త్రములను ధరించి యింద్రియములనే శత్రువులను జయించుట సాధ్యము కాదు. జాగ్రత్తగానుండుము.— మనస్సుయొక్క మదమును అణగద్రొక్కి ఇంద్రియములనే శత్రువులను శిక్షించిన వానికి, హేమంతఋతువులో పద్మములు క్షీణించునట్లు. భోగవాసనలు క్షీణించును.— ఏకతత్త్వము (పరమాత్మ) యొక్క దృఢతరాభ్యాసమువలన మనస్సు జయింపబడవలెను; అట్లు జయింపబడనిచో, రాత్రియందు బేతాళములు తిరుగురీతిగా, హృదయములో వాసనలు తిరుగుచుండును.— వివేకియొక్క మనస్సు ఇష్టకార్యములను ఆచరించు విషయములో ఆతనికి భృత్యునివలె ప్రవర్తించును. సర్వార్థములను నెరవేర్చు విషయములో ఆ మనస్సు మంత్రివలె ఉపకారముచేయును. ఇంద్రియములన్నియు వశములోనున్నప్పుడు ఆ మనస్సు సామంతరాజువలె సహాయము చేయుచుండును.— ఆత్మవిచారణద్వారా ఆత్మ నిశ్చయముగలవాని మనస్సు లాలించుటతో స్నేహశీలియగు లలనవలె మెలంగును. పాలనచేయుటలో పాలించు తండ్రివలె మెలంగును. ఉత్తమకార్యములు చేయుటలో ఉత్తమ మిత్రునివలె నుండును.— మంచి మనస్సు తండ్రివంటిది. ఎందువలననగా తండ్రి తన సుఖములను విడిచిపెట్టుకొని శాస్త్రదృష్టి, స్వబుద్ధి, ఆత్మభావన, స్వానుభవము, వీనిలో ప్రవృత్తిగలవాడై పరమసిద్ధికై సహాయముచేయును. శుద్ధమనస్సుగూడ యిదే రీతిగా సహకరించును.

మం.శ్లో॥సుహృష్ట స్సుదృఢ స్స్వచ్ఛ స్సుక్రాంత స్సుప్రబోధితః, స్వగుణేనోర్జితో భాతి హృదిహృద్యో మనో మణిః. ఏనం మనోమణిం బ్రహ్మన్ బహుపంక కళంకితమ్, వివేక వారిణా సిద్ధ్యై ప్రక్షాళ్యా లోకవాన్ భవ. వివేకం పరమాశ్రిత్య బుద్ధ్యా సత్యమవేక్ష్య చ, ఇంద్రియారీ నలం ఛిత్వా తీర్ణోభవ భవార్ణవాత్. ఆస్థామాత్ర మనంతానాం దుఃఖానామా కరం విదుః, అనాస్థా మాత్రమభిత స్సుఖానా మాలయం విదుః. వాసనా తంతుబద్ధోయం లోకో వివరివర్తతే, సా ప్రసిద్ధాఽతిదుఃఖాయ సుఖాయోచ్ఛేద మాగతా, ధీరోఽప్యతి బహుజ్ఞోఽపి కులజోఽపి మహానపి, తృష్ణయా బధ్యతే జంతు స్సింహః శృంఖలయా

యథా. పరమం పౌరుషం యత్న మాస్థాయాదాయ సూద్యమమ్, యథాశాస్త్ర మనుద్వేగ మాచరన్ కో న సిద్ధిభాక్[15]

తా:- మిక్కిలి హర్షముగలది, మిక్కిలి దృఢమైనది, స్వచ్ఛమైనది, మంచి క్రాంతిగలది మంచి మెఱుగుదల గలది, ఆత్మగుణములతో సంపన్నమైనది, రమణీయమైనది అగు మనస్సు అను మణి, హృదయములో హృద్యముగా ప్రకాశించును.– బ్రహ్మన్! బహుదోషములు, పాపములు అను బురదతో కళంకితమైన ఈ మనోమణిని, మోక్షప్రాప్తి నిమిత్తము వివేక జలముతో ప్రక్షాళనముచేసి ఉత్తమదృష్టికలవాడవుకమ్ము!– పరమవివేకము నాశ్రయించి, బుద్ధితో సత్యమును అన్వేషించి, యింద్రియములను శత్రువులను బాగుగా ఛేదించి, భవార్ణవమును దాటుము.– ఆశయొక్కడే అనంతమని విజ్ఞులు తెలిసికొనిరి. ఆశారహితత్వమే సకల సుఖములకు నిలయమని బుధులు తెలిసికొనిరి.– వాసనలను తంతువులతో కట్టబడి ఈలోకము(జనులు) జననమరణ చక్రమున పరిభ్రమించుచున్నది. అందువలన ఈ ఆశ ఉంచినచో మహాదుఃఖమునకును, ఛేదింపబడినచో మహాసుఖమునకును కారణమగుచున్నది.– ధీరుడైనను, బహుజ్ఞుడైనను, కులీనుడైనను, మహత్తుకలవాడైనను, సింహము సంకెళ్ళచే బంధింపబడునట్లు మనుష్యుడు తృష్ణ (ఆశచే)చే బంధింపబడుచున్నాడు.. దీక్షతో పురుష ప్రయత్నమునుచేసి ప్రయత్నశీలుడై యథాశాస్త్రముగా స్థిరచిత్తముతో కృషిచేసినచో, ఎవడు మోక్షసిద్ధిని పొందడు?

మం.శ్లో॥ అహం సర్వ మిదం విశ్వం పరమాత్మాహమచ్యుతః, నాన్య దస్తీతి సంవిద్యా పరమా సా హ్యహంకృతిః. సర్వస్మా ద్వ్యతిరిక్తోఽహం వాలాగ్రా ద ప్యహం తనుః, ఇతి సంవిచ్ఛ యా బ్రహ్మన్ ద్వితీయాహంకృతి శ్శుభా. మోక్షా యైషా నబంధాయ జీవన్ముక్తస్య విద్యతే, పాణిపాదాదిమాత్రోఽహ మితి య స్త్వైష నిశ్చయః, అహంకార స్తృతీయోఽసౌ లౌకిక స్తుచ్ఛ ఏవ సః. వర్జ్య ఏవ దురాత్మా సౌ కంద స్సంసారదుస్తరోః, అనేనాభిహతో జంతు రధోధః పరిధావతి. అనయా దురహంకృత్యా భావాత్సంత్యక్తయా చిరమ్, శిష్టాహంకారవాన్ జంతు శ్శమవా న్యాతి ముక్తతామ్[16]

తా:- నేను మరియు నీ సర్వవిశ్వము అచ్యుతుడగు పరమాత్మయే; చైతన్యస్వరూపుడగు నాకంటె అన్యమైనది మరియేమియులేదు; అనునిట్టి అహంకార సంకల్పము సర్వోత్తమమైనది.- నే నీ సర్వజగత్తుకంటే వేరుగానున్నాను. నేను వాలాగ్రము (కేశాగ్రము) కంటె అత్యంత సూక్ష్మమైనవాడను: ఈ విధమగు జ్ఞానసంకల్పముతో నుండునది రెండవ అహంకారము. ఈ అహంకారముగూడ శుభమైనదే... ఈ రీతిగానున్న రెండు అహంకారములును మోక్షమును ప్రసాదించును. ఈ యహంకారములు జీవన్ముక్తులకుండును.. నేను హస్తపాదాదులతోగూడిన శరీరమునే అనెడి నిశ్చయముగల అహంకారము మూడవది. ఇది లౌకికమైనది, తుచ్ఛమైనదియగును.. ఈ మూడవ అహంకారము సంసారమను విషవృక్షమునకు మూలకంద మగును. దుష్టమైన ఈ అహంకారము త్యాజ్యమైనదియేయగును. ఈ

లౌకికాహంకారముతో అభిహతుడైన జీవుడు అధోగతికిపోవుచున్నాడు.— బహుకాలము ఈశరీరమే నేనను సంకల్పముతో కూడియున్న ఈ దురహంకారమును చక్కగా విడిచిపెట్టి శేషించిన పరిశుద్ధాహంకారముతోనున్న జీవుడు శాంతుడై ముక్తిని పొందును.

మం.శ్లో॥ ప్రథమౌ ద్వావహంకారా వంగీకృత్య త్వలౌకికౌ, తృతీయాహంకృతి స్త్యాజ్యా లౌకికీ దుఃఖదాయినీ. అథ తే అపి సంత్యజ్య సర్వాహంకృతి వర్జితః, స తిష్ఠతి తథాత్యుచ్చైః పరమే వాధిరోహతి. భోగేచ్ఛామాత్రకో బంధ స్తత్త్యాగో మోక్ష ఉచ్యతే, మనసోఽభ్యుదయో నాశో మనోనాశో మహోదయః. మనోజ్ఞ నాశ మభ్యేతి మనోఽజ్ఞస్యహి శృంఖలా, నానందం ననిరానందం నచలం నాచలం స్థిరమ్, న సన్నాస న్నచైతేషాం మధ్యం జ్ఞానిమనోవిదుః. యథా సౌక్ష్మ్య చ్చిదాభాస్య ఆకాశో నోపలక్ష్యతే, తథా నిరంశశ్చిద్భావ స్సర్వగోఽపి నలక్ష్యతే. సర్వసంకల్పరహితా సర్వసంజ్ఞా వివర్జితా, సైషా చిద వినాశాత్మా స్వాత్మే త్యాదికృతాఽభిదా. ఆకాశశతభాగా చ్ఛాజ్ఞేషు నిష్కళరూపిణీ, సకలామలసంసార స్వరూపైకాత్మదర్శినీ[17]

తా:- అలౌకికములైన మొదటి రెండు అహంకారములను అంగీకరించి, 3 వదియైన దుఃఖప్రదాయినియగు లౌకిక అహంకారమును త్యజించవలెను.— ఆ పిమ్మట మొదటి రెండు అహంకారములను విడిచిపెట్టి, సర్వాహంకృతి వర్జితుడై, జ్ఞాని సర్వోత్తమమగు మోక్షపదమును అధిరోహించుచున్నాడు.— భోగేచ్ఛయే బంధమగును; భోగమును విడిచిపెట్టుటయే మోక్షము అని చెప్పబడును. మనస్సు అభివృద్ధిని పొందుటయే అపకారము. మనోనాశమే మహాలాభము. జ్ఞానికి మనస్సు నశించును. అజ్ఞానికి మనస్సు శృంఖల యగుచున్నది. జ్ఞానియొక్క మనస్సు సానందముగాదు, నిరానందముగాదు, చలనముగాదు, అచలనముగాదు. సత్తుగాదు, అసత్తుగాదు, సర్వవికల్పముల మధ్యలోనుండు స్థిర తత్త్వమే జ్ఞానియొక్క మనస్సు.- ఆకాశము సూక్ష్మమైయున్నందున కనిపించుటలేదు. అట్లే అఖండమగు చైతన్యసత్త సర్వవ్యాపకమైయున్నందువలన కనిపించుటలేదు.— సర్వసంకల్పరహితమైన సర్వసంజ్ఞా వివర్జితమైన, అవినాశియు నైన, స్వస్వరూపమగు ఈ చిత్ వస్తువును ఆత్మ మున్నగు పేర్లతో చెప్పుచున్నారు.— బ్రహ్మజ్ఞానుల దృష్టిలో ఈ ఆత్మ, ఆకాశములో నూరవభాగమంతటి సూక్ష్మముగను, శుద్ధముగను, నిష్కళముగను, నిజస్వరూపముగను, ఏకముగను అనుభవము నిచ్చుచున్నది.

మం.శ్లో॥ నాస్తమేతి నచోదేతి నోత్తిష్ఠతి, నచ యాతి నచా యాత్మి నచ నేహ నచేహ చిత్. సైషా చిదమలాకారా నిర్వికల్పా నిరాస్పదా, ఆదౌ శమ దమ ప్రాయై ర్గుణై శ్శిష్యం విశోధ యేత్, పశ్చాత్సర్వ మిదం బ్రహ్మ శుద్ధ స్త్వ మితి బోధయేత్. అజ్ఞ స్యార్థప్రబుద్ధస్య

స్వరూప స్వభావములు కనిపించుటలేదు. అందువలన యథార్థతత్త్వములో ఈ మాయ లేనేలేదు. పరమార్థ దృష్టితో చూచినచో ఈమాయ నశించిపోవునదే అగును.—'అంతయు బ్రహ్మమే' అను భావనతో ఎవని హృదయమున జనించునో అది యతనికి మోక్షము నొసంగును. భేదదృష్టియే అవిద్య, దానిని ఎల్లప్పుడు విసర్జించవలెను. అట్టి అవిద్యచే ఏది పొందబడదో, విద్యచేతనే పొందబడునో, అది అక్షయమగు పదమని పలుకబడుచున్నది.— ఓ ద్విజుడా! ఈ మాయ (అవిద్య) ఎట్లు కలిగినది? అను విచారణ నీవు చేయవలదు. (ఈ మాయను ఏరీతిగా నశింపజేయుదును? అను విచారణ మాత్రము చేయుచుండుము.)

మం.శ్లో॥ఇమాం కథమహం హన్మీత్యేషా తేఽస్తు విచారణా, అస్తం గతాయాం క్షీణాయా మస్యాం జ్ఞాస్యసి తత్పదమ్. యత ఏషా యథా చైషా యథా నష్టేత్యఖండితమ్, తదస్యా రోగశాలాయ యత్నం కురు చికిత్సనే, యథైషా జన్మదుఃఖేషు న భూయస్త్వాం నియోక్ష్యతి. స్వాత్మని స్వపరిస్పందైః స్ఫురత్యచ్ఛైశ్చిదర్ణవః. ఏకాత్మక మఖండం త దిత్యంతర్భావ్యతాం దృఢమ్, కించిత్ క్షుభితరూపా సా చిచ్ఛక్తిశ్చిన్మహార్ణవే. తన్మయైవ స్ఫురత్యచ్ఛా తత్రైవోర్మి రివార్ణవే, ఆత్మన్యేవాత్మనా వ్యోమ్ని యథా సరసి మారుతః[20]

తా:- నేని మాయను ఏ రీతిగా నశింపజేయగలను? అని మాత్రమే విచారణ చేయవలెను. ఈ అవిద్య నశించినచో నీవు పరబ్రహ్మ పదవిని తెలిసికొనగలవు. పరబ్రహ్మము తెలిసికొన్నపుడు ఈ అవిద్య యెందువలన కలిగినది, ఏ రీతిగా కలిగినది, ఎట్లు నశించును, ఈ విషయములన్నియు పూర్తిగా నీకు తెలియగలవు, వ్యాధిరూపములో నున్న ఈ అవిద్య నశించుటకై చికిత్సచేయుము. అవిద్యను నశింపజేసినచో. అది నిన్ను జన్మమరణ దుఃఖములలో పడవేయదు.—ఈచిదర్ణవము (చిత్ అను సముద్రము) తనలో తన రూపములే యైయున్న స్పందనములతో స్పందించు చున్నది.— ఈ చైతన్యము ఏకాత్మకము, అఖండము అద్వితీయము అను విషయమును నీవు లోపల దృఢముగా అనుసంధానముచేయుము. చిన్మయార్ణవమునందు, ఆ చిద్రూపములోనున్న చిచ్ఛక్తి కొంచెము సంక్షోభముగలది యగు చున్నది.— సాగరమునందు తరంగమువలెనే, ఈ చిద్రూపసాగరములో స్వచ్ఛముగానున్న చిద్రూపచిచ్ఛక్తి చిద్రూపముగనే స్పందించుచున్నది. ఆకాశములో వాయువురీతిగా, సరోవరములో అలవలెను, ఈ చిచ్ఛక్తి తనకు తానే తనయందు వ్యక్తమగుచున్నది.

మం.శ్లో॥తథైవాత్మాత్మశక్త్యైవ స్వాత్మన్యేవైతి లోలతామ్, క్షణం స్ఫురతి సా దేవీ సర్వశక్తతయా తథా. దేశకాలక్రియాశక్తిర్న యస్యాః స్వంప్రకర్షణే, స్వస్వభావం విదిత్వోచ్చై రప్యనంతపదే స్థితా. రూపం పరిమితే నాసౌ భావయత్యవిభావితా, యదైవం భావితం రూపం తయా పరమకాంతయా, తదైవైనా మనుగతా నామసంఖ్యాదికా దృశః, వికల్ప

కలితాకారం దేశకాల క్రియాస్పదమ్. చితో రూపమిదం బ్రహ్మన్ క్షేత్రజ్ఞ ఇతి కథ్యతే, వాసనాః కల్పయంత్యోఽపి యాత్యహంకారతాం పునః. అహంకారో వినిర్ణేతా కళంకీ బుద్ధి రుచ్యతే, బుద్ధి స్సంకల్పితాకారా ప్రయాతి మననాస్పదమ్[21]

తా:- అదేకాక నీయొక్క చిచ్ చైతన్యము నీలోనే స్వశక్తితో స్పందించుచున్నది. ఈ దైవీ శక్తి సర్వశక్తిమయమైయున్నందువలన ప్రతిక్షణము ఉత్సాహముతో స్ఫురించుచున్నది.— దేనియొక్క మహోన్నతపదవిలో, దేశకాల క్రియాశక్తులు స్ఫురించవో అట్టి మహాశక్తియే చిచ్ఛక్తి అయియున్నది. ఈ చిచ్ఛక్తి తన స్వభావమును తెలిసికొని, ఉత్తమమును అనంతమునగు స్థానమునందు స్థిరముగానుండును.— స్వభావమును స్వరూపమును సంకల్పించక, పరిమిత భావముతో, ఏ సమయములో ఏయే రూపభావన చేయునో, ఆయారూపమునే అత్యంతరమ్యముగా ఆ చిచ్ఛక్తి ధరించుచున్నది.— ఈ విధముగా ఆ చిచ్ఛక్తి దేశకాల క్రియలకు స్థానమును, సంకల్ప వికల్పములకు ఆకారమును, అగు ఆయా రూపమును ధరించిన వెంటనే, ఆ యా నామ సంఖ్యాదులు అనుభూతమై ఈ చిచ్ఛక్తిని అనుసరించును.— బ్రహ్మన్! చిద్రూపముగానున్న ఈ తత్త్వమును క్షేత్రజ్ఞుడని చెప్పెదరు. ఆ పిమ్మట ఈ క్షేత్రజ్ఞుడగు జీవుడు వాసనలను సృష్టిచేసికొని అహంకారభావమును పొందుచుండును.— అప్పుడు ఈ అహంకారమును కళంకయుక్తమైన నిశ్చయాత్మకమైన బుద్ధి అని చెప్పుచుందురు. ఈ బుద్ధి సంకల్పితాకారముగలదై విషయములను చింతన చేయుచు మనస్సుగా మారును.

మం.శ్లో॥ మనోఘన వికల్పం తు గచ్ఛతీంద్రియతాం శనైః, పాణి పాదమయం దేహ మింద్రియాణి విదు ర్బుధాః. ఏవం జీవోహి సంకల్పవాసనా రజ్జువేష్టితః, దుఃఖజాల పరీతాత్మా క్రమాదాయాతి నీచతాం. ఇతి శక్తిమయం చేతో ఘనాహంకారతాం గతమ్, కోశకార క్రిమిరివ స్వేచ్ఛయా యాతి బంధనమ్. స్వసంకల్పిత తన్మాత్రజాలా భ్యంతరవర్తిచ, పరాం వివశతా మేతి శృంఖలాబద్ధ సింహవత్. క్వచి న్మనః క్వచిద్బుద్ధిః క్వచిత్ జ్ఞానం క్వచిత్ క్రియా,క్వచి దేత దహంకారః క్వచిచ్చిత్త మితి స్మృతమ్. క్వచి త్ప్రకృతి రిత్యుక్తం క్వచి న్మాయేతి కల్పితమ్, క్వచి న్మల మితి ప్రోక్తం క్వచి త్కర్మేతి సంస్మృతమ్. క్వచి ద్బంధ ఇతి ఖ్యాతం క్వచి త్పుర్యష్టకం స్మృతమ్, ప్రోక్తం క్వచిదవిద్యేతి క్వచి దిచ్ఛేతి సంమతమ్[22]

తా:- ఈమనస్సు ఘనమైన సంకల్ప వికల్పములతో మెల్లమెల్లగా ఇంద్రియముల స్వరూపమునుధరించుచుండును. ఈఇంద్రియములన్నియు పాణిపాదమయమగు దేహముయొక్క రూపములను ధరించుచున్నవని బుధులుచెప్పుచున్నారు.- ఈ రీతిగా

జీవుడు సంకల్పరూపములోనున్న వాసనామయ పాశముతో బంధింపబడి అనంతదుఃఖములలో చిక్కుకొని క్రమముగ నీచస్థానమును పొందుచున్నాడు.... జీవుడు తాను స్వయముగ సంకల్పించుకొనిన విషయభోగములను వలలో చిక్కుకొని. శృంఖలాబద్ధసింహము రీతిగా, పరాధీనమైపోవుచున్నాడు.... ఈ రీతిగా చిచ్ఛక్తియే, ఒకసారి మనస్సు రూపములోను, మరొకసారి బుద్ధిరూపములోను, ఇంకొకసారి వృత్తి జ్ఞానరూపములోను, ఒకప్పుడు క్రియారూపములోను, ఒకతరి అహంకారరూపములోను ఒక సమయమున చిత్తరూపములోను సంచరించును.... మనోరూపముగా ప్రకటమైన యీ చిత్ శక్తియే ఒకసారి ప్రకృతిరూపములోను, మరొకసారి మాయాస్వరూపములోను, మరొక్కప్పుడు మల స్వరూపములోను ఇంకొకతరి కర్మరూపములోను గోచరించుచున్నది.... యీ మనస్సే ఒక సందర్భములో బంధమనియు, మరొకచోట పుర్యష్టకమనియు, మరొక పరిస్థితిలో అవిద్య అనియు మరియొకచోట ఇచ్ఛ అనియు తెలుపబడినది.

మం.శ్లో॥ ఇమం సంసార మఖిల మాశాపాశ విధాయకమ్, దధ దంతఃఫలై ర్హీనం వటధానావటం యథా, చింతానలశిఖా దగ్ధం కోపాజగరచర్వితమ్, కామాబ్ధి కల్లోల రతం విస్మృతాత్మ పితామహమ్. సముద్ధర మనో బ్రహ్మ న్మాతంగమివ కర్దమాత్. ఏవం జీవా శ్చితో భావా భవభావనయా హి తాః, బ్రహ్మణా కల్పితాకారా లక్షశోఽప్యథ కోటిశః, సంఖ్యాతీతాః పురా జాతా జాయంతేఽద్యాపి చాభితః. ఉత్పత్స్యంతేఽపి చైవా న్యే కణౌఘా ఇవ నిర్ఝరాత్, కేచి త్ప్రథమజన్మానః కేచి జ్జన్మశతాధికాః. కేచిచ్చాసంఖ్యజన్మానః కేచి ద్ద్వి త్రి భవాంతరాః, కేచి త్కిన్నర గంధర్వ విద్యాధర మహోరగాః. కేచిదర్కేందువరుణా స్త్ర్యక్షాధోక్షజ పద్మజాః, కేచి ద్బ్రాహ్మణభూపాల వైశ్య శూద్రగణాః స్థితాః. కేచి త్తృణౌషధీ వృక్ష ఫలమూల పతంగకాః, కేచి త్కదంబ జంబీర సాల తాల తమాలకాః [23]

తా:- హీనముగా కనిపించుచున్న వటబీజము గొప్ప వటవృక్షమును ధరించియున్న రీతిగా, ఈ చిచ్ఛక్తియే ఆశాపాశములను విధించు చిచ్ఛక్తియే ఈ అనంత సంసారమును నిర్వహించుచున్నది.... సుబుద్ధీ! చింత అనెడు అగ్నిశిఖలతో దగ్ధమైనదియు, కోపము అను అజగరము (సర్పము) చే మ్రింగబడినదియు, కామసముద్ర కల్లోలములో రమించుచున్నదియు, తన జన్మకు కారణమైన తండ్రియైన ఆత్మను మరచియున్నదియునగు మనస్సును, బురదలో పడియున్న మాతంగమును పైకిలేవదీసినరీతిగా సముద్ధరింపుము.... ఈ రీతిగా సంసార సంకల్పసహిత జీవభావములు పరమ శత్రువులుగానున్నవి. ఈ భావములు సమష్టి సూక్ష్మశరీరాభిమానియగు హిరణ్యగర్భునిచే కల్పింపబడిన ఆకారములు గలవి. ఇవన్నియు లక్షలు కోట్లు అసంఖ్యములుగా ప్రకటములగుచున్నవి. సృష్టి ప్రారంభములోనే యివన్నియు ప్రకటమైయున్నవి. ఇప్పుడుగూడ అన్నివైపుల వ్యాపించుచునేయున్నవి... కొండకాలువనుండి జలబిందువుల రీతిగా ఇంకనూ భవిష్యత్తులో పుట్టుచున్నవి. వీటిలో కొన్ని యిప్పుడే పుట్టినవియు, కొన్ని వందలాది జన్మములు కలవియునయి యున్నవి.... కొన్ని అసంఖ్యజన్మములు కలవిగానున్నవి. కొన్ని 2, 3 జన్మలే కలిగియున్నవి. వానిలో కొన్ని సంకల్పములు కిన్నరులుగా గంధర్వులుగా విద్యాధరులుగా మహాసర్పములుగా జన్మించుచున్నవి.... కొన్ని

భావములు సూర్యచంద్ర వరుణ స్వరూపములను ధరించుచున్నవి. కొన్ని హరిహర బ్రహ్మాది భావములను పొందు చున్నవి. కొన్ని బ్రాహ్మణ భూపాల వైశ్యశూద్రాది స్వరూపములను ధరించుచున్నవి.– కొన్ని సంకల్పములు తృణ ఓషధి వృక్ష ఫలకందసస్యరూపములను ధరించుచున్నవి. కొన్ని కదంబ నిమ్మ మద్ది తాడి తమాల వృక్షములుగా పుట్టుచున్నవి.

మం.శ్లో॥ కేచి న్మహేంద్రమలయ సహ్యమందరమేరవః, కేచిత్ క్షారో దధి క్షీర ఘృతేక్షు జల రాశయః. కేచి ద్విశాలా కకుభః కేచిన్నద్యో మహారయాః, విహరన్త్యుచ్చకైః కేచి న్నిపతన్త్యుత్పతన్తి చ. కన్దుకా ఇవ హస్తేన మృత్యునాఽవిరతం హతాః, భుక్త్వా జన్మ సహస్రాణి భూయ స్సంసార సఙ్కటే. పతన్తి కేచి దబుధా స్సమ్ప్రాప్యాపి వివేకతామ్, దిక్కాలాద్యనవచ్ఛిన్న మాత్మ తత్త్వం స్వశక్తితః. లీలయైవ యదా దత్తే దిక్కాల కలితంవపుః, తదేవ జీవపర్యాయ వాసనావేశతః పరమ్. మన స్సమ్పద్యతే లోలం కలనా కలనోన్ముఖమ్, కలయన్తీ మనశ్శక్తిరాదౌ భావయతి క్షణాత్ [24]

తా:- కొన్ని భావములు మహేంద్రమలయ సహ్య మందర మేరుపర్వతములుగా రూపమునందుచున్నవి. మరికొన్ని క్షార క్షీర దధి ఘృత ఇక్షురస జల సాగరములుగా అగుచున్నవి.– కొన్ని భావములు విశాల దిక్కుల రూపమును దాల్చుచున్నవి. కొన్ని భావములు నదీనదములుగా మారుచున్నవి. కొన్ని భావములు మహావేగముతో గగనతలమున చాలా ఎత్తుగాను, క్రిందికిగాను ఎగురుచు వాలుచున్న పక్షులుగా ఏర్పడుచున్నవి.– ఈ రీతిగా అనంత ప్రకారములైన భావములు అనేక విధములైన జీవులుగా రూపమును ధరించి, హస్తముతో కొట్టబడిన బంతువలెనే మాటిమాటికి తిరుగుచున్నారు. కొందరు అజ్ఞానులు సహస్ర జన్మలననుభవించియు, వివేకవంతులైయుండియు, మరల సంసార సంకటములో పడుచున్నారు. ఆత్మతత్త్వమును లక్ష్యముచేయక భవసాగరములో మునుగుచున్నారు.--- ఈ రీతిగా చిచ్ఛక్తి వాసనావశములో లీలవలెనే దేశకాల కలితమగు ఆకారమును ధరించుచున్నది. తదుపరి ఆ చిచ్ఛక్తియే జీవుడను మరియొక పేరును ధరించుచున్నది--- చిచ్ఛక్తిముందు సంకల్పవికల్పోన్ముఖమై చంచల మనస్సుయొక్క ఆకారమును దాల్చుచున్నది. అప్పుడు ఆ మనశ్శక్తి క్షణకాలములో నిర్మలాకాశ సంకల్పము చేయుచున్నది.


మం శ్లో॥ ఆకాశభావనా మచ్ఛాం శబ్ద బీజ రసోన్ముఖీమ్, తత స్తద్ఘనతాం యాతం ఘనస్పన్ద క్రమా న్మనః. భావయత్యనిలస్పన్దం స్పర్శ బీజ రసోన్ముఖమ్, తాభ్యా మాకాశ వాతాభ్యాం దృఢాభ్యాసవశాత్తతః. శబ్ద స్పర్శ స్వరూపాభ్యాం సఙ్ఘర్షా జ్జన్యతేఽనలః, రూప తన్మాత్రసహితం త్రిభి స్తైస్సహ సమ్మితమ్. మన స్తాదృగ్గుణగతం రస తన్మాత్ర ప్రవేశనమ్, క్షణాచ్ఛే తత్యపాం శైత్యం జలం సంవిత్తతో భవేత్. తత స్తాదృగ్గుణగతం

మనోభావయతి క్షణాత్, గన్ధ తన్మాత్ర మేతస్మా ద్భూమి సంవిత్తతో భవేత్, అథేత్థమ్భూత తన్మాత్రవేష్టిత స్తనుతాం జహత్, వపుర్వహ్నికణాకారం స్ఫురితం వ్యోమ్ని పశ్యతి [25]

తా:- ఆకాశభావనకు శబ్దగుణము బీజమైయున్నది. ఈ విధముగా ఆ మనస్సే ఆకాశరూపములో ఘనీభూతమై తదుపరి స్పన్దన క్రమము కలిగియుండును. ఆ పిమ్మట అదే మనస్సు స్పర్శగుణ బీజముగానున్న వాయువును సంకల్పించుచున్నది. ఆ పిమ్మట ఆకాశవాయులయొక్క కార్యమును దృఢముగా సంకల్పించి, అట్టి అభ్యాసబలముతో అగ్నిని సంకల్పించుచున్నది.— శబ్ద స్పర్శ స్వరూపములుగానున్న ఆకాశము వాయువు సంఘర్షణములను కలవియగుచున్నవి. ఆ సంఘర్షణమునుండి అగ్ని పుట్టుచున్నది. ఈ యగ్ని స్వీయరూపముతోను, శబ్దస్పర్శములతోను కలిసికొని, త్రిగుణములు గలది అగుచున్నది.— తదుపరి ఈ మనస్సు పైన తెలిపిన 3 గుణములతో కలిసి రసతన్మాత్రయొక్క వేదనమును చేయుచు, క్షణకాలములో జలముయొక్క శీతల తత్త్వమునుపొందును.— ఆ పిమ్మట పైన తెలిపిన 4 గుణములతో కలిసి ఈ మనస్సే క్షణకాలములో గంధతన్మాత్రయొక్క సంకల్పము చేయును. అప్పుడే మనస్సునకు పృథ్వియొక్క అనుభవము కలుగును.— ఈ రీతిగా మనస్సు పంచతన్మాత్రలతో కలసినదై సూక్ష్మతత్త్వమును వదలి ఆకాశమునందున్న అగ్నికణాకారములో కనిపించు రూపమును దర్శించును.

మం.శ్లో॥ అహంకారకలాయుక్తం బుద్ధిబీజసమన్వితమ్, తత్పుర్యష్టకమిత్యుక్తం భూతహృత్పద్మ షట్పదమ్. తస్మింస్తు తీవ్ర సంవేగా ద్భావయ ద్భాసురం వపుః, స్థూలతా మేతి పాకేన మనోబిల్వఫలం యథా. మూషాస్థ ద్రుతహేమాభం స్ఫురితం విమలామ్బరే, సన్నివేశ మథా దత్తే తత్తేజః స్వస్వభావతః. ఊర్ధ్వం శిరః పిణ్డమయమధః పాదమయ స్తథా, పార్శ్వయోర్హస్త సంస్థానం మధ్యే చోదరధర్మిణమ్. కాలేన స్ఫుటతా మేత్య భవత్యమల విగ్రహమ్ బుద్ధి సత్వ బలోత్సాహ విజ్ఞానైశ్వర్య సంస్థితః. స ఏవ భగవాన్ బ్రహ్మా సర్వలోకపితామహః, అవలోక్య వపుర్బ్రహ్మా కాన్త మాత్మీయ ముత్తమమ్ [26]

తా:- ఆ మనస్సును అహంకారకలాయుక్తముగను, బుద్ధిబీజ సమన్వితముగను పుర్యష్టకమని చెప్పుచున్నారు. ఆ మనస్సే జీవులయొక్క హృదయపద్మమునందు భృంగమువలె నివసించుచున్నది.—అప్పుడు ఆ హృదయపద్మమునందు తీవ్రసంభ్రమమువలన ప్రకాశించు దేహమును సంకల్పించుచు, అట్టి సంకల్ప ప్రభావముతో ఆ మనస్సు బిల్వఫలము రీతిగా స్థూలాకారమును వహించును.— అప్పుడు మూసలో కరగించిన సువర్ణము రీతిగా పరిశుద్ధ గగనతలమున సౌందర్య శోభతో ఒక తేజస్సు ఏర్పడును. తదుపరి ఆ తేజస్సు తనకు తానే స్వయముగా ఒక ఆకారమును ధరించును.— ఆ మూర్తి పైభాగమున శిరస్సురూపమును, క్రింది భాగమునందు పాదముల ఆకారమును, అదే



విధముగా రెండు ప్రక్కల హస్తములరూపమును, మధ్యభాగములో ఉదరముయొక్క ఆకారమును కలిగి కనిపించును.- క్రమముగా ఆ రూపము బాగుగ ప్రస్ఫుటమై నిర్మల విగ్రహముగా కనిపించును. ఆ మూర్తియే బుద్ధి సత్త్వము బలము ఉత్సాహము విజ్ఞానము ఐశ్వర్యము అను వీనికి నిలయమగుచున్నది.— అతడే సర్వలోకములకు పితామహుడగు బ్రహ్మ. ఆ బ్రహ్మదేవుడు ఉత్తమమును సుందరమును అగు స్వీయదేహమును చూచుకొనెను.

మం.శ్లో॥చిన్తా మభ్యేత్య భగవాం స్త్రికాలామలదర్శనః, ఏతస్మిన్పరమాకాశే చిన్మాత్రై కాత్మ రూపిణి. అదృష్టపారపర్యన్తే ప్రథమం కిమ్భవే దితి, ఇతి చిన్తితవాన్ బ్రహ్మ సద్యోజాతా మలాత్మదృక్. అపశ్యత్స్వర్గ బృందాని సమతీతా న్యనేకశః, స్మరత్యతో స సకలాన్ సర్వ ధర్మగుణక్రమాత్. లీలయా కల్పయామాస చిత్రాస్సఙ్కల్పతః ప్రజాః, నానాచారసమార మ్భా గన్ధర్వనగరం యథా. తాసాం స్వర్గాపవర్గార్థం ధర్మ కామార్థసిద్ధయే, అనన్తాని విచిత్రాణి శాస్త్రాణి సమకల్పయత్. విరించిరూపాన్మనసః కల్పిత త్వాజ్జగత్స్థితే, తావత్ స్థితరియం ప్రోక్తా తన్నాశే నాశమాప్నుయాత్ [27]

తా:- త్రికాలజ్ఞుడును నిర్మలదర్శనుడును అగు (చతుర్ముఖ) బ్రహ్మ, చిన్మాత్రమును అద్వితీయమును అగు ఆత్మయే స్వీయరూపముగ గలదియు, ఆద్యంతములు తెలియనిదియునగు పరమాకాశమున (హృదయమున) ఆసీనుడై "ఇచియేమిగా నుండును?" అని ధ్యానము చేయసాగెను. ఈ రీతిగా బ్రహ్మ ధ్యానముచేసి వెంటనే నిర్మలాత్మ దృష్టి గలవాడయ్యెను.— అప్పుడా బ్రహ్మ, జరిగిపోయిన అనేక సృష్టి నిర్మాణములను దర్శించెను. సర్వధర్మగుణ క్రమముల ప్రకారము సకల పదార్థముల యొక్క స్మృతి (జ్ఞాపకము) యేర్పడెను.— అప్పుడా బ్రహ్మ లీలగా అనేక విధములగు ఆచారముల తోడను, ప్రవృత్తులతోడను, కూడుకొనిన చిత్రవిచిత్రములగు జీవులను గంధర్వనగరమురీతిగా సంకల్పమాత్రముతో సృష్టిచేసెను.— తదుపరి ఆ జీవుల స్వర్గాపవర్గములకును, ధర్మకామార్థ సిద్ధికిని విచిత్రముగ అనేక శాస్త్రములను, కల్పనముచేసెను.— విరించిరూపములోనున్న సమష్టిమనస్సునుండి సర్వజగత్తు కల్పితమైయున్నందువలన, ఆ సమష్టిమనస్సు ఉన్నంతకాలము ఈ సర్వజగత్తుగూడ ఉనికిగలిగియుండును, అట్టి మనస్సు నశించినవెంటనే యీ జగత్తుగూడ నశించుచున్నది.

మం.శ్లో॥నజాయతే న మ్రియతే క్వచిత్కించి త్కదాచన, పరమార్థేన విప్రేన్ద్ర మిథ్యా సర్వస్తు దృశ్యతే. కోశమాశా భుజఙ్గానాం సంసారాడంబరం త్యజ, అసదేతదితి జ్ఞాత్వా మాత్ర భావం నివేశయ. గన్ధర్వనగరస్యార్థే భూషితేఽభూషితే తథా, అవిద్యాంశే సుతాదౌ వా కః క్రమస్సుఖదుఃఖయోః. ధనదారేషు వృద్ధేషు దుఃఖయుక్తం నతుష్టతా, వృద్ధాయాం మోహ మాయాయాం కస్సమాశ్వాసవానిహ. యైరేవజాయతే రాగో మూర్ఖస్యాధికతాం గతైః

త్తై రేవ భోగైః ప్రాజ్ఞస్య విరాగ ఉపజాయతే, అతో నిదాఘ తత్త్వజ్ఞ వ్యవహారేషు సంసృతేః, నష్టం నష్ట ముపేక్షస్వ ప్రాప్తం ప్రాప్త ముపాహర[28]

తా:- బ్రహ్మన్! పరమార్థముగ చూచిన ఏదియు ఎచటను పుట్టుటలేదు. మరణించుటలేదు. సమస్తము మిథ్యగనే కనిపించుచున్నది.— అశేషను సర్వములకు కోశమైన ఈ సంసారాడంబరమును త్యజించుము, ఇదియంతయు అసత్తని (మిథ్యయని) తెలిసికొని మాతృభావమును పొందుము. గంధర్వనగరమందలి పదార్థములు భూషితములైనను, కాకున్నను; ఏమి ప్రయోజనము? అవి కల్పితములే అయియున్నవి. అదే రీతిగా అవిద్యాంశమైన ఈ పుత్రాదుల విషయముగూడ అంతయే. అందువలన ఇక సుఖదుఃఖముల క్రమ మెచటనున్నది?— ధనదారాదులు వృద్ధిపొందు చున్నపుడు దుఃఖపడవలెనుగాని సంతోషమును పొందుట యుక్తముకాదు. మోహమాయ అభివృద్ధి అయినచో ఈ లోకమున ఎవరికి శాంతి కలుగును? ఎట్టి భోగములు అధికముగా పెరిగినప్పుడు మూర్ఖునకు అనురాగముకలుగునో, అట్టి భోగసంపదలవలననే ప్రాజ్ఞునకు వైరాగ్యము జనించుచున్నది.— కావున తత్త్వజ్ఞుడవైన నిదాఘా! సంసార వ్యవహారములలో ఎట్టి కష్టనష్టములు సంభవించునో వాటన్నిండియందును ఉపేక్షచేయుము. సంప్రాప్తించిన సుఖ లాభములను మాత్రమే స్వీకరించుము.

మం.శ్లో అనాగతానాం భోగానా మవాంఛన మకృత్రిమమ్, ఆగతానాంచ సంభోగ ఇతి పండిత లక్షణం. శుద్ధం సదసతోర్మధ్యం పదం బుధ్వావలంబ్యచ, స బాహ్యాభ్యంతరం దృశ్యం మాగృహాణ విముంచ మా. యస్యనేచ్ఛా తథాఽనిచ్ఛాజ్ఞస్య కర్మణి తిష్ఠతః, న తస్యలిప్యతే ప్రజ్ఞా పద్మ పత్ర మివాంబుభిః. యది తేనేంద్రియార్థశ్రీః స్పందతే హృదిపై ద్విజ, తదా విజ్ఞాత విజ్ఞేయ స్సము త్తీర్ణో భవార్ణవాత్. ఉచ్చైః పదాయ పరయా ప్రజ్ఞయా వాసనాగణాత్, పుష్పాద్గంధ మపోహ్యారం చేతోవృత్తిం పృథక్కురు. సంసారాంబునిధా వస్మి న్వాసనాంబు పరిప్లుతే, యే ప్రజ్ఞానావ మారూఢాస్తే తీర్ణాః పండితాః పరే. నత్యజన్తి నవాంఛన్తి వ్యవహారం జగద్గతమ్, సర్వమేవానువర్తన్తే పారావారవిదోజనాః[29]

తా:- కృత్రిమబుద్ధిలేకుండ లభించని భోగములను వాంఛించకుండుట, ప్రాప్తమైన భోగములను (నిర్లిప్తతతో) అనుభవించుట, ఇయ్యవి పండితలక్షణములు.— సదసత్తులకు మధ్యలోనుండు పరిశుద్ధపదమును తెలిసికొని, ఆ పదమునే అవలంబించి, బాహ్యదృశ్యమును స్వీకరించవలదు, త్యజించవలదు, మిధ్యాప్రపంచములో రాగద్వేషము లను వహించగూడదు.— కర్మలను చేయుచున్న జ్ఞానికి ఉన్నట్టి యిచ్ఛ ఇచ్ఛ అనిపించుకొనదు. ఎందువలననగా జ్ఞాని యొక్క బుద్ధి, పద్మపత్రము నీటిచేత అంటుకొనని రీతిగా, లిప్తముగాక యుండును. హృదయమునందు నీకు ఇంద్రియార్థములగు విషయములు రుచింపకయున్నచో, అప్పుడు జ్ఞేయమైన ఆత్మను నీవు తెలిసికొనినవాడవును,

భవసముద్రమును దాటినవాడవుసు అగుచున్నావు.— మహోన్నతపదమగు మోక్షప్రాప్తికి ఉన్నతమగు ప్రజ్ఞతో, పుష్పమునుండి గంధమురీతిగా, వాసనా సమూహమునుండి చిత్తవృత్తిని వేరుగాచేయుము.— వాసనలను జలముతో కల్లోలముగానున్న ఈ సంసారాంబునిధిని, ప్రజ్ఞ అను పడవనెక్కిన మహాత్ములు సులభముగా దాటుచున్నారు.— సర్వజ్ఞులగు జ్ఞానులు, శాస్త్రీయము జగద్గతమునకు సర్వ వ్యవహారములను త్యజించరు; వాంఛించరు, ఆత్మదృష్టితో అనాసక్తితో యథోచితముగా సర్వవ్యవహారములను ఆచరింతురు.

మం.శ్లో॥అనన్తస్యాత్మతత్త్వస్య సత్తా సామాన్యరూపిణః, చితశ్చేతోన్ముఖిత్వం యత్తత్సఙ్కల్పాంకురం విదుః. లేశతః ప్రాప్తసత్తాక స్వఏవ ఘనతాం శనైః, యాతి చిత్తత్వమాపూర్య దృఢం చాకాశ మేఘవత్. భావయన్తి చితి శ్చైత్యం వ్యతిరిక్త మివాత్మనః, సఙ్కల్పతా మివాయాతి బీజమంకురతా మివ. సఙ్కల్పనంహి సఙ్కల్పః స్వయమేవ ప్రజాయతే, వర్ధతే స్వయమేవాశు దుఃఖాయ న సుఖాయ యత్. మా సఙ్కల్పయ సఙ్కల్పం మాభావమ్భావయ స్థితౌ, సఙ్కల్పనాశనే యత్తో న భూయోఽననుగచ్ఛతి. భావనాఽభావమాత్రేణ సఙ్కల్పః క్షీయతే స్వయమ్, సఙ్కల్పేనైవ సఙ్కల్పం మనసైవ మనో మునే, ఛిత్వా; స్వాత్మని తిష్ఠ త్వం కి మేతావతి దుష్కరమ్, యథై వేదం నభ శ్శూన్యం జగచ్ఛూన్యం తథైవహి. తండులస్య యథా చర్మ యథా తామ్రస్య కాళిమా, నశ్యతి క్రియయా విప్ర పురుషస్య తథా మలమ్. జీవస్యతండుల స్యేవ మలం సహజ మప్యలమ్, నశ్యత్యేవ న సన్దేహ స్తస్మా దుద్యోగవా న్భవే దితి మహోపనిషత్[30]

తా:- అనంతము సత్తామాత్రస్వరూపమునగు ఆత్మతత్త్వమును ఆశ్రయించిన చిచ్ఛక్తి విషయాభిముఖమైనప్పుడు ఆ చిచ్ఛక్తిని సంకల్పాంకురముగా జ్ఞానులు తెలిసికొనెదరు.— ఆ యంకురమే కొంచెము సత్తను తీసికొని మేఘము రీతిగా వ్యాపించి, మెల్లమెల్లగా ఘనీభవించి దృఢచిత్తముయొక్క భావమును పొందుచున్నది. ఆ భావమే జడత్వమునకు కారణమగుచున్నది.— తదుపరి బీజము అంకురముగా మారునట్లుగా, చిత్తము సంకల్పము చేయురీతిగా మారుచున్నది. అప్పుడు చైతన్యవంతమగు ఆత్మకంటె శబ్దాదివిషయములను వ్యతిరిక్తముగా భావించుట జరుగుచున్నది (చిచ్ఛక్తియే మొదట మనస్సుగ, పిమ్మట సంకల్పముగ, తదుపరి శబ్దాది విషయములుగ రూపములను దాల్చును.)— సంకల్పమనగా బాగుగ కల్పన చేయుటయే. అట్టి కల్పన స్వయముగ తానంతటతానే చేయుచుండును. శీఘ్రముగ ఆ కల్పన అభివృద్ధి యగుచుండును. ఆ కల్పనయే దుఃఖమునకు కారణమగుచుండును. అది సుఖము నొసంగదు.— సంకల్పమును సంకల్పించవలదు. భావనను భావించవలదు. ఈ సంకల్ప స్వభావనలు స్వ స్వ రూప స్థితిలోలేవు. అందువలన ఇంతకుముందు తెలిపియున్న స్వస్వరూపములోనుండి సంకల్ప నాశనముకొరకు ప్రయత్నము చేయుము. అప్పుడీ సంకల్పము నిన్ను అనుసరించదు.— మునీంద్రా! భావనను భావించక

యున్నచో సంకల్పము స్వయముగా క్షీణించును. సంకల్పమును సంకల్పముతోడను, మనస్సును మనస్సుచేతను ఛేదించుము.— మునీశ్వరా! నీవు ఆత్మస్థితుడవై యుండుము. ఇందులో కష్టమేమికలదు? ఈ యాకాశము ఏ విధముగా ఏమియులేనిదై యున్నదో, ఈ జగత్తుగూడ లేనేలేదు. ఈ జగత్తును మిథ్యగా తెలిసికొనుము.— బ్రహ్మన్! దంచినందు వలన ధాన్యముయొక్క పొట్టు ఏరీతిగా పోవునో, తోమినందువలన రాగిపాత్రయొక్క చిలుము ఏ విధముగా పోవునో, అదే రీతిగా సత్ క్రియవలన జీవునియొక్క మలము నివృత్తియగుచున్నది.— ధాన్యమునకు పొట్టుండునట్లు, జీవునకు మలము (అవిద్య) అనాదిగానున్నది. అయినను మంచిప్రయత్నము వలన ఆ మలము పూర్తిగా పోవును. ఇందులో సందేహములేదు. అందువలన ఆ మలమును పోగొట్టుకొనుటకు ప్రయత్నము చేయుము.

షష్ఠోఽధ్యాయః

మం.శ్లో॥ఓం అన్తరాస్థామ్పరిత్యజ్య భావశ్రీం భావనామయీమ్, యోఽసి సోఽసి జగత్యస్మిన్ లీలయా విహరానఘ. సర్వత్రాహ మకర్తేతి దృఢ భావనయాఽనయా, పరమామృత నామ్నీ సా సమతై వావశిష్యతే. ఖేదోల్లాసవిలాసేషు స్వాత్మకర్తృతయైకయా, స్వ సఙ్కల్పే క్షయం యాతే సమతైవా వశిష్యతే[1]

తా:- పాపములేనివాడా! లోపలనున్న ఆసక్తిని, భావనామయములైన భావసంపదలను పరిత్యజించి ఎయ్యది శేషించుచున్నదో ఆ యాత్మయే నీవై ఈ జగత్తులో లీలగా విహారముచేయుము.— నేను సర్వత్ర అకర్తగా నున్నాను. అనునట్టి దృఢభావనతో విహరించుము. అప్పుడు పరమామృత నామముగల మోక్షమును సమానావస్థయే మిగిలియుండును.--- దుఃఖములు సుఖములు అను విలాసములు కేవలము మనస్సుతో కల్పింపబడియున్నవి. మానవునకు తనయొక్క సంకల్పములు క్షీణమైపోయినప్పుడు సమత్వరూప ఆత్మస్థితి శేషించియుండును.

మం.శ్లో॥సమతా సర్వభావేషు యాఽసౌ సత్యపరాస్థితిః, తస్యా మవస్థితం చిత్తం న భూయో జన్మభాగ్భవేత్. అథవా సర్వకర్తృత్వమకర్తృత్వంచ వై మునే, సర్వం త్యక్త్వా మనః పీత్వా యోఽసి సోఽసి స్థిరో భవ. శేషస్థిర సమాధానో యేన త్యజసి తత్త్యజ, చిన్మనః కలనాకారం ప్రకాశతిమిరాదికమ్. వాసనాం వాసితారంచ ప్రాణస్పన్దనపూర్వకమ్, సమూలమఖిలం త్యక్త్వా వ్యోమసామ్యః ప్రశాన్తధీః. హృదయా త్సంపరిత్యజ్య సర్వ వాసన పఙ్క్తయః, య స్తిష్ఠతి గతవ్యగ్ర స్స ముక్తః పరమేశ్వరః. దృష్టం ద్రష్టవ్య మఖిలం భ్రాన్తం భ్రాన్త్యా దిశోదశ, యుక్త్యా వై చరతో జ్ఞస్య సంసారో గోష్పదా కృతిః[2]

తా:- సర్వభావములయందును సమానముగానుండు సత్యస్థితియందు చిత్తము బాగుగాస్థితమై చలింపక యున్నచో, అప్పుడింక జీవుడు మరల జన్మించడు. మునీ! నేను 'సర్వకర్తను' అనికాని, 'నేను అకర్తను' అనికాని ఉండు సమస్తభావములనువదలి మనస్సును మ్రింగివైచి, ఏ స్థితి శేషించియుండునో దానియందు స్థిరముగ నుండుము.- నీవు సర్వమును దేనిచే త్యాగమొనర్చెదవో దానిని (అహంకారమును) కూడ త్యాగముచేసి, శేషించిన దానియందు స్థిరముగ నుండుము.- సర్వము సమూలముగ త్యజించి ప్రశాంతబుద్ధికలవాడవై ఆకాశమువలె నిర్లేపముగ నుండుము.- వాసన లన్నింటిని హృదయమునుండి త్యజించి, ఏ వ్యాకులతయులేక ఎవడుండునో, ఆతడే ముక్తుడు, ఆతడే పరమేశ్వరుడు.- చూడవలసినదంతయు దర్శించితిని. భ్రాంతితో పది దిక్కులయందును సంచరించితిని. చివరకు నేను అర్థముచేసికున్న దేమనగా యుక్తితో సంచరించు బ్రహ్మజ్ఞానికి ఈ సంసారము గోష్పదా కృతిగా సులభముగానున్నది.

మం.శ్లో॥సబాహ్యాభ్యన్తరే దేహే హ్యధ ఊర్ధ్వఞ్చ దిక్షుచ, ఇత ఆత్మా తతోఽప్యాత్మా నాస్త్య నాత్మమయం జగత్. న తదస్తి నయత్రాహం న తదస్తి నతన్మయమ్, కిమన్య దభి వాంఛామి సర్వం సచ్చిన్మయ స్తతమ్. సమస్తం ఖల్విదం బ్రహ్మ సర్వమాత్మేద మాతతమ్, అహమన్య మిదం చాన్య దితి భ్రాన్తిం త్యజానఘ. తతో బ్రహ్మఘనే నిత్యే సమ్భవన్తి నకల్పితాః, నశోకోఽస్తి నమోహోఽస్తి నజరాఽస్తి నజన్మవా. యదస్తీహ తదేవాస్తివిజ్వరో భవ సర్వదా, యథా ప్రాప్తానుభవత స్సర్వత్రా నభివాఞ్ఛనాత్. త్యాగాదానపరిత్యాగీ విజ్వరో భవ సర్వదా, యస్యేదం జన్మ పాశ్చాత్యం తమాశ్వేవ మహామతే[3]

తా:- ఈ దేహమునకు లోపల బయట క్రింద పైన అన్ని దిక్కులయందు, సర్వత్ర ఆత్మయే ఉన్నది. అనాత్మమయమైన జగత్తులేనేలేదు.- నేను లేని ప్రదేశము లేనేలేదు. నా స్వరూపముకానట్టి వస్తువు ఎద్దియునులేదు. ఇంక మరియొక పదార్థమును దేనిని వాంఛించెదను? ఈ సర్వము వ్యాపకముగానున్న సచ్చిదానందమయము. అనఘా! ఈ సర్వము బ్రహ్మమే. ఈ సమస్తము వ్యాపకముగానున్న బ్రహ్మమే. నేను, ఇవి, అనునట్టి భ్రాంతి భావములను త్యజించుము.- నిరవకాశమై, సత్యమై, నిత్యమైనట్టి బ్రహ్మము సర్వత్రా వ్యాపించియుండగా దానియందు కల్పిత పదార్థము లుండుట సంభవింపదు. కావున శోకములేదు, మోహములేదు, వార్ధక్యములేదు. జన్మమునులేదు... ఇక్కడ ఏది కలదో, అదియే సర్వత్ర ఉన్నది. ఈ దృష్టితో సర్వత్ర ఏ వస్తువును వాంఛింపక, సంప్రాప్తమైనదానిని అనుభవించుచు, సదా సంతాపరహితుడవై యుండుము.- మహామతీ! విడిచిపెట్టుట గ్రహించుట యిట్టివేమియు లేనివాడవై, సర్వదా విగతజ్వరుడవగుము. ఈ జన్మయే అంత్యజన్మగాగలవాడవై, ఆ యాత్మయే నీవై యుండుము.

మం.శ్లో॥విశన్తి విద్యా విమలా ముక్తా వేణుమివోత్తమమ్, విరక్తమనసాం సమ్యక్ స్వప్రసఙ్గా దుదాహృతమ్. ద్రష్టుర్దృశ్య సమాయోగాత్ప్రత్యయా నన్దనిశ్చయః, యస్తం స్వమాత్మ తత్వోత్థం నిష్పన్దం సముపాస్మహే. ద్రష్టృ దర్శన దృశ్యాని త్యక్త్వా వాసనయా సహ,

దర్శన ప్రథమాభాస మాత్మానం సముపాస్మహే. ద్వయో ర్మధ్యగతం నిత్య మస్తి నాస్తీతి పక్షయోః, ప్రకాశనం ప్రకాశానా మాత్మానం సముపాస్మహే. సన్త్యజ్య హృద్గుహేశానం దేవమన్యం ప్రయాన్తియే, తే రత్న మభివాఞ్ఛన్తి త్యక్త హస్తస్థ కౌస్తుభాః[4]

తా:- ముత్యములు మంచి వెదురుకర్రలలో చేరునట్లుగా, ఆత్మవిద్యతో విమలులైనవారు ఉత్తమ స్థానమును చేరుచున్నారు. ఆత్మప్రసంగబలమున విరక్తమనస్కులకు సంబంధించిన ఈ విషయము గట్టిగా ప్రకటించబడి యున్నది.- ద్రష్టగానున్న వానికి ప్రియమైన దృశ్యవస్తువులయొక్క సంబంధముతో బుద్ధియందు స్ఫురించు ఆనందము, స్వరూపముగానున్న ఆత్మనుండియే జనించుచున్నది. నిశ్చలమగు ఆ యాత్మానందమునే మేము ఉపాసించుచున్నాము.- ద్రష్ట దర్శనము దృశ్యము అను నీ మూడింటిని వాసనతోసహా త్యజించి, వీనికి పరముగా స్వయంప్రకాశముగా నున్నదియు, బుద్ధిని వృత్తిజ్ఞానమును ప్రకాశింపజేయునదియునగు పరమాత్మను మేము ఉపాసించుచున్నాము. ఉన్నది లేదు అను నీ రెండు తత్త్వములకు మధ్యలోనున్నదియు, ప్రకాశములనుగూడ ప్రకాశింపజేయుచున్నదియు, శాశ్వత మైనదియు ఆత్మను (స్వస్వరూపముగా) మేముపాసించుచున్నాము. (ఉన్నది లేదు-ఇవి బుద్ధివృత్తులు).- ఎవరు తమ హృదయ గుహయందున్న పరమేశ్వరునివదలి ఇతర దేవతలను ఆరాధించుదురో, అట్టివారు చేతియందలి కౌస్తుభమణి విడిచి, సాధారణ రత్నమును కోరువారేయగుచున్నారు.

మం.శ్లో॥ఉత్థితానుత్థితానేతా నిన్ద్రియాదీన్పునఃపునః హన్యా ద్వివేకదండేన వజ్రేణేవ హరి గ్గిరీన్. సంసారరాత్రిదుస్స్వప్నే శూన్యే దేహమయే భ్రమే, సర్వమేవాపవిత్రం తత్ దృష్టం సంసృతివిభ్రమమ్. అజ్ఞానోపహతో బాల్యే యౌవనే వనితాహతః శేషే కళత్ర చిన్తార్తః కిఙ్కరోతి నరాధమః. సతో సత్తా స్థితా మూర్ధ్ని రమ్యాణాం మూర్ధ్న్యరమ్యతా, సుఖానాం మూర్ధ్ని దుఃఖాని కిమేకం సంశ్రయా మ్యహమ్. యేషాం నిమేషణోన్మేషౌ జగతః ప్రళయోదయౌ, తాదృశాః పురుషా యాన్తి మాదృశాం గణనైవకా. సంసార ఏవ దుఃఖానాం సీమాన్త ఇతి కథ్యతే, తన్మధ్యే పతితే దేహే సుఖమాసాద్యతే కథమ్[5]

తా:- పైపైకి లేచుచున్న యింద్రియ శత్రువులను వివేకమను దండముతో, ఇంద్రుడు వజ్రాయుధముతో పర్వతపక్షములను నరికినట్లుగా, మాటిమాటికి కొట్టుచుండవలెను.- శూన్యమే అయిన సంసారమును రాత్రియందు దేహమనునట్టి భ్రమ దుఃస్వప్నమువలె ప్రకటమగుచున్నది. అందువలన జననమరణాది సంసారభ్రాంతి సర్వస్వమును అపవిత్రమగను మిథ్యామాత్రముగను తత్త్వవేత్తలు నిశ్చయించియున్నారు.- ఈ జీవితము బాల్యమంతయు అజ్ఞానము తోను, యౌవనమంతయు వనితాదులతోడను, హతమైపోవుచున్నది. ఆ పిమ్మట మిగిలియున్న వృద్ధావస్థలో భార్యా పుత్రాదులను గురించిన చింతతో మనుష్యుడు దుఃఖించుచున్నాడు. అజ్ఞానియైన ఈ నరాధముడు ఏమి చేయగలడు?- దృశ్యవస్తువుల నెత్తిపైన అసత్తు(నాశనము) కూర్చునియున్నది. రమ్యపదార్థముల నెత్తిపైన అరమ్యత్వము తిష్టవేసికొని

యున్నది. సుఖములయొక్క నెత్తిపైన దుఃఖములు తిష్టవేసికొనియున్నవి. ఇంక నేను దేనిని ఆశ్రయింపవలెను?... ఏ బ్రహ్మాదులు కన్ను తెరచిమూసికొనినంత మాత్రములో ఈ జగత్తునకు ఉత్పత్తి ప్రళయములు సంభవించుచున్నవో అట్టి బ్రహ్మాది దేవతలుగూడ (దేహములు విడచి) వెళ్ళుచున్నారు. ఇంకమావంటి (అల్పులగు) వారి విషయము చెప్ప' వలెనా?... ఈ సంసారమే సర్వదుఃఖములకు పరమకారణము. అట్టి సంసారమధ్యభాగములో పడియున్న శరీరముతో సుఖమేరీతిగా పొందగలము?

మం.శ్లో॥ ప్రబుద్ధోఽస్మి ప్రబుద్ధోఽస్మి దుష్టశ్చోరోఽయ మాత్మనః, మనోనామ నిహన్త్యేనం మనసాస్మి చిరంహతః. మాఖేదం భజ హేయేషు నోపాదేయపరో భవ, హేయాదేయ దృశౌ త్యక్త్వా శేషస్థ స్సుస్థిరోభవ. నిరాశతా నిర్భయతా నిత్యతా సమతాజ్ఞతా, నిరీహతా నిష్క్రియతాసౌమ్యతా నిర్వికల్పతా, ధృతిర్మైత్రీమన స్తుష్టిమృదుతా మృదుభాషితా, హేయోపాదేయ నిర్ముక్తే జ్ఞేతిష్ఠ న్త్యపవాసనమ్. గృహీతతృష్ణా శబరీ వాసనాజాల మాతతం, సంసారవారిప్రసృతం చిన్తాతన్తుభి రాతతం. అనయా తీక్ష్ణయా తాత ఛిన్ధిబుద్ధి శలాకయా, వాత్యయేవామ్బుదం జాలం ఛిత్వా తిష్ఠతతే పదే, మనసైవ మన శ్ఛిత్వా కుఠారే ణేవ పాదపం, పదం పావన మాసాద్య సద్య ఏవ స్థిరోభవ[6]

తా:- నేను ప్రబుద్ధుడనైతిని. ప్రబుద్ధుడనైతిని, నా స్వరూపమగు ఆత్మను అపహరించిన దుష్టుడగు చోరుడు ఈ మనస్సే. ఇది చాలాకాలమునుండి నన్ను ఏడిపించుచున్నది. ఇపుడు దీనిని నేను హతముచేసెదను. హేయ వస్తువులనుగూర్చి ఖేదమొందకుము. గ్రాహ్యవస్తువులందు ఆసక్తుడవు కాకుము. త్యాజ్యగ్రాహ్యభావములను వదలి శేషించు స్వస్వరూపమునందు సుస్థిరుడవై యుండుము... ఆశలేకుండుట, భయములేకుండుట, నిత్యత్వము, సమత్వము, జ్ఞానము నిష్కామత్వము, నైష్కర్మ్యము, సౌమ్యత్వము, నిర్వికల్పత్వము, ధైర్యము, మైత్రి, మనస్సులో సంతోషము, మృదుత్వము, మృదుభాషణము, అను ఈ ఉత్తమగుణములు, వాసనాశూన్యులును త్యాజ్యగ్రాహ్యరహితులునునగు, మహాత్ములయందుండును....తృష్ణయను శబరస్త్రీ చింతలను తంతువులతో అల్లినదగు వాసన అను వలను తీసికొని సంసారమను తటాకములో విసరివైచి జీవులను చేపలను పట్టుచున్నది.... తండ్రీ! వాయువేగమువలన మేఘ సమూహము ఏ రీతిగా ఛిన్నాభిన్న మగుచున్నదో, అదే విధముగ జ్ఞానమను సునిశిత శస్త్రముతో (తీక్షణబుద్ధితో) వాసనా సమూహమును ఛేదించవలెను; అంత వ్యాపక బ్రహ్మపదములో స్థిరుడవై యుండుము.- గొడ్డలితో వృక్షమును నరికిన విధముగా, (పరిశుద్ధ) మనస్సుతో (అశుద్ధ) మనస్సును ఛేదించి. పవిత్రమగు పరమాత్మపదమును ఇప్పుడే పొంది. అక్కడ సుస్థిరుడవై యుండుము.

మం.శ్లో॥ తిష్ఠ న్గచ్ఛం స్త్వపన్ జాగ్రన్ నివస న్నుత్పతన్ పతన్, అసదేవేద మిత్యన్త ర్నిశ్చిత్యాస్థాం పరిత్యజ.దృశ్యమాశ్రయ సీదం చేత్తత్సచ్చిత్తోఽసి బన్ధవాన్,దృశ్యం సన్త్యజసీదం

చేత్తదచిత్తోఽసి మోక్షవాన్. నాహం నేద మితి ధ్యాయం స్తిష్ఠత్వ మచలాచలః, ఆత్మనో జగతశ్చాంతః ద్రష్టృ దృశ్యదశాన్తరే. దర్శనాఖ్యం స్వమాత్మానం సర్వదా భావయన్భవ. స్వాద్యస్వాదకసన్త్యక్తం స్వాద్యస్వాదక మధ్యగమ్. స్వదనం కేవలం ధ్యాయన్ పరమాత్మమయోభవ, అవలంబ్య నిరాలమ్బం మధ్యే మధ్యే స్థిరో భవ [7]

తా:- కూర్చుండునప్పుడు, నడచుచుండునప్పుడు, నిద్రపోవునప్పుడు, మేలుకొనియున్నప్పుడు, ఉన్నప్పుడు పడియున్నప్పుడు, లేచునప్పుడు(సర్వదా) ఈ సకలజగత్తు అసత్యమని అంతరంగములో నిశ్చయించుకొని, దానియందు ఆశను త్యజించుము.... ఈ దృశ్యజగత్తు సత్యమని విశ్వసించి దానిని ఆశ్రయించితివా, అప్పుడు మనస్సుకలవాడవై బంధములో పడుదువు. ఈ దృశ్యప్రపంచము మిధ్యయని సంకల్పించి విడిచిపెట్టితివా, అప్పుడు మనస్సులేనివాడవై ముక్తిని పొందుదువు.... నేను లేను, ఈ ప్రపంచము లేదు, అని నిర్ణయముచేసికొని, నీకు ఈ జగత్తుకు మధ్యలోను, ద్రష్టకు దృశ్యమునకు మధ్యలోను ఉన్నట్టి కేవల తత్త్వమును అనుభవించుచు పర్వతము రీతిగా నిశ్చలుడవై యుండుము.... ఆస్వాద్యము, ఆస్వాదకము అనునట్టి సంకల్పములను త్యజించి, ఆస్వాద్యము, ఆస్వాదకము వీని మధ్యలోనుండు స్వస్వరూపమును అనుభవించుచు అనుసంధించుము.... ఆస్వాద్య ఆస్వాదక సంకల్ప శూన్యమును కేవలాస్వాద మాత్రమును అయిన తత్త్వమును అనుసంధించుచు పరమాత్మరూపుడవగుము. (దృక్కు దృశ్యములకు) మధ్య మధ్యలోనున్న నిరాలంబ తత్త్వమునే అనుభవించి, ఆ తత్త్వములో స్థిరముగా నుండుము.

మం. శ్లో॥ రజ్జుబద్ధా విముచ్యంతే తృష్ణాబద్ధా న కేనచిత్, తస్మాన్నిదాఘ తృష్ణాం త్వం త్యజ సఙ్కల్పవర్జనాత్. ఏతా మహమ్భావమయీ మపుణ్యాం ఛిత్వా నహమ్భావశలాకయైవ, స్వభావజాం భవ్యభవాన్తభూమౌ భవప్రశాన్తాఖిల భూతభీతిః. అహమేషాం పదార్థానా మేతే చ మమ జీవితమ్, నాహమేభిర్వినా కశ్చి న్న మయైతే వినాకిల. ఇత్యంతర్నిశ్చయం త్యక్త్వా విచార్య మనసా సహ, నాహం పదార్థస్య నమే పదార్థ ఇతి భావితే. అంతశ్శీత లయా బుద్ధ్యా కుర్వతో లీలయా క్రియాం, యో నూనం వాసనో త్యాగో ధ్యేయో బ్రహ్మన్ ప్రకీర్తితః. సర్వం సమతయా బుద్ధ్యా యః కృత్వా వాసనాక్షయం, జహాతి నిర్మమో దేహం నేయోఽసౌ వాసనాక్షయః [8]

తా:- త్రాడిచేత కట్టబడినవారిని విడిచిపెట్టవచ్చును. కాని ఆశచేత కట్టబడినవారిని ఎవ్వరును (సులభముగ) విడిచిపెట్టలేరు. కాబట్టి విదాఘా! నీవు సంకల్పమును త్యజించుటద్వారా తృష్ణను త్యజించుము.... స్వాభావికమును, అహంభావమయమును అయిన పాపసంబంధ ఆశను అనహంభావము అను శస్త్రముతో ఖండించి, మంగళప్రదమైన

ప్రపంచరహితమైన భూమికను అధిష్ఠించి, యే జీవియందును భయములేనివాడవై యుండుము.... నేను ఈ పదార్థములకు సంబంధించినవాడను, ఈ పదార్థములు నాకు ప్రాణప్రదములైనవి. ఇవన్నియు లేశమైనను లేనిచో నేను జీవించ లేను. నన్ను విడిచిపెట్టి ఆ పదార్థములు గూడ ఉండలేవు; అనునట్టి నిశ్చయ సంకల్పములు నీలోపల నుండును. విదారణచేసి ఆ సంకల్పముల నన్నింటిని మనస్సుతో గూడ విడిచిపెట్టుము. నేను విషయములకు సంబంధించిన వాడను కాను. విషయము లన్నియు నాకు సంబంధించినవి కావు: అని భావించి ప్రశాంతమైన బుద్ధితో సర్వక్రియలను నిర్లిప్త ముగా చేయుచున్నచో, నిజముగా వాసనాత్యాగము సిద్ధించును. దానినే లక్ష్యముగా పెట్టుకొనవలెనని మహాత్ములు చెప్పిరి.... సమత్వబుద్ధితో సర్వవాసనలను క్షయముచేసి మమకారము లేనివాడగుచున్నాడు. ఆ స్థితినుండియే విదేహు డగుచున్నాడు. అందువలన ఈ విధమగు వాసనాక్షయము అవశ్య కర్తవ్యము.

మం.శ్లో॥అహంకారమయీాం త్యక్త్వా వాసనాం లీలయైవయః, తిష్ఠతి ధ్యేయసంత్యాగీ స జీవ న్ముక్త ఉచ్యతే. నిర్మూలం కలనాంత్యక్త్వా వాసనాం య శ్శమం గతః, నేయత్యాగ మిమం విద్ధి ముక్తం తం బ్రాహ్మణోత్తమమ్. ద్వావేతౌ బ్రహ్మతాం యాతౌ ద్వావేతౌ విగతజ్వరౌ, అపతత్సు యథాకాలం సుఖదుఃఖే ష్వనారతౌ సన్యాసయోగినౌ దాంతౌ విద్ధి సాంతౌ మునీశ్వర. ఈప్సితానీప్సితే న స్తో యస్యాంతర్వృత్తి దృష్టిషు, సుషుప్తివ ద్య శ్చరతి స జీవన్ముక్త ఉచ్యతే. హర్షామర్ష భయక్రోధ కామ కార్పణ్య దృష్టిభిః, నహృష్యతి గ్లాయతి యః పరామర్శ వివర్జితః [9]

తా:- అహంకారమయమైన వాసనను అవలీలగా విడిచిపెట్టి, ధ్యేయముగానున్న దృశ్యమునంతయు త్యాగముచేసి, కేవలము స్వస్వరూపములో నుండునతడు జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు.... సంకల్పరూపములో నున్న సర్వవాసనలను సమూలముగ విడిచిపెట్టి, ఎవడు శాంతిని పొందుచున్నాడో, అతనియొక్క ఆ వాసనా త్యాగమే యథార్థ త్యాగమని తెలియవలెను. ఇటువంటి త్యాగమూర్తినే జీవన్ముక్తునిగను, బ్రాహ్మణోత్తమునిగను తెలియుము.... కాలానుగుణ్యముగ ప్రాప్తమగుచున్న సుఖదుఃఖములతో సంగబుద్ధి లేనివారును శమ దమ సహితులునునగు సన్యాసి-యోగి అను ఈ యిద్దరే ఆత్మస్థితిని పొందినవారు. ఈ యిద్దరే దాంతులు, శాంతులు అని తెలిసికొనుము.... అంత ర్ముఖ దృష్టికలవారిలో ఎవడు ఇష్టానిష్టములు, లేనివాడో, సుషుప్తి (నిద్ర)లో నున్నవానివలె ఎవడు ప్రవర్తించునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు.... ఎవడు బాహ్యవిషయ పరామర్శరహితుడై యున్నందువలన, సుఖము దుఃఖము భయము క్రోధము కామను లోభము మొదలగు మనోవృత్తులకు లొంగక, ఖేదమోదాతీతుడైయుండునో, అతడు జీవన్ముక్తుడని చెప్పబడును.

మం.శ్లో॥బాహ్యార్థవాసనోద్భూతా తృష్ణా బద్ధేతి కథ్యతే, సర్వార్థ వాసనోన్ముక్తా తృష్ణా ముక్తేతి భణ్యతే. ఇద మస్తు మమేత్యంత మిచ్ఛాం ప్రార్థనయాన్వితామ్, తాం తీక్ష్ణాం శృంఖలాం

విద్ధి దుఃఖ జన్మ భయప్రదామ్. తామేతాం సర్వభావేషు యత్స్వసత్సు చ సర్వదా, సంత్యజ్య పరమోదారం పదమేతి మహామనాః. బంధాస్థామథ మోక్షాస్థాం సుఖదుఃఖ దశామపి, త్యక్త్వా సదసదాస్థాం త్వం తిష్ఠాక్షుబ్ధమహాబ్ధివత్. జాయతే నిశ్చయ స్సాధో పురుషస్య చతుర్విధః ఆపాదమస్తక మహం మాతా పితృ వినిర్మితః, ఇత్యేకో నిశ్చయో బ్రహ్మ న్బంధాయాస విలోకనాత్. అతీత స్సర్వభావేభ్యో వాలాగ్రా దప్యహం తనుః, ఇతి ద్వితీయో మోక్షాయ నిశ్చయో జాయతే సతామ్ [10]

తా:. బాహ్యములగు విషయవాసనలతో నిండిన తృష్ణ (వాంఛ) బంధమునకు కారణమగును. సర్వార్థ వాసనల (విషయముల) నుండి విడువబడిన తృష్ణ ముక్తిహేతువగుచున్నది.... ఇయ్యది నాకు కావలెను అని ఇతరులను యాచించుచుండుట, అను వాంఛయే దుఃఖ జన్మ భయప్రదము. అయ్యది అభేద్యమైన తీక్షణమైనశృంఖల (సంకెల),అని తెలిసికొనుము.— సదసద్రూపముగా నున్న సర్వపదార్థములయందుగల వాంఛను పూర్తిగా త్యజించి, సర్వదా మహాత్ముడు పరమోదార (పరమ) పదమును పొందగలడు.— నీవు, బంధము మోక్షము సుఖము దుఃఖము, సత్తు అసత్తు అనువేనియొక్క ఆధారమును విడిచిపెట్టి, తరంగరహిత మహాసాగరము రీతిగా స్థిరుడవుకమ్ము.— సాధూ ! మనుష్యునకు నాలుగువిధములైన నిశ్చయములుగలవు. తల్లిదండ్రులచే ఏర్పడినదియు, పాదము మొదలు శిరస్సు వఱకు గలదియునగు ఈ దేహమే 'నేను' అనునది ఒక నిశ్చయము. ఇది బంధమును, శ్రమను కలిగించును.— నేను సమస్త దృశ్యము కంటెను అతీతుడను. నేను కేశాగ్రముకంటెను సూక్ష్మమైనవాడను, అనునది రెండవ నిశ్చయము. ఇది మోక్షమును కలుగజేయును. ఈ నిశ్చయము సజ్జనులకు కలుగును.

మం.శ్లో॥ జగజ్జాలపదార్థాత్మా సర్వమేవాహ మక్షయః, తృతీయో నిశ్చయశ్ప్రోక్తో మోక్షాయైవ ద్విజోత్తమ. అహం జగద్వా సకలం శూన్యం వ్యోమసమం సదా, ఏవమేష చతుర్థోఽపి నిశ్చయో మోక్షసిద్ధిదః. ఏతేషాం ప్రథమః ప్రోక్తః తృష్ణయా బన్ధయోగ్యయా, శుద్ధ తృష్ణాస్త్రయః స్వచ్ఛా జీవన్ముక్త విలాసినః. సర్వం చాప్యహ మేవేతి నిశ్చయో యో మహామతే, త మాదాయ విషాదాయ న భూయో జాయతే మతిః. శూన్యం తత్ ప్రకృతి ర్మాయా బ్రహ్మవిజ్ఞానమిత్యపి, శివః పురుష ఈశానో నిత్య మాత్మేతి కథ్యతే [11]

తా:- ఈ సకల జగత్పదార్థములు నేనే. నేను నాశరహితుడను- అనునది మూడవ నిశ్చయము. ఇదియు గూడ మోక్షమునకు కారణమైయున్నది. నా దేహము, ఈ సమస్తజగత్తు, ఆకాశము రీతిగా సదాశూన్యమే అయి యున్నవి. ఈ విధమైన నాల్గవ నిశ్చయము కూడ మోక్షసిద్ధిని కలుగజేయును.... ఇందులో మొదటివాడు బంధమునకు కారణమైన ఆశతో (మనస్సుతో) నున్నవాడు. మిగిలిన ముగ్గురు స్వచ్ఛమైన మనస్సుగలవారు; పరిశుద్ధులు, జ్ఞాన

ప్రకాశముగలవారు, జీవన్ముక్తులు... మహామతీ! ఈ సర్వము నేనే అనునట్టి నిశ్చయజ్ఞానమేదియున్నదో, ఆ జ్ఞానమును పొందినచో, అప్పుడు ఆ బుద్ధి దుఃఖమును ఎన్నడును అనుభవించదు.... బ్రహ్మమును కొందరు శూన్యమనియు, కొందరు ప్రకృతి అనియు, కొందరు మాయ అనియు, కొందరు విజ్ఞానమనియు, కొందరు శివుడనియు, ఈశాను డనియు, కొందరు పురుషుడనియు కొందరు నిత్యమగు ఆత్మ అనియు చెప్పుచున్నారు

మం.శ్లో॥ ద్వైతాద్వైతసముద్భూతైర్జగన్నిర్మాణలీలయా, పరమాత్మమయీశక్తి రద్వైతైవ విజృంభతే. సర్వాతీతపదాలంబీ పరిపూర్ణైకచిన్మయః, నోద్వేగీ నచ తుష్టాత్మా సంసారే నావసీదతి. ప్రాప్తకర్మకరో నిత్యం శత్రుమిత్ర సమానదృక్, ఈహితానీహితై ర్ముక్తో న శోచతి న కాంక్షతి. సర్వస్యాభిమతం వక్తా చోదితః పేశలోక్తిమాన్, ఆశయజ్ఞ శ్చ భూతానాం సంసారేనావసీదతి. పూర్వాం దృష్టి మవష్టభ్య ధ్యేయత్యాగవిలాసినీమ్, జీవన్ముక్తతయా స్వస్థో లోకే విహర విజ్వరః [12]

తా:- అద్వితీయ పరమాత్మరూపిణియగు ఆ చిచ్ఛక్తియే, ద్వైతాద్వైత సంకల్పములతో, జగన్నిర్మాణ లీలతో విజృంభించుచున్నది... సర్వప్రపంచాతీతమగు బ్రహ్మపదమును అలంబనముగా తీసికొని పరిపూర్ణైక చిన్మయ ముగా నుండియు, ఉద్వేగము అనురాగము లేనివాడై బ్రహ్మజ్ఞాని సంసారములో దుఃఖమును పొందడు... ప్రాప్తించిన కర్మను చేయుచు సర్వదా శత్రుమిత్రులయందు సమానదృష్టికలవాడై, ఇష్టానిష్టములను త్యజించి, దేనినిగూడ వాంచించక, శోకించక బ్రహ్మజ్ఞాని సుఖముగానుండును.... ప్రేరణచేసినప్పుడు సర్వులకు హితమును బోధించును. మాట్లాడినయప్పుడు మృదుభాషణముచేయును. సర్వజీవుల అభిప్రాయముననుసరించి ప్రవర్తించును. ఇట్టి బ్రహ్మజ్ఞాని సంసారములో దుఃఖముననుభవించడు... దృశ్యమును త్యజించి, ఆ దృశ్యము ప్రకటమగుటకు పూర్వమే ప్రకాశించు చున్న దృష్టిని ఆశ్రయించి, జీవన్ముక్తుడవై స్వస్థుడవై విగతజ్వరుడవై లోకములో విహరించుము.

మం.శ్లో॥ అన్తస్సంత్యక్త సర్వాశో వీతరాగో వివాసనః, బహి స్సర్వ సమాచారో లోకే విహర విజ్వరః. బహిః కృత్రిమ సంరంభో హృది సంరంభ వర్జితః, కర్తా బహిరకర్తాంతర్లోకే విహర శుద్ధధీః. త్యక్తాహంకృతి రాశ్వస్తమతి రాకాశశోభనః, అగృహీతకళఙ్కాఙ్కో లోకే విహర శుద్ధధీః. ఉదారః పేశలాచార స్సర్వాచారానువృత్తిమాన్, అన్తస్సంగపరిత్యాగీ బహిస్సంసారవా నివ, అంత ర్వైరాగ్య మాదాయ బహిరాశోన్ముఖే హితః. అయంబన్ధు రయం నేతి గణనా లఘుచేతసామ్. ఉదారచరితానాన్తు వసుధైవ కుటుమ్బకమ్. భావా భావవినిర్ముక్తం జరామరణవర్జితమ్, ప్రశాన్తకలనారమ్యం నీరాగం పదమాశ్రయ. ఏషా బ్రాహ్మీ స్థితిః స్వచ్ఛా నిష్కామా విగతామయా, ఆదాయ విహర న్నేవం సంకటేషు విముహ్యతి [13]

తా:- మనస్సులో సర్వాశలను విడిచిపెట్టి, రాగరహితుడవై, వాసనాశూన్యుడవై, తాపరహితుడవై సమస్త బాహ్యవ్యవహారములను ఆచరించుచు ప్రపంచములో సంచరించుము.... పరిశుద్ధ బుద్ధికలవాడవై, బాహ్యముగ కృత్రిమ సంరంభముకలవాడవై, హృదయసంరంభవర్జితుడవై, బాహ్యముగ కర్తగను, ఆన్తరములో అకర్తగను మెలగుచు ప్రపంచములో సంచరించుము.... శుద్ధబుద్ధికలవాడా! అహంకారమును త్యజించి, శాంతచిత్తుడవై, కళంకరహితుడవై ఆకాశమురీతిగా నిర్మలుడవై, ప్రపంచములో సంచరించుము.... ఉదారుడవుగను, సౌమ్యప్రవర్తనగలవాడవుగను, సమస్త సదాచారమును అనుసరించువాడవుగన, లోపల సంగపరిత్యాగివైయుండి బాహ్యముగ సర్వకార్యములు చేయువాడివలెను, లోపల వైరాగ్యము బాహ్యముగ రాగముగలవానిగను లోకములో సంచరించుము.... ఈతడు బంధువు, ఈతడు బంధువుకాడు అని అల్పబుద్ధులు భావించెదరు. ఉదారచరిత్రగల మహాత్ములకు ఈ విశ్వమంతయు తమ కుటుంబము.-- భావాభావములులేనిది, జరామరణములేనిది, ప్రశాంతస్థితితో రమణీయముగానుండునది, రాగరహితమైనది అగు పదమును ఆశ్రయించుము.... ఇయ్యదియే స్వచ్ఛమును, నిష్కామమును, నిరామయమును అగు బ్రహ్మస్థితి. ఈ స్థితిని గ్రహించి సంచరించునతడు సంకటములయందు మోహమునుపొందడు.

మం. శ్లో॥ వైరాగ్యేణాథ శాస్త్రేణ మహత్త్వాది గుణైరపి, యత్సంకల్పహరార్థం తత్ స్వయమేవోన్నయేన్మనః, వైరాగ్యాత్పూర్ణతామేతి మనోనాశదశానుగమ్, ఆశయా రక్తతామేతి శరదీవ సరోఽమలమ్. తమేవ భుక్తి విరసం వ్యాపారౌఘం పునఃపునః, దివసే దివసే కుర్వన్ ప్రాజ్ఞః కస్మాన్నలజ్జతే. చిచ్చైత్యకలితో బన్ధస్తన్ముక్తౌ ముక్తి రుచ్యతే, చిదచైత్యాకిలాత్మేతి సర్వసిద్ధాన్తసంగ్రహః. ఏతం నిశ్చయమాదాయ విలోకయ యథేచ్ఛయా, స్వయమేవాత్మనాత్మాన మానన్దం పదమాప్స్యసి. చిదహం చిదిమే లోకాశ్చిదాశాశ్చిదిమాః ప్రజాః, దృశ్యదర్శననిర్ముక్తః కేవలామలరూపవాన్, నిత్యోదితో నిరాభాసో ద్రష్టా సాక్షీ చిదాత్మకః [14]

తా:- వైరాగ్యముచేతను, శాస్త్రాధ్యయనముచేతను, మంచి సుగుణములచేతను, సంకల్పాతీత వస్తుప్రాప్తి కొరకు స్వయముగనే మనస్సును ఊర్ధ్వముఖముగా చేయవలెను. మనస్సు ఆశావశమై ప్రీతిగలదియగుచున్నది; అప్పుడు నిర్లిప్తస్థితిని చేరుకోలేదు. తపస్సుతో వశమై శరత్కాల సరస్సురీతిగా నిర్మలమగుచున్నది. వైరాగ్యమువలన పరిపూర్ణస్థితిని పొందుచున్నది.-- అనుభవించుటచే రసహీనములైనను, ఆ యా విషయములనే ఆ యా కార్యములనే మరల మరల ప్రతిరోజు చేయుచు బుద్ధిమంతుడు ఎందువలన సిగ్గుపడుటలేదు.... దృగ్దృశ్యసంబంధమే బంధము. మనస్సు, విషయముల సంబంధమే బంధమనియు, వీనియొక్క విడుదలయే మోక్షము అనియు చెప్పబడును. ఈ విధమగు నిశ్చయమునుపొంది ప్రబుద్ధబుద్ధితో స్వయముగా నీ ఆత్మను (నిన్ను) నీవు అపరోక్షముగా చూడుము. అప్పుడు బ్రహ్మానందమునునుభవించగలవు.... నేను చిత్తును, ఈ లోకములుగూడ చిత్ పదార్థమే. ఈ దిక్కులు చిత్తు

ఈ భూతములన్నియు చిద్వస్తువే. నేను దృశ్యము దర్శనము అను భేదములులేనివాడను; నిర్మలుడను, కేవలుడను, నేను ద్రష్టను, సాక్షిని, చిద్రూపుడను: నిరాభాసుడను.

మం.శ్లో॥ చైత్య నిర్ముక్త చిద్రూపం పూర్ణజ్యోతిః స్వరూపకమ్. సంశాన్త సర్వసంవేద్యం సంవిన్మాత్ర మహం మహత్. సంశాన్తసర్వసఙ్కల్పః ప్రశాన్త స్సకలేషణః, నిర్వికల్పపద ఙ్గత్వా స్వస్థో భవ మునీశ్వరేతి; య ఇమాం మహోపనిషదం బ్రాహ్మణో నిత్య మధీతే, అశ్రోత్రియ శ్రోత్రియో భవతి. అనుపనీత ఉపనీతో భవతి. సోఽగ్నిపూతో భవతి, సవాయుపూతో భవతి, స సూర్యపూతో భవతి, స సోమపూతో భవతి. స సత్యపూతో భవతి స సర్వపూతో భవతి, స సర్వైర్దేవైః జ్ఞాతో భవతి, స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి, స సర్వైర్దేవై రనుధ్యాతో భవతి, స సర్వ క్రతుభి రిష్టవాన్ భవతి, గాయత్ర్యాష్షష్టిసహస్రాణి జప్తాని ఫలాని భవంతి, ఇతిహాసపురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి, ప్రణవానా మయుతం జప్తం భవతి, ఆచక్షుషః పంక్తిం పునాతి, ఆసప్తమాన్ పురుష యుగాన్ పునాతి, ఇత్యాహ భగవాన్ హిరణ్యగర్భః జాప్యేవామృతత్వఞ్చ గచ్ఛతీ త్యుపనిషత్ [15] (సామవేదీయ మహోపనిషత్సమాప్తా.)

తా:- నేను దృశ్యవిషయ వినిర్ముక్త చిద్రూపుడను. పరిపూర్ణజ్యోతి స్వరూపుడను. సర్వదృశ్యవస్తువులను పూర్తిగా త్యజించినవాడను. కేవలజ్ఞానస్వరూపుడను.- మునీశ్వరా! సర్వసంకల్పములు పూర్తిగా శాంతించినవాడవును, ఆశలన్నియు నశించినవాడవునయి నిర్వికల్పమగు ఆత్మపదమునుపొంది స్వస్థుడవైయుండుము.- ఏ ముముక్షువు ఈ మహోపనిషత్తును ప్రతినిత్యము అధ్యయనముచేయుచున్నాడో, అతడు అశ్రోత్రియుడయినను శ్రోత్రియుడే అగుచున్నాడు; ఉపనీతుడుకాకపోయినను ఉపనీతుడే అగుచున్నాడు; అతడు అగ్నివలె పవిత్రుడగుచున్నాడు. వాయువువలె పవిత్రుడగుచున్నాడు. సోమమువలె పవిత్రుడగుచున్నాడు. సత్యమువలె పవిత్రుడగుచున్నాడు. అతడు సర్వరీతుల పవిత్రుడగుచున్నాడు; అతడు సకలదేవతలకు పరిచితుడగుచున్నాడు: అతడు సకల తీర్థములలో స్నానము చేసినవాడగుచున్నాడు; అతడు సకలదేవతలచే స్మరింపబడినవాడగుచున్నాడు; అతడు సర్వయజ్ఞములను చేసినవాడగుచున్నాడు. అతడు 60 వేలు గాయత్రీజపమును జపించిన ఫలితమును పొందినవాడగుచున్నాడు; అతడు శత సహస్రములుగానున్న యితిహాసపురాణములను పారాయణము చేసిన ఫలమును పొందుచున్నాడు; అతడు దశసహస్ర ప్రణవ జప ఫలమును పొందుచున్నాడు; అతడు కనుచూపుమేరకు పంక్తిపావనుడగుచున్నాడు; అతడు ముందు 7 తరముల వారిని వెనుక 7 తరములవారిని పవిత్రులను చేయుచున్నాడు. ఈ విధముగా హిరణ్యగర్భ బ్రహ్మ బోధించెను. ఈ యుపనిషత్తుయొక్క పారాయణముతో అమృతత్వము (మోక్షము) ప్రాప్తించును. ఇయ్యది ఉపనిషత్తు. (మహోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 1065 చూడుము.)

(ఈ మహోపనిషత్తు ప్రత్యేకముగా బ్రహ్మచారులగు యువకుల నిమిత్తము చెప్పబడినది. అందువలన కొంతవరకు సుందరస్త్రీలను దూషించుట జరిగినది. స్త్రీలను దూషించుట మహర్షులయొక్క అభిమతముకాదు.--- ముముక్షువులందరికి అన్ని వయస్సులవారికిగూడ ఈ యుపనిషత్తు అమృతపానముగా నున్నది.) (శ్రీ శ్రీ శ్రీ శంకరానందగిరి (గంటిగుంట) స్వాములవారి వ్యాఖ్యానముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాయబడినవి.)

శారీరకోపనిషత్ - 62

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ తత్త్వగ్రామోపాయ సిద్ధం పరతత్త్వ స్వరూపకమ్।
శారీరోపనిషద్వేద్యం శ్రీరామబ్రహ్మ మే గతిః॥

మం.శ్లో॥ఓమ్. అథాతః పృథివ్యాదిమహాభూతానాగ్ం సమవాయగ్ం శరీరం యత్కఠినం సా పృథివీ య ద్ద్రవం తదాపో యదుష్ణం త త్తేజో యత్సఞ్చరతి సవాయు ర్య త్సుషిరం తదా కాశమ్ [1] శ్రోత్రాదీని జ్ఞానేంద్రియాణి శ్రోత్రమాకాశే వాయౌత్వగగ్నౌ చక్షురప్సు జిహ్వా పృథివ్యాం ఘ్రాణ మితి [2]

తా:- పృథివి, జలము, తేజస్సు, వాయువు, ఆకాశము అనెడి పంచమహాభూతముల సంయోగమే ఈ దేహము. ఆ శరీరమునందు కఠినమైనది పృథివి, ద్రవమైనది జలము, ఉష్ణమైనది అగ్ని, సంచరించు స్వభావముకలది వాయువు, ద్వారముకలది ఆకాశము.--- శ్రోత్రాదులు జ్ఞానేంద్రియములు; శ్రోత్రము ఆకాశాంశము, త్వక్కు వాయువుయొక్క అంశము. చక్షువు అగ్ని అంశము. జిహ్వ జలాంశము, ఘ్రాణము భూమి అంశము.

మం.శ్లో॥ఏవ మింద్రియాణాం యథాక్రమేణ శబ్ద స్పర్శ రూప రస గన్ధా శ్చైతే విషయాః పృథివ్యాదిమహాభూతేషు క్రమేణోత్పన్నాః [3] వాక్పాణి పాద పాయూపస్థాఖ్యాని కర్మేంద్రియాణి [4] తేషాం క్రమేణ వచనాదాన గమన విసర్గానన్దా శ్చైతే విషయాః [5] పృథివ్యాది మహాభూతేషు క్రమేణోత్పన్నాః [6] మనోబుద్ధిరహఙ్కార శ్చిత్త మిత్యన్తః కరణ చతుష్టయమ్ [7]

తా:- ఈ రూపమయిన యింద్రియములకు వరుసగా శబ్ద స్పర్శ రూప రస గంధములు విషయములు. ఇవి వరుసగా భూమి మొదలగువానినుండి పుట్టినవి.... నోరు, హస్తము, పాదము, గుదము, ఉపస్థము అను నీయైదును కర్మేంద్రియములు.... కర్మేంద్రియములయొక్క విషయములు క్రమముగా మాటలాడుట, ఇచ్చుట, నడుచుట, జలమల విసర్జనచేయుట, ఆనందించుట అనునవి.... ఇవి క్రమముగా పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము అను నీ పంచభూతములనుండి కల్గినవి.... మనస్సు, బుద్ధి, అహంకారము, చిత్తము అనునివి నాలుగును అంతఃకరణ చతుష్టయ మనబడును.

మం.శ్లో॥ తేషాం క్రమేణ సఙ్కల్ప వికల్పాధ్యవసాయాభిమానావధారణా స్వరూపాశ్చైతే విషయాః [8] మనస్థానం గళాన్తం బుద్ధేర్వదన మహంకారస్య హృదయం చిత్తస్య నాభిరితి [9] అస్థి చర్మనాడీ రోమ మాగ్ంసాశ్చేతి పృథివ్యంశాః [10] మూత్ర శ్లేష్మ రక్త శుక్ల స్వేదా అబంశాః [11] క్షుత్తృష్ణాలస్య మోహ మైథునాన్యగ్నేః [12] ప్రచారణ విలేఖన స్థూలాక్ష్యున్మేష నిమేషాది వాయోః [13] కామ క్రోధ లోభ మోహ భయాన్యాకాశస్య [14] శబ్ద స్పర్శ రూప రస గన్ధాః పృథివీ గుణాః [15] శబ్ద స్పర్శ రూప రసాశ్చాపాం గుణాః [16]

తా:- సంకల్పవికల్పాత్మకమైనది మనస్సు, నిశ్చయాత్మకమైనది బుద్ధి, స్వాభిమానమైనది అహంకారము, అవధారణాత్మకమైనది చిత్తము, అను నీ నాలుగును అంతఃకరణ చతుష్టయముయొక్క కార్యములు.-- మనస్సుయొక్క వాసస్థానము కంఠము, బుద్ధియొక్క నివాసస్థానము వాక్కు, అహంకారముయొక్క వాసస్థానము హృదయము, చిత్తముయొక్క నివాసస్థానము నాభి.- ఎముకలు, చర్మము, నరములు, వెంద్రుకలు, మాంసము ఇవి పృథివియొక్క అంశములు.- మూత్రము, కఫము, రక్తము, శుక్లము, స్వేదము ఇవి జలముయొక్క అంశములు.- ఆకలి, దప్పి, సోమరితనము, మోహము, మైథునము ఇవి అగ్నియొక్క అంశములు.... నడచుట, గీరుట, కనుమూయుట, తెఱచుట మొదలగునవి వాయువుయొక్క అంశములు.... కామము, క్రోధము, లోభము, మోహము, భయము ఇవి ఆకాశముయొక్క అంశములు.... శబ్దము, స్పర్శము, రూపము, రసము, గన్ధను ఇవి అయిదును పృథివియొక్క గుణములు.... శబ్దము, స్పర్శము, రూపము, రసము ఈ నాలుగును జలముయొక్క గుణములు.

మం.శ్లో॥ శబ్ద స్పర్శరూపాణ్యగ్నిగుణాః [17] శబ్ద స్పర్శావితి వాయుగుణౌ [18] శబ్ద ఏక ఆకాశస్య [19] సాత్త్విక రాజస తామస లక్షణాని త్రయో గుణాః [20] అహింసా సత్య మస్తేయ బ్రహ్మచర్యా పరిగ్రహాః అక్రోధో గురుశుశ్రూషా శౌచస్సన్తోష ఆర్జవమ్, అమానిత్వ మదమ్భిత్త్వమాస్తికత్వ మహింసతా, ఏతే సర్వగుణా జ్ఞేయా స్సాత్త్వికస్య విశేషతః [21]

తా:- శబ్దము, స్పర్శము, రూపము ఈ మూడును అగ్నియొక్క గుణములు.— శబ్దము, స్పర్శము ఈ రెండును వాయువుయొక్క గుణములు. శబ్దము, ఈ ఒకటే ఆకాశముయొక్క గుణము.— సాత్త్వికము, రాజసము, తామసము అను నవి మూడును గుణములు.— హింసింపకుండుట. అబద్ధము చెప్పకుండుట, వ్యభిచారము చేయకుండుట. ఇతరుల ద్రవ్యమునందభిలాష లేకుండుట, కోపము లేకుండుట, గురుశుశ్రూష, శౌచము (దేహశుద్ధియు, మనశ్శుద్ధియు), సంతోషము, ఋజుమార్గము, తన్ను పొగడుకొనకుండుట, డంబములేకుండుట, ఆస్తిక్యము (దైవము నందును, వేదశాస్త్రములందును నమ్మిక), పరులకు అపకారము చేయకుండుట, ఇవి యన్నియు ముఖ్యముగా సాత్త్విక ప్రకృతిగలవానియొక్క గుణములని తెలియదగినవి.

మం. శ్లో॥ అహం కర్తాఽస్మ్యహం భోక్తాఽస్మ్యహం వక్తాభిమానవాన్, ఏతే గుణా రాజసస్య ప్రోచ్యన్తే బ్రహ్మవిత్తమైః (22) నిద్రాలస్యే మోహరాగౌ మైథునం చౌర్య మేవచ, ఏతే గుణాస్తామసస్య ప్రోచ్యన్తే బ్రహ్మవాదిభిః (23) ఊర్ధ్వే సాత్త్వికో మధ్యే రాజసోఽధస్తాత్తామస ఇతి (24) సమ్యగ్జ్ఞానగ్ం సాత్త్వికం ధర్మజ్ఞానగ్ం రాజసమ్, తిమిరాన్ధం తామస మితి (25)

తా:- నేను కర్తను, నేను భోక్తను, నేను వాచాలకుడను, నేను అభిమానము కలవాడను అనునివి రాజస ప్రకృతిగల వానియొక్క గుణములని బ్రహ్మవేత్తలచే చెప్పబడుచున్నవి.— నిద్ర, సోమరితనము, మోహము, ఆశ, మైథునము. దొంగతనము ఇవి తామసప్రకృతిగలవానియొక్క గుణములని బ్రహ్మవాదులచే జెప్పబడుచున్నవి.— సత్త్వగుణముకలవాడు ఊర్ధ్వ (స్వర్గాది) లోకములయందును, రాజస గుణములుకలవాడు మధ్య (భూ) లోకమునందును తామసగుణముకలవాడు అధో (నరక) లోకమునందును ఉన్నించుచున్నారు. సమ్యక్ (బ్రహ్మ) జ్ఞానము సాత్త్వికము. ధర్మజ్ఞానము రాజసము, అజ్ఞానమనెడి చీకటి తామసము.

మం. శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్తి స్తురీయ మితిచ చతుర్విధావస్థాః (26) జ్ఞానేంద్రియకర్మేన్ద్రియాన్తః కరణచతుష్టయం చతుర్దశ కరణయుక్తం జాగ్రత్ (27) అన్తఃకరణచతుష్టయైరేవ సంయుక్తః స్వప్నః (28) చిత్తైకకరణా సుషుప్తిః (29) కేవలజీవయుక్తమేవ తురీయ మితి (30) ఉన్మీలిత నిమీలిత మధ్యస్థ జీవపరమాత్మనో ర్మధ్యే జీవాత్మా క్షేత్రజ్ఞ ఇతి విజ్ఞాయతే (31) బుద్ధిః కర్మేన్ద్రియ ప్రాణపంచకై ర్మనసా ధియా, శరీరగ్ం సప్తదశభి స్సూక్ష్మం తల్లింగముచ్యతే (32) మనో బుద్ధిరహంకారః ఖనిలాగ్ని జలాని భూః, ఏతాః ప్రకృతయ స్త్వష్టౌ వికారా షోడశాపరే, శ్రోత్రం త్వక్చక్షుషీ జిహ్వా ఘ్రాణంచైవ తు

పఞ్చమమ్, పాయూపస్థౌ కరౌ పాదౌ వాక్చైవ దశమీ మతాః, శబ్దః స్పర్శశ్చ రూపఞ్చ రసోగన్ధస్తథైవచ, త్రయోవింశతిరేతాని తత్వాని ప్రకృతాని తు, చతుర్వింశతిరవ్యక్తం ప్రధానం పురుషః పర ఇత్యుపనిషత్ (33) (శారీరకోపనిత్సమాప్తా)

తా:- జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, తురీయము అని వ్యవస్థలు నాలుగు విధములు – జ్ఞానేంద్రియము లైదు, కర్మేంద్రియము లైదు, అంతఃకరణములు నాలుగు. ఈ పదునాలుగు ఇంద్రియములతో గూడినది జాగ్రత్తు.– అంతఃకరణములు నాలుగుతోగూడినది స్వప్నము.— ఒక్క చిత్తముతోగూడినది సుషుప్తి.– జీవునితో మాత్రము గూడియుండినది తురీయము.— నేత్రములు తెఱచుకొనియుండువాడు, కనులు మూసికొనుయుండువాడు, కనులు మూయక యు తెరవకయుండువాడు, (అగు నీజాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలయందెల్లనుండినట్టి) జీవాత్మ పరమాత్మలలో జీవాత్మ క్షేత్రజ్ఞుడని చెప్పబడుచున్నాడు.– జ్ఞానేంద్రియము లైదు, కర్మేంద్రియ లైదు , ప్రాణము లైదు మనస్సు, బుద్ధి అను నీ పదునేడింటితోగూడినది సూక్ష్మదేహము. ఇదే లింగదేహమని చెప్పబడుచున్నది — మనస్సు, బుద్ధి, అహంకారము, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి ఇవి ఎనిమిదియు ప్రకృతులు. చెవి. చర్మము, కన్ను, నాలుక, ముక్కు గుదము, ఉపస్థ, చేతులు. కాళ్ళు, వాక్కు, శబ్దము, స్పర్శము, రూపము, రసము, గన్ధము అనునవి పదునైదును తత్త్వములు. (మూలమునందు తత్త్వములు 16 గా చెప్పబడినవి.) మున్ను చెప్పిన ప్రకృతులెనిమిదియును ఈ తత్త్వములు పదునైదునుచేరి ఇరువదిమూడు తత్త్వములు. ఇరువదినాల్గవ తత్త్వము అవ్యక్తమనెడి ప్రధానము. ఈ ప్రధానమునకంటె వేఱైనవాడే (శ్రేష్టుడే) పురుషుడు, ఇట్లని ఉపనిషత్తు. (శారీరకోపనిషత్తు సమాప్తము.) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 1064 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితుల తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషద్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.—— గట్టి సత్యనారాయణగుప్త)

యోగశిఖోపనిషత్ - 63

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ యోగజ్ఞానే యత్పదాప్తి సాధనత్వేన విశ్రుతే।
తత్త్రిపదం బ్రహ్మతత్త్వం స్వమాత్ర మవశిష్యతే॥

తా:- ఏ బ్రహ్మతత్వముయొక్క పదవిపొందుటకు సాధనముగా యోగజ్ఞానము విహితమైనదో, అట్టి పదముకల బ్రహ్మతత్వము స్వమాత్రముగానే మిగులును, అనగా తానే బ్రహ్మ అని భావము.

మం.శ్లో॥ఓమ్. సర్వే జీవా స్సుఖై ర్దుఃఖై ర్మాయాజాలేన వేష్టితాః, తేషాం ముక్తిః కథన్దేవ కృపయా వద శఙ్కర, సర్వసిద్ధికరం మార్గం మాయాజాల నికృన్తనమ్, జన్మ మృత్యు జరా వ్యాధి నాశనం సుఖదం వద. ఇతి హిరణ్యగర్భః పప్రచ్ఛ (1)

తా:- హిరణ్యగర్భుడు శంకరుని ప్రశ్నించెను. "దేవా! జీవులందరును మాయాజాలముచే సుఖములచేతను, దుఃఖములచేతను చుట్టుకొనబడినవారై యున్నారు. వారికి ముక్తి ఎట్లు లభించునో దయచేసి, శంకరా! చెప్పుము. సర్వ సిద్ధికరము, మాయాజాలమును ఛేదించునది, జన్మను మృత్యువు, జర, వ్యాధి, వీదిని నశింపజేయునది, సుఖము నిచ్చు నదియైన మార్గమును చెప్పుము."అని

మం.శ్లో॥స హోవాచ మహేశ్వరః, నానామార్గైస్తు దుష్ప్రాపం కైవల్యం పరమం పదమ్, సిద్ధి మార్గేణ లభతే నాన్యథా పద్మసమ్భవ, పతితా శాస్త్రజాలేషు ప్రజ్ఞయా తేన మోహితాః, స్వాత్మ ప్రకాశరూపం తత్కిం శాస్త్రేణ ప్రకాశ్యతే, నిష్కళం నిర్మలం శాన్తం సర్వాతీతం నిరామయమ్, తదేవ జీవరూపేణ పుణ్యపాపఫలై ర్వృతమ్; బ్రహ్మోవాచ:- పరమాత్మ పదం నిత్యం తత్కథం జీవతాఙ్గతమ్, తత్త్వాతీతం మహాదేవ ప్రసాదా త్కథయేశ్వర. సర్వ భావపదాతీతం జ్ఞానరూపం నిరంజనమ్, వాయువత్ స్ఫురితం స్వస్మిన్ తత్రాహంకృతి రుత్థితా. పఞ్చాత్మక మభూత్పిణ్డం ధాతుబద్ధం గుణాత్మకమ్, సుఖదుఃఖైస్సమాయుక్తం జీవ భావనయా కురు, తేన జీవాభిధా ప్రోక్తా విశుద్ధే పరమాత్మని, కామక్రోధభయంచాపి మోహలోభమదో రజః, జన్మమృత్యుశ్చకార్పణ్యం శోకస్తన్ద్రా క్షుధా తృషా తృష్ణా లజ్జా భయం దుఃఖం విషాదో హర్ష మేవచ, ఏభి ర్దోషై ర్వినిర్ముక్త స్సజీవ శ్శివ ఉచ్యతే (2)

తా:- ఆ మహేశ్వరుడు చెప్పెను - అనేక మార్గములచేనైనను పరమపదమైన కైవల్యము పొందశక్యము కానిది; సిద్ధి మార్గముచే లభించును. కాని మరొక రీతిగా లభించదు. ప్రజ్ఞచే శాస్త్రములందుపడి, దానిచే మోహితులగు చున్నారు. స్వాత్మప్రకాశరూపమైన ఆ పరబ్రహ్మము శాస్త్రముచే ప్రకాశింపచేయబడునా? నిష్కళము, నిర్మలము, శాంతము, సర్వాతీతము, నిరామయము నైన బ్రహ్మమే పుణ్యపాపఫలములతోకూడుకొని జీవరూపముననగును. బ్రహ్మ ప్రశ్నించెను.- "ఓ మహాదేవా! తత్త్వాతీతమైన పరమాత్మపదము నిత్యముకదా, అది జీవుడెట్లయినది? అనుగ్రహించి ఈశ్వరా! చెప్పుము." అని. సర్వభావపదాతీతమైనదీ, జ్ఞానరూపమైనది, నిరంజనమైనది, బ్రహ్మ. అక్కడ దానియందు వాయువువలె అహంకారము బయల్దేరినది. ఆ పిండము (ముద్ద) ధాతుబద్ధమై, గుణాత్మకమైనది, పంచభూతాత్మకమైనది, సుఖదుఃఖములతోకూడినదై జీవభావముకల్గినదయినది. దానితో విశుద్ధమైన పరమాత్మయందు జీవుడను పేరు కల్గినది. కామము, క్రోధము, భయము, మోహము, లోభము, మదము, రజస్సు, జన్మ, మృత్యువు, కార్పణ్యము, శోకము,

అలసత్వము ఆకలి దప్పిక, తృష్ణ, లజ్జ, భయము, దుఃఖము, విషాదము, హర్షము — ఈ దోషములచే విడువబడిన ఆ జీవుడే శివుడనబడును. (మహేశ్వరుడు చెప్పెను)

మం.శ్లో॥తస్మా ద్దోషవినాశార్థముపాయం కథయామితే, జ్ఞానం కేచి ద్వద న్త్యత్ర కేవలం తన్న సిద్ధయే, యోగహీనం కథం జ్ఞానం మోక్ష దమ్భవతీహ భోః యోగోఽపి జ్ఞానహీనస్తు న క్షమో మోక్షకర్మణి, తస్మాద్ జ్ఞానఞ్చ యోగఞ్చ ముముక్షుర్దృఢ మభ్యసేత్, జ్ఞాన స్వరూపమేవాదౌ జ్ఞేయం జ్ఞానైక సాధనమ్ అజ్ఞానం కీదృశం చేతి ప్రవిచార్యం ముముక్షుణా, జ్ఞాతం యేన నిజం రూపం కైవల్యం పరమం పదమ్ (3)

తా:- కావున ఆ దోషనాశనమునకుపాయము చెప్పెదను. కొందరు జ్ఞానము కారణమందురు. కాని అది కేవలము సిద్ధినియ్యజాలదు యోగములేనిజ్ఞానము మోక్షమునెట్లిచ్చునయ్యా? యోగముకూడ జ్ఞానములేకుండా మోక్షము నీయజాలదు కావున మోక్షముగోరువాడు జ్ఞానమును, యోగమును దృఢముగా అభ్యసించవలెను. జ్ఞానమునకొకే సాధనమైన జ్ఞానముయొక్క స్వరూపమేదో ముందుతెలియవలెను. ఆ జ్ఞానమనవేది? అనికూడ ముముక్షువు తెలిసికొనవలెను దానితో పరమపదమైన కైవల్యముయొక్క నిజరూపము తెలియును.

మం.శ్లో॥అనాదోషై ర్వినిర్ముక్తః కామక్రోధ భయాదిభిః, సర్వదోషై ర్వృతో జీవః కథం జ్ఞానేన ముచ్యతే, స్వాత్మరూపం యథా జ్ఞానం పూర్ణం తద్వ్యాపకం తథా, కామక్రోధాది దోషాణాం స్వరూపా న్నాస్తి భిన్నతా, పశ్చాత్తస్య విధిః కిన్ను నిషేధోఽపి కథం భవేత్, వివేకి సర్వదా ముక్త స్సంసార భ్రమవర్జితః, పరిపూర్ణస్వరూపం తత్సత్యం కమల సమ్భవ (4)

తా:- సర్వదోషములతో చుట్టుకొనిపోబడిన జీవుడు ఆ కామ క్రోధ భయాది దోషములచే వినిర్ముక్తుడు జ్ఞానముచే నెట్లగును? స్వాత్మరూపమువలె జ్ఞానమును పూర్ణమైనది, వ్యాపకమైనదియును. కామ క్రోధాది దోషములకు నిజముగా స్వరూపమున భేదములేదు. దానికి విధియేమి? తర్వాత దాని నిషేధమేమి? ఎట్లగును? అనగా - వివేకి ఎప్పుడును ముక్తుడే, సంసారభ్రమమునుండి తప్పుకొన్నవాడే. ఆ బ్రహ్మ పరిపూర్ణస్వరూపమైనది, సత్యమైనదియు.

మం.శ్లో సకలం నిష్కళంచైవ పూర్ణత్వాచ్చ తదేవ హి, కలినా స్ఫూర్తిరూపేణ సంసార భ్రమతాజ్గతమ్, నిష్కలం నిర్మలం సాక్షా త్సకలం గగనోపమమ్, ఉత్పత్తి స్థితి సంహార స్ఫూర్తి జ్ఞాన వివర్జితమ్, ఏతద్రూపం సమాయాత స్స కథం మోహసాగరే, నిమజ్జతి మహాబాహో త్యక్త్వా విద్యాం పునఃపునః, సుఖదుఃఖాది మో హేషు యథా సంసారిణాం

స్థితిః, తథా జ్ఞానీ యథా తిష్ఠే ద్వాసనావాససిత స్తథా, తయోర్నాస్తి విశేషోఽత్ర సమా సంసారభావనా, జ్ఞానంచే దీదృశం జ్ఞాత మజ్ఞానం కీదృశం పునః, జ్ఞాననిష్ఠో విరక్తోఽపి ధర్మజ్ఞో విజితేంద్రియః, వినా దేహేఽపి యోగేన న మోక్షం లభతే విధే, అపక్వాః పరిపక్వాశ్చ దేహినో ద్వివిధాః స్మృతాః, అపక్వా యోగహీనాస్తు పక్వా యోగేన దేహినః [5]

తా:- పూర్ణము కనుక, సకలము, నిష్కళమనునదే. స్ఫూర్తిరూపమైనకలిచే సంసారమున తిరుగుటను పొందినది. నిష్కళము, నిర్మలము, సాక్షాత్సుసకలము, ఆకాశమువంటిది, ఉత్పత్తి, స్థితి, సంహారములయొక్క స్ఫూర్తి జ్ఞానములేనిది; అట్టిది ఈ రూపమునుపొందినదై ఎట్లు మోహసాగరమున మునుగుచున్నది? విద్యను వదలి మాటిమాటికి సంసారమునపడుచున్నది? సంసారులెట్లయితే సుఖదుఃఖాదిమోహములందు ఉందురో, అట్లే జ్ఞాని వాసనావాసితుడై యుండును. వారిద్దరికిని విశేషములేదు. సంసారభావన యిద్దరికిని సమమే. ఇట్టి జ్ఞానము తెలియబడినచో అజ్ఞానమెట్లుండును? జ్ఞాననిష్ఠుడు ధర్మజ్ఞుడు, విజితేంద్రియుడు, విరక్తుడువైనను దేహముండగా యోగములేకుండా మోక్షము పొందలేడు. దేహధారులు - అపక్వులు, పరిపక్వులు అని రెండు విధములు. యోగహీనులు అపక్వులు, యోగము కలవారు పరిపక్వులును.

మం.శ్లో॥సర్వో యోగాగ్నినా దేహో హ్యజడ శ్శోకవర్జితః, జడస్తు పార్థివో జ్ఞేయో హ్యపక్వో దుఃఖదో భవేత్, ధ్యానస్థోఽసౌ తథా ప్యేవ మిన్ద్రియై ర్వివశో భవేత్, తాని గాఢం నియమ్యాపి తథా ప్యన్యైః ప్రబాధ్యతే, శీతోష్ణ సుఖ దుఃఖాద్యై ర్వ్యాధిభి ర్మానసై స్తథా, అన్యై ర్నానావిధై ర్జీవై శ్శస్త్రాగ్ని జలమారుతైః, శరీరం పీడ్యతే తైస్తై శ్చిత్తం సంక్షుభ్యతే తతః, తథా ప్రాణవిపత్తౌతు క్షోభ మాయాతి మారుతః, తతో దుఃఖశతైః వ్యాప్తం చిత్తం క్షుబ్ధం భవేన్నృణామ్, దేహావసాన సమయే చిత్తే య ద్య ద్విభావయేత్, తత్త దేవ భవేజ్జీవ ఇత్యేవం జన్మ కారణమ్, దేహాన్తే కిం భవే జ్జన్మ తన్న జానన్తి మానవాః, తస్మాద్ జ్ఞానంచ వైరాగ్యం జీవస్య కేవలం శ్రమః, పిపీలికా యథా లగ్నా దేహేధ్యానా ద్విముచ్యతే, అసౌ కిం వృశ్చికై ర్దష్టో దేహాన్తే వా కథం సుఖీ [6]

తా:- యోగాగ్నిచే సర్వదేహము శోకవర్జితమై అజడము అగును. పార్థివము (మట్టిమయము) జడము, అపక్వము, దుఃఖమునిచ్చునదియని తెలియవలెను, ధ్యానస్థుడైనను ఇతడు ఇంద్రియములచే అస్వాధీనుడు (వివశుడు) అగును. ఆ ఇంద్రియములను గట్టిగా నియమించినను, నిగ్రహించినను, ఇతరమైనవానిచే బాధింపబడును. శీతోష్ణములు, సుఖదుఃఖాదులు, మానసవ్యాధులు, ఇంకా ఇతరములైన నానావిధ జీవములు, శస్త్రములు, అస్త్రములు, జలము, గాలి,

పీటన్నిటిచేతను బాధింపబడును. వాటిచే శరీరము బాధింపబడును. దానితో మనస్సు క్షోభచెందును. అట్లే ప్రాణాపాయ సమయమున వాయువు క్షోభచెందును. అంతట అనేక దుఃఖములతో వ్యాప్తమై చిత్తము క్షోభపడును. దేహావసాన సమయమున దేహి దేనిని భావించునో, ఆ యా రూపుడే జీవుడగును. ఈ రీతిగా జన్మకారణమున్నది. దేహాన్తమున ఆ జన్మయేమైనది? దానిని మానవులెరుగరు. కావున జ్ఞానము, వైరాగ్యము, జీవునకు కేవలముశ్రమమే. దేహము నంటుకొన్న చీమ ఏదో ఆలోచించుచు శరీరమునుండి జారిపడునట్లు, తేళ్ళచే దష్టుడై ఈ జీవుడు సుఖపడడుగదా! దేహాన్తమున ఎట్లు సుఖపడును ?

మం.శ్లో॥తస్మాన్మూఢా నజానన్తి మిథ్యాతర్కేణ వేష్టితాః, అహంకృతి ర్యథా యస్య నష్టాభవతి తస్య వై, దేహస్త్వపి భవే న్నష్టో వ్యాధయశ్చాస్య కిం పునః, బలాగ్ని శస్త్ర ఘాతాది బాధా కస్య భవిష్యతి, యదా యదా పరిక్షీణా పుష్టాచాహంకృతి ర్భవేత్ తమనేనాస్య సశ్యన్తి ప్రవర్తన్తే రుగాదయః, కారణేన వినా కార్యం న కదాచన విద్యతే, అహఙ్కారం వినా తద్వ ద్దేహే దుఃఖం కథం భవేత్, శరీరేణ జితాస్సర్వే శరీరం యోగిభి ర్జితమ్, తత్కథం కురుతే తేషాం సుఖదుఃఖాదికం ఫలమ్, ఇన్ద్రియాణి మనోబుద్ధిః కామ క్రోధాధికం జితమ్, తేనైవ విజితం సర్వం నాసౌ కేనాపి బాధ్యతే, మహాభూతాని తత్వాని సంహృతాని క్రమేణచ, సప్తధాతుమయో దేహో దగ్ధో యోగాగ్ని నా శనైః, దేవై రపి నలక్ష్యేత యోగదేహో మహాబలః [7]

తా॥ కావున మిథ్యాతర్కముతో నిండినవారై ఎరుగరు. ఎవనికైనా అహంకారమెప్పుడు నశించునో, అతని కప్పుడే దేహముకూడ నశించును. ఇక వ్యాధులు నశించునని చెప్పెడిదేమిటి? బల, అగ్ని, శస్త్రఘాతము మొదలైన బాధ ఎవనికుండును? పుష్టమైన అహంకారమెప్పుడైతే క్షీణించునో, దానితో రోగాలన్నియు నశించును. కారణము లేకుండా కార్యమెప్పును ఉండదుకదా. అట్లే అహంకారములేకుండా దేహమందు దుఃఖమెట్లుండును? జనులందరు శరీరముచే జయింపబడినారు. కాని యోగులచే శరీరము జయింపబడినది. కనుక సుఖదుఃఖాది ఫలమువారికెట్లు కల్గును? ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, కామక్రోధాదికములును జయింపబడినది. వానిచే సర్వము జయింపబడినది. అతడు దేనిచేతను ఇంక బాధింపబడడు. మహాభూతములు, భూతతత్వములును క్రమముగా సంహరింపబడినవి. యోగాగ్నిచే మెల్లగా సప్తధాతుమయమైన దేహము దగ్ధమైనది. మహాబలముకల యోగదేహము దేవతలచేకూడ గుర్తింపబడదు.

మం.శ్లో॥భేదబన్ధవినిర్ముక్తో నానాశక్తిధరః పరః, యథాకాశ స్తథాదేహ ఆకాశా దపి నిర్మలః సూక్ష్మా త్సూక్ష్మతరో దృశ్యః స్థూలాత్స్థూలో జడా జ్జడః, ఇచ్ఛారూపోహి యోగీన్ద్రః స్వతంత్ర స్త్వజరామరః, క్రీడతే త్రిషులోకేషు లీలయా యత్ర కుత్రచిత్, అచిన్త్యశక్తి మాన్ యోగీ నానారూపాణి ధారయేత్, సంహరేచ్చ పునస్తాని స్వేచ్ఛయా విజితేన్ద్రియః,

నాసౌ మరణమాప్నోతి పున ర్యోగబలేన తు, హరేన మృత ఏవాసౌ మృతస్య మరణం కుతః, మరణం యత్ర సర్వేషాం తత్రాసౌ పరిజీవతి, యత్ర జీవతి మూఢస్తు తత్రాసౌ మృత ఏవవై, కర్తవ్యం నైవ తస్యాస్తి కృతే నాసౌ న లిప్యతే, జీవన్ముక్త స్సదా స్వచ్ఛ స్సర్వదోష వివర్జితః [8]

తా:- భేదబంధములులేనిది, నానాశక్తి ధరమునైనది పరాత్మ, దేహము ఆకాశమువలెనుండును. అంతేకాదు ఆకాశముకన్న సు నిర్మలము, సూక్ష్మముకన్న సూక్ష్మము, దృశ్యము, స్థూలముకన్న స్థూలము, జడముకన్న జడము, ఇట్టిరూపుడునైనవాడు యోగీంద్రుడు, స్వతంత్రుడు, అజరామరుడును. ముల్లోకములందును ఎక్కడో ఒకచోట క్రీడించుచుండును. అచింత్యశక్తికల యోగి నానారూపములను ధరించును. విజితేంద్రియుడై స్వేచ్ఛగా వాటిని ఉప సంహరించుకోగలడు. యోగబలముచే ఇతడు మరణముపొందడు. ఇతడు హరునిచేమృతుడు కనుక, మృతునికి మరల మరణమెట్లుండును? అందరికిని ఎక్కడ మరణమో అక్కడ నితడు జీవించును. మూఢుడెక్కడ జీవించియుండునో అక్కడ ఇతడు మృతుడైయుండును. అతనికి కర్తవ్యములేదు. చేసినదానిచే అతడు లిప్తుడుకాడు. జీవన్ముక్తుడై, ఎల్లప్పుడు స్వచ్ఛుడై సర్వదోషవివర్జితుడై యుండును.

మం.శ్లో॥ విరక్తా జ్ఞానిన శ్చాన్యే దేహేన విజితా స్సదా, తే కథం యోగిభిస్తుల్యా మాంసపిణ్డాః కుదేహినః, దేహాన్తే జ్ఞానిభిః పుణ్యా త్పాపాచ్చ ఫల మాప్యతే, ఈదృశస్తు భవే త్తత్తు ద్భుక్త్వా జ్ఞానీ పునర్భవేత్, పశ్చాత్పుణ్యేన లభతే సిద్ధేన సహ సంగతిమ్, తత స్సిద్ధస్య కృపయా యోగీ భవతి నాన్యథా, తతో నశ్యతి సంసారో నాన్యథా శివభాషితమ్, యోగేన రహితం జ్ఞానం న మోక్షాయ భవే ద్విధే, జ్ఞానేనైవ వినా యోగో న సిధ్యతి కదాచన, జన్మాన్తరైశ్చ బహుభి ర్యోగో జ్ఞానేన లభ్యతే, జ్ఞానం తు జన్మనైకేన యోగాదేవ ప్రజాయతే [9]

తా:- విరక్తులైన మరికొందరు జ్ఞానులు దేహముచే జయింపబడినారు. మాంసపుముద్దలుగా, కుత్సితమైన దేహముకల వీరు యోగులతో తుల్యులెట్లుకాగలరు? జ్ఞానులచే దేహాంతమున పుణ్యమువలన, పాపమువలనను ఫలము పొందబడుచున్నది. ఇటువంటివారైన వారు ఆ యా కర్మఫలముననుభవించి, మరల జ్ఞాని యెట్లుకాగలడు? తరువాత పుణ్యముచే సిద్ధునితో సాంగత్యము లభించును. అప్పుడు సిద్ధునియొక్క దయచే యోగియగును. లేనిచో కాదు. అంతట సంసారము నశించును. లేనిచోకాదు. ఇది శివభాషితము. ఓ బ్రహ్మదేవుడా! యోగములేకుండా జ్ఞానము మోక్షము నియ్యదు. జ్ఞానములేకుండా యోగమును సిద్ధించదు. అనేక జన్మలచే జ్ఞానముచే యోగము లభించును. యోగమువలన ఒక్క జన్మలోనే జ్ఞానము కల్గును.

మం.శ్లో॥తస్మా ద్యోగా త్పరో నాస్తి యోగమార్గస్తు మోక్షదః, ప్రవిచార్య చిరం జ్ఞానం ముక్తోఽహ మితి మన్యతే, కి మసౌ మననా దేవ ముక్తో భవతి తత్క్షణాత్, పశ్చాజ్జన్మాన్తర శతై ర్యోగా దేవ విముచ్యతే, న తథా భవతో యోగా జ్జన్మమృత్యూ పునః పునః, ప్రాణాపాన సమా యోగశ్చన్ద్రసూర్యైకతాభవేత్, సప్తధాతుమయ న్దేహ మగ్నినా రఞ్జయేద్ధ్రువమ్, వ్యాధయ స్తస్య నశ్యంతి భేదఖాతాదికా స్తథా, తదసౌ పరమాకాశరూపో దేహ్యవతిష్ఠతి, కిం పున ర్బహునో క్తేన మరణం నాస్తి తస్య వై, దేహీవ ద్దృశ్యతే లోకే దగ్ధకర్పూర వత్ స్వయమ్, చిత్తం ప్రాణేన సమ్బద్ధం సర్వజీవేషు సంస్థితమ్, రజ్జ్వాయద్వ త్సు సమ్బద్ధః పక్షీ తద్వదిదం మనః, నానావిధై ర్విచారైస్తు న బాధ్యం జాయతే మనః[10]

తా:- కావున యోగముకన్న గొప్పదిలేదు. యోగమార్గము మోక్షప్రదమైనది. చిరకాలము జ్ఞానమును విచారణచేసి నేను ముక్తుడనై తినని తలంచును. మననముచేసినంతమాత్రాన తత్ క్షణమే ముక్తుడగునా? తరువాత ఎన్నో జన్మలచే యోగమువలననే ముక్తుడగును. ఆ రీతిగా యోగమువలన తిరిగి తిరిగి జనన మరణములు సంభవింపవు. ప్రాణాపానముల కలయిక సూర్యచంద్రుల యైక్యమువంటిది, సప్తధాతుమయమైన దేహమును అగ్నిచే రంజింపజేయ వలెను. అతనికి వ్యాధులు? భేదఖాతములు మున్నగునవి నశించును. కాన ఇతడు పరమాకాశరూపుడై దేహిగా నిలుచును. పలుమాటలేల? అతనికి మరణములేదు. దగ్ధకర్పూరమువలె లోకమున దేహివలె కనబడును. ప్రాణముతో సంబంధించిన చిత్తము సర్వజీవులయందు ఉన్నది. త్రాటిచే కట్టబడిన పక్షివలె ఈ మనస్సుండును. నానావిధ విచారముంచేతను మనస్సు బాధింపబడదు.

మం.శ్లో॥తస్మా త్తస్య జయోపాయః ప్రాణ ఏవహి నాన్యథా, తర్కై ర్జల్పై శ్శాస్త్రజాలైర్యుక్తిభి ర్మన్త్ర భేషజైః, న వశో జాయతే ప్రాణ స్సిద్ధ్యుపాయం వినా విధే, ఉపాయం తమ విజ్ఞాయ యోగమార్గే ప్రవర్తతే, ఖణ్డ జ్ఞానేన సహసా జాయతే క్లేశవత్తరః యోఽజిత్వా పవనం మోహాద్యోగ మిచ్ఛతి యోగినామ్, సోఽపక్వం కుమ్భమారుహ్య సాగరం తర్తు మిచ్ఛతి, యస్య ప్రాణో విలీనోప్యఽన్త స్సాధకే జీవితే సతి, పిణ్డో న పతిత స్తస్య చిత్తం దోషైః ప్రబాధ్యతే, శుద్ధే చేతసి తస్యైవ స్వాత్మజ్ఞానం ప్రకాశతే, తస్మాద్జ్ఞానం భవే ద్యోగా జ్జన్మ నై కేన పద్మజ, తస్మాద్యోగం తమేవాదౌ సాధకో నిత్య మభ్యసేత్, ముముక్షుభిః ప్రాణజయః కర్తవ్యో మోక్షహేతవే, యోగాత్పరతరం పుణ్యం యోగా త్పరతరం శివమ్, యోగాత్పరతరం సూక్ష్మం యోగాత్పరతరం న హి [11]

తా:- కావున, దాని జయించు నుపాయము ప్రాణమే. మరొక రీతిగాకాదు. తర్కములచేతను, మాటలచేతను శాస్త్రజాలములచేతను, యుక్తులచేతను, మంత్రములచేతను, ఔషధములచేతను, సిద్ధ్యుపాయమువినా ప్రాణము వశము కాదు. ఆ ఉపాయము నెరుగక యోగమార్గమున ప్రవర్తించుచున్నాడు. ఖండజ్ఞానముచే ఎక్కువ క్లేశముకల్గును. ఎవడైతే వాయువును జయింపక, అజ్ఞానమువలన యోగులయొక్క యోగమును కోరునో అతడు కాల్చని (పచ్చి) కుండ నెక్కి సాగరము నీదుటకు కోరును. ఎవనియొక్క ప్రాణము సాధకుడు జీవించియుండగా లీనమగునో, వారియొక్క పిండము పడలేదు. చిత్తము దోషములచే బాధింపబడును. వానియొక్క పరిశుద్ధమైన చిత్తమందు స్వాత్మజ్ఞానము ప్రకాశించును. కావున యోగమువలన ఒక్క జన్మలోనే జ్ఞానముకల్గును. కాన ఆ యోగమునే సాధకుడు ముందుగా నిత్యము అభ్యసించవలెను. ముముక్షువులచే మోక్షమునకై ప్రాణజయము కర్తవ్యము. యోగముకన్న పరమైన పుణ్యము, యోగముకన్న పరమైన శివము, సూక్ష్మము, యోగముకన్న గొప్పదియులేదు.

మం.శ్లో॥ యోఽపానప్రాణయోరైక్యం స్వరజో రేతసో స్తథా, సూర్యాచంద్రమసోర్యోగో జీవాత్మ పరమాత్మనోః, ఏవన్తు ద్వన్ద్వజాలస్య సంయోగో యోగ ఉచ్యతే, అథ యోగ శిఖాం వక్ష్యే సర్వజ్ఞానేషు చోత్తమామ్, యదాఽనుధ్యాయతే మన్త్రం గాత్రకమ్పోఽథ జాయతే. ఆసనం పద్మకం బధ్వా యచ్చాన్య దపి రోచతే, నాసాగ్రే దృష్టిమారోప్య హస్త పాదౌచ సంయతౌ, మన స్సర్వత్ర సంగృహ్య ఓఙ్కారం తత్ర చిన్తయేత్, ధ్యాయతే సతతం ప్రాజ్ఞో హృత్కృత్వా పరమేశ్వరమ్ [12]

తా:- ప్రాణాపానములకు, రజోరేతస్సులకు, సూర్యచంద్రులకు, జీవాత్మ పరమాత్మలకు - ఇట్లు ద్వంద జాలముయొక్క సంయోగమే యోగమనబడును. ఇక సర్వజ్ఞానములందును ఉత్తమమైన యోగశిఖను చెప్పెదను. మంత్రమును ధ్యానించువానికి గాత్రకంపము కల్గును. పద్మాసనము వేసికొనిగాని, లేదా ఏది తనకిష్టమో ఆ ఆసనము వేసికొని, నాసాగ్రమున దృష్టినారోపించి, కాలుచేతులు కట్టికొని, అన్నిచోట్లనుండి మనస్సు నిగ్రహించుకొని, ఓంకార మును చింతింపవలెను. ప్రాజ్ఞుడు పరమేశ్వరుని ఎల్లప్పుడును ధ్యానించును.

మం.శ్లో॥ ఏకస్తమ్భే నవద్వారే త్రిస్థూణే పఞ్చదైవతే, ఈదృశేతు శరీరేవా మతిమాన్నోపలక్ష యేత్, ఆదిత్యమండలాకారం రశ్మిజ్వాలా సమాకులమ్, తస్య మధ్యగతం వహ్నిం జ్వాలయే ద్దీపవర్తివత్, దీపశిఖాతు యా మాత్రా సా మాత్రా పరమేశ్వరే, భిన్దన్తి యోగిన స్సూర్యం యోగాభ్యాసేన వై పునః [13]

తా:- ఒక్క స్తంభము, నవద్వారములు, త్రిస్థూణములు, పంచదైవతలుకల ఇట్టి శరీరమందుకాని, స్తంభమందుకాని బుద్ధిమంతుడు, లక్ష్యమునుంచదు. ఆదిత్యమండలాకారమైన, రశ్మిజ్వాలలతో వ్యాకులమైన, వానికి మధ్యగతమైన వహ్నిని దీపపువత్తినివలె ప్రజ్వలింపజేయవలెను. దీపశిఖ ఏమాత్రమో పరమేశ్వరునందును అంత మాత్రమే యుండును. యోగులు యోగాభ్యాసముచే సూర్యుని భేదింతురు.

మం.శ్లో॥ద్వితీయగ్ం సుషుమ్నాద్వారం పరిశుభ్రగ్ం సమర్పితమ్, కపాలసంపుటం పీత్వా తతః పశ్యతి తత్పదమ్, అథ తద్ధ్యాయతే జన్తు రాలస్యాచ్చ ప్రమాదతః, యది త్రికాల మాగచ్ఛే త్సగచ్ఛే త్పుణ్యసమ్పదమ్, పుణ్యమేత త్సమాసాద్య సంక్షిప్య కథితం మయా, లబ్ధయోగోఽథబుధ్యేత ప్రసన్నం పరమేశ్వరమ్, జన్మాన్తరసహస్రేషు యదా క్షీణస్తు కిల్బిషమ్, తదా పశ్యతి యోగేన సంసారోచ్ఛేదనం మహత్, అధునా సమ్ప్రవక్ష్యామి యోగాభ్యాసస్య లక్షణమ్, మరుజ్జయో యస్యసిద్ధ స్సేవయే త్తద్గురుం సదా, గురువక్త్ర ప్రసాదేన కుర్యాత్ప్రాణజయం బుధః, వితస్తిప్రమితం దైర్ఘ్యం చతురంగుల విస్తృతమ్, మృదులం ధవళం ప్రోక్తం వేష్టనామ్బరలక్షణమ్, నిరుద్ధ్యమారుతం గాఢం శక్తిచాలన యుక్తితః, అష్టధా కుండలీభూతా మృజ్వీం కుర్యాత్తు కుండలీమ్ [14]

తా:- రెండవది పరిశుభ్రమైన సుషుమ్నాద్వారము సమర్పించబడినది. కపాలసంపుటమును పానముచేసి, తరువాత ఆ పరమపదమును చూచును. తర్వాత జీవి అలసత్వమువలన, ప్రమాదమువలనను దానిని ధ్యానించును. మూడు కాలములయందును అదికల్గునో అతడు పుణ్య సంపదనుపొందును. ఈ పుణ్యమునుపొంది, నాచే సంక్షేపించి చెప్పబడినది. యోగమును పొందినవాడు, ప్రసన్నుడైన పరమేశ్వరుని తెలిసికొనును. అనేక జన్మల తరువాత ఎప్పుడైతే పాపము నశించునో అప్పుడు యోగముచే సంసారోచ్ఛేదనమును చూచును. ఇప్పుడు యోగాభ్యాసముయొక్క లక్షణము చెప్పుచున్నాను. ఎవనికి వాయుజయము సిద్ధించునో వాడు గురువు నెల్లప్పుడును సేవించవలెను. గురుముఖతః నేర్చి, వారి అనుగ్రహమున ప్రాణజయముచేయవలెను. వేష్టనముచేయు వస్త్రము నాలుగంగుళములు వెడల్పు, పంద్రెండంగుళముల పొడవు ఉంచవలెను. మెత్తగాను, తెల్లగాను ఉండవలెను. శక్తిచే చాలనము, యుక్తిచేయుచు వాయువును దృఢముగా నిరోధించవలెను. ఋజువై చుట్టుకొనియున్న కుండలిని ఎన్మిది విధములుగా చేయవలెను.

మం.శ్లో॥పాయో రాకుఞ్చనం కుర్యా త్కుండలీం చాలయే త్తదా, మృత్యువక్త్రగత స్యాపి తస్య మృత్యుభయం కుతః, ఏతదేవ పరం గుహ్యం కథితస్తు మయా తవ, వజ్రాసనగతో నిత్య మూర్ధ్వాకుఞ్చనమభ్యసేత్, వాయునా జ్వలితో వహ్నిః కుండలీ మనిశం దహేత్, సన్తప్తా సాగ్నినా జీవశక్తి స్త్రైలోక్యమోహినీ, ప్రవిశేచ్చంద్రఖండేతు సుషుమ్నా వదనాన్తరే

వాయునా వహ్నినా సార్థం బ్రహ్మగ్రన్థిం భినత్తిసా, విష్ణుగ్రన్థిం తతో భిత్వా రుద్రగ్రన్థౌచ తిష్ఠతి, తతస్తు కుమ్భకై ర్గాఢం పూరయిత్వా పునః పునః, అథాఽభ్యసే త్సూర్యభేద ముజ్జాయీం చాపిశీతలీమ్, భస్త్రిఞ్చ సహితో నామ స్యాచ్చతుష్టయ కుమ్భకః, బన్ధత్రయేణ సంయుక్తః కేవలప్రాప్తికారకః, అథాస్య లక్షణం సమ్యక్కథయామి సమాసతః [15]

తా:- పాయువుయొక్క ఆకుంచనముచేసి, అప్పుడు కుండలిని చలింపచేయవలెను. వానికి మృత్యువక్త్రిగతుడైనను మృత్యుభయము ఎట్లుకల్గును? ఇదే పరమ రహస్యము. నీకు చెప్పబడినది. వజ్రాసనమునుండి నిత్యము ఊర్ధ్వాకుంచనము నభ్యసించవలెను. వాయువుచే ప్రజ్వలింపజేయబడిన వహ్ని కుండలి నెల్లప్పుడును దహించును. అగ్నిచే సంతప్తమైన ఆ జీవశక్తి త్రైలోక్యమోహిని. సుషుమ్నావదనాంతరమున చంద్రఖండనమున ప్రవేశించును. అది వాయువుచే అగ్నితోసహా బ్రహ్మగ్రన్థిని భేదించును. తరువాత విష్ణుగ్రంథిని భేదించి, రుద్రగ్రంథియందుండును. తరువాత కుంభకములచే గాఢముగా మాటిమాటికి పూరించి, ఇక సూర్యభేదమును, ఉజ్జాయిని, శీతలిని అభ్యసించవలెను. భస్త్రి; అంచసహితమై నాలుగు కుంభకములగును. బంధత్రయముతోకూడి కేవలప్రాప్తికి కారకమగును. ఇక దీని లక్షమును సంక్షేపముగా బాగుగా చెప్పుదును.

మం.శ్లో॥ ఏకాకినా సముపగమ్య వివిక్తదేశం ప్రాణాదిరూప మమృతం పరమార్థ తత్త్వం లఘ్వాశినా ధృతిమతా పరిభావితవ్యం సంసారరోగహర మౌషధ మద్వితీయమ్. సూర్యనాడ్యా సమాకృష్య వాయు మభ్యాసయోగినా, విధివత్కుమ్భకం కృత్వా రేచయే చ్ఛీతరశ్మినా, ఉదరే బహురోగఘ్నం క్రిమిదోషం నిహంతిచ, ముహుర్ముహు రిదం కార్యం సూర్యభేద ముదాహృతమ్, నాడీభ్యాం వాయు మాకృష్య కుండల్యాః పార్శ్వయోః క్షిపేత్, ధారయే దుదరే పశ్చా ద్రేచయే దిడయా సుధీః, కణ్ఠే కఫాదిదోషఘ్నం శరీరాగ్ని వివర్ధనమ్, నాడీ జలాపహం ధాతుగతదోషవినాశనమ్, గచ్ఛత స్తిష్ఠతః కార్య ముజ్జాయాఖ్యన్తు కుమ్భకమ్ [16]

తా:- జనులులేని రహస్య ప్రదేశమునకు ఒక్కడేవెళ్ళి, లఘుభోజియై ధైర్యముకల్గినవానిచే ప్రాణాది రూపమైన అమృతమయమైన, పరమార్థతత్త్వము, సంసార రోగహరమైన, అద్వితీయమైన ఔషధము సేవింపదగినది. అభ్యాసముచేయు యోగి సూర్యనాడిచే వాయువును పీల్చి, యథావిధిగా కుంభకమునుచేసి, చంద్రనాడి ద్వారా రేచనము చేయవలెను. ఇది ఉదరమందు బహురోగములను పోగొట్టునది, క్రిమి దోషమును పోగొట్టునదియు. ఇది మాటిమాటికి చేసిన సూర్యభేదమనబడును. నాడులు రెండిచేతను వాయువును పీల్చి కుండలినియొక్క ప్రక్కలందుంచవలెను. ఉదర

మందు ధారణచేయవలెను. తరువాత ఇడానాడిచే బుద్ధిమంతుడు రేచనముచేయదగును. కంఠమందు, కఫాదిదోషమును పోగొట్టును. శరీరాగ్నిని వృద్ధిపరచును. నాడీజలమును పోగొట్టునది. ధాతుగతదోషమును నాశనముచేయునది. నడచుచు, నిలబడియుండియు ఉజ్జాయమను కుంభకము చేయవలెను.

మం.శ్లో॥ముఖేన వాయుం సఙ్గృహ్య ఘ్రాణరన్ధ్రేణ రేచయేత్, శీతలీకరణం చేదం హన్తి పిత్తం క్షుధాం తృషమ్, స్తనయో రథ భస్త్రేవా లోహకారస్య వేగతః, రేచయే త్పూరయే ద్వాయు మాశ్రమం దేహగన్ధియా, యథా శ్రమో భవే ద్దేహే తథా సూర్యేణ పూరయేత్, కణ్ఠసంకోచనం కృత్వా పునశ్చన్ద్రేణ రేచయేత్, వాతపిత్త శ్లేష్మహరం శరీరాగ్ని వివర్ధనమ్, కుణ్డలీబోధకం వక్త్రదోషఘ్నం శుభదం సుఖమ్, బ్రహ్మనాడీ ముఖాన్తస్థ కఫాద్యర్గళనాశనమ్, సమ్యగ్బన్ధ సముద్భూతం గ్రన్థిత్రయ విభేదకమ్, విశేషేణైవ కర్తవ్యం భస్త్రాఖ్యం కుమ్భకం త్విదమ్, బన్ధత్రయ మథేదానీం ప్రవక్ష్యామి యథాక్రమమ్ [17]

తా:- నోటితో వాయువును సంగ్రహించి, ముక్కురంధ్రముతో విడువవలెను. ఇది శీతలీకరణమనబడును. ఇది ఆకలిని, పైత్యమును, దాహమును పోగొట్టును. స్తనములందు లోహకారుడు తిత్తి నూదువట్లుగా, వేగముగా పూరించవలెను. రేచనము చేయవలెను. ఇట్లు శ్రమకల్గునంతదనుక చేయదగినది. దేహమందు శ్రమకల్గునట్లుగా సూర్యనాడిచే పూరించవలెను. కంఠసంకోచనముచేసి, తిరిగి చంద్రనాడిచే రేచనముచేయవలెను. వాతపిత్తశ్లేష్మములను హరించునది, శరీరాగ్నిని వృద్ధిచేయునది, కుండలిని ప్రబోధించునది, వక్త్రదోషమును పోగొట్టునది, శుభమునిచ్చునది, సుఖమైనది. బ్రహ్మనాడీముఖ, అంతస్థమైన కఫాది అర్గళముల నాశనముచేయునది. బాగుగా బంధముచేయుటవలన కల్గినది, గ్రంథిత్రయమును భేదించునది, భస్త్రమను పేరుగల ఈ కుంభకము విశేషముగా చేయదగినది. ఇక ఇప్పుడు బంధత్రయమును యథాక్రమముగా చెప్పుచున్నాను.

మం.శ్లో॥నిత్యం కృతేన తేనాసౌ వాయోర్జయ మవాప్నుయాత్, చతుర్ణా మపి భేదానాం కుమ్భకే సముపస్థితే, బన్ధత్రయమిదం కార్యం వక్ష్యమాణం మయా హి తత్, ప్రథమో మూలబన్ధస్తు ద్వితీయోడ్డీయణాభిధః, జాలంధర స్తృతీయస్తు లక్షణం కథయా మ్యహమ్, గుదం పార్ష్ణ్యాతు సంపీడ్య వాయు మాకుఞ్చయే ద్బలాత్, వారం వారం యథా చోర్ధ్వం సమాయాతి సమీరణః, ప్రాణపానౌ నాదబిన్దూ మూలబన్ధేన చైకతామ్, గత్వా యోగస్య సంసిద్ధిం యచ్ఛతో వాత్ర సంశయః, కుమ్భకాన్తే రేచకాదౌ కర్తవ్య స్తూడ్డియాణకః, బన్ధో యేన సుషుమ్నాయాం ప్రాణ స్తూడ్డీయతే యతః, తస్మాదుడ్డీయణాఖ్యోఽయం యోగిభిః

సముదాహృతః, ఉడ్డీయాణన్తు సహజం గురుణా కథితం సదా, అభ్యసేత్తదతన్ద్రిస్తు వృద్ధోఽపి తరుణో భవేత్ [18]

తా:- అది నిత్యము చేసినందున వాయువుయొక్క జయమునుపొందును. నాల్గు రకములలోను కుంభకము సిద్ధించిన తరువాత ఈ బంధత్రయము, నే చెప్పబోవునది చేయవలెను. అవేవియన:- 1. మూలబంధము, 2. ఉడ్డీయాణము, 3. జాలంధరము. వాటి లక్షణమును చెప్పుదును. గుదము మడమతోనొక్కి బలముకొలఁది వాయువు నాకుంచనము చేయవలెను. వాయువు పైకి వచ్చునట్లుగా మాటి మాటికి చేయవలెను. ప్రాణాపానములు, నాదబిందువులును మూలబంధముతో నేకమయి, యోగసిద్ధినిపొందును. సంశయములేదు కుంభకాంతమున రేచకాదియందు ఉడ్డీయాణబంధము చేయదగినది. దేనిచే సుషుమ్న యందు ప్రాణము పైకి లేచునో, అందువలన దానిపేరు ఉడ్డీయాణమని వచ్చినది. ఇది సహజముగా గురువుచే చెప్పినదాని నభ్యసించినయెడల, అలసత్వములేకయున్న వృద్ధుడుకూడ యువకుడగును.

మం.శ్లో॥నాభేరూర్ధ్వ మధశ్చాపి ప్రాణం కుర్యాత్ప్రయత్నతః షణ్మాస మభ్యసేన్మృత్యుం జయత్యేవ నసంశయః, పూరకాన్తేతు కర్తవ్యో బన్ధో జాలన్ధరాభిధః, కంఠసంకోచరూపో ఽసౌ వాయుమార్గనిరోధకః, కణ్ఠమాకుంచ్య హృదయే స్థాపయే ద్దృఢమిచ్ఛయా, బన్ధో జాలన్ధరాఖ్యోయ మమృతాప్యాయ కారకః అధస్తాత్కుఞ్చనేనాశు కణ్ఠసఙ్కోచనే కృతే, మధ్యే పశ్చిమతానేన స్యాత్ప్రాణో బ్రహ్మనాడిగః, వజ్రాసనస్థితో యోగీ చాలయిత్వాతు కుణ్డలీమ్, కుర్యాదనన్తరతో భస్త్రీం కుణ్డలీ మాశు బోధయేత్, భిద్యన్తే గ్రన్థయో వంశే తప్త లోహ శలాకయా, తథైవ పృష్ఠవంశస్స్యాద్గ్రన్థిభేదస్తు వాయునా, పిపీలికాయాం లగ్నాయాం కణ్డూస్తత్ర ప్రవర్తతే, సుషుమ్నాయాం తథాభ్యాసా త్సతతం వాయునా భవేత్ [19]

తా:- నాభికి పైన క్రిందను ప్రయత్నముతో ప్రాణమునుంచవలెను. ఆరు మాసములభ్యసించిన మృత్యువును జయించును. సంశయములేదు. పూరకాంతమందు జాలంధరబంధము చేయవలెను. ఇది కంఠసంకోచరూపమైనది. వాయుమార్గమును విరోధించును. కంఠమును ఆకుంచనముచేసి, హృదయమందు దృఢముగా స్థాపించవలెను. ఇది జాలంధరమను పేరుకలది, అమృతాప్యాయమును చేయునది. క్రిందికి కుంచించి, వెంటనే కంఠమును సంకోచించి, మధ్యమందు పశ్చిమతానముచే ప్రాణము బ్రహ్మనాడిసిపొందును. యోగి వజ్రాసనమున ఉండి, కుండలిని కదిపి, భస్త్రిమధ్యలో కుండలిని లేపవలెను. కాల్చిన ఇనుప ఊచతో బ్రద్దలుకొట్టగా వెదురుకణుపులు పగిలినట్లు వెన్ను పూస గ్రంథులు గాలిచే భేదించును. చీమ తగిలియున్న, అక్కడ దురదకల్గును. ఆ రీతిగా సుషుమ్నయందభ్యాసము చేసినందున గాలిచే ఎప్పుడును దురద కల్గినట్లగును.

మం.శ్లో॥ రుద్రగ్రన్థిం తతో భిత్త్వా తతో యాతి శివాత్మకమ్, చన్ద్రసూర్యౌ సమౌ కృత్వా తయోర్యోగః ప్రవర్తతే, గుణత్రయ మతీతం స్యాత్ గ్రన్థిత్రయవిభేదనాత్, శివశక్తి సమాయోగే జాయతే పరమాస్థితిః, యథాకరీ కరేణైవ పానీయం ప్రపిబేత్సదా, సుషుమ్నా వజ్రనాళేన పవమానం గ్రసేత్తథా, వజ్రదణ్డసముద్భూతా మణయశ్చైకవింశతిః, సుషుమ్నాయాం స్థితా స్సర్వే సూత్రే మణిగణా ఇవ [20]

తా:- రుద్రగ్రంథిని భేదించి శివాత్మకత్వమును పొందును. చంద్రసూర్యనాడులను సమముగా చేయగా వాటికి యోగముకల్గును. గ్రంథిత్రయమును భేదించినందున గుణత్రయమతీతమగును. శివ - శక్తుల సమాయోగమున పరమమైన స్థితికల్గును. ఏనుగు తొండముతో నీరుత్రాగునట్లు, సుషుమ్నానాడి వజ్రనాళముతో వాయువును త్రాగును. వజ్రదండమునుండి పుట్టిన మణులు ఇరువదొకటి. అవన్నియు సుషుమ్నయందు దారమున గ్రుచ్చినమణులవలె ఉన్నవి.

మం.శ్లో॥ మోక్షమార్గే ప్రతిష్ఠానా సుషుమ్నా విశ్వరూపిణీ, యథైవ నిశ్చితః కాలశ్చన్ద్ర సూర్య నిబన్ధనాత్, ఆపూర్య కుమ్భితో వాయు ర్బహిర్నో యాతి సాధకే, పునఃపున స్తద్వదేవ పశ్చిమద్వారలక్షణమ్, పూరితస్తు సతద్ద్వారై రీషత్కుమ్భకతాం గతః, ప్రవిశేత్సర్వగాత్రేషు వాయుః పశ్చిమమార్గకః, రేచితః క్షీణతాం యాతి పూరితః పోషయేత్తతః. యత్రైవ జాతం సకళేబరం మన స్తత్రైవ లీనం కురుతే సయోగాత్, స ఏవ ముక్తో నిరహంకృతి స్సుఖీ మూఢా నజానన్తి హి పిణ్డపాతినః, చిత్తం వినష్టం యది భాసితం స్యాత్తత్ర ప్రతీతో మరుతోఽపి నాశః, నచేద్యది స్యాన్నతు తస్య శాస్త్రం నాత్మప్రతీతి ర్న గురు ర్న మోక్షః [21]

తా:- విశ్వరూపిణియైన సుషుమ్న మోక్షమార్గమున ప్రతిష్ఠితమైనది. చంద్రసూర్యబంధనమువలన కాలమాగిపోవునటుల, పూరించి, కుంభితమైన వాయువు సాధకునందు వెలుపలికిపోదు. మరల మరల అట్లై పశ్చిమ ద్వారలక్షణముగా పూరించబడిన వాయువు ఆ ద్వారములచే కొద్దిగా కుంభకత్వమును పొందును. వాయువు పశ్చిమమార్గము కలదై అన్ని అవయవములందును ప్రవేశించును. రేచితమై క్షీణించును; పూరితమై పెరుగును. కళేబరముతోకూడిన మనస్సు ఎక్కడ పుట్టెనో, అక్కడనే ఆయోగి యోగముచే లీనముచేయును. అతడే నిరహంకారుడగు ముక్తుడు. సుఖవంతుడు; పిండపాతులైన మూఢులెరుగరు. చిత్తము నష్టమై భాసించిన, అక్కడ వాయునాశమున్ను ప్రసిద్ధమైనది. అట్లు కానిచో వానికి శాస్త్రమునులేదు; ఆత్మ ప్రతీతిలేదు; గురువులేదు; మోక్షములేదు.

మం.శ్లో॥ జలూకా రుధిరం యద్వ ద్బలాదాకృష్యతి స్వయమ్, బ్రహ్మనాడీ తథా ధాతూం త్స న్త తాభ్యాసయోగతః, అనేనాభ్యాసయోగేన నిత్యమాసనబన్ధతః, చి త్తం విలీనతా మేతి బిన్దు ర్నో యాత్యధ స్తథా, రేచకం పూరకం ముక్త్వా వాయునా స్థీయతే స్థిరం, నానా నాదాః ప్రవర్తంతే సంస్రవే చ్చన్ద్రమణ్డలమ్, నశ్య న్తి క్షుత్పిపాసాద్యా స్సర్వ దోషా స్తత స్సదా [22]

తా:- జలగ ర క్తమును బలవంతముగా స్వయముగా లాగినట్లు, బ్రహ్మనాడి, సంతతాభ్యాసమువలన ధాతువుల నాకర్షించును. నిత్యము ఆసనబంధముతో దీనినే అభ్యాసమువలన చిత్తము లీనత్వమునందును, బిందువిక క్రిందికిపోదు. రేచకపూరకములను వదలి, వాయువుచే స్థిరముగా నిలబడును. అనేక నాదములు బయల్దేరును; చంద్ర మండలము స్రవించును. క్షుత్పిపాసాది సర్వదోషములును నశించును.

మం.శ్లో॥ స్వరూపే సచ్చిదానన్దే స్థితి మాప్నోతి కేవలమ్, కథితస్తు తవ ప్రీత్యా హ్యేత దభ్యాస లక్షణమ్, మన్త్రో లయో హఠో రాజయోగోఽ న్తర్భూమికాః క్రమాత్, ఏక ఏవ చతుర్ధాఽ యం మహాయోగోఽభిధీయతే, హకారేణ బహి ర్యాతి సకారేణ విశే త్పునః, హంస హంసేతి మన్త్రోఽయం సర్వజీవైశ్చ జప్యతే, గురువాక్యాత్సుషుమ్నాయాం విపరీతో భవే జ్జపః, సోఽహం సోఽహమితి ప్రోక్తో మ న్త్రయోగ ఉదాహృతః [23]

తా:- కేవలము సచ్చిదానంద స్వరూపమందు స్థితిసిపొందును. ఏమీది ప్రీతిచే నీకి అభ్యాసలక్షణము చెప్పబడినది. మంత్రము, లయము, హఠము, రాజయోగము - ఇవి క్రమముగా అంతర్భూమికలే. ఈ ఒక్కడే మహా యోగము నాలుగు విధములుగా చెప్పబడును. హకారనుచే వెలుపలికి వెళ్ళును; సకారముచే తిరిగి లోనికి ప్రవేశించును. 'హంసహంస' అను నీ మంత్రము సర్వజీవులచేతను జపించబడును. గురువాక్యమువలన సుషుమ్నయందు జపము విపరీతముగా నుండును. 'సోహం. సోహం' అని మంత్రయోగముదాహరింపబడినది.

మం.శ్లో॥ ప్రతీతి ర్మ న్త్రయోగాచ్చ జాయతే పశ్చిమే పథి, హకారేణతు సూర్యస్స్యా త్సకారేణేన్దు రుచ్యతే, సూర్యాచన్ద్రమసో రైక్యం హఠ ఇత్యభిధీయతే. హఠేన గ్రస్యతే జాడ్యం సర్వదోష సముద్భవమ్, క్షేత్రజ్ఞః పరమాత్మాచ తయోరైక్యం యదా భవేత్, తదైక్యే సాధితే బ్రహ్మన్ చిత్తం యాతి విలీనతామ్, పవనః స్థైర్య మాయాతి లయయోగోదయే సతి, లయా త్సంప్రాప్యతే సౌఖ్యం స్వాత్మానన్దం పరంపదమ్, యోనిమధ్యే మహాక్షేత్రే జపాబన్ధూకసన్నిభమ్, రజో వసతి జంతూనాం దేవి త త్త్వం సమావృతమ్, రజసో రేతసో

యోగా ద్రాజ యోగ ఇతి స్మృతః, అణిమాదిపదం ప్రాప్య రాజతే రాజయోగతః,
ప్రాణాపాన సమా యోగో జ్ఞేయం యోగచతుష్టయమ్ [24]

తా:- మంత్రయోగమువలన పశ్చిమమార్గమున ప్రతీతికల్గును. హకారముచే సూర్యుడు, సకారముచే చంద్రుడు చెప్పబడును. సూర్యచంద్రులకు ఐక్యమే హఠమని చెప్పబడును. హఠయోగమున సర్వదోషములవలన కల్గిన జాడ్యము గ్రసింపబడదు. క్షేత్రజ్ఞ పరమాత్మలకు ఐక్యమెప్పుడగునో, అప్పుడా ఐక్యము సాధింపబడగా చిత్తము లయమగును. లయయోగము కలుగగానే వాయువు స్థిరమగును. లయమువలన పరమపదమైన స్వాత్మానందము, సుఖము పొందబడును. మహాక్షేత్రమైన యోనిమధ్యమున మంకెనపువ్వుతో సమమైన రజస్సు, దేవీతత్త్వము, సర్వ జంతువులకు ఉండును. రజస్సునకు యోగమువలన రాజయోగముకల్గును. రాజయోగమువలన అణిమాదిపదమును పొంది ప్రకాశించును. యోగచతుష్టయము ప్రాణాపాన సమాయోగమని తెలియదగినది.

మం.శ్లో॥సంక్షేపాత్కథితం బ్రహ్మన్ నాన్యథా శివభాషితమ్, క్రమేణ ప్రాప్యతే ప్రాప్య మభ్యాసాదేవ నాన్యథా, ఏకేనైవ శరీరేణ యోగాభ్యాసా చ్ఛనైశ్శనైః, చిరా త్సంప్రాప్యతే ముక్తి ర్మర్కటక్రమ ఏవ సః, యోగసిద్ధిం వినా దేహః ప్రమాదాద్యది నశ్యతి, పూర్వ వాసనయా యుక్తః, శరీరం చాన్య థాఽప్నుయాత్, తతః పుణ్యవశా త్సిద్ధో గురుణా సహ సఙ్గతః, పశ్చిమద్వారమార్గేణ జాయతే త్వరితం ఫలమ్ [25]

తా:- ఓ బ్రహ్మదేవుడా! ఇది సంక్షేపముగా చెప్పబడినది. శివభాషితము అన్యథాకాదు. అభ్యాసమువలన ప్రాప్యము క్రమముగా పొందబడును. మరొక రీతిగాదు. ఒకే శరీరముచే యోగాభ్యాసముచే మెల్లమెల్లగా, ముక్తి చిరకాలమునకు ప్రాప్తించును. ఇది మర్కటక్రమము. యోగసిద్ధికాకుండ దేహము నశించిన పూర్వవాసనచే శరీరమును మరొకరీతిగా పొందును. తరువాత పుణ్యవశమువలన సిద్ధుడు గురువుతో కలిసినవాడై పశ్చిమ ద్వారమార్గముచే త్వరగా ఫలమునందును.

మం.శ్లో॥పూర్వజన్మకృతా భ్యాసాత్ సత్వరం ఫల మశ్నుతే, ఏతదేవహి విజ్ఞేయం తత్కాకమత ముచ్యతే, నాస్తి కాకమతా న్యదభ్యాసాఖ్య మతఃపరమ్. తేనైవ ప్రాప్యతే ముక్తి ర్నాన్యథా శివభాషితమ్, హఠయోగక్రమా త్కాష్ఠా సహ జీవ లయాదికమ్, నాకృతం మోక్షమార్గం స్యాత్ ప్రసిద్ధం పశ్చిమం వినా, ఆదౌ రోగాః ప్రణశ్యన్తి పశ్చా జ్జాడ్యం శరీరజమ్, తత స్సమరసో భూత్వా చంద్రోవర్ష త్యనారతమ్ [26]

తా:- పూర్వజన్మకృతమైన అభ్యాసమువలన సత్వరముగా ఫలముపొందును, ఇదే తెలియదగినది. అది కాక మతమనబడును. కాకమతముకన్న వేరేమియులేదు. అభ్యాసమన్నది దానికన్న గొప్పది. దానిచే ముక్తిపొందబడును.

ప్రభాషితము అన్యథాకానేరదు. హఠయోగక్రమమున జీవ లయాదికము పరమావధి పశ్చిమముగాక మోక్షమార్గము లేదు. ముందుగా రోగములు నశించును. తర్వాత శరీరమందలి జాడ్యముపోవును. అప్పుడు సమరసమై చంద్రుడు అవిచ్ఛిన్నముగా వర్షించును.

మం.శ్లో॥ధాతూంశ్చ సంగ్రహేద్వహ్నిః పవనేన సమంతతః, నానా నాదాః ప్రవర్తంతే మార్దవం స్యాత్కళేబరమ్, జిత్వా వృష్ట్యాదికం జాడ్యం ఖేచర స్స భవేన్నరః, సర్వజ్ఞోఽసౌ భవేత్కామ రూపః పవనవేగవాన్, క్రీడతే త్రిషు లోకేషు జాయన్తే సిద్ధయోఽఖిలాః, కర్పూరే లీయమానే కిం కాఠిన్యం తత్ర విద్యతే, అహంకార క్షయే తద్వద్దేహే కఠినతా కుతః, సర్వకర్తాచ యోగీన్ద్రః స్వతన్త్రోఽనన్తరూపవాన్, జీవన్ముక్తో మహాయోగీ జాయతే నాత్ర సంశయః, ద్వివిధాస్సిద్ధయో లోకే కల్పితాఽకల్పితా స్తథా, రసౌషధి క్రియా జాల మన్త్రాభ్యాసాది సాధనాత్, సిద్ధ్యన్తి సిద్ధయో యాస్తు కల్పితాస్తాః ప్రకీర్తితాః, అనిత్యా అల్ప వీర్యాస్తా స్సిద్ధయ స్సాధనోద్భవాః, సాధనేన వినా ప్యేవం జాయంతే స్వత ఏవ హి [27]

తా:- వహ్ని వాయువుచే అంతటను ధాతువులను సంగ్రహించును. పలురకములు ధ్వనులేర్పడును. శరీరము మృదువగును. వృష్ట్యాది జాడ్యమునుజయించి, ఆ నరుడు ఖేచరుడగును. సర్వజ్ఞుడై కామరూపుడై, పవనవేగము కలవాడగును. మూడులోకములందును క్రీడించును. సమస్త సిద్ధులుకల్గును. కర్పూరము కరగిపోవుచుండగా కాఠిన్యమేముండును? అట్లే అహంకారక్షయముకాగా దేహమందు కాఠిన్యమెట్లుండును? ఆ యోగీంద్రుడు స్వతంత్రుడు, అనంత రూపములు గలవాడు, జీవన్ముక్తుడు, మహాయోగి అగును. సంశయములేదు. సిద్ధులు లోకమున రెండు విధములు - కల్పితములు, అకల్పితములు అని. రస, ఓషధి, క్రియాజాలముచేతను, మంత్రాభ్యాసాదులవలనను ఏ సిద్ధులు సిద్ధించునో అవి కల్పితములు. సాధనములవలన కల్గిన ఆ సిద్ధులు అల్పవీర్యములు, అనిత్యములును. సాధనములేకుండా స్వతహాగా కల్గిన సిద్ధులు అకల్పితములు (ఉత్తమసిద్ధులు).

మం.శ్లో॥స్వాత్మయోగైక నిష్ఠేషు స్వాతన్త్ర్యాదీశ్వర ప్రియాః, ప్రభూతా స్సిద్ధయో యాస్తాః కల్పనారహితాః స్మృతాః, సిద్ధా నిత్యా మహావీర్యా ఇచ్ఛారూపా స్స్వయోగజాః, చిరకాలాత్ప్రజాయన్తే వాసనారహితేషుచ, తాస్తుగోప్యా మహాయోగాః పరమాత్మపదేఽవ్యయే. వినా కార్యం సదా గుప్తం యోగసిద్ధస్య లక్షణమ్ [28]

తా:- స్వాత్మయోగమున ఏకనిష్ఠులకు స్వాతంత్ర్యమువలన, ఈశ్వరప్రియములై ఏ సిద్ధులు కల్గునో అవి కల్పనారహితములు. సిద్ధములు మహావీర్యములు, ఇచ్ఛారూపములు, స్వయోగజములును, ఇవి వాసనారహితులందు

చిరకాలమునకు కల్గును. ఆ మహాయోగములు అవ్యయమైన పరమాత్మ పదమందు గోప్యములు. యోగసిద్ధుని లక్షణము కార్యములేకుండా ఎప్పుడు గుప్తముగానుంచుట.

మం.శ్లో॥యథాఽఽకాశం సముద్దిశ్య గచ్ఛద్భిః పథికైః పథి, నానాతీర్థాని దృశ్యన్తే నానా మార్గాస్తు సిద్ధయః, స్వయమేవ ప్రజాయన్తే లాభాలాభవివర్జితే, యోగమార్గే తథైవేదం సిద్ధిజాలం ప్రవర్తతే, పరీక్షకైః స్వర్ణకారైః హేమ సంప్రోచ్యతే యథా, సిద్ధిభిర్లక్షయేత్సిద్ధం జీవన్ముక్తం తథైవచ, అలౌకికగుణస్తస్య కదాచిద్దృశ్యతే ధ్రువమ్, సిద్ధిభిః పరిహీనస్తు నరం బద్ధస్తు లక్షయేత్, అజరామరపిండో యో జీవన్ముక్తస్స ఏవ హి [29]

తా:- దారినపోవు పథికులచే ఆకాశమునుద్దేశించి నానాతీర్థములు చూడబడునట్లుగా, నానామార్గములుకల సిద్ధులు లాభాలాభవర్జితునికి స్వయముగానే కల్గును. యోగమార్గమునను ఇట్లే సిద్ధిజాలముండును. పరీక్షించు స్వర్ణకారులు బంగారమును గీసినట్లుగా, సిద్ధులచే సిద్ధుని జీవన్ముక్తునిగా గుర్తింపవలెను. అతనియొక్క అలౌకికగుణము ఒకప్పుడు తప్పక కనబడును. సిద్ధులులేని నరుని బద్ధునిగా గుర్తింపవలెను. అతడు అజరామరపిండుడు, జీవన్ముక్తుడే.

మం.శ్లో॥పశు కుక్కుట కీటాద్యా మృతిం సంప్రాప్నువన్తి వై, తేషాం కిం పిండపాతేన ముక్తిర్భవతి పద్మజ, న బహిః ప్రాణ ఆయాతి పిణ్డస్య పతనం కుతః, పిణ్డపాతేన యాముక్తిస్సాముక్తిర్నతుహన్యతే, దేహే బ్రహ్మత్వమాయాతే జలానాం సైన్ధవం యథా, అనన్యతాం యదా యాతి తదా ముక్తస్స ఉచ్యతే, విమతాని శరీరాణి ఇంద్రియాణి తథైవచ, బ్రహ్మదేహత్వమాపన్నం వారి బుద్బుదతామివ, దశద్వారపురం దేహం దశనాడిమహాపథమ్, దశభిర్వాయుభిర్వ్యాప్తం దశేన్ద్రియ పరిచ్ఛదమ్, షడాధారాపవరకం షడన్వయ మహావనమ్, చతుః పీఠసమాకీర్ణం చతురామ్నాయ దీపకమ్, బిన్దునాద మహాలిఙ్గం శివశక్తినికేతనమ్, దేహం శివాలయం ప్రోక్తం సిద్ధిదం సర్వదేహినామ్ [30]

తా:- పశువులు, కుక్కుటములు (కోళ్ళు), కీటాదులు మృతినిపొందుచున్నవి. వాటికి శరీరపాతమువలన ముక్తి కల్గుచున్నదా? ప్రాణము బయటికి పోకుండా శరీరమునకు పతనమెట్లుకల్గును? శరీరపాతమువలన కల్గుముక్తి అది ముక్తికాదు. చంపబడదు. నీటిలో ఉప్పువలె దేహము బ్రహ్మత్వమును పొందినపుడు, అనన్యత్వము నెపుడు పొందునో అప్పుడు ముక్తుడనబడును. బ్రహ్మదేహత్వమును పొందినవానికి శరీరములు, ఇంద్రియములు-ఇవన్నియు నీరు- బుడగలవలె ఒక్కటే. దేహము దశద్వారములు కల పురము; దశనాడులుకల మహామార్గము; పది వాయువులచే వ్యాప్తమైనది. దశేంద్రియములతో కూడినది. షడాధారములతో కప్పబడినది, షడన్వయములను మహావనముకలది, నాల్గుపీఠములతో

కూడినది, చతురామ్నాయములచే దీపించునది, బిందునాదములు మహాలింగముగాకలది, శివ-శక్తులకు స్థానమైనది. సర్వదేహములకు దేహము శివాలయమని చెప్పబడినది.

మం.శ్లో॥ గుద మేఢ్రాంతరాళస్థం మూలాధారం త్రికోణకమ్, శివస్య జీవరూపస్య స్థానం తద్ధి ప్రచక్షతే, యత్రకుణ్డలినీ నామ పరాశక్తిః ప్రతిష్ఠితా, యస్మా దుత్పద్యతే వాయుర్యస్మా ద్వహ్నిః ప్రవర్తతే, యస్మా దుత్పద్యతే బిన్దు ర్యస్మా న్నాదః ప్రవర్తతే, యస్మా దుత్పద్యతే హంసో యస్మా దుత్పద్యతే మనః, తదేత త్కామరూపాఖ్యం పీఠం కామ ఫల ప్రదమ్, స్వాధిష్ఠానా హ్వయం చక్రం లిఙ్గమూలే షడశ్రకే, నాభిదేశే స్థితం చక్రం దశారం మణిపూరకమ్, ద్వాదశారం మహాచక్రం హృదయేచావ్యనాహతమ్, తదేత త్పూర్ణ గిర్యాఖ్యం పీఠం కమలసంభవ, కంఠకూపే విశుద్ధాఖ్యం యచ్చక్రం షోడశాశ్రకమ్, పీఠం జాలన్ధరం నామ తిష్ఠ త్యత్ర సురేశ్వర, ఆజ్ఞానామ భ్రువోర్మధ్యే ద్విదళ శ్చక్ర ముత్తమమ్, ఉడ్యాణాఖ్యం మహాపీఠ ముపరిష్టాత్ప్రతిష్ఠితమ్, చతురశ్రం ధరణ్యాదౌ బ్రహ్మా తత్రాధిదేవతా, అర్ధచంద్రాకృతిజలం విష్ణుస్తస్యాధి దేవతా, త్రికోణమండలం వహ్నీ రుద్రస్తస్యాధిదేవతా, వాయోర్బిమ్బన్తు షట్కోణ మీశ్వరోఽస్యాధిదేవతా, ఆకాశమండలం వృత్తం దేవతాఽస్య సదాశివః, నాదరూపం భ్రువోర్మధ్యే మనసో మండలం విదుః [31]

తా:- గుదమునకు మేఢ్రమునకుమధ్యన, త్రికోణాకృతిలోనున్న మూలాధారమును జీవరూపుడైన శివునకు స్థానముగా చెప్పుదురు. అక్కడ కుండలినియను పరాశక్తిప్రతిష్ఠితమైయున్నది. దేనినుండి వాయువుపుట్టునో, దేనినుండి వహ్ని బయల్దేరునో, దేనినుండి బిందువుకల్గునో, నాదము పుట్టునో, హంస దేనినుండి పుట్టునో, మనస్సు దేనినుండి కల్గునో, అది కామరూపమను కామఫలప్రదమైన పీఠము. లింగమూలమున షడశ్రమైన చక్రమునకు స్వాధిష్ఠానమని పేరు. నాభిదేశమున దశారమైన చక్రమున్నది. దానిపేరు మణిపూరకము. హృదయమున ద్వాదశారమైన అనాహతమను మహాచక్రమున్నది. దీనికి పూర్ణగిరిపీఠమనిపేరు. కంఠకూపమున షోడశారమైన విశుద్ధమను చక్రమున్నది, ఇక్కడ జాలంధరమను పీఠమున్నది. భ్రూమధ్య ప్రదేశమున ఆజ్ఞాచక్రమని ద్విదళచక్రమున్నది. దానిపై ఉడ్యాణమను మహాపీఠము ప్రతిష్ఠితమైనది. ధరణ్యాదిలోనున్నదానికి చతురశ్రమునకు బ్రహ్మ అధిదేవత. అర్ధచంద్రాకృతిగానున్న దానికి విష్ణువధిదేవత. వహ్ని త్రికోణమండలము. దానికి రుద్రుడధిదేవత. వాయుబింబము షట్కోణము. దానికి ఈశ్వరుడధిదేవత ఆకాశమండలము వృత్తము. దానికి దేవత సదాశివుడు. భ్రూమధ్యమున నాదరూపమున్నది. అది మనస్సుయొక్క మండలము.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ పునర్యోగస్య మాహాత్మ్యం శ్రోతుమిచ్ఛామి శఙ్కర, యస్య విజ్ఞానమాత్రేణ ఖేచరీ సమతాం వ్రజేత్, శృణు బ్రహ్మన్ ప్రవక్ష్యామి గోపనీయం ప్రయత్నతః, ద్వాదశాబ్దం తు శుశ్రూషాం యః కుర్యాదప్రమాదతః తస్మై వాచ్యం యాథాతథ్యం దాన్తాయ బ్రహ్మచారిణే, పాణ్డిత్యాద్ధర్మలోభాద్వా ప్రమాదాద్వా ప్రయచ్ఛతి, తేనాధీతం శ్రుతం తేన తన్న సర్వమనుష్ఠితమ్, మూలమన్త్రం విజానాతి యో విద్వాన్గురుదర్శితమ్, శివశక్తిమయం మన్త్రం మూలాధారాత్సముత్థితమ్, తస్య మన్త్రస్య వై బ్రహ్మన్ శ్రోతా వక్తా చ దుర్లభః, ఏతత్పీఠమితి ప్రోక్తం నాదలిఙ్గం చిదాత్మకమ్, తస్య విజ్ఞానమాత్రేణ జీవన్ముక్తో భవేజ్జనః [1]

తా:- ఓ శంకరా! దేనిని తెలిసినంతమాత్రమున ఖేచరీసమత్వమునందునో అట్టి యోగమహిమను ఇంకను వినగోరుచున్నాను. ఓ బ్రహ్మా! వినుము; చెప్పుచున్నాను. దీనిని ప్రయత్నముతో గోప్యముగా నుంచవలెను. ఎవడు పంద్రెండేళ్ళు పొరపాటులేకుండా శుశ్రూషచేయునో, వానికి, దాంతుడు, బ్రహ్మచారియైనవానికి చెప్పదగినది. పాండిత్యము వలనగాని, ధనలోభమువలనగాని, పొరపాటునగాని ఎవడిచ్చునో, ఆ పుచ్చుకొన్నవాడు విన్నట్లుకాదు, వాడు అనుష్ఠించినట్లునుకాదు. గురుదర్శితమైన మూలమంత్రము నెవడు తెలియునో, మూలాధారమునుండి బయల్వెడలినది శివశక్తిమయమైన మంత్రము. ఆ మంత్రమునకు వక్త శ్రోతయు దుర్లభము. ఇది నాదలింగమైన చిదాత్మకమైన పీఠమనబడును. దానిని తెలిసినంతమాత్రమున జనుడు జీవన్ముక్తుడగును.

మం.శ్లో॥ అణిమాదికమైశ్వర్యమచిరాదేవ జాయతే, మననాత్త్రాణనాచ్చైవ మద్రూపస్యావబోధనాత్, మన్త్రమిత్యుచ్యతే బ్రహ్మన్మదధిష్ఠానతోఽపివా, మూలత్వాత్సర్వమన్త్రాణాం మూలాధారసముద్భవాత్, మూలస్వరూపలింగత్వాన్మూలమన్త్ర ఇతి స్మృతః, సూక్ష్మత్వాత్కారణత్వాచ్చ లయనాద్గమనాదపి, లక్షణాత్పరమేశస్య లింగమిత్యభిధీయతే, సన్నిధానాత్సమస్తేషు జన్తుష్వపిచ సంతతమ్, సూచకత్వాచ్చ రూపస్య సూత్రమిత్యభిధీయతే, మహామాయా మహాలక్ష్మీర్మహాదేవీ సరస్వతీ, ఆధారశక్తిరవ్యక్తా యయా విశ్వం ప్రవర్తతే, సూక్ష్మాభా బిన్దురూపేణ పీఠరూపేణ వర్తతే, బిన్దుపీఠం వినిర్భిద్య నాదలింగముపస్థితమ్, ప్రాణేనోచ్చార్యతే బ్రహ్మన్ షణ్ముఖే కరణేషు చ [2]

తా:- అణిమాదికమైన ఐశ్వర్యము అచిరకాలముననే కల్గును. మననమువలన, రక్షించుటవలన, నా రూపమును తెలిసినందునను, మంత్రమనబడును. నేనధిష్ఠించినందునను చెప్పబడును. అన్ని మంత్రములకు మూలమగుటవలనను, మూలాధారమున పుట్టుటవలనను, మూలస్వరూపలింగమగుటవలనను, మూలమంత్రమనబడును. సూక్ష్మమైనదగుట వలన, కారణమగుటవలన లయించుటవలన, గమనమువలన, పరమేశ లక్షణమువలనను లింగమనబడును. సమస్తప్రాణులందును ఎప్పుడు సన్నిధానమువలన, రూపమునకు సూచకమగుటవలన సూత్రమని చెప్పబడును. మహామాయ, మహాలక్ష్మి, మహాసరస్వతి, దేనిచే విశ్వము ప్రవర్తిపబడుచున్నదో అది అవ్యక్తమైన ఆధారశక్తి, సూక్ష్మమైన కాంతిగలది, బిందురూపమున, పీఠరూపమున ఉన్నది. బిందుపీఠమును భేదించి, నాదలింగమున నున్నది. ఓ బ్రహ్మ! షణ్ముఖమందు, కరణములందును, ప్రాణముచే ఉచ్చరింపబడుచున్నది.

మం.శ్లో॥ గురూపదేశమార్గేణ సహసైవ ప్రకాశతే, స్థూలం సూక్ష్మం పరంచేతి త్రివిధం బ్రహ్మణో వపుః, పఞ్చబ్రహ్మమయం రూపం స్థూలం వైరాజ ముచ్యతే, హిరణ్యగర్భసూక్ష్మస్తు నాదం బీజత్రయాత్మకమ్, పరం బ్రహ్మ పరం సత్యం సచ్చిదానన్దలక్షణమ్, అప్రమేయ మనిర్దేశ్య మవాఙ్మానసగోచరమ్, శుద్ధం సూక్ష్మం నిరాకారం నిర్వికారం నిరంజనమ్, అనన్త మపరిచ్ఛేద్య మనుపమ మనామయం, ఆత్మమంత్రసదాభ్యాసా త్పరతత్త్వం ప్రకాశతే, తదభివ్యక్తిచిహ్నాని సిద్ధిద్వారాణి మే శృణు, దీపజ్వాలేన్దు ఖద్యోత విద్యున్నక్షత్రభాస్వరాః, దృశ్యంతే సూక్ష్మరూపేణ సదా యుక్తస్య యోగినః, అణిమాదిక మైశ్వర్య మచిరా త్తస్య జాయతే, నాస్తి నాదా త్పరో మన్త్రో న దేవః స్వాత్మనః పరః, నానుసన్ధేః పరా పూజా న హి తృప్తేః పరం సుఖమ్, గోపనీయం ప్రయత్నేన సర్వదా సిద్ధిమిచ్ఛతా, మద్భక్త ఏత ద్విజ్ఞాయ కృతకృత్య స్సుఖీ భవేత్, యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ, తస్యైతే కథితా హ్యర్థాః ప్రకాశంతే మహాత్మన ఇతి [౬]

తా:- గురూపదేశమార్గమున త్వరగా ప్రకాశించును. బ్రహ్మయొక్క శరీరము స్థూలము, సూక్ష్మము, పరము అని మూడు విధములు. పంచబ్రహ్మమయమైన రూపము స్థూలము, వైరాజమనబడును. బీజత్రయాత్మకము, నాదమునైనది సూక్ష్మరూపము. హిరణ్యగర్భుడు, పరమైన బ్రహ్మపదము: సత్యము, సచ్చిదానంద లక్షణము, అప్రమేయము, అనిర్దేశ్యము, అవాఙ్మానస గోచరము, శుద్ధము సూక్ష్మము, నిరాకారము, నిర్వికారము; నిరంజనము, అనంతము, అపరిచ్ఛేద్యము, అనుపమము, అనామయము; ఆత్మమంత్రమును సదా అభ్యసించినందున పరతత్త్వము ప్రకాశించును. ఆ పరతత్త్వ అభివ్యక్తి చిహ్నములైన సిద్ధికి ద్వారము చెప్పుదును, వినుము. యోగయుక్తుడైన యోగికి దీపజ్వాల, చంద్రుడు, ఖద్యోతములు, మెరుపు, నక్షత్రములు, సూక్ష్మరూపమున ఎప్పుడును కనిపించును. అణిమాదిక

మైన ఐశ్వర్యమతనికి అచిరకాలముననే కల్గును. నాదముకన్న గొప్పదైన మంత్రములేదు. స్వాత్మకన్న పరుదైవ దేవుడులేడు. అనుసంధానముకన్న గొప్పదైన పూజలేదు. తృప్తికన్న గొప్పదైన సుఖములేదు. సిద్ధిని కోరువానిచే నిది సర్వదా గోపనీయము. నా భక్తుడు దీనినెరిగి కృతకృత్యుడై సుఖవంతుడగును. ఎవనికి దేవునియందెక్కువ భక్తికలదో, దేవునియందువలెనే గరువునందును భక్తికలదో ఆ మహాత్మునకు చెప్పబడిన యీ విషయములు ప్రకాశించును.

తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥ యోగమస్య చిదాఖ్యాతం యత్సిద్ధీనాఞ్చ కారణమ్, యేన విజ్ఞాతమాత్రేణ జన్మబంధాత్ ప్రముచ్యతే, అక్షరం పరమో నాద శ్శబ్ద బ్రహ్మేతి కథ్యతే, మూలాధారగతా శక్తిః స్వాధారా బిన్దురూపిణీ, తస్యా ముత్పద్యతే నాద స్సూక్ష్మబీజాదివాంకురః, తాం పశ్యన్తీం విదుర్విశ్వం యయా పశ్యంతి యోగినః, హృదయే వ్యజ్యతే ఘోషో గర్జత్పర్జన్య సన్నిభః తత్ర స్థితా సురేశానః మధ్యమే త్యభిధీయతే [1]

తా:- సిద్ధులకు కారణమైన చిత్తు, యోగము చెప్పబడినది: ఏది తెలిసినంతనే జన్మయనెడి బంధము నుండి ముక్తుడగునో, అక్షరమైన పరమనాదము శబ్దబ్రహ్మయని చెప్పబడును. మూలాధారమును పొందిన శక్తి స్వాధారమైనది. బిందురూపిణియు దానియందు నాదము సూక్ష్మబీజమునుండి అంకురమువలె పుట్టును. దేనిచే యోగులు విశ్వమును చూచెదరో, దానిని 'పశ్యంతి' అందురు. ఓ సురేశ్వరా! హృదయమందు మేఘగర్జనవంటి శబ్దము స్పష్టమగును. దానికి 'మధ్యమ' అని పేరు.

మం.శ్లో॥ ప్రాణేన చ స్వరాఖ్యేన ప్రథితా వైఖరీ పునః శాఖాపల్లవ రూపేణ తాల్వాది స్థానఘట్టనాత్, అకారాది క్షకారాన్తా న్యక్షరాణి సమీరయేత్, అక్షరేభ్యః పదాని స్యుః పదేభ్యో వాక్యసమ్భవః, సర్వవాక్యాత్మకా మన్త్రా వేదశాస్త్రాణి కృత్స్నశః పురాణాని చ కావ్యాని భాషాశ్చ వివిధా అపి, సప్తస్వరాశ్చ గాథాశ్చ సర్వే నాదసముద్భవాః [2]

తా:- స్వరమను ప్రాణముచే 'వైఖరి' ప్రసిద్ధమైనది. దెబ్బలు మున్నగు స్థానములయొత్తిడిచే శాఖాపల్లవ రూపమున, అకారాది క్షకారాంత అక్షరములు కల్గును. అక్షరములనుండి పదములు, పదములనుండి వాక్యము పుట్టును. మంత్రములు, వేదశాస్త్రము లన్నియు పూర్తిగా వాక్యాత్మకములు. పురాణములు, కావ్యములు, వివిధ భాషలు-అన్నియు వాక్యాత్మకములే. సప్తస్వరములు, గాథలు-అన్నియు నాదమువలన పుట్టినవే.

మం.శ్లో॥ఏషా సరస్వతీదేవీ సర్వభూతగుహాశ్రయా, వాయునా వహ్నియుక్తేన ప్రేర్యమాణా శనైః శ్శనైః, తద్వివర్తపదై ర్వాక్యై రిత్యేవం వర్తతే సదా, య ఇమాం వైఖరీం శక్తిం యోగీ స్వాత్మని పశ్యతి, స వాక్సిద్ధి మవాప్నోతి సరస్వత్యాః ప్రసాదతః, వేదశాస్త్ర పురాణానాం స్వయం కర్తా భవిష్యతి, యత్ర బిన్దుశ్చ నాదశ్చ సోమసూర్యాగ్ని వాయవః, ఇన్ద్రియాణి చ సర్వాణి లయం గచ్ఛన్తి సువ్రత, వాయవో యత్ర లీయంతే మనో యత్ర విలీయతే, యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః, యస్మింస్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే, యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా, యత్ర చైవాత్మ నాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి, సుఖమాత్యన్తికం యత్త ద్బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్, ఏతత్త రాక్షరాతీత మనక్షర మితీర్యతే, క్షర స్సర్వాణి భూతాని సూత్రాత్మా క్షర ఉచ్యతే [3]

తా:- ఈ సరస్వతీదేవి సర్వభూతములయొక్క గుహను (నోటిని, హృదయమును) ఆశ్రయించినది. వహ్నియుక్తమైన వాయువుచే మెల్లమెల్లగా ప్రేరేపింపబడినదై దాని వివర్తమైన (మార్పు) పదములతో వాక్యములతో ఈ రీతిగానుండును. ఏ యోగి ఈ వైఖరీశక్తిని స్వాత్మయందు చూచునో అతడు సరస్వతీ ప్రసాదమున వాక్సిద్ధిని పొందును. స్వయముగా వేదశాస్త్రములకు కర్తయగును. బిందువు, నాదము, సూర్యుడు, చంద్రుడు, అగ్ని, వాయువు, అన్ని ఇంద్రియములును ఎక్కడ లయమగునో, వాయువులు, మనస్సు ఎక్కడ లీనమగునో, దేనిని పొందినవాడు ఇంక అంతకన్న ఎక్కువ లాభముగా దేనిని అనుకొనడో, దేనియందుండి పెద్ద దుఃఖముచేకూడ చలింపబడడో, యోగ సేవచే నిరోధింపబడిన చిత్తము ఎక్కడ విశ్రాంతిపొందునో, ఎక్కడ ఆత్మచే ఆత్మను చూచుచు ఆత్మయందే సంతోషించునో, ఏది బుద్ధిగ్రాహ్యము, అతీంద్రియమునైన ఆత్యంతిక సుఖమో, ఆ యది క్షరాక్షరాతీతము, అనక్షరము అని చెప్పబడును. సర్వభూతములు క్షరములు, సూత్రాత్మ అక్షరుడు.

మం.శ్లో॥అక్షరం పరమం బ్రహ్మ నిర్విశేషం నిరంజనం, అలక్షణ మలక్ష్యం తదప్రతర్క్య మనూపమమ్, అపారపార మచ్ఛేద్య మచిన్త్యమతి నిర్మలమ్, ఆధారం సర్వభూతానా మనాధార మనామయమ్, అప్రమాణ మనిర్దేశ్య మప్రమేయ మతీన్ద్రియమ్, అస్థూల మనణుహ్రస్వ మదీర్ఘ మజ మవ్యయమ్, అశబ్దస్పర్శరూప స్తదచక్షు శ్శ్రోత్రనామకమ్, సర్వజ్ఞం సర్వగం శాంతం సర్వేషాం హృదయే స్థితమ్ [4]

తా:- పరబ్రహ్మ అక్షరము, నిర్విశేషము, నిరంజనము, అలక్షణము, అలక్ష్యము, అప్రతర్క్యము, అనుపమము, అపారపారము, అచ్ఛేద్యము, అచింత్యము, అతినిర్మలము, సర్వభూతములకు నాధారము, అనాధారము

అనామయము, అప్రమాణము, అనిర్దేశ్యము, అప్రమేయము, అతీంద్రియము, అస్థూలము, అనణు హ్రస్వము, అదీర్ఘము, అవ్యయము, అశబ్దస్పర్శరూపము, అచక్షుశ్శ్రోత్రము, సర్వజ్ఞము, సర్వగము, శాంతము, అందరికిని హృదయమున ఉన్నది.

మం. శ్లో॥ సుసంవేద్యం గురుమతాం సుదుర్బోధ మచేతసామ్, నిష్కళం నిర్గుణం శాన్తం నిర్వికారం నిరాశ్రయమ్, నిర్లేపకం నిరాపాయం కూటస్థ మచలం ధ్రువమ్, జ్యోతిషా మపి తజ్జ్యోతి స్తమః పారే ప్రతిష్ఠితమ్, భావాభావ వినిర్ముక్తం భావనామాత్రగోచరమ్, భక్తిగమ్యం పరం తత్త్వ మన్తర్లీనేన చేతసా, భావనామాత్ర మేవాత్ర కారణం పద్మసమ్భవ [5]

తా:- గురువుకలవారికి సుసంవేద్యము, మనస్సులేనివారికి సుదుర్బోధము, నిష్కళము, నిర్గుణము, శాంతము, నిర్వికారము, నిరాశ్రయము, నిర్లేపకము, నిరాపాయము. కూటస్థము, అచలము, ధ్రువము, జ్యోతిస్సులకన్న జ్యోతిస్సుకలది, తమఃపారమున ఉన్నది. భావాభావములులేనిది, భావమని పేరుమాత్రమున్నది, భక్తిగమ్యమునైన పరతత్వము అంతర్లీనమైన చిత్తముతో భావించుటే కారణము.

మం. శ్లో॥ యథా దేహాన్తరప్రాప్తేః కారణం భావనా నృణామ్, విషయం ధ్యాయతః పుంసో విషయే రమతే మనః, మా మనుస్మరత శ్చిత్తం మయ్యేవాత్ర విలీయతే, సర్వజ్ఞత్వం పరేశత్వం సర్వసంపూర్ణ శక్తితా, అనన్త శక్తిమత్త్వఞ్చ మదనుస్మరణా ద్భవేత్ [6]

తా:- మనుష్యులకు దేహాంతరప్రాప్తికి భావన కారణమైనటుల, విషయమును ధ్యానించు పురుషునియొక్క మనస్సు విషయమందే రమించును. నన్ను స్మరించువాని చిత్తము నాయందే లీనమగును. సర్వజ్ఞత్వము, పరేశత్వము, సంపూర్ణ శక్తిత్వమున్ను, అనంతశక్తిమత్త్వమును - ఇవి నన్ను స్మరించినందువలన కలుగును.

చతుర్థోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం. చైతన్యస్యైకరూపత్వా ద్భేదో యుక్తో న కర్హిచిత్, జీవత్వం చ తథా జ్ఞేయం రజ్జ్వాం సర్పగ్రహో యథా, రజ్జ్వజ్ఞానా త్క్షణేనైవ యద్వ ద్రజ్జుర్హిసర్పిణీ, భాతి తద్వచ్చితిస్సాక్షా ద్విశ్వాకారేణ కేవలా, ఉపాదానం ప్రపంచస్య బ్రహ్మణోఽన్య న్నవిద్యతే, తస్మా త్సర్వప్రపంచోఽయం బ్రహ్మైవాస్తి నచేతరత్ [1]

తా:- చైతన్యము ఒకే రూపముగుటవలన ఎప్పుడును భేదము యుక్తముకాదు. జీవత్వముకూడ త్రాటియందు సర్పజ్ఞానమువలె తెలియదగినది. రజ్జువునందు రజ్జువనుజ్ఞానములేనందున క్షణములో రజ్జువు సర్పముగానగునో (జ్ఞానమువ)

అట్లే విశ్వాకారము కేవలమైన చితియొక్క భానము జరుగుచున్నది. ప్రపంచమునకు బ్రహ్మకన్న అన్యమైన ఉపాదానములేదు. కావున ఈ ప్రపంచమంతయు బ్రహ్మమేకాని ఇతరముకాదు.

మం.శ్లో॥ వ్యాప్యవ్యాపకతా మిథ్యా సర్వమాత్మేతి శాసనాత్, ఇతి జ్ఞానే వరే తత్త్వే భేదస్యావసరః కుతః, బ్రహ్మణ స్సర్వభూతాని జాయన్తే పరమాత్మనః, తస్మా దేతాని బ్రహ్మైవ భవంతీతి విచిన్తయ, బ్రహ్మైవ సర్వనామాని రూపాది వివిధానిచ, కర్మాణ్యపి సమగ్రాది భాసన్తీవేతి భావయ, సువర్ణా జ్జాయమానస్య సువర్ణత్వఞ్చ శాశ్వతమ్, బ్రాహ్మణో జాయమానస్య బ్రహ్మత్వఞ్చ తథా భవేత్ [౨]

తా:- సర్వమును ఆత్మయే అని శాసనమువలన వ్యాప్యవ్యాపకభావము మిథ్యయే, అని పరతత్త్వము తెలిసినపుడు భేదమునకవసరమేమున్నది? పరమాత్మయైన బ్రహ్మమునుండి సర్వభూతములును పుట్టుచున్నవి. కావున ఇవన్నియు బ్రహ్మమే అని తెలిసికొనుము. బ్రహ్మయే సర్వనామములను, సర్వరూపములను సర్వకర్మలను భాసింపజేయుచున్నదని భావింపుము. బంగారమునుండి తయారైన సర్వాభరణములకును సువర్ణత్వమున్నట్లే, బ్రహ్మమునుండి పుట్టిన ప్రపంచమునకు బ్రహ్మత్వము కలదు.

మం.శ్లో॥ స్వల్పమప్యన్తరం కృత్వా జీవాత్మపరమాత్మనోః, య స్తిష్ఠతి స మూఢాత్మా భయం తస్యాపి భాషితమ్, య దజ్ఞానా ద్భవే ద్ద్వైత మితర త్తత్ప్రపశ్యతి, ఆత్మత్వేన తదా సర్వం నేతర త్తత్ర చాణ్వపి, అనుభూతోఽవ్యయం లోకో వ్యవహారక్షమోఽపిసన్, అసద్రూపో యథాస్వప్న ఉత్తరక్షణబాధితః, స్వప్నే జాగరితం నాస్తి, జాగరే స్వప్నతా నహి, ద్వయమేవ లయేనాస్తి లయోపి హ్యనయోర్నచ [౩]

తా:- జీవాత్మ పరమాత్మలకు కొద్దిగానైన అంతరమునుచేసి ఎవడుండునో, అతడు మూఢుడు. వానికే భయము. ఎవనికి తెలియనందువలన ఇతరమును ద్వైతముగా చూచునో, ఆత్మగా సర్వమును చూడవలెను. ఇతరమైనది అణుమాత్రమైన లేదు. ఈ లోకమంతయు అనుభవింపబడుచున్నది. వ్యవహారయోగ్యమైనదే అయినను, స్వప్నమువలె ఉత్తర క్షణమున బాధకలదై అసద్రూపముకందే. స్వప్నమందు జాగరితములేదు. జాగరమున స్వప్నత్వములేదు. లయమందు ఆ రెండునులేవు. జీవాత్మ పరమాత్మలకాలయమునులేదు.

మం.శ్లో॥ త్రయమేవ భవే న్మిథ్యా గుణత్రయవినిర్మితమ్, అస్య ద్రష్టా గుణాతీతో నిత్యో హ్యేష చిదాత్మకః, యద్వన్మృది ఘటభ్రాన్తి శ్శుక్తౌహి రజితస్థితిః, తద్వద్బ్రహ్మణి

జీవత్త్వం వీక్షమాణే వినశ్యతి, యదా మృది ఘటోనామ కనకే కుండలాభిధా, శుక్తౌహి రజతఖ్యాతి ర్జీవశబ్ద స్తథా పరే, యథైవ వ్యోమ్ని నీలత్త్వం యథా నీరం మరుస్థలే, పురుషత్వం యథాస్థాణౌ తద్వ ద్విశ్వం చిదాత్మని, యథైవ శూన్యే వేతాళో గన్ధర్వాణాం పురం యథా, యథాఽఽకాశే ద్విచంద్రత్వం తద్వత్సత్యే జగత్స్థితిః, యథా తరఙ్గకల్లోలై ర్జలమేవ స్ఫురత్యలమ్, ఘటనామ్నా యథా పృథ్వీ పటనామ్నా హి తన్తవః, జగన్నామ్నా చిదాభాతి సర్వం బ్రహ్మైవ కేవలమ్ [4]

తా:- గుణత్రయముచే నిర్మించబడిన మూడును మిథ్యయే. ఇటవి దృష్టితో గుణాతీతుడైన చిదాత్మకుడైన ఇతడు నిత్యుడు. మృత్తునందు ఘటభ్రాంతి, శుక్తియందు రజతభ్రాంతియెట్టిదో బ్రహ్మయందు జీవత్వభ్రాంతియు నట్టిదే. చూచుచుండగా నశించును. మట్టికి ఘటమని, బంగారమునకు కుండలమని పేరెట్లున్నదో శుక్తియందు రజతఖ్యాతి యున్నట్లే పరమాత్మయందు జీవశబ్దమును వర్తించుచున్నది. ఆకాశమున నీలిమ ఉన్నట్లు, ఎండమావిలో నీరున్నట్లు, స్థాణువునందు పురుషత్వమున్నట్లు ఈ విశ్వము చిదాత్మయందున్నది. శూన్యమున భేతాళుడున్నట్లు గంధర్వనగరము వలెను ఆకాశమున ఇద్దరు చంద్రులు కనబడినట్లు, సత్యమందు జగత్తున్నది. కెరటములరూపమున నీరే స్ఫురించునట్లు, ఘటమను పేరుతో మట్టియున్నట్లు, వస్త్రమను పేరులో దారపుపోచలున్నట్లు, జగత్తను పేరుతో సర్వమును చిత్ బ్రహ్మయే కేవలము భాసించుచున్నది.

మం.శ్లో॥ యథా వన్ధ్యాసుతో నాస్తి యథా నాస్తిమరౌ జలమ్, యథానాస్తి నభోవృక్ష స్తథా నాస్తి జగత్స్థితిః, గృహ్యమాణే ఘటే యద్వన్మృత్తికాభాతి వై బలాత్, వీక్షమాణే ప్రపంచేతు బ్రహ్మైవాభాతి భాసురమ్, సదైవాత్మా విశుద్ధోస్మి హ్యశుద్ధో భాతి వై సదా, యథైవ ద్వివిధా రజ్జుః జ్ఞానినో జ్ఞానినోఽనిశమ్, యథైవ మృణ్మయః కుమ్భ స్తద్వ ద్దేహోఽపి చిన్మయః, ఆత్మానాత్మవివేకోఽయం వృథైవ క్రియతే బుధైః, సర్పత్వేన యథా రజ్జూ రజతత్వేన శుక్తికా, వినిర్ణీతా విమూఢేన దేహత్వేన తథాఽఽత్మతా, ఘటత్వేన యథా పృథ్వీ జలత్వేన మరీచికా, గృహత్వేన హి కాష్ఠాని ఖడ్గత్వేనైవలోహతా, తద్వదాత్మని దేహత్వం పశ్యత్యజ్ఞానయోగత ఇతి [5]

తా:- వంధ్యాసుతుడెట్లులేడో, ఎండమావిలో నీరెట్లులేదో, ఆకాశవృక్షమెట్లులేదో, అట్లే జగత్తునకు స్థితిలేదు. ఘటమునుచూడగా మృత్తికయే కన్పడునట్లు, ప్రపంచమును చూడగా బ్రహ్మయే ప్రకాశించుచు కన్పడును. ఎప్పుడు పరిశుద్ధమైన ఆత్మ అపరిశుద్ధముగా కన్పడునో అప్పుడు అజ్ఞానికి రజ్జువు రెండు విధములుగా కన్పడును. కుండయెట్లు మృణ్మయమో, అట్లే దేహము చిన్మయము. ఈ ఆత్మానాత్మవివేకము పండితులచే వృథాగాచేయబడుచున్నది. రజ్జువు సర్పముగాను, శుక్తి రజతముగాను నిర్ణయించబడినట్లు మూఢునిచే ఆత్మ దేహముగా

నిర్ణయించబడినది. మట్టిని మటముగాను, ఎండమావులను జలముగాను, కట్టెలను గృహముగాను, ఇనుమును లోహముగాను చూచినట్లే అజ్ఞానమువలన ఆత్మయందు దేహత్వమును చూచుచున్నాడు.

పంచమోఽధ్యాయః

మం.శ్లో॥ఓమ్.పునర్యోగం ప్రవక్ష్యామి గుహ్యం బ్రహ్మస్వరూపకమ్, సమాహితమనా భూత్వా శృణు బ్రహ్మన్ యథాక్రమమ్, దశ ద్వారపురం దేహం దశ నాడీమహాపథమ్, దశభి ర్వాయుభి ర్వ్యాప్తం దశేన్ద్రియ పరిచ్ఛదమ్, షడాధారాపవరకం షడన్వయమహావనమ్, చతుష్పీఠ సమాకీర్ణం చతురామ్నాయదీపకం, బిన్దునాదమహాలిఙ్గం విష్ణులక్ష్మీనికేతనమ్, దేహం విష్ణ్వాలయం ప్రోక్తం సిద్ధిదం సర్వదేహినామ్, గుదమేఢ్రాన్తరాళస్థం మూలాధార త్రికోణకమ్, శివస్య జీవరూపస్య స్థానం తద్ధి ప్రచక్షతే, యత్ర కుండలినీనామ పరాశక్తిః ప్రతిష్ఠితా, యస్మాదుత్పద్యతే వాయు ర్యస్మా ద్వహ్నిః ప్రవర్తతే, యస్మాదుత్పద్యతే హంసో యస్మా న్నాదః ప్రవర్తతే, యస్మి న్విలీయతే హంసో యస్మా దుత్పద్యతే మనః, తదేతత్కామ రూపాఖ్యం పీఠం కామఫలప్రదమ్, స్వాధిష్ఠానాహ్వయం చక్రం లిఙ్గం మూలం షడశ్రకమ్ [1]

తా:- ఓ బ్రహ్మ! గుహ్యమైన బ్రహ్మస్వరూపమును చెప్పెదను. సావధాన మనస్కుడవై వినుము. దేహము దశద్వారములుకల పురము; దశనాడులుకల మహామార్గము: దశవాయువులచే వ్యాప్తమైనది, దశేంద్రియము లతో కూడినది. షడాధారములను ముసుగుకలది, షడన్వయములను మహావనముకలది, నాలుగు పీఠములతో వ్యాప్త మైనది, చతురామ్నాయములచే దీపించబడునది, బిందునాద మహాలింగముకలది, లక్ష్మీవిష్ణువులకు స్థానమైనది; అట్టి యీ దేహము విష్ణ్వాలయమని చెప్పబడినది. సర్వదేహులకు సిద్ధిదమైనది. గుద మేఢ్రముల మధ్య ఉన్న మూలాధార త్రికోణముకలది, అది జీవరూపుడైన శివునకు స్థానమని చెప్పుదురు. ఎక్కడ కుండలినియను పరాశక్తియున్నదో, వాయువు, వహ్ని దేనినుండి బయల్దేరుచున్నవో, హంసనాదము, దేనినుండి పుట్టుచున్నదో, హంస దేనిలో లీనమగు చున్నదో, మనస్సు దేనినుండి పుట్టుచున్నదో, ఆ యీ కామరూపమను పేరుకల పీఠము కామఫలప్రదము. స్వాధిష్ఠాన మను పేరుకల చక్రము లింగము. మూలము షడారము.

మం.శ్లో॥నాభిదేశే స్థితం చక్రం దశారం మణిపూరకమ్, ద్వాదశారం మహాచక్రం హృదయే చాప్యనాహతమ్, తదేత త్పూర్ణగిర్యాఖ్యం పీఠం కమలసంభవ, కంఠకూపే విశుద్ధాఖ్యం యచ్చక్రం షోడశాశ్రకమ్, పీఠం జాలంధరం నామ తిష్ఠత్యత్ర చతుర్ముఖ, అజ్ఞానామ

భ్రువో ర్మధ్యే ద్విదళ ఇచ్ఛ్రక ముత్తమమ్, ఉడ్యాణాఖ్యం మహాపీఠ ముపరిష్టాత్ ప్రతిష్ఠితమ్, స్థానాన్యేతాని దేహేఽస్మిన్ శక్తిరూపం ప్రకాశతే, చతురస్రా ధరణ్యాదౌ బ్రహ్మా తత్రాధి దేవతా, అర్ధచంద్రాకృతిజలం విష్ణుస్తస్యాధిదేవతా, త్రికోణమండలం వహ్ని రుద్ర స్తస్యాధిదేవతా, వాయో ర్బిమ్బన్తు షట్కోణం సఙ్కర్షోఽత్రాధిదేవతా, ఆకాశమండలం వృత్తం పరవ స్త్వధిదేవతా, నాదరూపం భ్రువో ర్మధ్యే మనసో మండలం విదుః, శామ్భవ స్థాన మేతత్తే వర్ణితం పద్మసమ్భవ [2]

తా:- నాభిదేశమున దశారమైన మణిపూరక చక్రమున్నది. హృదయదేశమున ద్వాదశారమైన అనాహత మను మహాచక్రమున్నది. ఇదే పూర్ణగిరిపీఠము. కంఠకూటమున షోడశారమైన విశుద్ధమను చక్రమున్నది. ఇక్కడ జాలంధర పీఠమున్నది; భ్రూమధ్యదేశమున ద్విదళమైన ఆజ్ఞాచక్రమున్నది. దీనిపైన ఉడ్యాణమను పీఠమున్నది. ఈ దేహమందు ఈ స్థానములు శక్తిరూపముగా ప్రకాశించుచున్నవి. ధరణ్యాదిలోనున్న చతురస్రచక్రమునకు బ్రహ్మ అధిదేవత. దానిపైన అర్ధచంద్రాకృతి జలమున్నది; దానికి విష్ణువధిదేవత; వహ్ని త్రికోణమండలము. రుద్రుడు దాని కధిదేవత. వాయుబింబము షట్కోణము. దానికి సంకర్షణుడధిదేవత. ఆకాశమండలము వృత్తము. దానికధిదేవత పరవస్తువు. భ్రూమధ్యమున నాదరూపమైన మనోమండలము ఉన్నది. ఇది శాంభవస్థానము.

మం.శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి నాడీచక్రస్య నిర్ణయమ్, మూలాధార త్రికోణస్థా సుషుమ్నా ద్వాదశాన్తగా, మూలార్ధఛిన్న వంశాభా బ్రహ్మనాడీతి సా స్మృతా, ఇడాచ పిఙ్గళా చైవ తస్యాః పార్శ్వద్వయ స్థితే, విలమ్బిన్యా మనుస్యూతే నాసికాన్త ముపాగతే ఇడాయాం హేమరూపేణ వాయు ర్వామేన గచ్ఛతి, పిఙ్గళాయాస్తు సూర్యాత్మా యాతి దక్షిణపార్శ్వతః, విళమ్బినీతి యా నాడీ వ్యక్తానాభౌ ప్రతిష్ఠితా, తత్ర నాడ్య స్సముత్పన్నా స్తిర్యగూర్ధ్వ మధోముఖాః, తన్నాభిచక్ర మిత్యుక్తం కుక్కుటాండమివ స్థితమ్, గాన్ధారీ హస్తి జిహ్వాచ తస్మా న్నేత్రద్వయ ఙ్గతే, పూషా చాలంబుసా చైవ శ్రోత్రద్వయ ముపాగతే, శూరా నామ మహానాడీ తస్మా ద్భ్రూమధ్య మాశ్రితా, విశ్వోదరీ తు యా నాడీ సా భుంక్తే ఽన్నం చతుర్విధమ్, సరస్వతీతి యానాడీ సా జిహ్వాన్తం ప్రసర్పతి, రాకాహ్వయా తు యా నాడీ పీత్వాతు సలిలం క్షణాత్, క్షుత ముత్పాదయేత్ ఘ్రాణే శ్లేష్మాణం సఞ్చి నోతి చ, కణ్ఠకూపోద్భవా నాడీ శంఖిన్యాఖ్యా అధోముఖీ [3]

తా:- ఇటుపై నాడీచక్రముయొక్క నిర్ణయమును చెప్పెదను. మూలాధారమున ఉన్న సుషుమ్న ద్వాదశాంతగతమై యున్నది. మూలమున సగము తెగగొట్టబడిన వెదురువంటిది. అది బ్రహ్మనాడియనబడును. ఇడా పింగళానాడులు దాని ప్రక్కలందున్నవి. విలంబినివెంట నాసికాంతమువచ్చియున్నవి. ఇడయందు హేమరూపమున వాయువు హేమముచే నడచును. పింగళయందు సూర్యాత్మ దక్షిణ పార్శ్వమున వెళ్ళుచుండును. విలంబినియను నాడి వ్యక్తమై నాభియందు ప్రతిష్ఠితమైనది. అక్కడ చాల నాడులు ఉత్పన్నములై అడ్డముగాను, పైకి క్రిందికి ముఖములు కలవైయున్నవి. అది నాభిచక్రమనబడును. కోడిగ్రుడ్డువలెనుండును. గాంధారి, హస్తిజిహ్వయను రెండు నాడులు అక్కడినుండి రెండు కన్నులను పొందియున్నవి. పూస, అలంబుస యనునాడులు శ్రోత్రద్వయమును పొందియున్నవి. శూరయను మహానాడి అక్కడినుండి భ్రూమధ్యమును పొందినది. విశ్వోదరియనునాడి చతుర్విధమైన (భక్ష్య భోజ్య లేహ్య చోష్య) అన్నమును భుజించును. సరస్వతియను నాడి జిహ్వాగ్రము వెళ్ళును. రాకయనునాడి నీటిని క్షణములో త్రాగును.ముక్కునందు తుమ్మును కల్గించును. శ్లేష్మమును కల్గించును. కంఠకూపమున పుట్టిన శంఖినియను నాడి అధోముఖమైనది.

మం.శ్లో॥అన్నసారం సమాదాయ మూర్ధ్ని సంచినుతే సదా, నాభే రధోగతా స్తిస్రో నాడయ స్స్యు రధో ముఖాః, మలం త్యజేత్కుహూర్నాడీ మూత్రం ముఞ్చతి వారుణీ, చిత్రాఖ్యా సీవినీ నాడీ శుక్ల మోచనకారిణీ, నాడీచక్ర మితి ప్రోక్తం బిన్దురూప మతశ్శృణు [4]

తా:- (శంఖినియనునాడి) అన్నసారమును తీసికొని, మూర్ధయందు ఎప్పుడును కూడబెట్టుచుండును. నాభికి క్రిందనున్న మూడు నాడులు అధోముఖములై యుండును. కుహూవనునాడి మలవిసర్జనచేయును. వారుణియనునాడి మూత్ర విసర్జనచేయును. చిత్రమను సీవినీనాడి శుక్లమును విమోచనముచేయునది, ఇట్లు నాడీచక్రము చెప్పబడినది, ఇక బిందురూపమును వినుము.

మం.శ్లో॥స్థూలం సూక్ష్మం పరంచేతి త్రివిధం బ్రహ్మణో వపుః, స్థూలం శుక్లాత్మకం బిన్దు సూక్ష్మం పఞ్చాగ్ని రూపకమ్, సోమాత్మకః పరః ప్రోక్త స్సదా సాక్షీ సదాచ్యుతః పాతాళానా మధో భాగే కాలాగ్ని ర్యః ప్రతిష్ఠితః, సమూలాగ్ని శ్శరీరేఽస్మిన్ యస్మా న్నాదః ప్రజాయతే, బడబాగ్ని శ్శరీరస్థో హ్యస్థిమధ్యే ప్రవర్తతే, కాష్ఠపాషాణయో ర్వహ్ని ర్హ్యస్థి మధ్య స్థితో యథా, కాష్ఠ పాషాణజో వహ్నిః పార్థివో గ్రహణం గతః, అన్తరిక్షగతో వహ్ని ర్వైద్యుతః స్వాంతరాత్మకః, నభస్థ స్సూర్యరూపోఽగ్ని ర్నాభిమండలమాశ్రితః, విషం వర్షతి సూర్యోఽసౌ స్రవత్యమృత మున్ముఖః, తాలుమూలే స్థితశ్చంద్రః సుధాం వర్షత్య ధోముఖః, భ్రూమధ్యనిలయో బిన్దు శ్శుద్ధస్ఫటికసన్నిభః, మహావిష్ణోశ్చ దేవస్య తత్సూక్ష్మం రూపముచ్యతే [౫]

తా:- బ్రహ్మయొక్క శరీరము స్థూలము, సూక్ష్మము, పరము అనిమూడు విధములు. స్థూలమైనది శుక్లాత్మక బిందువు. సూక్ష్మము పంచాగ్ని రూపము. పరము సోమాత్మకము. సదాసాక్షి, అచ్యుతుడును, అధోలోకములైన పాతాళములకు అడుగున ఏ కాలాగ్ని ప్రతిష్ఠితమైయున్నదో, ఈ శరీరమున దేనివలన నాదము పుట్టుచున్నదో ఆ మూలాగ్ని అదే బడబాగ్ని శరీరస్థమై అస్థిమధ్యమున ఉండును. అస్థిమధ్యమున ఉన్నట్లే కాష్ఠపాషాణములలోని వహ్ని. కాష్ఠపాషాణ వహ్ని పార్థివము. అంతరిక్షగతమైన వహ్ని వైద్యుతము (మెరుపులోనిది) స్వాంతరాత్మకము. ఆకాశస్థమైన సూర్యరూపమైన అగ్ని నాభిమండలము నాశ్రయించియున్నది. సూర్యుడు విషమును వర్షించును. ఉన్ముఖుడై అమృతమును స్రవించును. తాలు మూలమున ఉన్న చంద్రుడు అధోముఖుడై అమృతము వర్షించును. భ్రూమధ్యమునను్న బిందువు శుద్ధస్ఫటికమువంటిది, అది మహావిష్ణువునకు మహాదేవునకు సూక్ష్మరూపమనబడును.

మం.శ్లో॥ ఏతత్పంచాగ్నిరూపం యో భావయ న్బుద్ధిమాన్ధియా, తేన భుక్తం చ పీతంచ హుతమేవ న సంశయః, సుఖసంసేవితం స్వప్నం సుజీర్ణ మితభోజనమ్, శరీరశుద్ధిం కృత్వాదౌ సుఖ మాసనమా స్థితః, ప్రాణస్య శోధయే న్మార్గం రేచపూరకకుమ్భకైః, గుద మాకుంచ్య యత్నేన మూలశక్తిం ప్రపూజయేత్, నాభౌ లింగస్య మధ్యేతు ఉడ్యాణాఖ్యఞ్చ బన్ధయేత్, ఉడ్డీయ యాతి తేనైవ శక్తితోడ్యాణపీఠకమ్, కంఠం సంకోచయేత్కించి ద్బన్ధో జాలన్ధరోహ్వయమ్, బన్ధయే త్ఖేచరీ ముద్రాం దృఢచిత్త స్సమాహితః, కపాలవివరే జిహ్వా ప్రవిష్టా విపరీతగా, భ్రువో రన్తర్గతా దృష్టి ర్ముద్రా భవతి ఖేచరీ, ఖేచర్యా ముద్రితం యేన వివరం లమ్బికోర్ధ్వతః, న పీయూషం పతత్యగ్నౌ నచ వాయుః ప్రధావతి, న క్షుధా నతృషా నిద్రా నైవాలస్యం ప్రజాయతే, నచ మృత్యుర్భవే త్తస్య యోముద్రాం వేత్తి ఖేచరీమ్, తతః పూర్వాపరే వ్యోమ్ని ద్వాదశాన్తేఽచ్యుతాత్మకే, ఉడ్యాణపీఠే నిర్ద్వన్ద్వే నిరాలమ్బే నిరఞ్జనే, తతః పఙ్కజమధ్యస్థం చంద్రమండలమధ్యమమ్, నారాయణ మనుధ్యాయేత్ స్రవన్త మమృతం సదా [6]

తా:- ఈ పంచాగ్ని రూపమును ఏ బుద్ధిమంతుడు బుద్ధితో భావించునో, వాడు తిన్నది, త్రాగినది, హుతమగును. సంశయములేదు. సుఖము సేవింపబడిన స్వప్నము, సుఖముగా జీర్ణమైన భోజనము నొక్కటే. ముందుగా శరీర శుద్ధిచేసికొని సుఖాసనస్థుడై రేచక పూరక కుంభకములతో ప్రాణమార్గమును శోధించవలెను. ప్రయత్నముతో గుదమును ఆకుంచనముచేసి మూలశక్తిని పూజింపవలెను. నాభియందు, లింగమధ్యమునను ఉడ్యాణమును బంధించవలెను. దానితో ఉడ్యాణపీఠము లేచి పైకెగిరిపోవును. కొద్దిగా కంఠమును సంకోచించవలెను. ఇవి జాలంధర బంధము. దృఢచిత్తుడై, సావధానముగా ఖేచరీముద్రను బంధించవలెను. జిహ్వ విపరీతముగావెళ్ళి కపాల వివరమున ప్రవేశించిన, దృష్టి భ్రూమధ్యగతమైన ఖేచరీముద్రయగును. లంబికకు పైన వివరము ఖేచరిచే ముద్రితమైనది. (కొండనాలుకకు పైనున్న

రంధ్రము నాలుకను మడచి. మూయవలెను) అప్పుడు అమృతము అగ్నిలోపడిపోదు: వాయువు చలించదు. ఆకలి ఉండదు. దప్పిక ఉండదు. నిద్రరాదు; అలసత్వముండదు. ఎవరైతే ఖేచరీముద్ర నెరుగునో వానికి మృత్యువుండదు. తర్వాత పూర్వాపరమైన ఆకాశమున, ద్వాదశాన్తమున, అచ్యుతాత్మకమైన, నిరాలంబము, నిరంజనమునైన ఉర్థ్వాజ పీఠమున పంకజ మధ్యస్థుడు చంద్రమండలమధ్యగుడునైన ఎప్పుడును అమృతమును స్రవించుచుండు నారాయణుని ధ్యానించవలెను.

మం.శ్లో॥భిద్యతే హృదయగ్రన్థి శ్ఛిద్యన్తే సర్వ సంశయాః, క్షీయన్తే చాస్యకర్మాణి తస్మి న్దృష్టే పరావరే, అథ సిద్ధిం ప్రవక్ష్యామి సుఖోపాయం సురేశ్వర, జితేంద్రియాణాం శాన్తానాం జిత శ్వాస విచేతసామ్, నాదే మనోలయం బ్రహ్మన్ దూరశ్రవణకారణమ్, బిన్దౌ మనోలయం కృత్వా దూరదర్శన మాప్నుయాత్, కాలాత్మని మనోలీనం త్రికాలజ్ఞాన కారణమ్, పరకాయమనోయోగః పరకాయప్రవేశకృత్, అమృతం చింతయే న్మూర్ధ్ని క్షుత్తృష్ణా విష శాన్తయే, పృథివ్యాం ధారయే చ్ఛిత్తం పాతాళగమనం భవేత్, సలిలే ధారయేచ్చిత్తం నామ్భసా పరిభూయతే, అగ్నౌ సన్ధానయే చ్చిత్త మగ్నినా దహ్యతే న సః, వాయౌ మనోలయం కుర్యా దాకాశగమనం భవేత్, ఆకాశే ధారయే చ్చిత్త మణిమాదిక మాప్నుయాత్ [7]

తా:- అప్పుడు హృదయగ్రంధి భేదించును. అన్ని సంశయములుపోవును. పరావరుడైన అతడు చూడబడగా ఇతని కర్మలన్నియు క్షీణించును. ఓ సురేశ్వరా! సుఖమైన ఉపాయముకల సిద్ధిని చెప్పుదును. శాంతులు, శ్వాస, చిత్తములను జయించిన జితేంద్రియులకు నాదమందు మనస్సు లయమగుట దూరశ్రవణమునకు కారణము. బిందువునందు మనస్సును లయముచేసిన దూరదర్శనముకల్గును, కాలాత్మయందు మనస్సు లీనమైన త్రికాలజ్ఞానము కల్గును. పరకాయ మనస్సులను కలిపిన పరకాయప్రవేశము కల్గును. మూర్ధయందు అమృతము చింతించిన, ఆకలి-దప్పికలు, విషము శాంతించును. పృథివియందు చిత్తమును ధారణచేసిన పాతాళగమనముకల్గును. సలిలమందు చిత్తమును ధారణచేసిన, నీడవలన పరాభవింపబడదు (జలస్తంభన కల్గును). అగ్నియందు చిత్తమును సంధానముచేసిన అగ్నిచే దహింపబడడు. వాయునందు మనస్సును లయముచేసిన ఆకాశగమనముకల్గును. ఆకాశమందు మనస్సును ధారణచేసిన అణిమాదిసిద్ధులను పొందును.

మం.శ్లో॥విరాడ్రూపే మనో యుంజన్ మహిమాన మవాప్నుయాత్, చతుర్ముఖే మనోయుంజన్ జగత్ సృష్టికరో భవేత్, ఇన్ద్రరూపిణ మాత్మానం భావయన్ భోగవా న్భవేత్, విష్ణురూపీ మహాయోగీ పాలయే దఖిలం జగత్, రుద్రరూపే మనో యుంజన్ సంహరత్యేవ తేజసా, నారాయణే మనో యుంజన్ నారాయణమయో భవేత్,వాసుదేవే మనోయుంజన్ సర్వసిద్ధి

మవాప్నుయాత్, యథా సఙ్కల్పయేద్యోగీ యోగయుక్తో జితేంద్రియః, తథా తత్తదవాప్నోతి భావ ఏవాత్రకారణమ్, గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవ స్సదాచ్యుతః, న గురో రధికః కశ్చిత్త్రిషు లోకేషు విద్యతే, దివ్యజ్ఞానోపదేష్టారం దేశికం పరమేశ్వరమ్, పూజయేత్పరయా భక్త్యా తస్య జ్ఞానఫలం భవేత్, యథా గురు స్తథై వేశో యథై వేశ స్తథా గురుః, పూజనీయో మహాభక్త్యా న భేదో విద్యతేఽనయోః, నాద్వైతవాదం కుర్వీత గురుణాసహ కుత్రచిత్ [౮]

తా. విరాడ్రూపునియందు మనస్సును కలిపిన మహిమనుపొందును. చతుర్ముఖునియందు మనస్సును లయముచేసిన జగత్సృష్టికర్త యగును. ఆత్మను (తనను) ఇంద్రరూపముకలవానిగా భావించిన భోగవంతుడగును. విష్ణురూపియైన మహాయోగి అఖిలజగత్తును పాలించును. రుద్రరూపమున మనస్సును లయముచేసిన, తేజస్సుచే సంహరించును. నారాయణునియందు మనస్సునుకలిపిన, నారాయణమయుడగును. వాసుదేవునియందు మనస్సునుకలిపిన సర్వసిద్ధినిపొందును. యోగయుక్తుడైన యోగి ఎట్లు సంకల్పించునో, ఆ రీతిగా ఆయా వస్తువులనుపొందును. ఇక్కడ భావమే (సంకల్పము) కారణము. గురువు బ్రహ్మ, గురువు విష్ణువు, గురువు దేవుడైన అచ్యుతుడు; గురువుకన్న అధికుడు ముల్లోకములందును లేడు. దివ్యజ్ఞానోపదేశముచేసిన, పరమేశ్వరుడైన ఆచార్యునిపరమైన భక్తితో పూజించవలెను. వానికి జ్ఞానఫలముకల్గును. గురువెట్లో ఈశ్వరుడునట్లే, ఈశుడెట్లో గురుడునట్లే, మహాభక్తితో పూజింపదగినవాడు. వీరిద్దరికి భేదములేదు. గురువుతోకూడ అద్వైతవాదము నెక్కడను చేయరాదు.

మం.శ్లో॥ అద్వైతం భావయేద్భక్త్యా గురోర్దేవస్య చాత్మనః, యోగశీర్షం మహాగుహ్యం యో జానాతి మహామతిః, న తస్య కించిదజ్ఞాతం త్రిషులోకేషు విద్యతే, న పుణ్యపాపే న స్వస్థో నదుఃఖం నపరాజయః, నచాస్తి పున రావృత్తి రస్మిన్ సంసారమండలే, సిద్ధౌ చిత్తం నకుర్వీత చఞ్చలత్వేన చేతసః, తథాఽపి జ్ఞాతతత్త్వోఽసౌ ముక్త ఏవ నసంశయః, ఇత్యుపనిషత్ [౯]

తా. భక్తితో గురునికి, దేవునికి, తనకు అద్వైతమును - అభేదమును భావించవలెను. మహాగుహ్యమైన యోగశీర్షము నెవడు తెలిసికొనునో వానికి మూడు లోకములందును తెలియనిదేమియునుండదు. పుణ్యపాపములులేవు; స్వస్థములేదు. దుఃఖములేదు; పరాజయములేదు. ఈ సంసారమండలమున పునరావృత్తిలేదు. చిత్తము చంచలము కనుక సిద్ధియందే ఉంచరాదు. అయినప్పటికి ఇతడు జ్ఞాతతత్త్వుడై ముక్తుడే అగును. అని ఉపనిషత్తు.

షష్ఠోఽధ్యాయః

మం.శ్లో॥ ఉపాసనాప్రకారం మే ప్రబ్రూహి పరమేశ్వర, యస్య విజ్ఞాన మాత్రేణ ముక్తో భవతి సంసృతేః, ఉపాసనాప్రకారం తే రహస్యం శ్రుతిసారకమ్, హిరణ్యగర్భ వక్ష్యామి శ్రుత్వా సమ్యగుపాసయ, సుషుమ్నాయై కుణ్డలిన్యై సుధాయై చన్ద్రమణ్డలాత్, మనోన్మన్యై నమ స్తుభ్యం మహాశక్త్యై చిదాత్మనే [1]

తా:- ఓ పరమేశ్వరా! నాకు ఉపాసనాప్రకారమును చెప్పుము, దేనిని తెలిసినంతమాత్రమున సంసారము నుండి ముక్తుడగునో: ఓ బ్రహ్మ! రహస్యము, శ్రుతిసారమునైన ఉపాసనాప్రకారమును నీకు చెప్పెదను; విని బాగుగా ఉపాసించుము. సుషుమ్నకు, కుండలినికి, చంద్రమండల సుధకు, మనోన్మనికి, మహాశక్తికి, చిదాత్మకు నమస్కారము.

మం.శ్లో॥ శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధాన మభినిస్సృతైకా, తయోర్ధ్వమాయ న్నమృతత్వమేతి విష్వ జ్ఞన్యా ఉత్క్రమణే భవన్తి. ఏకోత్తరం నాడిశతం తాసాంమధ్యే వరా స్మృతా, సుషుమ్నాతు వరే లీనా విరజా బ్రహ్మరూపిణీ. ఇడా తిష్ఠతి వామేన పిఙ్గళా దక్షిణేనతు, తయోర్మధ్యే వరం స్థానం య సంవేద స వేదవిత్, ప్రాణం సన్ధారయే త్తస్మిన్ నాసాభ్యన్తరచారిణః, భూత్వా తత్రాయత ప్రాణః శనై రేవ సమభ్యసేత్, గుదస్య పృష్ఠ భాగేఽస్మిన్ వీణాదణ్డస్స దేహభృత్, దీర్ఘాస్థిదేహపర్యన్తం బ్రహ్మనాడీతి కథ్యతే. తస్యాన్తే సుషిరం సూక్ష్మం బ్రహ్మనాడీతి సూరిభిః, ఇడాపిఙ్గళయోర్మధ్యే సుషుమ్నా సూర్యరూపిణీ, సర్వం ప్రతిష్ఠితం తస్మిం త్సర్వగం విశ్వతో ముఖమ్, తస్య మధ్యగతా స్సూర్య సోమాగ్ని పరమేశ్వరాః, భూతలోకా దిశః క్షేత్రా స్సముద్రాః పర్వతా శ్శిలాః, ద్వీపాశ్చ నిమ్నగా వేదా శ్శాస్త్రవిద్యాకలాక్షరాః, స్వరమన్త్రపురాణాని గుణాశ్చైతే చ సర్వశః, బీజం బీజాత్మక స్తేషాం క్షేత్రజ్ఞః ప్రాణవాయవః సుషుమ్నా న్తర్గతం విశ్వం తస్మిం త్సర్వం ప్రతిష్ఠితమ్ [2]

తా:- హృదయమున నూటొక్క నాడులున్నవి. వానిలో మూర్ధలోనికి వెళ్ళినది ఒక్కటే. దానితో పైకి వెళ్ళినవాడు అమృతత్వమునుపొందును, తక్కినవి అడ్డముగా ప్రసరించి ప్రాణోత్క్రమణమునకగును. నూటొక్క

నాడులలో పరానాడి ఒకటి. సుషుమ్న పరమందు లీనమగును. అది విరజ, బ్రహ్మరూపిణి, ఎడమవైపున ఇడ, కుడి వైపున పింగళ ఉండును. వాటి మధ్యలోనున్న పరస్థానము నెరిగినవాడు వేదవేత్త. నాసాభ్యంతరచారియైన దానియందు ప్రాణమును ధారణచేయవలెను. నియతమైన ప్రాణముకలవాడై మెల్లగా నభ్యసించవలెను. గుదమునకు పృష్ఠభాగమున వీణాదండమున్నది. అదే దేహమును నిల్పును. దీర్ఘాస్థి, దేహపర్యంతమున్నది. బ్రహ్మనాడియని చెప్పబడును. దాని చివరన సూక్ష్మమైన రంధ్రమున్నది. ఇడాపింగళ మధ్యనున్న సుషుమ్న సూర్యరూపిణి. సర్వమును పొందిన విశ్వతో ముఖమైన సర్వము దానియందు ప్రతిష్ఠితమైనది. దానిమధ్యన సూర్య, చంద్ర, అగ్ని, పరమేశ్వరులున్నారు. భూత లోకములు, దిక్కులు, క్షేత్రములు, సముద్రములు, పర్వతములు, శిలలు, ద్వీపములు, నదులు, వేదములు, శాస్త్ర ములు, విద్యలు, కళలు, అక్షరములు, స్వరములు, మంత్రములు, పురాణములు గుణములు - అన్నియు అక్కడనే యున్నవి. బీజము, వాటికి బీజాత్మకుడు క్షేత్రజ్ఞుడు, ప్రాణవాయువులు, విశ్వమంతయు సుషుమ్నయందతర్గతము. దానియందు సర్వమును ప్రతిష్ఠితమైనది.

మం.శ్లో॥ నానా నాడి ప్రసవగ్ం సర్వభూతాన్తరాత్మని, ఊర్ధ్వమూల మధ శ్శాఖం వాయు మార్గేణ సర్వగమ్, ద్విసప్తతి సహస్రాణి నాడ్యస్స్యు ర్వాయుగోచరాః. సర్వమార్గేణ సుషిరా స్తిర్యఞ్చ స్సుషిరాత్మకాః, అధ శ్చోర్ధ్వఞ్చ కుణ్డల్యా స్సర్వద్వారనిరోధనాత్, వాయునాసహ జీవోర్ధ్వగామీ మోక్ష మవాప్నుయాత్, జ్ఞాత్వా సుషుమ్నాం తద్భేదం కృత్వా వాయుఞ్చ మధ్యగమ్, కృత్వాతు చైన్దవస్థానే ఘ్రాణరన్ధ్రే నిరోధయేత్, ద్విసప్తతి సహస్రాణి నాడిద్వారాణిపఞ్జరే, సుషుమ్నా శామ్భవీశక్తి శ్శేషా స్త్వన్యే నిరర్థకాః, హృల్లేఖి పరమానన్దే తాలుమూలే వ్యవస్థితే, అత ఊర్ధ్వం నిరోధేతు మధ్యమం మధ్య మధ్యమమ్, ఉచ్చారయేత్పరాం శక్తిం బ్రహరన్ధ్రనివాసినీమ్, యది భ్రమరసృష్టి స్స్యాత్ సంసార భ్రమణం త్యజేత్ [౩]

తా॥ నానా నాడులకు కారణమైనది సర్వభూతాంత రాత్మయందున్నది. ఊర్ధ్వమూలము, అధశ్శాఖము, వాయుమార్గమున సర్వమును సంచరించునది. వాయుగోచరములైన నాడులు డెబ్బదిరెండువేలు ఉన్నవి. అన్ని మార్గము లందు వాటికి రంధ్రములున్నవి. అడ్డముగాను ఉన్నవి. కుండలికి క్రింద పైన అన్ని ద్వారములను నిరోధించినందున, వాయువుతోకూడ ఊర్ధ్వగామియైన జీవుడు మోక్షమును పొందును. సుషుమ్న నెరిగి, దానిని ఛేదించి, వాయువును దాని మధ్యన వెళ్ళునట్లుచేసి, చంద్రస్థానమైన ఘ్రాణరంధ్రమున నిరోధించవలెను. డెబ్బదిరెండువేల నాడీద్వారములను పంజరమునందువలె బంధించవలెను. సుషుమ్న శాంభవీశక్తి, తక్కినవన్నియు నిరర్థకములు. హృదయలేఖకు పరమానందమైన తాలుమూలమున ఉండగా, దీనికిపైన నిరోధించిన పరమానందము. మధ్య నిరోధించిన మధ్యమము. బ్రహ్మరంధ్ర నివాసినియైన పరాశక్తిని ఉచ్చరించవలెను. భ్రమర సృష్టి జరిగినచో సంసారభ్రమణమును వదలును.

మం.శ్లో॥ గమాగమస్థం గమనాదిశూన్యం చిద్రూపదీపం తిమిరాపహారమ్, పశ్యామితే సర్వజనాన్తరస్థం నమామి హంసం పరమాత్మరూపమ్, అనాహతస్య శబ్దస్య తస్య శబ్దస్య యో ధ్వనిః, ధ్వనే రన్తర్గతం జ్యోతిఃజ్యోతిషో న్తర్గతం మనః, తన్మనో విలయం యాతి తద్విష్ణోః పరమం పదమ్, కేచిద్వదన్తి చాధారం సుషుమ్నా చ సరస్వతీ, ఆధారాజ్జాయతే విశ్వం విశ్వం తత్రైవ లీయతే, తస్మాత్సర్వ ప్రయత్నేన గురుపాదం సమాశ్రయేత్, ఆధారశక్తి నిద్రాయాం విశ్వమ్భవతి నిద్రయా, తస్యాం శక్తి ప్రబోధేన త్రైలోక్యం ప్రతిబుధ్యతే, అధారం యో విజానాతి తమసః పరమశ్నుతే తస్య విజ్ఞాన మాత్రేణ నరః పాపైః ప్రముచ్యతే [4]

తా:- గమాగమములనుండువాడు, గమనాదులులేనివాడు, చిద్రూపమైన దీపమైనవాడు, తిమిరమును పోగొట్టువాడు, పరమాత్మరూపమైన, సర్వజనుల అంతరస్థుడైన హంసుని చూచెదను; నమస్కరింతును. అనాహత శబ్దమున కేధ్వనియున్నదో, ఆ ధ్వనికి మధ్యలో జ్యోతియున్నది. జ్యోతికిమధ్య మనస్సున్నది. ఆ మనస్సు విలయము పొందినదే విష్ణువుయొక్క పరమపదము. కొందరు సుషుమ్న సరస్వతియు ఆధారమని చెప్పుదురు. ఆధారమునుండి విశ్వము పుట్టును. విశ్వమక్కడనే లీనమగును. కావున సర్వప్రయత్నముతోను గురుపాదము నాశ్రయించవలెను. ఆధారశక్తి నిద్రించునపుడు విశ్వమంతయు నిద్రలోనుండును. దానిశక్తి ప్రబోధముతో ముల్లోకములు మేల్కొనును. ఆధారము నెవడెరుగునో వాడు తమస్సుయొక్క పారముపొందును. దానిని తెలిసినంతమాత్రమున నరుడు పాపముల నుండి విముక్తుడగును.

మం.శ్లో॥ ఆధారచక్రమహసావిద్యుత్పుంజసమప్రభా, తథా ముక్తిర్న సందేహో యది తుష్టః స్వయం గురుః, ఆధారచక్రమహసా పుణ్యపాపే నికృన్తయేత్, ఆధారవాతరోధేన లీయతే గగనాన్తరే, ఆధారవాతరోధేన శరీరం కమ్పతే యథా, ఆధారవాతరోధేన యోగీ నృత్యతి సర్వదా, ఆధారవాతరోధేన విశ్వం తత్రైవ దృశ్యతే, సృష్టిరాధారమాధారమాధారే సర్వదేవతాః, ఆధారేసర్వవేదాశ్చ తస్మాదాధార మాశ్రయేత్, ఆధార పశ్చిమే భాగే త్రివేణీసంగమో భవేత్, తత్ర స్నాత్వా చ పీత్వాచ నరః పాపాత్ప్రముచ్యతే, ఆధారే పశ్చిమం లింగం కవాటం తత్ర విద్యతే, తస్యోద్ఘాటన మాత్రేణ ముచ్యతే భవ బన్ధనాత్, ఆధారపశ్చిమేభాగే చంద్రసూర్యౌ స్థిరౌ యది, తత్ర తిష్ఠతి విశ్వేశో ధ్యాత్వా బ్రహ్మమయో భవేత్, ఆధారపశ్చిమేభాగే మూర్తిస్తిష్ఠతి సంజ్ఞయా, షట్చక్రాణి చ నిర్భిద్య బ్రహ్మరన్ధ్రాద్బహిర్గతమ్, వామదక్షే నిరుధ్నన్తి ప్రవిశన్తి సుషుమ్నయా, బ్రహ్మరంధ్రం ప్రవిశ్యాన్తస్తే యాన్తి పరమాం గతిమ్ [౫]

తా:- ఆధారచక్రముయొక్క కాంతిచే - మెరుపుతీగెల సముదాయముతో సమమైన కాంతికలది. అట్లు ముక్తివచ్చుటకు సందేహములేదు. గురువు స్వయముగా తృప్తిపడినచో ఆధారచక్రకాంతిచే పుణ్యపాపములను ఖండించవలెను. ఆధారముననున్న వాయునిరోధముచే గగనాంతరమున లీనమగును, ఆధారమందలి వాయునిరోధమున శరీరము కంపించును, దానిచేతనే యోగి ఎల్లప్పుడును నృత్యముచేయును. దానిచేతనే విశ్వమంతయు అక్కడనే కనబడును. సృష్టికి ఆధారచక్రమాధారము. ఆధారమున సర్వదేవతలు ఉన్నారు. సర్వవేదములు అక్కడనే ఉన్నవి. అందుచే ఆధారము నాశ్రయించవలెను. ఆధారమునకు పశ్చిమ భాగమున త్రివేణిసంగమమున్నది. అక్కడ స్నానము చేసినను, పానముచేసినను నరుడు పాపమునుండి విడువబడును. ఆధారమున పశ్చిమలింగమున్నది. కవాటమక్కడ ఉన్నది. దాని నుద్ఘాటన (తెరచుట) మాత్రాన భవబంధమునుండి విడువడును. ఆధారమునకు పశ్చిమ భాగమున సూర్యచంద్రులు స్థిరముగానున్న యెడల విశ్వేశుడక్కడనుండును. అతనిని ధ్యానించి బ్రహ్మమయుడగును. ఆధార పశ్చిమభాగమున సంజ్ఞచే మూర్తియుండును. షట్చక్రములను భేదించి, బ్రహ్మరంధ్రమునుండి బహిర్గతమైన దానిని వామదక్షములను నిరోధింతురు. సుషుమ్నచే ప్రవేశింతురు. బ్రహ్మరంధ్రమును ప్రవేశించి, లోపల, పరమగతిని పొందుదురు.

మం.శ్లో॥సుషుమ్నాయాం యదా హంస స్త్వధశ్చోర్ధ్వం ప్రధావతి, సుషుమ్నాయాం యదా ప్రాణం భ్రామయేద్యో నిరన్తరమ్, సుషుమ్నాయాం యదా ప్రాణః స్థిరో భవతి ధీమతామ్, సుషుమ్నాయాం ప్రవేశేన చంద్రసూర్యౌ లయం గతౌ, తదా సమరసం భావం యో జానాతి స యోగవిత్, సుషుమ్నాయాం యదా యస్య మ్రియతే మనసో రయః, సుషుమ్నాయాం యదా యోగీ క్షణమేకఞ్చ తిష్ఠతి, సుషుమ్నాయాం యదా యోగీ సులగ్నో లవణామ్బువత్. సుషుమ్నాయాం యదాయోగీ లీయతే క్షీరనీరవత్, భిద్యతే చ తదా గ్రంథిః ఛిద్యన్తే సర్వసంశయాః, క్షీయంతే పరమాకాశే తే యాన్తి పరమాం గతిమ్ [6]

తా:- సుషుమ్నయందు హంస ఎప్పుడు క్రిందికి పైకి వెళ్ళుచుండునో, సుషుమ్నయందు ఎప్పుడు ప్రాణమును యోనిలోపలికి త్రిప్పునో, సుషుమ్నయందు ఎప్పుడు ప్రాణము బుద్ధిమంతులకు స్థిరమగునో, సుషుమ్నయందు చంద్రసూర్యులు లయమును పొందుదురో, అప్పుడెవడు సమరసభావము నెవడెరుగునో అతడు యోగవేత్త. సుషుమ్నయందు ఎప్పుడు ఎవనియొక్క మనోవేగము కొలవబడునో, యోగి సుషుమ్నయందు ఎప్పుడు ఒక్క క్షణమైనను నిలుచునో, యోగి సుషుమ్నయందెప్పుడు ఉప్పు - నీరువలె సులగ్నుడు (బాగా కలిసినవాడు) అగునో, యోగి ఎప్పుడు పాలు - నీరువలె కలిసిపోవునో, అప్పుడు హృదయగ్రంథి పగులును. సర్వసంశయములును పోవును. అవి పరమాకాశమున క్షీణించును. అట్టివారు పరమగతి పొందుదురు.

మం.శ్లో॥ గంగాయాం సాగరే స్నాత్వా నత్వాచ మణికర్ణికామ్, మధ్యనాడీవిచారస్య కలాం నార్హంతి షోడశీమ్, శ్రీశైలదర్శనాన్ముక్తిః వారాణస్యాం మృతస్యచ, కేదారోదకపానేన మధ్యనాడీ ప్రదర్శనాత్, అశ్వమేధసహస్రాణి వాజపేయశతానిచ, సుషుమ్నాధ్యానయోగస్య కలాం నార్హన్తి షోడశీమ్, సుషుమ్నాయాం సదాగోష్ఠిం యః కశ్చిత్కురుతే నరః, సముక్త స్సర్వపాపేభ్యో నిశ్శ్రేయస మవాప్నుయాత్, సుషుమ్నైవ పరం తీర్థం సుషుమ్నైవ పరోజపః, సుషుమ్నైవ పరం ధ్యానం సుషుమ్నైవ పరాగతిః, అనేక యజ్ఞదానాని వ్రతాని నియమాస్తథా, సుషుమ్నాధ్యానలేశస్య కలాం నార్హన్తి షోడశీమ్, బ్రహ్మరన్ధ్రే మహాస్థానే వర్తతే సతతం శివా, చిచ్ఛక్తిః పరమా దేవీ మధ్యమే సుప్రతిష్ఠితా, మాయాశక్తిర్లలాటాగ్రభాగే వ్యోమామ్బుజే తథా, నాదరూపా పరాశక్తిర్లలాటస్యా పరాంశకే, బిన్దుమధ్యేచ జీవాత్మా సూక్ష్మరూపేణ వర్తతే [7]

తా:- గంగయందు, సాగరమందు స్నానముచేసి, మణికర్ణికను నమస్కరించినను మధ్యనాడీ విచారణలో పదారవపాలుపోలదు. శ్రీశైలదర్శనమువలన కల్గుముక్తి, వారణాసియందు చనిపోయినందున కల్గుముక్తి, కేదారమున, ఉదకపానమున కల్గు ముక్తి, మధ్యనాడీ ప్రదర్శనమువలన కల్గును. అశ్వమేధ సహస్రములు, వాజపేయ శతములు సుషుమ్నా ధ్యానయోగమునకు పదారవపాలును పోలవు. సుషుమ్నయందు ఎప్పుడును గోష్ఠినెవడుచేయునో అతడు సర్వపాపవిముక్తుడై మోక్షమునుపొందును. సుషుమ్నయే గొప్ప తీర్థము, సుషుమ్నయే గొప్ప జపము, సుషుమ్నయే గొప్ప ధ్యానము, సుషుమ్నయే పరాగతి. అనేక యజ్ఞదానములు, వ్రతములు, నియమములు, సుషుమ్నా ధ్యాన లేశమునకు పదారవవంతైననుకావు - మహాస్థానమైన బ్రహ్మరంధ్రమున చిచ్ఛక్తి, శివ, పరాదేవి, మధ్యమమున ఉండును. మాయాశక్తి లలాటాగ్రభాగమున వ్యోమాంబుజమున ఉండును. నాదరూప పరాశక్తి లలాటముయొక్క అపరాంశమునందు ఉండును. బిందుమధ్యమున జీవాత్మ సూక్ష్మరూపమున ఉండును.

మం.శ్లో॥ హృదయే స్థూలరూపేణ తనుమధ్యేచ మధ్యమా, ప్రాణాపానవశో జీవో హ్యధశ్చోర్ధ్వశ్చ ధావతి, వామదక్షిణమార్గేణ చఞ్చలత్వాన్న దృశ్యతే, ఆక్షిప్తో భుజదండేన యథోచ్చలతి కందుకః, ప్రాణాపానసమాక్షిప్త స్తథా జీవో నవిశ్రమేత్, అపానః కర్షతి ప్రాణం ప్రాణోఽపానశ్చ కర్షతి, హకారేణ బహిర్యాతి సకారేణ విశేత్పునః, హంసహంసేత్యముం మన్త్రం జీవో జపతి సర్వదా, తద్విద్వానక్షరం నిత్యం యో జానాతి స యోగవిత్,

కంఠోర్ధ్వే కుండలీశక్తిః ముక్తిరూపాచ యోగినామ్, బన్ధనాయ చ మూఢానాం య స్తాం వేత్తి సయోగవిత్, భూర్భువస్వరి మే లోకా శ్చంద్రసూర్యాగ్ని దేవతాః, యాసు మాత్రాసు తిష్ఠన్తి తత్పరం జ్యోతిరోమితి, త్రయః కాలా స్త్రయో దేవా స్త్రయో లోకా స్త్రయః స్వరాః, త్రయో వేదాః స్థితా యత్ర తత్పరం జ్యోతి రోమితి [8]

తా:- జీవుడు హృదయమున స్థూలరూపమున, తనుమధ్యమున మధ్యమగానుండును. ప్రాణాపానవశుడైన జీవుడు కిందికి పైకి తిరుగుచుండును. వామదక్షిణమార్గమున తిరుగుచున్నను చంచలముగానుండుటవలన కనపడడు. చేతితోకొట్టుటచే బంతి క్రిందికి పైకి ఎగిరినట్లు, ప్రాణాపానములచే త్రోయబడి జీవుడు విశ్రమించడు. అపానము ప్రాణము నాకర్షించును. ప్రాణమపానము నాకర్షించును. హకారముచే వెలుపలికి వెళ్ళును. సకారముచే లోనికి ప్రవేశించును. 'హంస హంస' అను నీ మంత్రమును జీవుడెప్పుడును జపించుచుండును. అక్షరమైన నిత్యమైనదాని నెరిగినవాడు యోగవేత్తయగును. కంఠమున కూర్ధ్వభాగముననున్న కుండలినీశక్తి యోగులకు ముక్తిరూపమైనది. మూఢులకు బంధనము నిచ్చును. దానినెవడెరుగునో వాడు యోగవేత్త. భూలోక భువర్లోక సువర్లోకములు-చంద్ర,సూర్య, అగ్నులు దేవతలు వీరేమాత్రలందుందురో ఆ పరంజ్యోతి 'ఓం' అన్నది. కాలములు మూడు, దేవతలు ముగ్గురు, లోకములు మూడు, స్వరములు మూడు వేదములు మూడు, ఇవెక్కడ ఉన్నవో అక్కడ పరంజ్యోతి 'ఓం' అన్నది ఉన్నది.

మం.శ్లో॥చిత్తే చలతి సంసారో నిశ్చలం మోక్ష ఉద్యతే, తస్మాచ్చిత్తం స్థిరీకుర్యాత్ ప్రజ్ఞయా పరయావిధే, చిత్తం కారణ మర్థానాం తస్మిన్ సతి జగత్త్రయమ్, తస్మిన్ క్షీణే జగత్క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః, మనోఽహం గగనాకారం మనోఽహం సర్వతోముఖమ్ మనోఽహం సర్వమాత్మాచ న మనః కేవలః పరః, మనః కర్మాణిజాయన్తే మనోలిప్యతిపాతకైః, మనశ్చే దున్మనీభూయా న్న పుణ్యం నచపాతకమ్, మనసా మన ఆలోక్య వృత్తి శూన్యం యదా భవేత్, తతః పరం పరబ్రహ్మ దృశ్యతేచ సుదుర్లభమ్ [9]

తా:- చిత్తము చలించుచుండగా సంసారము కల్గును. నిశ్చలమైనచో మోక్షముకల్గును కావున గొప్ప ప్రజ్ఞచే చిత్తమును స్థిరముచేయవలెను. చిత్తమే అర్థములకు కారణము. అది ఉన్నప్పుడే జగత్త్రయము ఉన్నది. అది క్షీణించిన జగత్తు క్షీణించును. కాన అది ప్రయత్నముచే చికిత్సచేయదగినది. గగనాకారమైన మనస్సే నేను, సర్వతోముఖమైన మనస్సే నేను; మనస్సే నేను, ఆత్మయు, మనస్సు కేవలుడైన పరుడుకాదు. మనస్సు వలననే కర్మలు పుట్టుచున్నవి. మనస్సు పాతకములచే పూయబడుచున్నది. మనస్సు సదా ఉన్మనమైన పుణ్యములేదు - పాపమునులేదు. మనస్సుచే మనస్సును చూచి, వృత్తిశూన్యమెప్పుడగునో, అంతట సుదుర్లభమైన పరబ్రహ్మ చూడబడును.

మం.శ్లో॥మనసా మన ఆలోక్య ముక్తో భవతి యోగవిత్, మనసా మన ఆలోక్య ఉన్మన్యంతం సదాస్మరేత్, మనసా మనఆలోక్య యోగనిష్ఠ స్సదాభవేత్, మనసా మన ఆలోక్య దృశ్యన్తే ప్రత్యయా దశ, యదా ప్రత్యయాదృశ్యన్తే తదా యోగీశ్వరో భవేత్, బిన్దు నాద కలా జ్యోతి రబిన్దు ర్ధ్రువతారకమ్, శాంతం చ తదతీతంచ పరంబ్రహ్మ తదుచ్యతే, హసత్యుల్లసతి ప్రీత్యా క్రీడతే మోదతే తదా, తనోతి జీవనం బుద్ధ్యా తే బిభేతి సర్వతో భయాత్, రోధతే బుద్ధ్యతే శోకే ముహ్యతే నచ సమ్పదా, కమ్పతే శత్రుకార్యేషు కామేన రమతే హసన్, స్మృత్వా కామరతం చిత్తం విజానీయా త్కళేబరే, యత్రదేశే వసే ద్వాయుః చిత్తం తద్వసతి ధ్రువమ్, మన శ్చంద్రో రవిర్వాయుః దృష్టి రగ్నిరుదాహృతః, బిన్దు నాద కలా బ్రహ్మన్ విష్ణు బ్రహ్మేశ దేవతాః, సదా నాదానుసంధానా త్సంక్షీణా వాసనా భవేత్ [10]

తా:- మనస్సుచే మనస్సునుచూచి యోగవేత్త ముక్తుడగును. మనస్సుచే మనస్సును చూచి ఉన్మన్యంతము ఎప్పుడును స్మరించవలెను. మనస్సుచే మనస్సునుచూచి ఎప్పుడును యోగనిష్ఠుడు కావలెను. అట్లే దశప్రత్యయములను చూడవలెను. ప్రత్యయము లెప్పుడు కనబడునో అప్పుడు యోగీశ్వరుడగును. బిందువు నాదకలాజ్యోతి; ఆ బిందువు ధ్రువతారకమైనది. అది శాంతము, అతీతము, పరబ్రహ్మ అని చెప్పబడును. నవ్వును, ప్రీతిచే ఉల్లాసముగా నుండును. క్రీడించును, సంతోషించును, బుద్ధిచే జీవనమును విస్తరించును. అంతట భయమువలన భయపడును. అడ్డగించును. తెలిసికొనును; శోకమున మోహమునందును, సంపదచేకాదు. శత్రుకార్యములందు కంపించును. కోరికచే నవ్వుచు క్రీడించును. కామరహితమైన చిత్తమును స్మరించి కళేబరమున తెలియవలెను. వాయువెక్కడ ఉండునో, చిత్తము తప్పక అక్కడనే ఉండును. మనస్సు చంద్రుడు, వాయువు రవి, దృష్టి అగ్ని; బిందువునాదకల, విష్ణుబ్రహ్మేశులు దేవతలు, ఎల్లప్పుడు నాదానుసంధానమువలన వాసన క్షీణించును.

మం.శ్లో॥నిరంజనే విలీయేతే మరున్మనసి పద్మజ, యోవై నాద స్సవై బిన్దు స్తద్వై చిత్తం ప్రకీర్తితమ్, నాదో బిన్దుశ్చ చిత్తఞ్చ త్రిభిరైక్యం ప్రసాధయేత్, మన ఏవహి బిన్దుశ్చ ఉత్పత్తి స్థితి కారణమ్, మనసోత్పద్యతే బిన్దు ర్యథా క్షీరం ఘృతాత్మకమ్, షట్చక్రాణి పరిజ్ఞాత్వా ప్రవిశే త్సుఖమణ్డలమ్, ప్రవిశేద్వాయు మాకృష్య తథై వోర్ధ్వం నియోజయేత్, వాయుం బిన్దుం తథా చక్రం చిత్తంచైవ సమభ్యసేత్, సమాధి మేకేన సమ మమృతం యాంతి యోగినః, యథాఽగ్ని ర్దారుమధ్యస్థో నోత్తిష్ఠేన్మథనం వినా, వినా చా భ్యాస యోగేన జ్ఞానదీప స్తథా నహి, ఘటమధ్యే యథా దీపో బాహ్యేనైవ ప్రకాశతే, భిన్నే

తస్మిన్ ఘటేచైవ దీపజ్వాలాచ భాసతే, స్వకాయం ఘటమిత్యుక్తం యథా జీవోహి తత్పదమ్, గురువాక్య సమం భిన్నే బ్రహ్మజ్ఞానం ప్రకాశతే, కర్ణధారం గురుం ప్రాప్య తద్వాక్యం ప్లవవద్దృఢమ్, అభ్యాసవాసనా శక్త్యా తరన్తి భవసాగర మిత్యుపనిషత్ [11]

(యోగ శిఖోపనిష త్సమాప్తా)

తా:. వాయువు నిరంజనమైన మనస్సునందు లీనమగును. నాదమేదో, అదే బిందువు: అదే చిత్తము. నాదబిందుచిత్తములకైక్యము సాధించవలెను. మనస్సు బిందువును ఉత్పత్తికి, స్థితికిని కారణములు. మనస్సుచే బిందువు పొందే నెయ్యివలె పుట్టుచున్నది. షట్చక్రముల నెరిగిన తర్వాత సుఖమండలము ప్రవేశించవలెను. వాయువునాకర్షించి ప్రవేశించవలెను. అట్లే పైకిన్ని నియోగించవలెను. వాయువును, బిందువును, చక్రమును, చిత్తమును అభ్యసించవలెను. సమాధిని, సమముగా అమృతమును యోగులు పొందుదురు. కర్రమధ్యలో ఉన్న నిప్పు మధించకుండా పైకిరానట్లు, అభ్యాసయోగములేనిదే జ్ఞానదీపమురాదు. దీపము ఘటమధ్యయందేకాని, బాహ్యప్రదేశమున వెలుగనట్లు, ఘటము భిన్నమైనను (పగిలినను) దీపము ప్రకాశించునట్లు, స్వశరీరము ఘటము, జీవుడు తత్పదార్థము. గురువాక్యము సమముగా భిన్నమైన బ్రహ్మజ్ఞానము ప్రకాశించును. గురువును కర్ణధారునిగా (చుక్కానిపట్టువాడు) పొంది, ఆ గురు వాక్యమును తెప్పగాను దృఢముగాపొంది, అభ్యాసవాసనాశక్తిచే యోగులు భవమనెడి సాగరమును తరింతురు (దాటుదురు). ఇది ఉపనిషత్తు. (యోగశిఖోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేదశాంతిపాఠము పేజీ 1064 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామ గోపాల కృష్ణమూర్తి, M. A; Ph. d; గారు.)

తురీయాతీతోపనిషత్ - 64

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో॥ ఓం. తురీయాతీతోపనిషద్వేద్యం యత్పరమాక్షరమ్, తత్తుర్యాతీత చిన్మాత్రం స్వమాత్రం చిన్తయేన్వహమ్। తురీయాతీత సన్యాస పరివ్రాజాక్షమాలికా, అవ్యక్తైకాక్షరం పూర్ణ సూర్యాక్ష్యధ్యాత్మకుండికా॥

మం.శ్లో॥ అథ తురీయాతీతాఽవధూతానాం కోఽయం మార్గస్తేషాం కా స్థితిరితి పితామహో భగవన్తం పితరమాదినారాయణం పరిసమేత్యోవాచ [1]

తా:- పితామహుడైన బ్రహ్మ భగవంతుడు, తండ్రియునైన శ్రీ మదాదినారాయణుని సమీపించి, "తురీయాతీతావధూతలకు మార్గమేది? వారి స్థితియెట్టిది?" అని ప్రశ్నించెను.

మం.శ్లో॥ త మాహ భగవా న్నారాయణో యోఽయ మవధూత మార్గస్థో లోకే దుర్లభతరో నతు బాహుళ్యో యద్యేకో భవతి స ఏవ నిత్యపూత స్స ఏవ వైరాగ్యమూర్తి స్స ఏవ జ్ఞానాఽకార స్స ఏవ వేద పురుష ఇతి జ్ఞానినో మన్యన్తే, మహాపురుషో యస్తచ్చిత్తం మయ్యేవాఽవతిష్ఠతే, అహం చ తస్మిన్నేవాఽవస్థిత స్సోఽయ మాదౌ తావత్క్రమేణ కుటీచకో బహూదకత్వం ప్రాప్య బహూదకోఽహం సత్య మవలంబ్య హంసః పరమహంసో భూత్వా స్వరూపాఽనుసంధానేన సర్వప్రపఞ్చం విదిత్వా దండ కమండలు కటిసూత్ర కౌపీనాఽచ్ఛాదనస్య విధ్యుక్తక్రియాదికం సర్వ మప్సు సన్న్యస్య దిగమ్బరో భూత్వా వివర్ణ జీర్ణ వల్కలాఽజిన పరిగ్రహ మపి సన్త్యజ్య తదూర్ధ్వ మమన్త్రవ దాచరన్ క్షౌరాఽభ్యఙ్గస్నానోర్ధ్వపుణ్డ్రాఽదికం విహాయ లౌకిక వైదిక మప్యుపసంహృత్య సర్వత్ర పుణ్యాఽపుణ్యవర్జితో జ్ఞానాఽజ్ఞాన మపి విహాయ శీతోష్ణ సుఖదుఃఖమానాఽవమానం నిర్జిత్య వాసనాత్రయపూర్వకం నిన్దాఽనిన్ద గర్వ మత్సర దమ్భ దర్పేచ్ఛా ద్వేష కామ క్రోధ లోభ మోహ హర్షాఽమర్షాఽసూయాఽత్మసంరక్షణాఽదికం దగ్ధ్వా స్వవపుః కుణపాఽకార మివ పశ్య న్న ప్రయత్నేనాఽనియమేన లాభాఽలాభౌ సమౌ కృత్వా [2]

తా:- అంతట నారాయణుడు అతనితో నిట్లు చెప్పెను. అవధూతమార్గమున ఉన్నవాడు దుర్లభ తరుడు; బాహుళముగా ఉండరు. ఎక్కడో ఒక్కడున్న, వాడు నిత్యపూతుడు, వాడే వైరాగ్యమూర్తి, వాడే జ్ఞానాకారుడు; వాడే వేదపురుషుడని జ్ఞానులనుకొందురు. ఎవరు మహాపురుషుడో వాని చిత్తము నాయందేయుండును; నేనున్ను అతనియందే ఉందును. ఆ ఇతడు మొదట కుటీచకుడై, కుటీచకుడు బహూదకుడై, అహం సత్యము నవలంబించి, హంసుడై, హంసుడు పరమహంసుడై స్వరూపాను సంధానముచే సర్వప్రపంచమును తెలిసికొని, దండము, కమండలువు, కటి సూత్రము, కౌపీనము, అచ్ఛాదనములను విధ్యుక్తక్రియాదికమును సర్వమును జలములందు సన్యసించి (వదలి), దిగంబరుడై, వర్ణములేవి ప్రాతనారచీరలును, కృష్ణాజినమునుకూడ వదలి, అటుపైన నిత్యక్రియలను అమంత్రకముగా

చేయుచు, క్షీరము, అభ్యంగస్నానము, ఊర్ధ్వపుండ్రాదికమును వదలి లౌకికకర్మను వైదికకర్మను వదలివేసి, సర్వత్ర పుణ్యాపుణ్యములను వదలి, జ్ఞానాజ్ఞానములను వదలి, శీతోష్ణములను, సుఖదుఃఖములను, మానావమానములను జయించి, వాసనాత్రయపూర్వకమైన నింద, అనింద, గర్వము, మత్సరము, దంభము, దర్పము, ఇచ్ఛ, ద్వేషము, కామము, క్రోధము, లోభము, మోహము, హర్షము, అమర్షము, అసూయ, ఆత్మసంరక్షణాదికమును తగులబెట్టి (వదలి) తన శరీరమును, శవమువలె చూచుచు, అప్రయత్నముగా నియమములేకుండా లాభాలాభములను సమములుగాచేసి.

మం.శ్లో॥గోవృత్త్యా ప్రాణసన్ధారణం కుర్వన్ యత్ప్రాప్తం తేనైవ నిర్లోలుప స్సర్వవిద్యా పాణ్డిత్య ప్రపఞ్చం భస్మీకృత్య స్వరూపం గోపయిత్వా జ్యేష్ఠాఽజ్యేష్ఠత్వాపలాపక స్సర్వోత్కృష్టత్వ సర్వాత్మకత్వాఽద్వైతం కల్పయిత్వాఽమత్తో వ్యతిరిక్తః కశ్చిన్నాఽన్యోఽస్తీతి దేవ గుహ్యాదీ న్ధన మాత్మన్యుపసంహృత్య దుఃఖేన నోద్విగ్న స్సుఖేన నాఽనుమోదకో రాగే నిస్పృహ స్సర్వత్ర శుభాఽశుభయో రనభిస్నేహ స్సర్వేన్ద్రియో పరమశ్చ పూర్వాపన్నాఽశ్రమాఽచార విద్యాధర్మ ప్రభావ మనుస్మరన్ త్యక్తవర్ణాఽశ్రమాచార స్సర్వదా దివానక్తం సమత్వమేవా స్వప్న స్సర్వదా సఞ్చారశీలో దేహమాత్రాఽవశిష్టో జలస్థల కమండలు స్సర్వదాఽనున్మత్తో బాలోన్మత్త పిశాచవ దేకాకీ సఞ్చర న్నసమ్భాషణ పరః స్వరూపధ్యానేన నిరాలమ్బ మవలమ్బ్య స్వాఽత్మనిష్ఠానుకూలేన సర్వం విస్మృత్య తురీయాతీతావ ధూత వేషేణాఽద్వైతనిష్ఠాపరః ప్రణవాఽత్మకత్వేన దేహత్యాగం కరోతి య స్సోఽవ ధూత స్స కృతకృత్యో భవతీ త్యుపనిషత్ [౨] (తురీయాతీతోపనిషత్సమాప్తా)

తా:-- గోవృత్తిచే (ఆవువలె దొరికినది తినుచు) ప్రాణములు నిల్పుకొనుచు ఏది లభించునో దానితో తృప్తిపడి, లోభము (ఆశ) లేనివాడై, సర్వవిధపాండిత్యమును భస్మముచేసి (తలపక), స్వరూపము మరుగుపరచి, పెద్ద-చిన్న అనుమాటలాడక, సర్వోత్కృష్టత్వము, సర్వాత్మకత్వముల అద్వైతము కల్పించి, అమత్తుడై నాకంటె వేరెవ్వరులేరని,దేవగుహ్యాదీంధనము ఆత్మయందుపసంహరించి, దుఃఖముచే ఉద్వేగము చెందక,సుఖముచే అనుమోదించక, రాగమందు కోరికలేనివాడై శుభాశుభములందంతట స్నేహములేనివాడై, సర్వేంద్రియుడై, పరముడై, పూర్వమందున్న ఆశ్రమాచారములను స్మరించుచు, విద్యాధర్మములను స్మరించుచు, వర్ణాశ్రమాచారములను వదలిపెట్టి పగలు-రాత్రి యెల్లప్పుడు సమత్వమునే జాగరూకుడై సంచారశీలుడై, దేహముమాత్రము మిగిలినవాడై నీటిలోను కమండలువు కలవాడై ఎల్లప్పుడును ఉన్మత్తతలేనివాడయ్యు, బాలుడు, ఉన్మత్తుడు, పిశాచావిష్టుడునువలె ఏకాకిగా సంచరించుచు సంభాషింపనివాడై, స్వరూపధ్యానముచే నిరాలంబమైన ఆత్మనవలంబించి, స్వాత్మనిష్ఠానుకూలముగా సర్వమును విస్మరించి. తురీయాతీతావధూతవేషముతో అద్వైతనిష్ఠాపరుడై ప్రణవాత్మకముగా ఎవడు దేహత్యాగము చేయునో,వాడు

అవధూత, వాడు కృతకృత్యుడు అగునని ఉపనిషత్తు. (తురీయాతీతోపనిషత్తు సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతి పాఠము పేజీ 1068 చూడుము) ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు; తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి,M. A; Ph. d; గారు)

సన్న్యాసోపనిషత్ - 65

(సామవేదాంతర్గతము) సామవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ సన్న్యాసోపనిషద్వేద్యం సన్న్యాసి పటలాశ్రయం
సత్తాసామాన్యవిభవం స్వమాత్ర మితిభావయేత్॥

తా:- సన్న్యాసోపనిషద్వేద్యమైన, సన్న్యాసిపటలము నాశ్రయించిన, సత్తా-ఉండుట మాత్రమే విభవముగాకల స్వమాత్రమును భావించవలెను.

ప్రథమోఽధ్యాయః

మం.శ్లో॥ ఓమ్. అథాత స్సన్న్యాసోపనిషదం వ్యాఖ్యాస్యామో యోఽనుక్రమేణ సన్న్యస్యతి స సన్న్యస్తో భవతి కోఽయం సన్న్యాస ఉచ్యతే కథం సన్న్యస్తో భవతి య ఆత్మానం క్రియాభి ర్గుప్తం కరోతి [1]

తా:- ఇక సన్న్యాసోపనిషత్తును వ్యాఖ్యానింతుము. ఎవడు అనుక్రమముగా - (బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థముల తర్వాత యథాశాస్త్రీయముగా) సన్న్యసించునో అతడు సన్న్యస్తుడగును. సన్న్యాసమననేమి ? చెప్పబడు చున్నది. ఎట్లు సన్న్యస్తుడగును ? ఎవడు ఆత్మను క్రియలచే గుప్తముచేయునో-

మం.శ్లో॥మాతరం పితరం భార్యాం పుత్రాన్ బంధూ ననుమోదయిత్వా యే చాస్య ర్త్విజ స్తాంశ్చ ర్వాంశ్చ పూర్వవ ద్వృణీత్వా వైశ్వానరేష్టిం నిర్వపే త్సర్వస్వం దద్యా ద్యజ మానస్య గా ఋత్విజ స్సర్వైః పాత్రైః స్సమారోప్య యదాహవనీయే గార్హపత్యే వా న్వాహార్య పచనే సభ్యావస థ్యోశ్చ ప్రాణాపాన వ్యానోదాన సమానాం త్సర్వేషు సమారో

పయే త్వశిఖాన్ కేశాన్ విసృజ్య యజ్ఞోపవీతం ఛిత్త్వా పుత్రం దృష్ట్వా త్వం బ్రహ్మా త్వం యజ్ఞః త్వం సర్వ మిత్యనుమంత్రయే ద్యద్య పుత్రో భవత్యాత్మాన మేవేమం ధ్యాత్వా న వేక్షమాణః ప్రాచీముదీచీం వా దిశం ప్రవ్రజే త్త్రిషు వర్ణేషు భిక్షాచర్యం చరే త్పాణి పాత్రే ణాశనం కుర్యా దౌషధవ దశన మాచరే దౌషధవ దశనం ప్రాశ్నీయాత్ [2]

తా:- తల్లిని, తండ్రిని, భార్యను, పుత్రులను, బంధువులను, అనుమోదింపజేసి, (సంతోషపెట్టి) అతనికి ఋత్విక్కులెవరైతే ఉన్నారో వారందరిని పూర్వమువలెనే వరణచేసి, వైశ్వానరేష్టినిచేసి, సర్వస్వమును దానము చేయవలెను. యజమానియొక్క గోవులను, ఋత్విక్కులను, అన్ని పాత్రలతోను సమారోపణముచేసి, అహవనీయమందుగాని, గార్హపత్యమునగాని, అన్వాహార్యముచేసి, వదనమునందు సభ్యావసథ్యలయందు ప్రాణాపానవ్యానోదాన సమానములను, అన్నిటిని అన్నిటియందు సమారోపణచేయవలెను. శిఖతోసహా కేశములను విసర్జించి, యజ్ఞోపవీతమును తెంపి, పుత్రునిచూచి, 'త్వం బ్రహ్మా, త్వం యజ్ఞః, త్వం సర్వం' (నీవే బ్రహ్మ, నీవు యజ్ఞము, నీవు సర్వము) అని అనుమంత్రణము చేయవలెను. పుత్రుఁడులేనివాడైన, తనను చూచి, ఈ మాటలనుకొని, వెనుదిరిగి చూడక, తూర్పుగాగాని, ఉత్తరముగా గాని నడువవలెను. మూడు వర్ణముల వారిండ్లయందు భిక్షాచర్యము నాచరింపవలెను. చేయియను పాత్రతోనే భుజింపవలెను. (భిక్ష చేతిలోనే పెట్టించుకొని, తినవలెను). ఔషధమువలె భోజనము చేయవలెను. అన్నమును ఔషధమునువలె తినవలెను. (తక్కువగాను, రుచిచూడక తినవలెను).

మం.శ్లో॥యథాలాభ మశ్నీయాత్ ప్రాణసంధారణార్థం యథా మేదోవృద్ధిర్న జాయతే కృశో భూత్వా గ్రామైకరాత్రం నగరే పంచరాత్రం చతురో మాసాన్వార్షికాన్ గ్రామే వా నగరే వాపి వసే త్పక్షావై మాసా ఇతి ద్వౌ మాసౌ వా వసే ద్విశీర్ణ వస్త్రం వల్కలం వా ప్రతిగృహ్ణీయా న్నాన్యత్ ప్రతిగృహ్ణీ యా ద్యద్యశక్తో భవతి క్లేశత స్తప్యతే తప ఇతి యో వా ఏవం క్రమేణ సన్న్యస్యతి యో వా ఏవం పశ్యతి. కిమస్య యజ్ఞోపవీతం కాస్య శిఖా కథం వాస్యోపస్పర్శన మితి తగ్ం హోవాచేదమేవాస్య తద్యజ్ఞోపవీతం య దాత్మధ్యానం విద్యాశిఖా నిర్వైర స్సర్వ త్రావస్థితః కార్యం నిర్వర్తయ న్నుదరపాత్రేణ జలతీరే నికేతనమ్, బ్రహ్మవాదినో వద న్త్యస్తమిత ఆదిత్యే కథం వాస్యోపస్పర్శన మితి తాన్ హోవాచ యథాహని తథా రాత్రౌ నాస్య నక్తం న దివా తద ప్యేత దృషిణోక్తం సకృద్దివా హైవా స్మై భవతి య ఏవం విద్వా నేతే నాత్మానం సన్ధత్తే [3]

తా:- ప్రాణము నిల్పుకొనుటకై, దొరికినంతవరకే తినవలెను. కొవ్వు పెరగరాదు. గ్రామమున ఒక్కరాత్రియు, నగరమున అయిదురాత్రులుమాత్రమే ఉండవలెను. వర్షాకాలమున చతుర్మాసములు నొక గ్రామమునగాని.

నగరమునగాని ఉండవచ్చును. పక్షములే మాసములను కల్పమున కనీసము రెండు నెలలైన నొకచోట ఉండవలెను. ముతకబట్టగాని నారబట్టగాని ప్రతిగ్రహించవలెను. మరొకటి ప్రతిగ్రహించరాదు. అశక్తుడైన, దుఃఖముతో తపస్సు చేసినను సరే, ఎవడీరీతిగా సన్యసించునో, ఎవడీరీతిగా చూచునో, ఈ సన్యాసికి యజ్ఞోపవీతమేది? శిఖయేది? ఆచమన మేది? అనగా చెప్పుచున్నాడు. ఆత్మధ్యానమే యజ్ఞోపవీతము. విద్యయే శిఖ. ఎక్కడ ఉండుటకును వైరములేనివాడై, కర్తవ్యమును నిర్వర్తించుచు, ఉదరపాత్రముతో నదీతీరమున నివాసముండవలెను. బ్రహ్మవాదులు అన్నారు - సూర్యు డస్తమించిన తర్వాత ఇతడాచమనమెట్లుచేయునని. వారికి చెప్పినాడు - పగలెట్లో రాత్రియునట్లే, ఇతనికి రాత్రి-పగలు అనిలేదు. ఇది ఋషిచే చెప్పబడినది. అప్పుడప్పుడు ఇతనికి పగలగును, ఇట్లెరిగినవాడు దీనిచే ఆత్మను సంధించును.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ఓమ్. చత్వారింశత్సంస్కారసంపన్న స్సర్వతో విరక్త శ్చిత్తశుద్ధి మేత్యాశాసూ యేర్ష్యాహంకారం దగ్ధ్వా సాధనచతుష్టయసంపన్న ఏవ సన్న్యస్తు మర్హతి. సన్న్యాసే నిశ్చయం కృత్వా పునర్న చ కరోతి యః, న కుర్యాత్కృచ్ఛ్ర మాత్రంతు పునస్సన్న్యస్తు మర్హతి, సన్న్యాసం పాతయే ద్యస్తు పతితం న్యాసయేత్తు యః, సన్న్యాసవిఘ్నకర్తాచ త్రీ నేతాన్ పతితా న్విదురితి[1]

తా:- ఇరువదినాల్గు సంస్కారములుకలవాడు, సర్వతోవిరక్తుడు, చిత్తశుద్ధినిపొంది, ఆశ, అసూయ, ఈర్ష్య అహంకారములను దహించి, సాధనచతుష్టయసంపన్నుడైనవాడే సన్యసింపనర్హుడు. సన్యాసమందు నిశ్చయముచేసికొని, మరల నెవడు సన్యసించడో, వాడు కృచ్ఛ్రములు చేసినచాలదు; మరల సన్యసింపవలసినదే. ఎవడు సన్యాసమును పతనము (భ్రష్టము) చేయునో, ఎవడు పతితమైన సన్యాసమును మరల తీసికొనునో, సన్యాసవిఘ్నకర్తయు - ఈ ముగ్గురును పతితులందురు.

మం.శ్లో॥అథ షండః పతితోఽఙ్గవికలః స్త్రైణో బధిరోర్భకో మూకః పాషణ్డ శ్చక్రీ లింగీ కుష్ఠీ వైఖానస హరద్విజౌ భృతికాధ్యాపక శ్శిపివిష్టోఽనగ్నికో నాస్తికో వైరాగ్యరహితోఽ ప్యేతే సన్న్యాసానర్హా స్సన్యస్తా యద్యపి మహావాక్యోపదేశేనాధికారిణః. ఆరూఢపతి తాపత్యం కునఖీ శ్యావదన్తకః, క్షయీ తథాఙ్గవికలో నైవ సన్న్యస్తు మర్హతి, సమ్ప్ర

త్యవసితానాఞ్చ మహాపాతకినాన్తథా, వ్రాత్యానా మభిశస్తానాం సన్న్యాసం నైవ కారయేత్ [౨]

తా:- షండుడు (నపుంసకుడు), పతితుడు, అంగవికలుడు, స్త్రైణుడు, బధిరుడు, అర్భకుడు, మూగవాడు, పాషండుడు, చక్రాంకనము వేసికొన్నవాడు, లింగధారణము చేసినవాడు, కుష్ఠరోగి, వైఖానసుడు, హరద్విజుడు, భృతకుడు, అధ్యాపకుడు, శిపివిష్టుడు, అనగ్నికుడు, నాస్తికుడు, వైరాగ్యములేనివాడు.— వీరు సన్న్యాసమునకనర్హులు. ఒకవేళ సన్న్యసించినను, మహావాక్యోపదేశము చేయుటకు అధికారులుకారు (తగరు), ఆరూఢపతితుని సంతానము, పుప్పిగోళ్ళు కలవాడు, పుప్పిపళ్ళుకలవాడు, క్షయరోగముకలవాడు, అంగవికలుడు, సన్న్యసించుటకు పనికిరారు. సంప్రత్యవసితులకు, మహాపాతకులకు, వ్రాత్యులకు సంస్కారహీనులకు, అభిశస్తులకు, సన్న్యాసము పనికిరాదు. (వ్రాత్యులు=ఉపనయనాది సంస్కారములేని వారి పుత్రులు.)

మం.శ్లో॥ వ్రత యజ్ఞ తపో దాన హోమ స్వాధ్యాయవర్జితమ్, సత్యశౌచపరిభ్రష్టం సన్న్యాసం నైవ కారయేత్, ఏతే నార్హన్తి సన్న్యాస మాతురేణవినా క్రమమ్. ఓం భూఃస్వాహేతి శిఖాముత్పాట్య యజ్ఞోపవీతం బహిర్న నివసే ద్యశో బలం జ్ఞానం వైరాగ్యం మేధాం ప్రయచ్ఛేతి యజ్ఞోపవీతం ఛిత్వా ఓమ్భూః స్వాహేత్యప్సు వస్త్రం కటిసూత్రంచ విసృజ్య సన్న్యస్తం మయేతి త్రివార మభి మంత్రయేత్, సన్న్యాసినం ద్విజం దృష్ట్వా స్థానాచ్చలతి భాస్కరః, ఏష మే మణ్డలం భిత్వా పరం బ్రహ్మాధిగచ్ఛతి, షష్టిం కులాన్యతీతాని షష్టి మాగామికానిచ, కులాన్యుద్ధరతే ప్రాజ్ఞస్సన్న్యస్త మితి యో వదేత్, యేచ సన్తానజా దోషా యే దేహసమ్భవాః, ప్రైషాగ్ని ర్నిర్దహే త్సర్వాం స్తుషాగ్ని రివ కాఞ్చనమ్, సఖా మాగోపాయేతి దణ్డం పరిగ్రహేత్ [౩]

తా:- వ్రతములు, యజ్ఞములు, తపస్సు, దానము, హోమము, స్వాధ్యాయము లేనివానిని, సత్యశౌచభ్రష్టుని సన్న్యాసిని చేయరాదు. వీరు ఆతురసన్న్యాసమునకుతప్ప, క్రమసన్న్యాసమునకు పనికిరారు. ఓం భూస్స్వాహా అని శిఖనుతీసి, యశస్సును, బలమును జ్ఞానమును, వైరాగ్యమును, మేధను ఇమ్మని యజ్ఞోపవీతమును ఛేదించి, ఓం భూస్స్వాహా అని వస్త్రమును, మొలత్రాడును నీటిలోనికి విసర్జించి 'సన్న్యస్తంమయా' అని మూమ్మారు అనవలెను. వీడు నామండలమును భేదించుకొని పరబ్రహ్మను పొందునని, సన్న్యాసియైన ద్విజునిచూచి, సూర్యుడుస్థానమునుండి చలించును. 'సన్న్యస్తంమయా' అని పలికినవాడు అరువది జరిగిన కులము (తరము) లను, రాబోవు అరువది తరములను ఉద్ధరించును. సంతానజమైన దోషములను, దేహసంభవములైన దోషములను, తుషాగ్ని బంగారమునువలె, ప్రైషాగ్ని (సన్న్యస్తంమయా - అను అగ్ని) అన్నిటిని దహించును. 'సఖామాగోపాయ' అను మంత్రముతో దండమును గ్రహింపవలెను.

మం. శ్లో॥ దణ్డంతు వైణవం సౌమ్యం సత్వచం సమపర్వకమ్, పుణ్యస్థల సముత్పన్నం నానా కల్మషశోధితమ్, అదగ్ధ మహతం కీటైః పర్వ గ్రన్థి విరాజితమ్, నాసా దఘ్నం శిరస్తుల్యం భ్రువోర్వా బిభృయా ద్యతిః, దణ్డాత్మనోస్తు సంయోగ స్సర్వధా తు విధీయతే, న దణ్డేన వినాగచ్ఛేదిషు క్షేప త్రయం బుధః. జగజ్జీవనం జీవనాధారభూతం మాతే మామన్త్రియస్వ సర్వసౌమ్యేతి కమణ్డలుం పరిగృహ్య యోగపట్టాభిషిక్తో భూత్వా యథాసుఖం విహరేత్, త్యజ ధర్మ మధర్మంచ ఉభే సత్యానృతే త్యజ, ఉభే సత్యానృతే త్యక్త్వా యేన త్యజసి తత్త్యజ, వైరాగ్యసన్న్యాసీ జ్ఞానసన్న్యాసీ జ్ఞానవైరాగ్యసన్న్యాసీ కర్మసన్న్యాసీ చేతి చాతుర్విధ్య ముపాగత స్తద్యథేతి[4]

తా:- దండము వెదురుది, సమముగా ఉన్నది, తొక్కతోనున్నది, సమమైన కణుపులుకలది, మంచి ప్రదేశమున పుట్టినది, కల్మషములన్నియు కడిగివేసినది, అగ్ని దగ్ధముకానిది, పురుగులుకొట్టనిది, కణుపులతో ప్రకాశించునది, ముక్కుతో సమమైన యెత్తుగాని, తలతోసమముగాగాని, కనుబొమలతో సమముగాగాని పొడవున్న దండమును యతి ధరించవలెను. దండమునకు తనకు ఎప్పుడును కలయిక ఉండవలెను. దండములేకుండా బాణక్షేపదూరత్రయము (2, 3 వర్లాంగులు) కూడా వెళ్ళరాదు. 'మాతే మామన్త్రియస్వ సర్వసౌమ్య' అను మంత్రముతో జగజ్జీవనము, జీవనాధారభూతమైన కమండలువును గ్రహించి, యోగపట్టాభిషిక్తుడై యథా సుఖముగా విహరించవలెను. ధర్మమును అధర్మమును ఉభయమును వదలవలెను. సత్యమును, అనృతమును వదలవలెను. ఏది విడువదగినదో దానిని విడువవలెను. సన్న్యాసి నాల్గు రకములు. 1. వైరాగ్య సన్న్యాసి, 2. జ్ఞానసన్న్యాసి, 3. జ్ఞానవైరాగ్యసన్న్యాసి. 4. కర్మసన్న్యాసి అని. అదెట్లనగా—

మం. శ్లో॥ దృష్టానుశ్రవిక విషయ వైతృష్ణ్య మేత్య ప్రాక్పుణ్య కర్మవిశేషా త్సన్న్యస్తః వైరాగ్యసన్న్యాసీ శాస్త్రజ్ఞానా త్పాపపుణ్యలోకానుభవశ్రవణాత్ప్రపఞ్చోపరతో దేహవాసనాం శాస్త్రవాసనాం లోకవాసనాం త్యక్త్వావమానం మానమివ ప్రవృత్తిం సర్వం హేయంమత్వా సాధన చతుష్టయ సమ్పన్నో య స్సన్న్యస్యతి స ఏవ జ్ఞాన సన్న్యాసీ. క్రమేణ సర్వ మభ్యస్య సర్వమనుభూయ జ్ఞానవైరాగ్యాభ్యాం స్వరూపానుసంధానేవ దేహమాత్రావశిష్ట స్సన్న్యస్య జాతరూపధరో భవతి న జ్ఞానవైరాగ్య సన్న్యాసీ. బ్రహ్మచర్యం సమాప్య గృహీభూత్వా వానప్రస్థాశ్రమ మేత్య వైరాగ్యాభావే ప్యాశ్రమక్రమానుసారేణ య స్సన్న్యస్యతి స కర్మసన్న్యాసీతి, స సన్న్యాస షడ్విధో భవతి, కుటీచక బహూదక హంస పరమహంస తురీయాతీతావధూతా ఇతి[౫]

తా:- చూచినందున, వినినందున విషయములపై ఆశపోయి, ప్రాక్తన పుణ్యకర్మ విశేషమువలన సన్యసించినవాడు వైరాగ్యసన్యాసి. శాస్త్రజ్ఞానమువలన, పుణ్యలోకానుభవ శ్రవణమువలన, ప్రపంచవాంఛలుడిగి, దేహవాసనను, శాస్త్రవాసనను, లోకవాసనను వదలి, అపమానమును మానమువలె తలచి, ప్రవృత్తినంతను హేయముగా తలచి, సాధనచతుష్టయ సంపన్నుడై యెవడు సన్యసించునో వాడు జ్ఞానసన్యాసి. క్రమముగా సర్వము అభ్యసించి, సర్వము అనుభవించి జ్ఞానవైరాగ్యములచే స్వరూపానుసంధానముచే దేహమాత్రావశిష్టుడై సన్యసించి, జాతరూపధరుడైనవాడు జ్ఞానవైరాగ్యసన్యాసి. బ్రహ్మచర్యమును పూర్తిచేసికొని, గృహస్థు అయి, వానప్రస్థాశ్రమమును స్వీకరించి, వైరాగ్యము లేకున్నను ఆశ్రమక్రమానుసారముగా సన్యసించినవాడు కర్మసన్యాసి. ఆ సన్యాసము ఆరు విధములు. కుటీచక, బహూదక, హంస, పరమహంస, తురీయాతీత, అవధూతలని.

మం.శ్లో॥కుటీచక శ్శిఖా యజ్ఞోపవీతీ దణ్డ కమణ్డలుధరః కౌపీన శాటీ కన్థాధరః పితృ మాతృ గుర్వారాధనపరః పిఠరఖనిత్రశిక్యాదిమాత్ర సాధనపర ఏకత్రాన్నాదన పరః శ్వేతోర్ధ్వ పుణ్డ్రధారీ త్రిదణ్డః,బహూదక శ్శిఖాదికన్థాధర స్త్రిపుణ్డ్రధారీ కుటీచకవ త్సర్వసమో మధుకర వృత్త్యాష్టకబళాశీ. హంసో జటాధారీ త్రిపుణ్డ్రోర్ధ్వపుణ్డ్రధారీ అసంక్లృప్తమాధూకరాన్నాశీ కౌపీన ఖణ్డధారీ, పరమహంస శ్శిఖాయజ్ఞోపవీతరహితః పఞ్చగృహేషు కరపాత్ర ఏక కౌపీనధారీ శాటీ మేకా మేకం వైణవం దణ్డ మేకశాటీధరోవా భస్మోద్ధూళనపరస్సర్వత్యాగీ॰ తురీయాతీతో గోముఖవృత్త్యా॰ ఫలహారీ అన్నాహారీ చేద్గృహత్రయే దేహమాత్రావశిష్టో దిగంబరః కుణపవ చ్ఛరీరవృత్తికః[6]

తా:- కుటీచకుడు శిఖాయజ్ఞోపవీతములు కలిగి, దండకమండలుధరుడై, కౌపీనము, శాటి, కంథ (బొంత) లను ధరించి, పితృ, మాతృ, గుర్వారాధనపరుడై పిఠరము, ఖనిత్రము, శిక్యము- ఇవి మాత్రమే సాధనములుగా కలవాడు, ఒక్కచోటనే అన్నము తినువాడు. తెల్లని ఊర్ధ్వపుండ్రము ధరించినవాడు, త్రిదండుడును, బహూదకుడు శిఖాదికంథాధరుడు, త్రిపుండ్రధారి, కుటీచకుడువలెనే సర్వసముడు, మాధుకరముచేసికొని ఎనిమిదికబళములు మాత్రము, తినువాడు. హంసుడు- జటాధారి, త్రిపుండ్ర, ఊర్ధ్వపుండ్రముల ధరించినవాడు, మాధుకరాన్నభోజి, కౌపీనఖండ ధారి, పరమహంస-శిఖాయజ్ఞోపవీతములులేనివాడు, అయిదు గృహములందు కరపాత్రుడై, ఏక కౌపీనధారియై ఒక్క శాటిని, ఒక్క వెదురుదండమును ధరించినవాడు, ఏక శాటీధరుడుగాని, భస్మోద్ధూళనపరుడు, సర్వత్యాగియును. తురీయాతీతుడు-గోముఖవృత్తిచే ఫలహారము చేయువాడు, అన్నాహారియైన పక్షమున మూడు గృహములందు మధుకర భిక్షచేసి భుజించువాడు, దేహమాత్రావశిష్టును, దిగంబరుడు, శరీరమును శవమువలె చూచుకొనువాడు.

మం.శ్లో॥అవధూత స్త్వనియమః పతితాభిశస్త విసర్జనపూర్వకం సర్వవర్ణే ష్వజగరవృత్త్యాऽऽహార పరఃస్వరూపానుసన్ధానపరః. జగత్తావదిదంనాహంసవృక్షతృణపర్వతమ్,యద్బాహ్యం

జడమత్యన్తం తత్స్యాం కథమహం విభుః, కాలేనాల్పేన విలయీ దేహో నాహమచేతనః, జడయా కర్ణశష్కుల్యా కల్ప్యమానః క్షణస్థయా, శూన్యాకృతి శ్శూన్యభవ శ్శబ్దో నాఽహ మచేతనః, త్వచాక్షణవినాశిన్యా ప్రాప్యోఽ ప్రాప్యోఽయ మన్యథా, చిత్ప్రసాదోపలబ్ధాత్మా స్పర్శో నాహమచేతనః, లబ్ధాత్మా జిహ్వయా మందో లోలయా లోలసత్తయా, స్వల్పస్పన్దో ద్రవ్యనిష్ఠో రసో నాహ మచేతనః, దృశ్య దర్శనయో ర్లీనం క్షయి క్షణ వినాశినోః, కేవలే ద్రష్టరి క్షీణం రూపం నాహమచేతనమ్ [7]

తా:- అవధూత నియమములేనివాడు, పతితులను, అభిశస్తులనువదలి సర్వవర్ణములవారివద్ద, అజగరవృత్తితో (కొండచిలువవలె అప్రయత్నముగా నోటిదగ్గరకువచ్చిన దానిని తినుట) ఆహారము చేయువాడు, స్వరూపాను సంధానపరుడును. వృక్షములు, తృణము, పర్వతములతోకూడిన ఈ జగత్తు నేనుకాను, విభుడనైన నేను బాహ్యమైన జడమెట్లగుదును? సుతరామునాను. అల్పకాలములో నాశనమగు శరీరముకూడ నేనుకాను, జడమైనది క్షణముండునదియైన కర్ణశష్కులితో కల్పించబడిన అచేతనమైన శరీరముకాను. శూన్యమైన ఆకారముకలది, శూన్యమైన ఆకాశమునుండి పుట్టినదియునైన, అచేతనమైన శబ్దముకాను. క్షణవినాశినియైన త్వక్కుచే గ్రహింపబడునది, త్వక్కు లేనిదే అప్రాప్యమైనది, చిత్ ప్రసాదము వలన ఉపలబ్ధమగునది, అచేతనమునైన స్పర్శను నేనుకాను. చంచలమైన జిహ్వచే గ్రహింపబడునది, మందమైనది, స్వల్పమైన స్పందముకలది, ద్రవ్యనిష్ఠమైన, అచేతనమైన రసమును (రుచిని)కాను. క్షణవినాశులైన దృశ్యదర్శనములందు లీనమగునది, క్షీణించునది, కేవలము ద్రష్టకుమాత్రమే కన్పడు, క్షీణించు రూపమును నేనుకాను. (కర్ణశష్కులి=వెలుపల కనిపించు చెవి)

మం.శ్లో॥నాసయా గన్ధజడయా క్షయిణ్యా పరికల్పితః, పేలవో నియతాకారో గన్ధో నాహ మచేతనః, నిర్మమో మనస శ్శాన్తో గత పంచేంద్రియ భ్రమః శుద్ధచేతన ఏవాహం కలాకలన వర్జితః, చైత్యవర్జితచిన్మాత్ర మహమేషోఽవభాసకః, సబాహ్యాభ్యన్తరవ్యాపీ నిష్కళోఽహం నిరంజనః, నిర్వికల్పచిదాభాస ఏక ఆత్మాస్మి సర్వగః, మయైవ చేతనేనేమే సర్వే ఘటపటాదయః, సూర్యాన్తా అవభాస్యన్తే దీపేనేవాత్మ తేజసా, మయైవైతాః స్ఫురన్తీహ విచిత్రేన్ద్రియవృత్తయః, తేజసాన్తః ప్రకాశేన యథాఽగ్నికణపఙ్క్తయః, అనన్తానన్ద సమ్భోగా పరోపశమశాలినీ, శుద్ధేయం చిన్మయీ దృష్టి ర్జయత్యఖిలదృష్టిషు, సర్వభావాన్తరస్థాయ చైత్యముక్త చిదాత్మనే, ప్రత్యక్చైతన్యరూపాయ మహ్యమేవ నమోనమః [8]

తా:- గంధముచే జడము, క్షీణించునదియగు ముక్కుచే కల్పించబడిన, పేలవమైన. నియతాకారమైన, అచేతనమైన గంధమునుకాను; నిర్మముడు, మనసుడు, శాంతుడు, పంచేంద్రియభ్రమలేనివాడు, కలాకలనవర్జితుడు

వైశుద్ధచేతనుడనే నేను. చైత్యవర్జితచిన్మాత్రుడను. ఇట్లు భాసించువాడను. బాహ్యాభ్యంతరవ్యాపివి, నిష్కళుడు, నిరంజనుడు, నిర్వికల్పచిదాభాసుడు, సర్వగుడు, ఏకమునైన ఆత్మను నేను. చేతనుడవైన నాచే ఈ ఘటపటాదులు, సూర్యునివరకు అన్నియు దీపముచేపలె, ఆత్మతేజస్సుచే ప్రకాశింపచేయబడుచున్నవి. అంతఃప్రకాశమైన తేజస్సుచే, నాచేతనే అగ్నికణపంక్తులవలె విచిత్రమైన ఇంద్రియవృత్తులు ప్రకాశించుచున్నవి. అనంతమైన ఆనందసంభోగము కలది. పరోపశమముతో ప్రకాశించు, ఈ చిన్మయీ దృష్టి అఖిలదృష్టులందు జయించుచున్నది. సర్వభావాంతరమున నున్న, చైత్యముక్తచిదాత్మయైన, ప్రత్యక్చైతన్యరూపుడైన నాకొరకు నమస్కారము

మం.శ్లో॥ విచిత్రాశ్శక్తయః స్వచ్ఛాః స్వమాయా నిర్వికారయా, చితా క్రియన్తే సమయా కలా
కలన ముక్తయా, కాలత్రయ ముపేక్షిత్ర్యా హీనాయా శ్చైత్య బంధనైః, చితశ్చైత్య
ముపేక్షిత్ర్యా స్సమతై వావశిష్యతే, సాహి వాచా మగమ్యత్వా దసత్తా మివ శాశ్వతీమ్,
నైరాత్మ్య సిద్ధాన్తదశా ముపయాతైవ శిష్యతే, ఈ హానీహామయై రన్త ర్యాచితావలితా
మలైః, సా చిన్నో త్పాదితుం శక్తా పాశబద్ధేవ పక్షిణీ, ఇచ్ఛా ద్వేష సముత్థేన ద్వన్ద్వమో
హేన జన్తవః, ధరావివరమగ్నా నాం కీటానాం సమతాం గతాః, ఆత్మనేఽస్తు నమో మహ్య
మవిచ్ఛిన్న చిదాత్మనే, పరామృష్టోఽస్మి లబ్ధోఽస్మి ప్రోదితోఽస్మ్యచిరా దహమ్. ఉద్ధృ
తోఽస్మి వికల్పేభ్యో యోఽస్మి సోఽస్మి నమోస్తుతే, తుభ్యం మహ్య మనన్తాయ మహ్యం
తుభ్యం చిదాత్మనే నమస్తుభ్యం పరేశాయ నమో మహ్యం శివాయచ, తిష్ఠన్నపిహి
నాసీనో గచ్ఛన్నపి నగచ్ఛతి [9]

తా:- కలాకలనముక్తయైన సమమైన నిర్వికారమైన చిత్తుచే మాయతోకూడిన, స్వచ్ఛమైన విచిత్రశక్తులు చేయబడుచున్నవి. చైతన్యబంధనములులేని, కాలత్రయమునుపేక్షించు. చైతన్యమునుపేక్షించు చిత్తునకు సమత్వమే మిగులును. అది (ఆ చిత్తు) వాక్కులనందనిదగుటవలన, అసత్తువలె, శాశ్వతమైన నైరాత్మ్య సిద్ధాన్తదశను పొందినదాని వలె మిగులును. ఈ హామయములు, అనీహామయములునైన అంతర్మలినములచే కూడినదై ఆ చిత్తు త్రాడితో కట్టబడిన పక్షివలె ఉత్పాదన శక్తిలేనిదైనది. ప్రాణులు. ఇచ్ఛ, ద్వేషములతో పుట్టిన, ద్వంద్వ మోహముతో భూమిలోని కలుగులోనున్న కీటకములతో, సమమైనవి. ఆత్మ స్వరూపమైన, అవిచ్ఛిన్న చిదాత్మయైన నాకు నమస్కారము. నేను అచిరకాలమునకు పరామర్శింపబడితిని, లాభము పొందితిని, బాగుగా చెప్పబడితిని: వికల్పములనుండి ఉద్ధరింపబడితిని. ఎవడనోవాడనైతిని. నీకు నమస్కారము. అనంతుడైన, చిదాత్మయైన నాకు, నీకు నమస్కారము పరేశుడైన నీకు, శివుడైన నాకు, నమస్కారము. నిలబడినను, కూర్చుండకు, నడచుచున్నను నడువడు.

మం.శ్లో॥ శాన్తోఽపి వ్యవహారస్థః కుర్వన్నపి న లిప్యతే, సులభత్వాయ మత్యన్తం సుజ్ఞేయ
శ్చాప్తబన్ధువత్, శరీరపద్మకుహరే సర్వేషా మేవ షట్పదః, నమే భోగ స్థితౌ వాంఛా

నమే భోగవిసర్జనే, యదాయాతి తదాయాతు యత్ ప్రయాతి ప్రయాతు తత్, మనసా
మనసి చ్ఛిన్నే నిరహంకారతాం గతే, భావేన గళితే భావే స్వస్థస్తిష్ఠామి కేవలః, నిర్భావం
నిరహంకారం నిర్మనస్క మనీహితమ్, కేవలానన్దశుద్ధాత్మన్యేవ తిష్ఠతి మేరిపుః, తృష్ణారజ్జు
గణం ఛిత్వా మచ్ఛరీరక పఞ్జరాత్, నజానే క్వగతోడ్డీయ నిరహఙ్కారపక్షిణీ, యస్య
నాహఙ్కృతో భావో బుద్ధిర్యస్య నలిప్యతే, య స్సమ స్సర్వభూతేషు జీవితం తస్య
శోభతే [10]

తా:- శాంతుడైనను వ్యవహారమునందును, చేయుచున్నను పూసికొనడు. ఇతడు మిక్కిలి సుందరుడు (తేలికగాపొందదగినవాడు), ఆప్తబంధువువలె బాగుగా తెలియనైనవాడు, అందరియొక్క శరీరమును పద్మకుహారమున తుమ్మెదవంటివాడు, నాకు భోగములందు కోరికలేదు. భోగముల విసర్జించుటయందును వాంఛలేదు. ఏది వచ్చునో అది వచ్చుగాక; ఏది పోవునో అది పోవుగాక; మనస్సుచే మనస్సు భిన్నముకాగా, నిరహంకారత్వమును పొందగా, భావముచే భావముపోగా, నేను స్వస్థుడనై కేవలుడనైయుందును. భావరహితముగా నిరహంకారముగా, నిర్మనస్కముగా, అనీహితముగా (ఇచ్ఛలేకుండా) ఉందును. నా శత్రువు కేవలానంద శుద్ధాత్మయందే ఉన్నాడు. నాశరీరమనెడి పంజరము నుండి తృష్ణయనెడి త్రాళ్ళను తెంపుకొని నిరహంకారమైన పక్షి ఎక్కడికెగిరిపోయినదో నేనెరుగను. ఎవని కహంకారము లేదో, ఎవనియొక్క భావము, బుద్ధియు కర్మతో పూసికొనవో, సర్వభూతములందును ఎవడు సముడో, వాని జీవితము శోభించును.

మం.శ్లో॥ యోఽన్తశ్శీతలయా బుద్ధ్యా రాగద్వేషవిముక్తయా సాక్షివత్పశ్యతీదం హి జీవితం
తస్య శోభతే, యేన సమ్యక్పరిజ్ఞాయ హేయోపాదేయ ముజ్ఝితా, చిత్త స్యాన్తేఽర్పితం
చిత్తం జీవితం తస్య శోభతే, గ్రాహ్యగ్రాహక సమ్బన్ధే క్షీణే శాన్తిరుదేత్యలమ్, స్థితి మభ్యా
గతా శాన్తి ర్మోక్షనామ్నాభిధీయతే, భ్రష్టబీజోపమా భూయో జన్మాంకుర వివర్జితా, హృది
జీవ ద్విముక్తానాం శుద్ధా భవతి వాసనా, పావనీ పరమోదారా శుద్ధసత్త్వానుపాతినీ, ఆత్మ
ధ్యాన మయీ నిత్యా సుషుప్తిస్థైవ తిష్ఠతి, చేతనం చిత్తరిక్తం హి ప్రత్యక్చేతన ముచ్యతే,
నిర్మనస్కస్వభావత్వా న్నతత్ర కలనామలమ్, సాసత్యతా సాశివతా సావస్థా పారమార్థికీ,
సర్వజ్ఞతా సా సంతృప్తిర్నను యత్ర మనః క్షతమ్, ప్రలపన్ విసృజన్ గృహ్ణన్ ఉన్మిష
న్నిమిషన్నపి, నిరస్తమననానన్ద స్సంవిన్మాత్రపరోఽస్మ్యహమ్ [11]

తా:- ఎవడు రాగద్వేషవిముక్తమై అంతశ్శీతలమైన బుద్ధితో ఈ ప్రపంచమును సాక్షివలెచూచునో వాని జీవితము శోభించును. ఎవడు బాగుగా తెలిసికొని, హేయమును ఉపాదేయమును వదలి, చిత్తముయొక్క అంతమందు

చిత్తమర్పింపబడునో వాని జీవితను శోభించును. గ్రాహ్యము - గ్రాహకుడు అను సంబంధము క్షీణించగా పూర్తి శాన్తిపుట్టును. శాన్తి స్థితిని (నిలకడను) పొందినప్పుడు మోక్షమని పిలువబడును. భ్రష్టమైన బీజముతో సమమైన, తిరిగి జన్మమనెడి అంకురములేని, హృదయమందు జీవన్ముక్తులైనవారియొక్క వాసన (కర్మవాసన) శుద్ధమగును. పావనమైనది, పరమోదారమైనది, శుద్ధసత్వముకలది, ఆత్మధ్యానమయమైనది, నిత్యమైనదై సుషుప్తియందున్నట్లుండును. చిత్తశూన్యమైన చేతనము ప్రత్యక్చేతనమనబడును. నిర్మనస్క స్వభావమువలన అక్కడకల నామల ముండదు. ఎక్కడ మనస్సు క్షతమగునో, అదే సత్యత్వము, శివత్వము, ఆ అవస్థయే పారమార్థికి, సర్వజ్ఞత్వము. అదే సంతృప్తి. ప్రలపించుచును, విసర్జించుచును, గ్రహించుచును, నిద్రపోవుచు, నిద్రలేచుచును, నిరస్తమైన మననము కలదగుటచే ఆనందముకల సంవిన్మాత్రపరుడను నేనయితిని.

మం.శ్లో॥ మలం సంవేద్య ముత్సృజ్య మనో నిర్మూలయన్ పరమ్, ఆశాపాశ షలం ఛిత్వా సంవిన్మాత్రపరోఽస్మ్యహమ్, అశుభాశుభసఙ్కల్ప స్సంశాన్తోఽస్మి నిరామయః, నష్టేష్టా నిష్టకలన స్సంవిన్మాత్రపరోఽస్మ్యహమ్, ఆత్మతావరతే త్యక్త్వా నిర్విభాగో జగత్ స్థితౌ, వజ్రస్తమ్భ వదాత్మాన మవలమ్బ్య స్థిరోస్మ్యహమ్, నిర్మలాయం నిరాశాయాం స్వసంవిత్తౌ స్థితోఽస్మ్యహమ్, ఈహితా నీహితైర్ముక్తో హేయోపాదేయ వర్జితః, కదాన్తస్తోషమేష్యామి స్వప్రకాశపదే స్థితః, కథోపశాన్త మననో ధరణీధరకోటరే, సమేష్యామి శిలోసామ్యం నిర్వికల్పసమాధినా, నిరంశ ధ్యానవిశ్రాన్తి మూకస్య మమ మస్తకే, కదాతార్ణజ్కరిష్యన్తి కులాయం వనపుత్త్రికాః, సఙ్కల్పపాదపం తృష్ణాలతం ఛిత్వా వనోపమమ్, వితతాం భువమాసాద్య విహరామి యథాసుఖమ్ [12]

తా:- సంవేద్యమును మలమునువదలి, మనస్సును నిర్మూలించి, ఆశాపాశమనెడి మలములను ఛేదించి, నేను సంవిన్మాత్రపరుడను అయితిని. అశుభమైన అశుభసంకల్పములు కలవాడనై శాన్తిపొంది, నిరామయుడనైతిని. ఇష్టానిష్టములుపోయి. సంవిన్మాత్రపరుడను నేనైతిని. ఆత్మత్వపరత్వములనువదలి, జగత్తుయొక్క స్థితియందు నిర్విభాగుడనైన వజ్రస్తంభమువలె ఆత్మను అవలంబించి, స్థిరుడనైతిని, ఈ హితానహితములు వదలి, హేయోపాదేయములు వదలి, నిర్మలము. నిరాశమునైన స్వసంవిత్తియందు స్థితుడనైతిని. పర్వతగుహయందు మననమునుమాని, స్వప్రకాశ పదనమునుండి ఎప్పుడు అంతస్తోషమును (లోపల సంతోషమును) పొందుదునోకదా! నిర్వికల్పసమాధితో ఎప్పుడు శిలాసామ్యమును పొందుదునోకదా! నిరంశధ్యానమానుడనైన నాతలపై అడవి ఈగ లెప్పుడు గడ్డితోగూళ్ళు కట్టు కొనునోకదా: సంకల్పమనెడు వృక్షమును, వనమువంటి తృష్ణయను లతను ఛేదించి, విస్తారమైన భూమినిపొంది, యథా సుఖముగా విహరింతును.

మం.శ్లో॥పదగన్తదను యాతోఽస్మి కేవలోఽస్మి జయామ్యహమ్, నిర్వాణోఽస్మి నిరీహోఽస్మి నిరంశోఽస్మి నిరీప్సితః, స్వచ్ఛతోర్జితతా సత్తా హృద్యతా సత్యవాక్యతా, ఆనందితోపశమతా సదా ప్రముదితోదితా, పూర్ణతోదారతా సత్యా శాన్తిసత్తా సదైకతా, ఇత్యేవం చింతయన్ భిక్షుః స్వరూపస్థితి మంజసా, నిర్వికల్ప స్వరూపజ్ఞ నిర్వికల్పో బభూవహేతి. ఆతురో జీవతి చేత్ క్రమసన్న్యాసః కర్తవ్యః, న శూద్రస్త్రీ పతితోదక్యాసంభాషణమ్, న యతేర్దేవపూజానుత్సవ దర్శనమ్, తస్మాన్న సన్న్యాస మేషలోకః, ఆతుర కుటీచక యోర్భూలోక భువర్లోకౌ, బహూదకస్య స్వర్గలోకః, హంసస్య తపోలోకః, పరమహంసస్య సత్యలోకః, తురీయాతీతావధూతయోః స్వాత్మన్యేవ కైవల్యం స్వరూపానుసన్ధానేన భ్రమరకీటన్యాయవత్[13]

తా:- తరువాత పదమును పొందుదును. నేను కేవలుడను, నేను జయింతును. నిర్వాణమన, నిరీహుడను, నిరంశుడను, నిరీప్సితుడను: భిక్షువుయొక్క స్వరూపస్థితి- స్వచ్ఛత్వము, ఊర్జితత్వము, సత్త, హృద్యత, సత్యవాక్యత, ఆనందిత, ఉపశమత, ఎల్లప్పుడు ప్రముదిత, ఉదిత, పూర్ణత, ఉదారత, సత్య, శాంతిసత్త ఏకత్వము- అని చింతించుచు, నిర్వికల్ప స్వరూపజ్ఞుడనై నిర్వికల్పుడనగుదును. ఆతురసన్న్యాసము తీసుకొన్నవాడు జీవించినచో క్రమ సన్న్యాసము తీసికోవలెను. శూద్రులతోను, స్త్రీలతోను, పతితులతోను, రజస్వలతోను సంభాషింపరాదు. యతి దేవపూజలు చేయరాదు, ఉత్సవముచూడరాదు. (కావున లోకము సన్న్యాసములేనిది.) ఆతుర కుటీచకులకు భూలోక భువర్లోకములు, బహూదకునికి స్వర్గలోకము, హంసునికి తపోలోకము, పరమహంసునికి సత్యలోకము, తురీయాతీతావధూతలకు స్వాత్మ యందే కైవల్యము, భ్రమరకీటన్యాయమున స్వరూపాను సంధానముచే నగును.

మం.శ్లో॥స్వరూపానుసంధానవ్యతిరిక్తాన్యశాస్త్రాభ్యాసై రుష్ట్రకుంకుమభారవ ద్వ్యర్థతా, న యోగశాస్త్రప్రవృత్తిర్న సాంఖ్యశాస్త్రాభ్యాసో న మంత్ర తంత్రవ్యాపారో నేతరశాస్త్ర ప్రవృత్తిర్యతేరస్తి, అస్తిచే చ్ఛవాలంకారవత్, కర్మాచారవిద్యాదూరః, నపరివ్రాణ్ణామ సంకీర్తనపరః, యద్యత్కర్మ కరోతి తత్తత్ఫల మనుభవతి, ఏరణ్డతైలఫేనవత్సర్వం పరిత్యజేత్, న దేవతాప్రసాదగ్రహణమ్, న బాహ్యదేవాభ్యర్చనం కుర్యాత్, స్వవ్యతిరిక్తం సర్వం త్యక్త్వామధుకర వృత్త్యాహార మాహరన్ కృశో భూత్వా మేదోవృద్ధి మకుర్వన్ విహరేత్, మాధుకరే కరపాత్రే ణాన్యపాత్రేణ వా కాలం నయేత్. ఆత్మసమ్మిత మాహార మాహరే దాత్మవాన్ యతిః, ఆహారస్యచ భాగౌ ద్వౌ తృతీయ ముదకస్యచ, వాయో స్సంచలనార్థాయ చతుర్థమవశేషయేత్, భైక్షేణ వర్తయే న్నిత్యం నైకాన్నాశీ భవేత్ క్వచిత్[14]

తా:- యతికి స్వరూపానుసంధాన వ్యతిరిక్తమైన అన్యశాస్త్రాభ్యాసములు, ఒంటె కుంకుమపువ్వును మోసినట్లే వ్యర్థము. యోగశాస్త్ర ప్రవృత్తి పనికిరాదు. సాంఖ్యశాస్త్రాభ్యాసము, మంత్రతంత్రవ్యాపారములు, ఇతరశాస్త్ర ప్రవృత్తి ఉండకూడదు. ఉన్నచో శవాలంకారమువలెనే వ్యర్థములు, సన్యాసి కర్మాచారవిద్యాదూరుడై, నామసంకీర్తన పరుడుకారాదు. ఏ కర్మచేయునో దాని ఫలమనుభవించును. ఆముదపు నురుగునువలె అంతను వదలవలెను. దేవతా ప్రసాదమును తీసికోరాదు. బాహ్యదేవాభ్యర్చనము చేయరాదు. తాను తప్ప అన్నిటిని వదలి, మాధుకరవృత్తిచే ఆహారమును తెచ్చుకొని తినుచు, చిక్కి, కొవ్వును పెంచక, విహరించవలెను. మాధుకరమును చేతిలోనికిగాని, మరొక పాత్ర లోనికిగాని పెట్టించుకొని కాలమును వెళ్ళించవలెను. ఆత్మవంతుడైన యతి తనకు సరిపడు ఆహారమును మాత్రమే తెచ్చుకోవలెను. రెండు భాగములు ఆహారమునకు (ఆకలిలో $\frac{1}{2}$) $\frac{1}{4}$ భాగము నీటికి, వాయుసంచారమునకు నాల్గవ భాగమును మిగల్చవలెను. భిక్షవలన వచ్చిన అన్నమునే తినవలెను. కాని ఒకరి యింట్లోనే తినరాదు.

మం.శ్లో॥ నిరీక్షంతే త్వనుద్విగ్నా స్తద్గృహం యత్నతో వ్రజేత్, పఞ్చ సప్త గృహాణాం తు భిక్షా మిచ్ఛేత్ క్రియావతామ్, గోదోహమాత్ర మాకాంక్షే న్నిష్క్రాన్తో నపునర్వ్రజేత్, నక్తాద్వరశ్చోపవాస ఉపవాసాదయాచితః, అయాచితా ద్వరం భైక్షం తస్మా ద్భైక్షేణవర్తయేత్, నైవ సవ్యాపసవ్యేన భిక్షాకాలే విశే ద్గృహాన్, నాతిక్రామే ద్గృహం మోహా ద్యత్రదోషో నవిద్యతే, శ్రోత్రియాన్నం నభిక్షేత శ్రద్ధాభక్తి బహిష్కృతమ్, వ్రాత్యస్యాపి గృహే భిక్షేత్ శ్రద్ధాభక్తిపురస్కృతే, మాధూకర మసంక్లృప్తం ప్రాక్ప్రణీత మయాచితమ్, తాత్కాలికం చోపపన్నం భైక్షం పఞ్చవిధం స్మృతమ్ [1?]

తా:- అనుద్విగ్నులై ఎవరు నిరీక్షించుచుందురో వారి యిళ్ళకే వెళ్ళవలెను. భిక్షకై వైష్ఠికులైన అయిదు-ఏడుగురి యిండ్లనే ఎన్నుకోవలెను. గోదోహకాలము (ఆవును పాలుపిదుకునంత సమయము) నిరీక్షించవలెను. (ఒక్కొక్క యింటివద్ద) వెళ్ళిన తర్వాత మరల వెనుకకురారాదు. నక్తముచేయుట (రాత్రి మాత్రమే తినుట) కన్న ఉపవాసము మంచిది. ఉపవాసముకన్న యాచించకుండుట మంచిది. దానికన్న భిక్షముమంచిది. కాన భైక్షముతో బ్రతుకవలెను. భిక్షాకాలమున సవ్యముగను అపసవ్యముగను గృహములను ప్రవేశింపరాదు. దోషములేని యింటిని, తెలియక, దాటిపోరాదు. శ్రద్ధాభక్తులులేనప్పుడు శ్రోత్రియుని అన్నమునైనను భిక్షగా గైకోరాదు. శ్రద్ధాభక్తి పురస్కృతమైన వ్రాత్యుని (సంస్కారహీనుని) ఇంటనైనను భిక్షము పుచ్చును. భైక్షము అయిదు విధములు- మాధూకరము, ప్రాక్ప్రణీతము, అయాచితము, తాత్కాలికము, ఉపపన్నము-అని.

మం.శ్లో॥ మన స్సఙ్కల్పరహితాన్ త్రీన్గృహా న్పంచ సప్తవా, మధుమక్షికవత్కృత్వా మాధూకరమితి స్మృతమ్, ప్రాతఃకాలేచ పూర్వేద్యు ర్యద్భక్తైః ప్రార్థితం ముహుః, తద్భైక్షం ప్రాక్ప్రణీతం స్యాచ్ఛితిం కుర్యాదథాఽపివా, భిక్షాటన సముద్యోగా ద్యేనకేన నిమంత్రి

తమ్, అయాచితం తు తద్భైక్షం భోక్తవ్యఞ్చ ముముక్షుభిః, ఉపస్థానేన యత్ప్రోక్తం భిక్షార్థం బ్రాహ్మణేన తత్, తాత్కాలిక మితి ఖ్యాతం భోక్తవ్యం యతిభిస్తదా, సిద్ధమన్నం యదానీతం బ్రాహ్మణేన మఠమ్ప్రతి, ఉపపన్న మితి ప్రాహుర్మునయో మోక్షకాంక్షిణః, చరేన్మాధూకరం భైక్షం యతిఃమ్లేచ్ఛకులాదపి, ఏకాన్నం నతు భుంజీత బృహస్పతిసమాదపి, యాచితాయాచితాభ్యాంచ భిక్షాభ్యాం కల్పయేత్ స్థితిమ్[16]

తా:- మనస్సులో అనుకొని మూడు, అయిదు లేక ఏడు గృహములను తేనెటీగవలె భిక్షచేయుట మాధుకరము: ప్రాతఃకాలముననుగాని, వెనుకటిరోజుననుగాని, భక్తులచే మాటి మాటికి ప్రార్థింపబడినది ప్రాక్ప్రణీతము: భిక్షాటనము చేయునపుడు ఎవనిచేనైన నిమంత్రింపబడినది అయాచితము: అట్టి భైక్షము ముముక్షువులచే భుజింపదగినది. భిక్షార్థము రమ్మని ప్రార్థించి బ్రాహ్మణునిచే చెప్పబడినది తాత్కాలికము. సిద్ధమైన అన్నము బ్రాహ్మణునిచే మఠమునకు తేబడినది ఉపపన్నము. యతి మ్లేచ్ఛకులమునుండియు భిక్షను తీసుకోవచ్చును. బృహస్పతి సమునినుండికూడ ఏకాన్నమును భుజింపరాదు. యాచితము. అయాచితమునైన భిక్షంవలననే స్థితికల్పించవలెను. (శరీరమును నిల్పుకోవలెను.)

మం.శ్లో॥ నవాయుః స్పర్శదోషేణ నాగ్ని ర్దహనకర్మణా, నాఽపో మూత్ర పురీషాభ్యాం నాన్నదోషేణ మస్కరీ, విధూమే సన్నముసలే వ్యంగారేభుక్తవజ్జనే, కాలేఽపరాహ్ణభూయిష్ఠే భిక్షాచరణ మాచరేత్, అభిశస్తఞ్చ పతితం పాషణ్డం దేవపూజకమ్, వర్జయిత్వా చరేద్భైక్షం సర్వవర్ణేషు చాపది, ఘృతంచ మూత్రసదృశం మధు స్యాత్సురయా సమమ్, తైలం సూకరమూత్రం స్యాత్సూపం లశునసమ్మితమ్, మాషాపూపాది గోమాంసం క్షీరం మూత్రసమం భవేత్, తస్మాత్సర్వ ప్రయత్నేన ఘృతాదీన్వర్జయేద్యతిః ఘృతసూపాది సంయుక్తమన్నం నాద్యాత్కదాచన, పాత్ర మస్య భవేత్పాణిస్తేన నిత్యం స్థితిం నయేత్, పాణిపాత్రశ్చర న్యోగీనాసకృద్భైక్ష మాచరేత్, ఆస్యేనతు యదాహారం గోవన్మృగయతే మునిః, తదా సమస్సర్వభూతేషు సోఽమృతత్వాయ కల్పత ఇతి[17]

తా:- వాయువునకు స్పర్శదోషములేదు. అగ్నికి దహనకర్మతో దోషములేదు. మూత్రపురీషములచే నీటికి దోషములేదు. సన్న్యాసికి అన్నదోషములేదు. పొగరానప్పుడు, రోకటిపోటులేనప్పుడు, నిప్పులులేనపుడు, జనులు భుజించిన తర్వాత, అపరాహ్ణ సమయమున భిక్షాచరణము చేయవలెను. అభిశస్తుని, పతితుని, పాషండుని, దేవపూజకుని వదలి అందరి యిండ్లయందు భిక్షాచరణము చేయవచ్చును. ఆపత్కాలమున అన్ని వర్ణములవారివద్దను భిక్షగైకొనవచ్చును. యతికి-నెయ్యి మూత్రసదృశము. తేనె సురాసదృశము, తైలము సూకరమూత్రసదృశము సూపము లశున (వెల్లుల్లి) సదృశము. గారెలు, అప్పములు మున్నగు భక్ష్యములు, గోమాంసము, గోక్షీరము మూత్రసమములు.

కాన సర్వవిధప్రయత్నముతోను, ఘృతాదులను విడువవలెను. పప్పు - నేతులతోకూడిన అన్నమును యతి ఎప్పుడును, తినరాదు. ఇతనికి పాత్ర ఎప్పుడును చేయియే. దానితోనే స్థితిని చూడవలెను. యోగి పాణిపాత్రుడై తిరుగుచు ఎక్కువసార్లు భైక్షము నాచరింపరాదు. ముని ఆవువలె నోటితోనే ఆహారమును తీసికొన్నయెడల, అప్పుడు సర్వుల యందు సముడై, అమృతత్వమున కర్హుడగును.

మం.శ్లో॥ఆజ్యం రుధిరమివ త్యజే దేకత్రాన్నం పలలమివ గంధలేపన మశుద్ధలేపనమివ క్షార మంత్యజ మివ వస్త్రముచ్ఛిష్టపాత్ర మివాభ్యఙ్గం స్త్రీసంగ మివ మిత్రాహ్లాదకం మూత్ర మివ స్పృహాం గోమాంస మివ జ్ఞాతచరదేశం చండాలవాటికా మివ స్త్రియ మహి మివ సువర్ణం కాల కూటమివ సభాస్థలం శ్మశానస్థల మివ రాజధానీం కుమ్భీ పాకమివ శవ పిండవ దేకత్రాన్నం న దేవతార్చనం ప్రపఞ్చవృత్తిమ్పరిత్యజ్య జీవన్ముక్తో భవేత్, ఆసనం పాత్రలోపశ్చ సఞ్చయ శ్శిష్యసఞ్చయః, దివాస్వాపో వృథాలాపో యతేర్బన్ధక రాణిషట్, వర్షాభ్యోఽన్యత్రయత్ స్థాన మాసనం తదుదాహృతమ్[18]

తా:- ఆజ్యమును రుధిరమువలెను, ఒకేచోట భోజనమును మాంసమునువలెను, గంధలేపనమును అశుద్ధము పూసికొన్నట్లును, కారమును చండాలునివలెను, వస్త్రమును ఎంగిలికంచమునువలెను, అభ్యంగమును స్త్రీసంగమువలెను, మిత్రునితో సంభాషణను మూత్రమునువలెను, కోరికను గోమాంసమునువలెను, ఎరిగినవారున్న ప్రదేశమును చండాల వాటికనువలెను, స్త్రీని పామునువలెను, బంగారమును కాలకూటమునువలెను, సభాస్థలమును శ్మశానస్థలమువలెను, రాజ ధానిని కుంభీపాకనరకమువలెను, ఏకత్రాన్నమును శవపిండమువలెను, దేవతార్చనను, ప్రపంచవృత్తినివదలి జీవ న్ముక్తుడు కావలెను. ఆసనము పాత్రలోపము, సంచయ, శిష్యులను చేరదీయుట, దివాస్వాపము వృథాసంభాషణము - ఈ ఆరున్ను యతికి బంధకరములు. వర్షాకాలమున తప్ప మిగిలినకాలములందు ఒకేచోట ఉండుటను ఆసనమందురు.

మం.శ్లో॥ఉక్తా లాబ్వాది పాత్రాణా [1]మలాభేఽన్యపరిగ్రహః, యతే స్స్వవ్యవహారార్థం పాత్ర లోపస్స ఉచ్యతే, గృహీతస్యతు దండాదే ర్ద్వితీయస్య పరిగ్రహః, కాలాన్తరోపభోగార్థం సఞ్చయః పరికీర్తితః. శుశ్రూషాలాభ పూజార్థం యశోఽర్థం వా పరిగ్రహః శిష్యాణాం నతుకారుణ్యా చ్ఛిష్య సంగ్రహ ఈరితః, విద్యాదివా ప్రకాశత్వా దవిద్యా రాత్రి రుచ్యతే, విద్యాభ్యాసే ప్రమాదోయ స్సదివా స్వాప ఉచ్యతే, ఆధ్యాత్మికీం కథాం ముక్త్వా భిక్షా వార్తాం వినా తథా, అనుగ్రహం పరిప్రశ్నం వృథా జల్పోఽస్య ఉచ్యతే, ఏకాన్నం మత మాత్సర్యం గన్ధపుష్ప విభూషణమ్, తామ్బూలాభ్యంజనే క్రీడా భోగాకాంక్షా రసాయనమ్, కత్థనం కుత్సనం స్వస్తి జ్యోతిశ్చ క్రయవిక్రయమ్, క్రియాకర్మ వివాదశ్చ గురువాక్య విలఙ్ఘనమ్, సన్ధిశ్చ విగ్రహో యానం మఞ్చకం శుక్ల వస్త్రకమ్[19]

---

1. మేకస్యాపీహసంగ్రహః, యతే స్సంవ్యవహారాయ పాత్ర.

తా:- చెప్పబడిన అనపకాయబుర్ర మున్నగు పాత్రలు లభించనిచో మరొక పాత్రను గ్రహించుటకు పాత్రలోపమనిపేరు. చేతిలోని దండమువంటి మరొక దండమును కాలాంతరోపయోగమునకై ఉంచుకొనుటకు సంచయమనిపేరు. శుశ్రూషచేయుటకుగాని, తనకు పూజ సేయుటకుగాని, కీర్తికైకాని శిష్యులను చేరదీయుట తప్పు. దయతలచి విద్యాబోధనకై శిష్యసంగ్రహము చేయవచ్చును. దివాప్రకాశము విద్య, అవిద్య అనగా రాత్రియు, విద్యాభ్యాసమున ప్రమాదమునకే దివాస్వాపమనిపేరు. ఆధ్యాత్మిక సంబంధమైన మాటలు, భిక్షకు సంబంధించినవికాక మిగిలిన అనుగ్రహ సంబంధమైనవి. కుశల ప్రశ్నలు - వీడికి వృథాజల్పమనిపేరు. ఏకాన్నము, మతమాత్సర్యము, గంధము, పుష్పములు అలంకారములు, తాంబూలము, అభ్యంగనము, ఆటలు, భోగకాంక్ష, బలకరౌషధము అసహ్యించుకొనుట, తిట్టుట, దీవించుట, జ్యోతి, క్రయవిక్రయములు, క్రియాకర్మవివాదము, గురువాక్యోల్లంఘనము, సంధి, యుద్ధము, వాహనము, మంచము, తెల్లనివస్త్రము.—

మం.శ్లో॥ శుక్లోత్సర్గో దివాస్వాపో భిక్షాధారస్తు తైజసమ్, విషంచైవాయుధం బీజం హింసాంతై
క్ష్ణ్యఞ్చ మైథునమ్, త్యక్తం సన్న్యాసయోగేన గృహధర్మాదికం వ్రతమ్, గోత్రాది
చరణం సర్వం పితృమాతృకులం ధనమ్, ప్రతిషిద్ధాని చైతాని సేవమానో వ్రజేదధః,
సుజీర్ణోఽపి సుజీర్ణాసు విద్వాన్ స్త్రీషు నవిశ్వసేత్, సుజీర్ణాస్వపి కన్థాసు సజ్జతే జీర్ణమమ్బ
రమ్, స్థావరం జఙ్గమం బీజం తైజసం విషమాయుధమ్, షడేతాని నగృహ్ణీయా ద్యతి
ర్మూత్ర పురీషవత్, నైవాదదీత పాథేయం యతిః కించిదనాపది, పక్వ మాపత్సు గృహ్ణీ
యాదన్నం యన్నోపలభ్యతే, నిరుజశ్చ యువాచైవ భిక్షుర్నావసథే వసేత్, పరార్థం
న ప్రతిగ్రాహ్యం నదద్యాచ్చ కథఞ్చన, దైన్యభావాత్తు భూతానాం సౌభగాయ యతి శ్చ
రేత్, పక్వం వా యదివాఽపక్వం యాచమానో వ్రజే దధః, అన్నపానపరో భిక్షుః వస్త్రా
దీనాం ప్రతిగ్రహీ, ఆవికం వాఽనావికం వా తథా పట్టుపటానపి, ప్రతిగృహ్య యతిశ్చైతా
న్పతత్యేవ న సంశయః [20]

తా:- శుక్లోత్సర్గము, దివాస్వాపము, భిక్షాధారము, తైజసము, విషము, ఆయుధము, బీజము, హింస, తీక్ష్ణముగానుండుట, మైథునము,- గృహధర్మాదికమైనవాటిని సన్న్యాసయోగమున విడువవలెను. గోత్రాదులు చెప్పుట, పితృమాతృకులము, ధనము,- ఈ ప్రసిద్ధమైనవాటిని సేవించుచున్నవాడై యతి అధఃపతితుడగును. ముదుసలులైన స్త్రీలయందును ముదుసలివాడైనను యతి విశ్వాసముంచరాదు. పాతవైన బొంతలందుసైతము పాతబట్టలు కుట్టుటకు పనికివచ్చునుగదా. యతి, స్థావరము, జంగమమునైన బీజమును, తైజసమును, విషమమును, ఆయుధమును- వీటిని మూత్రపురీషములనువలె గ్రహింపరాదు. ఆపత్తులేనప్పుడు, యతి పాథేయమును (దారిలో తినుటకై తిండిని) తీసికొని

పోరాదు. ఆపత్తులయందు దారిలో దొరకదని నిశ్చయమున్నప్పుడు పక్వమైన అన్నమును తీసికొనివెళ్ళవచ్చును. సన్యాసితోపాటు రోగములేనివాడు, యువకుడు సుందరాంగ. ఇతరులకోసమని దేనిని ప్రతిగ్రహించరాదు. ఇయ్యనురాదు. ప్రాణుల కష్టమునకై దైన్యభావమువలన చరించవలెను. పక్వమైనా అపక్వమైన యాచించినవాడై యతి అధఃపతన మగును. భిక్షువు అన్నపానపరుడై, వస్త్రాదులను ప్రతిగ్రహించుచు, కంబళములనుగాని, పట్టు వస్త్రములనుగాని, ప్రతిగ్రహించినచో యతిపతనమగును. సంశయములేదు.

మం.శ్లో॥ అద్వైతం నావమాశ్రిత్య జీవన్ముక్తత్వ మాప్నుయాత్, వాగ్దణ్డే మౌనమాతిష్ఠేత్కాయ దణ్డే త్వభోజనమ్, మానసేతు కృతే దణ్డే ప్రాణాయామో విధీయతే, కర్మణా బధ్యతే జన్తుర్విద్యయాచ విముచ్యతే, తస్మాత్కర్మ నకుర్వన్తి యతయః పారదర్శినః, రథ్యా యాం బహువస్త్రాణి భిక్షా సర్వత్రలభ్యతే, భూమి శ్శయ్యాస్తి విస్తీర్ణా యతయః కేన దుఃఖితాః, ప్రపఞ్చ మఖిలం యస్తు జ్ఞానాగ్నౌ జుహుయాద్యతిః, ఆత్మన్యగ్నీం త్సమా రోప్య సోఽగ్నిహోత్రీ మహాయతిః, ప్రవృత్తిర్ద్వివిధా ప్రోక్తా మార్జాలీచైవ వానరీ, జ్ఞానాభ్యాసవతా మోతు ర్వానరీ భాక్త్వ మేవచ, నాపృష్టః కస్యచిద్బ్రూయా న్న చాన్యా యేన చ పృచ్ఛతః, జానన్నపిహి మేధావీ జడవల్లోక మాచరేత్, సర్వేషా మేవ పాపా నాం సంఘాతే సముపస్థితే, తారం ద్వాదశసాహస్ర మభ్యసే చ్ఛేదనం హి తత్, యస్తు ద్వాదశసాహస్రం ప్రణవం జపతేఽన్వహమ్, తస్య ద్వాదశభి ర్మాసైః పరం బ్రహ్మ ప్రకాశత ఇత్యుపనిషత్ [21] (సన్న్యాసోపనిష త్సమాప్తా)

తా:- అద్వైతమను నావనెక్కి జీవన్ముక్తుడగును. వాక్కునకు శిక్షవేయదలచినచో మౌనముగానుండవలెను. కాయదండము చేయవలసినపుడు భోజనము మానవలెను. మానసదండమునకు ప్రాణాయామము విధింపబడినది. ప్రాణి కర్మచే బంధింపబడుచున్నది. విద్యచే విడువబడుచున్నది. కాన పారదర్శులైనయతులు కర్మను చేయరు. వీధిలో కోలెడు వస్త్రములున్నవి. భిక్ష సర్వత్రలభించును. శయ్యగా విస్తీర్ణమైన భూమియున్నది. యతులింకను దుఃఖించు రెందుకోః సర్వ ప్రపంచమును, యతి జ్ఞానాగ్నియందు హోమము చేయవలెను. ఆత్మయందు అగ్నులను ఆరోపించి, ఆ మహాయతి అగ్నిహోత్రి అగుచున్నాడు. ప్రకృత్తి రెండు విధములు. మార్జాలీ, వానరి - అని. జ్ఞానాభ్యాసము కలవారిది. మార్జాలీ; తక్కినవారికి వానరి అడగనిదే ఎవనికిని చెప్పరాదు. అన్యాయముగా అడిగినను చెప్పరాదు. తెలివైనవాడు అన్నియు తెలిసినను, తెలియనట్లుండవలెను. అన్ని పాపముల సముదాయము వచ్చి, మీదపడినచో పండ్రెండువేలు తారము చేయవలెను. అదే దానికి ఛేదనము. ఎవడైతే నిత్యమును ప్రణవమును పండ్రెండువేలసార్లు జపించునో, వానికి పండ్రెండు మాసములకు పరబ్రహ్మ ప్రకాశించును. ఇది ఉపనిషత్తు. (సన్యాసోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 1065 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M. A; Ph. d; గారు.)

పరమహంసపరివ్రాజకోపనిషత్ - 66

(అథర్వణ వేదాంతర్గతము)అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ పారివ్రాజ్య ధర్మవన్తో యజ్ఞానాత్ బ్రహ్మతాం యయుః।
తద్బ్రహ్మప్రణవై కార్థం తుర్య తుర్య మహం భజే॥

తా:- పరివ్రాజధర్మముకలవారు దేని జ్ఞానమువలన బ్రహ్మత్వమునందుదురో, తుర్యతుర్యమైన ప్రణవైకార్థమైన ఆ బ్రహ్మను నేను భజింతును.

మం శ్లో॥అథ పితామహః స్వ పితర మాది నారాయణ ముపసమేత్య ప్రణమ్య పప్రచ్ఛ, భగవం స్త్వన్ముఖా ద్వర్ణాశ్రమధర్మ క్రమం సర్వ శ్రుతం విదిత మవగత, మిదానీం పరమ హంస పరివ్రాజకలక్షణం వేత్తుమిచ్ఛామి, కః పరివ్రజనాధికారీ, కీదృశం పరివ్రాజక లక్షణమ్, కః పరమహంసః, పరివ్రాజకత్వం కథమ్, తత్సర్వం మే బ్రూహీతి [1]

తా:- ఒకప్పుడు పితామహుడైన బ్రహ్మ తండ్రియైన ఆదినారాయణుని చేరి, నమస్కరించి అడిగెను - 'భగవన్, మీవలన వర్ణాశ్రమధర్మ క్రమమును సర్వమును వింటిని, ఇప్పుడు పరమహంస పరివ్రాజక లక్షణమును వినగోరుచున్నాను. పరివ్రజనాధికారియెవరు? పరివ్రాజక లక్షణమేది? పరమహంస యెవరు? పరివ్రాజకత్వమెట్లు? అదంతయు నాకు చెప్పు' మని

మం.శ్లో॥స హోవాచ భగవానాది నారాయణః, సద్గురుసమీపే సకలవిద్యాపరిశ్రమజ్ఞో భూత్వా విద్వాన్ సర్వమైహికాముష్మిక సుఖశ్రమం జ్ఞాత్వైషణాత్రయ వాసనాత్రయ మమత్వాహ ఙ్కారాదికం వాన్తాన్నమివ హేయ మధిగమ్య మోక్షమార్గైక సాధనో బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేద్గృహా ద్వనీ భూత్వా ప్రవ్రజేద్యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహా ద్వా వనాద్వాథ పునరవ్రతీ హ వ్రతీవా స్నాతకో వోత్సన్నాగ్ని స్సాగ్ని రనగ్ని కోవా య దహరేవ విరజ్యే త్త దహ రేవ ప్రవ్రజేత్ [2]

తా:- భగవంతుడైన ఆదినారాయణుడు ఇట్లు చెప్పెను- సద్గురు సమీపమున సకలవిద్యలందు పరిశ్రమచేసి,

విద్వాంసుడై ఐహికాముష్మిక సుఖక్రమను తెలిసికొని, ఈషణాత్రయము, వాసనాత్రయమును మత్వాహంకారాదికమును వమనము చేసికొన్న అన్నమునువలె హేయముగా తలచి, మోక్షమార్గైకసాధనుడై బ్రహ్మచర్యమును పూర్తిచేసి గృహస్థు అయి, గృహస్థాశ్రమమునుండి వానప్రస్థుడై తరువాత సన్న్యసించవలెను. లేదా మరొకరీతిగా, బ్రహ్మచర్యము నుండియే సన్న్యసించవచ్చును. గృహస్థాశ్రమమునుండికాని, వానప్రస్థమునుండికాని, లేదా బ్రహ్మచారి అయికాని. కాకకాని స్నాతకుడైకాని, ఉత్పన్నాగ్నికుడుకాని, సాగ్నికుడుకాని, అనగ్నికుడుకాని, ఏ దినమున విరక్తుడగునో, ఆ దినముననే సన్న్యసింపవలెను.

మం. శ్లో॥ ఇతి బుద్ధ్వా సర్వసంసారేషు విరక్తో బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో వా పితరం మాతరం కళత్రం పుత్త్రమాప్త బన్ధువర్గం తదభావే శిష్యం సహవాసినం వాఽనుమోదయిత్వా తద్ధైకే ప్రాజాపత్యా మేవేష్టిం కుర్వన్తి తదు తథా న కుర్యా దాగ్నేయ్యా మేవ కుర్యా దగ్నిర్హి ప్రాణః ప్రాణమేవైతయా కరోతి త్రైధాతవీయామేవ కుర్యా దేతయైవ త్రయో ధాతవో యదుత సత్త్వం రజస్తమ ఇతి, అయం తే యోనిరృత్వియో యతో జాతో అరోచథాః, తం జాన న్నగ్న ఆరోహాఽథానో వర్ధయారయి "మిత్య నేన మన్త్రే ణాగ్ని మాజిఘ్రే" దేషవా అగ్నే ర్యోని ర్యః ప్రాణః ప్రాణం ప్రాణం గచ్ఛ స్వాం యోనిం గచ్ఛ స్వాహే త్యేవ మేవైత దాహ గ్రామా చ్ఛ్రోత్రియాగారా దగ్ని మాహృత్య స్వ విధ్యుక్త క్రమేణ పూర్వవ దగ్ని మాజిఘ్రే ద్యదాతు రోవాగ్నిం నవిన్దే దప్సు జుహుయాదాపోవై సర్వా దేవతాభ్యో జుహోమి [౩]

తా:- అని తెలిసికొని, సర్వసంసారములందు విరక్తుడై బ్రహ్మచారికాని, గృహస్థుడుకాని, వానప్రస్థుడు కాని, తండ్రిని, తల్లిని, భార్యను, పుత్రుని, ఆప్తమైన బంధువర్గమును-వారులేనిచో శిష్యుని సహవాసినిగాని అనుమోదించి, కొందరు ప్రాజాపత్యేష్టిని చేయుదురు. అట్లు చేయనిచో ఆగ్నేయేష్టిని చేయవలెను. "అగ్నిర్హి ప్రాణః... వర్ధయారయిం" అను మంత్రముచే అగ్నినాఘ్రాణించవలెను. "ఏషవా...స్వాహేత్యేవ మేవై తదాహ" అను మంత్రముచే నైనను, శ్రోత్రియాగారమునుండి అగ్నిని తెచ్చి, స్వశాఖావిధ్యుక్తక్రమమున పూర్వమువలెనే అగ్నినాఘ్రాణించవలెను. ఆతురుడైనచో "ఆపోవై సర్వాదేవతాభ్యో జుహోమి స్వాహా" అను మంత్రముతో అగ్ని దొరకనిచో నీటిలోనే హోమము చేయవలెను.

మం. శ్లో॥ స్వాహేతి హుత్వోద్ధృత్య ప్రాశ్నీయా త్సాజ్యం హవి రనామయ మేషవిధిరిరాధ్వానేవా నాశకే వాసం ప్రవేశేవాగ్ని ప్రవేశే మహాప్రస్థానే వాయద్యాతురః స్యా న్మనసా వాచా వా సన్న్యసే దేష పంథాః స్వస్థః క్రమేణైవ చేదాత్మశ్రాద్ధం విరజాహోమం కృత్వాగ్ని

మాత్మన్యారోప్య లౌకికవైదిక సామర్థ్యం స్వ చతుర్దశకరణ ప్రవృత్తిం చ పుత్రే సమారోప్య తదభావే శిష్యేవా తదభావే స్వాత్మన్యేవ వా బ్రహ్మ త్వం యజ్ఞ స్త్వ మిత్యభిమంత్ర్య బ్రహ్మభావనయా ధ్యాత్వా సావిత్రీ ప్రవేశపూర్వక మప్సు సర్వవిద్యార్థ స్వరూపాం బ్రాహ్మణ్యాధారాం వేదమాతరం క్రమాత్ వ్యాహృతిషు త్రిషు ప్రవిలాప్య వ్యాహృతిత్రయ మకారోకార మకారేషు ప్రవిలాప్య, తత్సావధానే వాపః ప్రాశ్య ప్రణవేన శిఖాముత్కృష్య[4]

తా:- అని హోమముచేసి, ఉద్ధరించి, ఆజ్యముతోకూడిన హవిస్సును ప్రాశనచేయవలెను. ఇది విధి. విరాధ్వానమునగాని, నాశకమునగాని, సంప్రవేశమునగాని, అగ్ని ప్రవేశమునగాని, మహాప్రస్థానమునగాని ఇదే విధి. ఆతురుడైనచో మనస్సుచేగాని, వాక్కుతోగాని సన్యసించవలెను. ఇది మార్గము. స్వస్థుడు సక్రమముగా తీసికొనునప్పుడు-ఆత్మశ్రాద్ధము, విరజాహోమముచేసి, అగ్నిని తనయందారోపించి, లౌకిక వైదిక సామర్థ్యమును, స్వచతుర్దశకరణ ప్రవృత్తిని పుత్రునియందారోపించి, పుత్రుడులేని పక్షమున శిష్యునియందుంచి, అతడును లేనిచో తనయందే ఆరోపణచేసికొని. "బ్రహ్మ త్వం యజ్ఞస్త్వం" అని అభిమంత్రించి, బ్రహ్మభావనతో ధ్యానించి, సావిత్రీప్రవేశపూర్వకముగా జలములందు సర్వవిద్యార్థ స్వరూపయు, బ్రాహ్మణ్యమున కాధారయునైన వేదమాతను క్రమముగా మూడు వ్యాహృతు లందును ప్రవిలాపనముచేసి, వ్యాహృతిత్రయమును అకార, ఉకార, మకారములందును ప్రవిలాపముచేసి, ఆ సావధానమున జలముల ప్రాశనచేసి, ప్రణవముచే శిఖను ఛేదించి.

మం.శ్లో॥ యజ్ఞోపవీతం ఛిత్వా వస్త్రమపి భూమౌ వాప్సువా విసృజ్య ఓం భూః స్వాహా ఓం భువః స్వాహా ఓగ్ం సువస్స్వాహేత్యనేన జాతరూప ధరో భూత్వా స్వరూపం ధ్యాయన్ పునఃపునః ప్రణవం వ్యాహృతి పూర్వకం మనసా వచసాఽపి సన్న్యస్తంమయా సన్న్యస్తం మయా సన్న్యస్తం మయేతి మంద్ర మధ్యమతారధ్వనిభి, స్త్రివారం త్రిగుణీకృత ప్రేషోచ్చారణం కృత్వా ప్రణవైకధ్యాన పరాయణ స్స న్నభయగ్ం సర్వభూతేభ్యో మత్తః స్వాహేత్యూర్ధ్వ బాహుర్భూత్వా బ్రహ్మహమస్మీతి తత్త్వమస్యాది వాక్యార్థస్వరూపసంధానం కుర్వన్ ఉదీచీం దిశం గచ్ఛే జ్జాతరూపధరశ్చరే దేష సన్న్యాస స్తదధికారీ భవేద్యది గృహస్థః ప్రార్థనాపూర్వక మభయగ్ం సర్వభూతేభ్యో మత్త స్సర్వం ప్రవర్తతే[5]

తా:- యజ్ఞోపవీతమును ఛేదించి, వస్త్రమునుకూడ భూమిమీదగాని, నీటిలోగాని వదలి, "ఓం భూః స్వాహా ఓం భువః స్వాహా, ఓగ్ం సువః స్వాహా" అను మంత్రముచే జాతరూపధరుడై స్వరూపమును ధ్యానించుచు, మాటి

మాటికి ప్రణవమును వ్యాహృతిపూర్వకముగా మనస్సుచేతను, వాక్కుతోను "సన్న్యస్తంమయా, సన్న్యస్తంమయా, సన్న్యస్తంమయా" అని మంద్ర, మధ్యమ, తారధ్వనులతో మూడుసార్లు త్రిగుణీకృతమైన ప్రేషోచ్చారణనుచేసి, ప్రణవైకధ్యాన పరాయణుడై, "అభయగ్ం సర్వభూతేభ్యోమత్తస్స్వాహా"అని చేతులు పైకెత్తి "బ్రహ్మాహమస్మి"అని తత్త్వమస్యాది వాక్యార్థస్వరూపసంధానముచేయుచు, ఉత్తరదిగభిముఖముగా నడువవలెను. జాతరూపధరుడై(దిగంబరుడై) నడువవలెను. ఇది సన్న్యాసము. గృహస్థుదానికధికారియైనచో ప్రార్థనాపూర్వకముగా "అభయగ్ం సర్వభూతేభ్యో మత్త స్సర్వం ప్రవర్తతే —

మం.శ్లో॥ "సఖా మాగోపాయోజ స్సఖాయోఽసీంద్రస్య వజ్రోసి వార్త్రఘ్న శ్శర్మమే భవ యత్పాపం తన్నివారయే" త్యనేన మంత్రేణ ప్రణవపూర్వకగ్ం సలక్షణం వైణవం దండం కటిసూత్రం కౌపీనం కమండలుం వివర్ణవస్త్ర మేకం పరిగృహ్య సద్గురు ముపగమ్య నత్వాగురుముఖాత్ తత్త్వమసీతివాక్యం ప్రణవపూర్వక ముపలభ్యాథ జీర్ణ వల్కలాజినమ్, ధృత్వాథ జలావతరణ మూర్ధ్వగమన మేకభిక్షాం పరిత్యజ్య త్రికాలస్నాన మాచర న్వేదాంతశ్రవణపూర్వకం ప్రణవానుష్ఠానం కుర్వన్ బ్రహ్మ మార్గే సమ్య క్సంపన్నః స్వాభిమత మాత్మని గోపయిత్వా నిర్మమోఽధ్యాత్మనిష్ఠః కామక్రోధలోభమోహమద మాత్సర్య దంభదర్పాహంకారాసూయా గర్వేచ్ఛాద్వేష హర్షామర్ష మమత్వాదీంశ్చ హిత్వా జ్ఞానవైరాగ్య యుక్తో విత్త స్త్రీపరాఙ్ముఖ శ్శుద్ధ మానస స్సర్వోపనిషదర్థమాలోచ్య బ్రహ్మచర్యాపరిగ్రహాఽహింసా సత్యం యత్నేన రక్షయన్[౮]

తా:- "సఖామాగోపాయ...తన్నివారయ" అను మంత్రముచే ప్రణవపూర్వకముగా సలక్షణమైన వెదురు దండమును. కటిసూత్రమును, కౌపీనమును, కమండలువును, ఒక వివర్ణ (కావి) వస్త్రమును పరిగ్రహించి, సద్గురువును చేరి, నమస్కరించి, గురుముఖమున "తత్త్వమసి" అను వాక్యమును ప్రణవపూర్వకముగాపొంది, తర్వాత ప్రాత కృష్ణాజినమును, నారబట్టను ధరించి,నీటిలో దిగుటను, పైకి వెళ్ళుటను ఏకభిక్షను పరిత్యజించి,త్రికాలస్నానమాచరించుచు, వేదాంత శ్రవణపూర్వకముగా ప్రణవానుష్ఠానముచేయుచు, బ్రహ్మమార్గమున బాగుగా సంపన్నుడై, తన అభిమతమును, ఆత్మయందే గోపనముచేసి, మమకారములేనివాడై, అధ్యాత్మనిష్ఠుడై. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య దంభ, దర్ప, అహంకార, అసూయా, గర్వ, ఇచ్ఛా, ద్వేష, హర్ష, అమర్ష, మమత్వాదులనువదలి. జ్ఞానవైరాగ్య యుక్తుడై, విత్త స్త్రీ పరాఙ్ముఖుడై, పరిశుద్ధమనస్కుడై, సర్వోపనిషదర్థము నాలోచించి, బ్రహ్మచర్య, అపరిగ్రహ, అహింసా, సత్యములను ప్రయత్నముతో రక్షించుచు-

మం.శ్లో॥జితేంద్రియో బహిరంతః స్నేహవర్జిత శ్శరీరసంధారణార్థం త్రిషు వర్ణేష్వభి శస్తపతిత వర్జి తేషు పశురద్రోహీ భైక్షమాణో బ్రహ్మభూయాయ భవతి, సర్వేషు కాలేషు లాభా

లాభౌ సమౌ భూత్వా కరపాత్రమాధూకరేణాన్న మశ్నన్ మేదోవృద్ధి మకుర్వన్ కృశీభూత్వా బ్రహ్మాహ మస్మీతి భావయన్ గుర్వర్థం గ్రామ ముపేత్య ధ్రువశీలోఽష్టౌ మాస్యేకాకీ చరే ద్ద్వావేవాచరే ద్యదాలం బుద్ధి ర్భవే త్తదా కుటీచకో వా బహూదకో వా హంసోవా పరమహంసోవా తత్తన్మంత్రపూర్వకం కటిసూత్రం కౌపీనం దండం కమండలుం సర్వ మప్సు విసృజ్యాథ జాతరూపధర శ్చరేత్ [7]

తా:- జితేంద్రియుడై, బహిఃస్నేహము, అంతఃస్నేహమునువదలి, శరీరధారణకై మూడువర్ణములవారియందు అఖిలస్తపతితులనువదలి ద్రోహములేనివాడై భైక్షమాచరించుచు బ్రహ్మ అగుటకు చూడవలెను. సర్వకాలములందును లాభాలాభములను సమముగాచేసి, కరపాత్రమాధుకరముతో అన్నము తినుచు, మేదోవృద్ధిని చేయక, చిక్కి, బ్రహ్మను నేనైతినని భావించుచు, గురువు నిమిత్తమై గ్రామమునకేగి, నిశ్చలశీలుడై ఎనిమిది మాసములేకాకిగా చరించవలెను. రెండు నెలలైనా ఉండవలెను. ఎప్పుడైతే చాలనిపించునో అప్పుడు కుటీచకుడో, బహూదకుడో, హంసయో, పరమహంసయో అయి, తత్తన్మంత్రపూర్వకముగా కటిసూత్రమును, కౌపీనమును, దండమును, కమండలువును, సర్వమును జలములందు విసర్జించి, ఇక జాతరూపధరుడై చరించవలెను,

మం.శ్లో॥ గ్రామ ఏకరాత్రం తీర్థే త్రిరాత్రం పట్టణే పంచరాత్రం క్షేత్రే సప్తరాత్ర మనికేతః స్థిరమతి రనగ్ని సేవీ నిర్వికారో నియమానియమ ముత్సృజ్య ప్రాణ సంధారణార్థ మయమేవ లాభాలాభౌ సమౌ భూత్వా గోవృత్త్యా భైక్షమాచర న్నుదకస్థల కమండలు రబాధక రహస్యస్థలవాసీ నపున ర్లాభాలాభ రత శ్శుభాశుభకర్మ నిర్మూలనపర స్సర్వత్ర భూతల శయనః క్షౌరం కర్మ పరిత్యక్తో యుక్తచాతుర్మాస్య వ్రతనియమ శ్శుక్ల ధ్యాన పరాయణోఽర్థ స్త్రీ పురపరాఙ్ముఖోఽనున్మత్తోఽప్యున్మత్తవ దాచరన్ అవ్యక్తలిఙ్గోఽవ్యక్తాచారో దివానక్తమపి వాఽస్వప్నః స్వరూపానుసంధాన బ్రహ్మప్రణవధ్యానమార్గేణ బహిస్సన్న్యాసేన దేహత్యాగం కరోతి స పరమహంస పరివ్రాజకో భవతి [8]

తా:- గ్రామమున ఒకరాత్రి, తీర్థమున మూడు రాత్రులు, పట్టణమున అయిదు రాత్రులును, క్షేత్రమున ఏడు రాత్రులు ఉండుచు, గృహములేనివాడై, స్థిరమైన బుద్ధికలవాడై, అగ్ని సేవికాక, నిర్వికారుడై, నియమానియమును వదలి, ప్రాణములు నిల్పుకొనుటకై భుజించుచు, లాభలాభములను, సమములుగా చూచుచు, గోవృత్తిచే భైక్షమునాచరించుచు, ఉదకస్థల కమండలువై అబాధకుడై, రహస్యస్థలమున నివాసముపెట్టుకొని, లాభలాభరతుడుగాక, శుభాశుభములను నిర్మూలించి, అంతట భూమిమీదనే పరుండుచు, క్షౌరమునుమాని, చాతుర్మాస్య వ్రతనియమకలవాడై, శుక్లధ్యానపరుడై ధన స్త్రీ పరాఙ్ముఖుడై, అనున్మత్తుడైనను ఉన్మత్తునివలె ఆచరించుచు, అవ్యక్తలింగుడై, అవ్యక్తాచారుడై, రేయింబవళ్ళు నిద్రలేక స్వరూపాను సంధానమున, బ్రహ్మప్రణవధ్యానమార్గమున బహిస్సన్న్యాసమున ఎవడు దేహత్యాగముచేయునో వాడు పరమహంస పరివ్రాజకుడగును.

మం.శ్లో॥ భగవన్ బ్రహ్మ ప్రణవః కీదృశ ఇతి బ్రహ్మ పృచ్ఛతి స హోవాచ నారాయణః, బ్రహ్మ ప్రణవ ష్షోడశ మాత్రాత్మక స్సోఽవస్థాచతుష్టయ గోచరః, జాగ్రదవస్థాయాం జాగ్రదాది చతస్రోఽవస్థాః స్వప్నే స్వప్నాదిచతస్రోఽవస్థా సుషుప్తౌ సుషుప్త్యాదిచతస్రోఽవస్థా స్తురీయే తురీయాదిచతస్రోఽవస్థా భవంతీతి, జాగ్రదవస్థాయాం విశ్వస్య చాతుర్విధ్యమ్, విశ్వవిశ్వో విశ్వతైజసో విశ్వప్రాజ్ఞో విశ్వతురీయ ఇతి, స్వప్నావస్థాయాం తైజసస్య చాతుర్విధ్యమ్, తైజస విశ్వ స్తైజస తైజస స్తైజస ప్రాజ్ఞ స్తైజస తురీయ ఇతి, సుషుప్త్యవస్థాయాం ప్రాజ్ఞస్య చాతుర్విధ్యం చ ప్రాజ్ఞ విశ్వః ప్రాజ్ఞతైజసః ప్రాజ్ఞప్రాజ్ఞః ప్రాజ్ఞ తురీయ ఇతి, తురీయావస్థాయాం తురీయస్యచ చాతుర్విధ్యమ్, తురీయవిశ్వ స్తురీయతైజస స్తురీయప్రాజ్ఞ స్తురీయతురీయ ఇతి తే క్రమేణ షోడశమాత్రా రూఢాః [9]

తా:- 'హే భగవన్! బ్రహ్మ ప్రణవమెట్టిది?' అని బ్రహ్మ అడిగెను. ఆ నారాయణుడు చెప్పెను. బ్రహ్మప్రణవము పదారు మాత్రలుకలది. అవస్థాచతుష్టయగోచరమును జాగ్రదవస్థలో జాగ్రదాది నాలుగవస్థలు. స్వప్నమున స్వప్నాది నాలుగవస్థలు. సుషుప్తిలో సుషుప్త్యాది నాలుగవస్థలు, తురీయమున తురీయాది నాలుగవస్థలు ఉండును. జాగ్రిదవస్థలో విశ్వునికి నాలుగు విధములు. విశ్వవిశ్వుడు, విశ్వతైజసుడు, విశ్వప్రాజ్ఞుడు, విశ్వతురీయుడు - అని, స్వప్నావస్థలో తైజసునికి చాతుర్విధ్యము - తైజసవిశ్వుడు, తైజస తైజసుడు, తైజసప్రాజ్ఞుడు, తైజసతురీయుడునని. సుషుప్త్యవస్థలో ప్రాజ్ఞుడు నాలుగువిధములు. ప్రాజ్ఞవిశ్వుడు ప్రాజ్ఞతైజసుడు, ప్రాజ్ఞ ప్రాజ్ఞుడు, ప్రాజ్ఞతురీయుడు నని. తురీయావస్థలో తురీయుడు నాలుగు రకములు. తురీయవిశ్వుడు, తురీయతైజసుడు, తురీయ ప్రాజ్ఞుడు, తురీయ తురీయుడు నని. ఇట్లు వారు క్రమముగా షోడశమాత్రారూఢులు.

మం.శ్లో॥ అకారే జాగ్రద్విశ్వః ఉకారే జాగ్రత్తైజసః, మకారే జాగ్రత్ప్రాజ్ఞః, అర్ధమాత్రాయాం జాగ్రత్తురీయః, బిందౌ స్వప్న విశ్వో నాదే స్వప్నతైజసః, కలాయాం స్వప్న ప్రాజ్ఞః, కలాతీతే స్వప్నతురీయః, శాంతౌ సుషుప్త విశ్వః, శాంత్యతీతే సుషుప్తతేజసః, ఉన్మన్యాగ్ం సుషుప్త ప్రాజ్ఞః, మనోన్మన్యాగ్ం సుషుప్తతురీయః, పుర్యాం తురీయ విశ్వః, మధ్యమాయాం తురీయతైజసః పశ్యంత్యాం తురీయప్రాజ్ఞః, పరాయాం తురీయ తురీయః, జాగ్రన్మాత్రా చతుష్టయ మకారాగ్ంశమ్, స్వప్నమాత్రా చతుష్టయ ముకారాగ్ంశమ్, సుషుప్తిమాత్రా చతుష్టయం మకారాగ్ంశమ్, తురీయామాత్రాచతుష్టయ మర్ధమాత్రాగ్ంశమ్, అయమేవ బ్రహ్మ ప్రణవః [10]

తా:- అకారమున జాగ్రద్విశ్వుడు, ఉకారమున జాగ్రత్తైజసుడు, మకారమున జాగ్రత్ప్రాజ్ఞుడు, అర్ధమాత్రయందు జాగ్రత్తురీయుడు, బిందువునందు స్వప్నవిశ్వుడు, నాదమందు స్వప్నతైజసుడు, కలయందు స్వప్నప్రాజ్ఞుడు, కలాతీతమందు స్వప్నతురీయుడు, శాంతియందు సుషుప్తవిశ్వుడు, శాంత్యతీతమున సుషుప్తతైజసుడు ఉన్మనియందు సుషుప్తప్రాజ్ఞుడు, మనోన్మనియందు సుషుప్తతురీయుడు, పురియందు తురీయవిశ్వుడు, మధ్యమయందు తురీయతైజసుడు,పశ్యంతియందు తురీయప్రాజ్ఞుడు పరయందు తురీయ తురీయుడు; జాగ్రన్మాత్రాచతుష్టయము అకారాంశము, స్వప్న మాత్రాచతుష్టయము ఉకారాంశము, సుషుప్తిమాత్రాచతుష్టయము మకారాంశము; తురీయమాత్రా చతుష్టయము అర్ధమాత్రాంశము. ఇదే బ్రహ్మ ప్రణవము.

మం.శ్లో॥స పరమహంస తురీయాతీతావధూతై రుపాస్యః, తేనైవ బ్రహ్మ ప్రకాశతే, తేన విదేహ ముక్తిః, భగవ న్కథ మయజ్ఞోపవీత్యశిఖీ సర్వకర్మపరిత్యక్తః, కథం బ్రహ్మనిష్ఠాపరః, కథం బ్రాహ్మణ ఇతి బ్రహ్మ పృచ్ఛతి, సహోవాచ విష్ణు ర్భో భో ఽర్భక యస్యాత్మ ద్వైత మాత్మజ్ఞానం తదేవ యజ్ఞోపవీతం తస్యధ్యాననిష్ఠైవ శిఖా తత్కర్మ స పవిత్రమ్, స సర్వ కర్మ కృత్స బ్రాహ్మణ స్స బ్రహ్మనిష్ఠాపర స్స దేవ స్స ఋషి స్స తపస్వీ స శ్రేష్ఠ స్సఏవ సర్వజ్యేష్ఠ స్సఏవ జగద్గురు స్సఏవాహం విద్ధి, లోకే పరమహంస పరివ్రాజకో దుర్లభతరో యద్యేకోఽస్తి సఏవ నిత్యపూత స్సఏవ వేదపురుషో మహాపురుషో య స్తచ్చిత్తం మయ్యేవావతిష్ఠతే అహంచ తస్మి న్నే వావస్థితః [11]

తా:- ఆ బ్రహ్మ ప్రణవము పరమహంస, తురీయాతీత, అవధూతలచే ఉపాసించదగినది. దానిచేతనే బ్రహ్మ ప్రకాశించును. దానిచేతనే విదేహముక్తికల్గును. బ్రహ్మ అడుగుచున్నాడు- "భగవన్! యజ్ఞోపవీత శిఖలులేనివాడు సర్వకర్మ పరిత్యక్తు డెట్లగును? బ్రహ్మనిష్ఠాపరుడెట్లు? బ్రాహ్మణుడెట్లు?" అని. నారాయణుడు చెప్పుచున్నాడు- భోభో అర్భకా! ఎవనికి అద్వైతమైన, ఆత్మజ్ఞానముండునో అదే యజ్ఞోపవీతము. వానికి ధ్యాననిష్ఠయే శిఖ. ఆ కర్మయే పవిత్రమైనది. అతడు సర్వకర్మలు చేయువాడు. బ్రాహ్మణుడు, బ్రహ్మనిష్ఠాపరుడు, దేవుడు, ఋషి, తపస్వి, శ్రేష్ఠుడు, సర్వజ్యేష్ఠుడు, జగద్గురువు, అతడే నేనని తెలిసికొనుము. లోకమున పరమహంస పరివ్రాజకుడు దుర్లభుడు. ఒక్కడున్నచో అతడే నిత్యపూతుడు, అతడే వేదపురుషుడు, మహాపురుషుడు, వాని చిత్తము నాయందే ఉండును. నేనున్ను వానియందే ఉందును.

మం.శ్లో॥స ఏవ నిత్యతృప్త స్స శీతోష్ణ సుఖదుఃఖమానావమాన వర్జిత స్స నిందామర్ష సహిష్ణు స్స షడూర్మి వర్జిత షడ్భావ వికార శూన్య స్సజ్యేష్ఠా జ్యేష్ఠ వ్యవధానరహిత స్స స్వవ్యతిరేకేణ నాన్యద్రష్టా ఆశామ్బరో న నమస్కారో న స్వాహాకారో న స్వధాకార శ్చ నవిసర్జన

పరో నిందాస్తుతి వ్యతిరిక్తో నమంత్ర తంత్రోపాసకో దేవాంతరధ్యానశూన్యో లక్ష్యా లక్ష్య నిర్వ ర్తక స్సర్వోపరత స్సచ్చిదానందాద్వయ చిద్ఘన స్సంపూర్ణా నందై కబోధో బ్రహ్మై వాహ మస్మీ త్యనవరతం బ్రహ్మ ప్రణవానుసంధానేన యః కృతకృత్యో భవతి స పరమ హగ్ంస పరివ్రాడి త్యుపనిషత్ [12] (పరమహంస పరివ్రాజకోపని ష్సమాప్తా)

తా:- అతడే నిత్యతృప్తుడు. అతడు శీతోష్ణ, సుఖదుఃఖ, మానావమాన, వర్జితుడు, నిందా అమర్షసహిష్ణువు, షరూర్మివర్జితుడు, షడ్భావవికారశూన్యుడు, జ్యేష్ఠా శ్రేష్ఠవ్యవధానరహితుడు, అతడు తనసుతప్ప అన్యమును చూడడు. దిగంబరుడు, నమస్కారములేదు. స్వాహాకారములేదు, స్వధాకారములేదు. విసర్జనపరుడుకాడు, నిందాస్తుతి వ్యతిరిక్తుడు, మంత్రతంత్రోపాసకుడుకాడు. దేవాంతరధ్యానశూన్యుడు, లక్ష్యా లక్ష్య నిర్వర్తకుడు. సర్వోపరుడు, సచ్చిదానందాద్వయ చిద్ఘనుడు, సంపూర్ణానందై కబోధుడు, బ్రహ్మైవాహమస్మి అని అనవరతము బ్రహ్మప్రణవాను సంధానముతో ఎవడు కృతకృత్యుడగునో అతడు పరమహంస పరివ్రాజకుడు. అని ఉపనిషత్తు. (పరమహంస పరివ్రాజకోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతిపాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు; తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M. A; Ph; d; గారు)

అ క్ష మా లి కో ప ని ష త్ - 67

(ఋగ్వేదాంతర్గతము) ఋగ్వేద శాంతి పాఠము / మంత్రము పేజీ 1063 చూడుము)

మం.శ్లో॥ఓం. అథ ప్రజాపతి ర్గుహం పప్రచ్ఛ, భో బ్రహ్మ న్నక్షమాలాభేదవిధిం బ్రూహీతి, సా కిం లక్షణా కతిభేధా, అస్యాః కాని సూత్రాణి, కథం ఘటనాప్రకారః కేవర్ణాః కా ప్రతిష్ఠా, కై షాధిదేవతా, కిం ఫలం చేతి, తం గుహః ప్రచ్యువాచ, ప్రవాళ మౌక్తిక స్ఫటిక శంఖ రజతా ష్టాపద చందనపుత్రజీవికాబ్జ రుద్రాక్షా ఇతి, ఆదిక్షాంత మూర్తి స్సావ ధాన భావా సౌవర్ణం రాజతం తామ్రం చేతి సూత్ర త్రయమ్. తద్వివరే సౌవర్ణం, తద్దక్ష పార్శ్వే రాజతమ్, తద్వామే తామ్రం, తన్ముఖే ముఖం, తత్పుచ్ఛే పుచ్ఛం, తదంతరా వర్తనక్రమేణ యోజయేత్ [1]

తా:- అంతట ప్రజాపతి కుమారస్వామిని అడిగెను. "భో బ్రహ్మన్! అక్షమాలాభేదవిధిని చెప్పుమని. దాని లక్షణమేమి? ఎన్ని విధములు? దీనికెన్ని దారములు? గ్రుచ్చుటయెట్లు? ఏ రంగులో ఉండవలెను? దాని ప్రతిష్ఠయేమి?

అధిదేవతయేది? ఏమి ఫలము?" అని. కుమారస్వామి అతనితో అనెను. పగడములు, ముత్యములు, స్ఫటికములు, శంఖములు, వెండి, బంగారము, మంచిగంధము, పుత్రజీవిక, తామరగింజలు, రుద్రాక్షలు-అని. అకారాదిక్షకారము వరకు ఉన్న అక్షరమూర్తిగా సావధానమైన భావముకలవై యుండును. బంగారపువి, వెండివి, రాగివి అని సూత్రములు మూడు రకములు. దీని తొల (రంధ్రము)లో బంగారము, కుడివైపు వెండి, ఎడమవైపు రాగి ఉంచి, పూసల అగ్రమునకు అగ్రము, పుచ్ఛమునకు పుచ్ఛము కలియునట్లుగా, మధ్యలో ప్రదక్షిణక్రమముగా గ్రుచ్చవలెను.

మం.శ్లో॥ యదస్యాంతరం సూత్రం తద్బ్రహ్మ, యద్దక్షపార్శ్వే తచ్ఛైవం, యద్వామే తద్వైష్ణవమ్, యన్ముఖం సా సరస్వతీ, యత్పుచ్ఛం సా గాయత్రీ, యత్సుషిరం సా విద్యా, యాగ్రంథిస్సా ప్రకృతిః, యే స్వరాస్తే ధవళాః, యే స్పర్శాస్తే పీతాః యే పరాస్తే రక్తాః, అథ తాం పంచభిర్గంధై రమృతైః పంచభిర్గవ్యైస్తనుభిః శోధయిత్వా పంచభిర్గవ్యైర్గంధోదకేన సంస్నాప్య తస్మాత్సోంకారేణ పత్రకూర్చేన స్నపయిత్వాష్టభిర్గంధైరాలిప్య సుమనఃస్థలే నివేశ్యాక్షతపుష్పై రారాధ్య ప్రత్యక్షమాదిక్షాంతైర్వర్ణైర్భావయేత్, ఓం అంకార మృత్యుంజయ సర్వవ్యాపక ప్రథమేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఆంకార ఆకర్షణాత్మక సర్వగత ద్వితీయేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఇంకార పుష్టిదా క్షోభకర తృతీయేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఈంకార వాక్ప్రసాదకర నిర్మల చతుర్థేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఉంకార సర్వబలప్రద సారతర పంచమేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఊంకార ఉచ్చాటనకర దుస్సహ షష్ఠేఽక్షే ప్రతితిష్ఠ [2]

తా:- దానిలోపలనున్న సూత్రము బ్రహ్మస్వరూపము, కుడివైపున ఉన్నది శైవము, ఎడమవైపున వైష్ణవము: ముఖము సరస్వతి, పుచ్ఛముగాయత్రి, రంధ్రము విద్య, ముడి ప్రకృతి. తెల్లనివి స్వరములు (అచ్చులు), పసుపుపచ్చనివి స్పర్శములు (కకారాది మకారాంత హల్లులు), ఎర్రనివి, పక్కనవి, తర్వాత ఆ మాలను పంచగంధముల తోను, పంచామృతములతోను, పంచగవ్యములతోను, పంచతనువులతోను, శోధించి, పంచగవ్యములతోను. గంధముల తోను స్నానముచేయించి (తడిపి), అందుచే ఓంకారముతోకూడిన దర్భకూర్చతో మార్జనముచేసి, అష్ట గంధములుపూసి, పువ్వులపై పెట్టి, అక్షతలతోను, పుష్పములతోను పూజించి, ప్రత్యక్షముగా అకారాది క్షకారాంతవర్ణములుగా భావించవలెను. 'ఓం అంకార మృత్యుంజయ. సర్వవ్యాపక, ప్రథమే అక్షే ప్రతితిష్ఠ!' అని మొదటి దానిని, 'ఆ ఓం ఆంకార ఆకర్షణాత్మక సర్వగత ద్వితీయే ప్రతితిష్ఠ' అని రెండవదానియందును, 'ఓం ఇంకార, పుష్టిద, అక్షోభకర, తృతీయే అక్షే ప్రతితిష్ఠ' అని మూడవ దానియందు, 'ఓం ఈంకార, వాక్ప్రసాదకర. నిర్మల చతుర్థే అక్షే ప్రతితిష్ఠ' అని నాల్గవదానియందు, 'ఓం ఉంకార, సర్వబలప్రద, సారతర, పంచమే అక్షే ప్రతితిష్ఠ' అని అయిదవదానియందున్ను, ఓం ఊంకార. ఉచ్చాటనకర, దుస్సహ, షష్ఠే అక్షే ప్రతితిష్ఠ' అని ఆరవదానియందును. - (ప్రతిష్ఠించవలెను.)

మం.శ్లో॥ఓం.ఋంకార సంక్షోభకర చఞ్చల సప్తమేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ౠంకార సంమోహనకర ఉజ్వలఅష్టమేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ౡంకార విద్వేషణకర మోహక నవమేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ౡంకారమోహకర దశమేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఏంకార సర్వవశ్యకర శుద్ధసత్వ ఏకాదశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఐంకార శుద్ధసాత్వికపురుష వశ్యకర ద్వాదశేక్షే ప్రతితిష్ఠ, ఓం ఓంకార అఖిలవాఙ్మయ నిత్యశుద్ధ త్రయోదశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఔంకార సర్వవాఙ్మయ వశ్యకర చతుర్దశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం అంకార గజాది వశ్యకర మోహన పంచదశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం అఃకార మృత్యునాశకర రౌద్ర షోడశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం కంకార సర్వవిషహర కల్యాణద సప్తదశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఖంకార సర్వక్షోభకర వ్యాప కాష్టాదశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం గంకార సర్వవిఘ్న శమన మహత్తర ఏకోనవింశేఽక్షే ప్రతితిష్ఠ [౮]

తా:- 'ఓం ఋంకార, సంక్షోభకర, చంచల, సప్తమే అక్షే ప్రతితిష్ఠ.' అని ఏడవదానియందును, 'ఓం ౠంకార, సమ్మోహనకర, ఉజ్జ్వల, అష్టమే, అక్షే ప్రతితిష్ఠ'అని ఎన్మిదవదానియందును, 'ఓం ౡంకార, విద్వేషణకర, మోహక, నవమే అక్షే ప్రతితిష్ఠ' అని తొమ్మిదవదానియందును, ఓం ౡంకార, మోహకర, దశమే అక్షే ప్రతితిష్ఠ' అని పదవదానియందును, 'ఓం ఏంకార సర్వవశ్యకర శుద్ధసత్వ, ఏకాదశే అక్షే ప్రతితిష్ఠ' అని పదుకొండవదానియందును. ఓం ఐంకార, శుద్ధసాత్వికపురుష, వశ్యకర, ద్వాదశే అక్షే ప్రతితిష్ఠ' అని పండ్రెడవదానియందును, 'ఓం ఓంకార, అఖిల వాఙ్మయ, నిత్యశుద్ధ త్రయోదశే అక్షే ప్రతితిష్ఠ' అని పదమూడవదానియందును. 'ఓం ఔంకార, సర్వవాఙ్మయ వశ్యకర చతుర్దశే అక్షే ప్రతితిష్ఠ' అని పదునాల్గవదానియందును. 'ఓం అంకార గజాదివశ్యకర, మోహన పంచదశే అక్షే ప్రతితిష్ఠ' అని పదేనవదానియందును, 'ఓం అఃకార, మృత్యునాశకర, రౌద్ర, షోడశే అక్షే ప్రతితిష్ఠ' అని పదారవదానియందును, 'ఓం కంకార, సర్వవిషహర, కల్యాణద, సప్తదశే అక్షే ప్రతితిష్ఠ' అని పదేడవదానియందును, "ఓం ఖంకార, సర్వక్షోభకర, వ్యాపక, అష్టాదశే అక్షే ప్రతితిష్ఠ" అని పదునెన్మిదవదానియందును, "ఓం గంకార, సర్వవిఘ్నశమన, మహత్తర, ఏకోనవింశే అక్షే ప్రతితిష్ఠ" అని పందొమ్మిదవదానియందును.- (ప్రతిష్ఠించవలెను.)

మం.శ్లో॥ఓం ఘంకార సౌభాగ్యద స్తంభనకర వింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఙంకార సర్వవిషనాశకర ఉగ్ర ఏకవింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓంచంకార అభిచారఘ్న క్రూర ద్వావింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఛంకార భూతనాశకర భీషణ త్రయోవింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం జంకార కృత్యాదినాశకర దుర్ధర్ష చతుర్వింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఝుంకార భూతనాశకర పంచవింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఞంకార మృత్యు ప్రమథన షడ్వింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం టం కార సర్వవ్యాధిహర సుభగ సప్తవింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఠంకార చంద్రరూప అష్టావింశేఽక్షే ప్రతితిష్ఠ. ఓం

డం కార గరుడాత్మక విషఘ్న శోభన ఏకోనత్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఢంకార సర్వ
సంపత్ప్రదసుభగ త్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ణం కార సర్వసిద్ధిప్రద మోహకర ఏక
త్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం తం కార ధనధాన్యాది సంపత్ప్రదప్రసన్న ద్వాత్రింశేఽక్షే
ప్రతితిష్ఠ, ఓం థం కార ధర్మప్రాప్తికర నిర్మలత్రయస్త్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం దంకార
పుష్టివృద్ధికర ప్రియదర్శన చతుస్త్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ధంకార విషజ్వరఘ్న విపుల
పంచత్రింశేఽక్షే ప్రతితిష్ఠ,ఓం నంకార భుక్తి ముక్తిప్రద శాంతషట్త్రింశేఽక్షే ప్రతితిష్ఠ[4]

తా:- 'ఓం మంకార, సౌభాగ్యద, స్తంభనకర, వింశే అక్షేప్రతితిష్ఠ' అని ఇరువదపదానియందును,
'ఓం ఞంకార సర్వవిషనాశకర, ఉగ్ర, ఏకవింశే అక్షేప్రతితిష్ఠ' అని ఇరువదొకటవదానియందును, 'ఓం చంకార
అభిచారఘ్న క్రూర. ద్వావింశే అక్షేప్రతితిష్ఠ' అని ఇరువదిరెండవదానియందును, 'ఓం ఛంకార, భూతనాశకర, భీషణ,
త్రయోవింశే అక్షే ప్రతితిష్ఠ' అని ఇరువదిమూడవదానియందును, 'ఓం జంకార, కృత్యాదినాశకర, దుర్ధర్ష, చతుర్వింశే
అక్షే ప్రతితిష్ఠ' అని ఇరువదినాల్గవదానియందును, 'ఓం ఝంకార. భూతనాశకర. పంచవింశే అక్షే ప్రతితిష్ఠ' అని
ఇరువదైదవదానియందును, 'ఓం ఞంకార మృత్యుప్రమథన షడ్వింశే అక్షేప్రతితిష్ఠ' అని ఇరువదారవదానియందును,
'ఓం టంకార. సర్వవ్యాధిహర, సుభగ, సప్తవింశే అక్షే ప్రతితిష్ఠ' అని ఇరువదేడవదానియందును. 'ఓం ఠంకార,
చంద్రరూప, అష్టావింశే అక్షేప్రతితిష్ఠ' అని ఇరువదెన్మిదవదానియందును, 'ఓం డంకార, గరుడాత్మక, విషఘ్న,
శోభన, ఏకోనత్రింశే అక్షే ప్రతితిష్ఠ' అని ఇరువదితొమ్మిదవదానియందును, 'ఓం ఢంకార, సర్వసంపత్ప్రద, సుభగ,
త్రింశే అక్షే ప్రతితిష్ఠ' అని ముప్పదియవదానియందును. 'ఓం ణంకార, సర్వసిద్ధిప్రద, మోహంకార, ఏకత్రింశే
అక్షేప్రతితిష్ఠ' అని ముప్పదొకటవదానియందును, 'ఓం తంకార, ధనధాన్యాది సంపత్ప్రద, ప్రసన్న, ద్వాత్రింశే
అక్షే ప్రతితిష్ఠ' అని ముప్పదిరెండవదానియందును, ఓం థంకార, ధర్మప్రాప్తికర, నిర్మల, త్రయస్త్రింశే అక్షే
ప్రతితిష్ఠ 'అని ముప్పదిమూడవదానియందును, 'ఓం దంకార, పుష్టివృద్ధికర, ప్రియదర్శన చతుస్త్రింశే అక్షే
ప్రతితిష్ఠ' అని ముప్పదినాల్గవదానియందును, 'ఓం ధంకార, విషజ్వరఘ్న, విపుల, పంచత్రింశే అక్షేప్రతితిష్ఠ' అని
ముప్పదైదవదానియందును, 'ఓం నంకార, భుక్తి ముక్తిప్రద, శాంత, షట్త్రింశే అక్షేప్రతితిష్ఠ' అని ముప్పదారవదాని
యందును.- (ప్రతిష్ఠింపవలెను.)

మం.శ్లో॥ఓం పంకార విషవిఘ్ననాశన భవ్య సప్తత్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం ఫంకార అణిమాది
సిద్ధిప్రద జ్యోతీరూపాష్ట త్రింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం బంకార సర్వదోషహర శోభన ఏకోన
చత్వారింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం భంకార భూతశాంతికర భయానక చత్వారింశేఽక్షే ప్రతితిష్ఠ,
ఓం మంకార విద్వేషిమోహనకర ఏకచత్వారింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం యంకార సర్వవ్యాపక
పావన ద్విచత్వారింశేఽక్షే ప్రతితిష్ఠ, ఓం రంకార దాహకర వికృత త్రిచత్వారింశేఽక్షే

ప్రతితిష్ఠ, ఓం లంకార విశ్వంభర భాసుర చతుశ్చత్వారింశే౽క్షే ప్రతితిష్ఠ, ఓం వంకార సర్వాప్యాయనకర నిర్మల పంచచత్వారింశే౽క్షే ప్రతితిష్ఠ, ఓం శంకార సర్వఫలప్రద పవిత్ర షట్చత్వారింశే౽క్షే ప్రతితిష్ఠ, ఓం షంకార ధర్మార్థకామద ధవళ సప్తచత్వారింశే౽క్షే ప్రతితిష్ఠ, ఓం సంకార సర్వకారణ సార్వవర్ణి కాష్ట చత్వారింశే౽క్షే ప్రతితిష్ఠ[౫]

తా. ఓం పంకార విషవిఘ్ననాశన భవ్య సప్తత్రింశే అక్షే ప్రతితిష్ఠ అని ముప్పదేడవదానియందును, 'ఓం వంకార అణిమాదిసిద్ధిప్రద జ్యోతీరూప అష్టత్రింశే అక్షే ప్రతితిష్ఠ అని ముప్పదెన్మిదవదానియందును ఓం బంకార, సర్వదోషహర శోభన, ఏకోనచత్వారింశే అక్షేప్రతితిష్ఠ అని ముప్పదితొమ్మిదివదానియందును 'ఓం భం కార, భూతశాంతికర భయానక, చత్వారింశే అక్షేప్రతితిష్ఠ అని నలుబదవదానియందును, ఓం మంకార విద్వేషి మోహనకర ఏక చత్వారింశే అక్షేప్రతితిష్ఠ అని నలుబదొకటవదానియందును ఓం యంకార, సర్వవ్యాపక పావన ద్విచత్వారింశే అక్షేప్రతితిష్ఠ' అని నలుబదిరెండవదానియందును "ఓం రంకార దాహకర, వికృత త్రిచత్వారింశే అక్షే ప్రతితిష్ఠ అని నలుబదిమూడవదానియందును "ఓం లంకార విశ్వంభర, భాసుర చతుశ్చత్వారింశే అక్షే ప్రతితిష్ఠ' అని నలుబదినాల్గవదానియందు "ఓం వంకార సర్వాప్యాయనకర, నిర్మల పంచచత్వారింశే అక్షే ప్రతితిష్ఠ" అని నలుబదైదవదానియందును, "ఓం శంకార, సర్వఫలప్రద పవిత్ర, షట్చత్వారింశే అక్షేప్రతితిష్ఠ" అని నలుబదారవదానియందును "ఓం షంకార ధర్మార్థకామద ధవళ సప్తచత్వారింశే అక్షేప్రతితిష్ఠ" అని నలుబదేడవదానియందును "ఓం సంకార, సర్వకారణ సార్వవర్ణిక అష్టచత్వారింశే అక్షేప్రతితిష్ఠ" అని నలుబదెన్మిదవ దానియందును - (ప్రతిష్ఠించవలెను)

మం.శ్లో॥ఓం హంకార సర్వవాఙ్మయ నిర్మల ఏకో౽న పంచాశదక్షే ప్రతితిష్ఠ, ఓం ళంకార సర్వశక్తిప్రద ప్రధాన పంచాశదక్షే ప్రతితిష్ఠ, ఓం క్షంకార పరాపరతత్వ జ్ఞాపక పరజ్యోతి రూప శిఖామణే ప్రతితిష్ఠ, అథోవాచ, యే దేవాః పృథివీషద స్తేభ్యో నమో భగవంతో౽ను మదంతే శోభాయై పితరో౽నుమదంతు శోభాయై జ్ఞానమయీ మక్షమాలికామ్, అథోవాచ, యే దేవా అంతరిక్ష సద స్తేభ్య ఓం నమో భగవంతో౽నుమదంతు శోభాయై పితరో౽నుమదంతు శోభాయై జ్ఞానమయీ మక్షమాలికామ్, అథోవాచ, యే దేవా దివిషద స్తేభ్యో నమో భగవం తో౽నుమదంతు శోభాయై పితరో౽నుమదంతు శోభాయై జ్ఞానమయీ మక్షమాలికామ్, అథోవాచ, యే మంత్రా యా విద్యా స్తేభ్యో నమ స్తాభ్యశ్చ ఓం నమ స్తచ్ఛక్తిరస్యాః ప్రతిష్ఠాప యతి, అథోవాచ, యే బ్రహ్మవిష్ణురుద్రా స్తేభ్య స్సగుణేభ్య ఓం నమ స్తద్వీర్య మస్యాః ప్రతిష్ఠాపయతి[౬]

తా:- "ఓం హంకార, సర్వవాఙ్మయ, నిర్మల, ఏకోనపంచాశదక్షే ప్రతితిష్ఠ" అని నలుబదితొమ్మిదవ దానియందును, "ఓం క్షంకార పరాపరతత్త్వజ్ఞాపక, పరంజ్యోతిరూప, శిఖామణే, ప్రతితిష్ఠ" అని మేరువునందును, ప్రతిష్ఠించవలెను, తరువాత అన్నాడు. ఏ దేవతలు పృథివియందున్నవారున్నారో, వారికి నమస్కారము; భగవంతులైన దేవతలు అనుమోదించుచున్నారు. శోభకై పితరులు అనుమోదింతురుగాక. శోభకై జ్ఞానమయమైన అక్షమాలికను అనుమోదింతురుగాక; మరల అనెను. ఏ దేవతలంతరిక్షముననుండువారున్నారో, వారికి నమస్కారము; భగవంతులైన ఆ దేవతలు శోభకై అనుమోదింతురుగాక; జ్ఞానమయమైన అక్షమాలికను పితరులు శోభకై అనుమోదింతురుగాక; మరల అనెను. స్వర్గమందు దేవతలెవరున్నారో వారికి నమస్కారము, భగవంతులైన ఆ దేవతలనుమోదింతురుగాక, జ్ఞానమయమైన అక్షమాలికను పితరులు శోభకై అనుమోదింతురుగాక. మరల అనెను. ఏ మంత్రములున్నవో వారికి ఏ విద్యలున్నవో వాటికి నమస్కారము, వాటి శక్తిని ఈ అక్షరమాలికను ప్రతిష్ఠింతురు. మరల అనెను. ఏ బ్రహ్మ విష్ణు రుద్రులున్నారో సగుణులైనవారికి నమస్కారము. వారి వీర్యమును దీనియందు ప్రతిష్ఠింతురు.

మం.శ్లో॥ అథోవాచ, యే సాంఖ్యాది తత్త్వభేదా స్తేభ్యో నమో వర్తధ్వం విరోధేఽనువర్తధ్వం,
అథోవాచ, యే శైవా వైష్ణవా శ్శాక్తా శ్శతసహస్రశ స్తేభ్యో నమో నమో భగవంతోఽను
మదంత్వను గృహ్ణంతు, అథోవాచ, యాశ్చ మృత్యోః, ప్రాణవత్య స్తాభ్యో నమోనమః, తే
నైతాం మృడయత, మృడయత పునరేతస్యాం సర్వాత్మకత్వం భావయిత్వా భావేన
పూర్వమాలికా ముత్పా ద్యారభ్య తన్మయీం మహోపహారై రుపహృత్య ఆదిక్షాంతై రక్షై
రక్షమాలా మష్టోత్తరశతం స్పృశేత్, అథ పున రుత్థాప్య ప్రదక్షిణీకృత్య ఓం నమస్తే భగ
వతి మంత్రమాతృకేఽక్షమాలే సర్వవశంకర్యోన్నమస్తే భగవతి మంత్రమాతృకేఽక్షమాలికే
శేషస్తంభిన్యోన్నమస్తే భగవతి మంత్రమాతృకేఽక్షమాలికే ఉచ్చాటన్యోన్నమస్తే[7]

తా:- మరల అనెను. ఏ సాంఖ్యాది తత్త్వభేదములున్నవో వాటికి నమస్కారము. ఇక్కడ ఉండుడు. విరోధమున్న చోటుల అనుసరించియుండుడు మరల అనెను- శైవులు, వైష్ణవులు, శాక్తులును వందలు. వేలు నెవరున్నారో వారందరికి నమస్కారము. ఓ భగవంతులారా! అనుమోదించుడు, అనుగ్రహించుడు మరల అనెను. మృత్యువుయొక్క ప్రాణముకల దేవతలెవరైతే ఉన్నారో వారికి నమస్కారము; దానిచే దీనిని సుఖముగా ఉండునట్లుచేయుడు. సుఖింప జేయుడు, దీనియందు సర్వాత్మకత్వమును భావింపజేసి, ఆ భావముతో, పూర్వమాలికను ఉత్పాదనచేసి, ఆరంభించి తన్మయమైన, దీనిని గొప్పకానుకలు సమర్పించి, అకారాది క్షకారాంతములైన అక్షము (పూసల) లతో అక్షమాలను అష్టోత్తరశతమును స్పృశించవలెను. తర్వాత పైకితీసి, ప్రదక్షిణముచేసి, "ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే, అక్షమాలే, సర్వవశంకరి, ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే, అక్షమాలికే, శేషస్తంభిని ఓం నమస్తే భగవతి, మంత్రమాతృకే అక్షమాలికే, ఉచ్చాటిని ఓం న్నమస్తే." అని చెప్పవలెను.

మం.శ్లో॥ మంత్రమాతృకేఽక్షమాలికే విశ్వా మృత్యో మృత్యుంజయస్వరూపిణి సకలలోకోద్దీపిని
సకలలోక రక్షాధికే సకలలోకోజ్జీవికే సకలోత్పాదికే దివాప్రవర్తికే రాత్రిప్రవర్తికే నద్యం

రం యాసి దేశాంతరం యాసి ద్వీపాంతరం యాసి లోకాంతరం యాసి సర్వదా స్ఫురసి సర్వహృదివాసయసి నమస్తే పరారూపే నమస్తే పశ్యంతీ రూపే నమస్తే మధ్యమారూపే నమస్తే వైఖరీరూపే సర్వతత్త్వాత్మికే సర్వవిద్యాత్మికే సర్వశక్త్యాత్మికే సర్వదేవాత్మికే వసిష్ఠేన మునినాఽఽరాధితే విశ్వామిత్రేణ మునినోపసేవ్యమానే నమస్తే నమస్తే, ప్రాత రధీయానో రాత్రి కృతం పాపం నాశయతి, సాయ మధీయానో దివసకృతం పాపం నాశయతి, తత్సాయం ప్రాతః ప్రయుం జానః పాపోఽపాపో భవతి, ఏవ మక్షమాలిక యా జప్తో మంత్ర స్సద్యస్సిద్ధికరో భవతీత్యాహ భగవాన్గుహః ప్రజాపతి మిత్యు పనిషత్ [8] (అక్షమాలికోపనిష త్సమాప్తా)

తా:- "ఓం నమస్తే మంత్రమాతృకే అక్షమాలికే విశ్వామృత్యో మృత్యుంజయ స్వరూపిణి, సకలలోక దీపిని, సకలలోకరక్షాధికే సకలలోక జీవికే, సకలోత్పాదికే, దివాప్రవర్తికే, రాత్రి ప్రవర్తికే, నద్యంతరం యాసి, దేశాంతరంయాసి, ద్వీపాంతరంయాసి, లోకాంతరంయాసి, సర్వదాస్ఫురసి, సర్వహృదివాసయసి, నమస్తే పరా రూపే, నమస్తే పశ్యంతీరూపే, నమస్తే మధ్యమారూపే, నమస్తే వైఖరీరూపే, సర్వతత్త్వాత్మికే, సర్వవిద్యాత్మకే, సర్వశక్త్యాత్మికే, సర్వదేవాత్మికే, వసిష్ఠేనమునినారాధితే, విశ్వమిత్రేణమునినోపసేవ్య మానే, నమస్తే నమస్తే నమః" అని జపమాలికను నమస్కరించవలెను. దీనిని ప్రాతఃకాలము చదువువాడు రాత్రిచేసిన పాపమునుపోగొట్టును. సాయం కాలము చదివిన పగటివేళ చేసిన పాపమును నశింపజేయును. సాయంకాలము, ప్రాతఃకాలము పఠించువాడు సపాపుడైనా అపాపుడగును. ఇట్టి అక్షమాలికచే జపించబడిన మంత్రము వెంటనే సిద్ధించును. అని భగవంతుడైన కుమారస్వామి ప్రజాపతికి చెప్పెను. ఇది ఉపనిషత్తు (అక్షమాలికోపనిషత్తు సమాప్తము.) (ఋగ్వేద శాంతిపాఠము పేజీ 1068 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టర్ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A; Ph. d; గారు)

అవ్యక్తోపనిషత్ - 68

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

మం.శ్లో॥ఓం. పురాకిలేదం నకించ నాసీన్న ద్యౌ ర్నాంతరిక్షం నప్పృథివీ కేవలజ్యోతీరూప మనాద్యనంతమనణ్వస్థూల రూప మరూపం రూపవదవిజ్ఞేయం జ్ఞానరూప మానందమయ మాసీత్, తదనన్య త్తద్ద్వేధాఽభూత్, హరిత మేకం రక్తమపరమ్, తత్ర యద్రక్తం తత్పుంసోరూప మభూత్, యద్ధరితం తన్మాయాయాః, తౌ సమాగచ్ఛతః తయోర్వీర్య మేవ మనందత్, తదవర్ధత, తదండమభూ ద్దైమం, తత్పరిణమమాన మభూత్ [1]

తా:_ పూర్వము ఇదేదియులేదు (ప్రపంచములేదు). స్వర్గములేదు, అంతరిక్షములేదు, పృథివి లేదు. కేవలము జ్యోతిరూపము, ఆద్యంతములులేనిది, అణువుకానిది, స్థూలముకానిది, రూపములేనిది, రూపముకలది, తెలియుటకు శక్యముకానిది, జ్ఞానరూపమైనది. ఆనందమయమైనది ఉండెను. ఇతరములేనిదది, అది రెండయ్యెను. ఒకటి ఆకుపచ్చనిది, రెండవది, ఎర్రనిది; అందెర్రనిది పురుషరూపము, హరితము మాయారూపమున్న. వారిద్దరును కలిసికొనిరి. వారి వీర్యము నిలిచినది. అది వృద్ధిపొందినది. అది బంగారు గ్రుడ్డు అయినది. అది పరిణతి చెందునదైనది.

మం.శ్లో॥తతః పరమేష్ఠీ వ్యజాయత, సోఽభిజిజ్ఞాసత, కిం మే కులం కిం మే కృత్యమితి, తం హ వాగదృశ్యమా నాభ్యువాచ భోభో ప్రజాపతే త్వ మవ్యక్తా దుత్పన్నోఽసి వ్యక్తం తే కృత్య మితి, కి మవ్యక్తం యస్మా దహ మాసిషం, కిం తద్వ్యక్తం యన్మే కృత్య మితి, సాఽబ్రవీత్, అవిజ్ఞేయం హి తత్సౌమ్య తేజో య దవిజ్ఞేయం త దవ్యక్తమ్, తచ్చేత్ జ్ఞాస్యసి మామవగచ్ఛేతి, సహోవాచ కైషా త్వం బ్రహ్మ వాగ్వదసి శంసాత్మాన మితి, సాత్వ బ్రవీ త్తపసా మావిజి జ్ఞాసస్వేతి, సహస్రం స బ్రహ్మచర్య మధ్యువాసాధ్యువాస[2]

తా:_ దానినుండి పరమేష్ఠి (బ్రహ్మ) పుట్టెను. అతడు 'నా కులమేమిటి? నాకు కృత్యమేమి'టని జిజ్ఞాసపడెను. కనపడని వాక్కు అతనితో పల్కినది - "ఓ ప్రజాపతీ! నీవు అవ్యక్తమునుండి పుట్టినావు. నీకృత్యము వ్యక్తము" అని. నేనెవరినుండి పుట్టితినో ఆ అవ్యక్తమేమిటి? నా కృత్యమైన వ్యక్తమేమి? అనెను. ఆ వాక్కు అన్నది- ఓ సౌమ్య! అది తెలియశక్యముకాని తేజస్సు. ఏది అవిజ్ఞేయమో అది అవ్యక్తము. దానిని తెలిసికొనగోరినచో నన్ను తెలిసికొమ్ము; అని బ్రహ్మ అన్నాడు - "నీవెవరవు? బ్రహ్మవాక్కువైనావు. నిన్ను తెలుపుము." అని. ఆ వాక్కు అన్నది.తపస్సుచే నన్ను తెలిసికొనుము, అని. ఆ ప్రజాపతి వెయ్యేళ్ళు బ్రహ్మచర్యముచేసెను.

మం.శ్లో॥అథాపశ్య దృచమానుష్టుభీం పరమాం విద్యామ్, యస్యాంగా న్యన్యే మంత్రాః, యత్ర బ్రహ్మ ప్రతిష్ఠితమ్. విశ్వే దేవాః ప్రతిష్ఠితాః, యస్తాం నవేద కి మన్యై ర్వేదైః కరిష్యతి, తాం విదిత్వా స చ ర క్తం జిజ్ఞాసయామాన. తా మేవ మనూదానాం గాయ న్నాసిష్ట, సహస్రం సమా ఆద్యంతనిహితోంకారేణ పదా న్యగాయత్. సహస్రసమా స్తథై వాక్షరశః, తతోజ్యోతిర్మయం శ్రియా లింగితం సువర్ణరథం శేషఫణాచ్ఛాదితమౌళిం మృగ ముఖం నరవపుషం శశి సూర్య హవ్య వాహనాత్మక నయనత్రయమ్. తతః ప్రజాపతిః ప్రణిపాత నమోనమ ఇతి, తథైవార్చాథ తమస్తౌత్. ఉగ్ర మిత్యాహ ఉగ్రః ఖలువా ఏషః మృగ రూపత్వాత్, వీర మిత్యాహ, వీరోవా ఏష వీర్య వత్త్వాత్[3]

తా:- అప్పుడా ప్రజాపతి అనుష్టుప్ ఛందస్సులో ఉన్న ఋక్కును పరమవిద్యను కనుగొనెను సర్వ మంత్రములును దేని అంగములో, దేనియందు బ్రహ్మ ప్రతిష్ఠింపబడినదో సర్వదేవతలు ప్రతిష్ఠింపబడిరో ఎవడు దాని నెరుగడో వాడు తక్కిన వేదములతో నేమిచేయును? అనగా-అది రానివానికి తక్కిన వేదము లనవసరమన్న మాట దానిని తెలిసికొని అతడు రక్తమైనదేమా అని తెలిసికొనగోరెను అనూదానమైన దానినే పాడుచుండిపోయెను వెయ్యేళ్ళు ఆదియందు అంతమందు ఓంకారమునుంచి, పదములను పాడెను వెయ్యేళ్ళు ఆద్యంతముల ఓంకారమును ప్రతి అక్షరమునకు ఉంచిపాడెను అంతట జ్యోతిర్మయమైన లక్ష్మీదేవిచే ఆలింగనము జేయబడిన గరుత్మంతుడు రథముగాకల శేషునియొక్క పడగచే కప్పబడిన శిరస్సుకల మృగముఖముకల నరశరీరముకల చంద్రసూర్యాగ్నులు నేత్రములుగా కల రూపమును చూచెను అప్పుడు ప్రజాపతి నమోనమః అని నమస్కరించెను ఆ రూపము నర్చించెను స్తుతించెను అతడు మృగరూపుడు గనుక ఉగ్రుడుకనుక ఉగ్రం అనెను వీర్యవంతుడుకనుక వీరుడు కాన వీరం' అనెను

మం.శ్లో॥మహావిష్ణు మిత్యాహ, మహతాం వా అయం మహా న్రోదసీ వ్యావ్యస్థితః, జ్వలంత మిత్యాహ, జ్వలన్నివ ఖల్వసావవస్థితః. సర్వతో ముఖ మిత్యాహ, సర్వతః ఖల్వయం ముఖవా న్విశ్వరూపత్వాత్ నృసింహ మిత్యాహ, యథా యజు రేవైతత్, భీషణ మిత్యాహ, భీషా వా అస్మా దాదిత్య ఉదేతి, భీతశ్చంద్రమా భీతో వాయుర్వాతి భీతోఽగ్నిర్దహతి భీతః పర్జన్యో వర్షతి భద్ర మిత్యాహ, భద్రః ఖల్వయం, శ్రియా జుష్టః మృత్యోర్మృత్యు మిత్యాహ, మృత్యో ర్వా అయం మృత్యురమృతత్వం ప్రజానామన్నాదానాం నమా మీత్యాహ, యథా యజు రేవైతత్, అహ మిత్యాహ, యథా యజురేవైతత్[4]

తా.. ఆ విష్ణువు మహావిష్ణువు, మహత్తులకన్న గొప్పవాడు భూమ్యాకాశములను వ్యాపించి ఉన్నాడు కను కనే కాన మహావిష్ణుం అనెను 'జ్వలంతం అనెను ఇతడు ప్రజ్వరిల్లుచున్నాడు సర్వతోముఖం అనెను. విశ్వరూపుడు కనుక ఇతడు అన్ని వైపుల ముఖముకలవాడు 'నృసింహం' అనెను ఇది యజుస్సు భీషణం అనెను అతని భయమువలననే సూర్యుడుదయించుచున్నాడు భయమువలననే చంద్రుడు భయపడి వాయువు వీచుచున్నాడు. భీతుడై అగ్ని దహించుచున్నాడు భీతుడై మేఘుడు వర్షించుచున్నాడు 'భద్రం' అనెను. ఇతడే మంగళకరుడు లక్ష్మిచే ఆలింగనము చేసికొనబడినవాడు మృత్యోర్మృత్యుం' అనెను ఇతడు మృత్యువునకు మృత్యువు అన్నముతిను ప్రజలకు అమృతత్వమునిచ్చును నమామి అనెను ఇది యజుస్సు అహం' అనెను ఇది యజుస్సు

మం.శ్లో॥అథ భగవాం స్త మబ్రవీత్, ప్రజాపతే, ప్రీతోఽహం కిం తవేప్సితం తదాశంసేతి, స హోవాచ, భగవ న్నవ్యక్తా దుత్పన్నోస్మి వ్యక్తం మమ కృత్యమితి పురా శ్రావి, తత్రా వ్యక్తం భవాని త్వజ్ఞాయి, వ్యక్తం మే కథయేతి, వ్యక్తం వై విశ్వం చరాచరాత్మకమ్,

యద్వ్యజ్యతే తద్వ్యక్తస్య వ్యక్తత్వ మితి, సహోవాచ, నశక్నోమి జగత్స్రష్టు ముపాయం మే కథయేతి, తమువాచ పురుషః ప్రజాపతే శృణుస్సృష్టే రుపాయం పరమం యం విదిత్వా సర్వం జ్ఞాస్యసి సర్వత్ర శక్ష్యసి సర్వం కరిష్యసి, మయ్యగ్నౌ స్వాత్మానం హవి ర్ధ్యాత్వాతయైవానుష్టుభర్చా, ధ్యానయజ్ఞోఽయమేవ, ఏతద్వై మహోపనిషద్దేవానాం గుహ్యమ్, సహవా ఏతస్యసామ్నా నర్చా న యజుషా ర్థోఽను విద్యతే, య ఇమాం వేద స సర్వాన్కామా నవాప్య సర్వాన్ లోకాన్ జిత్వా నూ మేవాభ్యుపైతి, నచ పునరావర్తతే య ఏవం వేదేతి[౬]

తా:- అంతట భగవంతుడతనికనెను - ఓ ప్రజాపతీ! నేను ప్రీతుడనైతిని. నీ కోరికయేదో చెప్పుము అని. ప్రజాపతి అనెను. "హే భగవన్! నేను అవ్యక్తమునుండి పుట్టితిని, నాకృత్యము వ్యక్తము అని ఇదివరలో నేను విన్నాను. అందు నీవే అవ్యక్తమని తెలిసికొన్నాను. వ్యక్తమన్న నేమో నాకు చెప్పుము." అని. వ్యక్తమనగా ఈ సర్వ చరాచర ప్రపంచము. స్పష్టమగుచున్నదాన వ్యక్తమునకు వ్యక్తత్వము అని. ప్రజాపతి అన్నాడు - జగత్తును సృష్టించ శక్తుడనుకాను. ఉపాయము చెప్పుము, పురుషుడతనితో అనెను. ఓ ప్రజాపతీ! విను. దేనిని తెలిసికొన్న సర్వమును తెలిసికొందువో ఆ సృష్ట్యుపాయము చెప్పుదును. అన్నిట శక్తుడవు, అగుదువు, అంతను చేయగల్గుదువు. నా అగ్ని యందు, స్వాత్మనే హవిస్సుగా ధ్యానించి, ఆ అనుష్టుపు ఋక్కుచే యజ్ఞముచేయుము. అదే ధ్యానయజ్ఞము. ఇది దేవతలకు రహస్యమైన మహోపనిషత్తు. ఈ సామచేతను, ఈ ఋక్కుచేతను, ఈ యజుస్సుచేతను, అర్థము పొంద బడదు. దీనినెవరెరుగుదురో అతడు అన్ని కోరికలను పొందును. అన్ని లోకములను జయించి, నన్నే పొందును. ఎవడు దీనినెరుగునో అతడు తిరిగిరాడు.

మం.శ్లో॥ ప్రజాపతి స్తం యజ్ఞాయ వసీయాంస మాత్మానం మన్యమానో మనోయజ్ఞేనేజే స ప్రణవయా తయైవర్చా హవిర్ధ్యాత్వాత్మాన మాత్మన్యగ్నౌ జుహుయాత్, సర్వ ప్రజాన త్సర్వత్రా శక త్సర్వ మకరోత్, య ఏవం విద్వానిమం ధ్యాన యజ్ఞ మనుతిష్ఠే త్ససర్వజ్ఞోఽనంతశక్తిస్సర్వకర్తా భవతి, స సర్వాన్ లోకాన్ జిత్వా బ్రహ్మ పరం ప్రాప్నోతి. అథ ప్రజాపతి ర్లోకాన్ సిసృక్షమాణ స్తస్యా ఏవ విద్యాయా యాని త్రింశదక్షరాణి తేభ్య స్త్రీన్ లోకాన్, అథ ద్వేద్వే అక్ష రేతాభ్యా ముభయతో దధార, తస్యా ఏవర్చో ద్వాత్రింశద్భిరక్షరై స్త్రాందేవాన్నిర్మమే, సర్వైరేవ స ఇంద్రోఽభవత్, తస్మా దింద్రో దేవానా మధికోఽభవత్, య ఏవం వేద సమానానా మధికో భవేత్, తస్యా ఏకాదశభిః పాదై రేకాదశరుద్రా నిర్మమే, తస్యా ఏకాదశభి రేకాదశాదిత్యా న్నిర్మమే, సర్వైరేవ స విష్ణు

రభవత్, తస్మాద్విష్ణురాదిత్యానామధికో౽భవత్, య ఏవంవేద సమానానా మధికో భవేత్ [6]

రా:- ప్రజాపతి యజ్ఞమునకై ఉన్న ఆ పురుషుని ఆత్మనుగా అనుకొని మనోయజ్ఞముచేయనెంచెను ప్రణవముతో కూడిన ఆ ఋక్కుతో ఆత్మను ఆత్మయనెడి అగ్నియందు హోమముచేయవలెను. దానితో సర్వము తెలిసెను. అంతటను సమర్థుడయ్యెను. సర్వమునుచేసెను. ఎవడీ రీతిగా తెలిసినవాడై ఈ ధ్యానమనెడి యజ్ఞమును చేయునో అతడు సర్వజ్ఞుడు. అనంతశక్తిమంతుడు సర్వకర్త అగును. అతడన్ని లోకములను జయించి, పరబ్రహ్మను పొందును. అంత ప్రజాపతి, లోకములను సృజింపగోరినవాడై ఆ విద్యయొక్క ముప్పది అక్షరములనుండి మూడు లోకములను, ఇంక రెండేసి అక్షరములను వాటికి ఇరువైపుల కూర్చెను. ఆ ఋక్కుయొక్క ముప్పదిరెండక్షరములతో ఆ దేవతలను నిర్మించెను. అందరు దేవతలతోను అతడింద్రుడయ్యెను. కావున ఇంద్రుడు దేవతలలో అధికుడయ్యెను. ఎవడిట్లు తెలియునో వాడు సమానులలో అధికుడగును. దానియొక్క పదునొకండు పాదములతో పదునొక్కండు రుద్రులను నిర్మించెను. ఆ పదునొకండింటితో పదకొండు ఆదిత్యులను నిర్మించెను. అందరితోను అతడు విష్ణువయ్యెను. కావున విష్ణువు ఆదిత్యులలో అధికుడయ్యెను. ఎవడిట్లు తెలిసికొనునో వాడు సమానులలో అధికుడగును.

మం.శ్లో॥ స చతుర్భి శ్చతుర్భి రక్షరై రష్టౌ వసూ నజనయత్, సతస్యా ఆద్యై ర్ద్వాదశభి రక్షరైర్బ్రాహ్మణమజనయత్, దశభిర్దశభి ర్విట్క్షత్రే, తస్మా ద్బ్రాహ్మణో ముఖ్యో భవతి. ఏవం తన్ముఖ్యో భవతి యఏవం వేద, తూష్ణీం శూద్ర మజనయత్, తస్మాచ్ఛూద్రో నిర్వి ద్యో౽భవత్, నవా ఇదం దివా ననక్త మాసీ దవ్యావృత్తమ్, సప్రజాపతి రానుష్టుభాభ్యా మర్ధర్చాభ్యా మహోరాత్రా వకల్పయత్, తతో వై వ్యైచ్ఛత్ వ్యైవా స్మా ఉచ్ఛతి, అథో తమ ఏవాపహతే, ఋగ్వేద మస్యా ఆద్యా త్పాదా దకల్పయేత్, యజుర్ద్వితీయాత్సామ తృతీయాత్, అథర్వాంగిరస శ్చతుర్థాత్, యదష్టాక్షరపదా తేన గాయత్రీ, య దేకాదశ పదా తేనత్రిష్టుప్, యచ్చతుష్పదా తేన జగతీ, యద్ద్వాత్రింశదక్షరా తే నానుష్టుభ్, నవా ఏవ సర్వాణి ఛందాంసి, య ఇమాని సర్వాణి ఛందాంసి వేద, సర్వం జగదానుష్టుభ ఏవో త్పన్నమ్, అనుష్టుభిప్రతిష్ఠితమ్, ప్రతితిష్ఠతి య శ్చైవంవేద [7]

రా:- అతడు నాలుగేసి అక్షరములతో అష్టవసువులను పుట్టించెను. అతడు దానియొక్క మొదటి పన్రెండక్షరములతో బ్రాహ్మణుని పుట్టించెను. పది పది అక్షరములతో క్షత్రియ వైశ్యులను పుట్టించెను. కావున బ్రాహ్మణుడు ముఖ్యుడయ్యెను. ఇది తెలిసినవాడు ముఖ్యుడగును. ఊరక శూద్రుని సృష్టించెను. కావున శూద్రుడు నిర్విద్యుడయ్యెను. ఇది పగలుకాని రాత్రికాని చదువనిదికారాదు-చదువవలెను. ఆ ప్రజాపతి ఆ అనుష్టుపు సంబంధమైన

అర్ధర్చంతో రాత్రిని - పగటిని కల్పించెను. తరువాత విడదీసెను. అవి విడిగానే ఉన్నవి. ఇక చీకటిని పోగొట్టెను. ఆ ఋక్కుయొక్క ప్రథమ పాదమునుండి ఋగ్వేదమును కల్పించెను. రెండవ పాదము నుండి యజుస్సును మూడవ పాదమునుండి సామమును, నాల్గవ పాదమునుండి అథర్వణ వేదమును కల్పించెను. ఎనిమిది అక్షరములుకల పాదముకల గాయత్రి, పదునొకండక్షరములుకలది త్రిష్టుప్పు, నాల్గుపాదములుకలది జగతి. ముప్పదిరెండక్షరములుకలది అనుష్టుప్పు. ఇవి సర్వ ఛందస్సులు. ఎవడీ సర్వ ఛందస్సులను ఎరుగునో, సర్వజగత్తు అనుష్టుభఛందస్సునుండియే ఉత్పన్నమైనది. అనుష్టుపునందే ప్రతిష్ఠితమైయున్నది. ఇట్లెరిగినవాడు ప్రతిష్ఠనందును.

మం.శ్లో॥ అథ యదా ప్రజాః సృష్టా న జాయంతే, ప్రజాపతిః కథన్ను ఇమాః ప్రజాః సృజేయ మితి చింతయ న్నుగ్రమితీ మా మృచం గాతుముపక్రామత్, తతః ప్రథమా త్పాదా దుగ్ర రూపో దేవః ప్రాదురభూత్, ఏకశ్శ్యామః పురతో రక్తః పినాకీ స్త్రీపుంసరూప స్తం విభజ్య స్త్రీషు తస్యస్త్రీరూపంపుంసిచ పుంరూపం వ్యధాత్, స ఉభాభ్యా మాశాభ్యాం సర్వ మాదిష్టః, తతః ప్రజాః ప్రజాయంతే, య ఏవం వేద, ప్రజాపతే స్సోఽపి త్ర్యంబక ఇమా మృచ ముద్గాయ న్నుద్గ్రథిత జటాకలాపః ప్రత్యక్ జ్యోతి ష్యాత్మ న్యేవ రన్తార మితి, ఇంద్రోవై కిల దేవానా మనుజావర ఆసీత్, తం ప్రజాపతి రబ్రవీత్. గచ్ఛదేవానా మధిపతి ర్భ వేతి సోఽగచ్ఛ త్తం దేవా ఊచుః, అనుజావరోఽసి త్వ మస్మాకమ్, కుత స్తవాధిపత్య మితి, స ప్రజాపతి మభ్యే త్యోవాచ, ఏవం దేవా ఊచు రనుజావరస్య కుత స్త వాధిపత్య మితి, తం ప్రజాపతి రింద్రం త్రికలశై రమృత పూర్ణై రానుష్టుభాభి మంత్రితై రభిషిచ్య తం సుదర్శనేన దక్షిణతో రరక్ష పాంచజన్యేన వామతో ద్వయేనైవ సురక్షితో భవత్ [౮]

తా:- ఎప్పుడైతే సృష్టించిన ప్రజలు పుట్టుటలేదో అప్పుడు ప్రజాపతి ఎట్లీ ప్రజలను సృష్టింతునని చింతించెను. 'ఉగ్రం' అను ఋక్కును గానముచేయనుపక్రమించెను. అంతట ప్రథమ పాదమునుండి ఉగ్రరూపుడగు దేవుడు ప్రాదుర్భవించెను. ఒకడు నల్లనివాడు, ముందు ఎర్రనివాడు, పినాకముకలవాడు, స్త్రీ పురుషరూపముకలవాడు; అతనిని విభజించి, స్త్రీలయందు స్త్రీరూపమును, పురుషులయందు పురుషరూపమును ఉంచెను. అతడు రెండు దిక్కులతోను సర్వమును ఆదేశించెను. తరువాత ప్రజలు పుట్టిరి. ఎవడిట్లు తెలియునో. ఆ ప్రజాపతి ఈ ఋక్కులను గట్టిగా పాడుచు, జటాకలాపమును పైకికట్టుకొని, ప్రత్యక్‌జ్యోతిస్సు అయిన త్ర్యంబకునియందు ఆత్మయందే క్రీడింతునని చెప్పెను. ఇంద్రుడు దేవతలందరికన్న ఆఖరున పుట్టెను. నీవు దేవతలకధిపతివి, వెళ్ళుమనెను. అతడు వెళ్ళెను. దేవతలతనితో అన్నారు - నీవు మాకన్న తరువాత పుట్టినవాడవు, అధిపతివెట్లగుదువనిరి. అతడు ప్రజాపతివద్దకేగి

దేవతలిట్లనిరని చెప్పెను. ప్రజాపతి ఆ ఇంద్రుని అనుష్టుపుచే అభిమంత్రితములైన, అమృత పూర్ణములైన మూడు కలశములచే అభిషేకించి, సుదర్శనముచే కుడివైపున, పాంచజన్యముచే ఎడమవైపున రక్షించెను. అతడు రెండువైపుల రెండింటిచేతను రక్షితుడయ్యెను.

మం.శ్లో॥రౌక్మే ఫలకే సూర్యవర్చసి మంత్ర మానుష్టుభం విన్యస్య తదస్య కంఠే ప్రత్యముంచత్, తత స్సదుర్నిరీక్ష్యో భవత్, తస్మై విద్యా మానుష్టుభీం ప్రాదాత్, తతో దేవా స్తమాధిపత్యాయానుమేనిరే, స సర్వా దభూత్, య ఏవం వేద, స్వరా డ్భవేత్, సోఽమన్యత పృథివీ మపి కథమపాం జయేయ మితి, స ప్రజాపతి ముపాధావత్, తస్మాత్ ప్రజాపతిః, కమఠాకారమింద్ర నాగ భుజగేంద్రాధారం భద్రాసనం ప్రాదాత్, స పృథివీ మభ్యజయత్ తత స్స ఉభయోర్లోకయో రధిపతి రభూత్, య ఉభయోర్లోకయో రధిపతి ర్భవతి, స పృథివీం జయతి, యోవా అప్రతిష్ఠితం శిథిలం భ్రాతృవ్యేభ్యః పరమాత్మానం మన్యతే, స ఏత మాసీన మధితిష్ఠేత్, ప్రతిష్ఠితో శిథిలో భ్రాతృవ్యేభ్యో వసీయా న్భవతి, యశ్చైవం వేద యశ్చైవం వేద [9]

తా:- సూర్యవర్చస్సుకల బంగారురేకు (ఫలకము)పై అనుష్టుభమంత్రమునువ్రాసి, దానినితని కంఠమున వదలెను (తగిలించెను.) దానితో అతడు దుర్నిరీక్షుడు (తేరిపారచూచుటకు వీలులేనివాడు) అయ్యెను. అతనికి అనుష్టుభ విద్యనుపదేశించెను. అప్పుడు దేవత లతనిని ఆధిపత్యమునకు అనుమతించిరి. అతడు స్వరాట్టు (స్వర్గరాజు) అయ్యెను. ఎవడిట్లు తెలియునోవాడు స్వరాట్టగును. అతడు పృథివిని ఉదకములను ఎట్లు జయింతునా అనుకొనెను. అతడు ప్రజాపతి వద్దకు పరువెత్తెను. కావున ప్రజాపతి కమఠాకృతిగల(కూర్మ) ఇంద్ర, నాగ, భుజగేంద్రులకాధారమునగు భద్రాసనము నిచ్చెను అతడు పృథివిని జయించెను. అప్పుడతడు రెండు లోకములకధిపతియయ్యెను. ఎవడు. రెండు లోకముల కధిపతి అగునో అతడు పృథివిని జయించును. ఎవడు శత్రువులనుండి శిథిలమైన. అప్రతిష్ఠితమైనదానినిగా పరమాత్మను మననముచేయునో, ఆ కూర్చున్న వాని నధిష్ఠించును. శత్రువుల నుండి శిథిలుడై ప్రతిష్ఠితుడై ఉండువాడగును, ఎవడిట్లు తెలియునో॰

మం.శ్లో॥య ఇమాం విద్యా మధీతే, స సర్వా న్వేదా నధీతే స సర్వైః క్రతుభిర్యజతే, స సర్వ తీర్థేషు స్నాతి, స మహాపాతకోపపాతకైః ప్రముచ్యతే, స బ్రహ్మవర్చసం మహదాప్నుయాత్, ఆ బ్రహ్మణః పూర్వా నాకల్పా చ్చోత్తరాంశ్చ వంశ్యాన్పునీతే, నైన మపస్మారాదయో రోగా ఆదిధేయుః, స యక్షా స్ప్రేతపిశాచా అప్యేనం స్పృష్ట్వా దృష్ట్వా ప్ర

త్వావా పాపినః పుణ్యాన్ లోకా నవాప్నుయుః, చింతిత మాత్రా దస్య సర్వేర్థా స్సిద్ధ్యేయుః, పితర మవైనం సర్వే మన్యంతే, రాజాన శ్చాస్యా దేశాధికారిణో భవంతి, నచాచార్య వ్యతిరిక్తం శ్రేయాంసం దృష్ట్వా నమస్కుర్యాత్, న చాస్మా దుపావరోహేత్, జీవన్ముక్తశ్చ భవతి, దేహాంతే తమసః పరం ధామ ప్రాప్నుయాత్, యత్రవిరాణ్ణృసింహో౽వభాసతే, తత్రఖలూపాసతే, తత్స్వరూప ధ్యానపరా మునయ ఆకల్పాంతే తస్మిన్నే వాత్మని లీయంతే, నచ పునరావర్తంతే, నచేమాం విద్యా మశ్రద్ధధానాయ బ్రూయాత్, నాసూయావతే నానూచానాయ నావిష్ణుభక్తాయ నానృతినే నాతపసే నాదాంతాయ నాశాంతాయ నాదీక్షితాయ నాదీక్షితాయ నాధర్మశీలాయ నహింసకాయ నాబ్రహ్మచారిణ ఇత్యేషోపనిషత్ [10] (అవ్యక్తోపనిషత్సమాప్తా)

తా:- ఎవడీ విద్యను పఠించునో, వాడన్ని వేదములను పఠించినట్లే, అన్ని క్రతువులతోను యజించును. అతడన్ని తీర్థములందును స్నానమొనరించినట్లే, అతడు మహాపాతకోప పాతకములచే ముక్తుడగును. గొప్ప బ్రహ్మవర్చస్సును పొందును. బ్రహ్మ మొదలు పూర్వులను, కల్పమువరకు తరువాతివారిని పవిత్రముచేయును. ఇతనిని అపస్మారాదిరోగములు దరిచేరవు. యక్షులు, ప్రేతపిశాచములుకూడా ఇతనిని స్పృశించి, చూచి, విని పాపులైకూడా పుణ్యలోకములకు పోవును. తలచుకొనగనె అన్ని కార్యములు సిద్ధించును. అందరును ఇతనిని తండ్రివలె తలంతురు. రాజులుకూడ ఇతనిని ఆదేశము చేయుదురు. ఆచార్యుడుతప్ప ఎవరిని చూచినను నమస్కరింపరాదు. ఇతనికన్న ఎత్తుమీద కూర్చుండరాదు. జీవన్ముక్తుడగును. దేహాంతరమున తమస్సుకన్న పరమైన పదవిని పొందును. ఎక్కడ విరాట్టగు నృసింహుడుండునో అక్కడికిచేరును. అక్కడ ఉపాసింతురు; తత్స్వరూపధ్యానపరులై మునులు కల్పాంతము వరకు అతని ఆత్మయందే లయమగుదురు. వారికి పునరావృత్తిలేదు. ఈ విద్యను శ్రద్ధలేనివానికి చెప్పరాదు. అసూయావంతునికి, సంప్రదాయేతరునికి, విష్ణుభక్తేతరునకు, అసత్యవాదికి, తపస్సుచేయనివానికి, దాంతుడుకానివానికి, శాంతుడుకానివానికి, అదీక్షితునకు, అదీక్షితునకు, అధర్మశీలునకు, హింసకునకు, అబ్రహ్మచారికి చెప్పరాదు. ఇది ఉపనిషత్తు. (అవ్యక్తోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A; Ph; d; గారు)

ఏకాక్షరోపనిషత్ - 69

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ ఏకాక్షరపదారూఢం సర్వాత్మక మఖండితమ్।
సర్వవర్జితచిన్మాత్రం త్రిపా న్నారాయణం భజే ॥

తా:- ఏకాక్షరపదము నధిష్ఠించిన, సర్వాత్మకుడైన, అఖండముగానున్న, ఏమియులేక చిన్మాత్ర స్వరూపుడును, త్రిపాత్తునైన నారాయణుని భజింతును.

మం.శ్లో॥ఓం. ఏకాక్షరం త్వక్షరే త్రాస్తి సోమే సుషుమ్నాయాం చేహదృఢీ స ఏకః, త్వం విశ్వభూ ర్భూతపతిః పురాణః పర్జన్య ఏకో భువనస్య గోప్తా, విశ్వే నిమగ్నః పదవీః కవీనాం త్వం జాతదేవో భువనస్యనాథః, అజాత మగ్రే స హిరణ్యరేతా యజ్ఞస్త్వమేవైక విభుః పురాణః [1]

తా:- ఏకము అక్షరుడునైన బ్రహ్మ అక్షరమైన దీనియందు, సోమదేవతాకమైన సుషుమ్నానాడియందు దృఢముగా ఒక్కడు ఉన్నాడు. నీవు విశ్వమునకు స్థానమవు, భూతములకు ప్రభువవు, పురాతనుడవు, పర్జన్యుడవు, భువనములకు రక్షకుడవు ఏకుడవు - సజాతీయ విజాతీయరహితుడవు. విశ్వమందు నిమగ్నుడై బుద్ధిమంతులకు మార్గభూతుడు, అన్నియు తెలిసినవాడు, లోకములకు ప్రభువు, జన్మలేనివాడు, ముందు ఆ హిరణ్యరేతసుడు, యజ్ఞము నీవే. పురాతనుడైన ఏక ప్రభువవు.

మం.శ్లో॥ప్రాణః ప్రసూతిర్భువనస్య యోనిః వ్యాప్తం త్వయా ఏకపదేన విశ్వమ్, త్వం విశ్వభూర్యోని పరాసుగర్భే కుమార ఏకో విశిఖ స్సుధన్వా, వితత్య బాణం తరుణార్కవర్ణం వ్యోమాంతరే భాసి హిరణ్యగర్భః, భాసా త్వయా వ్యోమ్ని కృతస్సుర్క్ష్యః త్వం వై కుమారః త్వమరిష్ట నేమిః, త్వం వజ్రభృద్భూతపతిః త్వమేవ కామః ప్రజానాం నిహితో౽సిసోమే, స్వాహా స్వధా యచ్చ వషట్కరోతి రుద్రః పశూనాం గుహయా నిమగ్నః, ధాతా విధాతా పవన స్సుపర్ణో విష్ణో ర్వరాహో రజనీరహశ్చ, భూతం భవిష్యత్ప్రభవః క్రియాశ్చ కాలః క్రతు స్త్వం పరమాక్షరంచ, ఋచో యజూగ్ంషి ప్రసవంతి వక్త్రా

త్వాపమాని సప్రమాద్వసురంతరిక్షమ్, త్వం యజ్ఞనేతా హుతభుగ్విభుశ్చ రుద్రాస్తథో దైత్యగణా వసుశ్చ, స ఏష దేవోఽంబరగశ్చ చక్రే అన్యేభ్య తిష్ఠేత తపో నిరుంధ్యః, హిరణ్మయం యస్య విభాతి సర్వం వ్యోమాంతరే రశ్మిమిమాగ్ం సునాభిః [2]

తా:- లోకమునకు ప్రాణమవు, కారణమవు ఒక్క పాదముతో విశ్వము నీచే వ్యాపించబడినది. నీవు విశ్వము ఉండు ప్రదేశమవు, విశ్వకారణమవు. గర్భమునసున్న కుమారుడవు. ఒక్కడవు, మంచి ధనుస్సుకలవాడవు. బాణరూపమవు. లేతసూర్యుని రంగుకల కిరణమును వ్యాపింపజేసి భూనభోంతరమున హిరణ్యగర్భుడవై ప్రకాశించు చున్నావు. నీకాంతి ఆకాశమందు గరుత్మంతుడున్నట్లు చేయబడినది. నీవు కుమారుడవు. అరిష్టమును తొలిగించువాడవు: నీవు ఇంద్రుడవు, శివుడవు, కాముడవు, ప్రజలను రక్షించువాడవు. స్వాహా, స్వధా, ఏది వషట్కారమున్నదో అది ప్రాణుల హృదయమున అణగియున్న రుద్రుడవు నీవే. ధాతవు, విధాతవు, వాయుపవు, సుపర్ణుడవు - గరుత్మంతుడవు విష్ణువుయొక్క వరాహరూపుడవు, రాత్రి, పగలును నీవే. భూతకాలము, భవిష్యత్కాలము, కారణము, క్రియలు, కాలము, క్రతువు, పరమమైన అక్షరము - అన్నియు నీవే. ఋక్కులు, యజుర్మంత్రములు, సామములు నీ ముఖము నుండి వచ్చుచున్నవి. చక్రవర్తివి. వసువువి, అంతరిక్షమవు; యజ్ఞనాయకుడవు, అగ్నివి, ప్రభుడవు, రుద్రులు, దైత్యగణములు, వసువులు - అన్నియు నీవే. ఆ యీ దేవుడు ఆకాశగతుడై, తపస్సుచే విరోధింపశక్యముకానివాడై అన్నిటికి పైన ఉన్నావు. ఎవనియొక్క హిరణ్మయమైన సర్వము, ఆకాశము మధ్యన ఈ కిరణములకు నాభిభూతమై ప్రకాశించునో....

మం.శ్లో॥స సర్వవేత్తా భువనస్య గోప్తా నాభిః ప్రజానాం నిహితా జనానామ్, ప్రోతా త్వ మోతా విచితిః క్రమాణాం ప్రజాపతి శ్ఛందమయో విగర్భః, సామైశ్చిదంతో విరజశ్చ బాహుగ్ం హిరణ్మయం వేదవిదాం వరిష్ఠమ్, య మధ్వరే బ్రహ్మవిదః స్తువంతి సామై ర్యజుర్భిః క్రతుభి స్త్వమేవ, త్వగ్ం స్త్రీ పుమాగ్ం స్త్వంచ కుమార ఏక స్త్వం వై కుమారీ హ్యథభూ స్త్వమేవ, త్వమేవ ధాతా వరుణశ్చ రాజా త్వం వత్సరోగ్న్యర్యమ ఏవసర్వమ్, మిత్రస్సుపర్ణ శ్చంద్ర ఇంద్రో వరుణో రుద్ర స్త్వష్టా విష్ణు స్సగలా గోపతి స్త్వమ్, త్వం విష్ణుర్భూతాని తు త్రాసి దైత్యా స్త్వయావృతం జగదుద్భవగర్భః, త్వం భూర్భువః స్వః త్వంహి స్వయంభు రథ విశ్వతో ముఖః, య ఏవం నిత్యం వేదయతే గుహాశయం ప్రభుం పురాణగ్ం సర్వభూతగ్ం హిరణ్మయమ్, హిరణ్మయం బుద్ధిమతాం వరాం గతిగ్ం స బుద్ధిమాన్ బుద్ధిమత్సు తిష్ఠతి త్యుపనిషత్[3] (ఏకాక్షరోపనిష త్సమాప్తా)

తా:- అతడు సర్వవేత్త, భువనములకు రక్షకుడు, జనులకు ప్రజలకు నాభిభూతుడు. చరాచరజగత్తు మధ్యలో పూలలోదారమువలె ఓతప్రోతముగానున్నావు. జ్ఞానస్వరూపుడవు, ప్రజాపతివి, ఛందోమయుడవు, లోపల నున్నవాడవు. సామములచే జ్ఞానాత్మకుడు, రజోగుణములేనివాడు, వేదవేత్తలలో శ్రేష్ఠుడు, హిరణ్మయుడు బహురూపుడు, బ్రహ్మవేత్తలు యజ్ఞమున సామములచేతను, యజుర్మంత్రములచేతను, క్రతుమంత్రములచేతను ఎవరిని స్తుతింతురో, ఆ మహాపురుషుడు నీవే. నీవు పురుషుడవు, స్త్రీవి. కుమారుడవు, కుమారివి, భూమివి, ధాతవు, వరుణుడవు, రాజవు, వత్సరుడవు, అగ్నివి, అర్యముడవు, సర్వము నీవే. మిత్రుడవు, సుపర్ణుడవు, చంద్రుడవు, ఇంద్రుడవు, వరుణుడవు, రుద్రుడవు, త్వష్టవు, విష్ణుడవు, గోపతివి, విష్ణువవై భూతములను రక్షించుచున్నావు. దైత్యులు నీవే మరల్ప బడినారు. జగత్తుపుట్టు గర్భముకలవాడవు; భూమివి, భువోలోకానివి, సువర్లోకమవు, స్వయంభువువి, విశ్వతోముఖుడవు, మనుష్యుల గుహయందు (హృదయమందు) ఉండునట్టి, ప్రభువైన, పురాతనుడైన, సర్వభూతమయుడైన, హిరణ్మయుడైన, బుద్ధిమంతుడైన పరమగతియైన, నిన్నెవడు నిత్యము తెలిసికొనునో, ఆ బుద్ధిమంతుడు బుద్ధిమంతులలో బుద్ధిమంతుడుగా నుండును. అతడే బుద్ధిమంతుడని తాత్పర్యము. ఇది ఉపనిషత్తు (ఏకాక్షరోపనిషత్తు సమాప్తము) (కృష్ణ యజుర్వేద శాంతిపాఠము పేజీ 1064 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A; Ph. d; గారు)

అన్నపూర్ణోపనిషత్ - 70

(అథర్వణవేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

ప్రథమోఽధ్యాయః

మం.శ్లో॥ఓం నిదాఘో నామ యోగీంద్రో ఋభుం బ్రహ్మవిదాం వరమ్, ప్రణమ్య దండవ
భ్భూమా వుత్థాయ స పున ర్మునిః, ఆత్మతత్త్వమను బ్రూహీత్యేవం వప్రచ్ఛ సాదరమ్,
కయోపాసనయా బ్రహ్మ న్నీదృశం ప్రాప్తవా నసి, తాం మే బ్రూహి మహావిద్యాం
మోక్షసామ్రాజ్యదాయినీమ్, నిదాఘ! త్వం కృతార్థోఽసి శృణు విద్యాం సనాతనీమ్,
యస్యా విజ్ఞానమాత్రేణ జీవన్ముక్తో భవిష్యసి [1]

తా:- నిదాఘుడను యోగీంద్రుడు, ఋభుడను బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠునివద్దకువెళ్ళి భూమిపై దండమువలె పడి సాష్టాంగ దండప్రమాణామము చేసి, లేచి, అడిగెను. హే బ్రహ్మన్! ఏ ఉపాసనచే మీరిటువంటి గొప్పతనమును

పొందిరో, మోక్షసామ్రాజ్యమునిచ్చునట్టి ఆ మహావిద్యను నాకు చెప్పుడు; ఆత్మతత్త్వమును చెప్పుమని సాదరముగా ప్రశ్నించెను. ఋభుమహర్షి అన్నారు- ఓ నిదాఘా! నీవు కృతార్థుడవు. సనాతనమైన విద్యను వినుము. దేనిని తెలిసికొన్నందున జీవన్ముక్తుడవగుదువో, దానిని చెప్పెదను.

మం.శ్లో॥మూలశృంగాటమధ్యస్థా బిందునాద కళాశ్రితా, నిత్యానందా నిరాధారా ఖ్యాతా ప్రవిలసత్కచా, విష్టపే శ్రీమహాలక్ష్మీ కామస్తారో నతి స్తథా, భగవత్యన్నపూర్ణేతి మమాభిలషితం తతః, అన్నం దేహి తతః స్వాహా మంత్రసారేతి విశ్రుతా, సప్తవింశతి వర్ణాత్మా యోగినీగణసేవితా, ఐం హ్రీం సౌః శ్రీం క్లీ మోన్నమో భగవత్యన్నపూర్ణే మమాభిలషిత మన్నం దేహి స్వాహా. ఇతి పిత్రోపదిష్టోఽస్మి త దాది నియమ స్థ్సితః, కృతవాన్ స్వాశ్రమాచారో మంత్రానుష్ఠానమన్వహమ్, ఏవం గతే బహుదినే ప్రాదురాసీ న్మమాగ్రతః, అన్నపూర్ణా విశాలాక్షీ స్మయమానముఖాంబుజా, తాం దృష్ట్వా దండవద్భూమౌ నత్వా ప్రాంజలి రాస్థితః, అహో వత్స! కృతార్థోఽసి వరం వరయ మాచిరమ్[2]

తా :- మూలశృంగాట మధ్యస్థురాలు, బిందునాదకళాశ్రితయు, నిత్యానందయు, నిరాధారయు, ప్రసిద్ధియైనది, ప్రకాశించు కేశపాశముకల దేవియున్నది. ఆ మంత్రమునకు ముందుగా శ్రీ మహాలక్ష్మీబీజము, తరువాత కామబీజము, తారబీజము, నమఃపదము, భగవతి అన్నపూర్ణే అని మమ అభిలషితం అని, అన్నందేహి అని స్వాహా అని మంత్రసారముచే ప్రసిద్ధయైనది. 27 అక్షరముల మంత్రస్వరూప, యోగినీగణముచే సేవించబడునది. "ఐం హ్రీం సౌః శ్రీం క్లీం ఓం నమోభగవతి అన్నపూర్ణే మమ అభిలషితం అన్నం దేహిస్వాహా" అను మంత్రమును మా తండ్రి ఉపదేశించినారు. అది మొదలు నేను నా ఆశ్రమమునకు తగిన ఆచారముకలవాడనై నియమముగా ఉండి ప్రతి దినము మంత్రానుష్ఠానమును చేయుచున్నాను. ఇట్లు చాల దినములు గడవగా నాయెదుట దేవి ప్రత్యక్షమైనది. అన్నపూర్ణా విశాలాక్షి. చిరునవ్వు నవ్వుచున్న ముఖపద్మముకలది ఆదేవి. ఆమెను చూచి సాష్టాంగదండప్రణామును చేసి, చేతులుకట్టుకొని దోసిలొగ్గి నిలబడితిని. ఆమె "ఓవత్సా! కృతార్థుడవైనావు. ఆలస్యముచేయక వరమును కోరుము" అన్నది.

మం.శ్లో॥ఏవముక్తో విశాలాక్ష్యా మయోక్తం మునిపుంగవ, ఆత్మతత్త్వం మనసి మే ప్రాదుర్భవతు పార్వతి, తథైవాస్త్వితి మా ముక్త్వా తత్రైవాంత రధీయత, తదామే మతి రుత్పన్నా జగద్వైచిత్ర్యదర్శనాత్, భ్రమః పంచవిధో భాతి తదే వేహ సముచ్యతే, జీవేశ్వరౌ భిన్నరూపా వితి ప్రాథమికో భ్రమః, ఆత్మనిష్ఠం కర్తృగుణం వాస్తవం వా ద్వితీయకః, శరీరత్రయసంయుక్త జీవ స్సంగి తృతీయకః, జగత్కారణరూపస్య వికారిత్వం చతుర్థకః, కారణాద్భిన్న జగత స్సత్యత్వం పంచమో భ్రమః, పంచభ్రమ

నివృత్తిశ్చ తదా స్ఫురతి చేతసి, బింబ ప్రతిబింబ దర్శనేన భేదభ్రమో నివృత్తః స్ఫటికలోహిత దర్శనేన పారమార్థిక కర్తృత్వ భ్రమో నివృత్తః, ఘటమఠాకాశదర్శనేన సంగిత్వ భ్రమో నివృత్తః, రజ్జుసర్పదర్శనేన కారణా ద్భిన్న జగత స్సత్యత్వ భ్రమో నివృత్తః, కనకరుచికదర్శనేన వికారిత్వ భ్రమో నివృత్తః, తదా భ్రమతి మ చ్చిత్తం బ్రహ్మాకార మభూత్స్వయం, నిదాఘత్వ మపీత్థం హి తత్త్వజ్ఞాన మవాప్నుహి[3]

తా:- ఇట్లు విశాలాక్షిచే పలుకబడినవాడనై నేనంటిని. "ఓ పార్వతీ! ఆత్మతత్వము నామనస్సునకు స్ఫురించుగాక!" అని కోరితిని. అట్లే అగుగాక! అని అన్నపూర్ణ అక్కడనే అంతర్ధానమైనది. అప్పుడు నాకు బుద్ధి కల్గినది. జగద్వైచిత్రి కనపడినది భ్రమ అయిదు విధములు. అదిక్కడ చెప్పబడుచున్నది. జీవుడు, ఈశ్వరుడు భిన్న రూపులన్నది మొదటి భ్రమ, ఆత్మనిష్ఠమైన కర్తృగుణము వాస్తవమా అన్నది రెండవ భ్రమ. శరీరత్రయముతో కూడిన జీవుడు సంగముకలవాడన్నది మూడవ భ్రమ. జగత్కారణరూపమునకు వికారిత్వము నాల్గవ భ్రమ. కారణముకన్న భిన్నమైన జగత్తు సత్యమన్నది పంచమ భ్రమ. పంచభ్రమనివృత్తియు అప్పుడు చిత్తమును స్ఫురించెను. బింబ ప్రతిబింబ దర్శనముచే భేద భ్రమ తొలగినది. స్ఫటిక లోహిత దర్శనముచే పారమార్థిక భ్రమ పోయినది. ఘట మఠాకాశదర్శనముచే సంగి అన్న భ్రమ తొలగినది. రజ్జు సర్పదర్శనముచే కారణ భిన్న జగత్తునకు సత్యత్వ భ్రమ పోయినది. కనక రుచిక దర్శనముచే వికారిత్వ భ్రమ పోయినది. అప్పుడు తిరుగుచున్న నా చిత్తము బ్రహ్మాకారమైనది. నిదాఘత్వమును ఇట్లే అని తత్త్వజ్ఞానము పొందుము.

మం॥శ్లో॥నిదాఘః ప్రణతో భూత్వా ఋభుం పప్రచ్ఛ సాదరమ్, బ్రూహి మే శ్రద్ధధానాయ బ్రహ్మవిద్యామనుత్తమామ్, తథేత్యా హ ఋభుః ప్రీత స్తత్త్వజ్ఞానం దదామి తే, మహాకర్తా మహాభోక్తా మహాత్యాగీ భవానఘ, స్వస్వరూపానుసంధానమేవం కృత్వా సుఖీభవ, నిత్యోదితం విమల మాద్య మనంతరూపం బ్రహ్మాస్మి నేతరకలా కలనంహి కించిత్, ఇత్యేవ భావయ నిరంజనతాముపేతో నిర్వాణ మేహి సకలామలశాంతవృత్తిః, యదిదం దృశ్యతే కించి త్తత్త న్నాస్తీతి భావయ, యథా గంధర్వనగరం యథా వారి మరుస్థలే, యత్తు నోదృశ్యతే కించిద్యన్ను కించిదివస్థితమ్, మనష్షష్ఠేంద్రియాతీతం తన్మయో భవవైమునే, అవినాశి చిదాకాశగ్ం సర్వాత్మక మఖండితమ్, నీరంధ్రం భూరి వా శేషం తదస్మీతి విభావయ, యదా సంక్షీయతే చిత్త మభావాత్యంత భావనాత్, చిత్సామాన్య స్వరూపస్య సత్తాసామాన్యతా తథా, నూనం చైత్యాంశ రహితా చిద్యదాత్మని లీయతే, అసద్రూప వదత్యచ్ఛా సత్తా సామాన్యతా తదా, దృష్టిరేషా హి పరమా సదేహాఽదేహయోస్సమా[4]

తా:- నిదాఘుడు ప్రణమిల్లినవాడై సాదరముతో ఋభు మునీంద్రుని అడిగెను. శ్రద్ధావంతుడగు నిదాఘునకు ఋభుమహర్షి ప్రీతుడై యిట్లు చెప్పెను. నీకు తత్త్వజ్ఞానమును బోధించెదను. అనఘా ! నీవు మహా కర్తగను, మహా భోక్తగను, మహా త్యాగివిగను అగుము. స్వస్వరూపాను సంధానమునుచేసి సుఖవంతుడవగుము. నేను నిత్యోదితమును, విమలమును ఆద్యమును, అనంతరూపమునునగు బ్రహ్మనైయున్నాను. ఈ దృశ్యజగత్తును నేనుకాను. ఈ విధముగా భావనచేసి నిరంజనుడవై నిర్వాణమునుపొంది సకలామల శాంతవృత్తి కలవాడవగుము. ఎయ్యది దృశ్యమానమగు చున్నదో, అదియంతయు లేనిదేయని భావించుము. గగనతలములో ఏ విధంగా గంధర్వనగరము కనిపించుచున్నదో, మరుభూములలో జలము ఏ విధముగా కనిపించుచున్నదో, అదే విధముగా ఈ దృశ్యమాన జగత్తు సర్వమును భ్రాంతియే యగును, మనస్సుతోగూడ ఆరు ఇంద్రియములకు అతీతుడవై ఓ మునీ! తన్మయుడవగుము, అవినాశియు, చిదాకాశ మును, సర్వాత్మకమును అఖండమును అనంతమును, అశేషమును అగు పరమాత్మయే నేను అని భావనచేయుము. చిత్తము భావనారహితమై క్షీణించినప్పుడు, స్వస్వరూపమననుభవించగలవు. చిత్తము లయించినప్పుడు ఆత్మదర్శన మగును, ఇట్టి పరమదృష్టి దేహమున్నను లేకున్నను సమానముగానుండును.

మం॥శ్లో॥ ముక్తయో సంభవత్యేవ తుర్యాతీతపరాభిధా, వ్యుత్థితస్య భవత్యేషా సమాధిస్థస్య
చావఘు, జ్ఞస్య కేవలమజ్ఞస్య న భవత్యేవ బోధజా, అనానన్ద సమానన్ద ముగ్ధ ముగ్ధ ముఖ
ద్యుతిః, చిరకాలపరిక్షీణ మననాదిపరిభ్రమః, పదమాసాద్యతే పుణ్యం ప్రజ్ఞయా నైకయా
యదా, ఇమం గుణసమాహార మనాత్మత్వేన పశ్యతః, అంతశ్శీతలయా యాఽసౌ
సమాధి రితి కథ్యతే, అవాసనగ్ం స్థిరం ప్రోక్తం మనో ధ్యానం తదేవచ, తదేవ కేవలీ
భావగ్ం శాంతతైవచ తత్పతా, తనువాసన మత్యుచ్చైః పదాయోద్యతముచ్యతే, అవా
సనం మనోవక్త్రిపదం తస్మా దవాప్యతే, ఘనవాసన మేతత్తుచేతః కర్తృత్వభావనమ్,
సర్వదుఃఖప్రదం తస్మాద్వాసనాం తనుతాం నయేత్, చేతసా సంపరిత్యజ్య సర్వభావాత్మ
భావనామ్, సర్వమాకాశతా మేతి నిత్య మంత ర్ముఖ స్థితేః, యథా విపణగా లోకా
విహరంతోఽవ్యసత్పమాః, అసంబంధా స్తథా జ్ఞస్య గ్రామోఽపి విపినోపమః [౮]

తా:- ముక్తులకుకూడ తుర్యాతీత, పర అను పేరు సంభవించునుకదా. వ్యుత్థితునికి, సమాధిస్థునికి ఈ పేరు కల్గును. తెలిసినవానికి - కేవలము తెలియనివానికి బోధవలన పుట్టునట్టిదికలుగదు. అనేక రూపములైన ప్రజ్ఞచే, చిరకాలమునకు క్షీణించిన మననాది భ్రమకలవాడై పుణ్యమైన పదమును పొందును, ఈ గుణసముదాయమును అనాత్మగా చూచువానికి అంతఃశీతలమైనవి సమాధి అనబడును. (పూర్వ) వాసనలేనిది స్థిరమైన మనస్సు ధ్యానముచేయ గలదు. అదే కేవలముగానుండుట భావశాంతత. తను వాసన ఉన్నతపదమునకు ఉద్యుక్తమైనదిగా చెప్పబడును. దాని

వలన మనోవృత్తిములు అవాసనములగును. ఎక్కువ (పూర్వజన్మ) వాసనకల్గినపుడు చిత్తమునకు కర్తృత్వభావన యుండును. అది దుఃఖప్రదముకాన ఆ వాసనను తగ్గించవలెను. సర్వభావములందు నాత్మభావనను చిత్తముచే వదలి, అంతర్ముఖస్థితివలన అకాశత్వమును పొందును. లోకులేరీతిగా వీధిలో తిరుగుచున్నను లేనివారిలో లెక్కయే. (అసత్యములో) అట్లే అసంబంధమువలన, పండితునికి గ్రామముకూడ అడవివంటిదే.

మం.శ్లో॥అంతర్ముఖతయా నిత్యగ్ం సుప్తో బుద్ధో వ్రజన్ పఠన్, పురం జనపదం గ్రామ మరణ్య మివ పశ్యతి, అంత శ్శీతళతాయాంతు లబ్ధాయాం శీతళం జగత్, అంత స్తృష్ణో పతప్తానాం దావదాహమయం జగత్, భవత్యఖిలజంతూనాం యదంత స్తద్బహిః స్థితమ్, యస్త్వాత్మ రతి రేవాంతః కుర్వ న్కర్మేంద్రియైః క్రియాః, నవశో హర్ష శోకాభ్యాగ్ం స సమాహిత ఉచ్యతే, ఆత్మవత్సర్వభూతాని పరద్రవ్యాణి లోష్టవత్, స్వభావాదేవ, న భయాద్యః పశ్యతి స పశ్యతి, అద్వైతమ్పృతి రాయాతు కల్పాంతాని యేనవా, నాసౌ కళంక మాప్నోతి హేమపంకగతం యథా, కోఽహం కథ మిదం కింవా కథం మరణ జన్మనీ, విచారయాంతరేవే త్థం మహ త్తత్ఫల మేష్యసి, విచారేణ పరిజ్ఞాత స్వభావస్య సత స్తవ, మనఃస్వరూప ముత్సృజ్య శమ మేష్యతి విజ్వరమ్, విజ్వరత్వం గతం చేతస్తవ సంసార వృత్తిషు, న నిమజ్జతి తద్బ్రహ్మన్ గోష్పదే ష్వివ వారణః, కృపణం తు మనో బ్రహ్మన్ గోష్పదేఽపి నిమజ్జతి [6]

తా:- అంతర్ముఖుడగుటవలన నిత్యము నిద్రించుచున్నా, మేల్కొనియున్నా. నడచుచున్నా, పఠించుచున్నా, పురమును, పల్లెను, గ్రామమును, దేనినైనా అరణ్యమువలె చూచును. అంతశ్శీతలత్వము లభించినచో జగత్తంతయు శీతలమగును. అంతస్తృష్ణతో తపింపచేయబడినవారికి జగత్తంతయు దావాగ్ని సదృశముగానుండును. అఖిల ప్రాణులకును లోపల ఎట్లుండునో బయటకూడ అట్లే ఉండును. కర్మేంద్రియములతో కర్మలను అంతట చేయుచు, ఆత్మయందే రతి (ప్రీతి) కలవాడై, హర్షశోకములకు వశముగాకయుండువాడు సమాహితుడనబడును. సర్వ భూతములను తనవలెను, పరద్రవ్యములను మట్టివలెను, భయముచేగాక, స్వభావముచేతనే యెవడు చూచునో వాడు చూచుచున్న వాడు. ఎన్ని కల్పాంతములైనా అద్వైతమ్పృతిని పొందువాడు బురదలోపడిన బంగారమువలె కళంకమును పొందదు. నేనెవరను? ఇదెట్లు జరిగినది? ఇదేమిటి? మరణజన్మ లెట్లు జరుగుచున్నవి? అని నీలో నీవే విచారించు కొనుము. దానికి గొప్ప ఫలమును పొందుదువు. విచారణతో స్వభావము తెలిసిన, పండితుడవైన నీకు మనస్సు స్వరూపమువదలి, దోషరహితమై శాంతినిపొందును. దోషరాహిత్యమును పొందిన మనస్సు, ఓ మహామునీ! గోవు కాలు వేసిన ఆనవాళ్ళలో ఏనుగు పాదము ఇమడనట్లుగా, సంసార వృత్తులందు నిమగ్నముకాదు. సంకుచితమైన మనస్సు గోష్పదమందును ఇముడును.

మం.శ్లో॥ కార్యే గోష్పదతోయేఽపి విశీర్ణో మశకో యథా, యావద్యావన్ముని శ్రేష్ఠ స్వయం సంత్యజ్యతేఽఖిలమ్, తావత్తావత్పరో లోకః పరమాత్మైవ శిష్యతే, యావత్సర్వం న సంత్యక్తం తావదాత్మా నలభ్యతే, సర్వవస్తు పరిత్యాగే శేష ఆత్మేతి కథ్యతే, ఆత్మావలోకనార్థం తు తస్మాత్సర్వం పరిత్యజేత్, సర్వం సంత్యజ్య దూరేణ యచ్ఛిష్టం తన్మయో భవ, సర్వం కించి దిదం దృశ్యం దృశ్యతే చే జ్జగద్గతమ్, చిన్నిష్పందాంశమాత్రం తన్నాన్యత్కించన శాశ్వతమ్, సమాహితా నిత్యతృప్తా యథా భూతాఽర్థదర్శినీ, బ్రహ్మన్ సమాధిశబ్దేన పరా ప్రజ్ఞోచ్యతే బుధైః, అక్షుబ్ధాః నిరహంకారా ద్వంద్వే ష్వననుపాతినీ, ప్రోక్తా సమా శబ్దేన మేరోః స్థిరతరా స్థితిః, నిశ్చితా విగతా భీష్టా హేయోపాదేయవర్జితా, బ్రహ్మన్ సమాధి శబ్దేన పరిపూర్ణా మనో గతిః కేవలం చిత్ ప్రకాశాగ్ంశ కల్పితా స్థిరతాం గతా [7]

తా:- కార్యమయిన గోష్పద తోయమందు మూగిన దోమలవలె, స్వయముగా ఎప్పటికి సర్వమును విడుచునో, అంతలో పరలోకము పరమాత్మ మాత్రమే శేషించును. సర్వమును విడువనంతవరకు ఆత్మలభించదు. అన్ని వస్తువులను పరిత్యాగము చేయగా ఆత్మయే శేషించును. ఆత్మ దర్శనమునకై సర్వమును విడువవలెను. అంతను దూరముగా వదలిన తరువాత ఏది మిగులునో, నీవు తన్మయుడవగుము. ఏ కొంచెమైన దృశ్యమైనదేదున్నదో, అదంతయు జగత్తులోనిదే. బ్రహ్మ చిత్తు (జ్ఞానరూపము) స్పందనలేని (నిశ్చలమైన) అంశమాత్రమే. దానికన్న భిన్నమైనదేదియు శాశ్వతముకాదు. హే బ్రహ్మన్! నిత్య తృప్తికలది, ఉన్న విషయము ఉన్నట్లుగా చూచునది, సమాహితమైనది, అయిన పరాప్రజ్ఞ సమాధి శబ్దముచే చెప్పబడును. క్షోభించనిది, అహంకారము లేనిది, ద్వంద్వములందు చలించనిది, మేరువుకన్న స్థిరమైన స్థితి సమాధి అనబడును. నిశ్చితమైనది, అభీష్టములేనిది, హేయము, ఉపాదేయములేనిది, పరిపూర్ణమైన మనోగతి సమాధి అనబడును. కేవల చిత్ ప్రకాశముయొక్క అంశచే కల్పించబడిన, స్థిరత్వము పొందిన.

మం.శ్లో॥ తుర్యాసా ప్రాప్యతే దృష్టిర్మహద్భి ర్వేదవిత్తమైః, అదూరగతసాదృశ్యా సుషుప్తిస్థో ఽపిలక్ష్యతే, మనోహంకారవిలయే సర్వభావాంతరస్థితా, సముదేతి పరానందా యాతనుః పారమేశ్వరీ, మనసైవ మనశ్ఛిత్వా సా స్వయం లభ్యతే గతిః, తదనువిషయ వాసనా వినాశం తదను చిత్తః పరమస్ఫుట ప్రకాశః, తదనుచ సమతావశాత్స్వరూపే పరిణమనం మహతా మచింత్యరూపమ్, అఖిల మిద మనంత మాత్మతత్త్వం దృఢపరిణామిని చేతసి స్థితోఽంతః, బహిరుపశమితే చరాచరాత్మా త్వయమనుభూయత ఏవ దేవ దేవః అసక్తం నిశ్చలం చిత్తం యుక్తగ్ం సంసార్యపి స్ఫుటమ్, సక్తం తం దీర్ఘతపసా యుక్త మప్యతి బద్ధవత్, అంతస్సంసక్తి నిర్ముక్తో జీవో మధురవృత్తిమాన్, బహిః కుర్వ న్నకుర్వన్వా కర్తా భోక్తా నహి క్వచి దితి [8]

తా:- తుర్యాదృష్టి వేదవిత్తములైన మహాత్ములచే పొందబడును. దగ్గరలోనున్న సాదృశ్యముకల సుషుప్తి కూడ తెలియబడును. మనస్సు - అహంకారముపోగా, సర్వభావాంతరములందున్న, పరానందరూపమైన, పరమేశ్వర సంబంధమైన రూపము ఉదయించును. మనస్సుతోనే మనస్సును ఛేదించి, అది స్వయముగా పొందబడును. తర్వాత విషయవాసనలు నశించుట, తరువాత చిత్తుయొక్క స్పష్టమైన ప్రకాశము. తర్వాత సమత్వమువలన స్వరూపమున పరిణమించుట, మహాత్ముల చింతింపరానిరూపము. అనంతమైన యీ ఆత్మతత్త్వము దృఢపరిణామముకల చిత్తమందు లోపల ఉండును. బహిః ప్రదేశమున ఉపశాంతిపొందగా చరాచరస్వరూపుడైన దేవదేవుడు అనుభవించబడును. అసక్తము నిశ్చలము, అయిన చిత్తమును సంసారియైనను స్వాధీనముచేసికోవలెను. దీర్ఘతపస్సుచే సక్తమైనదానిని అతిబద్ధమువలె యుక్తముచేయవలెను. అంత స్సంబంధములేనివాడు మధురవృత్తికల జీవుడు బయట (పైకి) చేయుచున్నను, చేయకున్నను ఎప్పుడును కర్తయు భోక్తయునుకాడు.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥నిదాఘః సంగః కీదృశ ఇత్యుక్తః కశ్చ బంధాయ దేహినామ్, కశ్చ మోక్షాయ కథిత కథం త్వేష చికిత్స్యతే, దేహ దేహి విభాగేన పరిత్యాగేన భావనా, దేహమాత్రేహి విశ్వాస స్సంగో బంధాయ కల్పతే, సర్వ మాత్మేద మత్రాహం కిం వాంఛామి త్యజామి కిమ్, ఇత్యసంగస్థితిం విద్ధి జీవన్ముక్తతనుస్థితామ్, నాహ మస్మి నచాన్యోఽస్మి నచాయం నచనేతరః, సోఽసంగ ఇతి సంప్రోక్తో బ్రహ్మాస్మి త్యేవ సర్వదా, నాభినందతి నైష్కర్మ్యం నకర్మస్వనుషజ్యతే, సుసమో యః పరిత్యాగీ సోఽసంసక్త ఇతి స్మృతః. సర్వకర్మఫలాదీనాం మనసైన న కర్మదా, నిపుణో యః పరిత్యాగీ సోఽసంసక్త ఇతి స్మృతః. అసంకల్పేన సకలాచేష్టా నానా విజృంభితాః, చికిత్సితా భవంతీహ శ్రేయస్సంపాదయంతిహి, వ సక్త మిహచేష్టాసు న చింతాసు నవస్తుషు నగమాగమచేష్టాసు న కాలకలనాసు చ, కేవలం చితి విశ్రమ్య కించి చ్చైత్యావలంబ్యపి, సర్వత్ర నీరసమిహ తిష్ఠత్యాత్మరసం మనః [1]

తా:- నిదాఘుడడిగెను. సంగమెట్టిదని చెప్పబడినది? దేహధారులకు బంధము కొరకయ్యేదిదేది? మోక్షము కొరకేది? ఇది ఎట్లు బాగుచేయబడును? ఋభుమహర్షి సమాధానము చెప్పుచున్నారు - దేహ దేహి విభాగముచేతను, పరిత్యాగముచేతను భావించుట; దేహమాత్రమందు విశ్వాసము, సంగము, బంధమునకగును. సర్వము ఆత్మస్వరూపమే. ఈ ప్రపంచమున నేను దేనిని కోరను? దేనిని వదలను, అని జీవన్ముక్త తనువునందున్నది. అసంగస్థితినిగా తెలిసికొమ్ము. నేనులేను ఇతరుడనుకాను, ఇతడు నేనుకాదు, ఇతరుడనుకాను, బ్రహ్మనైతినని ఎల్లప్పుడు భావించుట అసంగమనబడును. అతడు కర్మలేకుండుటను అభినందించడు. కర్మలయందు లగ్నమైయుండడు. సముడై, పరిత్యాగముకలిగియున్నవాడే

అసంసక్తుడనబడును, సర్వకర్మఫలాదులను మనసా విడిచినవాడు, కర్మచేకాదు, కర్మచేయును, కర్మఫలము నాశించక పోవుటయేకాక వదలును. అట్టి పరిత్యాగియైన నేర్పరి అసంసక్తుడనబడును. అనేక విధములుగా విజృంభించిన సకల చేష్టలను అసంకల్పముతో చికిత్సములగును, శ్రేయస్సును కల్గజేయును. ఈ చేష్టలందుగాని, చింతలందుగాని, వస్తువులందుగాని, గమాగమములందుగాని, కాలకలనములందుగాని సక్తముకారాదు. కేవలము చిత్తునందు విశ్రమించి, కొద్దిగా చైతన్యము నవలంబించియున్నను, ఆత్మరసము నెరిగిన (ఆత్మరుచిమరిగిన) మనస్సు తదతిరిక్తమైన అంతటను నీరసముగా (రుచిలేక) ఉండును.

మం.శ్లో॥వ్యవహార మిదగ్ం సర్వం మాకరోతు కరోతు వా, అకుర్వ న్నాపి కుర్వన్నా జీవ స్స్వాత్మ రతిక్రియః. అథవా తమపి త్యక్త్వా చైత్యాగ్ం సగ్ంశాంత చిద్ఘనః, జీవ స్తిష్ఠతి సగ్ంశాంతో జ్వలన్మణిరివాత్మని, చిత్తే చైత్యదశాహీనే యా స్థితిః క్షీణచేతసామ్, సోచ్యతే శాంతకలనా జాగ్రత్యేవ సుషుప్తతా, ఏషా నిదాఘ సౌషుప్తి స్థితిరభ్యాస యోగతః, ప్రౌఢాసతీ తురీయేతి కథితా తత్త్వకోవిదైః, అస్యాం తురీయావస్థాయాగ్ం స్థితిం ప్రాప్యాఽవినాశినీమ్, ఆనందైకాంతశీలత్వా దనానంద పదంగతః, అనానందమహానంద కాలాతీత స్తతోఽపిహి, ముక్త ఇత్యుచ్యతే యోగీ తుర్యాతీతపదం గతః పరిగళిత సమస్త జన్మపాశ స్సకలవిలీనతమో మయాభిమానః పరమరసమయః పరాత్మసక్తో, జలగత సైంధవఖండవన్మహాత్మా జడాజడదృశోర్మధ్యే యత్తత్త్వం పారమార్థికమ్, అనుభూతిమయం తస్మాత్సారం బ్రహ్మేతి కథ్యతే[2]

తా:- ఈ సర్వవ్యవహారమును చేయుగాక, మానుగాక, చేయుచుగాని, చేయకగాని, జీవుడు తన ఆత్మయందు ఇష్టముకలవాడై యుండవలెను. లేదా అదిన్ని వదలిపెట్టి, శాంతమైన చిత్తే ఘనముగా కలవాడై, ప్రకాశించు మణివలె ఆత్మయందు శాంతుడై జీవుడుండును. చిత్తము చైత్యదశాహీనముకాగా మనస్సు క్షీణించినవారికే స్థితి యున్నదో, శాంతముగానుండు అదక జాగ్రదవస్థలో సుషుప్తివంటిది. ఓ నిదాఘా! ఈ సౌషుప్తిస్థితి అభ్యాసమువలన కల్గును. క్రమముగా ప్రౌఢమై తత్త్వవేత్తలచే తురీయస్థితియని చెప్పబడును. ఈ తురీయావస్థలో వినాశములేని, స్థితిని పొంది, కేవలము ఆనందశీలుడుగా నున్నందున అనానంద పదవినిపొందును. అనానందుడు, మహానందుడు, కాలాతీతుడు, ముక్తుడు- అని తురీయాతీతపదవిని పొందినవాడు చెప్పబడును. సమస్త జన్మపాశములుపోయి, సమస్తమైన తమోమయమైన అభిమానము విలీనమై, పరమాత్మాసక్తుడై పరమమైన రసమయుడై నీటిలోవేసిన లవణమువలె బ్రహ్మలో కలిసిపోవును. జడ-అజడ దృష్టులమధ్యన పారమార్థికమైన ఏ తత్త్వమున్నదో అనుభూతిమయమైన దాని నుండి సారమైనదే బ్రహ్మ అని చెప్పబడును.

మం.శ్లో॥దృశ్యసంవలితో బంధ స్తన్ముక్తౌ ముక్తి రుచ్యతే, ద్రవ్యదర్శనసంబంధే యాను భూతిరనామయా, తామవష్టభ్య తిష్ఠత్వగ్ం సౌషుప్తిం భజతే స్థితిః, సైవతుర్యత్వ

మాప్నోతి తస్యాం దృష్టిగ్ం స్థిరాం కురు, ఆత్మా స్థూలో నచైవాణు ర్న ప్రత్యక్షో నచేతరః, నచేతనో నచ జడో నచైవాసన్న సన్మయః, నాహం నాన్యో నచైవైకో నచానేకోఽ ద్వయోఽవ్యయః యదిదం దృశ్యతాం ప్రాప్తం మనస్సర్వేంద్రియాస్పదమ్, దృశ్య దర్శన సంబంధే యత్సుఖం పారమార్థికమ్, తదతీతం పదం యస్మా త్తన్న కించి దివైవ తత్, న మోక్షోనభసః పృష్ఠే న పాతాళే న భూతలే, సర్వాశాసంక్షయే చేతః క్షయో మోక్ష ఇతీష్యతే. మోక్షో మేఽస్త్వితి చింతాంతర్జాతాచే దుత్థితం మనః, మననోత్థే మన స్యేష బంధ స్సాగ్ం సారికో దృఢః[3]

తా:- దృశ్యముతో కూడినది బంధము. దానినుండి ముక్తికల్గిన ముక్తివచ్చును. దృశ్య - దర్శన సంబంధ మున అనామయమైన ఏ అనుభూతియున్నదో ఆ సౌమప్తిని స్తంభింపజేసి, నీవు ఉండుము. అప్పుడేస్థితి కల్గునో అదే తుర్యత్వమును పొందును. దానియందు దృష్టిని స్థిరముగాచేయుము. ఆత్మ స్థూలముకాదు, అణువుకాదు, ప్రత్యక్షముకాదు, ఇతరమునుకాదు; చేతనుడుకాదు, జడుడుకాదు, ఆసన్న సన్మయుడునుకాదు. నేనుకాదు, అన్యుడుకాను, ఏకుడనుకాను, అనేకుడనుకాను, అద్వయుడను, అవ్యయుడను, సర్వేంద్రియములకు స్థానమైన మనస్సు దృశ్యత్వమును పొందినది. దృశ్య - దర్శన సంబంధమున పారమార్థిక సుఖమేది ఉన్నదో ఆ అతీతమైనపదము దేనివలన కల్గునో అది ఇక్కడనే ఉన్నది. మోక్షము ఆకాశము పై భాగమునలేదు, పాతాళమునలేదు. భూమిమీదలేదు, అన్ని ఆశలు క్షయము పొందగా, చిత్తము క్షయమగును. అదే మోక్షమనబడును. నాకు మోక్షము కావలెనను చింతలోపల పుట్టినచో మనస్సు బయల్దేరును. మనస్సు మననమునకై బయల్దేరిన - ఇదే సాంసారికమైన దృఢమైన బంధము.

మం,శ్లో॥ఆత్మ వ్యతీతే సర్వస్మా త్సర్వరూపేఽథవా తతే, కోబంధః కస్యవా మోక్షో నిర్మూలం మననం కురు, అధ్యాత్మరతిరశ్రాంతః పూర్ణపావనమానసః, ప్రాప్తానుత్తమవిశ్రాంతి ర్న కించిదిహ వాంఛతి, సర్వాధిష్ఠానసన్మాత్రే నిర్వికల్పే చిదాత్మని, యో జీవగతస్నేహ స్సజీవన్ముక్త ఉచ్యతే, నాపేక్షతే భవిష్యచ్చ వర్తమానే న తిష్ఠతి, నసంస్మర త్యతీతంచ సర్వమేవ కరోతిచ, అనుబంధపరే జంతావసగ్ంసర్గమనాస్పదా, భక్తే భక్తసమాచార శ్శఠే శఠఇవ స్థితః, బాలో బాలేషు వృద్ధేషు వృద్ధో ధీరేషు ధైర్యవాన్, యువా యౌవన వృత్తేషు దుఃఖితేషు సుదుఃఖధీః, ధీరధీ రుదితానందః పేశలః పుణ్యకీర్తనః, ప్రాజ్ఞః ప్రసన్నమధురో దైన్యా దవగతాశయః, అభ్యాసేన పరిస్పందే ప్రాణానాం క్షయమాగతే, మనః ప్రశమ మాయాతి నిర్వాణ మవశిష్యతే, యతో వాచో నివర్తంతే వికల్పకల

నాన్వితాః, వికల్పసంక్షయాజ్జంతోః పదం తదవశిష్యతే, అనాద్యంతావభాసాత్మా పరమాత్మేహ విద్యతే, ఇత్యేత న్నిశ్చయం స్ఫారం సమ్యజ్జ్ఞానం విదు ర్బుధాః[4]

తా:- ఆత్మ అన్నిండికి అతీతమైనది, సర్వరూపమైనది. వ్యాపించియున్నది. ఇక బంధమేమిది? మోక్షమేమిది? నిర్మూలమైన మననముచేయుము. అధ్యాత్మరతియందే విశ్రమించువాడు, సంపూర్ణముగా పవిత్రమైన మనస్సు కలవాడు, మహోత్తమ విశ్రాంతిని పొందినవాడు, ఇక్కడ దేనిని కోరడు. సర్వమునకు అధిష్ఠానమైన సన్మాత్రకలది, నిర్వికల్పమైన, చిదాత్మయందు ఏ జీవుడు స్నేహము కల్గియుండునో వాడు జీవన్ముక్తుడనబడును. భవిష్యత్తును, కోరడు. వర్తమానమున ఉండడు, జరిగినదానిని స్మరించడు, సర్వమును చేయుచునేయుండును. ప్రాణి అనుబంధము కల్గియుండగా సంసర్గములేని మనస్సుకలవాడు, భక్తునియందు భక్తసమాదారముకలవాడు, కఠుడువలెనుండువాడు, బాలురయందు బాలుడు, వృద్ధులయందు వృద్ధుడు, ధీరులయందు ధైర్యవంతుడు, యువకులందు యువకుడు, దుఃఖితులందు, దుఃఖితుడు, ధైర్యముకల బుద్ధికలవాడు, ఆనందముకలవాడు, మృదువు, పుణ్యకీర్తనుడు, ప్రాజ్ఞుడు, ప్రసన్నుడు మధురుడు దైన్యముకల మనస్సుకలవాడుగా నుండును. అభ్యాసముచే స్పందముకల్గగా, ప్రాణములయొక్క క్షయమురాగా, మనస్సు ప్రశాంతిని పొందును. నిర్వాణము (మోక్షము) మిగులును. వికల్పకలనముతోకూడినవారు వాగతీతులుగా నుండును. ప్రాణికి వికల్పము క్షయమైనందున ఆ పదవి మిగులును. ఆద్యంతావభాసములులేని ఆత్మకల పరమాత్మ ఇక్కడ ఉన్నది అను గట్టినిశ్చయమును సమ్యక్జ్ఞానమని పండితులెరుగుదురు.

మం.శ్లో॥యథా భూతాత్మదర్శిత్వ మేతావద్భువనత్రయే, యదాత్మైవ జగత్సర్వమితి నిశ్చిత్య పూర్ణతా, సర్వమాత్మైవ కౌ దృష్టౌ భావాభావౌ క్వవాస్థితౌ, క్వబంధ మోక్షకలనే బ్రహ్మైవేదం విజృంభతే, సర్వ మేకం పరం వ్యోమ కోమోక్షః కస్య బంధతా, బ్రహ్మేదం బృంహితాకారం బృహత్ బృహదివ స్థితమ్, దూరా దస్తమిత ద్విత్వం భవాత్మై వత్వ మాత్మనా, సమ్యగాలోకితే రూపే కాష్ఠపాషాణవాససామ్, మనాగపి నభేదోఽస్తి క్వాసి సంకల్పనోన్ముఖః, ఆదావంతే చ సగ్ంశాంతస్వరూప మవినాశి యత్, వస్తూనా మాత్మన శ్చైత త్తన్మయో భవ సర్వదా, ద్వైతాద్వైతసముద్భూదై ర్జరామరణవిభ్రమైః,స్ఫురత్యాత్మభిరాత్మైవ సిద్ధేరబ్ధీవ వీచిభిః, ఆపత్కరంజ పరశుం పరాయా నిర్వృతేః పదమ్, శుద్ధ మాత్మాన మాలింగ్య నిత్య మంతఃస్థయా ధియా, యః స్థిత స్తం క ఆత్మేహ భోగభాగ యితుం క్షమః, కృతస్ఫారవిచారస్య మనోభోగాదయోఽరయః, మనాగపి నభిందంతి శైలం మందానిలా ఇవ, నానాత్వ మస్తి కలనాసు నవస్తుతోఽంతర్నానావిధాసు సరసీవ జలాదినాన్యత్, ఇత్యేకనిశ్చయమయః పురుషో విముక్త ఇత్యుచ్యతే సమవలోకిత సమ్యగర్థ ఇతి[౫]

తా:- ఈ భువనత్రయమందును పూర్వమున్నట్లుగా ఉన్న (యథాభూత) ఆత్మను చూచుటయే - జరుగుచున్నది. సర్వజగత్తున్ను - ఆత్మయే అని నిశ్చయించి, పూర్ణత్వమున్నపుడు సర్వము ఆత్మయే. చూడబడినవారెవరు? భావాభావములెక్కడ ఉన్నవి? బంధము. మోక్షము ఎక్కడ ఉన్నవి? ఈ బ్రహ్మయే విజృంభించియున్నది. సర్వము ఒకే పరమమైన ఆకాశము. మోక్షమేది? బంధమెవనికి? వ్యాపించియున్న ఆకారముకలది బ్రహ్మ. బాగా పెద్దదిగా ఉన్నది. దూరముగా నశించిన ద్వైతముకలవాడవై నీవు నీ ఆత్మచే ఆత్మవే అగుము. బాగా రూపమునుచూచి, ఆలోచించిన కర్రకు రాతికి, బట్టకు కొంచెమైనా భేదము కన్పడదు. సంకల్పించుటకెందుకున్ముఖుడవగుదువు? ఆదియందు, అంతమందు శాంతమైన స్వరూపముకలిగినవై, వినాశములేనిదేదో, వస్తువులకు - ఆత్మకును ఇదే ఉన్నది. నీవు ఎల్లపుడును తన్మయుడవగుము. ద్వైతాద్వైతములతో పుట్టిన జర, మరణముల విలాసములతో, ఆత్మయే, తరంగములతో సముద్రమువలె ఆత్మలతో ప్రకాశించుచున్నది. ఆపత్తులనెడి పొదలకు పరశువువలె పోగొట్టునట్టి, గొప్ప సుఖమునకు స్థానమైన, శుద్ధమైన ఆత్మను, ఎవరు అంతస్థమైన బుద్ధితో, నిత్యము ఆలింగనముచేసికొనియుందురో వానిని ఏ ఆత్మ భోగభాక్కును చేయగలదు? బాగుగా విచారణచేసినవానికి, మనస్సు భోగము మొదలైన శత్రువులు, కొండను పిల్లగాలివలె, కొద్దిగాకూడ భేదించలేవు. భావనలో నానాత్వమేకాని, వస్తుతః (నిజానికి) లేదు. సరస్సులో ఎన్నో నీళ్ళు కలియునుకాక, నీటిలో భేదమున్నదా? అను ఒకే నిశ్చయముకల పురుషుడు విముక్తుడనబడును. అతడు బాగుగా తెలియబడిన తత్త్వముకలవాడు.

తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥ విదేహముక్తేః కిం రూపం తద్వాన్ కోవా మహామునిః, కంయోగం సముపాస్థాయ
ప్రాప్తవా న్పరమం పదమ్, సుమేరో ర్వసుధా పీఠే మాండవ్యో నామ వై మునిః,
కౌండిన్యా త్తత్త్వ మాస్థాయ జీవన్ముక్తో భవత్యసౌ, జీవన్ముక్తిదశాం ప్రాప్య కదాచి
ద్బ్రహ్మవిత్తమః, సర్వేంద్రియాణి సంహర్తుం మనశ్చక్రే మహామునిః, బద్ధపద్మాసన స్తిష్ఠ
న్నర్ధోన్మీలితలోచనః బాహ్యానాభ్యంతరాంశ్చైవ స్పర్శాన్ పరిహరం చ్ఛనైః, తతః
స్వమనసః స్థైర్యం మనసా విగతైనసా, అహోను చంచల మిదం ప్రత్యాహృత మపి
స్ఫుటమ్, పటాద్ఘట ముపాయాతి ఘటాచ్ఛకట ముత్కటమ్ [1]

తా:- విదేహముక్తియొక్క రూపమేమి? ఏ మహాముని ఆముక్తికలవాడు? ఏ యోగమును ఆశ్రయించి, పరమపదమును పొందెను? అని ప్రశ్నించగా ఋభుమహర్షి చెప్పుచున్నాడు. మేరుపర్వతముయొక్క భూమి పీఠమున మాండవ్యుడనుముని, కౌండిన్యమునినుండి తత్త్వమునుపొంది జీవన్ముక్తుడయ్యెను. ఆ బ్రహ్మవేత్త ఒకప్పుడు జీవన్ముక్తిదశను పొందిన తర్వాత, ఇంద్రియములన్నింటిని ఉపసంహరించుటకు తలచెను. పద్మాసనమువేసికొని

కూర్చుండి నేత్రములను సగముమూసికొని, బాహ్యస్పర్శలను, అభ్యంతరస్పర్శలను మెల్లగా పరిహరించుచు, అంతట తన మనస్సుయొక్క స్థైర్యమును పాపములేని తన మనస్సుతో - ఆహా! ఏమి చంచలమైనదీ మనస్సు. బాగా ప్రత్యాహరించినను, పటమునుండి ఘటమువరకు. ఘటమునుండి శకటమునకు పరువులెత్తుచున్నదే.

మం.శ్లో॥ చిత్తమర్థేషు చరతి పాదపేష్వివ మర్కటః, పంచద్వారాణి మనసా చక్షురాదీ న్యమూన్యలమ్, బుద్ధీంద్రియాభిధానాని తాన్యేవాలోకయామ్యహమ్, హ తేంద్రియగణా యూయం త్యజతా కులతాం శనైః, చిదాత్మా భగవాం త్సర్వ సాక్షిత్వేన స్థితోఽస్మ్యహమ్, తేనాత్మనా బహుజ్ఞేన నిర్జ్ఞాతా శ్చక్షురా దయః, పరినిర్వామి శాంతోఽస్మి దిష్ట్యాస్మి విగతజ్వరః, స్వాత్మన్యేవావతిష్ఠేఽహం తుర్యరూపపదేఽనిశమ్, అంతరేవ శశామాస్య క్రమేణ ప్రాణసంతతిః, జ్వాలాజాలపరిస్పందో దగ్ధేంధన ఇవానలః, ఉదితోఽస్తంగతఇవ హ్యస్తంగత ఇవోదితః, సమ స్సమరసాభాస స్తిష్ఠామి స్వచ్ఛతాం గతః, ప్రబుద్ధోఽపి సుషుప్తిస్థ స్సుషుప్తిస్థః ప్రబుద్ధవాన్, తుర్యమాలంబ్య కాయాంత స్తిష్ఠామి స్తంభితస్థితిః, సబాహ్యాభ్యంతరా న్భావాన్ స్థూలాన్ సూక్ష్మతరా నపి, త్రైలోక్యసంభవాం స్త్యక్త్వా సంకల్పైకవినిర్మితాన్, సహ ప్రణవ పర్యంతదీర్ఘనిస్వనతంతునా, జహావింద్రియ తన్మాత్ర జాలం ఖగ ఇవానిలః, తతోఽఙ్గసంవిదం స్వచ్ఛాం ప్రతిభాసముపాగతామ్, సద్యోజాతశిశుజ్ఞానం ప్రాప్తవాన్ మునిపుంగవః [2]

తా:- చిత్తము విషయములందు, చెట్లమీదికి కోతివలె దుముకుచున్నది. మనస్సుచే చక్షురాది పంచద్వారములను, బుద్ధీంద్రియములనబడువానిని మాత్రమే చూచెదను. ఓపాడు ఇంద్రియగణములారా! మెల్లగా వ్యాకులత్వమును వదలుడు. నేను భగవంతుడైన చిదాత్మను, సర్వసాక్షిగా ఉందును. బహుజ్ఞుడగు ఆ ఆత్మచే చక్షురాదీంద్రియములు బాగుగా తెలియబడినవి. సుఖముగా ఉన్నాను. శాంతుడనైతిని. అదృష్టవశమున జ్వరములేనివాడను, తుర్యరూపపదమున స్వాత్మయందే నేనెల్లపుడునుందును. అతనియొక్క ప్రాణాదివాయు సముదాయములోపలనే శమించినది. జ్వాలాజాలముతో మండెడి అగ్ని, కట్టెలు తగులబడగనే ఆరిపోయినట్లయినది. ఉదితుడై అస్తమించినట్లుగాను, అస్తంగతుడై ఉదితునివలెను, సముడై సమరసాభాసుడై స్వచ్ఛత్వమునుపొంది ఉన్నాను. మేల్కొనియుండియు సుషుప్తిలోనున్నవాడనై, నిద్రించుచును మేల్కొనియున్నాడను. తుర్యావస్థను అవలంబించి, స్తంభించిన స్థితికలవాడనై శరీరాంతుడనై ఉందును. బాహ్యాభ్యంతరములైన స్థూలమైన, సూక్ష్మమైన, భావములను, సంకల్పమున మాత్రమే కల్గిన, ముల్లోకములలో కల్గిన వానినివదలి, ప్రణవపర్యంతము దీర్ఘ నిస్వనమను తంతువుతో ఇంద్రియతన్మాత్ర సముదాయమును పక్షి గాలినివలె వదలెను. అంతట ఆ మునిశ్రేష్ఠుడు ప్రతిభవంన కల్గిన స్వచ్ఛమైన అంగజ్ఞానమును, అప్పుడే పుట్టిన శిశువుయొక్క జ్ఞానమును పొందెను.

మం.శ్లో॥ఇహౌ చిత్తం చైత్యదశాగ్ం స్పందశక్తి మివానిలః, చిత్స్వామాస్య మథాఽసాద్య సత్తా మాత్రాత్మకం తతః, సుషుప్తిపద మాలంబ్య తస్థౌ గంధ మివానిలః, సుషుప్తిస్థైర్య మాసాద్య తుర్యరూప ముపాయయౌ, నిరానందోఽపి సానంద స్సచ్చాసచ్చ బభూవ సః, తత స్తత్సంబభూవాసౌ యద్గిరామవ్యగోచరః, యచ్ఛూన్యవాదినాగ్ం శూన్యం బ్రహ్మ బ్రహ్మ విదాం చ యత్, విజ్ఞానమాత్రం విజ్ఞానవిదాం యదమలాత్మకమ్, పురుషస్సాంఖ్య దృష్టీనా మీశ్వరో యోగవాదినామ్, శివశ్శైవాగమస్థానాం కాలః కాలైక వాదినామ్, యత్సర్వశాస్త్రసిద్ధాంతం యత్సర్వహృదయానుగమ్, యత్సర్వగ్ం సర్వగం వస్తు యత్తత్త్వం తదసౌ స్థితః, యదనుత్తమ నిష్పందం దీపకం తేజసామపి, స్వానుభూత్యేక మానం చ య త్తత్త్వం తదసౌ స్థితః, యదేకం చాప్యనేకం చ సాంజనం చ నిరంజనమ్, యత్సర్వం చాప్యసర్వం చ యత్తత్త్వం తదసౌ స్థితః. అజ మమర మనాద్యమాద్య మేకం పద మమలగ్ం సకళం చ నిష్కళం చ, స్థిత ఇతి సతథా నభః స్వరూపా దపి విమల స్థితి రీశ్వరః క్షణేనేతి [3]

తా:- చిత్తము చైత్యదశను, వాయువు స్పందశక్తినివలె వదలెను. తర్వాత చిత్స్వామాన్యమునుపొంది, తర్వాత సత్తామాత్రాత్మకమునుపొంది, సుషుప్తిపదమునుపొంది, గంధమును పొందిన వాయువువలె ఉండెను. నిరానందుడయ్యు, సానందుడుగాను, సత్తుఅయియుండి అసత్తుగాను అయ్యెను. అంతట అతడు వాక్కులకందని స్థితినిపొందెను. శూన్య వాదుల శూన్యమును, బ్రహ్మవేత్తల బ్రహ్మము, విజ్ఞానవేత్తల విజ్ఞానము, సాంఖ్యుల పురుషుడు, యోగవాదుల ఈశ్వరుడు, శైవాగమస్థుల శివుడు, కాలైకవాదులకాలము, ఇంకను సర్వశాస్త్రసిద్ధాంతమేదున్నదో, సర్వహృదయముల ననుగమించినదేదో, సర్వవ్యాప్తియైనదేదో, ఆ తత్త్వమే అతడైనాడు. తేజస్సులకును దీపతమైన నిశ్చలమైన మహోత్తమమైన స్వానుభూతి మాత్రమే ప్రమాణముగాకల తత్త్వమేదో అదే అతడైనాడు. ఏది ఏకము, అనేకమో, సాంజనము - నిరంజనమో, సర్వము, అసర్వము ఆ తత్త్వమతడైనాడు. అజము, అమరము, అనాద్యము, ఆద్యము ఏకము, అమలము, సకళము, నిష్కళముగానున్నాడు. ఆ రీతిగా అతడు ఆకాశస్వరూపమునకన్న విమలమైన స్థితికల ఈశ్వరుడైనాడు క్షణములో.

చతుర్థోఽధ్యాయః

మం.శ్లో॥జీవన్ముక్తస్య కిం లక్ష్మ హ్యాకాశగమనాదికమ్, తథా చేన్మునిశార్దూల తత్ర నైవ ప్రల క్ష్యతే, అనాత్మవిదముక్తోఽపి నభోవిహరణాదికమ్, ద్రవ్య మంత్ర క్రియా కాల శక్త్యాప్నో

త్యేవ స ద్విజః, నాత్మజ్ఞస్యైషవిషయ ఆత్మజ్ఞో హ్యాత్మ మాత్రదృక్, ఆత్మనాత్మని సంతృప్తో నావిద్యా మనుధావతి, యే యే భావాః స్థితా లోకే తానవిద్యా మయా న్విదుః, త్యక్తావిద్యో మహాయోగి కథం తేషు నిమజ్జతి, యస్తు మూఢోఽల్పబుద్ధి ర్వా సిద్ధిజాలాని వాంఛతి, స సిద్ధిసాధనై ర్యోగై స్తాని సాధయతి క్రమాత్, ద్రవ్య మంత్ర క్రియా కాల యుక్త్యయ స్సాధుసిద్ధిదాః, పరమాత్మపదప్రాప్తౌ నోపకుర్వంతి కాశ్చన, యస్యేచ్ఛా విద్యతే కాచిత్ససిద్ధిగ్ం సాధయత్యహో, నిరిచ్ఛోః పరిపూర్ణస్య నేచ్ఛా సంభవతి క్వచిత్, సర్వేచ్ఛాజాలసంశాంతా వాత్మలాభో భవే న్మనే [1]

తా:- జీవన్ముక్తుని చిహ్నమేది? ఆకాశగమనాదికమా? అట్లయిన, ఓ మహాముని! ఆ మునియందదికనపడదే, అని అడుగగా, ఋభుమహర్షి చెప్పుచున్నాడు. ఆత్మవేత్తకానివాడు ముక్తుడుకాకున్నను, ద్రవ్య, మంత్ర క్రియాకాల శక్తిచే ఆకాశగమనాదిశక్తినిపొందుచున్నాడు. అది అనాత్మజ్ఞుడు చేయుపని. ఆత్మజ్ఞుడున్నాడే ఆత్మమాత్రదృష్టి కలవాడై, ఆత్మచే ఆత్మయందే సంతృప్తుడై అవిద్యకై పరుగులుపెట్టడు. ఏయే భావములు లోకముననున్నవో వాటిని అవిద్యామయములని చెప్పుదురు. అవిద్యను వదలిన మహాయోగి వాటియందెందులకు నిమగ్నుడగును? ఏ మూఢుడు లేక అల్పబుద్ధి సిద్ధిజాలములను (ఆకాశగమనాదికమును)కోరునో, వాడు సిద్ధిసాధనములైన యోగములతో క్రమముగా వాటిని సాంధిచుకొనును. ద్రవ్య, మంత్ర, క్రియా, కాలయుక్తులు కొన్ని, వాటి సిద్ధినిచ్చునవి, అవేవియు పరమాత్మ పదవిని పొందుటలో ఉపయోగించవు. ఎవనికి వాటిమీద కోరిక ఉండునో వాడు వాటిని సాధించును. ఇచ్ఛలేనివానికి పరిపూర్ణునికి అట్టి కోరిక ఎప్పుడును కల్గదు. కోరికల సముదాయము శాంతించినపుడే ఆత్మలాభము కల్గును.

మం.శ్లో॥ స కథం సిద్ధి జాలాని కథం వాంఛత్యచిత్తకః, అపి శీతరుచావర్కే సుతీక్ష్ణేహిందుమండలే. అధ్యధః ప్రసరం త్యక్త్వా జీవన్ముక్తో నవిస్మయీ, అధిష్ఠానే వరే తత్త్వే కల్పితా రజ్జుసర్ప వత్, కల్పితాశ్చర్యజాలేషు నాభ్యుదేతి కుతూహలమ్, యది విజ్ఞాతవిజ్ఞేయా వీతరాగా మహాధియః, విచ్ఛిన్న గ్రంథయ స్సర్వేతే స్వతంత్రా స్తనౌ స్థితాః. సుఖదుఃఖదశా ధీర గ్ం సామ్యాన్న ప్రోద్ధరంతి యమ్, నిశ్వాసా ఇవ శైలేన్ద్రం చిత్తం తన్య మృతం విదుః, ఆపత్కార్పణ్య ముత్సాహో మదో మాంద్యం మహోత్సవః, యన్నయంతి నవైరూప్యం తస్య నష్టం మనో విదుః, ద్వివిధశ్చిత్తనాశోఽస్తి సరూపోఽరూపఏవచ, జీవన్ముక్తౌ సరూప స్స్యా దరూపో దేహముక్తిగః, చిత్తసత్తేహ దుఃఖాయ చిత్తనాశ స్సుఖాయచ, చిత్తసత్తాం క్షయం నీత్వా చిత్తనాశ ముపానయేత్ [2]

తా:- అతడు సిద్ధిజాలములను మనస్సులేనివాడై ఎందుకు వాంఛించును? సూర్యుడు చల్లగా ఉన్నాడన్నా చంద్రమండలంవేడిగా ఉన్నదన్నా, జీవన్ముక్తుడు పైకి - క్రిందికి చూచుటమాని, ఆశ్చర్యపోడు. అధిష్ఠానమైన పరతత్త్వమందు రజ్జువునందు సర్పత్వమువలె కల్పితమైనదది. అట్లు కల్పితమైన ఆశ్చర్యజాలములందు కుతూహలమే వానికికల్గదు. విజ్ఞేయమైన బ్రహ్మను తెలిసినవారు. రాగములేనివారు, బుద్ధిమంతులు గ్రంథులన్నియు చిన్నమైన వారందరు స్వతంత్రులై శరీరమున ఉందురు. ఏ ధీయుని సుఖదుఃఖదశ సమముగాఉండి ప్రేరణచేయదో, నిట్టూర్పులతో కుంద కదలనట్లుగా అతనిమనస్సు మృతమైనదని తెలియుము. ఆపత్తు, కార్పణ్యము, ఉత్సాహము, మదము, మాంద్యము మహోత్సవము, ఎవనికి వైరూప్యమును - రూపములో మార్పును కల్గజేయవో వాని మనస్సు నష్టమైనట్లు. చిత్తనాశము రెండురకములు, సరూపము, అరూపము, అని. జీవన్ముక్తిలోనిది సరూపచిత్తనాశము, దేహముక్తిలోనిది అరూపచిత్త నాశమున్ను. చిత్తసత్త (చిత్తముండుట) దుఃఖమునకును, చిత్తనాశము సుఖమునకును అగును. కావున చిత్తసత్తను క్షయముచేసి చిత్తనాశమును పొందించవలెను.

మం.శ్లో॥మనస్తాం మూఢతాం విద్ధి యదా నశ్యతి సానఘ, చిత్తనాశాభిధానగ్ంహి తత్స్వరూప
మితీరితమ్, మైత్ర్యాదిభి ర్గుణై ర్యుక్తం భవత్యుత్తమవాసనమ్, భూయో జన్మ వినిర్ముక్తం
జీవన్ముక్తస్య తన్మనః, సరూపోఽసౌ మనోనాశో జీవన్ముక్తస్య విద్యతే, నిదాఘరూప
నాశస్తు వర్తతే దేహముక్తికే, విదేహముక్త ఏవాసౌ విద్యతే నిష్కళాత్మకః, సమగ్రాగ్ర్య
గుణధార మపి సత్వం ప్రలీయతే, విదేహముక్తౌ విమలే పదే పరమపావనే, విదేహముక్తి
విషయే తస్మిన్ సత్వక్షయాత్మకే, చిత్తనాశే విరూపాఖ్యే నకించి దిహ విద్యతే, నగుణా
నాగుణాస్తత్ర నశ్రీర్నా శ్రీ ర్న లోకతా, నచోదయో నాస్తమయో సహర్షామర్ష సంవిదః,
నతేజో న తమః కించిన్న సంధ్యాది నరాత్రయః, నసత్తా నాపిచాసత్తా నచమధ్యగ్ంహి
తత్పదమ్, యేహి పారంగతా బుద్ధే స్సగ్ంసారాడంబరస్యచ, తేషాం తదాస్పదగ్ం
స్ఫారం సవనానా మివాంబరమ్ [3]

తా:- మనస్సు అమూఢత్వమెప్పుడు వదలునో, అప్పుడు చిత్తనాశమను పేరున తత్స్వరూపమని అందురు. ఉత్తమ వాసనకల మనస్సు మైత్ర్యాది గుణములతోకూడియుండును. జీవన్ముక్తునియొక్క ఆ మనస్సు పునర్జన్మ విముక్తమైయుండును. జీవన్ముక్తుని మనోనాశము సరూపము; దేహముక్తునిది అరూపనాశము. అతడు నిష్కళాత్మకుడై విదేహముక్తుడైయుండును. సమగ్రమైన శ్రేష్ఠగుణములకాధారమయినను, సత్వము అణగియుండును. పరమపావనము, విమలపదమునైన విదేహముక్తిలో అట్లుండును. విదేహముక్తి విషయమున సత్త్వక్షయముకాగా విరూపచిత్తనాశముకాగా అక్కడ ఏమియు ఉండదు. గుణములుండవు, అగుణములుండవు; శ్రీ ఉండదు; అశ్రీ ఉండదు; లోకత్వముండదు. ఉదయముండదు, అస్తమయముండదు. హర్షామర్షములుండవు, తేజస్సుండదు. తమస్సుండదు. సంధ్య, దినము, రాత్రి. ఉండవు. సత్తలేదు, అసత్తలేదు. మధ్యములేదు. ఈ సంసారాడంబరముయొక్క పారమునెవరు పొందుదురో వారికి వాయువులకాకాశమువలె అది విశాలమైన స్థానము.

మం.శ్లో॥సగ్ంశాంతదుఃఖ మజడాత్మకమేకసుప్త మానంద మంథర మపేతరజస్తమో యత్, ఆకాశకోశతనవోఽతనవో మహాంత, స్తస్మిన్పదే గళితచిత్తలవా భవంతి. హేనిదాఘ మహాప్రాజ్ఞ నిర్వాసన మనోభవ, బలాచ్చేత సమాదాయ నిర్వికల్పమనా భవ, యజ్జగద్భాసకం భావంనిత్యం భాతి స్వతః స్ఫురత్, స ఏవ జగత స్సాక్షీ సర్వాత్మా విమలాకృతిః, ప్రతిష్ఠా సర్వభూతానాం ప్రజ్ఞానఘనలక్షణః, తద్విద్యావిషయం బ్రహ్మ సత్యజ్ఞానసుఖాద్వయమ్, ఏకం బ్రహ్మాహ మస్మీతి కృతకృత్యో భవే న్మునిః, సర్వాధిష్ఠాన మద్వంద్వం వరం బ్రహ్మ సనాతనమ్, సచ్చిదానందరూపం త దవాఙ్మానసగోచరమ్. న తత్ర చంద్రార్కవపుః ప్రకాశతే, నవాంతి వాతా స్సకలా దేవతాశ్చ, స ఏష దేవః కృతభావ భూతః, స్వయం విరుద్ధో విరజః ప్రకాశతే[4]

తా:- దుఃఖములేనిది, అజడాత్మకమైనది, సుప్తముగానున్నది, ఆనందముకలది, రజస్తమస్సులులేనిదేదో దానియందు ఆకాశకోశతనువులును, మహాత్ములునగు చిత్తలవములేనివారు ఉందురు. హేనిదాఘ! మహాప్రాజ్ఞా! మనోభవవాసనలేనివాడా! బలాత్కారముగా చిత్తమునుపట్టి, నిర్వికల్పమనస్కుడవగుము. ఏది జగత్తును ప్రకాశింపజేయుచున్నదో, స్వతః నిత్యము ప్రకాశించుచున్నదో, అతడే సర్వజగత్సాక్షి, సర్వాత్మ విమలమైన ఆకృతికలవాడు, అన్నిభూతములకు ప్రతిష్ఠ (ఉండుటకు కారణము) ప్రజ్ఞానఘనమే లక్షణముగా కలవాడు, తద్విద్యా విషయమైన బ్రహ్మ సత్యజ్ఞాన సుఖరూపుడు, అద్వయుడు, ఏకమైన బ్రహ్మను నేనైతినని ముని కృతకృత్యుడగును. పరబ్రహ్మ సర్వమునకు అధిష్ఠానము, అద్వంద్వము, సచ్చిదానందరూపము (సత్+చిత్+ఆనందరూపము) వాక్కునకు మనస్సునకు గోచరముకానిది; అక్కడ చంద్రుడు, సూర్యుడు ప్రకాశించరు, వాయువువీచదు, సకలదేవతలు ఏమియుచేయలేరు, ఆయీ దేవుడే ఉన్నవాడు స్వయముగావిరుద్ధుడై విరజస్కుడై ప్రకాశించుచుండును.

మం.శ్లో॥భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః, క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టేపరావరే, ద్వౌ సువర్ణౌ శరీరేఽస్మిన్ జీవేశాఖ్యౌ సహస్థితౌ, తయోర్జీవః ఫలం భుంక్తే కర్మణో న మహేశ్వరః, కేవలం సాక్షిరూపేణ వినా [1]భోగేన వర్తతే, ప్రాతిభాసిక జీవస్తు కల్పితో మాయయా తయోః, చిచ్చిదాకారతో భిన్నా న భిన్నా చిత్త్వహానితః, తర్కతశ్చ ప్రమాణాచ్చ చిదేకత్వవ్యవస్థితేః, చిదేకత్వపరిజ్ఞానే నశోచతి నముహ్యతి, అధిష్ఠానం సమస్తస్య జగత స్సత్యచిద్ఘనమ్, అహమస్మీతి నిశ్చిత్య వీతశోకో భవేన్మునిః, స్వశరీరే స్వయంజ్యోతిః స్వరూపగ్ం సర్వసాక్షిణమ్, క్షీణదోషాః ప్రపశ్యంతి నేతరే మాయయావృతాః, తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః, నానుధ్యాయాద్బహూం చ్ఛబ్దా న్వాచో విగ్లాపనగ్ంహి తత్[౫]

---

1 భోగోమహేశ్వరః, ప్రకాశతే స్వయంభేదః కల్పితో

తా॥ పరాపరమైన ఆ పరబ్రహ్మస్వరూపమునాదే హృదయ గ్రంథి ఛేదింపను. సర్వసంశయములను తొలగించును. కర్మలన్నియు క్షీణించును. ఈ శరీరమునకు సూక్ష్మమైన (మూలకారణము) లింగము. శరీరము. అది రెండు విధముల కలిసియున్నది. అందు లింగము [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] లింగము [illegible] [illegible] చిత్తము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బ్రహ్మవే [illegible] ప్రమాణమే [illegible]

మం.శ్లో॥ శాఖైర్యైవహి శిష్టాపి విటపైః బ్రహ్మవేదనమ్, బ్రహ్మవిద్యాం చ శాల్మలిం చ విద్యార్థముత రాశ్మవాన్, అంతర్జ్ఞానమారంద శ్యామాకమహాంకురమ్, సంసృతి ప్రతతే స్థూలం శరీరం విద్ధి భౌతికమ్, నానానావదనాకోశం దుఃఖరత్నసముద్గకమ్, లింగ పుష్ప శరీరస్య చిత్త మాశావశానుగమ్, ద్వే బీజే చిత్తవృక్షస్య వృత్తిప్రతతి ధారిణః, ఏకం ప్రాణపరిస్పన్దో ద్వితీయో దృఢభావనా, యదా ప్రవృత్తే ప్రాణోవాడీ సంస్పర్శనోద్యతః, తదా సంవేదనమయం చిత్త మాశు ప్రజాయతే, సాహి సర్వగతా సంవిత్ ప్రాణస్పందేన బోధ్యతే, సంవిత్సంరోధనం శ్రేయః ప్రాణస్పందనం పరమ్. యోగిన శ్చిత్తశాంత్యర్థం కుర్వంతి ప్రాణరోధనమ్, ప్రాణాయామై స్తథా ధ్యానైః ప్రయోగై ర్యుక్తికల్పితైః, చిత్తోపశాంతిఫలదం పరమం విద్ధి కారణమ్. సుఖదం సంవిదఃస్వాస్థ్యం ప్రాణసంరోధనం విదుః[౬]

తా॥ బ్రహ్మవేదనమనెడి శాఖ్యమునే తెలుసుకొనవలెను. ఆత్మవంతుడైన వాడి బ్రహ్మవిద్యను, శాల్మలమనెడి సూచనను. అంతర్జ్ఞానాంకురమనెడి. శ్యామాకమనెడు అంకురమైనది, సంసారలత లింగమైన శరీరము భౌతికముగా తెలుసుకొను. నానావిధముల కోశములందిని దుఃఖమనెడి రత్నములకు పెట్టెయైనది, ఆశావశమై తిరుగు చిత్తము ఈ శరీరమునకు లింగము. వృత్తులనెడి తీగలను ధరించెడి, చిత్తమను వృక్షమునకు రెండు బీజములు. 1. ప్రాణపరిస్పందము. 2. దృఢభావన, నాడీసంస్పర్శమునకు ఉద్యమించినదై ప్రాణమెప్పుడు స్పందించునో అప్పుడే సంవేదనమయమైన చిత్తము వెంటనే పుట్టును. సర్వగతమైన సంవిత్తు ప్రాణస్పందముచే మేల్కొనును (లేచును). సంవిత్సంరోధనము శ్రేయస్కరము. ప్రాణపరిస్పందనము మంచిది. యోగులు చిత్తశాంతికై ప్రాణనిరోధము చేయుదురు. ప్రాణాయామములచేతను, ధ్యానములచేతను. యుక్తి కల్పితములైన ప్రయోగములచేతను, చిత్తోపశాంతి యను ఫలము కల్గును. దానికి పరమకారణము, సుఖమిచ్చునది, సంవిత్తుయొక్క స్వాస్థ్యము ప్రాణనిరోధనము.

మం.శ్లో॥దృఢభావనయా త్యక్త పూర్వాపరవిచారణమ్, యదా దానం పదార్థస్య వాసనా సా ప్రకీర్తితా, యదా న భావ్యతే కించి ద్ధేయోపాదేయరూపి యత్, స్థీయతే సకలం త్యక్త్వా తదా చిత్తం నజాయతే, అవాసనత్వా త్సతతం యదా నమనుతే మనః, అమనస్తా తదోదేతి పరమోపశమప్రదా, యదా న భావ్యతే భావః క్వచి జ్జగతి వస్తుని, తదా హృదంబరే శూన్యే కథంచిత్తం ప్రజాయతే, యదభావన మాస్థాయ యదభావస్య భావనమ్, యద్యథా వస్తుదర్శిత్వం తదచిత్తత్వ ముచ్యతే, సర్వ మంతః పరిత్యజ్య శీతళాశయవర్తియత్, వృత్తిస్థ మపి తచ్చిత్త మసద్రూప ముదాహృతమ్, భ్రష్టబీజోపమా యేషాం పునర్జనన వర్జితా, వాసనారసనాహీనా జీవన్ముక్తాహి తేస్మృతాః సత్వరూపపరిప్రాప్త చిత్తాస్తే జ్ఞాన పారగాః, అచిత్తా ఇతి కథ్యంతే దేహాంతే వ్యోమరూపిణః [7]

తా:- దృఢభావనచే పూర్వాపర విచారణను వదలి పదార్థస్వీకారము వాసన అనిపించుకొనును. హేయ, ఉపాదేయరూపియైన ఏకొద్దియు ఎప్పుడు భావింపబడదో, అప్పుడు చిత్తము సకలమును వదలియుండును. చిత్తము పుట్టదు. వాసనలేదు కనుక మనస్సు ఎల్లప్పుడు మననముచేయకుండునో, అప్పుడు సర్వోపశాంతినిచ్చెడి, అమనస్కత ఉదయించును. జగత్తులో ఏ వస్తువు విషయమైకూడ భావము ఎప్పుడు భావించబడదో, అప్పుడు శూన్యమైన హృదయాంబరమున చిత్తమెట్లు పుట్టును? దేనియొక్క అభావనను పొంది, దేని అభావముయొక్క భావనము ఏదున్నదో యథావస్తుదర్శిత్వము, అదే అచిత్తత్వము అనబడును. సర్వమును లోపలనే వదలివేసి, శీతలాశయవర్తి ఏదున్నదో, వృత్తిస్థమైనను ఆ చిత్తము అసద్రూపమనబడును. చెడిపోయిన బీజములు (విత్తనములు) వంటి ఎవరికి పునర్జన్మలేదో, వాసనారసనాహీనులైనవారు జీవన్ముక్తులనబడుదురు. సత్త్వరూపమును పొందిన చిత్తముకల, జ్ఞానపారగులైన వారు అచిత్తులనబడుదురు; దేహాంతమున ఆకాశరూపులగుదురు.

మం.శ్లో॥సంవేద్య సంపరిత్యాగాత్ ప్రాణస్పందనవాసనే, సమూలం నశ్యతః క్షిప్రం మూలచ్ఛేదాదివద్రుమః, పూర్వదృష్టమదృష్టంవా యదస్యాః ప్రతిభాసతే, సంవిద స్తత్ప్రయత్నేన మార్జనీయం విజానతా, తదమార్జనమాత్రం హి మహాసంసారతాంగతమ్, తత్ప్రమార్జనమాత్రంతు మోక్ష ఇత్యభిధీయతే, అజడోఽగళితానందః త్యక్తసంవేదనో భవ, సంవిద్వస్తు వశాలంబ స్సా యస్యేహ నవిద్యతే, సోఽసంవి దజడః ప్రోక్తః కుర్వన్నాకార్య శతాన్యపి, సంవేద్యేన హృదాకాశే మనాగపి నలిప్యతే, యస్యాసా వజడాసంవిజ్జీవన్ముక్త స్సకథ్యతే, యదా నభావ్యతే కించి న్నిర్వాసనతయాఽఽత్మని, బాలమూకాదివిజ్ఞానమివచ

స్థీయతే స్థిరమ్, తదా జాడ్యవినిర్ముక్తమసంవేదన మాతతమ్, ఆశ్రితం భవతి ప్రాజ్ఞో యస్మాద్భూయో నలిప్యతే. సమస్తా వాసనాః త్యక్త్వా నిర్వికల్పసమాధితః, తన్మయత్వా దనాద్యంతే తదప్యంతర్విలీయతే[౭]

తా:- సంవేద్యమును పరిత్యాగముచేసినందున ప్రాణస్పందనము, వాసనయు, మొదలునరికినందున చెట్టువలె వెంటనే సమూలముగా నశించును. పూర్వము చూచినదికాని, చూడనిదికాని, దాసికేది ప్రతిభాసించునో, తెలివైన వాడు సంవిత్తుయొక్క ఆ విషయమును తుడిచివేయవలెను. దానిని తుడుపకున్న అది మహా సంసారకారణమగును. దానిని మార్జనచేయుటయే మోక్షమనబడును. అజడుడవు, ఆనందముకలవాడవు, సంవేదనలేనివాడవు అగుము. సంవిత్తులోని వస్తువశమైన ఆలంబమెవనికిలేదో, అతడు అసంవిత్తు, అజడుడు, అనబడును. వందకర్మలుచేసినను, హృదాకాశమున సంవేద్యముచే కొద్దిగాకూడ పూయబడడు. ఆ సంవిత్తు ఎవనికి అజడమైయుండునో, అతడు జీవన్ముక్తు డనబడును. ఎప్పుడైతే, ఆత్మయందు వాసనలేనందున కొంచెమైనా భావింపబడదో, బాలుని మూగవాని విజ్ఞానమువలె స్థిరముగా నుండునో, అప్పుడు జాడ్యముచే విడుపబడి అసంవేదనము వ్యాపించి, ఆశ్రయించును. ప్రాజ్ఞుడు దేనివలన మరల పూయబడడో, నిర్వికల్ప సమాధివలన సమస్త వాసనలనువదలి, తన్మయత్వమువలన, ఆద్యంతములేని అదికూడ అంతఃప్రదేశముననే అడగును.

మం.శ్లో॥తిష్ఠన్గచ్ఛన్ స్పృశన్ జిఘ్రన్నపి తల్లేపవర్జితః, అజడో౽గళితానంద స్త్యక్తసంవేదన స్సుఖీ, ఏతాం దృష్టిమవష్టభ్య కష్టచేష్టాయుతో౽పిసన్, తరే ద్దుఃఖాంబుధేః పార మపార గుణసాగరః, విశేషం సంపరిత్యజ్య సన్మాత్రం యదలేపకమ్, ఏకరూపం మహారూపం సత్తాయా స్తత్పదం విదుః, కాలసత్తా కలాసత్తా వస్తుసత్తేయ మిత్యపి, విభాగకలనాం త్యక్త్వా సన్మాత్రైకపరో భవ, సత్తాసామాన్య మే వైకం భావయ న్కేవలంవిభుః, పరిపూర్ణః పరానందీ తిష్ఠాపూరితదిగ్భరః సత్తాసామాన్యపర్యంతే యత్తత్కలన యోజ్ఝితం, పద మాద్య మనాద్యంతం తస్య బీజం నవిద్యతే, తత్ర సంలీయతేసంవిత్ నిర్వికల్పం చ తిష్ఠతి, భూయో నవర్తతే దుఃఖే తత్ర లబ్ధపదః పుమాన్, తద్ధేతు స్సర్వభూతానాం తస్య హేతుర్నవిద్యతే[౮]

తా:- నడచుచు, నిలబడుచు, స్పృశించుచు, వాసన చూచుచుకూడ, దాని లేపము (పూత) లేనివాడై అజడుడు, ఆనందముకలవాడు, సంవేదనలేనివాడునై సుఖియగును. ఈ దృష్టి స్తంభించి, కష్టచేష్టకలవాడైకూడ అపారగుణసాగరుడై దుఃఖసముద్రముయొక్క పారమును తరించును. అలేపకమైన సన్మాత్ర విశేషమునువదలి, ఏక రూపమైన మహారూపమైన సత్తయొక్కపదమును ఎరుగుదురు. కాలసత్త, కలాసత్త వస్తుసత్త అను విభాగకలననువదలి సన్మాత్రమున దృష్టికలవాడవగుము. ఒక్కటైన సత్తాసామాన్యమును భావించుచు, విభువు, పరిపూర్ణుడు, పరానందము

కలవాడవు అగుము. సత్తాసామాన్యమున తత్కాలనచే విడువబడిన పదమును, అద్వయమును, అద్వ్యంతరరహితమును, దాని బీజములేదు. అక్కడ సంవిత్తు లీనమగును. నిర్వికల్పముగా ఉండును. అక్కడ పదము దొరికినవాడు దుఃఖమునకిక తిరిగిరాడు. అది సర్వభూతములకు హేతువుకాని, దానికి హేతువులేదు.

మం.శ్లో॥స సారస్సర్వసారాణాం తస్మాత్సారో నవిద్యతే, తస్మిన్ చిద్దర్పణే స్ఫారే సమస్తా వస్తుదృష్టయః, ఇమాస్తాః ప్రతిబింబంతి సరసీవ తటద్రుమాః. త దమలమజరం తదాత్మతత్త్వం తదవగతా వుపశాంతి మేతి చేతః, అవగతవిగతైక తత్స్వరూపో భవభయముక్తపదోఽసి సమ్యగేవ. ఏతేషాం దుఃఖబీజానాం ప్రోక్తం యద్యన్మయోత్తరమ్. తస్యతస్య ప్రయోగేన శీఘ్రం తత్ప్రాప్యతే పదమ్, సత్తా సామాన్యకోటిస్థే ద్రాగిత్యేవ పదే యది, పౌరుషేణ ప్రయత్నేన బలాత్సంత్యజ్యవాసనామ్, స్థితిం బధ్నాసి తత్త్వజ్ఞ! క్షణ మవ్యక్షయాత్మికామ్, క్షణేఽస్మిన్నేవ తత్సాధు పద మాసాదయస్యలమ్, సత్తాసామాన్యరూపే వా కరోషి స్థితి మాదరాత్, త త్కించిదధికేనేహ యత్నే నాప్నోషి తత్పదమ్ [10]

తా:- అదే అన్ని సారములకు సారముకాని, దానికన్న సారములేదు. ఆ విశాలమైన చిత్తము దర్పణమున సమస్త వస్తుదృష్టులు, గట్టుమీది చెట్లు చెరువులో నీటిలో కనబడునట్లు ప్రతిబింబించును. అది అమలము, అజరమైన ఆత్మ తత్త్వము. దాని జ్ఞానముకల్గగానే చిత్తము శాంతి పొందును. అవగతమైన, విగతమైన దాని స్వరూపము కలవాడవై సంసారభయముపోయిన పదముకలవాడవై అగుదువు. ఈ దుఃఖబీజములకు నేనే సమాధానముల చెప్పితినో, వాటి వాటి ప్రయోగముచే ఆ పదము శీఘ్రముగా పొందబడును. సత్తాసామాన్యకోటియందున్న త్వరగాకావలెనన్న, పురుష ప్రయత్నముచే, బలాత్కారముగా వాసననువదలి, అక్షయాత్మికయై స్థితిని క్షణమైనను బంధించగలవు. ఆ క్షణమందే ఆ సాధుపదవిని పొందుదువు, అదేదాలు. సత్తాసామాన్యరూపమందు ఆదరముతో స్థితినిచేసినచో. కొంచెమధికమైన ప్రయత్నముతో ఆ పదవిని పొందుదువు.

మం.శ్లో॥సంవిత్తత్త్వే కృతధ్యానో నిదాఘ యది తిష్ఠసి, తద్యత్నే నాధికేనోచ్చైరాసాదయసి తత్పదమ్, వాసనాసంపరిత్యాగే యది యత్నం కరోషి భో, యావద్విలీనం నమనో న తావద్వాసనాక్షయః, నక్షీణా వాసనా యావత్ చిత్తం తావ న్నశామ్యతి, యావ న్న తత్త్వ విజ్ఞానం తావచ్చిత్తశమః కుతః, యావన్న చిత్తోపశమో నతావత్తత్త్వవేదనమ్, యావన్న వాసనానాశ స్తావత్తత్త్వాగమః కుతః, యావ న్న తత్త్వసంప్రాప్తి ర్నతావ ద్వాసనాక్షయః, తత్త్వజ్ఞానం మనోనాశో వాసనాక్షయ ఏవచ, మిథః కారణతాం గత్వా దుస్సా

ధాని స్థితా న్యతః, భోగేచ్ఛాం దూరత స్త్యక్త్వా త్రయ మేత త్సమాచర, వాసనాక్షయ విజ్ఞానమనోనాశా మహామతే, సమకాలం చిరాభ్యస్తా భవంతి ఫలదామతాః, త్రిభి రేభిస్స మభ్యస్తైః హృదయగ్రంథయో దృఢాః, నిశ్శేషమేవ త్రుట్యంతి బిసచ్ఛేదాద్గుణా ఇవ, వాసనా సంపరిత్యాగే సమం ప్రాణనిరోధనమ్, విదు స్తత్త్వవిద స్తస్మా త్తదప్యేవం సమాహరేత్, వాసనాసంపరిత్యాగా చ్చిత్తం గచ్ఛత్యచిత్తతామ్, ప్రాణస్పందనిరోధాచ్చ యథేచ్ఛసి తథాకురు [11]

తాః- ఓ నిదాఘా! సంవిత్తత్త్వమున ధ్యానము కల్గియున్నచో అధిక ప్రయత్నముతో ఆ పదవిని పొందగలవు. అయ్యా! వాసనాపరిత్యాగమందు ప్రయత్నముచేసిన, మనస్సు ఎంతవరకు విలీనముకాదో, అంతవరకు వాసనాక్షయముకాదు. వాసన క్షీణించువరకు చిత్తముపశమించదు. తత్త్వవిజ్ఞానము రానంతవరకు చిత్తశాంతి ఎక్కడిది? చిత్తోపశాంతి కల్గనంతవరకు, తత్త్వ వేదనముకాదు. వాసనానాశమగునంతవరకు తత్త్వజ్ఞానమెట్లు కల్గును? తత్త్వజ్ఞానము వచ్చువరకు వాసనాక్షయమెట్లు కల్గును? కావున, తత్త్వజ్ఞానము, చిత్తనాశనము. వాసనాక్షయము పరస్పరము కారణములై దుస్సాధ్యములైయున్నవి. భోగేచ్ఛను దూరముగావదలి, వాసనాక్షయ, విజ్ఞాన, మనోనాశములను మూడిందిని ఆచరింపుము. ఒకే కాలము నచిరకాలమభ్యసించబడినవై ఫలమునిచ్చును. బాగా అభ్యసించిన ఈ మూడిందితోను, దృఢమైన హృదయగ్రంధులు, తామరకాడను తెంపినందున దానిలోని దారములు తెగునట్లు నిశ్శేషముగా తెగిపోవును. ప్రాణ నిరోధనముతోపాటు వాసనాపరిత్యాగముచేసిన, సులభముకనుక అట్లు వాటిని కలుపవలెను. వాసనాపరిత్యాగమువలన చిత్తము అచిత్తత్వమునందును, ప్రాణస్పందనిరోధమువలన ఎట్లు కోరుదువో అట్లు చేయుము.

మంశ్లో॥ ప్రాణాయామ దృఢాభ్యాసై ర్యుక్త్యాచ గురుదత్తయా, ఆసనాశన యోగేన ప్రాణస్పందో నిరుధ్యతే, నిస్సంగవ్యవహారత్వా ద్భవభావన వర్జనాత్, శరీరనాశదర్శిత్వా ద్వాసనా నప్రవర్తతే, యః ప్రాణపవనస్పంద శ్చిత్త స్పంద స్సఏవహి, ప్రాణస్పందజయే యత్నః కర్తవ్యో ధీమతోచ్చకైః, న శక్యతే మనో జేతుం వినా యుక్తిమనిందితామ్, శుద్ధాం సంవిద మాశ్రిత్య వీతరాగః స్థిరో భవ. సంవేద్యవర్జిత మనుత్తమ మాద్య మేకం సంవిత్పదం వికలనం కలయ న్మహాత్మన్, హృద్యేవ తిష్ఠ కలనారహితః క్రియాంతు కుర్వన్నకర్తృపద మేత్య శమోదితశ్రీః మనాగపి విచారేణ చేతసః స్వస్యనిగ్రహః, పురుషేణ కృతోయేన తేనాప్తం జన్మనః ఫల మితి [12]

తాః- దృఢమైన ప్రాణాయామాభ్యాసములచేతను, గురువు చెప్పిన ముక్తిచేతను, ఆసనముల ద్వారాను, భోజన నియమముననను, ప్రాణస్పందము నిరోధింపబడును. నిస్సంగము వ్యవహారము చేసినందునను, భవభావన వదలి

వందునను, శరీరముయొక్క నాశముసుచూచినందునను, వాసన ప్రవర్తించదు. ప్రాణవాయువు స్పందనమే చిత్త స్పందనము. బుద్ధిమంతుడు ప్రాణస్పందనిరోధమున గట్టిగా ప్రయత్నించవలెను. అనిందితమైన యుక్తిలేనిదే మనస్సు జయించుటకు వీలుపడదు. శుద్ధసంవిత్తు నాశ్రయించి, రాగములేనివాడవై స్థిరుడవగుము. ఓ మహాత్మా! సంవేద్యము లేని, మహోత్తమమైన, అద్యము, ఏకమునైన సంవిత్పదమును చూచువాడవై కలనారహితుడవై క్రియలంజేయుచు, అకర్తృ పదమునుపొంది, శమముకలవాడవై హృదయముననే ఉండుము. కొంచెమైనా విచారణతో తన చిత్తముయొక్క నిగ్రహము ఏ పురుషునిచే చేయబడునో, వానిచే జన్మఫలముపొందబడినట్లే. వాడు కృతార్థుడు

పంచమోఽధ్యాయః

౧.శ్లో॥ఓం.గచ్ఛత స్తిష్ఠతో వాపి జాగ్రతః స్వపతోఽపివా, న విచారపరం చేతో యస్యాసౌ మృత ఉచ్యతే, సమ్యజ్జ్ఞానసమాలోకః పుమాన్ జ్ఞేయసమః స్వయమ్, న బిభేతి నచాదత్తే వైవశ్యం వచ దీనతామ్, అపవిత్ర మపథ్యంచ విషసంసర్గదూషితమ్, భుక్తం జరయతి జ్ఞానీ క్లిన్నం నష్టం చ మృష్టవత్, సంగత్యాగం విదు ర్మోక్షం సంగత్యాగా దజన్మతా, సంగం త్యజ త్వం భావానాం జీవన్ముక్తో భవానఘ, భావా భావే పదార్థానాం హర్షామర్ష వికారదా, మలినా వాసనా యైషా సాఽసంగ ఇతి కథ్యతే, జీవన్ముక్త శరీరాణా మపునర్జన్మ కారిణీ, ముక్తాహంకృతిరభ్యాసా చ్ఛాంతా భవతి వాసనా, దుఃఖై ర్నగ్లాని మాయాసి హృది హృష్యసి నో సుఖైః, ఆశావైవశ్య ముత్సృజ్య నిదాఘా సంగతాం వ్రజ, దిక్కాలాద్యనవచ్ఛిన్న మదృష్టోభయకోటికమ్, చిన్మాత్ర మక్షయం శాంత మేకం బ్రహ్మాస్మి నేతరత్ [1]

తా:- నడచుచున్నను, నిల్చున్నను, మేల్కొన్నను, నిద్రించుచున్నను ఎవనియొక్క చిత్తము విచారపరము పొందదోవాడు, మృతుడనబడును. బాగుగా జ్ఞానమును వెల్తురుకల పురుషుడు స్వయముగా జ్ఞేయసముడు. అతడు భయపడడు, వివశుడుకాడు, దీనత్వముపొందడు. అపవిత్రము, అపథ్యము, క్లిన్నము, నష్టము విషదూషితమైనదానిని మృష్టమువలె తిని, జ్ఞాని జీర్ణించుకొనును. సంగత్యాగమును మోక్షమందురు, సంగత్యాగమువలన జన్మ ఉండదు. కాన నీవు భావముల సంగమును వదలుము. ఓ అనఘా! జీవన్ముక్తుడవగుము! పదార్థముల భావాభావదశలో హర్షమును, అమర్షమును ఇచ్చునట్టి మలినమైన ఏ వాసన ఉన్నదో అదే సంగమనబడును. జీవన్ముక్త శరీరులకు పునర్జన్మలేకుండ చేయునట్టి, అహంకారములేని వాసన అభ్యాసమువలన శాంతమగును. ఓ నిదాఘా! దుఃఖములచే బాధపడకుము. సుఖములచే హృదయమునందున హర్షించకు. ఆశకు వివశముకాక, ఆశనువదలి, అసంగత్వమును పొందుము. దిక్కు,

కాలము మొదలైన హద్దులులేని, ఆది - అంతము అను రెండు చిరపలులేని, చిన్మాత్రమైన, అక్షయమైన శాంతమైన, ఏకమైన బ్రహ్మనై తిని, మరొకరినికాదు.

మం.శ్లో॥ఇతి మత్వాహ మిత్యన్తరుక్తా ముక్తవపుః పుమాన్, ఏకరూపః ప్రశాన్తాత్మా మౌనీ స్వాత్మ సుఖోభవ, నాస్తి చిత్తం నచావిద్యా నమనో నచజీవకః, బ్రహ్మైవైక మనాద్యంత మబ్ధివత్ ప్రవిజృంభతే, దేహే యావ దహం భావో దృశ్యేఽస్మిన్యావదాత్మతా, యావన్మమేద మిత్యాస్థా తావ చిత్తాది విభ్రమః, అంతర్ముఖతయా సర్వం చిద్వహ్నౌ త్రిజగత్తృణమ్, జుహ్వతోఽంతర్నివర్తంతే మునే చిత్తాదివిభ్రమాః, చిదాత్మాస్మి నిరంశోఽస్మి పరాపర వివర్జితః, రూపం స్మర న్నిజం స్ఫారం మాస్మృత్యాసమ్మితో భవ, అధ్యాత్మశాస్త్ర మంత్రేణ తృష్ణా విషవిషూచికా, క్షీయతే భావితే నాంత శ్శరదా మిహికాయథా, పరిజ్ఞాయ పరిత్యాగో వాసనానాం య ఉత్తమః, సత్తాసామాన్య రూపత్వాత్తత్కైవల్యపదం విదుః [౭]

తా:- అని తలచి, అహం అను అంతర్ముక్తినివదలి, ఏకరూపుడవై, ప్రశాంతుడవై, మౌనివై. స్వాత్మ సుఖముకలవాడవగుము. చిత్తములేదు, అవిద్యలేదు, మనస్సులేదు, జీవుడులేడు. ఏకమైన, ఆద్యంతములులేని బ్రహ్మ ఒక్కటే సముద్రమువలె విజృంభించుచున్నది. దేహమందు ఎంతవరకు అహంభావముండునో, దృశ్య ప్రపంచమున ఆత్మత్వబుద్ధియుండునో, ఇది నాది అను ఆస్థ ఎంతవరకు ఉండునో, అంతవరకు చిత్తవిభ్రమముండును. ఓ మునీ! అంతర్ముఖుడవై యుండుటచే సర్వమును జ్ఞానాగ్నియందు త్రిజగత్తును తృణమువలె, హోమముచేసినవానికి చిత్తాది విభ్రమములు లోపలనే నివర్తించును. చిదాత్మను, నిరంశుడను, పరాపరములేనివాడను. అని, గొప్పదైన నిజరూపమును స్మరించుచు, స్మృతిలేనివాడవగుము. లోపల భావించబడిన అధ్యాత్మశాస్త్రమంత్రముచే శరత్కాలముచే మంచువలె తృష్ణయనెడి విష విషూచిక క్షీణించబడును. పరికించి వాసనలను పరిత్యజించుట ఉత్తమము. సత్తాసామాన్యరూపముకాన దానిని కైవల్యమందురు.

మం.శ్లో॥యత్రాస్తి వాసనాలీనా తత్సుషుప్తం న సిద్ధయే, నిర్బీజావాసనా యత్ర తత్తుర్యం సిద్ధిదం స్మృతమ్, వాసనాయా స్తథా వహ్నే ఋణవ్యాధిద్విషా మపి, స్నేహవైరవిషాదాళ్చ శేషః స్వల్పోఽపి బాధతే, నిర్దగ్ధవాసనాబీజ స్సత్తాసామాన్యరూపవాన్, సదేహోవా విదేహోవా నభూయో దుఃఖభాగ్భవేత్, ఏతావదే వా విద్యాత్వం నేదం బ్రహ్మేతి నిశ్చయః, ఏష ఏవ క్షయ స్తస్యా బ్రహ్మేద మితి నిశ్చయః, బ్రహ్మ చిద్బ్రహ్మభువనం బ్రహ్మభూతపరంపరా, బ్రహ్మాహం బ్రహ్మచిచ్ఛత్రు ర్బ్రహ్మచిన్మిత్ర బాంధవాః, బ్రహ్మైవ సర్వమి త్యేవ

బాధితే బ్రహ్మవై పుమాన్, సర్వత్రావస్థితం శాంతం చిద్బ్రహ్మేత్యనుభూయతే, అసంస్కృతాధ్వగా లోకే మనస్యన్యత్ర సంస్థితే, యా ప్రతీతి రనాగస్కా తచ్చిద్బ్రహ్మాస్మి సర్వగమ్ ప్రశాంత సర్వసంకల్పం విగతాఖిలకౌతుకమ్, విగతాశేషసంరంభం చిదాత్మానం సమాశ్రయ,ఏవం పూర్ణధియో ధీరా స్సమా నీరాగచేతసః, న నందంతి న నిందంతి జీవితం మరణం, తథా, ప్రాణోఽయమనిశం బ్రహ్మన్ స్పందశక్తి స్సదాగతిః, సబాహ్యాభ్యంతరే దేహే ప్రాణోఽసా వూర్ధ్వ గస్థ్సితః[౩]

తా:- ఏ సుషుప్తిలో వాసన లీనమైయుండునో ఆ సుషుప్తి సిద్ధినియ్యదు. నిర్బీజవాసన యున్నది. తుర్యము సిద్ధినిచ్చుచున్నది. వాసనయొక్క, అగ్ని ఋణము, రోగము, శత్రువు, స్నేహము, వైరము, విషము - వీటి శేషము స్వల్పమైనా బాధించును. వాసనాబీజములేనివాడు, సత్తాసామాన్యరూపముకలవాడు, సదేహుడైనా, విదేహుడైనా, తిరిగి దుఃఖమును పొందడు. 'ఇదం బ్రహ్మ' ఇది బ్రహ్మము అను నిశ్చయమురానంతవరకే అవిద్యాత్వము. 'ఇదం బ్రహ్మ' అను విశ్చయమే దానికి క్షయము. చిత్తు బ్రహ్మ, భువనము బ్రహ్మ, భూతపరం పరబ్రహ్మము. నేను బ్రహ్మను, చిచ్ఛత్రువు బ్రహ్మ; చిన్మిత్రబంధువులును బ్రహ్మమే, సర్వము బ్రహ్మయే; అనుజ్ఞానముతో సర్వత్రఉన్న బ్రహ్మ శాంతమైన, చిద్బ్రహ్మ అనుభవించబడుచున్నది. మనస్సు అన్యత్రఉండగా సంస్కరింపబడని మార్గమునవున్న అనాగస్కమైన ఏ ప్రతీతియున్నదో, సర్వగమైన ఆ చిద్బ్రహ్మను నేనే. శాంతమైన సర్వసంకల్పములుకల, అన్ని కౌతుకములు పోయిన, సమస్త సంరంభములుపోయిన, చిదాత్మను ఆశ్రయింపుము. ఈ రీతిగా పూర్ణమైన బుద్ధికల, రాగములేని చిత్తముకల ధీరులు (పండితులు) జీవితమునువలెనే మరణమును అభినందించరు. నిందించరు. హే బ్రహ్మన్! ఈ ప్రాణమెల్లప్పుడు స్పందశక్తికలది. సదాగతికలది. దేహములోపల-బయట ఊర్ధ్వగమై ఉన్నది.

మం.శ్లో॥ అపానోఽప్యనిశం బ్రహ్మన్ స్పందశక్తి స్సదాగతిః, సబాహ్యాభ్యంతరే దేహే అపానోఽయ మవాక్ స్థితః, జాగ్రతః స్వప్నతశ్చైవ ప్రాణాయామోయ ఉత్తమః, ప్రవర్తతే హ్యఖిలజ్ఞస్య తత్త్వావచ్ఛ్రియపే శృణు, ద్వాదశాంగుళపర్యంత బాహ్య మాక్రమతాం తతః, ప్రాణానా మంగసంస్పర్శో య స్సపూరక ఉచ్యతే. అపాన శ్చంద్రమా దేహమాప్యాయయతి సువ్రత, ప్రాణ స్సూర్యోఽగ్నిరథవా పచ్య త్యంతరితం వపుః, ప్రాణక్షయ సమీపస్థ మపానోదయ కోటిగమ్, అపానప్రాణయో రైక్యం చిదాత్మానం సమాశ్రయ, అపానోఽసంగతో యత్ర ప్రాణో నాభ్యుదితః క్షణమ్, కలాకళంకరహితం తచ్చిత్తత్త్వం సమాశ్రయ, నాపానోఽస్తంగతో యత్ర ప్రాణశ్చాస్త ముపాగతః,

నాసాగ్రగమనావర్తం తచ్చిత్తత్వ ముపాశ్రయ, ఆభాసమాత్ర మేవేదం నసన్నాన జ్జగత్త్రియమ్, ఇత్యస్య కలనా త్యాగం సమ్యజ్ జ్ఞానం విదుర్బుధాః[4]

తా - హే బ్రహ్మన్ అపానముకూడ ఎల్లప్పుడు స్పందశక్తికలది సదా గతికలది బాహ్యాభ్యంతరములు కల దేహమున క్రిందికి ఉన్నది మెలకువగాఉన్నా నిద్రించుచున్నా ఏ ప్రాణాయామము ఉత్తమమో అభిజ్ఞునకు దానిని చెప్పెదను శ్రేయస్కరై వినుము ద్వాదశాంగుళ పర్యంతము బాహ్యమును ఆక్రమించుము అప్పుడు ప్రాణములరంగ సంస్పర్శయేదున్నదో అది పూరకమనబడును అపానము చంద్రుడు దేహమును తృప్తిపరచును ప్రాణము సూర్యుడు లేదా అగ్ని శరీరములోపల పచనముచేయును ప్రాణము క్షయమగుచోట అపానము ఉదయకోటిలోనుండును అపాన ప్రాణముల ఐక్యమైన చిదాత్మను ఆశ్రయించుము ఎక్కడ అపానము అసంగతమై ప్రాణము క్షణము పైకిరాదో కలాకళంకరహితమైన ఆ చిత్తత్త్వమును ఆశ్రయించుము అపానమెక్కడ అస్తంగతముకాదో అక్కడ ప్రాణ మస్తంగతమగును నాసాగ్ర గమనావర్తమైన చిత్తత్త్వము నాశ్రయించుము ఈ జగత్త్రియము సత్తుసుకాదు అసత్తుసుకాదు ఇది ఆభాసమాత్రమే అను కలనాత్యాగమును సమ్యక్ జ్ఞానమని పండితులందురు

మం శ్లో॥ ఆభాసమాత్రకం బ్రహ్మన్ చిత్తాదర్శకళంకితమ్ తతస్తదపి సంత్యజ్య నిరాభాసో భవోత్తమ, భయప్రద మకల్యాణం ధైర్యసర్వస్వహారిణమ్ మనఃపిశాచ ముత్సార్య యోఽసి సోఽసి స్థిరోభవ చిద్వ్యోమైవ కిలాస్తీహ పరావరవివర్జితమ్, సర్వత్రాసంభవ చ్చైత్యం యత్కల్పాంతేఽవశిష్యతే వాంఛాక్షయేతు యా తుష్టి స్తత్రవాంఛైవ కారణమ్, తుష్టిస్త్వతుష్టిపర్యంతా తస్మా ద్వాంఛాం పరిత్యజ ఆశా యాతు నిరాశాత్వ మభావం మ్యాతు భావతామ్, అమనస్త్వం మనోయాతు తవా స్సంగేన జీవతః, వాసనార్హహితై రంత రింద్రియై రాహరన్ క్రియాః, నవికారమవాప్నోషి ఖవత్ క్షోభశతై రపి, చిత్తోన్మేష నిమ్మేషాభ్యాం సంసారప్రళయోదయౌ వాసనాప్రాణస్పంధా దనున్మేషం మనః కురు ప్రాణోన్మేషనిమ్మేషాభ్యాం సంసృతేః ప్రళయోదయౌ తమభ్యాసప్రయోగాభ్యా మున్మేష రహితం కురు[5]

తా - హే బ్రహ్మన్ చిత్తాదర్శనమునకున్న కళంకము ఆభాసమాత్రము కాన అదికూడ వదలి నిరాభాసు డవు అగుము భయప్రదము అమంగళప్రదము ధైర్యమునంతను హరించు మనస్సనుపిశాచమును పారద్రోలి ఎవడవో వాడవయి స్థిరుడవగుము సర్వత్రా అసంభవమైన ఏ చైత్యము కల్పాంతమున మిగులునో పరాపరవర్జితమైన ఆ చిదాకాశము ఇక్కడ ఉన్నది వాంఛాక్షయమున ఏ సంతుష్టియున్నదో దానికి వాంఛయే కారణము అతుష్టి అతుష్టి కల్గునంతవరకే కాన వాంఛనువదలుము నీవు జీవించియుండగనే అసంగముచే ఆశనిరాశయగుగాక భావమభావమగు గాక మనస్సు అమనస్త్వమును పొందుగాక వాసనారహితములైన అంతరింద్రియములచే క్రియలుచేయుచు ఎన్ని

క్షోభముజు కల్గినా ఆకాశమువలె వికారమును పొందవు చిత్తముయొక్క ఉన్మేష నిమేషములచే సంసారముయొక్క నాశము-ఉదయము అగుచున్నవి వాసనా ప్రాణముల నిరోధమువలన మనస్సునకు అనున్మేషము (నిమేషము)చేయుము ప్రాణముయొక్క ఉన్మేషనిమేషముల వలనను సంసారమునకు ప్రళయోదయములగుచున్నవి కావున అభ్యాస ప్రయోగములచే ప్రాణమును ఉన్మేషములేని దానినిగా చేయుము

మం.శ్లో॥మౌర్ఖ్యోన్మేష నిమేషాభ్యాం కర్మణాం ప్రళయోదయౌ, తద్విలీనం కురుబలా ద్గురుశాస్త్రార్థ సంగమైః, అసంవిత్ స్పందమాత్రేణ యాతిచిత్తమచిత్తతామ్, ప్రాణానాంవా నిరోధేన తదేవ పరమం పదమ్, దృశ్యదర్శనసంబంధే యత్సుఖం పారమార్థికమ్, తదంతైకాంతసంవిత్త్యా బ్రహ్మదృష్ట్యావలోకయ, యత్రనాభ్యుదితం చిత్తం తద్వైసుఖ మకృత్రిమమ్, క్షయాతిశయనిర్ముక్తం నోదేతి నచశామ్యతి, జ్ఞస్య చిత్తం నచిత్తాఖ్యం చిత్తం చిత్తత్వమేవహి, తదేవ తుర్యావస్థాయాం తుర్యాతీతం భవత్యతః, సన్న్యస్త సర్వ సంకల్ప స్సమశ్శాంతమనా మునిః, సన్న్యాసయోగయుక్తాత్మా జ్ఞానవాన్ మోక్షవాన్ భవ, సర్వసంకల్పసం శాంతౌ ప్రశాంతఘనవాసనమ్, నకించి ద్భావనాకారం యత్తద్బ్రహ్మ పరం విదుః, సమ్యజ్ జ్ఞానావరోధేన నిత్య మేకసమాధినా, సాంఖ్య ఏవావబుద్ధాయే తే సాంఖ్యా యోగినః పరే, ప్రాణాద్యనిలసంశాంతౌయుక్త్యా యే పద మాగతాః, అనామయ మనాద్యంతం తె స్మృతా యోగ.యోగినః[6]

తా.. మూర్ఖత్వముయొక్క ఉన్మేష నిమేషములచే కర్మలకు ప్రళయోదయములగును కాన గురు, శాస్త్రార్థములచే బలాత్కారముగా దానిని విలీనముచేయ్యుము "అసంవిత్తు స్పందించిన మాత్రమున[1] చిత్తము అచిత్తమునందును ప్రాణముల. నిరోధమువలనను. ఆ పరమపదము లభించును దృశ్య . దర్శన సంబంధమున పారమార్థికమైన ఏ సుఖమున్నదో అది ఏకాంతసంవిత్తికం బ్రహ్మదృష్టిచే చూడుము ఎక్కడ చిత్తము ఉదయించదో అక్కడ అకృత్రిమమైన సుఖముండును క్షయము అతిశయములేని చిత్తము ఉదయించదు. ఉపశమించదు పండితుని యొక్క చిత్తము అచిత్తమను పేరుకలది తక్కిన చిత్తము చిత్తత్వముకలదే అదే తుర్యావస్థలో తుర్యాతీతము అగును సర్వసంకల్పములను వదలిన సముడై, శాంతమనస్కుడైన మునివై సన్యాసయోగయుక్త ఆత్ముడవై జ్ఞానవంతుడవై, మోక్షవంతుడవగుము సర్వసంకల్పములు శాంతించగా ఘనవాసనలు శాంతించగా ఏమి భావనాకారములేనిదేమున్నదో ఆ బ్రహ్మను పండితులెరుగుదురు సమ్యక్ జ్ఞానము అవరోధముకల ఏకసమాధిచే సాంఖ్యమందే జ్ఞానముకలవారు సాంఖ్యయోగులు ప్రాణాదివాయువులు శాంతించగా, యుక్తిచే ఏ పదమును పొందుదురో, అనామయము అనాద్యంతమునైన ఆ పదమును యోగయోగులు పొందుదురు.

మం.శ్లో॥ఉపాదేయం తు సర్వేషాగ్ం శాంతం వద మకృత్రిమమ్, ఏకార్థాభ్యసనం ప్రాణరోధశ్చేతః పరిక్షయః,ఏకస్మిన్నేవ సంసిద్ధే సం సిధ్యంతి పరస్పరమ్, అవినాభావినీ నిత్యం జంతూ నాం ప్రాణచేతసి, ఆధారాధేయవచ్చైతే ఏకభావే వినశ్యతః, కురుతః స్వవినాశేన కార్యం మోక్షాఖ్య ముత్తమమ్,సర్వ మేతద్ధియా త్యక్త్వా యది తిష్ఠసి నిశ్చలః,తదాహంకార విలయే త్వ మేవ పరమం పదమ్, మహాచిదేకై వేహాస్తి మహా సత్తేతి యోచ్యతే, నిష్కళంకా సమా శుద్ధా నిరహంకారరూపిణీ, సకృద్విభాతా విమలా నిత్యోదయవతీ సమా, సా బ్రహ్మ పరమాత్మేతి నామభిః పరిగీయతే, సైవాహ మితి నిశ్చిత్య నిదాఘ కృతకృత్యవాన్, న భూతం నభవిష్యచ్చ చింతయామి కదాచన, దృష్టిమాలంబ్య తిష్ఠామి వర్తమానం మహాత్మనా[7]

తా:- అకృత్రిమమైన, శాంతమైన పదవి అందరికిని ఉపాదేయమే. ఒకే విషయము నభ్యసించుట, ప్రాణనిరోధము, చిత్తక్షయము.. వీనిలో ఒకటి సిద్ధించిన, అన్నియు సిద్ధించును. జంతువులకు (ప్రాణులకు) ప్రాణచిత్తములు అవినాభావములు కలవి. ఆధారాధేయములవలె ఇవి ఒక్క భావమందే నశించును. స్వవినాశముచే మోక్షమను ఉత్తమ కార్యమును చేయును. దీనినంతను బుద్ధితోవదలి, నిశ్చలుడవై ఉన్నచో, అప్పుడు అహంకారముపోగా నీవే పరమపదమగుదువు. ఇక్కడ మహాచిత్తు ఉన్నది. అది మహాసత్త అని చెప్పబడును. నిష్కళంకమైనది, సమమైనది, శుద్ధమైనది, నిరహంకార రూపముకలది, ఒక్కసారి ప్రకాశించునది, విమలమైనది, నిత్యమునుదయించునది. సమమైనది, అగునది బ్రహ్మ, పరమాత్మ అను పేర్లతో చెప్పబడును. ఓ నిదాఘా! అదే నేనని నిశ్చయించి, కృతకృత్యుడవగుము. భూతమును, భవిష్యత్తును చింతింపను. వర్తమాన దృష్టి నాలంబనము చేసికొని ఉందును.


మం.శ్లో॥ఇదమద్య మయాలబ్ధ మిమం పాప్స్యామి సుందరమ్, నస్తౌమి నచ నిందామి ఆత్మనోఽన్యం నహిక్వచిత్, నతుష్యామి శుభ ప్రాప్తౌ న ఖిద్యామ్యశుభాగమే, ప్రశాంత చాపలం వీతశోక మస్త సమీహితమ్, మనో మమ మునేశాంతం తేన జీవామ్యనామయః, అయం బంధుః పరశ్చాయం మమాయ మయ మన్యకః, ఇతి బ్రహ్మన్నజానామి పగ్ం స్పర్శం దదామ్యహం, వాసనామాత్రసంత్యాగా జ్జరామరణవర్జితమ్, సవాసనం మనోజ్ఞానం జ్ఞేయం నిర్వాసనం మనః, చిత్తే త్యక్తే లయం యాతి ద్వైతమేతచ్చ సర్వతః, శిష్యతే వరమగ్ం శాంత మేక మచ్ఛమనామయమ్, అనన్తమజ మవ్యక్త మజరగ్ం శాంత మచ్యుతమ్,అద్వితీయ మనాద్యంతం య దాద్య ముపలంభనమ్, ఏకమాద్యన్తరహితం చిన్మాత్ర

మమలం తతం, ఖాదప్యతితరాం సూక్ష్మం తద్బ్రహ్మాస్మి న సంశయః దిక్కాలాద్యనవ చ్ఛిన్నగ్ం స్వచ్ఛం నిత్యోదితం తతమ్, సర్వార్థమయ మేకార్థం చిన్మాత్ర మమలం భవ[8]

తా:- ఇది నాచే ఇప్పుడు పొందబడినది. ఈ సుందరుని పొందగలను అని స్తుతించను; నాకన్న మరొకరిని ఎప్పుడును నించించను. శుభప్రాప్తిలో సంతోషించను, అశుభమువచ్చినప్పుడు ఖేదపడను. చాపలములేని, శోకములేని, కోరికలుడిగిన నా మనస్సు, ఓ మునీ! శాంతమైనది. కాన అనామయుడనై జీవించుచున్నాను. వీడు బంధువు, వీడు పరుడు, వీడు నావాడు, వీడు పరవాడు అని, ఓ బ్రహ్మన్! నేనెరుగను. నేను సంస్పర్శనిత్తును. వాసనామాత్రమును వదలినందున జరామరణములులేని, వాసనతోకూడిన మనస్సు జ్ఞానము, నిర్వాసనమైన మనస్సు జ్ఞేయము; చిత్తము వదలగా, అంతటను ఈ ద్వైతము లయమును పొందును. పరమము, శాంతము, ఏకము, స్వచ్ఛము. అనామయము, అనస్తము, అజము, అవ్యక్తము, అజరము, అచ్యుతము, అయినదొక్కడే మిగులును. ఏకము, ఆద్యన్తరహితము, చిన్మాత్రము, అమలము, వ్యాపించినది, ఆకాశముకన్న అతి సూక్ష్మమైనది, అగు ఆ బ్రహ్మనైతిని, సంశయములేదు. దిక్కాలముల హద్దులేనిది స్వచ్ఛము, నిత్యోదితమైనది, వ్యాప్తమైనది, సర్వార్థమయము, ఏకార్థము, చిన్మాత్రము, అమలమును నీవగుము.

మం.శ్లో॥ సర్వ మేక మిదగ్ం శాంత మాదిమధ్యాంతవర్జితమ్, భావాభావమజం సర్వమితి మత్వా సుఖీభవ, న బద్ధోఽస్మి న ముక్తోఽస్మి బ్రహ్మైవాఽస్మి నిరామయమ్, ద్వైతభావ విముక్తోఽస్మి సచ్చిదానందలక్షణః, ఏవం భావయ యత్నేన జీవన్ముక్తో భవిష్యసి, పదా ర్థబృందే దేహాది ధియా సంత్యజ్య దూరతః, అశీతశాంతః కరణో నిత్యమాత్మ పరోభవ, ఇదగ్ం రమ్యమిదం నేతి బీజం తే దుఃఖ సంతతేః, తస్మి న్సామ్యాగ్నినా దగ్ధే దుఃఖ స్యావసరః కుతః, శాస్త్రసజ్జనసంపర్కైః ప్రజ్ఞా మాదౌ వివర్ధయేత్, ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ సర్వసంసార భేషజం, అత్యర్థ మమలం నిత్య మాదిమధ్యాంతవర్జితమ్, తథా స్థూలమనాకాశ మసగ్ంస్పృశ్య మచాక్షుషమ్, నరసం నచగంధాఖ్య మప్రమేయ మనూప మమ్, ఆత్మానగ్ం సచ్చిదానంద మనంతం బ్రహ్మ సువ్రత[9]

తా:- ఈ సర్వము ఏకము, శాంతము, ఆదిమధ్యాంతవర్జితము, భావాభావము, అజము, అని తలచి సుఖవంతుడవగుము. నేను బద్ధుడనుకాను, ముక్తుడనుకాను, నిరామయమైన బ్రహ్మను. ద్వైతభావమునుండి విముక్తుడను. సచ్చిదానందలక్షణుడను, అని ప్రయత్నముతో భావించుము. జీవన్ముక్తుడవగుదువు, పదార్థములందు దేహాదిబుద్ధిని దూరముగావదలి, అశీతరాంతఃకరణుడవై నిత్యము ఆత్మపరుడవగుము. ఇది అందమైనది, ఇదికాదు అన్నదే దుఃఖము లకు బీజము. అది సామ్యబుద్ధి అను అగ్నిచే దగ్ధముకాగా దుఃఖమునకు అవకాశమేది? శాస్త్రము సజ్జనసంగతి - వీనిచే



ప్రజ్ఞను ముందు వృద్ధిచేయవలెను ఋతము సత్యము సర్వసంసారభేషజము, మిక్కిలి అమలము నిత్యము ఆదిమధ్యాంతవర్జితము అయినది పరబ్రహ్మ అట్లే స్థూలము ఆకాశముకానిది సంస్పృశ్యముకానిది, కనబడనిది రసముకానిది గంధముకానిది అప్రమేయము పోలికలేనిది సచ్చిదానందము అనంతము అయినది, పరబ్రహ్మ

మం శ్లో॥అహ మస్మీత్యభిధ్యాయేత్, ధ్యేయాతీతం విముక్తయే, సమాధి స్సంవి దుత్పత్తిః పరజీవై కతాంప్రతి, నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః, ఏక స్సంభిద్యతే భ్రాంత్యా మాయయా న స్వరూపతః, తస్మా దద్వైతమేవాస్తి నప్రపంచో న సంస్సృతిః, యథాకాశో ఘటాకాశో మహాకాశ ఇతీరితః తథా భ్రాంతై ర్ద్విధాప్రోక్తో హ్యాత్మా జీవేశ్వ రాత్మనా, యదా మనసి చైతన్యం భాతి సర్వత్రగం సదా, యోగినో వ్యవధానేన తథా సంపద్యతే స్వయమ్, యదా సర్వాణిభూతాని స్వాత్మన్యేవహి పశ్యతి, సర్వభూతేషు చాత్మానం బ్రహ్మ సంపద్యతే తదా, యదా సర్వాణి భూతాని సమాధిస్థో నపశ్యతి ఏకీ భూతః పరేణాఽసౌ తదా భవతి కేవలః, శాస్త్రసజ్జనసంపర్క వైరాగ్యరసరూపిణీ ప్రథమా భూమికై షోక్తా ముముక్షుత్వ ప్రదాయినీ[10]

తా - అయిన పరబ్రహ్మ నేనయితినని ధ్యేయాతీతమైన బ్రహ్మను విముక్తికై ధ్యానించవలెను పర జీవునితో ఏకత్వమునకై సమాధి, సంవిదుత్పత్తి ఉపయోగించును ఆత్మనిత్యుడు సర్వగతుడు కూటస్థుడు దోషము లేనివాడు ఏకుడు మాయయగు భ్రాంతిచే స్వరూపముతో తెలియబడడు కాన అద్వైతుడనే నేను ప్రపంచముకాను. సంస్సృతికాను ఆకాశము ఘటాకాశము మహాకాశము అని చెప్పబడునట్లు భ్రాంతికలవారిచే ఆత్మ ఒక్కడే జీవుడని ఈశ్వరుడని రెండు రకములుగా చెప్పబడుచున్నది మనస్సునందు సర్వగతమైన చైతన్యము ప్రకాశించునట్లు యోగికి వ్యవధానముగా స్వయముగా లభ్యమగును ఎప్పుడు సర్వభూతములను స్వాత్మయందే చూచునో సర్వభూతములందు ఆత్మను చూచునో అప్పుడే బ్రహ్మ లభించును. ఎప్పుడు సమాధిస్థుడై సర్వభూతములను చూడడో అప్పుడు పరునితో ఏకీభూతుడై కేవలుడగును శాస్త్రము సజ్జనసంపర్కము వైరాగ్యరసరూపమైన ఇది మోక్షమునిచ్చు ప్రథమ భూమికగా చెప్పబడినది

మం.శ్లో॥విచారణా ద్వితీయా స్యా త్తృతీయా సాంగభావనా, విలాపినీ చతుర్థీస్యా ద్వాసనా, విలయాత్మికా, శుద్ధసంవిన్మయానందరూపా భవతి పంచమీ,అర్ధసుప్తప్రబుద్ధాభో జీవన్ముక్తో ఽత్ర తిష్ఠతి, అసంవేదనరూపాచ షష్ఠీభవతి భూమికా, ఆనందైకఘనాకారా సుషుప్త సదృశీస్థితిః, తుర్యావస్థోపశాంతా సా ముక్తిరేవ హి కేవలా, సమతా స్వచ్ఛతా సౌమ్యా సప్తమీ భూమికా భవేత్, తుర్యాతీతాతు యావస్థా పరానిర్వాణరూపిణీ, సప్తమీ సా

వరా ప్రౌఢా విషయో నైవ జీవతాం, పూర్వావస్థాత్రయం తత్ర జాగ్రదిత్యేవ సంస్థితం, చతుర్థీ స్వప్న ఇత్యుక్తా స్వప్నాభం యత్రవై జగత్, ఆనందైకఘనాకారా సుషుప్త్యాఖ్యాతు పంచమీ, అసంవేదనరూపాతు షష్ఠీ తుర్యపదాభిధా, తుర్యాతీత పదావస్థా సప్తమీ భూమికోత్తమా, మనోవచోభి రగ్రాహ్యా స్వప్రకాశా సదాత్మికా, అంతఃప్రత్యాహృతివశా చ్చైత్యంచే న్నవిభావితమ్, ముక్తఏవ ననందేహో మహాసమతయా తయా, నమ్రియే నచజీవామి నాహం సన్నాప్యసన్మయః, అహం నకించి చ్చిదితి మత్వా ధీరోనశోచతి[11]

తా:- విచారణ రెండవది. సాంగభావన మూడవది. నాల్గవది విలాపిని. ఇది వాసనావిలయ స్వరూపమైనది, అయిదవది శుద్ధసంవిన్మయానందరూప. సగము నిద్రించుచున్నట్టుండి మేల్కాంచినవానితో సమముగానుండు జీవన్ముక్తుడిక్కడ ఉండును. ఆరవది అసంవేదనరూపమైనది. ఆనందాకారమైనది, సుషుప్తితో సమమైన స్థితి. తుర్యావస్థలో ఉపశాంతి పొందినది. అది కేవలముక్తియే, ఏడవది సమత, స్వచ్ఛత, సౌమ్య. తుర్యాతీతమైన ఏఅవస్థ ఉన్నదో నిర్వాణరూపమైనది అది సప్తమి, ప్రౌఢమైనది, జీవించియున్నవారికి విషయముకాదు. పూర్వావస్థాత్రయము నిక్కడ జాగ్రదవస్థవలెనేయుండును. చతుర్థి స్వప్నమని చెప్పబడినది. ఎక్కడ జగత్తుస్వప్న సదృశముగానుండునో, ఆనందైకఘనాకార సుషుప్తి అను పేరుకలది అయిదవది. అసంవేదనరూపమైనది, ఆరవది తుర్యపదమనిపేరుకలది. తుర్యాతీతపదావస్థ ఉత్తమమైన భూమిక ఏడవది. అది మనోవాక్కులచే గ్రాహ్యముకానిది, స్వప్రకాశమైనది, సదాత్మకము. అంతః ప్రత్యాహారవశమున చైత్యము విభావితముకాకున్న, ఆ మహాసమత్వముతో అతడు ముక్తుడే; సందేహములేదు. నేను మరణింపను, జీవించను, సత్తుకాను, అసత్తుకాను, నేనేమియుకాదు అని తలంచి ధీరుడు విచారింపడు.

మం.శ్లో॥ అలేపకోఽహ మజరో నీరాగ శ్శాంతవాసనః, నిరంశోఽస్మి చిదాకాశ మితి మత్వా న శోచతి, అహం మత్వా విరహిత శ్శుద్ధో బుద్ధోఽజరోఽమరః, శాంత శ్శమన మాభాస ఇతి మత్వా నశోచతి, తృణాగ్రేష్వంబరే భానౌ నర నాగామరేషుచ, యస్తిష్ఠతి తదేవాహమితి మత్వా నశోచతి, భావనాం సర్వభావేభ్య స్సముత్సృజ్య సముత్థితః, అవశిష్టం పరంబ్రహ్మ కేవలోఽస్మీతి భావయ, వాచామతీతవిషయో విషయాశా దశోజ్ఝితః, పరానందరసాక్షుబ్ధో రమతే స్వాత్మనాత్మని, సర్వకర్మపరిత్యాగీ నిత్యతృప్తో నిరాశ్రయః, న పుణ్యే నచపాపేన నేతరేణ చ లిప్యతే, స్ఫటికః ప్రతిబింబేన యథా నాయాతి రంజనమ్, తజ్జ్ఞః కర్మఫలే నాంత స్తథానాయాతి రంజనమ్[12]

తా:- అశేషకుడనునేను, అజరుడను, రాగములేనివాడను, వాసనలు పోయినవాడను, చిదాకాశమును అని తలచి శోకించడు. అహంకారములేదు. శుద్ధుడను, బుద్ధుడను, అజరుడను. అమరుడను. శాంతుడను, శమనము ఆ భాస మాత్రమే అని తలచి విచారింపడు. గడ్డిపరకన, ఆకాశమందు, సూర్యునియందు, మనుష్యులందు, నాగులందు, అమరులందు, ఎవడుండునో వాడే నేను. అని తలచి శోకింపడు, సర్వభావములనుండి భావననువదలి లేచినవాడై, మిగిలిన పరబ్రహ్మను, కేవలుడనని భావించుము. వాక్యాలకతీత విషయుడు, విషయములపై ఆశదశను వదలినవాడు పరానందరసముచే శోభింపబడనివాడు తన ఆత్మచే ఆత్మయందు రమించును. సర్వకర్మలు వదలినవాడు, నిత్య తృప్తుడు, నిరాశ్రయుడు, పుణ్యముచేగాని, పాపముచేగాని పూయబడడు, అనగా వానికేదియు అంటదు. స్ఫటికము ప్రతిబింబముచే రంగును పొందనట్లు, తత్జ్ఞుడు కర్మఫలముచే అంతర్భాగముననైనా రంజనము పొందడు,

మం.శ్లో॥విహరన్ జనతాబృందే దేహకర్తనపూజనైః, ఖేదాహ్లాదౌ నజానాతి ప్రతిబింబగతైరివ నిస్తోత్రో నిర్నికారశ్చ పూజ్యపూజా వివర్జితః, సంయుక్తశ్చ వియుక్తశ్చ సర్వాచార నయక్రమైః. తనుంత్యజతు వా తీర్థే శ్వపచస్య గృహేఽథవా, జ్ఞానసంపత్తి సమయే ముక్తోసౌ విగతాశయః, సంకల్పత్వగ్ం హి బంధస్య కారణం తత్పరిత్యజ, మోక్షోభవే దసంకల్పా త్తదభ్యాసం ధియా కురు, సావధానోభవ త్వంచ గ్రాహ్యగ్రాహకసంగమేః అజస్రమేవ సంకల్ప దశాః పరిహరన్ శనైః, మాభవ గ్రాహ్యభావాత్మా గ్రాహకాత్మా చ మా భవ, భావనా మఖిలాంత్యక్త్వా యచ్ఛిష్టం తన్మయో భవ, కించిచ్ఛే ద్రోచతే తుభ్యం త్తద్బద్ధోఽసి భవస్థితౌ, నకించి ద్రోచతే చేత్తే తన్ముక్తోఽసి భవస్థితౌ, అస్మాత్పదార్థ నిచయాద్యావత్ స్థావరజంగమాత్, తృణాదీ ర్దేహపర్యంతా న్నాకించి త్తత్ర రోచతామ్, అహం భావా న హంభావౌ త్యక్త్వా సదసతీ తథా[13]

తా:- జనసముదాయమున. లోకమున విహరించుచున్నవాడై ప్రతిబింబమును పొందినవాడివలె దేహమునుకోసినా, పూజించినా ఖేదమోదములను పొందడు. స్తోత్రములేదు, వికారములేదు. పూజ్యపూజలేనివాడు, సర్వఆచారనయక్రమముల చేతను సంయుక్తుడును, వియుక్తుడును, శరీరమును తీర్థమునగాని, శ్వపచుని ఇంటియందుగాని విడుచుగాక, జ్ఞానసంపత్తి సమయమున విగతచిత్తుడై ఇతడు ముక్తుడగును. సంకల్పమే బంధమునకు కారణము. కాన దానిని వదలుము. అసంకల్పమువలన మోక్షము కల్గునుకాన బుద్ధితో దాని అభ్యాసముచేయుము. గ్రాహ్యగ్రాహక సంగమమున నీవున్ను సావధానుడవగుము. సంకల్పదశలను ఎల్లపుడు మెల్లగాపరిహరించుచు, గ్రాహ్యమైన ఆత్మకలవాడవుగాని, గ్రాహకుడైన ఆత్మకలవాడవుకానికాకుము. అఖిలభావనను వదలి, శిష్టమేదుండునోనీవదియగుము. ఏదైనా నీకిష్టమైనచో, నీవు సంసార

స్థితిలో బద్ధుడవగుదువు. ఏమియు నీవు దలంచవనిచో శవస్థితిలో ముక్తుడవగుదువు. కాన, స్థావరజంగమ రూపమైన ఈ పదార్థసముదాయమునుండి, గడ్డిపరక మొదలు దేహమువరకు ఏది నీకు ఇష్టము కాకుండగాక! అపేక్షను, అనహం భావములను, సత్తును, అసత్తును వదలి.

మం.శ్లో॥ యదసక్తం సమం స్వచ్ఛం స్థితం తత్తుర్యముచ్యతే యా స్వచ్ఛా సమతా శాంతా జీవన్ముక్తవ్యవస్థితిః, సాక్ష్యవస్థా వ్యవహృతా సా తుర్యకలనోచ్యతే నైత జ్జాగ్రన్నచ స్వప్న స్సంకల్పానా మసంభవాత్, సుషుప్తి భావో నోప్యేత దభావాజ్జడతాస్థితేః శాంత స్సమ్యక్ప్రబుద్ధానాం యథాస్థిత మిదం జగత్, విలీనం తుర్య మిత్యాహు రబుద్ధానాస్థితం స్థిరం, అహంకారకలా త్యాగే సమతా యా స్వముద్గతే, విశరారౌ కృతే చిత్తే తుర్యావస్థా ప్రతిష్ఠితే, సిద్ధాంతోఽధ్యాత్మశాస్త్రాణాం సర్వాపహ్నవ ఏవహి, నా విద్యాస్తీహ నోమాయా శాంతం బ్రహ్మేద మక్లమమ్, శాంతఏవ చిదాకాశే స్వచ్ఛే శమశమాత్మని, సమగ్రశక్తి ఖచితే బ్రహ్మేతి కలితాభిధే, సర్వమేవ పరిత్యజ్య మహామౌనీ భవానఘ, నిర్వాణవా న్నిర్మనసః క్షీణచిత్తః ప్రశాంతధీః[14]

తా:- ఏది అసక్తమై, సమమై, స్వచ్ఛమై యున్నదో, అది తుర్యమనబడును. ఏది సమత, శాంత, జీవన్ముక్తస్థితి ఉన్నదో, వ్యవహారమున సాక్ష్యవస్థయైన అది తుర్యకలన అనబడును. ఇది జాగ్రదవస్థకాదు, స్వప్న సంకల్పములుకాదు, అసంభవముకనుక, సుషుప్తిభావమునుకాదు. జడతాస్థితిలేదు కనుక, సమ్యక్ప్రబుద్ధులకు ఈ జగత్తు శాంతమైనది. విలీనమైన దీనిని తుర్యమందురు. అబుద్ధులకు స్థిరమైనది. అహంకార కళను త్యజించగా, సమత్వము కల్గగా, శత్రువులులేకుండ చిత్రముచేయబడగా, తుర్యావస్థలో ఉంచబడగా, అధ్యాత్మశాస్త్రములసిద్ధాంతము అంతయు అపహ్నవమే - లేనిదే. ఇక్కడ అవిద్యలేదు. మాయలేదు. ఈ బ్రహ్మ దుఃఖములేనిదై శాంతమైనది, స్వచ్ఛమైన చిదాకాశమున శమరూపమైనదానియందు శాంతమైనది. సమగ్రశక్తికం బ్రహ్మయను పేరుకలదానియందు సర్వమును విడిచిపెట్టి, మహామౌనివగుము. నిర్వాణముకలవాడవు, చిత్తము క్షీణించినవాడు, బుద్ధిశాంతించినవాడు.—

మం.శ్లో॥ ఆత్మన్యేవాస్య శాంతాత్మా మూకాంధబధిరోపమః, నిత్య మంతర్ముఖః స్వచ్ఛః స్వాత్మనాంతః ప్రపూర్ణధీః, జాగ్రత్యేవ సుషుప్తస్థః కురుకర్మాణి వైద్విజ, అంత స్సర్వ పరిత్యాగీ బహిః కురుయథా గతమ్, చిత్త సత్తాపరం దుఃఖం చిత్తత్యాగః పరంసుఖమ్, అత శ్చిత్తం చిదాకాశే నయక్షయమవేదవాత్, దృష్ట్వారమ్యమరమ్యం వా స్థేయం పాషాణ

వత్సదా, ఏతావతాఽత్మయజ్ఞేన జితా భవతి సంస్కృతిః, వేదాంతే పరమం గుహ్యం పురా కల్ప ప్రచోదితమ్, నా ప్రశాంతాయ దాతవ్యం (నా) పుత్రా (యా) శిష్యాయ వై పునః, అన్న పూర్ణోపనిషదం యోఽధీతే గుర్వనుగ్రహాత్, సజీవ న్ముక్తతాం ప్రాప్య బ్రహ్మైవ భవతి స్వయమిత్యుపనిషత్[15] (అన్నపూర్ణోపనిష త్సమాప్తా)

తా.- తన ఆత్మయందే శాంతమైన ఆత్మకలవాడు, మూగవాడు చెవిటివాడు గ్రుడ్డివాడు-తో సమమైన వాడు, నిత్యము అంతర్ముఖుడు, స్వచ్ఛుడు స్వాత్మచే అంతఃపూర్ణమైన బుద్ధికలవాడు మేల్కొనియుండియే సుషుప్తిలో ఉండి కర్మలనుచేయుము లోపల అన్నిటినివదలి పైకి యథాప్రకారమన్నియు ఆచరింపుము చిత్తసత్త ఎక్కువ సుఖము చిత్తత్యాగము పరమసుఖము కాన చిత్తమును చిదాకాశమున, వేదనలేకుండ క్షయముపొందించి, సుందరమైన వానినిగాని వికారమైనదానినిగానిచూచి రాయివలె ఉండవలెను ఈపాటి ఆత్మయజ్ఞముచే సంసారము జయింపబడును వేదాంతమందిది పరమగుహ్యమైనది పురాకల్పమున చెప్పబడినది. ప్రశాంతుడుకాని వానికి ఇయ్యరాదు పుత్రుడుకాని వానికి శిష్యుడుకానివానికి ఇయ్యరాదు గురువుగారి అనుగ్రహమువలన ఎవడు ఈ అన్న పూర్ణోపనిషత్తును చదువునో, జీవన్ముక్తత్వమునుపొంది స్వయముగా బ్రహ్మయే అగును ,ఇది ఉపనిషత్తు (అన్న పూర్ణో పనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతిపాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టర్ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M A Ph d, గారు)

సూర్యోపనిషత్ - 71

(అథర్వణవేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1067 చూడుము)

శ్లో॥ స్వాదితః స్వాతిరిక్తారి సూరినందాత్మభావితమ్ ।
సూర్యనారాయణాకారం నౌమి చిత్సూర్యవైభవమ్ ॥

మం.శ్లో ఓం. అథ సూర్యాథర్వాంగిరసం వ్యాఖ్యాస్యామః, బ్రహ్మ ఋషిః-గాయత్రీ ఛందః- ఆదిత్యో దేవతా - హగ్ంస స్సోఽహమగ్ని నారాయణయుక్తం బీజం - హృల్లేఖా శక్తిః- వియదాది సర్గసంయుక్తం కీలకమ్ - చతుర్విధపురుషార్థసిద్ధ్యర్థే వినియోగః[1]

తా:- బాగుగా ఉదయించిన, తనకన్న అతిరిక్తమైన అరిసూరినందాత్ములచే భావించబడిన సూర్యనారాయణాకారమైన చిద్వైభవమును నమస్కరించుచున్నాను. ఇక సూర్యాథర్వాంగిరస్సు వ్యాఖ్యానింతుము. ఈ మంత్రమునకు బ్రహ్మ ఋషి, గాయత్రి ఛందస్సు, ఆదిత్యుడు దేవత, హంసస్సోఽహం అగ్నినారాయణ అన్నది బీజము, హృల్లేఖశక్తి, వియదాది సర్గసంయుక్తము కీలకము, చతుర్విధ పురుషార్థసిద్ధికై వినియోగము.

మం.శ్లో॥ షట్స్వరారూఢేన బీజేన షడంగమ్-రక్తాంబుజసంస్థితం, సప్తాశ్వరథినం హిరణ్యవర్ణం చతుర్భుజం పద్మద్వయాభయవరదహస్తం కాలచక్రప్రణేతారం శ్రీసూర్యనారాయణం య ఏవం వేద సవై బ్రాహ్మణః— ఓంభూర్భువస్సువః, తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి - ధియో యోనః ప్రచోదయాత్, సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చ, సూర్యాద్వై ఖల్విమాని భూతాని జాయంతే, సూర్యా ద్యజ్ఞః పర్జన్యోఽన్నమాత్మా, నమస్తే ఆదిత్య త్వమేవ ప్రత్యక్షం కర్మకర్తాసి, త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి, త్వమేవ ప్రత్యక్షం విష్ణురసి, త్వమేవ ప్రత్యక్షగ్ం రుద్రోఽసి, త్వమేవ ప్రత్యక్షమృగసి, త్వమేవ ప్రత్యక్షం యజురసి, త్వమేవ ప్రత్యక్షగ్ం సామాసి, త్వమేవ ప్రత్యక్ష మథర్వాసి, త్వమేవ సర్వం ఛందోఽసి, ఆదిత్యాద్వాయుర్జాయతే, ఆదిత్యా ద్భూమి ర్జాయతే, ఆదిత్యా దాపో జాయంతే, ఆదిత్యాజ్జ్యోతిర్జాయతే, ఆదిత్యా ద్వ్యోమ జాయతే, ఆదిత్యాద్దేవా జాయంతే, ఆదిత్యా ద్వేదా జాయంతే[2]

తా:- ఆరు స్వరములతోకూడిన బీజముతో షడంగన్యాసము. ఎఱ్ఱతామర పద్మమున ఉన్నవాడు, సప్త అశ్వములుకల రథముకలవాడు, బంగారు వర్ణముకలవాడు, చతుర్భుజుడు, పద్మద్వయము, అభయముద్ర. వరదముద్ర కల హస్తములు కలవాడు, కాలచక్రమును నడపువాడు, శ్రీ సూర్యనారాయణుని ఎవడు తెలిసికొనునో వాడు బ్రాహ్మణుడు. భూః, భువః, సువః అనివ్యాహృతులు. సూర్యునియొక్క శ్రేష్ఠమైనదది, దేవుడైన భర్గుడు మాయొక్క బుద్ధులను ప్రేరణచేయుగాక. జగత్తునకు, సూర్యుడే ఆత్మ, సూర్యునివలననే ఈ భూతములు పుట్టుచున్నవి. సూర్యునివలననే యజ్ఞము, పర్జన్యుడు, అన్నము, ఆత్మకలుగుచున్నవి. ఓ ఆదిత్యుడా! నీవే ప్రత్యక్షమైన కర్మకర్తవైతివి. కాన నీకు నమస్కారము, నీవే ప్రత్యక్షమైన - కంటికెదురుగా కన్పడు బ్రహ్మవు. నీవే ప్రత్యక్షమైన విష్ణువవు, నీవే ప్రత్యక్ష రుద్రుడవు, నీవే ప్రత్యక్షమైన ఋక్కువి, నీవే ప్రత్యక్ష యజుస్సువి, నీవే ప్రత్యక్ష సామవు, నీవే ప్రత్యక్షమైన అథర్వణవేదమవు. నీవే సర్వఛందస్సున్ను. ఆదిత్యునివలన వాయువు కల్గుచున్నది, ఆదిత్యునివలననే భూమికలుగుచున్నది, ఆదిత్యునివలన జలములు కల్గుచున్నవి, ఆదిత్యునివలన జ్యోతిస్సు కల్గుచున్నది. ఆదిత్యునివలన ఆకాశము, దేవతలు, వేదములు కల్గుచున్నవి.

మం.శ్లో॥ఆదిత్యో వా ఏష ఏతన్మండలం తపతి, అసావాదిత్యో బ్రహ్మ, ఆదిత్యోఽంతఃకరణ మనోబుద్ధిచిత్తాహంకారాః, ఆదిత్యోవై వ్యాన స్సమానోఽపానః ప్రాణః, ఆదిత్యోవై శ్రోత్ర త్వక్చక్షూ రసన ఘ్రాణాః, ఆదిత్యోవై వాక్పాణి పాద పాయూపస్థాః, ఆదిత్యోవై స్పర్శశబ్దరూపరసగంధాః, ఆదిత్యోవై వచనాదానాగమన విసర్గానందాః, ఆనందమయో విజ్ఞానమయో విజ్ఞానఘన ఆదిత్యః, నమో మిత్రాయ భానవే మృత్యోర్మా పాహి, భ్రాజిష్ణవే విశ్వ హేతవే నమః, సూర్యా ద్భవంతి భూతాని సూర్యేణ పాలితానితు. సూర్యేలయం ప్రాప్నువంతి యస్సూర్యస్సోఽహ మేవచ, చక్షుర్నో దేవ స్సవితా చక్షుర్న ఉత పర్వతః, చక్షుర్ధాతా దధాతు నః, ఆదిత్యాయ విద్మహే సహస్రకిరణాయ ధీమహి, తన్నస్సూర్యః ప్రచోదయాత్, సవితా పురస్తా త్సవితా పశ్చాత్తా త్సవితోఽత్తరాత్తా త్సవితాఽధరా త్తాత్, సవితా న స్సువతు సర్వతాతిగ్ం సవితానో రాసతాం దీర్ఘమాయుః[3]

తా:. ఆదిత్యుడే ఈ మండలమును ప్రకాశింపజేయుచున్నాడు. ఈ ఆదిత్యుడే బ్రహ్మ. ఆదిత్యుడు అంతఃకరణము, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారమును. ఆదిత్యుడే వ్యానము, సమానము, అపానము, ప్రాణము; ఆదిత్యుడే శ్రోత్రము, త్వక్కు, చక్షుస్సు, రసన, ఘ్రాణమున్ను; ఆదిత్యుడే వాక్కు, ప్రాణి పాదములు, పాయువు, ఉపస్థయున్ను; ఆదిత్యుడే స్పర్శ, శబ్దము, రూపము, రసము. గంధమున్ను; ఆదిత్యుడే వచనము ఆదానము, ఆగమనము విసర్గము, ఆనందమున్ను: ఆనందమయుడు, విజ్ఞానమయుడు, విజ్ఞానఘనుడు, ఆదిత్యుడు. మిత్రుడు, భానునకు నమస్కారము. మృత్యువునుండి నన్ను రక్షింపుము. ప్రకాశించు స్వభావముకల, విశ్వమునకు కారణమైన వానికి నమస్కారము. సూర్యునివలన ప్రాణులు పుట్టుచున్నవి. సూర్యునిచే రక్షింపబడుచున్నవి. సూర్యునియందే లయమగుచున్నవి. ఎవడు సూర్యుడో అతడేనేను. దేవుడైన సవిత నాకు చక్షువు: పర్వతమువంటి అతడే నాకు చక్షువు; ధాత మాకు చక్షుస్సు నిచ్చుగాక. ఆదిత్యుని తెలిసికొందుము. సహస్ర కిరణుని గుర్తింతుము. ఆ సూర్యుడు మమ్ము ప్రేరేపించుగాక. ముందు సవిత, వెనుక సవిత, ఉత్తరమున, దక్షిణమున సవిత. సవిత మాకు సకల శుభములు చేకూర్చుగాక. సవిత మాకు దీర్ఘాయువు నిచ్చుగాక.

మం.శ్లో॥ఓమిత్యేకాక్షరం బ్రహ్మ, ఘృణిరితి ద్వే అక్షరే, సూర్య ఇత్యక్షరద్వయం, ఆదిత్య ఇతి త్రీణ్యక్షరాణి, ఏతస్యైవ సూర్యస్యాష్టాక్షరోమనుః, యస్సదాహరహర్జపతి, స వై బ్రాహ్మణో భవతి, స వై బ్రాహ్మణో భవతి, సూర్యాభిముఖో జప్త్వా మహావ్యాధిభయా త్ప్రముచ్యతే, అలక్ష్మీర్నశ్యతి, అభక్ష్యభక్షణా త్పూతోభవతి, అగమ్యాగమనా త్పూతోభవతి, పతితసంగ భాషణా త్పూతో భవతి, అసత్యంభాషణా త్పూతో భవతి, మధ్యాహ్నే సూర్యాభిముఖః

పఠేత్, సద్యోత్పన్నం పంచమహాపాతకాత్ ప్రముచ్యతే, సైషా సావిత్రీ విద్యా నకించిదపి నకస్మైచిత్ ప్రశగ్ంసయేత్, య ఏతాం మహాభాగః ప్రాతః పఠతి సభాగ్యవాన్ జాయతే పశూన్విందతి వేదార్థం లభతే, త్రికాలమేత జప్త్వా క్రతుశతఫల మవాప్నోతి, హస్తాదిత్యే జపతి స మహామృత్యుం తరతి స మహామృత్యుం తరతి య ఏవం వేదేత్యుపనిషత్[4]

(సూర్యోపనిష త్సమాప్తా) (శ్రీసూర్యమంత్రము :- ఘృణిస్సూర్య ఆదిత్యోమ్.)

తా:- ఓం అను ఒక్క అక్షరమే బ్రహ్మ. ఘృణిః అని రెండక్షరములు. సూర్యః అని రెండక్షరములు. ఆదిత్యః అని మూడక్షరములు. ఒక్క సూర్యునికే ఎనిమిది అక్షరములుకల మూలమంత్రము. ఎవడు దీనిని ప్రతి దినము జపించునో, అతడు బ్రాహ్మణుడగును. సూర్యాభిముఖుడై జపించి, మహావ్యాధి భయమునుండి విముక్తుడగును. అలక్ష్మి నశించును. తినరానిది తినుటవలన కల్గిన పాపమునుండి విముక్తుడగును. వెళ్ళకూడని స్త్రీవద్దకు వెళ్ళినందున పాతకమువలన విముక్తుడగును. పతితునితో కలిసినందున, మాట్లాడినందున పవిత్రుడగును. అసత్యంభాషణవలన పవిత్రుడగును. మధ్యాహ్నమున సూర్యాభిముఖుడై పఠించవలెను, పంచమహాపాతకములనుండి విముక్తుడగును. ఈ సావిత్రి విద్య ఎవ్వరికిని చెప్పరాదు. ఎవడీ విద్యను ప్రొద్దుననే పఠించునో అతడు భాగ్యవంతుడగును. పశువులను పొందును. వేదార్థమును పొందును. త్రికాలములయందు దీనిని పఠించిన వంద క్రతువులుచేసిన ఫలముకల్గును. హస్తమందు సూర్యుడుండగా జపించిన మహామృత్యువును తరించును. ఎవడిట్లు తెలియునో, ఇది ఉపనిషత్తు.(సూర్యోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M A; Ph; d; గారు).

అక్ష్యుపనిషత్ - 72

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

మం.శ్లో॥అథహ సాంకృతి ర్భగవా నాదిత్య లోకం జగామ త మాదిత్యం నత్వా చాక్షుష్మతీ విద్యయా త మస్తువత్, ఓన్నమో భగవతే శ్రీసూర్యాయాక్షితేజసే నమః, ఓం ఖేచరాయ నమః, ఓం మహాసేనాయ నమః, ఓం తమసే నమః, ఓం రజసే నమః, ఓం సత్వాయ నమః, ఓం అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మాఽమృతం

గహాయు, ఉష్ణో భగవాం చ్ఛుచి రూపః, హంసో భగవాం చ్ఛుచిరూపః ప్రతిరూపః, విశ్వ రూపం ఘృణినం జాతవేదసగ్ం హిరణ్మయం జ్యోతిరూపం తపంతమ్, సహస్రరశ్మి శ్శతధా వర్తమానః పురుషః ప్రజానాముదయ త్యేష సూర్యః[1]

తా:- భగవంతుడగు సాంకృతిముని ఆదిత్యలోకమునకు వెళ్ళెను ఆదిత్యునికి నమస్కరించి చాక్షుష్మతీ విద్యచే ఆదిత్యుని స్తుతించెను. అక్షితేజస్సురూపమైన భగవంతుడగు సూర్యునికి నమస్కారము. ఖేచరునకు మహాసేనునకు తమస్సునకు, రజస్సునకు సత్వునకు నమస్కారము నన్ను అసత్తునుండి సత్తును పొందింపుము తమస్సునుండి జ్యోతిస్సును పొందింపుము మృత్యువునుండి అమృతమును పొందింపుము ఉష్ణుడైన భగవంతుడు శుచిరూపుడు. హంసుడగు భగవంతుడు శుచిరూపుడు, ప్రతిరూపుడు విశ్వరూపుడు ఘృణికలవాడు, జాతవేదసుడు. హిరణ్మయుడు జ్యోతిరూపుడు ప్రకాశించునట్టివాడు వేయి కిరణములుకలవాడు, వంద విధముల ఉన్నవాడై పురుషుడు సూర్యుడు ప్రజలకు ఉదయించుచున్నాడు

మం.శ్లో ఓం నమో భగవతే శ్రీసూర్యాయాదిత్యాయాక్షితేజసేఽహో వాహినీ వాహినీ వా స్వాహేతి, ఏవం చాక్షుష్మతీ విద్యయా స్తుత శ్శ్రీసూర్యనారాయణ స్సుప్రీతోఽబ్రవీత్, చాక్షుష్మతీం విద్యాం బ్రాహ్మణో యో నిత్యమధీతే నతస్యాక్షిరోగో భవతి నతస్య కులేఽంధో భవతి, అష్టౌ బ్రాహ్మణా న్గ్రాహయిత్వాథ విద్యాసిద్ధిర్భవతి యఏవం వేద నమహాన్ భవతి[2]

తా:- భగవంతుడైన శ్రీ సూర్యునికి అక్షి తేజస్వరూపుడైన ఆదిత్యునకు నమస్కారము ఇట్లు చాక్షుష్మతీ విద్యచే స్తుతింపబడినవాడై శ్రీ సూర్యనారాయణుడు సుప్రీతుడై పల్కెను. ఏ బ్రాహ్మణుడు నిత్యమును చాక్షుష్మతీ విద్యను అధ్యయనముచేయునో, అతనికి అక్షిరోగమురాదు అతని కులమున ఎవడును అంధుడుకాడు ఎనమండ్రు బ్రాహ్మణులకు భోజనము పెట్టిన విద్యాసిద్ధియగును ఇట్లెవడెరుగునో వాడు గొప్పవాడగును.

మం.శ్లో॥అథహ సాంకృతి రాదిత్యం పప్రచ్ఛ భగవన్ బ్రహ్మవిద్యాం మేబ్రూహీతి తమాదిత్యోహోవాచ, సాంకృతే శృణు వక్ష్యామి తత్వజ్ఞానగ్ం సుదుర్లభం, యేన విజ్ఞానమాత్రేణ జీవన్ముక్తో భవిష్యసి, సర్వమేక మజగ్ం శాంత మనంతం ధ్రువ మవ్యయమ్, పశ్య న్భూతార్థచిద్రూపగ్ం శాంత ఆస్వ యథాసుఖమ్, అవేదనం విదుర్యోగం చిత్తక్షయ మకృత్రిమమ్[3]

తా:- తరువాత సాంకృతి ఆదిత్యుని అడిగెను. హే భగవాన్ బ్రహ్మవిద్యను నాకు చెప్పుము అని. ఆదిత్యుడతనితో చెప్పెను - సాంకృతీ! వినుము. చెప్పెదను. దేనిని తెలిసినందున జీవన్ముక్తుడవగుదువో. అట్టి

తత్వజ్ఞానము సుదుర్లభము. సర్వము, ఏకము, అజము, శాంతము, అనంతము, ధ్రువము, అవ్యయమునైన చిద్రూపమునుచూచి, శాంతుడవై యథాసుఖముగా ఉండుము. అకృత్రిమమైన చిత్తక్షయమును అవేదనమైన యోగముగా నెరుగుదురు.

మం.శ్లో॥యోగస్థః కురు కర్మాణి నీరసో వాథ మా కురు, విరాగముపయాత్యంత ర్వాసనా స్వను వాసరమ్, క్రియాసూదారరూపాసు క్రమతే మోదతేఽన్వహమ్, గ్రామ్యాసు జడ చేష్టాసు సతతం విచికిత్సతే, నోదాహరతి మర్మాణి పుణ్యకర్మాణి సేవతే, అనన్యోద్వేగ కారీణి మృదుకర్మాణి సేవతే, పాపాద్బిభేతి సతతం నచ భోగమపేక్షతే, స్నేహప్రణయ గర్భాణి పేశలాన్యుచితానిచ, దేశకాలోపపన్నాని వచనా న్యభిభాషతే, మనసా కర్మణా వాచా సజ్జనా నుపసేవతే, యతః కుత శ్చిదానీయ నిత్యగ్ం శాస్త్రా ణ్యపేక్షతే, తదాసౌ ప్రథమా మేకాం ప్రాప్తో భవతి భూమికామ్, ఏవం విచారవాన్యస్స్యా త్సంసారోత్తారణం ప్రతి, సభూమికావా నిత్యుక్త శ్శేష స్త్వార్య ఇతి స్మృతః[4]

తా:- యోగయుక్తుడవై కర్మలనుచేయుము; నీరసుడవై (ఇష్టములేక) చేయకుము, అంతర్వాసనలందు దిన దినమునకు విరాగము కల్గును. ఉదారమైన క్రియలందు దినదినము ప్రసరించును. తృప్తిచెందును. గ్రామ్యమైన జడమైన చేష్టలందు ఎల్లప్పుడును సంశయించును. రహస్యముల నుదాహరించడు, పుణ్యకర్మల సేవించును. అన్యో ద్వేగకారులుకాని మృదుకర్మలను సేవించును. ఎప్పుడు పాపమునకు భయపడును, భోగమునపేక్షించడు. స్నేహము, చనువు ఉన్న మృదువైన ఉచితమైన, దేశకాలములకు తగిన వాక్యములను మాట్లాడును. మనస్సుచేతను. వాక్కుచేతను. కర్మచేతను సజ్జనులను సేవించును.- ఎక్కడో ఒకచోటనుండి తెచ్చి, నిత్యమును, శాస్త్రములను అపేక్షించును. అప్పటి కితడు ప్రథమమైన ఒక భూమికనుపొందినవాడగును. సంసారమును తరించుటను గురించి, ఇట్లెవడు విచారణకలవాడో వాడు భూమికావంతుడుగా చెప్పబడును. తక్కినవాడు ఆర్యుడనబడును -

మం.శ్లో॥విచారనామ్నీ మితరామాగతో యోగభూమికామ్, శ్రుతి స్మృతి సదాచార ధారణాధ్యాన కర్మణః, ముఖ్యయా వ్యాఖ్యయా ఖ్యాతాన్ శ్రయతి శ్రేష్ఠపండితాన్, పదార్థప్రవిభాగజ్ఞః కార్యాకార్యవినిర్ణయమ్. జానాత్యధిగత శ్రావ్యో గృహం గృహపతిర్యథా, మదాభిమాన మాత్సర్య లోభమోహాతిశాయితామ్, బహిరప్యాస్థితా మీషత్త్యజత్యహిరివ త్వచమ్, ఇత్థంభూతమతి శ్శాస్త్ర గురు సజ్జన సేవయా, న రహస్యమశేషేణ యథావదధిగచ్ఛతి, అసంసర్గాభిధామన్యాం తృతీయాం యోగభూమికామ్, తతః పతత్యసౌ కాంతః పుష్ప శయ్యా మివామలామ్, యథావచ్ఛాస్త్ర వాక్యార్థమతి మాధాయ నిశ్చలామ్, తాపసా

శ్రమవిశ్రాంతై రధ్యాత్మ కథనక్రమైః శిలాశయ్యాసనాసీనో జరయత్యాయురాతతమ్. వనావని విహారేణ చిత్తోపశమశోభినా, అసంగసుఖసౌఖ్యేన కాలం నయతి నీతిమాన్, అభ్యాసాత్సాధుశాస్త్రాణామ్, కరణాత్పుణ్యకర్మణామ్, జంతో ర్యథావ దేవేయం వస్తు దృష్టిః ప్రసీదతి, తృతీయాం భూమికాం ప్రాప్య బుద్ధోఽనుభవతి స్వయమ్[5]

రా:- విచారణయను పేరుకల ఇతర యోగ భూమికను పొందినవాడు శ్రుతి, స్మృతి, సదాచారము, ధారణా ధ్యాన కర్మయొక్క ముఖ్యమైన వ్యాఖ్యచే ప్రసిద్ధులైన పండిత శ్రేష్ఠులను ఆశ్రయించును. పదార్థవిభాగము నెరిగినవాడు, వినవలసినవాటిని విన్నవాడై కార్యాకార్య నిర్ణయమును గృహపతి గృహమునువలె తెలిసికొనును. మదము, అభిమానము, మాత్సర్యము, లోభము, మోహము ఎక్కువగావున్న బాహ్యమైనబుద్ధిని సర్పము త్వక్కును(కుబుసమును) వలె వదలును. ఇట్టి బుద్ధికలవాడు శాస్త్ర, గురు, సజ్జనుల సేవచే రహస్యములేకుండా పూర్తిగా ఉన్నదున్నట్లుగా తెలిసికొనును. అసంసర్గమను మరొక తృతీయభూమికను, కాంతుడు స్వచ్ఛమైన పుష్పశయ్యనువలెపొందును. శాస్త్రవాక్యార్థ బుద్ధి యథావత్తుగా నిశ్చలముగాపొంది, తాపసాశ్రమము లక్ష్యముగాకల అధ్యాత్మ కథనక్రమములచే రాయినే శయ్యగాను ఆసనముగాను చేసికొని దీర్ఘమైన ఆయువును గడపును. వనభూమి విహారముతో చిత్తోపశాంతిచే శోభించుచు, అసంగమందున్న సుఖముతో నీతిమంతుడై కాలముగడుపును. శాస్త్రములను బాగుగా అభ్యసించుటవలనను, పుణ్యకర్మల చేయుటవలనను, ప్రాణియొక్క వస్తుదృష్టి యథావస్తువుగా ప్రసన్నమగును. బుద్ధిమంతుడు ఈ తృతీయ భూమికను పొంది, స్వయముగా అనుభవించును.

మం.శ్లో॥ద్విప్రకార మసంసర్గం తస్యభేద మిమంశృణు, త్రివిధోఽయ మసంసర్గ స్సామాన్యః శ్రేష్ఠ ఏవచ, నాహంకర్తా న భోక్తాచ నబాధ్యో నచబాధకః, ఇత్యసంజన మర్థేషు సామాన్యాసంగనామకమ్, ప్రాక్కర్మనిర్మితం సర్వమీశ్వరాధీన మేవవా, సుఖం వా యదివా దుఃఖం నైవాత్ర మమకర్తృతా, భోగాభోగా మహారోగా స్సంపదః పరమాపదః, వియోగాయైవ సంయోగా ఆధయో వ్యాధయో ధియాం, కాలశ్చ కలనోద్యుక్త స్సర్వభావాననారతమ్, అనాస్థయేతి భావానాం యదభావన మాంతరమ్, వాక్యార్థలబ్ధమనస స్సామాన్యోఽసావసంగమః, అనేన క్రమయోగేన సంయోగేన మహాత్మనామ్, నాహం కర్తేశ్వరః కర్తా కర్మవా ప్రాక్తనం మమ, కత్వాదూరతరే మానమితి శబ్దార్థభావనామ్, యన్మౌనమానసం శాంతం తచ్ఛ్రేష్ఠా సంగ ఉచ్యతే, సంతోషామోదమధురా ప్రథమోదేతి భూమికా, భూమిప్రోదితమాత్రోఽంత రమృతాంకురికైవ సా, ఏషాహి పరిమృష్టాంతర న్యాసాం ప్రసవైకభూః, ద్వితీయాంచ తృతీయాంచ భూమికాం ప్రాప్నుయాత్తతః[6]

తా:- అసంసర్గము రెండు రకములు. దాని భేదమును వినుము. సామాన్యమని శ్రేష్ఠమని అసంసర్గము రెండు రకములు. నేను కర్తనుకాను, భోక్తనుకాను, బాధ్యుడనుకాను, బాధకుడనుకాను. ఇట్లు విషయములందు సంగము లేకపోవుట సామాన్యాసంగము. ప్రాక్కర్మనిర్మితముకాని, సర్వము ఈశ్వరాధీనముకాని, సుఖముకాని, దుఃఖముకాని, ఇక్కడ నా కర్తృత్వమేమియులేదు. భోగాభోగములు మహారోగములు, సంపదలే పరమ ఆపత్తులు; సంయోగములు వియోగము నకే; ఆధులు, వ్యాధులును కాలముకలనోద్యుక్తమైనది. అన్ని భావములను ఎల్లప్పుడు జరుపుచుండును. అన్ని భావముల మీద ఆస్థలేకుండ అంతరభావనలేకుండుట, వాక్యార్థలబ్ధమనస్సునకు ఉన్నది సామాన్యాసంగమనబడును. ఈ క్రమముగా మహాత్ముల సహవాసముచేతను, నేను కర్తనుకాను, ఈశ్వరుడే కర్త. లేదా నా ప్రాక్తనకర్మయే కర్త. దూరముగా నుండుటయే మంచిది. అని శబ్దార్థభావననుకలిగి మౌనమైన మనస్సుకల్గి, శాంతముగానుండుట శ్రేష్ఠాసంగమనబడును. సంతోష, ఆమోదములతో మధురమైన మొదటిభూమిక కల్గును. తడిపిన భూమినుండిపుట్టి అమృతాంకురములాంటిదది. ఇదే అంతరము, పరిశోధింపబడి తక్కినవాటినికల్గించునది. తరువాత రెండు మూడు భూమికలను పొందును.

మం॥ శ్లో॥ శ్రేష్ఠా సర్వగతా హ్యేషా తృతీయా భూమికాఽత్రహి, భవతి ప్రోజ్ఝితాశేష సంకల్ప కలనః పుమాన్, భూమికాత్రితయాభ్యాసా దజ్ఞానే క్షయమాగతే, సమం సర్వం ప్రపశ్యంతి చతుర్థీం భూమికాం గతాః, అద్వైతే స్థైర్యమాయాతే ద్వైతేచ ప్రశమం గతే, పశ్యంతి స్వప్నవల్లోకం చతుర్థీం భూమికాం గతాః, భూమికాత్రితయం జాగ్ర చ్చతుర్థీ స్వప్న ఉచ్యతే, చిత్తం తు శరదభ్రాంశవిలయం ప్రవిలీయతే, సత్తావశేష ఏవాస్తే పంచమీం భూమికాం గతాః, జగద్వికల్పో నోదేతి చిత్తస్యాత్ర విలాపనాత్, పంచమీం భూమికా మేత్య సుషుప్తపదనామికామ్, శాంతాశేషనిశ్శేషాంశ స్తిష్ఠత్యద్వైతమాత్రకః, గళితద్వైత నిర్భానో ముదితోఽంతః, ప్రబోధవాన్, సుషుప్త మనఏవాస్తే పంచమీం భూమికాం గతః, అంతర్ముఖతయా తిష్ఠన్ బహిర్వృత్తిపరోఽపి సన్, పరిశ్రాంతతయా నిత్యం నిద్రాళు రివ లక్ష్యతే, కుర్వన్నభ్యాసమేతస్యాం భూమికాయాం వివాసనః, షష్ఠీం తుర్యాభిధా మన్యాం క్రమా త్పతతి భూమికామ్[7]

తా:- ఇక్కడ ఈ తృతీయ భూమిక శ్రేష్ఠమైనది. పురుషుడు విడిచిన అశేష సంకల్పములు కలవాడగును. ఈ మూడు భూమికల నభ్యాసము చేసినందున అజ్ఞానము క్షయముకాగా, నాల్గవ భూమికను పొందినవారు సర్వమును సమముగా చూచెదరు. ద్వైతము శాంతిని పొందగా, అద్వైతము స్థైర్యమును పొందగా నాల్గవ భూమికను పొందినవారు లోకమును స్వప్నమునువలె చూచెదరు. భూమికా త్రితయము జాగ్రదవస్థలోనిది, చతుర్థి స్వప్నము. చిత్తము

శరత్కాలములోని మబ్బుతునకవలె నాశముపొందును పంచమభూమికను పొందినవారు సత్త్వావశిష్టులుగా నుందురు ఇక్కడ చిత్తము లయమైనందున జగద్వికల్పమే కల్గదు సుషుప్తమను పంచమభూమికనుపొంది శాంతమైన అశేష, నిశ్శేష అంశలుకలవారై, అద్వైత మాత్రమున్నవారగుచు ద్వైతనిర్భాసముపోయి అంతఃప్రబోధముకల్గి ఆనందము కలవారగుచు పంచమ భూమికనుపొంది సుషుప్తిలోన్న మనస్సుకలవారగుచు బహిర్వృత్తియున్నను అంతర్ముఖుడుగానే ఉండి, నిత్యము పరిశ్రాంతుడై యున్నందున నిద్రించుచున్నట్లేయుండును వాసనలులేనివారై, యీ భూమికయందే అభ్యాసమును చేయుచు, క్రమముగా ఆరవ భూమికను తుర్యాఖ్యను చేరుకొనును

మం.శ్లో॥ యత్ర నాసన్న సద్రూపో నాహం నాప్యనహంకృతిః, కేవలం క్షీణ మనన ఆస్తే ద్వైతేతి నిర్భయః, నిర్గ్రంధి శ్శాంత సందేహో జీవన్ముక్తో విభావనః, అనిర్వాణోఽపి నిర్వాణశ్చిత్రదీపఇవ స్థితః, షష్ఠ్యాం భూమావసౌస్థిత్వా సప్తమీం భూమి మాప్నుయాత్, విదేహముక్తతా ప్రోక్తా సప్తమీ యోగభూమికా, అగమ్యా వచసాం శాంతా సాసీమా సర్వభూమిషు, లోకానువర్తనం త్యక్త్వా త్యక్త్వా దేహానువర్తనం, శాస్త్రానువర్తనం త్యక్త్వా స్వాధ్యాసాపనయం కురు, ఓంకారమాత్రమఖిలం విశ్వప్రాజ్ఞాదిలక్షణమ్, వాచ్యవాచకతా భేదాద్భేదేనానుపలబ్ధితః, అకారమాత్రం విశ్వస్స్యా దుకారస్తైజసః స్మృతః, ప్రాజ్ఞో మకార ఇత్యేవం పరిపశ్యే త్క్రమేణతు సమాధికాలాత్ ప్రాగేవ విచింత్యాతి ప్రయత్నతః స్థూల సూక్ష్మ క్రమాత్సర్వం చిదాత్మని విలాపయేత్, చిదాత్మానం నిత్యశుద్ధబుద్ధముక్త సదద్వయః, పరమానందసందోహో వాసుదేవోఽహమోమితి, ఆదిమధ్యావసానేషు దుఃఖగ్ం సర్వ మిదయతః, తస్మాత్సర్వం పరిత్యజ్య తత్త్వనిష్ఠో భవానఘ, అవిద్యాతిమిరాతీతగ్ం సర్వాభాసవివర్జితమ్, ఆనందమమలగ్ం సిద్ధం మనోవాచా మగోచరమ్, ప్రజ్ఞాన ఘనమానందం బ్రహ్మాస్మీతి విభావయే దిత్యుపనిషత్[8] (అక్ష్యుపనిష త్సమాప్తా)

తా.. ఎక్కడ సద్రూపములేనివాడో అహంలేదో, అనహంకృతియులేదో ద్వైతభయములేనివాడై కేవలము మననము క్షీణమైయుండునో గ్రంథిలేనివాడై, సందేహములులేనివాడై, భావనలేనివాడై, జీవన్ముక్తుడగును మోక్షము పొందకున్నను నిశ్చలముగానున్నవాడై చిత్రగతమైన దీపమువలె నుండును షష్ఠభూమికనుండి సప్తభూమికను పొందును సప్తమయోగభూమిక విదేహముక్తి అనబడును వాక్కులకందనిది, శాంతమైనది, అన్ని భూమికలకు పరాకాష్ఠయైనది. లోకానువర్తనమును దేహానువర్తనమును వదలి, శాస్త్రానువర్తనమును వదలి తన అధ్యాసను పోగొట్టును అఖిలము ఓంకారమాత్రము, విశ్వ ప్రాజ్ఞ మున్నగు లక్షణముకలది, వాచ్యవాచకతాభేదమున, భేదముగా ప్రత్యక్షము కానందున. అకారమాత్రము విశ్వుడు, ఉకారము తైజసుడు మకారము ప్రాజ్ఞుడు అని క్రమముగా చూడవలెను సమాధికాలముకన్న మున్నుగానే అతి ప్రయత్నముతో ఆలోచించి, స్థూలసూక్ష్మక్రమమున సర్వమును చిదాత్మయందు

లయము చేయవలెను చిదాత్మను నిత్యశుద్ధ బుద్ధ ము_క్త, సదద్వయుడై, పరమానంద సందోహముకలవాడై నేను వాసుదేవుడనని, ఆదిమధ్య అవసానములందు ఇది సర్వము దుఃఖము, అని దానినంతను వదలి ఓ అనఘా! తత్త్వ విషుడవగుము అవిద్యయను తిమిరమునకతీతమైన సర్వాభాసలులేని, ఆనందరూపమైన అమలమైన సిద్ధమైన మనో వాక్కులకగోచరమైన, ప్రజ్ఞాన ఘనము ఆనందమునైన బ్రహ్మయే నేను అని భావింపవలెను అని ఉపనిషత్తు (అక్ష్యుపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 1064 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్య ములు వ్రాసిన పండితులు: తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M A. P hd; గారు)

అ ధ్యా త్మో ప ని ష త్ - 73

(శుక్లయజుర్వేదాంతర్గతము)(శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో॥ యత్రాంతర్యామ్యాది భేద స్తత్త్వతో న హి యుజ్యతే।
నిర్భేదం పరమాద్వైతం స్వమాత్ర మవశిష్యతే॥

తా. ఎచ్చట అంతర్యామ్యాది భేదము యథార్థముగా లేదో ఆ స్థానమే, భేదరహితముగా పరమా ద్వైతముగ స్వమాత్రముగ (పరబ్రహ్మము) శేషించుచున్నది

మం.శ్లో॥ అ న్తః శరీరే నిహితో గుహాయా మజ ఏకో నిత్యమస్య పృథివీ శరీరం యః పృథివీ మ న్తరే సఞ్చర న్యం పృథివీ నవేద, య స్యాఽపః శరీరం య ఆపోఽ న్తరే సఞ్చర న్యం తేజో నవేద, యస్య వాయుశ్శరీరం యో వాయు మ న్తరే సఞ్చర న్యం వాయుర్న వేద, యస్యాఽకాశ శ్శరీరం య ఆకాశ మ న్తరే సఞ్చర న్య మా కాశో నవేద, యస్య మన శ్శరీరం యో మనో న్తరే సఞ్చర న్యం మనో నవేద, యస్య బుద్ధి శ్శరీరం యో బుద్ధి మ న్తరే సఞ్చర న్యం బుద్ధిర్న వేద, యస్యాఽహఙ్కార శ్శరీరం యోఽహఙ్కార మంతరే సఞ్చర న్యమహఙ్కారో నవేద, యస్యచిత్తం శరీరం య శ్చి త్త మ న్తరే సఞ్చర న్యం చి త్తం నవేద, యస్యాఽవ్యక్తం శరీరం యోఽవ్యక్త మ న్తరే సఞ్చర న్య మవ్యక్తం నవేద, యస్యాక్షరం శరీరం యోఽక్షర మ న్తరే సఞ్చర న్య మక్షరం నవేద, యస్య మృత్యుశ్శరీరం యో మృత్యు మ న్తరే సఞ్చర న్యం మృత్యుర్న వేద, స ఏష సర్వభూతాఽ న్తరాఽత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః[1]

తా:- దేహములోపల స్థితమగు (బుద్ధి) గుహయందున్నవాడు, అజుడు. ఒక్కడు, నిత్యుడు అగు నెవ్వనికి ఈ పృథివి దేహమో. ఎవడు ఈ పృథివిలోపల సంచరించుచున్నాడో, ఎవరిని ఆ పృథివి తెలిసికొనలేదో; ఎవరికి జలములు దేహమో, ఎవడు జలములలో సంచరించుచున్నాడో, ఎవరిని జలములు తెలియలేవో; ఎవనికి తేజస్సు దేహమో. ఎవడు తేజస్సులో సంచరించుచున్నాడో, ఎవరిని ఆ తేజస్సు తెలియలేదో; ఎవనికి వాయువు దేహమో,ఎవడు వాయువులో సంచరించుచున్నాడో, ఎవనిని వాయువు తెలియలేదో: ఎవనికి ఆకాశము దేహమో, ఎవడు ఆ యాకాశములో సంచరించుచున్నాడో. ఎవరిని ఆ యాకాశము తెలియలేదో; ఎవనికి మనస్సు దేహమో,ఎవడు మనస్సులోపల సంచరించుచున్నాడో, ఎవరిని ఆ మనస్సు తెలియలేదో; ఎవనికి బుద్ధిదేహమో, ఎవడు బుద్ధిలోపల సంచరించుచున్నాడో, ఎవరిని ఆ బుద్ధి తెలియలేదో, ఎవరికి అహంకారము దేహమో, ఎవడు అహంకారములోపల సంచరించుచున్నాడో, ఎవరిని అహంకారము తెలియలేదో, ఎవనికి చిత్తము దేహమో, ఎవడు చిత్తములోపల సంచరించుచున్నాడో, ఎవరిని ఆ చిత్తము తెలియలేదో, ఎవనికి అవ్యక్తము దేహమో. ఎవడు అవ్యక్తములోపల సంచరిచుచున్నాడో, ఎవనిని ఆ అవ్యక్తము తెలియలేదో, ఎవరికి అక్షరము దేహమో, ఎవడు అక్షరములోపల సంచరించుచున్నాడో, ఎవరిని ఆ యక్షరము తెలియలేదో, ఎవనికి మృత్యువు దేహమో, ఎవడు మృత్యువులోపల సంచరించుచున్నాడో, ఎవనిని మృత్యువు తెలియలేదో, సర్వభూతాంతరాత్ముడు, పాపరహితుడు దివ్యుడు, దేవుడునగు ఆ నారాయణుడు ఒక్కడే (ఉన్నాడు.)

మం.శ్లో॥అహం మమేతి యో భావో దేహాక్షాదా వనాత్మని, అధ్యాసోఽయం నిరస్తవ్యో విదుషా
బ్రహ్మనిష్ఠయా. జ్ఞాత్వా స్వం ప్రత్యగాత్మానం బుద్ధితద్వృత్తిసాక్షిణమ్, సోఽహ మిత్యేవ
తద్వృత్త్యా స్వాఽన్యత్రాఽఽత్మమతిం త్యజేత్. లోకాఽనువర్తనం త్యక్త్వా, త్యక్త్వా
దేహాఽనువర్తనమ్, శాస్త్రాఽనువర్తనం త్యక్త్వా స్వాధ్యాసాపనయం కురు[౭]

తా:- అనాత్మగానున్న యీ దేహాదులన్నింటియందును నున్నట్టి అహం, మమ యను భావమునకు అధ్యాసమనిపేరు. విద్వాంసుడు ఈ మిధ్యాజ్ఞానమును అనాత్మ నిరస్తరూపములో బ్రహ్మనిష్ఠతో జయించవలెను. ఈ శరీరేంద్రియాదులన్నింటికంటె వేరుగానున్న ఆత్మయే ప్రత్యగాత్మ. అందువలన ఆ ప్రత్యగాత్మ బుద్ధ్యాది వ్యాపారములన్నింటికిని సాక్షిగా గ్రహించి, ఆ ప్రత్యగాత్మయే నేను అని తెలిసికొని, అట్టి వృత్తిలో స్థిరముగానుండి. "దేహేంద్రియాదులు నేను" అను భ్రాంతిని విడిచిపెట్టవలెను.— లోకానువర్తనమును విడిచిపెట్టి, దేహానువర్తనమును త్యజించి, శాస్త్రానువర్తనమును వదలి, ఈ శరీరాదులు నేను అనుస్వాధ్యాసమునుగూడ త్యజించుము. (లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసన, దేహాత్మ భ్రాంతి, వీటన్నింటిని విడిచిపెట్టుము.)

మం.శ్లో॥స్వాత్మన్యేవ సదా స్థిత్వా మనో నశ్యతి యోగినః యుక్త్యా శ్రుత్యా స్వానుభూత్యా
జ్ఞాత్వా సార్వాత్మ్య మాత్మనః నిద్రాయా లోకవార్తాయా శ్శబ్దాదే రాత్మవిస్మృతేః, క్వచి
న్నావసరం దత్వా చిన్తయాఽత్మాన మాత్మని, మాతాపిత్రో ర్మలోద్భూతం మలమాంస

మయం వపుః, త్యక్త్వా చణ్డాలవద్దూరం బ్రహ్మీభూయ కృతీ భవ. ఘటాఽకాశం మహాఽకాశ ఇవాత్మానం పరాత్మని, విలాప్యాఽఖణ్డభావేన తూష్ణీం భవ సదా మునే. స్వప్రకాశ మధిష్ఠానం స్వయం భూయ సదాఽఽత్మనా, బ్రహ్మాండమపి పిణ్డాఽణ్డం త్యజ్యతాం మలభాండవత్. చిదాత్మని సదాఽఽనన్దే దేహరూఢా మహం ధియమ్, నివేశ్య లిఙ్గముత్సృజ్య కేవలో భవ సర్వదా[౩]

తా:- స్వాత్మయందే స్థితుడై యుండి, ఆ స్వాత్మయందే నివసించు యోగీశ్వరుని మనస్సు నశించక యుండదు (నశించును.) దీనిలో ఆశ్చర్యములేదు. యుక్తి, శ్రుతి, స్వానుభూతి అను ఈ మూడింటితో తెలిసికొనును.- శబ్దాదులను గౌరవించక, ఆత్మను విస్మరించక, అయుక్తమార్గములో నిద్రించక, లోకవ్యవహారములో చిక్కుకొనక, సర్వదా ఆత్మధ్యానమును చేయుచుండవలెను. అందువలన అనాత్మ బహిష్కరింపబడును.— మాతాపితృ మలములతో పుట్టి, మలమాంసమయముగానున్న ఈ దేహము శుచియైనదికాదు. అందువలన అసహ్యమగు ఈ శరీరమును దూరము చేసి (తనకంటే వేరుగాచేసి) బ్రహ్మమే నేను అని భావించి కృతకృత్యుడవగుము.— జీవాత్మ పరమాత్మలు భిన్నులని భావము కలిగినచో, ఘటాకాశమును మహాకాశమునందు లయింపజేసిన రీతిగా, అఖండభావముతో జీవాత్మను పరమాత్మయందు సదా లయింపజేసి, తూష్ణీంభావుడవగుము.— స్వప్రకాశముగానున్న అధిష్ఠానాత్మ తానే అగును. అందువలన తనచే తన్నే తెలిసికొని, దేహరూప పిండాండమును, సమష్టిరూప బ్రహ్మాండమును, మలభాండమువలె త్యజించుము.— అనాదియైన అజ్ఞానముతో దేహాత్మభావముతో దుఃఖమును పొందుచున్నావు. అందువలన దేహాదులయందున్న అహం బుద్ధిని ఆత్మయందు దృఢీకరించి సర్వదా కేవలమగు అద్వితీయ పరబ్రహ్మవై యుండుము.

మం.శ్లో॥ యత్రైష జగదాభాసో దర్పణాఽన్తః పురం యథా, తద్బ్రహ్మాఽహమితి జ్ఞాత్వా కృతకృత్యో భవానఘ, అహఙ్కారగ్రహాన్ముక్తః స్వరూప ముపపద్యతే, చంద్రవద్విమలః పూర్ణ స్సదాఽఽనన్దః స్వయం ప్రభః, క్రియానాశాద్భవే చ్చిన్తా నాశోఽస్మాద్వాసనాక్షయః, వాసనాప్రక్షయో మోక్ష స్స జీవన్ముక్తి రిష్యతే, సర్వత్ర సర్వత స్సర్వ బ్రహ్మ మాత్రాఽవలోకనమ్, సద్భావవాసనాదార్ఢ్యా ద్వాసనా లయమశ్నుతే, ప్రమాదో బ్రహ్మనిష్ఠాయాం న కర్తవ్యః కదాచన, ప్రమాదో మృత్యురిత్యాహు ర్విద్యాయాం బ్రహ్మవేదినః[4]

తా:- అనఘా! అద్దమునందు కనిపించు అంతఃపుర ప్రతిబింబము రీతిగా, ఏ పరబ్రహ్మమునందు ఈ మిథ్యాజగత్తు కనిపించుచున్నదో; ఆ బ్రహ్మమే నేనని నిశ్చయించుకొని కృతకృత్యుడవుకమ్ము!— రాహుగ్రహ ముక్తుడగు చంద్రునివలె అహంకారరహితునకు అఖండస్థితి చేకూరును. స్వయంప్రభుడగువాడు చంద్రునివలె విమలుడై సంపూర్ణసదానందుడగును.— క్రియ నశించినయప్పుడు, చింతగూడ నశించును. అప్పుడే వాసనాక్షయ

మనసు. వాసనా ప్రక్షయమే మోక్షము. అట్టి స్థితినే జీవన్ముక్తిగా చెప్పెదరు.— సర్వప్రదేశములయందును నీ సర్వ జగత్తునందును బ్రహ్మమాత్రముగా దర్శించుటయే పరబ్రహ్మ సాక్షాత్కారమని చెప్పబడును. అట్టి సమ్యగ్జ్ఞానమువలన మనస్సులోపలనున్న వాసనలు నశించును.— సర్వదా బ్రహ్మ విషయమున కొంచెముకూడ ప్రమాదము కలుగకుండు నట్లు ప్రయత్నించవలెను. బ్రహ్మవాదులగు మహాత్ములు అట్టి ప్రమాదమును మృత్యువని వచించిరి.

మం. శ్లో॥ యథాఽపకృష్టం శైవాలం క్షణమాత్రం న తిష్ఠతి, ఆవృణోతి తథా మాయా ప్రాజ్ఞం వాఽపి పరాఙ్ముఖమ్, జీవతో యస్య కైవల్యం విదేహోఽపి స కేవలః, సమాధినిష్ఠతామేత్య నిర్వికల్పో భవానఘ. అజ్ఞానహృదయగ్రంథే ర్నిశ్శేష విలయస్తదా, సమాధినావికల్పేన యదాఽద్వైతాత్మదర్శనమ్. అత్రాత్మత్వం దృఢీకుర్వ న్నహమాదిషు సన్త్యజన్, ఉదాసీనతయా తేషు తిష్ఠే ద్ఘటపటాదివత్. బ్రహ్మాదిస్తమ్బపర్యంతం మృషామాత్రా ఉపాధయః, తతః పూర్ణం స్వ మాత్మానం పశ్యే దేకాత్మనా స్థితమ్. స్వయం బ్రహ్మ స్వయం విష్ణుః స్వయమింద్ర స్స్వయం శివః, స్వయం విశ్వ మిదం సర్వం స్వస్మా దన్యన్న కించన[౯]

తా:- జలములయందు వ్యాపించియున్న నాచు ప్రక్కలకు నెట్టివైచినను, అది అక్కడయుండక అంతకు ముందు తానున్న చోటునకేవచ్చి వ్యాపించియుండును. అదే రీతిగా ప్రాజ్ఞుడు మాయను బయటకు పంపించినను, బ్రహ్మనిష్ఠ నుండి తొలగినచో, ఆ మాయ మరలవచ్చి చేరి అతనిని యోగభ్రష్టునిగాచేయును.— ఈ రీతిగా సర్వదా ఆత్మానుసంధానము చేయుచు జీవించుచున్నచో అతడు పరబ్రహ్మజ్ఞానమును పొందును. అట్టి జీవన్ముక్తుడు శరీరమును విడిచిన పిమ్మటకూడ (ఆత్మస్వరూపుడై) కేవలుడై యుండును.— భ్రాంతిరహిత సమాధిచేత, సచ్చిదాత్మ స్వరూపసాక్షాత్కారము కలిగినప్పుడు, ఈ అజ్ఞానహృదయగ్రంథి నిశ్శేషముగా విలయమగుచుండును.- అఖండ సచ్చిదానంద స్వరూపమే తానని దృఢముచేసికొని, అహంకారాదులు తానని భావించక, వాటన్నింటిని ఘటపటాదులవలె ఉదాసీనభావముతో దర్శించుచుండవలెను.- బ్రహ్మమొదలుకొని గడ్డిపరకవరకునున్న ఈ ఉపాధులన్నియు మిథ్యామాత్రములు. అందువలన వాటన్నింటిని ఉదాసీన భావముతో దర్శించుట మంచిది. అందువలన పూర్ణముగానున్న ఆ యాత్మస్వరూపమును మాత్రమే తెలిసికొనవలెను.- బ్రహ్మ, విష్ణువు, దేవేంద్రుడు, శివుడు, విశ్వరూపములోనున్న ఉపాధి అంతయు సర్వమును ఆత్మయే. ఆత్మకంటె వేరుగానున్న వస్తువు లేనేలేదు.

మం. శ్లో॥ స్వాఽత్మన్యారోపితాఽశేషా భాస వస్తు నిరాసతః, స్వయమేవ పరం బ్రహ్మ పూర్ణ మద్వయ మక్రియమ్. అసత్కల్పో వికల్పోయం విశ్వమిత్యేకవస్తుని, నిర్వికారే నిరాకారే నిర్విశేషేఽభిధాకుతః. ద్రష్టృ దర్శన దృశ్యాఽది భావశూన్యే నిరామయే, కల్పాఽర్ణవ

ఇవాఽత్యన్తః పరిపూర్ణే చిదాత్మని, తేజసీవ తమోయత్ర విలీనం భ్రాంతికారణమ్, అద్వితీయే పరే తత్త్వే నిర్విశేషేఽభిధా కుతః. ఏకాత్మకే పరే తత్త్వే భేదకర్తా కథం వసేత్, సుషుప్తౌ సుఖమాత్రాయాం భేదః కేనాఽవలోకితః. చిత్తమూలో వికల్పోఽయం చిత్తాఽభావే న కశ్చన, అతశ్చిత్తం సమాధేహి ప్రత్యగ్రూపే పరాఽత్మని[6]

తా:- ఈ అసత్యపదార్థ ప్రపంచమంతయు తనయందే ఆరోపింపబడియున్నది. అట్టి ఆరోపిత ప్రపంచమును నిరసించగా పూర్ణుడు అద్వయుడు క్రియారహితుడునగు పరబ్రహ్మ తానే అగును.- ఈ విశ్వమంతయు అసత్కల్పము అవికల్పము అయియున్నది. వస్తువు ఒక్కటే, అది అవికారము అవిశేషము, ఏ రూపముగూడ అవియే. అందులో నీపేరు ఎక్కడనున్నది? దర్శించువాడును, దర్శింపబడినది దర్శనము, ఈ త్రిపుటి పరబ్రహ్మమునందు లేదు. ఆ పరబ్రహ్మము నిరామయమై, నిర్విశేషమైయున్నది. పరిపూర్ణము, చిద్రూపము, శివము. అవిద్యారహితము అద్వితీయము అయియున్నది. నిర్విశేషమగు పరతత్త్వములో నీనామము (వస్తుభిన్న ప్రపంచము) ఎక్కడనున్నది? ఏకాత్మ పరతత్త్వమునందు భేదమును దర్శించువాడెవడున్నాడు? సుషుప్తిలోనున్న సుఖములో భేదమును దర్శింపగలడా? (అఖండ బ్రహ్మమునందు భేదమును దర్శించువాడులేడు.)— ఈ భ్రాంతికి మూలకారణము చిత్తమే. చిత్తము లేకున్నచో జగత్తేలేదు. అందువలన చిత్తమును నిశ్చలస్థితిలో నుంచుము. ప్రత్యగ్రూప పరమాత్మయందు ఐక్యమగుము.

మం॥ అఖండానందమాత్మానం విజ్ఞాయ స్వస్వరూపతః, బహిరంతస్సదానన్ద రసాఽస్వాదనమాత్మని. వైరాగ్యస్య ఫలం బోధో బోధస్యోపరతిః ఫలమ్, స్వానందాఽనుభవాచ్ఛాన్తిరేషైవోపరతేః ఫలమ్. యద్యుత్తరోత్తరా భావే పూర్వరూపం తు నిష్ఫలమ్, నివృత్తిః పరమాతృప్తిరానందోఽనుపమః స్మృతః. మాయోపాధిర్జగద్యోని స్సర్వజ్ఞత్వాది లక్షణః, పారోక్ష్యశబళ స్సత్యా ద్యాత్మక స్తత్పదాఽభిధః. ఆలంబనతయాభాత్య స్మత్ప్రత్యయశబ్దయోః, అన్తఃకరణ సంభిన్న బోధసత్వాఽపరాభిధః. మాయాఽవిద్యే విహాయైవ ఉపాధీ పరజీవయోః, అఖండం సచ్చిదానందం పరంబ్రహ్మ విలక్ష్యతే[7]

తా:- అఖండానందస్వరూపమగు పరమాత్మ తనకంటే వేరుగాలేదని అనుభవములో తెలిసికున్న బ్ర జ్ఞానికి, బహిరంగములలో సదానందరసాస్వాదనము కలుగుచుండును.— వైరాగ్యమునకు ఫలము బోధ (జ్ఞానము) బోధవలన ఉపరతిఫలము జనించును. ఉపరతివలన స్వానందానుభవ మహాశాంతియను ఫలము లభించును.— వైరాగ్యము కలిగి జ్ఞానము జనించనిపక్షములో వైరాగ్యము నిష్ఫలమగును. వైరాగ్యము, బోధ, రెండును కలిగియుండి ఉపరతి కలుగనిచో, ఆ రెండును నిష్ఫలమగును. వైరాగ్యబోధోపరతులు మూడును కలిగియుండి శాంతిని పొందనిచో సర్వమును నిష్ఫలమేయగును.— మాయోపాధికత్వము, జగత్కారణత్వము, సర్వజ్ఞత్వము, పరోక్షధర్మ విశిష్టత్వమున్నగునని పరమాత్మకు తటస్థ లక్షణము, స్వరూపలక్షణమునగును. అట్టి లక్షణయుక్తంగా పరమాత్మ ప

వాక్యములోని తత్పదవాచ్యార్థముగానగును.— అంతఃకరణసహితుడై అహంతత్త్వమునకు ఆధార విషయముగా ఆ చిదాభాసుడు (జీవుడు) ప్రకాశించుచున్నాడు. "త్వమ్" అనగా చిదాభాసుడగు జీవుడే. జీవుడు బ్రహ్మముయొక్క ప్రతిబింబమే.— ఈశ్వరుడు మాయాశరీరముగాకలవాడు; జీవుడు అవిద్య శరీరముగా కలవాడు. ఈశ్వరోపాధియగు మాయను, జీవోపాధియగు అవిద్యను, త్యజించినయెడల అఖండ సచ్చిదానందరూపమగు పరబ్రహ్మముయొక్క దర్శనమగును.

మం.శ్లో॥ఇత్థం వాక్యై స్తదర్థాఽను సంధానం శ్రవణం భవేత్, యుక్త్యా సంభావితత్వాను సంధానం మననం తు తత్. తాభ్యాం నిర్విచికిత్సేఽర్థే చేతసః స్థాపితస్య తత్, ఏకతానత్వ మేతద్ధి నిదిధ్యాసన ముచ్యతే, ధ్యాతృధ్యానే పరిత్యజ్య క్రమా ద్ధ్యేయైకగోచరమ్, నివాత దీప వచ్చిత్తం సమాధి రభిధీయతే. వృత్తయస్తు తదానీమవ్యజ్ఞాతా ఆత్మగోచరాః, స్మరణా దనుమీయన్తే వ్యుత్థితస్య సముత్థితాః, అనాదావిహ సంసారే సంచితాః కర్మకోటయః, అనేన విలయం యాంతి శుద్ధధర్మో వివర్ధతే[౮]

తా:. ఈ రీతిగా మహావాక్యార్థమును అనుసంధానము చేయుటయే శ్రవణము. ఆ విధముగా శ్రవణము చేసిన విషయార్థమును యుక్తితో సంభావితమగు రీతిగా అనుసంధించుట మననమగును.— వేదాంతార్థమును శ్రవణము చేసి, మననముచేసినప్పుడు నిస్సంశయముగా తెలిసినవస్తువునందు ప్రీతిని నిలిపి, దానియందు తన మనస్సును నిలిపి ఏకాకారవృత్తిని ప్రవహింపచేయుటను నిదిధ్యాసమని చెప్పెదరు.— ధ్యాతను మరచి, ధ్యానమును వర్జించి, ధ్యేయైక గోచరమగు చిత్తమును, గాలిలేని చోటనుంచిన దీపమువలె నుంచుట సమాధియని చెప్పెదరు.— నిర్వికల్పసమాధిలో ఆత్మగోచరములగు అజ్ఞాతవృత్తులుండును. కాని ఆ వృత్తులు ఆ సమయములో తెలియబడవు. సమాధినుండి బయటకు వచ్చినప్పుడు వానికి స్మృతిరూపములోనున్న అనుభవమునుబట్టి ఆ వృత్తులను ఊహించుటకు వీలుకలుగును— అనాదిగా నున్న ఈ సంసారమునందు కోటానుకోట్లు సంచితకర్మలు కలవు, అయినను పైన తెలిపిన సమాధివలన ఆ సంచిత కర్మలన్నియు నశించును. పరిశుద్ధమగు ఆత్మధర్మము అభివృద్ధి చెందును.

మం.శ్లో॥ధర్మమేఘ మిమం ప్రాహు స్సమాధిం యోగ విత్తమాః, వర్షత్యేష యథా ధర్మాఽమృతధారా స్సహస్రశః, అమునా వాసనాజాలే నిశ్శేషం ప్రవిలాపితే, సమూలోన్మూలితే పుణ్యపాపాఖ్యే కర్మసఞ్చయే,వాక్యమప్రతిబద్ధం సత్ ప్రాక్పరోక్షావ భాసతే, కరామలక వద్బోధ మపరోక్షం ప్రసూయతే. వాసనాఽనుదయో భోగ్యే వైరాగ్యస్య తదాఽవధిః, అహంభావోదయాఽభావో బోధస్య పరమాఽవధిః, లీనవృత్తే రనుత్పత్తి ర్మర్యాదోపరతేస్తు సా, స్థితప్రజ్ఞో యతి రయం యస్సదాఽనంద మశ్నుతే, బ్రహ్మణ్యేవ విలీనాఽత్మా నిర్వికారో వినిష్క్రియః[౯]

తా:- ఈ నిర్వికల్ప సమాధి, ధర్మరూపామృతధారలను సహస్రములుగా వర్షించుచున్నందున, యోగవేత్తలు ఈ సమాధిని "ధర్మమేఘము" అని వచించుచున్నారు.- వాసనా జాలములే కర్మలకు కారణములై యున్నవి. ఈ నిర్వికల్పసమాధివలన శుభాశుభవాసనలన్నియు సమూలముగా నశించుచున్నవి. సర్వవాసనలు నశించుటవలన, పుణ్యకర్మలు పాపకర్మలు అన్నియు నశించుచున్నవి. తత్వమసి అను మహావాక్యము, సమాధి లభించిన పిమ్మట, అపరోక్షమై ఆత్మసాక్షాత్కారమును ప్రసాదించును.— అనుభవింపదగిన విషయ సుఖములయందుగల అపేక్షలు నశించి మరల అట్టి అపేక్షలు పుట్టకయున్నచో అట్టి స్థితిని వైరాగ్యమని తెలియవలెను. నేను అను భావనరాకయున్నచో అప్పుడు జ్ఞానము సిద్ధించినదని తెలియవలెను. ఆత్మయందుదాగియున్న చిత్తవృత్తి బయటకు రాకయున్నచో, ఉపరతి ప్రాప్తించినదని భావించవలెను. ఆ విధముగాగాక పాండిత్యముతో వైరాగ్యబోధోపరతులు ప్రాప్తించెనని భావించుట భ్రాంతియగును. వైరాగ్యము లేనిచో జ్ఞానము కలుగదు.- ప్రజ్ఞగలవాడే స్థితప్రజ్ఞుడు. ఎవడు ఆనందమునను భవించుచున్నాడో, బ్రహ్మయందు ఆత్మను విలీనము చేయుచున్నాడో నిర్వికారుడో, నిష్క్రియుడో, అట్టియతియే స్థితప్రజ్ఞుడు.

మం. శ్లో॥ బ్రహ్మాఽత్మనోః శోధితయో రేకభావావగాహినీ, నిర్వికల్పాచ చిన్మాత్రావృత్తిః ప్రజ్ఞేతి కథ్యతే. సా సర్వదా భవేద్యస్య స జీవన్ముక్త ఇష్యతే, దేహేన్ద్రియేష్వహంభావ ఇదంభావ స్తదన్యకే, యస్య నో భవతః క్వాఽపి సజీవన్ముక్త ఇష్యతే. న ప్రత్యగ్బ్రహ్మణోర్భేదం కదాఽపి బ్రహ్మసర్గయోః, ప్రజ్ఞయా యో విజానాతి స జీవన్ముక్త ఇష్యతే. సాధుభిః పూజ్యమానేఽస్మిన్ పీడ్యమానేఽపి దుర్జనైః, సమభావో భవేద్యస్య స జీవన్ముక్త ఇష్యతే. విజ్ఞాతబ్రహ్మతత్త్వస్య యథాపూర్వం న సంసృతిః, అస్తిచేన్న సవిజ్ఞాతా బ్రహ్మభావో బహిర్ముఖః. సుఖాద్యనుభవో యావ త్తావత్ప్రారబ్ధ మిష్యతే, ఫలోదయః క్రియాపూర్వో నిష్క్రియో నహి కుత్రచిత్ [10]

తా:- ఈశ్వరుడని చెప్పబడిన తత్ పదార్థమును, జీవుడని చెప్పుచున్న త్వమ్ పదార్థమును లక్ష్యార్థ భావనతో బోధించియున్నందున (జీవబ్రహ్మల) ఏకభావన ఏర్పడుచున్నది. అట్టి ఏకరూపజ్ఞానముయొక్క రూపములో నున్న చిన్మాత్ర వృత్తిని ప్రజ్ఞ అని వచించెదరు.. జీవాత్మ పరమాత్మల ఏకత్వరూపజ్ఞానమే ఆకారముగానున్న ప్రజ్ఞగలవాడే జీవన్ముక్తుడు అని బ్రహ్మవేత్తల నిర్ణయము.— దేహేంద్రియములే నేను అను భావము, తదితరముల యందు ఇది అను భావము, ఇవన్నియు విడిచిపెట్టి ఆత్మస్థితుడగువానిని జీవన్ముక్తుడని చెప్పెదరు. తనకంటె పర బ్రహ్మము వేరుగా లేదనియు, మాయాకల్పిత జగన్నిర్మాణము పరబ్రహ్మముకంటె వేరుగా లేదనియు, ప్రజ్ఞతో ఎవడు తెలిసికొనునో అతడే జీవన్ముక్తుడు.- సాధువులు పూజించునప్పుడు, దుర్జనులు పీడించుచున్నప్పుడు ఎవడు సమ భావముతో నుండునో అతడే జీవన్ముక్తుడని చెప్పబడును.- బ్రహ్మతత్త్వమును దెలిసిన వ్యక్తి, అందరివలెనే సంసా

రమునందున్నను, రాగద్వేషాదులకు వశమైయుండడు బాహ్యముడై యుండును ఈ విషయము బ్రహ్మవేత్తలకు మాత్రమే తెలియును — ఇప్పుడనుభవించు సుఖ దుఃఖాదుల అనుభవములన్నియు ప్రారబ్ధమునకు సంబంధించినవి క్రియారహితుడులేడు ప్రారబ్ధమును జ్ఞానిగూడ అనుభవించుచున్నాడు

మం.శ్లో॥అహం బ్రహ్మేతి విజ్ఞానా త్కల్పకోటి శతార్జితమ్ సంచితం విలయం యాతి ప్రబోధాత్స్వప్నకర్మవత్, స్వ మసంగ ముదాసీనం పరిజ్ఞాయ నభో యథా, నశ్లిశ్యతే యతిః కించి త్కదాచి ద్భావికర్మభిః, న నభోఘటయోగేన సురాగంధేన లిప్యతే. తథాఽత్మో పాధియోగేన తద్ధర్మైః నైవ లిప్యతే, జ్ఞానోదయా త్పురాఽరబ్ధం కర్మజ్ఞానా న్నవశ్యతి' అదత్వా స్వఫలం లక్ష్య ముద్దిశ్యోత్సృష్ట బాణవత్, వ్యాఘ్ర బుద్ధ్యా వినిర్ముక్తో బాణః వశ్చాత్తు గోమతౌ, నతిష్ఠతి భినత్త్యేవ లక్ష్యం వేగేన నిర్భరమ్, అజరోఽస్మ్యమరోఽస్మీతి య ఆత్మానం ప్రపద్యతే, తదాఽత్మనా తిష్ఠతోఽస్య కుతః ప్రారబ్ధకల్పనా[11]

తా:- స్వప్నమునుండి మెళకువ వచ్చినవెంటనే స్వప్నకర్మ నశించిన విధముగా మహావాక్యార్థానుభవ జ్ఞానముతో, అనేకకోట్ల జన్మలయందు కూడబెట్టియున్న సంచితకర్మమంతయు నిశ్శేషముగా నశించును — ఆకాశము ఏ వస్తువుతోడను సంబంధము పెట్టుకొనుటలేదు అదే రీతిగా తానుగూడ గగనమువలె ఉదాసీనుడగును, అసంగుడను అని తెలిసికొనిన యతికి కర్మలతోనెట్టి సంబంధములేదు ఆ యతి ఆగామి కర్మరహితుడు — ఆకాశమునకు కుండతో సంబంధమున్నను అందులోనున్న సారాయివాసనతో సంబంధములేదు. అదే రీతిగా ఆత్మ దేహమునందున్నను దేహ ధర్మములతో సంబంధములేకయే యున్నది (అజ్ఞాని మాత్రమే దేహము తానని భావించి బాధపడుచుండును)- విడువబడిన బాణము తన లక్ష్యమును భేదించకుండ విడిచిపెట్టదు జ్ఞానోదయమునకు పూర్వము ప్రారంభమైన పారబ్ధ కర్మ అనుభవించవలసినదే జ్ఞానముతో నశించదు — వ్యాఘ్రమనుకొని బాణమును ధనస్సునుండి విడిచినాడు కాని అది వ్యాఘ్రముకాదు, గోవు అని తెలిసికొనియున్నాడు అయినను విడువబడిన బాణము లక్ష్యమును భేదించుచున్నది (ఆ గోవును చంపుచున్నది) అట్లే ప్రారబ్ధకర్మను అనుభవించక తప్పదు — అజరుడను అమరుడను అను స్థిరబుద్ధి ఆత్మలో కలవానికి ప్రారబ్ధకల్పన సత్యమగునా? బ్రహ్మనిష్ఠుడగు యతికి ప్రారబ్ధభోగానుభవము సత్యముకాదు

మం.శ్లో ప్రారబ్ధం సిద్ద్యతి తదా యదా దేహాఽత్మనా స్థితిః, దేహాఽత్మభావో నైవేష్టః ప్రారబ్ధం త్యజ్యతామతః. ప్రారబ్ధకల్పనాఽప్యస్య దేహస్య భ్రాంతిరేవ హి, అధ్యస్తస్య కుతస్సత్వ మసత్యస్య కుతో జనిః, అజాతస్య కుతోనాశః ప్రారబ్ధ మసతః కుతః, జ్ఞానేనాఽజ్ఞాన కార్యస్య సమూలస్య లయో యది, తిష్ఠత్యయం కథం దేహ ఇతి శంకావతో జడాన్, సమాధాతుం బాహ్యదృష్ట్యా ప్రారబ్ధం వదతి శ్రుతిః, నతు దేహాఽది సత్యత్వబోధనాయ

విపశ్చితామ్. పరిపూర్ణ మనాద్యంత మప్రమేయ మవిక్రియమ్, సద్ఘనం చిద్ఘనం నిత్య మానన్దఘన మవ్యయమ్, ప్రత్యగేకరసం పూర్ణ మనన్తం సర్వతోముఖమ్, అ హేయ మనుపాదేయ మనాదేయ మనాశ్రయమ్[12]

తా:- దేహాత్మ భ్రాంతునకు ప్రారబ్ధమున్నదని చెప్పబడినది. ఈ దేహత్రయము తాను కాదని నిశ్చయముగా తెలిసికున్న బ్రహ్మజ్ఞాని ఆత్మయే అగుచున్నాడు.— విచారించగా మాయాకల్పితమగు ఈ దేహమునకు ప్రారబ్ధ కల్పనము భ్రాంతియే యగును. సత్యముగాని దానికి జన్మలేదు. జన్మయేలేనిది నశించుటలేదు. లేని శరీరమునకు ప్రారబ్ధ మెట్లు వచ్చును? అందువలన పరమార్థములో ప్రారబ్ధములేదు. జ్ఞానమువలన అజ్ఞానకార్యమంతయు నశించుచున్నప్పుడు జ్ఞానియొక్క దేహము మాత్రము ఏ రీతిగా స్థిరముగానుండును? అందువలన ప్రారబ్ధము వ్యావహారిక సత్యమేగాని పరమార్థసత్యముకాదు అని పరమ సిద్ధాంతము.- పరబ్రహ్మము, పరిపూర్ణము, అనాది, అనంతము, అప్రమేయము, అవిక్రియము, సద్ఘనము, చిద్ఘనము, నిత్యము, ఆనన్ద ఘనము, అవ్యయము, ప్రత్యగేకరసము, పూర్ణము అనంతము, సర్వతోముఖము, హేయరహితము, అనుపాదేయము, అనాదేయము, ఆశ్రయశూన్యము అగును.

మం.శ్లో॥ నిర్గుణం నిష్క్రియం సూక్ష్మం నిర్వికల్పం నిరంజనమ్, అనిరూప్యస్వరూపం య న్మనోవాచామగోచరమ్, సత్సమృద్ధం స్వతస్సిద్ధం శుద్ధం బుద్ధ మనీదృశమ్, ఏకమేవాఽ ద్వయం బ్రహ్మ నేహ నానాఽస్తి కిఞ్చన. స్వానుభూత్యా స్వయంజ్ఞాత్వా స్వమాత్మాన మఖండితమ్, స సిద్ధ స్సుసుఖం తిష్ఠన్నిర్వికల్పాఽత్మనాఽత్మని. క్వగతం కేనవా నీతం కుత్ర లీనమిదం జగత్, అధునైవ మయా దృష్టం నాఽస్తి కిం మహదద్భుతమ్, కిం హేయం కిముపాదేయం కిమన్యత్కిం విలక్షణమ్, అఖండాఽనందపీయూష పూర్ణబ్రహ్మ మహార్ణవే, న కించిదత్ర పశ్యామి నశృణోమి నవేద్మ్యహమ్, స్వాఽత్మనైవ సదానంద రూపేణాఽస్మి స్వలక్షణః, అసంగోఽహ మనంగోఽహ మలింగోఽహ మహంహరిః, ప్రశాం తోఽహ మనంతోఽహం పరిపూర్ణ శ్చిరంతనః, అకర్తాఽహ మభోక్తాహ మవికారోఽహ మవ్యయః, శుద్ధబోధస్వరూపోఽహం కేవలోఽహం సదాశివః[13]

తా:- ఆ పరబ్రహ్మము నిర్గుణము, క్రియారహితము, సూక్ష్మము, నిర్వికల్పము, నిరంజనము, అనిరూప్య స్వరూపము, మనో వాచామగోచరము, సత్ సమృద్ధము, స్వతస్సిద్ధము, శుద్ధము, బుద్ధము, అనీదృశము, ఆ బ్రహ్మము ఒక్కటిగా అద్వయముగానున్నది. పరబ్రహ్మముకంటె వేరుగానున్నది కొంచెముగూడలేదు.- (చతుర్ముఖబ్రహ్మ తన శిష్యుఁడగు ఘోరాంగిరసునకు చెప్పుచున్నాడు.) స్వానుభూతిని బడసి, స్వాత్మరూపమును స్వయముగా తెలిసికొని, నిర్వికల్ప సమాధి నిష్ఠను అనుభవించి, సుఖాసనమునందు ఆసీనుడై యిట్లు చెప్పెను.- ఈ జగత్తు ఎక్కడనున్నది? ఎక్కడనుండి తేబడినది? ఎక్కడ లీనమైనది? ఇప్పుడే నేను చూచియుంటిని. మరల మాయమైనది. అత్యద్భుతముగా

నున్నది హేయమగునదేది? ఉపాదేయమేది? విలక్షణమేది? పరమేయమేది? ఈ అఖండానంద పీయుష పూర్ణ బ్రహ్మానంద సాగరములో నేమి గ్రహించియుంటిని? ఇక్కడ ఏమియు దర్శించుటలేదు శ్రవణము చేయుటలేదు ఏమియు తెలిసికొనుటలేదు సదానందరూపములో స్వాత్మతో స్వలక్షణముతో ఆనందించుచున్నాను నేను సంగరహితుడను అంగరహితుడను లింగరహితుడను హరిని ప్రశాంతుడను అనంతుడను పరిపూర్ణుడను చిరంతనుడను, అకర్తను అభోక్తను అవికారుడను, అవ్యయుడను శుద్ధబోధస్వరూపుడను కేవలుడను నేనే సదాశివుడను

మం.శ్లో ఏతాం విద్యా మపాంతరతమాయ దదౌ, అపాంతరతమో బ్రహ్మణే దదౌ, బ్రహ్మ ఘోరాఽంగిరసే దదౌ, ఘోరాంఽగిరా రైక్వాయ దదౌ, రైక్వో రామాయ దదౌ, రామ స్సర్వేభ్యో భూతేభ్యో దదా విత్యేత న్నిర్వాణాఽనుశాసనం వేదాఽనుశాసనం వేదాఽనుశాసన మిత్యుపనిషత్[14] (అధ్యాత్మోపనిష త్సమాప్తా)

తా.. (ఆత్మ విద్యా సంప్రదాయ పరంపర) ఈ తత్త్వవిద్యను సదాశివుడు అపాంతరతముని కొసంగెను అపాంతరతముడు (నారాయణుడు) బ్రహ్మదేవునకొసంగెను బ్రహ్మ, ఘోరాంగిరసునకిచ్చెను ఘోరాంగిరసుడు, రైక్వున కొసంగెను రైక్వుడు, రామునకిచ్చెను రాముడు సర్వభూతములకును ప్రసాదించెను అదియే ఈ యుపనిషత్తు నిర్వాణాను శాసనము వేదానుశాసనము. వేదాను శాసనము ఇదియే ఉపనిషత్తు (అధ్యాత్మో పనిషత్తు సమాప్తము) (శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 1063 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్తు గ్రంథముల సహాయముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని —గజ్జి సత్యనారాయణగుప్త).

కుండికోపనిషత్ - 74

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము / మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ కుండికోపనిషత్ ఖ్యాత పరివ్రాజక సంతతిః।
యత్ర విశ్రాంతి మగమత్, తద్రామ పదమాశ్రయే॥

తా:. కుండికోపనిషత్తుచే ప్రసిద్ధులైన పరివ్రాజకులెవ్వట విశ్రాంతినందురో ఆ శ్రీరామ పాదములనాశ్రయింతును

మం.శ్లో॥ఓం. బ్రహ్మచర్యాశ్రమే [1]క్షీణే గురుశుశ్రూషణే రతః, వేదా నధీత్యానుజ్ఞాత ఉచ్యతే గురుణాశ్రమీ, దార మాహృత్య సదృశ మగ్నిమాధాయ శక్తితః, బ్రాహ్మీ మిష్టిం యజేత్తాసా మహోరాత్రేణ నిర్వపేత్ సంవిభజ్య సుతా నర్థై గ్రామ్యకామా న్విసృజ్యచ, సంచర న్వనమార్గేణ శుచౌ దేశే పరిభ్రమన్, వాయుభక్షోఽమ్బుభక్షోవా [2]విహితైః కంద మూలకైః, స్వశరీరే సమా[3]ప్యాథ పృథివ్యాం నాశ్రుపాతయేత్[1]

తా:- బ్రహ్మచర్యాశ్రమము పూర్తియైన తరువాత గురుశుశ్రూషయందిష్టముకల బ్రహ్మచారికి వేదములను అధ్యయనముచేయించి వివాహమున కనుజ్ఞయిచ్చి శిష్యునితో గురువు చెప్పెను. తగిన భార్యనుపొంది యథాశక్తిగా అగ్నిని వేల్చుచు బ్రాహ్మీ ఇష్టినిచేసి అహోరాత్రములు నిర్వపనము చేయవలెను సుతులకు ధనమును పంచియిచ్చి, గ్రామ్యమైన కోరికలను వదలి, వనమార్గమున సంచరించుచు, పరిశుద్ధమైన దేశమందు పరిభ్రమించుచు వాయుభక్షుడు గాని అంబుభక్షుకుగాని అయి విహితములైన కందమూలములతో జీవయాత్ర గడపుచు స్వశరీరమును నిలబెట్టు కొనుచు భూమిపై అశ్రుపాతము చేయరాదు

మం.శ్లో॥నహ తేనైవ పురుషః కథం సన్న్యస్త ఉచ్యతే, సనామధేయో యస్మింస్తు కథం సన్న్యస్త ఉచ్యతే, తస్మా త్ఫలవిశుద్ధాంగీ సన్న్యాసం సంహితాత్మనామ్, అగ్నివర్షం వినిష్క్రమ్య వానప్రస్థం ప్రపద్యతే, లోకవద్భార్యయా సక్తో వనం గచ్ఛతి సంయతః సంత్యక్త్వా సంసృతిసుఖ మనుతిష్ఠతి కిం ముదా, కింవా దుఃఖ మనున్మృత్య భోగాం స్త్యజతి చోచ్ఛ్రితాన్, గర్భావాసభయాద్భీత శ్శీతోష్ణాభ్యాం తథైవచ, గుహ్యం ప్రవేష్టు మిచ్ఛామి పరమ్పద మనామయ మితి, సన్న్యస్యాగ్ని మపునరావర్తనం యన్మృత్యు ర్జాయ మావహమితి, అథాధ్యాత్మమంత్రాన్ జపేత్, దీక్షా ముపేయాత్, కాషాయవాసాః కక్షోపస్థ లోమాని వర్జయేత్, ఊర్ధ్వబాహు ర్విముక్తమార్గో భవతి[2]

తా:- దానితో పురుషుడెట్లు సన్న్యస్తుడనబడును? ఒకేపేరు కలవాడై సన్న్యస్తుడెట్లగును? కాన ఫలవిశుద్ధమైన శరీరముకలవారై సంహితాత్మల సన్న్యాసమును, అగ్నివర్షముగా నిష్క్రమించి వానప్రస్థమును పొందును లోకులవలెనే భార్యతో కూడియున్నవాడై, నియమముకలవాడై వనమునకు వెళ్ళును. సంసారసుఖమునువదలి సంతోషముతో అనుష్ఠించునా? దుఃఖమును తలచి గొప్ప భోగములను వదలునా? గర్భావాసమువలన భయపడి, శీతోష్ణములకు భయపడి గుహ్యమైన అనామయమైన పరమపదమును ప్రవేశింపదలచుచున్నాను సన్న్యసించి, పునరావృత్తిలేని.

1 భిన్నే. 2 విహితాన్నోత్తరైః ఫలైః. 3. రోపః.

అగ్నివి మృత్యువు ఐయిందినదానిని, ఆపహింతుసు తర్వాత అధ్యాత్మ మంత్రములను జపించవలెను దీక్షను పొంద వలెను కాషాయవస్త్రముకలవారై, చంకలలోని గుహ్యప్రదేశమందలి రోమములను వదలవలెను చేతులను పైకెత్తిన వారై మోక్షమార్గముకలవాడగును

మం.శ్లో అనికేత శ్చరే ద్భిక్షాశీ నిదిధ్యాసనం దధ్యాత్, పవిత్రం ధారయే జ్జన్తుసంరక్షణార్థమ్, తదపి శ్లోకా భవంతి. కుండికాన్ చమసం శిక్యం త్రివిష్టప ముపానహౌ, శీతోపఘాతినీం కన్థాన్ కౌపీనాచ్ఛాదనం తథా, పవిత్రం స్నానశాటీఞ్చ ఉత్తరాసఙ్గమేవచ, అన్యచ్చా పేక్ష్యతే కించిత్సర్వం తద్వర్జయేద్యతిః, నదీపుళినశాయీ స్యా ద్దేవాగారేషు బాహ్యతః, నాత్యర్థం సుఖదుఃఖాభ్యాం శరీర ముపతాపయేత్, స్నానం పానం తథా శౌచ మద్భిః పూతాభి రాచరేత్, స్తూయమానో న తుష్యేత నిందితో న శపే త్పరాన్, భిక్షాది వైదల మ్పాత్రం స్నానద్రవ్య మవారితమ్, ఏతాం వృత్తి ముపాసీత యతేన్ద్రియ జపేత్సదా, విశ్వాయ మనుసంయోగం మనసా భావయేత్సుధీః, ఆకాశా ద్వాయుర్వాయోః జ్యోతిః జ్యోతిష ఆపోఽద్భ్యః పృథివీ, ఏషామ్భూతానాం బ్రహ్మ ప్రపద్యే, అజర మమర మక్షర మవ్యయం ప్రపద్యే[3]

తా:- నివాసగృహములేనివారై, భిక్షాన్నము తినువారై నిదిధ్యాస చేయవలెను జంతుసంరక్షణార్థమై పవిత్రమును ధరించవలెను. దానికి శ్లోకములున్నవి కుండను, పాత్రను, ఉట్టిని త్రివిష్టపమును కాలిజోళ్ళను చలినిపోగొట్టు బొంతను కౌపీనముపైన ఆచ్ఛాదనమును పవిత్రమును, స్నానశాటిని పై వస్త్రమును ఇంకావేదిని కోరునో వాటి నన్నింటిని యతి వదలవలెను నదిలోని ఇసుకతిన్నెలపై పరుండవలెను దేవాలయములందు బయట పరుండవలెను శరీరమును సుఖదుఃఖములకు మరీ యెక్కువగా బాధించరాదు స్నానము, పానము శౌచమును పవిత్రమైన నీటితో చేయవలెను స్తుతింపబడినవారై పొంగిపోరాదు నిందింపబడినవారై పరులను తిట్టరాదు భిక్షాదులకుపయోగించు పాత్రయు, స్నానద్రవ్యమును తప్పవు. ఈ జీవికను చేపట్టవలెను ఇంద్రియజయము కలిగి జపించవలెను 'విశ్వాయ మను సంయోగం, అను మంత్రమును మనస్సుతో భావించవలెను. ఆకాశమునుండి వాయువు వాయువునుండి తేజస్సు తేజస్సు నుండి ఉదకము, ఉదకమునుండి పృథివి, కల్గినవి ఈ భూతములకన్నిటికి బ్రహ్మకారణము ఆ బ్రహ్మను శరణుపొందుదును. అజరము అమరము, అక్షరము అవ్యయమునైన బ్రహ్మను సేవింతును

మం.శ్లో॥ మయ్యఖణ్డ సుఖామ్భోధౌ బహుధా విశ్వవీచయః, ఉత్పద్యన్తే విలీయన్తే మాయా మారుత విభ్రమాత్, న మే దేహేన సమ్బన్ధో మేఘేనేవ విహాయసః. అతః కుతో మే తద్ధర్మా జాగ్రత్స్వప్న సుషుప్తిషు, ఆకాశవ త్కల్ప విదూరగోఽహ మాదిత్యవద్భాస్య

విలక్షణోఽహమ్, అహార్యవన్నిత్యవినిశ్చలోఽహ మమ్బోధివత్పారవివర్జితోఽహమ్, నారాయణోఽహం నరకాంతకోఽహం పురాంతకోఽహం పురుషోఽహమీశః, అఖండబోధోఽహమశేషసాక్షీ నిరీశ్వరోఽహం నిరహఙ్చనిర్మమః, తదభ్యాసేన ప్రాణాపానౌ సంయమ్య, తత్రశ్లోకా భవంతి, వృషణాపానయోర్మధ్యే పాణీ ఆస్థాయ సంశ్రయేత్, సన్దశ్య శనైర్జిహ్వాం యవమాత్రే వినిర్గతామ్, మాషమాత్రాం తథాదృష్టిం శ్రోత్రేస్థాప్య తథా భువి, శ్రవణే నాసికే గన్ధా యతఃస్వం నచ సంశ్రయేత్, అథ శైవం పదం యత్ర తద్బ్రహ్మ బ్రహ్మతత్పరమ్, తదభ్యాసేన లభ్యేత పూర్వజన్మార్జితాత్మనా, సంభూతైర్వాయుసంశ్రావైః హృదయం తవ ఉచ్యతే[4]

తా. అఖండమైన సుఖసముద్రమైన నాయందు విశ్వతరంగములు అనేక రీతులుగా పుట్టుచుండును, లీనమగుచుండును కారణము - మాయయను గాలియొక్క విలాసము నాకు దేహముతో సంబంధము మేఘముతో - ఆకాశమునకు లేనట్లేలేదు కావున జాగ్రత్స్వప్న సుషుప్త్యందు నాకు తద్ధర్మత్వము - నావే అనుకొనుట ఎట్లు? నేను ఆకాశమువలె కల్పము దూరములోనివాడను; సూర్యుడువలె ప్రకాశించువారిలో విలక్షణుడను పర్వతమువలె నిత్యము నిశ్చలమైనవాడను. సముద్రమువలె పారము (అవలియొడ్డు) లేనివాడను, నేను నారాయణుడను నరకాంతకుడను, పురాంతకుడను, పురుషుడను, ఈశుడను, అఖండజ్ఞాన స్వరూపుడను అశేషమునకు సాక్షిని నిరీశ్వరుడను నిరహంకారుడను, నిర్మముడను, ఆ అభ్యాసముతో ప్రాణాపానములను సంయమించి (బంధించి)- ఈ విషయమున శ్లోకము లున్నవి వృషణ - అపానములమధ్యన రెండు చేతులనువుంచి ఉండవలెను యవమాత్రము వెలికివచ్చిన జిహ్వను మెల్లగాకొరికి, మాష (మినపగింజంత) మాత్ర దృష్టిని శ్రోత్రమందు, భూమియందును ఉంచి, శ్రవణములను నాసికలను, గంధమునకు నియమించి, తన నాశ్రయించరాదు శివపదవి యెక్కడనో, అదే బ్రహ్మ, అదే పరబ్రహ్మ. పూర్వజన్మార్జితమైన ఆత్మచే అభ్యాసముచే లభించును, పుట్టిన గాలిధ్వనులచేతను ఏ హృదయము చెప్పబడును

మం.శ్లో॥ ఊర్ధ్వం ప్రపద్యతే దేహా ద్భిత్వా మూర్ధాన మవ్యయమ్, స్వదేహస్య తు మూర్ధానం యేప్రాప్య పరమాం గతిమ్, భూయ స్తేన నివర్తంతే పరావరవిదో జనాః, నసాక్షిణం సాక్ష్యధర్మా స్సంస్పృశంతి విలక్షణమ్, అవికార ముదాసీనం గృహధర్మాః ప్రదీపవత్, జలేవాపి స్థలేవాపి లుఠత్యేష జడాత్మకః, నాఽహం విలిప్యే తద్ధర్మైర్ఘటధర్మైర్నభో యథా, నిష్క్రియోఽస్మ్యవికారోఽస్మి నిష్కలోఽస్మి నిరాకృతిః, నిర్వికల్పోఽస్మి నిత్యోఽస్మి నిరాలంబోఽస్మి నిర్ద్వయః, సర్వాత్మకోఽహం సర్వోఽహం సర్వాతీతోఽహమద్వయః, కేవలాఖండబోధోఽహం స్వానందోఽహం నిరంతరః, స్వమేవ సర్వతః పశ్య

న్నన్యమానః స్వమద్వయమ్, స్వానంద మనుభుంజానో నిర్వికల్పో భవామ్యహమ్, గచ్ఛం స్తిష్ఠ న్నుపవిశన్ శయానో వాన్యథాపివా, యథేచ్ఛయా వసేద్విద్వా నాత్మారామ స్సదా మునిరిత్యుపనిషత్[?] (కుణ్డికోపనిష త్సమాప్తా)

తా - అవ్యయమైన తలను భేదించి దేహమునుండి పైకి వెళ్ళును ఎవరు తమ దేహముయొక్క మూర్ధను పొంది పరమగతినిపొందుదురో, వారిక మరలిరారు వారు పరాపరమునెరిగిన జనులు విలక్షణమైన సాక్షిని సాక్ష్య ధర్మములు స్పృశించవు ఉదాసీనుడై, వికారములేనివానిని గృహధర్మములు ప్రదీపమునువలెనే స్పృశించవు ఈ జడాత్మకుడు జలమందో స్థలమందో దొర్లుగాక నేనాధర్మములచే ఘటధర్మములచే ఆకాశమువలె లిప్తునుడగాను, నేను నిష్క్రియుడను, అవికారుడను నిష్కళుడను నిరాకృతిని నిర్వికల్పుడను నిత్యుడను నిరాలంబుడను నిర్ద్వయుడను సర్వాత్మకుడను సర్వుడను సర్వాతీతుడను అద్వయుడను కేవల అఖండబోధుడను స్వానందుడను నిరంతరుడను అంతటను నన్నే చూచుచు అద్వయమైన నన్నే తలచుచున్నవాడనై, స్వానందమునను భవించుచున్న, వాడనై నిర్వికల్పుడనైయుందును నడచుచు నిలబడుచు, కూర్చుండుచు, పరుండుచు, మరొక రీతిగానైనా, విద్వాంసుడగు ముని ఆత్మారాముడై యథేచ్ఛగా ఉండవలెను అని యుపనిషత్తు (కుండికోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతి పాఠము పేజీ 1066 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు, తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

సావిత్ర్యుపనిషత్ - 75

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము / మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ సావిత్ర్యుపనిషద్వేద్య చిత్సావిత్రపదోజ్జ్వలమ్। ప్రతియోగి వినిర్ముక్తం రామచంద్ర పదం భజే సావిత్ర్యాత్మా పాశుపతం పరంబ్రహ్మోప ధూతకమ్। త్రిపురాతపనందేవి త్రిపురాకర భావనా॥

తా.- సావిత్ర్యుపనిషత్తుచే వేద్యమైన చిత్సావిత్ర పదమునే ప్రకాశించునట్టి ప్రతియోగిలేని రామచంద్రుని పాదములను సేవింతును

తా - (1) సావిత్ర్యుపనిషత్ (2) ఆత్మోపనిషత్ (3) పాశుపతబ్రహ్మోపనిషత్ (4) పరబ్రహ్మోపనిషత్ (5) అవధూతోపనిషత్ (6) త్రిపురతాపిన్యుపనిషత్ (7) దేవ్యుపనిషత్ (8) త్రిపురోపనిషత్ (9) భావనోపనిషత్ (ఈ ఉపనిషత్తులన్నియు ఒకే పద్ధతిలో బ్రహ్మతత్త్వమును తెలిపియున్నవి)

మం.శ్లో॥ఓమ్. క స్సవితా కా సావిత్రీ అగ్ని రేవ సవితా పృథివీ సావిత్రీ సయత్రాగ్ని స్తత్ పృథివీ యత్రవా పృథివీ తత్రాగ్ని స్తే ద్వేయోని స్తదేకం మిథునమ్[1]

తా:- సవిత యెవరు? సావిత్రి యెవరు? అగ్నియే సవిత, పృథివి సావిత్రి, ఎక్కడ అగ్నియుండునో అక్కడ పృథివి. లేదా ఎక్కడ పృథివి ఉండునో అక్కడ అగ్ని. ఆ రెండును కారణము, అదొక జంట.

మం.శ్లో॥ క స్సవితా కా సావిత్రీ వరుణ ఏవ సవితాఽఽప స్సావిత్రీ సయత్రవరుణ స్తదాపో యత్ర వా ఆప స్తద్వరుణ స్తేద్వే యోని స్తదేకం మిథునమ్[2] క స్సవితా కా సావిత్రీ వాయురేవ సవితా ఆకాశ స్సావిత్రీ యత్ర స వాయు స్తదాకాశో యత్ర వా ఆకాశ స్తద్వాయు స్తే ద్వే యోనీ తదేకం మిథునమ్[3] క స్సవితా కా సావిత్రీ యజ్ఞఏవ సవితా ఛన్దాంసి సావిత్రీ యత్ర యజ్ఞ స్త ఛ్ఛన్దాంసి యత్ర వా ఛ్ఛన్దాంసి స యజ్ఞ స్తే ద్వేయోని స్తదేకం మిథునమ్[4] క స్సవితా కా సావిత్రీ స్తనయిత్ను రేవ సవితా విద్యుత్సావిత్రీ స యత్ర స్తనయిత్ను స్తద్విద్యు ద్యత్రవా విద్యు త్తత్ర స్తనయిత్ను స్తే ద్వే యోనీ తదేకం మిథునమ్[5] క స్సవితా కా సావిత్రీ ఆదిత్యఏవ సవితా ద్యౌ స్సావిత్రీ స యత్రాదిత్య స్తద్ద్యౌ ర్యత్ర వా ద్యౌ స్తదాదిత్య స్తే ద్వే యోని స్తదేకం మిథునమ్[6] క స్సవితా కా సావిత్రీ చంద్రఏవ సవితా నక్షత్రాణి సావిత్రీ స యత్ర చంద్ర స్త న్నక్షత్రాణి యత్ర వా నక్షత్రాణి స చన్ద్రమా స్తే ద్వే యోని స్తదేకం మిథునమ్[7]

తా:- సవితయెవరు? సావిత్రి ఎవరు? వరుణుడే సవిత, ఉదకము సావిత్రి, ఎక్కడ వరుణుడో అక్కడ జలము; ఎక్కడ జలములో అక్కడ వరుణుడు. ఆ రెండును కారణము; అదొక జంట. సవిత యెవరు? సావిత్రి యెవరు? వాయువే సవిత, ఆకాశము సావిత్రి, ఎక్కడ వాయువో అక్కడ ఆకాశము; ఎక్కడ ఆకాశమో అక్కడ వాయువు. ఆ రెండును కారణము. అదొక జంట. సవిత యెవరు? సావిత్రి యెవరు? యజ్ఞము సవిత. ఛందస్సులు సావిత్రి; ఎక్కడ యజ్ఞమో, అది ఛందస్సులు; ఎక్కడ ఛందస్సులో అది యజ్ఞము. ఆ రెండును కారణము; అదొక జంట. సవిత యెవరు? సావిత్రి యెవరు? మేఘము సవిత. మెరుపు సావిత్రి, ఎక్కడ మేఘమో అది మెరుపు: ఎక్కడ మెరుపో అది మేఘము, ఆ రెండును కారణము. అదొక జంట, సవిత యెవరు? సావిత్రి యెవరు? సూర్యుడు సవిత, స్వర్గము సావిత్రి, ఎక్కడ సూర్యుడో అది స్వర్గము, ఎక్కడ స్వర్గమో అక్కడ సూర్యుడు. వారిద్దరు కారణము, అదొక జంట.

మం.శ్లో॥ కః సవితా కా సావిత్రీ మన ఏవ సవితా వాక్సావిత్రీ స యత్ర మన స్తద్వా గ్యత్ర వా వాక్తన్మన స్తే ద్వే యోని స్తదేకం మిథునమ్[8] కః సవితా కా సావిత్రీ పురుషఏవ సవితా స్త్రీ సావిత్రీ స యత్ర పురుష స్తత్ స్త్రీ యత్రవా స్త్రీ సపురుష స్తే ద్వే యోని స్తదేకం మిథునమ్[9] తస్యా ఏవ ప్రథమః పాదో భూ స్తత్సవితు ర్వరేణ్య మిత్యగ్ని ర్వై వరేణ్యమాపో వరేణ్యమ్, చంద్రమావరేణ్యం, తస్యా ఏవ ద్వితీయః పాదో భర్గమయో భువోభర్గో దేవస్యధీమహి త్యగ్నిర్వై భర్గ ఆదిత్యోవై భర్గశ్చంద్రమావై భర్గః, తస్యా ఏష తృతీయః పాదః స్వర్ధియో యోనః ప్రచోదయాదితి స్త్రీచైవ పురుషశ్చ ప్రజనయతో యో వా ఏతాం సావిత్రీ మేవం వేద స పునః మృత్యుం జయతి[10]

తా:- సవిత యెవరు? సావిత్రి యెవరు? మనస్సే సవిత, వాక్కు సావిత్రి ఎక్కడ మనస్సో అది వాక్కు ఎక్కడ వాక్కో అది మనస్సు. ఆ రెండు కారణము అదొక మిథునము. సవిత యెవరు? సావిత్రి యెవరు? పురుషుడే సవిత, స్త్రీ సావిత్రి. ఎక్కడ పురుషుడో అది స్త్రీ, ఎక్కడ స్త్రీ యుండునో అక్కడ పురుషుడు. ఆ యిద్దరు కారణము. అదొక మిథునము, దానియొక్క ప్రథమపాదము- 'భూఃతత్సవితుర్వరేణ్యం' అని, అగ్ని వరేణ్యం. జలములు వరేణ్యము, చంద్రుడు వరేణ్యము; దాని రెండవ పాదము భర్గమయమైన- 'భువోభర్గోదేవస్య ధీమహి' అని. అగ్ని భర్గుడు, ఆదిత్యుడు భర్గుడు. చంద్రుడు భర్గుడు: దాని మూడవపాదము- 'స్వః ధియోయోనః ప్రచోదయాత్' అని. స్త్రీ పురుష సంయోగము వలన కలిగెదరు. ఎవడీ సావిత్రిని ఇట్లెరుగునో వాడు మృత్యువును జయించును.

మం.శ్లో॥ బలాతి బలయోః విరా ట్పురుష ఋషిః, గాయత్రీ దేవతా, గాయత్రీ ఛందః, అకారోకారమకారా బీజాద్యాః, క్షుధాది నిరసనే వినియోగః. క్లా మిత్యాది షడంగ న్యాసః[11] ధ్యానమ్: అమృతకరతలార్ద్రౌ సర్వసంజీవనాఢ్యా వఘహరణ సుదక్షౌ వేదసారే మయూఖే, ప్రణవమయవికారౌ భాస్కరాకార దేహౌ సతత మనుభవేఽహం తౌ బలాతీబలేశౌ[12] ఓం హ్రీం బలే మహాదేవి హ్రీం మహాబలే క్లీం చతుర్విధ పురుషార్థ సిద్ధిప్రదే తత్సవితుర్వరదాత్మికే హ్రీం వరేణ్యం భర్గో దేవస్య వరదాత్మికే అతిబలే సర్వ దయా మూర్తే బలే సర్వక్షుద్భ్రమోపనాశిని ధీమహి ధియో యో న ర్జాతే ప్రచుర్యా ప్రచోదయాత్మికే ప్రణవశిరస్కాత్మికే హుంఫట్ స్వాహా[13] ఏవం విద్వాన్ కృతకృత్యో భవతి, సావిత్ర్యా ఏవ సలోకతాం జయతి ఇత్యుపనిషత్[14] (సావిత్ర్యుపనిషత్సమాప్తా)

తా:- బలాతిబలలకు విరాట్పురుషుడు ఋషి గాయత్రి దేవత గాయత్రి ఛందస్సు. అకార, ఉకార, మకారములు బీజాదులు, క్షుధాది నిరసనమున వినియోగము. 'క్లాం, క్లీం, క్లూం, క్లైం, క్లౌం. క్లః' అను షడక్షరము

లతో అంగన్యాసకరన్యాసములు చేయవలెను. ధ్యానము: అమృతమువంటి ఆర్ద్రములైన కరతలములుకల, సర్వులను సంజీవనముచేయు సమర్థములైనవియు, పాపము పోగొట్టుటయందు సమర్థములైన, వేదసారములగు, కిరణములుకల ప్రణవమయములగు, భాస్కరాకారదేహములుకల, ఆ బల, అతి బలలను నేనెప్పుడును అనుభవింతును. మూల మంత్రము:- "ఓం హ్రీం బలే మహాదేవి! హ్రీం మహాబలే! క్లీం చతుర్విధ పురుషార్థ సిద్ధిప్రదే, తత్స వితుర్వర దాత్మికే! హ్రీం వరేణ్యం, భర్గోదేవస్య వరదాత్మికే! అతిబలే! సర్వదయామూర్తే! బలే! సర్వక్షుద్భ్రమోప నాశిని! ధీమహి. ధియోయోనర్జాతే ప్రచుర్యా ప్రచోదయాత్మికే! ప్రణవ శిరస్కాత్మికే! హుం ఫట్ స్వాహా" దీని నెరిగినవాడు కృతకృత్యుడగును. సావిత్రియొక్క సాలోక్యమును పొందును. అని ఉపనిషత్తు. (సావిత్ర్యుపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు : తర్కాచార్య. భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A: Ph d. గారు).

ఆ త్మో ప ని ష త్ - 76

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణ వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065చూడుము)

మం.శ్లో॥ఓం. అథాంగిరాః, త్రివిధః పురుషోఽజాయతాత్మాఽంతరాత్మా పరమాత్మా చేతి, త్వక్చర్మ మాగ్ంస రోమాంగుష్ఠాగుల్య పృష్ఠ వంశ నఖ గుల్ఫోదర నాభి మేఢ్ర కట్యూరు కపోల శ్రోత్ర భ్రూ లలాట బాహుపార్శ్వ శిరోక్షిణి శ్రోత్రాణి భవంతి జాయతే మ్రియత ఇత్యేష బాహ్యాత్మా [1]

తా:- ఓం. అంగిరస మహాముని చెప్పెను. ఆ పురుషుడు తానే మూడు రూపములను ధరించెను; బాహ్యాత్మ అంతరాత్మ, పరమాత్మ (ఇవియే మూడు రూపములు), ఉద్భవించుట, నశించుట అను ధర్మములుగల త్వక్కు' చర్మము మాంసము, రోమములు, అంగుష్ఠాంగుల్యములు, పృష్ఠము, వంశము, నఖములు, గుల్ఫము, ఉదరము, నాభి, మేఢ్రము, కటి, ఊరువులు, కపోలములు, శ్రోత్రములు, భ్రూమధ్యము, లలాటము, బాహువులు, పార్శ్వములు శిరస్సు, నేత్రములు, శ్రోత్రములు, ఇవన్నియు కలిపి బాహ్యాత్మగా చెప్పబడును.

మం.శ్లో॥అథాంతరాత్మా నామ, పృథివ్యాపస్తేజో వాయురాకాశ మిచ్ఛాద్వేష సుఖదుఃఖ కామమోహ వికల్పనాది స్మృతి లింగోదాత్తానుదాత్త హ్రస్వ దీర్ఘ ప్లుత స్ఖలిత గర్జిత స్ఫుటిత ముదిత నృత్త గీత వాదిత్ర ప్రళయ విజృంభితాదిభి శ్రోతా ఘ్రాతా రసయితా నేతా

బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః పురాణ న్యాయ మీమాంసా ధర్మశాస్త్రాణీతి శ్రవణ ఘ్రాణాకర్షణ కర్మవిశేషణం కరోత్యేషోఽన్తరాత్మా[2]

తా:- ఇప్పుడు అంతరాత్మను గురించి చెప్పబడుచున్నది. ఆ పురుషుడే, పృథివ్యాపస్తేజో వాయురాకాశ మయుడై (అపంచీకృతములగు పంచభూతములనుండి పుట్టినవాడై) ఇచ్ఛాద్వేషములతో, సుఖదుఃఖములతో, కామ మోహములతో, వికల్పనాదులతో, మరియు జ్ఞాపకశక్తి, ఉదాత్తానుదాత్త హ్రస్వ దీర్ఘ ప్లుత స్ఖలిత గర్జిత స్ఫుటిత ముదిత (అనుభవములతో), నృత్యగీత వాద్య ప్రళయ విజృంభితాదులతో, శ్రవణముచేయువాడై, ఘ్రాణముచేయు వాడై, ఆనందించువాడై, నియంతయై, బోధించువాడై, కర్తృత్వముగలవాడై విజ్ఞానాత్మయైయుండు పురుషుడు అంతరాత్మ. ఈ అంతరాత్మయే, పురాణ న్యాయ మీమాంసా ధర్మశాస్త్రములను వినుచున్నాడు; ఘ్రాణాకర్షణ కర్మ విశేషణమునుగూడ చేయుచున్నాడు.

మం.శ్లో॥అథ పరమాత్మా నామ, యథాఽక్షర ఉపాసనీయః, స చ ప్రాణాయామ ప్రత్యాహార ధారణాధ్యాన సమాధియోగానుమానాత్మ చిన్తకవటకణికావా శ్యామాకతండులో వా వాలాగ్ర శతసాహస్ర వికల్పనాదిభిర్వా స లభ్యతే నోపలభ్యతే నజాయతే నమ్రియతే నశుష్యతి నక్లిద్యతే నదహ్యతే నకమ్పతే నభిద్యతే నచ్ఛిద్యతే నిర్గుణ స్సాక్షీ భూత శ్శుద్ధో నిరవయ వాత్మా కేవలస్సూక్ష్మో నిర్మమో నిరంజనో నిర్వికార శ్శబ్దస్పర్శ రూపరస గంధవర్జితో నిర్వికల్పో నిరాకాంక్షః సర్వవ్యాపీ సోఽచిన్త్యోఽనిర్వర్ణ్యశ్చ పునాత్యశుద్ధా న్య పూతాని నిష్క్రియ స్తస్య సగ్ంసారో నాస్తి[3]

తా:- ఇప్పుడు పరమాత్మను గురించి చెప్పబడుచున్నది, ఆ పరమాత్మ అక్షరరూపములో ఉపాసింప దగినవాడు, ఆతడు, ప్రాణాయామముతో, ప్రత్యాహారముతో, ధారణ ధ్యానములతో, సమాధియోగముతో, అనుమా నాత్మ ప్రమాణములతో, వటబీజమువలెను, శ్యామాకతండుల (ధాన్య)మువలెను, తలవెంట్రుకకొనయొక్క వేలవ భాగము (అణువు)వలెను, లభించుచున్నాడు. ఆ పరమాత్మ పొందబడడు. జన్మించడు, మరణించడు, శుష్కింపబడడు, తడుపబడడు. దహింపబడడు, కదలింపబడడు. ఛేదింపబడడు, నిర్గుణుడు, సాక్షి, భూతభావనుడు, పరిశుద్ధుడు అవయవ రహితుడు. కేవలుడు, సూక్ష్ముడు మమకారములేనివాడు, నిరంజనుడు, నిర్వికారుడు, శబ్ద స్పర్శ రూప రస గంధవర్జితుడు, నిర్వికల్పుడు, ఆకాంక్షలేనివాడు, సర్వమును వ్యాపించియున్నవాడు, చింతించుటకు వీలుకానివాడు, వర్ణములులేనివాడు, అశుద్ధమును అపవిత్రమును పవిత్రముచేయువాడు, క్రియాశూన్యుడు, అట్టి పరమాత్మకు సంసారము లేదు.

మం.శ్లో॥ఆత్మసంజ్ఞ శ్శివ శుద్ధ ఏక ఏ వాద్వయ స్సదా, బ్రహ్మరూపతయా బ్రహ్మ కేవలం ప్రతిభాసతే, జగద్రూపతయా ప్యేత ద్బ్రహ్మైవ ప్రతిభాసతే, విద్యావిద్యాదిభేదేన భావా

భావాభావాదిభేదతః, గురుశిష్యాది భేదేన బ్రహ్మైవ ప్రతిభాసతే, బ్రహ్మైవకేవలం శుద్ధం విద్యతే తత్త్వదర్శనే, నచ విద్యా నచావిద్యా న జగచ్చ నచాపరమ్, సత్యత్వేన జగద్భానం సంసారస్య ప్రవర్తకమ్, అసత్యత్వేన భానంతు సంసారస్య నివర్తకమ్, ఘటోఽయమితి విజ్ఞాతుం నియమః కోన్వపేక్షతే, వినా ప్రమాణ సుష్ఠుత్వం యస్మిన్సతి పదార్థధీః, అయమాత్మా నిత్యసిద్ధః ప్రమాణే సతి భాసతే, న దేశం నాపి కాలం వా నశుద్ధిం వా వ్యపేక్షతే, దేవదత్తోఽహమిత్యేత ద్విజ్ఞానం నిరపేక్షకమ్, తద్వ ద్బ్రహ్మవిదోఽప్యస్య బ్రహ్మాహ మితి వేదనమ్[4]

తా:- ఆ శివుడే ఆత్మసంజ్ఞకలవాడు, శుద్ధుడు, ఒక్కడుగానున్నాడు, సర్వదా అద్వయుడు. బ్రహ్మ రూపములో కేవలము పరబ్రహ్మమే ప్రకాశించుచున్నది. సమస్త జగద్రూపములోగూడ పరబ్రహ్మమే ప్రకాశించుచున్నది. విద్య అవిద్య అను భేదములతోను, భావము అభావము అను భేదములతోను, గురువు శిష్యుడు అను భేదములతోను ఆ పరబ్రహ్మమే ప్రకాశించుచున్నది. తత్త్వదర్శనములో ఆ పరబ్రహ్మమే కేవలముగా శుద్ధముగా గోచరించుచున్నది. విద్యలేదు, అవిద్యలేదు, జగత్తులేదు, పరాపరములులేవు. జగత్తు సత్యముగా తోచుట సంసారమును కలిగించును. వ్యవహారములోమాత్రమే సంసారము సత్యముగా ప్రకటమగుచున్నది. పరమార్థములో సమస్త సంసారమును అసత్య మగుచున్నది. అందులోనున్నదంతయు మట్టియే అయినా, ఆకారమువలన కుండ అని పిలువబడుచున్నది. ఇది ఘటము అని తెలిసికొనుటకు ఎట్టి నియమముకావలెను? ఆత్మను పోల్చిచెప్పుటకు మరియొక ప్రమాణములేదు. ప్రమాణమునందు ఈ ఆత్మయే నిత్యసిద్ధముగా ప్రకాశించుచున్నది. ఆత్మను తెలిసికొనుటకు దేశము, కాలము, బుద్ధి ఇవి యేమియు అపేక్షితములుకావు. నేనే దేవదత్తుడను అని చెప్పు విజ్ఞానము నిరపేక్షకమైనది. అదే రీతిగా బ్రహ్మవేత్త నేనే బ్రహ్మమును అని అనుభవములో తెలిసికొనుచున్నాడు.

మం.శ్లో॥ భానునేవ జగత్సర్వం భాస్యతే యస్యతేజసా, అనాత్మకమసత్తుచ్ఛం కింను తస్యావభాసకమ్. వేదశాస్త్రపురాణాని భూతాని సకలాన్యపి, యేనార్థవంతి తం కింను విజ్ఞాతారం ప్రకాశయేత్, క్షుధాం దేహవ్యథాం త్యక్త్వా బాలః క్రీడతి వస్తుని, తథైవ విద్వాన్రమతే నిర్మమో నిరహం సుఖీ. కామాన్నిష్కామరూపీ సన్ చరత్యేకచరో మునిః, స్వాత్మనైవ సదా తుష్టః స్వయం సర్వాత్మనా స్థితః. నిర్ధనోఽపి సదా తుష్టో ప్యసహాయో మహాబలః, నిత్యతృప్త స్త్వభుంజానోఽప్యసమ స్సమదర్శనః, కుర్వన్నపి నకుర్వాణ శ్చాభోక్తా ఫలభోగ్యపి[5]

తా:- భాస్కరునిచేత సకలజగత్తు ప్రకాశించురీతిగా, పరబ్రహ్మముయొక్క తేజస్సుచేత, అనాత్మ, అసత్తు, తుచ్ఛమైన సర్వజగత్తు, ప్రకాశించుచున్నది.— వేదశాస్త్ర పురాణములు, సకలభూతములు ఏ ప్రకాశముతో అర్థవంతములగుచున్నవో విజ్ఞానవంతములగుచున్నవో, అదియే ఆత్మప్రకాశము.— బాలుడు ఆకలిని శరీరబాధను విడిచిపెట్టి, ఆటవస్తువులతో క్రీడించురీతిగా, విద్వాంసుడు, అహంకార మమకారములు లేనివాడై ఆత్మయందు రమించుచుండును.— ముని, తన అభీష్టానుసారముగా ఒంటరిగా సంచారముచేయుచు, నిష్కాముడై తనయొక్క ఆత్మతోడనే సర్వదా సంతుష్టుడై స్వయముగా సర్వాత్మభావముతో, సంచరించుచుండును.— ఆత్మజ్ఞాని నిర్ధనుడైనను సదా సంతుష్టుడు; సహాయములేనివాడైనను మహా బలవంతుడు; భోజనములేనివాడైనను నిత్యతృప్తుడు. సమానముగా కనిపించకున్నను సమదర్శనుడు; అన్ని పనులు చేయుచున్నను ఏ పనులు చేయనివాడు, భోగఫలములను అనుభవించుచున్నట్లు కనిపించినను అతడు అభోక్త.

మం.శ్లో॥ శరీర స్థోఽప్యశరీర్యేష పరిచ్ఛిన్నోఽపి సర్వగః, అశరీరగ్ం సదాఽనంతమిమం బ్రహ్మవిదం క్వచిత్, ప్రియాప్రియే న స్పృశత స్తథైవచ శుభాశుభే, తమసా గ్రస్తవద్భానా దగ్రస్తోఽపి రవిర్జనైః, గ్రస్త ఇత్యుచ్యతే భ్రాన్త్యా హ్యజ్ఞాత్వా వస్తులక్షణమ్, తద్వద్దేహాదిబన్ధేభ్యో విముక్తం బ్రహ్మవిత్తమమ్, పశ్యంతి దేహివన్మూఢా శ్శరీరాభాస దర్శనాత్, అహినిర్లయనీ వాయం ముక్తదేహస్తు తిష్ఠతి, ఇత స్తత శ్చాల్యమానో యత్కించిత్ ప్రాణవాయునా, స్రోతసా నీయతే దారు యథా నిమ్నోన్నతస్థలమ్, దైవేన నీయతే దేహో యథాకాలోపభుక్తిషు, లక్ష్యాలక్ష్యగతింత్యక్త్వా య స్తిష్ఠే త్కేవలాత్మనా, శివఏవ స్వయం సాక్షాదయం బ్రహ్మవిదుత్తమః [6]

తా:- అతడు (బ్రహ్మవేత్త) శరీరము కలిగియుండియు శరీరములేనివాడు, పరిచ్ఛిన్నుడుకానివాడైనను అన్ని చోట్లకు వెళ్ళుచున్నాడు; సదా అనంతుడైయున్నాడు, ప్రియా ప్రియములయందును శుభాశుభములయందును నిర్లిప్తముగానుండును. జనులు, సూర్యతేజస్సు వ్యాపకముగానున్నను చీకటిని కల్పించుకొని బాధపడుచున్నట్లు, వస్తులక్షణమును తెలియనివారలై భ్రాంతితో నింపినవారలై బాధపడుచున్నారు.— బ్రహ్మవేత్త దేహాదిబంధములనుండి విముక్తుడగుచున్నాడు. మూఢులు శరీరభ్రాంతినే దర్శించుచున్నారు. పాము కుబుసమును విడిచిపెట్టిన రీతిగా, జ్ఞాని దేహభ్రాంతిని విడిచిపెట్టుచున్నాడు. గంగా ప్రవాహము నిమ్నోన్నత స్థలమును సమానము చేయురీతిగా, ప్రాణవాయువు సర్వత్ర సంచరించుచున్నది. ఈ దేహము. దైవము (ప్రారబ్ధకర్మ) వలన కర్మఫలములనుభవించుటకు వచ్చినది. లక్ష్యాలక్ష్యగతిని విడిచిపెట్టి కేవలము ఆత్మస్వరూపుడైయున్న బ్రహ్మవిదుత్తముడు స్వయముగా సాక్షాత్ శివుడే అగుచున్నాడు.

మం.శ్లో॥ జీవన్నేవ సదా ముక్తః కృతార్థో బ్రహ్మవిత్తమః, ఉపాధినాశాత్ బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతి నిర్ద్వయమ్. శైలూషో వేషసద్భావా భావయోశ్చ యథా పుమాన్, తథైవ బ్రహ్మవి

చేచ్ఛిష్ట స్సదా బ్రహ్మైవ నాపరః. ఘటే నష్టే యథా వ్యోమ వ్యోమైవ భవతి స్వయమ్, తథైవోపాధివిలయే బ్రహ్మైవ బ్రహ్మవిత్ స్వయమ్, క్షీరం క్షీరే యథాక్షిప్తం తైలం తైలే జలం జలే, సంయుక్త మేకతాం యాతి తథాఽఽత్మన్యాత్మవిన్మునిః. ఏవం విదేహ కైవల్య సన్మాత్రత్వ మఖండితమ్, బ్రహ్మభావం ప్రపద్యైష యతి ర్నావర్తతే పునః. సదాత్మ కత్వవిజ్ఞాన దగ్ధా విద్యాది వర్ష్మణః, అముష్య బ్రహ్మభూతత్వాత్ బ్రహ్మణః కుత ఉద్భవః. మాయాక్ల్ప్తౌ బంధమోక్షౌ న స్త స్స్వాత్మని వస్తుతః యథా రజ్జౌ నిష్క్రియాయాం సర్పాభాస వినిర్గమౌ. ఆవృత్తే స్సదసత్త్వాభ్యాం వక్తవ్యే బంధమోక్షణే, నావృతిః బ్రహ్మణః కాచి దన్యాభావాదనావృతమ్, అస్తీతి ప్రత్యయోయశ్చ యశ్చనాస్తీతి వస్తుని, బుద్ధేరేవ గుణావేతౌ నతు నిత్యస్య వస్తునః. అతస్తౌ మాయయాక్ల్ప్తౌ బంధమోక్షౌ నచాత్మని. నిష్కళే నిష్క్రియే శాంతే నిరవద్యే నిరంజనే, అద్వితీయే పరేతత్త్వే వ్యోమవత్కల్పనా కుతః, ననిరోధో నచోత్పత్తిర్నబద్ధో నచ సాధకః, నముముక్షుర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతే త్యుపనిషత్. (ఆత్మోపనిషత్సమాప్తా) [7]

తా:- బ్రహ్మవిత్తముఁడు జీవించియున్నప్పుడే సర్వదా ముక్తుడును, కృతార్థుడును అగుచున్నాడు. ఉపాధి భావము) నశించుటవలన అతడు సద్రూప అద్వయమగు పరబ్రహ్మమగుచున్నాడు.- నటుడు స్త్రీ వేషము వేసికొని నప్పుడుకాని, వేసికొననియప్పుడుగాని పురుషుడే అయియున్నరీతిగా, శ్రేష్ఠుడగు బ్రహ్మవేత్త సర్వదా పరబ్రహ్మమే యగును, కాని అన్యుడు కాడు.- ఘటము పగిలినప్పుడు ఘటాకాశము స్వయముగా మహాకాశమే యగురీతిగా ఉపాధి విలయముచే (ఉపాధిభావము నశించినపుడు) బ్రహ్మవేత్త స్వయముగ బ్రహ్మమే యగుచున్నాడు.- ఆత్మవేత్తయగు ముని, క్షీరములో క్షీరము లీనముచేసిన రీతిగా, తైలములో తైలము కలిసిపోయినట్లుగా, ఉదకములో ఉదకము చేరియున్నట్లుగా, తనయొక్క ఆత్మను పరమాత్మలో నేకముగాచేసి సుఖించుచున్నాడు.- ఈ విధముగా అఖండాత్మా నందమును అనుభవించుచు విదేహ కైవల్యమును పొందిన యతి మరల జన్మించడు, బ్రహ్మభావమును పొందుచున్నాడు- విద్యావిషయక భ్రాంతులన్నియు బ్రహ్మాత్మవిజ్ఞానముతో దగ్ధమైన పిమ్మట, అట్టి బ్రహ్మవేత్తకు పునర్జన్మ యెక్కడ నున్నది? క్రియారహిత రజ్జువునందు, పాముయొక్క అభాసము, తదభావము లేనిరీతిగా, మాయా కల్పితములైన బంధ మోక్షములు, యథార్థముగా బ్రహ్మమునందులేవు.- చెప్పబడిన సదసత్తులు, బంధమోక్షములు ఆవృత్తులే లేని పరబ్రహ్మమునందులేవు. ఈ పదార్థములున్నవని, ఈ పదార్థములు లేవని చెప్పునట్టి భావములు బుద్ధియొక్క గుణములు నిత్యవస్తువగు పరమాత్మలో అస్తి, నాస్తి అనునవిలేవు. ఆత్మలో చెప్పబడిన బంధమోక్షములుగూడ మాయాకల్పితము. నిష్కళము, నిష్క్రియము. శాంతము, నిరవద్యము, నిరంజనము, అద్వితీయమునగు పరతత్త్వమునందు కల్పన చేయుటయెట్లు? నిరోధములేదు. ఉత్పత్తిలేదు, బద్ధుడులేడు, సాధకుడులేడు, ముముక్షువులేడు, ముక్తుడులేడు, ఇదియే

పరమార్థము. (యథార్థము) అని ఉపనిషత్తు. (ఆత్మోపనిషత్తు సమాప్తము.) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషద్ గ్రంథముల సహాయముతో నీ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంచితిని.— గట్టె సత్యనారాయణగుప్త.)

పాశుపతబ్రహ్మోపనిషత్-77

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ పాశుపత బ్రహ్మవిద్యా సంవేద్యం పరమాక్షరమ్।
పరమానంద సంపూర్ణం రామచన్ద్రపదం భజే॥

తా:- పాశుపత బ్రహ్మవిద్యచే తెలియదగినది, పరమమైన అక్షరమైనది, పరమానంద సంపూర్ణమైన శ్రీరామచంద్ర పదమును సేవింతును.

మం.శ్లో॥హరిః ఓం. అథహ వై స్వయంభుః బ్రహ్మా ప్రజాః సృజానీతి కామకామో జాయతే, కామేశ్వరో వై శ్రవణో బ్రహ్మపుత్రో వాలఖిల్యః స్వయమ్భుం పరిపృచ్ఛతి, జగతాం కా విద్యా, కా దేవతా, జాగ్రత్తురీయయోరస్య కో దేవః, యాని తస్య వశాని, కాలాః కియత్ ప్రమాణాః, కస్యాజ్ఞయా రవిచంద్ర గ్రహాదయో భాసంతే, కస్య మహిమా గగనస్వరూపః, ఏతదహగ్ం శ్రోతుమిచ్ఛామి, నాఽన్యోజానాతి త్వం బ్రూహి బ్రహ్మన్! [1]

తా:- స్వయంభువైన బ్రహ్మ ప్రజలను సృజింతునని కామకాముడై అనుకొనెను, కామేశ్వరుడు, వైశ్రవణుడు, బ్రహ్మపుత్రుడు, వాలఖిల్యుడు స్వయంభువును ప్రశ్నించెను - "జగత్తులకు విద్యయేమి? దేవతయెవరు? జాగ్రత్తురీయులకు దేవుడెవరు? అతని వశమునయున్నవి? కాలములెంత ప్రమాణముకలవి? ఎవని యాజ్ఞచే సూర్య చంద్రాది గ్రహములు భాసించుచున్నవి? ఎవని మహిమ (ఎక్కువ పరిమాణము) గగనస్వరూపము? ఇది నేను వినగోరుచున్నాను. హే బ్రహ్మన్! మరొకరెరుగరు. నీవే చెప్పుము" అని.

మం.శ్లో॥స్వయమ్భురువాచ,కృత్స్న జగతాం మాతృకావిద్యా ద్వి త్రివర్ణసహితా ద్వివర్ణమాతా త్రివర్ణోపేతా చతుర్మాత్రాత్మ కోంకారరూపిణీ మమ ప్రాణాత్మికాదేవతా, అహమేవ జగత్త్రయైకః పతిః, మమ వశాని సర్వాణి యుగాన్యపి,అహోరాత్రాదయో మత్సంవర్ధితాః

కాలాః మమ రూపం రవి స్తేజ శ్చంద్రనక్షత్రగ్రహ తేజాంసి చ, గగనో మమ త్రిశక్తి మాయాస్వరూపః, నాన్యో మదస్తితమో మాయాత్మకో రుద్రః, సాత్వికమాయాత్మకో విష్ణుః. రాజసమాయాత్మకో బ్రహ్మ, ఇంద్రాదయ స్తామసరాజసాత్వికాః, న సాత్వికః కోఽపి, అఘోర స్సర్వసాధారణస్వరూపః, సమస్తయాగానాం రుద్రః పశుపతిఃకర్తా. రుద్రో యాగదేవః, విష్ణురధ్వర్యుః, హోతేంద్రః, దేవతా యజ్ఞభుక్, మానసం బ్రహ్మ, మాహేశ్వరం బ్రహ్మ, మానసగ్ం హగ్ంస స్సోహగ్ం హగ్ంస ఇతి, తన్మయ యజ్ఞో నాదానుసంధానమ్, తన్మయవికారో జీవః, పరమాత్మ స్వరూపో హగ్ంసః[౨]

తా:- స్వయంభువు చెప్పెను. సంపూర్ణ జగత్తులకు మాతృకావిద్య రెండు మూడు వర్ణములతోకూడినది. ద్వివర్ణమాత, త్రివర్ణములతోకూడినది. చతుర్మాత్రాత్మకమైన ఓంకారరూపిణి, నాకు ప్రాణాత్మికయైన దేవత. మల్లోక ములకు ఒక్కడనైన ప్రభువను నేనే. అన్ని యుగములు నావశములు, రాత్రింబవళ్ళు నేను వృద్ధిపరచిన కాలములు. రవితేజస్సు, చంద్రనక్షత్రగ్రహ తేజస్సులు నా రూపమే. గగనము నా త్రిశక్తి మాయాస్వరూపము. నాకన్న వేరుగా నెవ్వరునులేరు. తమోమాయాత్మకుడు రుద్రుడు. సాత్వికమాయాత్మకుడు విష్ణువు. రాజసమాయాత్మకుడు బ్రహ్మ. ఇంద్రాదులు తామసరాజసాత్వికులు. కేవల సాత్వికుడెవడునులేడు. అఘోరము సర్వసాధారణరూపము. అన్ని యాగములకు పశుపతియైన రుద్రుడు కర్త. రుద్రుడు యాగదేవుడు, విష్ణువు అధ్వర్యువు, ఇంద్రుడుహోత. దేవత యజ్ఞభోక్త, మానసము బ్రహ్మ, మహేశ్వరము బ్రహ్మ మానసము 'హంససోహం హంసః' అని. తన్మయ యజ్ఞము నాదాను సంధానము. తన్మయ వికారుడు జీవుడు, హంస పరమాత్మ స్వరూపుడు.

మం.శ్లో॥అంతర్బహి శ్చరతి హగ్ంసః, అంతర్గతోఽనవకాశాంతర్గత సువర్ణస్వరూపో హగ్ంసః, షణ్ణవతి తత్త్వతంతువ ద్వ్యక్తమ్, చిత్సూత్రత్రయ చిన్మయలక్షణమ్, నవతత్త్వ త్రిరావృతమ్, బ్రహ్మవిష్ణు మహేశ్వరాత్మకమ్, అగ్నిత్రయకళోపేతమ్, చిద్గ్రంథిబంధనమ్, అద్వైతగ్రంధిః, యజ్ఞసాధారణాంగమ్, బహిరంతర్జ్వలనమ్,యజ్ఞాంగ లక్షణ బ్రహ్మస్వరూపో హగ్ంసః, ఉపవీతలక్షణసూత్రబ్రహ్మగా యజ్ఞాః, బ్రహ్మాంగ లక్షణయుక్తో యజ్ఞసూత్రమ్, తద్బ్రహ్మసూత్రం, యజ్ఞసూత్రసంబంధీ బ్రహ్మయజ్ఞః, తత్స్వరూపః, అంగాని మాత్రాణి, మనో యజ్ఞస్యహగ్ంసో యజ్ఞసూత్రమ్, ప్రణవం బ్రహ్మసూత్రం బ్రహ్మయజ్ఞమయమ్, ప్రణవాంతర్వర్తీహగ్ంసో బ్రహ్మసూత్రమ్, తదేవ బ్రహ్మయజ్ఞమయమ్, మోక్షక్రమమ్, బ్రహ్మసంధ్యాక్రియా, మనో యాగః, సంధ్యా

క్రియామనోయాగస్య లక్షణమ్. యజ్ఞసూత్ర ప్రణవ బ్రహ్మయజ్ఞ క్రియాయుక్తో బ్రాహ్మణః, బ్రహ్మచర్యేణ చరంతి దేవాః[3]

తా. - హంస లోపల-వెలుపల సంచరించును అంతర్గతుడు, అనవకాశ ప్రదేశమున సైతము అంతర్గతుడు సువర్ణస్వరూపుడు హంస 96 తత్త్వములనెడి తంతువులు కలిగి వ్యక్తమైనది చిత్సూత్రత్రయ చిన్మయ లక్షణమైనది, నవతత్త్వములతో మూడు ఆ వృత్తులుకలది బ్రహ్మ విష్ణు మహేశ్వరాత్మకము అగ్నిత్రయ కళోపేతము చిద్గ్రంథి బంధనముకలది అద్వైతగ్రంథి యజ్ఞసాధారణాంగము లోపల - వెలుపల అగ్నికలది యజ్ఞాంగలక్షణ బ్రహ్మ స్వరూపము హంస. ఉపవీతలక్షణమైన సూత్రబ్రహ్మాంగములు యజ్ఞములు. బ్రహ్మాంగలక్షణయుక్తము యజ్ఞసూత్రము. అదే బ్రహ్మసూత్రము యజ్ఞసూత్రమునకు సంబంధించినది బ్రహ్మయజ్ఞము దాని స్వరూపము అంగములు మాత్రలు. మనోయజ్ఞమునకు హంస యజ్ఞసూత్రము ప్రణవము బ్రహ్మసూత్రము బ్రహ్మయజ్ఞమయము మోక్ష క్రమము బ్రహ్మ సంధ్యక్రియ మనస్సేయాగము సంధ్యాక్రియ మనోయాగ లక్షణము యజ్ఞసూత్ర ప్రణవ, బ్రహ్మయజ్ఞక్రియా యుక్తుడే బ్రాహ్మణుడు దేవతలు బ్రహ్మచర్యముచే ఆచరింతురు

మం.శ్లో॥ హగ్ంస సూత్రచర్యా యజ్ఞాః, హంసప్రణవయో రభేదః. హంసస్య ప్రార్థనా స్త్రికాలాః, త్రికాలా స్త్రివర్ణాః, త్రేతాగ్న్యనుసంధానో యాగః, త్రేతాగ్న్యాత్మాకృతి వర్ణోంకారహగ్ంసానుసంధానోఽంతర్యాగః, చిత్స్వరూపవస్తన్మయం తురీయ స్వరూపమ్, అంతరాదిత్యే జ్యోతిస్స్వరూపో హగ్ంసః, యజ్ఞాంగం బ్రహ్మ సంపత్తిః, బ్రహ్మ ప్రవృత్తౌ తత్ప్రణవహంససూత్రేణైవ ధ్యానమాచరంతి, ప్రోవాచపునః స్వయం భువం ప్రతిజానీతే బ్రహ్మపుత్రో ఋషి ర్వాలఖిల్యః, హంససూత్రాణి కతిసంఖ్యాని, కియ ద్వా ప్రమాణమ్, హృద్యాదిత్య మరీచీనాం పదం షణ్ణవతిః, చిత్సూత్ర ఘ్రాణయోః స్వర నిర్గతా ప్రణవధారా షడంగుళదశాఽశీతిః, వామబాహుదక్షిణకట్యో రంతశ్చరతి హగ్ంసః పరమాత్మా, బ్రహ్మగుహ్య ప్రకారోనాన్యత్రవిదితః, యే జానంతి తేఽమృతఫలకాః, సర్వకాలగ్ం హంసప్రకాశకమ్, ప్రణవహంసాంతర్ధ్యాన ప్రకృతిం వినా న ముక్తిః, నవ సూత్రాన్ పరిచర్చితాన్, తేఽపి యద్బ్రహ్మ చరంతి, అంత రాదిత్యం నజ్ఞాతం మనుష్యా ణామ్, జగదాదిత్యో రోచత ఇతి, జ్ఞాత్వా తే మర్త్యావిబుధాః, తపస్ప్రార్థనాయుక్తా ఆచరంతి[4]

తా:- హంస సూత్రచర్యలు యజ్ఞములు హంస ప్రణవములకు భేదములేదు హంస ప్రార్థనాకాలములు మూడు త్రికాలములు త్రివర్ణములు. త్రేతాగ్న్యను సంధానమే యాగము త్రేతాగ్న్యాత్మాకృతి వర్ణ ఓంకార హంసాను సంధానము అంతర్యాగము చిత్స్వరూపమందుండు తన్మయము తురీయస్వరూపము ఆదిత్యునిలోనుండు జ్యోతి స్వరూపమే హంస యజ్ఞాంగము బ్రహ్మసంపత్తి బ్రహ్మ ప్రవృత్తియందు తత్ప్రణవహంస సూత్రముచే ధ్యానము

చేయుదురు. బ్రహ్మ పుత్రుడైన వాలఖిల్యఋషి స్వయంభువునడిగెను. ప్రతిజ్ఞచేసెను. హంస సూత్రములెన్ని? దాని ప్రమాణమెంత? హృదయమున సూర్యకిరణముల పదము 96. చిత్స్వాత్రప్రాణములయొక్క స్వరనిర్గతమైన ప్రణవ ధార అరంగుళములున్నది ఎనబై. ఎడమ బాహువునకు కుడికటి (మొల)కి మధ్య పరమాత్మయైన హంస సంచరించును. బ్రహ్మరహస్య ప్రకారము మరొకచోట తెలియదు ఎవరెరుగుదురో, వారు అమృత ఫలముకలవారు. సర్వకాలమందు హంస ప్రకాశగలది. ప్రణవహంస, అంతర్ధ్యాన ప్రకృతిలేకుండా ముక్తిలేదు. బాగా చర్చించబడిన నవసూత్రములను, వారేబ్రహ్మనాచరింతురో, అవి ఆదిత్యునిలోనున్నవి. మనుష్యులకు తెలియబడదు. ఆదిత్యుడు జగత్తును ప్రకాశింప జేయుచున్నాడని. ఇది తెలిసిన పండితులు మరణములేనివారై, తపన ప్రార్థనాయుక్తులై ఆచరింతురు.

మం. శ్లో॥ వాజపేయః పశుహర్తా అధ్వర్యు రింద్రో దేవతా, అహిగ్ంసా ధర్మయాగః, పరమహగ్ంసోఽధ్వర్యుః, పరమాత్మా దేవతా పశుపతిః, బ్రహ్మోపనిషదో బ్రహ్మ, స్వాధ్యాయ యుక్తా, బ్రాహ్మణా శ్చరంతి, అశ్వమేధో మహా యజ్ఞకథా, తద్రాజ్ఞా బ్రహ్మచర్య మాచరంతి, సర్వేషాం పూర్వోక్త బ్రహ్మయజ్ఞక్రమం ముక్తిక్రమ మితి బ్రహ్మపుత్రః ప్రోవాచ, ఉదితో హగ్ంసఋషిః, స్వయమ్భు స్తిరోదధే, రుద్రోపనిషదో హగ్ంసజ్యోతిః పశుపతిః, ప్రణవస్తారక స్సఏవం వేదహగ్ంసాత్మమాలికావర్ణ బ్రహ్మకాల ప్రచోదితా, పరమాత్మా పుమానితి బ్రహ్మసమ్పత్తికారిణీ, అధ్యాత్మ బ్రహ్మకల్ప స్యాకృతిః, కీదృశీ కథా బ్రహ్మజ్ఞానప్రభా సన్ధ్యాకాలో గచ్ఛతి ధీమతాం, హంసాఖ్యో దేవ మాత్మాఖ్యమాత్మతత్త్వ ప్రకాశకమ్, అతః ప్రణవనాదాఖ్యో హంసః ప్రత్యయబోధకః అంతర్గత ప్రమాగూఢం జ్ఞాననాళం విరాజితమ్, శివశక్త్యాత్మకం రూపం చిన్మయానంద వేదితమ్, నాదబిందుకళా త్రీణి నేత్రం విశ్వవిచేష్టితం[౭]

తా:- వాజపేయము పశుహర్త అధ్వర్యుడు, ఇంద్రుడు దేవత; అహింసధర్మయాగము, పరమహంస అధ్వర్యువు. పరమాత్మ పశుపతి దేవత, స్వాధ్యాయయుక్తులైన బ్రాహ్మణులు బ్రహ్మోపనిషత్తులను బ్రహ్మనాచరింతురు. అందరికిని పూర్వోక్తమైన బ్రహ్మయజ్ఞక్రమము ముక్తిక్రమమని బ్రహ్మపుత్రుడు చెప్పెను. హంస ఋషి ఉదయించెను. స్వయంభువు అంతర్ధానమయ్యెను. రుద్రోపనిషత్తులు హంస, జ్యోతి, పశుపతి, ప్రణవము, తారకము. ఎవడిట్లు తెలిసికొనునో, హంసాత్మమాలికవర్ణ బ్రహ్మ కాల ప్రచోదిత. పరమాత్మ పురుషుడని బ్రహ్మసంపత్తిని చేయునది అధ్యాత్మ బ్రహ్మ సంకల్పమునకాకృతి. కథ ఎట్టిది? బ్రహ్మజ్ఞాన ప్రభసంధ్య. బుద్ధిమంతులకాలము నగచుచుండును. హంసాఖ్యుడు ఆత్మతత్వ ప్రకాశకయైన ఆత్మాదేవుని తెలిసికొనెను. కానహంస ప్రణవనాదాఖ్యుడు ప్రత్యయబోధకుడు. అంతర్గత బుద్ధియందు గూఢమైన, ప్రకాశించు జ్ఞాననాళమైన, చిన్మయానందవేదితమైన, శివశక్త్యాత్మకమైన రూపమును మూడు నాదబిందు కళలు, విశ్వవిచేష్టితమైన నేత్రములను—

మం.శ్లో॥ త్రియాగాని శిఖా త్రీణి ద్విత్రాణాం సాంఖ్య మాకృతిః, అంతర్గూఢ ప్రమాహంసః ప్రమాణాన్నిర్గతం బహిః, బ్రహ్మసూత్రపదం జ్ఞేయం బ్రాహ్మ్యం విధ్యుక్తలక్షణమ్, హంసాఖ్య ప్రణవధ్యాన మిత్యుక్తో జ్ఞానసాగరే, ఏతద్విజ్ఞానమాత్రేణ జ్ఞానసాగరపారగః, స్వతశ్శివః పశుపతిస్సాక్షీ సర్వస్యసహి సర్వదా, సర్వేషాంతు మనస్తేన ప్రేరితం నియమేన తు, విషయేగచ్ఛతి ప్రాణ శ్చేష్టతే వా గ్వద త్యపి, చక్షుః పశ్యతి రూపాణి శ్రోత్రం సర్వం శృణోత్యపి, అన్యాని ఖాని సర్వాణ తేనైవ ప్రేరితాని తు, స్వం స్వం విషయ ముద్దిశ్య ప్రవర్తంతే నిరంతరమ్, ప్రవర్తకత్వం చాప్యస్య మాయయా న స్వభావతః శ్రోత్రమాత్మని చాధ్యస్తం స్వయం పశుపతిః పుమాన్, అనుప్రవిశ్య శ్రోత్రస్య దదాతి శ్రోత్రతాం శివః, మనః స్వాత్మని చాధ్యస్తం ప్రవిశ్య పరమేశ్వరః మనస్త్వం తస్య సత్వస్థోదదాతి నియమేన తు, సఏవ విదితాదన్య స్తథైవావిదితా దపి, అన్యేషా మింద్రియాణాం తు కల్పితానా మపీశ్వరః, తత్త ద్రూప మనుప్రాప్య దదాతి నియమేన తు, తతశ్చక్షుశ్చ వాక్చైవమనశ్చాన్యాని ఖానిచ, న గచ్ఛంతి స్వయంజ్యోతిః స్వభావే పరమాత్మని [6]

తా:- మూడు యాగములు, మూడు శిఖలు, రెండు మూడిటికిని సాంఖ్యమైన ఆకృతియున్నది. హంస అంతర్గూఢమైన ప్రమకలది. ప్రమాణమునుండి వెలుపలికిపోయినది. విధ్యుక్త లక్షణముకల, బ్రాహ్మమైన బ్రహ్మ సూత్ర పదము తెలియదగినది. హంసాఖ్యమైన ప్రణవజ్ఞానముతెలియదగినదని జ్ఞానసాగరమున చెప్పబడినది-ఇది తెలిసినంత మాత్రమున నరుడుజ్ఞాన సాగరపారమునుచూచినవాడై స్వయముగా. శివుడు, పశుపతి అయిసర్వమునకు ఎల్ల వేళల సాక్షియగును. అందరి మనస్సు అతనిచే నియమముగా ప్రేరణచేయబడినది. విషయమున ప్రాణము వెళ్ళును; కదలును, వాక్కుమాటాడును. కన్ను రూపములను చూచును, శ్రోత్రము సర్వమును వినును. తక్కినవన్నియు అతనిచే ప్రేరితములే. తమ తమ విషయమునుగురించి నిరంతరము ప్రవర్తించుచుండును. ఇతనికి ప్రవర్తకత్వము మాయచేతనే కాని, స్వభావమువలనకాదు. ఆత్మయందు శ్రోత్రము అధ్యస్తమైనది. పురుషుడు స్వయముగా పశుపతియే. శ్రోత్రము ననుసరించి ప్రవేశించి, శివుడు శ్రోత్రమునకు శ్రోత్రత్వము నిచ్చుచున్నాడు. ఆత్మయందు మనస్సు అధ్యస్తమైనది. పరమేశ్వరుడు ప్రవేశించి, సత్వస్థుడై దానికి నియమముగా మనస్త్వము నిచ్చుచున్నాడు. అతడే తెలిసినదానికన్నను, తెలియనిదానికన్నను అన్యుడు. కల్పితములైన తక్కిన ఇంద్రియములకును ఈశ్వరుడు ఆయా రూపమునుపొంది, నియమముగా ఇచ్చుచున్నాడు. దానివలన నేత్రము, వాక్కు, మనస్సు, తక్కిన ఇంద్రియములును, స్వయంజ్యోతి స్వభావుడైన పరమాత్మ వద్దికి వెళ్ళవు.

మం.శ్లో॥ అకర్తృవిషయప్రత్య క్ప్రకాశం స్వాత్మనైవతు, వినాతర్కప్రమాణాభ్యాం బ్రహ్మ యో వేద వేదసః, ప్రత్యగాత్మా పరంజ్యోతిర్మాయా సా తు మహత్తమః, తథాసతి కథం

మాయా సమ్భవః ప్రత్యగాత్మని, తస్మాత్తర్కప్రమాణాభ్యాం స్వానుభూత్యాచ చిద్ఘనే, స్వప్రకాశైకసంసిద్ధే ర్నాస్తిమాయా పరాత్మని, వ్యావహారికదృష్ట్యేయం విద్యావిద్యా నచాన్యథా, తత్త్వ దృష్ట్యాతు నాస్త్యేవ తత్త్వమేవాస్తి కేవలమ్, వ్యావహారికదృష్ట్యేయం, విద్యావిద్యా నచాన్యథా, తత్త్వదృష్ట్యాతు నాస్త్యేవ తత్త్వమేవాస్తి కేవలమ్, వ్యావహారికదృష్టిస్తు ప్రకాశావ్యభిచారతః, ప్రకాశఏవ సతతం తస్మా దద్వైత ఏవహి, అద్వైత మితి చోక్తిశ్చ ప్రకాశావ్యభిచారతః, ప్రకాశఏవ సతతం తస్మాన్మౌనం హి యుజ్యతే, అయ మర్థో మహాన్యస్య స్వయమేవ ప్రకాశితః. న స జీవో నచబ్రహ్మ నచాన్యదపి కిఞ్చన, నతస్యవర్ణా విద్యంతే నాశ్రమాశ్చ తథైవ చ, నతస్య ధర్మోఽధర్మశ్చ న నిషేధో విధి ర్నచ [7]

తా:- అతర్క్యవిషయమైన విషయము ఆత్మచేతనే ప్రకాశముకలది. తర్కప్రమాణములులేకుండ ఎవరు బ్రహ్మను తెలిసికొనునో, వాడన్నియు తెలిసికొనును. ప్రత్యగాత్మ పరంజ్యోతి, మాయ మాహాత్మమైనది. అట్లయిన ప్రత్యగాత్మయందు మాయయెట్లుండును? కావున, తర్కప్రమాణములచేతను, స్వానుభవముచేతను, చిద్ఘనునియందు స్వప్రకాశమైనది సిద్ధించుటచే, పరాత్మయందు మాయలేదు. ఈ విద్య - అవిద్యయు వ్యావహారిక దృష్టిలో కల్గినవేకాని, మరొక రీతిగా- స్వభావముగా లేవు. తత్త్వదృష్టితో అవిలేవు, కేవలము తత్త్వమే ఉన్నది. వ్యావహారిక దృష్టియున్నదే ప్రకాశముతప్పకయున్నందున, ఎప్పుడు ప్రకాశమే. కాని అద్వైతమే. ప్రకాశము ఎప్పుడు ఉన్నందుననే అద్వైతమని చెప్పుట జరుగుచున్నది. ఎప్పుడు ప్రకాశమే. కాన మౌనమే తగును. ఈ అర్థము (విషయము) ఎవనికి స్వయముగా భాసించినదో, వాడు జీవుడుకాడు; బ్రహ్మమునుకాడు; మరొకటి ఏమియునుకాడు, వానికి వర్ణములులేవు, ఆశ్రమములు లేవు. వానికి ధర్మములేదు, అధర్మములేదు. విధిలేదు, నిషేధములేదు,

మం.శ్లో॥ యదా బ్రహ్మాత్మకం సర్వం విభాతి స్వత ఏవతు, తదా దుఃఖాది భేదోఽయ మాభాసోఽపి నభాసతే, జగజ్జీవాదిరూపేణ పశ్య న్నపి పరాత్మవిత్, న తత్పశ్యతి చిద్రూపం బ్రహ్మ వస్త్వితి పశ్యతి, ధర్మధర్మిత్వవార్తాచ భేదే సతి హి భిద్యతే, భేదాభేద స్తథా భేదా భేద స్సాక్షాత్పరాత్మనః, నాస్తి స్వాత్మాతిరేకేణ స్వయమేవాస్తి సర్వదా, బ్రహ్మైవ విద్యతే సాక్షా ద్వస్తుతోఽవస్తుతోఽపిచ, తదైవ బ్రహ్మవిత్ జ్ఞానీ కిం గృహ్ణాతి జహాతికమ్, అధిష్ఠానమనౌపమ్య మవాఙ్మానసగోచరమ్, యత్త దద్రేశ్య మగ్రాహ్య మగోత్రం రూపవర్జితమ్, అచక్షుశ్శోత్ర మత్యర్థం తదపాణిపదం తథా, నిత్యం విభుం సర్వ

గతంసుసూక్ష్మఞ్చ తదవ్యయమ్, బ్రహ్మైవేద మమృతం తత్పురస్తా ద్బ్రహ్మానందంపరమం చైవ పశ్చాత్, బ్రహ్మానందం పరమం దక్షిణేన బ్రహ్మానందం పరమం చోత్తరఞ్చ [8]

తా:- ఎప్పుడైతే సర్వమును స్వతహాగా బ్రహ్మాత్మకముగా భాసించునో, అప్పుడే మఃఖాదిభేదము, ఆభాస కూడా భాసించదు. ఆ పరాత్మవేత్త జగత్తును జీవాదిరూపమున చూచుచున్నను, దానిని చూడడు. అంతయు చిద్రూపమైన వస్తువు బ్రహ్మమనియే చూచును. ధర్మము- ధర్మి అను భావమును భేదమున్నప్పుడే భేదించును. సాక్షాత్తు పరాత్మకు భేదాభేదములేదు, తనకన్న వేరుగా ఏమియులేదు. సర్వదా స్వయముగా తానే ఉండెను. వస్తువుగాను, అవస్తువుగాను కూడా బ్రహ్మయేయున్నది. అప్పుడు బ్రహ్మవేత్తయైన జ్ఞాని దేనిని గ్రహించును? దేనిని వదలును? అంతయు బ్రహ్మమేకద. అధిష్ఠానమైనది. ఔపమ్యములేనిది. వాఙ్మనస్సులకు గోచరముకానిది, ఏదున్నదో అది అదృశ్యము, అగ్రాహ్యము, అగోత్రము, రూపహీనము, చక్షుశ్శ్రోత్రములులేనిది, బొత్తుగా పాణిపాదములులేనిది. నిత్యము విభువు, (సర్వమూర్త ద్రవ్యసంయోగి) సర్వగతము, సుసూక్ష్మము, నాశములేనిది, ఈ అమృతమైనది బ్రహ్మమే. ముందు బ్రహ్మానందము, వెనుక పరమము, దక్షిణమున పరమబ్రహ్మానందము, ఉత్తరమున పరమ బ్రహ్మానందమే.

మం.శ్లో॥ స్వాత్మన్యేవ స్వయం సర్వం సదా పశ్యతి నిర్భయః, తదా ముక్తో నముక్తశ్చ బద్ధస్యైవ విముక్తతా, ఏవం రూపే పరా విద్యా సత్యేన తపసాపి చ, బ్రహ్మచర్యాదిభిర్భక్తై ర్లభ్యా వేదాంతవర్త్మనా, స్వశరీరే స్వయంజ్యోతిః స్వరూపం పారమార్థికమ్, క్షీణ దోషాః ప్రపశ్యంతి నేతరే మాయయా వృతాః, ఏవం స్వరూప విజ్ఞానం యస్య కస్యాస్తి యోగినః, కుత్రచిద్గమనం నాస్తి తస్య సంపూర్ణ రూపిణః, ఆకాశమేకం సంపూర్ణం కుత్ర చిన్నహి గచ్ఛతి, తద్వ ద్బ్రహ్మాత్మవిచ్ఛ్రేష్ఠః కుత్రచిన్నైవ గచ్ఛతి, అభక్ష్యస్య నివృత్త్యాతు విశుద్ధం హృదయం భవేత్, ఆహారశుద్ధౌ చిత్తస్య విశుద్ధి ర్భవతి స్వతః, చిత్తశుద్ధౌ క్రమాత్ జ్ఞానం త్రుట్యంతే గ్రన్థయః స్ఫుటమ్, అభక్ష్యం బ్రహ్మవిజ్ఞాన విహీనస్యైవ దేహినః, నసమ్యజ్ జ్ఞానిన స్తద్వత్ స్వరూపగ్ం సకలం ఖలు [9]

తా:- తన ఆత్మయందే సర్వమును నిర్భయుడై స్వయముగా చూచుచున్నాడు. అప్పుడు ముక్తుడై అముక్తుడు, బద్ధుడై విముక్తుడు. సత్యముచేతను, తపస్సుచేతను, బ్రహ్మచర్యాదులచేతను, భక్తులచే వేదాంతమార్గముచే ఇట్టి పరావిద్య లభ్యమగును. ఇయ్యది స్వయంజ్యోతి స్వరూపమైన పారమార్థికమైన స్వశరీరముననే యున్నది. దోషము క్షీణించినవారు చూడగలరు. ఇతరులు మాయాపరివృతులై చూడలేరు. ఇట్టి స్వరూపవిజ్ఞానము ఏ యోగికైనా ఉన్నచో, సంపూర్ణ రూపముకల అతనికి ఎక్కడికిని గమనములేదు. ప్రపంచమునంతను నిండియున్న, ఏకమైన ఆకాశమెక్కడికిని వెళ్ళనట్లే శ్రేష్ఠుడై బ్రహ్మాత్మవేత్త ఎక్కడికినివెళ్ళడు. అభక్ష్యనివృత్తిచే హృదయము పరిశుద్ధమగును. ఆహారశుద్ధి

కల్గుటతో చిత్తశుద్ధి స్వతహాగానే అగును. చిత్తశుద్ధి కలుగగానే క్రమముగా జ్ఞానముకల్గును హృదయగ్రంథులు విడిపోవును. బ్రహ్మవిజ్ఞాన విహీనునికి అభక్ష్యమన్నది, సమ్యక్ జ్ఞానముకలవానికికాదు; అంతయు స్వరూపమేకదా. స్వ = తనయొక్క రూపము.

మం.శ్లో॥ అహ మన్నగ్ం సదాన్నాద ఇతిహి బ్రహ్మవేదనమ్, బ్రహ్మవిద్గ్రసతి జ్ఞానాత్సర్వం బ్రహ్మాత్మనైవతు, బ్రహ్మక్షత్రాదికం సర్వం యస్య స్యాదోదనం సదా, యస్యోపసేచనం మృత్యుస్తజ్ జ్ఞానీ తాదృశః ఖలు, బ్రహ్మస్వరూపవిజ్ఞానా జ్జగద్భోజ్యం భవేత్ఖలు, జగదాత్మతయా భాతి యదా భోజ్యం భవేత్తదా, బ్రహ్మస్వాత్మతయానిత్యం భక్షితం సకలం తదా, యదాభాసేన రూపేణ జగద్భోజ్యం భవేత్తు తత్, మానతః స్వాత్మనా భాతం భక్షితం భవతి ధ్రువమ్, స్వస్వరూపం స్వయంభుంక్తే నాస్తి భోజ్యం పృథక్ స్వతః, అస్తిచే దస్తితా రూపం బ్రహ్మైవా స్తిత్వలక్షణమ్, అస్తితా లక్షణా సత్తా సత్తా బ్రహ్మ నచాపరా, నాస్తి సత్తాతిరేకేణ నాస్తి మాయాచ వస్తుతః, యోగినామాత్మనిష్ఠానాం మాయా స్వాత్మని కల్పితా, సాక్షిరూపతయా భాతి బ్రహ్మజ్ఞానేన బాధితా, బ్రహ్మవిజ్ఞానసంపన్నః ప్రతీతమఖిలం జగత్, పశ్యన్నపి సదా నైవ పశ్యతి స్వాత్మనః పృథక్. ఇత్యుపనిషత్ [10]

(పాశుపత బ్రహ్మోపనిషత్సమాప్తా.)

తా:- నేను అన్నమను, ఎప్పుడును అన్నాదుడను, అని బ్రహ్మవేదనము. బ్రహ్మవేత్త బ్రహ్మాత్మనా సర్వమును జ్ఞానమువలన గ్రహించును. ఎవనికి బ్రహ్మక్షత్రాదిక మెప్పుడును అన్నమగునో, ఎవనికి మృత్యువుప సేచన మగునో, అటువంటివాడే జ్ఞానికదా. బ్రహ్మస్వరూప విజ్ఞానమువలన జగత్తు భోజ్యమగును. జగత్తు ఆత్మగా భాసించినపుడు భోజ్యమెట్లగును? బ్రహ్మస్వాత్మత్వముచే నిత్యము సకలమును భక్షితమే అగుచున్నది. యదాభాస రూపమున జగత్తు భోజ్యమగునో, స్వాత్మచే ప్రమాణమువలన అది భాసించుచు నిశ్చయముగా భక్షింపబడుచున్నది తాను తన రూపమునే భుజించుచున్నాడు. భోజ్యమైన వస్తువు వేరుగాలేదు. ఉన్నచో అస్తిత్వరూపముకలదేకద. బ్రహ్మ ఒక్కడే అస్తిత్వ లక్షణముకలది. అస్తిత్వలక్షణము సత్త. సత్త బ్రహ్మమే. అపరముకాదు. సత్తకన్న భిన్నమైన దేదియునులేదు. వాస్తవముగా మాయలేదు. ఆత్మనిష్ఠులైన యోగులకు మాయ స్వాత్మయందు కల్పితము. బ్రహ్మజ్ఞానముచే బాధింపబడినదై సాక్షిరూపమున భాసించును. బ్రహ్మ విజ్ఞానసంపన్నుడు ప్రతీయమానమైన అఖిలజగత్తును చూచుచును, ఆత్మకన్న వేరుగా చూడడు. ఇది ఉపనిషత్తు. (పాశుపత బ్రహ్మోపనిషత్తు సమాప్తము) (అథర్వణ వేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషా ప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A. P. hd; గారు.)

పరబ్రహ్మోపనిషత్ - 78

(అథర్వణ వేదాంతర్గతము)(అథర్వణ వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ పరబ్రహ్మోపనిషది వేద్యాఖండ సుఖాకృతి।
పరివ్రాజక హృద్గేయం హరితః త్రైపదం భజే॥

తా.. పరబ్రహ్మోపనిషత్తులో తెలియదగిన అఖండసుఖాకారముకల పరివ్రాజకుల హృదయమున గేయమైన హరిత్తుయొక్క త్రిపద సంబంధమైన దానిని సేవింతును (హరిత్ = దిక్కు)

మం.శ్లో॥ ఓమ్. అథహైనం మహాశాల శ్శౌనకోఽంగిరసం భగవంతం పిప్పలాదం విధివదుపసన్నః పప్రచ్ఛ, దివ్యే బ్రహ్మపురే కే సంప్రతిష్ఠితా భవంతి, కథం సృజ్యంతే నిత్యాత్మన ఏషమహిమా విభజ్య ఏషమహిమా విభుః క ఏషః, తస్మై సహో వాచ, ఏత త్సత్యం యత్ ప్రబ్రవీమి బ్రహ్మ విద్యాం వరిష్ఠామ్, దేవేభ్యః ప్రాణేభ్యః పరం బ్రహ్మ పురే విరజన్నిష్కళగ్ం శుభ్రమక్షరం విశోకం విభాతి [1]

తా - భగవంతుడు అంగిరసుడునైన ఈ పిప్పలాదుని శౌనకుడైన మహాశాలుడు యథావిధిగాచేరి ప్రశ్నించెను. "దివ్యమైన బ్రహ్మపురమున ఎవరు ప్రతిష్ఠితులైయున్నారు? ఎట్లు నిత్యాత్మనుండి సృష్టింపబడుచున్నారు? ఈ మహిమ ఏమిటి? ఈ మహిమకు ప్రభువెవరు?" అని మహాశాలునికి పిప్పలాదుడు సమాధానము చెప్పెను ఏ శ్రేష్ఠమైన బ్రహ్మ విద్యను చెప్పుదునో, అది సత్యము పరబ్రహ్మ దేవతలవలన, ప్రాణములవలన పురమున ప్రకాశించుచు నిష్కళము శుభ్రము అక్షరము, విశోకమునై ప్రకాశించును

మం శ్లో॥ స నియచ్ఛతి మధుకరః, శ్యేవ వికర్మకః, అకర్మాస్వాపీవ స్థితః, కర్మకరః కర్షకవత్ఫల మనుభవతి, కర్మమర్మ జ్ఞాత్వకర్మకరోతి, కర్మమర్మజ్ఞాత్వా కర్మకుర్యాత్, కో జాలం విక్షిపే దేకే, నైన మవకర్షత్యపకర్షతి, ప్రాణదేవతా శ్చత్వారః, తా స్సర్వానాడ్యః, సుషుప్తః శ్యేనాకాశవత్, యథా శ్యేనః ఖ మాశ్రిత్య యాతి స్వమాలయం కులాయమ్, ఏవగ్ం సుషుప్తం బ్రూతా యశ్చా పరశ్చ, స సర్వత్ర హిరణ్మయే పరేకోశే అమృతో హ్యేష

నాడీత్రయగ్ం సఞ్చరతి, తస్య త్రిపాదం బ్రహ్మ, ఏషా త్రేష్యతతోఽనుతిష్ఠతి, అన్యత్ర బ్రూతాఽయఞ్చ పరఞ్చ, సర్వత్ర హిరణ్మయే పరే కోశే యథైష దేవదత్తో యష్ట్యాచ తాడ్యమానో నైవేత్యేవమిష్టాపూర్తకర్మశుభాశుభై ర్నలిప్యతే, యథా కుమారకో నిష్కామ ఆనంద మభియాతి తథైష దేవః స్వప్న ఆనంద మభియాతి [౨]

తా:_ అతడు తుమ్మెద (తేనెటీగ) వలె నియమించుకొనును. కుక్కవలె కర్మలేనివాడు. కర్మచేయకుండా నిద్రించుచున్నవానివలె ఉండును. కర్మకరుడై రైతువలె ఫలమనుభవించును. కర్మమర్మమును, జ్ఞాతృకర్మమును చేయును. కర్మమర్మమునెరిగి కర్మచేయవలెను. ఎవడైనా వలవిసరుగాక, ఇతనిని లాగలేడు. ప్రాణదేవతలు నల్గురు· అవన్నియు నాడులే. నిద్రించువాడు శ్యేనాకాశము (డేగ-ఆకాశము) వలెనే. డేగ ఆకాశమునాశ్రయించి, తన నివాసమైన గూడికి చేరును. ఇట్లే నిద్రించువానిని ఏవిని గురించి, పరునిగురించి అడుగుము. అతడు అంతట హిరణ్మయమైన కోశమున, ఇతడు అమృతుడై నాడీత్రయమున సంచరించును. అతనికి బ్రహ్మ త్రిపాదము (మూడు పాదములుకలది) ఇది అక్కడచేరి దానిననుసరించి యుండును. ఏవిని గురించి, పరునిగురించి మరొకనిని అడుగుము. పరమైన హిరణ్మయమైన కోశమున - కఱ్ఱతో కొట్టినా దేవదత్తుడు ఏమీలేదన్నట్లు, శుభాశుభములైన ఇష్టాపూర్తకర్మలచే (యజ్ఞయాగాదులు, ఆరామతటాక ప్రతిష్ఠాదులు) పూసికొనడు. (పట్టించుకొనడు). చిన్నపిల్లవాడు కోరికలులేనివాడై ఆనందమనుభవించునట్లు, ఇతడు స్వప్నమున ఆనంద మనుభవించును.

మం.శ్లో॥ వేద ఏవం పరంజ్యోతిః జ్యోతిషామాజ్యోతిరానంద యత్యేవ మేవ తత్పరం యచ్చిత్తం పరమాత్మాన మానందయతి, శుభ్రవర్ణ మాజాయతేశ్వరాత్, భూయ స్తేనైవ మార్గేణ స్వప్నస్థానం నిగచ్ఛతి జలూకాభావ వద్యథాకామ మాజాయతేశ్వరాత్, తావతాఽఽత్మాన మానందయతి, పరసంధి యదరసంధీతి, తత్పరం నాపరం నాపరంత్యజతి, తథైవ కపాలాష్టకగ్ం సంధాయ, య ఏష స్తన ఇవావలమ్బతే, సేంద్ర యోనిః, స ఏవ యోని రిత్యత్ర జాగ్రతి శుభాశుభాతిరిక్త శ్శుభాశుభైరపి కర్మభిర్నలిప్యతే, య ఏష దేవోఽన్యదేవస్య సంప్రసాదోఽంతర్యామ్యసంగ చిద్రూపః పురుషః, ప్రణవహగ్ంసః పరం బ్రహ్మ. న ప్రాణహగ్ంసః, ప్రణవో జీవః, ఆద్యా దేవతా నివేదయతి, య ఏవం వేద, తత్కథం నివేదయతే. జీవస్య బ్రహ్మత్వ మాపాదయతి [౩]

తా:- ఇట్లు తెలిసినవాడు పరంజ్యోతి, జ్యోతిస్సులకు జ్యోతియై ఆనందింపజేయును. ఇట్లే దానికి పరమైన ఏ చిత్తమున్నదో అది పరమాత్మను ఆనందింపజేయును. ఈశ్వరునినుండి శుభ్రవర్ణమై పుట్టినది, తిరిగి ఆ మార్గమ

నుండియే స్వప్నస్థానమునుచేరును. జలగవలె కోరిన రీతిగా ఈశ్వరునినుండి పుట్టినది. అంతవరకు ఆత్మనానంద పరచును. పరసంధి, యదరసంధి (?) అని. దానికి పరమైనది అపరముకాదు, అపరమును వదలడు. అట్లే ఎన్మిది కపాలములను సంధించి (కలిపి) ఇతడు స్తనమువలె వ్రేలాడును. అతడు ఇంద్రుడు కారణముగాకలవాడు. అతడే కారణమున్నపుడు శుభాశుభాతిరిక్తుడై మేల్కొనును. శుభాశుభకర్మలచే అంటుకొనబడడు. ఏ యీదేవుడున్నాడో, ఈ దేవునికి అనుగ్రహించువాడు అంతర్యామి, అసంగచిద్రూపుడైన పురుషుడు, ప్రణవహంసయే పరబ్రహ్మ ప్రాణ హంసకాదు. ప్రణవమే జీవుడు. అవిద్యాదేవత నివేదించుచున్నది. ఎవడిట్లు తెలిసికొనునో అతడెట్లు నివేదించును, జీవునికి బ్రహ్మత్వము నాపాదించుచున్నాడు.

మం.శ్లో॥సత్యమథాస్య పురుషస్యాంతశ్శిఖోపవీతత్వం బ్రాహ్మణస్య,ముముక్షో రంతశ్శిఖోపవీత ధారణమ్, బహిర్లక్ష్యమాణ శిఖాయజ్ఞోపవీతధారణం కర్మిణోగృహస్థస్య, అంతరుపవీత లక్షణం తు బహి స్తంతువ దవ్యక్త మంత స్తత్వమేళనమ్, న స న్నాస న్నసదసద్భి న్నాభిన్నం నచోభయమ్, ననభాగం ననిర్భాగం నచాప్యుభయరూపకమ్, బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానా ద్ధేయం మిథ్యాత్వకారణా దితి, పఞ్చపాద బ్రహ్మణో న కిఞ్చన, చతుష్పా దంతర్వర్తినోఽంతర్జీవబ్రహ్మణ శ్చత్వారిస్థానాని, నాభిహృదయకంఠమూర్ధసు, జాగ్రత్ స్వప్న సుషుప్తి తురీయావస్థాః, ఆహవనీయ గార్హపత్య దక్షిణాసభ్యాగ్నిషు, జాగరతే బ్రహ్మస్వప్నే విష్ణు స్సుషుప్తౌ రుద్ర స్తురీయ మక్షరం చిన్మయమ్, తస్మా చ్చతు రవస్థా చతురంగుళవేష్టనమివ షణ్ణవతి తత్త్వాని తంతువ ద్విభజ్య తదా హితమ్, త్రిగుణీకృత్య ద్వాత్రింశ త్తత్త్వనిష్కర్ష మాపాద్యజ్ఞానపూతం త్రిగుణస్వరూపమ్ [4]

తా:- ఈ బ్రాహ్మణునికి అంతశ్శిఖోపవీతత్వముండును. ముముక్షువంతశ్శిఖోపవీత ధారణము చేయవలెను. కర్మిష్ఠుడైన గృహస్థునకు పైకి కనిపించు శిఖాయజ్ఞోపవీతములు ధరించును. అంతరుపవీత లక్షణమేమనగా- పైన ఉండు దారపుపోచవలె కనిపించదు. అంత స్తత్వములను మేళనముచేయుటే. సత్తుకాదు, అసత్తుకాదు, సదసత్తుకాదు భిన్నముకాదు. అభిన్నముకాదు, ఉభయమునుకాదు. సభాగముకాదు, నిర్భాగమునుకాదు. ఉభయరూపమునుకాదు బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానమువలన, తక్కినది మిథ్యకనుక హేయము - విడువదగినది. పంచపాద బ్రహ్మకేమియులేదు. చతుష్పాత్తులకంతర్వర్తియైన అంతర్జీవ బ్రహ్మకు నాల్గు స్థానములు. నాభి, హృదయము, కంఠము, తల, జాగ్రత్ స్వప్న, సుషుప్తి, తురీయావస్థలు నాల్గు. ఆహవనీయ. గార్హపత్య, దక్షిణాగ్ని సభ్యాగ్నులు. బ్రహ్మ జాగ్రదవస్థ లోను, స్వప్నమున విష్ణువు, సుషుప్తియందు రుద్రుడు, తురీయము చిన్మయమైన అక్షరము. చతురవస్థలు, నాల్గు వ్రేళ్ళకు చుట్టినట్లుగానున్నవి. 96 తత్త్వములు 96 తంతువులవలె విభజించి, కలుపబడినవి. మూడు పేటలువేసి ద్వాత్రింశత్త్వమునాపాదించి, జ్ఞానపూరితమైనదియే త్రిగుణస్వరూపము.

మం.శ్లో॥ త్రిమూర్తిత్వం పృథగ్విజ్ఞాయ నవబ్రహ్మాఖ్య నవగుణోపేతంజ్ఞాత్వా నవమానమితస్త్రిః పునస్త్రిగుణీకృత్య సూర్యేన్ద్వగ్ని కళాస్వరూపత్వే నైకీకృత్య ఆద్యంతరైకత్వ మపి మధ్యే త్రిరావృత్య బ్రహ్మవిష్ణుమహేశ్వరత్వ మనుసంధా యాద్యంత మేకీకృత్య చిద్గ్రంథావద్వైత గ్రంథిం కృత్వా నాభ్యాది బ్రహ్మబిలప్రమాణం పృథక్ పృథక్ సప్తవిగ్ంశతి తత్త్వసంబంధం త్రిగుణోపేతం త్రిమూర్తిలక్షణ లక్షితమప్యేకత్వ మాపాద్య వామాగ్ంసాది దక్షిణకట్యంతం విభావ్యాద్యంత గ్రహసమ్మేళన మేకం జ్ఞాత్వా మూలమేకగ్ం సత్యం మృణ్మయంవిజ్ఞాతగ్ం స్యాద్వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికే త్యేవ సత్యం హంసేతి వర్ణద్వయేనాంతశ్శిఖోపవీతిత్వం నిశ్చిత్య బ్రాహ్మణత్వం బ్రహ్మధ్యానార్హత్వం యతిత్వ మలక్షితాంతశ్శిఖోపవీతిత్వమ్; ఏవం బహిర్లక్షిత కర్మశిఖాజ్ఞానోపవీతం గృహస్థస్యాభాస బ్రాహ్మణత్వస్య కేశసమూహశిఖా ప్రత్యక్షకార్పాసతంతు కృతోపవీతత్త్వం చతుర్గుణీకృత్యచతుర్విగ్ంశతి తత్త్వాపాదన తంతుకృత్యం. నవతత్త్వ మేకమేవ పరం బ్రహ్మ [౨]

తా:- త్రిమూర్తిత్వము వేరుగా తెలిసికొని, నవబ్రహ్మల పేర్లుకల తొమ్మిది పేటలువేసి, దానిని ముప్పేట చేసి, సూర్య. చంద్ర, అగ్ని కళాస్వరూపముగా ఏకముచేసి, మొదట, మధ్య, ఏకత్వమునుకూడా మధ్యలో మూడుచుట్లు తిప్పి, బ్రహ్మ విష్ణు మహేశ్వరత్వము నను సంధానముచేసి, మొదలు చివరకలిపి, మూడిండివి అద్వైత గ్రంథిగా చేసి, నాభి నుండి బ్రహ్మ బిలమువరకు వేరువేరుగా 27 తత్వములతో, సంబంధమున్న త్రిగుణోపేతమైన, త్రిమూర్తి లక్షణ లక్షితమైన ఏకత్వము నాపాదించవలెను. ఎడమభుజమునుండి మొలవరకు భావించి, అద్యంత గ్రహసమ్మేళనము నొకటిగా తెలిసి, మూలము, ఒక్కటే సత్యము. మృణ్మయము. తెలిసినది వాచారంభము, వికారము, నామధేయము మృత్తిక అని. సత్యం హంస అని రెండక్షరములతో అంతశ్శిఖోపవీతిత్వము నిశ్చయించి, బ్రాహ్మణత్వము, బ్రహ్మ ధ్యానార్హత్వము యతిత్వము, అలక్షిత అంతశ్శిఖోపవీతిత్వము. (యజ్ఞోపవీతము 96 బెత్తలున్న ముప్పేట దారమును, మరల ముప్పేటవేసి, దానిని మూడు వరుసలలో కలిపి ముడివేయుదురు. అక్కడికి 27 పేటలున్నట్లగును.) పైకి కన్పించు కర్మశిఖా-జ్ఞానోపవీతత్వము. గృహస్థునికి అభాసబ్రాహ్మణత్వమునకు, కేశసమూహముశిఖ, ప్రత్యక్షముగా నూలుపోగులతో చేసిన ఉపవీతము, నాల్గుపేటలుచేసి, చతుర్వింశతి తత్త్వాపాదనచేసి, తంతుకృత్యము, నవతత్త్వము ఒక్కటే పరబ్రహ్మ.

మం.శ్లో॥ తత్ ప్రతిసర యోగ్యత్వాద్బహుమార్గప్రవృత్తిం కల్పయంతి, సర్వేషాం బ్రహ్మాదీనాం దేవర్షీణాం మనుష్యాణాం ముక్తిరేకా బ్రహ్మైక మేవ బ్రాహ్మణత్వ మేకమేవ,వర్ణాశ్రమాచార విశేషాః పృథక్పృథక్,శిఖావర్ణాశ్రమిణా మేకైవ,అపవర్గస్య యతేశ్శిఖాయజ్ఞోపవీతమూలం ప్రణవ మేకమేవ వదంతి, హంసశ్శిఖా ప్రణవ ముపవీతం నాద స్సంధానమ్, ఏష ధర్మో

నేతరో ధర్మః, తత్కథమితి, ప్రణవో హగ్ంసో నాద స్త్రివృ త్సూత్రమ్, హృది చైతన్యే తిష్ఠతి, త్రివిధం బ్రహ్మ తద్విద్ధి, ప్రాపంచికశిఖోపవీతం త్యజేత్, సశిఖం వపనం కృత్వా బహిస్సూత్రం త్యజే ద్బుధః, య దక్షరం పరంబ్రహ్మ తత్సూత్ర మితి ధారయేత్, పునర్జన్మ నివృత్త్యర్థం మోక్షస్యాహర్నిశం స్మరేత్, సూచనాత్సూత్రమిత్యు_క్తగ్ం సూత్రం నామపరంపదమ్, తత్సూత్రం విదితం యేన సముముక్షుస్స భిక్షుకః, స వేదవి త్సదాచార స్సవిప్రః పంక్తిపావనః [6]

తా:- దాని ప్రతిపేట (పోగు)లోను యోగ్యమైనదే కనుక, బహుమార్గ ప్రవృత్తిని కల్పించుచున్నారు. బ్రహ్మచులందరికి. దేవర్షులకు, మనుష్యులకును ముక్తి ఒక్కటే. బ్రహ్మ ఒక్కడే. బ్రాహ్మణత్వమొక్కటే. వర్ణాశ్రమాచారవిశేషములే వేర్వేరుగా ఉన్నవి. వర్ణాశ్రమములవారికొక్కటే. యతికి మోక్షమునకు శిఖాయజ్ఞోపవీత మూలమైన ప్రణవమొక్కటే అందురు. హంస శిఖ, ప్రణవముపవీతము, నాదము సంధానము. ఇదే ధర్మము ఇతరమైన ధర్మములేదు. అదెట్లన- ప్రణవము, నాదము, హంస త్రివృత్సూత్రము- మూప్పేటత్రాడు. హృదయమున చైతన్యమున ఉండును. బ్రహ్మ మూడు విధములని తెలిసికొమ్ము. ప్రాపంచికశిఖోపవీతమును వదలవలెను. శిఖతోసహా వపనముచేసి, వెలుపలనున్న జందెమును విద్వాంసుడు వదలవలెను. అక్షరమైన పరబ్రహ్మ ఏదున్నదో అదే సూత్రమని ధరించవలెను. పునర్జన్మ నివృత్తికి. మోక్షమునకున్న అహర్నిశములు స్మరించవలెను. సూచనవలన సూత్రమనబడును. సూత్రమనగా పరమపదము. ఆ సూత్రమెవనిచే తెలియబడినదో వాడు ముముక్షువు, భిక్షుకుడు, వాడు వేదవేత్త, వాడు విప్రుడు, వాడు పంక్తిపావనుడు.

మం.శ్లో॥ యేన సర్వ మిదంప్రోతం సూత్రే మణిగణా ఇవ, తత్సూత్రం ధారయే ద్యోగీయోగవి ద్బ్రాహ్మణో యతిః బహిస్సూత్రం త్యజే ద్విప్రో యోగవిజ్ఞాన తత్పరః, బ్రహ్మభావ మయం సూత్రం ధారయేద్య స్సము_క్తిభాక్, నాశుచిత్వం నచోచ్ఛిష్టం తస్య సూత్రస్య ధారణాత్, సూత్ర మంతర్గతం యేషాం జ్ఞానయజ్ఞోపవీతినామ్, యేతు సూత్రవిదో లోకే తేచ యజ్ఞోపవీతినః, జ్ఞానశిఖినో జ్ఞాననిష్ఠా జ్ఞానయజ్ఞోపవీతినః, జ్ఞానమేవ పరం తేషాం పవిత్రం జ్ఞానమీరితమ్, అగ్నే రివ శిఖా నాన్యా యస్య జ్ఞానమయీ శిఖా, సశిఖీ త్యుచ్యతే విద్వాన్నేతరే కేశధారిణః, కర్మణ్యధికృతా యేతు వైదికే లౌకికేఽపివా, బ్రాహ్మణా భాసమాత్రేణ జీవంతే కుక్షిపూరకాః, వ్రజంతే నిరయం తేతు పునర్జన్మని జన్మని [7]

తా:- దారమున మణిగణములవలె, ఎవనియందిసర్వము గ్రుచ్చబడియున్నదో (ఓతప్రోతమై) ఆ సూత్రమును, యోగవేత్త, యోగి, బ్రాహ్మణుడునైన యతి ధరించవలెను. యోగవిజ్ఞాన తత్పరుడగు విప్రుడు

బహిస్సూత్రము విడువవలెను. బ్రహ్మభావమయమైన సూత్రమును ధరించు నెవడో వాడు ముక్తినందును. ఆ సూత్ర ధారణవలన అశుచిత్వముండదు, ఉచ్ఛిష్టదోషములేదు. ఏ జ్ఞానయజ్ఞోపవీతము కలవారికి అంతర్గతసూత్రమున్నదో, లోకమున ఎవరు యజ్ఞోపవీతులో, సూత్రవేత్తలో, జ్ఞానమను శిఖకలవారు, జ్ఞాననిష్ఠులు జ్ఞాన యజ్ఞోపవీతులో, వారికి జ్ఞానమే గొప్పది. వారికి జ్ఞానము పవిత్రమని చెప్పబడినది, అగ్నికి శిఖవలె జ్ఞానమయ శిఖతప్ప మరొక శిఖ ఎవరికిలేదో, వాడు శిఖి — శిఖ కలవాడు. ఇతర కేశధారులు శిఖావంతులుకారు. ఎవరు వైదిక, లౌకిక కర్మలందు అధికారముకలవారో, వారు బ్రాహ్మణాభాససూత్రముతో పొట్టపోసికొనుచు బ్రతుకుచున్నారు. వారు జన్మ జన్మ జన్మలందును నిరయమను నరకమును పొందుదురు.

మం.శ్లో॥వామాగ్ంస దక్షకట్యంతం బ్రహ్మసూత్రంతు సవ్యతః, అంతర్బహిరివాత్యర్థం తత్త్వ తంతు సమన్వితమ్, నాభ్యాది బ్రహ్మరంధ్రాంతం ప్రమాణం ధారయే త్సుధీః, తేభిర్ధార్య మిదగ్ం సూత్రం క్రియాంగం తంతు నిర్మితమ్, శిఖాజ్ఞానమయీ యస్య ఉపవీతఞ్చ తన్మయమ్, బ్రాహ్మణ్యగ్ం సకలం తస్య నేతరేషాం తు కిఞ్చన, ఇదం యజ్ఞోపవీతంతు పరమం యత్పరాయణమ్, విద్వా న్యజ్ఞోపవీతీ న ధారయే ద్యస్సముక్తిభాక్, బహి రంతశ్చోపవీతీ విప్ర స్సన్న్యస్తు మర్హతి, ఏకయజ్ఞోపవీతీతు నైవ సన్న్యస్తు మర్హతి, తస్మాత్సర్వ ప్రయత్నేన మోక్షాపేక్షీ భవే ద్యతిః, బహిస్సూత్రం పరిత్యజ్య స్వాంతస్సూత్రంతు ధారయేత్, బహిః ప్రపఞ్చశిఖోపవీతిత్వ మనాదృత్య ప్రణవహగ్ంస శిఖోపవీతిత్వ మవలమ్బ్య మోక్షసాధనం కుర్యా దిత్యాహ భగవాన్ శౌనకః, ఇత్యుపనిషత్[8] (పరబ్రహ్మోపనిషత్సమాప్తా)

తా:- ఎడమ భుజమునుండి కుడిమొలవరకు బ్రహ్మసూత్రము సవ్యముగా నుండును. వెలుపలవలెనే లోపలను తత్త్వములనెడి తంతువులతోకూడి నాభిమొదలు బ్రహ్మరంధ్రమువరకు ప్రమాణమున్న సూత్రమును బుద్ధిమంతుడు ధరించవలెను. వారిచే తంతునిర్మితమైన సూత్రము క్రియాంగముగా ధరింపదగినది. జ్ఞానమయమైన శిఖ జ్ఞానమయమైన ఉపవీతము ఎవనికున్నదో, వానికే సకల బ్రాహ్మణ్యము ఉండును. ఇతరులకుండదు. ఈ యజ్ఞోపవీతము, పరమము, పరాయణమును. ఏ విద్వాంసుడైనవాడు దీనిని ధరించి యజ్ఞోపవీతియగునో, వాడు ముక్తిని పొందువాడు, లోపల-వెలుపలను యజ్ఞోపవీతముకలవాడు సన్యసింపనర్హుడు. కావున అన్ని విధాలా సన్యాసి మోక్షాపేక్షకలవాడు కావలెను. బహిస్సూత్రమును పారవేసి, అంతస్సూత్రమును ధరింపవలెను. బహిః ప్రపంచమునకు కని పించు శిఖోపవీతిత్వము ననాదరణచేసి, ప్రణవ, హంసశిఖోపవీతిత్వము నవలంబించి, మోక్షసాధనముచేయవలెను. అని భగవంతుడైన శౌనకుడు చెప్పెను. అని యిది ఉపనిషత్తు. (పరబ్రహ్మోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము.) ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టర్ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A; Ph. d; గారు)

అవధూతోపనిషత్ - 79

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

మం.శ్లో॥ఓమ్. అథహ సాంకృతి ర్భగవంత మవధూతం దత్తాత్రేయం పరిసమేత్య పప్రచ్ఛ, భగవన్ కోఽవధూతః తస్యకాస్థితిః కింలక్ష్మ కిం సంసరణమితి, తగ్ం హోవాచ భగవాన్ దత్తాత్రేయః పరమకారుణికః, అక్షరత్వా ద్వరేణ్యత్వా ద్ధూతసంసారబంధనాత్, తత్త్వ మస్యాది లక్ష్యత్వా దవధూత ఇతీర్యతే, యో విలంఘ్యాశ్రమాన్వర్ణానాత్మన్యేవ స్థిత స్సదా, అతివర్ణాశ్రమీ యోగీ అవధూత స్స కథ్యతే[1]

తా:- సాంకృతి మహర్షి, భగవంతుడు, అవధూతయునైన దత్తాత్రేయునిచేరి, ప్రశ్నించెను- "హేభగవన్! అవధూత ఎవరు? అతని స్థితిఏమిటి? చిహ్నమేమి? సంసరణమేమి? అని. పరమకారుణికుడు భగవంతుడైన దత్తాత్రేయుడు అతనికి చెప్పెను- అక్షరుడు, శ్రేష్ఠుడు, సంసారబంధనములేనివాడు, తత్త్వమస్యాది వాక్యమునకు లక్ష్య మగుటవలన అవధూత అని చెప్పబడును. ఎవడు ఆశ్రమములను, వర్ణములను, అతిక్రమించి. ఆత్మయందే ఉండి, అందుచేతనే అతి వర్ణాశ్రమియైన యోగి అవధూతయనబడును.

మం.శ్లో॥తస్య ప్రియం శిరః కృత్వా మోదో దక్షిణ పక్షకః, ప్రమోద ఉత్తరఃపక్ష ఆనందో గోష్పదాయతే, గోవాలసదృశం శీర్షే నాపి మధ్యే నచాప్యధః, బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేతి పుచ్ఛాకారేణ కారయేత్, ఏవం చతుష్పథం కృత్వా తే యాంతి పరమాం గతిమ్, నకర్మణా నప్రజయా ధనేన త్యాగే నైకే అమృతత్వ మానశుః, స్వైరం స్వైరవిహరణం తత్సగ్ం సరణమ్, సామ్బరావా దిగమ్బరావా, న తేషాం ధర్మాధర్మౌ నమేధ్యా మే ధ్యౌ, సదా సాంగ్రహణ్యేష్ట్యాశ్వమేధాంత మంతర్యాగం యజతే, సమహామఖో మహాయాగః, కృత్స్నమేత చ్చిత్రం కర్మ, స్వైరం నవిగాయేత్, త న్మహావ్రతమ్, న సమూఢవ ల్లిప్యతే, యథా రవి స్సర్వరసాన్ ప్రభుంక్తే హుతాశన శ్చాపిహి సర్వభక్షః, తథైవ యోగివిషయాన్ ప్రభుంక్తే న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః, ఆపూర్యమాణమచలప్రతిష్ఠగ్ం సముద్ర మాపః ప్రవిశంతి యద్వత్, తద్వ త్కామా యం ప్రవిశంతి సర్వే స శాంతి

మాప్నోతి నకామకామీ, ననిరోధో నచోత్పత్తి ర్నబంధో నచసాధకః, నముముక్షు ర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతా[2]

తా:- అతనికి శిరము ప్రియము, మోదము దక్షిణ పక్షము, ప్రమోదము ఉత్తరపక్షము, ఆనందము గోష్పదము; శిరమున గోవాలసదృశము, మధ్యనకాదు, క్రిందకాదు. బ్రహ్మపుచ్ఛము ప్రతిష్ఠయని పుచ్ఛాకారమున చేయించవలెను. ఈ రీతిగా నాలుగు పీఠుల మొగినుచేసి, వారు పరమమైనగతిని పొందుదురు. అమృతత్వమును కర్మచే పొందరు; సంతానముచే పొందరు; ధనముచే పొందరు; కొందరు త్యాగముచే అమృతత్వమును పొందుదురు. యథేచ్ఛగా స్వేచ్ఛావిహారమున్నదే అదే సంసరణము. అది సాంబరముగాని, దిగంబరముగాని వారికి ధర్మాధర్మములులేవు. పవిత్రా పవిత్రములులేవు, ఎప్పుడును సాంగ్రహణేష్టిచే అశ్వమేధాంతము అంతర్యాగమును చేయుదురు. అది మహా మఖము. మహా యాగము. ఇదంతా నిత్యమైన కర్మ. యథేచ్ఛగా పాపరాదు. అది మహావ్రతము. మూఢుడువలె అతడు పూసికొనడు. సూర్యుడు అన్ని రసములను భుజించునట్లుగా, అగ్నియు సర్వభక్షకుడైనట్లుగా, యోగి అన్ని విషయములను అనుభవించును. పుణ్యాపాపములతనినంటవు. అతడు పరిశుద్ధుడు, నింపబడుచున్న (నిండియున్న), నిశ్చలముగా నిండియున్న సముద్రమును నదులలోని ఉదకములెట్లు ప్రవేశించునో, అట్లే కోరికలెవనిలో ప్రవేశించునో (ప్రవేశించి వికారము కల్గింపలేవో) అతడు శాంతిని పొందును. కోరికలను కోరువాడు శాంతిని పొందడు. నిరోధము (బంధము) లేదు, ఉత్పత్తిలేదు. బంధములేదు, సాధకుడులేడు, ముముక్షువు (ముక్తినికోరువాడు) లేడు, ముక్తుడు లేడు. ఇది పరమార్థము.

మం.శ్లో॥ఐహికాముష్మిక వ్రాత సిద్ధ్యై ముక్తేశ్చ సిద్ధయే, బహుకృత్యం పురా స్యాన్మే తత్సర్వ మధునా కృతమ్, తదేవ కృతకృత్యత్వం ప్రతియోగిపురస్సరమ్, దుఃఖినోఽజ్ఞా స్సంస రంతు కామం పుత్రాద్యపేక్షయా, పరమానంద పూర్ణోఽహం సంసరామి కి మిచ్ఛయా, అనుతిష్ఠంతు కర్మాణి పరలోకధియా పరే, సర్వలోకాత్మకః కస్మా దనుతిష్ఠామి కిఙ్కథమ్, వ్యాచక్షతాం తే శాస్త్రాణి వేదా నధ్యాపయంతు వా, యేఽత్రాధికారిణో మేతు నాధికారోఽ క్రియత్వతః, నిద్రాభిక్షే స్నానశౌచే నేచ్ఛామి న కరోమి చ, ద్రష్టారశ్చే త్కల్పయంతు కిం మే స్యాదన్యకల్పనాత్, గుంజాపుంజాది దహ్యేత నాన్యారోపిత వహ్నినా, నాన్యా రోపితసంసార ధర్మా నేవ మహంభజే, శృణ్వం త్వజ్ఞాత తత్త్వాస్తే జాన న్కస్మాచ్ఛృణో మ్యహమ్, మన్యంతాం సంశయాపన్నా నమన్యేఽహ మసంశయః, విపర్యస్తో నిదిధ్యాసే కింధ్యాన మవిపర్యయే[3]

తా:- ఐహిక, ఆముష్మిక ఫలముల సిద్ధించుటకై, ముక్తి సిద్ధికిన్ని, నాకు పురాకృతకర్మమెంతో యున్నది. అంతయు ఇప్పుడును (ఈ జన్మమందును) చేయబడినది. ప్రతి యోగి (విరోధి) పురస్సరమైన కృత్యకృత్యము

(చేయవలసిన పనిచేసియేయుండుట) అదే. అజ్ఞులైన దుఃఖవంతులు పుత్రాది అపేక్షతో మిక్కిలి సంసారమందుందురు గాక. పరమానందముతో పూర్ణుడనైన నేను ఏమి కోరికతో సంసారము చేయుదును? అనగా నాకేకోరికలేదు. కనుక నాకు సంసారేచ్ఛయులేదు. మరికొందరు పరలోకముకోరి కర్మలననుష్ఠింతురుగాక. సర్వలోకాత్మకుడనైన నేను ఎందుకు, దేనిని, ఎట్లు అనుష్ఠించెదను? వారు శాస్త్రములు చెప్పుగాక, వేదములను పఠింపింతురుగాక, వారాకార్యమున కధికారులు. నేనక్రియుడను కనుక, నాకధికారములేదు. నిద్రను భిక్షను, స్నానమును, శౌచమును నేను కోరను, చేయను. ద్రష్టలైన వారు కల్పింతురుగాక, అన్యకల్పనవలన నాకేమి? అన్యారోపితముకాని వహ్నిచే గుంజాపుంజాదులు (గురివెందపూసలు వగైరా) దహింపబడునుగాక. అన్యారోపితముకాని సంసార ధర్మములను నేనెట్లు సేవింతును? తత్త్వము తెలియనివారు విందురుగాక, తత్త్వము తెలిసినవాడనై, నేనెందుకు విందును? సంశయాపన్నులు మననను చేయుదురుగాక సంశయము లేని నేనెందుకు మననము చేయుదును? నిదిధ్యాసయున్న విపర్యాసము జరుగును. విపర్యము లేనపుడు ధ్యానమేమిటి?

మం.శ్లో॥దేహాత్మత్వవిపర్యాసం న కదాచి ద్భజా మ్యహమ్, అహం మనుష్య ఇత్యాది వ్యవ హారో వినాప్యముమ్, విపర్యాసం చిరాభ్యస్త వాసనాతోఽవకల్పతే, ఆరబ్ధకర్మణి క్షీణే వ్యవహారో నివర్తతే, కర్మక్షయే త్వసౌ నైవ శామ్యే ద్ధ్యాన సహస్రతః, విరళత్వం వ్యవ హృతే రిష్టం చే ద్ధ్యాన మస్తుతే, బాధికర్మ వ్యవహృతిం పశ్యన్ ధ్యాయామ్యహం కుతః, విక్షేపో నాస్తియస్మాన్మే న సమాధి స్తతో మమ, విక్షేపోవా సమాధిర్వా మనసః స్యా ద్వికారిణః, నిత్యానుభవరూపస్య కోమేఽత్రానుభవః పృథక్, కృతం కృత్యం ప్రాపణీ యం ప్రాప్తమిత్యేవ నిత్యశః, వ్యవహారో లౌకికో వా శాస్త్రీయో వాన్యథాపివా, మమాకర్తు రలేపస్య యథారబ్ధం ప్రవర్తతామ్, అథవా కృతకృత్యోఽపి లోకానుగ్రహకామ్యయా, శాస్త్రీయేణైవమార్గేణ వర్తేహం మమ కా క్షతిః, దేవార్చన స్నాన శౌచ భిక్షాదౌ వర్తతాం వపుః, తారం జపతువా క్తద్వ త్పఠ త్వామ్నాయ మస్తకం, విష్ణుంధ్యాయతు ధీర్యద్వా బ్రహ్మానందే విలీయతామ్,సాక్ష్యహం కించిదప్యత్ర న కుర్వేనాపి కారయే, కృతకృత్య తయాతృప్తః ప్రాప్తప్రాప్య తయా పునః[4]

తా:. నేను దేహ-ఆత్మత్వ విపర్యాసము (సందేహము) నెప్పుడును పొందను. ఇది లేకుండా నేను మనుష్యుడ ననే వ్యవహారము. చిరకాల మభ్యసించిన వాసనవలన విపర్యాసము కల్పింపబడదు. ఆరబ్ధ (ప్రారబ్ధ) కర్మ క్షీణించ గానే వ్యవహారము మరలును. వెయ్యిసార్లు ధ్యానించినాపోదు. కర్మ క్షయము కాగానే పోవును. వ్యవహారముయొక్క వైరళ్యము (తక్కువగానుండుట) ఇష్టమైన, నీకు ధ్యానముండుగాక. వ్యవహారము కర్మను బాధించుచుండగా చూచుచు నేనెందుకు ధ్యానింతును? నాకు మనోవిక్షేపములేదుకనుక, సమాధియు నాకులేదు. విక్షేపమైనా, సమాధియైనా వికారముకల మనస్సునకే. నిత్యానుభవరూపుడనైన నాకు ఇక్కడ వేరుగా అనుభవమేమిటి? చేయవలసినది చేయబడినది. పొందదగినది

నిత్యమును పొందబడినదే. లౌకికమైనా, శాస్త్రీయమైనా, మరొకటైనా వ్యవహారము చేయని, లోపములేని నాకు అర్థి మేరీతిగా ప్రవర్తింపబడును? లేదా, కృతకృత్యుడనైనా, లోకానుగ్రహముకోరి, శాస్త్రీయమైన మార్గముననే నేను ప్రవర్తింతును. నాకేమి బాధ? దేవతార్చన, స్నానము, భిక్ష మున్నగువానిలో శరీరము ప్రవర్తించుగాక, వాక్కు తారమును జరిపించుగాక, అట్లే ఉపనిషత్తులను పఠించుగాక, బుద్ధి విష్ణువును ధ్యానించుగాక, లేదా బ్రహ్మానందమున లీనమగుగాక, నేను సాక్షిని; ఇక్కడ నేనేమియుచేయను, చేయించను. కృతకృత్యత్వముచేతను, ప్రాప్తప్రాప్యత్వము చేతను తృప్తిపొందియున్నాడను.

మం. శ్లో॥ తృప్యన్నేవం స్వమనసా మన్యతేఽసౌ నిరంతరం, ధన్యోఽహం ధన్యోఽహం నిత్యగ్ం స్వాత్మాన మంజసావేద్మి, ధన్యోఽహం ధన్యోఽహం బ్రహ్మానందో విభాతి మే స్పష్టమ్, ధన్యోఽహం ధన్యోఽహం దుఃఖం సాంసారికం న వీక్షేఽద్య, ధన్యోఽహం ధన్యోఽహం స్వస్యాజ్ఞానం పలాయితం క్వాపి, ధన్యోఽహం ధన్యోఽహం కర్తవ్యం మే నవిద్యతే కించిత్, ధన్యోఽహం ధన్యోఽహం ప్రాప్తవ్యం సర్వమంత్రసమ్పన్నం, ధన్యోఽహం ధన్యోఽం తృప్తేర్మే కోపమాభవే ల్లోకే, ధన్యోఽహం ధన్యోఽహం ధన్యో ధన్యః పునః పునర్ధన్యః, అహో పుణ్యమహో పుణ్యం ఫలితం ఫలితం దృఢమ్, అస్యపుణ్యస్య సంపత్తే రహో వయమహో వయమ్, అహోజ్ఞాన మహోజ్ఞాన మహోసుఖ మహోసుఖం, అహోశాస్త్ర మహోశాస్త్ర మహోగురు రహోగురు రితి, యఇద మధీతే సోపి కృతకృత్యో భవతి, సురాపానా త్పూతో భవతి, స్వర్ణస్తేయా త్పూతో భవతి, బ్రహ్మహత్యా త్పూతో భవతి, కృత్యాకృత్యా త్పూతో భవతి. ఏవం విదిత్వా స్వేచ్ఛాచారపరో భూయా దోగ్ం సత్యమిత్యుపనిషత్ [౭] (అవధూతోపనిషత్సమాప్తా)

తా:- ఈ రీతిగా తృప్తిపొందుచు, తన మనస్సుచే నిరంతరము మననముచేయును. "నేను ధన్యుడను, నేను ధన్యుడను. స్వాత్మను త్వరగా తెలిసికొన్నాను ధన్యుడను. బ్రహ్మానందము నాకు స్పష్టముగా భాసించుచున్నది. నేను ధన్యుడను. ఇప్పుడు సాంసారికమైన, దుఃఖమును చూచుచున్నాను ధన్యుడను. నా అజ్ఞానమెక్కడికో పారిపోయినది ధన్యుడను, నాకు కించిత్తైనా కర్తవ్యములేదు. ధన్యుడను. పొందదగినది సర్వమును సంపన్నమైనది. ధన్యుడను. నా తృప్తికి లోకమున పోలికయేది? ధన్యుడను, నేను మరీ మరీ ధన్యుడను నాపుణ్యము ఫలించినది. ఆహా! ఓహో! బాగా ఫలించినది. ఆహా! ఈ పుణ్యసంపత్తికి మేమెంతో! ఏమి జ్ఞానము? ఏమి సుఖము? ఏమి శాస్త్రము? ఏమి గురువు?" అని. ఎవడు దీనినధ్యయనముచేయునో వాడును కృతకృత్యుడగును. సురాపానమునుండి పవిత్రుడగును. స్వర్ణస్తేయమునుండి

పవిత్రుడగును బ్రహ్మహత్యనుండి పవిత్రుడగును చేయవలసినది చేయనిపాపమునుండి ముక్తుడగును ఇట్లు తెలిసికొని యెవడు స్వేచ్ఛాచారపరుడగునో, ఓం సత్యం ఇది ఉపనిషత్తు (అవధూతోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 1064 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు, తర్కాచార్య భాషా ప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

త్రిపురతాపిన్యుపనిషత్-80

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణ వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065చూడుము)

శ్లో॥ త్రిపురా తాపినీవిద్యా వేద్య చిచ్ఛక్తి విగ్రహమ్।
వస్తుత శ్చి న్మాత్రరూపం పరంతత్త్వం భజామ్యహమ్॥

తా:- త్రిపురాతాపినీ విద్యావేద్యమైన చిచ్ఛక్తి విగ్రహముకల వాస్తవమునకు చిన్మాత్రరూపమైన పర తత్త్వమును నేను సేవింతును

ప్రథమోపనిషత్

మం శ్లో ఓం అథైతస్మి న్నంతరే భగవాన్ ప్రాజాపత్యం వైష్ణవం విలయకారణం రూప మాశ్రిత్య, త్రిపురాభిధా భగవతీత్యేవమాది శక్త్యా భూర్భువః స్వః త్రీణి స్వర్గ భూ పాతాలాని త్రిపురాణి హరమాయాత్మకేన హ్రీంకారేణ హృల్లేఖాఖ్యా భగవతీ త్రికూటావసానే నిలయే విలయే ధామ్ని మహసా ఘోరేణ వ్యాప్నోతి [1]

తా - ఈ లోపల భగవంతుడు ప్రాజాపత్యము వైష్ణవము విలయకారణమైన రూపము నాశ్రయించి, త్రిపురాభిధా భగవతి ఇత్యాది పేర్లుకల శక్తిచే భూమి భువోలోక, సువర్లోకములు మూడింటిని, స్వర్గ భూ పాతాళము లను త్రిపురములను మాయాత్మకమైన హ్రీంకారముచే హృల్లేఖ యనెడు భగవతి, త్రికూటశిఖరముపైనున్న నిలయ మైన విలయధామమందు ఘోరమైన తేజస్సుతో వ్యాపించెను.

మం.శ్లో॥సైవేయం భగవతి త్రిపురేతి వ్యావర్త్యతె, తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి, ధియోయోనః, ప్రచోదయాత్, పరోరజసి సావదోమ్, జాతవేదసే సునవామ సోమ మరాతీ

యతో నిదహాతి వేదః, సనః పరుష దతి దుర్గాణి విశ్వానావేవ సింధుం దురితాత్యగ్నిః, త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనమ్, ఉర్వారుకమివ బంధనా న్మృత్యో ర్ముక్షీయ మామృతాత్, శతాక్షరీ పరమా విద్యా త్రయీ మయీ సాష్టార్ణా త్రిపురా పరమేశ్వరీ, ఆద్యాని చత్వారి పదాని పరబ్రహ్మవికాసీని, ద్వితీయాని శక్త్యాఖ్యాని, తృతీయాని శైవాని, తత్రలోకా వేదా శ్శాస్త్రాణి పురాణాని ధర్మాణి వై చికిత్సితాని, జ్యోతీగ్ంషి శివశక్తియోగా దిత్యేవం ఘటనా వ్యాపర్యతే, అథై తస్య పరం గహ్వరం వ్యాఖ్యాస్యామో మహామను సముద్భవం తదితి బ్రహ్మ శాశ్వతం పరో భగవాన్ నిర్లక్షణో నిరంజనో నిరుపాధి రాదిరహితో దేవః [2]

తా॥ ఆ యీ భగపతి త్రిపుర అని చెప్పబడును 'తత్సవితుర్వరేణ్యం' నుండి ప్రచోదయాత్ అను వరకు త్రిపదాగాయత్రి "పరోరజసిసావదోం' అన్నది గాయత్రియొక్క చతుర్థపాదము. ఎవనినుండి జ్ఞానము పుట్టునో అట్టి అగ్నికొరకు సోమము నిత్తుము అగ్నిమమ్ము బాధింపదలంచిన వారిని దహించుగాక ఆ అగ్ని మా సమస్త ఆపదలను పూర్తిగా నశింపజేయును నావచే సముద్రమునువలె పాపములను తరింపజేయును మంచి పరిమళముకల్గిన, పుష్టి వృద్ధిచేయు త్ర్యంబకుని పూజింతుము దోసపండు తొడిమనుండివలె నన్ను మృత్యువునుండి విడిపించుము అమృతము నుండి విడిపించవద్దు ఇది శతాక్షరియైన పరమవిద్య త్రయీమయి, అష్టార్ణతోకూడినది, పరమేశ్వరి త్రిపుర మొదట నాల్గు పాదములు బ్రహ్మవికాసముచేయునవి. రెండవది శక్త్యాఖ్యములు మూడవవి శైవములు అక్కడ లోకములు వేదములు, శాస్త్రములు పురాణములు ధర్మములు చికిత్సచేయబడినవి శివశక్తి యోగమువలన జ్యోతి స్సులు అని ఈ ఘటన పఠింపబడుచున్నది. ఇక దీనియొక్క పరమమైన గహ్వరమును గురించి వ్యాఖ్యానింతుము మహామను సముద్భవమది బ్రహ్మ శాశ్వతమైనది, పరుడైన భగవంతుడు నిరంజనుడు, నిరుపాధి ఆదిరహితుడైన దేవుడు

మం శ్లో॥ఉన్మీలతే పశ్యతి వికాసతే చైతన్యభావం కామయత ఇతి స ఏకో దేవ శ్శివరూపీ దృశ్యత్వేన వికాసతే యతిషు యజ్ఞేషు యోగిషు కామయతే కామం జాయతే నిరంజనోఽ కామత్వేనోజ్జృంభతే అకచటతపయశాన్ సృజతే తస్మాదీశ్వరః కామోఽభిధీయతే తత్పరి భాషయా కామః కకారం వ్యాప్నోతి కామఏవేదం తత్తదితి కకారోగృహ్యతే తస్మాత్తత్స దార్థఇతి య ఏవంవేద, సవితు ర్వరేణ్య మితి మాజ్ ప్రాణిప్రసవే సవితా ప్రాణిన స్సూతే ప్రసూతే శక్తిస్సూతే త్రిపురాశక్తి రాద్యేయం త్రిపురా పరమేశ్వరీ మహాకుండలినీ దేవీ జాతవేదస మండలం యోఽధీతే సర్వం వ్యాప్యతే త్రికోణశక్తి రేఖారేణ మహాభాగేన ప్రసూతే తస్మాదేకారఏవ గృహ్యతే వరేణ్యగ్ం శ్రేష్ఠం భజనీయ మక్షరం నమస్కార్యం తస్మాద్వరేణ్య మేకాక్షరం గృహ్యత ఇతి య ఏవంవేద [3]

తా:- మేల్కాంచుచున్నాడు, చూచును, వికసించును. చైతన్యభావమును కోరును. కనుక ఆ ఒక్క దేవుడే శివరూపుడు, దృశ్యుడుగా యతులందు వికాసించును. యోగులందు, యజ్ఞములందు కోరబడును. కామముపుట్టును. నిరంజనుడు అకాముడుగాన ఉజ్జృంభించును. అ క చ ట త ప యశలను సృజించును, కాన ఈశ్వరుడు కాముడనబడును. ఆ పరిభాషచే కాముడు కకారమును వ్యాపించుచున్నాడు. ఈ సర్వము కాముడే. అని కకారము గ్రహింపబడును. కాన అది తత్పదార్థము. అని ఎవడెరుగునో "సవితుర్వరేణ్యం" అని. షూఙ్ ప్రాణిప్రసవే. షూఙ్ అన్న ధాతువునకు ప్రసవము అర్థము, సవితయనగా ప్రాణులను కనుచున్నాడు అని అర్థము. శక్తి కనుచున్నది. త్రిపురాశక్తి ఈ త్రిపురాపరమేశ్వరి ఆద్య మహా కుండలినీదేవి. ఈ లవేదసమండలము నెవడు అధ్యయనము చేయునో వాడు సర్వము వ్యాపించును. త్రికోణశక్తి గొప్పదైన ఏ కారముచే కనును. కాన ఏ కారమే గ్రహింపబడును. వరేణ్యం అనగా శ్రేష్ఠము సేవింపదగినది. అక్షరము, నమస్కరింపదగినది. కాన వరేణ్యం ఏకాక్షరము గ్రహింపబడునని ఎవడెరుగునో.

మం.శ్లో॥ భర్గోదేవస్య ధీమహీత్యేవం వ్యాఖ్యాస్యామో ధకారో ధారణా ధియైవ ధార్యతే భగవాన్ పరమేశ్వరో భర్గోదేవో మధ్యవర్తి తురీయ మక్షరగ్ం సాక్షాత్తురీయగ్ం సర్వగ్ం సర్వాంతరభూతం తురీయాక్షర మీకారం పదానాం మధ్యవర్తీత్యేవం వ్యాఖ్యాతం భర్గోరూపం రూపం వ్యాచక్షతే, తస్మాద్భర్గోదేవస్య ధీమహీత్యేవమీకారాక్షరం గృహ్యతే, మహీత్యస్య వ్యాఖ్యానం మహత్త్వం జడత్వం కాఠిన్యం విద్యతే యస్మి న్నక్షరే తన్మహి, లకారః పరంధామకాఠిన్యార్థగ్ం ససాగరగ్ం సపర్వతగ్ం ససప్తద్వీపగ్ం సకానన ముజ్వలద్రూపం మండలమేవోక్తం లకారేణ పృథ్వీదేవీ మహీత్యనేన వ్యాచక్షతే [4]

తా:- భర్గోదేవస్య ధీమహి అన్న దానిని వివరింతుము. ధకారము ధారణ, బుద్ధిచేతనే ధారణచేయబడును. భగవంతుడైన భర్గుడు, దేవుడు మధ్యవర్తి. తురీయాక్షరము సాక్షాత్తు తురీయమైన సర్వమును సర్వాంతరభూతమైన తురీయాక్షరమును ఈకారమును పదములమధ్యవర్తి అనియే, వ్యాఖ్యానించబడినది. భర్గుడు రూపము. రూపమని చెప్పుదురు. కాన భర్గోదేవస్య ధీమహి అని ఈ కారాక్షరము గ్రహింపబడును. మహి అన్న దానికి వ్యాఖ్యానము మహత్త్వము, కఠినత్వము, ఏ అక్షరమందున్నదో అదిమహి. లకారము పరమధామము. కాఠిన్యార్థముకలది. సాగరముతో కూడిన, పర్వతముతోకూడిన, సప్తద్వీపములతోకూడిన, కాననములతో కూడిన, ప్రకాశించు రూపముకల మండలమే లకారముచే పృథ్వీదేవి మహి అని చెప్పబడును.

మం.శ్లో॥ధియోయోనః ప్రచోదయాత్ పరమాత్మా సదాశివ ఆదిభూతః పరః స్థాణుభూతేన లకారేణ జ్యోతిర్లింగ మాత్మానం ధియో బుద్ధయః పరే వస్తుని ధ్యానేద్వారహితే నిర్వికల్పకే ప్రచోదయాత్ ప్రేరయేదిత్యుచ్చ స్వరరహితం చేతసైవ చింతయిత్వా భావయేదితి,పరోరజసి సావదోమితి తదవసానే పరంజ్యోతి రమలగ్ం హృది దైవతం చైతన్యంచ లింగగ్ం

హృదయాగారవాసినీ హృల్లేఖేత్యాదినా స్పష్టం వాగ్భవకూటం పంచాక్షరం పంచభూత జనకం పంచకలామయం వ్యావక్ష్యత ఇతి యఏవం వేద, అథ తు పరం కామకళాభూతం కామకూట మాహు స్తత్సవితు ర్వరేణ్య మిత్యాది ద్వాత్రిగ్ంశదక్షరీం పఠిత్వా తదితి పరమాత్మా సదాశివోఽక్షరం విమలం నిరుపాధితాదాత్మ్య ప్రతిపాదనేన హకారాక్షరం శివ రూపం నిరక్షర మక్షరం వ్యాలిఖ్యత ఇతి, తత్పరాగవ్యావృత్తి మాదాయ శక్తిందర్శయతి తత్సవితు రితి,పూర్వేణాధ్వనా సూర్యాధశ్చంద్రికాం వ్యాలిఖ్య మూలాది బ్రహ్మరంధ్రగం సాక్షరమద్వితీయ మాచక్షత ఇత్యాహ [౨]

తా:- ధియోయోనః ప్రచోదయాత్, పరమాత్మ, సదాశివుడు, ఆదియైనవాడు, పరుడు, స్థాణుభూతమైన లకారముచే జ్యోతిర్లింగమైన తనను ధియః=బుద్ధులను; పరవస్తువునందు, ధ్యానేద్యారహితమైన నిర్వికల్పకమందు; ప్రచోదయాత్ = ప్రేరేపించుగాక! అని ఉచ్చస్వరరహితముగా మనస్సుచేతనే చింతించి, ధ్యానించి భావించవలెను. 'పరోరజసి సావదోం' తదవసానమున, పరజ్యోతి స్వచ్ఛమైనది, హృదయమందు, దైవతము, లింగము, హృదయా గారవాసిని హృల్లేఖ ఇత్యాదినా, స్పష్టమైన వాగ్భవకూటమును, పంచాక్షరమును. పంచభూత జనకమును పంచకలా మయమును పఠింపబడుచున్నదని యెవడెరుగునో . ఇక, పరమైన కామకళాభూతమైన, కామకూటముగా చెప్పుదురు. తత్సవితుర్వ రేణ్యమిత్యాది 32 అక్షరములుకల మంత్రమును పఠించి, తత్ అని పరమాత్మ, సదాశివుడు, అక్షరము, విమలము, ఉపాధిరహితము, తాదాత్మ్యప్రతిపాదనచే హకారాక్షరమును, శివరూపమును, నిరక్షరమును, అక్షరమును లిఖించవలెను. తత్పరాగవ్యావృత్తిని స్వీకరించి, 'తత్సవితుః' అని శక్తిని చూపుచున్నాడు. పూర్వ మార్గముచే సూర్యుని క్రింద చంద్రికను లిఖించి, మూలాది బ్రహ్మరంధ్రమువరకు ఉన్న సాక్షరమైన అద్వితీయమును చెప్పు చున్నాడు.

మం.శ్లో॥ భగవంతం దేవగ్ం శివశక్త్యాత్మక మేవోదితమ్, శివోఽయం పరమం దేవగ్ం శక్తి రేషాతు జీవజా, సూర్యాచంద్రమసోర్యోగాద్దగ్ం స స్తత్పద ముచ్యతే, తస్మాదుజ్జృమ్భతే కామఃకామాత్మామః పరశ్శివః, కార్ణోయం కామదేవోయం వరేణ్యం భర్గ ఉచ్యతే, తత్స వితుర్వరేణ్యం భర్గోదేవః, క్షీరగ్ం సేచనీయ మక్షరగ్ం సమధుష్ను మక్షరం పరమాత్మ జీవాత్మనోర్యోగాత్తదితి స్పష్ట మక్షరం తృతీయగ్ం హ ఇతి తదేవ సదాశివ ఏవ నిష్కల్మష ఆద్యో దేవోఽంత్య మక్షరం వ్యాక్రియతే, పరమంపదం ధీతి ధారణం విద్యతే జడత్వ ధారణం మహీతి లకారశ్శివాధస్తా త్తులకారార్థః స్పష్టమంత్య మక్షరం పరమం చైతన్యం

ధియో యోనః ప్రచోదయా త్పరోరజసే సావదో మి త్యేవం కూటం కామకలాలయగ్ం షడధ్వపరివర్తకో వైష్ణవం వరం ధామేతి భగవాంశ్చైతస్మా ద్య ఏవం వేద [6]

తా:- భగవంతుడైన దేవుడైన శివశక్త్యాత్మకముగా ఉదయించిన, శివుడితడు, పరమమైన దేవుని. ఈమె జీవఱయైన శక్తి. సూర్యచంద్రుల యోగముచే ఆ పదము 'హంసః' అనబడును. కాముడు దానినుండి ఉజ్జృంభించును. కామునినుండి పరమశివుడు కాముకు పుట్టును. కవర్ణమైన కామదేవుడు వరేణ్యంభర్గ అనబడును 'తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవః' సేచనీయము క్షీరము, అక్షరము. మధువ్మ్న ముతోకూడినది. పరమాత్మ జీవాత్మల యోగమువలన తత్ అని స్పష్టమైన అక్షరము మూడవది, 'హ' అనే సదాశివుడు నిష్కల్మషుడు, అద్యుడు, దేవుడు అంత్యమైన అక్షరము వ్యాకరించబడుచున్నది. పరమమైన పదమును ధీతి ధారణచేయును. జడత్వధారణము మహి అని లకారము శివునిక్రింద లకారార్థము స్పష్టమైన అంత్యాక్షరమును, పరమచైతన్యమును 'ధియోయోనః ప్రచోదయాత్, పరోరజసే సావదోం' అను కూటమును కామకలాలయమును, షడధ్వ పరివర్తకుడు వైష్ణవమైన పరమ స్థానము భగవంతుడే. దీనినెవడు తెలిసికొనునో.

మం.శ్లో॥ అథైతస్మా దపరం తృతీయగ్ం శక్తికూటం ప్రతిపద్యతే ద్వాత్రింశదక్షర్యా గాయత్ర్యా తత్సవితుర్వరేణ్యం తస్మాదాత్మన ఆకాశ ఆకాశా ద్వాయుః స్ఫురతే తదధీనం వరేణ్యగ్ం సముదీయమానగ్ం సవితుర్వా యోగ్యో జీవాత్మ పరమాత్మసముద్భవస్తం ప్రకాశశక్తి రూపం జీవాక్షరగ్ం స్పష్ట మావద్యతే, భర్గోదేవస్య ధీత్యనేనాధారరూప శివాత్మాక్షరం గణ్యతే మహిత్యాది నాఽ శేషం కామ్యగ్ం రమణీయం దృశ్యం కామ్యగ్ం రమణీయగ్ం శక్తికూటగ్ం స్పష్టీకృత మిత్యేవం పంచదశాక్షరం త్రైపురం [1]యోఽధీతే న సర్వాన్కామానవాప్నోతి స సర్వాన్భోగా నవాప్నోతి ససర్వాన్లోకాన్ జయతి స సర్వా న్వాచో విజృమ్భయతి సగురుత్వం ప్రాప్నోతి సవైష్ణవం ధామభిత్వా పరం బ్రహ్మ ప్రాప్నోతి యఏవం వేద, ఇత్యాద్యాం విద్యామభిధా యైతస్యా శ్శక్తికూటగ్ం శక్తి శివాద్యం లోపాముద్రేయం ద్వితీయే ధామని పూర్వేదైవ మనునా బిందుహీనా శక్తి భూతహృల్లేఖా క్రోధమునినాధిష్ఠితా తృతీయే ధామని పూర్వస్యా ఏవ విద్యాయా యద్వాగ్భవకూటం తే నైవ మానవీం చాంద్రీం కౌబేరీం విద్యా మాచక్షతే [7]

1 పంచదశాక్షరం త్రైపురం, కఏఈలహ్రీం, హసకహలహ్రీం, సకలహ్రీం.

తా:- దీని నుండి మూడవ శక్తికూటము పుట్టుచున్నది. ముప్పదిరెండక్షరములుకల గాయత్రిచే తత్సవితుర్వ రేణ్యం అన్న దానివల్ల ఆ ఆత్మనుండి ఆకాశము, ఆకాశమునుండి వాయువు ప్రకాశించును. దాని అధీనమైనది వరేణ్య మైనది, ఉదయించునది, సవితయొక్కగాని, యోగ్యుడైన జీవాత్మ పరమాత్మలవలన ఉద్భవించిన వానిని ప్రకాశశక్తి రూపుని, జీవుని అక్షరుని స్పష్టముగాపొందును. 'భర్గోదేవస్యధీ' - అనుదానిచే ఆధారరూపమైన శివాత్మాక్షరము గణింప బడును. మహి అను దానిచే అశేషమైన, కామ్యమైన, రమణీయమైన, చూడదగిన, రామ్యరమణీయశక్తి కూటము స్పష్టము చేయబడినది. ఈ రీతిగా పదేనక్షరములుకల త్రైపురమంత్రము నెవడు పఠించునో, వాడు కోరికలన్నిందిని పొందును. అన్ని భోగములను పొందును. అన్ని లోకములను జయించును. అన్ని వాక్కులను గట్టిగాపలుకును. గురుత్వమును పొందును. విష్ణుస్థానము భేదించి, పరబ్రహ్మను పొందును. ఎవడిట్లు తెలియునో, ఇట్లు ఆద్యవిద్యను చెప్పి, దీనియొక్క శక్తికూటమును శక్తి శివాద్యమును, ఈ లోపాముద్ర రెండవధామయందు, పూర్వపుమనువు (మూలమంత్రము) చేతనే బిందుహీనమైన శక్తియైన హృల్లేఖ్రక్రోడమునధిష్ఠితమై, తృతీయస్థానమందు పూర్వపు విద్యయొక్క ఏ వాగ్భవకూట మున్నదో దానిచే మానవి, చాంద్రి, కౌబేరి విద్యనుగా చెప్పుదురు.

మం.శ్లో॥ మదనాథ శ్శివం వాగ్భవం తదూర్ధ్వ కామకళాయగ్ం శక్త్యూర్ధ్వం శాక్తమితి మానవీ
విద్యా చతుర్థే ధామని శివశక్త్యాఖ్యం వాగ్భవం తదేవాథ శ్శివశక్త్యాఖ్య మన్య త్తృతీయం
చేయం చాంద్రీవిద్యా పంచమేధామని ధ్యేయే యం చాంద్రీ కామాథ శ్శివాద్యకామా
సైవ కౌబేరీ షష్ఠే ధామని వ్యాచక్షత ఇతి య ఏవం వేద, హి త్వేకారం తురీయస్వరగ్ం
సర్వాదౌ సూర్యాచంద్రమస్కేన కామేశ్వర్యై వాగస్త్య సంజ్ఞా సప్తమే ధామని తృతీయ
మేతస్యా ఏవ పూర్వోక్తాయాః కామాద్యం ద్విధాఽధః మదనకళాద్యగ్ం శక్తిబీజం వాగ్భ
వాద్యంతయో రర్ధావశిరస్కం కృత్వా నందివిద్యేయ మష్టమే ధామని వాగ్భవ మాగస్త్యం
వాగర్థకళామయం కామకళాభిధం సకలమాయాశక్తిః ప్రభాకరీ విద్యేయం నవమే ధామని
పునరాగస్త్యం వాగ్భవగ్ం శక్తి మన్మథ శివశక్తిమన్మథోర్వీ మాయా కామకాళాలయం[8]

తా:- మదనాథుడు, శివుడు, వాగ్భవము దానిపై కామకళామయము, శక్త్యోర్ధ్వము, శాక్తమని, మానవి విద్య చతుర్థధామమున శివశక్త్యాఖ్యమైన వాగ్భవమును, అవే క్రింద శివశక్త్యాఖ్యము వేరుగా తృతీయమును, ఈ చాంద్రి విద్య పంచమధామమందు ధ్యానింపదగినది. కాముని క్రింద శివాద్యకామయైనది అదేకౌబేరి ఆరవధామమందున్నదని చెప్పుదురు. దీని నెవడెరుగునో, తురీయస్వరమైన ఇకారమునువదలి, ఆదిలో సూర్యచంద్ర దేవతాకపర్ణముతో కామేశ్వరికి చేర్చిన అగస్త్యసంజ్ఞగల్గును. సప్తమధామమందు తృతీయమును, పూర్వోక్తమైన దీనికే కామబీజము మొదట, రెండు విధములుగా. క్రింద మదనకటాద్యమైన శక్తిబీజమును, వాగ్భవకూటమున కాద్యంతములందు అర్ధావశిరస్కమునుచేసి,

ఈ నందవిద్య అష్టమధామమందు, వాగ్భవమును, అగస్త్యమును, వాగర్థకళామయమును, కామకళయను పేరుకలదానిని, సకలమాయాశక్తియైన యీ ప్రభాకరీవిద్య నవమధామయందు. మరల అగస్త్యమును, వాగ్భవమును, శక్తి, మన్మథ, శివ, శక్తి, మన్మథ, ఉర్వీమాయా, కామకళాలయమైన (ఇవన్నియు మంత్రబీజములు)—

మం.శ్లో॥ చంద్రసూర్యానంగధూర్జటి మహిమాలయం తృతీయగ్ం షణ్ముఖీయం విద్యా దశమే ధామని విద్యాప్రకాశితయా భూయఏ వాగస్త్యవిద్యాం పఠిత్వా భూయఏవేమా మంత్య మాయాం పరమశివవిద్యేయ మేకాదశే ధామని భూయ ఏవాగస్త్యం పఠిత్వా ఏతస్యైవ వాగ్భవం యద్ధనజం కామకళాలయంచ తత్సహజం కృత్వా లోపాముద్రాయాశ్శక్తికూట రాజం పఠిత్వా వైష్ణవీవిద్యా ద్వాదశే ధామని వ్యాచక్షత ఇతి యఏవం వేద, తాన్ హోవాచ భగవాన్ సర్వే యూయగ్ం శ్రుత్వా పూర్వాం కామాఖ్యాం తురీయరూపాం తురీయాతీతాగ్ం సర్వోత్కటాగ్ం సర్వమంత్రాసనగతాం పీఠోపపీఠ దేవతా పరివృతాగ్ం సకలకలా వ్యాపినీం దేవతాగ్ం సామోదాగ్ం సపరాగాగ్ం సహృయాగ్ం సామృతాగ్ం సకలాగ్ం సేంద్రియాగ్ం సదోదితాం పరాం విద్యాగ్ం [9].

తా:- చంద్ర, సూర్య, అనంగ, ధూర్జటి, మహిమకు నిలయమైన షణ్ముఖీవిద్య మూడవదానిని దశమధామమందు, విద్యాప్రకారిత్వముచే, మరల, అగస్త్యవిద్యను పఠించి, మరల ఈ అంత్యమాయను, ఈ పరమశివవిద్య పదకొండవ ధామమందు, మరల అగస్త్యమును పఠించి, దీనికి వాగ్భవమును, కుబేరుని, కామకళాలయమును దీనికికలిపి, లోపాముద్రయొక్క శక్తికూటరాజమును పఠించి, వైష్ణవీవిద్య పండ్రెండవధామమందు చెప్పుదురని ఎవడెరుగునో, భగవంతుడు వారితో అన్నాడు - మీరందరును విని, పూర్వము కామాఖ్యము, తురీయరూపము, తురీయాతీతము, సర్వోత్కటము, సర్వమంత్రాసనగతము, పీఠదేవతలతోను, ఉపపీఠదేవతలతోను, చుట్టుకొనబడిన సకలకళావ్యాపినియైన దేవతను, ఆమోదముతోకూడిన, పరాగముతోకూడిన హృదయముతోకూడిన, అమృత సహితమైన, కళాసహితమైన, ఇంద్రియసహితమైన, ఎప్పుడును ఉదయించునట్టి పరావిద్యను—

మం.శ్లో॥ సృష్టింకృత్వా హృదయేనిధాయ విజ్ఞాయానిలయం గమయిత్వా త్రికూటాం త్రిపురాం పరమాం మాయాగ్ం శ్రేష్ఠాం పరమాం వైష్ణవీగ్ం సన్నిధాయ హృదయకమలకర్ణికాయాం పరాం భగవతీం లక్ష్మీం మాయాగ్ం సదోదితాం మహా వశ్యకరీం మదనోన్మాదనకారిణీం ధనుర్బాణధారిణీం వాగ్విజృమ్భిణీం చంద్రమండల మధ్యవర్తినీం చంద్రకళాగ్ం సప్తదశీం మహానిత్యోపస్థితాం పాశాంకుశ మనోజ్ఞపాణిపల్లవాగ్ం సముద్యదర్కనిభాం త్రినేత్రాం విచింత్య దేవీం మహాలక్ష్మీగ్ం సర్వలక్ష్మీ

మయీగ్ం సర్వలక్షణసమ్పన్నాగ్ం హృదయే చైతన్యరూపిణీం నిరంజనాం త్రికూటాఖ్యాగ్ం స్మితముఖీం మహామాయాగ్ం సర్వసుభగాం మహాకుండలినీం త్రిపీఠమధ్యవర్తినీ మకథాదిత్రితే వరాం భైరవీం చిత్కళాం మహా త్రిపురాం దేవీం ధ్యాయే న్మహాధ్యానయోగేనేయమేవం వేదేతి మహోపనిషత్. ఇతి ప్రథమోపనిషత్ [10]

తా:- స్పష్టముచేసి, హృదయమందుంచుకొని, తెలిసికొని, ఆ నిలయమును పొందించి, త్రికూటము, త్రిపురము, పరమమైన మాయను, శ్రేష్ఠము పరమమునైన వైష్ణవిని హృదయ కమలకర్ణికయందు సన్నిధానముచేసి, పరాభగపతియగు లక్ష్మిని, మాయను, సదోదితను, మహావశ్యకరిని, మదనోన్మాదకారిణిని, ధనుర్బాణధారిణిని, వాగ్విజృంభిణిని చంద్రమండల మధ్యవర్తినిని, చంద్రకళను, సప్తదళిని, మహానిత్యోపస్థితను, పాశ, అంకుశములతో మనోజ్ఞమైన పాణిపల్లవములు కల, ఉదయించు సూర్యునివలెనున్న దానిని, త్రినేత్రను, భావించి, మహాలక్ష్మీదేవిని, సర్వలక్ష్మీమయిని, సర్వలక్షణసంపన్నను, హృదయమున చైతన్యరూపిణిని, నిరంజనను, త్రికూటాఖ్యను, స్మితముఖిని, మహామాయను, సర్వసుందరిని, మహాకుండలినిని, త్రిపీఠమధ్యవర్తినిని, అకథాదిత్రిపీఠమందు పరయైన భైరవిచిత్కళను, మహాత్రిపురాదేవిని మహాధ్యానయోగముచే ధ్యానించవలెను. దీనినెవడెరుగునో. ఇది మహోపనిషత్. ఇది ప్రథమోపనిషత్.

ద్వితీయోపనిషత్

మం.శ్లో॥ ఓమ్. అథాతో జాతవేదసే సునవామ సోమ మిత్యాది పఠిత్వా త్రైపురీ వ్యక్తిర్లక్ష్యతే జాతవేదస ఇ త్యేకర్చసూక్త స్యాద్య మధ్యమావసానేషు తత్రస్థానేషు విలీనం బీజనాగర రూపం వ్యాచక్ష్వేత్యృషయ ఊచు స్తాన్ హోవాచ భగవాన్ జాతవేదసే సునవామ సోమం తదంత్యమవాడీం విలోమేన పఠిత్వా ప్రథమస్యాద్యగ్ం తదేవదీర్ఘం ద్వితీయస్యాద్యగ్ం సునవామ సోమ మిత్యనేన కౌళం వామగ్ం శ్రేష్ఠగ్ం సోమం మహాసౌభాగ్య మాచక్షతే ససర్వసమ్పత్తి భూతం ప్రథమం నివృత్తికారణం ద్వితీయగ్ం స్థితికారణం తృతీయగ్ం సర్గకారణ మిత్యనేన కరశుద్ధిం కృత్వా త్రిపురావిద్యాగ్ం స్పష్టీకృత్వా జాతవేదసే సునవామ సోమమిత్యాది పఠిత్వా మహావిద్యేశ్వరీవిద్యా మాచక్షతే [1]

తా:- ఇక, 'జాతవేదసే సునవామసోమ' ఇత్యాదిపఠించి, త్రైపురీవ్యక్తి గుర్తింపబడును. జాతవేదసే అను ఒక్క ఋక్కుకలిగినదానికి, మొదట, మధ్యన, చివరన - ఆయా స్థానములందు లీనమైయున్న బీజనాగర

రూపమును చెప్పవలసినదిగా ఋషులడిగిరి. ఆ మహానుభావుడు వారితో పల్కెను - 'జాతవేదసే సునవామసోమం' దీని చివరిపదమును విలోమముగా పఠించి, మొదటి పదము మొదటి అక్షరము దీర్ఘము, రెండవదాని మొదటిది 'సునవామసోమం' అన్నదానిచే కాళము, నామము, శ్రేష్ఠమువైన సోమమును మహాసౌభాగ్యముగా చెప్పుదురు. సర్వ సంపత్తిభూతమైన, మొదటిది నివృత్తికారణము, రెండవది స్థితికారణము, మూడవది సృష్టికారణము. అనుదానిచే కరశుద్ధినిచేసి, త్రిపురావిద్యను స్పష్టముచేసి, "జాతవేదసే సునవామసోమం" మొదలగుదానిని పఠించి, మహావిద్యేశ్వరీ విద్యనుగా చెప్పుదురు.

మం.శ్లో॥ త్రిపురేశ్వరీం జాతవేదస ఇతి జాతే ఆద్యాక్షరే మాతృకాయా శ్శిరసి బైందవ మమృత రూపిణీం కుండలినీం త్రికోణరూపిణీం చేతి వాక్యార్థఏవం ప్రథమస్యాద్యం వాగ్భవం ద్వితీయం కామకళాలయం జాత ఇ త్యనేన పరమాత్మనోజ్జృంభణం జాతఇత్యాదినా పరమాత్మా శివఉచ్యతే జాతమాత్రేణ కామీ కామయతే కామ మిత్యాదినా పూర్ణం వ్యాచక్షతే తదేవ సునవామ గోత్రారూఢం మధ్యవర్తినాఽమృతమధ్యేనార్ణేన మంత్రార్ణాన్ స్పష్టీ కృత్వా గోత్రేతినామ గోత్రాయా మిత్యాదినా స్పష్టం కామకళాలయగ్ం శేషం వామ మిత్యాదినా పూర్వేణాధ్వనా విద్యేయగ్ం సర్వరక్షాకరీ త్యాచక్షతే ఏవ మేతేన విద్యాం త్రిపురేశీగ్ం స్పష్టీకృత్వా జాతవేదస ఇత్యాదినా జాతో దేవ ఏక ఈశ్వరః పరమో జ్యోతి ర్మంత్రతో వేతి తురీయం వరం దత్వా బిందుపూర్ణజ్యోతిస్థ్సానం కృత్వా ప్రథమ స్యాద్యం ద్వితీయఞ్చ తృతీయఞ్చ సర్వరక్షాకరీ సంబద్ధం కృత్వా [2]

తా:- త్రిపురేశ్వరిని, 'జాతవేదసి' అని - జాతే అన్న మొదటి రెండు అక్షరములు మాతృకయొక్క శిరస్సునందు, బైందవమును, అమృతరూపిణిని, కుండలినిని, త్రికోణరూపిణిని, అని వాక్యార్థమిట్లు మొదటిదానియొక్క మొదటిదానిని వాగ్భవమును, రెండవదానిని కామకళాలయమును, "జాత" అనుదానిచే పరమాత్మ ఉజ్జృంభణమును, "జాత" ఇత్యాదిచే పరమాత్మ శివుడు చెప్పబడును. జాతమాత్రముచేతనే కామియై కామమును కోరుచున్నాడు. ఇత్యాదిచే పూర్ణముగా చెప్పుదురు. అదే సునవామగోత్రారూఢమును మధ్యవర్తియైన అమృతమధ్యమైన వర్ణముచే, మంత్రవర్ణములను స్పష్టముచేసి, గోత్రేతినామమును గోత్రాయామిత్యాదిచే స్పష్టమైన కామకళాలయమును శేషమును వామమిత్యాది పూర్వమార్గముచే - ఈ విద్య సర్వరక్షాకరి, అని చెప్పుదురు. ఇట్లు దినిచే త్రిపురేశవిద్యను స్పష్టముచేసి జాతవేదస ఇత్యాదిచే - జాతుడు, దేవుడొక్కడే, ఈశ్వరుడు పరముడు. జ్యోతిస్సు మంత్రమువలనగాని, తురీయ వరమునిచ్చి బిందుపూర్ణజ్యోతిస్థానముచేసి, మొదటిదానియొక్క మొదటిదానిని, రెండవదానిని మూడవదానిని సర్వ రక్షాకరి సంబద్ధముచేసి—

మం.శ్లో॥ విద్యా మాత్మాసన రూపిణీగ్ం స్పష్టీకృత్వా జాతవేదసే సునవామ సోమ మిత్యాది పఠిత్వా రక్షాకరీ విద్యాగ్ం స్మృత్వా ఽద్యంతయో ర్ధామ్నో శ్శక్తి శివరూపిణీం వినియోజ్య సఇతి శక్త్యాత్మకం వర్ణం సోమ మితి శైవాత్మకం ధామ జానీయా ద్యోజానీతే ససుభగో భవత్యేవమేతాం చక్రాసనగతాం త్రిపురవాసినీం విద్యాగ్ం స్పష్టీకృత్వా జాతవేదసే సునవామ సోమ మితి పఠిత్వా త్రిపురేశ్వరీవిద్యాగ్ం సదోదితాగ్ం శివశక్త్యాత్మికా మావేదితాం జాతవేదా శ్శివఇతి సేతి శక్త్యాత్మాఽక్షర మితి శివాది శక్త్యంతరాళభూతాం త్రికూటాదిచారిణీగ్ం సూర్యాచంద్రమసాత్మకం మంత్రాసనగతాం త్రిపురాం మహాలక్ష్మీగ్ం సదోదితాగ్ం స్పష్టీకృత్వా జాతవేదసే సునవామ సోమ మిత్యాది పఠిత్వా పూర్వాగ్ం సదాత్మాసనరూపాం విద్యాగ్ం స్మృత్వా వేదఇత్యాదినా విశ్వాహాసంతోదయ బైందవ ముపరి విన్యస్య సిద్ధాసనస్థాం త్రిపురాం మాలినీ విద్యాగ్ం స్పష్టీకృత్వా [3]

తా:- ఆత్మాసనరూపిణియైన విద్యను స్పష్టముచేసి, "జాతవేదసే సునవామసోమం" ఇత్యాది పఠించి, రక్షాకరీవిద్యను స్మరించి, ఆద్యంతములందు శివశక్తిరూపిణిని వినియోగించి, సః అని శక్త్యాత్మకవర్ణమును, సోమం అని శైవాత్మకమగు ధామమును తెలియవలెను. ఎవడు తెలిసికొనునో, వాడు సుభగుడగును. ఇట్లు ఈ చక్రాసనగతయైన, త్రిపురవాసిని విద్యను స్పష్టముచేసి, జాతవేదసే సునవామసోమమని పఠించి, జాతవేదసుడు శివుడని స అను శక్తిచే ఆత్మాక్షరమని, శివాదిశక్త్యంతరాళభూతమైన, త్రికూటాదిచారిణియైన, సూర్యచంద్రులుగల, మంత్రాసనగతయైన త్రిపురామహాలక్ష్మిని, సదోదితను స్పష్టముచేసి, జాతవేదసే సునవామ సోమమిత్యాది పఠించి, పూర్వము, సదాత్మాసనరూపయైన విద్యను స్మరించి, వేద ఇత్యాదిచే, విశ్వాహాసంతోదయ బైందవమును పైన ఉంచి, సిద్ధాసనస్థయైన త్రిపురామాలినీ విద్యను స్పష్టముచేసి—

మం.శ్లో॥ జాతవేదసే సునవామ సోమ మిత్యాది పఠిత్వా త్రిపురాగ్ం సుందరీగ్ం శ్రిత్వా కలే అక్షరే విచింత్య మూర్తిభూతాం మూర్తిరూపిణీగ్ం సర్వవిద్యేశ్వరీం త్రిపురాంవిద్యాగ్ం స్పష్టీకృత్వా జాత వేదస ఇత్యాది పఠిత్వా త్రిపురాం లక్ష్మీగ్ం శ్రిత్వాఽగ్నిం నిదహతి. సైవేయ మగ్న్యాసనే జ్వలతీతి విచింత్య త్రిజ్యోతిష మీశ్వరీం త్రిపురా మమ్బాం విద్యాగ్ం స్పష్టీ కుర్యాదేవ మేతేన సనఃపర్షదతి దుర్గాణి విశ్వేత్యాది పరమప్రకాశినీ ప్రత్యగ్రూపాతాకారా విద్యేయ మావ్హానకర్మణి సర్వతో ధీరేతి వ్యాచక్షతే, ఏవ మేత

ద్విద్యాష్టకం మహామాయాదేవ్యఙ్గభూతం వ్యాచక్షతే. దేవాహ వై భగవంత మబ్రువ న్మహా చక్రనాయకం నో బ్రూహీతి సార్వకామికగ్ం సర్వారాధ్యగ్ం సర్వరూవం విశ్వతోముఖం మోక్షద్వారం య ద్యోగిన ఉపవిశ్య వరం బ్రహ్మ భిత్వా నిర్వాణ ముపవిశంతీతి, తాన్ హోవాచ భగవాన్ శ్రీచక్రం వ్యాఖ్యాస్యామ ఇతి [4]

తా:- 'జాతవేదసే సునవామ సోమం' ఇత్యాది పఠించి, త్రిపురాసుందరిని ఆశ్రయించి, కలాశరమందు భావించి, మూర్తిభూతయు, మూర్తిరూపిణియు సకలవిద్యేశ్వరియగు త్రిపురావిద్యను స్పష్టముచేసి, 'జాతవేదసే' ఇత్యాది పఠించి, త్రిపురాంక్ష్మని ఆశ్రయించి. అగ్నిని ప్రజ్వలింపజేయవలెను. ఆ ఈమె అగ్న్యాసనమున ప్రకాశించు చున్నదని భావించి, త్రిజ్యోతిషము, ఈశ్వరి, త్రిపురాంబా విద్యను స్పష్టముచేయవలెను. ఇట్లు దీనిచే "సనఃపర్షదతి ర్గాణి" విశ్వేత్యాది పరప్రకాశిని, ప్రత్యగ్భూతచేయదగినది. ఈ విద్య ఆహ్వానకర్మయందు సర్వతోధీరయని ప్పుదురు. ఇట్లు ఈ ఎనిమిది విద్యలను, మహామాయా దేవ్యంగభూతమైనదానినిగా చెప్పుదురు. దేవతలు భగవంతు డిగిరి—"మహాచక్రనాయకమును మాకు చెప్పుడు'. సార్వకామికము, సర్వారాధ్యము, సర్వరూపము విశ్వతోముఖము, క్షద్వారమైన దేనిని ప్రవేశించి, యోగులు పరబ్రహ్మను భేదించి నిర్వాణమును ప్రవేశింతురో, దానిని చెప్పుడని గవానుడు వారితో అనెను- శ్రీచక్రమును వ్యాఖ్యానింతుము అని.

మం.శ్లో॥ త్రికోణం త్ర్యశ్రం కృత్వా తదంతర్మధ్యవర్తిమాన యష్టిరేఖా మాకృష్య విశాలం నీత్వాగ్రతో యోనిం కృత్వాఽఽపూర్య, యోన్యగ్రరూపిడీం మానయష్టిం కృత్వా తాగ్ం సర్వోర్ధ్వాం నీత్వా యోనిం కృత్వాఽద్యం త్రికోణం చక్రం భవతి ద్వితీయ మంతరాళం భవతి తృతీయ మష్టయో న్యంకితం భవతి, అథాష్టారచక్రాద్యంత విదికోణ్కదాగ్రతో రేఖాం నీత్వా సాధ్యాద్యాకర్షణబద్ధరేఖాం నీత్వేత్యేవ మధోర్ధ్వసమ్పుటయో న్యంకింతం కృత్వా కక్షాభ్య ఊర్ధ్వగరేఖాచతుష్టయం కృత్వా యథా క్రమేణ మానయష్టిద్వయేన దశయోన్యఙ్కితం చక్రం భవతి, అనేనైవ ప్రకారేణ పునర్దశారచక్రం భవతి, మధ్యత్రికోణాగ్ర చతుష్టయా ద్రేఖాచరాగ్రకోణేషు సంయోజ్య తద్దశారాంశతో నీతాం మానయష్టి రేఖాం యోజయిత్వా చతుర్దశారం చక్రం భవతి, తతోఽష్టపత్ర సంవృతం చక్రం భవతి, షోడశపత్రసంవృతం చక్రం భవతి, పార్థివచక్రం చతుర్ద్వారం భవతి, ఏవగ్ం సృష్టి యోగేన చక్రం వ్యాఖ్యాతమ్, నవాత్మకం చక్రం ప్రాతిలోమ్యేన వా వచ్మి, ప్రథమం చక్రం త్రైలోక్య మోహనం భవతి [5]

తా:- మూడు భుజములకల త్రికోణముచేసి, దానిలోపల మధ్యవర్తియైన మానయష్టిరేఖను పొడిగించి (ఆకర్షించి) విశాలముచేసి ముందట యోనినిచేసి, పూర్తిచేసి, యోన్యగ్రరూపిణియైన, మానయష్టినిచేసి, దానిని అంతకు ఊర్ధ్వముగా పొడిగించి,యోనిగాజేసిన, మొదటి త్రికోణచక్రమగును. రెండవ అంతరాళమగును. మూడవ అష్టయోన్యంకితమగును. ఇక, అష్టభుజచక్ర ఆద్యంత విదిక్కుల అగ్రమున రేఖను పొడిగించి, సాధ్యాద్యాకర్షణబద్ధరేఖను పొడిగించి, ఇట్లు పైని, క్రింద సంపుటయోన్యంకితమునుచేసి, కక్ష్యలనుండి ప్రక్కల నుండి పైకిపోవు నాల్గురేఖలుగీసి, యథా క్రమముగా మానయష్టిద్వయముతో దశయోన్యంకితమైన చక్రమగును. ఈ ప్రకారముగానే, మరల దశారచక్రమగును. మధ్యత్రికోణాగ్రచతుష్టయమునుండి రేఖాచరాగ్రకోణములందుకలిపి. దశారచక్రాంశములనుండి పొడిగించిన మానరేఖను కలిపిన, చతుర్దశారచక్రమగును. దానితో అష్టపత్ర సంవృతమైన చక్రమగును. షోడశపత్ర సంవృతచక్రమగును. పార్థివచక్రము చతుర్ద్వారమగును. ఇట్లు సృష్టియోగముచే చక్రము వ్యాఖ్యానింపబడినది. నవాత్మకచక్రమును ప్రతిలోమముగానైన చెప్పుదును. ప్రథమచక్రము త్రైలోక్యమోహనమగును.

మం.శ్లో॥ సాణిమాద్యష్టకంభవతి సమాత్రాష్టకంభవతి ససర్వసంక్షోభిణ్యాది దశకం భవతి, సప్రకటం భవతి, త్రిపురయాఽధిష్ఠితం భవతి, ససర్వసంక్షోభిణీ ముద్రయాజుష్టం భవతి, ద్వితీయగ్ం సర్వాశాపరిపూరకం చక్రం భవతి, సకామాద్యాకర్షిణీ షోడశకం భవతి సగుప్తం భవతి త్రిపురేశ్వర్యధిష్ఠితం భవతి సర్వవిద్రావిణీముద్రయా జుష్టం భవతి, తృతీయగ్ం సర్వసంక్షోభణం చక్రం భవతి సానఙ్గకుసుమాద్యష్టకం భవతి సగుప్తతరం భవతి త్రిపురసుందర్యాఽధిష్ఠితం భవతి సర్వాకర్షణీముద్రయా జుష్టం భవతి, తురీయగ్ం సర్వసౌభాగ్యదాయక చక్రం భవతి ససర్వసంక్షోభిణ్యాది ద్విసప్తకం భవతి ససంప్రదాయం భవతి త్రిపురవాసిన్యధిష్ఠితం భవతి ససర్వవశంకరీముద్రయా జుష్టం భవతి, తురీయాంతగ్ం సర్వార్థసాధకం చక్రం భవతి ససర్వసిద్ధిప్రదాదిదశకం భవతి సకలకౌళం భవతి త్రిపురామహాలక్ష్మ్యధిష్ఠితం భవతి మహోన్మాదనీముద్రయా జుష్టం భవతి, షష్ఠగ్ం సర్వరక్షాకరం చక్రం భవతి ససర్వజ్ఞాద్యాది దశకం భవతి సనిర్గర్భం భవతి త్రిపురమాలిన్యధిష్ఠితం భవతి మహాంకుశముద్రయా జుష్టం భవతి, సప్తమగ్ం సర్వరోగహరం చక్రం భవతి సవశిన్యాద్యష్టకం భవతి [6]

తా:- సాణిమాద్యష్టకమగును. సమాత్రాష్టకమగును. సర్వసంక్షోభిణ్యాదిదశకమగును. సప్రకటమగును. త్రిపురచే అధిష్ఠితమగును. స సర్వసంక్షోభిణీముద్రచే కూడినదగును. రెండవది సర్వాశాపరిపూరకచక్రమగును. సకామాద్యాకర్షిణీ షోడశకమగును. సగుప్తమగును. త్రిపురేశ్వరిచే అధిష్ఠితమగును. సర్వద్రావిణీ ముద్రతోకూడిన

దగును. మూడవది సర్వసంక్షోభణచక్రమగును. సానంగకుసుమాద్యష్టకమగును. సగుప్తతరమగును. త్రిపురసుందరిచే అధిష్ఠితమగును. సర్వాకర్షిణీముద్రచే కూడినదగును. నాల్గవది సర్వసౌభాగ్యదాయక చక్రమగును. స సర్వసంక్షోభిణ్యాది ద్విసప్తకమగును. సంప్రదాయకముతో కూడినదగును. త్రిపురవాసినిచే అధిష్ఠితమగును. సర్వవంశకరీ ముద్రతో కూడినదగును. తురీయాంతము సర్వార్థసాధకచక్రమగును. సర్వసిద్ధిప్రదాది దశకమగును. సకలకౌళమగును. త్రిపురామహాలక్ష్మిచే అధిష్ఠితమగును. మహోన్మాదినీముద్రతో కూడినదగును. ఆరవది సర్వరక్షాకర చక్రమగును. సర్వజ్ఞాద్యాది దశకమగును. నిర్గర్భమగును, త్రిపుర మాలిన్యధిష్ఠితమగును, మహాంకుశముద్రతో కూడినదగును. ఏడవది సర్వరోగహరచక్రమగును. వశిన్యాద్యష్టకముతో కూడినదగును.

మం.శ్లో॥సరహస్యం భవతి త్రిపురసిద్ధయాధిష్ఠితం భవతి ఖేచరీముద్రయా జుష్టం భవతి, అష్టమం సర్వసిద్ధిప్రదం చక్రం భవతి సాయుధచతుష్టయం భవతి సపరాపర రహస్యం భవతి త్రిపురామ్బయాఽధిష్ఠితం భవతి బీజముద్రయా జుష్టం భవతి, నవమం చక్రనాయకగ్ం సర్వానందమయం చక్రం భవతి స కామేశ్వర్యాది త్రికం భవతి సాతిరహస్యం భవతి మహా త్రిపురసుందర్యాఽధిష్ఠితం భవతి యోనిముద్రయా జుష్టం భవతి, సంక్రామంతి వైసర్వాణి ఛందాగ్ంసి చక్రారాణి, తదేవచక్రగ్ం శ్రీచక్రమ్, తస్యనాభ్యా మగ్నిమండలే సూర్యాచంద్రమసౌ తత్రోంకారపీఠం పూజయిత్వా తత్రాక్షరం బిందురూపం తదంతర్గతవ్యోమ రూపిణీం విద్యాం పరమాగ్ం స్మృత్వా మహాత్రిపురసుందరీ మావాహ్య, క్షీరేణ స్నాపితే దేవి చందనేన విలేపితే, బిల్వపత్రార్పితే మాతర్దుర్గేఽహం శరణం గతః, ఇత్యేకయర్చా ప్రార్థ్యమాయా లక్ష్మీమంత్రేణ పూజయే దితి భగవా నబ్రవీదేతైర్మంత్రై ర్భగవతీమ్, యజేత్తతోదేవీ ప్రీతాభవతి స్వాత్మానం దర్శయతి తస్మా ద్య ఏతైర్మంత్రై ర్యజతి స బ్రహ్మ పశ్యతి ససర్వం పశ్యతి సోఽమృతత్వఞ్చ గచ్ఛతి య ఏవం వేదేతి మహోపనిషత్ [7]

తా:- రహస్యముతో కూడినదగును. త్రిపురసిద్ధిచే అధిష్ఠితమగును. ఖేచరీముద్రతో కూడినదగును. ఎనిమిదవ సర్వ సిద్ధిప్రదచక్రమగును. సాయుధచతుష్టయమగును. పరాపర రహస్యముకలదగును. త్రిపురాంబాధిష్ఠితమగును. బీజముద్రతో కూడినదగును, తొమ్మిదవది చక్రనాయకము. సర్వానందమయ చక్రమగును. కామేశ్వర్యాదిత్రికయుక్తమగును. అతిరహస్య యుక్తమగును. మహాత్రిపురసుందర్యధిష్ఠితమగును. యోనిముద్రాజుష్టమగును. సర్వఛందస్సులు చక్రపుటాకులను సంక్రమించును. ఆ చక్రమే శ్రీచక్రము. దానిమధ్యలో అగ్నిమండలమున సూర్యచంద్రులు;అక్కడ ఓంకారపీఠమును పూజించి, అక్కడి బిందురూపాక్షరమును, తదంతర్గతవ్యోమరూపిణి విద్యను పరమను స్మరించి, మహాత్రిపురసుందరి నావాహనచేసి, "హేదేవి! క్షీరముచే స్నానముచేయించబడితివి. చందనముచే పూయబడితివి. బిల్వపత్రములచే పూజింపబడితివి. తల్లీ! దుర్గే! నేను నిన్ను శరణుపొందితిని" అను ఒక్క ఋక్కుకల మంత్రముచే

ప్రార్థించి మాయాలక్ష్మీ మంత్రముచే, పూజించవలెనని భగవానుడు చెప్పెను. ఈ మంత్రముచే భగవతిని గూర్చి యాగము చేయవలెను. దేవి దానితో తుష్టిపొందును. తనను చూపును. దర్శనమిచ్చును. కావున ఎవడీ మంత్రములతో యాగముచేయునో, వాడు బ్రహ్మను చూచును. వాడు సర్వమును చూచును. వాడమృతత్వమును పొందును. ఎవడిట్లు తెలిసికొనునో ఇది మహోపనిషత్తు.

తృతీయోపనిషత్

మం.శ్లో॥ ఓమ్, దేవాహవై ముద్రాః సృజేయ మితి భగవంత మబ్రువగ్ం స్తాన్‌హోవాచ భగవా నవనికృతజానుమండలం విస్తీర్య పద్మాసనం కృత్వా ముద్రాః సృజతేతి, ససర్వా నాకర్ష యతి యో యోనిముద్రామధీతే ససర్వం వేత్తి ససర్వఫల మశ్నుతే స సర్వాన్ స్తంజయతి సవిద్వేషిణగ్ం స్తమ్భయతి, మధ్యమే అనామికోపరి విన్యస్య కనిష్ఠికాంగుష్ఠతోఽధీతే ముక్తయో స్తర్జన్యో ర్దండవ దధస్తా దేవం విధా ప్రథమా సమ్పద్యతే, సైవ మిళితమధ్యమా ద్వితీయా, తృతీయాఽంకు శాకృతి రితి, ప్రాతిలోమ్యేన పాణీ సంమర్షయిత్వాఽంగుష్ఠౌ సాగ్రిమౌ సమాధాయ తురీయా, పరస్పరం కనీయసేదం మధ్యమాబద్ధే అనామికే దండివ్యో తర్జన్యావా ఆలింగ్యోవష్టభ్య మధ్యమా నఖమిళితాంగుష్ఠౌ పఞ్చమీ, సైవాగ్రే ఽంకుశాకృతి షష్ఠీ దక్షిణశయే వామ బాహుం కృత్వా న్యోన్యానామికే కనీయసీ మధ్య గతే మధ్యమే తర్జన్యాక్రాన్తే సరళాన్యంగుష్ఠౌ ఖేచరీ సప్తమీ [1]

తా:- దేవతలు ముద్రలను సృజింతుమని భగవంతునడిగిరి, భగవానుడు వారికి చెప్పెను. మోకాళ్ళు నేలపై మోపి, విస్తరింపజేసి, పద్మాసనమువేసికొని, ముద్రలసృజింపుడనెను. అతడందరినాకర్షించును. ఎవడు యోనిముద్రను పఠించునో, అతడు సర్వము నెరుగును, అతడు సర్వఫలమునుపొందును. అతడందరిని కొట్టగలడు. అతడు శత్రువును స్తంభింపజేయును. మధ్యవ్రేళ్ళను అనామికపైనుంచి, కానిష్ఠికాంగుష్ఠములతో అధ్యయనముచేయును. తర్జనులను కర్రవలె క్రిందికి వదలిన- ఇద్దిది మొదటిదగును. అదే మధ్యమతోకూడినది, రెండవది; అంకుశాకృతికలది మూడవది. ప్రతిలోమముగా (ఎదురెదురుగా) చేతులను చొనిపి, అంగుష్ఠములను. చివళ్ళతో కదలకుండచేసినది నాల్గవది. కనిష్ఠతో అన్యోన్యము మధ్యమవ్రేలిచే కట్టబడిన అనామికలను కర్రలా చేయుటగాని, తర్జనిచే చుట్టబెట్టి, నిలబెట్టి, మధ్యమానఖముతోకూడిన అంగుష్ఠములున్న అయిదవది; అదే చివరల అంకుశాకృతికలది ఆరవది; కుడిచేతితో ఎడమబాహువునువేసి, పరస్పరము అనామికలను, కనిష్ఠకలను మధ్యగతములుచేసి, మధ్యమవ్రేళ్ళను తర్జనిచే చుట్టబడి నట్లుచేసి సరళమైన అంగుష్ఠములుకలది ఖేచరి - ఏడవది.

మం.శ్లో॥సర్వోర్ధ్వే సర్వసగ్ంహృతి స్వమధ్యమానామి కాంతరే కనీయసీ పార్శ్వయో స్తర్జన్యా వంకుశాద్యే యుక్తా సాంగుష్ఠయోగతోఽన్యోన్యగ్ం సమమంజలిం కృత్వాఽష్టమీ, పరస్పరమధ్యమాపృష్ఠ వ్యర్తిన్యా వనామికే తర్జన్యాగ్రాంతే సమే మధ్యమే ఆదాయాం గుష్ఠౌ మధ్యవర్తినౌ నవమీ ప్రతిపద్యత ఇతి, సైవేయం కనీయసే సమే అంతరితే అంగుష్ఠౌ సమావంతరితౌ కృత్వా త్రిఖండా సంపద్యత ఇతి వంచబాణా వంచాద్యాముద్రాః స్పష్టాః, క్రో మంకుశా హ సఖ ప్రేంఖేచరీ హస్రౌం బీజాష్టమీ వాగ్భవాద్యా నవమీ దశమీచ సమ్పద్యత ఇతి య ఏం వేద, అథాతః కామకళాభూతం చక్రం వ్యాఖ్యాస్యామో హ్రీం క్లీం ఐం బ్లూం సౌః ఏతే వఞ్చ కామా స్సర్వచక్రం వ్యావ్యవర్తం తే మధ్యమం కామగ్ం నర్వావసానే సమ్పుటీకృత్య బ్లూంకారే సమ్పుటం వ్యాప్తం కృత్వా ద్విరైం ద్వయేన మధ్యవర్తినా సాధ్యం బధ్వా భూర్జ పత్రే యజతి [2]

తా:- అన్నిటిని పైకినెట్టి, అన్నిటిని ముడిచి, మధ్యమానామికలమధ్య కనిష్ఠికపక్కలందు తర్జనులను అంకుశములుగా కలిపినది అంగుష్ఠములకలిపినందున, పరస్పరము సమముగా దోసిలికట్టినది.ఎనిమిదవది. పరస్పరము మధ్యమవేళ్ళమీదియున్న అనామికలను, తర్జన్యాగ్రాంతములుగా సమమైన మధ్యవేళ్ళను తీసికొని, అంగుష్ఠములను మధ్యవర్తినులుగాజేసిన అది తొమ్మిదవది. అదే కనిష్ఠికలు సమములుగా మధ్యనుండునట్లుగా, అంగుష్ఠములను, సమాంతరములలోచేసిన త్రిఖండఅగును. ఇట్లు పంచబాణములు, పంచాద్యముద్రలు స్పష్టమైనది. "క్రోం అంకుశాహ, సఖప్రేం ఖేదరీ, హస్రౌం" బీజాష్టమి, వాగ్భవాద్య నవమి, దశమియు అగును. దీనినెవడెరుగునో. ఇక, కామకళా భూతమైన చక్రమును వ్యాఖ్యానింతుము. "హ్రీం, క్లీం, ఐం, బ్లూం, సౌః" ఇవి పంచకామములు సర్వచక్రమును వ్యాపించి ఉండును. మధ్యమ కామమును సర్వావసానమున సంపుటముచేసి, బ్లూంకారమందు, సంపుటమును వ్యాప్తము చేసి రెండుసార్లు ఐం ద్వయముచే మధ్యవర్తిచే సాధ్యమును బంధించి, భూర్జపత్రమున పూజించును.

మం.శ్లో॥తచ్చక్రం యోవేత్తి ససర్వం వేత్తి ససర్వలోకానాకర్షయతి, సర్వగ్ం స్తమ్భయతి నీలీయుక్తం చక్రగ్ం శత్రూన్మారయతి గతిగ్ం స్తమ్భయతి లాక్షాయుక్తం కృత్వా సకల లోకం వశీ కరోతి నవలక్షజపం కృత్వా రుద్రత్వం ప్రాప్నోతి మాతృకయా వేష్టితం కృత్వా విజయీ భవతి, భగాఙ్కకుండలం కృత్వాగ్ని మాధాయ హవిషా యోషితో వశీ కరోతి, పురుషే హుత్వావర్తులే హుత్వా శ్రియ మతులాం ప్రాప్నోతి చతురశ్రే హుత్వా వృష్టి ర్భవతి, త్రికోణే హుత్వా శత్రూన్ మారయతి గతిగ్ం స్తమ్భయతి, పుష్పాణి

హుత్వా విజయీ భవతి, మహారసైర్హుత్వా పరమానందనిర్భరో భవతి, మహారసా వై షడ్రసాః [3]

తా:- ఆ చక్రము నెవడెరుగునో వాడు సర్వము నెరుగును. వాడు సర్వులనాకర్షించును. సర్వమును స్తంభింపజేయును. నీలియుక్తమై చక్రము శత్రువులను చంపును. గిరిని స్తంభింపజేయును. లాక్షాయుక్తమైన చక్రము సకలలోకమును వశముచేయును. నవలక్ష జపముచేసిన, రుద్రత్వమును పొందును. మాతృకావేష్టితమునుచేసిన విజయము కలుగును. భగాంకకుండలముచేసి, అగ్నిని ఆధానించి, హవిస్సుతో హోమముచేసిన స్త్రీ వశీకరమగును. పురుషునందు వర్తులమందు హోమముచేసిన నిరుపమానమైన సంపదనందును. చతురస్రకుండమున హోమముచేసిన వర్షముకురియును. త్రికోణమున హోమముచేసిన శత్రువులను చంపును. గిరిని స్తంభింపజేయును. పువ్వులను హోమము చేసిన విజయముకల్గును. మహారసములచే హోమముచేసిన పరమానందపూర్ణుడగును, మహారసములనగా షడ్రసములు.

మం.శ్లో॥గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తమం, జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆన శ్శృణ్వ న్నూతిభి స్సీదసాదనం ఇత్యేవమాద్య మక్షరం తదంత్యబిందు పూర్ణమి త్యనేనాఙ్గగ్ం స్పృశతి, గం గణేశాయ నమ ఇతి గణేశం నమస్కృత్య, ఓం నమో భగవతే భస్మాంగరాగా యోగ్రతేజసే హనహన దహదహ పచపచ మథ మథ విధ్వగ్ంసయ విధ్వగ్ంసయ హలభంజన శూలమూలే వ్యంజనసిద్ధిం కురుకురు సముద్రం పూర్వ ప్రతిష్ఠితగ్ం శోషయ శోషయ స్తమ్భయ స్తమ్భయ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరదూత పరకటక పరచ్ఛేదన కరవిదారయ విదారయ ఛింధి ఛింధి హ్రీం ఫట్ స్వాహా, అనేన క్షేత్రాధ్యక్షం పూజయే దితి, కుళ కుమారి విద్మహే మంత్రకోటి సుధీమహి, తన్నః కౌళిః ప్రచోదయాదితి కుమార్యర్చనం కృత్వా యో వై సాధకోఽభిలిఖతి సోఽమృతత్వఞ్చ గచ్ఛతి స యశ ఆప్నోతి స పరమాయుష్య మథవా పరంబ్రహ్మ భిత్వా తిష్ఠతి య ఏవం వేదేతి మహోపనిషత్ [4]

తా:- "గణానాంత్వా ... సీదసాదనం" ఈ మంత్రమును ఆద్యాక్షరమును, అంత్యాక్షరమును బిందు పూర్ణమును - దీనిచే అంగస్పర్శచేయవలెను. గం గణేశాయనమః అని గణేశుని నమస్కరించవలెను. "ఓం నమో భగవతే.... హ్రీం ఫట్ స్వాహా" అను మంత్రముచే క్షేత్రాధ్యక్షుని పూజింపవలెను. "కుళకుమారి విద్మహే మంత్ర కోటి సుధీమహి, తన్నఃకౌళిః ప్రచోదయాత్" అను మంత్రముతో కుమార్యర్చనచేసి, ఏ సాధకుడు వ్రాయునో, అతడ

మృతత్వమునుపొందును. అతడు కీర్తిపొందును. పరమాయుర్దాయమునందును, లేదా పరబ్రహ్మను భేదించి యుండును. ఎవడిట్లు తెలిసికొనునో. ఇది మహోపనిషత్.

చతుర్థోపనిషత్

మం.శ్లో॥ఓమ్. దేవాహవై భగవంత మబ్రువన్ దేవగాయత్రగ్ం హృదయం నో వ్యాఖ్యాతం త్రైపురగ్ం సర్వోత్తమం జాతవేదససూక్తే నాఖ్యాతం నః త్రైపురాష్టకమ్, యదిష్ట్వా ముచ్యతే యోగీ జన్మసగ్ంసారబంధనాత్, అథ మృత్యుంజయం నో బ్రూహీతి, ఏవం బ్రువతాగ్ం సర్వేషాం దేవానాగ్ం శ్రుత్వేదం వాక్యమ్, అథాతః త్ర్యమ్బకే నానుష్టుభేన మృత్యుంజయం దర్శయతి, కస్మాత్త్ర్యమ్బకమితి త్రయాణాం పురాణామమ్బకగ్ం స్వామినం తస్మా దుచ్యతే త్ర్యమ్బక మితి, అథ కస్మా దుచ్యతే యజామహ ఇతి యజామహే సేవామహే వస్తుమహే త్యక్షరద్వయేన కూటత్వే నాక్షరై కేన మృత్యుంజయ మిత్యుచ్యతే తస్మాదుచ్యతే యజామహ ఇతి [1]

తా॥- దేవతలు భగవంతుని "దేవగాయత్ర హృదయము వ్యాఖ్యాతమైనది. త్రైపురము, సర్వోత్తమము. జాతవేదససూక్తముచే చెప్పబడిన, త్రైపురాష్టకము చెప్పబడినది. దేనిచే హోమముచేసి యోగి జన్మ సంసారబంధము నుండి ముక్తుడగునో, ఇక మృత్యుంజయమును మాకు చెప్పు"మని. ఇట్లు పలుకుచున్న దేవతల వాక్యమువిని చెప్పెను. అనుష్టుపులోనున్న త్ర్యంబక మంత్రముచే మృత్యుంజయమును చూపుచున్నాడు. త్ర్యంబకమన నేమనగా - మూడు పురములకు ప్రభువు కనుక త్ర్యంబకుడు. యజామహే అననేమి? సేవింతుము, స్తుతింతుము, కూటమైన అక్షర ద్వయముతో, ఒక్క అక్షరములోగాని మృత్యుంజయుని కనుక యజామహే అని.

మం.శ్లో॥అథ కస్మాదుచ్యతే సుగన్ధిమితి, సర్వతో యశ ఆప్నోతి తస్మాదుచ్యతే సుగన్ధి మితి, అథ కస్మాదుచ్యతే పుష్టివర్ధనమితి య స్సర్వా న్లోకాన్ సృజతి, య స్సర్వా న్లోకాగ్ం స్తారయతి య స్సర్వా న్లోకాన్ వ్యాప్నోతి, తస్మా దుచ్యతే పుష్టివర్ధన మితి, అథ కస్మా దుచ్యతే ఉర్వారుక మివ బంధనాన్ మృత్యో ర్ముక్షీయేతి సంలగ్నత్వా దుర్వారుక మివ మృత్యోః స్సగ్ంసారబంధనా త్సంలగ్నత్వాద్బద్ధత్వా న్మోక్షీ భవతి ముక్తో భవతి, అథ కస్మా దుచ్యతే మామృతా దితి అమృతత్వం ప్రాప్నోత్యక్షరం ప్రాప్నోతి నిత్యత్వం ప్రాప్నోతి స్వయం రుద్రోభవతి, దేవాహవై భగవంత మూచు

స్సర్వం నో వ్యాఖ్యాతమ్, అథకై ర్మన్త్రైః స్తుతా భగవతీ స్వాత్మానం దర్శయతి తాం త్సర్వాం చ్ఛైవా న్వైష్ణవాం శ్సౌరా న్గాణేశా న్నో బ్రూహీతి, సహోవాచ భగవాం స్త్ర్యమ్బకే నానుష్టుభేన మృత్యుంజయ ముపాసయేత్, పూర్వేణాధ్వనా వ్యాప్తమేకాక్షర మితి స్మృతమ్, ఓం నమశ్శివాయేతి యాజుషమంత్రోపాసకో రుద్రత్వం ప్రాప్నోతి కల్యాణం ప్రాప్నోతి య ఏవం వేద [2]

తా:- సుగంధిమనగా - అంతట కీర్తి వ్యాపించుచున్నది కనుక సుగంధం అని. పుష్టివర్ధనమనగా - ఎవరు సర్వలోకములను సృజించునో, సర్వలోకులను తరింపజేయునో, - అందుచే పుష్టివర్ధనం అని చెప్పబడును. ఉర్వారుక మివబంధనాన్మృత్యో ర్ముక్షీయ"—అననేమి? దోసకాయవలె బాగా తగుల్కొనియున్నందున, మృత్యువునుండి సంసార బంధనమునుండి, సంలగ్నుడు కనుక బద్ధుడుకనుక మోక్షముకలవాడగును. ముక్తుడగును. మరి, 'మామృతాత్' అననేమి? అమృతత్వము పొందును. అక్షరమును నిత్యత్వమును పొందును. స్వయముగా రుద్రుడగును. దేవతలు భగవంతునడిగిరి. మాకంతయు చెప్పిరి. ఇక ఏ మంత్రములచే స్తుతింపబడినదై భగవతి దర్శనమిచ్చునో, ఆ అన్ని మంత్రములను, శైవములను, వైష్ణవములను, సౌరములను, గాణేశములను, మాకు చెప్పుము అని భగవానుడు చెప్పెను. అనుష్టుభమైన త్ర్యంబక మంత్రముచే మృత్యుంజయునుపాసించవలెను. పూర్వమార్గముచే ఏకాక్షరముచే వ్యాప్తమైనది. ఓంనమశ్శివాయ అనుయాజుష మంత్రము నుపాసించువాడు రుద్రత్వముపొందును. కల్యాణముపొందును. ఎవడిట్లు తెలిసికొనునో.

మం.శ్లో॥ తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః, దివీవ చక్షురాతతం, విష్ణోస్సర్వతో ముఖస్య స్నేహో యథా పలలపిండ మోతప్రోత మనువ్యాప్తం వ్యతిరిక్తం వ్యాప్నుత ఇతి వ్యాప్నువతో విష్ణో స్తత్పరమం పదం పరం వ్యోమేతి పరమం పదం పశ్యన్తి వీక్షంతే సూరయో బ్రహ్మాదయో దేవా సఇతి సదా హృదయ ఆదధతే తస్మా ద్విష్ణోః స్వరూపమ్, వసతి తిష్ఠతి భూతేష్వితి వాసుదేవ ఇతి, ఓం నమఇతి త్రీ ణ్యక్షరాణి, భగవత ఇతి చత్వారి, వాసుదేవాయేతి పంచాక్షరాణి, ఏతద్వై వాసుదేవస్య ద్వాదశార్ణమభ్యేతి నోపప్లవం తరతి స సర్వమాయు రేవైతి విన్దతే ప్రాజాపత్యగ్ం రాయ స్పోషంగౌపత్యశ్చ సమశ్నుతే ప్రత్యగానన్దం బ్రహ్మపురుషం ప్రణవస్వరూపమ్, అకార ఉకారో మకార ఇతి తానేకథా సమ్భవతి తదోమితి, హగ్ంస శ్శుచిష ద్వసురంతరిక్ష స ద్ధోతా వేదిష దతిథి ర్దురోణసత్, నృష ద్వర స దృత స ద్వ్యోమస దబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ [3]

తా:- ఆకాశమున వ్యాప్తమైన కాంతివలెనున్న విష్ణువుయొక్క పదమును విద్వాంసులెప్పుడును చూచెదరు. సర్వతోముఖుడైన విష్ణువుయొక్క మహిమ స్నేహము (నూనె) మాంసపిండమునువలె ఓతప్రోతమై, సర్వమును వ్యాపించి, వ్యతిరిక్తమై వ్యాపించినది. ఇట్లు వ్యాపించిన విష్ణువుయొక్క ఆ పరమపదము పరమమైన ఆకాశముగా బ్రహ్మాది దేవతలు చూచెదరు; అని యెల్లపుడును హృదయమందు ఉంచుకొందురు. విష్ణువుయొక్క స్వరూపము భూతములందు ఉండువాడు కాన వాసుదేవుడు. ఓం నమః అని మూడక్షరములు. భగవతే అని నాల్గు అక్షరములు. వాసుదేవాయ అని అయిదక్షరములు. ఇది వాసుదేవుని ద్వాదశాక్షర మంత్రము నుపాసించినవాడు బాధను తరించును. సర్వ ఆయువునుపొందును. ప్రాజాపత్యమును, రాయసోషమును, గౌపత్యమును పొందును. ప్రత్యగానందమైన బ్రహ్మ పురుషుని, ప్రణవ స్వరూపమును పొందును. అకార ఉకార మకారములు ఏకముచేసిన అవి ఓం అగును. "హంసః... బృహత్" ఇది మంత్రము.

మం.శ్లో॥హగ్ంస ఇత్యేతన్మనో రక్షరద్వితీయేన ప్రభాపుంజేన సౌరేణ ధృతమబ్జా గోజా ఋతజా
అద్రిజా ఋతగ్ం సత్యాప్రభా పుంజిన్యుపాసన్ధ్యా ప్రజ్ఞాభి శ్శక్తిభిః పూర్వగ్ం సౌర మధీ
యాన స్సర్వఫలమశ్నుతే సవ్యోమ్ని పరమే ధామని సౌరే నివసతి, గణానాన్త్వేతి త్రైష్టు
భేన పూర్వేణా ధ్వనా మను నైకార్ణేన గణాధిప మభ్యర్చ్య గణేశత్వం ప్రాప్నోతి అథ
గాయత్రీ సావిత్రీ సరస్వత్య జపామాతృకా ప్రోక్తా తయా సర్వ మిధం వ్యాప్తమ్,
ఐం వాగీశ్వరివిద్మహే క్లీం కామేశ్వరి ధీమహి, సౌ స్తన్నశ్శక్తిః ప్రచోదయా దితి,
గాయత్రీ ప్రాతస్సావిత్రీ మధ్యందినే సరస్వతీ సాయ మితి, నిరంతర మజపాహగ్ంస
ఇత్యేవం మాతృకాపంచాశద్వర్ణ విగ్రహేణాకారాది క్షకారాంతేన వ్యాప్తాని భువనాని
శాస్త్రాణి ఛందాగ్ంసీ త్యేవం భగవతీ సర్వం వ్యాప్నోతీ త్యేవ తస్యైన్యై నమో నమః,
ఇతి తా న్భగవా నబ్రవీదేతైర్మంత్రై ర్నిత్యం దేవీగ్ం స్తౌతి స సర్వం పశ్యతి సోఽ
మృతత్వఞ్చ గచ్ఛతి య ఏవం వేదేత్యుపనిషత్ [4]

తా:- హంసః అని అక్షరద్వయముచే సౌరమైన ప్రభాపుంజముచే ధరింపబడినది. 'అబ్జా గోజా ఋతజా' అద్రిజా ఋతం సత్యమైన ప్రభప్రోవై ఉపాసంధ్యాప్రజ్ఞలచే శక్తులచే, పూర్వసౌరమునధ్యయనము చేయువాడు సర్వ ఫలమునందును.పరధామమమైన సౌరమైన వ్యోమయందు నివసించును.గణానాంత్వా అని త్రైష్టుభముచే పూర్వమార్గమున ఏకార్ణమనువుచే గణాధిపతిని పూజించిన గణేశత్వమును పొందును. గాయత్రీ సావిత్రీ సరస్వత్యజపామాతృక చెప్ప బడినది. దానిచే ఈ సర్వము వ్యాప్తమైనది. "ఐం వాగీశ్వరి విద్మహే, క్లీం కామేశ్వరి ధీమహి, సౌస్తన్న శ్శక్తిః ప్రచోదయాత్," అని. ప్రాతఃకాలమున గాయత్రి, మధ్యం దినమున సావిత్రి, సాయం సమయమున సరస్వతి. నిరంతరము అజపాహంస - ఈ రీతిగా మాతృకా పంచాశద్వర్ణ విగ్రహముచే - అకారాదిక్షకారాంతమైనదానిచే భువనములు

వ్యాప్తములు, శాస్త్రములు, ఛందస్సులు వ్యాప్తములు, అని భగవతి సర్వమును వ్యాపించినది. ఆమెకు నమస్కారము, అని భగవంతుడు వారలతో పల్కెను. ఈ మంత్రముంచే దీనిని నిత్యము స్తుతించినవాడు సర్వమును చూచును. అతడ మృతత్వమును పొందును. ఎవడిట్లు తెలియునో. ఇది ఉపనిషత్తు.

పఞ్చ్రమోపనిషత్

మం.శ్లో॥ఓం దేవాహవై భగవంత మబ్రువన్ స్వామి న్నః కథితగ్ం స్ఫుటం క్రియాకాండగ్ం స విషయం త్రైపురమిత మథ వరమం నిర్విశేషం కథయస్వేతి, తాన్ హోవాచ భగవాం స్తురీయయా మాయయాంత్యయా నిర్దిష్టం పరం బ్రహ్మేతి పరమపురుషం చిద్రూపం పరమాత్మేతి చ, సః శ్రోతా మన్తా ద్రష్టాఽదేష్టా ప్రష్టా స్పృష్టా అఘోష్టా విజ్ఞాతా ప్రజ్ఞాతా సర్వేషాం పురుషాణా మంతః పురుష స్స ఆత్మా సవిజ్ఞేయ ఇతి, నతత్ర లోకా లోకా నతత్ర దేవాదేవాః పశవోఽపశవ స్తాపసో నతాపసః పౌల్కసో నపౌల్కసో విప్రా నవిప్రా స్స ఇత్యేకమేవ పరం బ్రహ్మ విభ్రాజతే నిర్వాణం నతత్ర దేవా ఋషయః పితర ఈశతే ప్రతిబుద్ధ స్సర్వ విద్యేతి, తత్రైతే శ్లోకాభవన్తి, అతోనిర్విషయం నిత్యం మనః కార్యం ముముక్షుణా, యతో నిర్విషయో నామ మనసో ముక్తి రిష్యతే, మనోహి ద్వివిధం ప్రోక్తం శుద్ధంచాశుద్ధమేవచ, అశుద్ధం కామసఙ్కల్పం శుద్ధం కామవివర్జితమ్[1]

తా:- దేవతలు భగవంతుని అడిగిరి - స్వామీ! త్రైపురమితమైన క్రియాకాండ విషయములో స్పష్టముగా చెప్పబడినది; ఇక పరమమును నిర్విశేషముగా చెప్పుమని. భగవానుడు వారికనెను. తురీయమైన అంత్యమైన మాయచే నిర్దిష్టము పరబ్రహ్మ అని పరమపురుషము చిద్రూపము, పరమాత్మ అనిన్ని. అతడు శ్రోత,మంత్ర,ద్రష్ట,ఆదేష్ట ప్రష్ట, స్పృష్ట,అఘోష్ట,విజ్ఞాత ప్రజ్ఞాతఅందరుపురుషులకుఅంతఃపురుషుడుఅతడే ఆత్మ.అతడే విజ్ఞేయుడు.అక్కడ లోకాలోకములులేవు. అక్కడ దేవాదేవతలులేరు; పశువులు, అపశువులులేవు, తాపసుడులేడు, అతాపసుడులేడు. పౌల్కసుడులేడు, అపౌల్కసుడులేడు, విప్రులులేరు, అవిప్రులులేరు. అతడొక్కడే పరబ్రహ్మ ప్రకాశించుచుండును. అదే నిర్వాణము. అక్కడ దేవతలు, ఋషులు, పితరులు, అక్కడ గొప్పవారుకారు. సర్వవిద్య మేల్కొనియుండును. ఆ విషయమున శ్లోకములు - కాన ముముక్షువుచే నిత్యమును మనస్సు నిర్విషయముచేయదగినది. మనస్సునకు ముక్తి నిర్విషయమని చెప్పబడినది. మనస్సు రెండు విధములు - శుద్ధము, అశుద్ధము అని. అశుద్ధము కామసంకల్పముకలది. కామవివర్జితము శుద్ధము.

మం,శ్లో॥మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః, బంధనం విషయాసక్తి ర్ముక్తై నిర్విషయం మనః, నిరస్తవిషయాసఙ్గం సన్నిరుధ్య మనో హృది, యదా యాత్యమనీభావ స్తదా తత్పరమం పదమ్, తావదేవ నిరోద్ధవ్యం యావద్ధృది గతం క్షయమ్, ఏతద్జ్ఞానఞ్చ ధ్యానఞ్చ శేషోఽన్యో గ్రంథవిస్తరః, నైవ చింత్యం నచాచింత్యం నచింత్యం చింత్యమేవచ, పక్షపాతవినిర్ముక్తం బ్రహ్మ సమ్పద్యతే ధ్రువమ్, స్వరేణ సల్లయేద్యోగీ స్వరం సమ్భావయే త్పరమ్, అస్వరేణతు భావేన నభావో భావ ఇష్యతే, తదేవ నిష్కళం బ్రహ్మ నిర్వికల్పం నిరంజనమ్, తద్బ్రహ్మాహమితి జ్ఞాత్వా బ్రహ్మ సమ్పద్యతే క్రమాత్, నిర్వికల్ప మనన్తఞ్చ హేతుదృష్టాన్తవర్జితమ్, అప్రమేయ మనాద్యఞ్చ యద్జ్ఞాత్వా ముచ్యతే బుధః ననిరోధో న చోత్పత్తి ర్న బద్ధో నచ సాధకః, నముముక్షు ర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతా, ఏకఏవాత్మా మంతవ్యో జాగ్రత్ స్వప్న సుషుప్తిషు, స్థానత్రయ వ్యతీతస్య పునర్జన్మ నవిద్యతే, ఏకఏవహి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్ [2]

తా:- మనుష్యుల బంధమోక్షములకు మనస్సే కారణము, విషయాసక్తి బంధనము, నిర్విషయమైన మనస్సు ముక్తికల్గించును. మనస్సును విషయాసంగములేకుండా హృదయమందు నిరోధించి, అమనీభావమెప్పుడుకల్గునో అప్పుడే పరమపదప్రాప్తి కల్గును. ఈ జ్ఞానము ఇదే ధ్యానము, మిగిలిన ఇతర గ్రంథములు హృదయమున నాశమగునంత వరకు మనస్సును నిరోధించవలెను. అప్పుడు చింత్యములేదు, అచింత్యములేదు, పక్షపాతములేనిదై బ్రహ్మ తప్పక లభించును. యోగి స్వరముతో సర్వమును లయింపజేయవలెను. పరుని భావించవలెను. అస్వరమైన భావముతో భావము లేదు. అభావములేదు. అదే నిష్కళము, నిర్వికల్పము, నిరంజనమునైన బ్రహ్మ. ఆ బ్రహ్మనే నేనని తెలిసిన క్రమముగా బ్రహ్మ పొందబడును. నిర్వికల్పము, అనంతము, హేతుదృష్టాన్తములులేనిది, అప్రమేయము, అనాద్యము.- దేనిని తెలిసిన పండితుడు ముక్తినందునో. నిరోధములేదు, ఉత్పత్తిలేదు, బద్ధుడులేడు, సాధకుడులేడు, ముముక్షువులేడు. ముక్తుడులేడు-ఇది పరమార్థము. ఆత్మ ఒక్కడే జాగ్రత్స్వప్నసుషుప్తులందు మననము చేయదగినవాడు. స్థానత్రయ వ్యతీతునికి పునర్జన్మలేదు. అన్ని భూతములందును ఒకే భూతాత్మ ఉన్నాడు. జలచంద్రుడు - నీటిలో ప్రతిఫలించిన చంద్రుడువలె ఒకే రీతిగాను, అనేక రీతులుగాను కనబడును.

మం.శ్లో॥ఘటసంవృత మాకాశం నీయమానే ఘటే యథా, ఘటోనీయేత నాకాశం తథా జీవో నభోపమః ఘటవద్వివిధాకారం భిద్యమానం పునఃపునః, తద్భేదేచ నజానాతి సజానాతిచ నిత్యశః, శబ్దమాయావృతో యావత్తావ త్తిష్ఠతి పుష్కలే, భిన్నే తమసి చైకత్వ మేక ఏ వాను పశ్యతి, శబ్దార్ణమవర బ్రహ్మ తస్మిన్ క్షీణే యదక్షరమ్, త ద్విద్వా నక్షరం ధ్యాయే

ద్యదిచ్ఛే చ్ఛాన్తి మాత్మనః ద్వే బ్రహ్మణీ హి మంతవ్యే శబ్దబ్రహ్మపరం చ యత్, శబ్ద బ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి, గ్రంథ మభ్యస్య మేధావీ జ్ఞానవిజ్ఞానతత్పరః, పలాల మివ ధాన్యార్థీ త్యజేద్గ్రంథమశేషతః, గవామనేకవర్ణానాం క్షీరస్యాప్యేకవర్ణతా, క్షీరవత్పశ్యతి జ్ఞానం లింగినస్తు గవాం యథా, జ్ఞాననేత్రం సమాధాయ సముహత్పరమం పదమ్, నిష్కళం నిశ్చలం శాంతం బ్రహ్మాహ మితి సంస్మరే దితి. ఇత్యేకం పరం బ్రహ్మ రూపం సర్వభూతాధివాసం తురీయం జానీతే సోక్షరే పరమే వ్యోమన్నధివసతి, య ఏతాం విద్యాం తురీయాం బ్రహ్మయోని స్వరూపాం తామి హాయుషే శరణమహం ప్రపద్యే[3]

తా:- ఘటములో ఉన్న ఆకాశము ఘటముపోవుటతో ఎట్లుపోవునో, అట్లే జీవుడును ఆకాశోపముడు. వివిధాకారమైన ఘటము మాటిమాటికి పగిలిపోవుచుండును. పగిలినచో గుర్తు తెలియదు. ఎప్పుడును తెలిసినదే. శబ్ద మాయావృతుడై ఎంతవరకు ఉండునో అంతవరకే పుష్కలముగానుండును. తమస్సు - మాయపోగానే ఏకత్వమే కనిపించును. శబ్దవర్ణములుకలది అపరబ్రహ్మ. అది క్షీణించగానే అక్షరమగును. ఆత్మకు శాంతిని కోరినచో విద్వాంసుడు అక్షరబ్రహ్మను ధ్యానించవలెను, రెండు బ్రహ్మలను మననము చేయదగినవే. శబ్దబ్రహ్మ, పరబ్రహ్మయు. శబ్దబ్రహ్మ యందు నిష్ణాతుడు పరబ్రహ్మను పొందును. మేధావంతుడు జ్ఞానవిజ్ఞానతత్పరుడై గ్రంథము చదివి, బియ్యము కోరు వాడు ఊకనువలె, గ్రంథమును పూర్తిగావదలవలెను. అనేక వర్ణములున్న గోవులపాలు ఒకే రంగులో ఉండును. జ్ఞానము క్షీరమువంటిది. దేహము గోవువంటిది. జ్ఞాననేత్రమును నిశ్చలముగా ఉంచి, అతడు మహత్తైన, పరమపద మును, నిష్కళము, నిశ్చలము, శాంతమైన బ్రహ్మనే నేనని స్మరించవలెను, ఇట్లు ఏకమైన పరబ్రహ్మరూపము సర్వ భూతాధివాసమైనది. తురీయము నెవడు తెలిసికొనునో వాడు అక్షరమైన పరమధామమున అధివసించును. ఎవడి తురీయమైన బ్రహ్మయోని స్వరూపముగా తెలియునో, ఆ విద్యను ఆయుర్దాయమునకై నేను శరణు పొందుదును.

మం.శ్లో॥ఆకాశాద్యనుక్రమేణ సర్వేషాం వా ఏతద్భూతానా మాకాశః పరాయణగ్ం సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశా దేవ జాయంతే, ఆకాశ ఏవ లీయంతే తస్మా దేవ జాతాని జీవన్తి తస్మాదాకాశజం బీజం వింద్యా త్తదేవాకాశపీఠం స్పార్శనం పీఠగ్ం తేజః పీఠ మమృతపీఠం రత్నపీఠం జానీయా ద్యోజానీతే సోమృతత్వఞ్చ గచ్ఛతి తస్మా దేతాం తురీయాగ్ం శ్రీకామరాజీయా మేకాదశధా భిన్నా మేకాక్షరం బ్రహ్మేతి యో జానీతే స తురీయం పదం ప్రాప్నోతి య ఏవం వేదేతి మహోపనిషత్ [4] (త్రిపురతాపిన్యు పనిషత్సమాప్తా)

తా:- ఆకాశాద్యనుక్రమమున అన్ని భూతములకు ఆకాశము పరాయణము. ఈ సర్వభూతములు ఆకాశము నుండియే పుట్టుచున్నవి. ఆకాశమందే లీనమగుచున్నవి. పుట్టినవి దానివలననే జీవించుచున్నవి. కాన ఆకాశజమే బీజమని తెలియవలెను. ఆ ఆకాశపీఠము స్పార్శనపీఠము, తేజఃపీఠము, అమృతపీఠము, రత్నపీఠముగా. తెలియవలెను. ఎవడు తెలియునో, వాడు అమృతత్వమును పొందును. కాన ఈ తురీయ శ్రీ కామరాజీయమును పదకొండు విధములుగా భిన్నమైనదానిని, ఏకాక్షరము బ్రహ్మ అని ఎవడెరుగునో, వాడు తురీయపదమును పొందును. ఎవడిట్లు తెలియునో. ఇది మహోపనిషత్తు. (త్రిపురతాపిన్యుపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము. (ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టర్ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A; Ph. d; గారు)

శ్రీ దేవ్యుపనిషత్ - 81

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ శ్రీదేవ్యుపనిషద్విద్యా వేద్యాపార సుఖాకృతిః
త్రైపదం బ్రహ్మచైతన్య రామచంద్రపదం భజే॥

తా:- శ్రీ దేవ్యుపనిషద్విద్యావేద్యమైన అపారసుఖాకృతికల, త్రిపద సంబంధమైన, బ్రహ్మచైతన్య రామచంద్రపదమును సేవింతును.

మం. శ్లో॥ హరిః ఓమ్. సర్వే వై దేవా దేవీ ముపతస్థుః, కాసి త్వం మహాదేవి, సా బ్రవీ దహం బ్రహ్మస్వరూపిణీ, మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్‌। శూన్యఞ్చా శూన్యఞ్చ, అహమానందా నానందాః, అహం విజ్ఞానా విజ్ఞానే అహం బ్రహ్మ బ్రహ్మణీ వేదితవ్యే, ఇత్యా హాథర్వశ్రుతిః [1]

తా:- దేవతలందరును దేవిని సమీపించిరి. 'ఓ మహాదేవీ! నీవెవరవు?' అని అడిగిరి. ఆమె అన్నది - 'నేను బ్రహ్మస్వరూపిణిని. నా వలన ప్రకృతి, పురుషాత్మకమైన జగత్తు గలిగినది. శూన్యము, అశూన్యమును, ఆనందము అనానందమును నేనే. విజ్ఞాన, అవిజ్ఞానములు నేనే. తెలియదగినవైన బ్రహ్మ అబ్రహ్మలు నేనే.' అని అథర్వశ్రుతి చెప్పుచున్నది.

మం.శ్లో॥అహం పఞ్చభూతా న్యపఞ్చభూతాని, అహమఖిలం జగత్, వేదోఽహ మవేదోఽహమ్, విద్యాహ మవిద్యాహమ్, అజాహ మనజాహమ్, అధ శ్చోర్ధ్వఞ్చ తిర్యక్చాహమ్ అహగ్ం రుద్రేభి ర్వసుభిశ్చరా మ్యహ మాదిత్యై రుతవిశ్వదేవైః అహం మిత్రావరుణా వుభౌ బిభర్మ్యహ మిన్ద్రాగ్నీ అహమశ్వినా వుభౌ, అహగ్ం సోమం త్వష్టారం పూషణం భగం దధామ్యహమ్, విష్ణు మురుక్రమం బ్రహ్మాణ ముత ప్రజాపతిం దధామి, అహం దధామి ద్రవిణగ్ం హవిష్మతే సుప్రావ్యేయే యజమానాయ సున్వతే, అహగ్ం రాష్ట్రీ సఙ్గమనీ వసూనా మహగ్ంసువే పితర మస్య మూర్ధన్, మమ యోని రప్స్వన్త స్సముద్రే యఏవం వేద స దేవీపదమాప్నోతి, తే దేవా అబ్రువన్, నమో దేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః, నమః ప్రకృత్యై భద్రాయై నియతాః ప్రణతాః స్మతామ్ [౭]

తా:. పంచభూతములు, అపంచభూతములు నేనే, అఖిలజగత్తును నేనే. వేదము, అవేదము నేనే. విద్యను, అవిద్యను నేనే. అజను, అనజను నేనే. క్రింది భాగము, పై ప్రదేశము, అడ్డముగానున్నది నేనే. నేను రుద్రులతోను, వసువులతోను, ఆదిత్యులతోను, విశ్వేదేవతలతోను సంచరింతును. మిత్రావరుణుల నిద్దరిని నేనే భరింతును. ఇంద్రాగ్నులను, అశ్వినీదేవతల నిద్దరిని భరింతును. సోముని, త్వష్టను, పూషను, భగుని నేనే ధరింతును. విష్ణువును, ఉరుక్రముని (వామనుని) బ్రహ్మను, ప్రజాపతిని ధరింతును. యాగముచేయుటకై హవిష్మంతుడైన ఫలితము కల యజమానునికై ధనమును ధరింతును. రాష్ట్రిని, వసువులకు సంగమనిని. దీని మూర్ధయందు పితరులను కనెడిదానను నేనే. నాకు కారణము (నేను వచ్చినది) నీటిలోపల సముద్రమందు. ఎవడిట్లు తెలియునో, వాడు దేవీపదవి నందును. ఆ దేవతలనిరి.- దేవికి నమస్కారము,మహాదేవికి నమస్కారము. శివకు ఎల్లప్పుడును నమస్కారము. ప్రకృతికి,భద్రకు నమస్కారము. ఆమెను నియమముకలవారమై నమస్కరించుచున్నాము.

మం.శ్లో॥తామగ్ని వర్ణాం తపసా జ్వలంతీం వైరోచనీం కర్మఫలేషు జుష్టామ్, దుర్గాం దేవీగ్ం శరణమహం ప్రపద్యే సుతరాం నాశయతే తమః, దేవీం వాచమజనయంత దేవా స్తాం విశ్వరూపాః పశవో వదంతి, సానో మంద్రేషమూర్జందుహానా ధేను ర్వా గస్మా నుపసుష్టు తైతు, కాళరాత్రీం బ్రహ్మస్తుతాం వైష్ణవీగ్ం స్కందమాతరమ్, సరస్వతీ మదితిం దక్ష దుహితరం నమామః పావనాగ్ం శివామ్, మహాలక్ష్మీం చ విద్మహే సర్వసిద్ధీచ ధీమహి, తన్నో దేవీ ప్రచోదయాత్, అదితి రిహ జనిష్టదక్షయా దుహితాతవ, తాం దేవా అన్వజా యంత భద్రా అమృతబంధవః, కామో యోనిః కామకలా వజ్రపాణిర్గుహా హస మాతరి

శ్చాభ్ర మింద్రః, పునర్గుహా సకలా మాయయాచ పునః కోశావిశ్వమాతాది విద్యోమ్, ఏషాత్మశక్తి రేషా విశ్వమోహినీ పాశాంకుశధనుర్బాణధరా, ఏషా శ్రీ మహావిద్యా, యఏవం వేద సశోకం తరతి [3]

తా:- వనదుర్గాదులయందు ప్రసిద్ధిమైన దుర్గయను దేవిని శరణుగా పొందుచున్నాను. అగ్నితో సమమైన వర్ణముకలది. తన వేడిచే నా శత్రువులను మండింపజేయునది. పరమాత్మచే చూడబడినది. కర్మలకు ఫలముంగు స్వర్గ పశు పుత్రాదులయందు ఉపాసకులచే సేవింపబడునదియగు దేవిని శరణు వేడెదను. ఆ యమ నా తమస్సును నాశనము చేయును. దేవతలు వాగ్దేవిని చూచిరి. విశ్వరూపులు, ప్రాణులు, చెప్పుదురు - స్తుతింతురు, ఆ దేవి మాకు, అన్నమును, బలమును, ఎక్కువగా ఇచ్చునదై సమీపమున ఉండుగాక! కాళరాత్రియు, బ్రహ్మస్తుతయు, వైష్ణవియు కుమారస్వామికి తల్లియు, సరస్వతియు. అదితియు, దక్షపుత్రియు, పావనమైన శివను-శివుని భార్యను నమస్కరింతుము. మహాలక్ష్మిని తెలిసికొందుము. మహాలక్ష్మిని సర్వసిద్ధిని తెలిసికొందుము. ఆ దేవి మాకు ప్రేరకురాలగుగాక! ఇక్కడ అదితి దక్షతో నీకు కూతురై పుట్టినది. భద్రులు, అమృతబంధువులునైన దేవతలు ఆమెను అనుసరించి కనిరి. కాముడు, యోని, కామకల, వజ్రపాణి కుమారస్వామి, వాయువు, మేఘము, ఇంద్రుడు, గుహుడు, సకలము మాయచే కోశములు, విశ్వమాత, ఆదివిద్య, ఈమె ఆత్మశక్తి, ఈమె విశ్వమోహిని, పాశ, అంకుశ, ధనుర్బాణధర, ఈమె శ్రీ మహా విద్య. ఎవడిట్లు తెలిసికొనునో, వాడు శోకము తరించును.

మం.శ్లో॥నమస్తే అస్తు భగవతి భగవతీ మాత రస్మాన్పాతు సర్వతః, సైషాష్టౌ వసవ స్సైషై కాదశరుద్రా స్సైషా ద్వాదశాదిత్యా స్సైషా విశ్వేదేవా స్సోమపా అసోమపాశ్చ, సైషా యాతుధానా అసురా రక్షాగ్ంసి పిశాచా యక్షా స్సిద్ధా స్సైషా సత్వరజ స్తమాగ్ంసి, సైషా ప్రజాపతీంద్ర మనవః సైషా, గ్రహనక్షత్రజ్యోతీగ్ంషి కలాకాష్ఠాది కాలరూపిణీ, తామహం ప్రణౌమి నిత్యమ్, తాపహారిణీం దేవీం భుక్తిముక్తి ప్రదాయినీమ్ అనంతాం విజయాగ్ం శుద్ధాగ్ం శరణ్యాగ్ం శివదాగ్ం శివామ్, వియదీకారసంయుక్తవీతిహోత్ర సమన్వితమ్ అర్థేందులసితం దేవ్యా బీజగ్ం సర్వార్థసాధకమ్, ఏవ మేకాక్షరం మంత్రం యతయ శ్శుద్ధచేతసః ధ్యాయంతి పరమానందమ యజ్ఞానామ్బురాశయః, వాఙ్మయా బ్రహ్మభూ స్తస్మాత్షష్ఠం వక్త్ర సమన్వితమ్, సూర్యో వామః శ్రోత్రబిందు స్సంయతత్యాష్ట తృతీయకమ్, నారాయణేన సంయుక్తో వాయు శ్చాధర సంయుతః, విచ్చే నవార్ణకో ఒర్ణ స్స్యాన్మహదా నంద దాయకః [4]

తా:- హే భగవతి! నీకు నమస్కారమగుగాక! తల్లీ! మమ్ము అంతటను రక్షింపుము. ఆమెయే అష్ట వసువులు. ఏకాదశరుద్రులు ఆమెయే. ద్వాదశా దిత్యులు ఆమెయే. విశ్వేదేవతలు, సోమపులు, అసోమపులును, ఆమెయే. యాతుధానులు, అసురులు, రక్షస్సులు, పిశాచులు, యక్షులు, సిద్ధులు, సత్త్వరజస్తమోగుణములు నామెయే. ప్రజాపతి ఇంద్రుడు, మనువులు, నామెయే. గ్రహములు నక్షత్రములు, జ్యోతిస్సులు, కల, కాష్ఠ మున్నగు కాలరూపిణి యామెయే. అమెను నేను నిత్యమును నమస్కరింతును తాపహారిణి దేవి, భుక్తి, ముక్తిప్రదాయిని, అనంత విజయ, శుద్ధా, శరణ్యయు, శివద శివను నమస్కరింతును. ఆకాశబీజము. ఈకారముతోకూడినది. వీతిహోత్రునితోకూడినది, అర్ధేందు (ఁ)తో కూడిన దేవియొక్క బీజమును సర్వార్థసాధకమును(హ్రీం)ఒఏకాక్షరమంత్రమును శుద్ధచేతస్కులైన యతులు, పరమానంద జ్ఞానసముద్రులైనవారు ధ్యానింతురు. వాఙ్మయి, బ్రహ్మ, భూమి ఆపై షష్ఠవక్త్రము, సూర్యుడు, వాముడు, శ్రోత్రము బిందువు సంయత్యష్టము తృతీయము, నారాయణునితోకూడినది, వాయువు, అధరముతోకూడినది విచ్చేయన్నది నవార్ణమంత్రము 'ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే' ఇది మనువు. మహానందము నిచ్చునది.

మం.శ్లో॥హృత్పుండరీక మధ్యస్థాం ప్రాత స్సూర్యసమప్రభామ్, పాశాంకుశధరాగ్ం సౌమ్యాం వరదాభయహస్తకామ్, త్రినేత్రాగ్ం రక్తవసనాం భక్తకామదుఘాం భజే, నామామి త్వా మహం దేవి మహాభయ వినాశినీమ్, మాహాదుర్గప్రశమనీం మహాకారుణ్య రూపిణీమ్, యస్యాః స్వరూపం బ్రహ్మాదయో నజానంతి తస్మా దుచ్యతేఽజ్ఞేయా, యస్యా అంతో నవిద్యతే తస్మా దుచ్యతేఽనంతా, యస్యా గ్రహణం నోపలభ్యతే తస్మా దుచ్యతేఽలక్ష్యా, యస్యా జననం నోపలభ్యతే తస్మాదుచ్యత అజా, ఏకైవ సర్వత్ర వర్తతే తస్మాదుచ్యత ఏకా, ఏకైవ విశ్వరూపిణీ తస్మాదుచ్యతే నైకా, అత ఏ వోచ్యతేఽజ్ఞేయా నన్తా లక్ష్యాచై కాఽనై కేతి, మన్త్రాణాం మాతృకాదేవీ శబ్దానాం జ్ఞానరూపిణీ, జ్ఞానానాం చిన్మయాతీతా శూన్యానాగ్ం శూన్యసాక్షిణీ, యస్యాః పరతరం నాస్తి సైషా దుర్గా ప్రకీర్తితా, దుర్గాత్సంత్రాయతే యస్మా ద్దేవీ దుర్గేతి కథ్యతే, ప్రపద్యే శరణం దేవీం దుం దుర్గే దురితం హర [౫]

తా:- హృదయ పుండరీకమధ్యనున్నది, ప్రాతఃకాల సూర్యునితో సమప్రభకలది,పాశాంకుశముల ధరించినది. సౌమ్య, వరద, అభయహస్తములు కలది. త్రినేత్ర, రక్తవస్త్ర, భక్తులకు, కోరికలనిచ్చునదియైన దేవిని సేవింతును. హే దేవి! నేను నిన్ను నమస్కరింతును. మహాభయవినాశిని. మహాదుర్గ ప్రశమని, మహాకారుణ్యరూపిణి దేవి; ఎవతెయొక్క స్వరూపమును బ్రహ్మాదులెరుగరో, అందుచే అజ్ఞేయయైనది, ఎవరికి అంతములేదో. ఆమె అందుచే అనంతయైనది. ఎవతెయొక్క గ్రహణము (జ్ఞానము) లభించదో-అందుచే ఆమె అలక్ష్య. ఎవతె జననము తెలియబడుట లేదో, అందుచే అజ, ఒక్కతెయే సర్వ ప్రపంచమున ఉన్నందున ఏకయైనది. ఒక్కతెయే విశ్వరూపిణి కనుక నైక, అందుకే అజ్ఞేయ, అనంత, అలక్ష్య, ఏక, అనేక అని చెప్పబడును. మంత్రములకు మాతృకయైన దేవి, శబ్దములకు

జ్ఞానరూపిణి, జ్ఞానములకు చిన్మయాతీత, శూన్యములకు శూన్యసాక్షిణి, ఎవతెకన్న పరతరములేదో, ఆమె దుర్గయని చెప్పబడుచున్నది. దుర్గమమైన కష్టమునుండి రక్షించును కనుక దుర్గయైనది. దుర్గాదేవిని శరణు పొందుచున్నాను. దుందుర్గే! దురితమును హరింపుము.

మం.శ్లో॥ తాం దుర్గాం దుర్గమాం దేవీం దురాచారవిఘాతినీమ్, నమామి భవభీతోఽహగ్ం సంసారార్ణవతారిణీమ్, ఇదమథర్వశీర్షం యోఽధీతే సపంచాథర్వణ శీర్షజపఫల మవాప్నోతి, ఇదమథర్వశీర్షం జ్ఞాత్వా యోఽర్చాగ్ం స్థాపయతి, శతలక్షం ప్రజప్త్వాపి సోఽర్చాసిద్ధిం విందతి, శతమష్టోత్తరం చాస్యాః పురశ్చర్యావిధిః స్మృతః. దశవారం పఠేద్యస్తు సద్యః పాపైః ప్రముచ్యతే, మహాదుర్గాణి తరతి మహాదేవ్యాః ప్రసాదతః, ప్రాతరధీయానో రాత్రికృతం పాపం నాశయతి, సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి, తత్సాయం ప్రాతః ప్రయుంజానః పాపోఽపాపో భవతి, నిశీథే తురీయ సన్ధ్యాయాం జప్త్వా వాక్సిద్ధిర్భవతి, నూతన ప్రతిమాయాం జప్త్వా దేవతాసాన్నిధ్యం భవతి, ప్రాణప్రతిష్ఠాయాం జప్త్వా ప్రాణానాం ప్రతిష్ఠా భవతి, భౌమాశ్విన్యాం మహాదేవీ సన్నిధౌ జప్త్వా మహామృత్యుం తరతి య ఏవం వేదే త్యుపనిషత్ [6] (శ్రీదేవ్యుపనిషత్సమాప్తా)

తా:- దుర్గను, దురాచార విఘాతినియైన దుర్గాదేవిని భవభీతుడనైన నేను సంసారార్ణవతారిణియైన దేవిని నమస్కరించుచున్నాను. ఈ అథర్వ శీర్షము నెవడు పఠించునో, వాడు పంచాథర్వణశీర్ష జపఫలమును పొందును. ఈ అథర్వణ శీర్షమును తెలిసి, ఎవడు అర్చను స్థాపించునో, శతలక్షమును జపించియు, అతడు అర్చాసిద్ధిని పొందును. దీని 108 సార్లు పురశ్చర్యా విధి చెప్పబడినది. ఎవడు పదిసార్లు చదువునో పాపములనుండి సద్యోవిముక్తుడగును. మహాదేవీప్రసాదమున మహా దుర్గములను తరించును, ప్రాతఃకాలము పఠించినచో రాత్రి చేసిన పాపముపోవును సాయంకాలము పఠించిన పగలుచేసిన పాపముపోవును. సాయంకాలము, ప్రాతఃకాలము చదివిన పాపుడు అపాపుడగును. నిశీథమున తురీయ సంధ్యయందు జపించిన వాక్సిద్ధి కలుగును. నూతన ప్రతిమయందు జపించిన. దేవతా సాన్నిధ్యము కల్గును. ప్రాణప్రతిష్ఠ చేసిన ప్రతిమయందు జపించిన ప్రాణములకు ప్రతిష్ఠకలుగును, మంగళవారము, అశ్వినీనక్షత్రమందు మహాదేవి సన్నిధిన జపించిన మహామృత్యువును దాటును. ఎవడిట్లు తెలియునో. ఇది ఉపనిషత్తు. (శ్రీ దేవ్యుపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1066 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A. P.hd; గారు.)

త్రిపురోపనిషత్ - 82

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతిపాఠము / మంత్రము పేజీ 1063 చూడుము)

శ్లో॥ త్రిపురోపనిషద్వేద్యపారమైశ్వర్య వైభవమ్।
అఖండానంద సామ్రాజ్యం రామచంద్రపదం భజే॥

తా:- త్రిపురోపనిషద్వేద్యమైన అపారైశ్వర్యవైభవముకలం, అఖండానందసామ్రాజ్యమైన శ్రీరామచంద్ర పాదములను సేవింతును.

మం. శ్లో॥ ఓమ్. తిస్రః పురస్త్రిపథా విశ్వచర్షణా అత్రా కథా అక్షరాస్సన్నివిష్టాః, అధిష్ఠాయైనా అజరా పురాణీ మహత్తరా మహిమా దేవతానాం, నవ యోని ర్నవచక్రాణి దీధిరే, నవై నయోగా నవయోగిన్యశ్చ, నవానా ఇచ్ఛక్రా అధినాథా స్యోనా నవభద్రా నవముద్రా మహీనాం ఏకా స ఆసీ త్ప్రథమాసాన వాఽసీదాసోన వింశదాసో న త్రింశాత్ [1]

తా:- పురములు మూడు, మూడు మార్గములు, విశ్వము నాక్రమించినవి, ఇక్కడ చెప్పబడు అక్షరములు చేరియున్నవి. దీని నధిష్ఠించి, అజరమైన, పురాతనమయిన, మహత్తరమైన దేవతలయొక్క మహిమయున్నది. నవ యోనులు కలది. (కారణములు) నవచక్రములున్నవి. నవ యోగములు, నవ యోగినులును, నవ చక్రములకు అధి నాథులై, నవభద్రములు నవముద్రలు కలిగి సుఖకరములై లోకములొక్కచేయున్నది. ప్రథమమైనది 19, 29 గా అయినది.

మం.శ్లో॥ చత్వారింశదథ తి స్రమిధా ఉశతీ రివ మాతరో మా విశంతు, ఊర్ధ్వ జ్వలజ్వలనం జ్యోతిరగ్రే తమోఽవై తిరశ్చీన మజరం తద్రజోఽభూత్, ఆనందనం మోదనం జ్యోతి రిందో రేతా ఉవై మండలా మండయంతి, యా స్తిస్రోరేఖా స్సదనాని భూ స్త్రి స్త్రివిష్టపా స్త్రిగుణా స్త్రిప్రకారాః, ఏత త్త్రియం పూరకం పూరకాణాం మ స్త్రీ ప్రథతే మదనో మదన్యా,

మదంతికా మానినీ మంగళా చ సుభగా చ సా సుందరీ సిద్ధిమత్తా, లజ్జా మతి స్తుష్టిరిష్టాచ పుష్టా లక్ష్మీ రుమా లలితా లాలపంతీ, ఇమాం విజ్ఞాయ సుధయా మదంతీ పరిస్రుతా తర్పయంతః స్వ పీఠమ్, నాకస్య పృష్ఠే మహతోవసంతి పరంధామ త్రైపురంచా విశంతి, కామో యోనిః కామకలా వజ్రపాణి ర్గుహాహసా, మాతరిశ్వాభ్ర మింద్రః, పునర్గుహా సకలా మాయయాచ పురూచ్యేషా విశ్వమాతాది విద్యా [౭]

తా:- నలుపైన సమిధలను ధరించుచు, తల్లులు నన్ను ప్రవేశించుగాక. పైకి ప్రజ్వరించు జ్యోతిముండున్నది. పికడి అర్థముగానున్నది. అజరమైన రక్షన్నున్నది. చంద్రునిజ్యోతి ఆనందమిచ్చుచున్నది. మోదమునిచ్చును. ఇవి మండలములను అలంకరించుచున్నవి. ఏ మూడు రేఖలు ముఖ్యముగా ఉన్నవో అవి భూమి, త్రివిష్టపములు, త్రిగుణములు త్రిప్రకారములు, ఈ మూడున్ను పూరకములకు పూరకము మంత్రము కలవాడు మదనుడై మదనునిచే ప్రసిద్ధి నందును. మదంతిక, మానిని, మంగళ, సుభగ, సుందరి, సిద్ధిమత్త, లజ్జ, మతి. తుష్టి, ఇష్ట, పుష్ట, లక్ష్మి. ఉమ, లలిత, లాలపంతి. దీనిని తెలిసిన పండితునిచే మదంతి, స్వపీఠనమును పరిసరించి, తృప్తినందించుచున్నవి. గొప్పదైన నాకము యొక్క పృష్ఠమునసున్నదై పరమపదమైన త్రైపురము ప్రవేశించుచున్నవి. కాముడు, యోని, కామకల వజ్రపాణి. గుహాపు వాయువు, మేఘము. ఇంద్రుడు, సకల గుహుడు. అంతమాయచే ఈ విశ్వమాతయైన ఆదివిద్య ఎక్కువగా చేయుచున్నది.

మం.శ్లో॥ షష్ఠం సప్తమ మథ వహ్నిసారథి మస్యామూలత్రిక మాదేశయంతః, కథ్యం కవిం కల్పకం కామమీశం తుష్టువాంసో అమృతత్వం భజంతే పురం హంత్రిముఖం విశ్వ మాతూ రవే రేకా స్వరమధ్యం తదేషా, బృహత్తిథిర్దశ పఞ్చచ నిత్యా సషోడశికం పుర మధ్యం బిభర్తి, యద్వా మండలాద్వా స్తనబింబ మేకమ్, ముఖంచాధ స్త్రీణి గుహాసదనాని, కామీకలా జ్కామరూపాం చికిత్వా నరోజాయతే కామరూపశ్చకామః పరిస్రుతం ఝష మాజం పలఞ్చభక్తాని యోని స్సుపరిష్కృతాశ్చ నివేదయన్ దేవతాయై మహత్యై స్వాత్మీకృతే సుకృతీ సిద్ధి మేతి [౮]

తా:- షష్ఠమును, సప్తమమును. దీనియొక్క వహ్నిసారథియైన మూలత్రికమును ఆదేశించుచు, చెప్పదగిన కవియైన, కల్పకుడైన కామేశుని స్తుతించుచు అమృతత్వమును పొందుచున్నారు. హం అనునక్షరము విశ్వమాతయొక్క త్రిముఖమైన పురము. ఇది స్వరమధ్యమై రవిదైయున్నది. బృహత్తిథి, దశ, పంచ. షోడశితో కూడినది నిత్యయై పురమధ్యమును భరించుచున్నది. లేదా, మండలాద్యమైన బింబముతో కూడిన ఒక్క ముఖమును, మూడు గుహాసదనములను కామరూపమైన కామకలను తెలిసికొని, నరుడు కామరూపుడు, కాముడునగుచున్నాడు. చేపను, మేకమాంసమును, అన్నములను, సుపరిష్కృతములైన యోనులను గొప్పదైన దేవతకు నివేదించుచు, స్వాత్మగాచేసిన సుకృతి (పుణ్యాత్ముడు) సిద్ధిని పొందుచున్నాడు. (మత్స్య మాంసములను, సుపరిష్కృత యోనులను నివేదనచేయు వామాచారములను, తరువాత కాలములో మహర్షులు బహిష్కరించియున్నారు.)

మం.శ్లో॥సృణ్యేవ సితయా విశ్వచర్షణిః పాశేనైవ ప్రతిబధ్నాత్యనీకాన్, ఇషుభిః పఞ్చభిర్ధనుషా చ విధ్యత్యాదిశక్తి రరుణా విశ్వజన్యా, భగ శ్శక్తిర్భగవాన్ కామ ఈశ ఉభదాతారావిహ సౌభగానామ్, సమప్రధానౌ సమసత్త్వౌ సమోజౌ తయో శ్శక్తి రజరా విశ్వయోనిః, పరిస్స్రుతా హవిషా భావితేన ప్రసంకోచే గళితే వైమనస్కః, శర్వ స్సర్వస్య జగతో విధాతా ధర్తా హర్తా విశ్వరూపత్వమేతి, ఇయం మహోపనిష త్త్రైపుర్యాయామక్షయం పరమోగీర్భిరీట్టే, ఏషర్గ్యజుః పరమేతచ్చ సామాయమథర్వేయ మన్యాచ విద్యా, ఓం హ్రీం ఓం హ్రీ మిత్యుపనిషత్ [4] (త్రిపురోపనిషత్సమాప్తా)

తా:- తెల్లని కిరణముచే వలె, పాశముచేతనే సేనలను ప్రతిబంధించుచున్నాడు. విశ్వజన్యయగు నాది శక్తి అయిదు బాణములచేతను, ధనుస్సుచేతను, కొట్టుచున్నది. శక్తి భగము- కాముడు, ఈశుడు భగవంతుడు. ఈ యిద్దరును సౌభగములకు దాతలు, సమప్రధానులు. సమసత్త్వులు, సమోజస్కులు, వారిద్దరి శక్తి అజరమైనది. విశ్వమునకు కారణమైనది. భావితమైన హవిస్సుచే వ్యాపించి సంకోచము గళితముకాగా విమనస్కుడగును. శర్వుడు సర్వజగత్తునకు స్రష్ట, ధరించువాడు, హరించువాడును, విశ్వరూపత్వమును పొందుచున్నాడు. ఇది త్రైపుర్యా మహోపనిషత్తు. దేని నక్షయముగా వాక్యములతో స్తుతింతురో. ఇది ఋక్కు, యజుస్సు, సామము, అథర్వము, అన్యవిద్యయు నిదే. ఓం హ్రీం ఓం హ్రీం. అని ఉపనిషత్తు. ఇది త్రిపురోపనిషత్ (త్రిపురోపనిషత్తు సమాప్తము.) (ఋగ్వేద శాంతి పాఠము పేజీ 1068 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A: Ph. d: గారు).

కఠరుద్రోపనిషత్ - 83

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ శ్రీకఠోపనిషద్విద్యా వేద్యాపారసుఖాకృతి।
త్రైపదం బ్రహ్మచైతన్యం రామచంద్రపదం భజే॥

తా:- శ్రీ కఠోపనిషద్విద్యావేద్యమైన అపారసుఖాకృతికం, త్రైపదమైన, బ్రహ్మచైతన్యమైన రామచంద్ర పాదములను సేవింతును.

మం. శ్లో॥ ఓమ్. దేవాహవై భగవంత మబ్రువన్నధీహి భగవన్ బ్రహ్మవిద్యామ్, స ప్రజాపతి రబ్రవీత్, సశిఖా న్కేశా నిష్కృష్య విసృజ్య యజ్ఞోపవీతం నిష్కృష్య పుత్రం దృష్ట్వా త్వం బ్రహ్మ త్వం యజ్ఞ స్త్వం వషట్కార స్త్వ మోంకార స్త్వగ్ంస్వాహా త్వగ్ం స్వధా త్వం ధాతా త్వం విధాతా త్వం త్వష్టా త్వం ప్రతిష్ఠాఽసీతి వదేత్ [1]

తా:- దేవతలు భగవంతునడిగిరి. "హే భగవాన్! బ్రహ్మవిద్యను చెప్పుము" అని. ఆ ప్రజాపతి చెప్పెను. శిఖతోసహా కేశములను తీసివేసి, విడిచిపెట్టి జందెమును త్రెంచిపారవైచి, పుత్రునిచూచి, నీవు బ్రహ్మవు, నీవు యజ్ఞమవు. నీవు వషట్కారము, నీవోంకారము, నీవు స్వాహా, స్వధా నీవు. ధాతవు నీవు. విధాతవు నీవు. త్వష్టవు నీవు ప్రతిష్ఠవు నీవు అని పలుకవలెను.

మం.శ్లో॥ అథ పుత్రోవదత్యహం బ్రహ్మాఽహం యజ్ఞోఽహం వషట్కారోఽహ మోంకారోఽహగ్ం స్వాహాఽహగ్ం స్వధాఽహం ధాతాఽహం విధాతాఽహం త్వష్టాఽహం ప్రతిష్ఠాస్మీతి, తాన్యేతాన్యను వ్రజ న్నశ్రు మాపాతయే ద్యదశ్రు పాతయేత్ ప్రజాం విచ్ఛిన్ద్యాత్ ప్రదక్షిణ మావృత్య తచ్చైత చ్చానవేక్షమాణాః ప్రత్యాయంతి స స్వర్గ్యోభవతి, బ్రహ్మచారీ వేదమధీత్య వేదోక్తాచరిత బ్రహ్మచర్యో దారా నాహృత్య పుత్రా నుత్పాద్య తాననురూపాదిభి ర్వితత్యేష్ట్వాచ శక్తితో యజ్ఞై స్సన్న్యసే ద్గురుభి రనుజ్ఞాతశ్చ బాంధవైశ్చ సోఽరణ్యం పరేత్య ద్వాదశరాత్రం పయసాఽగ్నిహోత్రం జుహుయాద్ద్వాదశరాత్రం పయోభక్షస్స్యాత్ ద్వాదశరాత్ర స్యాంతే అగ్నయే వైశ్వానరాయ ప్రజాపతయేచ ప్రాజాపత్యం చరుం వైష్ణవం త్రికపాల మగ్నిగ్ం సగ్ంస్థితాని పూర్వాణి దారుపాత్రా ణ్యగ్నౌ జుహుయా ద్మృణ్మయా న్యప్సు జుహుయా త్తైజసాని గురవే దద్యాత్ [2]

తా:- అప్పుడు పుత్రుడు బదులు పల్కును - నేను బ్రహ్మను, నేను యజ్ఞమును, వషట్కారమును నేనోంకారమును, స్వాహాను నేను, స్వధాను నేను, ధాతను నేను, విధాతను నేను, త్వష్టను నేను, ప్రతిష్ఠను నేను; వీటి ననుసరించి నడచుచు, కన్నీరు విడువరాదు. కన్నీళ్ళను విడిచినచో సంతానమును ఛేదించినట్లే. వారిని చూడకుండా ప్రదక్షిణముగా తిరిగి వెళ్ళవలెను. అతడు స్వర్గార్హుడగును. బ్రహ్మచారిగా వేదము చదివి, వేదోక్తమునాచరించి, బ్రహ్మచర్యవ్రతము పూర్తిచేసి, వనితను పెండ్లాడి, పుత్రులనుకని, వారిని తగినవారితో కలిపి, యథాశక్తి యజ్ఞములుచేసి, గురువులచేతను బంధువులచేతను అనుజ్ఞాతుడై సన్న్యసించవలెను. అతడు అరణ్యమునకేగి, పండ్రెండు రాత్రులు

అగ్నిహోత్రమున హోమముచేయవలెను. ఆ పంద్రెండు రాత్రులు పాలు ఆహారముగా కల్గియుండి, పంద్రెండు రాత్రుల తర్వాత అగ్నికి, వైశ్వానరునికి, ప్రజాపతికి, ప్రాజాపత్యము, వైష్ణవము, త్రికపాలమైన చరువును, అగ్నివి, ఉన్న పూర్వపు దారుపాత్రలను అగ్నియందు హోమము చేయవలెను. మట్టిపాత్రలను నీటిలో వేయవలెను. లోహమయములను గురునకియ్యవలెను.

మం.శ్లో॥ మాత్వం మా మవహాయవరాగాః నాహం త్వామవహాయ వరాగామితి గార్హపత్య దక్షిణాగ్న్యాహవనీయే ష్వరణిదేశా ద్భస్మముష్టిం పిబేదిత్యేకే, సశిఖా న్కేశా న్నిష్కృష్య విసృజ్య యజ్ఞోపవీతం భూస్స్వాహే త్యప్సు జుహుయా దత ఊర్ధ్వమనశన మపాం ప్రవేశ మగ్ని ప్రవేశం వీరాధ్వానం మహా ప్రస్థానం వృద్ధాశ్రమం వా గచ్ఛేత్, పయసా యం ప్రాశ్నీయా త్సోఽస్య సాయగ్ం హోమో యత్ప్రాత స్సోఽయం ప్రాతర్యద్దర్శే తద్దర్శనం యత్పౌర్ణమాస్యే తత్పౌర్ణమాస్యం యద్వసంతే కేశ శ్మశ్రులోమ నఖాని వాపయేత్సోఽస్యాగ్నిష్టోమ స్సన్న్యస్యాగ్నిం న పునరావర్తయేద్య న్మృత్యుర్జాయమావహ మి త్యధ్యాత్మ మంత్రా న్పఠేత్స్వస్తి సర్వజీవేభ్య ఇ త్యుక్త్వాఽత్మానమనన్యం ధ్యాయం స్తదూర్ధ్వబాహు ర్విముక్తిమార్గో భవేదనికేత శ్చరేద్భిక్షాశీ యత్కించి న్నదద్యాల్ల వైకం న ధావయేజ్జంతు సగ్ంరక్షణార్థం వర్ష వర్జమితి, తదపి శ్లోకా భవంతి [౬]

తా:- నీవు నన్ను వదలిపోకుము, నేను నిన్ను వదలిపోను, అని గార్హపత్యదక్షిణాగ్ని ఆహవనీయములందు అరణి ప్రదేశమునుండి పిడికెడు భస్మము తీసికొని త్రాగవలెనని కొందరందురు. శిఖతోసహా కేశములను తీసివేసి విడిచిపెట్టి, జందెమును భూస్స్వాహా అని నీటిలోనికి హోమము చేయవలెను. అటుపైన ఆహారము తీసికొనకుండుట జలప్రవేశముకాని, అగ్ని ప్రవేశముకాని, వీరమార్గముగాని, మహాప్రస్థానముగాని, వృద్ధాశ్రమమునకుగాని వెళ్ళవలెను. పాలుత్రాగుటయే, సాయంహోమము. ప్రాతఃకాలము త్రాగిన ప్రాతర్హోమము. అమావాస్యనాడైన అది దర్శేష్టి' పౌర్ణమాస్యయందైన అది పౌర్ణమాస్యము. వసంతమున కేశ, శ్మశ్రు లోమ నఖములను క్షవరము చేయించుకొనవలెను. అది ఇతనికి అగ్నిష్టోమము. సన్న్యసించిన తర్వాత ఇక అగ్నిని మరల గ్రహింపరాదు. 'యన్మృత్యుర్జాయమావహం' అని ఆధ్యాత్మమంత్రములను పఠింపవలెను. 'అందరు జీవులకు స్వస్తియగుగాక!' అని పలికి ఆత్మను అన్యుడుకాని వానిగా ధ్యానించుచు, చేతులెత్తినవారై విముక్తిమార్గముకలవారై సంచరించవలెను. ఇల్లులేక తిరుగవలెను, భిక్షచే లభ్యమైనది తినవలెను. ఏమియుదానముచేయరాదు. జంతువులనుండి రక్షణకు, వర్షరక్షణకుతప్ప మరేమియు మిగుల్చుకోరాదు. దానికి శ్లోకములున్నవి.

మం.శ్లో॥ కుండికాం చమసం శిక్యం త్రివిష్టపముపానహౌ, శీతోపఘాతినీం కంథాం కౌపీనాచ్ఛాదనం తథా, పవిత్రం స్నానశాటీంచ ఉత్తరాసంగ మేవచ, యజ్ఞోపవీతం వేదాంశ్చ సర్వం తద్వర్జయే ద్యతిః, స్నానం పానం తథా శౌచ మద్భిః పూతాభిరాచరేత్, నదీపులినశాయీ స్యాద్దేవాగారేషు వా స్వపేత్, నాత్యర్థం సుఖదుఃఖాభ్యాం శరీరముపతాపయేత్, స్తూయమానో న తుష్యేత నిందితో న శపేత్పరాన్, బ్రహ్మచర్యేణ సంతిష్ఠే దప్రమాదేన మస్కరీ, దర్శనం స్పర్శనం కేళిః కీర్తనం గుహ్యభాషణమ్, సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియానిర్వృత్తిరేవచ, ఏతన్మైథున మష్టాంగం ప్రవదంతి మనీషిణః, విపరీతం బ్రహ్మచర్య మనుష్ఠేయం ముముక్షుభిః, యజ్జగద్భాసకం భానం నిత్యం భాతి స్వతః స్ఫురత్, సఏవ జగత స్సాక్షీ సర్వాత్మా విమలాకృతిః [4]

తా:- కుండను, పాత్రను, ఉట్టిని, త్రివిష్టపమును, చెప్పులను, చలినికాచు బొంతను, కౌపీనాచ్ఛాదనమును, పవిత్రమును, స్నానశాటిని, పైబట్టను, యజ్ఞోపవీతమును, వేదములను, యతి అన్నిండిని వదలివేయవలెను. స్నానము, పానము పవిత్రమైన నీటితో చేయవలెను. ఇసుకతిప్పలపై పరుండవలెను. దేవాలయములో నిద్రించవలెను. శరీరము మరీ సుఖదుఃఖములచే తపింపజేయరాదు. పొగడినచో సంతోషింపరాదు: నిందించినవారిని తిట్టరాదు. సన్యాసి బ్రహ్మచర్యముతో జాగ్రత్తగానుండవలెను. దర్శనము, స్పర్శనము, కేళి. కీర్తనము, రహస్య సంభాషణము, సంకల్పము, ప్రయత్నము, క్రియా నిర్వర్తనము - అని మైథునము అష్టాంగమని పండితులు చెప్పుదురు. ముముక్షువులచే బ్రహ్మచర్యము విపరీతముగా అనుష్ఠింపదగినది. జగత్తునకుభాసకము - భాసింపజేయునదేదియున్నదో, భానమేదో, నిత్యము ఏది ప్రకాశించుచు స్వతహాగా ప్రకాశించునో, అతడే జగత్తునకు సాక్షి, సర్వాత్మ, విమలాకృతికలవాడు.

మం.శ్లో॥ ప్రతిష్ఠా సర్వభూతానాం ప్రజ్ఞానఘనలక్షణః, న కర్మణా న ప్రజయా నచాన్యేనాపి కేనచిత్, బ్రహ్మ వేదనమాత్రేణ బ్రహ్మాప్నో త్యేవ మానవః, తద్విద్యావిషయం బ్రహ్మ సత్యజ్ఞానసుఖాద్వయమ్, సంసారేచ గుహా వాచ్యే మాయాజ్ఞానాదిసంజ్ఞకే, నిహితం బ్రహ్మ యో వేద పరమే వ్యోమ్ని సంజ్ఞితే, సోఽశ్నుతే సకలాన్కామాన్క్రమేణ ద్విజోత్తమః, ప్రత్యగాత్మాన మజ్ఞాన మాయాశక్తేశ్చ సాక్షిణమ్, జ్ఞాత్వా బ్రహ్మాహమస్మీతి బ్రహ్మైవ భవతి స్వయమ్, బ్రహ్మభూతాత్మన స్తస్మా దేతస్మాచ్ఛక్తిమిశ్రితాత్ అపంచీకృత ఆకాశ సంభూతో రజ్జుసర్పవత్. ఆకాశా ద్వాయుసంజ్ఞస్తు స్పర్శోఽపంచీకృతః పునః, వాయోరగ్ని స్తథాచాగ్నే రాప అద్భ్యో వసుంధరా, తాని భూతాని సూక్ష్మాణి పంచీకృత్యేశ్వర స్తదా, తేభ్య ఏవ విసృష్టం త ద్బ్రహ్మాండాది శివేనహ, బ్రహ్మాండ

న్యోదరే దేవా దానవా యక్షకిన్నరాః, మనుష్యాః పశుపక్ష్యాద్యా స్తత్తత్కర్మాను సారతః[5]

టీ.. ప్రజ్ఞాన ఘనలక్షణుడైన ఆత్మ సర్వభూతములకు ప్రతిష్ఠయైనవాడు కర్మచేకాదు సంతానముచే కాదు ఇతరమైనదేనిచేతనుకాదు బ్రహ్మజ్ఞానము మాత్రముచేతనే మానవుడు బ్రహ్మను పొందును విద్యావిషయమైన బ్రహ్మ సత్య జ్ఞాన సుఖ స్వరూపమైనది అద్వయము మాయా అజ్ఞానాది సంజ్ఞకల సంసారమున అది వాచ్యమై యున్నది. పరమమైన వ్యోమయందు నిహితమైయున్న బ్రహ్మ నెవడెరుగునో, ఆ ద్విజోత్తముడు క్రమముగా సకల కామములను పొందును అజ్ఞాన మాయాశక్తివలన సాక్షిభూతమైన ప్రత్యగాత్మను తెలిసికొని నేనే బ్రహ్మనని తెలిసి, స్వయముగా బ్రహ్మయే అగుచున్నాడు శక్తితోకూడిన ఈ బ్రహ్మభూత ఆత్మనుండి అపంచీకృత ఆకాశము రజ్జు సర్పమువలె పుట్టినది ఆకాశమునుండి వాయువు పంచీకృత స్పర్శ పుట్టినది వాయువునుండి అగ్ని అగ్ని నుండి జలములు, జలముల నుండి పృథివి పుట్టినవి ఈశ్వరుడా సూక్ష్మ భూతములను పంచీకరణముచేసెను. వానినుండియే శివునిచే బ్రహ్మాండము సృజింపబడినది బ్రహ్మాండోదరమున దేవతలు దానవులు యక్షులు కిన్నరులు, మనుష్యులు పశుపక్ష్యాదులు తత్తత్కర్మానుసారముగా జీవులు పుట్టిరి

మం శ్లో అస్థి స్నాయ్వాది రూపోఽయం శరీరం భాతి దేహినామ్, యోఽయ మన్నమయో హ్యాత్మా భాతి సర్వశరీరిణః, తతః ప్రాణమయో హ్యాత్మా విభిన్న శ్చాంతరస్థితః, తతో మనోమయోహ్యాత్మా విభిన్న శ్చాంతర స్థితః, తతో విజ్ఞానఆత్మాతు తతోఽన్యశ్చాంతర స్థితః,ఆనందమయఆత్మాతు తతోఽన్యశ్చాంతర స్థితః,యోఽయ మన్నమయ స్సోఽయం పూర్ణః ప్రాణమయేన తు, మనోమయేన ప్రాణోఽపి తథా పూర్ణః స్వభావతః, తథా మనోమయో హ్యాత్మా పూర్ణో జ్ఞానమయేన తు, ఆనందేన సదా పూర్ణ స్సదాజ్ఞానమయ స్సుఖమ్, తథానందమయ శ్చాపి బ్రహ్మణోఽన్యేన సాక్షిణా, సర్వాంతరేణ పూర్ణశ్చ బ్రహ్మ నాన్యేన కేన చిత్[6]

టీ - అస్థి స్నాయువు మున్నగు రూపముకల దేహాల యీ శరీరములో, (ఆత్మ) ప్రకాశించుచున్నాడు అందరు శరీరధారులకు అన్నమయ ఆత్మ ప్రకాశించుచున్నది దానిలోపల ప్రాణమయమైన ఆత్మ భిన్నమైనది. దానికి లోపల మనోమయ ఆత్మయున్నది దానికన్న వేరైనది ఇంకా లోపల ఉన్నది విజ్ఞానమయ ఆత్మ దానికిన్ని లోపల ఆనంద మయ ఆత్మయున్నది. అన్నమయమైనదున్నదే అది ప్రాణమయముతో పూర్ణమైనది మనోమయముచే ప్రాణమయము పూర్ణమైనది విజ్ఞానమయముతో మనోమయము పూర్ణమైనది. ఆనందమయముతో జ్ఞానమయము ఎప్పుడును సుఖముగా పూర్ణమైయుండును అట్లే బ్రహ్మకన్న వేరైన సాక్షిచే ఆనంద మయమును పూర్ణమైనది సర్వాంతరముతో పూర్ణమైన బ్రహ్మ ఇతరమైన దేనిచేతను పూర్ణముకాదు

మం. శ్లో॥ యదిదం బ్రహ్మపుచ్ఛాఖ్యం సత్యజ్ఞానాద్వయాత్మకమ్, సారమేవ రసం లబ్ధ్వా సాక్షాద్దేహీ సనాతనమ్, సుఖీ భవతి సర్వత్ర అన్యథా సుఖితా కుతః, అసత్యస్మిన్ పరానందే స్వాత్మభూతేఽఖిలాత్మనామ్, కో జీవతి నరో జంతుః కోవా నిత్యం విచేష్టతే, తస్మాత్సర్వాత్మనాచిత్తే భాసమానో హ్యసౌ నరః, ఆనందయతి దుఃఖాఢ్యం జీవాత్మానగ్ం సదాజనః, యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యత్వాది లక్షణే, నిర్భేదం పరమాద్వైతం విందతేచ మహాయతిః, తదేవాభయ మిత్యంతం కల్యాణం పరమామృతమ్, సద్రూపం పరమం బ్రహ్మ త్రివరిచ్ఛేదవర్జితమ్. యదాహ్యేవైష ఏతస్మిన్నల్ప మప్యంతరం నరః, విజానాతి తదా తస్య భయం స్యాన్నాత్ర సంశయః, అస్యైవానందకోశేన స్తంబాంతా విష్ణుపూర్వకాః, భవంతి సుఖినో నిత్యం, తారతమ్య క్రమేణతు [7]

తా:- సత్యాత్మకము, జ్ఞానాత్మకమునై బ్రహ్మపుచ్ఛమన్న దేమన్నదో, ఆ సారమైన రసమును సాక్షాత్తు పొంది, దేహి సర్వత్ర సుఖవంతుడగును. మరొక రీతిగా సుఖిత్వ మెట్లుకల్గును? అఖిలాత్మలకు స్వాత్మభూతమైన ఈ పరానందమే లేనిచో ఏ నరుడు, ఏ ప్రాణి జీవించును? ఎవకు నిత్యము కదలును? కావున ఈ నరుడు చిత్తమున సర్వాత్మనా భాసమానుడై యున్నాడు. దుఃఖపూర్ణమైన జీవాత్మను ఎప్పుడును జనుడు ఆనందింపజేయుచున్నాడు. అదృశ్యత్వాది లక్షణములకల దీనియందెప్పుడైతే మహాయతి, భేదములేని, పరమాద్వైతమును పొందునో, అదే అభయము, కల్యాణము, పరమామృతము. సద్రూపమైన పరబ్రహ్మ త్రిపరిచ్ఛేదరహితమైనది. ఎప్పుడైతే ఈ నరుడు అల్పమైన అంతరమును చూచునో, అప్పుడితనికి భయమే. సంశయములేదు. ఇతని ఆనందకోశముచేత విష్ణుపూర్వకములు స్తంబాంతములునైన జీవులు నిత్యము తారతమ్య క్రమమునుచే సుఖవంతములగుచున్నవి.

మం. శ్లో॥ తత్తత్పదవిరక్తస్య శ్రోత్రియస్య ప్రసాదినః, స్వరూపభూత ఆనందః స్వయం భాతి పరేయథా, నిమిత్తం కించి దాశ్రిత్య ఖలు శబ్దః ప్రవర్తతే, యతోవాచో నివర్తంతే నిమిత్తా నామభావతః, నిర్విశేషే పరానందే కథం శబ్దః ప్రవర్తతే, తస్మాదేత న్మన స్సూక్ష్మం వ్యావృత్తం సర్వగోచరమ్, యస్మాచ్ఛ్రోత్రత్వగక్ష్యాదిఖాదికర్మేంద్రియాణి చ, వ్యావృత్తాని పరం ప్రాప్తుం నసమర్థాని తాని తు, తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనమ్, విదిత్వా స్వాత్మరూపేణ న బిభేతి కుతశ్చన, ఏవం యస్తు విజానాతి స్వగురో రుపదేశతః, నసాధ్యసాధుకర్మభ్యాం పదా న తపతి ప్రభుః, తప్యతాపకరూపేణ విభాత మఖిలం జగత్ [8]

తా:- ఆయా పదవులయందు విరక్తుడైన. రాగములేని, ప్రసాదము. చిత్తనైర్మల్యముకల శ్రోత్రియున కానందము పరాత్మయందువలెనే స్వయముగా భాసించును. శబ్దము కించిన్నిమిత్తము నాశ్రయించి ప్రవర్తించునుకదా. నిమిత్తములు లేనందున, వాక్కునుండి మరలినదై, నిర్విశేషమైన. విశేషములేని, పరానందమందు శబ్దమెట్లు ప్రవర్తించును? సర్వగోచరమైన. సూక్ష్మమైన మనస్సు దాని నుండి వ్యావృత్తము- మరలినది. ఏ కారణమువలన శ్రోత్రము, త్వక్కు, నేత్రములు, ఆకాశము మున్నగునవి, కర్మేంద్రియములును, వ్యావృత్తములైనవో. పరుని.బ్రహ్మను పొందుటకు సమర్థములుకావో, ఆ బ్రహ్మానందము, అద్వంద్వము, నిర్గుణము, సత్యచిద్ఘనమును, స్వాత్మరూపముగా తెలిసికొని, దేనివలనను భయపడడు. ఎవడు తన గురూపదేశము వలన ఇట్లు తెలియునో, అతడు సాధు, అసాధు కర్మలచే, కాలితోకూడా పడడు. తప్య తాపక రూపమున అఖిలజగత్తున్ను ప్రకాశింపజేయబడినది.

మం.శ్లో॥ ప్రత్యగాత్మతయాభాతి జ్ఞానా ద్వేదాంతవాక్యజాత్, శుద్ధమీశ్వరచైతన్యం జీవచైతన్య మేవచ, ప్రమాతాచ ప్రమాణంచ ప్రమేయంచ ఫలం తథా, ఇతి సప్తవిధం ప్రోక్తం భిద్యతే వ్యవహారతః.మాయోపాధి వినిర్ముక్తం శుద్ధమిత్యభిధీయతే,మాయాసంబంధత శ్చేశో జీవోఽవిద్యావశ స్తథా, అంతఃకరణ సంబంధాత్ ప్రమాతే త్యభిధీయతే, తథా తద్వృత్తి సంబంధాత్ ప్రమాణ మితి కథ్యతే, అజ్ఞాతమపి చైతన్యం ప్రమేయమితి కథ్యతే, తథా జ్ఞాతంచ చైతన్యం ఫలమి త్యభిధీయతే, సర్వోపాధి వినిర్ముక్తం స్వాత్మానం భావయే త్సుధీః, ఏవం యోవేద తత్త్వేన బ్రహ్మభూయాయ కల్పతే, సర్వవేదాంతసిద్ధాంత సారం వచ్మి యథార్థతః, స్వయం మృత్వా స్వయం భూత్వా స్వయమేవావశిష్యత ఇత్యు పనిషత్ [9] (కఠరుద్రోపనిషత్సమాప్తా)

తా:- వేదాంతవాక్యమువలన పుట్టిన జ్ఞానమువలన ప్రత్యగాత్మగా భాసించుచున్నది. శుద్ధమైన ఈశ్వర చైతన్యము, జీవచైతన్యము, ప్రమాత, ప్రమాణము, ప్రమేయము, ఫలము- అని వ్యవహారమున ఏడు విధములుగా భేదించుచున్నదని చెప్పబడినది. మాయోపాధిలేనిది శుద్ధమనబడును. మాయాసంబంధమువలన ఈశుడు అవిద్యావశుడై జీవుడగును, అంతఃకరణసంబంధమువలన ప్రమాత అనబడును. తద్వృత్తి సంబంధమువలన ప్రమాణమనబడును. చైతన్యము అజ్ఞాతమైనను ప్రమేయమనబడును. జ్ఞానమైన చైతన్యము ఫలమనబడును. బుద్ధిమంతుడు సర్వోపాధి వినిర్ముక్తమైన స్వాత్మనే భావింపవలెను. ఎవడీరీతిగా తత్త్వముగా నెరుగునో వాడు బ్రహ్మయగుట కర్హుడు. యథార్థముగా సర్వసిద్ధాంతసారమును చెప్పితిని. స్వయముగా మరణించి, స్వయముగావై, స్వయముగా మిగులును. ఇది ఉపనిషత్తు (కఠరుద్రోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 1064 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M.A;Ph,d;గారు.)

భావనోపనిషత్ - 84

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

మం. శ్లో॥ ఓమ్. ఆత్మాన మఖండ మండలాకార మావృత్య సకల బ్రహ్మాండ మండలం స్వప్రకాశం ధ్యాయేత్. శ్రీ గురుః పరమకారణభూతా శక్తిః, తేన నవరంధ్రరూపో దేహః, నవశక్తి రూపగ్ం శ్రీచక్రమ్, వారాహీ పితృరూపా కురుకుళ్ళా భేరుండా దేవతా మాతా, పురుషార్థాస్సాగరాః [1]

తా:- అఖండమండలాకారమగు బ్రహ్మాండమండలమును తన స్వరూపముగా స్వప్రకాశముగా మననము చేసి ధ్యానించవలెను.—సమస్త శక్తి సంపదలకు కారణభూతుడు శ్రీసద్గురుమూర్తి. శ్రీ గురుదేవుల అనుగ్రహముతో నవరంధ్రరూపమగు శరీరము ప్రాప్తించినది. (భగవదనుగ్రహముతో, ఆ దేవి జ్ఞానేంద్రియములనుండి ప్రకాశించు చున్నది.) శ్రీ చక్రము తొమ్మిది శక్తుల రూపములోనున్నది. (శ్రీచక్రము దివ్య గమనశక్తి కలిగియున్నది.) వారాహి పితృరూపములోనున్నది. కురుకుళ్ళా భేరుండా దేవతా మాతృరూపములోనున్నది. (వారాహి అహంకారతత్త్వములోను, కురుకుళ్ళాదేవి జ్ఞానదాత్రిగను ప్రవర్తించుచున్నారు.) మానవప్రయత్నములగు పురుషార్థములు సముద్రములుగానున్నవి. (ధర్మార్థకామమోక్షములు అమృతములు. కేవల పురుషప్రయత్నములు విషపూరితములు.)

మం. శ్లో॥ దేహో నవరత్న ద్వీపః, ఆధారనవక ముద్రాశక్తయః, త్వగాదిసప్తధాతుభిరనేకైస్సం యుక్తాః సంకల్పాః కల్పతరవః, తేజః కల్పకోద్యానమ్, రసనయా భావ్యమానా మధురామ్ల తిక్త కటు కషాయ లవణ రసాః షడృతవః, క్రియాశక్తిః పీఠమ్, కుండలినీ జ్ఞానశక్తిర్గృహమ్, ఇచ్ఛాశక్తిర్మహా త్రిపురసుందరీ, జ్ఞాతా హోతా జ్ఞాన మర్ఘ్యం జ్ఞేయగ్ం హవిః, జ్ఞాతృజ్ఞానజ్ఞేయానామభేద భావనగ్ం శ్రీచక్రపూజనమ్, నియతిసహిత శృంగారాదయో నవరసాః అణిమాదయః, కామక్రోధలోభమోహమదమాత్సర్య పుణ్యపాపమయా బ్రాహ్మ్యాద్యష్టశక్తయః [2]

తా:- ఈ దేహము నవరత్న ద్వీపము. (ఇక్కడ నవరత్నములకు పెక్కు అర్థములను చెప్పియున్నారు.) ఆధారము మున్నగు తొమ్మిది ముద్రలు శక్తి స్వరూపములు. అనేకములుగానున్న త్వగాది సప్త ధాతువులతో కూడియున్న సంకల్పములు కల్పవృక్షములు. తేజస్సు (మనస్సు) కల్పవృక్షములుగల ఉద్యానవనము. జిహ్వేంద్రియముతో అనుభవించబడుచున్న మధురము, ఆమ్లము, తిక్తము కటువు, కాషాయము, లవణము- ఆ ఆరు రుచులను ఆరు ఋతువులు. క్రియాశక్తియే పీఠము. కుండలినీ జ్ఞానశక్తి గృహము. ఇచ్ఛాశక్తియే మహా త్రిపుర సుందరీదేవి. తెలిసికొను జ్ఞాతయే కర్తయగు హోత. అర్ఘ్యమే ఆత్మజ్ఞానము. జ్ఞేయమే హవిస్సు. జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయముల త్రిపుటియొక్క అభేద భావనమే, శ్రీ చక్రపూజనము. నియమసహిత శృంగారాది నవరసములు అణిమాది అష్టసిద్ధులు, కామము క్రోధము లోభము మోహము మదము మాత్సర్యము పుణ్యము పాపము అను బ్రాహ్మి మొదలగు అష్టశక్తులు. అష్టవిధశక్తులు. (ఈ మంత్రములకు భాష్యకారులు అంతరార్థములను బహుళముగా చెప్పియుండిరి.)

మం.శ్లో॥ ఆధారనవకం ముద్రాశక్తయః పృథివ్యప్తేజో వాయ్వాకాశ శ్రోత్ర త్వక్చక్షు ర్జిహ్వా ఘ్రాణ వాక్పాణి పాద పాయూపస్థ మనోవికారా షోడశ శక్తయః, వచనాదానాగమన విసర్గానంద హానోపాదానోపేక్షా బుద్ధయోఽనంగ కుసుమాది శక్తయోఽష్టౌ, అలంబుసా కుహూ విశ్వోదరీ వరుణా హస్తిజిహ్వా యశస్వత్యశ్వినీ గాంధారీ పూషా శంఖినీ సరస్వతీ ఇడా పింగళా సుషుమ్నా చేతి చతుర్దశనాడ్య స్సర్వసంక్షోభిణ్యాది చతుర్దశార దేవతాః, ప్రాణాపాన వ్యానోదాన సమాన నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయా ఇతి దశ వాయవ స్సర్వసిద్ధి ప్రదాది దేవ్యో బహిర్దశారకా దేవతాః [౩]

తా:- తొమ్మిది ఆధారచక్రములు ముద్రాశక్తులు. పంచమహాభూతములగు. పృథివి జలము అగ్ని వాయువు ఆకాశములును; జ్ఞానేంద్రియములగు. శ్రోత్రము త్వక్కు చక్షువు జిహ్వ ఘ్రాణములును; కర్మేంద్రియములగు. వాక్కు పాణి పాదము పాయువు ఉపస్థలును: మనోవికారములును (అంతఃకరణను), ఇవన్నియు షోడశ శక్తులు.— వాక్కు, ఇచ్చుట, గమనము, వదలుట, ఆనందము, హానము, ఉపాదానము, ఉపేక్ష— ఈ ఎనిమిది బుద్ధులు అనంగకుసుమాది శక్తులు. అలంబుస, కుహూ, విశ్వోదరీ, వరుణా, హస్తిజిహ్వ, యశస్వతి, అశ్విని, గాంధారి పూషా, శంఖిని, సరస్వతి, ఇడ, పింగళ, సుషుమ్నా- ఈ 14 నాడులు సర్వసంక్షోభములను కలిగించు సమర్థతగల చతుర్దశారదేవతలు. ప్రాణము అపానము వ్యానము ఉదానము సమానము; నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయములు; ఈ 10 వాయువులు సర్వసిద్ధులను ప్రసాదించు దేవతలు బాహ్యదశారక దేవతలు. (ఈ మంత్రములకుగూడ అంతరార్థములు కలవు.)

చతుర్దశ నాడీ సముదాయము మూలాధార చక్రము నుండి బయలుదేరుచున్నవి. ఈ 14 నాడులు చతుర్దశార దేవతలు. ఈ నాడుల యొక్క వివరములు:—

1. అలంబుసా : ఈ నాడి గుదమునకు పోవుచున్నది.
2. కుహూ : ఈ నాడి మర్మావయవమునకు పోవుచున్నది.
3. విశ్వోదరి : ఈ నాడి అన్నకోశము(కడుపు)నకు పోవుచున్నది.
4. వరుణా : ఈ నాడి శరీరమంతయు వ్యాపించుచున్నది.
5. హస్తిజిహ్వ
6. యశస్వతి } ఈ రెండు నాడులు రెండు కాళ్ళ బొటనవ్రేళ్ళను చేరుచున్నవి.
7. అశ్విని
8. శంఖిని } ఈ రెండు నాడులు రెండు చెవులను చేరుచున్నవి.
9. గాంధారి
10. పూషా } ఈ రెండు నాడులు రెండు నేత్రములను చేరుచున్నవి.
11. సరస్వతి : ఈ నాడి రసనేంద్రియమును (నాలుకను) చేరుచున్నది.
12. ఇడ
13. పింగళ } ఇడానాడి ఎడమ ముక్కులోను, పింగళానాడి కుడి ముక్కులోను చేరుచున్నవి.
14. సుషుమ్న : ఈ నాడి బ్రహ్మరంధ్రమును (సహస్రారమును) చేరుచున్నది.

(పైన తెలిపిన నాడులన్నియు మూలాధారము నుండియే పైకి పోవుచున్నవి.)

మం.శ్లో॥ ఏతద్వాయుదశక సంసర్గకోపాధిభేదేన రేచక పూరక శోషక దాహక ప్లావకామృత మితి ప్రాణముఖ్యత్వేన పంచవిధో జాఠరాగ్నిర్భవతి. క్షారకోద్గారకః క్షోభకో మోహకో జృంభక ఇత్యపాలన ముఖ్యత్వేన పంచవిధోఽస్తి. తేన మనుష్యాణాం మోహకో దాహకో భక్ష్యభోజ్య లేహ్యచోష్య పేయాత్మకం చతుర్విధమన్నం పాచయత్యేతా దశ వహ్నికలా స్సర్వాజ్ఞత్వా ద్యంతర్దశార దేవతాః, శీతోష్ణ సుఖదుఃఖేచ్ఛా సత్వరజస్తమోగుణా, వశిన్యాది శక్త యోఽష్టౌ [1]

తా:- ఆ దశవిధవాయువులు ఉపాధి భేదముతో, రేచక పూరక శోషక దాహక ప్లావకామృతములుగా నగుచున్నవి. ఆ వాయువులే ప్రాణముఖ్యత్వమువలన, అయిదు విధములైన జఠరాగ్నులుగా నగుచున్నవి. అవియే క్షారక ఉద్గారక క్షోభక మోహక జృంభకములను జాఠరాగ్నులు. అపాలన ముఖ్యత్వముతో కూడ పంచవిధములుగా నయినవని చెప్పబడుచున్నవి. మనుష్యులయొక్క మోహకదాహక చర్యలవలన, భక్ష్య భోజ్య లేహ్య చోష్య పేయాత్మక మగు చతుర్విధాన్నము పచనమగుచున్నది. ఈ రీతిగా దశవిధములుగానున్న అగ్నులకు,సర్వశక్తిరూపిణులగు పదిమంది అంతర్దశారదేవతలు కలరు. శీతోష్ణములు, సుఖదుఃఖములు, ఇచ్ఛ, సత్త్వరజస్తమోగుణములు— ఈ లక్షణములకు వశిన్యాది (అధిష్ఠానదేవతలు) శక్తులు 8 మంది దేవతలు కలరు. (ఈ మంత్రములకుగూడ అంతరార్థములున్నవి.)

మం.శ్లో॥ శబ్దస్పర్శరూపరసగంధాః పంచతన్మాత్రాః, పంచపుష్పబాణాః, మన ఇక్షుధనుః, వశ్యోబాణో రాగః పాశో ద్వేషోఽంకుశః, అవ్యక్త మహత్తత్వాహంకారాః, కామేశ్వరీ వజ్రేశ్వరీ భగమాలిన్యోఽంతః త్రికోణాగ్రగా దేవతాః, పంచదశ తిథిరూపేణ కాలస్య పరిణామావలోకన పంచదశనిత్యా శ్రద్ధానురూపా ధీర్దేవతా, తయోః కామేశ్వరీ సదానంద ఘనా పూర్ణా స్వాత్మైక్యరూపా దేవతా లలితా [5]

తా:- శబ్ద స్పర్శ రూప రస గంధములగు అయిదు తన్మాత్రలు, అయిదు పుష్పబాణములు. మనస్సు ఇక్షుదండమైన ధనుస్సు. వశీకరణము బాణము. అనురాగమే పాశము, (అల్లెత్రాడు). ద్వేషమే అంకుశము. అవ్యక్త మహత్తత్వాహంకారములే లోపలనున్న దేవతలు. అనగా కామేశ్వరి. వజ్రేశ్వరీ, భగమాలిని, అను నామములుగల త్రికోణాగ్ర దేవతలు.—పంచదశ తిథులరూపముతో, పరిణామావలోకనము చేయుచున్నదియు, పంచదశ నిత్యయు, శ్రద్ధానురూపయునగు ధీదేవత (అనుగ్రహించుచున్నది.) ఆ దేవతలలో కామేశ్వరి, సదానంద ఘని, పూర్ణ, స్వాత్మైక్యరూప అను నామములుగల లలితాదేవి (పరాదేవతగా విరాజిల్లుచున్నది.)

మం.శ్లో॥ సలిలమితి సౌహిత్యకరణగ్ం సత్వమ్,కర్తవ్యమకర్తవ్యమితి భావనాయుక్త ఉపచారః, అస్తినాస్తీతి కర్తవ్యతా అనూపచారః బాహ్యాంతఃకరణానాం రూపగ్రహణయోగ్యతా స్త్వీత్యావాహనమ్, రక్తశుక్ల పదై కీకరణం పాద్యమ్, ఉజ్వలదామోదానందాసనమ్, దాన మర్ఘ్యమ్, స్వచ్ఛం స్వతస్సిద్ధమిత్యాచమనీయమ్, చిచ్చంద్రమయీ సర్వాంగస్రవణగ్ం

స్నానమ్, చిదగ్ని స్వరూపపరమానంద శక్తిస్ఫురణం వస్త్రమ్, ప్రత్యేకగ్ం సప్తవింశతిధా భిన్నత్వేనేచ్ఛా జ్ఞాన క్రియాత్మక బ్రహ్మగ్రంథి మద్రసతంతు బ్రహ్మనాడీ బ్రహ్మ సూత్రమ్, స్వవ్యతిరిక్త వస్తుసంగరహితమరణం విభూషణమ్, సత్సంగపరిపూరితాను స్మరణం గంధః, సచ్ఛంఖ (పరిపూరణానుస్మరణమితిపాఠాంతరమ్) సమస్తవిషయాణాం మనసః స్థైర్యేణానుసంధానం కుసుమమ్ [6]

తా:- సలిలమే సౌహిత్యకరణమగు సత్త్వగుణము. కర్తవ్యాకర్తవ్యములే భావనాయుక్తమగు ఉపచారము. అస్తి నాస్తి అని తెలిసికొను కర్తవ్యము అనూపచారము. బాహ్యాంతః కరణములయొక్క రూపగ్రహణ సామర్థ్యము ఆవాహనము. రక్త శుక్ల పదములయొక్క యేకీకరణము పాద్యము. ఉజ్జ్వలమైన ఆమోదానందము ఆసనము. దానము అర్ఘ్యము. స్వతస్సిద్ధమైన స్వచ్ఛము ఆచమనీయము. చిత్ చంద్రమయముగా సర్వావయవస్రవణము స్నానము.— చిదగ్నిస్వరూపమగు పరమానంద శక్తి స్ఫురణమే వస్త్రము. ప్రత్యేకముగా 27 తత్త్వములుగలదియు, భిన్నత్వముతో ఇచ్ఛా జ్ఞానక్రియాత్మకమగు బ్రహ్మగ్రంధియొక్క తంతువులతో నిండియున్నదియునగు బ్రహ్మనాడియే బ్రహ్మ సూత్రము. వీకంటె వేరుగానున్న వస్తువులతో సంగములేని మరణమే విభూషణము. సత్సంగ పరిపూతమగు అను స్మరణమే గంధము. సచ్ఛంఖమును పూరించుట, సమస్త విషయములతో మనోధైర్యమును అనుసంధానము చేయుట పుష్పమగును. (ఈ మంత్రములతోగూడ అంతరార్థములు బహుళముగా కలవు.)

మం.శ్లో॥ తేషా మేవ సర్వదా స్వీకరణం ధూపః, పవనావచ్ఛిన్నోర్ధ్వజ్వలన సచ్చిదుల్కాకాశ దేహో దీపః, సమస్త యాతాయాతవర్జ్యం నైవేద్యమ్, అవస్థాత్రయైకీకరణం తాంబూలమ్, మూలాధారా దాబ్రహ్మరంధ్రపర్యంతం బ్రహ్మరంధ్రా దామూలాధారపర్యంతం గతాగత రూపేణ ప్రాదక్షిణ్యమ్, తురీయావస్థా నమస్కారః, దేహశూన్యప్రమాతృతా నిమజ్జనం బలిహరణమ్, సత్య మస్తి కర్తవ్య మకర్తవ్యమౌదాసీన్య నిత్యాత్మవిలాపనగ్ం హోమః, స్వయం తత్పాదుకానిమజ్జనం పరిపూర్ణధ్యానమ్, ఏవం ముహూర్తత్రయం భావనయా యుక్తో భవతి, తస్యదేవతాత్మైక్యసిద్ధిః, చింతితకార్యాణ్యయత్నేన సిధ్యంతి, స ఏవ శివ యోగీతి కథ్యతే కాది హాది మతోక్తేన భావనా ప్రతిపాదితా జీవన్ముక్తో భవతి యఏవంవేద ఇత్యుపనిషత్ [7] (భావనోపనిషత్సమాప్తా)

తా:- (శుద్ధ) మనస్సును సర్వదా స్వీకరించుటే ధూపమగును. ఉచ్ఛ్వాస నిశ్వాసంతో ఊర్ధ్వముగా జ్వలింపబడిన జ్యోతిర్మయాకాశముతో నిండిన దేహమే దీపము. సమస్త పరిశుద్ధమైన చెడిపోని వస్తువే నైవేద్యము,

8 అవస్థలను ఏకముగాచేయుటయే తాంబూలము. మూలాధారమునుండి బ్రహ్మరంధ్రమువరకును, బ్రహ్మరంధ్రమునుండి మూలాధారమువరకును పర్యటించుటయే ప్రదక్షిణమగును. తురీయావస్థయే నమస్కారము. దేహమును శూన్యముగా భావించి శూన్యత్వములో నిమజ్జనమగుటయే బలిహరణము. సమస్త సంకల్పములను కర్తవ్యాకర్తవ్యములను ఆత్మలో సన్యసించి, ఉదాసీన భావమును వహించుటయే హోమము. స్వయముగా ఆ దేవియొక్క పాదుకలను నిమజ్జనము చేయుటయే పరిపూర్ణ ధ్యానము. ఈ విధముగా మహారాత్రత్రయము భావనాయుక్తుడగుచున్నాడు అట్టి సాధకునకు దేవతాత్మైక్యసిద్ధి కలుగును; భావించిన కార్యములన్నియు అప్రయత్నముగా సిద్ధించును. అట్టి సాధకుడే శివయోగియని చెప్పబడును. (తంత్రశాస్త్రములోని) కాదిమత సిద్ధాంతము ప్రకారము, హాదిమతసిద్ధాంతము ప్రకారము ఎవడీ యుపనిషత్తును తెలిసికొనునో, అతడు జీవన్ముక్తుడగుచున్నాడు. ఇది ఉపనిషత్తు. (భావనోపనిషత్తు సమాప్తము.) (అథర్వణవేద శాంతిపాఠము పేజీ 1065 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.— గట్టి సత్యనారాయణగుప్త.)

రుద్రహృదయోపనిషత్ - 85

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ య ద్బ్రహ్మరుద్రహృదయ మహావిద్యా ప్రకాశితమ్।
త ద్బ్రహ్మమాత్రావస్థాన పదవీ మధునా భజే॥

తా:- ఏది బ్రహ్మరుద్ర హృదయ మహావిద్యా ప్రకాశితమో, ఆ బ్రహ్మమాత్రావస్థాన పదవిని నేను సేవింతును.

మం. శ్లో॥ ఓం. హృదయంకుండలీ భస్మరుద్రాక్షగణదర్శనమ్, తారసారం మహావాక్యం పంచబ్రహ్మాగ్నిహోత్రకమ్. ప్రణమ్యశిరసా పాదౌ శుకోవ్యాస మువాచ హ, కో దేవ స్సర్వవేదేషు కస్మిన్ దేవాశ్చ సర్వశః. కస్య శుశ్రూషణా న్నిత్యం ప్రీతా దేవా భవంతిమే, తస్య తద్వచనగ్ం శ్రుత్వా ప్రత్యువాచ పితా శుకమ్[1]

తా:- కుండలీ భస్మరుద్రాక్షగణ దర్శనము, హృదయము, తారసారము, పంచబ్రహ్మాగ్ని హోత్రకమువైన మహావాక్యమును శుకమహర్షి వ్యాసమహర్షియొక్క పాదములకు శిరసా నమస్కరించి, అడిగెను- "సర్వవేదములందును

దేవుడెవరు? ఎవనియందు దేవతలందరును నిత్యము ఉందురు? ఎవని శుశ్రూషచేసినందున దేవతలందరును నిత్యము ప్రీతిని పొందుదురు?" అని. అతని ఆ మాటను విని తండ్రియైన వ్యాసమహర్షి శుకుని గూర్చి యిట్లు పలికెను.

మం.శ్లో॥సర్వదేవాత్మకో రుద్ర స్సర్వే దేవా శ్శివాత్మకాః, రుద్రస్య దక్షిణే పార్శ్వే రవిః బ్రహ్మ త్రయోఽగ్నయః, వామపార్శ్వే ఉమా దేవీ విష్ణు స్సోమోఽపి తే త్రయః, యా ఉమా సా స్వయం విష్ణు ర్యో విష్ణు స్సహి చంద్రమాః, యే నమస్యంతి గోవిందం తే నమస్యంతి శఙ్కరమ్, యేఽర్చయంతి హరిం భక్త్యా తేఽర్చయంతి వృషధ్వజమ్, యే ద్విషంతి విరూపాక్షం తే ద్విషంతి జనార్దనమ్, యేరుద్రం నాభిజానంతి తే నజానంతి కేశవమ్, రుద్రాత్ ప్రవర్తతే బీజం బీజయోని ర్జనార్దనః, యో రుద్ర స్సః స్వయం బ్రహ్మ యో బ్రహ్మ స హుతాశనః, బ్రహ్మవిష్ణుమయో రుద్ర అగ్నీ షోమాత్మకం జగత్, పుల్లిఙ్గగ్ం సర్వమీశానం స్త్రీలిఙ్గం భగవ త్యుమా, ఉమా రుద్రాత్మికా స్సర్వాః ప్రజాః స్థావర జంగమాః, వ్యక్తగ్ం సర్వ ముమారూప మవ్యక్తంతు మహేశ్వరః [2]

తా:- సర్వదేవాత్మకుడు రుద్రుడు. దేవతలందరును శివాత్మకులు. రుద్రుని దక్షిణ పార్శ్వమున రవి, బ్రహ్మ, మూడు అగ్నులు (దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయమును). ఎడమవైపున ఉమాదేవి, విష్ణువు, సోముడు, ఆ ముగ్గురును: ఉమాదేవి స్వయముగా విష్ణువే. విష్ణువు చంద్రుడే. ఎవరు విష్ణువును నమస్కరింతురో వారు శంకరుని నమస్కరించినట్లే. ఎవరు హరిని భక్తితో అర్చింతురో, వారు శివుని పూజించినట్లే. ఎవరు శివుని ద్వేషింతురో, వారు విష్ణువును ద్వేషించినట్లే. ఎవరు రుద్రుని బాగుగా ఎరుగరో, వారు కేశవునిన్ని ఎరుగరు. రుద్రునినుండి బీజము ప్రవర్తించును. ఆ బీజమునకు కారణము జనార్దనుడు. రుద్రుడు స్వయముగా బ్రహ్మయే, బ్రహ్మ అగ్నియే, బ్రహ్మ విష్ణుమయుడు రుద్రుడు. జగత్తు అగ్ని హోమాత్మకము. పుంలింగమైన సర్వము ఈశ్వర స్వరూపమైనచో, స్త్రీలింగమైన సర్వము ఉమాస్వరూపము. సర్వప్రజలు, స్థావరజంగములు, అన్నియు ఉమారుద్రాత్మకములే. వ్యక్తరూపము ఉమయైన, అవ్యక్తరూపము మహేశ్వరుడు.

మం.శ్లో॥ఉమాశఙ్కరయో ర్యోగ స్సయోగో విష్ణు రుచ్యతే, యస్తుతస్మై నమస్కారం కుర్యా ద్భక్తిసమన్వితః, ఆత్మానం పరమాత్మాన మంతరాత్మానమేవచ, జ్ఞాత్వా త్రివిధమాత్మానం పరమాత్మాన మాశ్రయేత్, అంతరాత్మా భవే ద్బ్రహ్మ పరమాత్మా మహేశ్వరః, సర్వేషా మేవ భూతానాం విష్ణు రాత్మా సనాతనః, అస్య త్రైలోక్యవృక్షస్య భూమౌ విటపశాఖినః, అగ్రం మధ్యం తథా మూలం విష్ణు బ్రహ్మమహేశ్వరాః, కార్యం విష్ణుః క్రియా బ్రహ్మ కారణంతు మహేశ్వరః, ప్రయోజనార్థం రుద్రేణ మూర్తిరేకా త్రిధా స్థితా, ధర్మో రుద్రో

జగద్విష్ణు స్సర్వజ్ఞానం పితామహః, శ్రీరుద్రరుద్రరుద్రేతి యస్తం బ్రూయాద్విచక్షణః, కీర్తనా త్సర్వదేవస్య సర్వపాపైః ప్రముచ్యతే, రుద్రో నర ఉమా నారీ తస్మై తస్యై నమో నమః, రుద్రో బ్రహ్మ ఉమా వాణీ తస్మై తస్యై నమో నమః, రుద్రో విష్ణు రుమా లక్ష్మీ స్తస్మైతస్యై నమో నమః, రుద్ర స్సూర్య ఉమా ఛాయా తస్మై తస్యై నమోనమః రుద్ర స్సోమ ఉమా తారా తస్మై తస్యై నమోనమః [3]

తా:_ ఉమాశంకరయోగము విష్ణువనబడును. ఎవడాతనికి భక్తిసమన్వితుడై నమస్కారము చేయునో? ఆత్మ, పరమాత్మ, అంతరాత్మ అని ఆత్మ మూడు విధములని తెలిసికొని, పరమాత్మ నాశ్రయింపవలెను. అంతరాత్మ బ్రహ్మ, పరమాత్మ మహేశ్వరుడు, అన్ని ప్రాణులకును ఆత్మసనాతనుడగు విష్ణువు. భూమిపై కొమ్మలున్న త్రైలోక్య వృక్షమునకు అగ్రము విష్ణువు, మధ్యము బ్రహ్మ, మూలము మహేశ్వరుడును. కార్యము విష్ణువు, క్రియ బ్రహ్మ, కారణము మహేశ్వరుడును. ప్రయోజనమునకై ఒకే మూర్తి రుద్రునిచే మూడుగా ఉంచబడినది, ధర్మము రుద్రుడు, జగత్తు విష్ణువు, సర్వజ్ఞానము బ్రహ్మ. శ్రీరుద్ర రుద్ర రుద్ర అని ఏ పండితుడైతే ఆ రుద్రుని ఉచ్చరించునో, వాడు ఆ సర్వదేవుని కీర్తించుటవలన సర్వపాప విముక్తుడగును. రుద్రుడు నరుడు, ఉమ నారి- అతనికి, ఆమెకును నమస్కారము. రుద్రుడు బ్రహ్మ, ఉమవాణి- వారిద్దరికి నమస్కారము. విష్ణువు రుద్రుడు, లక్ష్మిఉమ ఆమెకు, అతనికి నమస్కారము. రుద్రుడు సూర్యుడు, ఛాయఉమ- వారిద్దరికి నమస్కారము. సోముడు రుద్రుడు, నక్షత్రములు ఉమ- వారికి నమస్కారము.

మం.శ్లో॥రుద్రో దివా ఉమా రాత్రి స్తస్మై తస్యై నమోనమః, రుద్రో యజ్ఞ ఉమా వేది స్తస్మై తస్యై నమోనమః, రుద్రో వహ్ని రుమా స్వాహా తస్మై తస్యై నమోనమః, రుద్రో వేద ఉమా శాస్త్రం తస్మై తస్యై నమోనమః, రుద్రో వృక్ష ఉమావల్లి తస్మై తస్యై నమోనమః రుద్రో గంధ ఉమాపుష్పం తస్మై తస్యై నమోనమః, రుద్రోఽర్థ అక్షర స్సోమా తస్మై తస్యై నమోనమః, రుద్రోలింగ ముమాపీఠం తస్మై తస్యై నమోనమః, సర్వదేవాత్మకగ్ం రుద్రం నమస్కుర్యాత్ పృథక్ పృథక్, ఏభిర్మంత్రపదై రేవ నమస్యామీశ పార్వతి, యత్ర తత్రభవేత్సార్థ మిమం మంత్ర ముదీరయేత్, బ్రహ్మహా జలమధ్యేతు సర్వపాపైః ప్రముచ్యతే, సర్వాధిష్ఠాన మద్వంద్వం పరబ్రహ్మసనాతనమ్, సచ్చిదానందరూపం తద వాఙ్మానసగోచరమ్, తస్మి న్సువిదితే సర్వం విజ్ఞాతగ్ం స్యా దిదగ్ం శుక, తదాత్మకత్వా త్సర్వస్య తస్మాద్భిన్నం నహి క్వచిత్, ద్వేవిద్యే వేదితవ్యేహి పరా చైవా పరాచతే, తత్రాపరాతు విద్యైషా ఋగ్వేదో యజు రేవచ, సామవేద స్తథాఽథర్వవేద శ్శిక్షా మునీశ్వర [4]

తా:- దివాస్వరూపము రుద్రుడు, రాత్రి, ఉమ - ఇద్దరికి నమస్కారము, రుద్రుడు యజ్ఞము, ఉమవేది-ఆమెకు ఆయనకు నమోనమః. రుద్రుడువహ్ని, ఉమ స్వాహాదేవి—వారికి నమస్సులు. రుద్రుడు వేదము, ఉమశాస్త్రము —వారికి నమస్సులు. రుద్రుడు వృక్షము, ఉమ తీగ - వారికి నమస్కారము. రుద్రుడు గంధము, ఉమ పుష్పము - వారిద్దరికి నమస్సులు. రుద్రుడు అర్థము, అక్షరము ఉమ—వారికి నమస్కారము. రుద్రుడు లింగము, ఉమ పీఠము - వారికి నమస్సులు. సర్వదేవాత్మకమైన రుద్రుని వేర్వేరుగా నమస్కరించవలెను. ఈ మంత్రపదములచేతనే ఈశ్వర పార్వతులను నమస్కరింతును. ఎక్కడ సార్థముండునో అక్కడ ఈ మంత్రము చెప్పవలెను. జలమధ్యమున చెప్పిన బ్రహ్మహత్య చేసినవాని సర్వపాపములు పోవును. సర్వాధిష్ఠానము, అద్వంద్వము. సనాతనమైన పరబ్రహ్మము సచ్చిదానందరూపము. సత్; చిత్- ఆనందములరూపము, అవాఙ్మానసగోచరము. అది - బ్రహ్మము బాగుగా తెలిసిన సర్వమును విజ్ఞాతమగును. ఏలా! సర్వమును తదాత్మకమగుటవలన, దానికి భిన్నమైనదేదియును ఎక్కడనులేదు- పరా, అపరా విద్యలు రెండును తెలియదగినవి. అందులో పరావిద్య ఇది. ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము అథర్వ వేదము మునీశ్వరా! ॥౫ (మరియు)—

మం.శ్లో॥ కల్పో వ్యాకరణం చైవ నిరుక్తం ఛంద ఏవచ, జ్యోతిషం చ తథానాత్మ విషయా అపిబుద్ధయః, అథైషా పరమా విద్యా యయాత్మా పరమాక్షరమ్, యత్తదద్రేశ్యమగ్రాహ్య మగోత్రగ్ం రూపవర్జితమ్, అచక్షుః శ్రోత్ర మత్యర్థం తదపాణిపదం తథా, నిత్యం విభుగ్ం సర్వగతగ్ం సుసూక్ష్మంచ తదవ్యయమ్, తద్భూతయోనిం పశ్యంతి ధీరా ఆత్మాన మాత్మని, య స్సర్వజ్ఞ స్సర్వవిద్యో యస్య జ్ఞానమయం తపః, తస్మా దత్ర సరూపేణ జాయతే జగదావళిః, సత్యవద్భాతి తత్సర్వగ్ం రజ్జుసర్పవదాస్థితమ్, తదేతదక్షరగ్ం సత్యం తద్విజ్ఞాయ విముచ్యతే జ్ఞానా దేవహి సగ్ంసార వినాశో నైవ కర్మణా, శ్రోత్రియం బ్రహ్మనిష్ఠగ్ం స్వగురుం గచ్ఛేద్యథావిధి, గురుస్తస్మై పరాం విద్యాం దద్యాద్బ్రహ్మాత్మ బోధినీమ్ [౬]

తా:- కల్పము, వ్యాకరణము, నిరుక్తము, ఛందస్సు, జ్యోతిషము, అట్లే అనాత్మ విషయములైన బుద్ధులు. ఇదంతయు అపరావిద్య. దేనిచే పరమును అక్షరమునైన ఆత్మ తెలియబడునో అది పరమ విద్య. ఆ బ్రహ్మము అద్రేశ్యము, అగ్రాహ్యము, అగోత్రము, రూపహీనము, అచక్షుశ్శ్రోత్రము. పొత్తుగా పాణిపాదములులేనిది, నిత్యము విభువు. సర్వగతము, సుసూక్ష్మము, అవ్యయము, ధీరులు - పండితులు భూతకారణమైన ఆ ఆత్మను ఆత్మయందు చూచెదరు. ఎవడు సర్వజ్ఞుడో, సర్వవిద్యుడో, ఎవని తపస్సు జ్ఞానమయమో, అతనినుండి ఈ జగత్తు రూపవత్తుగా పుట్టుచున్నది. సత్యమువలె భాసించుచు, రజ్జుసర్పమువలెనున్నది. అక్షరము, సత్యమునైన దీనిని తెలిసి ముక్తుడగును. సంసారవినాశము జ్ఞానముచేతనే అగును కాని కర్మచేగాదు. శ్రోత్రియుడు బ్రహ్మనిష్ఠుడునైన గురువును యథావిధిగా చేరవలెను. గురువు బ్రహ్మాత్మబోధినియగు విద్య నాతనికియ్యవలెను.

మం.శ్లో॥ గుహాయాం నిహితగ్ం సాక్షా దక్షరం వేద చే న్నరః, ఛిత్వాఽవిద్యా మహాగ్రన్థిగ్ం శివం గచ్ఛే త్సనాతనమ్, తదేత దమృతగ్ం సత్యం తద్బోద్ధవ్యం ముముక్షుభిః ధనుస్తారగ్ం శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే, అప్రమత్తేన వేద్ధవ్యగ్ం శరవ త్తన్మయో భవేత్, లక్ష్యగ్ం సర్వగతం చైవ శర స్సర్వగతో ముఖః, వేద్ధా సర్వగతశ్చైవ శివలక్ష్యం నసగ్ంశయః న తత్ర చంద్రార్కవపుః ప్రకాశతే నవాంతి వాతా స్సకలా దేవతాశ్చ, సఏష దేవః కృతభావభూతః స్వయం విశుద్ధో విరజః ప్రకాశతే. ద్వౌసువర్ణౌ శరీరేఽస్మిన్ జీవేశాఖ్యౌ సహ స్థితౌ, తయోర్జీవః ఫలం భుంక్తే కర్మణో న మహేశ్వరః, కేవలగ్ం సాక్షిరూపేణ వినా భోగం మహేశ్వరః, ప్రకాశతే స్వయంభేదః కల్పితోమాయయా తయోః, ఘటాకాశ మఠాకాశౌ యథాకాశప్రభేదతః కల్పితౌ పరమౌ జీవ శివరూపేణ కల్పితౌ, తత్త్వతశ్చ శివస్సాక్షా చ్చిజ్జీవశ్చ స్వత స్సదా, చిచ్చిదాకారతోభిన్నా నభిన్నా చిత్త్వహానితః చితిశ్చే న్నచిదాకారా భిద్యతే జడరూపతః, భిద్యతే చేజ్జడో భేద శ్చిదేకా సర్వదా ఖలు [6]

తా.. గుహా నిహితుడైన సాక్షాత్తుగా అక్షరుడైన బ్రహ్మను అవిద్యా మహా గ్రంథిని ఛేదించి ఎవడు తెలిసికొనునో, వాడు సనాతనుడైన శివుని పొందును అమృతము సత్యమునైన ఇది ముముక్షువులంచే తెలియదగినది తారము (చూపు)ధనుస్సు ఆత్మ శరము బ్రహ్మలక్ష్యము అనబడును అప్రమత్తుడై కొట్టవలెను బాణమువలె వేయవలెను తన్మయుడగును లక్ష్యము సర్వగతము. శరము సర్వగతోముఖము కొట్టువాడును సర్వగతుడే లక్ష్యమునట్టిదే సంశయములేదు అక్కడ చంద్రసూర్యులు ప్రకాశించరు వాయువులు వీచవు సకలదేవతలు నేమియును చేయరు ఆ యీ దేవుడు భావభూతుడు. స్వయముగా విశుద్ధుడు విరజస్కుడు ప్రకాశించును సుపర్ణులైన జీవుడు ఈశుడు అనునిద్దరీ శరీరమున కలిసి యున్నారు వారిలో జీవుడు కర్మయొక్క ఫలమనుభవించును మహేశ్వరుడనుభవింపడు వారికి భేదము మాయచే కల్పించబడి ప్రకాశించుచున్నది ఘటాకాశ మఠాకాశములు ఎట్లు ఆకాశభేదమువలన కల్పించబడినవో, పరములైన జీవ శివులకిట్లే కల్పించబడినవి తత్వమునకు శివుడు సాక్షాత్తు చిజ్జీవుడే. చిత్తు చిదాకారము నుండి భిన్నమైనది చిత్త్వహాని వలన భేదములేదు చిదాకారచిత్తు జడరూపముకన్న వేరుకానిచో జడముభేదించినను ఒక్క చిత్తే కదా సర్వదా ఉండునది

మం.శ్లో॥ తర్కతశ్చ ప్రమాణాచ్చ చిదేకత్వ వ్యవస్థితేః, చిదేకత్వపరిజ్ఞానే నశోచతి నముహ్యతి, అద్వైతం పరమానందగ్ం శివం యాతితు కేవలమ్, అధిష్ఠానగ్ం సమస్తస్య జగత స్సత్యచిద్ఘనమ్, అహమస్మీతి నిశ్చిత్య వీతశోకో భవేన్మునిః, స్వశరీరే స్వయంజ్యోతిః స్వరూపగ్ం సర్వసాక్షిణమ్, క్షీణదోషాః ప్రపశ్యంతి నేతరే మాయయా వృతాః, ఏవగ్ం

రూపపరిజ్ఞానం యస్యాస్తి పరయోగినః, కుత్ర చిద్గమనం నాస్తి తస్య సంపూర్ణ రూపిణః, ఆకాశమేకగ్ం సంపూర్ణం కుత్రచిన్నైవ గచ్ఛతి, తద్వత్ స్వాత్మపరిజ్ఞానీ కుత్ర చి న్నైవ గచ్ఛతి, యోహవై తత్పరమం బ్రహ్మ యోవేద వైమునిః, బ్రహ్మైవ భవతి స్వస్థ స్సచ్చిదానందమాత్రక ఇత్యుపనిషత్ [7] (రుద్రహృదయోపనిషత్సమాప్తా)

తా:- తర్కమువలన, ప్రమాణమువలన, చిదేకత్వ వ్యవస్థితివలనను, చిదేకత్వ పరిజ్ఞానము కల్గినో శోకించదు; మోహించదు. అద్వైతము, పరమానందము, కేవలమునైన శివునిచేరును. అది సమస్తమునకు అధిష్ఠానము. సత్యంచిద్ఘనమును. అహమస్మి అని నిశ్చయించి, ముని వీతశోకుడగును. దోషము క్షీణించినవారలు తమ శరీరమున సున్న మహాజ్యోతిని, స్వరూపమును, సర్వసాక్షిని చూచెదరు, మాయచే ఆవరింపబడినవారై ఇతరులు చూడలేరు. ఇట్లు రూప పరిజ్ఞాన మేపరయోగికుండునో, సంపూర్ణరూపియైన ఆతనికి ఎక్కడికి వెళ్ళుట అన్నదిలేదు. ఏకరూపమైన ఆకాశ మెక్కడికిని ఎట్లు వెళ్ళదో, అట్లే స్వాత్మపరిజ్ఞాని ఎక్కడికిని వెళ్ళడు. ఎవడా పరబ్రహ్మ నెరుగునో, ఎవడు మునియో ఆతడు స్వస్థుడై, సచ్చిదానందమాత్రకుడై బ్రహ్మయే అగును. ఇది ఉపనిషత్తు, (రుద్రహృదయోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 1064 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు, తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M A; Ph. d; గారు).

యోగకుండల్యుపనిషత్ - 86

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ యోగకుండల్యుపనిష ద్యోగసిద్ధి హృదాసనమ్।
నిర్విశేష బ్రహ్మతత్త్వం స్వమాత్రమితి చింతయే॥

తా:- యోగకుండల్యుపనిషత్తులో చెప్పిన యోగసిద్ధమై హృదయమాసనముగాకల, నిర్విశేషమైన బ్రహ్మ తత్త్వము స్వమాత్రమే అని భావింతును.

మం. శ్లో॥ ఓమ్. హేతుద్వయం హి చిత్తస్య వాసనాచ సమీరణః, తయోర్వినష్ట ఏకస్మిం స్తద్ద్వావపి వినశ్యతః, తయో రాదౌ సమీరస్య జయం కుర్యా న్నర స్సదా. మితాహార శ్చాసనశ్చ శక్తిచాల స్తృతీయకః, ఏతేషాం

లక్షణం వక్ష్యే శృణు గౌతమసాదరమ్, సుస్నిగ్ధమధురాహార శ్చతుర్థాంశ వివర్జితః, భుజ్యతే శివసంప్రీత్యై మితాహార స్స ఉచ్యతే, ఆసనం ద్వివిధం ప్రోక్తం పద్మం వజ్రాసనం తథా, ఊర్వోరుపరి చేద్ధత్తే ఉభే పాదతలే యథా, పద్మాసనం భవే దేత త్సర్వపాపప్రణాశనమ్, వామాంఘ్రి మూలకందాధ రన్యం తదుపరి క్షిపేత్, సమగ్రీవ శిరఃకాయో, వజ్రాసన మితీరితమ్, కుండల్యేవ భవేచ్ఛక్తి స్తాంతు సంచారయే ద్బుధః స్వస్థానా దా భ్రువో ర్మధ్యం శక్తిచాలన ముచ్యతే [1]

తా:- చిత్తమునకు వాసన, వాయువు - రెండు కారణములు. వానిలో ఒకటి నశించిన రెండును నశించును. వానిలో ముందుగా వాయుజయమును నరుడెల్లప్పుడు చేయవలెను. 1. మితాహారము, 2, ఆసనము, 3. శక్తిచాలనము. ఓ గౌతమా! వీటి లక్షణము చెప్పుదును. మితాహారమనగా స్నిగ్ధము- నేయి నూనెలతోకూడినది. మధురమైనది. ఆకలిలో 1/4 వంతు వదలి భుజించినది. ఆసనము రెండు విధములు- పద్మాసనము, వజ్రాసనము అవి. రెండు తొడలపైన రెండు పాదములు వేసినది, సర్వపాప ప్రణాశనమైన పద్మాసనము. ఎడమ మడమను మూలకందము క్రిందను, దానిపై రెండవ దానిని ఉంచవలెను. కంఠము - తల శరీరము సమముగా నుంచిన వజ్రాసనము. కుండలియే శక్తి. దానిని సంచరింపచేయవలెను. దానిని స్వస్థానమునుండి భ్రూమధ్యమువరకు సంచరింపచేయుటయే శక్తి చాలనమనబడును.

మం.శ్లో॥ తత్సాధనే ద్వయం ముఖ్యం సరస్వత్యాస్తు చాలనమ్, ప్రాణరోధ మథాభ్యాసా దృజ్వీ కుండలినీ భవేత్, తయో రాదౌ సరస్వత్యా శ్చాలనం కథయామి తే, అరుంధత్యైవ కథితా పురా విద్ధి స్సరస్వతీ, యస్యాస్సంచాలనేనైవ స్వయం చలతి కుండలీ, ఇడాయాం వహతి ప్రాణే బధ్వా పద్మాసనం దృఢమ్, ద్వాదశాంగులదైర్ఘ్యంచ అమ్బర శ్చతు రంగులమ్, విస్తీర్య తేన తన్నాడీం వేష్టయిత్వా తత స్సుధీః, అంగుష్ఠ తర్జనీభ్యాం తు హస్తాభ్యాం ధారయే ద్దృఢమ్, స్వశక్త్యా చాలయే ద్వామే దక్షిణేన పునః పునః, ముహూర్త ద్వయపర్యంతం నిర్భయా చ్చాలయే త్సుధీః, ఊర్ధ్వమాకర్షయే త్కించిత్సుషుమ్నాం కుండలీ గతా, తేన కుండలినీ తస్య సుషుమ్నాయా ముఖం వ్రజేత్, జహాతి తస్మాత్ ప్రాణోయం సుషుమ్నాం వ్రజతి స్వతః, తుందేతు తాణం కుర్యాచ్చ కంఠసంకోచనే కృతే, సరస్వత్యా శ్చాలనేన వక్షస శ్చోర్ధ్వగో మరుత్, సూర్యేణ రేచయే ద్వాయుం సరస్వత్యాస్తు చాలనే, కంఠసంకోచనం కృత్వా వక్షస శ్చోర్ధ్వగో మరుత్, తస్మా

త్పంచాలయే న్నిత్యం శబ్దగర్భాం సరస్వతీమ్, తస్యా స్సంచాలనేనైవ యోగీ రోగైః ప్రముచ్యతే, గుల్మం జలోదరః ప్లీహో యేచాన్యే తుంద మధ్యగాః, సర్వేతే శక్తిచాలేన రోగా నశ్యంత్యసంశయమ్ [౮]

తా:- దానిని సాధించుటలో రెండు ముఖ్యమైనవి. 1. సరస్వతీచాలనము, 2. ప్రాణనిరోధము, తరువాత, అభ్యాసమువలన కుండలిని ఋజువైనదగును. వానిలో ముందు సరస్వతీచాలనమును చెప్పుదును. అరుంధతియే పురావేత్తలచే సరస్వతి అని చెప్పబడును; దీని చాలనముచే కుండలిని స్వయముగా చలించుచో పద్మాసనమును దృఢముగా బంధించి, ఇడయందు ప్రాణమును నిలుపవలెను. పండ్రెండంగుళముల పొడవు, నాలుగంగుళముల విస్తీర్ణముకల ఆ నాడిని విస్తరింపజేసి, చుట్టగాచుట్టి, అంగుష్ఠ తర్జనులచే హస్తములచే దృఢముగా పట్టవలెను. కుడి ప్రక్కతో ఎడమ చేతియందు స్వశక్తిచే మాటిమాటికి చలింపజేయవలెను. రెండు ముహూర్తములకాలము (గం. 1-36ని.) పండితుడు నిర్భయముగా చలింపచేయవలెను. సుషుమ్నను పొందిన కుండలిని పైకి ఆకర్షించవలెను. దానితో కుండలిని సుషుమ్నా యొక్క ముఖమును పొందును. దానితో ప్రాణమును వదలి, స్వయముగా సుషుమ్నను పొందును. ఉదర మందు తానమును చేయవలెను. కంఠమును సంకోచించగా, సరస్వతియొక్క చాలనముచే వాయువు వక్షముయొక్క పైభాగమునకు చేరును. సరస్వతీచాలనమున సూర్యనాడిచే వాయురేచనము చేయవలెను. కంఠసంకోచనముచేసిన వాయువు వక్షముయొక్క ఉపరిభాగముచేరును. కావున, శబ్దగర్భమైన సరస్వతిని నిత్యమును చలింపచేయవలెను. దాని సంచాలనము చేతనే యోగి రోగవిముక్తుడగును. గుల్మము, జలోదరము, ప్లీహము-ఇంకను ఉదరమధ్యన ఉన్న రోగము లన్నియు శక్తిచాలనముచే నిస్సంశయముగా నశించును.

మం.శ్లో॥ ప్రాణరోధ మథేదానీం ప్రవక్ష్యామి సమాసతః, ప్రాణశ్చ దేహగో వాయురాయామః కుమ్భకః స్మృతః, సఏవ ద్వివిధః ప్రోక్త స్సహితః కేవల స్తథా, యావత్కేవలసిద్ధి స్స్యా త్తావత్సహిత మభ్యసేత్, సూర్యోజ్జాయీ శీతలీచ భస్త్రీచైవ చతుర్థికా, భేదైరేవ సమం కుంభో యస్స్యా త్సహిత కుంభకః, పవిత్రే నిర్జనేదేశే శర్కరాది వివర్జితే, ధనుః ప్రమాణ పర్యంతే శీతాగ్ని జలవర్జితే, పవిత్రే నాత్యుచ్చనీచే హ్యాసనే సుఖదే సుఖే, బద్ధపద్మాసనం కృత్వా సరస్వత్యాస్తు చాలనమ్, దక్షనాడ్యాసమాకృష్య బహిష్ఠం పవనగ్ంశనైః, యథేష్టం పూరయే ద్వాయుగ్ం రేచయే దిడయా తతః, కపాలశోధనేనాపి రేచయే త్పవనగ్ం శనైః, చతుష్కం వాతదోషంతు క్రిమిదోషం నిహంతిచ, పునః పున రిదం కార్యగ్ం సూర్య భేద ముదాహృతమ్, ముఖగ్ం సంయమ్యనాడీభ్యా మాకృష్య పవనగ్ం

శనైః యథాలగతి కంఠాత్తు హృదయావధి సస్వనమ్, పూర్వవత్కుంభయేత్ప్రాణగ్ం రేచయేదిడయా తతః [3]

తా:- ఇక, ఇప్పుడు ప్రాణనిరోధమునుగూర్చి సంగ్రహముగా చెప్పుదును. దేహముననున్న వాయువు ప్రాణము. ఆ యామము, కుంభకమును. అది రెండు విధములు - సహితము, కేవలము అని. కేవల సిద్ధికలుగునంత వరకు సహితము నభ్యసించవలెను. సూర్యా, ఉజ్జాయీ, శీతలీ, భస్త్రీ-అను భేదములుకలది సహితకుంభకము. పవిత్రము నిర్జనము రాళ్ళు రప్పలు లేనిది, చలి, వేడి పీడలేనిది. ధనుస్సు ప్రమాణమిట్లున్న ప్రదేశమందు పవిత్రమును, ఎత్తు-పల్లముకాని సుఖదమైన సుఖమైన ఆసనమున పద్మాసనమువేసికొని కూర్చుండి, సరస్వతీచాలనము చేయవలెను. బయట ఉన్న గాలిని కుడినాడితో పీల్చి ఇష్టమువచ్చినంత పూరణచేయవలెను. తర్వాత ఇడచే రేచనచేయ (విడువ) వలెను. కపాల శోధనముచే గాలిని మెల్లగా విడువవలెను; చతుర్విధ వాతదోషమును, క్రిమిదోషమును పోగొట్టును. ఇది మాటి మాటికి చేయవలెను. దానికి సూర్యభేదము చెప్పబడినది. నోరు మూసికొని, నాడులు రెంటిచేతను గాలిని మెల్లగా పీల్చుకొని, కంఠమునుండి యెట్లు పట్టువడునో, హృదయమువరకు స్వరముతో కూడియుండునట్లుగా పూర్వమువలెనే ప్రాణమును కుంభకముచేసి, తరువాత ఇడచే రేచనము చేయవలెను.

మం.శ్లో॥ శీర్షోదితానలహరం గళశ్లేష్మహరం వరమ్, సర్వరోగహరం పుణ్యం దేహానలవివర్ధనమ్, నాడీజలోదరం ధాతు గతదోషవినాశనమ్, గచ్ఛత స్తిష్ఠతః కార్య ముజ్జాయ్యాఖ్యం తు కుమ్భకమ్, జిహ్వయా వాయు మాకృష్య పూర్వవత్కుమ్భకాదను, శనైస్తు ఘ్రాణ రంధ్రాభ్యాగ్ం రేచయే దనిలగ్ం సుధీః, గుల్మ ప్లీహాదికాన్ దోషాన్ క్షయం పిత్తం జ్వరం తృషామ్, విషాణి శీతహ్వన్నామ కుంభకోఽయం నిహంతి చ, తతః పద్మాసనం బధ్వా సమగ్రీవోదర స్సుధీః, ముఖగ్ం సంయమ్య యత్నేన ప్రాణం ఘ్రాణేన రేచయేత్, యథా లగతి కంఠాత్తు కపాలే సస్వనం తతః, వేగేన పూరయే త్కించి ద్ధృత్పద్మావధి మారుతమ్, పునర్విరేచయే త్తద్వత్పూరయేచ్చ పునః పునః, యథైవ లోహకారాణాం భస్త్రా వేగేన చాల్యతే, తథైవ స్వశరీరస్థం చాలయే త్పవనగ్ం శనైః, యథా శ్రమో భవే ద్దేహే తథా సూర్యేణ పూరయేత్, యథోదరం భవేత్పూర్ణం పవనేన తథాలఘు, ధారయ న్నాసికామధ్యం తర్జనీభ్యాం వినా దృఢమ్, కుంభకం పూర్వవత్కృత్వా రేచయే దిడయానిలమ్, కంఠోత్థితానలహరగ్ం శరీరాగ్ని వివర్ధనమ్, కుండలీబోధకం పుణ్యం పావ మ్నగ్ం శుభదం సుఖమ్, బ్రహ్మనాడీ ముఖాంతస్థ కఫాద్యర్గళనాశనమ్, గుణత్రయసము ద్భూత గ్రంధిత్రయ విభేదకమ్, విశేషేణైవ కర్తవ్యం భస్త్రాఖ్యం కుంభకం త్విదమ్ [4]

తా:- ఇది శిరోవాతమును పోగొట్టును, శ్రేష్ఠమైనది, సర్వరోగహరము, పుణ్యము, దేహమున జాఠరాగ్నిని పెంపొందించును. నాడీ జలోదరము, ధాతుగతదోషములను నాశనముచేయును. ఉజ్జాయమను కుంభకము నడచుచు, నిలబడి చేయవలెను. నాలుకతో గాలి నాకర్షించి, వెనుకటివలెనే కుంభకముననుసరించి, మెల్లగా ముక్కురంధ్రముల ద్వారా గాలిని విడువవలెను. ఇది గుల్మప్లీహాది రోగములను, క్షయను, పిత్తమును, జ్వరమును, దాహమును, విషములను హరించును. దీనికి శీతహరకుంభకమని పేరు. పద్మాసనము వేసికొని, కంఠము, ఉదరము సమముగానుంచికొని, నోరు మూసికొని, ప్రయత్నముతో ప్రాణమును ముక్కుతో వదలవలెను. కంఠమునుండి కపాలమువరకు సస్వనముగా తగులునట్లుగా హృత్పద్మముననున్న గాలిని వేగముగా పూరించవలెను. మరల రేచనముచేయవలెను. మరల మరల పూరించవలెను. ఇనుపపనిని చేయువారు కొలిమిలో వేగముగా తిత్తినూదునట్లుగా స్వశరీరమునవున్న గాలిని మెల్లగా చలింప చేయవలెను. శరీరమున శ్రమకల్గునట్లుగా సూర్యనాడిచే పూరించవలెను. గాలిచే ఉదరము తేలికయగునట్లుగా నిలుపుచు, నాసికామధ్యమును తర్జనులు రెండిని వదలి దృఢముగాపట్టి, పూర్వమువలెనే కుంభకముచేసి, ఇడచే గాలిని వదలవలెను. కంఠమున వదలిన మాటను పోగొట్టునది, శరీరములోని జాఠరాగ్నిని వృద్ధిపొందించునది, కుండలిని బోధించునది, పుణ్యము, పాపఘ్నము, శుభదము, సుఖకరము, బ్రహ్మనాడీ మొదలైన లోపలఉన్న అర్గళములను నాశనము చేయునది, గుణత్రయమువలన కల్గిన గ్రంథిత్రయమును భేదించునదియగు భస్త్రమను ఈ కుంభకము విశేషించి చేయదగినది.

మం.శ్లో॥ చతుర్ణామపి భేదానాం కుమ్భకే సముపస్థితే, బంధత్రయ మిదం కార్యం యోగిభి ర్వీతకల్మషైః, ప్రథమో మూలబంధస్తు ద్వితీయోడ్డీయణాభిధః, జాలన్ధర స్తృతీయస్తు తేషాం లక్షణముచ్యతే, అధోగతి మపానంవై ఊర్ధ్వగం కురుతే బలాత్, ఆకుఞ్చనేన తం ప్రాహు ర్మూలబంధోఽయముచ్యతే, అపానేచోర్ధ్వగే యాతే సమ్ప్రాప్తే వహ్నిమండలే, తతో ఽనలశిఖా దీర్ఘా వర్ధతే వాయునా. హతా, తతో యాతౌ వహ్న్యపానౌ ప్రాణ ముష్ణ స్వరూపకమ్, తేనాత్యంత ప్రదీప్తేన జ్వలనో దేహజ స్తథా, తేన కుండలినీ సుప్తా సంతప్తా సమ్ప్రబుధ్యతే, దండాహతభుజంగీవ నిశ్శ్వస్య ఋజుతాం వ్రజేత్, బిలప్రవేశతో యత్ర బ్రహ్మనాడ్యంతరం వ్రజేత్, తస్మాన్నిత్యం మూలబంధః కర్తవ్యో యోగిభి స్సదా, కుమ్భకాంతే రేచకాదౌ కర్తవ్యస్తూడ్డియాణకః, బంధో యేన సుషుమ్నాయాం ప్రాణస్తూడ్డీయతే యతః తస్మాదుడ్డీయణా ఖ్యోఽయం యోగిభి స్సముదాహృతః [ ]

తా:- నాలుగు రకములైన కుంభకములగా, కల్మషముపోయిన యోగులచే ఈ బంధత్రయము చేయదగినది. 1. మూలబంధము, 2. ఉడ్డీయణము, 3. జాలంధరము, వాని లక్షణము చెప్పుచున్నారు. అధోగతి కల్గిన అపానమును ఆకుంచనముచే బలాత్కారముగా ఊర్ధ్వముగా చేయుటను మూలబంధమందురు. అపానము పైకిపోగా,

వహ్ని మండలమును పొందగా, వాయుహితమై అగ్ని దీర్ఘమై వృద్ధిపొందును. అంతట అగ్ని - అపానములు ఉష్ణ స్వరూపమైన ప్రాణమును కలియును. అత్యంత ప్రదీప్తమైనదానిచే దేహమందున్న అగ్ని ప్రదీప్తమగును. దానితో సుప్తయైన కుండలిని సంతప్తయై మేల్కొనును. కఱ్ఱదెబ్బతిన్న త్రాచుపామువలె బుసలుకొట్టుచు ఋజువగును. బిల ప్రవేశమునకై బ్రహ్మనాడి మధ్యకేగును. కావున నిత్యమును ఈ మూలబంధము యోగులచే చేయదగినది. కుంభకాంత మున రేచకాదియందు ఉడ్డియాణకము చేయదగినది. సుషుమ్న నుండి ప్రాణము దీనిచే పైకెగురును కాన దీనికి ఉడ్డీయణమను పేరు యోగులచే చెప్పబడినది.

మం.శ్లో॥ సతి వజ్రాసనే పాదౌ కరాభ్యాం ధారయేద్దృఢమ్, గుల్ఫదేశసమీపే చ కందం తత్ర ప్రపీడయేత్, పశ్చిమం తాణముదరే ధారయే ద్ధృదయే గళే, శనైశ్శనై ర్యదా ప్రాణస్తుంద సంధిం నిగచ్ఛతి, తుందదోషం వినిర్ధూయ కర్తవ్యగ్ం సతతం శనైః, పూరకాంతే తు కర్తవ్యో బంధో జాలంధరాభిధః, కంఠసంకోచరూపోఽసౌ వాయుమార్గనిరోధకః అధస్తా త్కుఞ్చనేనాశు కంఠసంకోచనే కృతే, మధ్యే పశ్చిమతాణేన స్యాత్ప్రాణో బ్రహ్మనాడిగః, పూర్వోక్తేన క్రమేణైవ సమ్య గాసన మాస్థితః, చాలనం తు సరస్వత్యాః కృత్వా ప్రాణం నిరోధయేత్, ప్రథమే దివసే కార్యం కుమ్భకానాం చతుష్టయమ్, ప్రత్యేకం దశసంఖ్యాకం ద్వితీయే పఞ్చభి స్తథా, వింశత్యలం తృతీయేఽహ్ని పఞ్చ వృద్ధ్యా దినే దినే, కర్తవ్యః కుమ్భకో నిత్యం బంధత్రయ సమన్వితః, దివాసుప్తి ర్నిశాయాంతు జాగరాదతి మైథునాత్, బహుసంక్రమణం నిత్యగ్ం రోధా న్మూత్రపురీషయోః, విషమాశనదోషాచ్చ ప్రయాసప్రాణచింతనాత్, శీఘ్ర ముత్పద్యతే రోగ స్తమ్భయే ద్యది సంయమీ, యోగా భ్యాసేన మే రోగ ఉత్పన్న ఇతి కథ్యతే, తతోఽభ్యాసం త్యజే దేవం ప్రథమం విఘ్న ముచ్యతే [6]

తా:- వజ్రాసనమనగా పాదములను చేతులతో గట్టిగా పట్టవలెను. చీలమండలచే కందమును (ఆసనమును) నొక్కవలెను. పశ్చిమతాణమును ఉదరమున నిలుపవలెను. హృదయమున, గళమునను నిలుపవలెను. మెల్ల మెల్లగా ఎప్పుడైతే ప్రాణము ఉదరసంధిని బయల్వెడలునో దానిని ఉదరదోషమును పోగొట్టునట్లుగా మెల్లగా ఎప్పుడు చేయవలెను. పూరకము చివరన జాలంధర బంధము చేయదగినది. ఇది కంఠసంకోచరూపమైనది. వాయుమార్గ నిరోధకము. క్రిందికి త్వరగా కుంచించినందున కంఠసంకోచనము చేయగా మధ్యన పశ్చిమతాణముచే ప్రాణము బ్రహ్మనాడిని చేరును. ముందు చెప్పిన క్రమముగానే బాగుగా ఆసనమున ఉన్నవారై, సరస్వతీచాలనముచేసి, ప్రాణమును నిరోధించవలెను. మొదటి రోజు నాలుగు కుంభకములు చేయవలెను. రెండవరోజున అయిదిటితో పనిచేయవలెను. మూడవ రోజున ఇరువది చాలును.

రోజురోజుకి అయిదు పెంచుచు కుంభకము, మూడు బంధములతోకూడినదానిని నిత్యముచేయవలెను. పగటినిద్ర, రాత్రి జాగరణము, అతిమైథునము, జనసంక్రమణము, నిత్యము మూత్రపురీష నిరోధము, సమముగా తినకపోవుట, ప్రయాస, ప్రాణచింతనము - వీటివలన స్తంభించినచో రోగము కల్గును. సంయమియైనవాడు నాకు యోగాభ్యాసము వలననే కల్గినదని చెప్పును. దానితో అభ్యాసమును వదలును. ఇది మొదటి విఘ్నమని చెప్పబడును.

మం. శ్లో॥ ద్వితీయగ్ం సగ్ంశయాఖ్యంచ తృతీయఞ్చ ప్రమత్తతా, ఆలస్యాఖ్యం చతుర్థం చ, నిద్రారూపం తు పఞ్చమమ్, షష్ఠం తు విరతి ర్భ్రాన్తిః సప్తమం పరికీర్తితమ్, విషమం చాష్టమంచైవ అనాఖ్యం నవమగ్ం స్మృతమ్, అలబ్ధి ర్యోగతత్త్వస్య దశమం ప్రోచ్యతే బుధైః ఇత్యేత ద్విఘ్న దశకం విచారేణ త్యజే ద్బుధః, ప్రాణాభ్యాస స్తతః కార్యో నిత్యగ్ం సత్త్వస్థయా ధియా, సుషుమ్నా లీయతే చిత్తం నచవాయుః ప్రధావతి, శుష్కే మలే తు వాయోగీ స్యాద్గతి శ్చాలితా తతః, అధోగతిమపానంవై ఊర్ధ్వగం కురుతే బలాత్, ఆకుఞ్చ నేన తం ప్రాహు ర్మూలబంధోఽయ ముచ్యతే, అపాన శ్చోర్ధ్వగో భూత్వా వహ్నినా సహగచ్ఛతి, ప్రాణస్థానం తతోవహ్నిః ప్రాణాపానౌ చ సత్వరమ్, మిళిత్వా కుండలిం యాతి ప్రసుప్తా కుండలాకృతిః, తేనాగ్ని నాచ సంతప్తా పవనే నైవ చాలితా, ప్రసార్య స్వశరీరస్య సుషుమ్నా వదనాంతరే, బ్రహ్మగ్రన్థిం తతోభిత్వా రజోగుణ సముద్భవమ్, సుషుమ్నా వదనే శీఘ్రం విద్యుల్లేఖేవ సగ్ంస్ఫురేత్, విష్ణుగ్రన్థిం ప్రయాత్యుచ్చైః సత్వరగ్ం హృదిసగ్ం స్థితా [7]

తా:- రెండవ విఘ్నము సంశయము, మూడవది ప్రమత్తముగా ఉండుట, నాల్గవది ఆలస్యము (బద్ధకము) అయిదవది నిద్ర, ఆరవది మానుట, ఏడవది భ్రాంతి, ఎనిమిదవది విషమము - సమముగా లేకపోవుట. తొమ్మిదవది పేరులేనిది, పదవది యోగతత్త్వము లభించకపోవుట. అని పండితులచే చెప్పబడును. ఈ పది విఘ్నములను పండితుడు విచారణచేసి వదలవలెను. తరువాత, నిత్యము ప్రాణాభ్యాసము సత్త్వమున ఆ స్థిరబుద్ధితో చేయదగినది. చిత్తము సుషుమ్నయందు లీనమగును. వాయువు చలించదు. మలము శుష్కమైనగా గతిచలించవగును. అధోగతిగల అపానము బలాత్కారముగా ఊర్ధ్వగముగా ఆకుంచనము చేయవలెను. దీనిని మూలబంధమందురు. అపానము ఊర్ధ్వగమై వహ్నితో కలియును. వహ్ని ప్రాణస్థానము చేరును. అంతట ప్రాణాపానము కుండలిని కలియును. కుండలిని కుండలాకృతిగా ప్రసుప్తయై యుండును. ఆ అగ్నిచే సంతప్తయై, వాయువుచే చలింపచేయబడినదై శరీరమున ప్రసరించి, సుషుమ్నా వదనాంతరమున, రజోగుణోద్భవమైన బ్రహ్మగ్రంథిని భేదించి, సుషుమ్నా వదనమున శీఘ్రముగా మెరుపుతీగవలె ప్రకాశించును. హృదయమున నుండు విష్ణుగ్రంథిని భేదించి త్వరగా పైకి పెళ్ళును.

మం.శ్లో॥ ఊర్ధ్వం గచ్ఛతి యచ్చాస్తే రుద్రగ్రంథిం తదుద్భవమ్, భ్రువోర్మధ్యంతు సంభిద్య యాతి శీతాంశు మండలమ్, అనాహతాఖ్యం యచ్చక్రం దళై ష్షోడశభిర్యుతమ్, తత్ర శీతాంశుసంజాతం ద్రవగ్ం శోషయతి స్వయమ్, చలితే ప్రాణవేగేన రక్తం పిత్తం రవేర్గ్రహాత్, యాతేందు చక్రం యత్రాస్తే శుద్ధశ్లేష్మ స్రవాత్మకమ్, తత్ర సిక్తం గ్రసత్యుష్ణం కథగ్ం శీతస్వభావకమ్, తథైవ రభసా శుక్లం చంద్రరూపగ్ం హి తప్యతే, ఊర్ధ్వం ప్రవహతి క్షుబ్ధం తథైవం భ్రమతేతరామ్, తస్యాః స్వాదవశాచ్చిత్తం బహిష్ఠం విషమేషు యత్, తదేవ పరమం భుక్త్వా స్వస్థస్స్వాత్మ రతోయువా, ప్రకృత్యష్టకరూపఞ్చ స్థానం గచ్ఛతి కుండలీ, క్రోడీకృత్య శివం యాతి క్రోడీకృత్య విలీయతే, ఇత్యధోర్ధ్వరజ శ్శుక్లగ్ం శివే తదనుమారుతః, ప్రాణాపానౌ సమౌ యాతి సదా జాతౌ తథైవచ, భూతే ఽల్పే చాప్యనల్పేవా వాచకే త్వతివర్ధతే, ధావయత్యఖిలా వాతా అగ్ని మూషా హిరణ్యవత్, ఆధిభౌతిక దేహస్తు ఆధిదైవిక విగ్రహే, దేహోఽతివిమలం యాతి చాతివాహికతా మియాత్ [8]

తా:- అక్కడినుండి పైకి రుద్రగ్రంథి యున్నచోటి కేగును. భ్రూమధ్యను భేదించి, చంద్రమండలము చేరును. షోడశదళయుతమైన అనాహత చక్రమున్నచోట చంద్రుని నుండి వచ్చిన ద్రవమును స్వయముగా శోషింప జేయును. ప్రాణ వేగముచే చలించగా, రవియొక్క గ్రహించుటచే రక్తము, పిత్తము అగును. శుద్ధ శ్లేష్మ స్రావము కల ఇందు చక్రమెక్కడున్నదో అక్కడ సిక్తమైన దానిని ఉష్ణమై గ్రహించును. అప్పుడే వెంటనే చంద్రరూపమైన శుక్లవర్ణమగును. అక్కడ క్షోభింపబడినదై పైకి ప్రవహించి తిరుగును (స్రవించును). విషయములందు బహిష్ఠమైన చిత్తము దానికి వశముకానిదగును. దానినే ముఖ్యముగా భుజించి (అనుభవించి), ఆత్మరతుడై యువకుడు స్వస్థుడగును. కుండలిని ప్రకృత్యష్టక స్థానమును పొందును. దానిని క్రోడీకరించి శివస్థానము చేరును. దానిని క్రోడీకరించి లీన మగును. ఇట్లు క్రిందికి - పైకి రజస్సుచే శుక్లమై శివస్థానమున గాలి చేరును. ప్రాణాపానములు రెండును సమముగా వెళ్ళును. వాచకము అల్పమైనా, అనల్పమైనా బాగుగా వృద్ధిపొందును. అగ్ని మూసలో బంగారమువలె సమస్త వాయువును పరుగులెత్తును. ఆధి భౌతిక దేహము ఆధి దైవిక విగ్రహమునందు కలియును. దేహము అతి విమలమై అతి వాహికత్వము నందును.

మం.శ్లో॥ జాడ్యభావవినిర్ముక్త మమలం చిన్మయాత్మకమ్, తస్యాతివాహికం ముఖ్యగ్ం సర్వేషాంతు మదాత్మకమ్, జాయా భవ వినిర్ముక్తిః కాలరూపస్య విభ్రమః, ఇతి తగ్ం స్వస్వరూపాహి మతీరజ్జుభుజంగవత్, మృషైవోదేతి సకలం మృషైవ ప్రవిలీయతే, రౌప్యబుద్ధి

శుక్తికాయాగ్ం స్త్రీపుగ్ంసో ర్భ్రమతో యథా, పిణ్డబ్రహ్మాండయోరైక్యం లిఙ్గసూత్రాత్మనో రపి, స్వాభావ్యాకృతయో రైక్యగ్ం స్వప్రకాశచిదాత్మనోః, శక్తిః కుండలినీ నామ బిసతంతునిభా శుభా, మూలకందం ఫణాగ్రేణ దష్ట్వా కమలకందవత్, ముఖేన పుచ్ఛగ్ం సంగృహ్య బ్రహ్మరంధ్రసమన్వితా, పద్మాసనగతః స్వస్థో గుద మాకుంచ్య సాధకః వాయుమూర్ధ్వగతం కుర్వన్ కుమ్భకావిష్టమానసః, వాయ్వాఘాతవశాదగ్నిః స్వాధిష్ఠానగతో జ్వలన్, జ్వలనాఘాత పవనాఘాతో రున్నిద్రితోఽహిరాట్, బ్రహ్మగ్రంథిం తతో భిత్వా విష్ణుగ్రంథిం భిన త్త్యతః, రుద్రగ్రంథిం చ భిత్త్వైవ కమలాని భినత్తి షట్, సహస్రకమలే శక్తి శ్శివేన సహమోదతే, సైవావస్థా పరా జ్ఞేయా సైవ నిర్వృతి కారిణీతి[8]

తా:- ద్వైతభావములేనిది, అమలమైనది, చిన్మయాత్మకమైన, దానియొక్క అతివాహికము మదాత్మకమైనది అందరికిని ముఖ్యము. భార్యా సంసార నిర్ముక్తి, కాలరూపములయొక్క భ్రాంతి, అవి దాని స్వస్వరూప మతిరజ్జు సర్పమువంటిది, సర్వము అసత్యముగానే పుట్టుచున్నది. అసత్యముగానే లీనమగుచున్నది. శుక్తిరజత భ్రాంతి స్త్రీ పురుషుల కెట్లు కల్గునో, పిండాండ బ్రహ్మాండైక్యము, లింగ సూత్రాత్మల కైక్యము, స్వాభావ్యాకృతుల కైక్యము, స్వప్రకాశచిదాత్మల కైక్యము; కుండలిని యనుశక్తి తామరకాడలోని దారమువంటిది, శుభమైనది, మూలకందమును కమలకందమునువలె ఫణాగ్రముచే (పడగచే) కరచి, ముఖముచే తోకను సంగ్రహించి, బ్రహ్మరంధ్రముతో కూడినదై యుండును. సాధకుడు పద్మాసనమున ఉండి, గుదమును కుంచించి, స్వస్థుడై, వాయువును ఊర్ధ్వగతమును చేయుచు, కుంభకమున ప్రవేశించిన మనస్సు కలవాడై యుండవలెను. వాయువుయొక్క అఘాతముచే అగ్ని స్వాధిష్ఠానముచేరి ప్రకాశించుచుండును. అగ్న్యాఘాత. వాయ్వాఘాతములచే సర్పరాజు (కుండలిని) మేల్కొంచి, బ్రహ్మగ్రంథిని భేదించి, తర్వాత విష్ణుగ్రంథిని భేదించి, అంతట రుద్రగంథిని భేదించి, షట్కమలములను భేదించును. సహస్రకమలమున శక్తి శివునితో కూడి ఆనందించును. ఆ అవస్థయే పర-ఉత్కృష్టమైనది. అదే సుఖమును - మోక్షము నిచ్చునది.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥అథాహం సంప్రవక్ష్యామి విద్యాం ఖేచరిసంజ్ఞికామ్, యథా విజ్ఞాతవా నస్య లోకేఽస్మి న్నజరామరః, మృత్యువ్యాధిజరాగ్రస్తో దృష్ట్వా విద్యా మిమాం మునే, బుద్ధిం దృఢ తరాం కృత్వా ఖేచరీంతు సమభ్యసేత్, జరామృత్యుగదఘ్నో యం ఖేచరీం వేత్తి భూతలే, గ్రంథత శ్చార్థ తశ్చైవ తదభ్యాసప్రయోగతః, తం మునే సర్వభావేన గురుం మత్వా సమాశ్రయేత్, దుర్లభా ఖేచరీ విద్యా తదభ్యాసోఽపి దుర్లభః, అభ్యాసం మేళనం చైవ యుగప న్నైవ సిద్ధ్యతి, అభ్యాసమాత్రనిరతా నవిందంతేహ మేళనమ్, అభ్యాసం లభతే బ్రహ్మన్ జన్మజన్మాంతరే క్వచిత్, మేళనం జన్మనాం తత్తు శతాంతేఽపి నలభ్యతే,

అభ్యాసం బహుజన్మాంతే కృత్వా తద్భావసాధితమ్, మేళనం లభతే కశ్చి ద్యోగీ జన్మాంతరే క్వచిత్, యదా తు మేళనం యోగీ లభతే గురువక్త్రతః, తదా తత్సిద్ధి మాప్నోతి య దుక్తా శాస్త్ర సంతతౌ [1]

తా:- ఇక, నేను ఖేచరీవిద్యను చెప్పెదను. దీనిని తెలిసినవాడు ఈ లోకమున అజరామరుడగును. మృత్యు, వ్యాధి, జరాగ్రస్తుడీ ఖేచరీవిద్యను బుద్ధిని దృఢము చేసికొని అభ్యసించవలెను. ఇది ఈ భూమియందు జరా, మృత్యు, రోగములను పోగొట్టు దానినిగా నెరుగుము. గ్రంథము ద్వారా, అర్థము ద్వారా, గురూపదేశముద్వారా దీని నభ్యసించి ప్రయోగించినందున ఉపయోగము కల్గును. గురువును సర్వభావముతోను ఆశ్రయించవలెను. ఖేచరీవిద్య దుర్లభమైనది; దాని అభ్యాసమున్ను దుర్లభమైనది. అభ్యాసము, మేళనమున్ను ఒక్కసారిగా సిద్ధించదు. అభ్యాసమాత్రము కలవారు మేళమున నెరుగలేరు. ఓ మునీ! జన్మ జన్మాంతరముల నెక్కడో అభ్యాసము లభించును. మేళనము శతజన్మాంతమునను లభించదు. బహు జన్మల అభ్యాసముచేసి, తద్భావనచే సాధింపబడిన మేళనము నెవడో యోగి జన్మాంతరము నెపుడో పొందును. ఎప్పుడైతే యోగి గురుముఖతః మేళనమును పొందునో, అప్పుడు శాస్త్రములందు చెప్పబడిన దానిసిద్ధిని పొందును.

మం.శ్లో॥ గ్రంథత శ్చార్థతశ్చైవ మేళనం లభతే యదా, తదా శివత్వ మాప్నోతి నిర్ముక్తస్సర్వ సంసృతేః శాస్త్రం వినాపి సంబోద్ధుం గురవోఽపి నశక్నుయుః, తస్మా త్సుదుర్లభతరం లభ్యం శాస్త్రమిదం మునే, యావ న్న లభ్యతే శాస్త్రం తావ ద్గా మ్పర్యటే ద్యతిః, యదా సంలభ్యతే శాస్త్రం తదా సిద్ధిః కరే స్థితా, నశాస్త్రేణ వినా సిద్ధిః దృష్టాచైవ జగత్త్రయే, తస్మా న్మేళన దాతారగ్ం శాస్త్ర దాతార మచ్యుతమ్, తదభ్యాసప్రదాతారగ్ం శివంమత్వా సమాశ్రయేత్, లబ్ధ్వా శాస్త్రమిదం మహ్య మన్యేషాం న ప్రకాశయేత్, తస్మాత్సర్వ ప్రయత్నేన గోపనీయం విజానతా, యత్రాస్తేచ గురు ర్బ్రహ్మన్ దివ్యయోగ ప్రదాయకః, తత్ర గత్వాచ తేనోక్తం విద్యాం సంగృహ్య ఖేచరీమ్, తేనోక్త స్సమ్యగభ్యాసం కుర్యాదాదా వతంద్రితః, అనయా విద్యయా యోగీ ఖేచరీ సిద్ధిభా గ్భవేత్, ఖేచర్యా ఖేచరీం యుంజన్ ఖేచరీ బీజపూరయా, ఖేచరాధిపతి ర్భూత్వా ఖేచరేషు సదావసేత్, ఖేచరావసథం వహ్ని మంబుమండల భూషితమ్, ఆఖ్యాతఖేచరీబీజం తేనయోగః ప్రసిద్ధ్యతి, సోమాగ్ంశ నవకం వర్ణం ప్రతిలోమేన చోద్ధరేత్, తస్మా త్త్ర్యగ్ంశక మాఖ్యాత మక్షరం చంద్రరూపకమ్ తస్మాద ప్యష్టమం వర్ణం విలోమేన వరం మునే, తదా తత్పరమం విద్ధి తధాదిరపి పంచమీ, ఇందోశ్చ బహుభిన్నంచ కూటోఽయం పరికీర్తితః [2]

తా॥ గ్రంథము వలన, అర్థమువలన మేళనము నెప్పుడు పొందునో అప్పుడు సర్వ సంసార విముక్తుడై శివత్వము నందును. శాస్త్రము లేకుండా తెలియుటకు గురువులైనను శక్తులుకారు. కాన ఈ శాస్త్రము దుర్లభతరమైనది. ఎంతవరకు శాస్త్రము లభించదో అంతవరకు యతి భూమిపై పర్యటించవలెను. శాస్త్రము లభించెనా, సిద్ధి కరతలము నందున్నదే. ముల్లోకములలోను శాస్త్రము లేకుండ సిద్ధి కనపడదు. కావున మేళనదాతను, శాస్త్రదాతను అభ్యాసదాతను శివునిగా తలచి ఆశ్రయించవలెను. ఈ శాస్త్రమును నా నుండి పొంది ఇతరులకు తెలియపరచరాదు. కాన ప్రయత్నించి ఇది గోప్యముగా ఉంచదగినది. ఎక్కడ గురువుండునో, దివ్యయోగప్రదాత, అక్కడికి వెళ్ళి ఖేచరీవిద్యను సంగ్రహించి, అతడు చెప్పినట్లుగా, తొందరపడక అభ్యాసము చేయవలెను. ఈ విద్యచే యోగి ఖేచరీసిద్ధిని పొందును. ఖేచరీ బీజములు కలిపిన ఖేచరితో ఖేచరిని కలిపి, ఖేచరాధిపతియై ఖేచరులయందు ఎల్లప్పుడును నివసించును. జలమండల భూషితమైన ఖేచరస్థానమైన వహ్ని వి ఖేచరీబీజమును తెలిసినందువ యోగము సిద్ధించును. సోమాంశనవకమైన వర్ణమును ప్రతిలోమముగా ఉద్ధరించవలెను. దానినుండి త్ర్యంశకమైన అక్షరము చంద్రరూపకమని చెప్పబడును. దానికి విలోమముగా నెన్మిదవ వర్ణము గొప్పది. దానిని పరమమైనదిగా తెలిసికొనుము. అది మొదలు అయిదవదిన్ని అట్టిదే. చంద్రునియొక్క బహుభిన్నమైన యిది కూటముగా చెప్పబడినది.

మం.శ్లో॥ గురూపదేశలభ్యంచ సర్వయోగప్రసిద్ధిదమ్, యత్తస్య దేహజా మాయా నిరుద్ధ కరణాశ్రయా, స్వప్నేఽపి నలభేత్తస్య నిత్యం ద్వాదశ జప్యతః, య ఇమాం పంచ లక్షాణి జపే దపి సుయంత్రితః, తస్య శ్రీ ఖేచరీసిద్ధిః స్వయమేవ ప్రవర్తతే, నశ్యంతి సర్వవిఘ్నాని ప్రసీదంతి చ దేవతాః, వలీపలితనాశశ్చ భవిష్యతి నసంశయః, ఏవం లబ్ధ్వా మహావిద్యా మభ్యాసం కారయే త్తతః, అన్యథా క్లిశ్యతే బ్రహ్మ న్న సిద్ధిః ఖేచరీ పథే, యదభ్యాసవిధౌ విద్యాం నలభే ద్యస్సుధామయీమ్, తత స్సంమేళకాద చ లబ్ధ్వా విద్యాగ్ం సదా జపేత్, నాన్యథా రహితో బ్రహ్మన్ నకించి త్సిద్ధిభా గ్భవేత్, యదిదం లభ్యతే శాస్త్రం తదా విద్యాగ్ం సమాశ్రయేత్, తత స్తతోదితాగ్ం సిద్ధిమాశు తాం లభతే మునిః, తాలు మూలగ్ం సముత్కృష్య సప్తవాసరమాత్రవిత్, స్వగురూక్తప్రకారేణ మలం సర్వం విశోధయేత్, స్నుహిపత్రనిభం శస్త్రం సుతీక్ష్ణం స్నిగ్ధనిర్మలమ్, సమాదాయ తత స్తేన రోమమాత్రం సముచ్ఛినేత్, హిత్వా సైంధవపథ్యాభ్యాం చూర్ణితాభ్యాం ప్రకర్షయేత్, పున స్సప్తదినే ప్రాప్తే రోమమాత్రం సముచ్ఛినేత్ [౨]

తా:- సర్వయోగసిద్ధినిచ్చు గురూపదేశలభ్యమైన దేదున్నదో, దానియొక్క దేహజమైన మాయ విరుద్ధమైన కరుణకలది. నిత్యము ద్వాదశ జపించు వానికి స్వప్నమునందును అది లభించదు. దీనినెవడు అయిదు లక్షలు జపించునో వానికి ఖేచరీ సిద్ధి స్వయముగానే కల్గును. సర్వవిఘ్నములు నశించును. దేవతలు ప్రసన్ను లగుదురు. శరీరము ముడుతలుపడుట, తల నెరియుటవంటి వార్ధక్య లక్షణములు నశించు ననుటలో సంశయములేదు. ఇట్లు మహా విద్యను పొంది, అభ్యాసము చేయవలెను. లేనిచో ఖేచరీ సిద్ధి, మార్గమున క్లేశపడును. దేని అభ్యాసమున ఎవడు విద్యను పొందడో, అందుచే వాడు సమ్మేళనామందును విద్యను పొంది, ఎల్లప్పుడు జపించవలెను. లేనిచో విద్యలేనివాడై కొద్దిగానైనను సిద్ధిని పొందలేడు. శాస్త్రమును పొందిన తర్వాత విద్యనాశ్రయించవలెను. అంతట కల్గిన సిద్ధిని త్వరగా పొందును. తాలు మూలము పైకెత్తి ఏడు రోజులు మాత్రము తన గురువు చెప్పిన రీతిగా సర్వమలమును శోధించవలెను. బొమ్మచెముడాకులతో సమమైన తీక్ష్ణమైన, స్నిగ్ధ నిర్మలమైన, శస్త్రమును తీసికొని, దానితో రోమ మాత్రమును తీసివేయవలెను. దానిని వదలి సైంధవ లవణము, చూర్ణించిన పథ్యలతో ప్రకర్ష కలిగించవలెను. తర్వాత ఏడవరోజు రాగానే రోమమాత్రము తీసివేయవలెను.

మం.శ్లో॥ ఏవం క్రమేణ షాణ్మాసం నిత్యోద్యుక్త స్సమాచరేత్, షాణ్మాసా ద్రసనామూలం సిరాబంధం ప్రణశ్యతి, అథ వాగీశ్వరీ ధామశిరో వస్త్రేణ వేష్టయేత్, శనై రుత్కర్షయే ద్యోగీ కాలవేళావిధానవిత్, పునష్షాణ్మాసమాత్రేణ నిత్యగ్ం సంఘర్షణా న్మునే, భ్రూమధ్యావధి చాప్యేతి తిర్యక్కర్ణబిలావధి, అధశ్చ చుబుకం మూలం ప్రయాతి క్రమచారితా, పున స్సంవత్సరాణాంతు తృతీయా దేవలీలయా, కేశాంతమూర్ధ్వం క్రమతి తిర్యక్శాఖావధి ర్మునే, అధస్తా త్కంఠ కూపాంతం పునర్వర్ష త్రయేణతమ్, బ్రహ్మరంధ్రం సమావృత్య తిష్ఠే దేవ నసంశయః, తిర్యక్చూళితలం యాతి అధః కంఠ బిలావధిః, శనైశ్శనై ర్మస్తకాచ్చ మహావజ్రకవాటభిత్, పూర్వం బీజయుతా విద్యా హ్యాఖ్యాతాయాతి దుర్లభా, తస్యా షడంగం కుర్వీత తయా షట్ స్వర భిన్నయా, కుర్యా దేవం కరన్యాసగ్ం సర్వసిద్ధ్యాది హేతవే, శనై రేవం ప్రకర్తవ్య మభ్యాసం యుగపన్నహి [1]

తా:- ఈ క్రమముగా నిత్యమును ఉద్యుక్తుడై ఆచరింపవలెను. ఆరు నెలలకు జిహ్వా మొదటనున్న సిరా బంధము నశించును. తర్వాత వాగీశ్వరీ స్థానమైన శిరస్సును వస్త్రముతో చుట్టవలెను. కాలవేళా విధానముల నెరిగిన యోగి మెల్లగా ఉత్కర్ష చేయవలెను. ఓ మునీ! మరల ఆరు మాసములకు నిత్య సంఘర్షణవలన భ్రూమధ్య వరకున్ను వచ్చును. అడ్డముగా కర్ణ బిలముల వరకు వచ్చును. క్రిందికి గడ్డము మొదటికి వెళ్ళును. మరల మూడేళ్ళగుసరికి. తేలికగా పైకి కేశాంతము వరకు వెళ్ళును. అడ్డముగా చేతుల వరకు వెళ్ళును. క్రిందికి కంఠకూపము వరకున్ను వెళ్ళును. మరి మూడేళ్ళగు సరికి బ్రహ్మరంధ్రము నావరించి యుండును. సంశయములేదు. అడ్డముగా చూళివరకున్ను, క్రిందికి

కంఠబిలము వరకునువెళ్ళును. మెల్ల మెల్లగా తలనుండి మహావజ్రకవాటమును భేదించినదై యుండును. మందుగా బీజయుతమైన విద్యయే దుర్లభము. దానికి షట్స్వరములతో భిన్నమైనదానికి షడంగము చేయవలెను. ఇట్లు కరన్యాసము చేసిన సర్వసిద్ధులు కలుగును. ఇట్లు మెల్లగా అభ్యాసము చేయదగినదే కాని ఒక్కసారిగా చేయరాదు.

మం.శ్లో॥ యుగవద్వర్తతే యస్య శరీరం విలయం వ్రజేత్, తస్మాచ్ఛనైశ్శనైః కార్యమభ్యాసం మునిపుంగవ, యదాచ బాహ్యమార్గేణ జిహ్వా బ్రహ్మబిలం వ్రజేత్, తదా బ్రహ్మార్గళం బ్రహ్మన్ దుర్భేద్యం త్రిదశైరపి, అంగుల్యగ్రేణ సంఘృష్య జిహ్వామాత్రం నివేశయేత్, ఏవం వర్షత్రయం కృత్వా బ్రహ్మద్వారం ప్రవిశ్యతి, బ్రహ్మద్వారే ప్రవిష్టేతు సమ్యఙ్మథన మాచరేత్, మథనేన వినాకేచి త్సాధయంతి విపశ్చితః, ఖేచరీమంత్ర సిద్ధస్య సిధ్యతే మథనం వినా, జపశ్చ మథనం చైవ కృత్వా శీఘ్రం ఫలం లభేత్, స్వర్ణజాం రౌప్యజాం వాపి లోహజాం వా శలాకికామ్, నియోజ్య నాసికారంధ్రం దుగ్ధసిక్తేన తంతునా, ప్రాణాన్నిరుధ్య హృదయే సుఖమాసనమాత్మనః, శనైస్సుమథనం కుర్యా ద్భ్రూమధ్యే న్యస్తచక్షుషీ, షాణ్మాస మథనావస్థా భావేనైవ ప్రజాయతే, యథాసుషుప్తి ర్బాలానాం యథాభావ స్తథా భవేత్, న సదా మథనగ్ం శస్తం మాసే మాసే సమాచరేత్, సదా రసనయా యోగీ మార్గం నపరిసంక్రమేత్, ఏవం ద్వాదశవర్షాంతే సగ్ంసిద్ధిర్భవతి ధ్రువా, శరీరే సకలం విశ్వం పశ్యత్యాత్మా విభేదతః, బ్రహ్మాండోఽయం మహామార్గో రాజదంతోర్ధ్వకుండలీతి [౨]

రా:- ఒక్కసారిగా చేసిన వారికి శరీరము విలయము పొందును. కాన, ఓ మునిపుంగవా! మెల్ల మెల్లగా అభ్యాసము చేయదగినది. ఎప్పుడైతే బాహ్యమార్గముచే జిహ్వ, బ్రహ్మబిలమును చేరునో, అప్పుడు ఓ బ్రహ్మముని! బ్రహ్మార్గళము దేవతలకు సైతము దుర్భేద్యమగును. జిహ్వామాత్రమును అంగుళ్యగ్రముతో నొక్కి ఉంచవలెను. ఇట్లు మూడేళ్ళుచేసిన బ్రహ్మద్వారమును ప్రవేశించును. బ్రహ్మద్వారమును ప్రవేశించగా బాగా మథనము చేయవలెను. కొందరు పండితులు మథనము లేకుండా కూడా సాధింతురు. ఖేచరీ మంత్రసిద్ధునికి మథనము లేకుండా కూడా సిద్ధించును. జపము, మథనము చేసిన శీఘ్రముగా ఫలము లభించును. బంగారుతో చేసినది, లేదా వెండిది, ఇనుపదిగాని శలాకనుకట్టి పాలతో తడిపిన దారమును ముక్కు రంధ్రములో ప్రవేశపెట్టి, ప్రాణములను హృదయమున నిరోధించి, సుఖాసనముంచి, భ్రూమధ్యన దృష్టివుంచి, మెల్లగా మథనము చేయవలెను. ఆర్నెలలు మథనము చేసిన భావము చేతనే కల్గును. బాలురకు నిద్రవచ్చునట్లుగా భావముకూడా అట్లే కల్గును. మథనము ఎల్లప్పుడు చేయరాదు. నెల నెలకు చేయవలెను. యోగి జిహ్వతో ఎల్లప్పుడును మార్గము నాక్రమింపరాదు. ఇట్లు పండ్రెండేళ్ళయిన తర్వాత సిద్ధి కల్గును, నిశ్చయము. సమస్త విశ్వమును ఆత్మతో అభేదదృష్టితో శరీరమందు చూచును. రాజదంతోర్ధ్వ కుండలి ఇది బ్రహ్మాండము, మహామార్గము.

తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥ మేళనమనుః, హ్రీం భం సం షం ఫం సం క్షమ్. పద్మజ ఉవాచః- అమావాస్యాచ ప్రతిప త్పౌర్ణ మాసీచ శఙ్కర, అస్యాః కా వర్ణ్యతే సంజ్ఞా ఏతదాఖ్యాహి తత్త్వతః. ప్రతిపద్దినతో కాలే అమావాస్యా తథైవచ, పౌర్ణమాస్యాగ్ం స్థిరీ కుర్యా త్సచ పంథాహి నాన్యథా, కామేన విషయాకాంక్షీ విషయా త్కామమోహితః, ద్వావేవ సంత్యజే న్నిత్యం నిరంజన ముపాశ్రయేత్, అపరగ్ం పంత్యజే త్సర్వం యదిచ్ఛే దాత్మనో హితమ్, శక్తి మధ్యే మనః కృత్వా మన శ్శక్తేశ్చమధ్యగమ్, మనసా మన ఆలోక్య తత్ త్యజేత్పరమం పదమ్, మనఏవహి బిందుశ్చ ఉత్పత్తిస్థితికారణమ్, మనసో త్పద్యతేబిందు ర్యథాక్షీరం ఘృతాత్మకమ్, నచ బంధన మధ్యస్థం తద్వై కరణమానసమ్, చంద్రార్క మధ్యమాశక్తి ర్యత్రస్థా తత్రబంధనమ్, జ్ఞాత్వా సుషుమ్నా తద్భేదం కృత్వా వాయుంచ మధ్యగమ్, స్థిత్వాసౌ బైందవస్థానే ఘ్రాణరంధ్రే నిరోధయేత్ [౧]

తా:- మేళనమునకు మూలమంత్రము- "హ్రీం భం సం షం వం (పం మం) హం సం ళం" అని, బ్రహ్మ అనెను. ఓ శంకరా! అమావాస్య, పాడ్యమి, పౌర్ణమి వీటికే సంజ్ఞ (పేరు) కలదో తత్త్వముగా నాకు చెప్పుము. కాల మందు పాడ్యమి దినము, అమావాస్య పౌర్ణమియందు స్థిరము చేయవలెను. అదేమార్గము కాని మరొకటిలేదు. కామముచే విషయములను కోరును: విషయమువలన కామమోహితుడగును. ఈ రెంటిని వదలవలెను. నిత్యమును నిరంజనుని ఆశ్రయించవలెను. తనకు హితము కోరినచో తక్కిన సమస్తమును వదలవలెను. మనస్సును శక్తిమధ్యన ఉంచి, మనస్సును శక్తిమధ్యగమునుచేసి, మనస్సుచే మనస్సును చూచి, పరమపదమును వదలవలెను. మనస్సే బిందువు, ఉత్పత్తి స్థితి కారణము; మనస్సునుండియే బిందువు. పాలలో నేయి ఉన్నట్లుగా కల్గును. కరణమైన మనస్సు బంధన మధ్యస్థముకాదు. శక్తి (కుండలిని) చంద్రసూర్యుల (నాడుల) మధ్యనున్నప్పుడే బంధనము. ఈ సుషుమ్నా భేదము నెరిగి, వాయువును మధ్యనుండునట్లు చేసి బైందవస్థానమైన ఘ్రాణరంధ్రమునందు నిరోధింపవలెను.

మం.శ్లో॥ వాయుం బిందుగ్ం సమాఖ్యాతగ్ం సత్వం ప్రకృతిమేవచ, షట్చక్రాణి పరిజ్ఞాత్వా ప్రవిశే త్సుఖమండలమ్, మూలాధారగ్ం స్వాధిష్ఠానం మణిపూరం తృతీయకమ్, అనాహతం విశుద్ధించ ఆజ్ఞాచక్రంచ షష్ఠకమ్, ఆధారం గుద మిత్యుక్తం స్వాధిష్ఠానంతు లైంగికమ్, మణిపూరం నాభిదేశం హృదయస్థ మనాహతమ్, విశుద్ధిః కంఠమూలేచ ఆజ్ఞాచక్రంచ మస్తకమ్, షట్చక్రాణి పరిజ్ఞాత్వా ప్రవిశే త్సుఖమండలే, ప్రవిశే ద్వాయు మాకృష్య తయైవోర్ధ్వం నియోజయేత్, ఏవం సమభ్యసే ద్వాయుం స బ్రహ్మాండమయో భవేత్, వాయుం బిందుం తథా చక్రం చిత్తం చైవ సమభ్యసేత్, సమాధి మేకేన సమ

మమృతం యాంతి యోగినః, యథాగ్ని ర్దారు మధ్యస్థో నోత్తిష్ఠే న్మథనంవినా, వినా చాభ్యాసయోగేన జ్ఞానదీప స్తథా నహి, ఘటమధ్యగతోదీపో బాహ్యేనైవ ప్రకాశతే, భిన్నే తస్మి న్ఘటేచైవ దీపజ్వాలా చ భాసతే, స్వకాయం ఘటమిత్యుక్తం యథాదీపోహి తత్పరమ్, గురువాక్య సమాభిన్నే బ్రహ్మజ్ఞానం స్ఫుటీ భవేత్, కర్ణధారం గురుంప్రాప్య కృత్వా సూక్ష్మం తరంతిచ, అభ్యాసవాసనాశక్త్యా తరంతి భవసాగరమ్ [7]

తా:- వాయువును బిందువని, సత్వమును ప్రకృతి అని అందురు. షట్చక్రములను తెరిపి, సుఖమండలమును ప్రవేశించవలెను. మూలాధారము, స్వాధిష్ఠానము మూడవది మణిపూరము, అనాహతము, విశుద్ధి అజ్ఞాచక్రము ఆరవది గుదస్థానమున ఆధారచక్రము, లింగస్థానమున స్వాధిష్ఠానము, నాభిదేశమున మణిపూరము, అనాహతము హృదయదేశమున ఉన్నది. కంఠమూలమున విశుద్ధి, మస్తకమున అజ్ఞానచక్రము ఉన్నవి. ఈఆరు చక్రములను తెరిసికొని సుఖమండలమున ప్రవేశించవలెను. వాయువును ఆకర్షించి ప్రవేశించవలెను. దానిచేతనే పైకి పంపవలెను. ఇట్లు వాయువు నభ్యసించిన బ్రహ్మాండమయుడగును. వాయువును, బిందువును, చక్రమును, చిత్తమును - అభ్యసించవలెను. యోగులు సమాధితో అమృతమును పొందుదురు. మధించనిదే కర్రమధ్యన ఉన్న అగ్ని పైకి రానట్లే, అభ్యాసయోగము లేనిదే జ్ఞానదీపము వెలుగదు. కుండలోనున్న దీపము బయటికి ప్రకాశించదు; ఆ కుండ పగిలినచో దీపజ్వాల ప్రకాశించును. తన శరీరమే ఘటము. పరమాత్మయే దీపము. గురూపదేశమున శరీరము భిన్నము కాగా, బ్రహ్మజ్ఞానము స్ఫుటమగును. గురువును కర్ణధారుని (చుక్కాని నడపువాడు)గా పొంది సూక్ష్మముగా తరింతురు. అభ్యాసవాసనాశక్తిచే సంసారసాగరమును తరింతురు.

మం.శ్లో॥ పరాయా మంకురీభూయ పశ్యంత్యాం ద్విదళీకృతా, మధ్యమాయాం ముకుళితా వైఖర్యాం వికసీకృతా, పూర్వం యథోదితా యా వా గ్విలోమేనాస్తగా భవేత్, తస్యా వాచః పరో దేవః కూటస్థో వాక్ ప్రబోధకః, సోఽహమస్మీతి నిశ్చిత్య యస్సదా వర్తతే పుమాన్, శబ్దైరుచ్చావచై ర్నీచై ర్భాషితోఽపి నలిప్యతే, విశ్వశ్చ తైజసశ్చైవ ప్రాజ్ఞశ్చేతి చ తే త్రయః, విరాడ్ధిరణ్యగర్భశ్చ ఈశ్వరశ్చేతి తే త్రయః బ్రహ్మాండంచైవ పిండాండం లోకా భూరాదయః క్రమాత్, స్వస్వోపాధిలయా దేవ లీయంతే ప్రత్యగాత్మని, అండం జ్ఞానాగ్నినా తప్తం లీయతే కారణై స్సహ, పరమాత్మని లీనం తత్పరం బ్రహ్మైవ జాయతే, తత స్స్తిమితగమ్భీరం న తేజో న తమ స్తతమ్, అనాఖ్య మనభివ్యక్తగ్ం స త్కించి దవశిష్యతే, ధ్యాత్వా మధ్యస్థ మాత్మానం కలశాంతరదీపవత్, అంగుష్ఠమాత్ర

మాత్మాన మధూమ జ్యోతిరూపకమ్, ప్రకాశయంత మంతస్థం ధ్యాయే త్కూటస్థ మవ్యయం [8]

తా:- పరయందు అంకురించి, పశ్యతియందు రెండాకులువేసి, మధ్యమయందు మొగ్గతొడిగి, వైఖరియందు వికసించును. పూర్వము (ముందుగా) వాక్కు ఎట్లా పుట్టెనో దానికి విలోమముగా అస్తమించును. ఆ వాక్కునకు కూటస్థుడగు దేవుడు వాక్ప్రబోధకుడు. ఏ పురుషుడు ఎల్లప్పుడును సోఽహమస్మి అని నిశ్చయించుకొని ప్రవర్తించునో, వాడు హెచ్చు తగ్గులైన శబ్దములచే తక్కువగా భాషింపబడినను అతని కంటదు. విశ్వుడు, తైజసుడు, ప్రాజ్ఞుడు - అని వారు ముగ్గురు. విరాట్టు, హిరణ్యగర్భుడు, ఈశ్వరుడు - అని వారు ముగ్గురు, బ్రహ్మాండము, పిండాండము, భూమ్యాది లోకములున్ను క్రమముగా తమ తమ ఉపాధి లయమగుటచే ప్రత్యగాత్మయందు లీనమగును. అందము జ్ఞానాగ్నిచేత తప్తమై కారణములతో సహా పరమాత్మయందు లీనమై ఆ పరబ్రహ్మమే అగును. అప్పుడు నిశ్చలము. గంభీరమునై, తేజస్సును ఉండదు. చీకటియు నుండదు. పేరులేనిది. అభివ్యక్తిలేనిది ఏకో సత్తు అవశేషించును. కుండ లోపల ఉన్న దీపమువలె మధ్యస్థుడైన ఆత్మను ధ్యానించవలెను. అంగుష్ఠమాత్రుడు, ధూమరహితమైన జ్యోతిరూపమైన వాడు, అంతస్థుడై ప్రకాశింపజేయు నాత్మను, అవ్యయుని, కూటస్థుని ధ్యానించవలెను.

మం.శ్లో॥ విజ్ఞానాత్మా తథా దేహే జాగ్రత్ స్వప్న సుషుప్తితః, మాయయా మోహితః పశ్చా ద్బహుజన్మాంతరే పునః, సత్కర్మపరిపాకాత్తు స్వవికారం చికీర్షతి, కోఽహం కథ మయం దోష స్సంసారాఖ్య ఉపాగతః, జాగ్రత్ స్వప్నే వ్యవహరన్ సుషుప్తౌ క్వగతి ర్మమ, ఇతి చింతాపరో భూత్వా స్వభాసాచ విశేషతః, అజ్ఞానా త్తు చిదాభాసో బహి స్తాపేన తాపితః, దగ్ధం భవత్యేవ తదా తూలపిండమివాగ్నినా. దహరస్థః ప్రత్యగాత్మా నష్టేజ్ఞానే తతః పరమ్, వితతో వ్యాప్య విజ్ఞానం దహత్యేవ క్షణేనతు, మనోమయజ్ఞానమయాగ్ం సమ్య గ్దగ్ధ్వా క్రమేణతు, ఘటస్థదీపవచ్ఛశ్వదంతరేవ ప్రకాశతే, ధ్యాయ న్నాస్తే ముని శ్చైవ మానుప్తే రామృతేస్తుయః, జీవన్ముక్త స్సవిజ్ఞేయ స్సధన్యః కృతకృత్యవాన్, జీవన్ముక్తపదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే, విశత్య దేహముక్తత్వం పవనోస్పన్దతామివ. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథారసం నిత్య మగంధవచ్చ యత్, అనాద్యనంతం మహతః పరం ధ్రువం తదేవ శిష్యత్యమలం నిరామయ మిత్యుపనిషత్. (యోగకుండల్యుపనిష త్సమాప్తా) [9]

తా:- విజ్ఞానాత్మ దేహమందు జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తులచే మాయచే మోహితుడై, తర్వాత బహుజన్మాంతరమున, మరల సత్కర్మ పరిపాకమున స్వవికారము చేయగోరును. నే నెవడను? ఈ దోషమేమిది? సంసారమన్న దెక్కడినుంచి వచ్చినది? జాగ్రదవస్థలోను, స్వప్నావస్థలోను, వ్యవహరించిన నాకు సుషుప్తిలో ఎక్కడిదిగతి?

అనుచింతలోపడి, స్వప్రకాశముచేతను, అజ్ఞానమున చిదాభాసుడై; బయట తాపముచే తరింపజేయబడినవాడై, అగ్నిచే దూదివలె దగ్ధమగును. హృదయకోశమున ఉన్న ప్రత్యగాత్మ అజ్ఞానము నశించగా తర్వాత, విజ్ఞానము వ్యాపించి, క్షణములో దహించును. మనోమయ, జ్ఞానమయములను దహించి, క్రమముగా కుండలోపల ఉన్న దీపమువలె మాటి మాటికి లోపలనే ప్రకాశించును. ఏముని ఇట్లు సుషుప్తిపరకున్ను, మరణము వరకున్ను, ధ్యానించుచుండునో అతడు జీవన్ముక్తుడు, ధన్యుడు, కృతకృత్యుడు. స్వదేహము కాలాధీనము కాగా - పోగా, జీవన్ముక్త పదమును వదలి, గాలి స్పందత్వమువలె అదేహముక్తత్వమును పొందును. అశబ్దము, అస్పర్శము, అరూపము, అవ్యయము, అరసము, నిత్యము, అగంధవత్తు, అనాది, అనంతము, మహత్తునకు పరము, ధ్రువము అయినదేమున్నదో అదే నిరామయమైనది మిగులును. ఇది ఉపనిషత్తు. (యోగకుండల్యుపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 1064 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M.A;Ph,d;గారు.)

భస్మజాబాలోపనిషత్ - 87

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ యత్సామ్యజ్ఞాన కాలాగ్ని స్వాతిరిక్తాస్తితా భ్రమమ్।
కరోతి భస్మనిశ్శేషం తద్బ్రహ్మైవాస్మి కేవలమ్॥

తా:- ఏ భస్మ సామ్యజ్ఞానమను అగ్నిచే స్వాతిరిక్త అస్తిత్వభ్రమను నిశ్శేషము చేయునో, ఆ కేవం బ్రహ్మమే నేను.

ప్రథమోఽధ్యాయః

మం. శ్లో॥ ఓమ్. అథ జాబాలో భుసుండః కైలాస శిఖరావాస మోంకార స్వరూపిణం
మహాదేవ ముమార్ధకృతశేఖరగ్ం సోమసూర్యాగ్ని నయనమ్ [1]

తా:- జాబాలుడైన భుసుండుడు కైలాస శిఖరావాసుడును ఓంకార స్వరూపియు, ఉమకే సగము చేయబడిన శిరోభూషణముగలకం, సోమ, సూర్య, అగ్నులు నేత్రములుగా కల మహాదేవుని-

మం.శ్లో॥ అనంతేందు రవిప్రభం వ్యాఘ్రచర్మాంబరధరం మృగహస్తం భస్మోద్ధూళిత విగ్రహం తిర్యక్త్రిపుండ్రరేఖా విరాజమాన ఫాలప్రదేశగ్ం స్మితసంపూర్ణ పంచవిధపంచాననమ్, వీరాసనారూఢ మప్రమేయ మనాద్యంతం నిష్కళం నిర్గుణం శాంతం నిరంజన మనామయం హుం ఫట్కుర్వాణం శివనామా న్యనిశముచ్చరంతం హిరణ్యబాహుం హిరణ్య రూపం హిరణ్యవర్ణం హిరణ్యనిధి మద్వైతం చతుర్థం బ్రహ్మవిష్ణురుద్రాతీత మేక మాశాస్యం భగవంతం శివం ప్రణమ్య ముహుర్ముహు రభ్యర్చ్య శ్రీఫలదళై స్తేన భస్మనాచ నతోత్తమాంగః కృతాంజలిపుటః పప్రచ్ఛాధీహి భగవన్వేదసార ముద్ధృత్య త్రిపుండ్రవిధిం యస్మా దన్యా నపేక్షమేవ మోక్షోపలబ్ధిః, కిం భస్మనో ద్రవ్యం కాని స్థానాని మనవోఽ ప్యత్ర కేవా కతివా, తస్యధారణే కేఽధికారిణో నియమ స్తేషాం కోవామామంతే వాసిన మనుశాసయా మోక్షమితి [2]

తా:- అనంతమైన చంద్రసూర్యకాంతి కలిగినవాడు, వ్యాఘ్ర చర్మాంబరధరుడు, మృగహస్తుడు, భస్మోద్ధూళిత విగ్రహుడును, అడ్డముగానున్న త్రిపుండ్ర రేఖలతో ప్రకాశించు ఫాల ప్రదేశము కలవాడును, నవ్వుచున్న సంపూర్ణమైన పంచవిధములైన అయిదు ముఖములు కలవాడును, వీరాసనమువేసికొని కూర్చుండువాడును, అప్రమేయుడు, అనాద్యంతుడు, నిష్కళుడు, నిర్గుణుడు, శాంతుడు, నిరంజనుడు, అనామయుడు, హుం ఫట్ అనుచున్నవాడు, శివ నామముల నెప్పుడు నుచ్చరించువాడు, హిరణ్యబాహుడు, హిరణ్యరూపుడు, హిరణ్యవర్ణుడు, హిరణ్యనిధియు, అద్వైతుడు, చతుర్థుడు, బ్రహ్మ విష్ణు రుద్రాతీతుడు, కోరదగినవాడు. ఏకుడు, భగవంతుడునైన శివుని నమస్కరించి, మారేడుకాయలతోను, భస్మతోను మాటిమాటికి పూజించి, దోసిలొగ్గినవాడై అడిగెను.

"హే భగవాన్! వేదసారము నుద్ధరించి, దేనివలన ఇతరాపేక్ష లేకుండా మోక్షము కల్గునో, అట్టి త్రిపుండ్ర విధిని చెప్పుము. భస్మకు ద్రవ్యమేమి? స్థానములేవి? మంత్రములేవి? ఎన్ని? దానిని ధరించు నధికార మెవరికున్నది? వారికి నియమమేమి? శిష్యుడనైన నన్ను మోక్ష ముపదేశించి కరుణించుము."

మం.శ్లో॥ అథ సహోవాచ భగవా న్పరమేశ్వరః పరమ కారుణికః, ప్రమథా న్పురానపి గోఽగ్నిహోత్రహుతం ప్రాతరుదయాద్గోమయం బ్రహ్మపర్ణే నిధాయ త్ర్యంబక మితి మంత్రేణ శోషయేద్యేన కేనాఽపి తేజసా తత్ప్రాగ్గృహ్యోక్తమార్గేణ ప్రతిష్ఠాప్య వహ్నిం తత్ర తద్గోమయ ద్రవ్యం నిధాయ సోమాయ స్వాహేతి మంత్రేణ తత స్తిల వ్రీహిభి స్సాజ్యై ర్జుహుయా దయంతేనాష్టోత్తరసహస్రం సార్ధమేతద్వా తత్రాజ్యస్య వర్ణమయీ జుహూ ర్భవతి, తేన నపాపం శృణోతి తద్ధోమమంత్రస్త్ర్యమ్బక మిత్యేవాంతే స్విష్టకృ త్పూర్ణాహుతి

స్తేనైవాష్ట దిక్షు బలిప్రదానం తద్భస్మ గాయత్ర్యా సంప్రోక్ష్య తద్ధైమే రాజతే తామ్రే మృణ్మయే పాత్రే నిధాయ రుద్రమంత్రైః పున రభ్యుక్ష్య శుద్ధ దేశే సంస్థాపయే త్తతో భోజయే ద్బ్రాహ్మణాన్ తత స్స్వయం పూతో భవతి మానస్తోక ఇతి సద్యోజాత మిత్యాది పంచబ్రహ్మమంత్రై ర్భస్మసంగృహ్యాగ్ని రితి భస్మ వాయురితి భస్మ జలమితి భస్మ స్థలమితి భస్మ వ్యో మేతి భస్మ దేవా భస్మ ఋషయో భస్మ సర్వగ్ం హవా ఏత దిదం భస్మ పూతం పావనం నమామి [౩]

తా:- అప్పుడు పరమకారుణికుడైన, భగవంతుడు పరమేశ్వరుడు చెప్పెను. అతడు-భస్మ(విభూది) కావలెనను కొన్నవాడు, ప్రమదులను దేవతలను తలచుకొని, ప్రొద్దుననే లేచి, పవిత్రమైన గోమయమును, బ్రహ్మపర్ణమున త్ర్యంబకమను మంత్రములతో ఉంచి, ఏదో వహ్నిలో ఎండించవలెను. తర్వాత స్వగృహోక్త విధానమున అగ్ని ప్రతిష్ఠాపనచేసి, ఆ గోమయద్రవ్యమునుంచి, సోమాయ స్వాహా అనుమంత్రముతో ఆజ్యముతోకూడిన తిలవ్రీహులతో హోమము చేయవలెను. దానితో అష్టోత్తర సహస్రముకాని, దానిలో సగము కాని హోమము, పర్ణమయమైన వహ్నితో హోమము చేయవలెను. దానితో పాపమును వినడు. దాని హోమమంత్రము త్ర్యంబక మనేదే. చివరన స్విష్టకృద్ధోమముచేసి పూర్ణాహుతి చేయవలెను, దానితోనే ఎన్మిది దిక్కులయందు బలిప్రదానము చేయవలెను. ఆ భస్మను గాయత్రితో ప్రోక్షించి, బంగారు పళ్ళెములోకాని, వెండి పళ్ళెములోగాని, రాగిదానిలోగాని, మట్టిమూకుడులోగాని పెట్టి రుద్ర మంత్రములతో మరల అభ్యుక్షణచేసి, పరిశుద్ధప్రదేశమున ఉంచవలెను. తరువాత బ్రాహ్మణభోజనము పెట్టిన స్వయముగా పవిత్రుడగును. మానస్తోక అని, సద్యోజాత మిత్యాది పంచ బ్రహ్మ మంత్రములతో భస్మను సంగ్రహించి, అగ్నిభస్మ, వాయువు భస్మ, జలముభస్మ, స్థలముభస్మ, ఆకాశము భస్మ, దేవతలు భస్మ, ఋషులు భస్మ, ఈ సర్వమును భస్మమే. పవిత్రము పావనముగ దానిని నమస్కరించుచున్నాను.

మం.శ్లో॥ సద్య స్స్వమస్త్రామశాసక మితి శిరసాభివమ్య పూతే వామహస్తే వామదేవాయేతి నిధాయ త్ర్యమ్బకమితి సంప్రోక్ష్య శుద్ధగ్ం శుద్ధేనేతి సంమృజ్య సంశోధ్య తేనైవాపాదశీర్ష ముద్ధూళన మాచరే త్తత్ర బ్రహ్మమంత్రాః పంచ తత శ్శేషస్య భస్మనో వినియోగ స్తర్జనీ మధ్యమా నామికాభి రగ్ని ర్భస్మాసితి భస్మసంగృహ్య మూర్ధాన మితి మూర్ధ న్యగ్రే న్యసేత్, త్ర్యంబకమితి లలాటే నీలగ్రీవాయేతి కంఠే కంఠస్య దక్షిణే పార్శ్వే త్ర్యాయువ మితి వామేతి కపోలయోః కాలాయేతి నేత్రయోః త్రిలోచనాయేతి శ్రోత్రయోః శృణవామేతి వక్త్రే ప్రబ్రవామేతి హృదయే ఆత్మన ఇతి నాభౌ నాభిరితి మంత్రేణ దక్షిణ

భుజమూలే భవాయేతి తన్మధ్యే రుద్రాయేతి తన్మణిబంధే శర్వాయేతి తత్కరపృష్ఠే పశుపతయ ఇతి వామబాహుమూలే ఉగ్రాయేతి తన్మధ్యే అగ్రేవధాయేతి తన్మణిబంధే దూర్దేవధాయేతి తత్కరపృష్ఠే నమో హంత్ర ఇతి అగ్ంసే శంకరాయేతి యథాక్రమం భస్మ ధృత్వా సోమాయేతి శివం సత్వా తతః ప్రక్షాళ్య తద్భస్మాపః పునంత్వితి పిబేత్, నాధో త్యాజ్యం నాధో త్యాజ్యమ్, ఏత న్మధ్యాహ్న సాయాహ్నేషు త్రికాలేషు విధివ ద్భస్మధారణ మప్రమాదేన కార్యం ప్రమాదా త్పతితో భవతి [4]

తా:- వెంటనే సమస్త పాపములను పోగొట్టునదని శిరసా నమస్కరించి. పవిత్రమైన వామహస్తమున వామదేవాయ అను మంత్రముతో ఉంచికొని, త్ర్యంబకం అను మంత్రముతో ప్రోక్షించి, శుద్ధం శుద్ధేన అను మంత్రముతో రాసి, శోధించి, దానిలోనే ఆపాదమస్తకము ఉద్ధూళన చేయవలెను (విభూతిని అద్దుకొనవలెను.) దానికి పంచ బ్రహ్మ మంత్రములు పనికివచ్చును. తరువాత మిగిలిన భస్మయొక్క వినియోగమేమన-తర్జని, మధ్యమ అనామికలతో అగ్నిరృస్మాసి అను మంత్రముతో భస్మను సంగ్రహించి. మూర్ధానం అని తలమీద ముందుగా ఉంచుకోవలెను. త్ర్యంబకం అని లలాటమున నీలగ్రీవాయ అని కంఠమున, త్ర్యాయుషం అని కంఠముయొక్క దక్షిణ పార్శ్వమున, వామ అని దవడలయందు కాలాయ అని నేత్రములందు, త్రిలోచనాయ అని శ్రోత్రములందుశృణవామ అని ముఖమందు ప్రబ్రవామ అని హృదయమందు, ఆత్మనః అని నాభియందు, నాభిః మంత్రముతో దక్షిణ భుజమూలమున, భవాయ అని భుజమధ్యమున, రుద్రాయ అని మణిబంధమున, శర్వాయ అని చేతి వెనుకప్రక్కన, పశుపతయే అని వామబాహు మూలమున, ఉగ్రాయ అని ఆ బాహుమధ్యమున, అగ్రేవధాయ అని మణిబంధమున, దూరేవధాయ అని ఆ చేతి వెనుక, నమోహంత్రే అని భుజ శిరస్సున, శంకరాయ అని యధాక్రమముగా భస్మధరించి, సోమాయ అని శివుని నమస్కరించి, తర్వాత ప్రక్షాళనచేసికొని, ఆ భస్మను ఆపః పునంతు మంత్రముతో త్రాగవలెను. క్రిందికి వదలరాదు. ఇట్లు మధ్యాహ్నము, సాయంకాలమున్ను, త్రికాలములందు యధావిధిగా భస్మధారణను పొరపాటు లేకుండ చేయవలెను. పొరపాటు సంభవించిన పతితుడగును.

మం.శ్లో॥ బ్రాహ్మణానా మయమేవ ధర్మోఽయమేవ ధర్మః, ఏవం భస్మధారణ మకృత్వా నాశ్నీయా దాపోఽన్న మన్యద్వా ప్రమాదాత్ త్యక్త్యా భస్మధారణం నగాయత్రీం జపే న్నజుహుయా దగ్నౌ తర్పయే ద్దేవా నృషీ న్పిత్రాదీ నయమేవ ధర్మస్సనాతన స్సర్వపావనాశకో మోక్షహేతు ర్నిత్యోయం ధర్మో బ్రాహ్మణానాం బ్రహ్మచారి గృహి వాన ప్రస్థ యతీనా మేతదకరణే ప్రత్యవైతి బ్రాహ్మణః అకృత్వా ప్రమాదే నైతదష్టోత్తరశతం జలమధ్యే స్థిత్వా గాయత్రీం జప్త్వా పోషణేనైకేన శుద్ధో భవతి యతి ర్భస్మధారణం త్యక్త్వా ఏకదా ఉపోష్య ద్వాదశ సహస్ర ప్రణవం జప్త్వా శుద్ధో భవతి, అన్యథేంద్రోయతీన్

సాలావృకేభ్యః పాతయతి, భస్మనో యద్యభావ స్తదా సర్వభస్మ దాహన జన్య మన్య
ద్వా వశ్య మంత్రపూతం ధార్యమ్, ఏతత్ ప్రాతః ప్రయుంజానో రాత్రి కృతా త్పాపా
త్పూతో భవతి, స్వర్ణస్తేయాత్ ప్రముచ్యతే, మాధ్యం దినే మాధ్యందినం కృత్వైవ
స్థానాంతం ధ్యాయమాన ఆదిత్యాభి ముఖో ఉధీయాన స్సురాపానా త్పూతో భవతి స్వర్ణ
స్తేయా త్పూతో భవతి, బ్రాహ్మణవధా త్పూతో భవతి [౫]

తా:- బ్రాహ్మణులకిదే ధర్మము. ఇట్లు భస్మధారణచేయక భుజించరాదు, నీరు త్రాగరాదు, ఏమియు తిన రాదు. పొరపాటుననైనా భస్మధారణ మాని గాయత్రిని జపించరాదు. అగ్నిహోత్రమున హోమము చేయరాదు. దేవతలను, ఋషులను, పితరులను తర్పణము చేయరాదు. ఇదే సనాతనమైన ధర్మము సర్వపాపనాశకము, మోక్ష హేతువు. ఇది బ్రాహ్మణులకు నిత్యధర్మము. బ్రహ్మచారి, గృహస్థ, వానప్రస్థ యతులకిది ధర్మము. ఇట్లు చేయనిచో ప్రత్యవాయము కల్గును. బ్రాహ్మణుడు ప్రమాదమున చేయనిచో నీటిమధ్యలో నిలిచి అష్టోత్తరశత గాయత్రిని జపించి, ఒక్క ఉపవాసము చేసిన శుద్ధుడగును. యతి భస్మధారణ వదలిన, ఒకరోజు ఉపవాసముచేసి, సహస్ర ప్రణవము చేసిన శుద్ధుడగును. అట్లు చేయనిచో ఇంద్రుడు యతులను తోడేళ్ళకు పారవైచును. భస్మములేనిచో సర్వభస్మనుకాని దాహనజన్యము (కాల్చి వేసినది)కాని మరొకటి కాని వశ్యమంత్రపూతమును ధరించవలెను. ఇట్లు ఉదయము చేసినచో, రాత్రి చేసిన పాపము పోవును. స్వర్ణస్తేయమువలన విముక్తుడగును, మధ్యాహ్నమునందు మాధ్యందిన సంధ్య చేసికొని సూర్యాభిముఖుడై ధ్యానించుచున్నవాడై ఇది చదివినచో సురాపాన పాతక విముక్తుడగును, స్వర్ణస్తేయ పాతక విముక్తుడగును. బ్రహ్మ హత్యాపాతక విముక్తుడగును.

మం.శ్లో॥ గోవధా త్పూతో భవత్యశ్వవధా త్పూతో భవతి, గురువధా త్పూతో భవతి,
మాతృవధా త్పూతో భవతి, పితృవధా త్పూతో భవతి, త్రికాల మేతత్ప్రయుంజాన
స్సర్వ వేదపారాయణ ఫల మవాప్నోతి సర్వతీర్థఫల మశ్నుతే అనవబ్రువ స్సర్వ
మాయురేతి విందతే ప్రాజాపత్యగ్ం రాయస్పోషం గౌపత్య మేవ మావర్తయే దుపనిషద
మిత్యాహ భగవా స్సదాశివ స్సామ్బ స్సదాశివ స్సామ్బః [6]

తా:- గోహత్యనుండి విముక్తుడగును, అశ్వవధనుండి విముక్తుడగును. గురువధనుండి విముక్తుడగును. త్రికాలములందును దీనిని ప్రయోగించినవారై సర్వ వేదపారాయణ ఫలము పొందును. సర్వతీర్థ ఫలము పొందును. పాపరహితుడై దీర్ఘాయువునందును. ప్రాజాపత్యమును రాయస్పోషమును, గోపత్యమును పొందును. దీనిని పఠించ వలెను అని భగవానుడు శ్రీ సాంబసదాశివుడు చెప్పెను.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ అథ భుసుండో జాబాలో మహాదేవగ్ం సామ్బం ప్రణమ్య పునః పప్రచ్ఛ కిం నిత్యం బ్రాహ్మణానాం కర్తవ్యం యదకరణే ప్రత్యవైతి బ్రాహ్మణః, కః పూజనీయః కోవా ధ్యేయః కః స్మర్తవ్యః కథం ధ్యేయః క్వ స్థాతవ్యమేతద్బ్రూహీతి [1]

తా:- తరువాత జాబాలుడైన భుసుండుడు సాంబమహాదేవుని నమస్కరించి మరల నడిగెను, "బ్రాహ్మణులకు నిత్యకర్తవ్యమేది? దేనిని చేయకున్న బ్రాహ్మణునకు ప్రత్యవాయము కల్గును? ఎవరు పూజనీయుడు? ఎవరు ధ్యానింపదగినవాడు? స్మరింపదగిన వాడెవరు? ఏది ఉండదగినది? ఇదినాకు చెప్పుము! అని."

మం.శ్లో॥ సమాసేన తగ్ం హోవాచ ప్రాగుదయాన్నిర్వర్త్య శౌచాదికం తతః స్నాయాన్మార్జనం రుద్రసూక్తైస్తతశ్చాహతం వాసః పరిధత్తే పాప్మనోపహత్యా ఉద్యంత మాదిత్య మభిధ్యాయన్భద్ధూళితాఙ్గం కృత్వా యథాస్థానం భస్మనా త్రిపుంద్రం శ్వేతేనైవ రుద్రాక్షాన్ శ్వేతాన్ బిభృయాన్నైన్న తత్రసమ్మర్శస్తథాఽన్యే మూర్ధ్ని చత్వారింశచ్ఛిఖాయామేకం త్రయంవా శ్రోత్రయోర్ద్వాదశ కంఠే ద్వాత్రింశత్, బాహ్వోష్షోడశషోడశ ద్వాదశద్వాదశ మణిబంధయోష్షట్ షడంగుష్ఠయోః తత స్సంధ్యాం సకుశోఽహరహరుపాసీతాగ్నిర్జ్యోతి రిత్యాదిభి రగ్నౌ జుహుయాచ్ఛివలింగం త్రిసంధ్యామభ్యర్చ్య కుశే ష్వాసీనో ధ్యాత్వా సామ్బం మామేవ వృషభారూఢం హిరణ్యబాహుం హిరణ్యవర్ణం హిరణ్యరూపం పశుపాశవిమోచకం పురుషం కృష్ణపింగళ మూర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపం సహస్రాక్షగ్ం సహస్రశీర్షగ్ం సహస్రచరణం విశ్వతోబాహుం విశ్వాత్మాన మేక మద్వైతం నిష్కళం నిష్క్రియగ్ం శాంతగ్ం శివ మక్షర మవ్యయగ్ం హరి హర హిరణ్యగర్భ స్రష్టార మప్రమేయ మవాద్యంతగ్ం రుద్ర సూక్తై రభిషిచ్య సితేన భస్మనా శ్రీఫల దళైశ్చ త్రిశాఖై రార్ద్రై రనార్ద్రైర్వా నైతత్ర సంస్పర్శ స్తత్పూజా సాధనం కల్పయేచ్ఛ నైవేద్యం [2]

తా:- సంగ్రహముగా అతనికి చెప్పెను. సూర్యోదయమునకు పూర్వము శౌచాదికము నిర్వర్తించి తరువాత స్నానముచేసి రుద్రసూక్తములతో మార్జనముచేసి స్నానము చేయవలెను. తర్వాత ఉత్తరించని క్రొత్తవస్త్రము కట్టుకొనవలెను. పాప్మనో పహత్యా, ఉద్యంత మాదిత్యం అను మంత్రముంచే సూర్యుని ఉపాసించి భస్మోద్ధూళనముచేసి తగు స్థానములందు భస్మచే త్రిపుండ్రమును పెట్టి శ్వేతరుద్రాక్షలను ధరించవలెను. ఇక్కడ ఆలోచన అక్కరలేదు. తలపై

నలువది, శిఖలో ఒకటి, మూడుగాని, చెవులకు పంద్రెండు, కంఠమున ముప్పదిరెండు, బాహువులకు పదారు, మణికట్టునందు పంద్రెండు, పంద్రెండు, బొటనవేళ్ళయందు, ఆరారు ధరించి దర్భచేతికిపెట్టుకొని సంధ్య ప్రతిదినము ఉపాసించవలెను. అగ్నిర్జ్యోతి రిత్యాది మంత్రములచే అగ్నియందు హోమము చేయవలెను. శివలింగమును త్రిసంధ్యలందును పూజించి దర్భాసనముపై కూర్చుండి సాంబుడనైన నన్ను ధ్యానించి వృషభారూఢుడు హిరణ్యబాహుడు హిరణ్యవర్ణుడు హిరణ్యరూపుడు పశుపాశవిమోచకుడు పురుషుడు కృష్ణపింగళవర్ణుడు ఊర్ధ్వరేతుడు విరూపాక్షుడు విశ్వరూపుడు సహస్రాక్షుడు, సహస్రశీర్షుడు, సహస్రచరణుడు, విశ్వతోబాహుడు, విశ్వాత్ముడు, ఏకరూపుడు, అద్వైతుడు, నిష్కళుడు, నిష్క్రియుడు, శాంతుడు, శివుడు అక్షరుడు, అవ్యయుడు, హరిహరహిరణ్యగర్భ స్రష్ట, అప్రమేయుడు, అనాద్యంతుడు నగు శివుని రుద్రసూక్తములతో అభిషేకించి తెల్లని భస్మతో మూడుదళములున్న మారేడు దళములతో (పచ్చివైనా సరే, ఎండువైనా సరే ఈ విషయమున పట్టింపులేదు.) పూజా సామగ్రిని, నైవేద్యమును కల్పించవలెను.

మం.శ్లో॥ తత శ్చైకాదశ గుణ రుద్రో జపనీయ ఏక గుణోఽనంత షడక్షరోఽష్టాక్షరో వా శైవో మంత్రో జపనీయః, ఓ మిత్యగ్రే వ్యాహరేన్నమ ఇతిపశ్చా త్తత శ్శివాయే త్యక్షర త్రయం ఓమిత్యగ్రే వ్యాహరే న్నమఇతి పశ్చాత్తతో మహాదేవాయేతి పంచాక్షరాణి నాత స్తారకః పరమో మంత్ర స్తారకోఽయం పంచాక్షరః కోఽయం శైవో మనుః శైవ స్తారకోఽయ ముపదిశ్యతే మను రవిముక్తే శైవేభ్యో జీవేభ్యః శైవోఽయమేవ మంత్ర స్తారయతి సఏవ బ్రహ్మోపదేశో బ్రహ్మణోమోఽహం పవన స్సోమోఽహం పవతే సోమోఽహం జనితామతీనాగ్ం సోమోఽహం జనితాపృథివ్యా స్సోమోఽహం జనితాగ్నే స్సోమోఽహం జనితా సూర్యస్య సోమోఽహం జనితేంద్రస్య సోమోఽహం జనితోత విష్ణో స్సోమోఽహమేవ జనితా స య శ్చంద్రమసో దేవానాం భూర్భువః స్వరాదీనాగ్ం సర్వేషాం లోకానాంచ విశ్వం భూతం భువనం చిత్రం బహుధాజాతం, జాయమానంచయత్, సర్వస్య సోమోఽహమేవ జనితా విశ్వాధికో రుద్రో మహర్షిః హిరణ్యగర్భాది నహం జాయ మానాన్ పశ్యామి, యో రుద్రో అగ్నౌ యో అప్సు య ఓషధీషు యో రుద్రో విశ్వా భువనా వివేశైవమేవాహ మేవాత్మాంతరాత్మా. బ్రహ్మజ్యోతి ర్యస్మా న్నమత్తోఽన్య త్పరోఽహమేవ పరో విశ్వాధికో మా మేవ విదిత్వాఽమృతత్వమేతి తరతి శోకం మామేవ విదిత్వా సాంసృతికీం రుజం ద్రావయామి తస్మాదహగ్ం రుద్రో య స్సర్వేషాం పరమా గతి స్సోఽహం సర్వాకారః [3]

తా॥ అంతట రుద్రము పదకొండుసార్లుగాని, ఒక్కపారిగాని జపించవలెను, షడక్షరముగాని అష్టాక్షరముగాని శైవమంత్రము జపించదగినది. ఓం అని ముందుగా చెప్పి నమః అని శివాయ అనవలెను. ఓం అని నమః అని

మహాదేవాయ అనవలెను. ఇవే పంచాక్షర అష్టాక్షర మంత్రములు. ఇంతకన్న తారకమంత్రములేదు. ఇదే తారకమైన పంచాక్షరమంత్రము. శైవమైన మూలమంత్రమేదన్న ఈ తారకమంత్రమే ఉపదేశింపబడును. అవిముక్త క్షేత్రమున-కాశియందు శైవులైన జీవులకు ఈ శైవతారక మంత్రమే తరింపజేయును. అదే బ్రహ్మోపదేశము. బ్రహ్మసోముడను నేనే, పవన సోముడను నేనే వీచుచున్నాను. బుద్ధికి జనితను నేనే. సోముడను, పృథివికి జనకుడను, అగ్నికి జనకుడను సూర్యునికి జనకుడను. సూర్యునకు ఇంద్రునకు విష్ణునికి జనకుడైన సోముడను నేనే. చంద్రునికి భూర్భువ స్వరాములకు దేవతలకు, సర్వలోకములకు ఈ భూతమైన విశ్వము. భువనము చిత్రమైనది. బహువిధముల పుట్టినది, పుట్టుచున్న దేదున్నదో దానికంతటికి సోముడనైన నేనే జనకుడను. విశ్వాధికుడనైన రుద్రుడను, మహర్షిని. జాయమానులైన హిరణ్యగర్భాదులను చూచుచున్నాను. ఏ రుద్రుడు అగ్నియందున్నాడో, నీటియందు ఓషధులందున్నాడో, విశ్వభువనములను వ్యాపించియున్నాడో అతడు నేనే. అంతరాత్మను. బ్రహ్మను, జ్యోతిస్సును, ఏ నాకన్న వేరులేదో, పరుడులేదో నేనే పరుడను, విశ్వాధికుడను. నన్నెరిగిన అమృతత్వమునందును, శోకమును తరించును. నన్ను తెలిసియే సంసార బాధను పోగొట్టుదును. కాన నేనే రుద్రుడను. సర్వులకు పరమగతి ఎవరో, ఆ సర్వాకారుడను నేనే.

మం.శ్లో॥ యతో వా ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి, యత్ప్రయం త్యభిసంవిశంతి, తం మామేవ విదిత్వోపాసిత భూతేభి ర్దేవేభి రభీష్టంతోఽహమేవ, భీషాస్మాద్వాతః పవతే, భీషో దేతి సూర్యః, భీషాస్మా దగ్ని శ్చేంద్రశ్చ, సోమోఽతఏవ యోహగ్ం సర్వేషా మధిష్ఠాతా సర్వేషాం చ భూతానాం పాలక స్సోఽహం పృథివీ సోఽహ మాపస్సోఽహం తేజస్సోఽహం వాయుస్సోఽహం కాలస్సోఽహం దిశ స్సోఽహ మాత్మా మయి సర్వం ప్రతిష్ఠితమ్, బ్రహ్మవి దాప్నోతివరమ్, బ్రహ్మ శివోమే అస్తు సదాశివోమ్, అచక్షు ర్విశ్వత శ్చక్షు రకర్ణో విశ్వతః కర్ణ అపాదో విశ్వతః పాద అపాణి ర్విశ్వతఃపాణి రహ మశిరా విశ్వతశ్శిరా విద్యా మంత్రైక సంశ్రయో విద్యా రూపో విద్యామయో విశ్వేశ్వరోఽహమజరోఽహమ్. మామేవం విదిత్వా సగ్ంసృతిపాశాత్ ప్రముచ్యతే తస్మా దహం పశుపాశవిమోచకః పశవశ్చామానవాంతం మధ్యవర్తినశ్చ యుక్తాత్మానో యతంతే మామేవ ప్రాప్తుం ప్రాప్యంతే మాం నపునరావర్తంతే నపునరావర్తంతే త్రిశూల గాం కాశీ మధిశ్రిత్య త్యక్తాసవోఽపి మయ్యేవ సంవిశంతి ప్రజ్వల ద్వహ్నిగంహవి ర్యథా నయజమాన మాసాదయతి తథా సంత్యక్త్వా కుణపం న తత్తాదృశం పురా ప్రాప్నువంతి ఏషఏవాదేశ ఏష ఉపదేశ ఏషఏవ పరమో ధర్మ స్తస్మాత్తత్ర కదాచి న్న ప్రమదితవ్యం తత్రో ద్ధూళనత్రిపుండ్రాభ్యాం తథా రుద్రాక్షధారణా త్తథా మదర్చనాచ్చ ప్రమాదేనాపి నాంతర్దేవ సదనేపురీషంకుర్యా ద్వ్రతాన్న ప్రమదితవ్యం తద్దితవ

స్తద్ధి తపః కాశ్యామేవ ముక్తికామానాం తత్త్యాజ్యం మోచకోఽహ మవిముక్తే నివసతాం నావిముక్తాత్పరం స్థానం నావిముక్తాత్పరం స్థానం నావిముక్తాత్పరం స్థానం[4]

తా:- ఎవరి వలన ఈ భూతములు పుట్టుచున్నవో, దేనివలన పుట్టినవి జీవించుచున్నవో. దేనియందు లయ మగుచున్నవో, ఆ నన్ను తెలిసికొనియే భూతముల నుపాసించు దేవతలను కోరువారికి కోరికలిచ్చునది నేనే. నావలన భయము వలననే గాలి వీచుచున్నది. సూర్యుడుదయించుచున్నాడు. అగ్ని, ఇంద్రుడు . ఇతనివలన భయముచేతనే పని చేయుచున్నాడు. కావనే సోముడను, సర్వులకు అధిష్ఠాతను. అన్ని భూతములకు పాలకుడను, పృథివి నేనే. నీటిని నేనే. తేజస్సును, వాయువను, కాలుడను, దిక్కులను, నేనే ఆత్మను నాయందు సర్వము ప్రతిష్ఠితమై యున్నది. బ్రహ్మ నెరిగినవాడు పరమును పొందును. శివుడగు బ్రహ్మనాశగు గాక. అచక్షువును విశ్వచక్షువును, అకర్ణుడను విశ్వకర్ణుడను, అపాదుడను, విశ్వపాదుడను, అపాణిని, విశ్వపాణిని, అశిరస్కుడను, విశ్వశిరస్కుడను. విద్యా మంత్రైక సంశ్రయుడను, విద్యారూపుడను, విద్యామయుడను విశ్వేశ్వరుడను అరుడను. నన్నిట్లు తెలిసిన సంసార పాశమునుండి విముక్తుడగును. కాన నేను పశుపాశ విమోచకుడను. పశువు లనగా మానవుల వరకు ఉన్న జీవులు. వారందరు నియమము కలవారై నన్ను పొందుటకు ప్రయత్నింతురు. నన్ను పొందుదురు. ఇక తిరిగిరారు. త్రికూలగ యగు కాశిలో ఉండి ప్రాణము పోయినవారు కూడ నాయందే ప్రవేశింతురు. ప్రజ్వలించు వహ్నిని పొందిన హవిస్సు యజమానుని పొందునట్లు, కుణపము (శవము)ను వదలి, ఇక పొందరు. ఇది ఆదేశము. ఇదే ఉపదేశము. ఇది పరమ ధర్మము. సత్యమును మరువరాదు. ఉద్ధూళన త్రిపుండ్రములను, రుద్రాక్షధారణను, నా అర్చనను మరువరాదు. పొరపాటున కూడ దేవాలయమున పురీషోత్సర్జన చేయరాదు. వ్రతము మానరాదు, అదే తపస్సు. ముక్తికాములు కాశియందే దేహత్యాగము చేయవలెను. కాశియందు నివసించువారికి మోక్షదుడను నేనే. అవిముక్తముకన్న గొప్ప క్షేత్రము లేదు.

మం.శ్లో॥ కాశ్యాం స్థానాని చత్వారి, తేషామభ్యర్హిత మంతర్గృహం తత్రాప్య విముక్త మభ్యర్హితం తత్రస్థానాని షట్, తన్మధ్యే శివాగార మభ్యర్హితం తత్ర ప్రాద్యా మైశ్వర్యస్థానం దక్షిణాయాం విచాలనస్థానం పశ్చిమాయాం వైరాగ్యస్థాన ముత్తరాయాం జ్ఞానస్థానం తస్మిన్య దంత ర్నిర్లిప్త మవ్యయమనా ద్యనంత మశేష వేద వేదాంత వేద్య మనిర్దేశ్య మనిరుక్త మప్రచ్యవ మాశాస్య మద్వైతం సర్వాధార మనాధార మనిరీక్ష్య మహరహ ర్బ్రహ్మ విష్ణు పురందరా ద్యమరవరసేవితం మామేవ జ్యోతిస్స్వరూపం లింగం మామేవోపాసి తవ్యం తదేవోపాసితవ్యం నైవ భాసయంతి తల్లింగం భానుశ్చంద్రోఽగ్ని ర్వాయుః స్వప్రకాశం విశ్వేశ్వరాభిధం పాతాళ మధితిష్ఠతి తదేవాహం తత్రార్పితోఽహగ్ం సాక్షాదర్పిత స్త్రిశాఖై ర్బిల్వదళై ర్దిప్తైర్వాయోఽభి స్వంపూజయే న్మన్మనో

మయ్యాహితాసు ర్మయ్యేవార్పితాఖిల కర్మా భస్మ దిగ్ధాంగో రుద్రాక్షాభరణో మామేవ సర్వభావేన ప్రపన్నో మదేక పూజానిరత స్సంపూజయే త్తదహమస్మాద్విమోచయామి సంసృతి పాశాదహరహ రభ్యర్చ్య విశ్వేశ్వరం లింగం తత్ర రుద్ర సూక్తై రభిషిచ్య తదేవ స్నపనం పయస్త్రిః పీత్వా మహాపాతకేభ్యో ముచ్యతే న శోక మాప్నోతి ముచ్యతే సంసార బంధనాత్ [౨]

తా:- కాశియందు నాల్గు స్థానములు. వాటిలో పూజ్యమైనది అంతర్గృహము. దానిలో అవిముక్తము గొప్పది. అక్కడ అయిదు స్థానములు. ఆ మధ్యలో శివాలయము గొప్పది. అందు తూర్పున ఐశ్వర్యస్థానము, దక్షిణమున విదాలనస్థానము, పశ్చిమమున వైరాగ్యస్థానము, ఉత్తరమున జ్ఞానస్థానము, దానియందు నిర్లిప్తుడు, అవ్యయుడు, అనాది, అనంతుడు, అశేష వేద వేదాంత వేద్యుడు, అనిర్దేశ్యుడు, అనిరుక్తుడు, అప్రపంచ్యుడు, కోరదగినవాడు, అద్వైతుడు, సర్వాధారుడు, అనాధారుడు, అనిరీక్ష్యుడు, ప్రతిదినము బ్రహ్మవిష్ణు, ఇంద్రాదులచే సేవితుడు నైన నన్ను, జ్యోతిస్వరూపుని, లింగరూపుని, ఉపాసించవలెను. ఆ లింగమును సూర్యుడుగాని, చంద్రుడుకాని అగ్నికాని ప్రకాశింప చేయలేవు. స్వప్రకాశుడు, విశ్వేశ్వరుడు పాతాళము నధిష్ఠించి యుండును. అతడే నేను. అక్కడ నన్ను త్రిశాఖలైన బిల్వపత్రములచే ఎవడు పూజించునో నాయందే మనస్సునుంచి ప్రాణములు నాపైనుంచి నాయందర్పించిన సకలకర్మలు కలవాడై భస్మ దిగ్ధాంగుడై రుద్రాక్షాభరణుడై సర్వభావముతో నన్నే ప్రసన్నుడై నాపూజయందే ఆసక్తి కలవాడై పూజించవలెను. దానిని నే ననుభవింతును. అతనిని సంసార పాశమునుండి ముక్తిని చేయుదును. విశ్వేశ్వరలింగమును ప్రతిదినమును పూజించి రుద్రసూక్తములచే అభిషేకించి, ఆ స్నానోదకమును ముమ్మారు త్రాగిన మహాపాతకములనుండి విముక్తుడగును. శోకమును పొందడు. సంసారబంధమునుండి విముక్తుడగును.

మం.శ్లో॥ త దనభ్యర్చ్య నాశ్నీయా త్ఫల మన్న మన్యద్వా యదశ్నీయా ద్రేతో భక్షీ భవే న్నాపః పిబే ద్యది పిబే త్పూయపో భవేత్ ప్రమాదేనై కదా త్వనభ్యర్చ్య మాంభక్త్వా భోజయిత్వా కేశా న్వాపయిత్వా గవ్యానాం పఞ్చసంగృహ్యోపోష్య జలే రుద్రస్నానం జపే త్త్రివారం రుద్రానువాక మాదిత్యం పశ్య న్నభిధ్యాయన్ స్వకృతకర్మకృత్ రౌద్రై రేవ మంత్రైః కుర్యా న్మార్జనం తతో భోజయిత్వా బ్రాహ్మణా న్పూతో భవతి. అన్యథా పరేతో యాతనా మశ్నుతే, పత్రైః ఫలై ర్వాపుష్పైర్వాఽభిపూజ్య విశ్వేశ్వరం మాం తతోఽశ్నీయా త్కాపిలేన పయసాఽభిషిచ్య రుద్రసూక్తేన మామేవ శివలింగరూపిణం బ్రహ్మహత్యాయాః పూతో భవతి కాపిలేన దధ్నాఽభిషిచ్య సురాపానా త్పూతో భవతి కాపిలేనాజ్యేనాభిషిచ్య స్వర్ణస్తేయా త్పూతో భవతి మధునాభిషిచ్య గురుదారగమనా త్పూతో భవతి సితయా శర్కర యాభిషిచ్య సర్వజీవవధా త్పూతో భవతి క్షీరాదిభి రేతై

రభిషిచ్య సర్వా నవాప్నోతి కామాన్, ఇత్యేకైకం మహిన్ ప్రస్థశతం మహాన్ ప్రస్థశతమానై శ్శతై రభిపూజ్య ముక్తో భవతి సంసార బంధనాత్ [6]

తా:- నన్ను పూజించకుండ ఫలముకాని, అన్నముకాని, దేనినికాని తినరాదు. తిన్నచో రేతోభక్షి యగును. నీరు త్రాగరాదు. త్రాగెనా పూయపుడగును. పొరపాటున నన్ను పూజించక భుజించిన, భోజనము చేయించిన, దానికి ప్రాయశ్చిత్తముగా లంఘనము చేయించుకొని పంచగవ్యప్రాశనచేసి ఉపవసించి జలమున రుద్రస్నానముచేసి ముమ్మారు రుద్రానువాకము జపించి సూర్యుని చూచుచు ధ్యానించి నిత్యకర్మచేసి రుద్రానువాకములతో మార్జన చేసికొని బ్రాహ్మణులకు భోజనము పెట్టిన పవిత్రుడగును. లేనిచో చనిపోయిన తర్వాత యాతన ననుభవించును. విశ్వేశ్వరుడైన నన్ను పత్రములతో ఫలములతో పూజించి భుజించవలెను. కపిలగోక్షీరములతో రుద్రసూక్తముతో శివలింగరూపివైన నన్ను అభిషేకించిన బ్రహ్మహత్యనుండి పూతుడగును. కపిలగోదధితో అభిషేకించిన సురాపానమునుండి పవిత్రుడగును. కపిలగోఘృతమున అభిషేకించిన స్వర్ణస్తేయమునుండి విముక్తుడగును. తేనెతో అభిషేకించిన గురుదారగమనమునుండి ముక్తుడగును. శర్కరతో అభిషేకించిన సర్వజీవ వధనుండి పూతుడగును. క్షీరాది సర్వములచే అభిషేకించిన సర్వకామములను పొందును. ప్రస్థశతమానములగు నీటిచే పూజించిన సంసార బంధన విముక్తుడగును.

మం.శ్లో॥ మా మేవ శివలింగరూపిణ మార్ద్రాయాం పౌర్ణమాస్యాం వాఽమావాస్యాయాం వా మహావ్యతీపాతే గ్రహణే సంక్రాంతా వభిషిచ్య తిలై స్సతండులై స్సయవై స్సంపూజ్య బిల్వదళై రభ్యర్చ్య కాపిలే నాజ్యాన్వితగంధసారధూపైః పరికల్ప్య దీపం నైవేద్యం సాజ్య ముపాహారం కల్పయిత్వా దద్యా త్పుష్పాంజలి మేవం ప్రయతోఽభ్యర్చ్య మమ సాయుజ్య మేతి శతైర్మహాప్రస్థై రఖండై స్తండులై రభిషిచ్య చంద్రలోక కామ శ్చంద్ర లోక మవాప్నోతి తిలై రేతావద్భి రభిషిచ్య వాయులోకకామో వాయులోక మవాప్నోతి మాషై రేతా వద్భి రభిషిచ్య వరుణలోక కామో వరుణలోక మవాప్నోతి యవై రేతా వద్భి రభిషిచ్య సూర్యలోక కామ స్సూర్యలోక మవాప్నోతి ఏతై రేతా వద్భిః ద్విగుణై రభిషిచ్య స్వర్గలోక కామః స్వర్గలోక మవాప్నోతి, ఏతై రేతావద్భి శ్చతుర్గుణై రభిషిచ్య బ్రహ్మలోక కామో బ్రహ్మలోక మవాప్నోతి, ఏతై రేతావద్భి శ్శతగుణై రభిషిచ్య చతుర్జాలం బ్రహ్మకోశం య న్మృత్యు ర్నావపశ్యతి తమతీత్య మల్లోకకామో మల్లోక మవాప్నోతి నాన్యం మల్లోకాత్పరం యమవాస్య నశోచతి వస పునరావర్తతే నస పున రావర్తతే [7]

తా:- శివలింగరూపినగు నన్ను ఆర్ద్రా నక్షత్రమున పూర్ణిమనాడు, అమావాస్యనాడు, మహావ్యతీపాతయందు (దర్శకునములలో,) గ్రహణ సమయమున, సంక్రాంతియందు తిలలు తండులములు యవలతో అభిషేకించి బిల్వదళము లతో పూజించి కపిల గోసంబంధమైన ఆజ్యాన్వితమైన గంధసారధూపములు కల్పించి, దీపము నైవేద్యము సాజ్యమైన ఉపాహారము కల్పించి పుష్పాంజలి నియ్యవలెను. ఇట్లు ప్రయతుడై పూజించి నా సాయుజ్యమును పొందును. అఖండ మైన తండులములు వంద ప్రస్థములతో (మానికలతో) అభిషేకించిన చంద్రలోక కాముడు చంద్రలోకమునందును. అంతే తిలంచే అభిషేకించిన వాయులోక కాముడు వాయులోకమునందును. అన్ని మాషములచే అభిషేకించిన వరుణ లోక కాముడు వరుణలోకము నందును. అన్నే యవలతో అభిషేకించిన సూర్యలోక కాముడు సూర్యలోకమునందును. వీనికి రెట్టింపు వానిచే అభిషేకించిన స్వర్గలోకమునందును. నాల్గు రెట్లు వీనిచే అభిషేకించిన బ్రహ్మలోక కాముడు బ్రహ్మలోకమునందును. వందరెట్లు వీనిచే నభిషేకించిన ఎక్కడైతే మృత్యువును చూడడో అట్టి చతుర్ముఖమైన బ్రహ్మ లోకమును దాటి నాలోకకాముడు నా లోకమునే పొందును నాలోకముకన్న పరలోకములేదు. దీనిని పొంది విచారించడో, తిరిగిరాడో, అతడు తిరిగిరాడు.

మం.శ్లో॥ లింగరూపిణం మాం సంపూజ్య చింతయంతి యోగిన స్సిద్ధా సిద్ధిం గతా యజంతి యజ్వానో మామేవ స్తువంతి దేవా స్సాంగా స్సోపనిషదస్సేతిహాసా నమత్తో ఽన్యదహమేవ సర్వం మయి సర్వం ప్రతిష్ఠితం తతఃకాశ్యాం ప్రయతై రేవాహ మన్వహం పూజ్య స్తత్ర గణా రౌద్రాననా నానాముఖా నానాశస్త్రధారిణో నానారూపధరా నానా చిహ్నితా స్తే సర్వే భస్మ దిగ్ధాంగా రుద్రాక్షాభరణాః కృతాంజలయో నిత్య మభిధ్యాయంతి, తత్ర పూర్వస్యాం దిశి బ్రహ్మ కృతాంజలి రహర్నిశం, మా ముపాస్తే దక్షిణస్యాం దిశి విష్ణుః కృత్వైవ మూర్ధాంజలిం మా ముపాస్తే ప్రతీచ్యా మింద్ర స్సన్న తాంగ ఉపాస్తే ఉదీచ్యా మగ్నిరాయ మమానురక్తా హేమాంగ విభూషణా హేమవస్త్రా మా ముపాసతే మా మేవ దేవా శ్చతుర్మూర్తిధరా దక్షిణాయాం దిశి ముక్తి స్థానం తన్ముక్తిమంటపసంజ్ఞితం తత్రానేకగణాః పాలకా స్సాయుధాః పాపఘాతకా స్తత్ర ఋషయ శ్శాంభవాః పాశుపతా మహాశైవా వేదావ తగ్ంసం శైవం పంచాక్షరం జపంత స్తారకం సప్రణవం మోదమానా స్తిష్ఠంతి, తత్రైకా రత్నవేదికా తత్రాహమాసీనః కాశ్యాగ్ం స్త్యక్తకుణపాంశ్చైవా నానీయ స్వస్యాంకే సన్నివేశ్య భసితరుద్రాక్షభూషితా నుపస్పృశ్య మాభూ దేతేషాం జన్మ మర్త్యం చేతి తారకగ్ం శైవం మను ముపదిశామి తత స్తే ముక్తా మా మనువిశంతి విజ్ఞానమయేనాంగేన నపునరావర్తంతే [8]

తా:- లింగరూపినైన నన్ను పూజించి యోగులు చింతింతురు. సిద్ధులు సిద్ధిని పొందుదురు. యజ్వులు యాగములు చేయుదురు. దేవతలు సాంగ వేదములు, ఉపనిషత్తులు, ఇతిహాసములు నన్నే స్తుతించును. నాకన్న వేరేమియులేదు. నేనే సర్వము. నాయందే సర్వము ప్రతిష్ఠితమైయున్నది. కాన కాశియందు ప్రయతులైన వారిచే నేనే ప్రతిదినము పూజ్యుడను. అక్కడ రౌద్రాననులు, నానాముఖులు, నానాశస్త్రధారులు, నానారూపధారులు, నానా చిహ్నితులువైన గణములున్నారు, వారందరును భస్మదిగ్ధాంగులై రుద్రాక్షాభరణులై కృతాంజలులై నిత్యమునన్ను ధ్యానింతురు. అందు బ్రహ్మ దోసిలొగ్గి తూర్పుదిక్కునను, విష్ణువు శిరమున దోసిలొగ్గి దక్షిణ దిక్కునను, ఇంద్రుడు సన్నతాంగుడై పశ్చిమ దిక్కునను, ఉత్తరమున ఉమానురక్తులు, హేమాంగ విభూషణులు, హేమవస్త్రులు దేవతలు నన్నుపాసింతురు. దక్షిణ దిక్కున ముక్తిమంటపమను ముక్తిస్థానమును అనేకగణములు, సాయుధులు, పాపహారకులు, ఋషులు, శాంభవులు. పాశుపతులు, మహాశైవులు, వేదశిరోభూషణమైన శివ పంచాక్షరమంత్రమును ప్రణవముతో కూడిన తారకమును జపించుచు సంతోషించుచు ఉందురు. అక్కడ ఒక రత్న వేదిక ఉన్నది. అక్కడ నేను కూర్చుండి కాశిలో ప్రాణము విడిచినవారిని నా తొడలమీదికి తీసికొని భస్మ రుద్రాక్షభూషితులను స్పృశించి వీరికి మర్త్య జన్మ కలుగకుండుగాక అని శైవతారక మంత్రోపదేశము చేయుదును. అప్పుడు వారు ముక్తులై విజ్ఞానమయ శరీరముతో నాలో ప్రవేశింతురు. ఇక తిరిగిరారు.

మం.శ్లో॥ హుతాశన ప్రతిష్ఠగ్ం హవి రివ తత్రైవ ముక్త్యర్థ ముపదిశ్యతే శైవోఽయం మంత్రః పంచాక్షర స్తన్ముక్తిస్థానం తత ఓంకార రూపం తతో మదర్పిత కర్మణాం మదావిష్టచేతసాం మద్రూపతా భవతి, నాఽన్యేషామియం బ్రహ్మవిద్యేఽయం బ్రహ్మవిద్యా ముముక్షవః కాశ్యా మేవాసినా వీర్యవంతో విజ్ఞానమయం బ్రహ్మకోశం చతుర్జాలం బ్రహ్మకోశం యన్మృత్యు ర్నావపశ్యతి యం బ్రహ్మ నావపశ్యతి య మింద్రాగ్నీ నావపశ్యేతాం యం వరుణాదయో నావపశ్యంతి తమేవ తత్తేజః పుష్టవిద్యావగ్ం హైమ ముమాం సంశ్లిష్య వసంతం చంద్రకోటిసమప్రభం చంద్రకిరీటగ్ం సోమసూర్యాగ్ని నయనం భూతిభూషితవిగ్రహం శివం మామేవ మభిధ్యాయంతో ముక్తకిల్బిషాస్త్యక్తబన్ధా మయ్యేవ లీనాః భవంతి యేచాన్యే కాశ్యాం పురీషకారిణః ప్రతిగ్రహపరాః త్యక్త భస్మ ధారణాః త్యక్త రుద్రాక్షధారణా స్త్యక్త గ్రహయాగా స్త్యక్త విశ్వేశార్చనా స్త్యక్తపంచాక్షర జపా స్త్యక్తభైరవార్చనా భైరవీం ఘోరాం యాతనాం నానావిధాం కాశ్యాం పరేతా భుక్త్వా తత శ్శుద్ధా మాం ప్రపద్యంతే చాంతర్గృహే రేతో మూత్రం వా విసృజంతి తదా తే సించతే పితౄన్ తమేవ పాపకారిణం మృతం పశ్యన్ నీలలోహితో భైరవ స్తం

పాతయత్యస్త్రమండలే జ్వలజ్జ్వలనకుండేష్వన్యేష్వపి తతశ్చాప్రమాదేన నివసేదప్రమాదేన నివసేత్కాశ్యాం లిఙ్గరూపిణ్యా మిత్యుపనిషత్ (భస్మజాబాలోపనిషత్సమాప్తా) [౭]

తా:- అగ్నిలో చేసిన హవిస్సువలె అక్కడనే శైవ పంచాక్షర మంత్రము ముక్తికై ఉపదేశింపబడును. అది ముక్తిస్థానము. అటునుండి ఓంకారరూపము. అక్కడనుండి నాయందు కర్మ నర్పించినవారికి మదాభీష్టచేతస్కులకు మద్సామీప్యము కలుగును. ఇతరులకు కలుగదు. ఇదే బ్రహ్మవిద్య, మోక్షము గోరువారు కాశియందే ఉండినవారై వీర్యవంతులై విజ్ఞానమయమైన బ్రహ్మకోశమును, చతుర్థాంశమైన బ్రహ్మకోశమును - దేనిని మృత్యువు చూడదో, బ్రహ్మ చూడదో, ఇంద్రాగ్నులు చూడరో, వరుణాదులు చూడరో, ఆ తేజః పుంజములు పార్వతిని కౌగలించుకొనియున్న దానిని, కోటిచంద్రుల కాంతికల దానిని, చంద్రకిరీటము కలదానిని, చంద్రసూర్యవహ్ని నేత్రుని, విభూతి భూషిత విగ్రహుని శివుడైన నన్ను ధ్యానించుచు, పాపము పోయినవారై బంధముక్తులై నాయందే లీనమైనవారై అగుదురు. ఇక మిగిలినవారు కాశిలో పురీషోత్సర్జనము చేయువారు, ప్రతిగ్రహపరులు, భస్మధారణము మానినవారును రుద్రాక్ష ధారణ చేయనివారు, గృహయాగములు వదలినవారు, విశ్వేశ్వరార్చన చేయనివారు, పంచాక్షరజపములేనివారు, భైరవార్చన వదలినవారు, చనిపోయి, నానావిధమైన, ఘోరమైన భైరవియగు యాతన ననుభవించి, శుద్ధులై నన్ను పొందుదురు. అంతర్గృహమున రేతస్సును మూత్రమును విసర్జించువారు దానితో పితృతర్పణము చేయుదురు. పాపకారియైన వానిని చనిపోగా చూచి నీలలోహితుడైన భైరవుడు అస్త్రమండలమున, జ్వలజ్వలనకుండములందు పడవేయును. కాన ప్రమాదము లేక యుండవలెను. లింగరూపియగు కాశియందు జాగరూకులై యుండవలెను. ఇది భస్మజాబాలోపనిషత్తు (భస్మజాబాలోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టర్ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A; Ph. d; గారు)

రుద్రాక్షజాబాలోపనిషత్ - 88

(సామ వేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము / మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ రుద్రాక్షోపనిషద్వేద్యం మహారుద్రతయోజ్జ్వలమ్।
ప్రతియోగి వినిర్ముక్త శివమాత్రపదం భజేత్॥

తా:- రుద్రాక్షోపనిషద్వేద్యుడును మహారుద్రుడుగా ఉజ్జ్వలుడును, ప్రతియోగి లేనివాడునైన శివమాత్ర పదమును సేవించవలెను.

మం.శ్లో॥ఓమ్. అథహైనం కాలాగ్నిరుద్రం భుసుండః పప్రచ్ఛ కథం రుద్రాక్షోత్పత్తి స్తద్ధారణా త్కిం ఫల మితి తంహోవాచ భగవా న్కాలాగ్ని రుద్రః త్రిపురవధార్థ మహం నిమీలితాక్షోఽభవం స్తేభ్యో జలబిందవో భూమౌ పతితా స్తే రుద్రాక్షా జాతా స్సర్వా నుగ్రాహార్థాయ తేషాం నామోచ్చారణమాత్రేణ దశగోప్రదానఫలం దర్శన స్పర్శనాభ్యాం ద్విగుణఫలమత ఊర్ధ్వం వక్తుం నశక్నోమి, తత్రైతే శ్లోకా భవంతి. కస్మిగ్ం స్థితం తు కిన్నామ కథం వా ధార్యతే నరైః, కతి భేదముఖా న్యత్ర కైర్మంత్రై ర్ధార్యతే కథమ్[1]

తా:- ఈ కాలాగ్నిరుద్రుని భుసుండుడు ప్రశ్నించెను. రుద్రాక్షలెట్లు పుట్టినవి? వాటిని ధరించినందువ ఫలమేమి? అని. భగవానుడు కాలాగ్నిరుద్రుడు అతనికిట్లు చెప్పెను. నేను త్రిపురాసుర వధకై కన్నులుమూసి కొంటిని. ఆ కన్నులనుండి జలబిందువులు భూమిపైకి రాలినవి. అవి రుద్రాక్షలైనవి. సర్వుల ననుగ్రహించు నిమిత్తమై వాటిపేరు నుచ్చరించినంతమాత్రమున దశగోదానఫలమును, దర్శన స్పర్శనములచే దానికి రెట్టింపు ఫలమును కల్గును. అపైన ఫలమెంతో నేను చెప్పలేను. ఆ విషయము వీశ్లోకములు చెప్పును.

రుద్రాక్ష లెక్కడివి? వాటికాపేరేల వచ్చెను? నరులచే నెట్లు ధరింపబడును? ఎన్ని భేదములున్నవి? ఏ మంత్రములచే ఎట్లు ధరింపవలెను?

మం.శ్లో॥ దివ్యవర్ష సహస్రాణి చక్షురున్మీలితం మయా, భూమావక్షిపుటాభ్యాంతు పతితా జలబిందవః తత్రాశ్రుబిందవో జాతా మహారుద్రాక్షవృక్షకాః, స్థావరత్వమను ప్రాప్య భక్తానుగ్రహకారణాత్, భక్తానాం ధారణా త్పాపం దివారాత్రికృతగ్ం హరేత్, లక్షంతు దర్శనాత్పుణ్యం కోటి స్తత్ స్పర్శనాద్భవేత్, తస్య కోటిశతం పుణ్యం లభతే ధారణాన్నరః, లక్షకోటిసహస్రాణి లక్షకోటి శతానిచ, తజ్జపా ల్లభ్యతే పుణ్యం నరో రుద్రాక్ష ధారణాత్, ధాత్రీఫల ప్రమాణం యచ్ఛ్రేష్ఠ మేత దుదాహృతమ్, బదరీఫలమాత్రం తు మధ్యమం ప్రోచ్యతే బుధైః, అధమం చణమాత్రం స్యాత్ ప్రక్రియైషా మయోచ్యతే. బ్రాహ్మణాః క్షత్త్రియా వైశ్యా శ్శూద్రాశ్చేతి శివాజ్ఞయా, వృక్షా జాతాః పృథివ్యాంతు తజ్జాతీయా శ్శుభాక్షకాః, శ్వేతాస్తు బ్రాహ్మణా జ్ఞేయాః క్షత్త్రియారక్తవర్ణకాః, పీతా వైశ్యాస్తు విజ్ఞేయాః కృష్ణా శ్శూద్రా ఉదాహృతాః బ్రాహ్మణో బిభృయాత్ శ్వేతాన్ రక్తా న్రాజాతు ధారయేత్, పీతాన్ వైశ్యస్తు బిభృయాత్ కృష్ణాం చ్ఛూద్రస్తు ధారయేత్, సమాః స్నిగ్ధా దృఢాః స్థూలాః కంటకై స్సంయుతా శ్శుభాః, క్రిమిదష్టం ఛిన్నభిన్నం కంటకై ర్హీనమేవచ, వ్రణయుక్త మయుక్తం చ షడ్రుద్రాక్షాణి వర్జయేత్ [2]

తా:- నేను కొన్ని వేల దివ్యవర్షములు కన్నులు మూసికొంటిని, అక్షిపుటముల నుండి భూమిమీదికి జల బిందువులు పడినవి. ఆ కన్నీటి బిందువులే మహారుద్రాక్ష వృక్షములైనవి. భక్తానుగ్రహముచేయు కోరికతో అవి స్థావరములైనవి. వాటిని ధరించినందున భక్తులకు దివారాత్రికృతమైన పాపము పోవును. దర్శనమున లక్షపుణ్యము స్పర్శవలన కోటిపుణ్యము కలుగును. వాటిని ధరించినందున కోటిశతపుణ్యములుకలుగును. రుద్రాక్షలు ధరించి, జపము చేసినందున లక్షకోటి శతగుణం, లక్షకోటి సహస్రములు పుణ్యము కల్గును. ఉసిరిక కాయంత రుద్రాక్షలు ఉత్తమము. రేగుపండంత ఉన్నవి మధ్యమములు. శనగగింజంత ఉన్నవి అధమము. ఇది దీనిప్రక్రియ. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులని రుద్రాక్షలు నాల్గువిధములు. తెల్లనివి బ్రాహ్మణజాతివి, ఎర్రనివి క్షత్రియములు, పచ్చనివి వైశ్య జాతివి. నల్లనివి శూద్రజాతివి. బ్రాహ్మణుడు తెల్లనివాటిని, క్షత్రియుడు ఎర్రనివాటిని, వైశ్యుడు పచ్చనివాటిని ధరింప వలెను. శూద్రుడు నల్లనివాటిని ధరింపవలెను. సమమైనవి, నునుపైనవి, గట్టివి, స్థూలమైనవి, కంటకయుతములు శుభములు. పురుగులు కొట్టినవి, విరిగిపోయినవి, పగిలినవి, కంటకములేనివి, గొగ్గి గొగ్గిగా ఉన్నవి, సమముగా లేనివి వదలవలెను.

మం.శ్లో॥ స్వయమేవ కృతద్వారం రుద్రాక్షం స్యాది హోత్తమమ్, యత్తు పౌరుషయత్నేన కృతం తన్మధ్యమం భవేత్, సమాన్ స్నిగ్ధాన్ దృఢాన్ స్థూలా న్క్షౌమసూత్రేణ ధారయేత్, సర్వగాత్రేణ సౌమ్యేన సామాన్యాని విచక్షణః, నికషే హేమరేఖాభా యస్య రేఖా ప్రదృశ్యతే, తదక్షముత్తమం విద్యాత్తద్ధార్యం శివపూజకైః శిఖాయా మేక రుద్రాక్షం త్రిశతం శిరసా వహేత్, షట్త్రింశతం గళే దధ్యా ద్బాహ్వో ష్షోడశషోడశ, మణిబంధే ద్వాదశైవ స్కంధే పంచశతం వహేత్, అష్టోత్తరశతై ర్మాలా ముపవీతం ప్రకల్పయేత్, ద్విసరం త్రిసరంవాపి సరాణాం పంచకం తథా, సరాణాం సప్తకం వాపి బిభృయాత్కంఠ దేశతః, మకుటే కుండలేచైవ కర్ణికాహారకేఽపివా, కేయూరకటకే సూత్రం కుక్షిబంధే విశేషతః, సుప్తే పీతా సదా కాలం రుద్రాక్షం ధారయేన్నరః, త్రిశతం త్వధమం పంచశతం మధ్యమ ముచ్యతే, సహస్రముత్తమం ప్రోక్త మేవంభేదేన ధారయేత్, శిరసీశానమంత్రేణ కంఠే తత్పురుషేణతు, అఘోరేణ గళే ధార్యం తేనైవ హృదయేఽపిచ [8]

తా:- స్వయముగా రంధ్రమున్నది ప్రశస్తము. పురుష ప్రయత్నముతో రంధ్రము కల్గినది మధ్యమము. సమములు, నునుపైనవి, గట్టివి, స్థూలమైన వాటిని పట్టుదారాదితో ధరింపవలెను. పండితుడు సామాన్యమైన వాటిని శరీరమంతటను ధరింపవలెను. గీటురాతిపై గీసినచో బంగారువంటి రేఖ వచ్చు రుద్రాక్ష ఉత్తమము. దానిని శివ పూజకులు ధరింపవలెను. శిఖయందొక రుద్రాక్ష, శిరసున మూడు వందలు, మెడలో ముప్పదారు, బాహువులందు పదా రేసి, మణికట్టున పండ్రెండు, మూపున అయిదువందలు ధరింపవలెను. నూటయెన్మిదితో మాలనుచేసి జందెముగా వేసి కోవలెను. కంఠమున రెండు పేటలు, మూడు పేటలు, అయిదు పేటలు, ఏడు పేటలుగాని ధరింపవలెను. మకుటమున,

కుండలమున, కర్ణికాహారమున, కేయూరమున, కటకమున, కడుపున సూత్రముతో కట్టవలెను. నిద్రించుచున్నను పచ్చసి రుద్రాక్షను ఎల్లప్పుడును ధరించవలెను. మూడువందలు అధమము, అయిదువందలు మధ్యమము, ఉత్తమము వెయ్యి. ఇట్లు ధరింపవలెను. శిరస్సున ఈశానమంత్రముతోను, కంఠమున తత్పురుష మంత్రముతోను, గళమున అఘోరమంత్రముతోను, హృదయమునను అఘోరమంత్రముతోను.

మం.శ్లో॥ అఘోర బీజమంత్రేణ కరయో ర్ధారయో త్సుధీః, పంచాశదక్షగ్రథితాన్ వ్యోమవ్యాప్యపి చోదరే, పంచబ్రహ్మభి రంగైశ్చ త్రిమాలాపంచసప్తచ, గ్రథిత్వా మూలమంత్రేణ సర్వాణ్యక్షాణి ధారయేత్, అథ హైనం భగవంతం కాలాగ్నిరుద్రం భుసుండః పప్రచ్ఛ' రుద్రాక్షాణాం భేదేన యదక్షం యత్ స్వరూపం యత్ఫల మితి తత్స్వరూపం ముఖయుక్త మనిష్టనిరసనం కామాభీష్ట ఫలం బ్రూహీతి స హోవాచ తత్రైతే శ్లోకాభవంతి. ఏకవక్త్రంతు రుద్రాక్షం పరతత్వస్వరూపకమ్, తద్ధారణాత్పరే తత్త్వే లీయతే విజితేంద్రియః, ద్వి వక్త్రంతు మునిశ్రేష్ఠచార్ధనారీశ్వరాత్మకమ్, ధారణాదర్ధనారీశః ప్రీయతే తస్య నిత్యశః, త్రిముఖం చైవ రుద్రాక్ష మగ్నిత్రయస్వరూపకమ్, తద్ధారణాచ్చ హుతభుక్తస్య తుష్యతి నిత్యదా, చతుర్ముఖం తు రుద్రాక్షం చతుర్వక్త్రస్వరూపకమ్ తద్ధారణాచ్చతుర్వక్త్రః ప్రీయతే తస్య నిత్యదా, పంచవక్త్రం తు రుద్రాక్షం పంచబ్రహ్మస్వరూపకమ్, పంచవక్త్రః స్వయం బ్రహ్మ పుంహత్యాం చ వ్యపోహతి, షడ్వక్త్ర మపి రుద్రాక్షం కార్తికేయాధిదైవతమ్, తద్ధారణా న్మహాశ్రీస్స్యాన్మహదారోగ్యముత్తమమ్, మతి విజ్ఞాన సంపత్తిశుద్ధయే ధారయే త్సుధీః, వినాయకాధిదైవం చ ప్రవదంతి మనీషిణః [4]

తా:- అఘోరబీజ మంత్రముతో చేతులందును ధరించవలెను. ఏబది రుద్రాక్షలను ఉదరమున, పంచబ్రహ్మలతోను అంగములతోను, త్రిమాల, అయిదు, ఏడు, మూలమంత్రముతో గ్రుచ్చి, అన్ని రుద్రాక్షలను ధరించవలెను.

అంతట భుసుండుడు కాలాగ్ని రుద్రు నడిగెను. "రుద్రాక్షల భేదమున ఏది ఏ స్వరూపమైనది, ఏమి ఫలము, దాని స్వరూపమును, ముఖములను, అనిష్టనిరసనమును, కామాభీష్టఫలమును చెప్పుము'' అని. అతడు చెప్పెను. దానికి శ్లోకములు, ఏకముఖరుద్రాక్ష పరతత్వరూపము. దానిని ధరించినందున విజితేంద్రియుడై పరతత్వమున లీనమగును. ద్విముఖ రుద్రాక్ష అర్ధనారీశ్వరాత్మకము. దానిని నిత్యము ధరించినందున అర్ధనారీశ్వరుడు ప్రీతిచెందును. త్రిముఖ రుద్రాక్ష అగ్నిత్రయ స్వరూపము, దానిని నిత్యము ధరించినందున అగ్నిహోత్రుడు ప్రీతిచెందును. చతుర్ముఖ రుద్రాక్ష బ్రహ్మస్వరూపము. దానిని ధరించినందున బ్రహ్మ సంతోషించును. పంచముఖ రుద్రాక్ష పంచబ్రహ్మ స్వరూపము: పంచవక్త్రుడు (శివుడు) బ్రహ్మహత్యను పోగొట్టును. షణ్ముఖ రుద్రాక్ష కుమారస్వామ్యాధి దైవతము, దానిని ధరించి

నందున సంపత్తు. మహదారోగ్యము కల్గును. మతి విజ్ఞాన సంపత్తి శుద్ధికై దీనిని ధరింపవలెను. ఇవి వినాయకాధి దైవతము అని చెప్పుదురు.

మం.శ్లో॥ సప్తవక్త్రం తు రుద్రాక్షం సప్తమాత్రాధిదైవతం తద్ధారణా న్మహాశ్రీ స్స్యా న్మహ దారోగ్య ముత్తమమ్, మహతీ జ్ఞాన సంపత్తి శ్శుచి ర్ధారణత స్సదా, అష్టవక్త్రం తు రుద్రాక్ష మష్టమాత్రాధి దైవతమ్, వస్వష్టక ప్రియం చైవ గంగాప్రీతికరం తథా, తద్ధారణా దిమే ప్రీతా భవేయు స్సత్యవాదినః, నవవక్త్రం తు రుద్రాక్షం నవశక్త్యధి దైవతమ్, తస్య ధారణమాత్రేణ ప్రీయంతే నవశక్తయః, దశవక్త్రం తు రుద్రాక్షం యమదైవత్య మీరితమ్, దర్శనా చ్ఛాంతిజనకం పాపానాం నాత్ర సంశయః, ఏకాదశముఖం త్వక్షం రుద్రైకాదశదైవతమ్, తదిదం దైవతం ప్రాహు స్సదా సౌభాగ్యవర్ధనమ్, రుద్రాక్షం ద్వాదశ ముఖం మహావిష్ణుస్వరూపకమ్, ద్వాదశాదిత్యరూపం చ బిభర్త్యేవహి తత్పరః, త్రయోదశముఖం చాక్షం కామదం సిద్ధిదం శుభమ్, తస్య ధారణమాత్రేణ కామదేవః ప్రసీదతి, చతుర్దశముఖం చాక్షం రుద్రనేత్ర సముద్భవమ్ [౫]

తా:- సప్తముఖరుద్రాక్ష సప్తమాతృకలు అధిదైవముగా కలది. దానిని ధరించినందున సంపద, ఆరోగ్యము కల్గును. గొప్ప జ్ఞాన సంపత్తి, శుచి కల్గును. అష్టముఖ రుద్రాక్ష అష్టమాత్రాధి దైవతము. అష్టవసువులకు ప్రియ మైనది, గంగా ప్రీతికరమును దానిని ధరించినందున వారు ప్రీతిని పొందుదురు. నవముఖ రుద్రాక్ష నవశక్త్యధి దైవతము, దానిని ధరించినందున నవశక్తులు ప్రీతి పొందును. దశముఖ రుద్రాక్ష యమ దైవత్యము. దానిని చూచిననే పాప శాంతి యగును. ఏకాదశముఖరుద్రాక్ష ఏకాదశ రుద్రదైవతము. అది సౌభాగ్య వర్ధనము. ద్వాదశ ముఖరుద్రాక్ష మహావిష్ణు స్వరూపము. ద్వాదశాదిత్య రూపము. వారి ప్రీతికై దానిని ధరింపవలెను. త్రయోదశ ముఖము కామదము, సిద్ధిదము, శుభమును. దానిని ధరించిన మాత్రమున కామదేవుడు ప్రసన్నుడగును. చతుర్దశ ముఖ రుద్రాక్ష రుద్ర నేత్రమున పుట్టినది.

మం.శ్లో॥ సర్వవ్యాధిహరంచైవ సర్వదాఽఽరోగ్యమాప్నుయాత్, మద్యం మాంసఞ్చ లశునం పలాండుం శిగ్రు మేవచ, శ్లేష్మాతకం విడ్వరాహ మభక్ష్యం వర్జయే న్నరః గ్రహణే విషువేచైవ మయనే సంక్రమేఽపిచ, దర్శేషు పూర్ణమాసేచ పూర్ణేషు దివసేషుచ, రుద్రాక్ష ధారణా త్సద్య స్సర్వపాపైః ప్రముచ్యతే, రుద్రాక్షమూలం తద్బ్రహ్మ తన్నాళం విష్ణు రేవచ, తన్ముఖం రుద్ర ఇత్యాహు స్తద్బిందు స్సర్వదేవతా ఇతి. అథ కాలాగ్ని రుద్రం భగవంతం సనత్కుమారః పప్రచ్ఛాధీహి భగవ న్రుద్రాక్షధారణవిధిమ్, తస్మిన్సమయే నిదాఘ జడభరత దత్తాత్రేయ కాత్యాయన భరద్వాజ కపిల వసిష్ఠ పిప్పలాదయశ్చ

కాలాగ్నిరుద్రం పరిసమేత్యోచుః, అథ కాలాగ్నిరుద్రః కిమర్థం భవతా మాగమన మితి హోవాచ, రుద్రాక్షధారణవిధిం వై సర్వే శ్రోతుమిచ్ఛామహ ఇతి. అథ కాలాగ్నిరుద్రః ప్రోవాచ రుద్రస్య నయనా దుత్పన్నా రుద్రాక్షా ఇతి లోకే ఖ్యాయంతే, అథ సదాశివ స్సంహారకాలే సంహారం కృత్వా సంహారాక్షం ముకుళీకరోతి తన్నయనా జ్జాతా రుద్రాక్షా ఇతి హోవాచ తస్మా ద్రుద్రాక్షత్వమితి కాలాగ్నిరుద్రః ప్రోవాచ [౮]

తా:- అది సర్వవ్యాధిహరము, సర్వదా ఆరోగ్యము నిచ్చును. దీనిని ధరించునపుడు మద్యమును, మాంసమును, ఉల్లిపాయను, వెల్లుల్లిని, గోంగూరను, శ్లేష్మాతకము, మున్నగు అభక్ష్యమును వదలవలెను. గ్రహణసమయమున, విషువద్దినమున, అయన పుణ్యకాలమున. సంక్రమణమున, అమావాస్య పూర్ణిమలందున, పూర్ణదినములందున రుద్రాక్ష ధారణము వలన సర్వపాపముల వలన సద్యోవిముక్తుడగును. రుద్రాక్షమూలము బ్రహ్మ, దానినాళము విష్ణువు, దాని ముఖము రుద్రుడు, దాని బిందువు సర్వదేవతలు అని చెప్పుదురు.

అంతట సనత్కుమారుడు కాలాగ్ని రుద్రుని ప్రశ్నించెను. "హే భగవాన్! రుద్రాక్ష ధారణవిధిని చెప్పుము" అని. అదే సమయమున నిదాఘ, జడభరత, దత్తాత్రేయ, కాత్యాయన, భరద్వాజ, కపిల వసిష్ఠ పిప్పలాది మునులు కాలాగ్ని రుద్రుని చుట్టుచేరి అడిగినారు. కాలాగ్ని రుద్రుడు మీరందరు ఎందుకు వచ్చిరని అడిగెను. "రుద్రాక్ష ధారణ విధిని అందరు వినగోరినాము" అన్నారు. కాలాగ్ని రుద్రుడన్నాడు - రుద్రుని నేత్రమువలన పుట్టినందున రుద్రాక్షలని లోకమున చెప్పబడుచున్నవి. సదాశివుడు సంహారకాలమున సంహారముచేసి, సంహారనేత్రమును మూసికొనును. ఆ కంటి నుండి పుట్టినవి రుద్రాక్షలు అని కాలాగ్ని రుద్రుడు చెప్పెను.

మం.శ్లో॥ తద్రుద్రాక్షే వాగ్విషయే కృతే దశగోప్రదానేన యత్ఫల మవాప్నోతి తత్ఫల మశ్నుతే సవిష భస్మజ్యోతిరుద్రాక్ష ఇతి తద్రుద్రాక్షం కరేణ స్పృష్ట్వా ధారణమాత్రేణ ద్విసహస్ర గోప్రదానఫలం భవతి తద్రుద్రాక్షే కర్ణయోర్ధార్యమాణే ఏకాదశసహస్ర గోప్రదానఫలం భవత్యేకాదశరుద్రత్వంచ తద్రుద్రాక్షే శిరసి ధార్యమాణే కోటిగోప్రదానఫలం భవత్యేతేషాం స్థానానాం కర్ణయోః ఫలం వక్తుం నశక్యమితి హోవాచ, య ఇమాం రుద్రాక్షజాబాలోపనిషదం నిత్యమధీతే బాలోవా యువావా వేద స మహా న్భవతి, స గురు స్సర్వేషాం మంత్రాణా ముపదేష్టా భవతి, ఏతై రేవ హోమం కుర్యా దేతై రే వార్చనం తథా రక్షోఘ్నం మృత్యుతారకం గురుణా లబ్ధం కంఠే బాహౌ శిఖాయాం వా బధ్నీత. సప్తద్వీపవతీ భూమి ర్దక్షిణార్థం నావకల్పతే తస్మాచ్ఛ్రద్ధయా యాం కాంచిద్గాం దద్యా త్సా

దక్షిణా భవతి య ఇమా ముపనిషదం బ్రాహ్మణ స్సాయ మధీయానో దివసకృతం పాపం నాశయతి మధ్యాహ్నేఽధీయాన షడ్జన్మకృతం పాపం నాశయతి, సాయం ప్రాతః ప్రయుంజానోఽనేకజన్మకృతం పాపం నాశయతి షట్సహస్ర లక్ష గాయత్రీజపఫల మవాప్నోతి, బ్రహ్మహత్యా సురాపాన స్వర్ణస్తేయ గురుదారగమన తత్సంయోగపాతకేభ్యః పూతోభవతి సర్వతీర్థఫల మశ్నుతే పతితసంభాషణాత్పూతో భవతి,పంక్తి శతసహస్రపావనో భవతి శివసాయుజ్య మవాప్నోతి నచపునరావర్తతే నచపునరావర్తత ఇత్యోగ్ం సత్య మిత్యుపనిషత్ (రుద్రాక్షజాబాలోపనిష త్సమాప్తా) [7]

తా:- ఆ రుద్రాక్ష విషయము ప్రస్తావించినచో దశగోదాన ఫలము కల్గును. భస్మజ్యోతి రుద్రాక్ష అను దానిని చేతితో స్పృశించిన ధారణ మాత్రమున రెండువేల గోవుల దానము చేసిన ఫలమబ్బును. చెవులందు ధరించిన ఏకాదశ సహస్ర గోదాన ఫలము వచ్చును. ఏకాదశ రుద్రత్వమును కల్గును. ఆ రుద్రాక్షను శిరమున ధరించిన కోటి గోదానఫలమబ్బును. ఈ స్థానములలో చెవులందు ధరించినందున కల్గుఫలము చెప్పనలవికాదు.

ఎవడీ రుద్రాక్షజాబాలోపనిషత్తును నిత్యము పఠించునో బాలుడైనా, యువకుడైనా, అతడు గొప్పవాడగును. అతడు గురువు. సర్వమంత్రోపదేష్టయగును. ఏదితోనే హోమము చేయవలెను. ఏదితోనే అర్చన చేయవలెను. రక్షోఘ్నము మృత్యుతారకము గురులబ్ధమైన దీనిని కంఠమున, బాహువులందు. శిఖయందు కట్టుకోవలెను. సప్త ద్వీపములతో కూడిన భూమియు దక్షిణగా చాలదు. శ్రద్ధగా ఒక్క గోవునిచ్చిన, అది తగిన దక్షిణ అగును. దీని నే బ్రాహ్మణుడు సాయంకాలము చదువునో వాడు పగలు చేసిన పాపమును పోగొట్టును. మధ్యాహ్నమున చదివిన ఆరు జన్మల పాపము పోవును. సాయంకాలము, ప్రొద్దునను చదివిన అనేక జన్మకృతమైన పాపము పోవును. ఆరువేల లక్షల గాయత్రీ ఫలము వచ్చును. బ్రహ్మహత్యా, సురాపానము, స్వర్ణస్తేయము. గురుదారగమనము వంటి పాతకమువలన ముక్తుడగును. సర్వతీర్థఫలము నందును. పతితులతో సంభాషణవలన పవిత్రుడగును. పంక్తిశత సహస్రపావను డగును. శివసాయుజ్యము నందును, ఇక తిరిగి రాడు, ఓం సత్యం. ఇది రుద్రాక్ష జాబాలోపనిషత్తు. (రుద్రాక్షజాబా లోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A: Ph.d: గారు.)

గణపత్యుపనిషత్ - 89

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ యన్నత్వా మునయస్స ర్వే నిర్విఘ్నం యాన్తి తత్పదమ్।
గణేశోపనిషద్వేద్యం తద్బ్రహ్మై వాస్మి సర్వగమ్॥

తా:- ఏ గణపతిని నమస్కరించి మునులందరును ఆయనయొక్క పదమును నిర్విఘ్నముగా పొందు చున్నారో, గణేశోపనిషద్వేద్యుడగు సర్వ వ్యాపియైన ఆ బ్రహ్మనే నేను.

మం.శ్లో॥ ఓమ్. ఓం లం నమస్తే గణపతయే, త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి, త్వమేవ కేవలం కర్తాసి, త్వమేవ కేవలం ధర్తాసి, త్వమేవ కేవలం హర్తాసి, త్వమేవ సర్వం ఖల్విదం బ్రహ్మాసి, త్వం సాక్షాదాత్మాసి నిత్యం, ఋతం వచ్మి సత్యం వచ్మి, అవ త్వం మామ్, అవ వక్తారమ్, అవ శ్రోతారమ్, అవదాతారమ్, అవధాతారమ్, అవానూచాన మవశిష్యమ్, అవ పురస్తాత్, అవ దక్షిణాత్తాత్, అవ పశ్చాత్తాత్, అవోత్తరాత్తాత్, అవ చోర్ధ్వాత్తాత్, అవాధరాత్తాత్, సర్వతో మాం పాహి, పాహి సమంతాత్, త్వం వాఙ్మయః త్వం చిన్మయః, త్వ మానందమయః త్వం బ్రహ్మమయః, త్వం సచ్చిదానందా ద్వితీయోఽసి, త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి, త్వం జ్ఞానమయో విజ్ఞానమయోఽసి, సర్వం జగదిదం త్వత్తో జాయతే సర్వం జగదిదం త్వత్తస్తిష్ఠతి సర్వం జగదిదం త్వయి లయమేష్యతి, [1]

తా:- ఓం లం గణపతి కొరకు నమస్కారము. నీవు ప్రత్యక్షమైన తత్త్వమవు. నీవే కేవలకర్తవు. కేవల ధర్తవు, కేవలహర్తవు, ఈ సర్వజగత్స్వరూప బ్రహ్మవు నీవే. నీవు నిత్యమైన ఆత్మవు. నిజము పల్కుదును, ఋతము పల్కుదును. నీవు నన్ను రక్షింపుము, అనూచానుడైన శిష్యుని రక్షింపుము. ముందు, వెనుక, కుడి, యెడమలను రక్షింపుము. పైన, క్రింద, అంతటను రక్షింపుము. నీవు వాఙ్మయుడవు, చిన్మయుడవు, ఆనందమయుడవు, బ్రహ్మ మయుడవు, సచ్చిదానందునికన్న ద్వితీయుడవు, ప్రత్యక్ష బ్రహ్మవు, జ్ఞానమయుడవు, విజ్ఞానమయుడవు. ఈ జగత్తంతయు నీవలననే పుట్టుచున్నది. నీవలననే ఇదంతయు నిలబడినది. నీయందే ఇదంతయు లయమగును.

మం.శ్లో॥ సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి, త్వం భూమి రాపోఽనలోఽనిలో నభః, త్వం చత్వారి వాక్పరిమితా పదాని, త్వం గుణత్రయాతీతః, త్వం దేహత్రయాతీతః, త్వం కాలత్రయాతీతః, త్వం మూలాధారే స్థితోఽసి నిత్యమ్, త్వం శక్తిత్రయాత్మకః, త్వాం యోగినోధ్యాయంతి నిత్యమ్, త్వం బ్రహ్మ త్వం విష్ణుః త్వం రుద్రః త్వమింద్రః త్వమగ్నిః త్వం వాయుః త్వం సూర్యః త్వం చంద్రమాః త్వం బ్రహ్మభూర్భువ స్సువరోమ్, గణాదీన్పూర్వ ముచ్చార్య వర్ణాదీన్ తదనంతరమ్, అనుస్వారః పరతర అర్ధేందులసితం తథా, తారేణ యుక్త మేత దేవ తవ మనుస్వరూపమ్, గకారః పూర్వ రూపమ్, అకారో మధ్యమరూపమ్, అనుస్వార శ్చాంత్య రూపమ్, బిందు రుత్తరరూపమ్, నాద స్సన్ధానమ్, సంహితా సంధిః, సైషా గాణేశీ విద్యా, గణక ఋషిః, నృచద్గాయత్రీ

ఛందః శ్రీమహాగణపతి ర్దేవతా ఓం గం గణపతయే నమః ఏకదంతాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి, తన్నోదంతిః ప్రచోదయాత్ [2]

తా ఈ జగత్తంతయు నీయందే సమ్మికకల్గియున్నది నీవు భూమివి ఉదకమవు అగ్నివి వాయువవు ఆకాశమవు నాల్గు పరిమితములైన వాక్కువి గుణత్రయాతీతుడవు దేహత్రయాతీతుడవు కాలత్రయాతీతుడవు మూలాధారమందు నిత్యము నుందువు శక్తిత్రయాత్మకుడవు నిన్ను యోగులు నిత్యము ధ్యానింతురు నీవు బ్రహ్మవు విష్ణువవు రుద్రుడవు ఇంద్రుడవు అగ్నివి వాయువవు సూర్యుడవు చంద్రుడవు భూమివి భువర్లోక సువర్లోక స్వరూపుడవు గణాదులను ముందుచెప్పి వర్ణాదులను తర్వాత చెప్పి అనుస్వారము నర్ధేందువుతోను తారయుక్తముగా చెప్పిన ఇదే నీ మూలమంత్రము పూర్వరూపము గకారము అకారము మధ్యమ రూపము అనుస్వార మంత్రరూపము బిందువుత్తరరూపము నాదము సంధానము సంహిత సంధి ఆ ఇవియే గణేశ సంబంధియైన విద్య గణకుడు ఋషి నృచద్గాయత్రి చందస్సు శ్రీ మహాగణపతి దేవత ఓం గం గణపతయే నమ ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి, తన్నోదంతి ప్రచోదయాత్ అని మంత్రము

మం శ్లో ఏకదంతం చతుర్హస్తం బిభ్రాణం పాశ మంకుశమ్ అభయం వరదం హస్తైర్ధధానం మూషికధ్వజమ్, రక్తం లంబోదరం శూర్ప సుకర్ణం రక్తవాససమ్ రక్తగన్ధానులిప్తాంగం రక్తపుష్పైస్సుపూజితమ్, భక్తానుకంపినం దేవం జగత్కారణ మచ్యుతమ్, ఆవిర్భూతం చ సృష్ట్యాదౌ ప్రకృతేః పురుషాత్పరమ్ ఏవం ధ్యాయతి యో నిత్యం సయోగీ యోగినాం వరః నమో వ్రాతపతయే నమో గణపతయే నమః ప్రమథపతయే నమస్తే అస్తు లంబోదరాయైకదంతాయ విఘ్నవినాశినే శివసుతాయ వరదమూర్తయే నమోనమః ఏత దథర్వశిరో యోఽధీతే, స బ్రహ్మ భూయాయ కల్పతే, ససర్వత స్సుఖ మేధతే, ససర్వత స్సుఖ మేధతే ససర్వవిఘ్నైర్నబాధ్యతే స పంచమహాపాతకోపపాతకాత్ ప్రముచ్యతే సాయమధీయానో దివసకృతం పాపం నాశయతి ప్రాత రధీయానో రాత్రికృతం పాపం నాశయతి సాయం ప్రాతః ప్రయుంజానోఽపాపో భవతి, ధర్మార్థకామమోక్షంచ విందతి, ఇద మథర్వశీర్ష మశిష్యాయ నదేయమ్, యో యది మోహా ద్దాస్యతి స పాపీయా న్భవతి సహస్రావర్తనా ద్యం యం కామ మధీతే తంత మనేన సాధయేత్ [3]

తా. ఏకదంతుడు నాలుగు హస్తములు కలవాడు పాశమును అంకుశమును ధరించినవాడు అభయ వరద ముద్రలు కలవాడు మూషికధ్వజుడు ఎర్రనివాడు లంబోదరుడు శూర్పకర్ణుడు ఎర్రని వస్త్రము కలవాడు రక్తగంధము పూసికొన్నవాడు రక్తపుష్పములతో పూజింపబడినవాడు భక్తులను దయచూచువాడు దేవుడు జగత్కార

గుణ అతీతుడు సృష్ట్యాదిలో ఆవిర్భవించినవాడు ప్రకృతి పురుషులకన్న పరుడు ఇట్టి గణపతినే యోగి నిత్యము ధ్యానించునో అతడు యోగిశ్రేష్ఠుడు వ్రాతపతికి నమస్కారము గణపతికి ప్రమథపతికి లంబోదరునకు ఏకదంతునికి విఘ్న వినాశకునకు శివసుతునకు వరదమూర్తికి నమస్కారము ఈ అథర్వోపనిషత్తు నెవడధ్యయనము చేయునో అతడు బ్రహ్మత్వము నందును అతడన్నిట సుఖము నందును అతడు విఘ్నములచే బాధింపబడడు అతడు పంచ మహాపాతకముల నుండి ఉపపాతకములనుండి ముక్తుడగును సాయం సమయమున చదివినచో పగటివేళ చేసిన పాపము పోవును ప్రాతఃకాలమున పఠించిన రాత్రివేళ చేసిన పాపము పోవును రాత్రి పగలు చదివిన పాపములేని వాడగును ధర్మార్థ కామమోక్షములను పొందును దీనిని శిష్యుని కానివానికియ్యరాదు ఒకవేళ ఎవరైనా అజ్ఞానము వలన ఇచ్చిన వాడు పాపిష్ఠుడగును. వెయ్యిసార్లు పఠించిన దీనిని కోరిన అది సిద్ధించును

మం.శ్లో॥ అనేన గణపతి మభిషిఞ్చతి, స వాగ్మీ భవతి, చతుర్థ్యా మనశ్నన్ జపతి సవిద్యావాన్ భవతి ఇత్యథర్వణవాక్యమ్, బ్రహ్మాద్యాచరణం విద్యా న్న బిభేతి కదాచనేతి యో దూర్వాంకురై ర్యజతి స వై శ్రవణోపమో భవతి, యో లాజై ర్యజతి స యశోవా న్భవతి స మేధవా న్భవతి యో మోదకసహస్రేణ యజతి సవాంఛితఫల మవాప్నోతి, యస్సాజ్యసమిద్భిర్యజతి ససర్వం లభతే ససర్వం లభతే అష్టౌ బ్రాహ్మణా న్సమ్యగ్గ్రాహయిత్వా సూర్యవర్చస్వీ భవతి సూర్యగ్రహణే మహానద్యాం ప్రతిమా సన్నిధౌ వా జప్త్వా ససిద్ధమన్త్రో భవతి, మహావిఘ్నాత్ ప్రముచ్యతే, మహాదోషాత్ ప్రముచ్యతే స సర్వవి ద్భవతి, స సర్వవి ద్భవతి య ఏవం వేద ఇత్యుపనిషత్ (గణపత్యుపనిషత్ సమాప్తా)[4]

తా. దీనితో గణపతి నభిషేకించిన అతడు వక్త అగును చతుర్థీ తిథినాడు ఉపవాసముండి జపించిన విద్యావంతుడగును అని అథర్వణ వాక్యము ఎప్పుడును భయపడదని బ్రహ్మాద్యాచరణము తెలియవలెను ఎవడు దూర్వాంకురములతో పూజించునో వాడు కుబేరునితో సమానుడగును లాజలతో హోమము చేసిన కీర్తిమంతుడగును మేధావియగును మోదక సహస్రముతో హోమము చేసిన కోరిన ఫలము పొందును ఆజ్యముతో కూడిన సమిధలతో హోమము చేసిన సర్వమును పొందును ఎనిమిదిమంది బ్రాహ్మణులతో చేయించిన సూర్యవర్చస్వి యగును సూర్యగ్రహణమున మహానదియందు ప్రతిమాసన్నిధిలో జపించిన సిద్ధమంత్రుడగును మహావిఘ్నములనుండి విడువబడును మహాదోష విముక్తుడగును సర్వవేత్తయగును ఎవడిట్లు తెలియునో ఇది ఉపనిషత్తు ఇది గణపత్యుపనిషత్తు (గణపత్యుపనిషత్తు సమాప్తము) (అథర్వణ వేద శాంతి పాఠము పేజీ 065 చూడుము) (ఈ గణపత్యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామ గోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

85)

దర్శనోపనిషత్ - 90

(సామ వేదాంతర్గతము) (సామవేద శాంతి పాఠము / మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ యమాద్యష్టాంగ యోగేద్ధం బ్రహ్మమాత్ర ప్రబోధితః
యోగినో యత్పదం యాంతి తత్కైవల్యపదం భజే॥

తా॥ యమ నియమాది అష్టాంగయోగముతో వృద్ధిపొందిన ఏ పదమును బ్రహ్మమాత్ర ప్రబోధితులై యోగులు పొందుదురో ఆ కైవల్యపదమును సేవింతును

మం॥ శ్లో॥ ఓమ్ దత్తాత్రేయో మహాయోగిభగవా న్భూత భావనః, చతుర్భుజో మహావిష్ణు ర్యోగసామ్రాజ్యదీక్షితః, తస్య శిష్యో మునివర స్సాంకృతిర్నామ భక్తిమాన్, పప్రచ్ఛ గురు మేకాంతే ప్రాంజలి ర్వినయాన్వితః భగవన్ బ్రూహి మే యోగం సాష్టాంగం సప్రపంచకమ్, యేన విజ్ఞాతమాత్రేణ జీవన్ముక్తో భవా మ్యహమ్, సాంకృతే శృణువక్ష్యామి[1]

తా॥ - భూతభావనుడు మహాయోగి చతుర్భుజుడు యోగ సామ్రాజ్య దీక్షితుడునైన భగవాన్‌దత్తాత్రేయుడను మహావిష్ణువవతారమున్నాడు అతని శిష్యుడు మునివరుడు భక్తికలవాడు సాంకృతి అనువాడున్నాడు అతడు వినయముగా ఏకాంతమున గురువును చేరి దోసిలొగ్గి అడిగినాడు - "భగవాన్ ఏది తెలిసినంతమాత్రాన నేను జీవన్ముక్తుడ నగుదునో అట్టి అష్టాంగములతో కూడిన విస్తారమైన యోగమును చెప్పుము అని ఓ సాంకృతీ అష్టాంగములు కల యోగ దర్శనమును చెప్పుదును వినుము

మం॥ శ్లో॥ యోగం సాష్టాంగదర్శనమ్, యమశ్చ నియమశ్చైవ తథై వాసన మేవచ ప్రాణాయామ స్తథా బ్రహ్మన్ ప్రత్యాహార స్తతః పరమ్, ధారణాచ తథా ధ్యానం సమాధిశ్చాష్టమం మునే అహింసా సత్య మస్తేయం బ్రహ్మచర్యం దయార్జవమ్, క్షమా ధృతి ర్మితాహార శ్శౌచం చేతి యమాదశ వేదోక్తేనప్రకారేణ వినా సత్యం తపోధన కాయేన మనసా వాచా హింసా హింసా నచాన్యథా, ఆత్మా సర్వగతోఽచ్ఛేద్యో నగ్రాహ్య ఇతి యామతిః సా చాహింసా వరా ప్రోక్తా మునే వేదాంతవేదిభిః, చక్షురాదింద్రియైః

దృష్టం శ్రుతం ఘ్రాతం మునీశ్వర తస్యైవోక్తిర్భవేత్సత్యం విప్రతం నాన్యథా భవేత్, సర్వం సత్యం పరం బ్రహ్మ నచాన్యదితి యామతిః, తచ్చ సత్యం పరం ప్రోక్తం వేదాంత జ్ఞానపారగైః అన్యదీయే తృణే రత్నే కాంచనే మౌక్తికేఽపిచ, మనసా వినివృత్తిర్యా తదస్తేయం విదుర్బుధాః ఆత్మన్యనాత్మభావేన వ్యవహారవివర్జితమ్, యత్తదస్తేయ మిత్యుక్త మాత్మవిద్భిర్మహామతే [2]

తా. యమము నియమము ఆసనము ప్రాణాయామము ప్రత్యాహారము ధారణ ధ్యానము సమాధి అని ఎనిమిది అంగములు. అహింస సత్యము అస్తేయము బ్రహ్మచర్యము దయ ఆర్జవము క్షమ ధృతి మితాహారము శౌచము - అని నియమములు పది వేదోక్తప్రకారము కాక శరీరముతో మనస్సుతో వాక్కుతో నగు హింసయే హింస వేరురీతిగాకాదు ఆత్మ సర్వగతుడు, అచ్ఛేద్యుడు అగ్రాహ్యుడు అను బుద్ధి ఏదున్నదో అదే అహింస అని వేదాంత వేత్తలంచే చెప్పబడినది నేత్రాది ఇంద్రియములచే చూడబడినది విన్నది వాసనచూచిన దానిని చెప్పుటయే సత్యము మరొకరీతిగా కాదు, పరబ్రహ్మ సత్యము, మరొకటికాదన్న బుద్ధి ఏదున్నదో అదే శ్రేష్ఠమైన సత్యమని వేదాంత పారగులచే చెప్పపడినది పరకీయమైన గడ్డియందు రత్నమందు బంగారమందు ముత్యమందును మనసా ఇచ్ఛలేకపోవుటే అస్తేయమందురు ఆత్మవేత్తలు - ఆత్మయందు అనాత్మభావముతో వ్యవహారము లేకుండుటయే అస్తేయ మందురు

మం శ్లో॥ కాయేన వాచా మనసా స్త్రీణాం పరివివర్జనమ్, ఋతౌ భార్యాం తదా తస్య బ్రహ్మచర్యం తదుచ్యతే, బ్రహ్మభావే మనశ్చారం బ్రహ్మచర్యం పరం తప స్వాత్మన త్సర్వభూతేషు కాయేన మనసా గిరా, అనుజ్ఞాయా దయా సైవ ప్రోక్తా వేదాంతవేదిభిః, పుత్రే మిత్రే కళత్రేచ రిపౌ స్వాత్మని సంతతమ్ ఏక రూపం మునే యత్తదార్జవం ప్రోచ్యతే మయా, కాయేన మనసా వాచా శత్రుభిః పరిపీడితే, బుద్ధిక్షోభనివృత్తిర్యా క్షమా సా మునిపుంగవ, వేదాదేవ వినిర్మోక్ష స్సంసారస్య న చాన్యథా, ఇతి విజ్ఞాననిష్పత్తిః ధృతిః ప్రోక్తాహి వైదికైః, అహమాత్మా నచాన్యోఽస్మీత్యేవ మప్రచ్యుతామతిః అల్ప మృష్టాశనాభ్యాంచ చతుర్థాంశావశేషకమ్, తస్మా ద్యోగానుగుణ్యేవ భోజనం మితభోజనమ్ స్వదేహమల నిర్మోక్షో మృజ్జలాభ్యాం మహామునే, యత్త చ్ఛౌచం భవేద్బాహ్యం మానసం మననం విదుః అహం శుద్ధ ఇతి జ్ఞానం శౌచ మాహుర్మనీషిణః అత్యంతమలినో దేహో దేహీచాత్యంత నిర్మలః ఉభయో రంతరం జ్ఞాత్వా కస్యశౌచం విధీయతే, జ్ఞానశౌచం పరిత్యజ్య బాహ్యే యో రమతే నరః స మూఢః కాంచనం త్యక్త్వా లోష్టం గృహ్ణాతి సువ్రత, జ్ఞానామృతేన

తృప్తస్య కృతకృత్యస్య యోగినః న చాస్తి కించి త్కర్తవ్య మస్తి చే న్న స తత్త్వవిత్, లోకత్రయేఽపి కర్తవ్యం కించి న్నాస్త్యాత్మ వేదినామ్, తస్మా త్సర్వ ప్రయత్నేన మునే ఽహింసాది సాధనైః ఆత్మాన మక్షరం బ్రహ్మ విద్ధి జ్ఞానాత్తు వేదనాదితి [3]

తా- మనసా వాచా కర్మణా త్రికరణశుద్ధిగా స్త్రీలను వర్జించుట ఋతుకాలమున భార్యాగమనము బ్రహ్మచర్యమనబడును బ్రహ్మ భావమున మనస్సును చరింప జేయుటయే బ్రహ్మచర్య మనబడును అన్ని భూతములందును తనయందువలెనే త్రికరణశుద్ధిగా నుండుటయే దయ యని వేదాంత వేత్తలందురు పుత్ర మిత్ర కళత్ర శత్రువు లందును తనయందును ఒకేరకముగా నుండుటయే ఆర్జవ మనబడును శత్రువులు పీడించినపుడు త్రికరణశుద్ధిగా బుద్ధి కలతరాకుండుటయే క్షమ అనబడును సంసారమునకు వేదము వలననే మోక్షము. మరొకరీతిగారాదు అను విజ్ఞానము కల్గుటే ధృతి అని వైదికులచే చెప్పబడినది నేనే బ్రహ్మను మరొకడిని కాను అను విడిపోవని బుద్ధియే ధృతి అల్పము మృష్టములునైన భోజనము చతుర్థాంశ మిగులునట్లుగా యోగాను గుణముగా భుజించుటే మితాహారము. మట్టితోను జలముతోను తన దేహమలమును పోగొట్టుటే బాహ్యశౌచము మననము మానసశౌచము పండితులనునది_నేను శుద్ధుడను అను జ్ఞానమే శౌచమని దేహము అత్యంత మలినము దేహి (జీవుడు) అత్యంత నిర్మలుడు ఇద్దరి అంతరమును తెలిసిన ఎవరికి శౌచము చేయవలెను? జ్ఞాన శౌచమును వదలి ఎవడు బాహ్యమున రమించునో ఆ మూఢుడు బంగారమును వదలి మట్టిని గ్రహించును జ్ఞానామృతముతో తృప్తుడైనవానికి కృతకృత్యుడైన యోగికి ముల్లోకములందును కర్తవ్యము కించిత్తునులేదు ఉన్నచో వాడు తత్త్వవేత్తయేకాదు ఆత్మ వేత్తలకు ముల్లోకములందును కర్తవ్యమేమియు లేదు కాన ఓ ముని సర్వప్రయత్నముచేతను అహింసాది సాధనములచే ఆత్మను అక్షరునిగా నెరుగుము జ్ఞానము వలన వేదన వలన తెలియుము

ద్వితీయః ఖండః

మం శ్లో॥ ఓమ్ తపస్సంతోష మాస్తిక్యం దానమీశ్వరపూజనమ్, సిద్ధాంత శ్రవణం చైవ హ్రీ ర్మతిశ్చ జపో వ్రతమ్ ఏతేచ నియమాః ప్రోక్తా స్తాన్వక్ష్యామి క్రమాత్శృణు వేదోక్తేన ప్రకారేణ కృచ్ఛ్రచాంద్రాయణాదిభిః శరీరశోషణం యత్త త్తప ఇత్యుచ్యతే బుధైః కోవా మోక్షః కథం తేన సంసారం ప్రతిపన్నవాన్ ఇత్యాలోచనమర్థజ్ఞా స్తపశ్శంసంతి పణ్డితాః యదృచ్ఛాలాభతో నిత్యం ప్రీతిర్యాజాయతే నృణామ్, తత్సంతోషం విదుః ప్రాజ్ఞాః పరిజ్ఞానైక తత్పరాః, బ్రహ్మాదిలోకపర్యంతా ద్విరక్త్యా యల్లభేత్ప్రియమ్ సర్వత్ర విగతస్నేహ స్సంతోషం పరమం విదు , శ్రౌతేస్మార్తేచ విశ్వాసో యత్తదాఽస్తిక్యముచ్యతే

న్యాయార్జితధనం శ్రాంతేః శ్రద్ధయా వైదికే జనే, అన్యద్వా యత్ప్రదీయంతే తద్దానం ప్రోచ్యతే మయా రాగాద్యపేతం హృదయం వాగదుష్టానృతాదినా హింసాది రహితం కర్మ యత్తదీశ్వరపూజనమ్, సత్యం జ్ఞాన మనంతం చ పరానందం పరం ధ్రువమ్, ప్రత్యగిత్యవగంతవ్యం వేదాంతశ్రవణం బుధైః వేద లౌకికమార్గేషు కుత్సితం కర్మ యద్భవేత్ తస్మిన్భవతి యా లజ్జా హ్రీః సైవేతి ప్రకీర్తితా, వైదికేషుచ సర్వేషు శ్రద్ధా యా సామతిర్భవేత్ గురుణా చోపదిష్టోఽపి తత్ర సంబంధవర్జితః వేదోక్తేనైవ మార్గేణ మంత్రాభ్యాసో జపః స్మృతః కల్పసూత్రే యథావేదే ధర్మశాస్త్రే పురాణకే, ఇతిహాసే చ వృత్తిర్యా స జపః ప్రోచ్యతే,మయా జపస్తు ద్వివిధః ప్రోక్తో వాచకో మానస స్తథా, వాచకోపాంశురుచ్చైశ్చ ద్వివిధః పరికీర్తితః మానసో మననధ్యానభేదాత్ ద్వైవిధ్య మాశ్రితః ఉచ్చైర్జపా దుపాంశుశ్చ సహస్రగుణ ఉచ్యతే, మానసశ్చ తథోపాంశో స్సహస్రగుణ ఉచ్యతే, ఉచ్చైర్జపశ్చ సర్వేషాం యథోక్తఫలదో భవేత్, నీచైః శ్రోత్రేణ చేన్మంత్రః శ్రుతశ్చే న్నిష్ఫలం భవేదితి.

తా- తపస్సు సంతోషము ఆస్తిక్యము, దానము, ఈశ్వరపూజనము సిద్ధాంతశ్రవణము, లజ్జ, మతి జపము వ్రతము - ఇవి నియమములు వేదోక్తప్రకారముగా కృచ్ఛ్ర చాంద్రాయణాదులచే శరీరమును శోషింప జేయుటయే తపస్సు పండితులు. మోక్షమేది? సంసారము నెట్లు పొందెను? అను ఆలోచనను అర్యజ్ఞులు తపస్సందురు యదృచ్ఛాలాభమువలన నరులకు నిత్యమును ఏ ప్రీతికల్గునో దానిని ప్రాజ్ఞులు సంతోషమందురు బ్రహ్మలోకపర్యంతమును విరక్తిచే ఏ ప్రియము కల్గునో, దేనిపైనను ఇష్టమన్నది లేకుండుటయే పరమ సంతోషమందురు శ్రౌతమునందు స్మార్తమునందును విశ్వాసముండుటే ఆస్తిక్యము న్యాయార్జిత ధనమును శ్రద్ధతో వైదికజనుల కిచ్చుటే దానమనబడును రాగాదులు లేని హృదయము - అసత్యము - మున్నగు దోషములేని వాక్కు హింసా రహితమైన కర్మ - ఇవే ఈశ్వరపూజనము - సత్యము జ్ఞానము అనంతము పరానందము పరమ ధ్రువము ఇట్టి ప్రత్యగ్వస్తువును తెలియవలెనన్నదే వేదాంతశ్రవణము వేదలౌకిక మార్గములందు కుత్సితమైన కర్మలేవున్నవో వాటియందు సిగ్గు పడుటయే లజ్జ అనబడును వైదికకర్మ లన్నిటియందునున్న శ్రద్ధనే మతి అందురు గురువుచే నుపదేశింపబడినను సంబంధము వదలి, వేదోక్తమార్గమున మంత్రాభ్యాసమే జపమనబడును కల్పసూత్రమున వేదమున ధర్మశాస్త్రమున పురాణమున, ఇతిహాసమున వృత్తికల్గియుండుటే జపమని యందురు. - జపము - వాచకము మానసము అని రెండు రకములు వాచకము-రహస్యము గట్టిగా చెప్పునది అని మరి రెండు రకములు మానసము-మననము, ధ్యానము-అని-రెండు రకములు గట్టిగాచేయు జపముకన్న రహస్యజపము వేయిరెట్లు గొప్పది మానసము రహస్య జపముకన్న వేయిరెట్లు గొప్పది, అందరికిని గట్టిగా చేయు జపము చెప్పిన ఫలమునిచ్చును మెల్లగా చెవిలో వినబడు మంత్రము నిష్ఫలమగును.

తృతీయః ఖండః

మం.శ్లో॥ స్వస్తికం గోముఖం పద్మం వీరం సింహాసనం తథా, భద్రం ముక్తాసనం చైవ మయూరాసన మేవచ, సుఖాసన సమాఖ్యంచ నవమం మునిపుంగవ, జానూర్వో రంతరే కృత్వా సమ్య క్పాదతలే ఉభే, సమగ్రీవ శిరః కాయః స్వస్తికం నిత్య మభ్యసేత్, సవ్యే దక్షిణగుల్ఫంతు పృష్ఠ పార్శ్వే నియోజయేత్, దక్షిణేఽపి తథా సవ్యం గోముఖం తత్ ప్రచక్షతే, అంగుష్ఠావధి గృహ్ణీయా ద్ధస్తాభ్యాం వ్యుత్క్రమేణతు, ఊర్వోరుపరి విప్రేంద్ర కృత్వా పాదతలద్వయమ్, పద్మాసనం భవేత్ ప్రాజ్ఞ సర్వరోగభయాపహమ్, దక్షిణేతర పాదంతు దక్షిణోరుణివిన్యసేత్, ఋజుకాయ స్సమాసీనో వీరాసన ముదాహృతమ్, పార్శ్వపాదౌచ పాణిభ్యాం దృఢం బధ్వా సునిశ్చలమ్, భద్రాసనం భవే దేత ద్విషరోగ వినాశనమ్, నిపీడ్య సీవినీం సూక్ష్మాం దక్షిణేతరగుల్ఫతః, వామం యామ్యేన గుల్ఫేన ముక్తాసన మిదం భవేత్, మేఢ్రా దుపరినిక్షిప్య సవ్యం గుల్ఫం తతోపరి, గుల్ఫాంతరంచ సంక్షిప్య ముక్తాసనమిదం మునే, కూర్పరాగ్రే మునిశ్రేష్ఠ నిక్షిపే న్నాభిపార్శ్వయోః, భూమ్యాం పాణితలద్వంద్వం నిక్షిప్యైకాగ్రమానసః, సమున్నత శిరఃపాదోదండవత్ వ్యోమ్ని సంస్థితః, మయూరాసనమేత త్స్యాత్ సర్వపాపప్రణాశనమ్, యేన కేనప్రకారేణ సుఖం ధైర్యఞ్చ జాయతే, తత్సుఖాసన మిత్యుక్త మశక్త స్తత్సమాశ్రయేత్, ఆసనం విజితం యేన జితం తేన జగత్త్రయమ్, అనేన విధినాయుక్తః ప్రాణాయామం సదా కుర్వీత.

తా:- స్వస్తికము, గోముఖము, పద్మము, వీరము, సింహాసనము, భద్రము, ముక్తాసనము, మయూరాసనము, సుఖాసనము - అని తొమ్మిది ఆసనములు. రెండు పాదతలములను పిక్కలు, తొడలమధ్య ఉంచి, కంఠము శిరస్సు, శరీరములను సమముగా ఉంచి స్వస్తికమును నిత్యము అభ్యసించవలెను. ఎడమ పృష్ఠపార్శ్వమునకు కుడిచీలమండ నుంచి, కుడిదానియం దెడమచీలమండనుంచిన గోముఖమగును. రెండు తొడలపై రెండుపాదములను వ్యుత్క్రమముగా ఉంచి, బొటనవ్రేళ్ళను చేతులతో పట్టుకోవలెను. అది పద్మాసనము. సర్వరోగములను పోగొట్టును. ఎడమపాదమును కుడితొడపై వేయవలెను. కొద్దిగా వంగిన శరీరము కల్గియున్న అది వీరాసనము, పార్శ్వపాదములను చేతులతో నిశ్చలమగునట్లు దృఢముగా పట్టుకొన్న భద్రాసనము - విషరోగ వినాశకము. ఎడమచీలమండతో సూక్ష్మమైన సీవినిని

నొక్కిపట్టి, ఎడమదానిని కుడిమడమతో నొక్కిపట్టిన - అది ముక్తాసనమగును. ఎడమ మడమను మేఢ్రమునకు పైన ఉంచి, రెండవ మడమను ముడిచిన - ముక్తాసన మగును. నాభిప్రక్కలయందు మోచేతి చివర్ల నుంచవలెను. భూమిపై రెండు చేతులనుంచి, ఏకాగ్రమనస్కుడై, ఎత్తిన తల - పాదములు కలవాడై యున్న మయూరాసన మనబడును. సర్వపాప ప్రణాశనమిది. ఏరీతిగా ఉన్న సుఖము, ధైర్యము కల్గునో అట్లు ఉండుట సుఖాసనమనబడును. అశక్తుడీ ఆసనమున ఉండదగును. ఎవనిచే ఆసనము జయింపబడినదో వానిచే ముల్లోకములు జయింపబడినట్లే. ఈ రీతిగా యుక్తుడై ప్రాణాయామము చేయవలెను.

చ తు ర్థః ఖ ం డః

మం.శ్లో॥ శరీరం తావదేవ స్యాత్షణ్ణవత్యంగులాత్మకమ్, దేహమధ్యే శిఖిస్థానం తప్తజాంబూనద ప్రభమ్, త్రికోణం మనుజానాంతు సత్య ముక్తంహి సాంకృతే, గుదాత్తు ద్వ్యంగులా దూర్ధ్వం మేఢ్రాత్తు ద్వ్యంగులా దధః, దేహమధ్యం విజానీహి మనుష్యాణాం హి సాంకృతే, కందస్థానం మునిశ్రేష్ఠ మూలాధారం నవాంగులమ్, చతురంగులమాయామ విస్తారం మునిపుంగవ, కుక్కుటాండవ దాకారం భూషితంతు త్వగాదిభిః, తన్మధ్యే నాభి రిత్యుక్తం యోగజ్ఞైర్మునిపుంగవ, కంద మధ్యస్థితా నాడీ సుషుమ్నేతి ప్రకీర్తితా, తిష్ఠంతి పరిత స్తస్య నాడయో మునిపుంగవ, ద్విసప్తతి సహస్రాణి తాసాం ముఖ్యాశ్చతుర్దశ' సుషుమ్నా పింగళా తద్వ దిడా చైవ సరస్వతీ, పూషాచ వరుణాచైవ హస్తిజిహ్వ యశస్వినీ, అలంబుసా కుహూ శ్చైవ విశ్వోదారా తపస్వినీ, శంఖినీచైవ గాన్ధారా ఇతి ముఖ్యాశ్చతుర్దశ, ఆసాం ముఖ్యతమా స్తిస్ర స్తిస్రష్వేకోత్త మోత్తమా, బ్రహ్మనాడీతి సా ప్రోక్తా మునే వేదాంత వేదిభిః, పృష్ఠమధ్య స్థితేనాస్థ్నా వీణాదండేన సువ్రత, సహ మస్తకపర్యంతం సుషుమ్నా సంప్రతిష్ఠితా, నాభికందా దధః స్థానం కుండల్యాద్వ్యంగులం మునే, అష్టప్రకృతిరూపా సా కుండలీ మునిసత్తమ. [1]

తా:- శరీరము తన అంగుళముతో 96 అంగుళము లుండును. దేహమధ్యాన మేలిమి బంగారమువంటి త్రికోణముగా శిఖిస్థానము మనుష్యులకుండును. మనుష్యులకు దేహమధ్యము గుదముకన్న రెండంగుళములు పైన, మేఢ్రముకన్న రెండంగుళములు క్రింద అగును. కందస్థానము మూలాధారము తొమ్మిది అంగుళములు పొడవున్న నాలుగంగుళములు వెడలుపు ఉండును. త్వగాదులచే కప్పబడి కోడిగ్రుడ్డువలె నుండును. దానిమధ్యలో నాభియుండును. ఆ కంద మధ్యమున సుషుమ్నానాడి యుండును. దాని చుట్టూను డెబ్బదిరెండువేల నాడులున్నవి. అందులో పదునాల్గు ముఖ్యమైనవి. సుషుమ్న, పింగళ, ఇడ, సరస్వతి, పూష, వరుణ, హస్తి జిహ్వ, యశస్విని, అలంబుస, కుహూవు,

విశ్వోదార తపస్విని శంఖిని గాంధార అని యీ పదునాల్గును ముఖ్యములు వీటిలో మరల మూడు ముఖ్యములు వాటిలోను ఒక్కటి ఉత్తమోత్తమము అది వేదాంత వేత్తలచే బ్రహ్మనాడి అని చెప్పబడినది. పృష్ఠమునకు (వీపునకు) మధ్యనున్న ఎముక - పీఠాదండము ద్వారా శిరస్సు పర్యంతము సుషుమ్నానాడి ప్రతిష్ఠితమై యున్నది వాటి కందము కన్న క్రింది స్థానము కుండలికి రెండంగుళములు అష్ట ప్రకృతి రూపమైనదా కుండలిని.

మం శ్లో యథావద్వాయుచేష్టాం చ జలాన్నాదీని నిత్యశః, పరితః కందపార్శ్వేషు నిరుధ్యైవ సదా స్థితా, స్వముఖేన సమావేష్ట్య బ్రహ్మరంధ్రముఖం మునే సుషుమ్నాయా ఇడా సవ్యే దక్షిణే పింగళా స్థితా సరస్వతీ కుహూశ్చైవ సుషుమ్నా పార్శ్వయోః స్థితే గాంధారే హస్తిజిహ్వా చ ఇడాయాః పృష్ఠపూర్వయోః పూషా యశస్వినీ చైవ పింగళా పృష పూర్వయోః, కుహోశ్చ హస్తిజిహ్వాయా మధ్యే విశ్వోదరో స్థితా యశస్విన్యాః కుహోర్మధ్యే వరుణా సుప్రతిష్ఠితా పూషాయాశ్చ సరస్వత్యా మధ్యే ప్రోక్తా యశస్వినీ గాంధారాయా స్సరస్వత్యా మధ్యే ప్రోక్తాచ శంఖినీ అలంబుసా స్థితా పాయుపర్యంతం కందమధ్యగా పూర్వభాగే సుషుమ్నాయా రాకాయా స్సంస్థితా కుహూః అధశ్చోర్ధ్వం స్థితా నాడీ యామ్యనాసాంతమిష్యతే, ఇడాతు సవ్యనాసాంతం సంస్థితా మునిపుంగవ యశస్వినీ చ వామస్య పాదాంగుష్ఠాంత మిష్యతే పూషా వామాక్షి పర్యంతా పింగళాయాస్తు పృష్ఠతః పయస్వినీ చ యామ్యస్య కర్ణాంతం ప్రోచ్యతే బుధైః, సరస్వతీ తథా చోర్ధ్వగా జిహ్వాంతం స్థితా మునే, హస్తిజిహ్వా తథా సవ్యపాదాంగుష్ఠాంతమిష్యతే, శంఖినీనామ యా నాడీ సవ్యకర్ణాంత మిష్యతే, గాంధారా సవ్యనేత్రాంతా ప్రోక్తా వేదాన్త వేదిభిః, విశ్వోదరాభిధా నాడీ కందమధ్యే వ్యవస్థితా, [౨]

తా - నిత్యము వాయుచేష్టను జల అన్నాదులను అంతట కందపార్శ్వములందును నిరోధించి యుండుమ తన ముఖములో బ్రహ్మరంధ్రముఖమును చుట్టియుండును సుషుమ్న కెడమవైపున ఇడయు కుడివైపున పింగళయు ఉన్నవి కుహువు సరస్వతి సుషుమ్నకు ప్రక్కలనున్నవి గాంధారి హస్తిజిహ్వయు ఇడకు ముందువెనుకల నున్నవి పూష యశస్వినియు పింగళకు వెనుక ముందులనున్నవి కుహువునకు హస్తిజిహ్వకును మధ్యలో విశ్వోదరి యున్నది యశస్వినికి కుహువునకు మధ్యలో వరుణయున్నది పూషకు సరస్వతికి మధ్యలో యశస్విని యున్నది గాంధారకు సరస్వతికి మధ్యలో శంఖినియున్నది కందమధ్యగతయై పాయువు పర్యంతము అలంబుసయున్నది సుషుమ్నకు రాకకు ముందుభాగమున కుహువున్నది ఇది క్రిందికి పైకి కుడి నాసాపుటమువరకు ఉన్నది. ఇడ ఎడమ నాసాంతమున ఉన్నది యశస్విని ఎడమ పాదాంగుష్ఠాంతమున ఉన్నది పూష పింగళకు వెనుక ఎడమకంటివరకు ఉన్నది

పయస్విని కుడిచెవివరకు ఉన్నది. సరస్వతి ఊర్ధ్వగయై జిహ్వాంతము ఉన్నది. హస్తిజిహ్వ ఎడమపాదాంగుష్ఠాంతము ఉన్నది. శంఖినియను నాడి కుడిచెవివరకు ఉన్నది. గాంధార ఎడమ నేత్రాంతము వరకు ఉన్నది. విశ్వోదర కంద మధ్యమున ఉన్నది.

మం.శ్లో॥ ప్రాణోపాన స్తథావ్యాన స్సమానోదానఏవచ, నాగః కూర్మశ్చ కృకరో దేవదత్తో ధనంజయః, ఏతే నాడీషు సర్వాసు చరంతి దశ వాయవః, తేషు ప్రాణాదయః పంచ ముఖ్యాః పఞ్చసు సువ్రత, ప్రాణసంజ్ఞ స్తథాపానః పూజ్యః ప్రాణ స్తయోర్మునే, ఆస్యనాసికయోర్మధ్యే నాభిమధ్యే తథాహృది, ప్రాణసంజ్ఞోఽనిలో నిత్యం వర్తతే మునిసత్తమ, అపానో వర్తతే నిత్యం గుదమేఢ్రోరుజానుషు. ఉదరే సకలే కట్యాం నాభౌ జంఘేచ సువ్రత, వ్యానః శ్రోత్రాక్షిమధ్యే చ కకుద్భ్యాం గుల్ఫయో రపి, ప్రాణస్థానే గళే చైవ వర్తతే ముని పుఙ్గవ, ఉదానసంజ్ఞో విజ్ఞేయః పాదయోర్హస్తయోరపి, సమాన స్సర్వ దేహేషు వ్యాప్య తిష్ఠత్యసంశయః, నాగాది వాయవః పంచ త్వగస్థ్యాదిషు సంస్థితాః, నిశ్వాసోచ్ఛ్వాసకాసాశ్చ ప్రాణకర్మహి సాంకృతే, అపానాఖ్యస్య వాయోస్తు విణ్మూత్రాది విసర్జనమ్. సమాన స్సర్వసామీప్యం కరోతి మునిపుంగవ, ఉదానఊర్ధ్వగమనం కరోత్యేవ నసంశయః, వ్యానో వివాదకృత్ప్రోక్తో మునే వేదాంతవేదిభిః, ఉద్గారాదిగుణః ప్రోక్తో నాగాఖ్యస్య మహామునే, ధనంజయస్య శోభాది కర్మ ప్రోక్తం హి సాంకృతే, నిమీలనాది కూర్మస్య క్షుధాతు కృకరస్య చ, దేవదత్తస్య విప్రేంద్ర తంద్రీకర్మ ప్రకీర్తితమ్॰ సుషుమ్నాయా శ్శివో దేవ ఇడాయా దేవతా హరిః, పింగళాయా విరించి స్స్యా త్సరస్వత్యా విరాణ్మునే, పూషాధీ ర్దేవతా ప్రోక్తా వరుణా వాయుదేవతా, హస్తిజిహ్వాభి ధాయాస్తు వరుణో దేవతా భవేత్, యశస్విన్యా మునిశ్రేష్ఠ భగవాన్భాస్కర స్తథా॰ అలంబుసాయా అంబాత్మా వరుణః పరికీర్తితః, కుహోః క్షుద్దేవతా ప్రోక్తా గాంధారీ చంద్రదేవతా, శంఖిన్యా శ్చంద్రమా స్తద్వ త్పయస్విన్యాః ప్రజాపతిః, విశ్వోదరాభి ధాయాస్తు భగవాన్ పావకః పతిః, ఇడయాం చంద్రమా నిత్యం చరత్యేవ మహామునే, పింగళాయాం రవిస్తద్వ న్మునే వేదవిదాం వర, పింగళాయా ఇడాయాంతు వాయో స్సంక్రమణంతు యత్, తదుత్తరాయణం ప్రోక్తం మునే వేదాంత వేధిభిః, ఇడాయాః

పింగళాయాంతు ప్రాణసంక్రమణం మునే, దక్షిణాయన మిత్యుక్తం పింగళాయామితి శ్రుతిః [3]

తా:- ప్రాణము, అపానము, వ్యానము, సమానము, ఉదానము, నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము - అను పదివాయువులు అన్ని నాడులందును చరించుచుండును. వాటిలో ప్రాణాది పంచవాయువులు ముఖ్యములు. ఆ అయిదింటిలో ప్రాణాపానములు ముఖ్యములైన వాటిలో ప్రాణము పూజ్యము. ముఖమునకు ముక్కునకు మధ్యన, నాభిమధ్య హృదయమందును ప్రాణమను వాయువు నిత్యము సంచరించుచుండును. అపానము, గుద, మేఢ్ర, ఊరు, జానువులందు నిత్యము సంచరించును. సకలమైన ఉదరమున, కంఠియందు, నాభియందు పిక్కలందు, శ్రోత్ర, నేత్రమధ్యమున, మూపులయందు, చీలమండలందు, వ్యానము సంచరించును. ప్రాణస్థానమున, గళమున, పాదము లందు, హస్తములందు ఉదానము సంచరించును. సమానము దేహమంతట వ్యాపించియుండును. నాగాదివాయువులు అయిదున్ను త్వగస్థ్యాదులందున్నవి. ఉచ్ఛ్వాస నిశ్వాసలు కాసము ప్రాణకర్మ విణ్మూత్రాది విసర్జనము అపాన కర్మ. సమానము సర్వ సామీప్యమును చేయును. ఉదానము ఊర్ధ్వగమనము చేయును. వ్యానము వివాదకృత్తని వేదాంత వేత్తలనిరి. కక్కుకొనుట నాగవాయువుపని, శోభాదికర్మ ధనంజయకర్మ, కూర్మము కన్ను మూయుట తెరచుటలకు పనిచేయును. కృకరమువలన తుమ్ము వచ్చును. దేవదత్తమువలన తంద్రీకర్మ జరుగును. సుషుమ్నకు దేవుడు శివుడు. ఇడకు హరి. పింగళకు బ్రహ్మ. సరస్వతి విరాట్టు. పూషకు బుద్ధి, వరుణకు వాయువు, హస్తిజిహ్వకు వరుణుడు, యశస్వినికి భాస్కరుడు. అలంబుసకు అంబాత్మయైన వరుణుడు, కుహూకు క్షుత్తు, గాంధారికి చంద్రుడు, శంఖినికి చంద్రముడు, పయస్వినికి ప్రజాపతి, విశ్వోదరకు పావకుడు దేవతలు. ఇడయందు నిత్యము చంద్రుడు సంచరించును. పింగళయందు రవి సంచరించును. పింగళనుండి ఇడకు వాయుసంక్రమణమే ఉత్తరాయణము, ఇడనుండి పింగళకు ప్రాణసంక్రమణము దక్షిణాయన మనబడును.

మం.శ్లో॥ఇడాపింగళయో స్సంధిం యదా ప్రాణ స్సమాగతః, అమావాస్యా తదా ప్రోక్తా దేహే దేహభృతాంవర, మూలాధారం యదా ప్రాణః ప్రవిష్టః పండితోత్తమ, తదాద్యం విషువం ప్రోక్తం తాపసై స్తాపసోత్తమ, ప్రాణసంజ్ఞో మునిశ్రేష్ఠ మూర్ధానం ప్రావిశ ద్యదా, తదంత్యం విషువం ప్రోక్తం తాపసై స్తత్త్వ చింతకైః, నిశ్వాసోచ్ఛ్వాసనం సర్వం మాసానాం సంక్రమో భవేత్, ఇడయా కుండలీస్థానం యదా ప్రాణ స్సమాగతః, సోమగ్రహణ మిత్యుక్తం తదా తత్త్వవిదాం వర, యదా పింగళయా ప్రాణః కుండలిస్థాన మాగతః, తదా తదా భవే త్సూర్యగ్రహణం మునిపుంగవ, శ్రీపర్వతం శిరఃస్థానే కేదారంతు లలాటకే, వారాణసీ మహాప్రాజ్ఞ భ్రువోః ఘ్రాణస్య మధ్యమే, కురుక్షేత్రం కుచస్థానే ప్రయాగం హృత్సరోరుహే, చిదంబరంతు హృన్మధ్యే ఆధారే కమలాలయమ్, ఆత్మతీర్థం

సముత్సృజ్య బహిస్తీర్థాని యో వ్రజేత్, కరస్థం సమహారత్నం త్యక్త్వా కాచం విమార్గతే, భావ తీర్థం పరం తీర్థం ప్రమాణం సర్వకర్మసు, అన్యథాఽఽలింగ్యతే కాంతా అన్యథా లింగ్యతే సుతా, తీర్థాని తోయపూర్ణాని దేవా న్కాష్ఠాది నిర్మితాన్, యోగినో న ప్రపద్యంతే స్వాత్మ ప్రత్యయకారణాత్, [4]

తా:- ప్రాణము ఇడా పింగళల సంధికి వచ్చునప్పుడు దేహదారుం దేహమం దమావాస్య యగును. ప్రాణము మూలాధారమును ప్రవేశించినపుడు ప్రథమ విషువత్తగును. ప్రాణము మూర్ధను చేరినపుడు రెండవ విషువత్తగును. నిశ్వాసోచ్ఛ్వాసములు మాసముల సంక్రమమే. ప్రాణము ఇడచే కుండలిని చేరుట చంద్రగ్రహణము. ప్రాణము కుండలి స్థానమును పింగళచే చేరినప్పుడు సూర్యగ్రహణము. శిరస్థానమున శ్రీపర్వతము, లలాటమున కేదారము కనుబొమ్మలకు ఘ్రాణమునకు మధ్యమున కాశి, కురుక్షేత్రము. కుచస్థానమున, హృదయపద్మమున ప్రయాగ. హృదయ మధ్యమున చిదంబరము. ఆధారమున కమలాలయము. ఇట్లు దేహముననే క్షేత్రములున్నవి. ఆత్మ తీర్థమును వదలి యెవడు బాహ్య తీర్థములకై పరువులెత్తునో వాడు చేతిలోని మహారత్నమును వదలి గాజుపూసకై వెదకినట్లే. భావతీర్థమే గొప్పతీర్థము. అదే సర్వకర్మలందును ప్రమాణము. భార్య నొకరీతిగా కౌగిలించుకొందురు. కూతురిని మరొకరీతిగా కౌగిలించుకొందురు. అట్లే యోగులు స్వాత్మ ప్రత్యయము కలవారగుటచే తీర్థములను జల పూర్ణములుగాను, దేవతలను కాష్ఠాది నిర్మితములుగాను తలచి, వారిని చేరరు.

మం.శ్లో॥ బహిస్తీర్థా త్పరంతీర్థ మంతస్తీర్థం మహామునే, ఆత్మతీర్థం మహాతీర్థ మన్యతీర్థం నిరర్థకమ్, చిత్త మంతర్గతం దుష్టం తీర్థస్నానై ర్నశుద్ధ్యతి, శతశోఽపి జలై ర్ధౌతం, సురాభాండ మివాశుచి, విషువాయన కాలేషు గ్రహణే చాంతరే సదా, వారాణస్యాదికే స్థానే స్నాత్వా శుద్ధో భవేన్నరః, జ్ఞానయోగపరాణాంతు పాదప్రక్షాళితం జలమ్, భావశుద్ధ్యర్థ మజ్ఞానాం తత్తీర్థం మునిపుంగవ, తీర్థే దానే జపే యజ్ఞే కాష్ఠే పాషాణకే సదా, శివం పశ్యతి మూఢాత్మా శివే దేహే ప్రతిష్ఠితే, అంతస్థం మాం పరిత్యజ్య బహిష్ఠం యస్తు సేవతే, హస్తస్థం పిండముత్సృజ్య లిహేత్కూర్పర మాత్మనః, శివమాత్మని పశ్యంతి ప్రతిమాసు నయోగినః, అజ్ఞానాం భావనార్థాయ ప్రతిమాః పరికల్పితాః, అపూర్వమపరం బ్రహ్మ స్వాత్మానం సత్య మద్వయమ్, ప్రజ్ఞాన ఘనమానందం యః పశ్యతి సపశ్యతి, నాడీపుంజం సదా సారం నరభావం మహామునే, సముత్సృజ్యాత్మనాత్మాన మహ మిత్యవధారయ, అశరీరం శరీరేషు మహాంతం విభు మీశ్వరమ్, ఆనంద మక్షరం సాక్షా న్మత్వా ధీరో న శోచతి, విభేదజనకే జ్ఞానే నష్టే జ్ఞానబలా న్మునే, ఆత్మనో బ్రహ్మణో భేద మనంతం కిం కరిష్యతి. [5]

తా:- బాహ్యతీర్థముకన్న అంతర తీర్థము గొప్పది. ఆత్మతీర్థము మహాతీర్థము, మరొక తీర్థము నిరర్థకము. దోషయుక్తమైన చిత్తము, వంద విధముల నీటితో కడిగినా కల్లుకుండ శుద్ధికానట్లుగా, తీర్థస్నానములచే శుద్ధిపొందదు. విషువద్దినము, అయనకాలములందు, గ్రహణ సమయమున, అంతరమున వారాణాసి మున్నగు క్షేత్రములందు స్నానము చేసిన మనుజుడు శుద్ధుడగును. జ్ఞానయోగ పరుల పాదప్రక్షాళన జలము అజ్ఞుల భావశుద్ధికై తీర్థమగును. శివుడు దేహమందుండగా, మూఢుడు తీర్థమందు, దానమందు, జపమందు, యజ్ఞమందు, కాష్ఠమందు, పాషాణమందు, శివుని చూచును. లోపలనున్న నన్ను వదలి వెలుపలనున్న శివుని యెవడు సేవించునో వాడు చేతిలో ముద్దను వదలి, మోచేతిని నాకినట్లే. యోగులు శివుని ఆత్మయందే చూతురు. ప్రతిమలందుకాదు. మూఢులకు భావనకై ప్రతిమలు కల్పించబడినవి. అపూర్వము, అపరము బ్రహ్మను, సత్యము, అద్వయమునైన తన ఆత్మనుగా ప్రజ్ఞాన ఘనుడైన ఆనందమయునిగా ఎవడు చూచునో వాడు చూచినవాడు. ఓ మహామునీ! నాడీసముదాయ మెపుడును సారములేనిది. నరకావము కలది. దానిని వదలిపెట్టి, ఆత్మచే ఆత్మను నేనని నిశ్చయించు కొనుము. శరీరములేనట్టియు, శరీరము లందున్నట్టియు, మహావిభువైన, అక్షరుడు, ఆనందరూపుడునైన ఈశ్వరుని సాక్షాత్తు తలచుకొని ధీరుడు విచారించడు. ఓ మునీ! జ్ఞానబలమువలన, భేదము కల్గించు జ్ఞానముపోగా ఆత్మకు (తనకు) బ్రహ్మకు అనంతమైన భేద మేమి చేయును?

పంచమః ఖండః

మం.శ్లో॥ సమ్య క్కథయ మే బ్రహ్మ న్నాడీశుద్ధిం సమాసతః, యయు శుద్ధ్యా సదా ధ్యాయన్ జీవన్ముక్తో భవా మ్యహమ్, సాంకృతే శృణు వక్ష్యామి నాడీశుద్ధిం సమాసతః, విధ్యుక్త కర్మ సంయుక్తః కామ సంకల్ప వర్జితః, యమా ద్యష్టాంగ సంయుక్త శ్శాంత స్సత్య పరాయణః, స్వాత్మ న్యవస్థిత స్సమ్యక్ జ్ఞానిభిశ్చ సుశిక్షితః, పర్వతాగ్రే నదీతీరే బిల్వ మూలే వనేఽథవా, మనోరమే శుచౌ దేశే మఠం కృత్వా సమాహితః, ఆరభ్య చాసనం పశ్చాత్ ప్రాఙ్ముఖో ఉదఙ్ముఖోఽపివా, సమగ్రీవ శిరఃకాయ స్సంవృతాస్య స్సునిశ్చలః, నాసాగ్రే శశభృద్బింబే బిందుమధ్యే తురీయకమ్, స్రవంత మమృతం పశ్యే న్నేత్రాభ్యాం సుసమాహితః. ఇడయా ప్రాణ మాకృష్య పూరయిత్వోదరస్థితమ్, తతోఽగ్నిం దేహ మధ్యస్థం ధ్యాయన్ జ్వాలావళీయుతమ్,బిందునాదసమాయుక్త మగ్నిబీజం విచింతయేత్, పశ్చా ద్విరేచయే త్సమ్యక్ ప్రాణం పింగళయా బుధః, పునః పింగళయా పూర్యం వహ్ని బీజ మనుస్మరేత్, పున ర్విరేచయే ద్ధీమా నిడయైవ శనైశ్శనైః, త్రిచతుర్వాసరం వాథ త్రిచతు ర్వార మేవచ, షట్కృత్వా విచరే న్నిత్యం రహస్యేవం త్రిసంధిషు, నాడీశుద్ధి మవాప్నోతి పృథక్చిహ్నోపలక్షితః, శరీరలఘుతాదీప్తిర్వహ్నే ర్జాఠరవర్తినః, నాదాభివ్యక్తిరిత్యేత

చ్చిహ్నం తచ్ఛుద్ధిసూచకమ్, యావదేతాని సంపశ్యే త్తావ దేవం సమాచరేత్, అథవై తత్పరిత్యజ్య స్వాత్మశుద్ధిం సమాచరేత్, ఆత్మా శుద్ధ స్సదా నిత్య స్సుఖరూపః స్వయం ప్రభః, అజ్ఞానా న్మలినో భాతి జ్ఞానా చ్ఛుద్ధో విభాత్యయమ్, అజ్ఞాన మలపంకం యః క్షాళయేత్ జ్ఞానతో యుతః, స ఏవ సర్వదా శుద్ధో నాన్య కర్మరతో హి స ఇతి.

తా:- హే బ్రహ్మన్! నాడీశుద్ధిని గురించి నాకు వివరముగా చెప్పుము. ఏ శుద్ధిచే నేను జీవన్ముక్తుడను కాగలనో. ఓ సాంకృతీ! నాడీశుద్ధిని సంగ్రహముగా చెప్పుచున్నాను వినుము. విధ్యుక్తకర్మలు చేయుచు, కామము, సంకల్పములు లేనివాడై, యమాది అష్టాంగయోగ యుక్తుడై, శాంతుడు, సత్యపరాయణుడునై స్వ ఆత్మయందే దృష్టి నుంచుకొని జ్ఞానులచే సుశిక్షితుడై, పర్వతాగ్రమందు కాని, నదీతీరమునగాని, బిల్వమూలమునగాని, వనమందుకాని, మనసున కింపైన, శుచియైన ప్రదేశమున మఠము వేసికొని, ఒకతైకాగ్రము కలవాడై తూర్పుముఖముగా గాని, ఉత్తర ముఖముగా గాని ఆసనము వేసికొని కూర్చుండి, కంఠము, శిరస్సు, శరీరము సమముగా నుండునట్లుండి నోరు మూసి కొని, నిశ్చలుడై నాసాగ్రమున చంద్రబింబమున బిందుమధ్యాన అమృతమును స్రవించు తురీయకమును నేత్రములచే చూడవలెను. ఇడచే ప్రాణము నాకర్షించి, పూరించి, ఉదరమునందున్న జ్వాలావళియుతమైన దేహమధ్యస్థమైన అగ్నిని ధ్యానించుచు, బిందునాద సంయుక్తమైన అగ్నిబీజమును చింతింపవలెను. తర్వాత పింగళచే ప్రాణము రేచన చేయ (విడువ) వలెను. తిరిగి మందుగా వహ్నిబీజమును స్మరించుచు పింగళచే ప్రాణము నాకర్షించుకొని, ఇడచే మెల్లమెల్లగా విడువవలెను. ఇట్లు మూడు నాల్గు రోజులుగాని, మూడు నాల్గుసార్లుగాని, రహస్యప్రదేశమున త్రిసంధ్యలందు నిత్యము ఆరేసి చేయవలెను. వేరువేరు చిహ్నములచే గుర్తింపదగిన నాడీశుద్ధిని పొందును. శరీరము తేలికయగుట, జఠరాగ్ని దీప్తి, నాదాభివ్యక్తి — ఇవి తచ్ఛుద్ధి సూచకమైన చిహ్నములు. ఇవి వచ్చువరకు చేయవలెను. తరువాత దీనిని వదలి స్వాత్మశుద్ధి నాచరింపవలెను. ఆత్మ ఎప్పుడును శుద్ధమైనది, సుఖరూపము, స్వయంప్రభమున్న. అజ్ఞానము వలన మలినముగా కన్పడును. జ్ఞానమువలన శుద్ధమై ప్రకాశించును. ఎవడు జ్ఞానమువలన అజ్ఞాన మలపంకమును క్షాళన చేయునో వాడే సర్వదా శుద్ధుడు. వాడు ఇతర కర్మలందాసక్తుడు కాడు.

షష్ఠః ఖండః

మం.శ్లో॥ ప్రాణాయామ క్రమం వక్ష్యే సాంకృతే శృణు సాదరమ్, ప్రాణాయామ ఇతి ప్రోక్తో రేచ పూరక కుంభకైః వర్ణత్రయాత్మకాః ప్రోక్తా రేచ పూరక కుంభకాః, స ఏష ప్రణవః ప్రోక్తః ప్రాణాయామ స్తు తన్మయః ఇడయా వాయు మాకృష్య పూరయిత్వోదర స్థితమ్. శనై ష్షోడశభిర్మాత్రై ర్ అకారం తత్ర సంస్మరేత్, పూరితం ధారయే త్పశ్చా చ్చతుష్షష్ట్యాతు మాత్రయా, ఉకారమూర్తిమత్రాపి సంస్మరన్ ప్రణవం జపేత్, యావద్వా

శక్యతే తావద్ధారయే జ్జపతత్పరః, పూరితం రేచయే త్పశ్చాత్ మకారే ణానిలం బుధః శనైః పింగళయా తత్ర ద్వాత్రింశన్మాత్రయా పునః, ప్రాణాయామో భవే దేష స్తత శ్చైవం సమభ్యసేత్ పునః పింగళయా పూర్య మాత్రైః షోడశభి స్తథా, అకారమూర్తి మత్రాపి స్మరే దేకాగ్ర మానసః ధారయే త్పూరితం విద్వాన్ ప్రణవం సంజప న్వశీ ఉకార మూర్తిం సంధ్యాయన్ చతుష్షష్ట్యాతు మాత్రయా మకారం తు స్మర న్పశ్చా ద్రేచయే దిడయానిలమ్, ఏవమేవ పునఃకుర్యా దిడయా పూర్య బుద్ధిమాన్ ఏవం సమభ్యసే న్నిత్యం ప్రాణాయామం మునీశ్వర ఏవ మభ్యాసతో నిత్యం షణ్మాసాత్ జ్ఞానవాన్భవేత్, వత్సరాద్బ్రహ్మ విద్వాన్ స్యా త్తస్మా నిత్యం సమభ్యసేత్ [1]

తా- ఓ సాంకృతీ ప్రాణాయామ క్రమమును చెప్పెదను ఆదరముగా వినుము రేచక పూరక కుంభకములచే ప్రాణాయామ మనబడును అవి వర్ణత్రయాత్మకములు ఆ యీ ప్రణవమే ప్రాణాయామము ఇడచే గాలి నాకర్షించి (పీల్చి) ఉదరస్థితముగా పూరించి షోడశమాత్రలచే మెల్లగా అకారమును స్మరించవలెను పూరితమైన గాలిని 64 మాత్రలచే నిలుపవలెను ఉకారమూర్తియైన ప్రణవమును స్మరించుచు జపించవలెను ఎంతసేపు నిలువ గలడో అంతసేపుంచవలెను పూరితమైన గాలిని మెల్లగా పింగళచే మకారస్మరణ చేయుచు 12 మాత్రల కాలమున విడువవలెను ఇది ప్రాణాయామము దీని నభ్యసించవలెను తిరిగి పింగళచే 16 మాత్రలచే గాలిని పూరించి అకార మూర్తిని ఏకాగ్రమనస్కుడై స్మరించుచు ప్రణవమును జపించుచు వశముకలవాడై ధరింపవలెను ఉకారమూర్తిని ధ్యానించుచు 64 మాత్రలకాలము ఉంచవలెను అప్పుడు మకారమును స్మరించుచు ఇడచే మెల్లగా విడువవలెను ఇట్లు ప్రాణాయామమును నిత్యము నభ్యసించవలెను ఇట్లు ఆరు మాసము లభ్యసించిన జ్ఞానవంతుడగును ఏడాది చేసిన బ్రహ్మవేత్తయగును కాన నిత్యము అభ్యసించవలెను

మం శ్లో యోగాభ్యాసరతో నిత్యం స్వధర్మనిరతశ్చయః ప్రాణ సంయమనే నైవ జ్ఞానా న్ముక్తో భవిష్యతి బాహ్యా దాపూరణం వాయో రుదరే పూరకోఽపి సః, సంపూర్ణకుంభవ ద్వాయోర్ధారణం కుంభకో భవేత్, బహిర్విరేచనం వాయో రుదరా ద్రేచకః స్మృతః, ప్రస్వేద జనకోయస్తు ప్రాణాయామేషు సోఽధమః కంపనం మధ్యమం విద్యా దుత్థానం చోత్తమం విదుః పూర్వపూర్వం ప్రకుర్వీత యావదుత్థానసంభవః సంభవత్యుత్తమే ప్రాజ్ఞః ప్రాణాయామే సుఖీ భవేత్ ప్రాణాయామేన చిత్తం తు శుద్ధం భవతి సువ్రత చిత్తే శుద్ధే శుచి స్సాక్షాత్ ప్రత్యగ్జ్యోతిః వ్యవస్థితః, ప్రాణచిత్తేన సంయుక్తః పరమాత్మని తిష్ఠతి ప్రాణాయామపరస్యాస్య పురుషస్య మహాత్మనః దేహశ్చోత్తిష్ఠతే తేన కించిత్ జ్ఞానా

ద్విముక్తతా, రేచకం పూరకం ముక్త్వా కుంభకం నిత్య మభ్యసేత్, సర్వపాపవినిర్ముక్త స్సమ్యగ్జ్ఞాన మవాప్నుయాత్, మనోజవత్వ మాప్నోతి పలితాదిచ నశ్యతి, ప్రాణాయామైక నిష్ఠస్య నకించిదపి దుర్లభః. [2]

తా:- ఎవడు నిత్యమును యోగాభ్యాస రతుడై స్వధర్మ నిరతుడగునో వాడు ప్రాణ సంయమనముచేతనే జ్ఞానము వలన ముక్తుడగును. బయటినుండి గాలిని ఉదరమున నింపుట పూరకమనబడును. నిండుకుండవలె గాలిని ధరించుటకు కుంభకమగును. గాలిని బయటికి వదలుట రేచకమనబడును. ప్రాణాయామములందు చెమట కలిగించినది అధమము. కంపనము మధ్యమము. ఉత్థానము ఉత్తమము, ఉత్థానము కల్గువరకు పూర్వపూర్వము చేయవలెను. ఉత్తమ ప్రాణాయామము కల్గగా ప్రాజ్ఞుడు సుఖవంతుడగును. ప్రాణాయామముచే చిత్తము శుద్ధమగును. చిత్తము శుద్ధముకాగా ప్రత్యగ్జ్యోతి కనిపించును. ప్రాణచిత్తముతో కూడినవాడై పరమాత్మయందుండును. ప్రాణాయామపరుడైన అతనికి దేహము పైకి లేచును. దానితో జ్ఞానమువలన విముక్తి కల్గును. రేచకమును, పూరకమును వదలి కుంభకమును నిత్యము అభ్యసించవలెను. సర్వపాప వినిర్ముక్తుడై లెస్సగా జ్ఞానము పొందును. మనోవేగము కల్గును. వార్ధక్య లక్షణమైన తల నెరయుట మున్నగునవి పోవును. ప్రాణాయామమందే నిష్ఠకలవానికి దుర్లభమేదియు లేదు.

మం.శ్లో॥ తస్మాత్సర్వ ప్రయత్నేన ప్రాణాయామాన్ సమభ్యసేత్, వినియోగాన్ ప్రవక్ష్యామి ప్రాణాయామస్య సువ్రత, సంధ్యయోః బ్రాహ్మకాలేపి మధ్యాహ్నే వాథవా సదా, బాహ్యం ప్రాణం సమాకృష్య పూరయిత్వోదరేణచ, నాసాగ్రే నాభిమధ్యేచ పాదాంగుష్ఠేచ ధారయేత్, సర్వరోగవినిర్ముక్తో జీవేద్వర్షశతం నరః, నాసాగ్రధారణా ద్వాపి జితో భవతి సువ్రత, సర్వరోగనివృత్తి స్స్యాత్ న్నాభిమధ్యేతు ధారణాత్, శరీర లఘుతా విప్ర పాదాంగుష్ఠనిరోధనాత్, జిహ్వయా వాయుమాకృష్య యః పిబే త్సతతం నరః శ్రమదాహ వినిర్ముక్తో యోగీ నీరోగతా మియాత్, జిహ్వయా వాయు మాకృష్య జిహ్వామూలే నిరోధ యేత్, పిబే దమృత మవ్యగ్రం సకలం సుఖ మాప్నుయాత్, ఇడయా వాయు మాకృష్య భ్రువోర్మధ్యే నిరోధయేత్, యః పిబే దమృతం శుద్ధం వ్యాధిభి ర్ముచ్యతేహిసః, ఇడయా వేదతత్త్వజ్ఞ తథా పింగళయైవచ, నాభౌ నిరోధయేత్తేన వ్యాధిభి ర్ముచ్యతే నరః, మాసమాత్రం త్రిసంధ్యాయాం జిహ్వయాఽరోప్య మారుతమ్, అమృతం చ పిబేన్నాభౌ మందం మందం నిరోధయేత్, వాతజా పిత్తజా దోషా నశ్యంతేవ నసంశయః, నాసాభ్యాం వాయు మాకృష్య నేత్రద్వంద్వే నిరోధయేత్, నేత్రరోగా వినశ్యంతి తథా శ్రోత్ర నిరోధ

నాత్, తథా వాయుం సమారోప్య ధారయే చ్ఛిరసి స్థితమ్, శిరోరోగా వినశ్యంతి సత్యముక్తం హి సాంకృతే. [౩]

తా:- కాన అన్ని విధముల ప్రాణాయామముల నభ్యసించవలెను. ఓ సువ్రతుడా! ప్రాణాయామముయొక్క వినియోగములను చెప్పుదును. ఉభయ సంధ్యలందు బ్రహ్మకాలమున, మధ్యాహ్నమునందు ఎల్లప్పుడును ప్రాణము నాకర్షించి, ఉదరముతో పూరించి, నాసాగ్రమున, నాభిమధ్యమున పాదాంగుష్ఠమందు ధరించవలెను. సర్వరోగ నిర్ముక్తుడై నూరేండ్లు జీవించును. నాసాగ్రమున ధరించినను జితుడగును. నాభిమధ్యన ధరించినందున సర్వరోగనివృత్తి యగును. పాదాంగుష్ఠమున నిరోధించినందున శరీరమునకు లాఘవము కల్గును. నాలుకతో గాలి నాకర్షించి ఎవడు సతతము త్రాగునో వాడు శ్రమ, దాహములేనివాడై రోగములేనివాడగును. జిహ్వతో వాయువు నాకర్షించి జిహ్వామూలమున నిరోధించవలెను. అవ్యగ్రమైన అమృతమును త్రాగును. సకల సుఖమును పొందును. ఇడచే వాయువు నాకర్షించి, భ్రూమధ్యన నిరోధించవలెను. ఎవడు శుద్ధమైన అమృతము త్రాగునో, వాడు వ్యాధి నిర్ముక్తుడగును. ఇడచేతను, పింగళ చేతను వాయువు నాకర్షించి నాభియందు నిరోధించిన వ్యాధి నిర్ముక్తుడగును. ఒకనెలపాటు త్రిసంధ్యలందును నాలుకచే గాలి నారోపించి అమృతము త్రావి, మెల్లమెల్లగా నాభియందు నిరోధించవలెను. వాత దోషములు, పైత్య దోషములు నశించును. నాసాపుటములచే గాలి నాకర్షించి నేత్రద్వంద్వమున నిరోధించవలెను. శ్రోత్ర నిరోధమువలన నేత్ర రోగములు నశించును. వాయువును శిరస్సునందుంచి ధారణ చేయవలెను. శిరో రోగములు నశించును.

మం. శ్లో॥ స్వస్తికాసన మాస్థాయ సమాహితమనా స్తథా, అపానమూర్ధ్వముత్థాప్య ప్రణవేన శనైశ్శనైః హస్తాభ్యాం ధారయే త్సమ్యక్కర్ణాదికరణాని చ, అంగుష్ఠాభ్యాం మునే శ్రోత్రే తర్జనీభ్యాం తు చక్షుషీ, నాసాపుటావధానాభ్యాం ప్రచ్ఛాద్య కరణాని వై, ఆవందా విర్భవోయావ త్తావ న్మూర్ధని ధారణాత్, ప్రాణః ప్రయాత్యనేనైవ బ్రహ్మరంధ్రం మహామునే, బ్రహ్మరంధ్రం గతే వాయౌ నాద శ్చోత్పద్యతేఽనఘ, శంఖధ్వని నిభ శ్చాదౌ మధ్యే మేఘధ్వని ర్యథా, శిరోమధ్యగతే వాయౌ గిరిప్రస్రవణం యథా, పశ్చాత్ ప్రీతో మహాప్రాజ్ఞ స్సాక్షా దాత్మోన్ముఖో భవేత్, పున స్తత్జ్ఞాననిష్పత్తి ర్యోగా త్సంసార నిహ్నుతిః, దక్షిణేతరగుల్ఫేన సీవినీం పీడయేత్ స్థిరామ్, సవ్యేతరేణ గుల్ఫేన పీడయే ద్బుద్ధిమా న్నరః, జాన్వోరధస్థ్సితాం సంధిం స్మృత్వా దేవం త్రియంబకమ్, వినాయకం చ సంస్మృత్య తథా వాగీశ్వరీం పునః, లింగనాళా త్సమాకృష్య వాయు మ ప్యగ్రతో మునే, ప్రణవేన నియుక్తేన బిందుయుక్తేన బుద్ధిమాన్, మూలాధారస్య విప్రేంద్ర మధ్యే తంతు నిరోధయేత్, నిరుధ్య వాయునా దీప్తో వహ్నిరూహతి కుండలీమ్, పున స్సుషుమ్నయా వాయువహ్నినా సహ గచ్ఛతి. ఏవమభ్యసత స్తస్య జితోవాయు ర్భవే

ద్భృశమ్, ప్రస్వేదః ప్రథమః పశ్చా త్కంపనం మునిపుంగవ, ఉత్థానంచ శరీరస్య చిహ్న మేతజ్జితేఽనిలే, ఏవ మభ్యసత స్తస్య మూలరోగో వినశ్యతి, భగంధరం చ నష్టంస్యా త్సర్వరోగాణి సాంకృతే, పాతకాని చ నశ్యంతి క్షుద్రాణి చ మహాంతిచ, నష్టే పాపే విశుద్ధం స్యా చ్చిత్తదర్పణ మద్భుతమ్, పునః బ్రహ్మాది భోగేభ్యో వైరాగ్యం జాయతేహృది, విరక్తస్య తు సంసారాత్ జ్ఞానం కైవల్యసాధనమ్, తేన పాపాపహాని స్స్యాత్ జ్ఞాత్వా దేవం సదాశివమ్ [4]

తా:- సమాహిత మనస్కుడై స్వస్తికాసనము వేసికొని, అపానమును ప్రణవముచే మెల్లగా పైకి లేపి హస్తములచే కర్మేంద్రియములను ధరించవలెను. అంగుష్ఠములతో శ్రోత్రములను, తర్జనులతో నేత్రములను నాసాపుటములను మధ్యములతోను కప్పి, ఆనందావిర్భావ మగునంతవరకు తలయందు ధరించవలెను. ప్రాణ మీ బ్రహ్మరంధ్రము - దీనిద్వారానే పొందును. వాయువు బ్రహ్మరంధ్రమును చేరగా నాదము పుట్టును. ముందుగా శంఖధ్వని, మధ్యలో మేఘధ్వని, గాలి శిరోమధ్యగతముకాగా సెలయేటి ధ్వని కల్గును. తరువాత మహాప్రాజ్ఞుడు ప్రీతుడై ఆత్మోన్ముఖుడు కావలెను. అంతట జ్ఞానోత్పత్తియు, యోగమువలన సంసార నివృత్తియు కల్గును, ఎడమ మడమతో దీనిని నొక్కవలెను. కుడిమడమతో త్ర్యంబకుని స్మరించి, పిక్కలకు క్రిందనున్న సంధిని నొక్కవలెను. వినాయకుని, వాణీశ్వరిని సంస్మరించి, లింగనాళమునుండి గాలిని ముందున వాకర్షించి, నియుక్తమై బిందుయుక్తమైన ప్రణవముతో మూలాధార మధ్యలో నిరోధించవలెను. వాయువుచే నిరోధింపబడి వహ్ని కుండలినిని లేపును. మరల వాయువు సుషుమ్నతో అగ్నితోకూడ వెళ్ళును. ఇట్లభ్యసించిన వానికి వాయువు వశమగును. ముందు చెమట, తర్వాత కంపనము, తరువాత శరీరముయొక్క ఉత్థానము వాయువు జయింపబడుటకు చిహ్నములు. ఇట్లభ్యసించిన వారికి మూలరోగముండదు, భగంధరము పోవును. సర్వరోగములు పోవును. క్షుద్రపాతకములు, మహాపాతకములు నశించును. పాపము నశింపగా చిత్తమను దర్పణము అద్భుతముగా పరిశుద్ధమగును. అంతట బ్రహ్మాది భోగములందు వైరాగ్యము మనస్సున కల్గును. సంసార విరక్తునికి జ్ఞానము మోక్షసాధనమగును. సదాశివుని తెలిసినందున పాపములు పోవును.

మం.శ్లో॥ జ్ఞానామృతరసో యేన సకృదాస్వాదితో భవేత్, స సర్వకార్య ముత్సృజ్య తత్రైవ పరిధావతి,జ్ఞానస్వరూప మేవాహుర్జగదేత ద్విచక్షణాః,అర్థస్వరూప మజ్ఞానా త్పశ్యంత్యన్యే కుదృష్టయః, ఆత్మస్వరూపవిజ్ఞానా దజ్ఞానస్య పరిక్షయః, క్షీణేజ్ఞానే మహాప్రాజ్ఞ రాగాదీనాం పరిక్షయః, రాగాద్యసంభవే ప్రాజ్ఞ పుణ్యపాప విమర్దనమ్, తయోర్నాశే శరీరేణ నపున స్సంప్రయుజ్యత ఇతి. [౫]

తా:- ఎవనిచే ఒక్కసారి జ్ఞానామృతరస మాస్వాదింపబడునో, వాడు అన్ని పనులను విడిచి అక్కడికి పరుగెత్తును. ఈ జగత్తు జ్ఞాన స్వరూపమని పండితులందురు. తక్కిన చెడుదృష్టి కలవారు అర్థస్వరూపమందురు. ఆత్మ స్వరూప విజ్ఞానము వలన అజ్ఞానము నశించును. అజ్ఞానము క్షీణించుటతో రాగాదులు నశించును. రాగాదులు లేనప్పుడు పుణ్యపాపములు పోవును. అవి పోయినచో వాడిక శరీరముతో కలియడు. అనగా వానికి జన్మలేదు.

సప్తమః ఖండః

మం.శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి ప్రత్యాహారం మహామునే, ఇంద్రియాణాం విచరతాం విషయేషు స్వభావతః బలా దాహరణం తేషాం ప్రత్యాహార స్స ఉచ్యతే, యత్పశ్యతి తు తత్సర్వం బ్రహ్మ పశ్య న్సమాహితః, ప్రత్యాహారో భవే దేష బ్రహ్మవిద్భిః పురోదితః, యద్యచ్ఛుద్ధ మశుద్ధం వా కరోత్యామరణాంతికమ్, తత్సర్వం బ్రహ్మణే కుర్యాత్ ప్రత్యాహార స్స ఉచ్యతే, అథవా నిత్యకర్మాణి బ్రహ్మారాధన బుద్ధితః, కామ్యాని చ తథా కుర్యాత్ ప్రత్యాహార స్స ఉచ్యతే, అథవా వాయు మాకృష్య స్థానాత్ స్థానం నిరోధయేత్, దంతమూలా త్తథా కంఠే కంఠా దురసి మారుతమ్, ఉరో దేశా త్సమాకృష్య నాభిదేశే నిరోధయేత్ [1]

తా:- ఓ మహామునీ! ఇక ప్రత్యాహారమును గురించి చెప్పుదును. సహజముగా విషయములందు సంచరించు ఇంద్రియములను బలాత్కారముగా నిగ్రహించుటయే ప్రత్యాహారము. చిత్తసమాధానము కలవాడై ఎవడు సర్వమును బ్రహ్మగా చూచుచున్నవాడై యుండునో, అదే ప్రత్యహారమని బ్రహ్మవేత్తలచే చెప్పబడినది. శుద్ధముకాని, అశుద్ధము కాని ఏకార్యము చేసినా ఆమరణాంతము చేసిన దానిని బ్రహ్మకై చేసిన, అది ప్రత్యాహారము లేదా నిత్యకర్మలను, కామ్యకర్మలను బ్రహ్మారాధన బుద్ధితో చేసిన అది ప్రత్యాహార మనబడును. లేదా వాయువు నాకర్షించి స్థాన స్థానమునకు నిరోధించవలెను. దంతమూలమునుండి కంఠమున, కంఠమునుండి వక్షమున, వక్షమునుండి ఆకర్షించి నాభిదేశమున నిరోధించవలెను.

మం.శ్లో॥ నాభిదేశా త్సమాకృష్య కుండల్యాంతు నిరోధయేత్, కుండలీ దేశతోవిద్వా న్మూలాధారే నిరోధయేత్, అథాపానా త్కటి ద్వంద్వే తథోరౌ చ సుమధ్యమే. తస్మా జ్జానుద్వయే జంఘే పాదాంగుష్ఠే నిరోధయేత్, ప్రత్యాహారోఽయముక్తస్తు ప్రత్యాహారపరైః పరా, ఏవ మభ్యాసయుక్తస్య పురుషస్య మహాత్మనః,సర్వపాపాని నశ్యంతి భవరోగశ్చ సువ్రత, నాసాభ్యాం వాయు మాకృష్య నిశ్చలః స్వస్తికాసనః, పూరయే దనిలం విద్వా నాపాద

తలమస్తకమ్ పశ్చాత్పాదద్వయే తద్వన్మూలాధారే తథైవచ నాభికందేచ హృన్మధ్యే కంఠమూలేచ తాలుకే భ్రువో ర్మధ్యే లలాటేచ తథా మూర్ధని ధారయేత్ దేహే త్వాత్మ మతిం విద్వాన్ సమాకృష్య సమాహితః ఆత్మనాత్మని నిర్ద్వంద్వే నిర్వికల్పే నిరోధయేత్ ప్రత్యాహార స్సమాఖ్యాత స్సాక్షా ద్వేదాంతవేదిభిః ఏవమభ్యసత స్తస్య నకి చిదపి దుర్లభ మితి [2]

తా. నాభిదేశమునుండి ఆకర్షించి కుండలియందు నిరోధించవలెన కుండలీదేశమునుండి మూలాధారమున నిరోధించవలెను అపానమునండి కటిద్వంద్వమున తొడలయందు అటనుంచి ఎక్కలందు మోకాళ్ళయందు పాదాంగుష్ఠమందు నిరోధించవలెను ఇది ఉత్కృష్టమైన ప్రత్యాహారమని ప్రత్యాహార పరులందురు ఇట్లు అభ్యాసయుక్తుడైన పురుషునికి సర్వపాపములు నశించును భవరోగము పోవును నాసాపుటమునంచే వాయువు నాకర్షించి స్వస్తికాసనుడై నిశ్చలుడై ఆపాదమస్తకము గాలిని పూరించవలెను తరువాత పాదద్వయమున మూలాధారమందు నాభికందమున హృదయమధ్యమున కంఠమూలమున తాలువులందు భ్రూమధ్యమున లలాటమందు తలయందు ధారణ చేయవలెను దేహమందాత్మ బుద్ధిని తీసివేసి సమాహితుడై ఆత్మచే నిర్ద్వంద్వమైన ఆత్మయందు నిరోధింపవలెన ఇది సాక్షాత్తు ప్రత్యాహారమని వేదాంత వేత్తలంచే చెప్పబడినది ఇట్లభ్యసించువానికి దుర్లభమేదియులేదు

అష్టమః ఖండః

మం|| అథాత స్సంప్రవక్ష్యామి ధారణాః పఞ్చ సువ్రత దేహమధ్యగతే వ్యోమ్ని బాహ్యాకాశన్తు ధారయేత్ ప్రాణే బాహ్యానిలం తద్వత్ జ్వలనేదాగ్నిమౌదరే తోయం తోయాంశకే భూమిం భూమిభాగే మహామునే హయరావలకారాఖ్యం మంత్ర ముచ్చారయేత్ క్రమాత్, ధారణైషా పరా ప్రోక్తా సర్వపాపవిశోధినీ జాన్వంతం పృథివీహ్యంశో హ్యపాం పాయ్వంశ ముచ్యతే హృదయాంశ స్తథాగ్న్యంశో భ్రూమధ్యాంశో ఽనిలాంశకః, ఆకాశాంశ స్తథా ప్రాజ్ఞ మూర్ధాంశః పరికీర్తితః బ్రహ్మాణం పృథివీభాగే విష్ణుం తోయాంశకే తథా, అగ్న్యంశేచ మహేశాన మీశ్వరం చానిలాంశకే, ఆకాశాంశే మహాప్రాజ్ఞ ధారయేత్తు సదాశివమ్ అథవా తవ వక్ష్యామి ధారణాం మునిపుంగవ పురుషే సర్వశాస్తారం బోధానందమయం శివమ్, ధారయే ద్బుద్ధిమాన్నిత్యం సర్వపాప విశుద్ధయే బ్రహ్మాదికార్యరూపాణి స్వేస్వే సంహృత్య కారణే సర్వకారణ మవ్యక్త మనిరూప్య మచేతనమ్ సాక్షాదాత్మని సంపూర్ణే ధారయే త్ప్రణవే నరః ఇంద్రియాణి సమాహృత్య మనసాత్మని యోజయే దితి

తా:- హే సువ్రత! ఇక అయిదు ధారణలను చెప్పెదను. దేహమధ్యగతమై ఆకాశమున బాహ్యాకాశమును ధారణ చేయవలెను. ప్రాణమున బాహ్య వాయువును, జాఠరాగ్నియందు బాహ్యాగ్నిని, జలమును జలాంశయందు, భూమిని భూమి భాగమున ధారణ చేయవలెను. "హ య ర వ ల" అను మంత్రమును క్రమముగా ఉచ్చరించవలెను. ఇది సర్వపాప విశోధినియగు ధారణ. పిక్కలవరకు భూ భాగము, పాయువు జలాంశము. హృదయము అగ్న్యంశము, భ్రూమధ్య వాయ్వంశము, తల ఆకాశాంశ యనబడును. బ్రహ్మను పృథివీ భాగమున విష్ణువును జలాంశయందు, మహేశునిని అగ్న్యంశయందు, ఈశ్వరునివాయ్వంశయందు, సదాశివుని ఆకాశాంశయందు ధారణ చేయవలెను. లేదా మరొక ధారణను చెప్పుదును. సర్వశాస్త్రయు, బోధానందమయుడగు శివుని పురుషునందు సర్వపాపవిశుద్ధికై ధారణ చేయవలెను. బ్రహ్మాది కార్యరూపములను తమ తమ కారణమునందుపసంహరించి, సర్వకారణము, అవ్యక్తము, అనిరూప్యము, అచేతనమును సాక్షాత్తు సంపూర్ణమైన ఆత్మయందు ప్రణవమున ధారణ చేయవలెను. ఇంద్రియములను మనసుచే సమాహరించి ఆత్మయందు యోజన చేయవలెను.

న వ మః ఖ ం డః

మం.శ్లో॥ అథాత స్సంప్రవక్ష్యామి ధ్యానం సంసారనాశనమ్, ఋతం సత్యం పరం బ్రహ్మ సర్వ సంసారభేషజమ్, ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపం మహేశ్వరమ్, సోహమిత్యాదరేణైవ ధ్యాయే ద్యోగీశ్వరేశ్వరమ్, అథవా సత్యమీశానం జ్ఞాన మానంద మద్వయమ్, అత్యర్థ మచలం నిత్య మాదిమధ్యాంతవర్జితమ్, తథా స్థూల మనాకాశ మసంస్పృశ్య మచాక్షుషమ్, నరసం నచగంధాఖ్య మప్రమేయ మనూపమమ్, ఆత్మానం సచ్చిదానంద మనంతం బ్రహ్మ సువ్రత, అహ మస్మి త్యభిధ్యాయేత్ ధ్యేయాతీతం విముక్తయే, ఏవ మభ్యాసయుక్తస్య పురుషస్య మహాత్మనః, క్రమా ద్వేదాంతవిజ్ఞానం విజాయేత న సంశయ ఇతి.

తా:- ఇక సంసారనాశకమైన ధ్యానమును చెప్పుదును. ఋతము, సత్యము, పరబ్రహ్మ సర్వ సంసార భేషజము. ఊర్ధ్వరేతుడు, విరూపాక్షుడు, విశ్వరూపుడు, మహేశ్వరుడు అయిన యోగీశ్వరేశ్వరుని అతడే నేనని (సోహం) ఆదరముతో ధ్యానించవలెను. లేదా - సత్యస్వరూపుడు, ఈశానుడు, జ్ఞానస్వరూపుడు, ఆనందరూపుడు, అద్వయుడు, అర్థము నతిక్రమించి యున్నవాడు, అచలుడు, నిత్యుడు, ఆదిమధ్యాంత వర్జితుడు, స్థూలుడు, అనాకాశుడు అసంస్పృశ్యుడు, చక్షుర్గోచరము కానివాడు, రసము, గంధము లేనివాడు, అప్రమేయుడు, అనూపముడు సచ్చిదానందుడు, అనంతుడునైన ఆత్మను "అహమస్మి" అని ముక్తికై ధ్యానించవలెను. ఇట్లభ్యాసయుక్తుడైన మహాత్ముడైన పురుషునికి క్రమముగా వేదాంత విజ్ఞానము కల్గుననుటలో సంశయములేదు.

దశమః ఖండః

మం.శ్లో॥ అథాత స్సం ప్రవక్ష్యామి సమాధిం భవనాశనమ్, సమాధి స్సంవిదుత్పత్తిః పరజీవైకతాం ప్రతి, నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః, ఏక స్సన్ భిద్యతే భ్రాంత్యామాయయా న స్వరూపతః, తస్మా దద్వైతమేవాస్తి నప్రపంచో నసంసృతిః, యథాకాశోఘటాకాశో మఠాకాశ ఇతీరితః, తథా భ్రాన్తైర్ద్విధా ప్రోక్తా హ్యాత్మా జీవేశ్వ రాత్మనా, నాహం దేహో నచప్రాణో నేంద్రియాణి మనోనహి, సదా సాక్షిస్వరూపత్వా చ్ఛివఏవాస్మి కేవలః, ఇతిధీర్యా మునిశ్రేష్ఠ సా సమాధి రిహోచ్యతే, సోఽహం బ్రహ్మ న సంసారీ నమత్తోఽన్యః కదాచన, యథా ఫేనతరంగాది సముద్రా దుత్థితం పునః, సముద్రే లీయతేతద్వ జ్జగన్మయ్యనులీయతే, తస్మా న్మనః పృథఙ్నాస్తి జగన్మాయాచ నాస్తి హి, యస్యైవం పరమాత్మాయం ప్రత్యగ్భూతః ప్రకాశితః, స తు యాతి స పుంభావం స్వయం సాక్షా త్పరామృతమ్, యదా మనసి చైతన్యం భాతి సర్వత్రగం సదా, యోగినో ఽవ్యవధానేన తదా సంపద్యతే స్వయమ్, యదా సర్వాణి భూతాని స్వాత్మన్యేవ హి పశ్యతి, సర్వభూతేషు చాత్మానం బ్రహ్మ సంపద్యతే తదా, యదా సర్వాణి భూతాని సమాధిస్థో నపశ్యతి, ఏకీభూతః పరేణాసౌ తదా భవతి కేవలః. [1]

తా:_ ఇక భవనాశనమైన సమాధిని గురించి చెప్పెదను. పరునకు జీవునకు ఐక్యమును గురించి జ్ఞానము కల్గుటే సమాధి. ఆత్మ నిత్యుడు, సర్వగతుడు, కూటస్థుడు, దోషవర్జితుడు, తానొక్కడే అయినకూడ భ్రాంతియైన మాయచే భేదించును. స్వరూపమువలనకాదు. కాన అద్వైతమే ఉన్నది. ప్రపంచములేదు. సంసారములేదు. ఆకాశము ఘటాకాశము, మఠాకాశము అని చెప్పబడునట్లుగా, ఆత్మ భ్రాంతులచే జీవుడని ఈశ్వరుడని రెండు విధములుగా చెప్పబడుచున్నది. "నేను దేహముకాను, ప్రాణముకాను, ఇంద్రియములుకాను, మనస్సుకాను, ఎప్పుడును సాక్షి స్వరూపుడనగుట వలన కేవలము శివుడనే." అనుబుద్ధి ఏదున్నదో అదే సమాధి. నేనే బ్రహ్మను, సంసారిని కాను. నాకంటె వేరు ఎవ్వరును లేదు. సముద్రమునుండి బయల్దేరిన నురుగు, తరంగములు మరల సముద్రములో కలియు నట్లుగా జగత్తు నాయందే లీనమగును. కాన మనస్సు వేరుగాలేదు. జగన్మాయలేదు. ఎవనికీరీతిగా పరమాత్మ ప్రకాశిత మగునో అతడు స్వయముగా పుంభావమైన పరామృతమును పొందును. ఎప్పుడు సర్వత్ర ఉన్న చైతన్యము మనస్సున భావించునో, అప్పుడు యోగికి అవ్యవధానముగా స్వయముగా అన్నియు కల్గును. ఎప్పుడైతే సర్వభూతము లను స్వాత్మయందే చూచునో, సర్వభూతములందును ఆత్మను చూచునో, అప్పుడు బ్రహ్మసాక్షాత్కార మగును. ఎప్పుడు సమాధిస్థుడై సర్వభూతములను చూడడో అప్పుడు పరునితో ఐక్యముపొంది కేవలుడగును.

మం శ్లో॥ యదా పశ్యతి చాత్మానం కేవలం పరమార్థతః, మాయామాత్రం జగత్ కృత్స్నం తదాభవతి నిర్వృతిః, ఏవ ముక్త్వా స భగవాన్ దత్తాత్రేయో మహామునిః, సాంకృతిః స్వస్వరూపేణ సుఖమా స్తేతి నిర్భయ ఇతి [2] (దర్శనోపనిష త్సమాప్తా)

తా - ఎప్పుడు తనను పరమార్థముగా కేవలునిగా చూచునో సర్వజగత్తును మాయామాత్రముగా చూచునో అప్పుడు సుఖము కల్గును భగవంతుడైన దత్తాత్రేయ మహాముని ఇట్లు పలుకగా సాంకృతి స్వస్వరూపమున సుఖముగా నిర్భయుడై యుండెను ఇది దర్శనోపనిషత్తు (దర్శనోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతి పాఠము పేజీ 065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య, భాషాప్రవీణ డాక్టర్ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

తారసారోపనిషత్ - 91

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో యన్నారాయణతారార్థ సత్యజ్ఞాన సుఖాకృతి
త్రిపా న్నారాయణాకారం తద్బ్రహ్మైవాఽస్మి కేవలమ్॥

తా - ఏది నారాయణ తారార్థ సత్యజ్ఞాన సుఖాకృతియో త్రిపాత్తు నారాయణాకారమో ఆ కేవల బ్రహ్మను నేనే

మం. శ్లో॥ హరిః ఓమ్ ఓం బృహస్పతి రువాచ యాజ్ఞవల్క్యమ్, యదను కురుక్షేత్రం దేవానాం దేవయజనగ్ం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదనం తస్మా ద్యత్ర క్వచ న గచ్ఛే త్తదేవ మన్యేతేతిదం వై కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదన మవిముక్తం వై కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మ సదన మత్రహి జంతోః ప్రాణే షూత్క్రమమాణేషు రుద్రస్తారకం

బ్రహ్మవ్యాచష్టే, తేనాసా పమృతీభూత్వా మోక్షీభవతి తస్మాదవిముక్త మేవ నిషేవేతావిముక్తం నవిముంచే దేవ మేవైష భగవన్నితి యాజ్ఞవల్క్యః. [1]

తా:- బృహస్పతి యాజ్ఞవల్క్యునితో పల్కెను. దేహమే కురుక్షేత్రము, దేవతల దేవయజనము, సర్వభూతములకు బ్రహ్మసదనము కనుక ఎక్కడికిని వెళ్ళనక్కరలేదు. ఇదే కురుక్షేత్రము, దేవతల దేవయజనము సర్వభూతములకును బ్రహ్మసదనము. అవిముక్త క్షేత్రమే కురుక్షేత్రము, దేవయజనము, బ్రహ్మసదనమున్ను. ఇక్కడ జంతువునకు ప్రాణములు పోవుచుండగా రుద్రుడు తారక బ్రహ్మ నుపదేశించును. దానిచే ఆజంతువు (ప్రాణి)అమృతుడై మోక్షము కలవాడగును. కాన అవిముక్తమునే సేవింపవలెను. అవిముక్తమును వదలరాదు. అని యాజ్ఞవల్క్యుడనెను.

మం.శ్లో॥ అథ హైనం భారద్వాజః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం కిం తారకం కిం తారయతీతి సహోవాచ యాజ్ఞవల్క్యః, ఓం నమోనారాయణాయేతి తారకం చిదాత్మక మిత్యుపాసితవ్యమ్, ఓ మిత్యేకాక్షర మాత్మ స్వరూపం నమ ఇతి ద్వ్యక్షరం ప్రకృతిస్వరూపమ్, నారాయణాయేతి పంచాక్షరం పరంబ్రహ్మస్వరూపం, ఇతి య ఏవం వేద, సోఽమృతో భవతి, ఓమితి బ్రహ్మాభవతి, నకారో విష్ణు ర్భవతి, మకారో రుద్రోభవతి, నకార ఈశ్వరో భవతి, రకారోఽణ్డం విరా డ్భవతి, యకారః పురుషోభవతి, ణకారో భగవా న్భవతి, యకారః పరమాఽత్మా భవతి, ఏత ద్వై నారాయణస్యాష్టాక్షరం వరం పరమపురుషో భవతి, అయం ఋగ్వేదః ప్రథమః పాదః. ఓ మిత్యేతదక్షరం పరంబ్రహ్మ, తదేవోపాసితవ్యమ్, ఏతదేవ సూక్ష్మాష్టాక్షరం భవతి, తదేత దష్టాత్మతోఽష్టధా భవతి, అకారః ప్రథమాక్షరో భవతి, ఉకారో ద్వితీయాక్షరో భవతి, మకారః తృతీయాక్షరో భవతి, బిందుస్తురీయాక్షరో భవతి, నాదః పంచమాక్షరో భవతి, కలా షష్ఠాక్షరో భవతి, కలాతీతా సప్తమాక్షరో భవతి, తత్పర శ్చాష్టమాక్షరో భవతి, తారకత్వా త్తారకో భవతి, తదేవ తారకం బ్రహ్మ త్వం విద్ధి తదేవోపాసితవ్యమ్, అత్రైతే శ్లోకా భవంతి. అకారాదభవద్బ్రహ్మా జాంబవానితి సంజ్ఞకః, ఉకారాక్షర సమ్భూత ఉపేంద్రో హరినాయకః, మకారాక్షర సమ్భూత శ్శివస్తు హనుమాన్ స్మృతః, బిందు రీశ్వరసంజ్ఞస్తు శత్రుఘ్నశ్చక్రరాట్స్వయమ్, నాదో మహా

ప్రభుః జ్ఞేయో భరత శ్శంఖనామకః కలాయా పురుషస్సాక్షా ల్లక్ష్మణో ధరణీధరః భగవతీ స్వయం సీతేతి సంజ్ఞితా తత్పర పరమాత్మా చ శ్రీరామ పురుషోత్తమ [2]

భారద్వాజుడు యాజ్ఞవల్క్యుని నడిగెను తారక మేది? ఏమి తరింపజేయును? అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను ఓం నమోనారాయణాయ అని చిదాత్మకమైన తారక ముపాసింపదగినది ఓం అను ఒక్క అక్షరమే ఆత్మ స్వరూపము నమ అను రెండక్షరములు ప్రకృతి స్వరూపము నారాయణాయ అను అయిదక్షరములు పరబ్రహ్మ స్వరూపము అని ఎవడెరుగునో వాడమృతుడగును ఓం అని బ్రహ్మ నకారము విష్ణువు మకారము రుద్రుడు నకార మీశ్వరుడు రకారము అండము విరాట్టు యకారము పురుషుడు ణకారము భగవంతుడు యకారము పరమాత్మ ఈ నారాయణాష్టాక్షరము పరమ పురుషుడు ఇది ఋగ్వేదము ప్రథమ పాదము ఓం అను నక్షరము పరబ్రహ్మ అదే ఉపాసించదగినది ఇది సూక్ష్మాక్షరము ఇది అష్టాత్మలుగా ఎన్మిది విధములగును అకారము ప్రథమాక్షరము ఉకారము రెండవ అక్షరము మకారము మూడవ అక్షరము బిందువు నాల్గవ అక్షరము నాదము పంచమాక్షరము కళ ఆరవ అక్షరము కలాతీత సప్తమాక్షరము తత్పరము దష్టమాక్షరము తారకము కనుక తారకమగును. ఈ తారకమే బ్రహ్మగా నెరుగుము అదే ఉపాసించదగినది ఇక్కడ శ్లోకములు - అకారమునుండి జాంబవంతుడను పేరు బ్రహ్మ అయ్యెను ఉకారాక్షర సంభూతుడు ఉపేంద్రుడు మకారాక్షర సంభూతుడు శివుడు - హనుమంతుడు బిందువు ఈశ్వరుడు చక్రరాజు స్వయముగా శత్రుఘ్నుడు నాదము మహాప్రభువు శంఖమను భరతుడు కలా పురుషుడు ధరణీధరుడగు లక్ష్మణుడు కలాతీత భగవతి స్వయముగా సీతయే తత్పరుడు పరమాత్మ శ్రీరాముడు పురుషోత్తముడు

మం శ్లో ఓమి త్యేతదక్షర మిదం సర్వం తస్యోపవ్యాఖ్యానమ్ భూతం భవ్యం భవిష్యం య చ్చాన్య త్తత్త్వ మంత్ర వర్ణ దేవతా చ్ఛంద ఋక్కలాశక్తి సృష్ట్యాత్మక మితి య ఏవం వేద యజుర్వేదో ద్వితీయ పాద - అథ హైనం భారద్వాజో యాజ్ఞవల్క్య ముపాచాథ కైర్మంత్రైః పరమాత్మా ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి, తా న్నో బ్రూహి భగవ ఇతి సహోవాచ యాజ్ఞవల్క్యః ఓం యోహవై శ్రీపరమాత్మా నారాయణ స్సభగవా నకారవాచ్యో జాంబవాన్ భూర్భువ స్సువ స్తస్మై వైనమో నమ ఓం యోహవై శ్రీపరమాత్మా నారాయణ స్సభగవా నుకారవాచ్య ఉపేంద్రస్వరూపో హరి నాయకో భూర్భువః స్సువ స్తస్మై వైనమో నమ ఓం యోహ వై శ్రీపరమాత్మా నారాయణ స్సభగవా న్మకారవాచ్య శ్శివస్వరూపో హనుమాన్ • భూర్భువ స్సువ స్తస్మై వైనమో నమ

• అష్టమూర్తే శ్శివ స్యాసీ ద్వాయురూపా త్సుతో బలీ హనూమాన్ కేసరీ క్షేత్రే మకారార్థ స్స ఉచ్యత ఇతి రామతారకోపాస నోక్త మే తత్సం వాది ఏతేన హనూమాన్ముద్ర బీజః ఇతి దౌర్వాస రామాయణాద్యుక్త మపి సంగచ్ఛతే (పి-సు-గా)

ఓం యోహ వై శ్రీపరమాత్మా నారాయణ స్స భగవా న్బిందుస్వరూప శ్శత్రుఘ్నో భూర్భువః స్వః తస్మై వై నమో నమః ఓం యోహవై శ్రీపరమాత్మా నారాయణ స్స భగవా న్నాదస్వరూపో భరతో భూర్భువః స్వ స్తస్మై వై నమో నమః ఓం యోహవై శ్రీపరమాత్మా నారాయణ స్స భగవా న్కలాస్వరూపో లక్ష్మణో భూర్భువః స్వ స్తస్మై వై నమో నమః [౩]

తా. ఇది ఓం అను నక్షరము సర్వము దానికి ఉపవ్యాఖ్యానము భూతము భవ్యము భవిష్యము ఇంకా ఇతరమంత్రవర్ణ దేవతలు ఛందస్సు ఋక్కు కలాశక్తి సృష్ట్యాత్మకము అని ఎవడెరుగునో యజుర్వేదము రెండవ పాదము

భారద్వాజుడు యాజ్ఞవల్క్యు నడిగెను ఏ మంత్రముచే పరమాత్మ ప్రీతుడగును? స్వాత్మను చూపును? దానిని నాకు చెప్పుము అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను ఎవడైతే శ్రీ పరమాత్మ నారాయణు డున్నాడో ఆ భగవంతుడే అకారవాచ్యుడగు జాంబవంతుడు భూర్భువ స్స్వః అతనికి నమస్కారము పరమాత్మ శ్రీమన్నారాయణుడు ఉకారవాచ్యుడు ఉపేంద్ర స్వరూపుడు హరి నాయకుడు అతనికి నమస్కారము శ్రీపరమాత్మ నారాయణుడు మకారవాచ్యుడు శివస్వరూపుడు హనుమంతుడు అతనికి నమస్కారము పరమాత్మ నారాయణుడు బిందు స్వరూపుడు శత్రుఘ్నుడు అతనికి నమస్కారము భగవంతుడు పరమాత్మ నారాయణుడు నాద స్వరూపుడు భరతుడు అతనికి నమస్కారము పరమాత్మ నారాయణుడు కలా స్వరూపుడు లక్ష్మణుడు అతనికి నమస్కారము

మం శ్లో ఓం యోహవై శ్రీపరమాత్మా నారాయణ స్స భగవా న్కలాతీతా భగవతీ సీతా చిత్ స్వరూపా భూర్భువః స్వ స్తస్మై వై నమో నమః ఓం యోహవై శ్రీపరమాత్మా నారాయణ స్స భగవాన్ తత్పరః పరమపురుషః పురాణపురుషోత్తమో నిత్యశుద్ధబుద్ధముక్త సత్య పరమానందానంతాద్వయ పరిపూర్ణః బ్రహ్మైవాహం రామోఽస్మి భూర్భువః స్వ స్తస్మై వై నమో నమః ఏతదష్టవిధమంత్రం యోఽధీతే సోఽగ్ని పూతో భవతి, స వాయు పూతో భవతి, స ఆదిత్య పూతో భవతి స స్థాణుపూతో భవతి, స సర్వై ర్దేవైః జ్ఞాతో భవతి, తేనేతిహాసపురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని ఫలాని భవంతి, శ్రీమన్నారాయణాష్టాక్షరాను స్మరణేన గాయత్ర్యాః శతసహస్రం జప్తం భవతి ప్రణవానామయుతం జప్తం భవతి, దశపూర్వాన్ దశోత్తరాన్ పునాతి, నారాయణపద మవాప్నోతి, య ఏవం వేద, తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః దివీవ చక్షురాతతమ్ తద్విప్రాసో విపన్యవో జాగ్రవాగ్ం స స్సమింధతే విష్ణో ర్యత్పరమంపద మిత్యుపనిషత్ సామవేదః తృతీయః పాదః [4] (తారసారోపనిషత్సమాప్తా)

తా:- పరమాత్మ నారాయణుడు కలాతీత భగవతి సీత చిత్స్వరూప. ఆమెకు నమస్కారము. పరమాత్మ నారాయణుడు తత్పరుడు పరమపురుషుడు, పురాణ పురుషోత్తముడు, నిత్యుడు, శుద్ధుడు, బుద్ధుడు, ముక్తుడు, సత్యుడు, పరమానందుడు, అనంతుడు, అద్వయుడు, పరిపూర్ణుడు, బ్రహ్మయైన రాముడనే నేను. అతనికి నమస్కారము. ఈ అష్టవిధ మంత్రము నెవడు చదువునో వాడగ్ని పూతుడగును. వాడు వాయుపూతుడగును. ఆదిత్యపూతుడగును. స్థాణు పూతుడగును. అతడందరి దేవతలచే తెలియబడిన వాడగును. ఇతిహాస పురాణములు, రుద్రశత సహస్రములు జపించిన ఫలము కల్గును. శ్రీమన్నారాయణాష్టాక్షరాను స్మరణచే గాయత్రి శతసహస్ర జపముచేసిన ఫలముబ్బును. పదివేలు ప్రణవ జపము చేసినట్లగును. ముందు పదిమందిని, వెనుక పదిమందిని పవిత్రము చేయును. నారాయణ పదము నందును. ఎవరిట్లు తెలియునో. విష్ణువుయొక్క ఆ పరమ పదమును విద్వాంసులు ఎప్పుడును చూచెదరు. అది ఆకాశ మున విస్తారముగా ప్రకాశించుచున్నది. దానిని జాగరూకతకల విప్రులు పొందుదురు. విష్ణువుయొక్క పరమపదమది. ఇది ఉపనిషత్తు. మూడవ పాదము సామవేదము. (తారసారో పనిషత్ సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతి పాఠము పేజి 1068 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M A; Ph. d; గారు).

మహావాక్యోపనిషత్ - 92

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజి 1065 చూడుము)

శ్లో॥ యన్మహావాక్యసిద్ధాన్త మహావిద్యా కళేబరమ్।
వికళేబర కైవల్యం రామచంద్రపదం భజే॥

తా:- మహావాక్య సిద్ధాంతముయొక్క మహావిద్యల యొక్క మూర్తిగానున్నదియు, వికళేబర కైవల్య మైనదియునగు శ్రీ రామచంద్ర పదమును భజించుచున్నాను.

మం. శ్లో॥ అథ హోవాచ భగవాన్ బ్రహ్మ, అపరోక్షానుభవపరోపనిషదం వ్యాఖ్యాస్యామః, గుహ్యాద్గుహ్యతర మేషాన ప్రాకృతాయోపదేష్టవ్యా, సాత్వికాయాంతర్ముఖాయ పరిశుశ్రూషవే. [1]

తా:- భగవంతుడు చతుర్ముఖ బ్రహ్మ, అపరోక్షానుభవమును మాత్రము తెలుపునట్టి యీ ఉపనిషత్తును వ్యాఖ్యానించుచున్నాము. అని స్వానుభవానంతరము పలికెను.—ఈ యుపనిషత్ రహస్యములలో అత్యంత రహస్యమై యున్నది. ప్రాకృతుని (సామాన్యుని) కొరకు ఉపదేశింపదగినదికాదు. సత్త్వగుణ సంపన్నునికి, అంతర్ముఖము కలవానికి, ఆచార్య శుశ్రూషయందు ఆసక్తి కలవానికి ఉపదేశింపదగినది. - --

మం.శ్లో॥ అథసగ్ంస్మృతి బంధ మోక్షయో ర్విద్యావిద్యే చక్షుషీ ఉపసగ్ంహృత్య విజ్ఞాయ, అవిద్యా లోకాంధ స్తమోదృక్, తమోహి శారీర ప్రపంచ మాబ్రహ్మస్థావరాంతం, అనంతాఖిలాజాండభూతమ్, నిఖిలనిగమోదిత సకామకర్మ వ్యవహారోలోకః, నైషోఽంధకార అయమాత్మా, విద్యా హి కాండాంతరాదిత్యో జ్యోతిర్మండలం గ్రాహ్యం నాపరమ్, అసావాదిత్యో బ్రహ్మేత్యజపయోప హితగ్ం హగ్ంస స్సోహం, ప్రాణాపానాభ్యాం ప్రతిలోమాను లోమాభ్యాగ్ం, సముపలభ్యైవగ్ం సాచిరం లబ్ధ్వా త్రివృదాత్మని బ్రహ్మ ణ్యభిధ్యాయమానే సచ్చిదానందః పరమాత్మాఽవిర్భవతి [2]

తా:- ముముక్షువు సాధన చతుష్టయ సంపత్తిని సంపాదించిన పిమ్మట, సంసార బంధమునకు మోక్షమునకు, విద్యయు అవిద్యయు రెండు రెండు నేత్రముల వంటివి అని తెలిసికొని, అనాత్మ పదార్థమును తీసివేసి, బ్రహ్మమును మాత్రమే తెలిసికొని, విదేహముక్తు డగుచున్నాడు. అవిద్యతో దర్శించు ప్రపంచము తమోదృష్టి గలదిగా అగుచున్నది.— బ్రహ్మము మొదలుకొని స్థావరముల వరకు గల శారీర సమూహము తమస్సే గదా! మరియు ఈ లోకము అంతములేని సకల బ్రహ్మాండముగా తోచుచున్నది, ఈ స్వాజ్ఞ లోకము సకల వేదములయందు చెప్పబడిన వివిధ కర్మల యందు ప్రీతిని కలిగించుచున్నది.— ఈ ఆత్మ ఈ అంధకార స్వరూపుడు కాదు. కుత్సిత ప్రపంచమునకు లోపలను వెలుపలను, ప్రకాశింప జేయునట్టి విద్యాస్వరూపుడుగదా, జ్యోతిర్మండల స్వరూపమని గ్రహింపవలెను. ఈ ఆత్మ అపర బ్రహ్మముకాదు.— ఈ ప్రకాశించుచున్న ఆదిత్యుడే బ్రహ్మము. ఈ రీతిగా, అజపాను సంధాన పురస్సరముగా, ప్రతిలోమ అనులోమ రూపములగు ప్రాణాపానములచేత (ఉచ్ఛ్వాస నిశ్వాసలతో) "హంసః-సోఽహం" అని బహుకాలము జపించవలెను. సమ్యక్ జ్ఞానమును ఈ రీతిగా ఆర్జించి, త్రివృత్ స్వరూపముయిన బ్రహ్మమును ధ్యానింప వలెను. సచ్చిదానంద స్వరూపమయిన పరమాత్మ స్వయముగా ఆవిర్భవించును.

మం.శ్లో॥ సహస్రభాను మచ్ఛురితా పూరితత్వా దలీయా, పారావారపూర ఇవ, నైషా సమాధిః, నైషా యోగసిద్ధిః, నైషా మనోలయః బ్రహ్మైక్యం తత్. ఆదిత్యవర్ణం తమసస్తు పారే. సర్వాణి రూపాణి విచిత్యధీరః, నామాని కృత్వాఽభివద న్యదాస్తే ధాతా పురస్తా ద్య ముదాజహార, శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః త మేవం విద్వా నమృత ఇహ భవతి, నాన్యఃపన్థా అయనాయవిద్యతే. యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాణి ప్రథమాన్యాసన్, తేహ నాకం మహిమాన స్సచంతే, యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః [3]

తా:- (ఈ రూపమగు తత్త్వజ్ఞాన వృత్తి) ఒక్కసారిగా ఉదయించిన వేలాది సూర్యులయొక్క కాంతితో సమానముగా ప్రకాశించుచున్నది. పరిపూర్ణ సముద్రమువలె, బ్రహ్మస్వరూప రసముతో పరిపూర్ణమయినందువలన,

లయము లేనిదై (నశించనిదై) యున్నది ఈ విధమగు తత్త్వజ్ఞాన వృత్తిని సమాధి అని చెప్పుటకు వీలుకానిది ఈ వృత్తిని యోగసిద్ధి అని చెప్పుటకు గూడ వీలుకాదు ఈ వృత్తిని మనోలయమని చెప్పుటకు గూడ వీలుకాదు (మరియేమనగా) ఆ వృత్తిని ప్రత్యక్ బ్రహ్మైక్యమని చెప్పవచ్చును — ధీరుడగు విద్వాంసుడు సమస్త రూపములను నామములను మాయామయములని విచారించి నిర్ణయించి నిరసించి ఏ బ్రహ్మమును గురించి వచించుచున్నాడో ఆ బ్రహ్మము అంధకారాంతమునందు ఆదిత్యవర్ణముగా స్వరూపముగా నున్నదని తెలియవలెను — ధాతయగు బ్రహ్మము ముందుగా ఏ విషయమును ఉదాహరించెనో నాలుగు దిక్కుల యందును విదిక్కుల యందును ప్రసిద్ధిగలవాడును విద్వాంసుడును అగు ఇంద్రుడును ఆ యాత్మను ఏ రీతిగా తెలిసికొనెనో ఆరీతిగా తెలిసికొనిన విద్వాంసుడు ఇక్కడనే అమృత స్వరూపుడగు చున్నాడు మోక్షమునకు మరియొక మార్గము లేనేలేదు — ఇదేరీతిగా పూర్వము దేవతలుగూడ జ్ఞానయజ్ఞము చేత యజ్ఞస్వరూపుడగు ఆత్మను యజనము చేసిరి (జీవన్ముక్తులైరి) వారల అట్టి ధర్మ గుణములు ప్రధానములైనవిగా ఆయెను అట్టి సద్గుణములు కలిగినవారు మహాత్ములగు (పూర్వీకులగు) జీవన్ముక్తులు ఎచ్చట నున్నారో అట్టివారి స్థానమును పొంది ప్రకాశించు చుందురు

మం శ్లో॥ సోఽహమర్కః పరంజ్యోతి రర్కజ్యోతి రహగ్ంశివః ఆత్మజ్యోతి రహగ్ం శుక్ర స్సర్వజ్యోతి రసావహమ్, ఏత దథర్వ శిరోఽధీతే ప్రాత రధీయానో రాత్రికృతం పాపం నాశయతి, సాయ మధీయానో దివసకృతం పాపం నాశయతి, తత్సాయం ప్రాతః ప్రయుంజానః పాపోఽపాపో భవతి మాధ్యందిన మాదిత్యాభిముఖోఽధీయానః పంచ మహాపాతకోపపాత కాత్ప్రముచ్యతే సర్వవేదపారాయణపుణ్యం లభతే, శ్రీమహావిష్ణు సాయుజ్య మవాప్నోతీ త్యుపనిషత్ [4] (మహావాక్యోపనిష త్సమాప్తా)

తా - పరంజ్యోతిస్సు అను ఆ జ్యోతిస్సే ఆదిత్యరూపములోనున్న నేను అగుచున్నాను ఎయ్యది అర్క జ్యోతిస్సు అనియు ఎయ్యది శివార్క జ్యోతిస్సనియు ప్రత్యగభిన్న పరమాత్మ స్వరూపముగ చెప్పబడుచున్నదో అట్టి సర్వజ్యోతి రూపుడను నేనే అగుచున్నాను అథర్వ వేదమునకు శిరస్సువంటిదగు ఈ మహావాక్యోపనిషత్తును ఎవడు అధ్యయనము చేయుచున్నాడో అతడు ప్రాత కాలమున ఈ యుపనిషత్తును అధ్యయనము చేసిన యెడల రాత్రి కృత పాపమును నశింపజేసికొనుచున్నాడు సాయంకాలమున అధ్యయనము చేసినచో పగటియందు చేసిన పాపములన్నియు నశించును సాయం ప్రాత కాలములు రెండింటియందును అధ్యయనము చేసినచో అతడు పూర్వము చేసిన పాపము లన్నియు నశించి పాపరహితుడగుచున్నాడు మధ్యాహ్న సమయమందున సూర్యాభిముఖుడై పారాయణము చేసినచో పూర్వకాలమందితడు చేసిన జ్ఞానా జ్ఞానాదికృత పంచమహాపాతకముల నుండియు ఉపపాతక ముల నుండియు విముక్తుడగును ఋగ్యజు స్సామా థర్వములను నాలుగు వేదములను అధ్యయనము చేసినందువలన లభించు ఫలమును ఈ మహావాక్యోపనిషత్తును సూర్యాభి ముఖముగ మధ్యాహ్న సమయములో అధ్యయనము చేసినచో లభించును శ్రీ మహావిష్ణువు యొక్క సాయుజ్యమును గూడ పొందును ఇది ఉపనిషత్ (మహావాక్యోపనిషత్ సమాప్తము) (అథర్వణ వేద శాంతి పాఠము పేజీ 068 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్య ముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ ఉపనిషత్తు నకు తాత్పర్యములు వ్రాసియుంటిని.— గట్టె సత్యనారాయణగుప్త)

పంచబ్రహ్మోపనిషత్ - 93

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

శ్లో॥ బ్రహ్మాది పంచబ్రహ్మాణో యత్ర విశ్రాంతి మాప్నుయుః
తదఖండ సుఖాకారం రామచంద్రపదం భజే॥

తా - బ్రహ్మాది పంచబ్రహ్మలు ఎక్కడ విశ్రాంతిని పొందుదురో అఖండ సుఖాకారమైన ఆ రామచంద్ర పదమును సేవింతును

మం శ్లో॥ ఓమ్ అథ పైప్పలాదో భగవాన్ భో కిమాదౌ కింజాత మితి సద్యోజాత మితి
కిం భగవ ఇతి అఘోర ఇతి కిం భగవ ఇతి వామదేవ ఇతి కింవా పున
రిమే భగవ ఇతి తత్పురుష ఇతి కింవా పునరిమే భగవ ఇతి సర్వేషాం
విద్యానాం ప్రేరయితా ఈశాన ఇతి. ఈశానో భూతభవ్యస్య సర్వేషాం
దేవయోనినామ్, కతి వర్ణాః కతి భేదాః కతి శక్తయో యత్సర్వం
తద్గుహ్యం తస్మైనమో మహాదేవాయ మహారుద్రాయ ప్రోవాచ తస్మై
భగవా న్మహేశః గోప్యా ద్గోప్యతరం లోకే యద్య స్తి శృణు శాకల,
సద్యోజాతం మహీ పూషా రమా బ్రహ్మ త్రివృత్ స్వరః ఋగ్వేదో
గార్హ పత్యంచ మంత్రా స్సప్తస్వరా స్తథా, వర్ణం పీతం క్రియాశక్తి
స్సర్వాభీష్టఫలప్రదమ్, అఘోరగ్ం సలిలం చంద్రం గౌరీ వేదద్వితీయ
కమ్, నీరదాభగ్ం స్వరగ్ం సాంద్రం దక్షిణాగ్ని రుదాహృతమ్ [1]

తా - పైప్పలాదుడు మహేశుని అడిగెను ముందుగా ఏమి పుట్టెను? సద్యోజాతము భగవంతుడెవరు? అఘోరుడు వామదేవుడు వీరెవరు? తత్పురుషుడు ఇంకా వీరెవరు? అన్ని విద్యలకు ప్రేరకు డీశానుడు భూతమునకు భవ్యమునకు సర్వదేవ యోనులకు ప్రేరకుడు. వర్ణములెన్ని? భేదములెన్ని? శక్తులెన్ని? గుహ్యమైన సర్వమును మహాదేవుడే అతనికి నమస్కారము అని మహేశుడనెను ఓ శాకలా లోకమున గోప్యముకన్న గోప్యమైన దేమున్నదో

విను సద్యోజాతము మహా పూష రమ బ్రహ్మ త్రివృత్తు స్వరము ఋగ్వేదము గార్హపత్యము మంత్రములు సప్తస్వరములు వర్ణము పీతము క్రియాశక్తి సర్వాభీష్ట ఫలప్రదమైన అఘోరము సలిలము చంద్రము గౌరి యజుర్వేదము మేఘముతో సమమైన స్వరము సాంద్రము దక్షిణాగ్ని

మం శ్లో॥ పంచాశ ద్వర్ణసంయుక్తగ్ం స్థితి రిచ్ఛాక్రియాన్వితమ్ శక్తిరక్షణసంయుక్తగ్ం సర్వాఘౌఘవినాశనమ్, సర్వదుష్టప్రశమనగ్ం సర్వైశ్వర్యఫలప్రదమ్ వామదేవం మహా బోధదాయకం పావకాత్మకమ్,విద్యాలోకసమాయుక్తం భానుకోటిసమప్రదమ్ ప్రసన్నగ్ం సామవేదాఖ్యం గానాష్టకసమన్వితమ్ ధీరస్వర మధీనం చాహవనీయ మనుత్తమమ్, జ్ఞాన సగ్ంహార సంయుక్తగ్ం శక్తిద్వయసమన్వితమ్ వర్ణగ్ం శుక్లం తమోమిశ్రం పూర్ణ బోధకరగ్ం స్వయమ్, ధామత్రయనియంతారం ధామత్రయసమన్వితమ్ సర్వ సౌభాగ్యదం నృణాం సర్వకర్మఫలప్రదమ్, అష్టాక్షరసమాయుక్త మష్ట పత్రాంతరస్థితమ్, యత్త త్తత్పురుషం ప్రోక్తం వాయుమండలసంవృతమ్, పంచాగ్నినా సమాయుక్తం మంత్రశక్తి నియామకమ్, పంచాశత్ స్వర వర్ణాఖ్య మథర్వేదస్వరూపకమ్ కోటికోటి గణాధ్యక్షం బ్రహ్మండాఖండ విగ్రహమ్, వర్ణగ్ం రక్తం కామపంచ సర్వాధి వ్యాధి భేషజమ్, సృష్టిస్థితి లయాదీనాం కారణగ్ం సర్వశక్తి ధృక్, అవస్థాత్రితయాతీతం తురీయం సత్యచిత్సుఖమ్ బ్రహ్మవిష్ణ్వాదిభి స్సేవ్యగ్ం సర్వేషాం జనకం పరమ్, ఈశానం పరమం విద్యాత్ప్రేరకం బుద్ధిసాక్షిణమ్ ఆకాశాత్మక మవ్యక్త మోంకార స్వర భూషితమ్ సర్వదేవమయగ్ం శాంతగ్ం శాంత్యతీతగ్ం స్వరాద్బహిః అకారాది సర్వా ధ్యక్ష మాకాశమయవిగ్రహమ్, పంచకృత్య నియంతారం పంచబ్రహ్మాత్మకం బృహత్, పంచబ్రహ్మోపసగ్ంహారం కృత్వా స్వాత్మని సగ్ంస్థితః స్వమాయావైభవాత్సర్వాన్ సగ్ంహృత్య స్వాత్మని స్థితః పంచబ్రహ్మాత్మ కాతీతో భాసతే స్వస్వతేజసా ఆదావంతేచ మధ్యే చ భాసతే నాన్యహేతునా మాయయా మోహిత శ్శంభో ర్మహాదేవం జగద్గురుమ్ నజానంతి సురా స్సర్వే సర్వకారణకారణమ్ నసందృశే తిష్ఠతి రూపమస్య పరాత్పరం పురుషం విశ్వధామ యేన ప్రకాశతే విశ్వం యత్రైవ ప్రవిలీయతే తద్బ్రహ్మపరమగ్ం శాంతం తద్బ్రహ్మాస్మి పరంపదమ్ పంచబ్రహ్మపరం విద్యాత్సద్యోజాతాదిపూర్వకమ్

దృశ్యతే శ్రూయతే యచ్చ పంచబ్రహ్మాత్మకగ్ం స్వయమ్, పంచధా వర్తమానం తం
బ్రహ్మకార్యమితిస్మృతమ్, బ్రహ్మకార్య మితి శ్రుత్వా ఈశానం ప్రతిపద్యతే [2]

తా:- పంచాశద్వర్ణ సంయుక్తము, ఇచ్ఛాక్రియాన్విత స్థితి, శక్తిరక్షణ సంయుక్తము, పాపవినాశకము, దోషప్రశమనము, సర్వైశ్వర్య ఫలప్రదము వామదేవుడు - మహాబోధదాయకుడు, పాపకాత్మకుడు, విద్యాలోక యుక్తుడు, కోటిసూర్య సమప్రభుడు, ప్రసన్నుడు, సామవేద స్వరూపుడు, గానాష్టకసమన్వితుడు, ధీరస్వరుడు, ఆవహనీయ స్వరూపుడు, అనుత్తముడు, జ్ఞాన సంహార సంయుక్తుడు, శక్తిద్వయ సమన్వితుడు, శుక్లవర్ణుడు, తమో పూరకుడు, స్వయముగా పూర్ణబోధకరుడు, లోకత్రయ నియంత, ధామత్రయ సమన్వితుడు, నరులకు సర్వసౌభాగ్య ప్రదుడు, సర్వకర్మ ఫలప్రదుడు, అష్టాక్షర సంయుక్తుడు, అష్టపత్రాంతరస్థితుడు; తత్పురుషుడున్నాడే - వాయు మండల సంవృతుడు, పంచాగ్ని సంయుక్తుడు, మంత్రశక్తినియామకుడు పంచాశద్వర్ణ రూపుడు, అథర్వవేద స్వరూపుడు, కోటికోటి గణాధ్యక్షుడు, బ్రహ్మాండాఖండ విగ్రహుడు, రక్తవర్ణుడు, కామరూపుడు, సర్వాధి వ్యాధి భేషజుడు, సృష్టిస్థితి లయకారణుడు, సర్వశక్తిమంతుడు, అవస్థాత్రయాతీతుడు, తురీయుడు, సత్యచిత్సుఖ స్వరూపుడు, బ్రహ్మ విష్ణ్వాది సేవ్యుడు, సర్వజనకుడును, ఈశానుడు-పరముడు, ప్రేరకుడు, బుద్ధిసాక్షి, ఆకాశాత్మకుడు, అవ్యక్తుడు, ఓంకారస్వరభూషితుడు, సర్వదేవమయుడు, శాంతుడు, శాంత్యతీతుడు, స్వరబాహ్యుడు, అకారాది స్వరాధ్యక్షుడు, ఆకాశమయ విగ్రహుడు, పంచకృత్య నియంత, పంచబ్రహ్మాత్మకుడు, పంచబ్రహ్మోపసంహారముచేసి, స్వాత్మ యందున్నవాడు, స్వమాయా వైభవమువలన సర్వులను సంహరించి, స్వాత్మస్థితుడు, పంచబ్రహ్మాత్మకాతీతుడై స్వతేజస్సుతో ప్రకాశించుచున్నాడు. ఆదియందు, అంతమందు, మధ్యమందు ప్రకాశించును. మరొక కారణముచే కాదు శంభుమాయా మోహితుడై జగద్గురువైన మహాదేవుని, సర్వకారణకారణుని దేవతలందరు నెరుగరు. పరాత్పరము, విశ్వధామమైన ఇతని రూపము కనిపించదు. జగత్తు ఎవనిచే ప్రకాశించుచున్నదో, ఎవనియందు లీనమగుచున్నదో. పరమశాంతమైన ఆ బ్రహ్మనే నేను. సద్యోజాతాది పూర్వకమైన పంచబ్రహ్మ పరునిగా నెరుగవలెను, ఏది పంచ బ్రహ్మాత్మకముగా వినబడుచున్నదో, కనబడుచున్నదో, పంచవిధముల ఉన్న ఆ బ్రహ్మకార్యము— బ్రహ్మకార్యమని తెలిసి ఈశానుని పొందును.

మం.శ్లో॥ పంచబ్రహ్మాత్మకగ్ం సర్వగ్ం స్వాత్మని ప్రవిలాప్యచ, సోఽహ మస్మీతి జానీయా
ద్విద్వాన్ బ్రహ్మామృతో భవేత్, ఇత్యేత ద్బ్రహ్మజానీయా ద్యస్సముక్తో నసగ్ంశయః,
పంచాక్షరమయగ్ం శంభుం పరంబ్రహ్మస్వరూపిణమ్, నకారాది యకారాంతం జ్ఞాత్వా
పంచాక్షరం జపేత్, సర్వం పంచాత్మకం విద్యా త్పంచబ్రహ్మాత్మతత్త్వతః, పంచ
బ్రహ్మాత్మికాం విద్యాంయోధీతే భక్తిభావితః సపంచాత్మకతా మేత్య భాసతే పంచధా
స్వయమ్, ఏవముక్త్వామహాదేవో గాలవస్య మహాత్మనః, కృపాం చకార తత్రైవ

స్వాంతర్ధిమగమత్స్వయమ్ యస్య శ్రవణ మాత్రేణ శ్రుతమేవ శ్రుతం భవేత్, అమతంచ మతం జ్ఞాత మవిజ్ఞాతం చ శాకల, ఏకేనైవ తు పిండేన మృత్తికాయాశ్చ గౌతమ, విజ్ఞాతం మృణ్మయగ్ం సర్వం మృదభిన్నగ్ం హి కార్యకమ్, ఏకేన లోహమణినా సర్వం లోహమయం యథా విజ్ఞాతగ్ంస్యా దథైకేన నఖానాం కృంతనేన చ సర్వంకార్ష్ణాయ సంజ్ఞాతం తదభిన్నగ్ం స్వభావతః కారణా భిన్నరూపేణ కార్యం కారణమేవ హి తద్రూపేణ సదా సత్యం భేదేనోక్తిర్మృషా ఖలు తచ్చకారణమేకం హి నభిన్నం నో భయాత్మకమ్, భేద స్సర్వత్ర మిథ్యైవ ధర్మాదే రనిరూపణాత్ అతశ్చ కారణం నిత్య మేకమేవాద్వయం ఖలు అత్రకారణమద్వైతగ్ం శుద్ధచైతన్య మేవహి అస్మిన్ బ్రహ్మ పురే వేశ్మ దహరం యదిదంమునే పుండరీకం తు తన్మధ్యే ఆకాశో దహరోఽస్తి తత్, స శివ స్సచ్చిదానంద స్సోఽన్వేష్టవ్యో ముముక్షుభిః, అయగ్ం హృదిస్థిత స్సాక్షీ సర్వేషా మవిశేషతః తేనాయగ్ం హృదయం ప్రోక్త శ్శివ స్సంసారమోచక ఇత్యుపనిషత్ [౭]
(పంచబ్రహ్మోపనిష త్సమాప్తా)

తా - సర్వము పంచబ్రహ్మాత్మకమని స్వాత్మయందు లీనముచేసి సోహమస్మి అని తెలిసిన విద్వాంసుడు అమృతుడైన బ్రహ్మ అగును ఇదే బ్రహ్మ అని తెలిసినవాడు ముక్తుడగును సంశయములేదు పరబ్రహ్మ స్వరూపియు పంచాక్షరమయుడునగు శంభుని నకారాది యకారాంత రూపునిగాని తెలిసి పంచాక్షరమును జపము చేయవలెను పంచబ్రహ్మాత్మ తత్త్వము కనుక సర్వము పంచాత్మకముగా నెరుగవలెను పంచబ్రహ్మాత్మకమైన విద్య నెవడు భక్తి భావితుడై చదువునో వాడు పంచాత్మకత్వమును పొంది స్వయముగా పంచవిధముల ప్రకాశించును మహాదేవుడు గాలవున కిట్లుచెప్పి దయచూపి అక్కడే అంతర్ధానమయ్యెను దేనిని విన్నంతమాత్రమున సర్వమును విన్నట్లు అగునో అమతము మతము జ్ఞాతము అజ్ఞాతము ఒక్క మృత్పిండముచే మృణ్మయమైన సర్వమును విజ్ఞాతమగును సర్వ కార్యము మృత్తుకన్న భేదములేనిదే ఒక్క లోహమణితో సర్వలోహమయము ఎట్లు తెలియునో కారణాభిన్నముగా కార్యము కారణరూపమే కారణరూపమున అది సదా సత్యమే భేదమున్నదనుట అసత్యముకదా ఆ కారణ మొక్కటే అది భిన్నముకాదు ఉభయాత్మకముకాదు ధర్మము మొదలైనవి వేరుగా నిరూపింపబడనందున భేదము సర్వత్ర మిథ్యయే కాన కారణము నిత్యము ఒక్కటి ఇట కారణము అద్వైతము శుద్ధచైతన్యమే . ఈ పురమున (దేహమున) దహరమున్నదే అక్కడ పుండరీకమున్నది దాని మధ్యన దహరాకాశమున్నది ఆతడే శివుడు సచ్చిదానందుడు. ముముక్షువులచే వెదుకదగినవాడు ఇతడు విశేషము (భేదము) లేకుండా అందరి హృదయమున సాక్షియైయున్నాడు అందుచే ఇతడు హృదయమగును శివుడు సంసారమోచకుడు ఇది పంచబ్రహ్మోపనిషత్తు (పంచబ్రహ్మోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 064 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

ప్రాణాగ్నిహోత్రోపనిషత్ -4

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

మం శ్లో॥ ఓమ్ అథాత స్సర్వోపనిషత్సారగ్ం సగ్ంసారజ్ఞానాతీత మన్నసూక్తగ్ం శారీర యజ్ఞం వ్యాఖ్యాస్యామో యస్మిన్నేవ పురుష శ్శరీరే వినాప్యగ్నిహోత్రేణ వినాపి సాంఖ్యేన సగ్ంసారవిముక్తి ర్భవతీతి స్వేన విధి నాన్నం భూమౌ నిక్షిప్య యా ఓషధయస్సోమ రాజ్ఞీ రితి తిసృభి రన్నపతి ఇతి ద్వాభ్యామనుమంత్రయతే, యా ఓషధయ స్సోమరాజ్ఞీ ర్బహ్వీ శ్శతవిచక్షణాః బృహస్పతిప్రసూతా స్తానో ముఞ్చంత్వగ్ం హసః యాః ఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః బృహస్పతి ప్రసూతా స్తానో ముఞ్చంత్వగ్ం హసః [1]

తా- (ఇహపరలోక విషయములతో వైరాగ్యముగల శిష్యునికి గూడ ఈ శరీరము నిలిచి యుండిన అందువలన అతడు తప్పనిసరిగా దేహసంరక్షణార్థము అన్నమును భుజించుట ఆవశ్యకమై యున్నది) ఈ శరీర యజ్ఞమును గురించి వేదపురుషుడు వ్యాఖ్యానించుచున్నాడు ఇది సర్వోపనిషత్సారమై యున్నది ఈ పురుష శరీరము నందు అగ్నిహోత్రము లేక పోయినను సాంఖ్యయోగము లేకపోయినను స్వధర్మవిధితో సంసారమునుండి మోక్షము సిద్ధించుచున్నది అన్నపాత్రమును భూమియందుంచి యా ఓషధయ సోమ రాజ్ఞీ అను 3 మంత్రములతో అన్న పతే అను 2 మంత్రములతో అను మంత్రణము చేయవలెను ఏ ఓషధులు చంద్రుడు రాజుగా గలవియో అనేక ములుగా నున్నవో బ్రాహ్మణులకై వ్యాధుల నివారించుచున్నవో బృహస్పతిచేత తెలుపబడిన సమర్థతగలవియో అట్టి ఓషధులు మమ్ములను పాపములనుండి విముక్తులనుగా చేయునుగాక ఏ ఓషధులు ఫలసమన్వితములో ఫలములు లేనివో పుష్పములు లేనివో ఏ యవి పుష్పములు కలిగియున్నవో పరమాత్మచేత ఉత్పన్నములైన అట్టి అన్ని రకములైన ఓషధులు మమ్ములను పాపములనుండి విడిపించునుగాక

మం శ్లో॥ జీవలాం నఘారిషాం మాతే బధ్నామ్యోషధిమ్, యాత ఆయురుపాహరాదప రక్షాగ్ంసి చాఽఽతయాత్ అన్నపతేఽన్నస్య నో ధేహ్య నమీవస్య శుష్మిణః, ప్రప్రదాతారం తారిష ఊర్జం నోధేహి ద్విపదే చతుష్పదే య దన్నమద్మి బహుధా విరుద్ధగ్ం రుద్రైః ప్రజార్థం యదివా పిశాచైః, సర్వం తదీశానో అభయం కృణోతు శివమీశానాయ స్వాహా,

అంతశ్చరతి భూతేషు గుహాయాం విశ్వతోముఖః, త్వం యజ్ఞ స్త్వం బ్రహ్మ త్వగ్ం రుద్ర స్త్వంవషట్కారః ఆపోజ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోం నమః[౭]

తా - ఓ వనదేవతా నీ సంబంధమైన ఏ ఓషది ఆయుస్సును అపహరించునో రాక్షసులు వచ్చుటకు అవకాశమిచ్చునో ఆయుస్సును నశింపజేయునట్టియు దుఃఖమునిచ్చునట్టియు ఆ ఓషధిని నేను ధరింపను అన్నమునకు అధిపతియగు పరమేశ్వరా నిర్దుష్టమైనట్టియు తేజోవంతమైనదియునగు అన్నమును మాకు ప్రసాదింపుము. దాతను పుణ్యలోకములను పొందింపుము. మాయొక్క మానవుల నిమిత్తము పశువుల నిమిత్తము అన్నమును (జలమును) ప్రసాదింపుము. రుద్రులచేత భక్షింపబడినదియు, పిశాచములు భక్షించినదియు బహువిధములుగా నున్న విరుద్ధాన్నమును నేను భుజించియున్నను నాకు ప్రమాదము చేరకయుండునుగాక మంగళమగుసుగాక పరమేశ్వరుని కొరకు స్వాహాకారమగునుగాక ఓ జఠరాగ్ని దేవా నీవు జీవులయొక్క బుద్ధిగుహ మధ్యలో సర్వతోముఖుడవై సంచరించుచున్నావు నీవే యజ్ఞస్వరూపుడవు నీవే చతుర్ముఖబ్రహ్మవు నీవే రుద్రుడవు నీవే విష్ణుమూర్తివి నీవే వషట్కారమవు ఓ యుదకములారా! మీరు జ్యోతిరూపములు రసరూపములు అమృత స్వరూపములు బ్రహ్మస్వరూపములు భూర్భువ స్సువర్లోక స్వరూపములు (అయి యున్నారు) అట్టి మీకు నమస్కారము

మం శ్లో॥ ఆపః పునంతు పృథివీం పృథివీ పూతా పునాతుమామ్, పునంతు బ్రహ్మణస్పతిః బ్రహ్మ పూతా పునాతుమామ్ యదుచ్ఛిష్టమభోజ్యం యద్వా దుశ్చరితం మమ, సర్వం పునంతు మామాపో అసతాఞ్చ ప్రతి గ్రహగ్ం స్వాహా, అమృత మ స్త్వమృతోపస్తరణమసి అమృతం ప్రాణే జుహోమ్య మాశిష్యం తోఽసి ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయ స్వాహా ఓం వ్యానాయస్వాహా ఓం ఉదానాయస్వాహా ఓం సమానాయ • స్వాహేతి [౮]

తా - జలములు భూమిని పరిశోధించునుగాక పృథివి పవిత్రమైనదయి నన్ను పరిశుద్ధునిగా చేయునుగాక వేదాధిపతులు భూమిని పవిత్రము చేయునుగాక బ్రాహ్మణులచేత పావనమైన పృథివి నన్ను పవిత్రునిగా చేయునుగాక నేను చేసిన ఉచ్ఛిష్ట భోజనము అభోజ్య భోజనము, దురాచరణము దుష్ట ప్రతిగ్రహము మొదలగు వానివలన కలిగిన పాపమంతయు జలములు పోగొట్టునుగాక ఓ యుదకములారా మీరు అమృత స్వరూపములు అమృతమునకు ఆచ్ఛాదకమయిన వారలు గావున మిమ్ములను ప్రాణమునందు వ్రేల్చుచున్నారను మీరు నాచేత ఆస్వాదింపబడితిరి ఇట్లు స్వీకరించిన మిమ్ములకు ప్రాణాపాన వ్యాన సమానోదాన వాయువులకు హుతమొనర్చుచున్నాను.

మం శ్లో కనిష్ఠికాంగుల్యాంగుష్ఠేన ప్రాణే జుహోతి అనామికయాఽపానే, మధ్యమికయావ్యానే సర్వాభి రుదానే, ప్రదేశిన్యా సమానే తూష్ణీ మేకా మేక ఋచా జుహోతి, ద్వే ఆహవనీయే ఏకాం దక్షిణాగ్నౌ ఏకాం గార్హపత్యే ఏకాం సర్వ ప్రాయశ్చిత్తీయే అథాపిధాన మస్యా

• స్వాహా ఓం బ్రహ్మణే స్వాహా ఓం బ్రహ్మణి మ ఆత్మా ఽమృతత్వా యేతి

మృతత్వాయోపస్పృశ్య పున రాదాయ పునః స్పృశేత్, సవ్యే ప్రాణావాపో గృహీత్వా హృదయ మనువలభ్య జపేత్, ప్రాణోఽగ్నిః పరమాత్మా పంచవాయుభి రావృతః, అభయగ్ం సర్వభూతేభ్యో నమే భీతిః కదాచనేతి [4].

తా:- (1) కనిష్ఠిక అంగుష్ఠ అంగుళిచేత ప్రాణవాయువునందును. (2) అనామికాంగుష్ఠాంగుళులచేత అపాన వాయువు నందును. (3) మధ్యమాంగుష్ఠాంగుళులచేత వ్యానవాయువు నందును. (4) తర్జన్యంగుష్ఠాంగుళులచేత సమాన వాయువు నందును. (5) అన్ని అంగుళులచేత ఉదానవాయువు నందును హోమము చేయవలెను. ఒక్క ఆహుతిని ఊరక హోమము చేయవలెను. ఇందువలన (సూర్య) అగ్నియందు ఒకటి, ఆహవనీయమునందు రెండు, దక్షిణాగ్నియందు ఒకటి, గార్హపత్యమునందు ఒకటి, సర్వ ప్రాయశ్చిత్తీయాగ్నియందు ఒకటి హోమము చేసినట్లగుచున్నది. ఆ పిమ్మట "అపి ధానమసి" అను మంత్రముచేత జలస్పర్శనముచేసి "అమృతాయత్వోప దధామి" అను మంత్రముతో గూడ జలమును స్పృశించి, ఎడమచేతియందు జలముంచుకొని, హృదయమును తాకుచు ఈ క్రింద చెప్పబడిన మంత్రమును జపించవలెను.— పరమాత్మ స్వరూపమగు ప్రాణాగ్ని వాయుపంచకముచేత ఆవరింపబడియున్నది. సర్వభూతములకు అభయమగునుగాక! భూత భవిష్యద్వర్తమాన కాలములలో సర్వదా నేనుండియే యున్నాను.

మం.శ్లో॥ విశ్వోఽసి వైశ్వానరో విశ్వరూపం త్వయా ధార్యతే, జాయమానమ్, విశ్వం త్వాహుతయ స్సర్వాయత్ర బ్రహ్మమృతోఽస్తి, మహానవోఽయం పురుషో యోఽంగుష్ఠాగ్రే ప్రతిష్ఠితః, తమద్భిః పరిషించామి సోఽస్యాం తే అమృతాయచ, అనావిత్యేష బాహ్యాత్మా ధ్యాయేతాగ్నిహోత్రం జుహోతి, సర్వేషా మేవ సూను ర్భవ త్యస్య యజ్ఞ పరివృతా ఆహుతీర్హోమయతి స్వే శరీరయజ్ఞం పరివర్తయామీతి [5]

తా:- పరమేశ్వరా! నీవే విశ్వుడవు, వైశ్వానరుడవు, విశ్వరూపుడవు. ఈ ప్రపంచమునంతయు నీవే ధరించుచున్నావు. బ్రహ్మాది స్తంబ పర్యంతమగు ఈ ప్రపంచమంతయు నీయొక్క ఆహుతియే. ఏ పురుషుడు ఈ శరీరముయొక్క దక్షిణాంగుష్ఠాగ్రమునందు ప్రతిష్ఠింపబడియున్నాడో, అతడే అన్న తర్పకుడు. అట్టి పురుషుని నేను జలములతో పరిషేచించుచున్నాను. ఈ శరీరావసాన సమయమునందు మోక్షము నిచ్చునది గూడ నీతడే. ఈతడే ఆత్మ. అగ్నిహోత్రమును వేల్చుచున్నాడను అని ధ్యానించవలెను. సర్వులకు సంతోషప్రదుడగుచున్నాడు, (సూనుడగుచున్నాడు), ఈ రీతిగా అగ్నిహోత్ర బుద్ధిని భావించి, తన ముఖాగ్నియందు గ్రాసములను ఆహుతులుగా భావించి వేల్చవలెను.

మం.శ్లో॥ చత్వారోఽగ్నయ స్తే కిం నారమర్థయాః, తత్ర సూర్యాగ్నిర్నామ సూర్య మండలాకృతి స్సహస్రరశ్మి పరివృత ఏకర్షి ర్భూత్వా మూర్ధ్ని తిష్ఠతి, యస్మాదుక్తో దర్శనాగ్నిర్నామ, చతురాకృతి రాహవనీయో భూత్వా ముఖే తిష్ఠతి, శారీరోఽగ్ని ర్నామ, జరా ప్రణుదా హవి రవస్కంద త్యర్ధచంద్రాకృతి ర్దక్షిణాగ్ని ర్భూత్వా హృదయే తిష్ఠతి,

తత్ర కోష్ఠాగ్నిరితి కోష్ఠాగ్ని ర్నామ అశితపీతలీఢ ఖాదితగ్ం సమ్యక్ విషయిత్వా గార్హ పత్యో భూత్వా నాభ్యాం తిష్ఠతి [6]

తా. నాలుగు అగ్నులు కలవు ( ) సూర్యాగ్ని - సూర్యమండలాకారము గలది వేదములయందు ఈతడు సహస్రదళ పద్మాధిష్ఠాత అని చెప్పంబడియున్నది సహస్ర కిరణములతో ఏకర్షియై ప్రకాశించును (2) దర్శాగ్ని - ఈయగ్ని సూర్యాగ్నికంటె దిగువభాగములో నుండును చతురస్రాకృతిగలిగి ఆహవనీయాగ్ని రూపముతో ముఖములో నుండును (3) శారీరాగ్ని - ఈ యగ్నికి జఠరాగ్ని అనిపేరు ఈతడు జరనుపోగొట్టువాడు సకల హవిస్సును హోత మొనర్చువాడు ఈతడు అర్ధచంద్రాకృతితో దక్షిణాగ్ని రూపములో హృదయమున నుండును ఈయగ్ని భుజించిన పదార్థముల నన్నింటిని జీర్ణింపజేయును (4) కోష్ఠాగ్ని - ఈయగ్ని అశిత పీత లీఢ ఖాదితములను చక్కగా జీర్ణింపజేయును (అశితము = తినుట పీతము = త్రాగుట లీఢము = నాలుకతో పీల్చుట ఖాదితము = నమలుట) ఈ యగ్ని గార్హపత్యరూపములో నాభి (మణిపూరకము) యందుండును

మం శ్లో॥ ప్రాయశ్చిత్త యస్త్వధస్తా త్తిర్యక్తిస్రో హిమాంశుః ప్రభుః ప్రజనవకర్మా, అస్య శారీరయజ్ఞ స్య యూపరశనాశోభితస్య కో యజమానః? కాపత్నీ? కే ఋత్విజః? కే సదస్యాః? కాని యజ్ఞ పాత్రాణి? కాని హవీగ్ంషి? కా వేదిః? కాంతర్వేదిః? కో ద్రోణకలశః? కో రథః? కః ప్రశుః? కో౽ధ్వర్యుః? కోహోతా? కో బ్రాహ్మణాచ్ఛగ్ంసీ? కః ప్రతిప్రస్థాతా? కో మైత్రా వరుణః? క ఉద్గాతా? కా ధారా? కః పోతా? కే దర్భాః? కః స్రువః? కాఆజ్య స్థాలీ? కావాఘారౌ? కా వాజ్యభాగౌ? కే ప్రయాజాః? కే అనూయాజాః? కేడా? క స్సూక్తవాకః క శ్శంయోర్వాకః? కే పత్నీ సంయాజాః? కోయూపః? కా రశనా? కా ఇష్టయః? కా దక్షిణా? కి మవభృథ మితి? [7]

తా ప్రాయశ్చిత్తీయాగ్ని మంత్రము అన్ని అగ్నులకంటె క్రిందిభాగమందున నున్నది. ఆ యగ్నికి ఇడా పింగళ సుషుమ్న అనునాడీత్రయ స్త్రీలు గలరు ఆ యగ్ని దేవత చంద్రకిరణములతో ప్రజలను పుట్టించు పనికలవాడు యూపమను రూపముతోడను ఆశయను పాశముతోడను ప్రకాశించుచున్న శరీర యజ్ఞమునకు (దేహమునకు) ( ) యజమాని ఎవడు? (2) భార్య ఎవరు? (3) ఋత్విజు లెవ్వరు? (4) సదస్సు లెవ్వరు? (5) యజ్ఞపాత్రము లెయ్యవి? హవిస్సు లెవ్వి? (6) వేదిక యేది? (7) ఉత్తరవేది యెయ్యది? (8) ద్రోణకలశమేది? (9) రథము ఏది? 0) పశువెయ్యది? (1) ప్రధాన ఋత్విక్కు ఎవడు? (12) హోత ఎవడు? (3) బ్రాహ్మణాచ్ఛంసి ఎవడు? (14) ప్రతి ప్రస్థాత ఎవడు? ప్రస్తోత ఎవడు? (5) మైత్రావరుణు డెవడు (16) ఉద్గాత ఎవడు? (17) ధార ఎయ్యది? (8) పోత ఎవ్వడు? (9) దర్భలు ఎయ్యవి? (20) స్రువమేయది? (21) ఆజ్యస్థాలి యేయది? (22) ఆఘారము లేవి? (23) ఆజ్యభాగములేవి? (24) ప్రయాజలేవి? (25) అనూయాజ లెవ్వి? (26) ఇడ యెయ్యది? (27) సూక్తవాక మెయ్యది? (28) శంయువాక మేది? (29) పత్నీసంయాజ లేవి? (30) యూపమెయ్యది? (31) రశన ఏది? (32) ఇష్టులేవి? (33) దక్షిణ ఎయ్యది? (34) అవభృధ మెయ్యది

మం.శ్లో॥ అస్య శారీర యజ్ఞస్య యూపరశనా శోభితస్యాత్మా యజమానో, బుద్ధిః పత్నీ, వేదా మహాఋత్విజోఽహంకారోఽధ్వర్యు శ్చిత్తగ్ం హోతా, ప్రాణో బ్రాహ్మణాచ్ఛగ్ంసీ, అపానః ప్రతిప్రస్థాతా, వ్యానః ప్రస్తోతా, ఉదాన ఉద్గాతా, సమానో మైత్రావరుణ శ్శరీరం వేది ర్నాసికాంతర్వేదిర్మూర్ధా ద్రోణకలశః, పాదోరథో, దక్షిణహస్తః స్రువ స్సవ్య హస్త ఆజ్యస్థాలీ, శ్రోత్రే ఆఘారౌ, చక్షుషీ ఆజ్యభాగౌ, గ్రీవాధారా పోతా, తన్మాత్రాణి సదస్యాః, మహాభూతాని ప్రయాజాః, గుణాఅనూయాజాః, జిహ్వేడాదంతోష్ఠౌ సూక్తవాకః, తాలుః శంయోర్వాకః, స్మృతిర్దయా, క్షాంతిరహిగ్ంసా, పత్నీసంయాజాః, ఓంకారో యూపః, ఆశా రశనా, మనోరథః, కామః పశుః, కేశాః దర్భాః, ఇంద్రియాణి యజ్ఞపాత్రాణి కర్మేంద్రియాణి హవీగ్ంషి అహిగ్ంసా ఇష్టయః త్యాగో దక్షిణా, అవభృథం మరణాత్, సర్వాహ్యస్మిం దేవతా శరీరే అధి సమాహితాః వారాణస్యాం మృతోవాపి ఇదం వా బ్రాహ్మణః పఠేత్, ఏకేన జన్మనా జంతు ర్మోక్షంచ ప్రాప్నుయా దిత్యుపనిషత్ [8]

(ప్రాణాగ్నిహోత్రోపనిషత్సమాప్తా)

తా॥ యూపరశనా శోభితమగు ఈ శారీర యజ్ఞమునకు:- (1) ఆత్మ (జీవుడు) యజమానుడు. (2) బుద్ధియే భార్య. (3) వేదములే ఋత్విక్కులు (మహర్త్విజులు). (4) అహంకారమే అధ్వర్యుడు. (5) చిత్తమే హోత. (6) ప్రాణవాయువే బ్రాహ్మణాచ్ఛంసి. (7) అపానవాయువే ప్రతిప్రస్థాత. (8) వ్యానవాయువే ప్రస్తోత. (9) ఉదానవాయువే ఉద్గాత. (10) సమానవాయువే మైత్రావరణుడు. (11) దేహమే వేది. (12) నాసికయే ఉత్తరవేది. (13) శిరస్సే ద్రోణకలశము. (14) కుడిచెయ్యియే స్రువము. (15) ఎడమచెయ్యి ఆజ్యస్థాలి. (16) శ్రోత్రములే ఆఘారములు. (17) నేత్రములే ఆజ్యభాగములు. (18) మెడయే పనిర్ధార. (19) పాదమే పోత (ఋత్విగ్విశేషుడు). (20) పంచ తన్మాత్రలే సదస్యులు. (21) మహాభూతములే ప్రయాజలు. (22) గుణములే అనూయాజలు. (23) నాలుకయే ఇడ. (24) దంతోష్ఠములే సూక్తవాకము. (25) తాలువే (దవడ) శంయువాకము. (26) స్మృతి దయ, క్షమ, అహింస, ఇవి పత్నీ సంయాజలు. (27) ఓంకారమే యూపము. (28) ఆశయే రశన. (29) మనసే రథము. (30) కామమే యాగార్థ పశువు. (31) కేశేంద్రియములే దర్భలు. (32) ఐదు జ్ఞానేంద్రియములే యజ్ఞ పాత్రలు. (33) అయిదు కర్మేంద్రియములే హవిస్సులు. (34) అహింసరూపయిష్టులు. (35) త్యాగమే దక్షిణ. (36) మరణమే అవభృథస్నానము—ఈరీతిగా భావనచేసి ప్రాణాగ్నిహోత్రము నాచరించుట ఆవశ్యకము. ఈ శరీరమునందు సర్వదేవతలు అధిష్ఠితులై యున్నారు గదా! ఈ ప్రాణాగ్నిహోత్రోపనిషత్తును ఒక్క పర్యాయము పఠించినను, లేక పవిత్ర కాశీక్షేత్రమున మరణించినను, అట్టివానికి పునర్జన్మలేదు. అతనికి వెంటనే మోక్షము సిద్ధించును.

(ప్రశ్నోత్తరోపనిషత్ సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 1084 చూడుము) (ప్రాచీన ఆచార్యుల పండితులయొక్క తాత్పర్యము ఆధారముతో పరిమిత అంగములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథము సహాయముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యము వ్రాసియుంటిని. —గట్టి సత్యనారాయణగుప్త.)

గోపాలపూర్వతాపిన్యుపనిషత్-95 (A)

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1068 చూడుము)

శ్లో॥ శ్రీమ త్పంచ పదాగారం స విశేషతయోజ్జ్వలమ్।
ప్రతియోగి వినిర్ముక్తం నిర్విశేషం హరిం భజేత్॥

తా॥ పంచపదము స్థానమాకారం సవిశేషముగా ప్రకాశించునట్టి, ప్రతియోగిలేని నిర్విశేషమైన శ్రీహరిని సేవింపవలెను.

శ్లో॥ గోపాల తాపనం కృష్ణం యాజ్ఞవల్క్యం వరాహకమ్।
శాట్యాయని హయగ్రీవం దత్తాత్రేయం చ గారుడమ్॥

తా॥ గోపాలతాపనమును కృష్ణుని, యాజ్ఞవల్క్యుని, వరాహుని, శాట్యాయనుని హయగ్రీవుని, దత్తాత్రేయుని, గారుడుని నమస్కరించుచున్నాను. (ఈ పేర్లుగల ఉపనిషత్తులను సంస్మరించు చున్నాను.)

మం.శ్లో॥ ఓమ్. సచ్చిదానందరూపాయ కృష్ణయాక్లిష్టకారిణే, నమో వేదాంతవేద్యాయ గురవే బుద్ధిసాక్షిణే, మునయో ఒహవై బ్రాహ్మణ మూచుః, కః పరమో దేవః కుతో మృత్యుర్బిభేతి కస్య విజ్ఞానే నాఖిలం విజ్ఞాతం భవతి కేనేదం విశ్వం సగ్ంసరతీతి, తదుహోవాచ బ్రాహ్మణః కృష్ణోవై పరమం దైవతమ్, గోవిందా న్మృత్యుర్బిభేతి, గోపీజనవల్లభ జ్ఞానే నైతద్విజ్ఞాతం భవతి, స్వాహేదం విశ్వగ్ం సగ్ంసరతీతి, తదుహోచుః, కః కృష్ణః. గోవింద శ్చ కోసా వితి, గోపీజనవల్లభ శ్చ కః, కా స్వాహేతి, తానువాచ బ్రాహ్మణః, పాపకర్షణో గోభూమి వేదవిదితో గోపీజనవిద్యాకలాపీ ప్రేరకః, తన్మాయాచేతి, సకలం పరం బ్రహ్మైవ తత్,

యోధ్యాయతి రసతి భజతి సోఽమృతో భవతీతి తే హోచుః కిం తద్రూపం కిగ్ం రసనం కి మాహో తద్భజనమ్ తత్సర్వం వివిదిషతా మాఖ్యాహీతి తదు హోవాచ హైరణ్యో గోపవేషమభ్రాభం కల్పద్రుమాశ్రితమ్ తదిహ శ్లోకా భవంతి సత్పుండరీకనయనం మేఘాభం వైద్యుతాంబరమ్ ద్విభుజం జ్ఞాన ముద్రాఢ్యం వనమాలిన మీశ్వరమ్ గోపగోపీగవావీతగ్ం సురద్రుమతలాశ్రయమ్, దివ్యాలంకరణోపేతం రత్నపంకజ మధ్యగమ్, కాళిన్దీజలకల్లోలసంగిమారుతసేవితమ్, చింతయన్ చేతసా కృష్ణం ముక్తో భవతి సంసృతేః ఇతి [1]

తా. - సచ్చిదానందరూపుడు అక్లిష్టకారి వేదాంతవేద్యుడు బుద్ధిసాక్షి గురువునగు కృష్ణునకు నమస్కారము మునులు బ్రాహ్మణు నడిగిరి - గొప్పవారైన దేవుడెవరు? ఎవరికి మృత్యువు భయపడును? ఎవరిని తెలిసికొన్నచో అంతయు తెలియును? ఈ ప్రపంచమెవనిచే నడుచుచున్నది? అని బ్రాహ్మణుడు చెప్పెను కృష్ణుడే పరమదైవతము గోవిందునివలన మృత్యువు భయపడును గోపీజనవల్లభు నెరిగినంతనె సర్వము తెలియును స్వాహాచేతనే ఈ ప్రపంచము నడచుచున్నది వారడిగిరి కృష్ణుడెవరు? గోవిందుడెవరు? గోపీజనవల్లభుడెవరు? స్వాహా ఏమిటి? వారితో బ్రాహ్మణుడనెను పాపమును పోగొట్టువాడు గోభూమి వేదవిదితుడు గోపీజనవిద్యాకలాప ప్రేరకుడు అతనిమాయయే ఈ సకలము పరబ్రహ్మమే ఎవడు ధ్యానించునో ఆస్వాదించునో సేవించునో వాడు అమృతుడగును వారనిరి. అతని రూపమేమి రసనమేమి? అతని భజించుటేమి అదంతయు తెలిసికొనగోరు మాకు చెప్పుము అని ఆ బ్రాహ్మణుడనెను హిరణ్మయుడు గోపవేషుడు మేఘమువంటివాడు కల్పవృక్షము నాశ్రయించినవాడు ఇక్కడ శ్లోకము లున్నవి - తెల్లతామరపువ్వువంటి నయనములు కలవాడు మేఘమువంటివాడు మెరుపువంటి వస్త్రము కలవాడు రెండు భుజములుకలవాడు జ్ఞానముద్ర కలవాడు వనమాల కలవాడు ఈశ్వరుడు గోగోప గోపీయుక్తుడు కల్పవృక్షము నాశ్రయించినవాడు దివ్యాలంకార భూషితుడు రత్నపద్మ మధ్యగతుడు కాళిందీజల కల్లోలమారుతమును సేవించువాడు నైన కృష్ణుని మనస్సుచే చింతించినవాడు సంసారమునుండి ముక్తుడగును

మం శ్లో॥ తస్య పునా రసన మితి, జల భూమీందు సంపాతకామాది, కృష్ణాయే త్యేకం పదం గోవిందాయేతి ద్వితీయం గోపీజనేతి తృతీయం వల్లభాయేతి తురీయగ్ం స్వాహేతి పంచమ మితి, పంచపదం జపన్ పంచాంగం ద్యావాభూమీసూర్యా చంద్రమసౌ తద్రూపతయా బ్రహ్మ సంపద్యతే బ్రహ్మసంపద్యత ఇతి తదేష శ్లోకః [2]

తా. - అతనికి మరల రసనమని జలభూమి ఇందు సంపాతకామాది ఉన్నది కృష్ణాయ అని మొదటిపదము గోవిందాయ అని రెండవది గోపీజన అని మూడవది వల్లభాయ అని నాల్గవది స్వాహా అని ఐదవది ఈ పంచ

(ప్రాణాగ్నిహోత్రోపనిషత్ సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 064 చూడుము) (ప్రాచీన అర్వాచీన పంక్తులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషద్ గ్రంథముల సహాయముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని —గత్తి సత్యనారాయణగుప్త)

గోపాలపూర్వతాపిన్యుపనిషత్-95 (A)

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ శ్రీమత్పంచ పదాగారం స విశేషతయోజ్జ్వలమ్
ప్రతియోగి వినిర్ముక్తం నిర్విశేషం హరిం భజేత్

తా. పంచపదము స్థానముగాకల సవిశేషముగా ప్రకాశించునట్టి ప్రతియోగిలేని నిర్విశేషుడైన శ్రీహరిని సేవించవలెను

శ్లో॥ గోపాల తాపనం కృష్ణం యాజ్ఞవల్క్యం వరాహకమ్
శాట్యాయాని హయగ్రీవం దత్తాత్రేయం చ గారుడమ్

తా. గోపాలతాపనమును కృష్ణుని యాజ్ఞవల్క్యుని వరాహుని శాట్యాయనుని హయగ్రీవుని దత్తాత్రేయుని గారుడుని నమస్కరించుచున్నాను (ఈ పేర్లుగల ఉపనిషత్తులను సంస్మరించుచున్నాను)

మం॥ శ్లో॥ ఓమ్ సచ్చిదానందరూపాయ కృష్ణయాక్లిష్టకారిణే, నమో వేదాంతవేద్యాయ గురవే బుద్ధిసాక్షిణే, మునయో హ వై బ్రాహ్మణ మూచుః కః పరమో దేవః కుతో మృత్యుర్బిభేతి కస్య విజ్ఞానే నాఖిలం విజ్ఞాతం భవతి కేనేదం విశ్వం సగ్ంసరతీతి తదుహోవాచ బ్రాహ్మణః కృష్ణోవై పరమం దైవతమ్, గోవిందా న్మృత్యుర్బిభేతి, గోపీజనవల్లభ జ్ఞానే నైతద్విజ్ఞాతం భవతి స్వాహేదం విశ్వగ్ం సగ్ంసరతీతి తదుహోచుః, కః కృష్ణః గోవింద శ్చ కోసావితి గోపీజనవల్లభ శ్చ కః, కా స్వాహేతి తానువాచ బ్రాహ్మణః పాపకర్షణో గోభూమి వేదవిదితో గోపీజనవిద్యాకలాపీ ప్రేరకః తన్మాయాచేతి సకలం పరంబ్రహ్మైవ తత్,

యోధ్యాయతి రసతి భజతి సోఽమృతో భవతీతి, తే హోచుః, కిం తద్రూపం కిగ్ం రసనం కి మాహో తద్భజనమ్, తత్సర్వం వివిదిషతా మాఖ్యాహీతి, తదు హోవాచ హైరణ్యో గోపవేషమభ్రాభం కల్పద్రుమాశ్రితమ్, తదిహ శ్లోకా భవంతి. సత్పుండరీకనయనం మేఘాభం వైద్యుతాంబరమ్, ద్విభుజం జ్ఞాన ముద్రాఢ్యం వనమాలిన మీశ్వరమ్, గోపగోపీగవావీతగ్ం సురద్రుమతలాశ్రయమ్, దివ్యాలంకరణోపేతం రత్నపంకజ మధ్యగమ్, కాళిందీజలకల్లోలసంగిమారుతసేవితమ్, చింతయన్ చేతసా కృష్ణం ముక్తో భవతి సంసృతేః ఇతి [1]

తా:- సచ్చిదానందరూపుడు, అక్లిష్టకారి, వేదాంతవేద్యుడు, బుద్ధిసాక్షి, గురువునగు కృష్ణునకు నమస్కారము. మునులు బ్రాహ్మణు నడిగిరి - గొప్పవాడైన దేవుడెవరు? ఎవరికి మృత్యువు భయపడును? ఎవరిని తెలిసికొన్నచో అంతయు తెలియును? ఈ ప్రపంచమెవనిచే నడచుచున్నది? అని. బ్రాహ్మణుడు చెప్పెను. కృష్ణుడే పరమదైవతము గోవిందునివలన మృత్యువు భయపడును. గోపీజనవల్లభు నెరిగినంతనే సర్వము తెలియును. స్వాహాచేతనే ఈ ప్రపంచము నడచుచున్నది. వారడిగిరి. కృష్ణుడెవరు? గోవిందుడెవరు? గోపీజనవల్లభుడెవరు? స్వాహా ఏమిటి? వారితో బ్రాహ్మణుడనెను. పాపమును పోగొట్టువాడు, గోభూమి వేదవిదితుడు, గోపీజన విద్యాకలాప ప్రేరకుడు. అతనిమాయయే ఈ సకలము పరబ్రహ్మమే. ఎవడు ధ్యానించునో, ఆస్వాదించునో, సేవించునో వాడు అమృతుడగును. వారనిరి - అతని రూపమేమి! రసనమేమి? అతని భజించుట ఏమి? అదంతయు తెలిసికొనగోరు మాకు చెప్పుము. అని. ఆ బ్రాహ్మణుడనెను. హిరణ్మయుడు గోపవేషుడు, మేఘమువంటివాడు, కల్పవృక్షము నాశ్రయించినవాడు. ఇక్కడ శ్లోకము లున్నవి. - తెల్లతామరపువ్వువంటి నయనములు కలవాడు, మేఘమువంటివాడు, మెరుపువంటి వస్త్రము కలవాడు. రెండు భుజములు కలవాడు, జ్ఞానముద్ర కలవాడు, వనమాల కలవాడు, ఈశ్వరుడు, గోగోప గోపీయుక్తుడు, కల్పవృక్షము నాశ్రయించినవాడు, దివ్యాలంకార భూషితుడు, రత్నపద్మ మధ్యగతుడు, కాళిందీజల కల్లోలమారుతమును సేవించువాడు, నైన కృష్ణుని మనస్సుచే చింతించినవాడు సంసారమునుండి ముక్తుడగును.

మం.శ్లో॥ తస్య పునా రసన మితి, జల భూమీందు సంపాతకామాది, కృష్ణాయే త్యేకం పదం గోవిందాయేతి ద్వితీయం గోపీజనేతి తృతీయం వల్లభాయేతి తురీయగ్ం స్వాహేతి పంచమ మితి, పంచపదం జపన్ పంచాంగం ద్యావాభూమీసూర్యా చంద్రమసౌ తద్రూపతయా బ్రహ్మ సంపద్యతే బ్రహ్మసంపద్యత ఇతి. తదేష శ్లోకః [2]

తా:- అతనికి మరల రసనమని. జలభూమి ఇందు సంపాతకామాది ఉన్నది. కృష్ణాయ అని మొదటిపదము. గోవిందాయ అని రెండవది. గోపీజన అని మూడవది. వల్లభాయ అని నాల్గవది. స్వాహా అని అయిదవది. ఈ పంచ

మం.శ్లో॥ ఏకో వశీ సర్వగః కృష్ణ ఈడ్య ఏకోఽపిసన్ బహుధా యో విభాతి, తం పీఠగం యేఽనుభజంతి ధీరా స్తేషాగ్ంసిద్ధి శ్శాశ్వతీ నేత రేషామ్, నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్, తం పీఠగం యేఽనుభజంతి ధీరా స్తేషాగ్ం సుఖగ్ం శాశ్వతం నేత రేషామ్, ఏతద్విష్ణోః పరమం పదం యే నిత్యోద్యుక్తా స్తం యజంతే నకామాత్, తేషా మసౌ గోపరూపః ప్రయత్నాత్ ప్రకాశయే దాత్మపదం తదేవ, యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో విద్యాం తస్మై గోపయతిస్మ కృష్ణః, తగ్ంహ దేవమాత్మ బుద్ధిప్రకాశం ముముక్షు శ్శరణం వ్రజేత్, ఓంకారే ణాంతరితం యే జపంతి గోవిందస్య పంచపదంమనుమ్, తేషా మసౌ దర్శయే దాత్మరూపం తస్మా న్ముముక్షు రభ్యసే న్నిత్యశాంత్యై, ఏతస్మా ఏవ పంచపదా అభూవన్ గోవిందస్య మనవో

బ్రూహీతి, తా నువాచ యత్తస్యపీఠగ్ం హైరణ్యాష్ట పలాశ మంబుజంతదంతరాశికానలాస్త్ర యుగం తదంతరాళాద్యర్ణాఖిలబీజం కృష్ణాయ నమ ఇతి బీజాద్యగ్ం సబ్రహ్మణ మాదాయా నంగ గాయత్రీం యథావ ద్వ్యాలిఖ్యభూమండలగ్ం శూలవేష్టితం కృత్వాంగ వాసుదేవాది రుక్మిణ్యాది స్వశక్తిం నందాదివసుదేవాది పార్థాది నిధ్యాదివీతం యజే త్సంధ్యాసు ప్రతిపత్తిభి రుపచారై స్తేనాస్యాఖిలం భవత్యఖిలం భవతీతి, తదిహ శ్లోకా భవంతి. [౩]

తా:- క్లీం అని మొదట తీసికొని, కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ అని బృహద్భానవిడే స్వాహా ఒకసారి ఉచ్చరించవలెను. ఏగతియున్నదో అది అతనికి ఉన్నది. మరొకగతి కలగదు అని. భక్తి అనగా భజనము. అది ఇహలోకమున - పరలోకమున ఉపాధి నైరాశ్యముచే అముష్మికమునకు మనఃకల్పనము. ఇదే నైష్కర్మ్యము. ఆ కృష్ణుని విప్రులు బహువిధములుగా పూజింతురు. గోవిందుగా అనేకరీతుల ఆరాధింతురు. గోపీజనవల్లభుడు లోకములను ధరించును, స్వాహాశ్రితుడు జగత్తును వృద్ధిపొందించును. భువనములను ప్రవేశించిన వాయువు ప్రాణి ప్రాణియందు ఎట్లు పంచరూపుడయ్యెనో, అట్లే ఒక్కడైనా కృష్ణుడు జగద్ధితము నిమిత్తమై పంచపదుడై [మంత్రరూపమున] ప్రకాశించు చున్నాడు. వారడిగిరి - పరమాత్మయు. అఖిలాధారియనైన గోవిందునియొక్క ఉపాసనమును చెప్పుమని. వారిని గురించి పలికెను. అతనియొక్క పీఠము హిరణ్మయమైనది. అష్టదళ పద్మము. తదంతరాళమున అనలాస్త్రయుగ మున్నది. దానిమధ్యలో కృష్ణాయనమః అని వర్ణాఖిల బీజముండును. బ్రహ్మకూడిన అనంగగాయత్రి యథావత్తుగా లిఖించి, భూమండలమును శూలవేష్టితముచేసి, వాసుదేవాది రుక్మిణ్యాది శక్తిని నందాది వసుదేవాది పార్థాది నిధ్యాది సహితముగా త్రిసంధ్యలందు ప్రతిపత్తులచేతను, ఉపచారములచేతను. పూజింపవలెను. దానిచే నితనికి సమస్తము కలుగును. ఇక్కడ శ్లోకములున్నవి.

తా:- ఏకుడు, వశీ, సర్వగుడునైన కృష్ణుడు స్తుతింపదగినవాడు. ఎవడు ఒక్కడే అయియుండియు బహువిధములుగా ప్రకాశించుచున్నాడో పీఠగుడైన అతని నే పండితులు సేవింతురో, వారికి శాశ్వతమైన సిద్ధికలుగును; ఇతరులకు కల్గదు. నిత్యులలో నిత్యుడు, చేతనములలో చేతనుడు, బహువులలో నొక్కడై కోరికలను తీర్చుచున్నాడో, పీఠగుడైన ఆ కృష్ణు నే పండితులు సేవింతురో వారికి శాశ్వతసుఖము కల్గును; ఇతరులకు కల్గదు. విష్ణువు యొక్క పరమపదము నెవరు నిత్యోద్యుక్తులై, కామములేనివారై సేవింతురో, వారికితడు గోపరూపుడై ప్రయత్నించి, ఆత్మపదము స్పష్టపరచును; అదే పరమపదము. ఎవడు బ్రహ్మను ముందుగా సృష్టించెనో, విష్ణువు అతనికి విద్యను రక్షించెనో, ఆ ఆత్మబుద్ధి ప్రకాశకుడైన దేవుని ముముక్షువై శరణు పొందవలెను. ఓంకారముతోనున్న గోవింద పంచపద మంత్రము నెవరు జపింతురో, వారికితడు ఆత్మరూపమును చూపును; కాన ముముక్షులై నిత్యశాంతికై అభ్యసించవలెను. గోవిందుని మూలమంత్రములు ఇందుకే పంచపదములైనవి.

మం.శ్లో॥ దశార్ణాద్యాస్తేఽపి సంక్రందనాద్యై రభ్యస్యంతే భూతికామై ర్యథావత్, తే పప్రచ్ఛు
స్తదుహోవాచ బ్రహ్మసదనం చరతో మే ధ్యాతఃస్తుతః పరమేశ్వరః పరార్ధాంతే సోఽబు
ధ్యత కోపదేష్టా మే పురుషః పురస్తా దావిర్బభూవ, తతః ప్రణతో మయానుకూలేన
హృదా మహ్య మష్టాదశార్ణం స్వరూపగ్ం సృష్టయే దత్వాఽంతర్హితః, పునస్తే సిసృక్షతో
మే ప్రాదురభూ త్తే ష్వక్షరేషు, విభజ్య భవిష్య జ్జగద్రూపం ప్రకాశయన్ తదిహకాదా
కాశాత్ పృథివీతోఽగ్నిర్బిందో రిందు స్తత్సంపాతా త్తదర్క ఇతి క్లీంకారా దజస్రం

పదమంత్రము జపించుచు, పంచాంగమును, ద్యావాభూమి సూర్యాచంద్రమసులను, తద్రూపముగా బ్రహ్మను పొందుచున్నాడు. ఆ విషయమై శ్లోకము.

మం.శ్లో॥ క్లీమిత్యేత దాదా వాదాయ కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయేతి బృహ న్మానవ్యా సకృ దుచ్చరే ద్యోఽసౌ గతి స్తస్యాస్తి మంక్షు నాన్యా గతి స్స్యాదితి భక్తి రస్య భజనం తదిహాముత్రోపాధినైరాశ్యేనాముష్మి న్మనః కల్పనమ్, ఏతదేవచ నైష్కర్మ్యమ్, కృష్ణం తం విప్రా బహుధా యజంతి, గోవిందగ్ం సంతం బహుధా ఆరాధయంతి, గోపీజనవల్లభో భువనాని దధ్రే, స్వాహాశ్రితో జగ దైజత్సురేతాః, వాయుర్యథైకో భువనం ప్రవిష్టో జన్యేజన్యే పంచరూపో బభూవ, కృష్ణ స్తథైకోఽపి జగద్ధితార్థగ్ం శబ్దేనాసౌ పంచపదో విభాతీతి తే హో చు రుపాసనమేతస్య పరమాత్మనో. గోవిందస్యాఖిలాధారిణో బ్రూహీతి, తా నువాచ య త్తస్యపీఠగ్ం హైరణ్యాష్ట పలాశ మంబుజంతదంతరాళికానలాస్త్ర యుగం తదంతరాళాద్యర్ణాఖిలబీజం కృష్ణాయ నమ ఇతి బీజాద్యగ్ం సబ్రహ్మణ మాదాయా నంగ గాయత్రీం యథావ ద్వ్యాలిఖ్య భూమండలగ్ం శూలవేష్టితం కృత్వాంగ వాసుదేవాది రుక్మిణ్యాది స్వశక్తిం నందాదివసుదేవాది పార్థాది నిధ్యాదివీతం యజే త్సంధ్యాసు ప్రతిప త్తిభి రుపచారై స్తేనాస్యాఖిలం భవత్యఖిలం భవతీతి, తదిహ శ్లోకా భవంతి. [౩]

తా:- క్లీం అని మొదట తీసికొని, కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ అని బృహద్భానవిచే స్వాహా ఒకసారి ఉచ్చరించవలెను. ఏగతియున్నదో అది అతనికి ఉన్నది. మరొకగతి కలగదు అని. భక్తి అనగా భజనము. అది ఇహలోకమున - పరలోకమున ఉపాధి నైరాశ్యముచే ఆముష్మికమునకు మనఃకల్పనము. ఇదే నైష్కర్మ్యము. ఆ కృష్ణుని విప్రులు బహువిధములుగా పూజింతురు. గోవిందుగా అనేకరీతుల ఆరాధింతురు. గోపీజనవల్లభుడు లోకములను ధరించును, స్వాహాశ్రితుడు జగత్తును వృద్ధిపొందించును. భువనములను ప్రవేశించిన వాయువు ప్రాణి ప్రాణియందు ఎట్లు పంచరూపుడయ్యెనో, అట్లే ఒక్కడైనా కృష్ణుడు జగద్ధితము నిమిత్తమై పంచపదుడై [మంత్రరూపమున] ప్రకాశించుచున్నాడు. వారడిగిరి - పరమాత్మయు. అఖిలాధారియునైన గోవిందునియొక్క ఉపాసనమును చెప్పుమని. వారిని గురించి పలికెను. అతనియొక్క పీఠము హిరణ్మయమైనది. అష్టదళ పద్మము. తదంతరాళమున అనలాస్త్రయుగమున్నది. దానిమధ్యలో కృష్ణాయనమః అని వర్ణాఖిల బీజముండును. బ్రహ్మకూడిన అనంగగాయత్రి యథావత్తుగా లిఖించి, భూమండలమును శూలవేష్టితముచేసి, వాసుదేవాది రుక్మిణ్యాది శక్తిని నందాది వసుదేవాది పార్థాది నిధ్యాది సహితముగా త్రిసంధ్యలందు ప్రతిపత్తులచేతను, ఉపచారములచేతను. పూజింపవలెను. దానిచే నితనికి సమస్తము కలుగును. ఇక్కడ శ్లోకములున్నవి.

మం.శ్లో॥ ఏకో వశీ సర్వగః కృష్ణ ఈడ్య ఏకోఽపిసన్ బహుధా యో విభాతి, తం పీఠగం యేఽనుభజంతి ధీరా స్తేషాగ్ంసిద్ధి శ్శాశ్వతీ నేత రేషామ్, నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్, తం పీఠగం యేఽనుభజంతి ధీరా స్తేషాగ్ం సుఖగ్ం శాశ్వతం నేత రేషామ్, ఏతద్విష్ణోః పరమం పదం యే నిత్యోద్యుక్తా స్తం యజంతే నకామాత్, తేషా మసౌ గోపరూపః ప్రయత్నాత్ ప్రకాశయే దాత్మపదం తదేవ, యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో విద్యాం తస్మై గోపయతిస్మ కృష్ణః, తగ్ంహ దేవమాత్మ బుద్ధిప్రకాశం ముముక్షు శ్శరణం వ్రజేత్, ఓంకారే ణాంతరితం యే జపంతి గోవిందస్య పంచపదంమనుమ్, తేషా మసౌ దర్శయే దాత్మరూపం తస్మా న్ముముక్షు రభ్యసే న్నిత్యశాంత్యై, ఏతస్మా ఏవ పంచపదా అభూవన్ గోవిందస్య మనవో మానవానామ్ [4]

తా:- ఏకుడు, వశి, సర్వగుడునైన కృష్ణుడు స్తుతింపదగినవాడు. ఎవరు ఒక్కడే అయియుండియు బహువిధములుగా ప్రకాశించుచున్నాడో పీఠగుడైన అతని నే పండితులు సేవింతురో, వారికి శాశ్వతమైన సిద్ధికలుగును; ఇతరులకు కల్గదు. నిత్యులలో నిత్యుడు, చేతనములలో చేతనుడు, బహువులలో ఒక్కడై కోరికలను తీర్చుచున్నాడో, పీఠగుడైన ఆ కృష్ణు నే పండితులు సేవింతురో వారికి శాశ్వతసుఖము కల్గును; ఇతరులకు కల్గదు. విష్ణువు యొక్క పరమపదము నెవరు నిత్యోద్యుక్తులై, కామములేనవారై సేవింతురో, వారికితడు గోపరూపుడై ప్రయత్నించి, ఆత్మపదము స్పష్టపరచును; అదే పరమపదము. ఎవరు బ్రహ్మను ముందుగా సృష్టించెనో, ఏ కృష్ణుడు అతనికి విద్యను రక్షించెనో, ఆ ఆత్మబుద్ధి ప్రకాశకుడైన దేవుని ముముక్షువై శరణు పొందవలెను. ఓంకారముతోనున్న గోవింద పంచపద మంత్రము నెవరు జపింతురో, వారికితడు ఆత్మరూపమును చూపును; కాన ముముక్షులై నిత్యశాంతికై అభ్యసించవలెను. గోవిందుని మూలమంత్రములు ఇందుకే పంచపదములైనవి.

మం.శ్లో॥ దశార్ణాద్యా స్తేఽపి సంక్రందనాద్యై రభ్యస్యంతే భూతికామై ర్యథావత్, తే పప్రచ్ఛు స్తదుహోవాచ బ్రహ్మసదనం చరతో మే ధ్యాతఃస్తుతః పరమేశ్వరః పరార్ధాంతే సోఽబు ధ్యత కోపదేష్టా మే పురుషః పురస్తా దావిర్బభూవ, తతః ప్రణతో మయానుకూలేన హృదా మహ్య మష్టాదశార్ణం స్వరూపగ్ం సృష్టయే దత్వాఽంతర్హితః, పునస్తే సిసృక్షతో మే ప్రాదురభూ త్తే ష్వక్షరేషు, విభజ్య భవిష్య జ్జగద్రూపం ప్రకాశయన్ తదిహకాదా కాశాత్ పృథివీతోఽగ్నిర్బిందో రిందు స్తత్సంపాతా త్తదర్క ఇతి క్లీంకారా దజస్రం

కృష్ణాదాకాశం ఖాద్వాయురుత్తరా త్సురభీ విద్యాః ప్రాదురకార్ష మకార్ష మితి తదుత్తరాత్ స్త్రీపుమాదిభేదగ్ం సకలమిదగ్ం సకల మిదమితి. ఏతస్యైవ యజనే చంద్రధ్వజో గత మోహ మాత్మానం వేదయతి, ఓంకారాశికం మునుమావర్తయే త్సఙ్గరహితోఽభ్యానత్ తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః, దివీవ చక్షు రాతతమ్, తస్మా దేనం నిత్యమావర్తయే, నిత్యమావర్తయేదితి. తదాహు రేకే యస్య ప్రథమపదాద్భూమిః ద్వితీయపదా జ్జలం తృతీయపదా త్తేజ శ్చతుర్థపదా ద్వాయు శ్చరమపదా ద్వ్యోమేతి వైష్ణవం పంచవ్యాహృతిమయం మంత్రం కృష్ణావభాసకం కైవల్యస్య సృత్యై సతత మావర్తయేత్సతత మావర్తయే దితి. [5]

తా:- దశాక్షర మంత్రముకూడ భూతికాములగు సంక్రందననాదులచె యథావిధిగా అభ్యసింపబడుచున్నది. వారికిగిరి - అతడు చెప్పెను. బ్రహ్మసదనమున సంచరించుచున్న నాకు, ధ్యానింపబడి, స్తుతింపబడి, పరమేశ్వరుడు పరార్ధాతమున మేల్కాంచెను. నాకు ఉపదేష్ట యెవరోః ఆ పురుషుడు నాయెదుట ప్రత్యక్షమయ్యెను, అంతట నమస్కరించబడి, అనుకూలమైన హృదయముతో నాకొరకు అష్టాదశవర్ణ మంత్రమును స్వరూపము చెప్పి సృష్టింపుమని, అంతర్ధానమయ్యెను. తిరిగివారు సృష్టింపగోరిన నాయెదుట ఆ అక్షరములందు ప్రత్యక్షమయ్యెను. భవిష్యజ్జగత్ స్వరూపమును విభజించి చూపుచు, దానికక్కడ కవలన, ఆకాశము, దానినుండి పృథివి, పృథివివలన అగ్ని, బిందువువలన చంద్రుడు, తత్పంతము వలన సూర్యుడు అని క్లీంకారమునుండి ఎల్లపుడు, కృష్ణుని వలన ఆకాశము, ఆకాశమువలన వాయువు, దానినుండి సురభివిద్యలను ప్రాదుర్భవింప జేసితిని. తదుత్తరమువలన స్త్రీ పురుషాది భేదమైన ఈ సకలము కల్గినది. దీని యజనమున చంద్రధ్వజుడు మోహరహితుడై ఆత్మను తెలుపుచున్నాడు. ఓంకారాదికమైన మూల మంత్రమును సంగ రహితుడై జపించవలెను. స్వర్గమున తేజస్సుగా వ్యాప్తమైన ఆ విష్ణుపరమపదమును పండితులెప్పుడును చూచెదరు. కాన దీనిని నెప్పుడును జపించవలెను. కొందరన్నారు - దేని ప్రథమ పదమునుండి భూమి, ద్వితీయ పదమునుండి జలము, తృతీయ పదమునుండి తేజస్సు, చతుర్థపదమునుండి వాయువు, పంచమపదమునుండి ఆకాశము పుట్టెనో, వైష్ణవమైన పంచవ్యాహృతిమయమైన యీ మంత్రము కృష్ణావభాసకము, ముక్తికై ఎల్లప్పుడును జపించవలెను.

మం.శ్లో॥ తదత్ర గాథాః. యస్య ప్రథమపదాద్భూమిః ద్వితీయపదా త్సలిలోద్భవః, తృతీయా త్తేజ ఉద్భూతం చతుర్థా ద్గంధవాహనః, పంచమా దమ్బరోత్పత్తి స్తమేవైకగ్ం, సమభ్యసేత్, చంద్రధ్వజోఽగమద్విష్ణోః పరమం పద మవ్యయమ్, తతో విశుద్ధం విమలం విశోకమశేషలోభాది నిరస్తసంగమ్, యత్తత్పరం పంచపదం తదేవ సవాసుదేవో నయతోఽన్యదస్తి, తమేకం గోవిందగ్ం సచ్చిదానందవిగ్రహమ్ పంచపదం బృందావన సురభూరుహ

తలాసీనగ్ం సతతం మరుద్గణోఽహం పరమయాస్తుత్యాస్తోష్యామి, ఓం నమో విశ్వరూపాయ విశ్వస్థిత్యంతహేతవే, - విశ్వేశ్వరాయ విశ్వాయ గోవిందాయ నమో నమః, నమో విజ్ఞానరూపాయ పరమానందరూపిణే, కృష్ణాయ గోపీనాథాయ గోవిందాయ నమో నమః, నమః కమలనేత్రాయ నమః కమలమాలినే, నమః కమలనాభాయ కమలాపతయే నమః, బర్హాపీడాభిరామాయ రామాయాకుంఠమేధసే, రమామానస హగ్ంసాయ గోవిందాయ నమో నమః, కంసవంశవినాశాయ కేశిచాణూరఘాతినే, వృషభధ్వజవంద్యాయ పార్థసారథయే నమః [6]

తా:- దాని కిక్కడ గాథలు - దీని ప్రథమ పదమునుండి భూమి, రెండవ పదమునుండి నీరు, మూడవ పదమునుండి తేజస్సు, నాల్గవపదమునుండి వాయువు, అయిదవ పదమునుండి ఆకాశము పుట్టెనో, దానినొక్క మంత్రమునే అభ్యసింపవలెను. చంద్రధ్వజుడు విష్ణువుయొక్క అవ్యయమైన పరమపదమును పొందెను. కాన అది విశుద్ధము, విమలము. విశోకము, సర్వలోభాది సంగరహితమున్ను. ఆ పదమేదో అదే పంచపదము, అదే వాసుదేవుడు, వేరేదియు కాదు. ఆ ఏకుడగు గోవిందుని, సచ్చిదానంద విగ్రహుని, పంచపదుని, బృందావనమున కల్పవృక్షమునీడన కూర్చున్నవానిని, మరుద్గణమైన నేను పరమస్తుతిచే స్తుతింపగలను. విశ్వరూపుడు, విశ్వముయొక్క స్థితికి, అంతమునకు కారణమైన విశ్వేశ్వరుడు, విశ్వరూపుడు, నైన గోవిందునకు నమస్కారము. విజ్ఞానరూపుడు, పరమానందరూపి, కృష్ణుడు, గోపీనాథుడునైన గోవిందునకు నమస్కారము. కమలనేత్రునకు, కమలమాలికి, కమలనాభునకు, కమలాపతికి నమస్కారము, నెమలిపింఛముతో అభిరాముడును మొరవోని బుద్ధికల, రామునకు, రమాదేవి మానసహంసుడగు గోవిందునకు నమస్కారము. కంసవంశవినాశి, కేశిచాణూరఘాతి, వృషభధ్వజవంద్యుడునైన పార్థసారధికి నమస్కారము.

మం.శ్లో॥ వేణునాదవినోదాయ గోపాలా యాహి మర్దినే, కాళిందీకులలోలాయ లోలకుండలధారిణే, వల్లవీవదనాంభోజమాలినే నృత్తశాలినే, నమః ప్రణతపాలాయ శ్రీకృష్ణాయ నమో నమః, నమః పాప ప్రణాశాయ గోవర్ధనధరాయ చ, పూతనా జీవితాంతాయ తృణావర్తాసుహారిణే, నిష్కళాయ విమోహాయ శుద్ధాయాశుద్ధవైరిణే, అద్వితీయాయ మహతే శ్రీకృష్ణాయ నమో నమః, ప్రసీదపరమానంద ప్రసీద పరమేశ్వర, ఆధివ్యాధిభుజంగేన దష్టం మాముద్ధర ప్రభో, శ్రీకృష్ణ రుక్మిణీకాంత గోపీజనమనోహర, సగ్ంసారసాగరే మగ్నం మాముద్ధర జగద్గురో, కేశవ క్లేశహరణ నారాయణ జనార్దన, గోవింద పరమానంద మాం సముద్ధర మాధవ, అథైవగ్ం స్తుతిభి రారాధయామి, తథా యూయం పంచపదం జపంతః

శ్రీకృష్ణం ధ్యాయంరి స్పగ్ం స్పృతిం తరిష్యథేతి హోవాచ హైరణ్యగర్భః, అముం పంచ పదం మను మావర్తయే ద్య స్ప యా త్యనాయాసతః కేవలం తత్పదం తత్, అనేజదేకం మనసో జవీయో నైనద్దేవా అప్నువన్ పూర్వ మర్ష దితి, తస్మాత్ కృష్ణ ఏవ పరమో దేవ స్తం ధ్యాయే త్తగ్ం రసయే త్తం యజే త్తం భజే దోంతత్పది త్యుపనిషత్ (గోపాల పూర్వతాపిన్యుపనిష త్సమాప్తా) [7]

తా:- వేణునాద వినోదుడు, గోపాలుడు, అహిమర్దనుడు, కాళిందీకుల లోలుడు, లోలకుండలధారి, గోపీ ముఖపద్మ సూర్యుడు, వృత్తశాలి, ప్రణతులను పాలించు కృష్ణునకు నమస్కారము. పాపనాశకుడు. గోవర్ధనధరుడు పూతనా జీవితాపహారి, తృణావర్త ప్రాణహారి, నిష్కళుడు, విమోహుడు, శుద్ధుడు, అశుద్ధవైరి, అద్వితీయుడు, మహాత్ముడునైన శ్రీకృష్ణునకు నమస్కారము. పరమానంద ప్రసన్నుడవగుము. పరమేశ్వరా! ఆదివ్యాధులనెడి పాముచే కరువబడిన నన్ను. హే ప్రభో! ఉద్ధరించుము. శ్రీకృష్ణా, రుక్మిణీకాంతా, గోపీజన మనోహరా! జగద్గురో! సంసారసాగరమగ్నుడనైన నన్ను ఉద్ధరించుము. కేశవా! క్లేశహరణా! నారాయణా! జనార్దనా! గోవిందా! పరమా నందా! మాధవా! నన్ను ఉద్ధరింపుము, ఇక ఇట్లు స్తుతులచే ఆరాధింతును. మీరు అట్టే పంచపద మంత్రమును జపించుచు, శ్రీకృష్ణుని ధ్యానించుచు, సంసారమును తరించుడు అని ఆ హిరణ్యగర్భుడనెను. ఎవడీ పంచపదమంత్రము జపించునో, వాడనాయాసముగా కేవలము తత్పదమును పొందును. దోషరహితము, ఏకము, మనోవేగముకలదీనిని దేవతలు పూర్వము పొందలేక పోయిరి. కాన కృష్ణుడే పరమదైవము, అతనినే ధ్యానించవలెను; అతనినే ఆనందింప వలెను. అతనినే పూజించవలెను. అతనినే భజించవలెను. ఓం తత్సత్. ఇది ఉపనిషత్తు. (గోపాలపూర్వతాపిన్యుపని షత్తు సమాప్తము.) (అథర్వణ వేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A;Ph,d; గారు.)

గోపాలోత్తరతాపిన్యుపనిషత్-95 (B)

(అథర్వణ వేదాంతర్గతము)(అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

మం. శ్లో॥ ఓమ్. ఏకదాహి వ్రజస్త్రియ స్సకామా శ్శర్వరీ ముషిత్వా సర్వేశ్వరం గోపాలం కృష్ణ మూచిరే, ఉవాచ తాః కృష్ణ అముకస్మై బ్రాహ్మణాయ భైక్షం దాతవ్య మితి దుర్వాసస ఇతి, కథం యాస్యామో జలం తీర్త్వా

యమునాయా యత శ్రేయో భవతి కృష్ణేతి, బ్రహ్మచారీత్యుక్త్వా మార్గం వో దాస్యతి [1]

తా:- ఒకప్పుడు గోపస్త్రీలు కోరికలుకల్గి, రాత్రి ఉపవాసము ఉండి సర్వేశ్వరుడైన గోపాలుని, కృష్ణుని అడిగిరి. కృష్ణుడు వారితో - ఈ దుర్వాసుడైన బ్రాహ్మణునికి భైక్షమియ్యదగినదని చెప్పెను. యమునాజలము నెట్లు దాటి వెళ్ళగలము? శ్రేయస్సు ఎట్లగును కృష్ణా! అనగా - నేను బ్రహ్మచారిని చెప్పితి నఁగా మార్గము మీకిచ్చుననెను.

మం.శ్లో॥ యం మాగ్ంస్మృత్వా అగాధా గాధా భవతి, యం మాగ్ం స్మృత్వా అపూతః పూతో భవతి, యం మాగ్ం స్మృత్వా అవ్రతీ వ్రతీ భవతి, యం మాగ్ం స్మృత్వా సకామో నిష్కామో భవతి, యం మాగ్ం స్మృత్వా అశ్రోత్రియః శ్రోత్రియో భవతి, యం మాగ్ం స్మృత్వాఽఽగాధతల స్పర్శ రహితాపి సర్వా సరిద్గాధా భవతి, శ్రుత్వా తద్వాక్యగ్ం హి వై రౌద్రగ్ం స్మృత్వా తద్వాక్యేన తీర్త్వా తత్పార్యాగ్ంహి వై గత్వా శ్రమగ్ం పుణ్యతమగ్ం హి వై నత్వా మునిగ్ం శ్రేష్ఠతమగ్ం హి వై రౌద్రంచేతి దత్వాస్మై బ్రాహ్మణాయ క్షీరమయం ఘృతమయ మిష్ట తమగ్ం హి వై మృష్ట తమగ్ం హి తుష్టః స్నాత్వా భుక్త్వా హిత్వాఽఽశిషమ్, ప్రయుజ్యాన్నం జ్ఞాత్వాదాత్, తా ఊచుః కథం యాస్యామో తీర్త్వా సౌర్యామ్, సహోవాచ మునిర్దూర్వాశినమ్, మాగ్ంస్మృత్వా వో దాస్యతీతి మార్గమ్, తాసాం మధ్యేహి శ్రేష్ఠా గాంధర్వీ హ్యువాచ, తగ్ంహి వై తాభిరేవమ్ కథం కృష్ణో బ్రహ్మచారీ కథం దూర్వాశనో ముని స్తాగ్ంహి ముఖ్యాం విధాయ పూర్వ మను కృత్వా తూష్ణీమాసుః, శబ్దవానాకాశ శ్శబ్దాకాశాభ్యాం భిన్న స్తస్మి న్నాకాశ స్తిష్ఠ త్యాకాశే తిష్ఠతి సహ్యాకాశ స్తన్న వేదస హ్యాత్మాఽహం కథం భోక్తా భవామి [2]

తా:- ఏనన్ను తలచిన అగాధములు [లోతైనవి] గాధలు - లోతులేనివి అగునో, ఏ నన్ను స్మరించిన అపవిత్రుడు పవిత్రుడగునో, ఏనన్ను స్మరించిన వ్రతములేనివాడు వ్రతియగునో, సకాముడు నిష్కాముడగునో, అశ్రోత్రియుడు శ్రోత్రియుడగునో, ఏనన్ను స్మరించి అగాధతలస్పర్శకలదైనను నది దాటవీలైనదగునో, అట్టినన్ను స్మరించుడు అనెను. వారా వాక్యమును విని రుద్రవాక్యమున్స్మరించి, ఆ వాక్యముచే యమునను దాటి, దూర్వాసాశ్రమము నకు వెళ్ళి, పుణ్యతముడు శ్రేష్ఠతముడునైన రుద్రాంశసంభూతుడైన దుర్వాసుని నమస్కరించి, ఆ బ్రాహ్మణునకు క్షీరమయము, ఘృతమయము, ఇష్టతమము, మృష్టమునైన భోజనము పెట్టిరి. అతడు సంతోషించి, స్నానముచేసి, భుజించి ఆశీర్వదించి, అన్నము నిచ్చెను. వారన్నారు - "యమునవెట్లు దాటుదుము" అని. ఆముని "దూర్వాశినైన

నన్ను స్మరించిన మీకు మార్గమునిచ్చు ననెను వారిలో శ్రేష్ఠురాలగు గాంధర్వి అడిగినది కృష్ణుడు బ్రహ్మచారియెట్లు? ముని దూర్వాశుడెట్లు? అని తక్కినవారు ఆమెను ముఖ్యురాలిగాచేసి ఊరకుండిరి శబ్దముకల ఆకాశము శబ్దాకాశములకన్న భిన్నమైనది దానియందాకాశమున్నది ఆకాశమాకాశమున ఉన్నది అదెరుగదు అదే నేను నేను భోక్తనెట్లగుదును?

౯౦ శ్లో॥ స్పర్శవా న్వాయుః స్పర్శవాయుభ్యాం భిన్న స్తస్మి న్వాయు స్తిష్ఠతి వాయౌ తిష్ఠతి వాయు స్తం నవేద సహ్యాత్మాహం కథం భోక్తా భవామి, రూపవ దిదం తేజో రూపాగ్నిభ్యాం భిన్న స్తస్మి న్నగ్ని స్తిష్ఠ త్యగ్ని స్తం నవేద సహ్యాత్మాహం కథం భోక్తా భవామి, రసవత్య ఆపో రసాద్భ్యాం భిన్న స్తా న్వప్సు తిష్ఠన్త్యాప స్తిష్ఠం త్యాప స్తన్న విదు స్సహ్యాత్మాహం కథం భోక్తా భవామి గంధవతీయం భూమి ర్గంధ భూమిభ్యాం భిన్న స్తస్యాం భూమౌ తిష్ఠతి భూమి స్తిష్ఠతి భూమి స్తం న వేద సహ్యాత్మాహం కథం భోక్తా భవామి, ఇదగ్ంహి మన ఏవేదం మనుతే తానీదగ్ంహి గృహ్ణాతి యత్ర సర్వ మాత్మైవాఽభూత్తత్రవా కుత్ర మనుతే కథం వా గచ్ఛతీతి స హ్యాత్మాహం కథం భోక్తా భవామి, అయగ్ంహి కృష్ణో యోవోహిష్ఠేష శ్శరీర ద్వయకారణం భవతి [౨]

తా స్పర్శకలవాయువు స్పర్శవాయువులకన్న భిన్నమైనది దానియందు వాయువుండును వాయువునందు వాయువుండును దానినెరుగదు అది ఆత్మ నేనెట్లు భోక్తనగుదును? ఈ తేజస్సు రూపముకలది రూపాగ్నులకన్న భిన్నమైనది దానియందగ్ని ఉన్నది అగ్ని దానినెరుగదు ఆ ఆత్మనైన నేనెట్లు భోక్తనగుదును రసము (రుచి) కలవి నీళ్ళు రసజలములకన్నలేదు వాటియందు జలమున్నవి జలములు దానినెరుగవు ఆ ఆత్మను నేనెట్లు భోక్తనగుదును ఈభూమి గంధవతి గంధభూములకన్న వేరైనది ఆ భూమియందు భూమియున్నది దానినెరుగదు ఆ యాత్మనైన నేనెట్లు భోక్తనగుదును? ఈ మనస్సే దీనిని మననము చేయును ఇది వాదినిగ్రహించుచున్నది ఎక్కడ సర్వము ఆత్మయే అయ్యెనో అక్కడ దేనిని మననము చేయును? ఎట్లుగా నడచును? ఆ యాత్మనే నెట్లు భోక్తనగుదును? ఈ కృష్ణుడు ఎవడు? శరీరద్వయ కారణము

౯౧ శ్లో॥ ద్వా సువర్ణౌ భవతో బ్రహ్మణోఽహగ్ం సంభూత స్తథేతరో భోక్తా భవత్యన్యోహి సాక్షీభవతీతి వృక్షధర్మే తౌ తిష్ఠత అతో భోక్తృభోక్తారౌ పూర్వోహి భోక్తా భవతి తథేతరో భోక్తా కృష్ణో భవతీతి యత్ర విద్యా విద్యే నవిదామో విద్యావిద్యాభ్యాం భిన్నో విద్యామయో హి య స్స్యకథం విషయీ భవతీతి యోహవై కామేన కామాన్ కామయతే స కామీ భవతి యోహవై త్వకామేన కామాన్ కామయతే సోఽకామోభవతి జన్మజరాభ్యాం

భిన్నః స్థాణు రయ మచ్ఛేద్యోఽయం యోఽసౌ సూర్యేతిష్ఠతి యోఽసౌగోషు తిష్ఠతి యోఽసౌ గోపాన్ పాలయతి యోఽసౌ సర్వేషు దేవేషు తిష్ఠతి యోఽసౌ సర్వై ర్దేవై ర్గీయతే యోఽసౌ సర్వేషు భూతేష్వావిశ్య భూతాని విదధాతి సవోహి స్వామీ భవతి సా హోవాచ గాంధర్వీ కథం వా స్వస్మాసు జాతో గోపాల కథం వా జ్ఞాతోఽసౌ త్వయా మునే కృష్ణః కొవాస్య మంత్రః కిం స్థానం కథం వా దేవక్యాం జాతః కో వాస్య జాయా గ్రామో భవతి కీదృశీ పూజాఽస్య గోపాలస్య భవతి [4]

తా- బ్రహ్మకు సుపర్ణు లిద్దరున్నారు నేను ఉన్నాను ఇతరుడు భోక్తఅగుచున్నాడు అన్యుడు సాక్షిగా నున్నాడు వారిద్దరును ఒకవృక్షమందే ఉన్నారు కాననే భోక్త అభోక్తయు పూర్వుడు భోక్త ఇతరుడు కృష్ణుడు అభోక్త అని విద్యావిద్యలను తెలియుము విద్యావిద్యలకన్న భిన్నుడై విద్యామయుడెవడో వాడు విషయమెట్లు అగును? ఎవడు కామముచే కామములను కోరునో వాడు కామియగును ఎవడైతే అకామముచే కామములను కోరునో వాడు అకాముడగును జన్మ జరలకన్న భిన్నుడు స్థాణుడు అచ్ఛేద్యుడు ఎవడు సూర్యునియందున్నాడో ఎవడు గోవులయందున్నాడో ఎవడు గోవులను పాలించుచున్నాడో ఎవడు సర్వదేవతలందు నున్నాడో ఎవడి దేవతలందరి చేతను గానము చేయబడుచున్నాడో ఎవడి భూతములన్నిటి యందును ప్రవేశించి భూతములను చేయునో అతడు మీ ప్రభువు ఆ గాంధర్వి అడిగినది మాలో పుట్టిన గోపాలుడు నీచే ఎట్లు తెలియబడినాడు? అతని మంత్రమేమిది? స్థానమేది? దేవకి యందెట్లు పుట్టెను? అతని భార్యలెవరు? ఈ గోపాలునిపూజ యెట్టిది?

మం శ్లో సాక్షాత్ ప్రకృతిపరోఽయమాత్మా గోపాలః కథంత్వవతీర్ణోభూమ్యాగ్ంహి వైసా గాంధర్వీముని మువాచ సహోవాచ తాగ్ంహివై పూర్వం నారాయణో యస్మింల్లోకా ఓతాశ్చ ప్రోతాశ్చ తస్యహృత్పద్మా జ్ఞాతోఽబ్జయోని స్తప స్తప్త్వా తస్మైహ వరం దదౌ సమమప్రశ్న మేవ వవ్రే తగ్ంహాస్మై దదౌ సహోవాచాబ్జయోనిర్యోవా అవతారాణాం మధ్యే శ్రేష్ఠోవతారః కో భవతి యేన లోకా స్తుష్టాభవంతి యగ్ం స్మృత్వా ముక్తా అస్మా త్సంసారా ద్భవంతి కథం వా స్యావతారస్య బ్రహ్మతా భవతి సహోవాచ తగ్ంహివై నారాయణో దేవ స్సకామ్యా మేరోః శృంగే యథా సప్తపుర్యో భవంతి తథా నిష్కామ్యా సకామ్యా భూగోళచక్రే సప్తపుర్యో భవంతి తాసాం మధ్యే సాక్షా ద్బ్రహ్మ గోపాలపురీ భవతి సకామ్యా నిష్కామ్యా దేవా వాగ్ం సర్వేషాం భూతానాం భవతి అథాస్య భజనం భవతి యథాహివై సరసి పద్మం తిష్ఠతి తథా భూమ్యాం తిష్ఠతి చక్రేణ రక్షితా మధురా తస్మా ద్గోపాలపురీ భవతి బృహత్ బృహద్వనం మధోర్మధువనం తాళస్తాళవనం కామ్యం కామవనం బహుళా బహుళవనం కుముదః కుముదవనం ఖదిరః ఖదిరవనం భద్రో భద్రవనం ఖాండీర ఇతి [5]

తా - సాక్షాత్తు ప్రకృతి పరుడగు ఆత్మ గోపాలుడుగా నెట్లు భూమిపై అవతరించెను? అని గాంధర్వి ముని నడిగెను ముని చెప్పెను ఎవనియందు లోకములన్నీ ఓతప్రోతములై - పూలు గ్రుచ్చబడినట్లు ఉండెనో ఆ నారాయణుడు ముందుగా ఉండెను అతని హృదయపద్మము నుండి బ్రహ్మ పుట్టెను తపస్సుచేయగా అతనికి వరమిచ్చెను అతడు కామప్రశ్ననే కోరెను దానినతడిచ్చెను ఆ బ్రహ్మ అడిగెను - అవతారములలో శ్రేష్ఠమైన అవతారమేది? దేనిచే లోకములు తుష్టినందునో ఎవనిని స్మరించి ఈ సంసారమునుండి ముక్తులగుదురో ఆ అవతారమునకు బ్రహ్మత్వ మెట్లుకల్గును? అతడనెను నారాయణ దేవుడు రమ్మడు మేరుపర్వత శిఖరమున సప్తనగరములున్నవి వాటిమధ్యలో గోపాలపురి బ్రహ్మ అగును సకామ్యము నిష్కామ్యము దేవతలకు సర్వభూతములకు అగును అతని భజనము ఎట్లు? సరస్సునందు పద్మముండునో అట్లే భూమియందు చక్రముచే మధురయున్నది కాన గోపాలపురియగును బృహత్తు బృహద్వనము మధువునకు మధువనము తాళము - తాళవనము కామ్యము - కామవనము బహుళము- బహుళవనము కుముదము - కుముదవనము ఖదిరము - ఖదిరవనము భద్రము - భద్రవనము ఖాండీరము

మం శ్లో॥ఖాండీరవనగ్ం శ్రీవనం లోహవనం బృందావన మేతైరావృతా పురీభవతి తత్రతే ష్వేవ గగనే ష్వేవం దేవా మనుష్యా గంధర్వా నాగాః కిన్నరా గాయంతి నృత్యంతీతి తత్ర ద్వాదశాదిత్యా ఏకాదశరుద్రా అష్టౌ వసవ స్సప్తమునయో బ్రహ్మ నారదశ్చ పంచ వినాయకా విశ్వేశ్వరో రుద్రేశ్వరోఽంబికేశ్వరో నీలకంఠేశ్వరో గోపాలేశ్వరో భద్రేశ్వర ఇత్యష్టౌ అన్యాని లింగాని చతుర్విగ్ంశతి ర్భవంతి ద్వేవనే స్తః కృష్ణవనం భద్రవనం తయో రంతర్ద్వాదశవనాని పుణ్యాని పుణ్యతమాని తేష్వేవ దేవా స్తిష్ఠన్తి సిద్ధా స్సిద్ధిం ప్రాప్తా స్తత్రహి రామస్య రామమూర్తిః ప్రద్యుమ్నస్య ప్రద్యుమ్నమూర్తి రనిరుద్ధ స్యానిరుద్ధమూర్తిః కృష్ణస్య కృష్ణమూర్తిః వనేష్వేవం మధురా సేయం ద్వాదశమూర్తయో భవంతి ఏకాగ్ంహి రుద్రా యజంతి ద్వితీయాం బ్రహ్మయజతి తృతీయాం బ్రహ్మజా యజంతి చతుర్థీం మరుతో యజంతి పంచమీం వినాయకా యంజతి షష్ఠీం వసవో యజంతి సప్తమీ మృషయో యజంతి అష్టమీం గంధర్వా యజంతి నవమీ మప్సరసో యజంతి దశమీ వై హ్యంతర్ధానే తిష్ఠ త్యేకాదశీతి స్వపదానుగా ద్వాదశీతి భూమ్యాం తిష్ఠతి [6]

తా - ఖాండీరవనము శ్రీవనము లోహవనము బృందావనము - వీటిచే ఆవరింపబడి పట్టణమున్నది అక్కడ ఆ గగనములందే దేవతలు గంధర్వులు నాగులు కిన్నరులు గానము చేయుదురు నాట్యము చేయుదురు ద్వాదశాదిత్యులు అష్టవసువులు సప్తమునులు బ్రహ్మ నారదుడు పంచ వినాయకులు విశ్వేశ్వరుడు రుద్రేశ్వరుడు అంబికేశ్వరుడు నీలకంఠేశ్వరుడు గోపాలేశ్వరుడు భద్రేశ్వరుడు అని ఎనమండుగురు ఇంకా ఇతరములైనవి 24 ఉన్నవి కృష్ణవనము భద్రవనము అని రెండు వనములున్నవి వాటిలోపల పుణ్యములు పుణ్యతమములునైన

పంౘ్రెండు వనములున్నవి. వాటియందు దేవతలున్నారు. సిద్ధులు సిద్ధిని పొందినారు. అక్కడ రామునియొక్క రామ మూర్తి, ప్రద్యుమ్నుని ప్రద్యుమ్న మూర్తి, అనిరుద్ధని అనిరుద్ధమూర్తి, కృష్ణుని కృష్ణమూర్తి ఉన్నవి. ఆవనములందు మధుర, ద్వాదశమూర్తులు ఉన్నవి. ఒకమూర్తిని రుద్రులు పూజింతురు. రెండవదానిని బ్రహ్మ పూజించును. మూడవ దానిని బ్రహ్మజులు పూజింతురు. నాల్గవదానిని మరుత్తులు, అయిదవదానిని వినాయకులు, ఆరవదానిని వసువులు, ఏడవ దానిని సప్తఋషులు, ఎన్మిదవ దానిని గంధర్వులు, తొమ్మిదవదానిని అప్సరసలుపూజింతురు. పదవది అంతర్ధానమున ఉండును. పదకొండవది స్వపదానుగ, పంౘ్రెండవది భూమియందుండును.

మం.శ్లో॥ తాగ్ంహి యే యజంతి తే మృత్యుం తరంతి ముక్తిం లభంతే గర్భజన్మ జరా మరణ తాపత్రయాత్మక దుఃఖం తరంతి, తదప్యేతే శ్లోకాభవంతి, సంప్రాప్యమధురాగ్ం రమ్యాగ్ం సదా బ్రహ్మాదివందితామ్, శంఖచక్రగదా శార్ఙ్గరక్షితాం ముసలాదిభిః, యత్రాసౌ సంస్థితః కృష్ణః స్త్రీభి శ్శక్త్యా సమాహితః, రమానిరుద్ధప్రద్యుమ్న రుక్మిణ్యాసహితో విభుః, చతుశ్శబ్దో భవే దేకో హ్యోంకారస్య ఉదాహృతః, తస్మాదేవ పరోరజసేతి, సోహ మి త్యవధార్యాత్మానం గోపాలోఽహమితి, భావయే త్సమోక్ష మశ్నుతే సబ్రహ్మత్వ మధి గచ్ఛతి సబ్రహ్మవిద్భవతి సగోపా జ్జీవా నాత్మత్వేవ సృష్టి పర్యంత మాలాతి సగోపాలో భవతిహ్యోం తత్సోహం పరంబ్రహ్మ కృష్ణాత్మకో నిత్యానందైక స్వరూప స్సోఽహ మోం త ద్గోపాలోఽహమేవ పరగ్ంసత్య మబాధితం సోఽహ మిత్యాత్మాన మాదాయ మన సైక్యం కుర్యా దాత్మానం గోపాలోఽహమితి భావయేత్, సఏవావ్యక్తోఽనంతో నిత్యో గోపాలః [7]

తా:- దానినెవరు పూజింతురో వారు మృత్యువును తరింతురు. ముక్తిని పొందుదురు. గర్భ, జన్మ, జరా, మరణ తాపత్రయాత్మక దుఃఖమును తరింతురు. దానికి శ్లోకములున్నవి. రమ్యము, బ్రహ్మాదివందితము, శంఖ, చక్ర, గదా, శార్ఙ్గ రక్షితము. ముసలాది రక్షితమైన మధురను పొంది, స్త్రీలతోను, శక్తితోను కూడినవాడై కృష్ణుడు, రమా, అనిరుద్ధ, ప్రద్యుమ్న, రుక్మిణీ సహితుడైన విభుడున్నాడు. చతుశ్శబ్దము ఒకటి ఓంకారమున కుదాహరింపబడినది. అందుకే "పరోరజసా" అని, సోహం అని నిశ్చయించి, తనను గోపాలోహం అని భావించవలెను. వాడు మోక్షము పొందును; బ్రహ్మత్వము పొందును; బ్రహ్మవేత్తయగును; గోపులతోకూడిన జీవులను ఆత్మగా సృష్టిపర్యంతము తెలిసికొన్నవాడు గోపాలుడగును. ఓం తత్సత్, సోహం పరం బ్రహ్మ, కృష్ణాత్మకుడను, నిత్యానందైక స్వరూపుడను నేను, అని ఆత్మను తీసికొని, మనస్సుచే ఐక్యము చేయవలెను. తనను గోపాలోహం అని భావించవలెను. వాడే అవ్యక్తుడు, అనంతుడు, నిత్యుడు, గోపాలుడు.

మం శ్లో॥ మధురాయాగ్ం స్థితి ర్బ్రహ్మన్ సర్వదా మే భవిష్యతి శంఖచక్రగదాపద్మ వనమాలా ధరస్య వై, విశ్వరూపం పరంజ్యోతిః స్వరూపగ్ం రూపవర్జితమ్ మధురామండలే యస్తు జంబూద్వీపస్థితోఽపివా, యోఽర్చయేత్ ప్రతిమాం మాంచ సమే ప్రియతరో భువి, తస్యా మధిష్ఠితః కృష్ణరూపీ పూజ్యః త్వయాసదా చతుర్ధాచాస్యావతారా భేదత్వేన యజంతి మామ్ యుగానువర్తినో లోకా యజంతీహ సుమేధసః గోపాలగ్ం సానుజం కృష్ణగ్ం రుక్మిణ్యాసహ తత్పరమ్, గోపాలోఽహ మజో నిత్యః ప్రద్యుమ్నోహం సనాతనః, రామోఽహ మనిరుద్ధోఽహ మాత్మానం చార్చయే ద్బుధః, మయోక్తేన స ధర్మేణ నిష్కామేన విభాగశః, తైరహం పూజనీయో వై భద్రకృష్ణ నివాసిభిః, తద్ధర్మగతిహీనా యే తస్యాం మయి పరాయణాః, కలినా గ్రసితా యేవై తేషాం తస్యా మవస్థితిః యథా త్వగ్ం సహ పుత్రైస్తు యథారుద్రో గణైస్సహ, యథా శ్రియాభి యుక్తోఽహం తథా భక్తో మయి ప్రియః సహో వాచాబ్జయోనిః చతుర్భర్దేవైః కథమేకో దేవః స్యాదేక మక్షరం యద్విశ్రుత మనేకాక్షరం కథం సంభూతమ్ [౭]

తా. ఓ బ్రహ్మ శంఖ, చక్ర, గదా పద్మ వనమాలాధరుడనైన నాస్థితి ఎల్లప్పుడును మధురయందే ఉండును విశ్వరూపము పరంజ్యోతి రూపవర్జితమైన స్వరూపము మధురామండలమున ఉన్నది మధురలో ఉన్న వాడు గాని జంబూద్వీపస్థితుడుగాని నాప్రతిమనుగాని నన్నుగాని పూజించినవాడు నాకు ప్రియతరుడగును ఆ మధురలో ఉన్న కృష్ణరూపి నీచే నెల్లప్పుడును పూజ్యుడు నా అవతారముతో అభేదముగా యుగానువర్తులు బుద్ధిమంతులునైన లోకులు నన్ను పూజింతురు అనుజునితో కూడిన గోపాలుని కృష్ణుని రుక్మిణిని - నేను గోపాలుడను అజుడను నిత్యుడను సనాతనుడైన ప్రద్యుమ్నుడను రాముడను అనిరుద్ధుడను పండితుడు నన్ను పూజించవలెను నే చెప్పిన ధర్మముతో నిష్కామముగా విభాగముగా పూజించవలెను భద్రకృష్ణ నివాసులచే నేను పూజింపదగినవాడను ఆ ధర్మగతి హీనులు నాయందు పరాయణులై కలిగ్రసితులైన వారికి నేనేగతి నీవు పుత్రులతో నెట్లో రుద్రుడు గణములతో నెట్లో నేనెట్లు లక్ష్మితోనుందునో అట్లే భక్తుడు నాయందు ప్రియుడు బ్రహ్మ అన్నాడు - నల్గురు దేవతలతో ఒక్కడు దేవుడెట్లగును? ఏక మక్షరము విశ్రుతము కదా అనేకాక్షరమెట్లు అయినది

మం శ్లో॥ స హోవాచ తం హి పూర్వ మేకమేవాద్వితీయం బ్రహ్మాసీ త్తస్మాదవ్యక్త మేకాక్షరం తస్మాదక్షరా న్మహన్మహతోఽహంకార స్తస్మా దహంకారా త్పంచ తన్మాత్రాణి తేభ్యో భూతాని తైరావృత మక్షరం అక్షరోఽహ మోంకారోఽహ మజరోఽమరోఽభయోఽమృతో బ్రహ్మచ యం హి వై సముక్తోఽహ మన్మ్యక్షరోఽహ మస్మి సత్తా మాత్రం చిత్ స్వ

రూపం ప్రకాశం వ్యాపకం తథా, ఏక మేవాద్వయం బ్రహ్మ మాయయాచ చతుష్టయమ్, రోహిణీతనయో విశ్వ అకారాక్షరసంభవః తైజసాత్మక ప్రద్యుమ్న ఉకారాక్షరసంభవః, ప్రాజ్ఞాత్మకోఽనిరుద్ధోఽసౌ మకారాక్షరసంభవః అర్ధమాత్రాత్మకః కృష్ణో యస్మి న్విశ్వం ప్రతిష్ఠితమ్ కృష్ణాత్మికా జగత్కర్త్రీ మూలప్రకృతి రుక్మిణీ, వ్రజస్త్రీజనసంభూత శ్రుతిభ్యో బ్రహ్మసంగతః, ప్రణవత్వేన ప్రకృతి త్వం వదంతి బ్రహ్మవాదిన్య తస్మా దోంకార సంభూతో గోపాలో విశ్వసంస్థితః క్లీ మోంకార స్యైః కత్వం వదంతి బ్రహ్మవాదినః, మధురాయాం విశేషేణ మాం ధ్యాయన్ మోక్ష మశ్నుతే [౨]

తా. - అతడన్నాడు - ముందు ఒక్కడే అద్వితీయమైన బ్రహ్మ ఉన్నది దానినుండి అవ్యక్తమైన ఏకాక్షరము పుట్టెను ఆ అక్షరమునుండి మహత్తు మహత్తునుండి అహంకారము దానినుండి తన్మాత్రలు వాటినుండి భూతములు వాటిచే ఆవృతమైనది అక్షరము ఆ అక్షరమును నేను ఓంకారమను అజరుడు అమరుడు అభయుడు అమృతుడు బ్రహ్మను ముక్తుడను అక్షరుడను సత్తామాత్రము చిత్స్వరూపము ప్రకాశము వ్యాపకము - ఏకమే అద్వయమైన బ్రహ్మ మాయచే ఈ నాల్గుగానైనది రోహిణీతనయుడు విశ్వుడు అకారాక్షరసంభవుడు తైజసాత్మకుడైన ప్రద్యుమ్నుడు ఉకారాక్షర సంభవుడు ప్రాజ్ఞాత్మకుడైన అనిరుద్ధుడు మకారాక్షర సంభవుడు కృష్ణుడు అర్ధమాత్రాత్మకుడు అతనియందే విశ్వము ప్రతిష్ఠితమైయున్నది జగత్కర్త్రియైన మూలప్రకృతి రుక్మిణి కృష్ణాత్మిక గోపకాజన సంభూత శ్రుతులనుండి బ్రహ్మసంగతమైనది బ్రహ్మవాదులు ప్రణవరూపమున ప్రకృతిత్వము చెప్పుదురు కావున ఓంకార సంభూతుడైన గోపాలుడు విశ్వసంస్థితుడు క్లీం ఓంకారముతో ఏకత్వమును బ్రహ్మవాదులు చెప్పుదురు మధురలో నన్ను ధ్యానించిన విశేషముగా మోక్షమువచ్చును

మం శ్లో॥అష్టపత్రం వికసితం హృత్పద్మం తత్ర సంస్థితమ్ దివ్య ధ్వజాతపత్రైస్తు చిహ్నితం చరణద్వయమ్ శ్రీవత్సలాంఛనం హృత్స్థం కౌస్తుభం ప్రభయా యుతమ్ చతుర్భుజం శంఖచక్ర శార్ఙ్గపద్మగదాన్వితమ్, కేయూరాన్విత సద్బాహుం కంఠమాలా సుశోభితమ్ ద్యుమత్కిరీట మభయం స్ఫురన్మకరకుండలమ్, హిరణ్మయం సౌమ్యతనుం స్వభక్తాయా భయప్రదమ్ ధ్యాయే న్మనసి మాం నిత్యం వేణు శృంగధరంతువా, మథ్యతేతు జగత్సర్వం బ్రహ్మజ్ఞానేన యేన వా మత్సారభూతం యద్యత్స్యాత్ మధురా సా నిగద్యతే అష్టదిక్పాలకై ర్భూమిం పద్మం వికసితం జగత్ సంసారార్ణవసంజాతం సేవితం మమ మానసే చంద్రసూర్యత్విషోదివ్యా ధ్వజా మేరు ర్హిరణ్మయః, ఆతపత్రం బ్రహ్మలోకం తదూర్ధ్వం చరణం స్మృతమ్, శ్రీవత్సం చ స్వరూపం చ వర్తతే లాంఛనై స్సహ,

శ్రీవత్సలక్షణం తస్మా త్కథ్యతే బ్రహ్మవాదిభిః యేన సూర్యాగ్నివాక్సేంద్ర తేజసా స్వస్వరూపిణా వర్తతే కౌస్తుభాఖ్యం మణిం వదం తీశ మానినః సత్వం రజ స్తమ ఇతి అహంకార శ్చతుర్భుజః పంచభూతాత్మకం శంఖం కరే రజసి సంస్థితమ్ బాలస్వరూప మిత్యంతు మనశ్చక్రం నిగద్యతే ఆద్యామాయా భవేచ్ఛార్ఙ్గం పద్మం విశ్వకరే స్థితమ్ [10]

తా - అష్టదళములుకలిగి వికసించిన హృదయకమలమున్నది దివ్యమైన ధ్వజ ఛత్రములతో చిహ్నితమైన పాదయుగళమక్కడ ఉన్నది శ్రీవత్సలాంఛనము హృదయస్థమైన కౌస్తుభముకలది కాంతి కలది చతుర్భుజము శంఖ చక్ర గదా శార్ఙ్గ పద్మయుతము కేయూరముతో కూడిన బాహువులు కలది కంఠమాలా శోభితమైనది కాంతి కల కిరీటము కలది అభయప్రదము అది నామూర్తి వేణుశృంగధరుడనైన నన్ను ధ్యానింపవలెను సర్వజగత్తు బ్రహ్మజ్ఞానముచే మథింపబడునది లేదా దేవచేనైనా మథింపబడునది మధుర నా సారమే మధుర అష్టదిక్పాలకుల చేతను భూమిని పద్మమును జగత్తువికసితమైనది నామనస్సునందు సంసారార్ణవ సంజాతమైన దానిని సేవింపవలెను సూర్య చంద్రుల కాంతితో దివ్యమైన హిరణ్మయమైన మేరువు ధ్వజము బ్రహ్మలోకము ఆతపత్రము దానిపై ది చరణము లాంచనములతో సహా శ్రీవత్సము స్వరూపము కాన బ్రహ్మవాదులచే శ్రీవత్స లక్షణమని చెప్పబడును. స్వస్వరూపమైన సూర్య చంద్ర అగ్ని వాక్తేజస్సు దేనిచే కౌస్తుభము మణి ఉన్నదని చెప్పుదురో సత్వ రజ స్తమోహంకారములు నాల్గు నాల్గుభుజములు పంచభూతాత్మకమైన శంఖము రజోరూపమైన కరమున ఉన్నది. బాల స్వరూపమని మనశ్చక్రము చెప్పబడును ఆద్యమాయ శార్ఙ్గము విశ్వకరమున పద్మమున్నది

మం శ్లో॥ ఆద్యా విద్యా గదావేద్యా సర్వదామే కరే స్థితా, ధర్మార్థకామ కేయూరై ర్దివ్యై ర్దివ్యమయేరితైః, కంఠంతు నిర్గుణం ప్రోక్తం మాల్యతే అద్యయాఽజయా, మాలా నిగద్యతే బ్రహ్మన్ తవ పుత్రైస్తు మానసైః, కూటస్థం సత్వరూపం చ కిరీటం ప్రవదంతి మామ్, క్షరోత్తరం ప్రస్ఫురంతం కుండలం యుగళం స్మృతమ్, ధ్యాయే న్మమ ప్రియం నిత్యం స మోక్ష మధిగచ్ఛతి స ముక్తో భవతి తస్మై స్వాత్మానంతు దదామి వై, ఏతత్సర్వం మయా ప్రోక్తం భవిష్యద్వై విధేతవ స్వరూపం ద్వివిధం చైవ సగుణం నిర్గుణాత్మకమ్, సహోవా చాబ్జయోనిః, వ్యక్తీనాం మూర్తీనాం ప్రోక్తానాం కథం శ్వాభరణాని భవంతి కథంవా దేవా యజంతి రుద్రా యజంతి బ్రహ్మ యజంతి బ్రహ్మణా యజంతి వినాయకా యజంతి ద్వాదశాదిత్యాః యజంతి [11]

తా - ఆద్యవిద్య గద నాచేతియందెప్పుడు నున్నది దివ్యమయములుగా చెప్పబడు ధర్మార్థకామములనె కేయూరములున్నవి నిర్గుణమగు కంఠము ఆద్యమైన అజచే (మాయచే) అలంకరింపబడినది ఓ బ్రహ్మ నీ మా

పుత్రులంటే మాం అని చెప్పబడును సత్యరూపుడు కూటస్థుడునైన నన్ను కిరీటముగా చెప్పుదురు ప్రకాశించు శిరోత్తరమే నాకుండలద్వంద్వము నాప్రియమైన దానిని ధ్యానించువారు మోక్షము పొందును. అతడు ముక్తుడగును. అతనికి స్వాత్మనిత్తును భవిష్యత్తైన ఇదంతయు నీకు చెప్పబడినది. స్వరూపము - సగుణము నిర్గుణము అని ద్వివిధము బ్రహ్మ అన్నారు. వ్యక్తులకు మూర్తులకు చెప్పబడిన వాటికి ఆభరణత్వ మెట్లు? దేవతలెట్లు సేవింతురు? రుద్రులెట్లు సేవింతురు? బ్రహ్మాణులు వినాయకులు ద్వాదశాదిత్యులు నెట్లు సేవింతురు?

మం శ్లో వనవో యజంతి గంధర్వా యజంతి సవదానుగా అంతర్ధానే తిష్ఠతి కాం మనుష్యా యజంతి, స హోవాచ తం హి వై నారాయణో దేవః ఆద్యా వ్యక్తా ద్వాదశమూర్తయ స్సర్వేషు లోకేషు సర్వేషు దేవేషు సర్వేషు మనుష్యేషు తిష్ఠంతీతి రుద్రేషు రౌద్రీ బ్రహ్మణి బ్రాహ్మీ దేవేషు దైవీ మనుష్యేషు మానవీ వినాయకేషు విఘ్నవినాశినీ ఆదిత్యేషు జ్యోతి ర్గంధర్వేషు గాంధర్వీ అప్సరః స్వేవంగా ర్వనుష్వేవం కామ్యా అంతర్ధానేష్వ ప్రకాశినీ ఆవిర్భావ తిరోభావాః స్వపదే తిష్ఠన్తి తామసీ రాజసీ సాత్వికీ మానుషీ విజ్ఞానఘన ఆనంద సచ్చిదానందైక రసే భక్తియోగే తిష్ఠతి ఓం ప్రాణాత్మనే ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై ప్రాణాత్మనే నమోనమః, ఓం శ్రీకృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ ఓం తత్స ద్భూర్భువ స్తస్మైవై నమోనమః ఓ మపానాత్మనే ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై అపానాత్మనే నమోనమః ఓం శ్రీకృష్ణాయ అనిరుద్ధాయ ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః ఓం వ్యానాత్మనే ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై వ్యానాత్మనే నమోనమః, ఓం శ్రీకృష్ణాయ రామాయ ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః, ఓ ముదానాత్మనే ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై ఉదానాత్మనే నమోనమః, ఓం శ్రీకృష్ణాయ దేవకీనందనాయ ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః ఓం సమానాత్మనే ఓం తత్స ద్భూర్భువ స్తస్మై సమానాత్మనే నమోనమః ఓం శ్రీగోపాలాయ నిజస్వరూపాయ ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః, ఓం యోఽసౌ ప్రధానాత్మా గోపాల ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః ఓం యోసా వింద్రియాత్మా గోపాల ఓం తత్స ద్భూర్భువ స్తస్మైవై నమోనమః, ఓం యోఽసౌ భూతాత్మా గోపాల ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః ఓం యోసా వుత్తమపురుషో గోపాల ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మైవై నమోనమః, ఓం యోఽసౌ

బ్రహ్మ వరం వై బ్రహ్మ ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై వై నమోనమః, ఓం యోఽసౌ సర్వభూతాత్మా గోపాల ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై వై నమోనమః ఓం జాగ్రత్ స్వప్న సుషుప్తి తురీయాతీతోఽంతర్యామీ గోపాల ఓం తత్స ద్భూర్భువ స్సువ స్తస్మై వై నమోనమః [12]

తా. వసువులెట్లు పూజింతురు? గంధర్వులెట్లు పూజింతురు? సపదానుగయై అంతర్ధానమున ఉండును. ఎవరిని మనుష్యులు పూజింతురు అతడనెడు నారాయణుడే దేవుడు అదృశ్యులైన వ్యక్తములైన ద్వాదశ మూర్తులు సర్వలోకములందు సర్వ దేవతలందు సర్వ మనుష్యులందు నుండును రుద్రులందు రౌద్రీ బ్రహ్మయందు బ్రాహ్మి దేవతలందు దైవి మనుష్యులందు మానవి వినాయకులందు విఘ్ననాశిని ఆదిత్యులందు జ్యోతిస్సు గంధర్వులందు గాంధర్వి అప్సరలందు గోవు వసువులందు కామ్య అంతర్ధానులందు అప్రకాశిని ఆవిర్భావ తిరోభావములు స్వపద మందే ఉండును తామసి రాజసి సాత్వికి మానుషియు విజ్ఞాన ఘనుడు ఆనందరూపుడునైన సచ్చిదానందైక రసునందు భక్తియోగమున ఉండును ఓం ప్రాణాత్మకు నమస్కారము శ్రీకృష్ణునికి గోవిందునికి గోపీజనవల్లభునికి నమస్కారము అపానాత్మకు నమస్కారము శ్రీకృష్ణునికి అనిరుద్ధునికి నమస్కారము వ్యానాత్మకు నమస్కారము శ్రీకృష్ణునికి రామునికి నమస్కారము ఉదానాత్మకు నమస్కారము శ్రీకృష్ణునికి దేవకీనందనునికి సమానాత్మకు నమస్కారము గోపాలునికి నిజస్వరూపునికి నమస్కారము ప్రధానాత్మయగు గోపాలునికి నమస్కారము ఇంద్రియాత్మయైన గోపాలునికి నమస్కారము భూతాత్మయగు గోపాలునికి నమస్కారము పరబ్రహ్మమైన బ్రహ్మకు నమస్కారము సర్వభూతాత్మయగు గోపాలునికి నమస్కారము జాగ్రత్స్వప్న సుషుప్తితురీయాతీతుడు అంతర్యామి యగు గోపాలునికి నమస్కారము

మం శ్లో ఏకో దేవః సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా, కర్మాధ్యక్ష స్సర్వభూతాధివాస స్సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ, రుద్రాయ నమః, ఆదిత్యాయ నమః వినాయకాయ నమః సూర్యాయ నమః విద్యాయై నమః, ఇంద్రాయ నమః, అగ్నయే నమః, యమాయ నమః నిర్ఋతయే నమః, వరుణాయ నమః వాయవే నమః కుబేరాయ నమః ఈశానాయ నమః సర్వేభ్యో దేవేభ్యో నమః దత్వా స్తుతిం పుణ్యతమాం బ్రహ్మణే స్వస్వరూపిణే కర్తృత్వం సర్వభూతానా మంతర్ధానే బభూవ సః, బ్రహ్మణే బ్రహ్మ పుత్రేభ్యో నారదాత్తు శ్రుతం మునేః తథా ప్రోక్తం తు గాంధర్వీ గచ్ఛత్వం స్వాలయాంతిక మితి [13] (గోపాలోత్తర తాపిన్యుపనిషత్సమాప్తా)

తా. ఒక్కడే దేవుడు అన్ని భూతములందు గూఢముగా నున్నాడు సర్వవ్యాపి సర్వభూతాంతరాత్మ కర్మాధ్యక్షుడు సర్వభూతాధివాసుడు సాక్షి చేత కేవలుడు నిర్గుణుడున్ను అయియున్నాడు రుద్రునకు నమస్కా-

రము ఆదిత్యునికి వినాయకునికి సూర్యునికి విద్యకు ఇంద్రునికి అగ్నికి యమునకు నిరృతికి వరుణునికి వాయువునకు కుబేరునకు ఈశానునకు సర్వదేవతలకు నమస్కారము స్వస్వరూపియగు బ్రహ్మకు పుణ్యతమమైన స్తుతిచేసి సర్వభూత కర్తృత్వముంచి అతడంతర్ధానమయ్యెను నారదముని నుండి బ్రహ్మ బ్రహ్మమిత్రులు విన్నట్లుగా మీకు చెప్పబడినది నీవు మీ యింటికి వెళ్ళుము (గోపాలోత్తరతాపన్యుపనిషత్ సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టర్ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

కృష్ణోపనిషత్ -96

(అథర్వణ వేదాంతర్గతము)(అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ యోరామః కృష్ణతామేత్య సార్వాత్మ్యం ప్రాప్యలీలయా
అతోషయ ద్దేవమౌని పటలం తం నతోఽస్మ్యహమ్॥

తా- ఏ రాముడు కృష్ణుడై లీలచే సర్వాత్మత్వమునంది దేవతలను మునులను సంతోషింప జేసెనో ఆ రామునికి నేను నమస్కరించుచున్నాను

ప్రథమః ఖండః

మం॥శ్లో॥ ఓం శ్రీమహావిష్ణుగ్ం సచ్చిదానంద లక్షణగ్ం రామచంద్రం దృష్ట్వా సర్వాంగ సుందరం మునయో వనవాసినో విస్మితా బభూవు స్తగ్ం హోచుర్నోఽవద్యమవతారా న్వై గణ్యంతే ఆలింగామోభవంత మితి భవాంతరే కృష్ణావతారే యూయం గోపికాభూత్వా మా మాలింగథ అన్యే యేఽవతారా స్తేహి గోపా నస్త్రీశ్చ నో కురు అన్యోన్యవిగ్రహం ధార్యం తవాంగస్పర్శనాదిహ, శశ్వత్స్పర్శయితాఽస్మాకం గృహ్ణామోఽవతారావయమ్, రుద్రాదీనాం వచః శ్రుత్వా ప్రోవాచ భగవాన్ స్వయమ్ [1]

తా- శ్రీ మహావిష్ణువును సచ్చిదానంద లక్షణుడు సర్వాంగసుందరుడు వగు రామచంద్రుని చూచి వనవాసులైన మునులు విభ్రాంతులైరి. ఆయన వద్దకేగి మీ అవతారములు నిర్దుష్టములైనవి మిమ్ము ఆలింగనము చేసి

క్రీడింతుము" అని. ఆయన పలికెను - "జన్మాంతరమైన కృష్ణావతారమందు మీరు గోపికలై నన్ను కౌగలించుకొనుడు". "మరొక అవతారమున మమ్ము గోపాలురుగాను, స్త్రీలుగాను చేయుము. నీ అంగస్పర్శవలన అన్యోన్యము అవతారములను ధరింపవలెను. మమ్ము మాటిమాటికి స్పృశించువాడవు కావలెను. మే మవతరింతుము" అన్న రుద్రాదుల వాక్యములు విని, భగవంతుడు స్వయముగా అనెను.

మం.శ్లో॥ అంగసంగం కరిష్యామి భవద్వాక్యం కరోమ్యహమ్, మోదితాః తే సురాస్సర్వే కృతకృత్యాధునావయమ్, యోనందః పరమానందో యశోదా ముక్తిగేహినీ, మాయా సా త్రివిధా ప్రోక్తా సత్వ రాజస తామసీ, ప్రోక్తా చ సాత్వికీ రుద్రే భక్తే బ్రహ్మణి రాజసీ, తామసీ దైత్యపక్షేషు మాయా త్రేధా హ్యుదాహృతా, అజేయా వైష్ణవీ మాయా జప్యేన సాఽజితాపురా, దేవకి బ్రహ్మపుత్రా సా యా వేదై రుపగీయతే. [౨]

తా:- అంగ సంబంధము చేయుదును. మీ వాక్యము చేయుదును. ఆ పలుకులతో దేవతలందరును సంతోషించిరి. కృతకృత్యులమైతి మనుకొనిరి. వారి అవతారములెవ్వి యనగా - నందుడు పరమానందము, ముక్తికాంతయే యశోద, మాయ మూడు విధములు - సాత్వికి, రాజసి, తామసి - అవి. సాత్వికి మాయ రుద్రుని యందున్నది. బ్రహ్మ యందు రాజసి, దైత్యపక్షము లందున్నది. తామసీమాయ వైష్ణవీమాయ అజేయమైనది. అది జపముచే జయింపబడునదికాదు. వేదములచే చెప్పబడు బ్రహ్మపుత్రియే దేవకి.

మం.శ్లో॥ నిగమో వసుదేవో యో వేదార్థః కృష్ణరామయోః, స్తువంతి సతతం యన్మే సోవతీర్ణో మహీతలే, వనే బృందావనే క్రీడన్ గోపగోపీసురైస్సహ, గోప్యోగావ ఋచస్తస్య యష్టికా కమలాసనః, వంశస్తు భగవాన్రుద్ర శృంగ మింద్ర స్సఖాసురః, గోకులవనం వైకుంఠం తాపసా స్తత్రతే ద్రుమాః లోభ క్రోధభయాదైత్యాః కలికాల స్తిరస్కృతః, గోపరూపో హరిస్సాక్షా న్మాయావిగ్రహధారణః [౩]

తా:- వేదము (నిగమము) వసుదేవుడు: ఎప్పుడును వేదములు స్తుతించు వేదార్థమే కృష్ణుడు, రాముడువై భూతలమున అవతరించెను. బృందావనమున గోప గోపులతో సురలతోకూడ క్రీడించుచున్నది. గోపికలు గోవులును, ఋక్కులు; వాటిని కట్టుకర్ర బ్రహ్మ; వెదురు కర్ర భగవాన్ రుద్రుడు, శిఖరము ఇంద్రుడు, దేవతలంతని స్నేహితులు, గోకులవనమే వైకుంఠము, అక్కడ చెట్లన్నియు మహర్షులే. రాక్షసులు లోభము, క్రోధము, భయమున్ను - తిరస్కరింపబడువాడు కలి. మాయా విగ్రహమును ధరించిన గోపుడు సాక్షాత్తు శ్రీహరియే..

మం.శ్లో॥ దుర్బోధం కుహకం తస్య మాయయా మోహితం జగత్, దుర్జయా సా సురై స్సర్వైం ర్ధృష్టిరూపో భవద్విధిః॥ రుద్రోయేన కృతోవంశ స్తస్య మాయా జగత్కథమ్, బలం-

జ్ఞానగ్ం సురాణాంవై తేషాం జ్ఞానగ్ం హృతం క్షణాత్, శేష నాగో భవేద్రామః కృష్ణో బ్రహ్మైవ శాశ్వతమ్, అష్టావష్టసహస్రే ద్వే శతాధిక్యాః స్త్రియ స్తథా [4]

తా:- ఆ వైష్ణవ మాయ దుర్బోధమైనది. ఆ మాయచే జగత్తు మోహింప జేయబడినది. అది పర దేవతల చేతను జయింప శక్యముకానిది. కర్రరూపము దాల్చినవాడు బ్రహ్మ. దేనిచే రుద్రుడు వెదురు రూపముదాల్చినాడో దానిని జగత్తు ఎట్లు జయించును? దేవతలయొక్క జ్ఞానము, బలము, క్షణములో హరింపబడినవి. ఆదిశేషుడే బలరాముడు. శాశ్వత పరబ్రహ్మమే శ్రీకృష్ణుడు, పదారువేల నూర్వురు స్త్రీలున్ను.

మం.శ్లో॥ ఋచోపనిషద స్తావై బ్రహ్మరూపా ఋచః స్త్రియః, ద్వేష శ్చాణూరమల్లోఽయం మత్సరో ముష్టికోఽజయః, దర్పః కువలయాపీడో గర్వోరక్షః ఖగో బకః, దయా సా రోహిణీ మాతా సత్యభామా ధరేతివై, అఘాసురో మహావ్యాధిః కలిః కగ్ంస స్సభూపతిః, శమో మిత్ర స్సుదామాచ సత్యా క్రూరోద్ధవో దమః [5]

తా:- ఋక్కులు, ఉపనిషత్తులున్ను, బ్రహ్మరూపములైన ఋక్కులే స్త్రీలు: చాణూరమల్లుడు ద్వేషము జయింప శక్యముకాని ముష్టికుడు మత్సరము. కువలయాపీడమను ఏనుగు దర్పము, గర్వము బకాసురుడు. దయయే రోహిణీమాత, సత్యభామ భూదేవి, అఘాసురుడు మహావ్యాధి. కంసమహారాజు కలిదేవత. మిత్రుడైన సుదాముడు శమము, అక్రూరుడు సత్యము; ఉద్ధవుడు దమము.

మం.శ్లో॥ యశ్శంఖ స్సః స్వయం విష్ణు ర్లక్ష్మీరూపో వ్యవస్థితః, దుగ్ధసింధౌ సముత్పన్నో మేఘ ఘోషస్తు సంస్మృతః దుగ్ధోదధిః కృత స్తేన భగ్నభాండో దధిః గృహే, క్రీడతే బాలకో భూత్వా పూర్వవచ్చ మహోదధౌ, సగ్ంహారార్థంచ శత్రూణాం రక్షణాయచ సంస్థితః, కృపార్థే సర్వభూతానాం గోప్తారం ధర్మమాత్మజమ్ [6]

తా:- పాలసముద్రమున పుట్టి, మేఘధ్వనివంటి ధ్వనికల శంఖము లక్ష్మీరూపమైన విష్ణువే. పాలకుండలు పాల సముద్రము. శ్రీమహావిష్ణువు బాలకుడై పాలసముద్రమందువలెనే క్రీడించెను. శత్రువులను సంహరించు నిమిత్తమున్ను, మిత్రులను రక్షించు నిమిత్తమున్ను సర్వభూతములను దయజూచుటకున్ను, ధర్మరక్షకుడుగా తానుండెను.

మం.శ్లో॥ యత్సృష్ట మీశ్వరేణాసీ త్తచ్చక్రం బ్రహ్మరూపధృత్, జయంతి సంభవో వాయు శ్చమరో ధర్మ సంజ్ఞితః, యస్యాసౌ జ్వలనా భాసం ఖడ్గరూపో మహేశ్వరః, కశ్యపో లూఖలః ఖ్యాతో రజ్జుర్మాతాఽదితి స్తథా, చక్రగ్ం శంఖంచ సగ్ంసిద్ధిం బిందుం వై సర్వమూర్ధని, యావంతి దేవరూపాణి వదంతి విబుధా జనాః, నమంతి దేవరూపేభ్య ఏవ

మాదినసగ్ంశయః గదాచ కాళికా సాక్షాత్సర్వశత్రు నిబర్హిణీ, ధను శ్శార్ఙ్గం స్వమాయాచ శరత్కాల స్సుభోజనః అబ్జకాండం జగద్బీజం ధృతం పాణౌ స్వలీలయా గరుడో వట భాండీర స్సుదామా నారదో మునిః, బృందాభక్తిః ప్రియా బుద్ధిః సర్వజంతు ప్రకాశినీ తస్మాన్న భిన్నం నాభిన్నమాభి ర్భిన్నో నవై విభుః, భూమా వుత్తారితం సర్వం వైకుంఠం స్వర్గవాసిన మిత్యుపనిషత్ [7]

తా. ఈశ్వరునిచే బ్రహ్మయే చక్రముగా సృజింపబడెను అక్కడ ఉన్న వాయువు చామరను ధర్మ దేవత. ప్రజ్వలించు ఖడ్గమున్నదే అది మహేశ్వరుడు రోలు కశ్యపుడు త్రాడు అదితి శంఖము చక్రము సిద్ధి బిందువు మున్నగు దేవరూపము లెన్ని యున్నవో అవే అవన్ని యును ఆ దేవరూపములకే అందరు నమస్కరింతురు సంశయములేదు గద సాక్షాత్తు సర్వశత్రువులను చంపెడి కాళికాదేవి తన మాయయే శార్ఙ్గమనెడి తన ధనుస్సు శరత్కాలమే భోజనము తామరకాడ జగద్బీజముగా తనచేతితో ధరింపబడినది గరుడుడు వటవృక్షము నారదుడు సుదాముడు బృందాదేవి భక్తి భార్య సర్వజంతు ప్రకాశినియైనబుద్ధి అంతయు ఆ పరమాత్మకన్న భిన్నముకానిదే తత్స్వరూపమే ఆగోపస్త్రీలకన్న ప్రభువు భిన్నుడుకాడు స్వర్గవాసులకు వైకుంఠమే భూమిపైకి దిగివచ్చినది ఇది ఉపనిషత్తు


ద్వితీయః ఖండః

మం శ్లో॥ శేషో హ వై వాసుదేవాత్ సంకర్షణో నామ బీజ ఆసీత్ సోఽకామయత ప్రజాః, సృజేయేతి తతః ప్రద్యుమ్న సంజ్ఞక ఆసీత్, తస్మాత్, అహంకారనామాఽనిరుద్ధో హిరణ్యగర్భోఽజాయత తస్మా ద్దశప్రజాపతయో మరీచ్యాద్యాః, స్థాణు దక్షకర్దమ ప్రియ వ్రతో త్తానపాద వాయవో వ్యజాయంత తేభ్యః, సర్వాణి భూతాని చ తస్మా చ్ఛేషా దేవ సర్వాణి చ భూతాని సముత్పద్యంతే తస్మి న్నేవ ప్రలీయంతే స ఏవ బహుధా జాయమానః, సర్వా న్పరి పాతి స ఏవ కాద్రవేయో వ్యాకరణ జ్యోతిషాది శాస్త్రాణి నిర్మిమాణో బహుభి ర్మునిభి రుపాస్యమానోఽఖిలాం భువ మేకస్మిన్ శీర్షి సిద్ధార్థ వద్ధ్రియమాణః సర్వైర్మునిభిః సంప్రార్థ్యమానః సహస్రశిఖరాణి మేరోః శిరోభిరవార్య మాణో మహావాయ్వహంకారం నిరాచకార స ఏవ భగవా న్భగవంతం బహుధా విప్రియ మాణః అఖిలేన స్వేన రూపేణ యుగేయుగే తేనైవ జాయమానః స ఏవ సౌమిత్రి రైక్ష్వాకః [1]

తా:- ఆదిశేషుడే వాసుదేవునిచే సంకర్షణుడను పేర పుట్టింపబడెను. అతడు ప్రజలను సృష్టింప గోరెను. అతని (కృష్ణుని) నుండి ప్రద్యుమ్నుడు పుట్టెను. అతనికి అహంకార నామక హిరణ్యగర్భుడు అనిరుద్ధునిగా పుట్టెను. అతనికి పదిమంది ప్రజాపతులు మరీచ్యాదులు - మరీచి, స్థాణువు, దక్షుడు, కర్దముడు, ప్రియవ్రతుడు, ఉత్తాన పాదుడు, వాయువు పుట్టిరి. వారినుండి సర్వభూతములు కల్గినవి. కాన, శేషునినుండి సర్వభూతములు పుట్టినవి; అతని యందే లీనమగుచున్నది. అతడే అనేక విధములుగా పుట్టుచున్నవాడై, సర్వులను రక్షించుచున్నాడు. వ్యాకరణము. జ్యోతిషము మున్నగు శాస్త్రములను నిర్మించుచు అనేకమంది ముముక్షువులచే ఉపాసించబడుచు, సకలమైన భూమిని తన ఒక్క తలపై ఆవగింజవలె ధరించుచు మునులందరిచే ప్రార్థింపబడుచు, మేరువుయొక్క సహస్రశిఖరములవలె నున్న తన సహస్ర ఫణములను కదల్పలేక వాయువు తన అహంకారమును పోగొట్టుకొన్నవాడు. ఆ ఆదిశేషుడు భగవంతుని ప్రీతికై తన అఖిలరూపముతో యుగయుగమందు అతనితోపాటు పుట్టుచున్నాడు. అతడే ఇక్ష్వాకు వంశీయుడైన సుమిత్రా తనయుడు, లక్ష్మణుడు.

మం.శ్లో॥ సర్వాణి ధానుషశాస్త్రాణి సర్వాణ్యస్త్రశాస్త్రాణి బహుధా విప్రీయమాణో రక్షాంసి సర్వాణి వినిఘ్నం శ్చాతుర్వర్ణ్యధర్మాన్ ప్రవర్తయామాస స ఏవ భగవా న్యుగసంధికాలే శారదాభ్రసన్నికాశో రౌహిణేయో వాసుదేవః, సర్వాణి గదాద్యాయుధశాస్త్రాణి వ్యాచక్షాణో నైకాన్ రాజన్యమండలా న్నిరాచికీర్షుః, భూభార మఖిలం నిచఖాన స ఏవ భగవాన్యుగే తురీయేఽపి బ్రహ్మకులే జాయమానః, సర్వా ఉపనిషద ఉద్దిధీర్షుః. సర్వాణి ధర్మశాస్త్రాణి విస్తారయిష్ణుః సర్వా నపి జనాన్ సంతారయిష్ణుః, సర్వా నపి వైష్ణవాన్ ధర్మా న్విజృంభయ న్సర్వా నపి పాషండా న్నిచఖాన. స ఏవ జగ దంతర్యామీ స ఏష సర్వాత్మకః, స ఏవ ముముక్షుభిః ధ్యేయః, స ఏవ మోక్షప్రదః. ఏతం స్మృత్వా సర్వేభ్యః పాపేభ్యోముచ్యతే, తన్నామసంకీర్తయ న్విష్ణుసాయుజ్యం గచ్ఛతి తదేతత్, దివా అధీయానః రాత్రికృతం పాపం నాశయతి. నక్త మధీయానో దివసకృతం పాపం నాశయతి. తదేత ద్వేదానాం రహస్యం తదేత దుపనిషదాం రహస్యం ఏత దధీయానః సర్వక్రతుఫలం లభతే. శాంతి మేతి మనశ్శుద్ధి మేతి, సర్వతీర్థ ఫలం లభతే, య ఏవం వేద దేహబంధా ద్విముచ్యతే ఇత్యుపనిషత్ [2] (శ్రీకృష్ణోపనిష త్సమాప్తా)

తా:- సర్వధానుష శాస్త్రములను (ధనుర్వేదమును) అస్త్రశాస్త్రములను, అనేకరీతుల రచించుచు, సర్వ రాక్షసులను సంహరించుచు, చాతుర్వర్ణ్య ధర్మములను ప్రవర్తింప జేసెను. ఆ భగవానుడే యుగసంధికాలమున శరత్కాల మేఘముతో సమమైన తెల్లని శరీరముతో రోహిణీదేవికి పుత్రుడై వసుదేవునికి జన్మించెను. గదాద్యాయుధ శాస్త్రములను చెప్పి, అనేక రాజులను జయించెను. ఆ భగవానుడే నాల్గవ యుగమునందు కూడ బ్రహ్మకులమునపుట్టి ఉపనిషత్తుల నుద్ధరింపగోరినవాడై, ధర్మశాస్త్రముల నన్నిండిని విస్తరింపజేయ గోరినవాడై, జనులనందరిని తరింప



జేయగోరి వైష్ణవధర్మములను విజృంభింప జేయుచు, పాషండులను వెలిగివేసెను. అతడే జగదంతర్యామి, అతడే సర్వాత్మకుడు. అతడే ముముక్షువులకు ధ్యానింపదగినవాడు. అతడే మోక్షమునిచ్చువాడు. ఈతనిని స్మరించిన పాపము లన్నియు పోవును. అతనిపేరు కీర్తించిన విష్ణుసాయుజ్యమును పొందుదురు. ఈ ఉపనిషత్తును పగలు చదివిన రాత్రి చేసిన పాపములు పోవును. రాత్రి చదివిన పగలుచేసిన పాపము పోవును. ఇది వేదముల రహస్యము; ఇది ఉపనిషత్తుల రహస్యము; ఇది చదివినవాడు సర్వక్రతువుల ఫలమును పొందును. శాంతిని, మనశ్శుద్ధిని పొందును. సర్వతీర్థస్నాన ఫలమునందును. దీనిని తెలిసిన దేహబంధము నుండి విముక్తుడగును. ఇది యుపనిషత్తు. (శ్రీకృష్ణోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M A; Ph. d; గారు).

యాజ్ఞవల్క్యోపనిషత్ - 97

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో॥ సన్న్యాసజ్ఞానసంపన్నా యాంతి యద్వైష్ణవం పదమ్।
తద్వై పదం బ్రహ్మతత్త్వం రామచంద్రపదం భజేత్॥

తా:- సన్న్యాసజ్ఞాన సంపన్నులు ఏ వైష్ణవపదమును పొందుదురో, బ్రహ్మతత్త్వమైన ఆ రామచంద్ర పదమును సేవించవలెను.

మం.శ్లో॥ అథ జనకో హ వైదేహో యాజ్ఞవల్క్య ముపసమేత్యోవాచ భగవాన్ సన్న్యాస మను బ్రూహీతి, కథం సన్న్యాస లక్షణమ్, సహోవాచ యాజ్ఞవల్క్యః, బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ గృహీ ద్వనీ భూత్వా ప్రవ్రజేత్, యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజే ద్గృహాద్వా వనాద్వాఽథ పునరవ్రతీ వా వ్రతీవా స్నాతకో వాఽస్నాతకోవా ఉత్సన్నాఽగ్ని రనగ్నికోవా యదహరేవ విరజే త్తదహరేవ ప్రవ్రజేత్ [1]

తా:- వైదేహుడగు జనకుడు యాజ్ఞవల్క్యమునిని చేరి పలికెను. - "హే భగవన్! సన్యాసమును గురించి చెప్పుము. సన్యాస లక్షణమేమి? అని. ఆ యాజ్ఞవల్క్యుడనెను. బ్రహ్మచర్యము సమాప్తిచేసి గృహస్థుకావలెను. గృహస్థాశ్రమమునుండి వానప్రస్థుడై సన్యసించవలెను. లేదా, బ్రహ్మచర్యమునుండి కాని, గృహస్థాశ్రమమునుండి కాని, వానప్రస్థమునుండి కాని సన్యసింపవచ్చును. బ్రహ్మచారికాని, కాకపోని. స్నాతకుడుకాని, అస్నాతకుడుకాని, ఉత్సన్నాగ్నికుడు కాని, అనగ్నికుడు కాని ఏ దినమున విరక్తికల్గునో ఆ దినముననే సన్యసింపవలెను.

మం.శ్లో॥ తదికే ప్రాజాపత్యామేవేష్టిం కుర్వం త్యథవా న కుర్యా దాగ్నేయ్యా మేవ కుర్యా
దగ్నిర్హి ప్రాణః ప్రాణమే వైతయా కరోతి త్రైధాతవీయా మేవ కుర్యాదేతయైవ
త్రయో ధాతవో యదుత సత్వం రజస్తమ ఇతి అయం తే యోనిర్ ఋత్వియో యతో జాతో
అరోచథాః, తంజాన న్నగ్న ఆరోహా థానో వర్ధయా రయి మిత్యనేన మంత్రేణా౽గ్ని
మాజిఘ్రే దేషవా అగ్నే ర్యోని ర్యః ప్రాణం గచ్ఛ స్వాం యోనిం గచ్ఛ స్వాహేత్యేవ
మేవై తదాహ గ్రామాగ్ని మాహృత్య పూర్వవ దగ్నిమాజిఘ్రే ద్యదగ్నిం న విందే దప్సు
జుహుయా దాపోవై సర్వా దేవతా స్సర్వాభ్యో దేవతాభ్యో జుహోమి స్వాహేతి సాజ్యగ్ం
హవి రనామయం మోక్షమంత్రః త్రయ్యేవం వేద తద్బ్రహ్మ తదుపాసితవ్యమ్, శిఖాం
యజ్ఞోపవీతం ఛిత్వా సన్యస్తం మయేతి త్రివార ముచ్చరే దేవ మేవైత ద్భగవ న్నితి
వై యాజ్ఞవల్క్యః.

అథ హైన మత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్య మయజ్ఞోపవీతీ కథం బ్రాహ్మణ ఇతి
సహోవాచ యాజ్ఞవల్క్యః ఇదం ప్రణవమేవా౽స్య తద్యజ్ఞోపవీతం య ఆత్మా ప్రాశ్యా౽
చమ్యాయం విధిరథవా పరివ్రాడ్వివర్ణవాసో ముండో౽పరిగ్రహ శ్శుచి రద్రోహీ
భైక్షమాణో బ్రహ్మ భూయాయ భవ త్యేషపంథాః పరివ్రాజకానాం వీరాధ్వానేవా౽
నా౽శకే వా౽పాం ప్రవేశే వా౽గ్ని ప్రవేశే వా మహాప్రస్థానే వా ఏష పంథా
బ్రహ్మణా హానువిత్త స్తేనేతి ససన్న్యాసీ బ్రహ్మ విదిత్యేవ మేవైష భగవన్నితి వై
యాజ్ఞవల్క్యః, తత్ర పరమహంసా నామ సంవర్తకారుణి శ్వేతకేతు దూర్వాస ఋభు
నిదాఘ దత్తాత్రేయ శుక వామదేవ హారీతక ప్రభృతయో౽వ్యక్తలింగా౽వ్యక్తాచారా
అనున్మత్తా ఉన్మత్తవ దాచరంతః పరస్త్రీపురపరాఙ్ముఖా స్త్రిదండం కమండలుం భుక్తపాత్రం
జలపవిత్రగ్ం శిఖాం యజ్ఞోపవీతం బహిరంతశ్చేత్యేత త్సర్వం భూస్వాహేత్యప్సు
పరిత్యజ్యా౽త్మాన మన్విచ్ఛే ద్యథాజాత రూపధరా నిర్ద్వంద్వా నిష్పరిగ్రహా స్తత్వ బ్రహ్మ
మార్గే సమ్యక్సమ్పన్నా శుద్ధమానసాః ప్రాణ సంధారణా౽ర్థం యథోక్తకాలే విముక్తో
భైక్షమాచర న్నుదరపాత్రేణ లాభా౽లాభౌ సమౌ భూత్వా కరపాత్రేణ వా కమండ
లూదకపో భైక్ష మాచరన్ [2]

తా:- కొందరు ప్రాజాపత్యేష్టిని చేయుదురు. లేదా, చేయకపోయినను సరే. ఆగ్నేయేష్టిని చేయవలెను. అగ్నియే ప్రాణము. ప్రాణమే దీనిచే చేయును. త్రైధాతవీయమును చేయవలెను. త్రిధాతువులనగా సత్త్వరజస్తమస్సులు ఇతడు దానికి కారణము. ఋత్విక్కులు దేనివలనకల్గి ప్రకాశించునో, 'తంజానన్' అను మంత్రముచే అగ్నిని ఆఘ్రాణము చేయవలెను. 'ఏషవా అగ్నేర్యోనిః' అను మంత్రముచే గ్రామాగ్నిని తెచ్చి పూర్వమువలెనే ఆఘ్రాణము చేయవలెను. అగ్ని నుంచరాదు. నీటిలో హోమము చేయవలెను. జలములే సర్వదేవతలు. సర్వదేవతలకు హోమము చేయుచున్నానని ఆజ్యముతోకూడిన హవిస్సును హోమము చేయవలెను. బ్రహ్మనుపాసించవలెను. శిఖను, యజ్ఞోపవీతము తెంచి 'సన్యస్తంమయా' అని మూడుసార్లు అనవలెను. అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. అప్పుడు అత్రిముని యాజ్ఞవల్క్యుని అడిగెను.-'జందెములేనివాడు బ్రాహ్మణుడెట్లగును?' అని. అతడనెను - అతనికి ప్రణవమే యజ్ఞోపవీతము. ప్రాశనము చేసి, ఆచమించి, ఇది చేయవలెను. లేదా సన్యాసి వివర్ణమైన వస్త్రము కల్గి, బోడిగుండు కలవాడై అపరిగ్రహుడు, శుచి, అద్రోహి, భిక్షాచర్యముచేయుచు, బ్రహ్మత్వమునందును. ఇది సన్యాసులకు మార్గము, వీరాధ్వానమునందు, అనాశకమున, జలప్రవేశమున, అగ్నిప్రవేశమున, మహాప్రస్థానమున ఇది మార్గము. ఆ సన్యాసి బ్రహ్మవేత్త అని యాజ్ఞవల్క్యుడనెను. ఇక పరమహంసు లనగా - సంవర్తక, ఆరుణి, శ్వేతకేతు, దుర్వాస, ఋభు. నిదాఘ, దత్తాత్రేయ, శుక, వామదేవ, హారీత హారీతక ప్రభృతులు అవ్యక్త లింగులు. అవ్యక్తాచారులు, అనున్మత్తులయ్యు ఉన్మత్తులవలె ఆచరించుచు, పరస్త్రీ, పుర, పరాఙ్ముఖులై త్రిదండమును, కమండలువును, భుక్తపాత్రను, జలపవిత్రమును. శిఖను, యజ్ఞోపవీతమును, అంతను భూస్వాహా అని నీటిలోవదలి ఆత్మాన్వేషణ చేయుచున్నారు. పుట్టినవారు పుట్టినట్లుగా రూపము కలవారై నిర్ద్వంద్వులు, నిష్పరిగ్రహులు, తత్త్వబ్రహ్మమార్గమున లెస్సగా సంపన్నులై, శుద్ధమానసులై, ప్రాణము నిల్పుటకై యథోక్తకాలమున విముక్తుడై భైక్షము చేయుచు ఉదరము నింపుచు, లాభాలాభములు సమముగాచేసి, చేతిలోనే అన్నము పెట్టించుకొని తినుచు, కమండలూదకము త్రావుచు, భైక్షము చేయుచు-

మం. శ్లో॥ ఉదరమాత్ర సంగ్రహః పాత్రాంతర శూన్యో జల స్థల కమండలు రబాధక రహస్యస్థల నికేతనో లాభాఽలాభౌ సమౌ భూత్వా శూన్యాఽగార దేవగృహ తృణ కూట వల్మీక వృక్షమూల కులాలశాలాఽగ్నిహోత్రశాలా నదీ పులినగిరి కుహర కోటర కందరనిర్ఝర స్థండిలేష్వనికేత నివాస్య ప్రయత్న శ్శుభాఽశుభకర్మ నిర్మూలనపర స్సన్న్యాసేన దేహ త్యాగం కరోతి, స పరమహంసో నామేతి ఆశామ్బరో ననమస్కారో నదారా పుత్రాఽభిలాషీ లక్ష్యాఽలక్ష్య నిర్వర్తకః పరివ్రాట్పరమేశ్వరో భవతి, అత్రైతే శ్లోకా భవంతి. యో భవే త్పూర్వసన్న్యాసీ తుల్యోవై ధర్మతో యది, తస్మై ప్రణామః, కర్తవ్యో నేతరాయ కదాచన, ప్రమాదినో బహిశ్చిత్తాః పిశునాః కలహోత్సుకాః, సన్న్యాసినోఽపి దృశ్యంతే వేదసందూషితాశయాః, నామాదిభ్యః పరే భూమ్ని స్వారాజ్యే చేత్ స్థితోఽద్వయే, ప్రణమేత్కం తదాత్మజ్ఞో నకార్యం కర్మణా తదా, ఈశ్వరో జీవకలయా ప్రవిష్టో భగవానితి, ప్రణమేద్దండవ ద్భూమా వాశ్వ చండాల గోఖరమ్, మాగ్ంస పాంచాలికాయాస్తు యంత్రలోకేంగ పంజరే, స్నాయ్వస్థిగ్రంథిశాలిన్యః స్త్రియః కిమివ శోభనమ్, త్వఙ్మాంస

రక్త బాష్పామ్బు పృథక్కృత్వా విలోచనే, సమాలోకయ రమ్యంచే త్కిం ముధా పరిముహ్యసి, మేరుశృంగతటోల్లాసి గంగాజల రయోపమా, దృష్టా యస్మి న్మునే ముక్తాహారస్యోల్లాసశాలితా, శ్మశానేషు దిగంతేషు స ఏవ లలనా స్తనః శ్వభిరాస్వాద్యతే కాలే లఘుపిండ ఇవాంధసః, కేశకజ్జల ధారిణ్యో దుస్పర్శా లోచనప్రియాః, దుష్కృతాగ్ని శిఖా నార్యో దహంతి తృణవన్నరమ్, జ్వలితా అతిదూరేఽపి సరసా అపి నీరసాః, స్త్రియోహి నరకాగ్నీనా మింధనం చారుదారుణమ్, కామనామ్నా కిరాతేన వికీర్ణా ముగ్ధ చేతసః, నార్యో నరవిహంగానా మంగబంధన వాగురాః, జన్మపల్వలమత్స్యానాం చిత్త కర్దమచారిణామ్, పుంసాం దుర్వాసనారజ్జు ర్నాడీబడిశపిండికా, సర్వేషాం దోషరత్నానాం సునముద్గికయాఽనయా, దుఃఖశృంఖలయా నిత్యమలమస్తు మమ స్త్రియా, యస్య స్త్రీ తస్య భోగేచ్ఛా నిస్త్రీకస్య క్వభోగభూః, స్త్రియం త్యక్త్వా జగత్త్యక్తం జగ త్త్యక్త్వా సుఖీభవేత్. అలభ్యమాన స్తనయః పితరౌ క్లేశయేచ్చిరమ్. [3]

తా:- ఆహూటకి పొట్టకి కావలసినంతే అడిగికొనుచు, రెండవపాత్ర లేనివాడై నీరున్నచోటే కమండలువు కలవాడై (చేతిలోలేక) ఎవరిబాధలేని రహస్యస్థలమున నివసించుచు. లాభాలాభములను సమముగాచేసి, పాడుయిల్లు, దేవాలయము, గడ్డి ఉన్నచోటు, పుట్ట, చెట్టు మొదలు, కుమ్మరిశాల, అగ్నిహోత్రశాల, నదీపులిన తలములు, కొండ గుహలు, చెట్టుతొర్ర, సెలయేరున్న ప్రదేశములందుండుచు, శాశ్వత గృహ నివాస ప్రయత్నము చేయక, శుభాశుభ కర్మ నిర్మూలన పరుడై సన్యాసముతో దేహత్యాగము చేయును. అతడు పరమహంస అనగా దిగంబరుడు, నమస్కారము లేనివాడు. దారాపుత్రాభిలాష లేనివాడు, లక్ష్యా లక్ష్యము లేనివాడునైన సన్యాసి పరమేశ్వరుడగును. ఇక్కడ శ్లోకములు - ఒకసన్యాసి తనకన్న ముందు సన్యసించినవానికిగాని, తనతో ధర్మమందు సమమైన వానికిగాని నమస్కారము చేయవలెను. ఇతరునకు చేయరాదు. ప్రమాదము కలవాడు, బాహ్యచిత్తుడు, లోభుడు, కలహోత్సుకుడు, వేద సందూషితాశయులైన సన్యాసులుందురు. నామాదులకు పరమైన అద్వయస్వారాజ్యమున నున్నవాడు ఎవనికి నమస్కరింపవలెను? ఆత్మజ్ఞానమునకు కర్మతో పనిలేదు. భగవంతుడైన ఈశ్వరుడే తనకళచే ప్రవేశించెనను బుద్ధితో కుక్కలకు, చండాలురకు, గోవులకు, గాడిదలకు,అందరకు సాష్టాంగదండప్రణామము చేయవలెను. మాంసమున్న బొమ్మలు, అవయవములున్న యంత్రములు, స్నాయువు, అస్థి గ్రంథులు కల ఆడువారి అందమేమిటి? త్వక్కు మాంస, రక్తములను వేరుచేసిచూడు. అందమేమున్నది? ఎందుకు వృథాగా మోహపడుదువు? మేరుశిఖరమునుండి క్రిందికిపడు సెలయేటి వేగము యొక్క పోలిక ముక్తాహారమునందు కన్పించినది? నీవుకోరెడి స్తనము, శ్మశానమున, దిగంతములందు, అన్నపు ముద్దలవలె కుక్కలచే తినబడుచున్నది. కేశములు. కజ్జలముకల స్త్రీలు కంటికింపై పాపాగ్నిశిఖలవలె పురుషుని గడ్డివలె తగులబెట్టును. దూరమునుండియు మండించునవి,సరసములైన నీరసములు, నగు స్త్రీలు నరకాగ్నులకు ఇంధనము వండివారు. కాముడను కిరాతుడు పురుషులను పక్షుల బట్టుటకు విసరిన వలలే స్త్రీలు, జన్మమను చెలమ

లోని చేపలైన పురుషులను పట్టుటకు దుర్వాసనా రజ్జువునకు కట్టిన గాలములే స్త్రీలు. అన్ని దోషరత్నములకు పేటిక యైన, దుఃఖమునకు సంకెలయైన స్త్రీతో దారా. ఇక పనిలేదు. ఎవనికి స్త్రీ కలదో వానికి భోగేచ్ఛ, స్త్రీలేనివానికి భోగ భూమియేలేదు. స్త్రీని వదలిన జగత్తే విడువబడును. జగత్తు విడిచిన సుఖియగును. లభ్యముకాని తనయుడు చిరకాలము తల్లిదండ్రులను క్లేశపెట్టును. (యువకులగు బ్రహ్మచారులకు సన్యాసులకు ఈ బోధ చెప్పిరి. స్త్రీలకు వేరే బోధకలదు.)

మం.శ్లో॥ లబ్ధోహి గర్భ పాతేన ప్రసవేనచ బాధతే, జాతస్య గ్రహరోగాది కుమారస్య చ ధూర్తతా, ఉపవీతే వ్యవిద్యత్వ మనుద్వాహశ్చ పండితే, యూనశ్చ పరదారాది దారిద్ర్యం చ కుటుంబినః, పుత్రదుఃఖస్య నాస్త్యంతో ధనీ చేన్మ్రియతే తదా, నపాణిపాద చపలో వ నేత్ర చపలో యతిః, న చ వాక్చపలశ్చైవ బ్రహ్మభూతో జితేంద్రియః, రిపౌ బద్ధే స్వదేహే చ సమైకాత్మ్యం ప్రపశ్యతః, వివేకినః కుతః కోపః స్వదేహావయవేష్వివ, అపకారిణి కోపశ్చేత్కోపకోపః కథం నతే, ధర్మార్థకామమోక్షాణాం ప్రసహ్య పరిపంథిని, నమోఽస్తు మమ కోపాయ స్వాశ్రయజ్వాలినే భృశమ్, కోపస్య మమ వైరాగ్యదాయినే దోషబోధినే, యత్ర సుప్తా జనా నిత్యం ప్రబుద్ధ స్తత్ర సంయమీ, ప్రబుద్ధా యత్రతే విద్వాన్ సుషుప్తిం యాతి యోగిరాట్, చిదిహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయమేవ చ, చిత్త్వం చిదహ మేతేచ లోకా శ్చిదితి భావయ, యతీనాం తదుపాదేయం పారహగ్ంస్యం పరంపదమ్, నాతఃపరతరం కించిద్విద్యతే మునిపుంగవే త్యుపనిషత్ [4] (యాజ్ఞవల్క్యో పనిషత్సమాప్తా)

తా:- లభించెనా గర్భపాతముతోను, ప్రసవముతోను బాధించును. పుట్టినతర్వాత కుమారునికి గ్రహ రోగాదులు, ధూర్తత్వము; ఉపనయనము చేసినా, చదువు రాకపోవుట, పండితుడైనా పెళ్ళి సమస్య, పడుచుతనమున పరదారాదివాంఛ. కుటుంబము పెరిగిన తర్వాత దారిద్ర్యము పుత్రదుఃఖమునకు అంతములేదు. ధనవంతుడైనా చనిపోవును. యతి పాణిపాదచపలుడు కారాదు. నేత్రచాపల్యముండరాదు. వాక్చాపల్యము కూడదు. జితేంద్రియుడై బ్రహ్మభూతుడగును. శత్రువునందు, బుద్ధునందు, స్వదేహమందు సమమైన ఏకాత్మత్వమును చూచు వివేకికి స్వదేహావయవములందువలెనే కోపమెట్లుండును? అపకారముచేసిన వానియందు కోపముండుచో కోపముపై కోపమేల ఉండరాదు? ధర్మార్థ కామమోక్షములకు బలాత్కారముగా శత్రువైన, స్వాశ్రయమును తగులబెట్టు నా కోపమునకు నమస్కారము. దోషము బోధించి కోపముపై వైరాగ్యము రప్పించు కోపమునకు నమస్కారము. జనులెక్కడ నిద్రింతురో సన్యాసి అక్కడ మేల్కాంచును. ఎక్కడ జనులు మేల్కాంతురో అక్కడ యోగీంద్రుడు నిద్రించును. చిత్తు ఇక్కడ ఉన్నది. ఇది చిన్మాత్రము, చిన్మయము, నేను, నీవు చిత్తే. లోకములే చిత్తని భావించుము. యతులకు పరమహంసలకు లభ్యమగు పరమపదము ఉపాదేయము. దానికన్న పరమైనది ఏదియులేదు. ఇది యాజ్ఞవల్క్యోపనిషత్తు. (యాజ్ఞవల్క్యోపనిషత్తు సమాప్తము.) శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 1068 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు; తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామ గోపాల కృష్ణమూర్తి M.A., Ph.d. గారు.)

వరాహోపనిషత్ - 98

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

ప్రథమోఽధ్యాయః

శ్లో॥ శ్రీమద్వరాహోపనిషద్వేద్యాఖండ సుఖాకృతిః
త్రిపాన్నారాయణాఖ్యాంత రామచంద్రపదం భజే॥

తా:- శ్రీమద్వరాహోపనిషద్వేద్యమైన, అఖండసుఖాకృతికల, త్రిపాత్తగు నారాయణాఖ్యకల, సుందరమైన రామచంద్రపదముం భజింతును.

మం.శ్లో॥ అథ ఋభుర్వై మహాముని ర్దేవమానేన ద్వాదశవత్సర తపశ్చచార.
తదవసానే వరాహరూపీ భగవాన్ ప్రాదురభూత్సహోవాచ [1]

తా:- ఋభుమహర్షి దేవమానము ప్రకారము పంద్రెండు సంవత్సరములు తపస్సుచేసెను. దాని చివర వరాహ రూపియగు భగవానుడు ప్రత్యక్షమయ్యెను.

మం.శ్లో॥ ఉత్తిష్ఠోత్తిష్ఠ, వరం వృణీష్వేతి. సోదతిష్ఠత్తస్మై నమస్కృత్యోవాచ భగవన్కామిభి ర్యద్యత్కామితం తత్ త్వత్సకాశాత్ స్వప్నేఽపి న యాచే, సమస్త వేదశాస్త్రేతిహాస పురాణాని సమస్తవిద్యాజాలాని బ్రహ్మాదయ స్సురా స్సర్వే త్వద్రూపజ్ఞానా న్ముక్తి మాహురతః త్వద్రూప ప్రతిపాదికాం బ్రహ్మవిద్యాం బ్రూహీతి సహోవాచ వరాహరూపీ భగవాన్, చతుర్విగ్ంశతి తత్త్వాని కేచిదిచ్ఛంతి వాదినః, కేచి త్షట్త్రిగ్ంశ త్తత్త్వాని కేచి త్షణ్ణవతీనిచ, తేషాం క్రమం ప్రవక్ష్యామి సావధానమనాః శ్రుణు, జ్ఞానేంద్రియాణి పంచైవ శ్రోత్ర త్వగ్లోచనాదయః, కర్మేంద్రియాణి పంచైవ వాక్పాణ్యంఘ్ర్యాదయః క్రమాత్, ప్రాణాదయస్తు పంచైవ పంచ శబ్దాదయ స్తథా, మనోబుద్ధిరహంకార శ్చిత్తంచేతి చతుష్టయమ్ చతుర్వింశతి తత్త్వాని తాని బ్రహ్మవిదో విదుః, ఏతై స్తత్త్వై స్సమం పంచీకృతభూతాని పంచచ, పృథివ్యాప స్తథా తేజో వాయురాకాశ ఏవచ, దేహ త్రయగ్ం

స్థూలసూక్ష్మకారణాని విదుర్బుధాః, అవస్థా త్రితయం చైవ జాగ్రత్స్వప్న సుషుప్తయః, అహత్య తత్త్వజాతానాం షట్త్రిగ్ంశ న్మునయో విదుః, పూర్వోక్తై స్తత్వజాతైస్తు సమం తత్త్వాని యోజయేత్, షడ్భావవికృతిశ్చాస్తి జాయతే వర్ధతేఽపిచ, పరిణామం క్షయం నాశగ్ం షడ్భావ వికృతిం విదుః, అశనాచ పిపాసాచ శోకమోహౌ జరా మృతీ, ఏతే షడూర్మయః ప్రోక్తా షట్కోశానథ వచ్మి తే, త్వక్చ రక్తం మాగ్ంస మేదో మజ్జాస్థీని నిబోధత, కామక్రోధౌ లోభమోహౌ మదో మాత్సర్యమేవచ, ఏతేఽరి షట్కాః [౨]

తా:- అతడు "లెమ్ము లెమ్ము వరము కోరుకొమ్ము"నెను. మహర్షి లేచెను. ఆతనికి నమస్కరించి, అనెను. "హే భగవాన్! కోరికలుకలవారు నీనుండి మే యే కోరికలు కోరుదురో వాటిని నేను కలలోకూడ అడుగను. సమస్త వేద శాస్త్రములు, ఇతిహాస పురాణములు, సమస్త విద్యలును, బ్రహ్మాది దేవతలందరును నీరూప జ్ఞానము వలన ముక్తికల్గు నందురు. కాన నీరూపమును ప్రతిపాదించు బ్రహ్మవిద్యను చెప్పుము" అని. ఆ వరాహరూపి భగవానుడు పల్కెను. కొందరు ఇరువది నాల్గు తత్వములందురు. కొందరు ఇరువదారని, కొందరు తొంబదారని అందురు. వాటిని క్రమముగా చెప్పుదును. సావధాన మనస్కుడవై వినుము. త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణములు పంచ జ్ఞానేంద్రియములు, వాక్పాణిపాద పాయూపస్థలు పంచ కర్మేంద్రియములు, ప్రాణాది వాయువులైదు, రూప రస గంధ స్పర్శ శబ్దములు విషయములైదు, మనోబుద్ధి చిత్తహంకారములు నాల్గు - మొత్తము ఇరువది నాల్గు తత్త్వములు, అని బ్రహ్మవేత్తలు చెప్పుదురు. వీటితోపాటు పంచీకృత మహాభూతములైదు. దేహత్రయము - స్థూల సూక్ష్మ కారణ శరీరములు, జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలు మూడు - మొత్తము 38 (24+5+3+3+3=38 వచ్చుచున్నవి.) తర్వాత పూర్వోక్త తత్త్వములు, అస్తి, జాయతే వర్ధతే, పరిణమతి, క్షీణోతి, నశ్యతి - (ఉన్నది, పుట్టుచున్నది. పెరుగును, పరిణమించును, క్షీణించును. నశించును) అని షడ్భావ వికారములు; ఆకలి, దప్పిక, శోకము, మోహము, జరామరణ ములు, - ఇవి షడూర్ములు. త్వక్కు, రక్తము, మాంసము, మేదస్సు, మజ్జ, ఎముకలు - షట్కోశములు, కామక్రోధ లోభ మోహ మదమాత్సర్యములను అరిషడ్వర్గము.

మం.శ్లో॥ విశ్వశ్చ తైజసః, ప్రాజ్ఞఏవచ, జీవత్రయగ్ం సత్వ రజస్తమాగ్ంసిచ గుణత్రయమ్, ప్రారబ్ధాగామ్యర్జితాని కర్మ త్రయ మితీరితమ్, వచనాదాన గమన విసర్గానందపంచకమ్ః సంకల్పోధ్యవసాయశ్చ అభిమానోఽవధారణా, ముదితా కరుణా మైత్రీ ఉపేక్షాచ చతుష్టయమ్, దిగ్వా తార్క ప్రచేతోశ్వి వహ్నీంద్రోపేంద్రమృత్యుకాః, తథా చంద్ర శ్చతుర్వక్త్రో రుద్రక్షేత్రజ్ఞ ఈశ్వరాః, ఆహత్య తత్త్వజాతానాం షణ్ణవత్యస్తు కీర్తితాః, పూర్వోక్తతత్త్వజాతానాం వైలక్షణ్య మనామయమ్, వరాహరూపిణం మాం యే భజంతి మయి భక్తితః, విముక్తా జ్ఞాన తత్కార్యా జీవన్ముక్తా భవంతి తే, ఏవం షణ్ణవతి తత్వజ్ఞా యత్రకుత్రాశ్రమే రతాః, జటీ ముండీ శిఖీవాపి ముచ్యతే నాత్రసగ్ంశయ ఇతి. [౩]

తా. విశ్వతైజస ప్రాజ్ఞులను జీవత్రయము సత్వరజస్తమస్సులను గుణత్రయము ప్రారబ్ధ ఆగామి సంచితములను కర్మత్రయము వచన ఆదాన గమన విసర్గ ఆనంద పంచకము సంకల్పము అధ్యవసాయము అభిమానము అవధారణ ముదిత కరుణ మైత్రి ఉపేక్షా చతుష్టయము దిక్కు వాయువు అర్క వరుణ అశ్విని దేవతలు అగ్ని ఇంద్రుడు ఉపేంద్రుడు మృత్యువు చంద్రుడు చతుర్వక్త్రుడు రుద్రుడు క్షేత్రజ్ఞుడు ఈశ్వరుడు. మొత్తము తత్త్వములు తొంబదిఆరగును. పూర్వోక్తములైన తత్త్వముల వైలక్షణ్యము అద్దులేనిది ఎవరు వరాహరూపివైన నన్ను భక్తితో సేవింతురో వారు విముక్తులై జ్ఞాన కార్యముకలవారై జీవన్ముక్తులగుదురు ఈ రీతిగా షణ్ణవతి (96) తత్త్వజ్ఞులు ఏదో యొక ఆశ్రమమున ఉన్నవారై జటాధారిగా గాని శిఖలేని బోడిగాగాని శిఖకలిగిగాని ఎట్లా ఉన్నా ముక్తి పొందుననుటలో సంశయములేదు

ద్వితీయోఽధ్యాయః

మం శ్లో॥ ఋభు ర్నామ మహాయోగీ క్రోడరూపం రమాపతిమ్ వరిష్ఠాం బ్రహ్మవిద్యాం త్వమధీహి భగవన్మమ, ఏవగ్ం సమ్పృష్టో భగవాన్ ప్రాహ భక్తార్తి భంజనః స్వవర్ణాశ్రమ ధర్మేణ తపసా గురుతోషణాత్, సాధనం ప్రభవేత్పుగ్ంసాం వైరాగ్యాది చతుష్టయమ్ నిత్యానిత్య వివేకశ్చ ఇహాముత్రవిరాగతా శమాదిషట్కసంపత్తి ర్ముముక్షుతాం త్వమభ్యసేత్, ఏవం జితేంద్రియో భూత్వా సర్వత్ర మమతామతిమ్, విహాయ సాక్షిచైతన్యే మయి కుర్యా దహం మతిమ్, దుర్లభం ప్రాప్య మానుష్యం తత్రాపి నరవిగ్రహమ్ బ్రాహ్మణ్యం చ మహావిష్ణో ర్వేదాంతశ్రవణాదినా అతివర్ణాశ్రమం రూపం సచ్చిదానంద లక్షణమ్, యో నజానాతి సో విద్వాన్ కదా ముక్తో భవిష్యతి, అహమేవ సుఖం నాన్య దన్యచ్చేన్నైవ తత్సుఖమ్, అమదర్థం నహి ప్రేయోతు తదర్థం న స్వతః ప్రియమ్ పరప్రేమాస్పదతయా మానభూవ మహగ్ం సదా భూయాస మితి యోదృష్ట స్సోఽహం విష్ణుర్మునీశ్వర వ ప్రకాశోఽహ మిత్యుక్తి ర్యత్ప్రకాశైక బంధనా స్వప్రకాశం తమాత్మాన మప్రకాశః కథం స్పృశేత్, స్వయంభాతం నిరాధారం యే జానంతి సునిశ్చితమ్ తేహి విజ్ఞాన సంపన్నా ఇతి మే నిశ్చితా మతిః స్వపూర్ణాత్మాతిరేకేణ జగజ్జీవేశ్వరాదయః న సంతి నాస్తిమాయాచ తేభ్యశ్చాహం విలక్షణః అజ్ఞానాంధతమోరూపం కర్మధర్మాది లక్షణమ్, స్వయం ప్రకాశమాత్మానం నైవమాం స్ప్రష్టు మర్హతి సర్వసాక్షిణమాత్మానం వర్ణాశ్రమ వివర్జితమ్ బ్రహ్మరూపతయా పశ్యన్ బ్రహ్మైవ భవతి స్వయమ్ భాసమానమిదగ్ం సర్వం భాసరూపం పరం పదమ్ పశ్యన్వేదాంతమానేవ సద్యఏవ విముచ్యతే దేహాత్మ జ్ఞానవద్ జ్ఞానం దేహాత్మజ్ఞానబాధకమ్, ఆత్మన్యేవ భవేద్యస్య సనేచ్ఛన్నపి ముచ్యతే,

సత్యజ్ఞానానంద పూర్ణలక్షణం తమసః పరమ్, బ్రహ్మానందగ్ం సదా పశ్యన్ కథం బధ్యేత కర్మణా. [1]

తా:- ఋభువను మహాయోగి వరాహరూపియైన శ్రీమహావిష్ణువునుచేరి "హేభగవాన్! శ్రేష్ఠమైన బ్రహ్మవిద్యను నాకు బోధింపుము' అని అడిగెను. భగవంతుడిట్లు చెప్పెను - స్వవర్ణాశ్రమ ధర్మములచేతను, తపస్సుచేతను గురువుల సంతోషపెట్టుటచేతను, మోక్షసాధనమైన వైరాగ్యాది చతుష్టయము కల్గును. సాధన చతుష్టయమనగా - నిత్యానిత్య వివేకము, ఇహాముత్రఫలభోగ విరాగము, శమాది షట్కసంపత్తి, ముముక్షుత: వీటిని బాగుగా అభ్యసించవలెను. ఇట్లు జితేంద్రియుడై, సర్వత్రమమకారమును వదలి, సాక్షిచైతన్యమైన నాయందు అహంతామతిని చేయవలెను. దుర్లభమైన మానవ జన్మను అందులో నరవిగ్రహమునుపొంది, తత్రాపి బ్రాహ్మణ్యముపొంది. మహావిష్ణువుయొక్క వేదాంత శ్రవణాదిచే వర్ణాశ్రమముల నతిక్రమించిన, సచ్చిదానంద లక్షణమైన రూపమును ఎవడెరుగడో, ఆ పండితుడెప్పుడు ముక్తుడుకాగలడు? నేను సుఖస్వరూపుడను, మరొకటిలేదు. ఇతరమున్న చో అది సుఖముకాదు. నానిమిత్తముకాని ప్రీతి పాత్రముకాదు. మరొకరికై నది సహజముగా ప్రియముకాదు. పరప్రేమాస్పదుడనగుదును. అద్వితీయుడను. నేనే, విష్ణువను. నేను ప్రకాశుడను కానన్నది ఎవరి ప్రకాశము నుద్దేశించినది? స్వప్రకాశమైన ఆ ఆత్మను అప్రకాశమెట్లు స్పృశించును? స్వయం ప్రకాశము కల్గిన నిరాధారమైన ఆత్మను నిశ్చయముగా నెవరెరుగుదురో వారే విజ్ఞాన సంపన్నులని నా నిశ్చయము. స్వపూర్ణాత్మకాక జగత్తు, జీవుడు, ఈశ్వరాదులులేరు. మాయలేదు, నేను వారందరికన్న విలక్షణుడను. కర్మ ధర్మాది లక్షణమైన అజ్ఞానాంధతమస్సు స్వయం ప్రకాశమైన ఆత్మనైన నన్ను స్పృశింపతగదు. సర్వసాక్షి, వర్ణాశ్రమ వివర్జితుడు నగు ఆత్మను బ్రహ్మరూపమున చూచుచు, తాను స్వయముగా బ్రహ్మయగును. ఈ సర్వజగత్తు భాసమానము పరమపదము భాసరూపము. దీనిని వేదాంతప్రమాణముతో చూచువాడు సద్యోవిముక్తుడగును. దేహాత్మ జ్ఞానబాధకమైన దేహాత్మ జ్ఞానవత్తను జ్ఞానము ఆత్మయందెవని కుండునో వాడు కోరకున్నను ముక్తుడగును. సత్యజ్ఞాన ఆనందపూర్ణ లక్షణుడును, తమస్సునకు పరుడును, బ్రహ్మానందరూపుని ఎల్లప్పుడును చూచుచున్నవాడై కర్మచే నెట్లు బద్ధుడగును?

మం. శ్లో॥ త్రిధామసాక్షిణగ్ం సత్యజ్ఞానానందాది లక్షణమ్, త్వ మహగ్ం శబ్దలక్ష్యార్థ మసక్తగ్ం సర్వదోషతః, సర్వగగ్ం సచ్చిదాత్మానం జ్ఞానచక్షుర్నిరీక్ష్యతే, అజ్ఞానచక్షుర్నేక్షేత భాస్వంతం భానుమంధవత్, ప్రజ్ఞాన మేవ తద్బ్రహ్మ సత్యప్రజ్ఞానలక్షణమ్, ఏవం బ్రహ్మ పరిజ్ఞానా దేవ మర్త్యోఽమృతో భవేత్, తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్య చిద్ఘనమ్, విదిత్వా స్వాత్మనో రూపం న బిభేతి కుతశ్చన, చిన్మాత్రగ్ం సర్వగగ్ం నిత్యం సంపూర్ణం సుఖ మవ్యయమ్, సాక్షాద్బ్రహ్మైవ నాన్యోఽస్తీత్యేవం బ్రహ్మవిదాం స్థితిః, అజ్ఞస్య దుఃఖౌఘమయం జ్ఞస్యానందమయం జగత్, అంధం భువన మంధస్య ప్రకాశంతు సుచక్షుషామ్, అనంతే చిద్ఘనానందే మయి వారాహరూపిణి, స్థితేఽద్వితీయ భావ స్స్యాత్కోబంధః కస్య ముచ్యతే, స్వస్వరూపంతు చిన్మాత్రగ్ం సర్వదా సర్వదేహి

నామ్, నైవ దేహాదిసంఘాతో ఘటవద్దృశి గోచరః, స్వాత్మనోఽన్యదివా భాతం చరాచర మిదం జగత్, స్వాత్మమాత్రతయా బుధ్వా తదస్మీతి విభావయ, స్వస్వరూపగ్ం స్వయం భుంక్తే నాస్తి భోజ్యం పృథక్ స్వతః అస్తిచేదస్తితా రూపం బ్రహ్మైవాస్తిత్వలక్షణమ్, బ్రహ్మవిజ్ఞానసంపన్నః ప్రతీతమఖిలం జగత్, పశ్యన్నపి సదా నైవ పశ్యతి స్వాత్మనః పృథక్ [2]

తా:- త్రిధామసాక్షియు, సత్యజ్ఞానాది లక్షణుడును, శివ-నేను అను శబ్దములకు లక్ష్యార్థమును, సర్వదోష సత్తుడును, సర్వవ్యాపియైన సచ్చిదాత్మను జ్ఞాననేత్రము కలవాడు చూడగల్గును. అజ్ఞాననేత్రుడు ప్రకాశించు సూర్యుని గ్రుడ్డివాడువలె చూడలేడు. ప్రజ్ఞానమే ఆ బ్రహ్మ, సత్యప్రజ్ఞాన లక్షణము అని బ్రహ్మ పరిజ్ఞానమువలననె మర్త్యుడమృత్యుడగును. నిర్గుణము, సత్య చిద్ఘనము, అద్వంద్వమైన ఆ బ్రహ్మానందమగు స్వాత్మయొక్క రూపమును తెలిసికొన్న తర్వాత ఇక దేనివలనను భయపడడు. చిన్మాత్రము, సర్వవ్యాప్తి, నిత్యము, సంపూర్ణము, సుఖము, అవ్యయమైనది సాక్షాత్తు బ్రహ్మయే. ఇతరమేదని బ్రహ్మవేత్త యందరు. లోకము గ్రుడ్డివానికి గ్రుడ్డిది, నేత్రము కలవానికి ప్రకాశమైనట్లు, జగత్తు అజ్ఞునికి దుఃఖమయము, ఆత్మవేత్తకు ఆనందమయము, ఆనందము. చిద్ఘనానందరూపుడు, వారాహరూపుడనైన నాయందద్వైత భావమందగా బంధమేది? ఎవరు విడువబడును? స్వాత్మమాత్రమునే తెలిసికొని, ఆ బ్రహ్మమే నేనైతినని భావించుము. స్వస్వరూపము స్వయముగా ననుభవించుచున్నాడు. తనకన్న వేరుగా భోజ్యములేదు. అస్తి అన్నచో అస్తిత్వలక్షణమైనది, అస్తిరూపము బ్రహ్మయే. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు కనపడు సకల జగత్తును చూచుచున్నను స్వాత్మకన్న వేరుగా చూడడు.

మం.శ్లో॥ మత్స్వరూప పరిజ్ఞానా త్కర్మభి ర్న సబధ్యతే, యశ్శరీరేంద్రియాదిభ్యో విహీనగ్ం సర్వసాక్షిణమ్, పరమార్థైకవిజ్ఞానగ్ం సుఖాత్మానగ్ం స్వయం ప్రభమ్, స్వస్వరూపతయా సర్వం వేద స్వానుభవేన యః, సధీర స్సతు విజ్ఞేయ స్సోఽహం తత్త్వం బుభో భవ. అతః ప్రపంచానుభవ స్సదా నహి స్వరూపబోధానుభవ స్సదా ఖలు, ఇతి ప్రపశ్యన్ పరిపూర్ణవేదనో నబంధముక్తో నచబద్ధ ఏవ స్వస్వరూపానుసంధానాత్ నృత్యం తగ్ం సర్వసాక్షిణమ్, ముహూర్తం చింతయే న్మాం య స్సర్వబంధైః ప్రముచ్యతే, సర్వ భూతాంతరస్థాయ నిత్యముక్త చిదాత్మనే, ప్రత్యక్చైతన్య రూపాయ మహ్య మేవ నమో నమః, త్వంవాహమస్మి భగవో దేవతేహం వై త్వమసి, తుభ్యం మహ్యమనంతాయ మహ్యం తుభ్యం చిదాత్మనే, నమో మహ్యం పరేశాయ నమస్తుభ్యగ్ం శివాయచ, కిం కరోమి క్వగచ్ఛామి కిం గృహ్ణామి త్యజామి కిమ్, యన్మయా పూరితం విశ్వం మహా

కల్పాంబునా యథా, అంతస్సంగం బహిస్సంగ మాత్మసంగం చ యస్త్యజేత్, సర్వసంగ నివృత్తాత్మా స మామేతి నసగ్ంశయః. అహి రివ జనయోగగ్ం సర్వదా వర్జయేద్యః కుణపమివ సునారీం త్యక్తకామో విరాగీ, విషమివ విషయాదీ ర్మన్యమానో దురంతాం జగతిపరమహంసో వాసుదేవో౽హమేవ. ఇదం సత్య మిదం సత్యం సత్యమేతదిహోచ్యతే, అహం సత్యం పరంబ్రహ్మ మత్తః కించిన్న విద్యతే, ఉపసమీపే యోవాసో జీవాత్మ పరమాత్మనోః, ఉపవాస స్స విజ్ఞేయో నతుకాయస్య శోషణమ్, కాయశోషణ మాత్రేణ కా తత్ర హ్యవివేకినామ్. వల్మీకతాడనా దేవ మృతః కిన్ను మహోరగః, అస్తి బ్రహ్మేతి చేద్వేద పరోక్షజ్ఞాన మేవతత్, అహం బ్రహ్మేతి చే ద్వేద సాక్షాత్కార స్స ఉచ్యతే, [౩]

తా:- నా స్వరూప పరిజ్ఞానమువలన అతడు కర్మలచే బంధింపబడడు. ఎవడు శరీరేంద్రియాదులు లేని, సర్వసాక్షియైన, పరమార్థైక విజ్ఞానమైన, స్వయంప్రభమైన సుఖాత్మను స్వస్వరూపముగా స్వానుభవమున తెలియునో, వాడు ధీరుడు (పండితుడు), ఓ ఋభుమహర్షీ! నేనే నీవగుము. ఇంతకన్న ప్రపంచానుభవములేదు. స్వరూపబోధానుభవము కావలెను. ఇట్లు తెలియుచు, పరిపూర్ణజ్ఞానము కలవాడు బంధముక్తుడుకాడు. అసలు బద్ధుడేకాడు. స్వస్వరూపానుసంధానమున వర్తించుచున్న, సర్వసాక్షియైన నన్నొక క్షణము ఎవడు చింతించునో, వాడు సర్వబంధములనుండి విముక్తుడగును. సర్వభూతాంతరస్థుడు, నిత్యముక్త చిదాత్మయు, ప్రత్యక్చైతన్య రూపుడునగు నాకు నమస్కారము. ఓ భగవాన్! నీవే నేను, నేను నీకు, నీవై తిని, నీకు, నాకు, అనంతునికి నాకు, నీకు, చిదాత్మకు పరేశుడైన నాకు, శివుడవగు నీకు నమస్కారము. ఏమిచేయుదును? ఎక్కడికి వెళ్ళుదును? ఏది గ్రహింతును? దేనిని వదలను? మహా కల్పమున నీటిచే పూరింపబడినట్లు విశ్వమంతయు నాచే నింపబడినది. అంతస్సంగమును, బహిస్సంగమును, ఆత్మసంగమును ఎవడు వదలును? సర్వసంగ నివృత్తమైన ఆత్మకలిగిన అతడు నన్ను పొందును. సంశయములేదు. పాము వలె జనులతో సంబంధము నెవడు వదలునో, శవమునువలె స్త్రీని కామములేనివాడై వదలునో, విషయాదులను విషమునువలె తలచుచున్నవాడై యుండునో, ఆ పరమహంసుడైన వాసుదేవుడను నేనే. ఇది సత్యము. ఇది సత్యమన బడును. నేను సత్యమైన పరబ్రహ్మను. నాకన్న వేరేదియులేదు. జీవాత్మ పరమాత్మలకు ఉప=సమీపమున, వాసః= నివాసమే, ఉపవాసము అనగా శరీరము నెండబెట్టుట కాదు. అవివేకులకు శరీర శోషణమువలన నేమి లాభము? పుట్టను కొట్టిన పాము చచ్చునా? బ్రహ్మ ఉన్నదని తెలిసినచో అదే పరోక్షజ్ఞానము. అహం బ్రహ్మ అని తెలిసినచో అది సాక్షాత్కార మనబడును.

మం.శ్లో॥ యస్మిన్కాలే స్వమాత్మానం యోగీ జానాతి కేవలమ్, తస్మా త్కాలాత్సమారభ్య జీవన్ముక్తో భవత్యసౌ, అహం బ్రహ్మేతి నియతం మోక్షహేతు ర్మహాత్మనామ్, ద్వే పదే బంధమోక్షాయ నిర్మ మేతి మమేతిచ, మమేతి బధ్యతే జంతు ర్నిర్మ మేతి విముచ్యతే,బాహ్య

చింతా నకర్తవ్యా తథైవాంతర చింతికా, సర్వచింతాం సముత్సృజ్య స్వస్థో భవ సదా బుధః, సంకల్పమాత్రకలనేన జగత్సమగ్రం సంకల్పమాత్రకలనే హి జగద్విలాసః, సంకల్పమాత్ర మిద ముత్సృజ నిర్వికల్ప మాశ్రిత్య మామకపదగ్ం హృది భావయస్వ. మచ్చింతనం మత్కథన మన్యోన్యం మత్ప్రభాషణమ్, మదేకపరమో భూత్వా కాలం నయ మహామతే, చిదిహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయమేవ చ, చిత్త్వం చిదహమేతేచ లోకాశ్చిదితి భావయ, రాగం నీరాగతాం నీత్వా నిర్లేపో భవ సర్వదా, అజ్ఞానజన్య కర్త్రాది కారకోత్పన్నకర్మణా, శ్రుత్యుత్పన్నాత్మవిజ్ఞాన ప్రదీపో బాధ్యతే కథమ్, అనాత్మతాం పరిత్యజ్య నిర్వికారో జగత్ స్థితౌ, ఏకనిష్ఠతయాంతస్థ సంవిన్మాత్రపరో భవ, ఘటాకాశ మఠాకాశౌ మహాకాశే ప్రతిష్ఠితౌ, ఏవం మయి చిదాకాశే జీవేశౌ పరికల్పితౌ, యాచ ప్రాగాత్మనో మేమా తథాంతే చ తిరస్కృతా, బ్రహ్మవాదిభి రుద్గీతా సమాయేతి వివేకతః, మాయా తత్కార్యవిలయే నేశ్వరత్వం న జీవతా తత శ్శుద్ధ శ్చిదేవాఽహం వ్యోమవ న్నిరుపాధికః, జీవేశ్వరాదిరూపేణ చేతనాచేతనాత్మకమ్, ఈక్షణాది ప్రవేశాంతా సృష్టిరీశేన కల్పితా, జాగ్రదాదివిమోక్షాంత స్సగ్ంసారో జీవకల్పితః, త్రిణాచకాదియోగాంతా ఈశ్వరభ్రాంతి మాశ్రితాః, లోకాయతాది సాంఖ్యాంతా జీవవిభ్రాంతి మాశ్రితాః, తస్మా న్ముముక్షుభిర్నైవ మతి ర్జీవేశవాదయోః, కార్యా కింతు బ్రహ్మతత్త్వం నిశ్చలేన విచార్యతామ్, అద్వితీయబ్రహ్మతత్త్వం నజానంతి యథా తథా, భ్రాంతా ఏవాఖిలా స్తేషాం క్వ ముక్తిః క్వేహ వా సుఖమ్, ఉత్తమాధమభావశ్చే త్తేషాగ్ంస్యా దస్తి తేన కిమ్, స్వప్నస్థ రాజ్యభిక్షాభ్యాం ప్రబుద్ధః స్పృశ్యతే ఖలు, అజ్ఞానే బుద్ధివిలయే నిద్రాసా భణ్యతే బుధైః, విలీనా జ్ఞాన తత్కార్యే మయి నిద్రా కథం భవేత్, బుద్ధేః పూర్ణవికాసోఽయం జాగరః పరికీర్త్యతే, వికారాది విహీనత్వా జ్జాగరో మే నవిద్యతే, [4]

తా:- యోగి ఎప్పుడు తన నాత్మగా తెలిసికొనునో, అప్పటినుండి అతడు జీవన్ముక్తుడు. అహం బ్రహ్మ (నేనే బ్రహ్మను) అన్నది మహాత్ములకు తప్పక మోక్షహేతువు. నిర్మమ అన్నది మోక్షమునకు, మమ అన్నది బంధమునకు కారణములు, ప్రాణి మమకారముచే బంధింపబడును. నిర్మమ అనిముక్తినందును. బాహ్యచింతకాని, అంతర చింతకాని చేయదగదు. అన్ని చింతలను వదలి స్వస్థుడవగుము. సంకల్పమువలననే జగత్తంతయునున్నది. సంకల్పము వలననే జగద్విలాసము. ఈ సంకల్పమాత్రమును వదలి, నిర్వికల్పము నాశ్రయించి, నా పదమును హృదయమున భావించుము. ఓ మహామతీ! నాచింతనము, నాకథనము, అన్యోన్యము నా సంభాషణము, అన్నీ నాయందే ఉంచి, కాలము వెళ్ళించుము. ఇక్కడ చిత్తున్నది ఇది చిన్మాత్రము. చిన్మయము. నీవు చిత్తు, నేను చిత్తు ఈలోకములు చిత్తని

భావించుము. రాగమును వీరాగత్వమునుపొందించి, ఎప్పుడును నిర్లేపుడవగుము, అజ్ఞానమువలన కల్గిన కర్త్రాది కారకముచే కల్గిన కర్మచే ప్రత్యుత్పన్నమైన ఆత్మవిజ్ఞాన ప్రదీపమెట్లు బాధింపబడును? అనాత్మత్వమును వదలి, జగత్తుయొక్క స్థితిలో నిర్వికారుడవై, ఏకనిష్ఠకల్గి, అంతస్థమైన సంవిన్మాత్రపరుడవగుము. ఘటాకాశ మఠాకాశములు మహాకాశమున ఉన్నట్టు, చిదాకాశమైన నాయందు జీవుడు, ఈశ్వరుడును కల్పింపబడినారు. ఆత్మకు ముందే మాయ ఉన్నదో, చివరన పోయినదో. వివేకమువలన ఆ మాయ పోవునని బ్రహ్మవాదులందురు. మాయ. తత్కార్యములు పోగా ఈశ్వరత్వములేదు. జీవత్వములేదు. అప్పుడుండునది శుద్ధమైన చిత్తు. ఆకాశమువలె నిరుపాధికమైన నేనే. జీవ, ఈశ్వరాది రూపమున, చేతన అచేతనాత్మకమైన ఈక్షణాది ప్రవేశాంతమైన సృష్టి ఈశ్వరునిచే కల్పింపబడినది. జాగ్రదాది మోక్షాంత సంసారము జీవకల్పితము. త్రిణాచకాది యోగాంతములు ఈశ్వర భ్రాంతి నాశ్రయించినవి. లోకాయతాది సాంఖ్యాంతములు జీవవిభ్రాంతి నాశ్రయించినవి. కాన ముముక్షువులు జీవేశవాదములందు బుద్ధినుంచక, బ్రహ్మతత్వము నిశ్చలముగా విచారించవలెను. అద్వితీయ బ్రహ్మతత్వము నెరుగనన్ని నాళ్ళు భ్రాంతులైన వారికి ముక్తియెక్కడ? సుఖమెక్కడ? వారి కుత్తమాధమభావము ఉన్నదన్న ఉండనీ, దానివలన ఏమిటి? కలలో రాజ్యమున్నా, భిక్షచేసినా లేచిన తర్వాత ఉండునా? అజ్ఞానమున బుద్ధి లయమైన నిద్ర అనబడును. జ్ఞాన, తత్కార్యము లీనములు కాగా నాకు నిద్రయేమిటి? బుద్ధియొక్క పూర్ణ వికాసమే జాగరమనబడును. వికారాదులు లేనందున నాకు జాగరమున్నులేదు.

మం.శ్లో॥ సూక్ష్మనాడీషు సంచారో బుద్ధేః స్వప్నః ప్రజాయతే, సంచారధర్మరహితే మయి స్వప్నోన విద్యతే, సుషుప్తికాలే సకలే విలీనే తమసా వృతే, స్వరూపం మహదానందం భుంక్తే దృశ్యవివర్జితః, అవిశేషేణ సర్వంతు యః పశ్యతి చిదన్వయాత్, సఏవ సాక్షా ద్విజ్ఞానీ సశివ స్సహరి ర్విధిః, దీర్ఘ స్వప్న మిదం యత్త ద్దీర్ఘంవా చిత్తవిభ్రమమ్, దీర్ఘంవాపి మనోరాజ్యగ్ం సగ్ంసారం దుఃఖసాగరమ్, సుప్తేరుత్థాయ సుప్త్యంతం బ్రహ్మైకం ప్రవిచింత్యతామ్. ఆరోపితస్య జగతః ప్రవిలాపనేన చిత్తం మదాత్మకతయా పరికల్పితం నః, శత్రూన్నిహత్య గురుషట్కగణాన్ నిపాతా ద్గంధద్విపో భవతి కేవల మద్వితీయః, అద్యాస్తమేతు వపు రాశశితార మాస్తాం కస్తావతాపి మమ చిద్వపుషో విశేషః, కుంభే వినశ్యతి చిరం సమవస్థితేవా కుంభాంబరస్య నహి కోఽపివిశేష లేశః. అహినిర్లయినీ సర్పనిర్మోకో జీవవర్జితః, వల్మీకే పతిత స్తిష్ఠే త్తగ్ం సర్పో నాభిమన్యతే, ఏవగ్ం స్థూలంచ సూక్ష్మంచ శరీరం నాభిమన్యతే, ప్రత్యజ్ఞాన శిఖిధ్వస్తే మిథ్యాజ్ఞాన సహేతుకే, నేతి నేతీతి రూపత్వాదశరీరో భవత్యయమ్. శాస్త్రేణ నశ్యేత్పరమార్థదృష్టిః కార్యక్షమం నశ్యతి చాపరోక్ష్యాత్ [౨]

తా:- సూక్ష్మనాడులందు బుద్ధి సంచారమే స్వప్నమగును. సంచారధర్మములేని నాకు స్వప్నములేదు. సుషుప్తి కాలమున తమస్సుచే ఆవృతమై సకలము విలీనముకాగా దృశ్యములేక, స్వరూపమైన మహదానందము ననుభ

వించును. ఎవరు సర్వజగత్తును విశేషములేకుండా (సమముగా) చిదన్వయమువలన చూచునో వాడు సాక్షాత్తు విజ్ఞాని, అతడే శివుడు, హరి, బ్రహ్మ. ఈ సంసారము దీర్ఘస్వప్నము, దీర్ఘమైన చిత్తవిభ్రాంతి, దీర్ఘమైన మనోరాజ్యము, ఇది దుఃఖసాగరము. నిద్రలేచినది మొదలు పరుండు వరకు ఒక్క బ్రహ్మనే చింతింపవలెను. ఆరోపితమైన జగత్తును ప్రవిలాపనము (లీనము చేయుట) వలన నాచిత్తము మదాత్మకముగా కల్పించబడినది. గురుషట్కగణములైన శత్రువులను చంపి, కేవలము అద్వితీయమైన మదగజము అగును. శరీరమిప్పుడే పోనీ, ఆచంద్రతారకముగా ఉండనీ, నాచిదాత్మకు విశేషమేమున్నది? కుండపగిలినా, చిరకాలమున్నా ఘటాకాశమునకు విశేషము లేశమాత్రమునులేదు. పాము వెడలిపోయిన పాము కుబుసము ప్రాణములేనిది, పుట్టలో పడియున్నను దానిని సర్పము అభిమానించదు. అట్లే స్థూలసూక్ష్మ శరీరములు అభిమానించబడవు. సహేతుకమైన మిథ్యాజ్ఞానముతో ప్రత్యక్జ్ఞానమను అగ్ని నశించగా, నేతి నేతిరూపమున (ఇదికాదు, ఇదికాదు అని) ఉన్నందున ఇతడు అశరీరుడగుచున్నాడు. శాస్త్రముచే పరమార్థ దృష్టి నశించును. ప్రత్యక్జ్ఞానము వలన కార్యక్షమము నశించును.

మం.శ్లో॥ ప్రారబ్ధనాశాత్ ప్రతిభాననాశ ఏవం త్రిధా నశ్యతి చాత్మ మాయా. బ్రహ్మత్వే యోజితే స్వస్మిన్ జీవభావో న గచ్ఛతి, అద్వైతే బోధితే తత్త్వే వాసనా వినివర్తతే, ఆరబ్ధాంతే దేహహాని ర్మాయేతి క్షీయతేఖిలా, అస్తీత్యుక్తే జగత్సర్వం సద్రసం బ్రహ్మ తద్భవేత్, భాతీత్యుక్తే జగత్సర్వం భానం బ్రహ్మైవ కేవలమ్, మరుభూమౌ, జలగ్ం సర్వం మరుభూమాత్రమేవ తత్, జగత్త్రియ మిదం సర్వం చిన్మాత్రస్వవిచారతః. అజ్ఞాన మేవ నకుతో జగతః, ప్రసంగో జీవేశదేశికవికల్పకథాతిదూరే, ఏకాంత కేవలచిదేకరస స్వభావే బ్రహ్మైవ కేవలమహం పరిపూర్ణమస్మి, బోధచంద్రమసి పూర్ణవిగ్రహే మోహ రాహు ముషితాత్మ తేజసి, స్నాన దాన యజనాదికాః క్రియా మోచనావధి వృథైవ తిష్ఠతి. సలిలే సైంధవం యద్వ త్సామ్యం భవతి యోగతః, తథాత్మ మనసో రైక్యగ్ం సమాధి రితి కథ్యతే, దుర్లభో విషయత్యాగో దుర్లభం తత్త్వదర్శనమ్, దుర్లభా సహజావస్థా సద్గురోః కరుణాం వినా, ఉత్పన్నశక్తి బోధస్య త్యక్త నిశ్శేషకర్మణః, యోగిన స్సహజావస్థా స్వయమేవ ప్రకాశతే, రసస్య మనసశ్చైవ చంచలత్వగ్ం స్వభావతః, రసో బద్ధో మనో బద్ధం కిం న సిధ్యతి భూతలే, మూర్ఛితో హరతివ్యాధిం మృతో జీవయతి స్వయమ్, బద్ధః ఖేచరతాం ధత్తే బ్రహ్మత్వగ్ం రసచేతసీ, ఇంద్రియాణాం మనోనాథో మనోనాథస్తు మారుతః, మారుతస్య లయో నాథ స్తం నాథం లయమాశ్రయః, నిశ్చేష్టో నిర్వికారశ్చ లయో జీవతి యోగినామ్, ఉచ్ఛిన్న సర్వ సంకల్పో నిశ్శేషాశేష చేష్టితః, స్వావగమ్యో లయః కోఽపి మనసాం వాగగోచరః. పుంఖానుపుంఖవిషయేక్షణ తత్పరోఽపి బ్రహ్మావలోకన ధియం న జహాతి యోగీ, సంగీత తాళ లయ వాద్య వశం గతాపి మౌళిస్థ

కుంభ పరిరక్షణ ధీర్నటీవ. సర్వచింతాం పరిత్యజ్య సావధానేన చేతసా, నాదవివాను సంధేయో యోగసామ్రాజ్యమిచ్ఛ తేతి. [6]

తా:- ప్రారబ్ధనాశమువలన ప్రతిభాన (తేజస్సు) నాశము. ఇట్లాత్మ మాయ మూడు విధములుగా నశించును. దానియందు బ్రహ్మత్వము కలుపగా తనయందు జీవభావముండదు. అద్వైత తత్త్వము బోధితము కాగా వాసన నివర్తించును. ప్రారబ్ధము పూర్తికాగా దేహనాశము జరుగును. సకలమైన మాయయు నశించును. అస్తి అన్నచో సర్వ జగత్తు రసయుక్తమైన బ్రహ్మమగును. భాతి అన్న సర్వజగత్తు బ్రహ్మభానమే. మరుభూమిలో సర్వజలమును మరు భూమి స్వరూపమే. ఈ జగత్త్రియమున్ను చిన్మాత్ర స్వరూపమే. జీవేశ్వర, గురు వికల్పనలేనిచో జగత్ప్రసంగము అజ్ఞాన మెందుకుకాదు? కేవలము చిదేకరస స్వభావమున కేవల పరిపూర్ణ బ్రహ్మనే నేనైతిని. జ్ఞానమను పూర్ణచంద్రుని మోహమను రాహువు తేజస్సులేనివానిగాజేయగా, స్నాన, దాన, యజనాదిక్రియలు మోక్షము వరకు వృథాగా ఉండును. నీటిలో ఉప్పుకలిసిపోవునట్లుగా ఆత్మమనస్సుల కైక్యమే సమాధి అని చెప్పబడును. సద్గురు కరుణలేనిదే విషయ త్యాగము దుర్లభము. తత్త్వదర్శనము దుర్లభము, సహజావస్థ దుర్లభము. బోధశక్తిపుట్టి, అశేషకర్మలను వదలిన యోగికి సహజావస్థ స్వయముగానే ప్రకాశించును. పాదరసమునకు మనస్సునకు చాంచల్యము సహజము. రసము బద్ధముకాగా, మనస్సుమాత్రమెందుకు బద్ధముకాదు? పాదరసము మూర్ఛితమై వ్యాధిని హరించును. మృతమై స్వయ ముగా బ్రతికించును. బద్ధమై ఖేచరత్వమును ధరించును. చిత్తమున్ను బద్ధమై బ్రహ్మత్వమును ధరించును. ఇంద్రియము లకు మనస్సు ప్రభువు, మనస్సునకు గాలినాథుడు. గాలికి లయమునాథుడు, ఆ నాధుని లయ ఆశ్రయించినది. యోగుల లయ నిశ్చేష్టము నిర్వికారమునై జీవించును. సర్వసంకల్పములు పోయినవి. అశేషచేష్టలు పోయినవి, స్వావగమ్యమైన లయ వాగగోచరమై యుండును. పుంఖాను పుంఖముగావచ్చు విషయములను చూచుచున్నను, యోగి బ్రహ్మావలోకన బుద్ధిని వదలడు, నటి సంగీతతాళ లయవాద్య వశంగతయైనను నెత్తిమీదికుండను రక్షించునట్లే. యోగసామ్రాజ్యము కోరువాడు అన్ని చింతలు వదలి సావధానమైన మనస్సుతో నాదమే అనుసంధింపదగినది. (ఋభు మహర్షికి వరాహ రూపియైన శ్రీ మహావిష్ణువు చెప్పుచున్నాడు.)

తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥ నహి నానాస్వరూపం స్యాదేకం వస్తు కదాచన. తస్మాదఖండ ఏవాస్మి మదన్యన్నచ కించన; దృశ్యతే శ్రూయతే యద్యద్బ్రహ్మణో న్యన్న తద్భవేత్, నిత్యశుద్ధవిముక్తైక మఖండానంద మద్వయమ్, సత్యం జ్ఞాన మనంతం యత్పరం బ్రహ్మాహమేవ తత్. ఆనందరూపోఽహ మఖండబోధః పరాత్పరోఽహం ఘనచిత్ప్రకాశః, మేఘా యథా వ్యోమ న చ స్పృశంతి సగ్ంసారదుఃఖాని న మాం స్పృశంతి, సర్వగ్ం సుఖం విద్ధి సుదుఃఖనాశా త్సర్వంచ సద్రూపమసత్త్వనాశాత్, చిద్రూపమేవ ప్రతిభానయుక్తం తస్మా

దఖండం మమ రూప మేతత్, నహి జని ర్మరణం గమనా గమో న సమలం విమలం నచ వేదనమ్, చిన్మయం హి సకలం విరాజతే స్ఫుటతరం పరమస్యతు యోగినః సత్యచిద్ఘన మఖండ మద్వయం సర్వదృశ్య రహితం నిరామయమ్, యత్పదం విమలమద్వయగ్ం శివం తత్పదాహమితి మౌన మాశ్రయ, జన్మమృత్యుసుఖదుఃఖవర్జితం జాతినీతికులగోత్ర దూరగమ్, చిద్వివర్తజగతోఽస్య కారణం తత్పదాహమితి మౌనమాశ్రయ, పూర్ణమద్వయ మఖండచేతనం విశ్వభేదకలనాదివర్జితమ్, అద్వితీయ పర సచ్చిదగ్ంశకం తత్పదాహమితి మౌనమాశ్రయ [1]

తా:- నానాస్వరూపములుకల వస్తువులెప్పుడు వొక్కటికాదు. కాన నేనఖండమునే. నాకన్న వేరుగా ఏమియులేదు. బ్రహ్మకన్న వేరుగా కనపడునది, వినబడునది యేమియునులేదు. నిత్య శుద్ధ విముక్తము, ఏకము, అఖండము, ఆనందరూపము, అద్వయము, సత్యము, జ్ఞానము, అనంతమునైన ఏ పరబ్రహ్మయున్నదో అదే నేను. నేను ఆనందరూపుడను, అఖండబోధుడను, పరాత్పరుడను, ఘన చిత్ప్రకాశుడను. మేఘము లాకాశమును స్పృశించనట్లే నన్ను సంసార దుఃఖములు స్పృశించవు. దుఃఖనాశమువలన సర్వము సుఖమే. అసత్త్వ నాశమువలన సర్వము సద్రూపమే. ప్రతిభాసయుక్తమైన చిద్రూపమే. కాన ఇది అఖండమైన నారూపమే పరమయోగికి జన్మలేదు. మరణము లేదు. గమనాగమములులేవు. సమలములేదు. విమలములేదు, సమస్తము చిన్మయమై స్ఫుటతరముగా ప్రకాశించును. సత్యము చిద్ఘనము అఖండము, అద్వయము, సర్వదృశ్య రహితము, నిరామయము. ఏ పదము, విమలము అద్వయము, శివమో, అదే నేనని మౌనమాశ్రయించుము. జన్మ మృత్యువులు, సుఖదుఃఖములు లేనిది, జాతి, నీతి, కులగోత్రములకు దూరమైనది, చిద్వివర్తమైన యీ జగత్తుకు కారణమైనదేదో అదే నేను. పూర్ణము, అద్వయము, అఖండ చేతనము, విశ్వ భేదకలనాది వర్జితము, అద్వితీయము, పరము, సచ్చిదంశమునైనది నేను అని మౌనమాశ్రయించుము.

మం.శ్లో॥ కేనాప్యబాధితత్వేన త్రికాలే ప్యేకరూపతః, విద్యమానత్వ మస్త్యేత త్ప్రద్రూపత్వగ్ం సదా మమ, నిరుపాధికనిత్యం య త్సుప్తౌ సర్వసుఖా త్పరమ్, సుఖరూపత్వమప్యేత దానందత్వగ్ం సదా మమ. దినకరకిరణైర్హి శార్వరం తమో నిబిడతరం ఝుడిత ప్రణాశ మేతి, ఘనతర భవకారణం తమోయ ద్ధరిదినకృత్ప్రభయా న చాంతరేణ, మమ చరణ స్మరణేన పూజయాచ స్వకతమసః పరిముచ్యతే హి జంతుః, న హి మరణప్రభవ ప్రణాశ హేతు ర్మమ చరణస్మరణాదృతేఽస్తి కించిత్. ఆదరేణ యథా స్తౌతి ధనవంతం ధనే చ్ఛయా, యథాచే ద్విశ్వకర్తారం కో న ముచ్యేత బంధనాత్, ఆదిత్య సన్నిధౌ లోక శ్చేష్టతే స్వయమేవ తు, తథా మత్సన్నిధా వేవ సమస్తం చేష్టతే జగత్, శుక్తికాయాం యథా తారం కల్పితం మాయయా తథా, మహదాదిజగన్మాయా మయం మయ్యేవ

కేవలమ్, చండాలదేహే పశ్వాది స్థావరే బ్రహ్మవిగ్రహే, అన్యేషు తారతమ్యేన స్థితేషు న తథాహ్యహమ్, వినష్టదిగ్భ్రమస్యాపి యథాపూర్వం విభాతి దిక్, తథా విజ్ఞానవిధ్వస్తం జగన్మే భాతి తన్నహి, న దేహో నేంద్రియప్రాణో న మనో బుద్ధ్యహం కృతిః, న చిత్తం నైవ మాయాచ న చ వ్యోమాదికం జగత్, న కర్తా నైవ భోక్తాచ నచ భోజయితా తథా, కేవలం చిత్సదానంద బ్రహ్మైవాహం జనార్దనః, జలస్య చంచలాదేవ చంచలత్వం యథారవేః, తథాహంకార సంబంధాదేవం సంసార ఆత్మనః [2]

తా:- త్రికాలములందును ఏక రూపముగా నున్నందున దేనిచేతను అబాధితము. విద్యమానత్వము, సద్రూపత్వము నాకున్నది. సుషుప్తియందు సర్వ సుఖములకన్న పరమైన ఏ నిరుపాధిక సుఖమున్నదో. ఆ సుఖరూపత్వము, ఆనందత్వము నాకు కలదు. రాత్రికి సంబంధించిన కటికచీకటి సూర్యకిరణములచే నశించును. సంసారజనకమైన తమస్సు శ్రీమన్నారాయణ కాంతి వినా పోదు. ప్రాణి, నాపాద సంస్మరణచేతను. పూజచేతను, తన తమస్సునుండి విముక్తి పొందును, జననమరణ నాశహేతువు నా చరణస్మరణతప్ప మరేమియులేదు. ధనేచ్ఛచే, ధనవంతుని ఆదరముగా నెట్లు స్తోత్రము చేయునో, అట్లే విశ్వకర్తనైన నన్ను స్తుతించినచో బంధమునుండి యెవడు ముక్తినందడు? సూర్యుని ముందర నందరు కదలుదురు. అట్లే నా సన్నిధిలో సమస్త జగత్తు చేష్టనందును. ముత్యపుచిప్పను (శుక్తిని) చూచి వెండి అనుభ్రాంతి పొందినట్లే మహదాది జగత్తంత నా మాయా స్వరూపమే. చండాల దేహమందు, పశ్వాదులందు, స్థావరమందు, బ్రహ్మవిగ్రహమునందు, తారతమ్యముగా నుండు ఇతరములందు నేను తారతమ్యములేక యుందును. దిగ్భ్రాంతి పోయిన తర్వాత దిక్కు యథాపూర్వముగా భాసించునట్లు, విజ్ఞాన విధ్వస్తమైన, జగత్తు నాకు భాసించదు. దేహము కాను, ఇంద్రియములు, ప్రాణము, మనస్సు, బుద్ధ్యహంకారములు, చిత్తము, మాయ, వ్యోమాదిక జగత్తు, కర్త, భోక్త, భోజయిత - నేనేమియుకాను; కేవలము చిత్సదానంద బ్రహ్మనే నేను. జనార్దనుడను. జలము కదలినందున రవి ప్రతిబింబము కదలినట్లు, అహంకార సంబంధము వలననే ఆత్మకు సంసారము. (వరాహరూప శ్రీ మహావిష్ణువు ఋభుమహర్షికి బోధించుచున్నాడు.)

మం. శ్లో॥ చిత్తమూలంహి సంసార స్తత్ప్రయత్నేన శోధయేత్, హంత చిత్త మహత్తాయాం కైషా విశ్వాసతా తవ, క్వధనాని మహీపానాం బ్రహ్మణః క్వ జగంతి వా, ప్రాక్తనాని ప్రయాతాని గతా స్సర్గపరం పరాః, కోటయో బ్రహ్మణాం యాతా భూపా నష్టాః పరాగవత్, స చాధ్యాత్మాభిమానోఽపి విదుషోఽప్యాసురత్వతః, విదుషోఽప్యాసురత్వే స్యాత్ నిష్ఫలం తత్త్వదర్శనమ్, ఉత్పాద్యమానా రాగాద్యా వివేకజ్ఞానవహ్నినా, యథా తథైవ దహ్యంతే కుతస్తేషాం ప్రరోహణమ్, యథా సునిపుణస్సమ్య క్పరదోషేక్షణే రతః తథా చేన్నిపుణః స్వేషు కో న ముచ్యేత బంధనాత్, అనాత్మవిదముక్తోపి సిద్ధిజాలాని వాంఛతి, ద్రవ్యమంత్ర క్రియాకాలయుక్త్యాప్నోతి మునీశ్వర, అనాత్మజ్ఞస్సై షవిషయ ఆత్మజ్ఞో

హ్యాత్మమాత్రదృక్, ఆత్మనాత్మని సంతృప్తో నావిద్యా మనుధావతి, యే కేచన జగద్భావా
స్తా నవిద్యా మయాన్విదుః, కథం తేషు కిలాత్మజ్ఞః త్యక్తా విద్యో నిమజ్జతి, ద్రవ్య మంత్ర
క్రియా కాల యుక్తయ స్సాధుసిద్ధిదాః, పరమాత్మపదప్రాప్తౌ నోపకుర్వంతి కాశ్చన,
సర్వేచ్ఛాకలనా శాంతా వాత్మలాభోదయాభిధః, సకథగ్ం సిద్ధివాంఛాయాం కథమర్హత్య
చిత్తక ఇతి. [3]

తా:- సంసారము చిత్తమూలము. కాన ప్రయత్నముచే దానిని శోధించవలెను. చిత్తముయొక్క మహత్త్వమున నీకెంత విశ్వాసము? రాజులకు ధనము లెక్కడివి? బ్రహ్మకు జగత్తులెక్కడ? పూర్వములైన సృష్టులెన్నో గడచినవి. కొన్నికోట్ల బ్రహ్మలు గతించిరి. రాజులు పరాగములవలె నశించిరి. విద్వాంసునకును అసురత్వమువలన అధ్యాత్మాభిమానముండును. అసురత్వమున్న విద్వాంసునకు తత్త్వదర్శనము నిష్ఫలము. పుట్టుచున్న రాగాదులు వివేకజ్ఞానవహ్నిచే తగులబెట్టబడును. ఇక ఎట్లు పుట్టును? ఎవడైనా పరదోష దర్శనమున నిపుణుడైనట్లుగా తన దోషములను చూడగల్గినచో ఎవడు బంధవిముక్తుడు కాడు? అనాత్మవేత్తయైనా అముక్తుడైనా సిద్ధిజాలములను కోరును. ద్రవ్య, మంత్ర, క్రియా, కాలయుక్తిచే వాటిని పొందును. అనాత్మజ్ఞునకిది విషయము. ఆత్మజ్ఞుడు ఆత్మమాత్రమునే చూచును. ఆత్మచే ఆత్మయందు సంతృప్తుడై అవిద్యను గురించి పరుగులెత్తడు. జగద్భావములేవున్నవో అవన్నియు అవిద్యామయములు. ఆత్మజ్ఞుడు అవిద్యనువదలి వాటియందెట్లు మునుగును? ద్రవ్య, మంత్ర, క్రియా, కాలయుక్తులు సాధువులకు సిద్ధిదములు, పరమాత్మ పదప్రాప్తిలో ఇవేవీ ఉపకరించవు. సర్వేచ్ఛలు శాంతించినపుడు ఆత్మలాభము కల్గును. సిద్ధివాంఛ యున్నప్పుడదెట్లు కల్గును? చిత్తములేనివాడెట్లు అర్హుడగును?

చతుర్థోఽధ్యాయః

మం.శ్లో॥ అథ ఋభుం భగవంతం నిదాఘః ప్రపచ్ఛ జీవన్ముక్తిలక్షణ మనుబ్రూహీతి తథేతి
సహోవాచ సప్తభూమిషు జీవన్ముక్తాశ్చత్వారః, శుభేచ్ఛా ప్రథమా భూమికా భవతి,
విచారణా ద్వితీయా, తనుమానసీ తృతీయా, సత్త్వాపత్తి స్తురీయా, ఽసంసక్తిః పఞ్చమీ,
పదార్థ భావనా షష్ఠీ, తురీయగా సప్తమీతి. ప్రణవాత్మికా భూమికా అకారోకారమకారార్ధ
మాత్రాత్మికా, స్థూలసూక్ష్మబీజసాక్షిభేదే నాకారాదయ శ్చతుర్విధాః, తదవస్థా జాగ్ర
త్స్వప్న సుషుప్తి తురీయాః, అకారస్థూలాంశే జాగ్ర ద్విశ్వ స్సూక్ష్మాంశే తత్తైజసో
బీజాంశే తత్ప్రాజ్ఞస్సాక్ష్యంశే తత్తురీయః, ఉకార స్థూలాంశే, స్వప్నవిశ్వ స్సూక్ష్మాంశే

తత్తైజసో బీజాంశే తత్ప్రాజ్ఞ స్సాక్ష్యంశే తత్తురీయః, మకారస్థూలాంశేషు సుప్తవిశ్వ స్సూక్ష్మాంశే తత్తైజసో బీజాంశే తత్ప్రాజ్ఞ స్సాక్ష్యంశే తత్తురీయః. [1]

తా:- భగవంతుడైన ఋభుమహర్షిని నిదాఘుడు 'జీవన్ముక్తి లక్షణమును చెప్పు'మని అడిగెను. అతడట్లే అని చెప్పెను. సప్త భూములందును జీవన్ముక్తులు నల్గురు. శుభేచ్ఛ ప్రథమ భూమిక, విచారణ ద్వితీయ, తనుమానసి తృతీయ, సత్వాపత్తి నాల్గవది, సంసక్తి పంచమి, పదార్థభావన ఆరవది, తురీయగ సప్తమి అని. ప్రణవాత్మికభూమిక అకార, ఉకార, మకార, అర్ధమాత్రాత్మిక. అకారాదులు స్థూల, సూక్ష్మ, బీజ, సాక్షి భేదమున నాలుగు విధములు. వాటి అవస్థలు - జాగత్స్వప్న, సుషుప్తి, తురీయములు. అకారస్థూలాంశయందు జాగ్రద్విశ్వుడు, సూక్ష్మాంశయందు జాగ్రత్తైజసుడు, బీజాంశయందు జాగ్రత్ప్రాజ్ఞుడు, సాక్ష్యంశయందు జాగ్రత్తురీయుడు, ఉకారస్థూలాంశయందు స్వప్నవిశ్వుడు, సూక్ష్మాంశయందు స్వప్నతైజసుడు, బీజాంశయందు స్వప్నప్రాజ్ఞుడు, సాక్ష్యంశయందు స్వప్నతురీయుడు; మకార స్థూలాంశయందు సుప్తవిశ్వుడు, సూక్ష్మాంశయందు సుప్తతైజసుడు, బీజాంశయందు సుప్తప్రాజ్ఞుడు. సాక్ష్యంశయందు సుప్తతురీయుడు.

మం.శ్లో॥ అర్ధమాత్రా స్థూలాంశే, తురీయ విశ్వ స్సూక్ష్మాంశే, తత్తైజసో బీజాంశే తత్ ప్రాజ్ఞ స్సాక్ష్యంశే తురీయ తురీయః, అకారతురీయాంశాః ప్రథమద్వితీయ తృతీయభూమికాః, ఉకారతురీయాంశా శ్చతుర్థీభూమికా, మకార తురీయాంశాః పంచమీ, అర్ధమాత్రా తురీయాంశా షష్ఠీ, తదతీతా సప్తమీ, భూమిత్రయేషు విహర న్ముముక్షు ర్భవతి తురీయ భూమ్యాం విహరన్ బ్రహ్మవిద్భవతి పంచమభూమ్యాం విహరన్ బ్రహ్మవిద్వరో భవతి షష్ఠభూమ్యాం విహరన్ బ్రహ్మవిద్వరీయాన్ భవతి సప్తమభూమ్యాం విహరన్ బ్రహ్మవిద్వరిష్ఠో భవతి, తత్రైతే శ్లోకా భవంతి, జ్ఞానభూమి శ్శుభేచ్ఛా స్యాత్ప్రథమా సముదీరితా, విచారణా ద్వితీయాతు తృతీయా తనుమానసీ, సత్వాపత్తి శ్చతుర్థీ స్యాత్తతో సంసక్తి నామికా, పదార్థభావనా షష్ఠీ సప్తమీ తుర్యగాస్మృతా, స్థితః కిం మూఢ ఏవాస్మి ప్రేక్ష్యే ఽహం శాస్త్ర సజ్జనైః, వైరాగ్యపూర్వమిచ్ఛేతి శుభేచ్ఛే త్యుచ్యతే బుధైః, శాస్త్రసజ్జన సంపర్క వైరాగ్యాభ్యాసపూర్వకమ్, సదాచార ప్రవృత్తిర్యా ప్రోచ్యతే సా విచారణా, విచారణా శుభేచ్ఛాభ్యా మింద్రియార్థేషు రక్తతా, యత్ర సా తనుతా మేతి ప్రోచ్యతే తనుమానసీ, భూమికా త్రితయాభ్యాసా చ్చిత్తేఽర్థనిరతేర్వశాత్, సత్వాత్మని స్థితే శుద్ధే సత్వాపత్తి రుదాహృతా, దశా చతుష్టయాభ్యాసా దసంసర్గఫలాతుయా, రూఢసత్వ చమత్కారా ప్రోక్తా సంసక్తనామికా, [2]

తా:- అర్ధమాత్రా స్థూలాంశయందు తురీయవిశ్వుడు, సూక్ష్మాంశయందు తురీయ తైజసుడు, బీజాంశయందు తురీయ ప్రాజ్ఞుడు, సాక్ష్యంశయందు తురీయ తురీయుడు, అకారతురీయాంశలు ప్రథమ ద్వితీయ తృతీయ భూమికలు. ఉకార తురీయాంశలు చతుర్థభూమిక, మకారతురీయాంశలు పంచమ భూమిక, అర్ధమాత్ర తురీయాంశ ఆరవది, తదతీత సప్తమి; భూమిత్రయమున విహరించుచు ముముక్షువగును. తురీయ భూమియందు విహరించుచు బ్రహ్మవేత్త అగును. పంచమ భూమియందు విహరించుచు బ్రహ్మ విద్వరుడగును. షష్ఠ భూమియందు విహరించుచు బ్రహ్మవిద్వరీయసుడగును. సప్తమభూమియందు విహరించుచు బ్రహ్మవిద్వరిష్ఠుడగును. ఆ విషయమున ఈ శ్లోకములు - జ్ఞానభూమి శుభేచ్ఛ ప్రథమభూమిక, విచారణ రెండవది. తనుమానసి మూడవది సత్త్వాపత్తి నాల్గవది, సంసక్తి అయిదవది; పదార్థ భావన ఆరవది, తుర్యగ సప్తమి, ఉంచేనేమిః మూఢుడనే. శాస్త్ర సజ్జనులచే చూచుచున్నాను. వైరాగ్యపూర్వమైన ఇచ్ఛ శుభేచ్ఛ అని చెప్పబడును. శాస్త్ర, సజ్జన సంపర్క వైరాగ్యాభ్యాసపూర్వకమైన సదాచార ప్రవృత్తి విచారణ అనబడును విచారణా శుభేచ్ఛలతో ఇంద్రియ విషయములందున్న రాగము క్షీణమై తనుమానసి అనబడును. భూమికా త్రితయము నభ్యసించినందున చిత్తమున విషయ నివృత్తి వశమున సత్త్వాత్మ శుద్ధమై యుండుట సత్త్వాపత్తి. ఈ నాల్గు దశల అభ్యాసమువలన అసంసర్గము ఫలముగాకల్గిన, రూఢమైన సత్త్వ చమత్కారముకలది సంసక్తనామిక అయిదవది.

మం. శ్లో॥ భూమికా పంచకాభ్యాసాత్ స్వాత్మారామతయా భృశమ్, అభ్యంతరాణాం బాహ్యానాం పదార్థానా మభావనాత్, పరప్రయుక్తేన చిరం ప్రయత్నేనావబోధనమ్, పదార్థాభావనా నామ షష్ఠీ భవతి భూమికా, షడ్భూమికా చిరాభ్యాసా ద్భేదస్యానుపలంభనాత్, యత్ స్వభావైకనిష్ఠత్వం సా జ్ఞేయా తుర్యగా గతిః, శుభేచ్ఛాదిత్రయం భూమి భేదాభేదయుతం స్మృతమ్, యథావద్వేద బుద్ధ్యేదం జగజ్జాగ్రతి దృశ్యతే, అద్వైతే స్థైర్యమాయాతే ద్వైతేచ ప్రశమంగతే, పశ్యంతి స్వప్నవ ల్లోకం తుర్యభూమి సుయోగతః, విచ్ఛిన్న శరదభ్రాంశ విలయం ప్రవిలీయతే, సత్త్వావశేష ఏవాస్తే హే నిదాఘ దృఢీ కురు, పంచ భూమిం సమారుహ్య సుషుప్తిపదనామికామ్, శాంతాశేష విశేషాంశ స్తిష్ఠత్యద్వైతమాత్రకే, అంతర్ముఖతయా నిత్యం బహిర్వృత్తిపరోఽపి సన్, పరిశ్రాంతతయా నిత్యం నిద్రాళు రివ లక్ష్యతే, కుర్వ న్నభ్యాసమేతస్యాం భూమ్యాం సమ్యగ్వివాసనః, సప్తమీ గూఢసుప్త్యాఖ్యా క్రమప్రాప్తా పురాతనీ, యత్ర నాస న్నస ద్రూపో నాహం నా ప్యనహంకృతిః, కేవలం క్షీణమనన ఆస్తే ద్వైతేఽతి నిర్భయః, అంతశ్శూన్యో బహిశ్శూన్య శ్శూన్యకుంభ ఇవాంబరే, అంతః పూర్ణో బహిఃపూర్ణః పూర్ణకుంభ ఇవార్ణవే, మాభవ గ్రాహ్యభావాత్మా గ్రాహకాత్మాచ మాభవ, భావనామఖిలాం త్యక్త్వా యచ్ఛిష్టం తన్మయో భవ, ద్రష్టృ దర్శన దృశ్యాని త్యక్త్వా వాసనయా సహ, దర్శనప్రథమాభాస మాత్మానం కేవలం భజ,

యథాస్థితమిదం యస్య వ్యవహారవతోఽపి చ, అస్తంగతం స్థితం వ్యోమ స జీవన్ముక్త ఉచ్యతే, [౬]

తా:- ఈ అయిదు భూమికల నభ్యసించినందున స్వాత్మారామముగా ఉన్నందున అభ్యంతరములు, బాహ్యములు అయిన పదార్థముల భావన చేయనందున పరప్రయుక్తమైన చిరప్రయత్నముచే కల్గిన జ్ఞానము పదార్థభావనయను షష్ఠభూమిక. ఈ షడ్భూమికలను చిరకాలాభ్యాసము చేసినందున, భేదము కన్పడనందున, స్వభావమున ఉండుటయే తుర్యగతి. శుభేచ్ఛాదిత్రయము భేదము, అభేదము అని రెండు రకములు. ఈ జగత్తును జాగ్రదవస్థయందు యథావత్తుగా తెలిసికొనుట. అద్వైతము స్థిరముకాగా, ద్వైతము, శాంతించగా తుర్యభూమియోగమువలన లోకమును స్వప్నవత్‌గా చూచెదరు. విడిపోయిన శరత్కాల మేఘమువలె లీనమగును. సత్త్వము మిగులును. పంచమభూమికలో - సుషుప్తిలో - అశేష విశేషాంశలు శాంతముకాగా, అద్వైతమున మాత్రమే ఉండును. బహిర్వృత్తిపరుడైనా నిత్యము అంతర్ముఖుడుగా ఉండును. నిత్యము అలసినందున నిద్రించుచున్నవాడువలె ఉండును. ఈ భూమికయందు వాసనా రహితుడై బాగుగా అభ్యాసము చేయవలెను. ఏడవది గూఢ సుషుప్తియన్నది పురాతనమైనది క్రమప్రాప్తము; ఎక్కడ అసత్తులేదో, సద్రూపమునులేదో; అహములేదు, అహంకృతిలేదు. క్షీణమననుడై, అతినిర్భయుడై కేవలము ద్వైతమున ఉండును. ఆకాశమున శూన్యకుంభమువలె అంతశ్శూన్యుడు బహిశ్శూన్యుడునయి, సముద్రమున పూర్ణకుంభమువలె అంతఃపూర్ణుడు, బహిఃపూర్ణుడునై, గ్రాహ్యభావాత్మకారాదు, గ్రాహకాత్మయకారాదు. అఖిలభావనను వదలి ఏదిమిగులునో తన్మయుడవగుము. ద్రష్ట, దర్శనము. దృశ్యము - అను మూడిని వాసనతోసహా వదలి, దర్శన ప్రథమాభాసమైన కేవలాత్మను సేవించుము, ఎవనికిది యథాస్థితముగా నుండునో, వ్యవహారవంతుడుగా ఉండునో, ఆకాశమస్తంగతమై యుండునో వాడు జీవన్ముక్తుడనబడును. (ఋభుమహర్షి నిదాఘునకు చెప్పెను.)

మం.శ్లో॥నోదేతి నాస్తమాయాతి సుఖదుఃఖే మనఃప్రభా, యథా ప్రాప్త స్థితిర్యస్య సజీవన్ముక్త ఉచ్యతే, యో జాగర్తిసుషుప్తిస్థో యస్య జాగ్ర న్న విద్యతే, యస్యనిర్వాసనో బోధ స్స జీవన్ముక్త ఉచ్యతే, రాగద్వేషభయాదీనా మనురూపం చరన్నపి, యోఽంతర్వ్యోమవ దత్యచ్ఛ స్స జీవన్ముక్త ఉచ్యతే, యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య న లిప్యతే, కుర్వతోఽకుర్వతోవాపి స జీవన్ముక్త ఉచ్యతే, యస్మాన్నో ద్విజతే లోకో లోకాన్నో ద్విజతేచయః హర్షామర్ష భయోన్ముక్త స్స జీవన్ముక్త ఉచ్యతే, య స్సమస్తార్థ జాలేషు వ్యవహార్యపి శీతళః, పరార్థేష్వివ పూర్ణాత్మా సజీవన్ముక్త ఉచ్యతే, ప్రజహాతి యదా కామాన్ సర్వాం శ్చిత్తగతా న్మునే, మయి సర్వాత్మకే తుష్ట స్సజీవన్ముక్త ఉచ్యతే, చైత్య వర్జితచిన్మాత్రే పదే పరమపావనే, అక్షుబ్ధచిత్తో విశ్రాంత స్స జీవన్ముక్త ఉచ్యతే, ఇదం జగదహం సోయం దృశ్యజాత మవాస్తవమ్, యస్య చిత్తేన స్ఫురతి స జీవన్ముక్త

ఉచ్యతే, సద్బ్రహ్మణి స్థిరే స్ఫారే పూర్ణే విషయవర్జితే, ఆచార్యశాస్త్రమార్గేణ ప్రవిశ్యాశు స్థిరో భవ, శివో గురు శ్శివో వేద శ్శివో దేవ శ్శివః ప్రభుః, శివోఽస్మ్యహం శివస్సర్వం శివా దన్య న్న కించన, తమేవధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః, నానుధ్యాయాద్బహూం చ్ఛబ్దా న్వాచో విగ్లాపనం హి తత్. శుకో ముక్తో వామదేవోఽపిముక్త, స్తాభ్యాం వినాముక్తి భాజో న సంతి, శుకం మార్గం యేఽనుసరంతి ధీరా స్సద్యోముక్తా స్తే భవంతీహలోకే. [4]

తా:- ఎవనికి సుఖదుఃఖములందు మనఃకాంతి ఉదయించదో, అస్తమించదో, ఎవనికి యథాప్రాప్తస్థితి కల్గునో వాడు జీవన్ముక్తుడు. ఎవడు సుషుప్తిస్థుడై మేల్కొనియుండునో, ఎవనికి జాగ్రత్తులేదో, ఎవనిబోధ (జ్ఞానము) వాసనా రహితమో వాడు జీవన్ముక్తుడు. ఎవడు రాగద్వేషభయాదుల కనురూపముగా చరించుచున్నను, లోపల (మనస్సులో) ఆకాశమువలె మిక్కిలి స్వచ్ఛమైనవాడో, వాడు జీవన్ముక్తుడు, ఎవని కహంకారభావములేదో, ఎవని బుద్ధి చేయుచున్నను చేయకున్నను పూసికొనదో, వాడు జీవన్ముక్తుడు. ఎవనివలన లోకముద్వేగముపొందదో, ఎవడు లోకమువలన ఉద్వేగము పొందదో వాడు జీవన్ముక్తుడు. ఎవడు వ్యవహారము చేయుచున్నను సమస్త విషయములందును శీతలముగా నుండునో, పరార్థములందువలె నుండునో, పూర్ణాత్మయైన వాడు జీవన్ముక్తుడు. ఎప్పుడైతే చిత్తగతములైన సమస్త కామములను వదలునో, సర్వాత్మకుడనైన నాయందు తుష్టుడైయుండునో వాడు జీవన్ముక్తుడు. చైత్యరహిత చిన్మాత్రకల, పరమ పావనమైన పదమందు క్షోభపడని చిత్తము కలవాడై యెవడు విశ్రాంతుడగునో, వాడు జీవన్ముక్తుడు. "ఈ జగత్తు నేను, ఈ దృశ్యమాన జగత్తు వాస్తవముకాదు" అని యెవని చిత్తముచే స్ఫురించునో వాడు జీవన్ముక్తుడు. స్థిరమైన, విశాలమైన, పూర్ణమైన, విషయవర్జితమైన సద్బ్రహ్మయందు ఆచార్యుడు చెప్పిన శాస్త్రమార్గమున ప్రవేశించి, స్థిరుడవగుము. శివుడే గురుడు, శివుడే వేదము, శివుడే దేవుడు, శివుడే ప్రభువు. నేను శివుడను, శివుడే సర్వము, శివునికన్న వేరేదియులేదు. పండితుడైన బ్రాహ్మణుడు ఆ బ్రహ్మను తెలిసికొనియే ప్రజ్ఞను చేయవలెను. చాల శబ్దములను ధ్యానించరాదు. అది వాగ్దోషమగును. శుకమహర్షి ముక్తుడు, వామదేవుడును ముక్తుడు. వారుగాక ముక్తులైన వారే లేరు. శుకునిమార్గము నెవరనుసరింతురో పండితులు, వారు సద్యోముక్తులై అగుదురు.

మం.శ్లో॥ వామదేవం యేఽనుసరంతి నిత్యం మృత్వా జనిత్వా చ పునఃపున స్తత్, తేవైలోకే క్రమముక్తా భవంతి యోగై స్సాంఖ్యైః కర్మభి స్సత్వయుక్తైః. శుకశ్చ వామదేవశ్చ ద్వేసృతి దేవనిర్మితే, శుకోవిహంగమః ప్రోక్తో వామదేవః పిపీలికా, అతద్వ్యావృత్తిరూపేణ సాక్షాద్విధిముఖేన వా, మహావాక్యవిచారేణ సాంఖ్యయోగసమాధినా, విదిత్వా స్వాత్మనో రూప మసంప్రజ్ఞా సమాధితః, శుకమార్గేణ విరజాః ప్రయాంతి పరమంపదమ్, యమా

ధ్యానసనజాయా సహరాభ్యాసా త్పునః పునః విఘ్నబాహుళ్య సంజాత అణిమాదివశాదిహ, అలబ్ధ్వాఽపి ఫలం సమ్యక్ పునర్భూత్వా మహాకులే, పూర్వవాసన యై వాయం యోగాభ్యాసం పున శ్చరన్ అనేకజన్మాభ్యాసేన వామదేవేన వై పథా సోఽపిముక్తిం సమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ద్వావిమా వథ వంథానౌ బ్రహ్మప్రాప్తి కరౌ శివౌ సద్యోముక్తి ప్రదశ్చైకః క్రమముక్తిప్రదః పరః అత్ర కో మోహః క శ్శోక ఏకత్వమనుపశ్యతః, యస్యానుభవపర్యంతా బుద్ధి స్తత్త్వే ప్రవర్తతే, తద్దృష్టి గోచరాస్సర్వే ముచ్యంతే సర్వ పాతకైః ఖేచరా భూచరా స్సర్వే బ్రహ్మవిద్దృష్టిగోచరాః, సద్య ఏవ విముచ్యంతే కోటిజన్మార్జితై రఘై రితి [5]

తా. వామదేవు నెవరనుసరింతురో వారు పుట్టుచు చచ్చుచుందురు సత్వప్రధానములైన సాంఖ్య యోగ కర్మలచే లోకమున క్రమముక్తులుకాగలరు శుకుడు వామదేవుడు దేవనిర్మితమైన రెండు పద్ధతులు శుకుడు పక్షి వామదేవుడు పిపీలిక(చీమ) తద్వ్యావృత్తికాని రూపమునగాని సాక్షాత్తు వేదముఖమునగాని మహావాక్య విచారణవలనగాని సాంఖ్యయోగ సమాధిచే గాని అసంప్రజ్ఞాసమాధిచే స్వాత్మయొక్క రూపమునెరిగి శుకమార్గముచే రజోగుణహీనులై పరమపదము పొందుదురు యమాది ఆసనములవలన ఆయాసముకల హఠాభ్యాసమువలన విఘ్న బాహుళ్యముతో కల్గిన అణిమాది వశమునను ఫలమును బాగుగా పొందకున్నను తిరిగి మహాకులమున పుట్టి పూర్వవాసనచే యోగాభ్యాసము చేయుచు అనేక జన్మాభ్యాసముచే వామదేవమార్గముచే ముక్తి విష్ణుని పరమపదమును పొందును శివకరమైన బ్రహ్మప్రాప్తికరములైన నీరెండు మార్గములు - ఒకటి సద్యోముక్తికరము రెండవది క్రమముక్తి ప్రదమున్ను ఏకత్వమును చూచువానికి మోహమేమిటి? శోకమేమిటి? ఎవనికి అనుభవ పర్యంతమైన బుద్ధితత్వమందు ప్రవర్తించునో వానిదృష్టిలో పడిన వారందరును సమస్త పాతకములనుండి ముక్తులగుదురు బ్రహ్మవేత్త దృష్టిలోపడిన ఖేచరులు భూచరులును అందరును కోటి జన్మార్జితములైన పాపములనుండియు వెంటనే విముక్తులగుదురు

పంచమోఽధ్యాయః

మం శ్లో॥ అథ హైనంఋభుం భగవంతం నిధాఘః వప్రచ్ఛ యోగాభ్యాస విధి మనుబ్రూహీతి తథేతి సహోవాచ పంచభూతాత్మకో దేహః పంచమండలపూరితః కాఠిన్యం పృథివీమేకాం పానీయం తద్ద్రవాకృతిః, దీపనం చ భవేత్తేజః ప్రచారో వాయులక్షణమ్ ఆకాశస్పత్వత స్సర్వం జ్ఞాతవ్యో యోగ మిచ్ఛతా, షట్ఛతాన్యధికాన్యత్ర సహస్రాణ్యేక వింశతి అహోరాత్రవహై శ్వాసై ర్వాయుమండలఘాతతః తత్ పృథ్వీ మండలే క్షీణే వలిరాయాతి

దేహినామ్, తద్వ దాపోగణాపాయే కేశాస్స్యుః పాండరాః క్రమాత్, తేజః క్షయే క్షుధా కాంతి ర్నశ్యతే మారుతక్షయే, వేపథు స్సంభవే న్నిత్యం నాభసేనైవ జీవతి, ఇత్థం భూత క్షయాన్నిత్యం జీవితం భూతధారణమ్, ఉడ్యాణం కురుతే యస్మాదవిశ్రాంతం మహాఖగః, ఉడ్డియాణం తదేవ స్యాత్తత్ర బంధోఽభి ధీయతే, ఉడ్డియాణో హ్యసౌ బంధో మృత్యు మాతంగకేసరీ, సత్య భుక్తి స్తనోః కాయా త్తస్య బంధో హి దుష్కరః, అగ్నౌతు చలితే కుక్షౌ వేదనా జాయతే భృశమ్, న కార్యా క్షుధితేనాపి నాపి విణ్మూత్ర వేగినా, హితం మితంచ భోక్తవ్యం స్తోకం స్తోకమనేకధా, మృదుమధ్యసుమంత్రేషు క్రమాన్మంత్రం లయంహఠమ్, లయ మంత్ర హఠా యోగా యోగో హ్యష్టాంగసంయుతః, యమశ్చ నియమశ్చైవ తథా చాసనమేవచ, ప్రాణాయామ స్తథా పశ్చాత్ప్రత్యాహార స్తథాపరమ్, ధారణాచ తథా ధ్యానం సమాధిశ్చాష్టమో భవేత్ [1]

తా:- భగవానుడగు ఋభుని నిదాఘుడడిగెను. 'యోగాభ్యాసవిధిని చెప్పుము' అని. అట్లే అని అతడు చెప్పెను. దేహము పంచభూతాత్మకము. పంచమండల పూరితము. పృథివి కఠినము, ద్రవాకృతి పానీయము (జలము), తేజస్సు దీపనము, వాయు లక్షణము ప్రచారము, యోగము కోరువాడు ఆకాశమును సత్వమువలన నెరుగవలెను. ఒక రోజునకు (రాత్రి పగలు) ఇరువదొక్కవెయ్యి ఆరువందలు శ్వాసలు వాయుమండల ఘాతమువలన జరుగును. పృథ్వీమండలము క్షీణించినచో దేహమున వళులు (ముడతలు) కల్గును. జలభాగము తగ్గగా జుట్టునెరయును. తేజస్సు క్షీణించిన, ఆకలి, కాంతితగ్గును. గాలితగ్గగా కంపము కల్గును. నిత్య ఆకాశసంబంధముచేతనే జీవించును. ఇట్టి క్షయము వలననే నిత్యమును జీవితము భూతముల ధరించియుండుట. పెద్దపక్షి ఎప్పుడును ఎగురుచునే యుండును. అదే ఉడ్డియాణ బంధమనబడును. ఈ ఉడ్డియాణబంధము మృత్యు మాతంగకేసరి. ఎక్కువగా తిన్నా, శరీరము చిక్కినా ఆ బంధము దుష్కరము, ఆకలివేసినా కడుపులో బాధకల్గును. ఆకలివేయనపుడు, మలవిసర్జన వేగమున్నప్పుడు చేయరాదు. హితమైనది, మితముగాను కొద్ది కొద్దిగా అనేకరీతుల తినవలెను. మృదు, మధ్య సుమంత్రములందు క్రమముగా మంత్రము, లయము, హఠము కల్గును. యోగములు లయ మంత్రహఠములు. యోగము అష్టాంగములు కలది. యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి అని అష్ట అంగములు.

మం.శ్లో॥ అహింసా సత్య మస్తేయం బ్రహ్మచర్యం దయార్జవమ్, క్షమా ధృతి ర్మితాహార శ్శౌచం చేతి యమాదశ, తప స్సంతోషమాస్తిక్యం దాన మీశ్వరపూజనమ్, సిద్ధాన్తశ్రవణం చైవ హ్రీర్మతిశ్చ జపో వ్రతమ్, ఏతేహి నియమాః ప్రోక్తా దశధైవ మహామతే, ఏకాదశాసనానిస్యు శ్చక్రాద్యా మునిసత్తమ, చక్రం పద్మాసనం కూర్మం మయూరం

కుక్కుటంతథా,వీరాసనంస్వస్తికంచ భద్రంసింహాసనంతథా,ముక్తాసనంగోముఖం చ కీర్తితం యోగవిత్తమైః, సవ్యోరుదక్షిణే గుల్ఫే దక్షిణం దక్షిణేతరే, నిదధ్యా ద్రుజుకాయస్తు చక్రాసన మిదం మతమ్, పూరకః కుంభక స్తద్వ ద్రేచకః పూరకః పునః, ప్రాణాయామః స్వనాడీభి స్తస్మా న్నాడీ ప్రచక్షతే, శరీరం సర్వజంతూనాం షణ్ణవత్యంగులాత్మకమ్, తన్మధ్యే పాయుదేశాత్తు ద్వ్యంగులా త్పరతః పరమ్, మేఢ్రదేశా దధస్మాత్తు ద్వ్యంగులా న్మధ్య ముచ్యతే, మేఢ్రాన్నవాంగులాదూర్ధ్వం నాడీనాం కందముచ్యతే, చతురంగుళ ముత్సేధం చతురంగులమాయతమ్, అండాకారం పరివృతం మేదో మజ్జాస్థిశోణితైః తత్రైవ నాడీ చక్రం తు ద్వాదశారం ప్రతిష్ఠితమ్, శరీరం ధ్రియతే యేన వర్తతే తత్ర కుండలీ, బ్రహ్మరంధ్రం సుషుమ్నా యా వదనేన పిధాయసా, అలంబుసా సుషుమ్నా యా కుహూ ర్నాడీ వసత్యసౌ, అనంతరాయ యుగ్మేతు వారుణాచ యశస్వినీ, దక్షిణారే సుషుమ్నా యాః పింగళావర్తతే క్రమాత్, తదంతరారయో, పూషా వర్తతేచ పయస్వినీ, సుషుమ్నా పశ్చిమే చారే స్థితా నాడీ సర్వతీ, [2]

తా :- అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, దయ, ఆర్జవము, క్షమ, ధృతి, మితాహారము శౌచము అని యమములు పది. తపస్సు, సంతోషము, ఆస్తిక్యము, దానము, ఈశ్వరపూజ, సిద్ధాంతశ్రవణము, లజ్జ మతి, జపము, వ్రతము - ఇవి నియమములు పది. చక్రాది ఆసనములు పదుకొండు. చక్రము, పద్మాసనము, కూర్మము, మయూరము, కుక్కుటము, వీరాసనము, స్వస్తికము, భద్రము, సింహాసనము, ముక్తాసనము, గోముఖము - అని. ఎడమతొడపై కుడిచీలమండను, కుడితొడపై ఎడమదానిని వేసి ఋజుకాయుడైయున్న చక్రాసనము, పూరకము, కుంభకము, రేచకము, మరల పూరకము చేయుట-నాడులతో ప్రాణాయామ మనబడును. అన్ని ప్రాణులకు తొంబదారు అంగులములు శరీరముండును. పాయుదేశమునకు (అపానమునకు) రెండంగుళములుపైన, మేఢ్రమునకు రెండంగుళములు క్రిందను మధ్యప్రదేశము, మేఢ్రమునకు తొమ్మిదంగుళములుపైన నాడీకందమున్నది. నాల్గంగుళముల ఎత్తు, నాలు గంగుళముల విస్తారము. అండాకారముగా మేదో మజ్జాస్థి శోణితములచే పరివృతమైన ద్వాదశారనాడీ చక్రమున్నది. శరీరము ధరింపబడుచోట కుండలి యున్నది. సుషుమ్నయొక్క ముఖముచే బ్రహ్మరంధ్రమును మూసియుండును. సుషుమ్ననుండి అలంబుస, కుహూనాడియుండును. వారుణ, యశస్విని లోపలి భాగములో నున్నవి. సుషుమ్నకు దక్షిణారమున పింగళయున్నది. దానిమధ్యన పూష, పయస్వినియున్నవి. సుషుమ్నకు పశ్చిమ ఆకునందు సరస్వతీ నాడియున్నది.

మం.శ్లో॥శంఖినీచైవ గాంధారీ తదనంతరయోః స్థితే, ఉత్తరేతు సుషుమ్నాయా ఇడాఖ్యా నివస త్యసౌ, అనంతరం హస్తిజిహ్వా తతో విశ్వోదరా స్థితా, ప్రదక్షిణక్రమేణైవ చక్రస్యారేషు

నాడయః వర్తంతే ద్వాదశ హ్యేతా ద్వాదశానిలవాహకాః, పటవత్సంస్థితా నాడీ నానావర్ణా స్సమీరితాః పటమధ్యం తు యత్స్థానం నాభిచక్రం తదుచ్యతే నాదా ధారా సమాఖ్యాతా జ్వలంతీ నాదరూపిణీ పరరంధ్రా సుషుమ్నా చ చత్వారో రత్నపూరితాః కుండల్యా పిహితం శశ్వ ద్బ్రహ్మరంధ్రస్య మధ్యమమ్ ఏవమేతాసు నాడీషు ధరంతి దశవాయవః ఏవం నాడీగతిం వాయు గతిం జ్ఞాత్వా విచక్షణః సమగ్రీవ శిరఃకాయ స్సంవృతాస్య స్సునిశ్చలః నాసాగ్రే చైవ హృన్మధ్యే బిందుమధ్యే తురీయకమ్ స్రవంతమమృతం పశ్యే న్నేత్రాభ్యాం సుసమాహితః అపానం ముకుళీకృత్య పాయు మాకృష్య చోన్ముఖమ్ ప్రణవేన సముత్థాప్య శ్రీబీజేన నివర్తయేత్ స్వాత్మానంచ శ్రియం ధ్యాయే దమృతప్లావనం తతః, కాలవంచన మేతద్ధి సర్వముఖ్యం ప్రచక్షతే, మనసా చింతితం కార్యం మనసా యేన సిధ్యతి జ్వలేగ్నిజ్వలనా చ్ఛాఖా పల్లవాని భవంతిహి నాధన్యం జాగతం వాక్యం విపరీతా భవేత్క్రియా మార్గే బిందుం సమాబంధ్య వహ్నిం ప్రజ్వాల్య జీవనే శోషయిత్వాతు సలిలం తేనకాయం దృఢం భవేత్, గుదయోని సమాయుక్త ఆకుంచ త్యేకకాలతః, అపాన మూర్ధ్వగం కృత్వా సమానేన నియోజయేత్ [౩]

తా - తర్వాత శంఖిని గాంధారియున్నవి సుషుమ్నకుత్తరమున ఇడానాడి యున్నది తర్వాత హస్తిజిహ్వా విశ్వోదర ఉన్నవి ఈ పండ్రెండు నాడులు పండ్రెండువాయువాహకములై ప్రదక్షిణక్రమమున చక్రము యొక్క ఆకులందున్నవి వస్త్రమువలె నాడులు నానావర్ణములతో ఉన్నవి దాని మధ్యభాగము నాభిచక్రమనబడును ప్రజ్వలించునది నాదరూపిణియైన నాడి నాదాధారయైనది పరరంధ్ర సుషుమ్న రత్నపూరితములు నాలుగు బ్రహ్మ రంధ్ర మధ్యప్రదేశము కుండలినిచే కప్పబడినది ఇట్టినాడులయందు దశవాయువులు వ్యాపించియున్నవి ఇట్లు నాడీగతిని వాయుగతిని తెలిసినవాడై కంఠశిర కాయములు సమముగా ఉంచి నోరుమూసికొని నిశ్చలుడై నాసాగ్రమున హృదయమధ్యమున బిందుమధ్యమున స్రవించుచున్న తురీయకామృతమును సావధానుడై నేత్రములతో చూచుచు అపానమును ముడుచునట్లు చేసి పాయువునున్ముఖముగా ఆకర్షించి ప్రణవముచే లేపి ఆ బీజముచే నివర్తింప చేయవలెను స్వాత్మను శ్రీని ధ్యానించవలెను అప్పు డమృతప్లావనము జరుగును ఇది సర్వముఖ్యము కాలవంచనమున్ను మనస్సుతో అనుకొన్నవి దేనిచే మనస్సుతో సిద్ధించునో జ్వలమందగ్నిజ్వలనమువలన శాఖాపల్లవములగును జాగతిమైన వాక్యము అధన్యముకాదు క్రియ విపరీతమగును మార్గమందు బిందువును బంధించి జీవనమందు వహ్నిని ప్రజ్వలింప జేసి సలిలమును శోషింపజేసిన శరీరము దృఢమగును ఏకకాలమున గుదయోని సమాయుక్తుడై అపానమును పైకి వెళ్ళునట్లు చేసి సమానముచే నియోగించవలెను

మం.శ్లో॥ స్వాత్మానం చ శివం ధ్యాయే దమృతప్లావనం తతః, బలం సమారభేద్యోగీ మధ్యమ ద్వారభాగతః, భావయేదూర్ధ్వగ త్యర్థం ప్రాణాపానసుయోగతః, ఏష యోగవరో దేహే సిద్ధిమార్గ ప్రకాశకః, యథైవాపాంగత స్సేతుః ప్రవాహస్య నిరోధకః, తథా శరీరగా ఛ్ఛాయా జ్ఞాతవ్యా యోగిభిస్సదా, సర్వాసామేవ నాడీనా మేషబంధః ప్రకీర్తితః, బంధ స్యాస్య ప్రసాదేన స్ఫుటీభవతి దేవతా, ఏవం చతుష్పథో బంధో మార్గత్రయనిరోధకః, ఏకం వికాసయన్మార్గం యేన సిద్ధా స్సుసంగతః, ఉదానమూర్ధ్వగం కృత్వా ప్రాణేన సహ వేగతః, బంధోఽయం సర్వనాడీనా మూర్ధ్వం యాతి నిరోధకః. అయంచ సంపుటో యోగో మూలబంధోఽప్యయం మతః, బంధత్రయ మనేనైవ సిద్ధ్యత్యభ్యాసయోగతః, దివారాత్రమవిచ్ఛిన్నం యామేయామే యదా తదా, అనేనాభ్యాసయోగేన వాయు రభ్యసితో భవేత్, వాయావభ్యసితే వహ్నిః ప్రత్యహం వర్ధతే తనౌ, వహ్నౌ వివర్ధమానే తు సుఖమాన్నాది జీర్యతే, అన్నస్య వరిపాకేన రసవృద్ధిః ప్రజాయతే, రసే వృద్ధిం గతే నిత్యం వర్ధంతే ధాతవస్తథా, ధాతూనాం వర్ధనేనైవ ప్రబోధం వర్ధతే తనౌ, దహ్యంతే సర్వపాపాని జన్మకోటార్జితానిచ, గుద మేఢ్రాంతరాళస్థం మూలాధారం త్రికోణకమ్, శివస్య బిందురూపస్య స్థానం తద్ధి ప్రకాశకమ్, యత్ర కుండలినీనామ పరాశక్తిః ప్రతిష్ఠితా, యస్యా దుత్పద్యతే వాయు ర్యస్మాద్వహ్నిః ప్రవర్ధతే, యస్మాదుత్పద్యతే బిందు ర్యస్మాన్నాదః ప్రవర్ధతే, యస్మా దుత్పద్యతే హంసో యస్మా దుత్పద్యతే మనః [4]

తా: స్వాత్మను శివునిగా ధ్యానించిన, అమృతప్లావనము జరుగును. మధ్యమ ద్వారభాగమునుండి బలము నారంభించవలెను. ప్రాణాపానముల యోగముచే ఊర్ధ్వగతి నిమిత్తమై భావించవలెను. ఈ యుత్తమ యోగము దేహమున సిద్ధి మార్గమును ప్రకాశింపజేయును. నీటిప్రవాహమును అడ్డుకట్ట నిరోధించినట్లు, యోగులచే శరీరచ్ఛాయ అట్లుగా తెలియదగినది. అన్ని నాడులకు నిబంధము. ఈ బంధముయొక్క అనుగ్రహముచే దేవత ప్రసన్నురాలగును. ఇట్లు చతుష్పథమైన బంధము మార్గత్రయ నిరోధకము. దేనిచే సుసంగతులైరో సిద్ధులు ఆ మార్గమును వికసింపజేయ వలెను. ప్రాణముతో సహా వేగముతో ఉదానము ఊర్ధ్వగమునుగా చేయవలెను. ఈ బంధము సర్వనాడులకు ఊర్ధ్వ నిరోధకము. ఇది సంపుట యోగము, ఇదే మూలబంధమున్ను. దీనితోనే అభ్యాసయోగమువలన బంధత్రయము సిద్ధించును. ఎడతెరపిలేకుండ రాత్రింబవళ్లు, జాము జామునకుగాని, ఈ అభ్యాసయోగముచే వాయువభ్యసితమగును. వాయువభ్య సితముకాగా, శరీరమందు వహ్ని ప్రతిదినము వృద్ధిపొందును. వహ్ని వృద్ధిపొందిన అన్నాది భోజ్యము సుఖముగా జీర్ణించును. అన్నము జీర్ణించినందున రసవృద్ధికల్గును. రసము వృద్ధికాగా ధాతువులు వృద్ధియగును. ధాతువుల వృద్ధి

పొందినంమన శరీరమున ప్రబోధము వృద్ధిపొందును. కోటి జన్మార్జితములైన పాపములు దహింపబడును. గుదమేఢ్రములం అంతరాళమున త్రికోణాకారమైన మూలాధారమున్నది. బిందురూప శివునకది స్థానము; ప్రకాశమున్ను. ఎక్కడ కుండలిని యను పరాశక్తి ప్రతిష్ఠితమై యున్నదో, దేనినుండి వాయువు పుట్టుచున్నదో, దేనినుండి వహ్ని వృద్ధిపొందుచున్నదో, బిందు వెందుండి పుట్టుచున్నదో, నాద మెందుండి వృద్ధిపొందుచున్నదో, హంస దేనినుండి పుట్టుచున్నదో, మనస్సు దేనినుండి ఉత్పత్తియగుచున్నదో-

మం.శ్లో॥ మూలాధారాది షట్చక్రం శక్తిస్థానముదీరితమ్, కంఠాదుపరి మూర్ధాంతం శాంభవం స్థానముచ్యతే. నాడీనామాశ్రయః పిండో నాడ్యః ప్రాణస్య చాశ్రయాః, జీవస్య నిలయః ప్రాణో జీవో హంసస్య చాశ్రయః, హంస శ్శక్తే రధిష్ఠానం చరాచరమిదం జగత్, నిర్వికల్పః ప్రసన్నాత్మా ప్రాణాయామం సమభ్యసేత్, సమ్యగ్బంధత్రయస్థోపి లక్ష్యలక్షణ కారణమ్, వేద్యం సముద్ధరేన్నిత్యం సత్యసంధానమానసః, రేచకం, పూరకం చైవ కుంభమధ్యే నిరోధయేత్, దృశ్యమానే పరే లక్ష్యే బ్రహ్మణి స్వయమాశ్రితః, బాహ్యస్థవిషయం సర్వం రేచక స్సముదాహృతః, పూరకం శాస్త్రవిజ్ఞానం కుంభకం స్వగతం స్మృతమ్, ఏవమభ్యాసచిత్త శ్చేత్సముక్తో నాత్ర సంశయః, కుంభకేన సదాఽఽరోప్య కుంభకేనైవ పూరయేత్, కుంభేన కుంభయేత్కుంభం తదంతస్థః పరం శివమ్, పునరాస్ఫాలయే దద్య సుస్థిరం కంఠముద్రయా. వాయూనాం గతిమావృత్య ధృత్వా పూరకకుంభకౌ, సమహస్తయుగం భూమౌ సమం పాదయుగం తథా, వేదకత్రయయోగేన చతుష్పీఠం తు వాయునా, ఆస్ఫాలయే న్మహామేరుం వాయువక్త్రే ప్రకోటిభిః, పుటద్వయం సమాకృష్య వాయుః స్ఫురతి సత్వరమ్, సోమసూర్యాగ్ని సంబంధాన్ జానీయాదమృతాయ వై, మేరుమధ్యగతా దేవా శ్చలంతే మేరుచాలనాత్, ఆదౌ సంజాయతే క్షిప్రం వేధోఽస్య బ్రహ్మగ్రంథితః, బ్రహ్మగ్రంథిం తతో భిత్వా విష్ణుగ్రంథిం భినత్త్యసౌ, విష్ణుగ్రంథిం తతో భిత్వా రుద్రగ్రంథిం భినత్త్యసౌ [5]

తా:- మూలాధారాది ఆరు చక్రములు శక్తి స్థానములు. కంఠమునకు పైన మూర్ధాంతము శాంభవస్థానము, పిండము నాడులకాశ్రయము, నాడులు ప్రాణముల కాశ్రయములు, జీవునకు నిలయము ప్రాణము, జీవుడు హంసకు ఆశ్రయము. హంస శక్తి కధిష్ఠానము. ఈ చరాచరజగత్తు తత్స్వరూపము. ప్రసన్న మనస్కులై నిర్వికల్పులై ప్రాణాయామము నభ్యసించవలెను. బాగుగా బంధత్రయమందున్నా, సత్యసంధాన మానసులై లక్ష్యలక్షణ కారణమైన వేద్యవస్తువును నిత్యము నుద్ధరించవలెను. రేచకమును, పూరకమును కుంభమధ్యమున నిరోధించవలెను. దృశ్యమానమైన లక్ష్యమైన పరబ్రహ్మయందు సర్వబాహ్యవిషయము నాశ్రయించియుండుట రేచకమనబడును. శాస్త్రవిజ్ఞానము పూరకము, స్వగతము కుంభకము, ఇటు అభ్యాసచిత్తులైనవాడు ముక్తుడగును. సంశయములేదు, కుంభకముతోనే యెప్పుడు

నారోపించి, కుంభకముతోనే పూరించవలెను. కుంభకముతోనే తదంతస్థుడైన శివుని కుంభించవలెను. తిరిగి కంఠముద్రచే ఆస్ఫాలన చేయవలెను. వాయువుంగతిని త్రిప్పి పూరక కుంభకములను దరించి (నిల్పి) భూమిపై రెండుచేతులు సమముగా ఉంచి, అట్లే రెండుపాదములు ఉంచి, వేదకత్రయయోగముచే వాయువుచే చతుష్పీఠమును, మహామేరువును, వాయువక్త్రిఘలను ఆస్ఫాలన చేయవలెను. పుటద్వయమును ఆకర్షించగా సత్వరమే వాయువు స్ఫురించును. అమృతమునకై సోమసూర్యాగ్ని సంబంధములను తెలియవలెను. మేరువును చలింపచేసినందున మేరుమధ్యగతులైన దేవతలు కదలుదురు. ముందుగా బ్రహ్మగ్రంథినుండి ఇతనికి వేధ (మార్గము చేయుట) త్వరగా కల్గును. బ్రహ్మగ్రంథి భేదనమైన వెనుక విష్ణుగ్రంథిని భేదించును. విష్ణుగ్రంథిని భేదించి, రుద్రగ్రంథిని భేదించును.

మం.శ్లో॥ రుద్రగ్రంథిం తతో భిత్వా ఛిత్వా మోహమలం తథా, అనేకజన్మసంస్కార గురుదేవ ప్రసాదతః. యోగాభ్యాసాత్తతో వేధో జాయతే తస్య యోగినః, ఇడాపింగళయోర్మధ్యే సుషుమ్నా నాడిమండలే, ముద్రాబంధవిశేషేణ వాయుమూర్ధ్వం చ కారయేత్ హ్రస్వో దహతి పాపాని దీర్ఘో మోక్షప్రదాయకః, ఆప్యాయనః ప్లుతోవాపి త్రివిధోచ్చారణేన తు, తైలధారామివాచ్ఛిన్నం దీర్ఘఘంటా నినాదవత్, అవాచ్యం ప్రణవస్యాగ్రం యస్తం వేద సవేదవిత్, హ్రస్వం బిందుగతం దైర్ఘ్యం బ్రహ్మరంధ్రగతం ప్లుతమ్, ద్వాదశాంతగతం మంత్రం ప్రసాదం మంత్రసిద్ధయే, సర్వవిఘ్న హరశ్చాయం ప్రణవ స్సర్వదోషహా, ఆరంభశ్చ ఘటశ్చైవ తథా పరిచయస్తథా, నిష్పత్తిశ్చేతి కథితాశ్చతస్ర స్తస్య భూమికాః [6]

తా:- రుద్రగ్రంథిని భేదించి, మోహమలమును అనేకజన్మ సంస్కార, గురుదేవప్రసాదమువలన ఛేదించవలెను. యోగాభ్యాసమువలన యోగికి వేధ (సులభముగా మార్గముచేయు శక్తి) కల్గును. ఇడాపింగలమధ్యలో సుషుమ్నా నాడిమండలమున ముద్రాబంధ విశేషముచే వాయువును ఊర్ధ్వముగా చేయవలెను. హ్రస్వమైనది పాపములను దహించును. దీర్ఘమైనది మోక్షప్రదాయకము, ప్లుతమైన ఆప్యాయనమగును. తైలధారవలె అవిచ్ఛిన్నముగాను, దీర్ఘమైన ఘంటానాదమువలెను, ప్రణవాగ్రమును పలుకరాదు. ఎవడు దీనినెరుగునో వాడు వేదవేత్తయే. హ్రస్వము బిందుగతము దైర్ఘ్యము బ్రహ్మరంధ్రగతము, ప్లుతము ద్వాదశాంతగతము. మంత్రసిద్ధికై మంత్రమును ప్రసన్నము చేయవలెను. ఈ ప్రణవము సర్వవిఘ్నహరము, సర్వదోషహరము. ఆరంభము, ఘటము, పరిచయము, నిష్పత్తి అని దానిభూమికలు నాలుగు.

మం.శ్లో॥ కరణత్రయసంభూతం బాహ్యం కర్మ పరిత్యజన్, ఆంతర్యం కర్మ కురుతే యత్రారంభస్స ఉచ్యతే, వాయుః పశ్చిమతో వేధం కుర్వన్నాపూర్యసుస్థిరమ్, యత్ర తిష్ఠతి సా ప్రోక్తా ఘటాఖ్యా భూమికా బుధైః, న స జీవో నన్నిర్జీవః కాయే తిష్ఠతి నిశ్చలమ్, యత్ర వాయుః స్థిరః ఖే స్యాత్సేయం ప్రచయభూమికా, యత్రాత్మనా సృష్టిలయౌ జీవన్ముక్తిదశాం

గతః, సహజః కురుతే యోగం సేయం నిష్పత్తిభూమి కేతి. ఏతదుపనిషదం యోఽధీతే సోగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి, సురాపానాత్పూతో భవతి, స్వర్ణస్తేయాత్పూతో భవతి, స జీవన్ముక్తో భవతి, తదేతదృచాభ్యుక్తమ్, తద్విష్ణోః పరమంపదగ్ం సదా పశ్యంతి సూరయః, దివీవ చక్షురాతతమ్, తద్విప్రాసో విపన్యవో జాగృవాగ్ం సస్సమింధతే, విష్ణోర్యత్పరమం పదమిత్యుపనిషత్ (వరాహోపనిషత్సమాప్తా.)

తా:- త్రికరణముల వలన కలుగు బాహ్యకర్మను పరిత్యజించి, అంతరకర్మ నెప్పుడుచేయునో అది ఆరంభము. వాయువు పశ్చిమముగా వేరచేయుచు, స్థిరముగా నింపియుంచిన, అది ఘటము. అతడు సజీవుడుకాడు, నిర్జీవుడు కాడు, అట్లు నిశ్చలముగా శరీరమున వాయువు స్థిరమై ఉన్నది ప్రచయభూమిక. ఎక్కడ ఆత్మచే సృష్టి లయములు జీవన్ముక్తి దశను పొందింపబడి, సహజయోగమును చేయునో, అది నిష్పత్తిభూమిక. ఈ ఉపనిషత్తు వేదధ్యయనము చేయునో వాడు అగ్నిపూతుడు, వాయుపూతుడు, సురాపానపూతుడు, స్వర్ణస్తేయపూతుడు అగును. జీవన్ముక్తు డగును. అదియు ఋక్కుచే చెప్పబడినది. ఆ విష్ణువుయొక్క పరమపదమును, ఆకాశమున వ్యాప్తమైన తేజస్సుకల దానిని విద్వాంసులు చూతురు. ఆ విప్రులు అద్దులేనివారై జాగరితులై వృద్ధిపొందుచున్నారు. విష్ణువుది పరమపదము, ఇది ఉపనిషత్తు. (వరాహోపనిషత్తు సమాప్తము.) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 1064 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A.,P.hd. గారు.)

శాట్యాయనీయోపనిషత్-99

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో॥ శాట్యాయనీ బ్రహ్మవిద్యాఖండా కార సుఖాకృతీ।
యతి బృందహృదాగారం రామచంద్రపదం భజే॥

తా:- శాట్యాయనీ బ్రహ్మవిద్యలో అఖండాకారముతో సుఖమైన ఆకారముకల, సన్యాసి హృదయనివాసమైన రామచంద్రపాదములను సేవింతును.

మం.శ్లో॥ ఓం. మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః, బంధాయ విషయా సక్తం ముక్త్యై నిర్విషయం స్మృతమ్, సమా సక్తం సదా చిత్తం జంతోర్విషయగోచరే, యద్యేవం బ్రహ్మణి స్యాత్తత్కో న ముచ్యేత బంధనాత్, చిత్తమేవ హి సంసారస్తత్ప్రయత్నేన శోధయేత్, యచ్చిత్తస్తన్మయో భవతి గుహ్యమేతత్సనాతనమ్, నావేదవిన్మనుతే తం బృహంతం నాబ్రహ్మవిత్పరమం ప్రైతి ధామ, విష్ణుక్రాంతం వాసుదేవం విజానన్విప్రో విప్రత్వం గచ్ఛతే తత్త్వదర్శీ, అథహ యత్పరం బ్రహ్మ సనాతనం యే శ్రోత్రియా అకామహతా అధీయుః. శాంతో దాంత ఉపరతస్తితిక్షుర్యోఽనూచానో హ్యభిజజ్ఞా సమానః [1]

తా:- బంధమోక్షములకు మనస్సే కారణము. విషయాసక్తమైన మనస్సు బంధమునకును, నిర్విషయమైనది ముక్తికిని కారణము. ప్రాణియొక్క చిత్తము ఎల్లప్పుడును విషయగోచరమున సక్తమైయుండును. అట్లే బ్రహ్మయందు సక్తమైనచో ఎవడు బంధవిముక్తుడు కాడు? సంసారమనగా చిత్తమే. దానిని ప్రయత్నించి శోధించవలెను. దేనిమీద చిత్తముండునో ప్రాణి తన్మయుడగును. ఇది సనాతనమైన రహస్యము. వేదవేత్త కానివాడు పరమాత్మను మననము చేయలేడు. బ్రహ్మవేత్త కానివాడు,పరమపదము పొందలేడు. విష్ణుక్రాంతమైన వాసుదేవుని తెలిసికొన్నవాడై విప్రుడు తత్త్వదర్శియై విప్రత్వమునందును, శ్రోత్రియులైనవారు సనాతనమైన పరబ్రహ్మను అకామహతులై అధ్యయనము చేయుదురు. శాంతుడు, దాంతుడు, ఉపరతుడు, తితిక్షువు, అనూచానుడు నైనవాడు సమానుడై యుండును.

మం.శ్లో॥ త్యక్తైషణో హ్యనృణస్తం విదిత్వా మౌనీ వసేదాశ్రమే యత్ర కుత్ర అథాశ్రమం చరమం సంప్రవిశ్య యథోపపత్తిం పంచమాత్రాం దధానః. త్రిదండ ముపవీతంచ వాసః కౌపీనవేష్టనమ్, శిక్యం పవిత్ర మిత్యేత ద్బిభృయాద్యావ దాయుషమ్, పంచైతాస్తు యతేర్మాత్రా స్తామాత్రా బ్రహ్మణే శ్రుతాః, న త్యజే ద్యావదుత్క్రాంతి రంతేపి నిఖనేత్సహ, విష్ణులింగం ద్విధా ప్రోక్తం వ్యక్త మవ్యక్తమేవచ, తయోరేకమపి త్యక్త్వా పతత్యేవ న సంశయః, త్రిదండం వైష్ణవం లింగం విప్రాణాం ముక్తిసాధనమ్, నిర్వాణం సర్వ ధర్మాణా మితి వేదానుశాసనమ్. అథ ఖలు సోమ్య కుటీచకో బహూదకో హంసః పరమహంస ఇత్యేతే పరివ్రాజకా శ్చతుర్విధా భవంతి. సర్వ ఏతే విష్ణు లింగిన శ్శిఖినోపవీతిన శ్శుద్ధ చిత్తా ఆత్మాన మాత్మనా బ్రహ్మ భావయంత శ్శుద్ధచిద్రూపోపాసనరతాః జపయమవంతో నియమవంత స్సుశీలినః పుణ్యశ్లోకా భవంతి, తదేతదృచా భ్యుక్తమ్. కుటీచకో బహూదక శ్చ హంసః పరమహంస ఇతి వృత్త్యాచ భిన్నాః, సర్వ ఏతే విష్ణులింగం దధానా వృత్త్యా

వ్యక్తం బహిరంతశ్చ నిత్యమ్, పంచ యజ్ఞా వేదశిరః ప్రవిష్టాః క్రియావంతోఽమీ సంగతా బ్రహ్మవిద్యామ్, త్యక్త్వా వృక్షం వృక్షమూలం శ్రితాస స్సన్న్యస్తపుష్పా రసమేవాశ్నువానాః విష్ణుక్రీడా విష్ణురతయో విముక్తా విష్ణ్వాత్మకా విష్ణుమేవాఽపి యంతి. త్రిసంధ్యం శక్తితః స్నానం తర్పణం మార్జనం తథా, ఉపస్థానం పంచయజ్ఞాన్ కుర్యాదామరణాంతికమ్, దశభిః ప్రణవైః స్సప్తవ్యాహృతిభి శ్చతుష్పదా, గాయత్రీజపయజ్ఞశ్చ త్రిసంధ్యం శిరసా సహ, యోగయజ్ఞ స్సదైకాగ్ర్యభక్త్యాసేవా హరేర్గురోః, అహింసా తు తపో యజ్ఞో వాఙ్మనః కాయకర్మభిః, నానోపనిషదభ్యాసః స్వాధ్యాయో యజ్ఞ ఈరితః' ఓమిత్యాత్మాన మవ్యగ్రో బ్రహ్మణ్యగ్నౌ జుహోతి తత్, జ్ఞానయజ్ఞ స్సవిజ్ఞేయ స్సర్వ యజ్ఞోత్తమోత్తమః [౭]

తా:- ఈషణములు వదలి ఋణత్రయములేనివాడై, మౌనియై బ్రహ్మవేత్తయైనవాడు ఎక్కడో ఒకచోట ఆశ్రమమున ఉండవలెను. సన్న్యాసియై పంచమాత్రలను యథోపపత్తిగా ధరించవలెను. త్రిదండము, ఉపవీతము, వస్త్రము, కౌపీన వేష్టనము, శిక్యము, పవిత్రము-వీటిని యావజ్జీవము ధరించవలెను. ఈ అయిదున్ను యతికిమాత్రలుగా చెప్పబడును. ప్రాణోత్క్రమణము వరకు వీటిని వదలరాదు. వీటిని ఆ యతితోపాటు పాతిపెట్టవలెను. విష్ణులింగము - వ్యక్తము, అవ్యక్తము, అని రెండు రకములు. వాటిలో ఒకదానిని వదలినను పతితుడగును. త్రిదండము వైష్ణవ లింగము విప్రులకు ముక్తిసాధనము. సర్వధర్మములకును నిర్వాణమని వేదానుశాసనము. సన్న్యాసులు - కుటీచకుడు, బహూదకుడు, హంసుడు, పరమహంస అని నాలుగు రకములు. వీరు విష్ణులింగముకలవారై శిఖాయజ్ఞోపవీతములు కలిగి, శుద్ధచిత్తులై ఆత్మచే ఆత్మను బ్రహ్మగా భావించుచున్నవారై, శుద్ధ చిద్రూపోపాసనరతులై జపయమ వంతులై, నియమవంతులై, సుశీలురై, పుణ్యకీర్తి కల వారగుదురు. అది ఋక్కుచే చెప్పబడినది. కుటీచక, బహూదక, హంస, పరమహంసలు వృత్తిచే భేదముకలవారు. వీరందరును విష్ణులింగమును బాహ్యముగాను, అంతరముగాను నిత్యమును ధరింతురు. పంచయజ్ఞములు కలవారు, ఉపనిషత్ప్రవిష్టులు, బ్రహ్మవిద్యయందుసంలగ్నులై క్రియావంతులై, వృక్షమునో వృక్షమూలమునో ఆశ్రయించినవారై పుష్పమును వదలి రసమునే అనుభవించువారు. విష్ణుక్రీడులై, విష్ణురతులై, విముక్తులై, విష్ణ్వాత్మకులై, విష్ణువునే పొందుదురు. త్రిసంధ్యలయందును యథాశక్తిగా స్నానము తర్పణము, మార్జనము, ఉపస్థానము- పంచయజ్ఞములను ఆమరణాంతము చేయవలెను. పది ప్రణవములతోను, సప్తవ్యాహృతులతోను, చతుష్పాన్మంత్రముతోను, గాయత్రీ జపయజ్ఞము త్రిసంధ్యము చేయవలెను. యోగయజ్ఞము,ఎల్లప్పుడును ఏకాగ్రభక్తితో హరిసేవ,గురుసేవ చేయవలెను. అహింస, తపస్సు, వాఙ్మనః కాయకర్మలచే యజ్ఞము చేయునది. నానా ఉపనిషదభ్యాసమే స్వాధ్యాయ యజ్ఞమనబడును. ఓం అని అవ్యగ్రుడై ఆత్మను బ్రహ్మాగ్నియందు హోమముచేయుటయే జ్ఞానయజ్ఞము. అది సర్వయజ్ఞములకన్న ఉత్తమోత్తమమైనది.

మం.శ్లో॥ జ్ఞానదండా జ్ఞానశిఖా జ్ఞానయజ్ఞోపవీతినః, శిఖాజ్ఞానమయీ యస్య ఉపవీతం చ తన్మయమ్, బ్రాహ్మణ్యం సకలం తస్య ఇతి వేదానుశాసనమ్. అథ ఖలుసౌమ్యైతే పరివ్రాజకా యథా ప్రాదుర్భవంతి తథా భవంతి, కామ క్రోధ లోభ మోహ దంభ దర్పాసూయా మమత్వాహంకారాదీం స్తితీర్య, మానావమానౌ నిందా స్తుతీచ వర్జయిత్వా, వృక్ష ఇవ తిష్ఠాసే చ్ఛిద్యమానో నబ్రూయా త్తథైవం విద్వాంస ఇహైవామృతా భవంతి, తదేతదృచాభ్యుక్తమ్, బంధుం పుత్రమనుమోదయిత్వా నవేక్షమాణో ద్వంద్వసహః ప్రశాంతః, ప్రాచీముదీచీం వా నిర్వ ర్తయంచరే త్వా త్రిదండీయుగమాత్రావలోకీ, శిఖీ ముండీ చోపవీతీ కుటుంబీ యాత్రామాత్రం ప్రతిగృహ్ణ న్మనుష్యాత్, అయాచితం యాచితం వోతభైక్షం మృద్దార్వలాబూ ఫలవర్ణపాత్రమ్, క్షీణం క్షౌమం తృణం కంథాం చ వర్ణమాచ్ఛాదనం స్యాదహతం విముక్తః, ఋతుసంధౌ ముండయే దూర్ధ్వమాత్రం నాధో నాక్షం జాతు శిఖాం నవాపయేత్, చతురో మాసాం ధ్రువశీలత స్స్యాత్ సయావ త్సుప్తోఽంతరాత్మా పురుషో విశ్వరూపః, అన్యావథాఽష్టౌ పునరుత్థితేఽస్మిన్ స్వకర్మలిప్సు ర్విహరేద్వా వసేత, దేవాద్యగారే తరుమూలే గుహాయాం వసేదసంగో లక్షిత శీలవృత్తః, నిరింధనజ్యోతిరివోపశాంతో న చోద్విజేదుద్విజేద్యత్ర కుత్ర. ఆత్మానం చేద్విజానీయాదయ మస్మీతి పూరుషః, కిమిచ్ఛ న్కస్యకామాయ శరీర మనుసంజ్వరేత్. తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః, నానుధ్యాయాద్బహూం శ్ఛబ్దాన్ వాచో విగ్లాపనం హి తత్, బాల్యే నైవ హి తిష్ఠాసే న్నిర్విద్య బ్రహ్మవేదనమ్, బ్రహ్మవిద్యాం చ బాల్యంచ నిర్విద్య మునిరాత్మవాన్, యదా సర్వే ప్రముచ్యంతే కామా యస్య హృది శ్రితాః, అథ మర్త్యో మృతో భవ త్యత్ర బ్రహ్మ సమశ్నుతే. అథ ఖలు సౌమ్యేయం పారివ్రాజ్యం నైష్ఠిక మాత్మధర్మం యో విజహాతి సవీరహా భవతి, సబ్రహ్మహా భవతి, స భ్రూణహా భవతి, సమహా పాతకీ భవతి, య ఇమాం వైష్ణవీం నిష్ఠాం పరిత్యజతి స స్తేనో భవతి, సగురు తల్పగో భవతి, సమిత్రధ్రుగ్భవతి; స కృతఘ్నో భవతి, ససర్వస్మా ల్లోకాత్ప్రచ్యుతో భవతి [3]

తా:- జ్ఞానమే దండము, జ్ఞానమే శిఖ, జ్ఞానమే జందెము. సర్వము జ్ఞానమయముగా ఉన్న వానిచే బ్రాహ్మణ్య మని వేదానుశాసనము. ఓ సౌమ్యుడా! ఈ పరివ్రాజకులు ఎట్లు పుట్టిరో, అట్లే ఉందురు. కామ, క్రోధ, లోభ, మోహ

దంభ, దర్ప, అసూయా, మమకార, అహంకారాదులను జయించి, మానావమానములు, నిందాస్తుతులు వదలి, చెట్టువలె ఛేదించుచున్నను కదలరాదు. అట్టి విద్వాంసులు ఇహలోకముననే అమృతులగుదురు. అది ఈ ఋక్కుచే చెప్పబడినది. బంధువును, పుత్రులను ఒప్పించి, వెనుకముందు చూడక, ద్వంద్వసహిష్ణులై, ప్రశాంతులై, తూర్పుగాగాని, ఉత్తరముగాగాని వెళ్ళవలెను. పాత్ర దండము కల్గి, శిఖ మిగిల్చి క్షౌరము చేయించుకొని ఉపవీతము కల్గి, ఉదరపోషణమాత్రమే గ్రహించుచు, అయాచితమో, యాచితమో భిక్షాన్నమును, మట్టిపాత్రగాని, సొరకాయలోగాని గ్రహించి, ప్రాతదిగాని, పట్టుదిగాని, గడ్డిబొంతను, అజినము వేసికొని, విముక్తులై, రెండు నెలల కొకసారి పైభాగమున మాత్రమే ముండనము చేయించుకొని, చంకలు, శిఖను తీయరాదు. చాతుర్మాస్య వ్రతము చేయుచు, సుప్తులై అంతరాత్మ పురుషులై, లేచి కర్మ లిప్తులై, గుడిలోనో, చెట్టుమొదటనో, గుహలోనో ఉండవలెను. అసంగులై, శీతవృత్తములు కలిగి, కట్టెలులేని అగ్నివలె శాంతులై, ఉద్వేగపడరాదు. ఆత్మను తెలిసినచో ఇక ఏదికోరి, ఏ కోరికకై బాధపడవలెను? ఆత్మనెరిగి పండితులై బుద్ధిని నిల్పవలెను. అనేక శబ్దములను ధ్యానింపరాదు. అదికూడ వాగ్వ్యయమే అగును. బ్రహ్మను తెలిసి బాలునివలె మెలగవలెను. ఎవని మనస్సులోని కామములన్నియు పోవునో, అంతట నరుడమృతుడగును. బ్రహ్మను పొందును. ఇక ఈ సన్న్యాసమున ఎవడు నిజధర్మము విడుచునో వాడు బ్రహ్మఘ్నుడగును. వీరఘ్నుడగును. భ్రూణఘ్నుడగును. మహాపాతకి యగును. ఈ వైష్ణవీనిష్ఠ నెవడు విడుచునో వాడు దొంగయగును. గురుతల్పగుడగును. మిత్రద్రోహి యగును. కృతఘ్నుడగును. సర్వలోక భ్రష్టుడగును.

మం.శ్లో॥ తదేతదృచాభ్యుక్తమ్, స్తేనస్సురాపో గురుతల్పగామీ మిత్రధ్రుగేతే నిష్కృతేర్యాంతి శుద్ధిమ్, వ్యక్తమవ్యక్తంవా విధృతం విష్ణులింగం త్యజన్న శుద్ధ్యేదఖిలైరాత్మభాసా, త్యక్త్వా విష్ణోర్లింగమంతర్బహిర్వా యఃస్వాశ్రమం సేవతే నాశ్రమం వా, ప్రత్యాపత్తిం భజతే వాతిమూఢో నైషాం గతిః కల్పకోట్యాపి దృష్టా, త్యక్త్వా సర్వాశ్రమాన్ ధీరో వసేన్మోక్షాశ్రమే చిరమ్, మోక్షాశ్రమాత్పరిభ్రష్టో న గతిస్తస్య విద్యతే, పారివ్రాజ్యం గృహీత్వా తు యః స్వధర్మే నతిష్ఠతి, తమారూఢచ్యుతం విద్యాదితి వేదానుశాసనమ్. అథ ఖలు సౌమ్యైవం సనాతనమాత్మధర్మం వైష్ణవీం నిష్ఠాం లబ్ధ్వా యస్తామదూషయన్ వర్తతే స వశీ భవతి, స పుణ్యశ్లోకో భవతి, సలోకజ్ఞో భవతి, సవేదాంతజ్ఞో భవతి, సబ్రహ్మజ్ఞో భవతి, ససర్వజ్ఞో భవతి, ససర్వరాడ్భవతి, సపరం బ్రహ్మ భగవంతమాప్నోతి సపితౄన్ సంబంధినో బాంధవాన్ సుహృదో మిత్రాణిచ భవాదుత్తారయతి, తదేతదృచాభ్యుక్తమ్, శతం కుంతలానాం ప్రథమం బభూవ తథా కులానాం త్రిశతం సమగ్రమ్, ఏతే భవంతి సుకృతస్య లోకే యేషాం కులేసన్న్యస్త ఇహ విద్వాన్, త్రింశత్పరాం త్రింశదవరాన్ త్రింశచ్చపరతః పరాన్, ఉత్తారయతి ధర్మిష్ఠః పరివ్రాడితి వై శ్రుతిః. సన్న్యస్తమితి యో

బ్రూయా త్కంఠస్థ ప్రాణవా నపి, తారితాః పితర స్తేన ఇతి వేదానుశాసనమ్, అథ ఖలు సౌమ్యేదం సనాతన మాత్మధర్మం వైష్ణవీం నిష్ఠాం నాసమాప్య ప్రబ్రూయా న్నానూచానాయ నానాత్మవిదే వా నా వీతరాగాయ నావిశుద్ధాయ నానుపపన్నాయ నాప్రయత మానసాయేతి హస్మాహుః [4]

తా:- అది ఋక్కుచే చెప్పబడినది స్తేనుడు (దొంగ), సురాపాయి, గురుతల్పగుడు, మిత్రద్రోహి- వీరు నిష్కృతి తర్వాత శుద్ధిపొందుదురు. వ్యక్తమైన లేక అవ్యక్తమైన విష్ణులింగమును విడిచినచో వానికిక శుద్ధిలేదు. ఆంతర, బాహ్య విష్ణులింగముల వదలి, ఆశ్రమమును సేవించినా, సేవింపకున్నా, అతి మూఢుడై ప్రత్యాపత్తిని పొందును. వానికి కల్పకోటి వర్షములైనా గతి కన్పించదు. అన్ని ఆశ్రమములను వదలి, మోక్షాశ్రమముననే చిరకాలముండవలెను. మోక్షాశ్రమమునుండి భ్రష్టుడైనవానికి గతిలేదు. సన్న్యాసము స్వీకరించి, యెవడు స్వధర్మమున ఉండడో వాడు ఆరూఢచ్యుతుడు (చెట్టెక్కిపడినవాడు) అని వేదానుశాసనము. ఇక, ఈ సనాతనమైన, ఆత్మధర్మమైన వైష్ణవనిష్ఠ నెవడుపొంది, దానిని దూషింపక ఉండునో, వాడు వశముకలవాడగును, పుణ్యశ్లోకుడగును, లోకజ్ఞుడగును, వేదాంతజ్ఞుడగును, బ్రహ్మజ్ఞుడగును, సర్వజ్ఞుడగును, సర్వరాజగును, పరబ్రహ్మను పొందును. అతడు పితరులను, సంబంధులను, బంధువులను, మిత్రులను, సంసారమునుండి తరింపజేయును. దానికి ఋక్కుచే చెప్పబడినది. ఏ కులమున విద్వాంసుడు (బ్రహ్మవేత్త) ఉండునో, వాడు తన కులములోని వారిని మూడువందలమంది నుద్ధరించును. వారు సుకృతుల లోకము పొందుదురు. ధర్మిష్ఠుడైన సన్న్యాసి, పైన ముప్పదిమందివి, వెనుక ముప్పదిమందిని, ఇంకా తర్వాతివారిని ముప్పదిమందిని, తరింపజేయును అని శ్రుతి. కంఠగత ప్రాణుడైయున్నా ఎవడు 'సన్న్యస్తం మయా' అనునో వాడు పితరులను తరింపజేయును అని వేదానుశాసనము. ఈ సనాతనమైన, ఆత్మధర్మమైన వైష్ణవీనిష్ఠను సమాప్తిచేయక చెప్పరాదు. అనూచానుడు కానివానికి చెప్పరాదు. అనాత్మవేత్తకు, అవీతరాగునకు, అవిశుద్ధునకు, అనుపపన్ననకు, అప్రయతమనస్కునకు చెప్పరాదు.

మం.శ్లో॥ తదేతదృచా భ్యుక్తమ్. విద్యాహ వై బ్రాహ్మణ మాజగామ గోపాయమాం శేవధిష్టేఽహ మస్మి. అసూయకాయా నృజవే శఠాయ మామాబ్రూయా ద్వీర్యవతీ తథాస్యామ్, యమేవ విద్యాశ్రుతమప్రమత్తం మేధావినం బ్రహ్మచర్యోపపన్నమ్, అస్మా ఇమా ముపపన్నాయ సమ్యక్ పరీక్ష్య దద్యా ద్వైష్ణవీ మాత్మనిష్ఠామ్, అధ్యాపితా యేగురుం వాద్రియంతే విప్రా వాచా మనసా కర్మణావా, యథైవ తేన వగురుర్భోజనీయ స్తథైవ చాన్నం నభునక్తి శ్రుతం తత్. గురురేవ పరో ధర్మో గురురేవ పరాగతిః, ఏకాక్షరప్రదాతారం యో గురుం నాభినందతి, తస్య శ్రుతం తపోజ్ఞానం స్రవత్యామఘటాంబువత్, యస్య దేవే పరాభక్తి ర్యథా దేవే తథా గురౌ, సబ్రహ్మవి త్పరం ప్రేయా దితి వేదానుశాసన మిత్యుపనిషత్ [5] (శాట్యాయనీయోపనిషత్సమాప్తా)

తా:- ఈ విషయమున ఋక్కు, విద్య బ్రాహ్మణునివద్దకు చేరి అన్నదిట - నన్ను రక్షించుము, నేను నీ వశమున ఉందును. నన్ను అసూయకలవానికి, రుజువుకాని వానికి, శఠునకు చెప్పకుము. వీర్యము కల్గియుందును. విద్యాశ్రుతుడు అప్రమత్తుడు, మేధావి, బ్రహ్మచర్యోపపన్నుడు - అయి చేరినవానిని బాగుగా పరీక్షించి, వైష్ణవీ విద్యను చెప్పవలెను. ఉపదేశింపబడి, మనసా వాచా, కర్మణా గురువు నాదరించవలెను. గురువునకు భోజనము పెట్టకున్న, తాను చదివిన దనుభవించడు. గురువే పరమధర్మము, గురువే పరాగతి, ఏకాక్షరోపదేశము చేసినను గురువు నెవడు అభినందించడో, వానిచదువు, తపస్సు, జ్ఞానము, పచ్చికుండలోని నీరువలె పోవును. ఎవనికి దేవునియందున్నట్లే గురువు నందు భక్తియుండునో ఆ బ్రహ్మవేత్త పరబ్రహ్మను పొందునని వేదానుశాసనము. అని ఉపనిషత్ (శాట్యాయనీయో పనిషత్ సమాప్తము) (శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 1063 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ డాక్టర్ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A; Ph.d; గారు)

హ య గ్రీ వో ప ని ష త్ - 100

(అథర్వణ వేదాంతర్గతము)(అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ స్వజ్ఞోఽపి యత్ప్రసాదేన జ్ఞానం తత్ఫలమాప్నుయాత్।
సోఽయం హయాస్యో భగవాన్ హృది మే భాతు సర్వదా॥

తా:- అత్యంతము మూఢుడుకూడ ఎవరి అనుగ్రహమున జ్ఞానము పొందునో, ఆ యీ హయగ్రీవుడు నా హృదయమున భాసించును గాక!

మం.శ్లో॥ ఓం. నారదో బ్రహ్మాణ ముపసమేత్యోవాచ - అధీహి భగవన్ బ్రహ్మ విద్యాం వరిష్ఠాం, యయాఽచిరాత్సర్వపాపం వ్యపోహ్య బ్రహ్మవిద్యాం లబ్ధ్వా ఐశ్వర్యవాన్ భవతి. [1]

తా:- నారదుడు బ్రహ్మనుచేరి పలికెను - హే భగవాన్! గొప్పదైన బ్రహ్మవిద్యను చెప్పుము; దేనిచే అచిరకాలమున సర్వపాపములుపోయి. బ్రహ్మవిద్యనుపొంది, ఐశ్వర్యవంతుడగునో -

మం.శ్లో॥ బ్రహ్మోవాచ:- హయగ్రీవదైవత్యా న్మంత్రా న్యోవేద సశ్రుతిస్మృతీతిహాస పురాణాని వేద. ససర్వైశ్వర్యవాన్భవతి, త ఏతే మన్త్రాః విశ్వోత్తీర్ణస్వరూపాయ చిన్మయానంద

రూపిణే, తుభ్యం నమో హయగ్రీవ విద్యా రాజాయ విష్ణవే స్వాహా స్వాహా నమః ఋగ్యజుస్సామరూపాయ వేదాహరణకర్మణే, ప్రణవోద్గీథవపుషే మహాశ్వశిరసే నమః స్వాహా స్వాహా నమః, ఉద్గీథప్రణవోద్గీథ సర్వవాగీశ్వరేశ్వర, సర్వవేదమయాచింత్య సర్వం బోధయ బోధయ స్వాహా స్వాహా నమః, బ్రహ్మాత్రి రవి సవితృ భార్గవా ఋషయః, గాయత్రీ త్రిష్టుబనుష్టు ప్ఛందాగ్ంసి, శ్రీమాన్ హయగ్రీవః పరమాత్మా దేవతేతి హ్లౌ (హ్సౌ) మితి బీజగ్ం సోఽహమితి శక్తిః హ్లూ (హ్సూ) మితి కీలకం భోగమోక్షయో ర్వినియోగః. అకారోకారమకారై రంగన్యాసః. ధ్యానమ్: శంఖచక్ర మహాముద్రా పుస్తకాఢ్యం చతుర్భుజమ్, సంపూర్ణచంద్రసంకాశం హయగ్రీవ ముపాస్మహే. ఓం శ్రీమితి ద్వే అక్షరే హ్లౌ(హ్సౌ) మిత్యేకాక్షరం ఓం నమోభగవత ఇతి సప్తాక్షరాణి హయగ్రీవాయేతి పంచాక్షరాణి విష్ణవ ఇతి త్రీణ్యక్షరాణి మహ్యం మేధాం ప్రజ్ఞా మితి షడక్షరాణి, ప్రయచ్ఛ స్వాహేతి పంచాక్షరాణి హయగ్రీవస్య తురీయో భవతి [2]

తా:- బ్రహ్మ చెప్పెను. హయగ్రీవ దైవత్యములైన మంత్రముల నెవడెరుగునో వాడు వేద, స్మృతి, ఇతిహాస, పురాణముల నెరిగినట్లే, అతడు సమస్తైశ్వర్యముల నందును. ఆ మంత్రములివి, విశ్వోత్తీర్ణ స్వరూపుడు, చిన్మయానందరూపియు, హయగ్రీవ విద్యారాజును, విష్ణురూపుడవగు నీకు నమస్కారము. ఋగ్యజుస్సామరూపుడు వేదముల నుద్ధరించినవాడు, ప్రణవ, ఉద్గీథ శరీరుడునగు మహాశ్వ శిరస్కునకు నమస్కారము. ఉద్గీథ ప్రణవోద్గీథుడా! సర్వవాగీశ్వరేశ్వరా: సర్వవేదమయుడా! అచింత్యుడా! సర్వమును తెలుపుము. ఈ మంత్రములకు-బ్రహ్మ, అత్రి, రవి, సవిత, భార్గవులు ఋషులు; గాయత్రి, త్రిష్టుప్, అనుష్టుప్, ఛందస్సులు. శ్రీమంతుడగు హయగ్రీవ పరమాత్మ దేవత. హ్లౌం (హ్సౌం) బీజము. సోహం శక్తి, హ్లూం (హ్సూం) కీలకము. భోగమోక్షముల దీని వినియోగము (ఫలము), అంగన్యాసము అకార, ఉకార, మకారములతో చేయవలెను. ధ్యానము: శంఖచక్రములను, ముద్రను, పుస్తకమును నాల్గు చేతుల ధరించినవాడు, పూర్ణచంద్రునివంటివాడువైన హయగ్రీవుని ఉపాసింతుము. ఓం శ్రీం అని రెండక్షరములు; హ్లౌం (హ్సౌ) అని ఒక్క అక్షరము; ఓన్నమో భగవతే అని ఏడక్షరములు. హయగ్రీవాయ అని అయిదక్షరములు. విష్ణవే అని మూడక్షరములు, మహ్యం మేధాం ప్రజ్ఞాం అని ఆరక్షరములు, ప్రయచ్ఛస్వాహా అని అయిదక్షరములు. ఇది హయగ్రీవునికి తురీయమగును.

సం.శ్లో॥ ఓం శ్రీమితి ద్వే అక్షరే హ్లౌ(హ్సౌ)మిత్యేకాక్షరం ఐం ఐం ఐమితి త్రీణ్యక్షరాణి క్లీం క్లీమితి ద్వే అక్షరే సౌ స్సౌరితి ద్వే అక్షరే హ్రీ మిత్యేకాక్షరం ఓన్నమోభగవత ఇతి సప్తాక్షరాణి హయగ్రీవాయేతి పంచాక్షరాణి మహ్యం మేధాం ప్రజ్ఞామితి షడక్షరాణి ప్రయచ్ఛ స్వాహేతి పంచాక్షరాణి పంచమో మనుర్భవతి, హయగ్రీవైకాక్షరేణ బ్రహ్మ విద్యాం ప్రవక్ష్యామి, బ్రహ్మ మహేశ్వరాయ మహేశ్వర స్సంకర్షణాయ సంకర్షణో

నారదాయ నారదో వ్యాసాయ వ్యాసో లోకేభ్యః ప్రాయచ్ఛదితి, హకారోం ల (స) కారో ముకారోం త్రయమేకస్వరూపం భవతి, త్రయ మేకస్వరూపం భవతి, హ్లౌం (హ్స్ఫ్రం) బీజాక్షరం భవతి, బీజాక్షరేణ హ్లౌ (హ్స్ఫ్రం) రూపేణ తజ్జాపకానాం సంపత్సారస్వతౌ భవతః తత్ స్వరూపజ్ఞానాం వై దేహీ ముక్తిశ్చ భవతి, దిక్పాలానాం రాజ్ఞాం నాగానాం కిన్నరాణా మధిపతి ర్భవతి, హయగ్రీవై కాక్షరజపశీలాజ్ఞయా సూర్యాదయః స్వతః స్వ స్వ కర్మణి ప్రవర్తంతే. [౭]

తా:- ఓం శ్రీం అని రెండక్షరములు. హ్లౌం (హ్స్ఫ్రం) అని ఒక్క అక్షరము. ఐం ఐం ఐం అని మూడక్షరములు. క్లీం క్లీం అని రెండక్షరములు, సౌః సౌః అని రెండక్షరములు. హ్రీం అని ఒక్క అక్షరము. ఓ న్న మోభగతే అని ఏడక్షరములు. హయగ్రీవాయ అని అయిదక్షరములు. మహ్యం మేధాం ప్రజ్ఞాం అని ఆరక్షరములు. ప్రయచ్ఛస్వాహా అని అయిదక్షరములు. ఇది పంచమమైన మనువు. హయగ్రీవుని ఏకాక్షరముతో బ్రహ్మవిద్యను చెప్పుదును. దీనిని బ్రహ్మ ఈశ్వరునికి, ఈశ్వరుడు సంకర్షణునకు, సంకర్షణుడు నారదునికి, నారదుడు వ్యాసునికి, వ్యాసుడు లోకులకు చెప్పెను. హకార, లకార, (సకార) ఉకారములు మూడు నొక్కస్వరూపము. మూడు నొక్కటే. హ్లౌం (హ్స్ఫ్రం) బీజాక్షరము. బీజాక్షరమైన హ్లౌతో (హ్స్ఫ్ర) దానిని జపించువారికి సంపద, సారస్వతము కల్గును. దాని స్వరూపము నెరిగినవారికి విదేహముక్తి కల్గును. దిక్పాలురకు, నాగులకు, రాజులకు కిన్నరులకు అధిపతి అగును. హయగ్రీవైకాక్షర జపశీలమైన అజ్ఞచేతనే సూర్యాదులు స్వతహాగా తమ తమ కర్మలందు ప్రవర్తించుచున్నారు.

మం.శ్లో॥ సర్వేషాం బీజానాం హయగ్రీవై కాక్షరబీజ మనుత్తమం మంత్రరాజాత్మకం భవతి, హ్లౌం (హ్స్ఫ్రం) హయగ్రీవస్వరూపో భవతి, అమృతం కురు కురు స్వాహా, తజ్జాపకానాం వాక్సిద్ధిః శ్రీసిద్ధి రష్టాంగయోగ సిద్ధిశ్చ భవతి, హ్లౌం (హ్స్ఫ్రగ్) సకల సామ్రాజ్యసిద్ధిం కురు కురు స్వాహా, య ఏతే తాన్మంత్రా న్వేద అపవిత్రః పవిత్రో భవతి, అబ్రహ్మచారీ సుబ్రహ్మచారీ భవతి, అగమ్యాగమనా త్పూతో భవతి, పతిత సంభాషణా త్పూతో భవతి, బ్రహ్మహత్యాది పాతకై ర్ముక్తోభవతి, గృహం గృహపతిరివ దేహీ దేహాంతే పరమాత్మానం ప్రవిశతి, ప్రజ్ఞానం బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి, అయమాత్మా బ్రహ్మ తద్వ్యమృతః, అహం బ్రహ్మాస్మీతి మహావాక్యైః ప్రతిపాదిత మర్థం త ఏతే మంత్రాః ప్రతిపాదయంతి, స్వరవ్యంజన భేదేన ద్విధాయతే, అథానుమంత్రాన్ జపతి, యద్వా గ్వదంత్య విచేతనాని రాష్ట్రీ దేవానాం నిషసాద మంద్రా, చతస్ర ఊర్జం దుదుహే పయాంసి క్వస్వి దస్యాః పరమం జగామా, గౌరీ మిమాయ సలిలాని తక్ష త్యేకపదీ ద్విపదీ సా

చతుష్పదీ, అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమే వ్యోమన్, ఓష్ఠాపి ధానా నకులీదంతైః పరివృతాపవిః, సర్వస్యై వాచ ఈశానా చారు మామిహ వాదయే [4]

తా:- అన్ని బీజాక్షరములలోను. హయగ్రీవైకాక్షర బీజము అనుత్తమమైనది. మంత్రరాజాత్మకము. హ్లౌం (హ్స్ఫ్రెం) హయగ్రీవ స్వరూపము అగుచున్నది. 'అమృతం కురు కురు స్వాహా' అన్నది జపించువారికి వాక్సిద్ధి, శ్రీసిద్ధి, అష్టాంగయోగసిద్ధి అగును. హ్లౌం (హ్స్ఫ్రెం) సకల సామ్రాజ్య సిద్ధిని చేయును. ఈ మంత్రముల నెవడెరుగునో, వాడు అపవిత్రుడైనా పవిత్రుడగును. అబ్రహ్మచారి సుబ్రహ్మచారియగును. అగమ్యాగమనమునుండి పవిత్రుడగును. పతితునితో సంభాషణదోషమున పవిత్రుడగును. బ్రహ్మహత్యాది పాతకములనుండి ముక్తుడగును. గృహపతి గృహమునువలె దేహాంతమున పరమాత్మను ప్రవేశించును. ప్రజ్ఞానము బ్రహ్మ. నేను బ్రహ్మను. నీవా ఈశ్వరుడవు. ఈ అంతర్యామియగు ఆత్మ అమృతుడు. నేను బ్రహ్మను. అను మహావాక్యములచే ప్రతిపాదితమైన అర్థమును ఆయా మంత్రములున్ను ప్రతిపాదించుచున్నవి. స్వరవ్యంజన భేదముచే రెండు విధములుగానైనవి. ఇటుపై అనుమంత్రములు. "యద్వాగ్వదంతి...జగామ; గౌరీమిమాయ...వ్యోమన్, ఓష్ఠా పిధానా...వాదయే" ఇవి.

మం.శ్లో॥ "సశర్వరీరమృతం బాధ మానా బృహన్మిమాయ జమదగ్ని దత్తా, ఆసూర్యస్య దుహితా తతానశ్రవో దేవే ష్వమృత మజుర్యా", య ఇమాం బ్రహ్మవిద్యా మేకాదశ్యాం పఠేద్ధయగ్రీవ ప్రభావేన మహాపురుషో భవతి, స జీవన్ముక్తో భవతి, ఓన్నమో బ్రహ్మణే ధారణం మే అ స్త్వనిరాకరణం మే అ స్త్వనిరాకరణం ధారయితా భూయాసం కర్ణయోః శ్రుతంమా చ్యోఢ్వం మ మాముష్య ఓమిత్యుపనిషత్ [5](హయగ్రీవోపనిష త్సమాప్తా.)

తా:- "సశర్వరీరమృతం...అజుర్యా". అను మంత్రమే ఇదియు. ఈ బ్రహ్మవిద్యను ఎవడేకాదశినాడు పఠించునో, వాడు హయగ్రీవ ప్రభావమున మహాపురుషుడగును. అతడు జీవన్ముక్తుడగును. బ్రహ్మకొరకు నాకు ధారణము కలుగుగాక; నిరాకరించకపోవుట కల్గుగాక! ధారణచేయువాడ నగుదును. చెవులకు విన్న దానిని వదలను. ఇది ఉపనిషత్తు. (హయగ్రీవావతారములో పరమాత్మ సర్వమంత్రములను పోషించియున్నాడు.) (హయగ్రీవో పనిషత్తు సమాప్తము.) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, శాస్త్రప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి, M A; Ph. d; గారు).



దత్తాత్రేయోపనిషత్ - 101

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ దత్తాత్రేయ బ్రహ్మవిద్యా సంవేద్యానంద విగ్రహమ్।
త్రిపాన్నారాయణాకారం దత్తాత్రేయ ముపాస్మహే।

తా:- దత్తాత్రేయ బ్రహ్మవిద్యచే తెలియదగిన ఆనందవిగ్రహుడైన త్రిపాత్తైన నారాయణాకారుడైన దత్తాత్రేయు నుపాసింతుము.

ప్రథమః ఖండః

మం.శ్లో॥ ఓం. ఓం సత్యక్షేత్రే బ్రహ్మ నారాయణం మహాసామ్రాజ్యం కిం తారకం తతో బ్రూహీత్యువాచ భగవానిత్యుక్త స్సత్యానంద చిదాత్మకం సాత్వికం మామకం ధామోపాస్వే త్యాహ, సదా దత్తోఽహ మస్మీతి ప్రీత్యేత త్పంవదంతి యే, న తే సంసారిణో భవంతి, నారాయణే నైవం వివక్షితో బ్రహ్మ విశ్వరూపధరం విష్ణుం నారాయణం దత్తాత్రేయం ధ్యాత్వా సద్వదతి, దమితి హంసః దామితి దీర్ఘం తద్బీజం నామ బీజస్థం దా మిత్యేకాక్షరం భవతి, తదేతత్తారకం భవతి, తదేవోపాసితవ్యం విజ్ఞేయం గర్భాది తారణమ్, గాయత్రీ చ్ఛంద స్సదాశివఋషిః దత్తాత్రేయో దేవతా [1]

తా:- సత్యక్షేత్రమందు బ్రహ్మ, నారాయణుని మహాసామ్రాజ్యమైన తారకమేదో చెప్పుమని అడిగెను. భగవానుడు - సత్యానంద చిదాత్మకమైన, సాత్వికమైన, నా పరమపదస్థానమే, దాని నుపాసించుమనెను. నేను దత్తుడ నని ప్రీతితోపల్కువారు సంసారులుకారు. నారాయణునిచే ఇట్లు వివరింపబడినవాడై బ్రహ్మ విశ్వరూపధరుడు, విష్ణువైన నారాయణునే దత్తాత్రేయునిగా ధ్యానించి, పల్కుచున్నాడు. 'దం' అని హంస, దాం అని దీర్ఘము, తత్ బీజము అనగా బీజస్థము దాం అని ఒక్క అక్షరము. అదే తారకమగును. అదే ఉపాసింపదగినది. గర్భతారణము, తెలియదగినది. గాయత్రి ఛందస్సు, సదాశివుడు ఋషి, దత్తాత్రేయుడు దేవత.

మం.శ్లో॥ వటబీజస్థ మివ దత్తబీజస్థం సర్వం జగత్, ఏత దేవైకాక్షరం వ్యాఖ్యానమ్, వ్యాఖ్యాస్యే షడక్షరమ్, ఓ మితి ప్రథమం శ్రీమితి ద్వితీయం హ్రా మితి తృతీయం క్లీమితి చతుర్థం

గ్లామితి పంచమం ద్రామితి షష్ఠమ్, షడక్షరోఽయం భవతి, సర్వసంపద్వృద్ధికరో భవతి, యోగానుకూలో భవతి, గాయత్రీచ్ఛంద స్సదాశివ ఋషిః దత్తాత్రేయో దేవతా, ద్రామిత్యేకాక్షరః ద్రామిత్యేకాక్షరః వా దత్తాత్రేయాయ నమః ఇత్యష్టాక్షరః, దత్తాత్రేయాయేతి షడ్వర్ణంద దిగాత్మకం నమః ఇతి హ్యన్తావంత్యై కవిగ్రహమ్, గాయత్రీచ్ఛంద స్సదాశివ ఋషిః దత్తాత్రేయో దేవతా దత్తాత్రేయేతి కీలకం తదేవబీజం నమశ్శక్తి ర్భవతి, ఓమితి ప్రథమం ఆమితి ద్వితీయం హ్రీమితి తృతీయం క్రోమితి చతుర్థం ఏహీతి తదైవ వదే ద్దత్తాత్రేయేతి స్వాహేతి మంత్రరాజోఽయం ద్వాదశాక్షరః, జగతీచ్ఛందః సదాశివఋషిః దత్తాత్రేయో దేవతా, ఓమితి బీజం స్వాహేతి శక్తి స్సంబుద్ధి రితి కీలకమ్, ద్రామితి హృదయే హ్రీం క్లీమితి శీర్షే ఏహీతి శిఖాయాం దత్తేతి కవచే ఆత్రేయేతి చక్షుషి, స్వాహేత్యస్త్రే తన్మయో భవతి య ఏవం వేద, షోడశాక్షరం వ్యాఖ్యాస్యే, ప్రాణం దేయం మానం దేయం చక్షుర్దేయం శ్రోత్రం దేయం షడ్దశ శిర శ్ఛిన్నత్తి షోడశాక్షర మంత్రో న దేయో భవతి, అతి పేవాదక క్షగుణవ ద్విప్యాయ వదేత్, ఓమితి ప్రథమం భవతి, ఐమితి ద్వితీయం క్రోమితి తృతీయం క్లీమితి చతుర్థం గ్లామితి పంచమం హ్రామితి షష్ఠం హ్రీమితి సప్తమం హ్రూమితి అష్టమం జౌరితి నవమం దత్తాత్రేయా యేతి చతుర్దశ స్వాహేతి షోడశ, గాయత్రీ ఛ్ఛంద స్సదాశివ ఋషిః దత్తాత్రేయో దేవతా ఓం బీజం స్వాహా శక్తి శ్చతుర్థ్యంతం కీలకం ఓమితి హృదయే క్లాం క్లీం క్లూమితి శిఖాయాం జౌరితి కవచే చతుర్థ్యంతం చక్షుషి స్వాహే త్యస్త్రే, యో నిత్య మధీయానః సచ్చిదానంద సుఖీ మోక్షీ భవతి, జౌరిత్యంతే శ్రీవైష్ణవ ఇత్యుచ్యతే తజ్జాపీ విష్ణురూపీ భవతి, అనుష్టుప్ఛందః, వ్యాఖ్యాస్యే సర్వత్ర సంబుద్ధి రిమాసీత్యుచ్యంతే, దత్తాత్రేయ హరే కృష్ణ ఉన్మత్తానంద దాయక, దిగంబరమునే బాలపిశాచజ్ఞానసాగరేత్యుపనిషత్. అనుష్టుప్ఛంద స్సదాశివ ఋషిః, దత్తాత్రేయో దేవతా దత్తాత్రేయేతి హృదయే, హరే కృష్ణేతి శీర్షే, ఉన్మత్తానందేతి శిఖాయామ్, దాయకమునే ఇతి కవచే, దిగంబరేతి చక్షుషి, పిశాచజ్ఞానసాగర ఇత్యస్త్రే, అనుష్టుభోఽయం మయోదితః, ఆబ్రహ్మజన్మదోషాశ్చ ప్రణశ్యంతి సర్వోపకారీ మోక్షీ భవతి య ఏవం వేదేత్యుపనిషత్ [2]

తా:- మఱ్ఱి బీజమున మఱ్ఱిచెట్టున్నట్లే దత్తబీజమున జగత్తంతయున్నది. ఇదే ఒక్క అక్షరమునకు వ్యాఖ్యానము, వ్యాఖ్యానమున ఆరక్షరములు. ఓం అన్నది మొదటిది. శ్రీం అన్నది రెండవది. హ్రాం మూడవది. క్లీం నాల్గవది. గ్లాం అని అయిదవది. ద్రాం అని ఆరవది. ఇట్లు షడక్షరమగును. సర్వసంపద్వృద్ధికరము. యోగానుకూల

మగును. గాయత్రి ఛందస్సు; సదాశివుడు ఋషి, దత్తాత్రేయుడు దేవత, ద్రం అనికాని ద్రాం అనికాని చెప్పి దత్తాత్రేయాయ నమః అన్నచో అష్టాక్షరమగును. దత్తాత్రేయాయ అని, సత్యానంద చిదాత్మకం నమః అని పూర్ణానంద విగ్రహమును నమస్కరించుట. గాయత్రి ఛందస్సు, సదాశివుడు ఋషి దత్తాత్రేయుడు దేవత, దత్తాత్రేయ అని కీలకము. అదే బీజము. నమశ్శక్తి ఓం అని మొదటిది. ఆం అని రెండవది హ్రీం అని మూడవది. క్రోం అని నాల్గవది. ఏహి అని, దత్తాత్రేయాయ స్వాహా అని ఈమంత్రరాజము ద్వాదశాక్షరము. జగతి ఛందస్సు, సదాశివుడు ఋషి. దత్తాత్రేయుడు దేవత ఓం అని బీజము, స్వాహా అని శక్తి, సంబుద్ధి అని కీలకము. ద్రం అని హృదయమున, హ్రీం క్లీం అని శిరస్సున, ఏహి అని శిఖయందు, దత్త అని కవచమున, ఆత్రేయ అని నేత్రమందు, స్వాహా అని అస్త్రమున, స్పృశించి తన్మయుడగును. ఎవడిట్లు తెలియునో, షోడశాక్షరమును వ్యాఖ్యానింతును. ప్రాణము నిమ్ము. మానమునిమ్ము, కండనిమ్ము, చెవినిమ్ము. పదారుతలం నరకును. షోడశాక్షరమంత్రవియ్యదగినదికాదు. మిక్కిలి సేవాపరుడైన, భక్తుడైన, గుణవంతుడైన శిష్యునికి చెప్పవలెను. ఓం అని మొదటిది, ఐం రెండవది, క్రోం అన్నది మూడు, క్లీం అని నాల్గు, క్లూం అని అయిదు, హ్రాం ఆరు, హ్రీం ఏడు, హ్రూం ఎన్మిది, సౌః తొమ్మిది, దత్తాత్రేయాయ - పదునాల్గు, స్వాహా పదారు. గాయత్రి ఛందస్సు, సదాశివుడు ఋషి, దత్తాత్రేయుడు దేవత, ఓం బీజము స్వాహా శక్తి, చతుర్థీన్యము కీలకము. ఓం హృదయమున, క్లాం క్లీం క్లూం శిఖయందు సౌః కవచమందు, చతుర్థ్యంతము నేత్రమున, స్వాహా అని అస్త్రము, ఎవరు నిత్యము చదువునో వాడు సచ్చిదానందసుఖి, మోక్షము కలవాడును అగును. సౌః అని అంతమున శ్రీవైష్ణవమనబడును, దానిని జపించువాడు విష్ణురూపియగును. అనుష్టుప్ ఛందస్సు. వ్యాఖ్యానింతును - సంబుద్ధి అనుచోట ఇవి చెప్పబడును. "దత్తాత్రేయ, హరే, కృష్ణ, ఉన్మత్తదాయక, దిగంబర, మునే, బాలపిశాచ, జ్ఞానసాగర" అని ఉపనిషత్తు. అనుష్టుపు ఛందస్సు, సదాశివుడు ఋషి, దత్తాత్రేయుడు దేవత: దత్తాత్రేయ అని హృదయమున, హరే కృష్ణ అని శిరమున, ఉన్మత్తానంద అని శిఖయందు దాయకమునే అని కవచమున, దిగంబర అని నేత్రమున, పిశాచ జ్ఞానసాగర అని అస్త్రమున, నేను చెప్పినది అనుష్టుప్పు. పుట్టినప్పటినుండి చేసిన దోషములు నశించును. సర్వోపకారి, మోక్షముకలవాడునగును. ఎవడిట్లు ఎరుగునో ఇది ఉపనిషత్తు.

ద్వితీయః ఖండః

మం.శ్లో॥ ఓమితి వ్యాహరేదోన్నమో భగవతే దత్తాత్రేయాయ స్మరణమాత్ర సంతుష్టాయ మహాభయ నివారణాయ మహాజ్ఞానప్రదాయ చిదానందాత్మనే బాలోన్మత్తపిశాచవేషాయేతి మహాయోగినే అవధూతాయేతి అనసూయానందవర్ధనాయాత్రి పుత్రాయేతి సర్వకామ ఫలప్రదాయ ఓమితి వ్యాహరే ద్భవబంధమోచనా యేతి హ్రీమితి వ్యాహరే త్సకల విభూతి దా యేతి క్రోమితి వ్యాహరే త్సాధ్యాకర్షణాయేతి సౌరితి వ్యాహరేత్సర్వమనః

క్షోభణా యేతి శ్రీమితి వ్యాహరే న్మహోమితి వ్యాహరే చ్చిరంజీవినే వషడితి వ్యాహరే ద్వశీకురు వశీకురు వౌషడితి వ్యాహరే దాకర్షయాకర్షయ హుమితి వ్యాహరే ద్విద్వేషయ విద్వేషయ ఫడితి వ్యాహరే దుచ్చాటయోచ్చాటయ ఠఠేతి వ్యాహరేత్ స్తంభయ స్తంభయ ఖఖేతి వ్యాహరే న్మారయ మారయ నమస్సంపన్నాయ నమస్సంపన్నాయ స్వాహా పోషయ పోషయ పరమంత్ర పరయంత్ర పరతంత్రాం శ్ఛింధి చ్ఛింధి గ్రహాన్నివారయ నివారయ వ్యాధిం నివారయ నివారయ దుఃఖం హరయ హరయ దారిద్ర్యం విద్రావయ విద్రావయ దేహం పోషయ పోషయ చిత్తం తోషయ తోషయ సర్వమంత్ర సర్వయంత్ర సర్వతంత్ర సర్వపల్లవ స్వరూపాయేతి ఓం నమశ్శివాయే త్యుపనిషత్ [1]

తా:- ఓం అనవలెను. ఓన్న మోభగవతే దత్తాత్రేయాయ స్మరణమాత్ర సంతుష్టాయ, మహాజ్ఞానప్రదుడు, మహాభయనివారకుడు, చిదానందాత్ముడు, బాలోన్మత్త పిశాచవేషుడు, మహాయోగి, అవధూత, అనసూయానందవర్ధనుడు, అత్రిపుత్రుడు, సర్వకామ ఫలప్రదునకు నమస్సు. ఓం అనవలెను. భవబంధ మోచనునకు, హ్రీం సకల విభూతిదునకు, క్రోం సాధ్యాకర్షణునకు, సౌః సర్వమనఃక్షోభణునకు, శ్రీం మహోం చిరంజీవికి, వషట్ వశముచేయుము. వౌషట్ ఆకర్షించుము, హుం ద్వేషము కల్గించుము, ఫట్ ఉచ్చాటన చేయుము. ఠ ఠ స్తంభనము చేయుము. ఖ ఖ చంపుము, సంపన్ననకు నమస్కారము. స్వాహా పోషించుము. పరమంత్రములను, పరయంత్రములను, పరతంత్రములను ఛేదించుము. గ్రహములను నివారించుము, వ్యాధిని నివారించుము, దుఃఖమును పోగొట్టుము, దారిద్ర్యమును తొలగించుము. దేహమును పోషించుము, చిత్తమును సంతోషింపజేయుము. సర్వమంత్ర, సర్వయంత్ర, సర్వతంత్ర, సర్వపల్లవ స్వరూపునకు శివునకు నమస్కారము. ఇది ఉపనిషత్తు. (కోరికలు తీర్చుకొనుటకు మంత్రములు చెప్పబడినవి.)

తృతీయః ఖండః

మం.శ్లో॥ య ఏవం వేద అనుష్టుప్ఛంద స్సదాశివఋషిః దత్తాత్రేయో దేవతా ఓమితి బీజం స్వాహేతి శక్తిః ద్రామితి కీలకం అష్టమూర్త్యష్టమంత్రా భవంతి యో నిత్య మధీతే వాయ్వగ్ని సోమాదిత్య బ్రహ్మ విష్ణు రుద్రైః పూతో భవతి, గాయత్ర్యా శ్శతసహస్రం జప్తో భవతి, మహారుద్రశత సహస్రజాపీ భవతి, ప్రణవాయుతకోటి జప్తో భవతి, శత పూర్వాన్ శతోత్తరాన్ పునాతి, సపంక్తిపావనో భవతి, బ్రహ్మహత్యాదిపాతకై ర్ముక్తో భవతి. గోహత్యాదిపాతకై ర్ముక్తో భవతి, తులాపురుషాదిదానైః ప్రపాపానతః పూతో భవతి, అశేషపాపాన్ముక్తో భవతి, అభక్ష్యభక్షణ పాపై ర్ముక్తో భవతి, సర్వమంత్రయోగ పారీణో భవతి, సఏవ బ్రాహ్మణో భవతి తస్మా చ్ఛిష్యం భక్తం ప్రతిగృహ్ణీయాత్సోఽనంత

ఫల మశ్నుతే, సజీవన్ముక్తో భవతీ త్యాహ భగవా న్నారాయణో బ్రహ్మాణ మిత్యుపనిషత్. (దత్తాత్రేయోపనిషత్సమాప్తా.) [1]

తా:- ఎవడిట్లెరుగునో, అనుష్టుపు ఛందస్సు, సదాశివుడు ఋషి, దత్తాత్రేయుడు దేవత, ఓం బీజము, స్వాహా శక్తి, ద్రాం కీలకము, అష్టమూర్త్యష్ట మంత్రములగును. ఎవడు దీనిని నిత్యము పఠించునో, వాడు వాయు, అగ్ని, సోమ, ఆదిత్య, బ్రహ్మ, విష్ణు, రుద్రులచే పవిత్రుడగును. శతసహస్ర గాయత్రి జపించినవాడగును. శతసహస్రము, మహారుద్రమును జపించినవాడగును. ప్రణవమును పదివేల కోట్లసార్లు జపించినట్లగును. ముందు పదిమందిని, వెనుక పదిమందిని పవిత్రముచేయును. అతడు కూర్చున్న పంక్తి అంతయు పవిత్రమగును. బ్రహ్మహత్యాది మహాపాతకముల నుండి విముక్తుడగును. గోహత్యాది పాతకములనుండి విముక్తుడగును. తులా పురుషాది దానములు, ప్రపాపానము చేసిన ఫలమబ్బును, సర్వపాపవిముక్తుడగును, అభక్ష్య భక్షణచేసిన పాపమునుండి విముక్తుడగును, సర్వమంత్రయోగ పారీణుడగును, అతడే బ్రాహ్మణుడగును. కాన భక్తుడైన శిష్యుని స్వీకరించవలెను. అతడనంత ఫలము పొందును. అతడు జీవన్ముక్తుడగునని నారాయణుడు బ్రహ్మకు చెప్పెను. ఇది దత్తాత్రేయోపనిషత్తు. (దత్తాత్రేయోపనిషత్తు సమాప్తము.) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు : తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M.A., Ph.d గారు.)

గా రు డో ప ని ష త్ - 102

(అథర్వణ వేదాంతర్గతము) **(అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)**

శ్లో॥ విషం బ్రహ్మాతిరిక్తం స్యాదమృతం బ్రహ్మసూత్రకమ్।
బ్రహ్మాతిరిక్తవిషహృ ద్బ్రహ్మమాత్ర ఖగేడహమ్॥

తా:- బ్రహ్మకన్న అతిరిక్తమైనది (వేరైనది) విషము. బ్రహ్మసూత్రము అమృతము. బ్రహ్మాతిరిక్తమైన విషమును పోగొట్టునట్టి బ్రహ్మమాత్ర గరుత్మంతుడను నేను.

మం.శ్లో॥ ఓం. గారుడబ్రహ్మవిద్యాం ప్రవక్ష్యామి యాం బ్రహ్మవిద్యాం నారదాయ ప్రోవాచ నారదో బృహత్సేనాయ బృహత్సేన ఇంద్రాయ ఇంద్రో భరద్వాజాయ భరద్వాజో జీవత్కామేభ్య శ్శిష్యేభ్యః ప్రాయచ్ఛత్, అస్యాః శ్రీమహాగరుడబ్రహ్మవిద్యాయా బ్రహ్మ ఋషిః గాయత్రీ ఛందః శ్రీభగవాన్మహాగరుడో దేవతా, శ్రీమహాగరుడప్రీత్యర్థే మమసకల

విషవినాశనార్థే జపే వినియోగః. ఓం నమో భగవతే అంగుష్ఠాభ్యాన్నమః, శ్రీమహా గరుడాయ తర్జనీభ్యాం స్వాహా, పక్షీంద్రాయ మధ్యమాభ్యాం వషట్, శ్రీవిష్ణువల్లభాయ అనామికాభ్యాం హుం, త్రైలోక్యపరిపూజితాయ కనిష్ఠికాభ్యాం వౌషట్, ఉగ్రభయంకర కాలానలరూపాయ కరతలపృష్ఠాభ్యాం ఫట్, ఏవం హృదయాదిన్యాసః భూర్భువస్సు వరోమితి దిగ్బంధః [1]

తా:- గారుడ బ్రహ్మవిద్యను చెప్పుచున్నాను; ఏ బ్రహ్మవిద్యను నారదునికి నేను, నారదుడు బృహత్సేనునికి. బృహత్సేనుడింద్రునికి, ఇంద్రుడు భరద్వాజునికి, భరద్వాజుడు జీవత్కాములగు శిష్యులకు చెప్పెను. ఈ శ్రీమహాగరుడ బ్రహ్మవిద్యకు బ్రహ్మ ఋషి, గాయత్రి ఛందస్సు, శ్రీ భగవానుడు మహాగరుడుడు దేవత. శ్రీమహాగరుడ ప్రీతికై నాకు సకల విషవినాశమునకై జపమున వినియోగము. ఓం నమోభగవతే అని అంగుష్ఠములు, శ్రీమహాగరుడాయ తర్జనులు, పక్షీంద్రాయ అని మధ్యమములు, శ్రీవిష్ణువల్లభాయ అని అనామికలు, త్రైలోక్య పరిపూజితాయ అని కనిష్ఠికలు, ఉగ్ర భయంకర కాలానలరూపాయ అని కరతల కరపృష్ఠములు స్పృశించవలెను. ఇట్లే హృదయాదిన్యాసము. భూర్భువ స్సువరోం అని దిగ్బంధము.

మం.శ్లో॥ ధ్యానమ్ : స్వస్తికో దక్షిణం పాదం వామపాదంతు కుంచితమ్, ప్రాంజలీకృత దోర్యుగ్మం గరుడం హరివల్లభమ్, అనంతో వామకటకో యజ్ఞసూత్రం తు వాసుకిః తక్షకః కటిసూత్రంతు హారః కార్కోట ఉచ్యతే, పద్మో దక్షిణకర్ణేతు మహాపద్మస్తు వామకే, శంఖశ్శిరః ప్రదేశేతు గుళికస్తు భుజాంతరే, పౌండ్రకాళికనాగాభ్యాం చామరాభ్యాం సువీజితమ్, ఏలాపుత్రకనాగాద్యై స్సేవ్యమానం ముదాన్వితమ్, కపిలాక్షం గరుత్మంతం సువర్ణసదృశ ప్రభమ్, దీర్ఘబాహుం బృహత్ స్కంధం నాగాభరణభూషితమ్, ఆజానుత స్సువర్ణాభ మాకట్యోస్తుహిన ప్రభమ్, కుంకుమారుణమాకంఠం శతచంద్రనిభాననమ్, నీలాగ్ర నాసికావక్త్రం సుమహచ్చారు కుండలమ్, దంష్ట్రాకరాళవదనం కిరీటమకుటోజ్జ్వలమ్, కుంకుమారుణసర్వాంగ కుందేందు ధవళానన, విష్ణువాహ నమస్తుభ్యం క్షేమం కురు సదా మమ, ఏవం ధ్యాయేత్ త్రిసంధ్యాసు గరుడం నాగభూషణమ్, విషం నాశయతే శీఘ్రం తూలరాశి మివానలః. ఓం ఈం ఓన్నమో భగవతే శ్రీమహాగరుడాయ పక్షీంద్రాయ విష్ణు వల్లభాయ త్రైలోక్య పరిపూజితాయ ఉగ్రభయంకరకాలానలరూపాయ వజ్రనఖాయ వజ్రతుండాయ వజ్రదందాయ వజ్రదంష్ట్రాయ వజ్రపుచ్ఛాయ వజ్రపక్షాలక్షితశరీరాయ ఓం ఈం ఏహ్యేహి శ్రీమహాగరుడా ప్రతిహత శాసనాస్మి న్నావిశావిశ దుష్టానాం విషం దూషయ దూషయ స్పృష్టానాం విషం నాశయ నాశయ దందశూకానాం విషం దారయ దారయ ప్రలీనం విషం ప్రణాశయ ప్రణాశయ సర్వవిషం నాశయ నాశయ హన హన దహ దహ పచ పచ భస్మీకురు భస్మీకురు హుంఫట్ స్వాహా [2]

తా:- ధ్యానము: దక్షిణ పాదము స్వస్తికము ఎడమపాదము కుంచితముగాను, ఉండి నమస్కరించుచున్న రెండు చేతులుకల, హరికిష్టుడైన గరుడుని ధ్యానింతును. అనంతుడు వామకటకము, వాసుకి యజ్ఞసూత్రము, తక్షకుడు కటిసూత్రము, కర్కోటకుడు హారము, దక్షిణ కర్ణమున పద్ముడు, ఎడమచెవిన మహాపద్ముడు, తలపై శంఖుడు భుజములమధ్య గుళికుడు, పౌండ్రకాళికనాగులు చామరములు వీచువారు, ఏలాపుత్రుడు మున్నగు నాగులు సేవించునట్టి కపిలాక్షుడైన, బంగారుకాంతికల, పొడవైన బాహువులుకల, పెద్దమూపుకల, నాగాభరణభూషితుడగునట్టియు, మోకాళ్ళనుండి బంగారురంగుగలవాడు, మొలపైన తెల్లనివాడు, కంఠమువరకు కుంకుమవలె నెర్రనివాడు, వందచంద్రులకాంతికల ముక్కు కలవాడు, నీలమైన అగ్రనాసిక వంకరయైనవాడు, అందమైన పెద్దకుండలములు కలవాడు, కోరలతో భీకరమైన నోరుకలవాడు, కిరీటముతో ప్రకాశించువాడు, కుంకుమవలె ఎర్రని దేహము, మల్లె మొగ్గలు, చంద్రుడువంటి (తెల్లని) ముఖముకల, ఓ విష్ణువాహనమా! నీకు నమస్కారము. నాకెప్పుడును క్షేమముచేయుము అని త్రిసంధ్యలయందును నాగభూషణుడైన గరుడుని ధ్యానించవలెను. అగ్ని దూదినివలె విషమును వెంటనే నాశముచేయును. ఓ భగవాన్, మహా గరుడా, పక్షీంద్రా, విష్ణువల్లభా, త్రైలోక్య పరిపూజితా, ఉగ్రభయంకర కాలానలరూపా, వజ్రనఖా, వజ్రతుండా, వజ్రదండా, వజ్రదంష్ట్రా, వజ్రపుచ్ఛా, వజ్రపక్షాలంకృత శరీరా, ఓం ఈం రా-రా ఓ మహాగరుడ! అప్రతిహత శాసనుడా! దీనియందావేశించుము, దుష్టుల విషమును పోగొట్టుము, స్పృశించినవారి విషమును నశింపజేయుము. దందశూకముల (రెండుతలల పాము) విషమును చీల్చుము. అణగియున్న విషమును నశింపజేయుము, సర్వవిషమును నశింపజేయుము, చంపుము, దహించుము, వండుము, భస్మముచేయుము. హుం ఫట్ స్వాహా.

మం.శ్లో॥ చంద్రమండలసంకాశ సూర్యమండలముష్టిక, పృథ్వీమండల ముద్రాంగ శ్రీమహా గరుడ విషం హర హర హుం ఫట్స్వాహా. ఓం క్షిప స్వాహా. ఓం ఈం సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషాణాంచ విషరూపిణీ విషదూషిణీ విషశోషిణీ విషనాశినీ విషహారిణీ హతం విషం నష్టం విషమంతః ప్రలీనం విషం ప్రణష్టం విషం హతం తే బ్రహ్మణా విషం హత మింద్రస్య వజ్రేణ స్వాహా, ఓన్నమోభగవతే మహాగరుడాయ విష్ణువాహనాయ త్రైలోక్య పరిపూజితాయ వజ్రనఖ వజ్రతుండాయ వజ్రపక్షాలంకృతశరీరాయ ఏహ్యేహి మహాగరుడవిషం ఛింది ఛింది ఆవేశ యావేశయ హుంఫట్ స్వాహా, సువర్ణోఽసి గరుత్మాన్ త్రివృత్తే శిరోగాయత్రం, చక్షు స్తోమ ఆత్మా సామ తేతనూ వామదేవ్యం బృహ ద్రథంతరే పక్షౌ యజ్ఞా యజ్ఞియం పుచ్ఛం ఛందాంస్యంగాని ధిష్ణియా శ్శఫా యజూంషినామ, సువర్ణోఽసి గరుత్మాం దివంగచ్ఛ సువః పత, ఓం ఈం బ్రహ్మవిద్యా మమావాస్యాం పౌర్ణమాస్యాం పురోహ చ సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీహతం విషం నష్టం విషం ప్రణష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా, తత్స్త్ర్యమ్. యద్యనంతకదూతోఽసి యదివా నంతకః స్వయమ్. సచరతి సచరతి సత్కారీ మత్కారీ విషనాశినీ [౨]

తా:- చంద్రమండలము వంటివాడా! సూర్యమండలముతో పోలినవాడా! పృథ్వీముద్రాయుక్తమైనవాడా! మహాగరుడుడా! విషమును హరించుము. హుంఫట్ స్వాహా. ఓం క్షిపస్వాహా. ఓం ఈం అతడు చరించుచున్నాడు. అది చేయువాడు, నాకై చేయువాడు, విషములకు విషరూపి, విషదూషకుడు, విషశోషకుడు. విషనాశకుడు విషహారి విషము హతమైనది, విషము నశించినది, అంతర్లీనమైన విషము నశించినది, నీ బ్రహ్మచే విషముహతమైనది. ఇంద్రుని వజ్రముచే విషము హతమైనది. గరుడునకు, విష్ణువాహనునికి, త్రైలోక్య పరిపూజితునకు, వజ్రనఖునకు, వజ్రతుండునకు, వజ్రపక్షాలంకృత శరీరునకు, నమస్కారము. రా రా ఓ మహాగరుడా! రా. విషమును ఛేదించుము. ఆవేశించుము, హుంఫట్. ఓ గరుత్మంతుడా! నీవు సుపర్ణుడవు. నీ త్రివృత్తగు శిరస్సు గాయత్రము, నేత్రముస్తోమ, ఆత్మసామము, నీ శరీరము వామదేవ్యము, బృహద్రథంతరములు రెక్కలు, యజ్ఞాయయజ్ఞీయము పుచ్ఛము, అంగములు ఛందస్సులు, గిట్టలు ధిష్ణములు, పేరు యజుస్సు, గరుత్మన్! నీవు సుపర్ణుడవు, స్వర్గమున కేగుము, సువర్లోకమున ఎగురుము, బ్రహ్మవిద్య, అమావాస్య, పూర్ణమాసి, ముందు కేగుము. అతడు చరించుచున్నాడు, అది చేయును, నాకు చేయును. విషనాశిని, విషదూషిణి, విషహారిణి, విషము హతమైనది, విషము నష్టము, ఇంద్రవజ్రముచే విషము పోయినది. బ్రహ్మచే విషము హతమైనది. నీ వనంతకుని దూతవైనా సరే, అనంతుడవే అయినా సరే, అతడు తిరుగును, నాకై చేయుము, విషము నశింపజేయునది—

మం.శ్లో॥ విషదూషిణీ హతం విషం నష్టంవిషం హతమింద్రస్య వజ్రేణ విషంహతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా. యది వాసుకి దూతోఽసి యదివా వాసుకిః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా. యది తక్షక దూతోఽసి యదివా తక్షకః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం విషం హత మింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా. యది కర్కోటక దూతోఽసి యది వా కర్కోటకః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా. యది పద్మక దూతోఽసి యదివాపద్మకః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషగ్ం హతం తేబ్రహ్మణావిషమింద్రస్య వజ్రేణస్వాహా. యది మహాపద్మకదూతోఽసి యదివా మహాపద్మకః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ హతం విషం నష్టం విషం హత

మింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విష మింద్రస్య వజ్రేణ స్వాహా. యది శంఖక దూతోఽసి యదివా శంఖకః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విష నాశినీ విషదూషిణీ విషహారిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విష మింద్రస్య వజ్రేణ స్వాహా. యది గుళికదూతోఽసి యదివా గుళికః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీ హతం విషం నష్టం విషం హత మింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విష మింద్రస్య వజ్రేణ స్వాహా. యది పౌండ్రకాళికదూతోఽసి యదివా పౌండ్రకాళికఃస్వ యమ్, సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తేబ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణస్వాహా. యది నాగకదూతోఽసి యదివా నాగకః స్వయమ్. సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ, విషదూషిణీ విషహారిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతం తే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా [4]

తా:- విషదూషిణీ, విషము హతము, విషము నష్టము, ఇంద్రవజ్రముచే విషము హతము, నీ బ్రహ్మచే విషము హతము. వాసుకి దూతవైనాసరే, స్వయముగా వాసుకివైనాసరే; అతడు చరించును, అది చేయును. నాకై చేయును. విషనాశిని. విషదూషిణి, విషము హతము, విషము నష్టము, తక్షకుని దూతవైనాసరే, స్వయముగా తక్షకుడవైనాసరే, అతడు చరించును. అది చేయును. నాకు చేయును. విషనాశిని, విషదూషిణి, విష మింద్రుని వజ్రముచే హతమైనది. కర్కోటకుడవైనా, నీవే కర్కోటకుడవైనా విషము పోయినది. పద్మకదూతవైనాసరే, నీవే స్వయముగా పద్మకుడవైనాసరే విషము నష్టమైనది, మహాపద్మకదూతవైనా సరే, స్వయముగా మహాపద్మకుడవైనాసరే విషము నశించినది. శంఖకదూతవైనా సరే, స్వయముగా శంఖకుడవైనా సరే, విషము నశించినది. గుళికదూతవైనా సరే, స్వయముగా గుళికుడవే అయినా సరే, విషము హతమైనది. పౌండ్రకాళిక దూతవైనాసరే, పౌండ్రకాళికుడవే అయినాసరే, ఇంద్ర వజ్రముచే విషము హతమైనది. నాగకదూతవైనాసరే, స్వయముగా నాగకుడవైనా సరే విషము హతమైనది.

మం.శ్లో॥యది లూతానాం ప్రలూతానాం యది వృశ్చికానాం యది ఘోటకానాం యది స్థావర జంగమానాం సచరతి సచరతి తత్కారీ మత్కారీ విషనాశినీ విషదూషిణీ విషహారిణీ హతం విషం నష్టం విషం హతమింద్రస్య వజ్రేణ విషం హతంతే బ్రహ్మణా విషమింద్రస్య వజ్రేణ స్వాహా. అనంత వాసుకి తక్షక కర్కోటక పద్మక మహాపద్మక శంఖగుళిక పౌండ్ర కాళిక నాగక ఇత్యేషాం దివ్యానాం మహానాగానాం మహానాగాదిరూపాణాం విషతుండానాం విషదంష్ట్రిణాం విషాంగానాం విషపుచ్ఛానాం విశ్వచారాణాం వృశ్చికానాం లూతానాం

ప్రలూతానాం మూషికాణాం గృహగౌళికానాం గృహగోధికానాం ప్రమదాసానాం గృహ గిరిగహ్వర కాలానల వల్మీకోద్భూతానాం తార్ణానాం సార్ణాణాం కాష్ఠ దారు వృక్ష కోటర లతానాం మూలత్వగ్దారునిర్యాసపత్ర పుష్పఫలోద్భూతాణాం దుష్టకీటక కపి శ్వాన మార్జార జంబుక వ్యాఘ్రవరాహాణాం జరాయుజాండజోద్భిజ్జ స్వేదజానాం శస్త్రబాణక్షతస్ఫోటవ్రణ మహావ్రణకృతానాం కృత్రిమాణామన్యేషాం భూత బేతాళ కూశ్మాండ పిశాచ ప్రేత రాక్షస యక్ష భయప్రదానాం విషతుండదంష్ట్రిణాం విషాంగానాం విషపుచ్ఛానాం విషాణాం విషరూపిణీ విషదూషిణీ విషశోషిణీ విషనాశినీ విషహారిణీ హతంనష్టం విష మంతః ప్రలీనం విషం ప్రణష్టం విషం హతస్తే బ్రహ్మణా విష మింద్రస్య వజ్రేణ స్వాహా, య ఇమాం బ్రహ్మవిద్యా మమావాస్యాం పఠేచ్ఛృణుయా ద్వా యావజ్జీవం నహింసంతి సర్పాః, అష్టౌ బ్రాహ్మణాన్ గ్రాహయిత్వా తృణేన మోచయేచ్ఛతం బ్రాహ్మణాన్ గ్రాహయిత్వా చక్షుషా మోచయే త్సహస్రం బ్రాహ్మణాన్ గ్రాహయిత్వా మనసా మోచయే త్సర్పాన్ జలేన ముంచతి తృణేన ముంచతి కాష్ఠాన్ముంచతీ త్యాహ భగవాన్బ్రహ్మే త్యుపనిషన్ (గారుడో పనిషత్సమాప్తా.)[౨]

తా:- సాలెపురుగుల విషమైనా, పెద్దసాలెపురుగుల విషమైనా తేళ్ళ విషమైనా, గుర్రపు విషమైనా స్థావర జంగమముల విషమైనా ఇంద్రవజ్రముచే బ్రహ్మచే విషము హతమైనది, నష్టమైనది. అనంత, వాసుకి, తక్షక, కర్కోటక, పద్మక, మహాపద్మక, శంఖ, గుళిక, పౌండ్రకాళిక, నాగక - ఈ మొదలైన దివ్యులైన మహానాగుల, మహానాగాది రూపుల, విషతుండుల, విషదంష్ట్రిల, విషాంగుల, విషపుచ్ఛుల, విశ్వదారుల, వృశ్చికముల, సాలెపురుగుల, ప్రలూతముల, ఎలుకల, బల్లుల, పురుగుల, మ్రిణాసముల, ఇల్లు, కొండ, గుహ, అగ్ని, పుట్టలో పుట్టునట్టి వాటియొక్క, గడ్డి పురుగుల కట్టెలలో, చెట్లలో, తొర్రలలోనుండువాటియొక్క, మొదలు, బెరడు, బంక (జిగురు) ఆకు, పువ్వు, పండు కాయలలో పుట్టెడివాటియొక్క, చెడుపురుగులు - కోతి, కుక్క, పిల్లి, నక్క, పెద్దపులి, అడవి పందులయొక్క, జరాయుజముల, అండజముల, ఉద్భిజ్జముల, స్వేదజముల (పుట్టునవి 4 రకములు - మావినుండి పుట్టునని. గుడ్లనుండి పుట్టునవి, నేలను బద్దలు చేసికొని పుట్టునవి, చెమటకు పుట్టునవి.) ఆయుధముల, బాణముల దెబ్బలు, స్ఫోటకము వ్రణములు, మహావ్రణములవలన కల్గిన, ఇంకా పెట్టుడు మందుల విషములు, భూత, బేతాళ, కూష్మాండ పిశాచ, ప్రేత, రాక్షస, యక్ష, భయంకరులయొక్క, విషతుండ దంష్ట్రిల, విషాంగుల, విషపుచ్ఛుల, విషములను-విషరూపిణి, విషదూషిణి, విషశోషిణి, విషనాశిని, విషహారిణియై విషము నష్టము వజ్రముచే హతము అయినది. అంతర్లీనమైన విషము నష్టమైనది. ఎవడీ బ్రహ్మవిద్యను అమావాస్యనాడు పఠించునో, వినునో, వానిని బ్రతికియున్నన్నాళ్ళు సర్పములు హింసించవు. ఎనిమిదిమంది బ్రాహ్మణులను గ్రహించి గడ్డిపరక ఇచ్చి వదలవలెను. వందమందిని కంటితో చూచి వదలవలెను. వెయ్యి మందిని మనస్సుతోనే వదలవలెను. సర్పములను నీటితోవదలును, గడ్డితో వదలును, కర్రపుల్లతో వదలును, (అనగా సర్పములకు దూరముగా నుండవలెను.) (విష జంతువులు, సర్పములు చాటు చాటుగా నుండి మానవజాతికి మేలు చేయుచున్నవి.)

ఈ విధముగా భగవంతుడైన బ్రహ్మ పలికెను. ఇది ఉపనిషత్తు. (గారుడోపనిషత్తు సమాప్తము.) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 1065 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు; తర్కాచార్య, భాషా ప్రవీణ, డాక్టరు కంభంపాటి రామ గోపాల కృష్ణమూర్తి M.A., Ph.d. గారు.)

కలిసంతారణోపనిషత్ - 103

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

మం.శ్లో॥ ద్వాపరాంతే నారదో బ్రహ్మాణం జగామ కథం భగవన్ గాం పర్యటన్ కలిం సంతరేయ మితి సహోవాచ బ్రహ్మా సాధు పృష్టోఽస్మి సర్వ శ్రుతిరహస్యం గోప్యం తచ్ఛృణు యేన కలిసంసారం తరిష్యసి భగవత ఆదిపురుషస్య నారాయణస్య నామోచ్చారణమాత్రేణ నిర్ధూతకలి ర్భవతి[1]

తా:- ద్వాపరయుగము యొక్క చివరి భాగములో నారద మహర్షి బ్రహ్మను సమీపించి ఇట్లు చెప్పెను. "భగవంతా! నేను భూలోకమునంతటను సంచరించుచు పాపములనెట్లు పోగొట్టుకొనగలను?" బ్రహ్మ: నారదా! మంచి ప్రశ్నను అడిగితివి. సమస్త వేదముల రహస్యమైన సంసార తరణోపాయమును చెప్పుచున్నాను, శ్రద్ధగా వినుము. భగవంతుడును, ఆదిపురుషుడును నగు నారాయణుని నామమును ఉచ్చరించినచో సమస్త పాపములను నశించును.

మం.శ్లో॥ నారదః పునః పప్రచ్ఛ తన్నామ కిమితి సహోవాచ హిరణ్యగర్భః. హరేరామ హరేరామ రామరామ హరేహరే, హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే: ఇతి షోడశకం నామ్నాం కలికల్మష నాశనమ్, నాతః, పరతరోపాయ స్సర్వవేదేషు దృశ్యత ఇతి, షోడశ కలావృతస్య జీవ స్యావరణవినాశనమ్, తతః ప్రకాశతే పరంబ్రహ్మ మేఘాపాయే రవిరశ్మి మండలీ వేతి పునర్నారదః పప్రచ్ఛ భగవ న్కోఽస్య విధిరితి తం హోవాచ నాస్య విధిరితి సర్వదా శుచిరశుచిర్వా పఠన్ బ్రహ్మణ స్సలోక తాం సమీపతాం సరూపతాం సాయుజ్యతా మేతి యదాఽస్య షోడశీకస్య సార్ధత్రికోటి ర్జపతి[2]

తా - నారదమహముని ఆ నామ మెయ్యది? బ్రహ్మ హరే రామ హరే రామ రామ రామ హరే హరే, హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే" ఇట్టి శ్రీహరి నామ మంత్రము ఈ పదునారు పదము (నామము)ల వలన కలిలోని పాపములన్నియు నశించుచున్నవి ఇంతకు మించిన మరియొక యుపాయములేదు ఈ విషయము సకల వేదములయందును కనిపించుచున్నది ఈ రీతిగా 16 కళలచే కప్పబడిన జీవునియొక్క ఆవరణములు నశించుచున్నది అప్పుడు మేఘములు తొలగినప్పుడు సూర్యబింబము కనిపించు రీతిగా పరబ్రహ్మము ప్రకాశించును మరల నారదుడు ప్రశ్నించెను నారద - భగవంతా దీనికి విధియేమి? బ్రహ్మ - దీనికేనిటమైన విధినియమములేదు సర్వదా శుచిగా గాని, అశుచిగా గాని ఈ మంత్రమును జపించినవారు పరబ్రహ్మము యొక్క సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్య ముక్తులను పొందుచున్నారు 16 నామములుగల యీ మంత్రమును 3 2 కోట్లు జపించువారు సర్వ పాపములనుండి విముక్తిని పొందుచున్నారు

మం శ్లో॥ తదా బ్రహ్మహత్యాం తరతి తరతి వీరహత్యాం స్వర్ణస్తేయాత్పూతో భవతి వృషలీగ మనాత్పూతో భవతి పితృ దేవ మనుష్యాణా మపకారాత్పూతో భవతి సర్వధర్మ పరిత్యాగ పాపా త్సద్య శ్శుచితా మాప్నుయాత్ సద్యోముచ్యతే సద్యోముచ్యత ఇత్యుపనిషత్. [3] (కలిసంతారణోపనిషత్సమాప్తా)

తా. (ఈ 16 నామములుగల హరేరామ మంత్రమును జపించినవాడు) బ్రహ్మహత్యా పాపమునుండి తరించుచున్నాడు వీరహత్యా పాపమునుండి తరించుచున్నాడు బంగారము దొంగిలించిన పాపమునుండి ముక్తుడై పవిత్రుడగుచున్నాడు, పరకాంతాగమనమువలన కలిగిన పాపమునుండి ముక్తుడగుచున్నాడు పితృ దేవ మనుష్యుల కపకారముచేసిన పాతకమునుండి పవిత్రుడగుచున్నాడు సర్వధర్మములను త్యజించినందున వచ్చిన పాపమునుండి వెంటనే పవిత్రుడగుచున్నాడు సద్యోముక్తిని పొందుచున్నాడని ఉపనిషత్తు ప్రకటించుచున్నది (కలిసంతారణోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజీ 1064 చూడుము.) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో నీ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని — గట్టి సత్యనారాయణగుప్త)

జాబాల్యుపనిషత్ - 104

(సామ వేదాంతర్గతము) (సామ వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1065 చూడుము)

శ్లో॥ జాబాల్యుపనిషద్వేద్య పరతత్త్వ స్వరూపకమ్।
పారమైశ్వర్య విభవం రామచంద్రపదం భజే

తా:- జాబాల్యుపనిషత్తు వలన తెలియబడునదియు, పరతత్త్వ స్వరూపమైనదియు, పరమార్థ వైభవముగా నున్న దియనగు శ్రీ రామచంద్ర పదమును భజించెదను.

మం.శ్లో॥ ఓమ్. అథ హైనం భగవంతం జాబాలిం పైప్పలాదిః ప్రచ్ఛ, భగవన్మే బ్రూహి పరమ తత్త్వరహస్యమ్, కిం తత్త్వం కో జీవః కః పశుః క ఈశానః, కో మోక్షోపాయ ఇతి స తం హోవాచ[1]

తా:- పైప్పలాది మహర్షి భగవత్ స్వరూపుండగు జాబాలి మహర్షిని దర్శించి ఇట్లు చెప్పెను. పైప్పలాది:- భగవంతా! పరమతత్త్వ రహస్యమును నాకు బోధించుము. తత్త్వమనగా నెయ్యది? జీవుడనగా నెవడు? పశువు అనగా నేది? ఈశానుడనగా నెవడు? మోక్షమునకు ఉపాయ మెయ్యది? అని ప్రశ్నించెను.

మం.శ్లో॥ సాధు పృష్టం సర్వం నివేదయామి, యదా జ్ఞాతమితి, పున స్స తమువాచ, కుతః త్వయా జ్ఞాత మితి పున స్స తమువాచ, షడాననా దితి పున స్సత మువాచ, తేనాథ కుతో జ్ఞాత మితి పున స్సత మువాచ, తే నేశానా దితి, పున స్స తమువాచ, కథం తస్మా త్తేన జ్ఞాత మితి, పున స్సత మువాచ, తదుపాసనాదితి, పున స్సత మువాచ, భగవన్ కృపయా మే రహస్యం సర్వం నివేదయేతి స తేన పృష్ట స్సర్వం నివేదయామాస తత్త్వమ్, పశుపతి రహంకారావిష్ట స్సంసారీ జీవ స్స ఏవ పశుః, సర్వజ్ఞ పంచకృత్య సంపన్న స్సర్వేశ్వర ఈశః పశుపతిః, కే పశవ ఇతి పునస్స తమువాచ, జీవాః పశవ ఉక్తాః తత్పతిత్వా త్పశుపతి స్స పున స్తం హోవాచ, కథం జీవాః పశవ ఇతి కథం తత్పతిరితి స త మువాచ[2]

తా:- జాబాలి: మంచి ప్రశ్నను అడిగితివి. నేను ఏ విధముగా తెలిసికొంటినో ఆ విధముగా చెప్పెదను. పైప్పలాది:- నీవు ఎవరినుండి తెలిసికొంటివి? (అని అడిగెను) జాబాలి:- శ్రీ సుబ్రహ్మణ్య స్వామినుండి తెలిసికొంటిని. (అని మరల చెప్పెను) పైప్పలాది:- శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఎవరి నుండి తెలిసికొనెను? జాబాలి: అతడు ఈశానుని దగ్గర తెలిసికొనెను. పైప్పలాది, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఈశానునినుండి యే విధముగా తెలిసికొనెను? జాబాలి:- ఈశ్వరోపాసనమువలన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి తెలిసికొనెను. పైప్పలాది:- భగవంతా! ఆ విశేషములనన్నియు దయతో నాకు బోధించుము! జాబాలి:- నీవు కోరిన అన్ని తత్త్వములను బోధించెదను. పశుపతియైన ఈశ్వరుడు అహంకారముతో వ్యాపించియున్నప్పుడు సంసార సహితుడై జీవుడగుచున్నాడు. అట్టి జీవుడే పశువు. సర్వజ్ఞుడును, సృష్టి స్థితి సంహారము తిరోభావము అనుగ్రహము అను పంచకార్య సహితుడును, సర్వేశ్వరుడును అగు ఈశ్వరుడే పశుపతి. జీవులందరు పశువులు. జీవులకు యజమాని (పతి) కావున ఆ ఈశ్వరుడు పశుపతి. పైప్పలాది:- జీవులు

పశువులుగా ఎట్లయిరి? జవులకు ఈశ్వరుడు పతి ఎట్లయ్యెను? ఆ పైప్పలాది మహర్షిని గురించి జాబాలి మహర్షి చెప్పుచున్నాడు

మం శ్లో॥ యథాతృణాశినో వివేకహీనాః పర ప్రేష్యాః కృష్యాదికర్మసు నియుక్తా స్సకలదుఃఖ సహాః స్వస్వామిబధ్యమానా గవాదయః పశవః యథా తత్స్వామిన ఇవ సర్వజ్ఞ ఈశః పశుపతిః తద్జ్ఞానం కేనోపాయేన జాయతే పున స్సతమువాచ విభూతిధారణాదేవ, తత్ప్రకారః కథమితి కుత్ర కుత్ర ధార్యమ్, పున స్స తమువాచ, సద్యోజాతాది పంచ బ్రహ్మమంత్రై ర్భస్మ సంగృహ్యాగ్ని రితి భస్మేత్యనేనాభిమంత్ర్యమానస్తోకఇతిసముద్ధృత్య జలేన సంసృజ్య త్ర్యాయుషమితి శిరోలలాట వక్షఃస్కంధేష్వితి తిసృభిః త్ర్యాయుషై స్త్ర్యంబకైః త్రిస్రో రేఖాః ప్రకుర్వీత వ్రత మేత చ్ఛాంభవం సర్వేషు వేదేషు వేదవాదిభి రుక్తం భవతి తత్సమాచరే న్ముముక్షు రన పునర్భవాయ[౨]

తా - పశువులు గడ్డితినుచు వివేకహీనులై పరుల ప్రేరణతో కృష్యాది కర్మలనుచేయుచు సకలదుఃఖము లను భరించుకొనుచు యజమాని చెప్పుచేతలలో జీవించుచున్నవి అట్లే ఈ జీవులు గూడ దుఃఖముల ననుభవించు చున్నారు పశువులకు యజమానివలె జీవపశువులకు సర్వజ్ఞుడగు పశుపతి (ఈశ్వరుడు) యజమాని పైప్పలాది - ఈ విధమగు జ్ఞానము ఎట్లు కలుగును? జాబాలి - భస్మ (విభూతి) ధారణవలన కలుగును పైప్పలాది - విభూతిని ఏ యే ప్రదేశములయందు ధరింపవలెను? జాబాలి - సద్యోజాతాది పంచబ్రహ్మ మంత్రములతో భస్మమును తీసికొని అగ్నిరితి భస్మ అను మంత్రముతో అభిమంత్రించి "మానస్తోకేతనయే అను మంత్రముతో నీటిలో కలిసి శిరస్సు లలాటము వక్షము మూపులు వీనియందు త్ర్యాయుషం జమదగ్నే త్ర్యంబకం యజామహే అను మంత్రముతో అడ్డముగా 3 రేఖలు పెట్టుకొనవలెను దీనిని శాంభవ (శైవ) వ్రతమందురు వేదవాదులందరు ఈ రీతిగనే వేదములలో తెలిపి యున్నారు ఈ వ్రతమును శ్రద్ధగా అనుష్ఠానము చేయునతడు పునర్జన్మమునందడు

మం శ్లో॥ అథ సనత్కుమారః ప్రమాణం పృచ్ఛతి త్రిపుంద్రధారణస్య త్రిధా రేఖా ఆలలాటాదా చక్షుషో రా భ్రువో ర్మధ్యతశ్చ, యాఽస్య ప్రథమా రేఖా సా గార్హపత్యో శ్చాకారో రజో భూర్లోకః స్వాత్మా క్రియా శక్తి ఋగ్వేదః ప్రాతస్సవనం ప్రజాపతిర్దేవో దేవతేతి యాఽస్య ద్వితీయా రేఖా సా దక్షిణాగ్ని రుకార స్సత్వ మంతరిక్ష మంతరాత్మా చేచ్ఛాశక్తి ర్యజు ర్వేదో మాధ్యందినం సవనం విష్ణు ర్దేవో దేవతేతి యాఽస్య తృతీయా రేఖా సా ఆహవ నీయో మకార స్తమో ద్యౌ ర్లోకః పరమాత్మా జ్ఞానశక్తి స్సామవేదః తృతీయ సవనం మహాదేవో దేవతేతి త్రిపుంద్రం భస్మనా కరోతియో విద్వాన్ బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో

యతి ర్వా స మహాపాత కోపపాతకేభ్యః పూతో భవతి స సర్వా న్వేదా నధీతో భవతి స సర్వాం దేవాన్ ధ్యాతో భవతి స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి, సకలరుద్రమంత్రజాపీ భవతి న స పునరావర్తతే న స పునరావర్తత ఇతి ఓం సత్యమిత్యుపనిషత్ [4]

(జాబాల్యుపనిష త్సమాప్తా)

తా - ఈ విభూతిని ధరించుటకు శ్రీ సనత్కుమారులు ప్రమాణముగా చెప్పినారు త్రిపుండ్రధారణయొక్క 3 రేఖలను లలాటమునుండి కనుబొమల మధ్యవరకు ఉండవలెను ఈ రేఖలలో మొదటిరేఖ గార్హపత్యాగ్ని అకారము రజోగుణము భూలోకము స్వాత్మ క్రియాశక్తి ఋగ్వేదము ప్రాతస్సవనము బ్రహ్మ అధిదేవత - రెండవరేఖ దక్షిణాగ్ని ఉకారము సత్వగుణము ఆకాశము భువర్లోకము అంతరాత్మ ఇచ్ఛాశక్తి యజుర్వేదము మధ్యాహ్న సవనము విష్ణుమూర్తి అధిదేవత - మూడవరేఖ ఆహవనీయాగ్ని మకారము తమోగుణము స్వర్గలోకము పరమాత్మ జ్ఞానశక్తి సామవేదము సాయం సవనము మహాదేవుడు అధిదేవత - ఈ రీతిగా త్రిపుండ్రమును తెలిసికొనిన విద్వాంసుడు బ్రహ్మచారి గృహస్థుడు వానప్రస్థుడు సన్యాసి వీరలలో నెవరైనను భస్మధారణ చేసికొనినచో మహాపాతకములనుండియు ఉపపాతకములనుండియు విముక్తిని పొందగలరు త్రిపుండ్రధారణ చేసికొను నతడు వేదాధ్యయనము చేసినవాడగును సర్వదేవతలను ధ్యానించినవాడగును సర్వతీర్థములలోను స్నానము చేసినవాడగును అన్ని రుద్రమంత్రములను జపించినవాడగును అతడు తిరిగి జన్మించుటలేదు అతడు తిరిగి జన్మదుఃఖము ననుభవించుటలేదు (జాబాల్యుపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 1865 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని — గట్టి సత్యనారాయణగుప్త)

సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్ - 105

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతి పాఠము / మంత్రము పేజీ 1063 చూడుము)

శ్లో॥ సౌభాగ్య కైవల్యలక్ష్మీ విద్యావేద్యసుఖాకృతి
త్రిపా న్నారాయణానంద రామచంద్రపదం భజే॥

తా - సౌభాగ్య కైవల్యలక్ష్మీవిద్యచే వేద్యమైన సుఖాకృతికల త్రిపాత్తగు నారాయణానంద రామచంద్ర పదమును భజింతును

మం.శ్లో॥ అథ భగవంతం దేవా ఊచుః - హే భగవన్నః కథయ [1]

తా. భగవంతుని దేవతలడిగిరి - హే భగవన్ మాకు సౌభాగ్యలక్ష్మీ విద్యను చెప్పుము అని

మం శ్లో॥ సౌభాగ్యలక్ష్మీవిద్యాం తథే త్యవోచత్, భగవా నాదినారాయణః సర్వే దేవా యూయం సావధాన మనసో భూత్వా శృణుత తురీయరూపాం తురీయాతీతాం సర్వోత్కటాం సర్వమంత్రాసనగతాం పీఠోపపీఠదేవతా పరివృతాం చతుర్భుజాం శ్రియం హిరణ్యవర్ణామితి పంచదశభిః ధ్యాయథ అథ పంచదశఋగాత్మకస్య శ్రీసూక్తస్యానందకర్దమచిక్లీతేందిరాసుతా ఋషయః, శ్రీం త్యాద్యా ఋచః చతుర్దశానా మృచామానందాద్యృషయః హిరణ్యవర్ణామిత్యాద్యృక్త్రయస్యానుష్టుప్ఛందః, కాంసోస్మీ త్యస్య బృహతీ ఛందః తదన్యయోర్ద్వయోః త్రిష్టుప్ఛందః అనుష్టుప్పునరష్టకస్య శేషస్య ప్రస్తారపంక్తిః శ్రీరగ్నిర్దేవతా, హిరణ్యవర్ణామితి బీజమ్, కాం సోస్మీతి శక్తిః హిరణ్మయీ చంద్రా రజతస్రజా హిరణ్యస్రజా హిరణ్యా హిరణ్యవర్ణేతి ప్రణవాదినమోంతైః చతుర్థ్యంతైరంగన్యాసః అథ వక్త్రత్రయైరంగన్యాసః, మస్తలోచన శ్రుతి ఘ్రాణ వదన కంఠ బాహుద్వయ హృదయ నాభి గుహ్య పాయూరుజానుజంఘేషు శ్రీసూక్తైరేవ క్రమశో న్యసేత్ [2]

తా. అట్లే అని భగవంతుడగు ఆదినారాయణుడు చెప్పెను ఓ దేవతలారా మీరందరును సావధాన మనస్కులై వినుడు తురీయరూప తురీయాతీత సర్వోత్కట సర్వమంత్రాసనగత పీఠ ఉపపీఠ దేవతాపరివృత చతుర్భుజయగు లక్ష్మిని (శ్రీని) హిరణ్యవర్ణామను పదేను (15) ఋక్కులతోను ధ్యానింపుడు పంచదశ ఋగాత్మకమగు శ్రీసూక్తమునకు ఆనంద కర్దమ చిక్లీత ఇందిరాసుతులు ఋషులు శ్రీరిత్యాదులు ఋక్కులు పదునాలుగు ఋక్కులకు ఆనందాదులు ఋషులు హిరణ్యవర్ణామిత్యాది ఋక్త్రయమునకు అనుష్టుపు ఛందస్సు కాంసోస్మిత అన్నది బృహతీ ఛందస్సు తరువాతి రెంటికి త్రిష్టుపు ఛందము తర్వాతి ఎనిమిదిటికి అనుష్టుపు ఛందము మిగిలినదానికి ప్రస్తారపంక్తి శ్రీ అగ్నిదేవత హిరణ్యవర్ణాం అని బీజము కాంసోస్మితి శక్తి హిరణ్మయీ చంద్రా రజత స్రజా హిరణ్య స్రజాహిరణ్యా హిరణ్య వర్ణేతి మంత్రములను ప్రణవాది నమోంతములు చతుర్థ్యంతములచే అంగన్యాసము వక్త్రత్రయములచే అంగన్యాసము మస్త లోచన శ్రుతి ఘ్రాణ వదన కంఠ బాహుద్వయ హృదయ నాభి గుహ్య పాయు ఊరు జాను జంఘలందు శ్రీసూక్తమంత్రములచేతనే క్రమముగా న్యాసము చేయవలెను

మం శ్లో॥ అమలకమల సంస్థా తద్రజః పుంజవర్ణా కరకమలధృతేష్టా భీతి యుగ్మాంబుజాచ మణిమకుటవిచిత్రాలంకృతా కల్పజాలైః సకలభువన మాతా సంతతం శ్రీ శ్రియై నః, తత్పీఠకర్ణికాయాంస సాధ్యం శ్రీ బీజమ్, వస్వాదిత్య కలా పద్మేషు శ్రీసూక్తగతార్ధార్ధరా

తద్బహిర్వ్యాః శుచితిరి మాతృకయా చ శ్రియమ్ యంత్రాంగదశకంచ విలిఖ్య శ్రియమావాహయేత్ అంగైః ప్రథమా ప్రతిః, పద్మాదిభిఃద్వితీయా, లోకేశైః తృతీయా తదాయుధై స్తురీయా ప్రతిర్భవతి శ్రీసూక్తైరావాహనాది షోడశసహస్రజపః, సౌభాగ్యరమైకాక్షర్యా భృగు నృచద్గాయత్రీ శ్రియో ఋష్యాదయః శమితి బీజశక్తీ శ్రామిత్యాది షడంగమ్ భూయాద్భూయో ద్విపద్మాభయ వరదకరా తప్తకార్తస్వరాభా శుభ్రాభ్రాభేభ యుగ్మద్వయ కరధృత కుంభాద్భి రాసిచ్యమానా, రత్నౌఘా బద్ధమౌళి ర్విమలతర దుకూలా ర్తవా లేపనాఢ్యా పద్మాక్షీ పద్మనాభోరసి కృతవసతి పద్మగా శ్రీ శ్శ్రియై నః, తత్పీఠమ్ అష్టపత్రం వృత్తత్రయం ద్వాదశరాశిఖండం చతురశ్రం రమాపీఠం భవతి, కర్ణికాయాం సహాధ్యం శ్రీబీజమ్ విభూతిరున్నతి కాంతిః సృష్టిః కీర్తిస్సన్నతి ర్వ్యుష్టిః పుష్టి రుత్కృష్టి ఋద్ధిః [౩]

తా - స్వచ్ఛమైన కమలమున ఉన్నది కమల పరాగపుంజమువంటి వర్ణము కల కరకమలములచే ధరింపబడిన ఇష్ట అభయయుగ్మ పద్మములు కలది మణిమకుట విచిత్రాలంకృత ఆకల్పజాలములచే అలంకృతమైన సకలభువన మాత లక్ష్మి మాకెల్లప్పుడును సంపదకగు గాక ఆ పీఠముయొక్క కర్ణికయందు ససాధ్యమైన శ్రీ బీజమును వసు ఆదిత్య కళాపద్మములందు శ్రీసూక్తగతములైన అర్ధర్చలు దానివెలుపల యజుచి అని మాతృకతో శ్రీని యంత్రాంగ దశకమును వ్రాసి శ్రీని ఆవాహన చేయవలెను మొదటి ప్రతి అంగములచేతను పద్మాదులచే రెండవది లోకేశులచే మూడవది దిక్పాలాయుధములచే నాల్గవ ప్రతియు అగును శ్రీసూక్తములచే ఆవాహనాది షోడశ సహస్ర జపము సౌభాగ్యరమైకాక్షరికి భృగువు ఋషి నృచద్గాయత్రి చందస్సు శ్రీ దేవత శం అని బీజశక్తి శ్రామిత్యాది షడంగన్యాసము రెండుపద్మములు అభయహస్తము వరదహస్తముకలది మేలిమిబంగారుకలది తెల్లని రెండుయేనుగుల తొండములచే ధరింపబడిన కుండలతో అభిషేకము చేయబడునది రత్నములచే కట్టబడిన కిరీటముకలది స్వచ్ఛమైన వస్త్రము కలది ఋతు అనుకూలమైన లేపనము కలదియగు పద్మాక్షి విష్ణుని వక్షస్థలమున నివాసముకల పద్మగ యగు లక్ష్మి మాకు సంపదకై మాటిమాటికి అగు గాక ఆమె పీఠము - అష్ట దళము వృత్తత్రయము ద్వాదశరాశిఖండము చతురస్రము రమా పీఠమగును కర్ణికయందు ససాధ్యమైన శ్రీ బీజము విభూతి ఉన్నతి కాంతి సృష్టి కీర్తి స్థితి నతి పుష్టి ఉత్కృష్టి ఋద్ధి (పీటన్నిందివి)

మం శ్లో॥ ఋద్ధి రితి ప్రణవాది నమోంతై శ్చతుర్థ్యంతై ర్నవశక్తిం యజేత్, అంగైః ప్రథమా ప్రతిః వాసుదేవాది ద్వితీయా బాలక్యాది తృతీయా ఇంద్రాదిభి శ్చతుర్థీ భవతి ద్వాదశ లక్షజపః శ్రీర్లక్ష్మీ ర్వరదా విష్ణుపత్నీ వసుప్రదా హిరణ్యరూపా స్వర్ణమాలినీ రజతస్రజా స్వర్ణప్రభా స్వర్ణప్రాకార పద్మవాసినీ పద్మహస్తా పద్మప్రియా ముక్తాలంకారా చంద్రా సూర్యా బిల్వప్రియా ఈశ్వరీ భుక్తి ర్ముక్తి ర్విభూతి ర్‌ఋద్ధి స్సమృద్ధిః కృష్టిః పుష్టి ర్ధనదా

ధనేశ్వరీ శ్రద్ధా భోగినీ భోగదా సావిత్రీ ధాత్రీ విధాత్రీ త్యాది ప్రణవాది నమోఽన్తా శ్చతుర్థ్యంతా మంత్రాః ఏకాక్షరపదంగాది పీఠమ్ లక్షజపః, దశాంశం తర్పణమ్ శతాంశం హవనమ్ సహస్రాంశం ద్విజతృప్తిః నిష్కామానామేవ శ్రీవిద్యాసిద్ధిః, న కదాపి సకామానామితి [4]

తా. - పైన తెలిపిన వాటిని ప్రణవాది నమోంతములచే చతుర్థ్యంతములచే ఓం విభూత్యైనమ - ఇట్లు నవ శక్తిని యజించవలెను అంగములచే ప్రథమప్రతి వాసుదేవాది ద్వితీయ తృతీయ ప్రతిరాంక్యాది ఇంద్రాదులచే వాల్గవది ద్వాదశలక్ష జపము శ్రీ లక్ష్మి వరద విష్ణుపత్ని వసుప్రద హిరణ్యరూప స్వర్ణమాలిని రజతస్రజ స్వర్ణ ప్రభ స్వర్ణప్రాకార పద్మవాసినీ పద్మహస్త పద్మప్రియ ముక్తాలంకార చంద్ర సూర్య బిల్వప్రియ ఈశ్వరి భుక్తి ముక్తి విభూతి ఋద్ధి సమృద్ధి కృష్టి పుష్టి ధనద ధనేశ్వరి శ్రద్ధ భోగిని భోగద సావిత్రి ధాత్రి విధాత్రి - ఇవి ప్రణవాది నమోంతములు చతుర్థ్యంతములు మంత్రములు ఏకాక్షరపదంగాది పీఠము లక్ష జపము దశాంశము తర్పణము శతాంశము హోమము సహస్రాంశము ద్విజభోజనము నిష్కాములకే శ్రీవిద్యాసిద్ధి సకాములకెన్నటికి సిద్ధి లభించదు

మం శ్లో॥ అథ హైనం దేవా ఊచు స్తురీయయా మాయయా నిర్దిష్టం తత్త్వం బ్రూహీతి తథేతి సహోవాచ యోగేన యోగో జ్ఞాతవ్యో యోగో యోగాత్ ప్రవర్ధతే యో ప్రమత్తస్తు యోగేన స యోగీ రమతే చిరమ్, సమాపయ్య నిద్రాం సుజీర్ణేఽల్పభోజీ శ్రమత్యాజ్యబాధే వివిక్తే ప్రదేశే సదాఽఽసీత నిస్తృష్ణ ఏష ప్రయత్నోఽథవా ప్రాణరోధో నిజాభ్యాస మార్గాత్ వక్త్రేణాపూర్య వాయుం హుతవహనిల యేఽపానమాకృష్య ధృత్వా, స్వాంగుష్ఠాద్యంగులీభి ర్వరకరతలయో ష్షడ్భిరేవం నిరుధ్య, శ్రోత్రే నేత్రే చ నాసాపుట యుగళ మథోఽనేన మార్గేణ సమ్య క్పశ్యంతి ప్రత్యయాంసం ప్రణవబహువిధధ్యాన సంలీన చిత్తాః॥ శ్రవణముఖ నయన నాసా నిరోధనేనైవ కర్తవ్యమ్ శుద్ధసుషుమ్నా సరణౌ స్ఫుటమమలం శ్రూయతే నాదః విచిత్ర ఘోషసంయుక్తాఽనాహతే శ్రూయతే ధ్వనిః దివ్యదేహశ్చ తేజస్వీ దివ్యగంధోఽప్య రోగవాన్ సంపూర్ణహృదయ శ్శూన్యే త్వారంభే యోగవాన్ భవేత్, ద్వితీయాం విఘటీ కృత్య వాయుర్భవతి మధ్యగః, దృఢాసనో భవే ద్యోగీ పద్మాద్యాసనసంస్థితః, విష్ణుగ్రంథే స్తతో భేదా త్పరమానంద సంభవః అతిశూన్యే విమర్దశ్చ భేరీశబ్ద స్తతో భవేత్ తృతీయాం యత్నతో భిత్వా నినాదో మర్దళధ్వనిః, మహాశూన్యం తతో యాతి సర్వసిద్ధి సమాశ్రయమ్ [౫]

తా:-అంతట దేవతలు అడిగిరి-తురీయ మాయచే నిర్దిష్టమైన తత్త్వమును చెప్పుము-అని. అతడట్లే అన్నాడు. యోగముచే యోగము తెలియదగినది, యోగమువలన యోగము వృద్ధిపొందును. ఎవడు యోగమున అప్రమత్తుడై యుండునో, ఆయోగి చిరకాలము క్రీడించును. నిద్రను సమాప్తిచేసి, అల్పభోజియై, శ్రమబాధ లేనివాడై, రహస్య, ప్రదేశమున తృష్ణలేనివాడై ఎల్లప్పుడును కూర్చుండవలెను. ఈ ప్రయత్నము లేదా ప్రాణాయామము విణాఖ్యాప మార్గమున చేయవలెను. నోటితో వాయువును పూరించి, అగ్నినిలయమున అపానము నాకర్షించి, ధరించి, తన అంగుష్ఠాది అంగుళులచే కరతలములందును ఆరింటిచేతను నిరోధించి, శ్రోత్రములను, నేత్రములను, నాసాపుటయుగళమును, ఇదే మార్గమున బాగుగా ప్రణవముయొక్క బహువిధ ధ్యానమునందు లీనమైన చిత్తము కలవాడై చూచెదరు. చెవులు, నోరు, కన్నులు, నాసానిరోధనము చేతనే చేయదగినది. శుద్ధ సుషుమ్నా మార్గమందు స్ఫుటముగా స్వచ్ఛముగా నాదము వినబడును, విచిత్రఘోష సంయుక్తమై అనాహతమునందు ధ్వని వినబడును. దివ్యదేహుడు, తేజస్వి, దివ్యగంధము కలవాడు, రోగములేనివాడు నగును. శూన్యమున సంపూర్ణ హృదయుడు, ఆరంభమున యోగవంతుడగును. రెండవదానిని బ్రద్దలుకొట్టిన వాయువు మధ్యగమగును. పద్మాద్యాసనములందు కూర్చుండి యోగి దృఢాసనుడు కావలెను. తరువాత విష్ణుగ్రంథి భేదనమువలన పరమానందము కల్గును. అతిశూన్యము, విమర్దనము, భేరీశబ్దము కల్గును. మూడవదానిని ప్రయత్నముతో భేదించిన, మర్దళధ్వని కల్గును. మహాశూన్యమును సర్వసిద్ధి ఆశ్రయమైన దానిని పొందును.

మం.శ్లో॥ చిత్తానందం తతో భిత్వా సర్వపీఠగతానిలః, నిష్పత్తౌ వైష్ణవ శ్శబ్దః క్వణతీతి క్వణో భవేత్, ఏకీభూతం తదా చిత్తం సనకాదిమునీడితమ్, అంతేఽనంతం సమారోప్య ఖండే ఖండం సమర్పయన్, భూమానం ప్రకృతిం ధ్యాత్వా కృతకృత్యోఽమృతో భవేత్, యోగేన యోగం సంరోధ్య భావం భావేన చాంజసా, నిర్వికల్పం పరం తత్వం సదా భూత్వా పరం భవేత్, అహం భావం పరిత్యజ్య జగద్భావ మనీదృశమ్, నిర్వికల్పస్థితో విద్వాన్ భూయోనా వ్యనుశోచతి, సలిలే సైంధవం యద్వ త్సామ్యం భవతి యోగతః, తథాఽఽత్మ మనసో రైక్యం సమాధిరభిధీయతే, యదా సంక్షీయతే ప్రాణో మానసంచ ప్రలీయతే, తదా సమరసత్వం యత్ సమాధిరభిధీయతే, యత్సమత్వం తయోరత్ర జీవాత్మపరమాత్మనోః, సమస్తనష్టసంకల్ప స్సమాధి రభిధీయతే, ప్రభాశూన్యం మన శ్శూన్యం బుద్ధిశూన్యం నిరామయమ్, సర్వశూన్యం నిరాభాసం సమాధిరభిధీయతే, స్వయ ముచ్ఛలితే దేహే దేహి నిత్యం సమాధినా, నిశ్చలం తం విజానీయా త్సమాధి రభిధీయతే, యత్ర యత్ర మనో యాతి తత్ర తత్ర పరం పదమ్, తత్రతత్ర పరంబ్రహ్మ సర్వత్ర సమవస్థితమితి[8]

114)

తా - చిత్రానందమును భేదించి సర్వపీఠములందు నున్న వాయువుకలవాడైన పుట్టుకలోనే వైష్ణవశబ్దము కల్గును సనకాది మునిస్తుకుడైనవానితో ఏకముచేసిన చిత్తముతో అంతమున అనంతుపి ఆరోపించి ఖండమున ఖండము వర్పించుచు ప్రకృతిని ధ్యానించి కృతకృత్యుడై అమృతుడు అగును. యోగముచే యోగము నిరోధించి భావమును భావముచే నిరోధించి నిర్వికల్పమైన పరతత్త్వము అయి పరుడగును అహంభావమును వదలి నిరుపమమైన జగద్భావముకల్గి నిర్వికల్ప స్థితుడైన విద్వాంసుడు మరల విచారించడు నీటిలో ఉప్పునీటిలోకరిగి కలిసిపోవునట్లు ఆత్మ మనస్సుల ఐక్యము సమాధి అనబడును ఎప్పుడు ప్రాణము క్షీణించునో మానసమును లీనమగునో అప్పుడు సామరస్యమే సమాధి అనబడును జీవాత్మ పరమాత్మలయొక్క సమత్వముకల్గి సమస్త సంకల్పములు నష్టమైన సమాధి అనబడును ప్రభాశూన్యము మనశ్శూన్యము బుద్ధిశూన్యము నిరామయము సర్వశూన్యము నిరాభాసము సమాధి అనబడును దేహమందు సమాధిచే నిత్యము దేహి స్వయముగా ఉచ్ఛరితుడుకాగా నిశ్చలముగానున్నవాని నెరిగిన సమాధి అనబడును ఎక్కడెక్కడికి మనస్సు వెళ్ళునో అక్కడక్కడ పరమపదమున పరబ్రహ్మ సర్వత్ర ఉన్నాడు

మం శ్లో॥ అథ హైనం దేహ ఉచుర్నవ చక్ర వివేక మనుబ్రూహీతి తథేతి సహోవాచ, ఆధారే బ్రహ్మచక్రం త్రిరావృత్తి భగమండలాకారం తత్ర మూలకన్దే శక్తిః పావకాకారం ధ్యాయే త్తత్రైవ కామరూపపీఠం సర్వకామఫలప్రదం భవతి, ఇత్యాధార చక్రమ్, ద్వితీయం స్వాధిష్ఠాన చక్రం షడ్దళం తన్మధ్యే పశ్చిమాభిముఖం లింగం ప్రవాళాంకుర సదృశం ధ్యాయే త్తత్రైవోడ్యాణపీఠం జగదాకర్షణసిద్ధిదం భవతి తృతీయం నాభిచక్రం పంచావర్తం సర్వకుటిలాకారం తన్మధ్యే కుండలినీం బాలార్కకోటిప్రభామ్ తనుమధ్యాం ధ్యాయేత్, సామర్థ్యశక్తి స్సర్వసిద్ధిప్రదా భవతి, మణిపూరకచక్రం హృదయచక్ర మష్టదళ మధోముఖమ్ తన్మధ్యే జ్యోతిర్మయ లింగాకారం ధ్యాయేత్, సైవ హంసకళా సర్వప్రియా సర్వలోకవశ్యకరీ భవతి కంఠచక్రం చతురంగులం తత్ర వామే ఇడా చంద్రనాడీ దక్షిణే పింగళా సూర్యనాడీ తన్మధ్యే సుషుమ్నాం శ్వేతవర్ణాం ధ్యాయేత్ [7]

తా - తరువాత దేవతలడిగిరి-నవచక్రవివేకమును చెప్పుమని అట్లే అని అతడు (శ్రీమన్నారాయణుడు) చెప్పెను బ్రహ్మచక్రము త్రిరావృత్తిభగమండలాకారము అక్కడ మూలకందమున శక్తి పావకాకారమును ధ్యానించవలెను అక్కడనే కామరూపపీఠము సర్వకామఫలప్రదమగును ఇది ఆధారచక్రము రెండవది స్వాధిష్ఠానచక్రము షడ్దళము దానిమధ్యన పశ్చిమాభిముఖమైన లింగమును ప్రవాళాంకుర సదృశమును ధ్యానించవలెను అక్కడనే ఉడ్యాణపీఠము జగదాకర్షణసిద్ధిదమున్నది మూడవది నాభిచక్రము పంచావర్తము సర్వకుటిలాకారము దానిమధ్యన బాలార్కకోటి ప్రభకలది తనుమధ్యయగు కుండలినిని ధ్యానించవలెను సామర్థ్యశక్తి సర్వసిద్ధిప్రదయగును. మణిపూరక చక్రము హృదయచక్రము, అష్టదళము అధోముఖము దానిమధ్యన జ్యోతిర్మయ లింగాకారమును ధ్యానించవలెను. అదే హంసకల సర్వప్రియ సర్వలోకవశ్యకరియగును కంఠచక్రము చతురంగుళము అక్కడ ఎడమవైపున ఇడ చంద్రనాడి కుడివైపున పింగళ సూర్యనాడి ఉన్నది వాటిమధ్యలో శ్వేతవర్ణయగు సుషుమ్నను ధ్యానించవలెను (షట్చక్రముల వివరములలో భేదములు కనిపించు చున్నవి ఋషులు వారి అనుభూతుల ప్రకారము తెలిపియున్నారు దళముల సంఖ్యవిషయములో వారి వారి సాంప్రదాయను ప్రకారము విశ్వసించవలెను)

మం శ్లో॥ య ఏవం వేదానాహతసిద్ధిదా భవతి, తాలుచక్రం తత్రామృతధారా ప్రవాహః ఘంటికా లింగం మూలచక్రరంధ్రే రాజదంతావలంబినీ వివరం దశమద్వారం తత్ర శూన్యం ధ్యాయేచ్చిత్తలయం భవతి, సప్తమం భ్రూచక్ర మంగుష్ఠమాత్రం తత్ర జ్ఞాననేత్రం దీపశిఖాకారం ధ్యాయేత్, తదేవ కపాలకందం వాక్సిద్ధిదం భవతి ఆజ్ఞాచక్రమష్టమమ్, బ్రహ్మరంధ్రం నిర్వాణచక్రం; తత్ర సూచికాగృహేతరం ధూమ్రశిఖాకారం ధ్యాయేత్, తత్ర జాలంధరపీఠం మోక్షప్రదం భవతి, ఇతి పరబ్రహ్మచక్రమ్ నవమమాకాశచక్రం తత్ర షోడశదళపద్మ మూర్ధ్వముఖమ్ తన్మధ్యకర్ణికా త్రికూటాకారం తన్మధ్యే ఊర్ధ్వశక్తికాం పశ్యన్ ధ్యాయేత్తత్రైవ పూర్ణగిరిపీఠం సర్వేచ్ఛాసిద్ధి సాధనం భవతి సౌభాగ్యలక్ష్మ్యుపనిషదం నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి స వాయుపూతో భవతి స సకలధన ధాన్య సత్పుత్ర కళత్ర హయ భూ గజ పశు మహిషీ దాసీదాస యోగ జ్ఞానవాన్ భవతి, న స పునరావర్తతే న స పునరావర్తత ఇత్యుపనిషత్ [8] (సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్సమాప్తా)

తా. దీనినెరిగిన అనాహతసిద్ధిదయగును తాలుచక్రము అక్కడ అమృతధారాప్రవాహము ఘంటికా లింగము మూలచక్రరంధ్రము రాజదంతావలంబిని వివరము దశమద్వారము అక్కడశూన్యము ధ్యానించవలెను చిత్తలయమగును ఏడవది భ్రూచక్రము అంగుష్ఠమాత్రము అక్కడ జ్ఞాననేత్రము దీపశిఖాకారమును ధ్యానించవలెను అదే కపాలకందము వాక్సిద్ధి నిచ్చును ఆజ్ఞాచక్రము అష్టమము బ్రహ్మరంధ్రము నిర్వాణచక్రము అక్కడ సూచికా గృహేతరము ధూమ్రశిఖాకారమును ధ్యానించవలెను అక్కడ జాలంధరపీఠము మోక్షప్రదమగును ఇది పరబ్రహ్మ చక్రము తొమ్మిదవది ఆకాశచక్రము అది షోడశదళ పద్మము ఊర్ధ్వముఖము దీనిమధ్య కర్ణిక త్రికూటాకారము దాని మధ్య ఊర్ధ్వశక్తికను చూచుచు ధ్యానించవలెను అక్కడనే పూర్ణగిరిపీఠము సర్వేచ్ఛాసిద్ధి సాధనమగును సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తును నిత్యము నెవడు పఠించునో అతడు అగ్నిపూతుడు వాయుపూతుడు అగును అతడు సకల ధన ధాన్య సత్పుత్ర కళత్ర హయ భూ గజ పశు మహిషీ దాసీ దాస యోగజ్ఞానవంతుడగును అతడిక జన్మానికి తిరిగిరాడు ఇది ఉపనిషత్ (సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్ సమాప్తము) (ఋగ్వేద శాంతి పాఠము పేజీ 1068 చూడుము.) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టర్ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు)

(సహస్రారముతో కలిపిన 7 చక్రములగును చక్రమునే కమలము అని గూడ చెప్పుదురు ఉపాసకులు ఏ చక్రము నుండియైన ధ్యానముచేసి సిద్ధిని పొందవచ్చును మహర్షులు చెప్పిన సాంప్రదాయములలో ఏదో ఒక సంప్రదాయమును అనుసరించవలెను సాధనలలో భిన్నత్వము గోచరించినా సిద్ధిలో ఒక్కటే)

సరస్వతీరహస్యోపనిషత్ - 106

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1063 చూడుము)

శ్లో॥ ప్రతియోగి వినిర్ముక్త బ్రహ్మవిద్యైకగోచరమ్
అఖండనిర్వికల్పాత్త రామచంద్రపదం భజే॥

తా. - ప్రతియోగి వినిర్ముక్తమైన బ్రహ్మవిద్యలో ముఖ్యము గోచరమగు, అఖండ నిర్వికల్పాత్తమైన శ్రీరామచంద్ర పదమును భజింతును

మం శ్లో॥ ఓం ఋషయో హవై భగవంతమాశ్వలాయనం సంపూజ్య పప్రచ్ఛుః కేనోపాయేన తత్ జ్ఞానం తత్పదార్థా వ భాసకమ్ యదుపాసన యా తత్త్వం జానాసి భగవ న్వద[1]

తా. - మహర్షులు భగవంతుడగు ఆశ్వలాయనుని పూజించి ప్రశ్నించిరి దేని నుపాసించుటచే తత్త్వము నెరిగితివో హే భగవాన్ ఆపదార్థావభాసకమైన జ్ఞాన మే ఉపాయమున లభ్యమగునో చెప్పుము - అని

మం శ్లో॥ సరస్వతీ దశ శ్లోక్యా స ఋచా బీజమిశ్రయా, స్తుత్వా జప్త్వా వరాం సిద్ధి మలభం మునిపుంగవాః ఋషయ ఊచుః - కథం సారస్వతప్రాప్తిః కేన ధ్యానేన సువ్రత, మహా సరస్వతీ యేన తుష్టా భగవతీ వద, సహోవాచాశ్వలాయనః, అస్యశ్రీ సరస్వతీ దశ శ్లోకీ మహామంత్రస్యా అహ మాశ్వలాయనఋషిః, అనుష్టు ప్ఛందః, శ్రీవాగీశ్వరీ దేవతా యద్వా గితి బీజమ్ దేవీం వాచమితి శక్తిః, ప్రణో దేవీతి కీలకమ్, వినియోగ స్తత్ ప్రీత్యర్థే, శ్రద్ధా మేధా ప్రజ్ఞా ధారణా వాగ్దేవతా మహా సరస్వతీ త్యేతై రంగన్యాసః నీహార హార ఘనసార సుధాకరాభాం కల్యాణదాం కనక చంపక దామ భూషామ్, ఉత్తుంగ పీనకుచ కుంభమనోహరాంగీం వాణీం నమామి మనసా వచసాం విభూత్యై. ఓం ప్రణోదేవీ త్యస్య మంత్రస్య, భరద్వాజ ఋషిః, గాయత్రీ ఛందః, శ్రీ సరస్వతీ దేవతా ప్రణవేన బీజశక్తి కీలకమ్, ఇష్టార్థే వినియోగః, మంత్రేణ న్యాసః యా వేదాం తార్థ తత్త్వైకస్వరూపా పరమార్థతః, నామరూపాత్మనా వ్యక్తా సా మాం పాతు సరస్వతీ. ఓం ప్రణో దేవీ సరస్వతీ వాజేభి ర్వాజినీవతీ, ధీనా మవిత్ర్యవతు [2]

తా:- సరస్వతీ దశశ్లోకిచే బీజమిశ్రమైన ఋక్కుతో కూడినదానిచే స్తుతించి, జపించి, పరమైన సిద్ధిని పొందితినయ్యా మునిపుంగవులారా! అన్నారు. ఋషులు అడిగినారు - సారస్వతప్రాప్తి యెట్లు? ఏ ధ్యానముచే కల్గును భగవతియగు మహాసరస్వతి దేనిచే తుష్టిపొందినది చెప్పుము-అనిరి-ఆ అశ్వలాయనుడు చెప్పెను. ఈ సరస్వతి దశశ్లోకి మహామంత్రమునకు అశ్వలాయనుడను నేను ఋషిని. అనుష్టుపు ఛందస్సు, శ్రీ వాగీశ్వరి దేవత, యద్వాక్కని బీజము. దేవీం వాచం అని శక్తి, ప్రణోదేవీ అని కీలకము, శ్రీ వాగేశ్వరి దేవతా ప్రీతియే వినియోగము. శ్రద్ధా మేధా. ప్రజ్ఞా ధారణా, వాగ్దేవతా, మహాసరస్వతీ అనువానితో అంగన్యాసము చేయవలెను. మంచు, ముత్యాలహారము, పచ్చ కర్పూరము, చంద్రునితో సమమైనది, కల్యాణము నిచ్చునది, బంగారు సంపంగిమాల అలంకరించుకున్నది, ఉత్తుంగ పీనములైన కుచ కుంభముంతో మనోహరమైన శరీరముకలవాణిని వాక్కులవిభూతికై మనసా నమస్కరించుచున్నాను ప్రణోదేవి అను మంత్రమునకు భరద్వాజుడు ఋషి, గాయత్రి ఛందస్సు, శ్రీ సరస్వతి దేవత. ప్రణవముచే బీజశక్తి కీలకములు, ఇష్టార్థమున వినియోగము. మంత్రముచేతనే అంగన్యాసము. ఏదేవి పరమార్థమున వేదాంతార్థ తత్త్వైక స్వరూపయో, నామరూపములుగా వ్యక్తమైనదో, ఆ సరస్వతి నన్ను రక్షించుగాక! అన్నములచే అన్నముకల సరస్వతీ దేవి, బుద్ధులకు రక్షకురాలు మమ్ము బాగుగా రక్షించుగాక!

మం.శ్లో॥ ఆనోదివఇతి మంత్రస్య అత్రిఋషిః త్రిష్టుప్ఛందః సరస్వతీ దేవతా, హ్రీమితి బీజశక్తి కీలకం ఇష్టార్థే వినియోగః, మంత్రేణ న్యాసః. యా సాంగోపాంగవేదేషు చతుర్ష్వేకైవ గీయతే, అద్వైతా బ్రహ్మణశ్శక్తి స్సా మాం పాతు సరస్వతీ. హ్రీం, ఆనోదివో బృహతః పర్వతాదా సరస్వతీ యజతా గంతుయజ్ఞమ్, హవం దేవీ జుజుషాణా ఘృతాచీ శగ్మాం న్నోవాచ ముశతీ శృణోతు. పావకాన ఇతి మంత్రస్య మధు చ్ఛందా ఋషిః, గాయత్రీ చ్ఛందః, సరస్వతీ దేవతా శ్రీమితి బీజశక్తి కీలకమ్ ఇష్టార్థే వినియోగః, మంత్రేణ న్యాసః. యావర్ణపదవాక్యార్థ స్వరూపేణైవ వర్తతే, అనాది నిధనానంతా సా మాం పాతు సరస్వతీ. శ్రీం, పావకాన స్సరస్వతి వాజేభిర్వాజినీవతీ, యజ్ఞం వష్టు ధియా వసుః. చోదయిత్రీతి మంత్రస్య మధుచ్ఛందాఋషిః, గాయత్రీ ఛందః, సరస్వతీ దేవతా, బ్లూమితి బీజశక్తి కీలకం మంత్రేణ న్యాసః. అధ్యాత్మ మధిదైవంచ దేవానాం సమ్యగీశ్వరీ, ప్రత్యగాస్తే వదంతీ యా సా మాం పాతు సరస్వతీ. బ్లూం [౩]

తా:- ఆనోదివ అనుమంత్రమునకు అత్రి ఋషి. త్రిష్టుపు ఛందస్సు, సరస్వతి దేవత. హ్రీం అని బీజ శక్తి కీలకములు. ఇష్టార్థమున వినియోగము. మంత్రముచేతను అంగన్యాసము. సాంగోపాంగ వేదములందు నాలుగింటి యందు ఏదేవత ఒక్కటే గానము చేయబడుచున్నదో, అద్వైతయైన బ్రహ్మశక్తియైన ఆ సరస్వతి నన్ను రక్షించుగాక!

హ్రీం - విశాలమైన స్వర్గమునుండి పర్వతమునుండి సరస్వతి మావద్దకు యజ్ఞమునకు వచ్చుగాక హోమముచేసిన దానిని స్వీకరించుచు ఘృతమును తృప్తిగా గ్రహించునదై సుఖమునిచ్చుచు మాకు వాక్కులనిచ్చుదేవి మా మాట వినుగాక పావకాన అనుమంత్రమునకు మధు చ్ఛందసుడు ఋషి గాయత్రి చందస్సు సరస్వతి దేవత శ్రీం అని బీజశక్తి కీలకములు ఇష్టార్థమున వినియోగము మంత్రముచే న్యాసము ఏదేవి వర్ణపద వాక్యార్థ స్వరూపమువనే యుండునో అనాది నిధన అనంతయైన ఆ సరస్వతి నన్ను రక్షించుగాక శ్రీం అన్నమంచే అన్నముకలదగు పవిత్రమైన సరస్వతి బుద్ధిచే యజ్ఞమును గ్రహించి ధనము నిచ్చునదై రక్షించుగాక చోదయత్రీ అను మంత్రమునకు మధుచ్ఛందసుడు ఋషి గాయత్రి ఛందస్సు సరస్వతి దేవత బ్లూం అని బీజశక్తి కీలకములు మంత్రముచే అంగ న్యాసములు చేయవలెను అధ్యాత్మము అధిదైవము దేవతలకు ఈశ్వరి ప్రత్యక్షముగా మండి పలుకు సరస్వతి నన్ను రక్షించుగాక బ్లూం (బ్లూ అను బీజాక్షరమును పలుకవలెను)

మం శ్లో॥ చోదయిత్రీ సూనృతానాం చేతంతీ సుమతీనాం యజ్ఞం దధే సరస్వతీ మహో అర్ణేతి మంత్రస్య మధుచ్ఛందా ఋషిః గాయత్రీ చ్ఛందః, సరస్వతీ దేవతా సౌరితి బీజశక్తి కీలకం ఇష్టార్థే వినియోగః మంత్రేణ న్యాసః అంతర్యామ్యాత్మనా విశ్వం త్రైలోక్యం యా నియచ్ఛతి, రుద్రాదిత్యాదిరూపస్థా యస్యా మావేశ్య తాం పున ధ్యాయంతి సర్వ రూపైకా సామాం పాతు సరస్వతీ సౌః-మహో అర్ణస్సరస్వతీ ప్రచేతయతికేతునా, ధియో విశ్వా విరాజతి చత్వారి వా గితి మంత్రస్య ఉచథ్య పుత్రో దీర్ఘతమా ఋషిః, త్రిష్టు ప్ఛంద స్సరస్వతీ దేవతా ఐమితి బీజశక్తి కీలకం మంత్రేణ న్యాసః యా ప్రత్యగ్దృష్టిభి ర్జీవైః వ్యజ్యమానానుభూయతే వ్యాపినీ జ్ఞప్తిరూపైకా సా మాం పాతు సరస్వతీ ఐం - చత్వారి వాక్పరిమితా పదాని తాని విదుః బ్రాహ్మణా యే మనీషిణః, గుహాత్రీణి నిహితా నేంగయంతి తురీయం వాచో మనుష్యా వదంతి యద్వా గ్వదంతీతి మంత్రస్య, భార్గవ ఋషిః త్రిష్టుప్ఛందః సరస్వతీ దేవతా, క్లీమితి బీజశక్తి కీలకం మంత్రేణ న్యాసః, నామ జాత్యాదిభి ర్భేదే రష్టధా యా వికల్పితా, నిర్వికల్పాత్మనా వ్యక్తా సా మాం పాతు సరస్వతీ క్లీ-యద్వాగ్వదం త్యవిచేతనాని రాష్ట్రీ దేవానాం నిషసాదమంద్రా చతస్ర ఊర్జం దుదుహే పయాంసి క్వస్విదస్యాః పరమం జగామ[4]

తా. - సూనృతవాక్కులకు ప్రేరణచేయునదియు మంచిబుద్ధులను కల్గించు సరస్వతి యజ్ఞమును ధరించును మహో అర్ణ అను మంత్రమునకు మధుచ్ఛందసుడు ఋషి గాయత్రి చందస్సు సరస్వతి దేవత సౌ అని బీజశక్తి కీలకములు ఇష్టార్థమున వినియోగము మంత్రముచే న్యాసము ఏ దేవత అంతర్యామిరూపమున సమస్త త్రైలోక్యమును నియమించుచున్నదో రుద్రాదిత్యాది రూపస్థులు ఎవతెయందావేశించి ఆమెనే ధ్యానింతురో సర్వరూపయగు ఏక

యైన ఆ సరస్వతి నన్ను రక్షించుగాక సౌ - తేజస్స్వరూపము ఉదకరూపములై కేతువుచే జ్ఞానము కల్గించుచున్నది సమస్తబుద్ధులందు ప్రకాశించుచున్నది చత్వారి వాక్ అను మంత్రమునకు ఉచథ్యపుత్రుడు ఋషి త్రిష్టుపు ఛందస్సు సరస్వతి దేవత ఐం అని బీజశక్తి కీలకములు మంత్రముచే అంగన్యాసము ఏదేవత ప్రత్యగ్దృష్టికల జీవులచే ఊహింపబడి అనుభవింపబడుచున్నదో వ్యాపియు జ్ఞప్తిరూపము ఏకయునైన ఆ సరస్వతి నన్ను రక్షించుగాక ఐం పదములు - పర పశ్యంతి మధ్యమ వైఖరి - అని నాల్గురకములుగా పరిమితములు వాటినన్నిటిని మనీషులగు బ్రాహ్మణులెరుగుదురు హృదయగుహలో నున్న మూడింటిని ఎవరు నెరుగరు నాల్గవ వాక్కును మనుష్యులు పలుకుచున్నారు యద్వాగ్వదంతి అను మంత్రమునకు భార్గవుడు ఋషి త్రిష్టుపు ఛందస్సు సరస్వతి దేవత క్లీం అని బీజశక్తి కీలకములు. మంత్రముచేత అంగన్యాసము ఏదేవత నామజాత్యాది భేదముంచే ఎనిమిది విధములుగా వికల్పింపబడినదో నిర్వికల్పాత్మగా వ్యక్తమైనదో ఆ సరస్వతి నన్ను రక్షించుగాక చేతనములేని ఏవాక్కును పలుకుచున్నవో రాష్ట్రిదేవతలను మంద్రమై పొందినది నాల్గువయస్సులను పిదుకునది ఎక్కడ ఈమె పరమస్థానమున కేగినది॥

మం శ్లో దేవీం వాచమితి మంత్రస్య భార్గవఋషిః, త్రిష్టుప్ఛందః సరస్వతీ దేవతా, సౌరితి బీజ శక్తి కీలకం మంత్రేణ న్యాసః వ్యక్తావ్యక్తగిరస్సర్వే వేదాద్యా వ్యాహరంతి యాం, సర్వకామదుఘా ధేనుస్సా మాం పాతు సరస్వతీ సౌః-దేవీం వాచ మజనయంత దేవా స్తాం విశ్వరూపాః పశవో వదంతి, సానోమంద్రేష మూర్జం దుహానా ధేను ర్వాగస్మా నువసుష్టు తైతు ఉతత్వ ఇతి మంత్రస్య, బృహస్పతి ఋషిః త్రిష్టుప్ఛందః సరస్వతీ దేవతా సమితి బీజశక్తి కీలకం మంత్రేణ న్యాస, యాం విదిత్వాఖిలం బంధం నిర్మథ్యాఖిల వర్త్మనా యోగీయాతి పరం స్థానం సా మాం పాతు సరస్వతీ సం-ఉత త్వః పశ్య న్నదదర్శ వాచముతత్వః శృణ్వ న్నశృణో త్యేనామ్ ఉతోత్వస్మైతన్వా అం విసస్రే జాయేవ పత్య ఉశతీ సువాసాః అంబితమ ఇతి మంత్రస్య గృత్సమదఋషిః అనుష్టుప్ఛందః సరస్వతీదేవతా ఐమితి బీజశక్తి కీలకం[౭]

తా - దేవీం వాచం అను మంత్రమునకు భార్గవుడు ఋషి త్రిష్టుపు ఛందస్సు సరస్వతి దేవత సౌ అని బీజశక్తి కీలకములు మంత్రముచే న్యాసము. వ్యక్తములు అవ్యక్తములునైన సమస్త వేదాది వాక్కులు ఏ దేవతను చెప్పుచున్నవో సర్వకామముల నిచ్చునట్టి ధేనువైన ఆ సరస్వతి నన్ను రక్షించుగాక సౌ దేవతలు వాగ్దేవతను పుట్టించిరి విశ్వరూపులైన పశువులు (ప్రాణులు) ఆ వాక్కును పలుకుచున్నవి మంద్రమైన అన్నమును బలమును పిదుకునట్టి ధేనువగు ఆ వాక్కు మమ్ము చేరునుగాక పొందునుగాక ఉతత్వ అను మంత్రమునకు బృహస్పతి ఋషి త్రిష్టుపు ఛందస్సు సరస్వతి దేవత సం అని బీజశక్తి కీలకములు మంత్రముచే న్యాసము ఏ దేవతను తెలిసికొని అఖిలమార్గములచేతను అఖిలబంధములను త్రెంపి యోగి పరమస్థానము పొందుచున్నాడో ఆ సరస్వతి నన్ను రక్షించుగాక వాక్కును చూచుచునే చూడలేడు వినుచునే వినలేడు ఆవాక్కు పతికి భార్యవలె సంతోషముతో ఇతనికి తనను తనబరచును అంబితమ - అను మంత్రమునకు గృత్సమదుడు ఋషి అనుష్టుప్ ఛందస్సు సరస్వతి దేవత ఐం అని బీజశక్తి కీలకములు

మం.శ్లో॥మంత్రేణ న్యాసః, నామరూపాత్మకం సర్వం యస్యామావేశ్యతాం పునః, ధ్యాయంతి బ్రహ్మరూపైకా సా మాం పాతు సరస్వతీ. ఐం అంబితమే నదితమే దేవితమే సరస్వతి, అప్రశస్తా ఇవస్మసి ప్రశస్తిమంబ న స్కృధి. చతుర్ముఖ ముఖాంభోజ వనహంసవధూర్మమ, మానసే రమతాం నిత్యం సర్వశుక్లా సరస్వతీ, నమస్తే శారదే దేవి కాశ్మీరపురవాసిని; త్వామహం ప్రార్థయే నిత్యం విద్యాదానం చ దేహి మే, అక్షసూత్రాం కుశధరా పాశపుస్తకధారిణీ, ముక్తాహారసమాయుక్తా వాచి తిష్ఠతు మే సదా, కంబుకంఠీ సుతామ్రోష్ఠీ సర్వాభరణభూషితా, మహాసరస్వతీ దేవీ జిహ్వాగ్రే సన్నివేశ్యతామ్, యా శ్రద్ధా ధారణా మేధా వాగ్దేవీ విధివల్లభా, భక్తజిహ్వాగ్రసదనా శమాదిగుణదాయినీ, నమామి యామినీనాథ రేఖాలంకృత కుంతలామ్, భవానీం భవసంతాప నిర్వాపణ సుధానదీమ్, యః కవిత్వం నిరాంతకం భుక్తిముక్తీచ వాంఛతి, సోభ్యర్చ్యైనాం దశశ్లోక్యా నిత్యం స్తౌతి సరస్వతీమ్, తస్యైవం స్తువతో నిత్యం సమభ్యర్చ్య సరస్వతీమ్, భక్తిశ్రద్ధాభియుక్తస్య షాణ్మాసాత్ ప్రత్యయోభవేత్, తతః ప్రవర్తతే వాణీ స్వేచ్ఛయా లలితాక్షరా, గద్యపద్యాత్మకైః శబ్దైరప్రమేయైర్వివక్షితైః అశ్రుతో బుధ్యతే గ్రంథః ప్రాయ స్సారస్వతః కవిః[6]

తా:- మంత్రముతో న్యాసము. నామరూపాత్మకమైన సర్వమును దేనియందు ఆవేశించి, ఆమెనే తిరిగి ధ్యానించుచున్నారో, ఆ సరస్వతి నన్ను రక్షించుగాక. ఐం ఓ అంబితమురాలా! నదీతమా! సరస్వతి ఓ అంబా మాయందప్రశస్తమును పోగొట్టి ప్రశస్తిని కల్గజేయుము. చతుర్ముఖుని ముఖాంభోజవనమున హంసవధువగు, సర్వ శుక్లవగు సరస్వతి నిత్యము నామానసమున రమించుగాక! కాశ్మీరపురవాసినివగు ఓ శారదాదేవీ! నీకు నమస్కారము. నిన్ను నేను ప్రార్థించుచున్నాను, నాకు విద్యాదానమును నిత్యము చేయుము. జపమాలను, అంకుశమును ధరించునది పాశపుస్తకధారిణి, ముత్యాల హారముతో కూడిన సరస్వతి ఎల్లప్పుడును నా వాక్కునందుండుగాక! కంబుకంఠియు, ఎర్రని పెదవులు కలదియు, సర్వాభరణ భూషితయునగు మహాసరస్వతీదేవి నాజిహ్వాగ్రమున సన్నిధానముచేసి యుండుగాక! ఎవతె శ్రద్ధ, ధారణ, మేధ, వాగ్దేవి, విధివల్లభ, భక్తుల జిహ్వాగ్రములే నివాసముగాగలదో, శమాది గుణముల నిచ్చునదో, చంద్రరేఖచే అలంకరింపబడిన కుంతలములుకల, భవసంతాపమును పోగొట్టు అమృతనదియగు నా భవానిని నమస్కరించుచున్నాను. ఎవడు నిరాతంకమైన కవిత్వమును, భుక్తిముక్తులను కోరునో, వాడు ఈమెను పూజించి, దశశ్లోకిచే నిత్యమును సరస్వతిని స్తుతించుచున్నాడు. ఇట్లు నిత్యము సరస్వతిని పూజించి స్తుతించునట్టి భక్తి శ్రద్ధలు కలవానికి ఆరునెలలకు విశ్వాసము కల్గును. అంతట లలితాక్షరములుకల వాణి స్వేచ్ఛగా వచ్చును. గద్య పద్యాత్మకములు, అప్రమేయములు, వివక్షితములు, నైన శబ్దములతో వచ్చును. వినని గ్రంథముకూడ తెలియబడును. సారస్వతకవి యగును.

మం శ్లో॥ ఇత్యేవం నిశ్చయం విప్రాస్సా హోవాచ సరస్వతీ ఆత్మవిద్యా మయా లబ్ధా బ్రహ్మణైవ సనాతనీ బ్రహ్మత్వం మే సదా నిత్యం సచ్చిదానందరూపతః ప్రకృతిత్వం తతః సృష్టం సత్త్వాదిగుణసామ్యతః, సత్యేవాభాతి చిచ్ఛాయా దర్పణే ప్రతిబింబవత్, తేన చిత్ప్రతిబింబేన త్రివిధాభాతి సా పునః ప్రకృత్యవచ్ఛిన్నతయా పురుషత్వం పునశ్చ మే, శుద్ధసత్త్వ ప్రధానాయాం మాయాయాం బింబితో హ్యజః, సత్వప్రధానా ప్రకృతిర్మాయేతి ప్రతిపాద్యతే సా మాయా స్వ వశోపాధి స్సర్వజ్ఞస్యేశ్వరస్యహి, వశ్యమాయత్వ మేకత్వం సర్వజ్ఞత్వంచ తస్యతు, సాత్త్వికత్వా త్సమష్టిత్వా త్సాక్షిత్వాజ్జగతా మపి, జగత్కర్తు మకర్తుం వా చాన్యథా కర్తు మీశతే, యస్స ఈశ్వర ఇత్యుక్తస్సర్వజ్ఞత్వాదిభిర్గుణైః శక్తిద్వయం హి మాయాయా విక్షేపావృతిరూపకమ్ విక్షేపశక్తిర్లింగాది బ్రహ్మాండాంతం జగత్సృజేత్, అంతర్దృగ్దృశ్యయోర్భేదం బహిశ్చ బ్రహ్మసర్గయోః ఆవృణోత్యపరాశక్తిస్సా సంసారస్య కారణమ్, సాక్షిణః పురతో భాతం లింగదేహేన సంయుతమ్, చితిచ్ఛాయాసమావేశా జ్జీవస్స్యా ద్వ్యావహారికః, అస్య జీవత్వమారోపా త్సాక్షిణ్య వ్యవభాసతే ఆవృతౌతు వినష్టాయాం భేదే భాతే ప్రయాతి తత్, తథా సర్గ బ్రహ్మణోశ్చ భేదమావృత్య తిష్ఠతి యా శక్తిస్తద్వశాద్బ్రహ్మవికృతత్వేవ భాసతే, అత్రా ప్యావృతినాశేన విభాతి బ్రహ్మసర్గయోః భేద స్తయోర్వికారస్స్యా త్సర్గేన బ్రహ్మణి క్వచిత్ [7]

తా - ఇట్లీ నిశ్చయమును ఆ సరస్వతి చెప్పినది బ్రహ్మచేతనే సనాతనమైన ఆత్మవిద్య నాచే పొందబడినది సచ్చిదానంద రూపమువలన నాకెప్పుడు బ్రహ్మత్వమున్నది సత్త్వాదిగుణ సామ్యమువలన ప్రకృతిత్వము తరువాత సృష్టింపబడినది అద్దమున ప్రతిబింబమువలె చిచ్ఛాయ ఉన్నట్లే భాసించును ఆ చిత్ప్రతి బింబముచే అది మరల మూడు విధములగును ప్రకృత్యవచ్ఛిన్నమగుటచే తిరిగి నాకు పురుషత్వమున్నది శుద్ధసత్వ ప్రధానమైన మాయయందు అజుడు ప్రతిబింబించును సత్వప్రధానమైన ప్రకృతి మాయ అనబడును. ఆ మాయ సర్వజ్ఞుడైన ఈశ్వరునకు స్వవశోపాధి ఈశ్వరునకు వశ్య మాయత్వము ఏకత్వము సర్వజ్ఞత్వము ఉన్నవి సాత్త్వికుడగుటవలన సమష్టియగుటవలన జగత్తులకు సాక్షియగుటవలనను జగత్తును చేయుటకుగాని చేయకపోవుటకుగాని మరొకరీతిగా చేయుటకుగాని సమర్థుడగుచున్నాడు సర్వజ్ఞత్వాది గుణములచే నతడు ఈశ్వరుడని చెప్పబడును మాయకు శక్తిద్వయము - విక్షేప శక్తి ఆవృతిశక్తి - అనియున్నవి విక్షేపశక్తి లింగాది బ్రహ్మాండాంతమును సృజించును లోపల దృక్కు-దృశ్యములకు భేదమును వెలుపల బ్రహ్మ - సృష్టికి భేదమును ఆవరణశక్తి ఆవరించుచున్నది అది సంసారమునకు కారణము. లింగదేహముతో కూడి సాక్షియొక్క ముందటనే భాసించును. చితిచ్ఛాయా సమావేశమువలన జీవుడని వ్యావహారికు

దగును ఈతని జీవత్వము ఆరోపమువలన సాక్షియందు భాసించును ఆవరణము నష్టముకాగా భేదము భాసించగా అది వెళ్ళును అట్లే సృష్టి. బ్రహ్మంయొక్క భేదము నావరించియు ఉండును ఏ శక్తి బ్రహ్మవశమువలన బ్రహ్మకు వికృతముగా భాసించునో ఇక్కడకూడ ఆవరణనాశముతో బ్రహ్మసృష్టులకు భాసించును వారికి భేదము వికారమగును బ్రహ్మయందు సృష్టిచే అప్పుడప్పుడగును

మం శ్లో అస్తి భాతి ప్రియం రూపం నామచే త్యంశపంచకమ్ ఆద్యత్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతో ద్వయమ్, ఉపేక్ష్య నామరూపే ద్వే సచ్చిదానందతత్పరః, సమాధిం సర్వదా కుర్యాత్ హృదయే వాథవా బహిః సవికల్పో నిర్వికల్ప స్సమాధిర్ద్వివిధో హృది, దృశ్యశబ్దానుభేదేన సవికల్పః పునర్ద్విధా, కామాద్యాశ్చిత్తగా దృశ్యా స్తత్సాక్షిత్వేన చేతనమ్ ధ్యాయేద్దృశ్యాను విద్ధోయం సమాధి స్సవికల్పకః అసంగ స్సచ్చిదానందః స్వప్రభో ద్వైతవర్జిత అస్మీతి శబ్ద విద్ధోయం సమాధి స్సవికల్పక స్స్వానుభూతిరసావేశా ద్దృశ్య శబ్దా నపేక్షిత, నిర్వికల్పసమాధిస్స్యా న్నివాతస్థిత దీపవత్ హృదివా బాహ్యదేశే ఒపి యస్మిన్ కస్మింశ్చ వస్తుని, సమాధిరాద్యక్సన్మాత్రా నామరూప వృథక్కృతి, స్తబ్ధీభావో రసాస్వాదాత్తృతీయ పూర్వవన్మత ఏతై స్సమాధిభి ష్షడ్భి ర్నయేత్కాలం నిరంతరమ్, దేహాభిమానే గళితే విజ్ఞాతే పరమాత్మని, యత్రయత్ర మనో యాతి తత్ర తత్ర పరామృతమ్ భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః, క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే, మయి జీవత్వమీశత్వం కల్పితం వస్తుతో నహి [8]

తా. అస్తి భాతి ప్రియము, రూపము నామ అని అంశలైదు మొదటిమూడున్ను బ్రహ్మరూపము తరువాతి రెండును జగద్రూపము నామరూపములను ఉపేక్షించి సచ్చిదానంద తత్పరుడై హృదయమందు సమాధి నెల్లప్పుడును చేయవలెను బాహ్యమునగాని చేయవలెను. హృదయమందైన సమాధి సవికల్పము నిర్వికల్పము అని రెండు రకములు సవికల్పము దృశ్యము శబ్దము అనుభేదమున మరి రెండు విధములు చిత్తమునందున్న కామాదులు దృశ్యములు చేతనము తత్సాక్షియైనది దృశ్యానువిద్ధమైన సమాధి సవికల్పము ధ్యానింపదగినది అసంగుడు సచ్చిదానందుడు స్వప్రభుడు ద్వైతవర్జితుడను అయితిని అనుశబ్దవిద్ధమైన సమాధి సవికల్పకము స్వానుభూతి రసావేశము వలన దృశ్యశబ్దాపేక్షలేనిది గాలిలేనిచోట దీపమువలె నుండునది నిర్వికల్పక సమాధి హృదయమునగాని బాహ్య దేశమునగాని ఏదోయొక వస్తువునందు నామరూపములను వేరుచేసి దృక్సన్మాత్రలు కలది స్తబ్ధమైన రసాస్వాదముకల సమాధి మూడవది ఈ ఆరు సమాధులతోను నిరంతరముగా కాలమును వెళ్ళించవలెను దేహాభిమానముపోగా పరమాత్మ విజ్ఞాతుడుకాగా ఎక్కడెక్కడికి మనస్సు వెళ్ళునో అక్కడక్కడ పరమైన అమృతము లభించును. హృదయగ్రంథి భేదించును. సర్వసంశయములు తొలగును ఆ పరావరుడు చూడబడగా ఇతని కర్మలు నశించును నాయందు జీవత్వము ఈశత్వమును కల్పితములు వాస్తవముగాలేవు

మం శ్లో ఇతి యస్తు విజానాతి స ముక్తో నాత్ర సంశయ ఇత్యుపనిషత్[8](సరస్వతీ రహస్యోపనిషత్సమాప్తా)

తా. అని యెవరు తెలిసికొనునో వారు ముక్తుడు అక్కడ సంశయము లేదు అని ఉపనిషత్తు (సరస్వతీ రహస్యోపనిషత్తు సమాప్తము) (ఋగ్వేద శాంతి పాఠము పేజీ 063 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Phd గారు)

బహ్వృచోపనిషత్ - 107

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 1063 చూడుము)

శ్లో బహ్వృచాఖ్య బ్రహ్మవిద్యా మహాఖండార్థ వైభవమ్
అఖండానంద సామ్రాజ్యం రామచంద్రపదం భజే॥

తా. బహ్వృచమను పేరుకల బ్రహ్మ విద్యలో మహాఖండార్థ వైభవముకల అఖండానంద సామ్రాజ్యమగు శ్రీరామచంద్రపదమును సేవింతును

మం.శ్లో ఓమ్ ఓం దేవీ హ్యేకాఽగ్ర ఆసీత్, సైవ జగదండమసృజత కామకళేతి విజ్ఞాయతే, శృంగారకళేతి విజ్ఞాయతే తస్యా ఏవ బ్రహ్మా అజీజనత్ విష్ణు రజీజనత్ రుద్రో అజీజనత్, సర్వే మరుద్గణా అజీజనత్ గంధర్వాప్సరస కిన్నరావాదిత్రవాదిన స్సమంతా దజీజనత్, భోగ్య మజీజనత్, సర్వమజీజనత్ సర్వం శాక్తమజీజనత్ అండజం స్వేదజ ముద్భిజ్జం జరాయుజం యత్కించైతత్ప్రాణి స్థావరజంగమం మనుష్య మజీజనత్, సైషా పరాశక్తిః సైషా శాంభవీ విద్యా కాదివిద్యేతివా హాదివిద్యేతివా సాదివిద్యేతివా రహస్య మోమోం వాచి ప్రతిష్ఠా సైవ పురత్రయం శరీరత్రయం వ్యాప్య బహిరంతరవభాసయంతీ దేశ కాల వస్త్వంతరాసంగా న్మహాత్రిపురసుందరీ వై ప్రత్యక్చితిః [1]

తా. ముందు దేవి ఒక్కతెయే ఉండెను ఆమెయే ఈ జగదండమును (బ్రహ్మాండమును) సృష్టించెను కామకళ అని శృంగారకళ అని తెలియబడుచున్నది ఆమెనుండియే బ్రహ్మ పుట్టెను విష్ణువు రుద్రుడు సకల మరుద్గణములు గంధర్వులు అప్సరసలు కిన్నరులు వాద్యములు వాయించువారు భోగ్యము సర్వము పుట్టెను సకలశాక్తము,

అండజము స్వేదజము ఉద్భిజ్జము జరాయుజము ప్రాణులు స్థావరములు జంగమములు మనుష్యులు పుట్టిరి ఆమెయే పరాశక్తి శాంభవీవిద్య కాదివిద్య హాదివిద్య సాదివిద్య రహస్యము ఓం ఓం వాక్కునందున్నది ఆమెయే పురత్రయము శరీరత్రయమును వ్యాపించి లోపల వెలుపల భాసించుచు దేశకాల ఇతరవస్తు సంబంధమువలన మహాత్రిపురసుందరియే ప్రత్యక్చితి

మం శ్లో॥ సైవాత్మా తతోఽన్యదసత్యమనాత్మా, అత ఏషా బ్రహ్మ సంవిత్తిః భావభావకలా వినిర్ముక్తా చిద్విద్యాఽద్వితీయ బ్రహ్మసంవిత్తిః సచ్చిదానందలహరీ మహాత్రిపుర సుందరీ బహిరంతరమనుప్రవిశ్య స్వయ మేకైవ విభాతి, యదస్తి సన్మాత్రం యద్విభాతి చిన్మాత్రం యత్ప్రియ మానందం తదేత త్సర్వాకారా మహాత్రిపురసుందరీ త్వంచా హంచ సర్వం విశ్వం సర్వదేవతేతర త్సర్వం మహాత్రిపురసుందరీ, సత్య మేకం లలితా ఽఽఖ్యం వస్తు తదద్వితీయమ్, అఖండార్థం పరంబ్రహ్మ పంచరూపపరిత్యాగా దస్వరూప ప్రహాణతః, అధిష్ఠానం పరం తత్త్వమేకం సచ్ఛిష్యతే మహదితి ప్రజ్ఞానం బ్రహ్మేతివా అహం బ్రహ్మాస్మీతి వా భాష్యతే తత్త్వమసీత్యేవ సంభాష్యతే అయమాత్మా బ్రహ్మేతివా బ్రహ్మైవాహమస్మీతి వా యోఽహమస్మీతి వా సోఽహమస్మీతి వా యోఽసౌ సోఽహమస్మీతివా యాభాష్యతే సైషా షోడశీ శ్రీవిద్యా పంచదశాక్షరీ శ్రీమహాత్రిపురసుందరీ బాలాంబికేతి బగళేతి మాతంగీతి స్వయంవరకల్యాణీతి భువనేశ్వరీతి చాముండేతి చండేతి వారాహీతి తిరస్కరిణీతి రాజమాతంగీతి వా శుకశ్యామళేతివా లఘుశ్యామళేతివా అశ్వారూఢేతివా ప్రత్యంగిరా ధూమావతీ సావిత్రీ గాయత్రీ సరస్వతీ బ్రహ్మానందకళేతి, ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః, యస్తన్న వేద కిమృచా కరిష్యతి య ఇత్తద్విదు స్త ఇమే సమాసత ఇత్యుపనిషత్[2] (బహ్వృచోపనిషత్సమాప్తా.)

తా. ఆమెయే ఆత్మ ఆమెకన్న భిన్నమైనదంతయు అనాత్మ అసత్యమును కాననే ఆమె బ్రహ్మసంవిత్తి. భావాభావకళావినిర్ముక్త చిద్విద్య అద్వితీయ బ్రహ్మసంవిత్తి సచ్చిదానందలహరి మహాత్రిపురసుందరి వెలుపల లోపల ప్రవేశించి స్వయముగా ఒక్కతెయె ప్రకాశించుచున్నది ఏసన్మాత్రమున్నదో చిన్మాత్రమేది ప్రకాశించు చున్నదో ఏది ప్రియము ఆనందము ఉన్నదో ఈ సకలాకారయు మహాత్రిపురసుందరియే నీవు నేను సర్వవిశ్వము సర్వదేవతాన్యము సర్వము మహాత్రిపురసుందరియే లలితాఖ్యమైన వస్తువొక్కటే సత్యము అద్వితీయమును అఖండార్థము పరబ్రహ్మ పంచరూప పరిత్యాగమువలన స్వరూపహాని లేనందున అధిష్ఠానమైన పరతత్త్వమొక్కటే సత్ శేషించుచున్నది అదే మహత్ అని ప్రజ్ఞానం బ్రహ్మ అనికాని "అహం బ్రహ్మాస్మి అనికాని చెప్పబడును తత్త్వమసి అని చెప్పబడును అయమాత్మా బ్రహ్మ అనికాని యోఽహమస్మి అనికాని సోఽహమస్మి అనికాని యోఽసౌ సోఽహమస్మి అనికాని ఏదేవత చెప్పబడునో ఆమె షోడశీ శ్రీవిద్య పంచదశాక్షరి మహాత్రిపురసుందరి,

బాలాంబిక అని బగళ అని మాతంగి అని స్వయంవర కల్యాణి అని భువనేశ్వరి అని చాముండ అని చండ అని వారాహి అని తిరస్కరిణి అని రాజమాతంగి అని శుకశ్యామళ అని లఘుశ్యామళ అని అశ్వారూఢ అని ప్రత్యంగిరస్సని దూమావతి సావిత్రి గాయత్రి సరస్వతి బ్రహ్మానందకళ అని చెప్పబడుచున్నది దేనియందు సర్వదేవతలు ఉన్నారో ఆ అక్షరమైన పరమైన వ్యోమయందు ఋక్కులున్నవి ఋక్కుచే ఏమిచేయునో దాని నెవడెరుగడో దానిని వారెరుగుదురు ఆ వీరు ఉన్నారు ఇది ఉపనిషత్తు (బహ్వృచో పనిషత్ సమాప్తము) (ఋగ్వేద శాంతి పాఠము పేజీ 1068 చూడుము) (ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M A Ph d గారు)

ముక్తికోపనిషత్-108

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ1063చూడుము)

శ్లో॥ ఈశా ద్యష్టోత్తరశత వేదాంత పటలాశయమ్
ముక్తికోపనిషద్వేద్యం రామచంద్రపదం భజే॥

తా. ఈశావాస్యాది 108 ఉపనిషత్తులయొక్క వేదాంత భావములకు నిలయమైనదియు ముక్తికోపనిషత్ వలన తెలిసికొనదగినదియు నగు శ్రీరామచంద్ర పదమును భజించుచున్నాను

ప్రథమోఽధ్యాయః

మం శ్లో॥ ఓమ్ అయోధ్యానగరే రమ్యే రత్నమంటపమధ్యమే సీతా భరత సౌమిత్రి శత్రుఘ్నాద్యై స్సమన్వితమ్, సనకాద్యై ర్మునిగణై ర్వసిష్ఠాద్యై శ్శుకాదిభిః, అన్యై ర్భాగవతై శ్చాపి స్తూయమాన మహర్నిశమ్ [1]

తా. మనోహరమగు అయోధ్యా పట్టణమునందు నవరత్నఖచిత మంటపమునందు సీతా భరత లక్ష్మణ శత్రుఘ్నాదులతో సమన్వితుడై యుండి సనక సనందనాది మునిగణములతోడను వసిష్ఠాది ఋషులతోడను శ్రీశుకాది బ్రహ్మజ్ఞానులతోడను ఇంకను పలువురు భాగవతోత్తములతోడను అహర్నిశలు స్తుతింపబడుచున్న—

మం.శ్లో॥ ధీ విక్రియా సహస్రాణాం సాక్షిణం నిర్వికారిణమ్, స్వరూప ధ్యాననిరతం సమాధి విరమే హరిమ్, భక్త్యా శుశ్రూషయా రామం స్తువన్ ప్రచ్ఛ మారుతిః, రామత్వం పరమాఽత్మాసి సచ్చిదానందవిగ్రహః, ఇదానీం త్వాం రఘుశ్రేష్ఠ ప్రణమామి ముహుర్ముహుః, త్వద్రూపం జ్ఞాతుమిచ్ఛామి తత్త్వతో రామ ముక్తయే, అనాయాసేన యేనాహం ముచ్యేయం భవబంధనాత్, కృపయావద మేరామ యేన ముక్తో భవామ్యహమ్, సాధు పృష్టం మహాబాహో వదామి శ్రుణు తత్త్వతః, వేదాంతే సుప్రతిష్ఠోఽహం వేదాంతం సముపాశ్రయ[2]

తా:- బుద్ధి సంజనిత సహస్రాది వికారములకు సాక్షిగానుండి చూచువాడును, నిర్వికారుడును, స్వరూపధ్యాన నిరతుడును, శ్రీహరియునగు శ్రీరాముడు సమాధినుండి బహిర్ముఖుడైన సమయములో, శ్రీ ఆంజనేయుడు శ్రీరాముని భక్తితో శుశ్రూష చేయుచున్నవాడై ఈ రీతిగా పచించెను. శ్రీ రామా! సచ్చిదానంద స్వరూపుడవగు నీవు పరమాత్మవే అయియుంటివి. రఘుశ్రేష్ఠా! ఇప్పుడు నీకు మాటి మాటికి ప్రణామములను సమర్పించు కొనుచున్నాను. శ్రీ రామా! ముక్తిని పొందు నిమిత్తము, నీ స్వస్వరూపమును తత్త్వముతో తెలిసికొనవలెనని అభిలాషగానున్నది. - (ఇంకను శ్రీ ఆంజనేయుడు చెప్పుచున్నాడు.) అనాయాసముగా దేనివలన నేను భవబంధములనుండి విముక్తుడనగుదునో, శ్రీరామా ఆ విషయమును దయతో చెప్పుము. దేని బోధవలన నేను జీవన్ముక్తిని పొందుదును. (శ్రీరాముడిట్లు చెప్పెను.) మహా భుజబలముగల ఆంజనేయా! మంచిప్రశ్నను అడుగుచున్నావు. యథార్థముగా తత్త్వముతో వచించెదను. వినుము. వేదాంతములగు ఉపనిషత్తులయందు మాత్రమే ప్రామాణికముగా తెలుపబడియున్నది. అందువలన వేదాంతమును ఆశ్రయించుము.

మం.శ్లో॥ వేదాంతాః కే? రఘుశ్రేష్ఠ వర్తంతే కుత్రతే వద, హనూమన్ శ్రుణు వక్ష్యామి వేదాంతస్థితి మంజసా, నిశ్వాసభూతా మే విష్ణోర్వేదా జాతా స్సువిస్తరాః, తిలేషు తైలవద్వేదే వేదాంత స్సుప్రతిష్ఠితః, రామ వేదాః కతివిధా స్తేషాం శాఖాశ్చ రాఘవ, తా సూపనిషదః కాః స్యుః కృపయా వద తత్త్వతః. శ్రీరామ ఉవాచః-ఋగ్వేదాది విభాగేన వేదాశ్చత్వార ఈరితాః. తేషాం శాఖా హ్యనేకా స్స్యు స్తా సూపనిషద స్తథా ఋగ్వేదస్య తు శాఖాః స్యు రేకవింశతి సంఖ్యయా, నవాధికశతం శాఖా యజుషో మారుతాత్మజ, సహస్రసంఖ్యయా జాతా శ్శాఖాః సామ్నః పరంతప, అథర్వణస్య శాఖాస్స్యుః పంచాశద్భేదతో హరే[3]

తా:- రఘురామా! ఆ యుపనిషత్‌లు ఏవి? ఆ ఉపనిషత్‌లు ఏ యే వేదములలో ఎచ్చట ఉన్నవి దయతో నాకు చెప్పుము. (శ్రీరాముడు చెప్పుచున్నాడు) హనుమంతా! నీవు కోరిన వేదాంతముల (ఉపనిషత్తుల) వివరములను ఇప్పుడే చెప్పెదను వినుము, విష్ణుమూర్తినగు నానుండి అనాయాసముగా ఉచ్ఛ్వాస నిశ్వాసలు జరుగురీతిగా

విపులమైన జ్ఞాన భాండారములగు వేదములు పుట్టినవి. నువ్వులలో నూనెరీతిగా, వేదములయందు వేదాంత విజ్ఞానము సుప్రతిష్ఠితమైయున్నది. (ఆంజనేయుడు ప్రశ్నించుచున్నాడు.) శ్రీరామా! వేదములు ఎన్ని విధములుగానున్నవి? రాఘవా! ఆ వేదములకు ఎన్నెన్ని శాఖలు కలవు? ఆ వేదములలో ఉపనిషత్తులు ఎయ్యవి? దయతో ఆ వివరము లన్నియు యథార్థముగా నాకు బోధచేయుము. శ్రీరాముడు చెప్పుచున్నాడు. ఋగ్వేదాది విభాగములతో వేదములు 4 రకములుగా చెప్పబడుచున్నవి, ఆ వేదములకు అనేక శాఖలున్నవి. అదే రీతిగా ఆ వేదములకు ఉపనిషత్తులు గూడ అనేకములున్నవి. ఋగ్వేదమునకు 21 శాఖలున్నవి. మారుతాత్మజుడవగు ఆంజనేయా! యజుర్వేదమునకు 109 శాఖలు కలవు. పరంతపా! సామవేదమునకు 1000 శాఖలు కలవు. ఆంజనేయా! అథర్వణ వేదమునకు 50 రకములైన శాఖలు కలవు.

మం.శ్లో॥ ఏకైకస్యాస్తు శాఖాయా ఏకైకోపనిషన్మతా, తాసా మేకామృచం యేవ పఠ్యతే భక్తితోమయి, స మత్సాయుజ్యపదవీం ప్రాప్నోతి మునిదుర్లభామ్, రామ కేచిన్మునిశ్రేష్ఠా ముక్తి రేకేతి చక్షిరే, కేచిత్త్వం నామభజనాత్కాశ్యాం తారోపదేశతః, అన్యేతు సాంఖ్య యోగేన భక్తియోగేన చాపరే, అన్యే వేదాంతవాక్యార్థ విచారాత్పరమర్షయః, సాలోక్యాది విభాగేవ చతుర్థా ముక్తిరీరితా [4]

తా:- పైన చెప్పియున్న ప్రతిశాఖకు ఒక్కొక్క ఉపనిషత్ ఉన్నదని తెలిసికొనదగియున్నది. ఆ ఉపనిషత్తులలో ఏయొక్క ఉపనిషత్తుయొక్క సారభూతమగు బ్రహ్మజ్ఞానమునైనను, భక్తితో ఎవరు అధ్యయనముచేయునో, అట్టి భక్తుడు మునీశ్వరులకు గూడ దుర్లభమగు నాయొక్క సాయుజ్య పదవిని పొందుచున్నాడు. (మరల శ్రీ ఆంజనేయుడు ప్రశ్నించుచున్నాడు.) శ్రీరామా! కొందరు మునీశ్వరులు ముక్తి ఒకే రకమని తెలిపియున్నారు. కొందరు భగవన్నామ సంకీర్తనముద్వారా పొందబడుదువని చెప్పియున్నారు. కొందరు కాశీలో మరణించువారు తారకమంత్రోపదేశమును పొంది ముక్తిని పొందుచున్నారని చెప్పుచున్నారు. కొందరు సాంఖ్యయోగాభ్యాసముతో ముక్తిని పొందుచున్నారనియు, మరికొందరు భక్తియోగాభ్యాసముతో ముక్తిని పొందుచున్నారనియు చెప్పుచున్నారు. కొందరు పరమ మునీశ్వరులు, వేదాంత వాక్యార్థ విచారణవలన ముక్తి కలుగునని చెప్పుచున్నారు. సాలోక్యము, సారూప్యము, సామీప్యము, సాయుజ్యము అని ముక్తి నాలుగు రకములుగా మన్నదని చెప్పబడియున్నది. (వీటన్నిందిని గురించి బోధింపవలసియున్నది.)

మం.శ్లో॥ సహోవాచ శ్రీరామః-కైవల్య ముక్తిరేకైవ పారమార్థికరూపిణీ, దురాచార రతోవాపి మన్నామ భజనా త్కపే, సాలోక్యముక్తి మాప్నోతి న తు లోకాం తరాదికమ్, కాశ్యాంతు బ్రహ్మనాళేస్మిన్ మృతో మత్తారమాప్నుయాత్, పునరావృత్తిరహితాం ముక్తిం ప్రాప్నోతి మానవః, యత్రకుత్రాపి వా కాశ్యాం మరణే స మహేశ్వరః, జంతోర్దక్షిణకర్ణేతు మత్తారం సముపాదిశేత్, నిర్ధూతా శేషపాపౌఘో మత్సారూప్యం భజ త్యయమ్, సైవ సాలోక్య సారూప్య ముక్తిరి త్యభిధీయతే [5]

తా:- ఆ శ్రీరాముడు బదులు చెప్పెను: కైవల్యముక్తి ఒక్కటిగనే యున్నది. ఇయ్యదియే పారమార్థిక రూపమగు నిజమైన మోక్షము. దురాచార రతుడుగూడ నాయొక్క నామసంకీర్తనాపరుడై యున్నచో అట్టి నాభజన వలన హే కపీశ్వరా! సాలోక్యమనియెడు ముక్తిని పొందును. అట్టివాడు ఇతరములగు లోకాంతరములకు వెళ్ళడు. (వైకుంఠమునకే పోవును.) ఒకవేళ అట్టివ్యక్తి (దురాచారుడైనను) బ్రహ్మనాళమునందున్నవాడై కాశీక్షేత్రములో మరణించినప్పుడు నాయొక్క తారకమంత్రమును పొందును (శివుడు కుడిచెవిలో తారకమంత్రము నుపదేశించును). అట్టి సాధకుడు పునరావృత్తి రహితమగు మోక్షమును పొందును. ఏ జీవియైనను కాశీక్షేత్రములో ఎప్పటనైనను మరణించినచో, ఆ జీవియొక్క దక్షిణ కర్ణమునందు శంకరుడు తారకమంత్రమును ఉపదేశించుచున్నాడు. ఈ విధమగు తారక మంత్రోపదేశమును పొందినవాడు సమస్త పాపములనుండి ముక్తుడగుచున్నాడు. అందువలన నా సారూప్యముక్తిని పొందును. ఆ ముక్తియే సాలోక్య సారూప్య మోక్షమని చెప్పబడుచున్నది.

మం.శ్లో॥ సదాచార రతో భూత్వా ద్విజో నిత్య మనన్యధీః, మయిసర్వాత్మకే భావో మత్సా
మీప్యం భజత్యయమ్, సైవ సాలోక్య సారూప్య సామీప్యా ముక్తి రిష్యతే, గురూపదిష్ట
మార్గేణ ధ్యాయ న్మద్రూపమవ్యయమ్, మత్సాయుజ్యం ద్విజ స్సమ్యగ్భజేత్ భ్రమర
కీటవత్, సైవ సాయుజ్యముక్తిస్స్యాత్ బ్రహ్మానందకరీ శివా, చతుర్విధా చ యా ముక్తి
ర్మదుపాసనయా భవేత్, ఇయం కైవల్య ముక్తిస్తు కేనోపాయేన సిధ్యతి, మాండూక్యమేక
మేవాలం ముముక్షూణాం విముక్తయే, తథా ప్యసిద్ధం చేత్ జ్ఞానం దశోపనిషదం పఠ,
జ్ఞానం లబ్ధ్వా చిరాదేవ మామకం ధామ యాస్యసి [6]

తా:- సదాచార రతుడై, ద్విజుడై, (సాధకుడు) సర్వదా మనస్సును అన్యచింతలకు పోనీయనివాడై, సర్వాత్మకుడనగు నాయందే భావముంచినవాడై (అట్టి భక్తుడు) సామీప్యముక్తిని పొందును. అట్టి సామీప్య ముక్తియే, సాలోక్య సారూప్య సామీప్యముక్తియని చెప్పబడును - సద్గురువు బోధించిన మార్గములో, అవ్యయమైన నారూపమును ధ్యానించుచు, భ్రమరకీటక న్యాయము రీతిగా, ద్విజుడు నా సాయుజ్యమును పొందును. అట్టి దానినే మంగళకరమును, బ్రహ్మానందము నొసంగునదియునగు సాయుజ్యముక్తి అని చెప్పెదరు. నన్ను ఈ రీతిగా ఉపాసించుటవలన ఈ రక మగు చతుర్విధములుగానున్న ముక్తి ప్రాప్తించును. శ్రీ రామా! ఈ కైవల్యముక్తి ఏ యుపాయముతో సిద్ధించును? (ఆంజనేయుడు ప్రశ్నించెను.) ఆంజనేయా! ముముక్షువులగు వారలకు జీవన్ముక్తులగుటకు మాండూక్యోపనిషత్తు ఒక్కటియే చాలును. అప్పటికిని జ్ఞానసిద్ధి జరగనిచో దశోపనిషత్తులను పఠించవలెను. ఈ యుపనిషత్తులను పఠించుట వలన, ఆత్మజ్ఞానమును పొంది అచిరకాలములో నాయొక్క ధామమును చేరవచ్చును.

మం.శ్లో॥ తథాపి దృఢతా నో చే ద్విజ్ఞానస్యాంజనాసుత, ద్వాత్రింశాఖ్యోపనిషదం సమభ్యస నిః
రయ. విదేహముక్తా విచ్ఛా చే దష్టోత్తరశతం పఠ, తాసాం క్రమం స శాంతించ శృణు

వక్ష్యామి తత్త్వతః, ఈశ కేన కఠ ప్రశ్న ముండ మాండూక్య తిత్తిరిః, ఐతరేయం చ
ఛాందోగ్యం బృహదారణ్యకం తథా, బ్రహ్మ కైవల్య జాబాల శ్వేతాశ్వో హంస ఆరుణిః
గర్భో నారాయణో హంసో బిందు నాద శిర శ్శిఖా, మైత్రాయణీ కౌషీతకీ బృహజ్జాబాల
తాపనీ, కాలాగ్నిరుద్ర మైత్రేయీ సుబాల క్షురి మంత్రికా, సర్వసారం నిరాలంబం
రహస్యం వజ్రసూచికమ్, తేజో నాద ధ్యాన విద్యా యోగ తత్త్వాత్మబోధకమ్ [7]

తా:- ఆ విధముగా 10 ఉపవిషత్తులు అధ్యయనము చేసినప్పటికి దృఢమైన ఆత్మజ్ఞానము కలుగని పక్షములో, ఆంజనేయా! మొదటి 82 ఉపనిషత్తులను అధ్యయనము చేసినచో సర్వబంధములనుండి విముక్తిని పొందెదవు. నీకు విదేహముక్తియందు అభిలాషయున్నచో, 108 ఉపనిషత్తులను పఠించుము. ఆ 108 ఉపనిషత్తుల వివరములను శాంతిపాఠములతో సహా నీకు చెప్పుచున్నాను వినుము. అవి యేవనగా —

1. ఈశావాస్య, 2. కేనోపనిషత్, 3. కఠోపనిషత్, 4. ప్రశ్నోపనిషత్, 5. ముండక, 6. మాండూక్య, 7. తైత్తిరీయ, 8. ఐతరేయోపనిషత్, 9. ఛాందోగ్య, 10. బృహదారణ్యక, 11. బ్రహ్మోపనిషత్, 12. కైవల్య, 13. జాబాలోపనిషత్, 14. శ్వేతాశ్వతర, 15. హంసోపనిషత్, 16. ఆరుణిక, 17. గర్భోపనిషత్, 18. నారాయణ, 19. పరమహంస, 20. అమృతబిందు, 21. అమృతనాద, 22. అథర్వశిర, 23. అథర్వశిఖ, 24. మైత్రాయణి, 25. కోషీతకిబ్రాహ్మణ, 26. బృహజ్జాబాల, 27. నృసింహతాపిని, (పూర్వతాపిని, ఉత్తరతాపిని) 28. కాలాగ్నిరుద్ర, 29. మైత్రేయోపనిషత్, 30. సుబాలోపనిషత్, 31. క్షురిక, 32. మంత్రిక, 33. సర్వసార, 34. నిరాలంబ, 35. శుకరహస్య, 36. వజ్రసూచి, 37. తేజోబిందు, 38. నాదబిందు, 39. ధ్యానబిందు. 40. బ్రహ్మవిద్య, 41. యోగతత్త్వ. 42. ఆత్మబోధోపనిషత్ (మరియు)

మం.శ్లో: పరివ్రాట్ త్రిశిఖీ సీతా చూడా నిర్వాణ మండలమ్, దక్షిణా శరభం స్కందం మహా
నారాయణాద్వయమ్, రహస్యం రామతపనం వాసుదేవం చ ముద్గలమ్, శాండిల్యం
పైంగలం భిక్షు మహచ్ఛారీరకం శిఖా, తురీయాతీత సన్న్యాస పరివ్రాజాక్షమాలికా, అవ్య
క్తైకాక్షరం పూర్ణా సూర్యాక్ష్యధ్యాత్మ కుండికా, సావిత్ర్యాత్మా పాశుపతం పరబ్రహ్మావ
ధూతకమ్, త్రిపురాతపనం దేవీ త్రిపురా కఠ భావనా, హృదయం కుండలీ భస్మరుద్రాక్ష
గణదర్శనమ్, తారసార మహావాక్య పంచబ్రహ్మాగ్నిహోత్రకమ్, గోపాలతపనం కృష్ణం

యాజ్ఞవల్క్యం వరాహకమ్, శాట్యాయనీ హయగ్రీవం దత్తాత్రేయం చ గారుడమ్, కలి జాబాలి సౌభాగ్య రహస్య బుచ ముక్తికా [8]

తా:- 43. నారదపరివ్రాజక. 44. త్రిశిఖిబ్రాహ్మణ, 45. సీతోపనిషత్, 46. యోగచూడామణి, 47. నిర్వాణోపనిషత్, 48. మండలబ్రాహ్మణ, 49. దక్షిణామూర్తి, 50. శరభోపనిషత్, 51. స్కందోపనిషత్, 52. మహానారాయణ, 53. అద్వయతారక, 54. రామరహస్య, 55. రామతాపిని, (పూర్వతాపిని, ఉత్తరతాపిని) 56. వాసుదేవోపనిషత్, 57. ముద్గలోపనిషత్, 58.శాండిల్యోపనిషత్. 59.పైంగలోపనిషత్, 60.భిక్షుకోపనిషత్, 61.మహోపనిషత్, 62.శారీరకోపనిషత్, 63. యోగశిఖోపనిషత్, 64. తురీయాతీత, 65. సన్న్యాస, 66. పరమహంసపరివ్రాజక, 67. అక్షమాలిక, 68. అవ్యక్తోపనిషత్, 69. ఏకాక్షర, 70. అన్నపూర్ణ, 71. సూర్యోపనిషత్, 72. అక్ష్యుపనిషత్, 73. అధ్యాత్మ, 74. కుండికోపనిషత్, 75. సావిత్రి, 76. ఆత్మోపనిషత్, 77. పాశుపతబ్రహ్మ, 78. పరబ్రహ్మ, 79. అవధూతోపనిషత్, 80. త్రిపురతాపిని, 81. దేవ్యుపనిషత్, 82. త్రిపురోపనిషత్, 83. కఠశ్రుతి, 84. భావనోపనిషత్, 85. రుద్రహృదయ, 86. యోగకుండలి, 87. భస్మజాబాల, 88. రుద్రాక్షజాబాల, 89. గణపతి, 90. దర్శనోపనిషత్, 91. తారసార, 92. మహావాక్య, 93. పంచబ్రహ్మ, 94. ప్రాణాగ్నిహోత్ర, 95. గోపాలతాపిని, 96. కృష్ణోపనిషత్, 97. యాజ్ఞవల్క్య, 98. వరాహోపనిషత్, 99. శాట్యాయనోపనిషత్, 100. హయగ్రీవ, 101. దత్తాత్రేయ, 102. గారుడోపనిషత్. 103. కలిసంతారణ, 104. జాబాలి, 105. సౌభాగ్యలక్ష్మి, 106. సరస్వతీ రహస్య, 107. బహ్వృచ, 108. ముక్తికోపనిషత్.

మం.శ్లో॥ ఏవ మష్టోత్తరశతం భావనాత్రయనాశనమ్, జ్ఞానవైరాగ్యదం పుంసాం వాసనాత్రయ నాశనమ్, పూర్వోత్తరేషు విహిత తత్తచ్ఛాంతి పురస్సరమ్, వేదవిద్యావ్రతస్నాత దేశికస్య ముఖాత్స్వయమ్, గృహీత్వాష్టోత్తరశతం యే పఠంతి ద్విజోత్తమాః, ప్రారబ్ధక్షయ పర్యంతం జీవన్ముక్తా భవంతి తే, తతః కాలవశా దేవ ప్రారబ్ధేతు క్షయంగతే, వైదేహీం మామకీం ముక్తిం యాంతి నాస్త్యత్ర సంశయః, సర్వోపనిషదాం మధ్యే సారమష్టోత్తరం శతమ్, సకృత్ శ్రవణమాత్రేణ సర్వాఘౌఘ నికృంతనమ్ [9]

తా:- ఈ రీతిగా భావనాత్రయములను నశింపజేయునదియు, మానవులకు జ్ఞానవైరాగ్యముల నొసంగునదియు వాసనాత్రయములను పోగొట్టునదియునగు 108 ఉపనిషత్తులను, పూర్వోత్తరములలో శాంతి పాఠములను చేర్చి పఠించుచు వేదవిద్యా, ప్రశస్తమైనదగు సద్గురువుయొక్క ముఖమునుండి ఉపదేశము పొంది, అధ్యయనము చేయువారు ప్రారబ్ధక్షయమగువరకు, (శరీరములోనుండి గూడ) జీవన్ముక్తులుగనే ఉందురు. - ఆ పిమ్మట కాలక్రమముగ ప్రారబ్ధము క్షీణించిపోగా, నా సంబంధమగు విదేహముక్తిని పొందుచున్నాడు. ఈ విషయమునందు సంశయములేదు.. సర్వోపనిషత్తులయొక్క మధ్య భాగములో ఈ 108 ఉపనిషత్తులు సారవంతములుగా నున్నవి. ఈ ఉపనిషత్తులను ఒక్క పర్యాయము చక్కగా శ్రవణము చేసినను సర్వపాపములు నశించును.

మం.శ్లో॥మయోపదిష్టం శిష్యాయ తుభ్యం పవన నందన, ఇదం శాస్త్రం మయా౽౽దిష్టం గుహ్యమష్టోత్తరంశతమ్, జ్ఞానతో౽జ్ఞానతో వా౽పి పఠతాం బంధమోచకమ్, రాజ్యం దేయం ధనం దేయం యాచతః కామపూరణమ్, ఇద మష్టోత్తరశతం న దేయం యస్య కస్యచిత్, నాస్తికాయ కృతఘ్నాయ దురాచార రతాయ వై, మద్భక్తివిముఖాయా స చ్ఛాస్త్రగర్తేషు ముహ్యతే, గురుభక్తివిహీనాయ దాతవ్యం న కదాచన, సేవాపరాయ శిష్యాయ హిత పుత్రాయ మారుతే, మద్భక్తాయ సుశీలాయ కులీనాయ సుమేధసే, సమ్యక్పరీక్ష్యదాతవ్య మేవ మష్టోత్తరగ్ం శతమ్, యః పఠే చ్ఛృణుయాద్వాపి సమామేతి న సంశయః[10]

తా:- పవనసుతా! నీవు శిష్యుడవై యున్నందున అతి రహస్యమైన ఈ 108 ఉపనిషత్‌లను ఉపదేశించి యుంటిని. నేనిప్పుడు ఉపదేశించియున్న గుహ్యమైన 108 ఉపనిషత్తులను తెలిసికాని, తెలియకకాని, పఠించు వారలకు బంధమోచనమగును. ఈ బలముతో వాంఛలను తీర్చునట్టి రాజ్యమును ఈయవచ్చును; ధనమును ఈయవచ్చును. ఈ 108 ఉపనిషత్తులను, నాస్తికునకుగాని, కృతఘ్నునికిగాని, దురాచార రతునకుగాని (వీరిలో ఎవ్వరికిని) ఈయగూడదు. మరియు నాయందు భక్తిని చూపనివానికి, శాస్త్రగర్తములయందు మాత్రమే మోహమున్నవారికి గురుభక్తి విహీనులకు ఎప్పుడును ఈ యుపనిషత్తులను చెప్పగూడదు. మారుతీ! ఈ 108 ఉపనిషత్తులను, సేవాపరుడగు శిష్యునికి, హితుడగు పుత్రునకు, శీలవంతుడును కులీనుడును మంచిబుద్ధిగలవాడును అగు నా భక్తునకు, వారలను సరిగా పరీక్షచేసి ఈయవలెను. ఎవడు ఈ ఉపనిషత్తులను పఠించునో, శ్రవణము చేయునో, అతడు గూడ నన్ను పొందును. ఇందులో సంశయములేదు.

మం.శ్లో॥ తదే తదృచా భ్యుక్తమ్, విద్యా హవై బ్రాహ్మణమాజగామ గోపాయమాంశేవధిష్టే౽హమస్మి, అసూయ కాయా౽నృజవే శఠాయ మామా బ్రూయాద్వీర్యవతీ తథాస్యామ్, యమేవైష విద్యాశ్రుతమప్రమత్తం మేధావినం బ్రహ్మచర్యోపపన్నమ్, అస్మా ఇమా ముపసన్నాయ సమ్యక్పరీక్ష్య దద్యాత్ వైష్ణవీమాత్మనిష్ఠామితి. అథ హైనం శ్రీరామ

చంద్రం మారుతిః పప్రచ్ఛ, ఋగ్వేదాది విభాగేన పృథక్ఛాంతి మనుబ్రూహీతి సహోవాచ శ్రీరామః :—ఐతరేయ కౌషీతకీ నాదబిందూత్మబోధ నిర్వాణ ముద్గలాక్షమాలికా త్రిపురా సౌభాగ్య బహ్వృచానా మృగ్వేదగతానాం దశసంఖ్యాకానా ముపనిషదాం వాఙ్మే మనసీతి శాంతిః[11]

తా:- పై విషయము వేదఋక్కుచేత చెప్పబడినది. బ్రాహ్మవిద్య బ్రహ్మణుని దగ్గరకుపోయి ఈరీతిగా చెప్పెను. "నన్ను రక్షించుము. నేను నీకు నిధివలెనుండి కాపాడెదను. నన్ను అసూయాపరునకు, కుటిలబుద్ధి కలవానికి, మోసగానికి బోధించకుము. నేను నీకు సకలవాంఛలను నెరవేర్చగలను" అని. వేదవిద్య తెలిసినవానికి, అప్రమత్తునకు, మేధావికి, బ్రహ్మచర్య సంపన్నునకు, శరణార్థుడగు ముముక్షువునకు, వారిని సరిగా పరీక్షించి, విష్ణుసంబంధమగు నీ ఆత్మనిష్ఠను బోధించవలెను. ఆ పిమ్మట మారుతి ఋగ్వేదాది విభాగములతో వేరువేరుగా శాంతిపాఠములను చెప్పుము. అని శ్రీరామచంద్రుని ప్రశ్నించెను. శ్రీరాముడు ఈరీతిగా పలికెను: ఈ మంత్రములో తెలిపిన 10 ఉపనిషత్తులకు "వాఙ్మే మనసి ప్రతిష్ఠితా..." అను శాంతి పాఠము చెప్పబడియున్నది.

మం.శ్లో॥ ఈశావాస్య బృహదారణ్యక జాబాల హంస పరమహంస సుబాల మంత్రికా నిరాలంబ త్రిశిఖిబ్రాహ్మణ మండలబ్రాహ్మణాద్వయతారక పైంగల భిక్షు తురీయాతీతాధ్యాత్మ తారసార యాజ్ఞవల్క్య శాట్యాయనీ ముక్తికానాం శుక్లయజుర్వేదగతానా మేకోనవింశతి సంఖ్యాకానా ముపనిషదాం పూర్ణమదఇతి శాంతిః[12]

తా:- ఈ మంత్రములో తెలిపిన శుక్లయజుర్వేద సంబంధమైన 19 ఉపనిషత్తులకు "పూర్ణమదః పూర్ణమిదమ్..." అను శాంతిపాఠము చెప్పబడినది.

మం.శ్లో॥ కఠవల్లి తైత్తిరీయక బ్రహ్మ కైవల్య శ్వేతాశ్వతర గర్భ నారాయణామృతబింద్వమృతనాద కాలాగ్నిరుద్ర క్షురికా సర్వసార శుకరహస్య తేజోబిందు ధ్యానబిందు బ్రహ్మవిద్యా యోగతత్వ దక్షిణామూర్తి స్కంద శారీరక యోగశిఖైకాక్షరాక్ష్యవధూత కఠరుద్ర రుద్రహృదయ యోగకుండలినీ పంచబ్రహ్మ ప్రాణాగ్నిహోత్ర వరాహ కలిసంతారణ సరస్వతీ రహస్యానాం కృష్ణయజుర్వేదగతానాం ద్వాత్రింశ త్సంఖ్యాకానా ముపనిషదాం సహనావవత్వితి శాంతిః[13]

తా:- ఈ మంత్రములో తెలిపిన కృష్ణయజుర్వేదమునకు సంబంధించిన 32 ఉపనిషత్తులకు "సహనావవతు..." అను శాంతి పాఠము చెప్పబడియున్నది.

మం.శ్లో॥ కేన ఛాందోగ్యారుణి మైత్రాయణి మైత్రేయీ వజ్రసూచిక యోగచూడామణి వాసుదేవ మహత్సన్న్యాస అవ్యక్త కుండికా సావిత్రీ రుద్రాక్షజాబాల దర్శన జాబాలీనాం సామవేద గతానాం షోడశసంఖ్యాకానా ముపనిషదా మాప్యాయంత్వితి శాంతిః[14]

తా:- పైన తెలిపిన ఈ 16 ఉపనిషత్తులు సామవేదాంతర్గతమైనవి. ఈ యుపనిషత్తులకు "ఆప్యాయంతు మమాంగాని..." అను శాంతిపాఠము చెప్పబడియున్నది.

మం.శ్లో॥ ప్రశ్న ముండక మాండూక్యాఽథర్వశిరోఽథర్వశిఖా బృహజ్జాబాల నృసింహతాపనీ నారదపరివ్రాజక సీతా శరభ మహానారాయణ రామరహస్య రామతాపనీ శాండిల్య పరమహంస పరివ్రాజకాన్నపూర్ణా సూర్యాత్మా పాశుపత పరబ్రహ్మ త్రిపురతాపన దేవీ భావనా భస్మజాబాల గణపతి మహావాక్య గోపాలతపన కృష్ణ హయగ్రీవ దత్తాత్రేయ గారుడానా మథర్వ వేదగతానా మేకత్రింశ త్సంఖ్యాకానా ముపనిషదాం భద్రం కర్ణేభిరితి శాంతిః[15]

తా:- ఈ మంత్రములో తెలిపిన 31 ఉపనిషత్తులు అథర్వణ వేదాంతర్గతమైనవి. ఈ ఉపనిషత్తులకు "భద్రం కర్ణేభిః..." అను శాంతిపాఠము చెప్పబడియున్నది.

మం.శ్లో॥ ముముక్షవః పురుషా స్సాధనచతుష్టయసంపన్నాః శ్రద్ధావంతం సత్కులభవం శ్రోత్రియం శాస్త్రవాత్సల్యం గుణవంత మకుటిలం సర్వభూతహితేరతం దయాసముద్రం సద్గురుం విధివదుపసంగమ్యోపహార పాణయ అష్టోత్తరశతోపనిషదం విధివదధీత్య శ్రవణ మనన నిదిధ్యాసనాని నైరంతర్యేణ కృత్వా ప్రారబ్ధక్షయా ద్దేహత్రయభంగం ప్రాప్యోపాధి వినిర్ముక్త ఘటాకాశవ త్పరిపూర్ణతామేతి విదేహముక్తి స్సైవ కైవల్యముక్తి రితి, అతఏవ బ్రహ్మలోకస్థా అపి బ్రహ్మముఖా ద్వేదాంతశ్రవణాది కృత్వా తేన సహ కైవల్యం లభంతే, అత స్సర్వేషాం కైవల్యముక్తిః జ్ఞానమాత్రేణోక్తా న కర్మసాంఖ్యయోగోపాసనాదిభి రిత్యుపనిషత్[16]

తా:- ముముక్షువులు సాధన చతుష్టయ సంపన్నులై, శ్రద్ధావంతులై, సత్కుల సంభవుడును శ్రోత్రియుడును శాస్త్ర వాత్సల్యముగలవాడును సద్గుణవంతుడును కుటిల రహితుడును సర్వభూత హితుడును దయాసముద్రుడును అగు సద్గురువును, విధివిధానముగా సమీపించి, శాస్త్రోక్త ప్రకారముగా 108 ఉపనిషత్తులను అధ్యయనముచేసి, శ్రవణ

మనన నిదిధ్యాసములను నిరంతరముచేసి, ఆ రీతిగా ప్రారబ్ధమును నశింపచేసికొని, శరీరత్రయ భంగమును పొంది, ఉపాధి శూన్య ఘటాకాశము రీతిగా పరిపూర్ణత్వమును పొందుచున్నాడు. ఆ పరిపూర్ణత్వమే విదేహముక్తి. అట్టి పూర్ణత్వమే కైవల్యముక్తి గూడ అగును. ఇట్టిముక్తి ఆత్మజ్ఞానమువలన కలుగును. అట్టిజ్ఞాని బ్రహ్మలోకమునందున్నను, బ్రహ్మ ముఖమునుండియే వేదాంతశ్రవణము చేసినవాడై ఆ బ్రహ్మతోసహా కైవల్యముక్తిని పొందుచున్నాడు. అందువలన అందరికి కైవల్యముక్తి ఆత్మజ్ఞాన మార్గమువలననే సాధ్యమగునని చెప్పబడినది. కర్మ సాంఖ్య యోగ ఉపాసనలతో కైవల్యముక్తి చెప్పబడలేదు. ఇదియే ఉపనిషత్ యొక్క బోధ.

ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ అథ హైనం శ్రీరామచంద్రం మారుతిః పప్రచ్ఛ, కేయం జీవన్ముక్తిః కేయం విదేహముక్తిః కిం వా తత్ర ప్రమాణం కథం వా తత్సిద్ధి స్సిద్ధ్యా వా కిం ప్రయోజన మితి, సహోవాచ శ్రీరామః :— పురుషస్య కర్తృత్వభోక్తృత్వ సుఖదుఃఖాదిలక్షణ శ్చిత్తధర్మః క్లేశరూపత్వాద్బంధో భవతి, తన్నిరోధనం జీవన్ముక్తిః, ఉపాధి వినిర్ముక్త ఘటాకాశవత్ ప్రారబ్ధక్షయాద్విదేహముక్తిః, జీవన్ముక్తి విదేహముక్త్యో రష్టోత్తరశతోపనిషదః ప్రమాణమ్, కర్తృత్వాది దుఃఖనివృత్తిద్వారా నిత్యానందావాప్తిః ప్రయోజనం భవతి, తత్పురుష ప్రయత్నసాధ్యో భవతి[1]

తా:- శ్రీమారుతి శ్రీరామచంద్రుని ఈరీతిగా అడిగెను. జీవన్ముక్తి అనగా నెయ్యది? విదేహముక్తి అనగా నెయ్యది? ఈ రెండు ముక్తులకు ప్రమాణ మెద్ది? ఇవి యేరీతిగా సిద్ధించును? సిద్ధించుటవలన నేమి ప్రయోజనము? శ్రీరాముడు చెప్పెను: పురుషుడు తానే సర్వకర్తననియు సర్వభోక్తననియు సుఖదుఃఖాదులను అనుభవించు చున్నాననియు నున్నగు చిత్తధర్మములను, తనయందారోపించుకొను చున్నందున క్లేశరూపములతో బంధము లేర్పడుచున్నవి. అట్టి బంధములనుండి విముక్తుడగుటయే జీవన్ముక్తి అని చెప్పబడుచున్నది. కుండ పగిలిన వెంటనే కుండలోనున్న ఆకాశము మహాకాశముగా నున్నరీతిగా, ప్రారబ్ధము నశించిన వెంటనే విదేహముక్తి ప్రాప్తించుచున్నది. జీవన్ముక్తి, విదేహ ముక్తులకు 108 ఉపనిషత్తులు ప్రమాణము, కర్తృత్వాది దుఃఖములు తొలగిపోవుటద్వారా నిత్యానందము లభించుట ప్రయోజనము, ఇయ్యది పురుష ప్రయత్నముతో సాధ్యపడుచున్నది.

మం.శ్లో॥ యథా పుత్రకామేష్టినా పుత్రం వాణిజ్యాదినా విత్తం జ్యోతిష్టోమేన స్వర్గం తథా పురుష ప్రయత్న సాధ్యవేదాంతశ్రవణాది జనిత సమాధినా జీవన్ముక్త్యాదిలాభో భవతి, సర్వవాసనాక్షయా త్తల్లాభః, అత్ర శ్లోకాః. ఉచ్ఛాస్త్రం శాస్త్రితం చేతి పౌరుషం ద్వివిధం మతమ్, తత్రోచ్ఛాస్త్ర మనర్థాయ పరమార్థాయ శాస్త్రితమ్, లోక వాసనయా జంతో శ్శాస్త్ర వాసనయాఽపిచ, దేహ వాసనయా జ్ఞానం యథా తన్నైవ జాయతే[2]

తా:- ఏరీతిగా పుత్రకామేష్టివలన పుత్రుని, వ్యాపారాదులవలన విత్తమును, జ్యోతిష్టోమయాగముతో స్వర్గమును పొందుచున్నారో, అదేరీతిగా పురుషప్రయత్న సాధ్యమైన వేదాంతశ్రవణాదులచే కలుగు ధ్యాన, సమాధినిష్ఠలచే జీవన్ముక్తి లాభము చేకూరును. సమస్త వాసనలు క్షయించుటచే అట్టి లాభము సిద్ధించును. - ఈ విషయములలో శ్లోకములు కలవు. ఉచ్ఛాస్త్ర పౌరుషము, శాస్త్రీయ పౌరుషము అని పౌరుషము రెండు విధములు (రకములు)గా చెప్పబడినది. ఆ రెండు విధములైన పౌరుషములలోను, ఉచ్ఛాస్త్రపౌరుషమును మాత్రమే ఆశ్రయించి యుండుట సర్వానర్థములకు కారణమగుచున్నది. శాస్త్రీయ పౌరుషము పరమార్థమునకు కారణమగుచున్నది. లోకవాసనతోడను, శాస్త్రవాసన చేతను, మరియు దేహవాసనవలనను జంతువునకు (జీవునకు) జ్ఞానము కలుగనే కలుగదు.

మం.శ్లో॥ ద్వివిధో వాసనావ్యూహః శుభశ్చైవాశుభశ్చ తే, వాసనౌఘేన శుద్ధేన తత్రచేదను నీయసే, తత్క్రమేణాశు తేనైవ మామకం పదమాప్నుహి, అథ చే దశుభో భావః త్వాం యోజయతి సంకటే, ప్రాక్తన స్తదసౌ యత్నాజ్జేతవ్యో భవతా కపే, శుభాశుభాభ్యాం మార్గాభ్యాం వహంతీ వాసనా సరిత్, పౌరుషేణ ప్రయత్నేన యోజనీయా శుభే పథి, అశుభేషు సమావిష్టం శుభేష్వేవావతారయేత్, అశుభాచ్చాలితం యాతి శుభం తస్మాద పీతరత్, పౌరుషేణ ప్రయత్నేన లాలయే చ్చిత్తబాలకమ్, ద్రాగభ్యాసవశాద్యాతి యదా తే వాసనోదయమ్, తదాభ్యాసస్య సాఫల్యం విద్ధి త్వ మరిమర్దన[8]

తా:- వాసనలు రెండు రకములుగా నుండును. శుభ వాసనలు, అశుభవాసనలు అని, ఆ రెండు విధములగు వాసనలలో నీవు పరిశుద్ధములగు వాసనల ప్రకారము ప్రవర్తించుచు, ఆ శుభవాసనలను ప్రవాహముగా సర్వదా అనుభవించుచున్నచో, క్రమక్రమముగా జీవన్ముక్తి పదవినిచేరి చివరకు నా పదవిని చేరెదవు. వానరశ్రేష్ఠా! పూర్వపుటశుభ వాసనలు, భావములు నిన్ను సంసార సంకటమున పడవేయునేని, ప్రయత్న పూర్వకముగ వానిని (శుభవాసనల ద్వారా) నీవు జయించవలెను. వాసనలు, శుభవాసనలు అశుభవాసనలు అని రెండు మార్గములద్వారా ప్రవహించుచున్నవి. పురుష ప్రయత్నముతో అశుభమార్గమును నిరోధించి, శుభమార్గములోనే దానిని మరలించవలెను.— పురుష ప్రయత్నముతో మోక్ష పురుషార్థమునిచ్చు వివేకముతో వాసనా నదిని శుభమార్గములో ప్రవహింప జేయవలసియున్నది. అశుభ మార్గములో గట్టిగా చొచ్చుకొని పోయియున్న వాసనా నదిని శుభమార్గములలోనికి తీసుకొనిరావలెను. అశుభమార్గమునుండి మరలింపబడిన వాసనా ప్రవాహము శుభమార్గములో ప్రవహించును. అందువలన మనస్సును వివేకముతో త్రిప్పవలెను. పురుష ప్రయత్నముతో చిత్తమను బాలకుని లాలించి వశము చేసికొనవలెను.— పైన చెప్పిన విధముగా శుభవాసనల యందును, శుభాచరణమునందును నిమగ్నమై అశుభవాసనలనుండి దృష్టిని మరలించుచున్నచో అట్టి అభ్యాసమును బ్రహ్మాభ్యాసమని చెప్పెదరు. ఆ శుభవాసనోదయముతో ఫలసిద్ధి ప్రాప్తించును. అరిమర్దనా! నీవు తెలిసికొనుము.

మం.శ్లో॥ సందిగ్ధాయామపి భృశం శుభామేవ సమాచరేత్, శుభాయాం వాసనావృద్ధౌ న దోషాయ మరుత్సుత, వాసనాక్షయవిజ్ఞాన మనోనాశా మహామతే, సమకాలం చిరాభ్యస్తా భవంతి

ఫలదా మతాః, త్రయమేతే సమం యావ న్నాభ్యస్తాచ పునః పునః, తావ న్న పదసం ప్రాప్తి ర్భవత్యపి సమా శతైః, ఏకైకశో నిషేవ్యంతే యద్యేతే చిరమవ్యలమ్, తన్న సిద్ధిం ప్రయచ్ఛంతి మంత్రా స్సంకీర్తితా ఇవ, త్రిభిరేతై శ్చిరాభ్యస్తైః హృదయగ్రంథయో దృఢాః, నిశ్శంకమేవ త్రుట్యంతి బిసచ్ఛేదాద్గుణా ఇవ, జన్మాంతరశతాభ్యస్తా మిథ్యా సంసార వాసనా, సా చిరాభ్యాసయోగేన వినా న క్షీయతే క్వచిత్[4]

తా:- ఓ మారుతీ! ఒకవేళ శుభవాసనోదయము అయినదో లేదో అని సందిగ్ధముగా నున్నప్పుడు గూడ బ్రహ్మాభ్యాసమునందు నిమగ్నుడవై శుభవాసనలయందే చక్కగా నడిపించుము. బ్రహ్మాభ్యాసమువలన వాసనలు శుభ మార్గమునందే నడచుచున్నచో అశుభవాసనలయొక్క దోషము క్రమముగా నశించును. - మహామతీ! వాసనాక్షయము, తత్త్వజ్ఞానము, మనోనాశము ఈ ౩ సాధనలను సమానముగా చిరకాలము అభ్యసించినచో మోక్షఫలము ప్రాప్తించునని విజ్ఞులు భావింతురు. ఈ ౩ సాధనలను క్రమముగా నిరంతరము అభ్యాసము చేయనిచో వందల సంవత్సరములకైనను మోక్షము లభించదు, ఈ ౩ సాధనలను ఎవరు చక్కగా అభ్యాసము చేయరో, వారలకు దోషయుక్త మంత్రోచ్చారణ ఫలమును ఈయనిరీతిగా, ఈ మూడు సాధనలు గూడ ఫలితములను ఈయవు. ఈ ౩ సాధనలను నిరంతరము అభ్యాసము చేయుచున్నచో, తామర తూడును ఛేదించినప్పుడు అందున్న దారముగూడ తెగిపోవునట్లుగా, హృదయ గ్రంథులు ఛేదింపబడును. వందలకొలది పూర్వజన్మలయందు అభ్యసింపబడిన మిథ్యా సంసార వాసన, నిరంతరాభ్యాసము చేయనిచో ఎన్నటికి నశించిపోదు.

మం.శ్లో॥ తస్మాత్సౌమ్య ప్రయత్నేన పౌరుషేణ వివేకినా, భోగేచ్ఛాం దూరత స్త్యక్త్వా త్రయమేవ సమాశ్రయ, తస్మా ద్వాసనయా యుక్తం మనోబద్ధం విదుర్బుధాః, సమ్యగ్వాసనయా త్యక్తం ముక్తమి త్యభిధీయతే, మనోనిర్వాసనీభావ మాచరాశు మహాకపే, సమ్యగాలోకనా త్సత్యా ద్వాసనా ప్రవిలీయతే, వాసనావిలయే చేత శ్శమ మాయాతి దీపవత్, వాసనాం సంపరిత్యజ్య మయిచిన్మాత్రవిగ్రహే, య స్తిష్ఠతి గతవ్యగ్రస్సోఽహం సచ్చిత్సుఖాత్మకః, సమాధి మథ కర్మాణి మాకరోతు కరోతువా, హృదయే నాత్త సర్వేహో ముక్తఏ వోత్త మాశయః[౫]

తా:- అందువలన సౌమ్యా! వివేకసహిత పురుష ప్రయత్నముతో భోగేచ్ఛను సుదూరముగా త్యజించి, వాసనాక్షయాది ౩ సాధనలను శ్రద్ధగా ఆచరించుము. - (అశుభ) వాసనలతోఁగూడియున్న మనస్సు బద్ధమని పెద్దలు చెప్పుదురు. వాసనారహితమగు మనస్సు ముక్తమని చెప్పఁబడును. ఓ కపీశ్వరా! మనస్సును శీఘ్రముగ వాసనా రహితముగ చేయుము. సత్యమును (యథార్థమును) లెస్సగ అవలోకించుటచే వాసన నశించిపోవుచున్నది. వాసన నశించుటచే చిత్తము తైలరహిత దీపమువలె శమించిపోవును. వాసనను పూర్తిగా పరిత్యజించి చిన్మాత్రస్వరూపుఁడనైన నాయందు

(అన్వయించు) ఏవిధమైన వేగిరపాటులేక నిశ్చింతగ నెలకొనియున్నవాడు సచ్చిదానందస్వరూపుడై యుండును మానవుడు సమాధిస్థుడై యుండుగాక! లేక కర్మలను చేయుచుండుగాక! హృదయమందు పొందబడిన సమస్త వాంఛలుగల (పరిపూర్ణత్వమును పొందిన) ఉత్తమాశయుడు ముక్తుడే యగుచున్నాడు.

మం.శ్లో॥ నైష్కర్మ్యేణ నతస్యార్థ స్తస్యార్థోఽస్తి న కర్మభిః, న సమాధాన జాప్యాభ్యాం యస్య నిర్వాసనం మనః, సంత్యక్తవాసనా న్మౌనా ధృతే నాస్త్యుత్తమం పదమ్, వాసనా హీన మప్యేత చ్చక్షురాదీంద్రియం స్వతః, ప్రవర్తతే బహిః స్వార్థే వాసనామాత్రకారణమ్, అయత్నోపనతేష్వక్షిదృగ్ద్రవ్యేషు యథా పునః, నీరాగమేవ పతతి తద్వత్కార్యేషు ధీరధీః, భావసంవిత్ ప్రకటితా మనురూపాం చ మారుతే, చిత్తస్యోత్పత్త్యుపరమం హంసవా మునయో విదుః, దృఢాభ్యస్త పదార్థైకభావనా దతిచంచలమ్, చిత్తం సంజాయతే జన్మ జరామరణ కారణమ్ [౬]

తా:- ఎవనియొక్క మనస్సు వాసనా శూన్యముగ నున్నదో, అట్టి జ్ఞానికి కర్మలను చేయనందువలనగాని, కర్మలను చేయుచుండుటవలనగాని, సమాధియందుండుటగాని, జపము చేయుచుండుటవలనగాని, ప్రయోజనములేదు. వాసనా రహితముగా మౌనముగానుండు స్థితికంటె ఉత్తమ పదము మరియొకటి లేనేలేదు. - వాసనా శూన్యములగు ఇంద్రియములు సంస్కారబలముతో ప్రేరేపింపబడినవై ఆయా విషయములయందు ప్రవర్తించుచున్నవి. చక్షురాదీంద్రియములు బాహ్య పదార్థములను స్వీకరించుటకు పూర్వవాసనలే కారణముగా నున్నవి. - చక్షురాదీంద్రియములు రూపాదులగు విషయములలో ఏరీతిగా ప్రవర్తించుచున్నవో, అదేరీతిగా జ్ఞాని తాను ప్రవర్తించు కార్యములయందు రాగ రహితముగా ప్రవర్తించుచున్నాడు. - మారుతీ! చిత్తములో జన్మించిన భావము ప్రకారము ప్రవర్తించుచున్నను హంసవలె జ్ఞాని మంచిని మాత్రమే గ్రహించుచుండును. - దృఢముగ అభ్యసింపబడిన పదార్థభావనవలన అత్యంత చంచలమగు చిత్తము జన్మ జరా మరణ కారణమగుచున్నది.

మం.శ్లో॥ వాసనావశతః ప్రాణ స్పంద స్తేనచ వాసనా, క్రియతే చిత్తబీజస్య తేన బీజాంకుర క్రమః, ద్వే బీజే చిత్తవృక్షస్య ప్రాణస్పందన వాసనే, ఏకస్మింశ్చ తయోః క్షీణే క్షిప్రం ద్వే అపి నశ్యతః, అసంగవ్యవహారత్వాత్ భవభావనవర్జనాత్, శరీరనాశదర్శిత్వా ద్వాసనా న ప్రవర్తతే, వాసనాసంపరిత్యాగా చ్చిత్తం గచ్ఛత్యచిత్తతామ్, అవాసనత్వా త్సతతం యదా నమనుతే మనః, అమనస్తా తదోదేతి పరమోప శమప్రదా, అవ్యుత్పన్నమనా యావ ద్భవా నజ్ఞాత తత్పదః, గురుశాస్త్ర ప్రమాణై స్తు నిర్ణీతం తావదాచర [౭]

తా:- వాసనలయొక్క కారణమువలన ప్రాణములయొక్క స్పందన యేర్పడుచున్నది. ప్రాణస్పందనవలన తిరిగి వాసనలు పుట్టుచున్నవి. వాసనలవలన మరల ప్రాణస్పందన జనించుచున్నది. ఈ రీతిగా బీజాంకురముయొక్క క్రమ విహారము కలుగుచున్నది.— చిత్తము అనెడి ఈ వృక్షమునకు ప్రాణస్పందనము, వాసనలు అను రెండు బీజములున్నవి. ఆ బీజములలో ఏ ఒక్క బీజము నశించినను, రెండవ బీజము గూడ వెంటనే నశించుచున్నది.— సంగరహితముగా వ్యవహారములు చేయుటవలనను, సంసారభావనను పర్జించుటవలనను, వాసన జనించకుండ ఉండును. వాసనా పరిత్యాగము (పుట్టకుండుట) వలన చిత్తము అచిత్త్వమును పొందును.— వాసనలు నశించుటవలన మనస్సు సంకల్పరహిత మగును, అపుడు పరమశాంతిప్రదమగు అమనస్కత్వము ప్రాప్తించును. మనస్సు వాసనారహితము కానంతవరకు పరతత్త్వమును తెలియలేవు. కావున అపుడు గురుశాస్త్ర ప్రమాణములచే నిశ్చయింపబడిన కార్యమును ఆచరించు చుండుము.

మం.శ్లో॥ తతః పక్వకషాయేన నూనం విజ్ఞాతవస్తునా, శుభోఽప్యసౌ త్వయా త్యాజ్యో వాసనౌఘో నిరాధినా, ద్వివిధశ్చిత్తనాశోఽస్తి సరూపోఽరూప ఏవచ, జీవన్ముక్తౌ సరూపస్స్యాదరూపో దేహముక్తిగః, అస్య నాశ మిదానీం త్వం పావనే శృణు సాదరమ్, చిత్తనాశాభిధానం హి యదా తే విద్యతే పునః, మైత్ర్యాదిభి ర్గుణైర్యుక్తశ్శాంతి మేతి న సంశయః, భూయో జన్మ వినిర్ముక్తం జీవన్ముక్తస్య తన్మనః, సరూపోఽసౌ మనో నాశో జీవన్ముక్తస్య విద్యతే, అరూపస్తు మనో నాశో వై దేహీ ముక్తిగో భవేత్ [8]

తా:- అందువలన చిత్తశుద్ధిని సాధించి, పరబ్రహ్మ విజ్ఞానముతో ప్రశాంతచిత్తుడవైన నీవు శుభసంస్కార విశేషమును కూడ పరిత్యజించవలెను. చిత్తనాశము రెండు రూపములుగా నున్నది; ఒకటి సరూపము, రెండు అరూపము. జీవన్ముక్తునియందు సరూపనాశమని చెప్పెదరు. విదేహముక్తియందు అరూపనాశమని చెప్పెదరు. ఆంజనేయా! ఈ మనోనాశమును గురించి శ్రద్ధగా శ్రవణము చేయుము. ఎప్పుడు చిత్తనాశమను పేరుగల సమాధి కలుగుచున్నదో, అప్పుడు మైత్రి మున్నగు గుణములతో పరమశాంతిని పొందుచున్నావు. ఇందులో సంశయములేదు.— జీవన్ముక్తుని యొక్క ఆ మనస్సు మరల జన్మలేనిదిగా అగుచున్నది. ఈ సరూప మనోనాశము జీవన్ముక్తునికే ప్రాప్తించును. అరూప మనోనాశము విదేహముక్తిలో కలుగుచున్నది.

మం.శ్లో॥ సహప్రాంకురశాఖాత్మ ఫలపల్లవశాలినః, అస్య సంసారవృక్షస్య మనోమూలమిదం స్థితమ్, సంకల్ప ఏవ తన్మన్యే సంకల్పోపశమేన తత్, శోషయాశు యథాశోష మేతి సంసారపాదపః, ఉపాయ ఏక ఏవాస్తి మనసస్స్వస్య నిగ్రహే, మనసోఽభ్యుదయోనాశో మనోనాశో మహోదయః, జ్ఞ మనోనాశమభ్యేతి మనోఽజ్ఞస్య హి శృంఖలా, తావన్నిశీవ వేతాళా వల్గంతి హృది వాసనాః, ఏకతత్త్వ దృఢాభ్యాసాద్యావన్న విజితం మనః ప్రక్షీణ చిత్తదర్పస్య నిగృహీతేంద్రియద్విషః, పద్మిన్య ఇవ హేమంతే క్షీయంతే భోగవాసనాః [9]

తా:- వేలాది అంతరములు, శాఖలు, ఫలములు, చిగుళ్ళు, మున్నగువానితో కూడిన ఈ సంసారమను వృక్షమునకు మనస్సే మూలముగా నున్నది. సంకల్పమే మనస్సుని బావింతును. సంకల్పము శమించినపుడు సంసార వృక్షము ఎండిపోవును. కావున సంకల్పరాహిత్యముచే సంసారవృక్షమును శీఘ్రముగ శుష్కింపఁజేయుము — తన యొక్క మనస్సును నిగ్రహించుటకు ఏకైక ఉపాయమొక్కటి యున్నది. మనస్సు వాసనా శూన్యమై ఆత్మయందు లీనమై యుండుటయే మనోనాశము. అట్టి మనోనాశము యథార్థముగ మహోదయమే అగుచున్నది. జ్ఞానికి మనస్సు నశించును. అజ్ఞానికి మనస్సే సంకెళ్ళవలె బంధించును — ఏకతత్త్వ (ఆత్మ తత్త్వ) మును దృఢముగా అభ్యాసము చేయుటవలన మనస్సు జయింపబడగలదు. మనోజయము జరుగునంతవరకు, రాత్రి సమయములో బేతాళములు బాధించు రీతిగా, హృదయములో వాసనలు విజృంభించి బాధించుచునే యుండును.— చిత్తముయొక్క దర్పమును నశింప జేసినవాడును, ఇంద్రియ శత్రువులను జయించినవాడును, అగు జ్ఞానికి, హేమంత ఋతువునందు తామరతీగెలు నశించు రీతిగా, భోగవాసనలు నశించును.

మం.శ్లో॥ హస్తం హస్తేన సంపీడ్య దంతైర్దంతాన్విచూర్ణ్యచ, అంగాన్యంగైః స్సమాక్రమ్య జయేదాదౌ స్వకం మనః, ఉపవిశ్యోపవిశ్యైకం చింతకేన ముహుర్ముహుః న శక్యతే మనోజేతుం వినా యుక్తి మనిందితామ్, అంకుశేన వినా మత్తో యథా దుష్టమతంగజః, అధ్యాత్మవిద్యాధిగమ స్సాధుసంగతిరేవచ, వాసనాసంపరిత్యాగః, ప్రాణస్పందనిరోధనమ్, ఏతా స్తా యుక్తయః పుష్టా స్సంతి చిత్తజయే కిల, సతీషు యుక్తిష్వేతాసు హఠా న్నియమయంతి యే, చేతసో దీపముత్సృజ్య విచిన్వంతి తమోఞ్జనైః [10]

తా:- హస్తమును హస్తముతో నలిపి, దంతములను దంతములతో కొరికి, అవయవములను అవయవములతో పీడించి ముందుగా తన మనస్సును జయించవలెను. - చక్కగా కూర్చొని మాటి మాటికి ఒకే చింతనతో ప్రయత్నించవలెను. అంకుశములేనిచో దుష్టమగు ఏనుఁగును జయింపలేనిరీతిగా, ఉత్తమమైన యుక్తిలేనిచో మనస్సును జయించుట, అశక్యముగా నుండును. అధ్యాత్మ విద్యాప్రాప్తి, సాధుజనసాంగత్యము, వాసనాత్యాగము, ప్రాణాయామము- అను ఈ యుక్తులు చిత్తమును జయించుటకు గట్టిగా ఉపకరించును. పైన తెలిపిన ఈ యుపాయములను పరిత్యజించి, ఎవరు హఠయోగాది యోగాభ్యాసములతో చిత్తమును జయింపగోరుచున్నారో, అట్టివారు చీకటిలో తిరుగుటకు దీపమును పరిత్యజించి కాటుకయొక్క సహాయమును తీసికొని అన్వేషించువారలే అగుచున్నారు.

మం.శ్లో॥ విమూఢాః కర్తుముద్యుక్తా యే హఠా చ్చేతసోజయమ్, తే నిబధ్నంతి నాగేంద్ర మున్మత్తం బిసతంతుభిః, ద్వే బీజే చిత్తవృక్షస్య వృత్తివ్రతతిధారిణః, ఏకం ప్రాణపరిస్పందో ద్వితీయం దృఢభావనా, సా హి సర్వగతా సంవిత్ ప్రాణస్పందేన చాల్యతే, చిత్తైకాగ్ర్యాద్యతో జ్ఞాన ముక్తం సముపజాయతే, తత్సాధనమథోధ్యానం యథావదుపదిశ్యతే, విలాప్య వికృతిం కృత్స్నాం సంభవ వ్యత్యయక్రమాత్, పరిశిష్టంచ

చిన్మాత్రం చిదానందం విచింతయ, అపానేఽస్తంగతే ప్రాణో యావ న్నాభ్యుదితో హృది, తావత్సా కుంభకావస్థా యోగిభి ర్యానుభూయతే[11]

తా:- మూర్ఖులు హఠయోగాది అభ్యాసములను చేసి మనస్సుని జయించవలెనని ప్రయత్నించుచున్నారు. అట్టివారు మదగజేంద్రమును తామరకాడలతో బంధించు ప్రయత్నమును చేయుచున్నారు. వృత్తులను లతలను ధరించియున్న చిత్తవృక్షమునకు ప్రాణసంచలనము, దృఢభావన అను రెండు బీజములు కలవు. సర్వగతముగానున్న ఆ విశ్రాంతి ప్రాణ స్పందనముతో చలింపబడుచున్నది. చిత్తముయొక్క యేకాగ్రత కలిగిన వెంటనే ఆత్మజ్ఞానము లించుచున్నది. ఆ పిమ్మట దానియొక్క సాధనమగు ధ్యానమును యథావిధిగా ఉపదేశింపబడుచున్నది. వికారము లన్నిటిని తొలగించుకొని, "నేతి, నేతి" (ఇదికాదు, ఇదికాదు)అను పద్ధతిద్వారా దృశ్యభావమును పోగొట్టుకొని శేషించు చిన్మాత్ర చిదానందాత్మనుగూర్చి చింతన చేయుము. అపానవాయువు లయించి యున్నప్పుడు హృదయమునందు ప్రాణ వాయువు చలించకుండ ఉండెడి అవస్థను కుంభకము అని యోగులచే చెప్పబడుచున్నది.

మం.శ్లో॥ బహిరస్తంగతే ప్రాణే యావన్నా పాన ఉద్గతః, తావత్పూర్ణాం సమావస్థాం బహిష్ఠం కుంభకం విదుః, బ్రహ్మాకారమనోవృత్తి ప్రవాహోఽహం కృతిం వినా, సంప్రజ్ఞాత సమాధి స్స్యాత్ ధ్యానాభ్యాస ప్రకర్షతః, ప్రశాంతవృత్తికం చిత్తం పరమానందదీపకమ్, అసం ప్రజ్ఞాత నామాయం సమాధి ర్యోగినాం ప్రియః, ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యం చిదాత్మకమ్, అతద్వ్యావృత్తిరూపోఽసౌ సమాధి ర్మునిభావితః, ఊర్ధ్వ పూర్ణ మధః పూర్ణం మధ్యపూర్ణం శివాత్మకమ్, సాక్షాద్విధిముఖో హ్యేష సమాధిః పారమార్థికః, దృఢభావ నయా త్యక్త పూర్వాపర విచారణమ్, యదాదానం పదార్థస్య వాసనా ప్రతికీర్తితా[12]

తా:- ప్రాణవాయువు బాహ్యముగా నిలిచిపోయినప్పుడు అపానవాయువు బయటకుపోదు. అట్టి పూర్ణమగు సమానావస్థను బాహ్య కుంభకముగా తెలిసికొనుచున్నారు. అహంకార భావన నశించిన పిమ్మట, ధ్యానాభ్యాసమునుండి జనించిన బ్రహ్మాకార మనోవృత్తియొక్క ప్రవాహమునే సంప్రజ్ఞాత సమాధిగా తెలియవలెను. - చిత్తవృత్తులన్నియు నశించి ప్రశాంత దశలో పరమానంద జ్ఞానదీపకముగా యోగులకు ప్రియముగానున్న సమాధిని అసంప్రజ్ఞాత సమాధిగా తెలియవలెను. - ప్రభాశూన్యమైనదియు, అంతర శూన్యమైనదియు, బుద్ధిశూన్యమైనదియు, చిదాత్మకముగా నున్నదియు నగు నీ సమాధిని అతద్ వ్యావృత్తిరూప సమాధిగా యోగులచేత భావించబడినది. ఊర్ధ్వభాగము పూర్ణము, అధో భాగము పూర్ణము మధ్యభాగము గూడ పూర్ణమే. శివాత్మకముగానున్న ఈ సమాధి సాక్షాత్తు విధిరూపమై పారమార్థిక సమాధిగా నున్నది. దృఢభావమువలన పూర్వాపర విచారణ ఏమియులేక ఆయా పదార్థములను గ్రహించుట వాసన యని చెప్పబడును.

మం శ్లో భావితం తీవ్రసంవేగా దాత్మనా యత్తదేవసః భవత్యాశు కపిశ్రేష్ఠ విగతేతరవాసనః తాదృగ్రూపోహి పురుషో వాసనావివశీకృతః సంపశ్యతి యదేవైత త్సద్వస్త్వితి విముహ్యతి వాసనావేగవైచిత్ర్యాత్ స్వరూపం న జహాతితత్, భ్రాంతం పశ్యతి దుర్దృష్టిః సర్వం మదవశాదివ వాసనా ద్వివిధాప్రోక్తా శుద్ధాచ మలినా తథా మలినా జన్మ హేతుస్స్యాచ్ఛుద్ధా జన్మవినాశినీ అజ్ఞాన సుఘనాకారా ఘనాహంకారశాలినీ పునర్జన్మకరీ ప్రోక్తా మలినా వాసనా బుధైః[13]

తా - కపిశ్రేష్ఠా మానవుడు ఇతర చింతలేనివాడై తీవ్ర సంవేగముతో మనస్సు దేనిని చింతనచేయునో ఆ వస్తువుగా ఆతడు ఆ రూపమును పొందుచున్నాడు వాసనా పరవశుడైన మనుష్యుడు తాదృశస్వరూపుడై దేనిని దర్శించునో ఆవస్తువే సద్వస్తువు అని మోహములో పడుచున్నాడు ఆతడు వాసనావేగ వైచిత్ర్యమువలన ఆ వాసనా రూపమును వదలిపెట్టలేడు సత్యదృష్టి లేనివాడై- మదవశుడైనందున సర్వమును భ్రాంతిలోనున్నట్లు చూచుచున్నాడు ఆ వాసన శుద్ధవాసన అనియు మలినవాసన అనియు రెండు విధములుగా నున్నది మలినవాసన జన్మ హేతువుగా నున్నది శుద్ధవాసన జన్మ రాహిత్యమును కలుగజేయుచున్నది మలినవాసన అజ్ఞానమే స్వరూపముగా గలదై ఘనమైన అహంకారముగలదై పునర్జన్మను కలుగజేయునదై (బంధించు చున్నదని) బుధజనులచే చెప్పబడుచున్నది

మం శ్లో॥ పునర్జన్మాంతరం త్యక్త్వా స్థిత స్సంభ్రష్ట బీజవత్, బహుశాస్త్రకథా కంథా రోమంథేన వృథైవకిమ్, అన్వేష్టవ్యం ప్రయత్నేన మారుతే జ్యోతిరాంతరమ్, దర్శనాదర్శనే హిత్వా స్వయం కేవలరూపతః య ఆస్తే కపిశార్దూల బ్రహ్మ నబ్రహ్మవిత్స్వయమ్ అధీత్య చతురో వేదా న్సర్వశాస్త్రా ణ్యనేకశః, బ్రహ్మతత్వం న జానాతి దర్వీపాకరసం యథా స్వదేహాఽశుచిగంధేన న విరజ్యేత యః పుమాన్ విరాగ కారణం తస్య కిమన్యదుపదిశ్యతే అత్యంత మలినో దేహో దేహీ చా త్యంతనిర్మలః ఉభయోరంతరం జ్ఞాత్వా కస్య శౌచం విధీయతే[14]

తా - వేయించిన విత్తనమువలె పునర్జన్మను కలుగజేయలేనట్టి స్థితి యేర్పడవలెను మారుతీ బహుశాస్త్రములకు సంబంధించిన కథలను పల్లించుట వలనను మననము చేయుటవలనను ప్రయోజనమేమి కలదు? అంత కరణములో ఆత్మజ్యోతిని ప్రయత్నపూర్వకముగా అన్వేషించవలెను - కపిశార్దూలా ఏ మానవుడు స్వయముగా దర్శనా దర్శన లోకములను వదలిపెట్టి కేవల పరమాత్మ రూపములో నుండునో ఆతడు బ్రహ్మవేత్త కాదు స్వయముగా బ్రహ్మమే యగుచున్నాడు - 4 వేదములను సర్వశాస్త్రములను అనేక పర్యాయములు పఠించినను అనుభవము లేనిచో గరిటె

వంటకముయొక్క రుచిని తెలిసికొనలేని రీతిగా, మానవుడు పరబ్రహ్మ తత్త్వమును తెలిసికొనలేడు. తన దేహము నందలి దుర్వాసనచేత వైరాగ్యమును పొందని మానవునకు, ఇతర వైరాగ్యము కలిగించుటకై ఇక ఏమి ఉపదేశము చేయవలెను? ఈ దేహము అత్యంత మలినమై యున్నది. దేహియగు ఆత్మ అత్యంత నిర్మలమై యున్నది. దేహాత్మల యొక్క అంతరమును బాగుగా తెలిసియున్న వారికి శౌచముతో ప్రయోజనమేమి కలదు?

మం.శ్లో॥ బంధో హి వాసనాబంధో మోక్ష స్స్యా ద్వాసనాక్షయః, వాసనాం సంపరిత్యజ్య మోక్షార్థిత్వ మపి త్యజ, మానసీర్వాసనాః పూర్వం త్యక్త్వా విషయవాసనాః, మైత్ర్యాది వాసనానామ్నీః గృహాణామలవాసనాః, తాశ్చాప్యంతః పరిత్యజ్య తాభిః వ్యవహర న్నపి, అంతశ్శాంతః సమస్స్నేహో భవచిన్మాత్ర వాసనాః తా మవ్యథ పరిత్యజ్య మనోబుద్ధి సమన్వితామ్, శేష స్థిర సమాధానో మయి త్వం భవ మారుతే[15]

రా:- వాసనా గంధము కలిగియుండుటయే బంధము. వాసనాక్షయమే మోక్షము. వాసనలను పూర్తిగ పరిత్యజించి మోక్షమును గూర్చిన వాంఛలను కూడ విడచిపెట్టుము. ముందు మానసికములైన విషయవాసనలను వదలి మైత్రి, కరుణ మున్నగు పవిత్రవాసనలను గ్రహింపుము. ఆ పిమ్మట వానినికూడ వదలి, వానితో వ్యవహరించు చున్నప్పటికి, లోపల శాంతుడవై సర్వత్ర సమానమైన స్నేహము కలవాడవై చిన్మాత్ర వాసనగలవాడవై యుండుము. మారుతీ! ఆ పిమ్మట మనోబుద్ధి సమన్వితమైన దానిని గూడ పరిత్యజించి, శేషించియున్న నాయందు (ఆత్మయందు) స్థిరముగ ఆసీనుడవై యుండుము.

మం.శ్లో॥ అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్య సుగంధవచ్చ యత్, అనామ గోత్రం మమ రూప మీదృశం భజస్వ నిత్యం పవనాత్మజత్వమ్, దృశి స్వరూపం గగనోపమం పరం సకృద్విభాతం త్వజమేక మక్షరమ్, అలేపకం సర్వగతం య దద్వయం తదేవ చాహం సకలం విముక్త ఓమ్, దృశి స్తు శుద్ధోఽహ మవిక్రియాత్మకో నమేఽస్తి కించిద్విషయస్స్వభావతః, పుర స్తిరశ్చోర్ధ్వ మధశ్చ సర్వత స్సుపూర్ణభూమాహ మితీహ భావయ[16]

రా:- పవనసుతా! శబ్ద, స్పర్శ, రూప, రస, గంధరహితమై, అవ్యయమై, నామగోత్రవర్జితమైన ఈ నా స్వరూపమును నిత్యము భజింపుము. దృక్ - స్వరూపమైనదియు, ఆకాశసదృశమైనదియు, పరమైనదియు, సదా ప్రకాశస్వరూపమైనదియు, జన్మరహితమైనదియు, ఏకమైనదియు, నాశరహితమైనదియు, అసంగమైనదియు, సర్వ వ్యాపకమైనదియు, అద్వయమైనదియు, విముక్తమైనదియు, సర్వ ప్రపంచమున వ్యాపించియున్నదియు, ప్రణవ స్వరూపమును అగు పరబ్రహ్మతత్త్వమే నేనుగా తెలియుము. నేను జ్ఞానస్వరూపుడను, పరిశుద్ధుడను. వికారక్రియా రహితుడను; స్వభావముగా నాకు ఏవిషయములేదు. ముందువెనుకలలోను, పైభాగము క్రింద భాగములలోను, అర్ధము గను, అంతటను నేను సంపూర్ణ పరబ్రహ్మముగా నిండి వ్యాపించియున్నానని భావనచేయుము.

మం.శ్లో॥ అజోఽమరశ్చైవ తథాఽజరోఽమృతః స్వయంప్రభ స్సర్వగతోఽహ మవ్యయః, వ కారణం కార్యమతీత్య నిర్మల స్సదైవ తృప్తోఽహమితీహ భావయ. జీవన్ముక్త పదం త్యక్త్వా స్వదేహే కాలసాత్కృతే, విశత్యదేహ ముక్తత్వం పవనోఽస్పందతా మివ. తదేత దృచాభ్యుక్తం తద్విష్ణోః పరమం పదం, సదా పశ్యంతి సూరయః, దివీవ చక్షురాతతం, తద్విప్రాసో విపన్యవో జాగృవాం స స్సమింధతే, విష్ణోర్యత్పరమం పదమ్. ఓం సత్య మిత్యుపనిషత్ [17] (ముక్తికోపనిషత్సమాప్తా.)

తా:- నేను అజుడను, అమరుడను; అదేరీతిగా అజరుడను అమృతుడను, స్వయం ప్రకాశకుడను, సర్వ గతుడను, అవ్యయుడను, కారణరహితుడను. కార్యమునకు మించియున్న నిర్మలుడను, సర్వదా సంతృప్తుడను, ఈ రీతిగా ఇచ్చట భావన చేయుము. తన దేహము కాలధర్మమును పొందగా, జీవన్ముక్త పదమును త్యజించి; వాయువు ఏది ఏది చివరలో స్తంభించియున్న రీతిగా, విదేహముక్త స్థితిని అనుభవించుచున్నాను. ఈ విషయము సర్వము ఈ ఋక్కుద్వారా చెప్పబడియున్నది. పండితులు విష్ణువుయొక్క ఆ పరమ పదమును, గగనతలములోనున్న సూర్య చంద్ర నక్షత్రములను నేత్రేంద్రియము దర్శించుచున్న రీతిగా, దర్శించుచున్నారు. పరబ్రహ్మమును తెలిసినవారు జాగ్రత్తకలవారై, ఉపాధి వినిర్ముక్తులై తేజోవంతులగుచున్నారు. ఓంకారము సత్యము, ఈ రీతిగా ఉపనిషత్తు. (ముక్తికోపనిషత్తు సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతి పాఠము పేజీ 1063 చూడుము.) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో ఈ ఉపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. —గత్తి సత్యనారాయణగుప్త.) 108 ఉపనిషత్తులు సమాప్తము.

ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః

నారాయణోపనిషత్తులను గురించి

విజ్ఞప్తి:- సుప్రసిద్ధమైన నారాయణోపనిషత్తులు మూడు కలవు. 1. కృష్ణ యజుర్వేదాంతర్గత నారాయణోపనిషత్; 2. అథర్వణ వేదాంతర్గత (త్రిపాద్విభూతి) మహానారాయణోపనిషత్; 3. కృష్ణ యజుర్వేదాంతర్గత నారాయణీయా యాజ్ఞిక్యుపనిషత్. ముక్తికోపనిషత్తు నిర్ణయము ప్రకారము నారాయణీయా యాజ్ఞిక్యుపనిషత్తును ప్రసిద్ధమగు 108 ఉపనిషత్తుల వరుసక్రమములో చేర్చియుండలేదు. అయినను నియ్యది మహత్తర ప్రతిభగల ఉపనిషత్తు గావున జిజ్ఞాసువుల సౌకర్యము నిమిత్తము, (సంపూర్ణముగా) ప్రత్యేకముగా మూల మంత్రములను తాత్పర్యములతో ప్రచురించుచున్నాము. ముముక్షువులు భక్తితో నారాయణీయా యాజ్ఞిక్యుపనిషత్తును గూడ పఠించి ప్రయోజనమును పొందవలెనని ప్రార్థించుచున్నాను.

విన్నవించు — గత్తి సత్యనారాయణ గుప్త.

తైత్తిరీయే ఆరణ్యకే ఖిలకాండే

నారాయణీయా యాజ్ఞిక్యుపనిషత్

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ1064చూడుము)

—శ్రీ సాయణ మాధవాచార్య (విద్యారణ్య) భాష్యానుసారము తాత్పర్యములు వ్రాయబడినవి —

మం శ్లో ఓం అంభస్య పారే భువనస్య మధ్యే నాకస్య పృష్ఠే మహతోమహీయాన్ శుక్రేణ జ్యోతీగ్ంషి సమనుప్రవిష్టః ప్రజాపతి శ్చరతి గర్భే అంతః ( ) యస్మిన్నిదగ్ం సంచ విచైతి సర్వం యస్మి న్దేవా అధివిశ్వే నిషేదుః, తదేవభూతం తదు భవ్యమాఇదం తదక్షరే పరమే, వ్యోమన్ (2) యేనావృతం ఖంచ దివం మహీంచ యేనాదిత్యస్తపతి తేజసా భ్రాజసాచ యమంతస్సముద్రే కవయో వయంతి యదక్షరే పరమే ప్రజాః (3) యతః ప్రసూతా జగతః ప్రసూతీ తోయేన జీవా న్వ్యచ సర్జ భూమ్యామ్, యదోషధీభిః పురుషా న్పశూగ్ంశ్చ వివేశ భూతాని చరాచరాణి (4) అతఃపరం నాన్యదణీయసగ్ంహి పరాత్పరం యన్మహతో మహాన్తమ్ యదేక మవ్యక్త మనన్త రూపం విశ్వం పురాణం తమసః పరస్తాత్ (5)

తా - బహువిధ సముద్ర మధ్యవర్తి జలమునకు పరతీరముననున్న గొప్పదైన లోకాలోక పర్వతముకన్న మహత్తరుడును పృథివ్యాది లోకములకు మధ్యనున్న మేర్వాదులకన్న గొప్పవాడును స్వర్గమునకు పైనున్న బ్రహ్మలోకాదులకన్న మహత్తరుడునైన పరమేశ్వరుడు జీవచైతన్య రూపమైన భాసకముచే నిర్మలములగుటవలన భాసకములైన అంత కరణములను బాగుగా ప్రవేశించినవాడై బ్రహ్మాండ మధ్యమున విరాడ్రూపుడుగా ఉన్నాడు ( ) ఈ సర్వజగత్తున్ను మూలకారణమైన ఏ అవ్యాకృతమున సృష్టికాలమున సముత్పన్నమై సంగతమైనదో సంహారకాలమున విలీనమై విగతమగుచున్నదో హిరణ్యగర్భ విరాడాదులు అగ్నీంద్రాదులును సర్వ దేవతలు మూలకారణమైన ఆ అవ్యక్తమున కధికులై ఆశ్రయించియున్నారు. ఆ సృష్టి సంహారముల కాధార భూతమైన అవ్యాకృతము భూతము వర్తమానము భావియును ఆశ్చర్యము అట్టి అవ్యాకృతము వినాశ రహితమైన ఉత్కృష్టమైన ఆకాశముపరి అమూర్తమైన పరమాత్మయందున్నది (2)

సచ్చిద్రూపమైన ఎవనిచే అంతరిక్ష లోకము ద్యులోకము భూలోకము సర్వమున్ను వ్యాప్తమైనదో ఏ పరమేశ్వరునిచే అనుగ్రహింపబడినవాడై సూర్యుడు తేజస్సు చేతను కిరణరూపమైన దీప్తిచేతను జగత్తును తపింప చేయుచున్నాడో ఏ పరమాత్మను తత్వవేత్తలు సకల జగన్మధ్యమునను వస్త్రమున దారమ లవలె అనుగతులై జగత్తు

వందు బ్రహ్మతత్త్వము ననుగతముగా చూచుచున్నారో, ఆ బ్రహ్మతత్త్వము వినాశరహితము, ఉత్కృష్టమునైన విజ్ఞస్వరూపమున ఉండి ప్రజలను పుట్టించుచున్నది. (3)

ఏ అవ్యాకృత చైతన్యమునుండి జగత్తుయొక్క సృష్టి జరిగెనో, ఆ చైతన్యము భూత పంచకముతో మనుష్య గవాది జీవదేహములను భూమియందు సృష్టించెనో, ఏ చైతన్యము మాయా విశిష్టమై వ్రీహియవాది అన్నమై మనుష్యులను పశువులను స్థావర జంగమ శరీరములన్నిటిని ప్రవేశించెనో, ఆ చైతన్యముచే సర్వజగత్తు కలితమై యున్నది (4).

జగత్కారణమైన శుద్ధవస్తు వెట్టిదనగా-ఏ వస్తువు హిరణ్య గర్భాదులకన్న అత్యంత ముత్కృష్టమో ఏది ఆకాశాదులకన్న మహత్తో, ఏది సజాతీయ విజాతీయ స్వగత భేదరహితమో, ఇంద్రియాగమ్యము, దేశకాలవస్తు పరిచ్ఛేద శూన్యమునై జగదాత్మకమై అనాదిసిద్ధమై అజ్ఞాతముకన్న వేరైయున్నదో, ఆ వస్తువుకన్న ఇతరమైనది మిక్కిలి చిన్నదికాని, మిక్కిలి పెద్దదికానిలేదు (5).

మం.శ్లో॥ తదేవర్తం తదు సత్య మాహు స్తదేవ బ్రహ్మ పరమం కవీనామ్, ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్యనాభిః (6) తదేవాగ్ని స్తద్వాయు స్తత్సూర్య స్తదు చంద్రమాః, తదేవ శుక్ర మమృతం తద్బ్రహ్మ తదాప స్స ప్రజాపతిః (7) సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి, కలాముహూర్తాః కాష్ఠా శ్చాహోరాత్రాశ్చ సర్వశః (8) అర్ధమాసామాసా ఋతవ స్సంవత్సరశ్చ కల్పన్తామ్, స ఆపః ప్రదుఘే ఉభే ఇమే అన్తరిక్షమథోసువః (9) నైనమూర్ధ్వం నతిర్యంచం నమధ్యే పరిజగ్రభత్, నతస్యేశే కశ్చన తస్య నామమహద్యశః. (10)

తా:- (పై మంత్రములో సర్వజగదాత్మక మన్నారే, దానినే చెప్పుచున్నారు.) మనస్సులో ఉన్నదున్నట్లు భావించిన ఋతము, వాక్కుతో చెప్పిన సత్యము - ఈ రెండును అధిష్ఠాన రూపమైన బ్రహ్మయే. వేదశాస్త్ర పారంగతు లకు ప్రమాణముగా ఆదరింపదగిన వేదరూపమైనది బ్రహ్మాత్మకమే. దర్శపౌర్ణమాసాది శ్రౌతకర్మ, వాపీకూపాది స్మార్తకర్మయు బ్రహ్మమే. అట్టి అనేక విధములుగా పుట్టినది, పుట్టుచున్నదియునగు జగత్తు చక్రనాభివలె లోకమున కాధారభూతుడై పరమాత్మ ధరించుచున్నాడు. అగ్ని, వాయువు, సూర్యుడు చంద్రుడును బ్రహ్మయే. పంచభూతములు, విరాడ్రూపుడును బ్రహ్మయే. అవిద్యాదృష్టితో నానారూపమైనది, విద్యా దృష్టితో అఖండమైనదియు బ్రహ్మమే (6,7).

రెప్పపాటు కాలములు, స్వయం ప్రకాశమానుడైన, పురుషుడు, పూర్ణుడునైన పరమేశ్వరుని నుండి పుట్టినవి. కాష్ఠలు, కలలు, ముహూర్తములు, అహోరాత్రములు, లవ త్రుట్యాది సర్వకాల విశేషములును బ్రహ్మ నుండి పుట్టినవి. అర్ధమాసములు, మాసములు, ఋతువులు, సంవత్సరములు అన్నియు పరమేశ్వరుని వలన పుట్టినవే. ఆ పరమేశ్వరుడు

కాలవిశేషోపహితుడై పృథివిని నీటిని సృజించెను అంతరిక్షమును సువర్లోకమును సృష్టించెరు. వాటన్నిందియందు భోగ్యవస్తువులను చేకూర్చెను (8 9)

ఏ పురుషుడును పరమాత్మను ఊర్ధ్వాకృతిగా గాని అడ్డముగా గాని మధ్యనగాని చూడలేదు ఎవడును పరమాత్మను నాకు గ్రహింప వీలుగా ఇట్లుండుమని నియమించలేదు కావుననే పరమాత్మకు స్వతంత్రుడుకనుక మహద్యశుడని పేరు వచ్చినది (9)

మం శ్లో నసందృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్ హృదా మనీషా మనసాఽభి క్లప్తో య ఏనం విదు రమృతా స్తే భవన్తి (11) అద్భ్య స్సంభూతో హిరణ్య గర్భ ఇత్యష్టౌ (12)

తా - పరమాత్మయొక్క నీల పీతాదిరూపము కనపడలేదు ఎవడును సమర్థమైన కంటితో అతనిని చూడలేదు హృదయ పుండరీక మధ్యవర్తియైన మనీషచేతను మనస్సు చేతను నిశ్చితుడగుచున్నాడు ఏ పురుషులీ పరమాత్మను సాక్షాత్కరించు కొందురో వారు మరణ రహితులగుదురు (11)

ఈ సందర్భమున - అద్భ్యస్సంభూత తమేవం విద్వానమృత ఇహభవతి - హిరణ్య గర్భస్సమ వర్తతాగ్రే మొదలు ఎనిమిది ఋక్కులు 4వ కాండ ప్రథమ ప్రశ్నలో ఉన్నవి చెప్పబడినవి అవికూడ పరమాత్మ విషయము చెప్పేవిగనుక ఇక్కడ ఉపయుక్తములు (2

మం శ్లో॥ ఏషహి దేవః ప్రదిశోను సర్వాః పూర్వో హి జాత స్స ఉ గర్భే అన్తః స విజాయమాన స్స జనిష్యమాణః ప్రత్యఙ్ముఖా స్తిష్ఠతి విశ్వతో ముఖః (13) విశ్వత శ్చక్షు రుత విశ్వతో ముఖో విశ్వతో హస్త ఉతవిశ్వత స్పాత్ సంబాహుభ్యాం నమతి సంపత త్రై ర్ద్యావా పృథివీ జనయ న్దేవ ఏకః (14) వేన స్తత్పశ్య న్విశ్వా భువనాని విద్వా న్యత్ర విశ్వం భవత్యేక నీడమ్ యస్మి న్నిదగ్ం సంచవిచైకగ్ం స ఓతః ప్రోతశ్చ విభుః ప్రజాసు (15) ప్రతద్వోచే అమృతన్ను విద్వా న్గన్ధర్వో నామ నిహితం గుహాసు త్రీణి పదా నిహితా గుహాసు య స్త ద్వేదసవితుః పితా సత్ (6)

తా - హిరణ్యగర్భాదులు పరమాత్మోపలక్షకములెట్లో అట్లే దిగాది జగత్తు విరాణ్మూర్తియు అని చెప్పు చున్నాడు

ఏషహి - ఈ విద్వాంసులచే అనుభూయమానుడైన స్వప్రకాశకుడగు పరమాత్మ దిక్కులను విదిక్కులను ప్రవేశించియున్నాడు హిరణ్యగర్భుడుగా పూర్వమే పుట్టియున్నాడు ఆ పరమేశ్వరుడు బ్రహ్మాండ రూపమైన గర్భమున ఉన్నాడు (13 14)

వేనుడను గంధర్వుడు సర్వప్రాణుల బుద్ధులందును నిహితమైన వినాశరహితమైన ఆ వస్తువును స్వానుభవమున తెలిసికొని శిష్యులకు చెప్పెనట. ఏ పరమాత్మయందు సర్వజగత్తు ఏకముగా ఉన్నదై తాదాత్మ్యమును పొందుచున్నదో, ఆ వస్తువును గురుశాస్త్ర ప్రసాదముచే సాక్షాత్కరించుకొని సర్వలోకములను తెలిసికొనియుండెను. ఆత్మ సాక్షాత్కారమైనప్పుడు సర్వజగత్తు తదాత్మకమని తెలియును. తనచే చూడబడినప్పుడే వస్తువునందు - పరమాత్మయందు ఏ జగత్తు పుట్టుచున్నదో, విలీనమగుచున్నదో, అద్వితీయ తత్త్వరూపుడగు ఆ పరమాత్మ వ్యాపియై ప్రజలందరియందును దీర్ఘ తంతువువలె ఓతమై, అడ్డ తంతువువలె ప్రోతమై ఉండెను. ప్రాణుల బుద్ధులయందు జాగ్రత్ స్వప్న సుషుప్తిరూపమైన మూడు స్థానములయందుండెను. ఏ ఈ గంధర్వుడు ఆ జాగరాద్యధిష్ఠానమును తెలిసికొనెనో, అతడు తన తండ్రికి తండ్రి అయ్యెను. లోకప్రసిద్ధుడైన తండ్రి పుత్రునికి దేహమాత్రమును పుట్టించును. బ్రహ్మ తత్త్వవేత్త పరమాత్మ రూపమున సర్వజగదుత్పాదకుడు కనుక తన తండ్రికిని ఉత్పాదకుడగును. కాన తండ్రికి తండ్రి యగును. (15, 16)

మం.శ్లో॥ సనో బన్ధుర్జనితా సవిధాతా ధామాని వేద భువనాని విశ్వా, యత్ర దేవా అమృత
మానశానాః తృతీయే ధామా న్యభ్యైరయన్త (17) పరిద్యావా పృథివీ యన్తి సద్యః
పరిలోకా న్పరిదిశః పరిసువః ఋతస్య తన్తుం వితతం విచృత్య తదపశ్య త్తదభవత్
ప్రజాసు (18) పరీత్య లోకా న్పరీత్య భూతాని పరీత్య సర్వాః ప్రదిశోదిశశ్చ, ప్రజాపతిః
ప్రథమజా ఋతస్యాత్మ నాత్మానమభిసంబభూవ (19) సదసస్పతి మద్భుతం ప్రియ
మిన్ద్రస్య కామ్యమ్. సనిం మేధా మయాసిషమ్ (20) ఉద్దీప్యస్య జాతవే దోపఘ్నం
నిరృతిం మమ. పశూగంశ్చ మహ్యమావహ జీవనఞ్చ దిశో దశ (21) మానోహిగంసీ
జ్జాత వేదో గామశ్వం పురుషం జగత్, అబిభ్ర దగ్న ఆగహి శ్రియా మా పరిపాతయ
(22) పురుషస్య విద్మ సహస్రాక్షస్య మహాదేవస్య ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్
(23) తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్ (24)
తత్పురుషాయ విద్మహే వక్రతుండాయ ధీమహి, తన్నోదన్తిః ప్రచోదయాత్ (25)
తత్పురుషాయ విద్మహే చక్రతుండాయ ధీమహి, తన్నో నందిః ప్రచోదయాత్ (26)

తా:- పరమేశ్వరుడు, వ్యవహారకాలమున సర్వప్రాణ్యుపకారకుడని, పరమార్థదర్శికి ముక్తిప్రదుడని చెప్పుచున్నారు. ఆ పరమేశ్వరుడు మనకందరికి సుకృతానుసారముగా హితకారి కనుక బంధువు; సర్వస్రష్ట కనుక ఉత్పాదకుడు, జగన్నిర్మాతయై ఉత్తమ అధోలోకములను, ఆ లోకములందున్న దేవాదుల యోగ్యస్థానములను ఎరుగును. స్వర్గలోకమున ఇంద్రాదులు అమృతమును త్రాగుచున్నవారై తమ తమ స్థానములను పొందుచున్నారు. ప్రాప్తతయు తెలిసికొని, వారి వారి కర్మానుసారముగా ఫలము నిచ్చుచున్నారు. ముముక్షువులు తత్త్వవేత్తలై భూమ్యా

లోకములను జ్ఞాన క్షణముననే పొందుచున్నారు. అట్లే అంతరిక్షాదులను, దిక్కులను, స్వర్గలోకభోగమును పొందుచున్నారు. సత్యమైన పరబ్రహ్మయొక్క అవిచ్ఛిన్నముగా ఉండుట జరుగునట్లు గురుశాస్త్రాదులచే నిశ్చయించి బ్రహ్మతత్వము నెవరు సాక్షాత్కరించుకొనునో, వాడు బ్రహ్మయే అగును. (17. 18)

సత్యమైన బ్రహ్మయొక్క ప్రథమ కార్యభూతుడగు హిరణ్యగర్భుడు భూమ్యాదిలోకములను దేవమనుష్యాది దేహములను, దిక్కులను, విదిక్కులను అంతట వ్యాపించి, సృష్టికాలమున సృష్టించి, స్థితికాలమున రక్షించి. స్వస్వరూపమన - తద్విషయక తత్త్వజ్ఞానముచే ఆత్మను బాగుగా పొందెను. (19)

(ఇంతవరకు బ్రహ్మవిద్య ప్రతిపాదింపబడినది. బ్రహ్మప్రాప్తి సాధనములకు సోపాధిక బ్రహ్మధ్యాన జప స్నానాది కర్మాంగ భూతములగు మంత్రములు కర్మకాండమున మున్ను చెప్పబడినవి; ఈ ఖిల కర్మకాండమున చెప్పబడుచున్నవి. దీనిలో బ్రహ్మప్రాప్తికై అంతర్యామిని ప్రార్థించుచున్నారు.) అవ్యాకృత కారణమునకు పాలకుడగు అంతర్యామిని నేను పొందుచున్నాను. అంతర్యామి యెట్టివాడనగా ఆశ్చర్యరూపుడు, ఇంద్రునికి ప్రియుడు, ఇతరులందరికి అపేక్షణీయుడు, కర్మఫలదాత, మేధనిచ్చువాడును. (20)

ఓ జాతవేదుడా! నన్ననుగ్రహించు నిమిత్తముత్కర్షగా ప్రకాశించుము. నాకు గవాది పశువులను, దీర్ఘాయువును, భోగ్య వస్తువులను ఇమ్ము! సుఖనివాసమునకై నివాస యోగ్యములైన ఆయా దిగ్గత స్థానములనిమ్ము. (21)

ఓ జాతవేదుడా! నిర్ఋతి (నైర్ఋతిదిక్కు దేవత) నా గవాదికమును,గృహక్షేత్రాదికమును వినాశము చేయక యుండుగాక! ఓ అగ్నీ! నా అపరాధమును మనస్సులో ఉంచుకొనక నన్ననుగ్రహించుటకై రమ్ము! నన్ను ధనధాన్యాది సంపత్తుతో అంతట పొందించుము. రుద్రప్రార్థన:- విరాట్పురుషుని స్వరూపము నెరుగుదుముగాక! అందుకై విరాడ్రూప మహాదేవుడు మమ్ము ప్రేరేపించుగాక! (22, 23).

ఆగమ ప్రసిద్ధుడు పురుషాకారుడునగు మహాదేవుని తెలిసికొందము. ఆ ధ్యానమున మమ్ము రుద్రుడు ప్రేరేపించుగాక! (24).

రత్నకలశాదిధారణకై వక్రమైన తుండముకల మహాదంతుడగు వినాయకుని తెలిసికొందుము. దానికై గణపతి ప్రేరేపించుగాక! (25).

స్వేచ్ఛచే ఒకప్పుడు దివ్య పురుష విగ్రహుడైన, వివృద్ధచక్రమువలె రాక్షసులను చంపునట్టి ముఖముకల పరమ శివుని వాహనమైన నందికేశ్వరుని తెలిసికొందుము, ధ్యానింతుము- ఆ నంది మమ్ము ప్రేరేపించుగాక! (26).

మం.శ్లో॥ తత్పురుషాయ విద్మహే మహాసేనాయ ధీమహి, తన్నః షణ్ముఖః ప్రచోదయాత్
(27) తత్పురుషాయ విద్మహే సువర్ణ పక్షాయ ధీమహి, తన్నో గరుడః ప్రచోదయాత్
(28) వేదాత్మనాయ విద్మహే హిరణ్యగర్భాయ ధీమహి, తన్నో బ్రహ్మ ప్రచోదయాత్
(29) నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తన్నో విష్ణుః ప్రచోదయాత్ (30)

వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణదగ్‌ంష్ట్రాయ ధీమహి, తన్నో నారసిగ్‌ంహః ప్రచోదయాత్ (31) భాస్కరాయ విద్మహే మహద్ద్యుతికరాయ ధీమహి, తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ (32) వైశ్వానరాయ విద్మహే లాలీలాయ ధీమహి, తన్నో ఽగ్నిః ప్రచోదయాత్ (33) కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి, తన్నో దుర్గిః ప్రచోదయాత్ (34) సహస్ర పరమాదేవీ శతమూలా శతాంకురా, సర్వగ్‌ం హరతు మే పాపం దూర్వా దుస్స్వప్ననాశినీ (35) కాండాత్కాండాత్ప్రరోహన్తీ పరుషః పరుషఃపరి, ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ (36)

తా:- పురుషుడు, గొప్పదేవసేనకల కార్తికేయుని తెలిసికొందము, ధ్యానింతుము. ఆ షణ్ముఖుడు మమ్ము ప్రేరేపించుగాక! (27).

కామరూపి కనుక పురుషుడు బంగారు రెక్కలుకల గరుత్మంతుని తెలిసికొందుము, ధ్యానింతుము. ఆగరుడుడు మమ్ము ప్రేరేపించుగాక! (28)

ఏ బ్రహ్మ మా పుణ్య పాప కర్మలందు ప్రేరేపించునో అతనిని వేదాంత శ్రవణాదినా తెలిసికొందుము. తెలిసి, నిదిధ్యాసనకై ధ్యానింతుము. వేదాత్మకుడు,చతుర్ముఖ బ్రహ్మస్వరూపుడగు బ్రహ్మ మమ్ము ప్రేరేపించుగాక!(29)

నారాయణుని తెలిసికొని వాసుదేవుని ధ్యానింతుము, విష్ణువు మమ్ము ప్రేరేపించుగాక! (80)

వజ్రమువంటి నఖములు కలిగిన నరసింహుని తెలిసికొందుము, తీక్ష్ణదంష్ట్రుని ధ్యానింతుము; మమ్ము నరసింహస్వామి ప్రేరేపించుగాక! (81).

భాస్కరుని తెలిసికొందము. గొప్ప కాంతినిచేయు సూర్యుని ధ్యానింతుము. ఆదిత్యుడు మమ్ము ప్రేరేపించును గాక! (82).

వైశ్వానరుని తెలిసికొందుము. హేలాలీలుని ధ్యానింతుము. మమ్ము అగ్ని ప్రేరేపించునుగాక! (88).

ఓ హైమవతీ! మేనకాపుత్రీ! నిన్ను తెలిసికొందుము. తెలిసి రేయింబవళ్ళు ధ్యానింతుము. తన తండ్రియగు కాత్యాయనునకు భుక్తి ముక్తులనిచ్చునది, ఆ దుర్గ మమ్ము ప్రేరేపించుగాక! (గాయత్రీ ఛందస్సులోనున్న ఈ మంత్రములు చిత్తశుద్ధి ధ్యాన పురస్సరముగా జపింపదగినవి.) (84)

ఇంక స్నానాంగభూత మంత్రములు:- అందు శిరస్సున మృత్తికతోపాటు దూర్వను ధరించుటకై దూర్వాభిమంత్రణ మంత్రము - పావనహేతువులగు వేయి ద్రవ్యములకన్న ఉత్కృష్టమైనది, ప్రకాశించునది, ఎన్నో మూలములు కలది, ఎన్నో అంకురములు కలది. దుస్స్వప్ననాశినియగు దూర్వాభిమాని దేవత నా పాపమును సర్వమును హరించునుగాక! (85).

పాతకము పోగొట్టు ఓదూర్వా! నీవు ప్రతి కణుపునకు అంతట మొలచుచు, ప్రతిమూలమునుండి పెరుగు దువు. మమ్ము శతసహస్రసముగా పుత్రపౌత్రాద్యనేక ప్రకారముల ఉత్కృష్టముగా విస్తరింపజేయుము: కణుపు కణుపునకు వేర్లు పుట్టి నీవు పెరిగినట్లే మా వంశమును వృద్ధిచేయుము. (36)

మం.శ్లో॥ యా శతేన ప్రతనోషి సహస్రేణ విరోహసి, తస్యాస్తే దేవిష్టకే విధేమ హవిషావయమ్ (37) అశ్వక్రాంతే రథక్రాంతే విష్ణుక్రాంతే వసుంధరా, శిరసా ధారయిష్యామి రక్షస్వ మాం పదేపదే (38) భూమిర్ధేనుర్ధరణీ లోకధారిణీ, ఉద్ధృతాసి వరాహేణ కృష్ణేన శత బాహునా, మృత్తికే హన మే పాపం యన్మయాదుష్కృతం కృతమ్ (39) మృత్తికే బ్రహ్మదత్తాసి కాశ్యపే నాభిమన్త్రితా, మృత్తికేదేహి మే పుష్టిం త్వయి సర్వం ప్రతిష్ఠితమ్ (40)

తా:- ఓదేవీ! భక్తులచే పొగడబడుదానా! మేము నీ పరిచర్యను హవిస్సుచే చేయుదుము. నీవు శతసహస్ర విధములుగా విస్తరింతువు, మొలచుదువు, అట్లే మా వంశము వృద్ధి చేయుము. (37)

ఇక మృత్తికాభి మంత్రణ మంత్రములు-శుద్ధి హేతువులగు అశ్వముల చేతను, రథములచేతను త్రివిక్రము డైన విష్ణుచేతను ఆక్రమింపబడినది, ధనధారిణియునగు ఓ భూదేవతా! ఈ స్నానకర్మయందు నిన్ను శిరస్సున ధరింతును. స్నానమునకైన జలమధ్యమునకు దిగు నన్ను అడుగడుగునను రక్షింపుము. (38)

కామధేనువువలె ప్రీతిచేయునది, సస్యములను ధరించునది, ప్రాణులను ధరించునదియగు నిన్ను ప్రళయ కాలమున కృష్ణవర్ణుడు, శతబాహువులుగల వరాహరూపు డుద్ధరించినాడు. (39)

ఓ మృత్తికా! నే చేసిన పాపము పోగొట్టుము. నీవు బ్రహ్మదత్తవు, కాశ్యపాది ఋషులచే స్నానకాలమున అభిమంత్రించబడి వారి పాపములను పోగొట్టుచున్నావు. నాకు పుష్టినిమ్ము నీయందు చతుర్విధ భూతజాతము ప్రతిష్ఠితమై యున్నది. (40)

మం.శ్లో॥ మృత్తికే ప్రతిష్ఠితే సర్వం తన్మేనిర్ణుదమృత్తికే (41) తయా హతేన పాపేన గచ్ఛామి పరమాం గతిమ్ (42) యత ఇన్ద్రభయామహే తతో నో అభయం కృధి, మఘవ న్ఛగ్ధి తవ తన్న ఊతయే విద్విషోవిమృధో జహి (43) స్వస్తిదా విశస్పతి ర్వృత్రహా విమృధో వశీ, వృషేంద్రః పురఏతున స్స్వస్తిదా అభయంకరః (44) స్వస్తిన ఇన్ద్రో వృద్ధశ్రవా స్స్వస్తినః పూషా విశ్వవేదాః, స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమి స్స్వస్తినో బృహస్పతి ర్దధాతు (45) ఆపాన్తమన్యుస్తృపల ప్రభర్మాధుని శ్శిమీవాంఛరు మాగం

ఋజీషి, సోమో విశ్వా న్యతిపావనాని నార్వాగిన్ద్రం ప్రతిమానాని. దేభుః (46) బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తా ద్విసీమత స్సురుచో వేన ఆవహ, సబుధ్నియా ఉపమా అస్య విష్ఠా స్సతశ్చయోని మసతశ్చ వివః (47) స్యోనా పృథివీ భవా నృక్షరా నివేశనీ, యచ్ఛా నశ్శర్మ సప్రథాః (48) గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్, ఈశ్వరీగ్ం సర్వభూతానాం తా మిహోపహ్వయే శ్రియమ్ (49) శ్రీర్మే భజతు, అలక్ష్మీర్మే నశ్యతు, విష్ణుముఖా వై దేవా శ్ఛన్దోభి రిమాన్ లోకా ననపజయ్య మభ్యజయన్, మహాగ్ం ఇన్ద్రో వజ్రబాహు ష్షోడశీ శర్మ యచ్ఛతు (50)

తా:- ప్రాణులకు నివ్వటకు పీలైన ఓ మృత్తికా! నా సర్వపాపములను నశింపజేయుము. ఓ మృత్తికా! నీవు పాపమును పోగొట్టగా నేను మోక్షమునందుదును (41, 42)

ఓ ఇంద్రా! ఏ పాపమునుండి, శత్రువునుండి, నరకమునుండి భయపడుదుమో, ఆ పాపాదుల నుండి మా కభయమిమ్ము! ఆ పాపాదులను నశింప జేయుము. మా రక్షణకై అంతర్బహి శ్శత్రువులను, మమ్ము పీడించు వారిని సంహరింపుము (43)

ఇంద్రుడు, స్వానార్థముద్యుక్తులమైన మామందరికి రక్షించుటకు వచ్చుగాక! అతడు ఇహలోక సుఖము నిచ్చువాడు. భక్తులకు పొంగుడు, వృత్రహంత, శత్రువులను స్వాధీనము చేయువాడు, దర్శించువాడు, పరలోక సుఖమునిచ్చు వాడు, అభయమిచ్చువాడును (44)

సమృద్ధమైన కీర్తిగల ఇంద్రుడు మాకు మంగళము చేకూర్చుగాక! బహుధనుడగు పూష మాకు స్వస్తి చేయుగాక! రాక్షసులచే కొట్టబడని రథముకల గరుత్మంతుడు మాకు మేలు చేకూర్చుగాక! బృహస్పతి స్వస్తి చేయుగాక! (45).

అప్పుడప్పుడు తల్లిదండ్రులవలె కోపించువాడు, చంద్రకాంత మణులవంటి కాంతికలవాడు, వసంతున కిష్టుడు, జమ్మిచెట్టునకిష్టుడు, బహు సౌఖ్యవంతుడు, అతిథిప్రియుడునగు చంద్రుడు ఆకాశమున సంచరించుటచే సకలమైన ఓషధులను వనస్పతులను పోషించును. నిరుపమానుడగు ఇంద్రుడు మమ్ము రక్షించుగాక! (46).

సర్వదేవతాదిమము, తూర్పున సూర్యరూపమున ఉదయించునది, సర్వకమనీయమునైన బ్రహ్మ, భూలోక మధ్య భాగము మొదలు మూడు లోకములను ప్రకాశింపజేసెను. ఆ బ్రహ్మ, సావకాశములైన వివిధ స్థానములైన ప్రాచ్యాదిక్కులను, విద్యమానములైన మఠపటాది స్థానమును, అమూర్తమైన వాయ్వాదుల కారణమును ప్రకాశింప జేయుచున్నది. (47)

మృత్తికాశుద్ధికై పృథివి ప్రార్థన - ఓ విశాలమైన భూమీ! నీవు మా దుఃఖమునంతము చేయుము. ఐహికాముష్మిక సుఖములనిమ్ము. చతుర్విధ ప్రాణులను (జరాయుజ, అండజ, స్వేదజ, ఉద్భిజ్జములను) పుట్టించునది, పుట్టిన వాటిని గ్రామాదులందుంచునది, మలమూత్రాది సహజతారూపమున కీర్తితోకూడినది (45)

గంధము ద్వారముగా కలది, రాక్షసులచే అదలింప శక్యముకానిది, వ్రీహ్యాది ధాన్యముతో పూర్ణయైనది, గోమహిష్యాది పశుయుక్త, దేవ తిర్యఙ్మనుష్యాది ప్రాణిదేహములకీశ్వరి, సర్వసేవ్యయునగు మృత్తికాభిమాన దేవతను ఈ స్నానకర్మయం దాహ్వానము చేయుచున్నాను (49)

సిరి నన్ను పొందుగాక! అలక్ష్మి నశించుగాక! విష్ణుప్రముఖులైన దేవతలు ఛందస్సులచే ఈ లోకములను, రాక్షసులచే జయించుటకు వీలులేకుండునట్లు పొందిరి. త్రిలోకపూజ్యుడు, పూర్ణచంద్రునివంటివాడునగు ఇంద్రుడు వజ్రబాహువు మాకు సుఖము నిచ్చుగాక! (50)

మం.శ్లో॥ స్వస్తినో మఘవా కరోతు హన్తు పాప్మానం యోఽస్మాన్ద్వేష్టి, సోమానగ్ం స్వరణం కృణుహి బ్రాహ్మణస్పతే, కక్షీవన్తం యఔశిజమ్, శరీరం యజ్ఞ శమలం కుసీదం తస్మిం త్సీదతు యోఽస్మా న్ద్వేష్టి (51) చరణం పవిత్రం వితతం పురాణం యేన పూత స్తరతి దుష్కృతాని, తేన పవిత్రేన శుద్ధేన పూతాఽతిపాప్మాన మరాతి న్తరేమ (52) స జోషా ఇన్ద్రసగణో మరుద్భి స్సోమం పిబ వృత్రహ మ్ఛూర విద్వాన్, జహి శత్రూగ్ం రపమృధో నుదస్వాథాభయం కృణు హి విశ్వతో నః (53) సుమిత్రా న ఆప ఓషధయ స్సన్తుదుర్మిత్రా స్తస్మైభూయాసుర్యోఽస్మాన్ ద్వేష్టి యంచ వయం ద్విష్మః (54) ఆపోహిష్ఠా మయోభువ స్తాన ఊర్జే దధాతన. మహేరణాయచక్షసే (55) యోవశ్శివ తమో రస స్తస్యభాజయతేహనః. ఉశతీరివ మాతరః (56) తస్మా అరంగ మామవో యస్యక్షయాయ జిన్వథ. ఆపో జనయ థాచనః (57)

తా:- ఇంద్రుడు మాకు మేలుచేయుగాక! మమ్ము ఎవడు (ఏదుష్టుడు) ద్వేషించునో వానిని చంపుగాక! శాఖోపశాఖల వేదములను పాలించునో పరమాత్మా! నన్ను సోమలతాభిషవము చేయువానినిగాను, స్వరము తెలిగిన వానినిగాను చేయుము. ఔశిజుడగు కక్షీవంతుడను మహర్షి నా శరీరమును యజ్ఞశ్రమను సహించుదానినిగా చేయుగాక! నా శత్రువు చిరకాలము నా దగ్గరకురాక యుండుగాక. (51) (సోమలతాభిషము = సోమలతను దంచుట)

(నీటిలో నిలబడి జపించు మంత్రములు) దేనిచే పవిత్రుడై మర్త్యుడు పాపములను తరించునో, ఏ పాదము పవిత్రము విస్తృతము, పురాతనమునో అట్టి విష్ణుచరణముచే పవిత్రాంతఃకరణులమై శత్రువు వంటి పాపమును తరింతుము. (52)

వృత్రాసురుని చంపిన, శూరుడవైన ఓ ఇంద్రుడా! సమ్ప్రీతికలసీవు మాచేయు క్రతువులందు దేవతా గణములతో కూడివచ్చి సోమరసమును త్రావుము. (దుష్టులైన) శత్రువులను చంపుము. యుద్ధములను నశింపజేయుము. మాకంతటను అభయమును చేయుము (53).

ఓషధులు, ఉదకములును మాకు మిత్రులగుగాక! ఎవడు మమ్ము ద్వేషించునో, మేమెవరిని ద్వేషింతుమో వానికి శత్రువులగుగాక! మాకు సుఖమును, మా శత్రువునకు దుఃఖమును చేయుగాక! (54).

ఓ ఉదకములారా! మీరు సుఖమునిచ్చుచు, అన్నమునిండు. దానిచే మా ఇంద్రియ జ్ఞానము పెంపొందును. వాత్సల్యము కలిగి తల్లులు పిల్లలకు స్తన్యము లిచ్చినట్లు మీరు శ్రేష్ఠమైన మీ రసమును మాకిండు. ఏ రసము కల్గినందున మీకు సంతసమో ఆ రసమునకై మిమ్మాశ్రయించితిమి. మాకు పుత్రోత్పాదనశక్తి కల్గునట్లు అనుగ్రహింపుడు. (55, 56, 57).

మం. శ్లో॥ హిరణ్యశృంగం వరుణం ప్రపద్యే తీర్థం మే దేహి యాచితః, యన్మయాభుక్తమసాధూనాం పాపేభ్యశ్చ ప్రతిగ్రహః (58) యన్మే మనసా వాచా కర్మణావా దుష్కృతం కృతమ్, తన్న ఇన్ద్రో వరుణో బృహస్పతి స్సవితాచ పునన్తు పునఃపునః (59) నమో ఒగ్నయేఒప్సుమతే నమఇన్ద్రాయ నమోవరుణాయ నమోవారుణ్యై నమోఒద్భ్యః (60) యదపాం క్రూరం యదమేధ్యం యదశాన్తం తదవగచ్ఛతాత్ (61) అత్యాశనా దతీపానా ద్యచ్చ ఉగ్రాత్ప్రతిగ్రహాత్, తన్నో వరుణో రాజా పాణినా హ్యవమర్శతు (62) సోఒహమపాపో విరజో నిర్ముక్తో ముక్తకిల్బిషః, నాకస్య పృష్ఠమారుహ్య గచ్ఛే ద్బ్రహ్మసలోకతాం (63) యశ్చాప్సు వరుణ స్సపునా త్వఘమర్షణః (64) ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రిస్తోమగ్ం సచతా పరుష్ణియా, అసిక్నియా మరుద్వృధే వితస్తయార్జీకీయే శృణు హ్యాసుషోమయా (65) ఋతంచ సత్యం చాభీద్ధాత్తపసోఒధ్యజాయత, తతో రాత్రి రజాయత తత స్సముద్రో అర్ణవః (66)

తా:- బంగారు కిరీటముగల వరుణుని అనుగ్రహమునకై పొందుచున్నాను. ఆ వరుణుడు నాచే యాచితుడై దిగుటకు తగిన ప్రదేశము నిచ్చుగాక! పాపుల యింటిలో నేను తిన్నను, పాపులనుండి ప్రతిగ్రహము చేసినను, ఇంక నేదైన పాతకము - మానస, వాచిక, కాయికాదులు - చేసినను - దాని నంతను ఇంద్రాది దేవతలు శోధింతురుగాక! (58, 59).

నీరుగల అగ్నికి, ఇంద్రునికి, వరుణునికి, వరుణపత్నికి, జలాభిమాన దేవతలకును నమస్కారము. (60).

(స్నాన ప్రదేశమున మంత్రము) - నీటి సంబంధమైనది మరణకారణమైన సుడి మొదలైనది, నక్షీవనాది దుష్టమైన దున్నను వాతశ్లేష్మాది జనకమున్నను - అదంతయు ఇక్కడ నుండి తొలగిపోవుగాక! (61).

(నిమజ్జన మంత్రములు) దేవ పితృ మనుష్యాది యజ్ఞము చేయకుండ తిన్నది అత్యశనము. దేవతా పితృ తర్పణములు చేయక త్రాగినది అతిపానము. అశాస్త్రవర్తి నుండి ప్రతిగ్రహము ఉగ్రము. ఈ మూడిటివలన కల్గిన పాపమును సర్వమును జలస్వామియగు వరుణుడు తన చేతితో పోగొట్టుగాక! దానివలన నేను పాపరహితుడనై దోష నిర్ముక్తుడనై స్వర్గో పరిభాగమునెక్కి హిరణ్య గర్భునితో సమాన భోక్తృత్వమును పొందుదును. (62 63)

ఉదకమందున్న వరుణుడు, పాపమును పోగొట్టువాడు, నన్ను పవిత్రము చేయుగాక! (64).

(గంగాసద్యావాహన మంత్రము) - ఓ గంగా! ఓ యమునా! ఓ సరస్వతీ! ఓ శుతుద్రీ! నా యీ స్తోత్ర మును వినుడు! విని ఈ జలమునందు కలిసి తద్వారా నన్ను కలియుడు! మరుద్వృధనదీ! ఆర్జికీయనదీ! పరుష్ణి, అసిక్ని, వితస్త, సుషోమ నదులారా! మీరున్ను నన్ను పవిత్రము చేయుడు! (65)

(నీటిలో మునిగి ప్రాణాయామము చేయుటకు అఘమర్షణ సూక్తము). మానసమైన యథార్థ సంకల్పము, వాచికమైన యథార్థ భాషణము, శాస్త్రీయమయిన ధర్మమంతయు ప్రకాశమానుడైన పరమాత్మ వలన పుట్టినది. సృష్టి చేయుదమను తపస్సు తర్వాత కల్గినది. ఆ పరమేశ్వరుని నుండి రాత్రి, పగలు, సముద్రములు పుట్టినవి. (66)

మం.శ్లో॥ సముద్రా దర్ణవా దధిసంవత్సరో అజాయత, అహోరాత్రాణి విదధ ద్విశ్వస్యమిషతో
వశీ (67) సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వ మకల్పయత్, దివఞ్చ పృథివీంచాంతరిక్ష
మథోసువః (68) యత్పృథివ్యాగ్ం రజ స్స్వమాన్తరిక్షే విరోదసీ, ఇమాగ్ం స్తదాపో
వరుణః పునాత్వఘమర్షణః (69) పునన్తు వసవః పునాతు వరుణః పునాత్వఘమర్షణః,
ఏష భూతస్య మధ్యే భువనస్య గోప్తా (70) ఏష పుణ్యకృతా న్లోకా నేష మృత్యోర్హిరణ్మ
యమ్, ద్యావాపృథివ్యో ర్హిరణ్మయగ్ం సంశ్రితగ్ం సువః సనస్సువ స్సగ్ం శిశాధి(71)

తా:- సముద్రాదుల తర్వాత సంవత్సరాత్మక కాలము, అహోరాత్రములు, నిమేషములు, సృష్టించి, విశ్వమునకు స్వామియైయున్నాడు (67)

ఆ పరమేశ్వరుడు సూర్యాది దేవతలను, పృథివ్యాది లోకములను జరిగిన సృష్టిలోవలెనే, సంకల్ప మాత్రాన సృష్టించెను. స్వర్గమును, భూలోకమును సువర్లోకమును సృష్టించెను (68)

అఘమర్షణము తర్వాత స్నానార్థము మూడు మునుకలు - అనేక జన్మలలో పృథివ్యాది లోకములలో ఉన్న మాకేపాపములున్నవో, వాటిని వరుణుడు శోధించుగాక! జలాధిపతి, అఘమర్షణుడు, జరిగిన ప్రాణులను

రక్షించువాడు రాబోవువారికిన్ని రక్షకుడు, జ్యోతిష్టోమాది యజ్ఞములకు లోకములిచ్చువాడు, యమలోకమును పాపులకిచ్చువాడు, బ్రహ్మాండ రూపమయిన స్వర్గాదులను. ఓ వరుణుడా! మమ్మనుగ్రహించుము. (69, 70, 71)

మం.శ్లో॥ ఆర్ద్రం జ్వలతి జ్యోతి రహమస్మి, జ్యోతిర్జ్వలతి బ్రహ్మాహ మస్మి, యోఽహమస్మి
బ్రహ్మాహ మస్మి, అహమస్మి బ్రహ్మాహ మస్మి అహమేవాహం మాం జుహోమి స్వాహా
[72] అకార్యకార్యవకీర్ణీ స్తేనో భ్రూణహా గురుతల్పగః, వరుణోఽపామఘమర్షణ స్తస్మా
త్పాపాత్ ప్రముచ్యతే [73] రజో భూమి స్త్వమాగ్ం రోదయస్త్వ ప్రవదన్తి ధీరాః [74]
అక్రాన్త్సముద్రః ప్రథమే విధర్మన్ జనయ న్ప్రజా భువనస్య రాజా, వృషా పవిత్రే
అధిసానో అవ్యే బృహత్సోమో వావృధే సువాన ఇన్దుః [75]

తా:- ఆర్ద్రమైన ఉదకము స్వాధిష్ఠాన చైతన్యముచే ప్రకాశించుచున్నది. ఆ అధిష్ఠాన చైతన్యరూపమైన జ్యోతి నేనే. ఆ జ్యోతి బ్రహ్మ; జ్యోతి నేను కనుక బ్రహ్మ నేను. జీవాత్మ స్వరూపమునకంటె బ్రహ్మయను రూపాంతరము రాదు. మరి యిదివరలో జీవుడనగు నేనిప్పుడు బ్రహ్మను. నిజమునకు బ్రహ్మనైన నాయందు అజ్ఞానముచే జీవత్వమారోపితమైనది. ఇప్పుడు వివేకముచే ఆ అజ్ఞానము తొలగిపోగా పూర్వము అసలున్న బ్రహ్మత్వమును అనుభవించుచున్నాను. అంతేకాని నూతనమైన బ్రహ్మత్వమేమీ రాలేదు. కాన బ్రహ్మభావానుభవ సమయమునకూడ నేను నేనే. అట్టి నేను జలరూపమైన నన్ను ఉదరాగ్నియందు వ్రేల్చుచున్నాను (72).

శాస్త్ర ప్రతిషిద్ధమైన కార్యము చేసినా, ప్రతిషిద్ధ స్త్రీ గమనము చేసినా, సువర్ణచౌర్యము చేసినా, భ్రూణ హత్య చేసినా, గురుతల్పగుడనైనా నన్ను అఘమర్షణుడైన వరుణుడు ఆ పాపమునుండి విముక్తి కల్గించుగాక! (73)

నేను పాపస్నానమును. ఓ దేవా! నాకు పాపఫలమైన యాతన లేకుండ చేయుము. ఇట్లు పండితులు చెప్పుచున్నారు. (74)

(స్నానము తర్వాత జపించవలసిన మంత్రము) - పరమానంద స్వభావుడగు పరమాత్మ సర్వజగత్తు నాక్రమించెను. వివిధ ధర్మోద్బోధన చేయు సృష్టికాలమున ప్రజలను సృష్టించుచు, లోకములకు రాజై, భక్తులకు కోరికలను వర్షించువాడై, పవిత్రమైన హృదయ పుండరీకమున ఉన్నవాడై, బ్రహ్మవిద్యాభిమాని దేవతయగు ఉమతో కూడినవాడై హృదయ పుండరీకమున బ్రహ్మయై వృద్ధిపొంది ధర్మాధర్మ ప్రేరకుడై, చంద్రునివలె ఆహ్లాద హేతువై యుండెను. (ఇది ప్రథమోను వాకము.) (75)

మం.శ్లో॥ వరస్తా ద్యశో గుహాసు మమ చక్రతుండాయ ధీమహి తీక్ష్ణ దగ్ంష్ట్రాయ ధీమహి
పరిప్రతిష్ఠితం దేభు ర్యచ్చృతు తథాతనాద్భోళ అర్ణవ స్సువో రాజై కళ్ళ [76] రుద్రో
రుద్రశ్చ దన్తిశ్చ నందిష్షణ్ముఖ ఏవచ, గరుడో బ్రహ్మ విష్ణుశ్చ నారసిగ్ంహ స్తథైవచ.

ఆదిత్యోఽగ్నిశ్చ దుర్గిశ్చ క్రమేణ ద్వాదశామ్నుసి, మమ వచన సువేనావభావై కాత్యాయనాయ [77]

తా:- పైన శ్లోకములన్నియు పుణ్యకార్యములు చేయునపుడు పఠించు మంత్రములు. (76 77)

మం.శ్లో॥ జాతవేదసే సునవామసోమ మరాతీయతో నిదహాతి వేదః సనః పర్ష దతిదుర్గాణి విశ్వా నావేవ సింధుం దురితాత్యగ్నిః [78] తా మగ్నివర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీం కర్మ ఫలేషు జుష్టామ్, దుర్గాం దేవీగ్ం శరణ మహం ప్రపద్యే సుతరసి తరసేనమః [79] అగ్నే త్వం పారయా నవ్యో అస్మాన్స్వస్తిభి రతి దుర్గాణి విశ్వా, పూశ్చ పృథ్వీ బహులాన ఉర్వీ భవాతో కాయ తనయాయ శంయోః [80] విశ్వానినో దుర్గహా జాతవేద స్సింధుం ననావా దురితాఽతిపర్షి, అగ్నే అత్రివన్మనసా గృణానోఽస్మాకం బోధ్యవితా తనూనామ్ [81] పృతనాజితగ్ం సహమానముగ్ర మగ్నిగ్ం హువేమ పరమాత్సధస్థాత్, సనః పర్షదతిదుర్గాణి విశ్వాక్షామద్దేవో అతిదురితాత్యగ్నిః [82] ప్రత్నోషిక మీడ్యో అధ్వరేషు సనాచ్చ హోతా నవ్యశ్చసత్సి, స్వాంచాగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యఞ్చ సౌభగ మాయజస్వ [83] గోభి ర్జుష్టమయుజో నిషిక్తం తవేన్ద్ర విష్ణో రను సఞ్చ రేమ, నాకస్య పృష్ఠ మభిసంవసానో వైష్ణవీం లోక ఇహమాదయన్తామ్ [84]

తా:- అనిష్ట పరిహారమునకై జపించతగిన మంత్రములు - అగ్నికొరకు యాగకాలమున సోమలతను అభిషుతము చేసెదము. అగ్ని మాయందు శత్రుత్వము నెరపువారిని భస్మముచేయును. ఆ అగ్ని మా సమస్తమయిన ఆపదలను నశింపజేయును. నావచే సముద్రమును దాటించునట్లు అగ్ని మమ్ము పాదములనుండి తరింపజేయును. (78)

అనిష్ట పరిహారమునకై జపించదగిన మంత్రములు:-

అగ్ని సమానవర్ణయు, తన తాపముచే నా శత్రువులను దహింప జేయునదియు, పరమాత్మచే దృష్టశ్రీ నదియు, స్వర్గపశు పుత్రాది నిమిత్తమై ఉపాసకులచే సేవింపబడునదియు నగు నవ దుర్గామలలో ప్రసిద్ధయగుదుర్గను శరణు పొందుదును. సంసారతరణ హేతువైన ఓ దేవీ! తరింపజేయు నీకు నమస్కారము. (79)

ఓ అగ్నీ! స్తుతింపదగిన నీవు మమ్ము క్షేమంకరములైన ఉపాయములతో సమస్తమయిన ఆపత్తులను దాటించి, సంసారమునుండి తరింపజేయుము. నీ దయవలన మా నివాసయోగ్యమయిన నగరము, భూమియు విస్తీర్ణ మగుగాక! సస్యము పండు భూమియు ఎక్కువగుగాక! నీవు పుత్రపౌత్రులకు సుఖకరుడవుకమ్ము (80).

ఓ జాతవేదుడా! ఆపదలన్నిఁటిని పోగొట్టు నీవు మా పాపములన్నిఁటిని. నావచే సముద్రమువలె తరింప జేయుదువు. ఓ అగ్నీ! జీవన్ముక్తుడైన మహర్షివలె నీవును మనస్సుచే భావింపబడినవాడవై మా శరీరములకు రక్షకుడవై సావధానుడవగుము. (81)

పరసేనను జయించునట్టియు, శత్రువులను పరాభవించునట్టి, భయహేతువైన అగ్నిని ఉత్కృష్టమైన మాసేన ఉన్న ప్రదేశమునుండి ఆహ్వానించుచున్నాము. ఆ అగ్ని మా ఆపదలను నశింపజేయుగాక! మా అపరాధములను క్షమించువాడై మమ్మ మహా పాతకములనుండి దాటించుగాక! (82).

ఓ అగ్నీ! నీవు యాగములందు స్తుతింపదగినవాడవై సుఖమును విస్తరింపజేయుచున్నావు. కర్మఫల దాతవు హోమ నిష్పాదకుడవు, స్తుత్యుడవునై యాగదేశమున ఉందువు. ఓ అగ్నీ! మా హవిస్సుచే నీ శరీరమును తృప్తి పొందించుము. దానితో మాకు మంచి భాగ్యమును అంతటను ఇమ్ము. (83)

ఓ ఇంద్రుడా! పాపములులేని, వ్యాపనశీలుడవైన నిన్ను భృత్యులవలె అనుసరింతుము. గోవులచే సేవింపబడినది, అమృత ధారలచే తడుపబడు భాగ్యమును కోరి సర్వయాగములందు వ్యాపనశీలుడైన విష్ణుని అనుసరింతుము. స్వర్గోపరిభాగమున అంతటను నివసించునట్టి సర్వదేవతలును విష్ణుభక్తికల నన్ను ఇహలోకమున కోరికలనిచ్చి సంతోషపెట్టుదురుగాక! (84) (ఇది ద్వితీయానువాకము).

మం.శ్లో॥ భూ రన్న మగ్నయే పృథివ్యై స్వాహా భువోఽన్నం వాయవేఽంతరిక్షాయ స్వాహా సువ రన్నమాదిత్యాయ దివే స్వాహా భూర్భువస్సువ రన్నం చంద్రమసే దిగ్భ్యః స్వాహా, నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువ స్సువ రన్న మోమ్ [85] భూరగ్నయే పృథివ్యై స్వాహా భువో వాయవేఽన్తరిక్షాయస్వాహా సువరాదిత్యాయ దివే స్వాహా భూర్భువస్సువ శ్చంద్రమసే దిగ్భ్యః స్వాహా నమోదేవేభ్యః స్వధాపితృభ్యో భూర్భువస్సువ రగ్న ఓమ్ [86]

తా:- అన్న సమృద్ధికామునికి హోమమునకై మహావ్యాహృతి మంత్రములు - భూః అను మంత్ర ప్రతిపాద్యులగు అగ్నికి పృథివికి ఈ అన్నము సుహుతమగుగాక! ఇట్లే తక్కినవిన్ని. నాల్గు మంత్రములతో హోమము చేసి, చివరన ప్రాఙ్ముఖుడై దేవతలకు నమస్కారమని, దక్షిణాభిముఖుడై స్వధాపితృభ్యః అని, నమస్కారము చేయవలెను. భూర్భువస్సువః అని లోకత్రయమున పాపరహితుడనగుదును. ఓం అనగా అంగీకారము. సమృద్ధమయిన అన్నమును పొందుదును [85]. [ఇది తృతీయానువాకము]

పైవలెనే ఇక్కడ హోమద్రవ్యము చెప్పనందున ఆజ్యమే. ఫలము చెప్పనందున పాపక్షయమే ఫలమని ఊహింపవలెను [86]. [ఇది చతుర్థానువాకము]

మం.శ్లో॥ భూ రగ్నయేచ పృథివ్యైచ మహతేచ స్వాహా భువో వాయవేచాంతరిక్షాయచ మహతేచ స్వాహా సువరాదిత్యాయచ దివేచ మహతేచ స్వాహా భూర్భువ స్సువ శ్చంద్రమసేచ నక్షత్రేభ్య శ్చ దిగ్భ్యశ్చ మహతేచ స్వాహా నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువ స్సువర్మహరోమ్ [87] పాహి నో అగ్న ఏనసే స్వాహా, పాహినో విశ్వవేదసే స్వాహా, యజ్ఞం పాహి విభావసో స్వాహా, సర్వం పాహి శతక్రతో స్వాహా [88] పాహినో అగ్న ఏకయా, పాహ్యుత ద్వితీయయా, పాహ్యూర్జం తృతీయయా, పాహి గీర్భిశ్చతసృభి ర్వసో స్వాహా [89] యశ్ఛందసా మృషభో విశ్వరూప శ్ఛందోభ్య శ్ఛందాగ్ం స్యావివేశ, సచాగ్ం శిక్యః పురోవాచోపనిషదింద్రో జ్యేష్ఠ ఇంద్రియాయ ఋషిభ్యో నమో దేవేభ్యః స్వధాపితృభ్యో భూర్భువ స్సువ శ్ఛంద ఓమ్ [90] నమో బ్రహ్మణే ధారణం మే అస్త్వనిరాకరణం ధారయితా భూయాసం కర్ణయో శ్రుతం మాచ్యోఢ్వం మమాముష్య ఓమ్ [91] ఋతం తప స్సత్యం తప శ్రుతం తప శ్శాన్తం తపో దమ స్తప శ్శమ స్తపో దానం తపో యజ్ఞ స్తపో భూర్భువ స్సువః బ్రహ్మైత దుపాస్యైత త్తపః [92]

తా:- అగ్నికి పృథివికి పూజ్యులగు హిరణ్యగర్భునికి, ఈ దేవతల పరివారకులకును సుహుతమగుగాక! మహరోం = పూజను పొందుదును [87]. [ఇది పంచమానువాకము]

[ఇంతవరకు పాప క్షయార్థ మంత్రములు చెప్పబడినవి. ఇప్పుడు ప్రతిబంధ నివారణకై ముముక్షువునకు జ్ఞానప్రాప్తికై హోమ మంత్రములు చెప్పబడుచున్నవి.] అగ్నీ! మమ్ము జ్ఞాన ప్రతిబంధకమైన పాపము నుండి రక్షింపుము. నీకిది హుతమగుగాక! మమ్ము పరిపూర్ణ జ్ఞాన సిద్ధికై తత్సాధన సంపాదనచే పాలించుము! ఓ కాంతి ధనుడా! వివిదిష [తెలియ గోరిక]చే మేము చేయు కర్మను నిర్విఘ్నముగా సమాప్తి పొందించి పాలింపుము. ఓ శతక్రతూ! జ్ఞాన సాధనమైన గురుశాస్త్రాదికమును రక్షింపుము (88) (ఇది షష్ఠాను వాకము.)

జగన్నివాస హేతువవైన ఓ అగ్నీ! నీవు ఋగ్వేదముచే స్తుతింపబడి మమ్ము రక్షింపుము. అట్లే యజుర్వేదముచేతను, సామవేదముచేతను స్తుతింపబడి మా అన్నరసమును రక్షింపుము. ఋగ్యజుస్సామాథర్వణ వేదములచే స్తుతింపబడినవాడై మమ్ము రక్షింపుము [89]. [ఇది సప్తమానువాకము]

[జ్ఞాన ప్రతిపాదకమైన పరిపూర్ణ వేదాంత కామునిచే జపింపదగిన మంత్రము] - ఏ ప్రణవము వేదములలో శ్రేష్ఠమో, సర్వజగదాత్మకమో, ఆ ప్రణవము వేదములనుండి పుట్టెను, వేదసారముగా ప్రజాపతికి భాసించెను. అదే గాయత్ర్యాది ఛందస్సులను ఆవేశించెను. అనగా ఆమంత్రాదులందు ప్రయోగింపదగినది. ఆ ప్రణవ ప్రతిపాద్యుడు పరమైశ్వర్య యుక్తుడగు పరమాత్మ ఉపాసకులగు జ్ఞానులకు పొందుటకు శక్యమైనవాడు. బ్రహ్మ విద్యను

ఋషులకు, అంతర్ముఖులగు జిజ్ఞాసువులకు జ్ఞాన సామర్థ్యమునకై చెప్పెను. కాన నేను తత్ ప్రతిబంధ నివారణకై దేవతలకు,పితరులకు నమస్కరించుచున్నాను. భూరాదిలోకత్రయ వాసులను పొందుదును[90].[ఇది అష్టమానువాకము]

జగత్కారణమైన బ్రహ్మకు నమస్కారము. తదనుగ్రహమున నా చిత్తమున గ్రంథ, తదర్థధారణము కల్గుగాక! మరపులేకుండ ధారణకలవాడనగుదును. నాచెవినిపడిన వేద వాక్యములను నశింపజేయకుడు. అందువలన నేను స్థిర ధారణము పొందుదును [91]. [ఇది నవమాను వాకము]

జ్ఞానసాధనమగు చిత్తైకాగ్ర్యమే తపస్సు. దానిసిద్ధికై జప్యమగు మంత్రము - మనస్సు యథార్థ వస్తు చింతనము, వాక్కుచే యథార్థ భాషణము. వేదము యొక్క పూర్వోత్తర భాగముల అర్థావబోధ కల్గించు మీమాంసల వినుట, బాహ్యాభ్యంతరేంద్రియోపరతి, ధనమందు స్వత్వనివృత్తి, పరస్వత్వాపాదనము, అగ్నిహోత్రాది యజ్ఞము అర్వాచీనతపస్సు: భూరాదిలోకత్రయాత్మకము విరాడ్దేహ రూపమైన బ్రహ్మను, ఓ ముముక్షురా! ఉపాసించుము. అనగా విజాతీయ ప్రత్యయ రహితమైన, సజాతీయ ప్రత్యయ ప్రవాహమును చేయుము. ఈ ఉపాసనమే ఉత్తమ తపస్సు [92]. [ఇది దశమాను వాకము].

మం.శ్లో॥ యథా వృక్షస్య సంపుష్పితస్య దూరా ద్గంధో వా త్యేవం పుణ్యస్య కర్మణో
దూరాద్గంధో వాతి యథాసిధారాం కర్తేవహితా మవక్రామేయద్యువేయువేహవా విహ్వ
యిష్యామి గర్తంపతిష్యామీత్యేవ మమృతా దాత్మానం జుగుప్సేత్ [93] అణో రణీయా
న్మహతో మహీయా నాత్మా గుహాయాం నిహితోఽస్యజంతోః, త మక్రతుం పశ్యతి వీత
శోకో ధాతుః ప్రసాదా న్మహిమాన మీశమ్ [94] సప్తప్రాణాః ప్రభవన్తి తస్మా
త్సప్తార్చిష స్సమిధ సప్తజిహ్వాః, సప్త ఇమే లోకా యేషు చరంతి ప్రాణా గుహాశయా
న్నిహితా స్సప్త సప్త [95]

తా:- విహితాను ష్ఠానమును పుణ్యమును జ్ఞానసాధనగా ప్రశంసించుచు, నిషిద్ధాచరణమును జ్ఞాన ప్రతిబంధకముగా నిందించుచున్నాడు - ఉద్యానమున బాగా పుష్పించియున్న సంపెంగమున్నగు చెట్లు పరిమళము దూర ప్రదేశములకు వాయువు ద్వారా వెళ్ళునట్లే జ్యోతిష్టోమాది సత్కర్మల సత్కీర్తి మనుష్య లోకము నుండి స్వర్గలోకము వరకు వ్యాపించును. ఇక పాప కర్మల విషయమెట్లనగా - రాజామాత్యాదుల వినోదమునకై ఒక గోతిపై కత్తిని పదును పైకుండునట్లు పెట్టి నడువబోవువాడు - తన మనసులో అనుకొనును - నేనీకత్తి పదునుపై కాలిడి గట్టిగా మోపుదునా, తెగును, మోపకుందునా గోతిలో పడుదును - అని. అట్లే పాపమును బహిర్గతము చేసిన, ఇహ లోకమున శిక్షార్హుడు. చెప్పకుందునా, పరలోకమున శిక్ష తప్పదు. ఇట్లు పాపము - లోకద్వయ భ్రంశ హేతువని, దానినుండి తనను రక్షించుకోవలెను. ఇదే అసిధారా వ్రతము [96] [ఇది ఏకాదశాను వాకము]

సచ్చిదానందై కరసుడు, పరమేశ్వరుడు, సర్వాధిష్ఠాతగనుక, సర్వజగత్ స్వరూపుడు గనుక, ఆత్మ అన బడును. ఆత్మ అనగా స్వరూపము. ఆ ఆత్మ మాయాకార్యమై జగత్తులో వ్యవహార ప్రసిద్ధమైన పరమాణువుకన్న అతి సూక్ష్ముడు. ఎక్కువ పరిమాణములో ప్రసిద్ధమైన ఆకాశాదులకన్న ఇంకా ఎక్కువ పరిమాణముకలవాడు. అతడు దేవ మనుష్యాది ప్రాణికి హృదయ పుండరీక మధ్యవర్తినియైన బుద్ధికి గోచరుడై యున్నాడు. సంకల్ప రహితుడు, ఈతని పరమేశ్వరాను గ్రహమున సాక్షాత్కరింప జేసికొని జన్మ మరణాది శోకరహితుడగును [94].

ఆ పరమాత్మ నుండి సప్త ప్రాణములు - [2 కన్నులు, 2 చెవులు, 2 ముక్కులు, వాక్కు=7] అచక్షు రాదుల ప్రకాశన శక్తులు 7 కాంతులు. వాటిచే గ్రహింపబడు విషయములున్ను ఏడు. సమిధలు, అగ్ని జిహ్వలు 7- కాళి, కరాళి, మనోజవ, సులోహిత, సుధూమ్రవర్ణా, స్ఫులింగిని, విశ్వరుచి = 7] భూరాది సప్తలోకములు, - ఏ లోకములందు దేవ మనుష్యాది శరీరవర్తులై ప్రాణములు సంచరించుచున్నవో, ఆ లోకములు గుహాశయుడగు పరమేశ్వరుని వలన పుట్టినవి; సప్తర్షులు, సప్త సముద్రములును. [95]

మం.శ్లో॥ అత స్సముద్రా గిరయశ్చ సర్వేఽస్మాత్ స్యందంతే సింధవ స్సర్వరూపాః, అతశ్చ విశ్వా ఓషధయో రసాశ్చ యేనైష భూత స్తిష్ఠ త్యంతరాత్మా [96] బ్రహ్మా దేవానాం పదవీః కవీనా మృషి ర్విప్రాణాం మహిషో మృగాణామ్, శ్యేనో గృధ్రాణాగ్ం స్వధితి ర్వనానాగ్ం సోమః పవిత్ర మత్యేతి రేభన్ [97] అజా మేకాం లోహిత శుక్ల కృష్ణాం బహ్వీం ప్రజాం జనయన్తీగ్ం సరూపామ్, అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగా మజోఽన్యః [98] హగ్ంస శ్శుచిష ద్వసు రన్తరిక్ష సద్ధోతా వేదిష దతిథి ర్దురోణసత్, నృషద్వరస దృతస ద్వ్యోమస దబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ [99] ఘృతం మిమిక్షిరే ఘృత మస్య యోనిః ఘృతే శ్రితో ఘృత ము వస్య ధామ, అనుష్వధ మావహ మాదయస్వ స్వాహా కృతం వృషభవక్షి హవ్యమ్ [100]

తా:- క్షీర సముద్రాదులు, మేరు ప్రభృతిగిరులు, గంగా గోదావర్యాది నదులు, వ్రీహియవాది ఓషధులు, మధురామ్లాది రసములు ఆ పరమేశ్వరుని వలన పుట్టినవి. ఇతడు అహంప్రత్యయ గమ్యమానుడై అంతరాత్మ స్థూల దేహ చిదాత్మల మధ్యవర్తియై లింగదేహుడై శరీరమున ఉన్నాడు. [96]

ఆ పరమేశ్వరుడు అగ్నీంద్రాది దేవతలలో చతుర్ముఖుడు, కావ్యనాటకాదికర్తలైన కవులలో వ్యాసవాల్మీక్యాది ఋషులు, వైదిక మార్గవర్తి బ్రాహ్మణులలో గోత్రప్రవర్తకులగు వసిష్ఠాదిరూపుడు, చతుష్పాత్తులగు పశువులలో మహిషుడు, పక్షులలో డేగ, వృక్షములలో పరశువు, యాగసాధనమైన సోమలత రూపమైన గంగాజల కుశదర్భాది ద్రవ్యజాతమయ్యెను. [97]

వ్యవహారదశలో పరమేశ్వరుడు చతుర్ముఖాది రూపుడని చెప్పి, జగత్సృష్టికి మూలకారణమైన మాయా సంబంధమున బద్ధముక్త పురుషవ్యవస్థను చెప్పుచున్నాడు - ఏకయైన మాయ తేజో జల అన్నములను సృష్టించి తద్రూపమయిన ఎరుపు, తెలుపు, నలుపు రంగులు కలదైనది. రజస్సత్వ తమో గుణములుకాని, బహు విధములైన ప్రజలను పుట్టించుచున్నది. జీవుడు రెండు విధములు - ఆసక్తుడు, విరక్తుడు - అని. అందు ఆసక్తుడగు జీవుడు మాయను ప్రీతి పూర్వకముగ సేవించుచు దాని ననుసరించుచున్నాడు. విరక్తుడగు జీవుడు భోగములనుభవించిన మాయను విడుచుచున్నాడు. [98]

ఎవడు వివేకముచే మాయను విడుచునో వానికి సర్వజగత్తున్ను బ్రహ్మగా భాసించును. ఆదిత్యుడు శుద్ధమయిన జ్యోతిర్మయమండలమున ఉన్నాడు. వాయువంతరిక్షమున, అగ్ని వేదియందు, అతిథి గృహములందు, కర్మాధికారులైన మనుష్యులందు, కాశీవ్వారవత్యాదులందు పూజనీయ దేవతా రూపమున, వైదిక కర్మలందు ఫల రూపేణ, ఆకాశమున నక్షత్రాది రూపమున, నీటిలో శంఖమకరాది రూపమున, గోవులందు క్షీరాదిరూపమున, సత్య వచనమున కీర్తిరూపమున, పర్వతముల వృక్షాది రూపమున, ఉన్న జగత్తంతయు అజ్ఞాని దృష్ట్యా జగత్తు; జ్ఞాని దృష్ట్యా బ్రహ్మమే. [99]

యజమానులు ఆహవనీయాగ్నియందు ఘృతమును పోసిరి. ఆ ఘృతమగ్నికి ఉత్పత్తికారణము. అగ్ని ఘృతమునాశ్రయించి యుండెను. ఘృతమగ్నికి స్థానము. ఓ అగ్నీ! నా హవిస్స్వరూపముననుసరించి దేవతలను పిలువుము. ఇక్కడికి తీసికొనివచ్చి తృప్తుల జేయుము. ఓ శ్రేష్ఠుడా! స్వాహాకారముతో దత్తమును దేవతలకు పొందించుము. [100]

మం.శ్లో॥ సముద్రా దూర్మి ర్మధుమాగ్ం ఉదార దుపాగ్ంశునా సమ మృతత్వమానట్, ఘృతస్య నామ గుహ్యం యదస్తి జిహ్వా దేవానా మమృతస్య నాభిః [101] వయం నామ ప్రబ్రవామాఘృతే నాస్మి న్యజ్ఞేధారయామానమోభిః, ఉపబ్రహ్మా శృణవ చ్ఛస్యమానం, చతుశ్శృంగో వమీ ద్గౌర ఏతత్ [102] చత్వారి శృంగా త్రయో అస్యపాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య, త్రిధా బద్ధో వృషభో రోరవీతి మహోదేవో మర్త్యాగ్ం ఆవివేశ [103] త్రిధాహితం పణిభి ర్గుహ్యమానం గవిదేవాసో ఘృత మన్వ విందన్, ఇంద్ర ఏకగ్ం సూర్య ఏకం జజాన వేనా దేకగ్ం స్వధయా నిష్టతక్షుః [104] యో దేవానాం ప్రథమం పురస్తా ద్విశ్వాధియో రుద్రో మహర్షిః హిరణ్యగర్భం పశ్యత జాయమానం సనో దేవ శ్శుభయా స్మృత్యా సంయునక్తు [105] యస్మా త్పరం నాపరమస్తి కించి ద్యస్మా న్నాణీయో నజ్యాయోఽస్తి కశ్చిత్, వృక్షఇవ స్తబ్ధో దివి తిష్ఠత్యేక స్తేనేదం

పూర్ణం పురుషేణ సర్వమ్ [106] న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానశుః, పరేణ నాకం నిహితం గుహాయాం విభ్రాజతేతద్యతయో విశంతి [107]

తా:- సముద్రమువలె మహత్తైన పరమాత్మ నుండి కెరటములవంటి జడ ప్రపంచము భోగ్యముగాన మాధుర్యయుక్తమై పుట్టెను. స్వప్రకాశమైన బ్రహ్మయొక్క ప్రణవరూపము, సర్వవేదములందును గోప్యమైన ఏ పేరున్నదో, ధ్యానకాలమున రహస్యముగా ఉచ్చరింపదగిన దానిచే బ్రహ్మతత్త్వమును పొందును. ఆ ప్రణవము దేవతలకు జిహ్వవలె ముఖమధ్యమున ఉండును. అది మోక్షమునకు రథచక్రమునకు నాభివంటిది- ఆశ్రయము (101).

జ్ఞానార్థులమైన మేము ఈ జ్ఞాన యజ్ఞమున స్వప్రకాశమయిన బ్రహ్మచే ప్రణవరూపమున పేరును ఎల్లప్పుడును ఉచ్చరింతుము. నమస్కారములతో కూడి మేము చిత్తమున బ్రహ్మతత్త్వమును ధారణచేయుదుము. మాచే ప్రణవముచే స్తూయమానమును, తత్త్వవేత్తలచే స్తూయమానమగు నీ బ్రహ్మతత్త్వము అకార, ఉకార, మకార. నాద రూపశృంగ చతుష్టయము కలది. తెల్లనిది. శ్రేష్ఠమయి ప్రతిపాదింపబడినది. (102)

ప్రణవమునకు అకార, ఉకార, మకార నాదములు నాల్గు శృంగములు, ప్రణవరూప బ్రహ్మకు మూడు పాదములు - వీటిచే పొందబడును కనుక, విశ్వతైజస ప్రాజ్ఞులు, ఆధ్యాత్మికముగాను, ఆధిదైవికముగా - విరాట్, హిరణ్యగర్భ అవ్యాకృతులును. శీర్షములు - తత్ స్థానీయములు రెండు - చిదచిద్రూపశక్తులు, భూరాది సప్తలోకములు హస్తములవంటివి. మూడు విధములుగా బద్ధుడు - అకార. ఉకార, మకారములందు విశ్వతైజస ప్రాజ్ఞులచే, విరాట్, హిరణ్యగర్భ, అవ్యాకృతులచేతను శ్రేష్ఠమయిన ప్రణవము తేజోరూపమయిన బ్రహ్మతత్త్వమును మిక్కిలి ప్రతిపాదించుచున్నది. పరమేశ్వరుడు మనుష్య దేహముల నంతట ప్రవేశించెను. (103)

శరీరము విశ్వతైజస ప్రాజ్ఞాఖ్య త్రి ప్రకారముగాను, బ్రహ్మాండమున విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృతములను త్రిప్రకారముగాను ఉన్న స్వప్రకాశమయిన బ్రహ్మతత్త్వమును దేవతలవలె సాత్త్వికులు అంతర్ముఖులయిన పురుషులు తత్త్వమస్యాది వాక్యములందు పొందగలిగిరి. ఆ బ్రహ్మతత్త్వము స్తోతలు, ఉపదేష్టలునగు ఆచార్యులచే పరమ రహస్యముగా గోప్యమానమయినది. పరమైశ్వర్యయుక్తుడగు విరాట్పురుషుడు జాగరణరూపుని పుట్టించెను హిరణ్యగర్భుడు స్వప్నరూపుని, అవ్యాకృతుడు సుషుప్తరూపుని పుట్టించెను. తనయందే ఉండు బ్రహ్మరూపమయిన చిత్తుచే విరాడాదులు జాగరణాదులను సృష్టించిరి. (104)

విశ్వాధికుడు, వేదప్రతిపాద్యుడు, అతీంద్రియ ద్రష్టలలో గొప్పవాడునగు ఏ దేవుడు అగ్నీంద్రాదులలో ఆదిభూతుడు, అగ్నీంద్రాద్యుత్పత్తికి ముందుగానే పుట్టినవాడునగు హిరణ్యగర్భుని సాక్షాత్కరించుకొనెనో, ఆ పరమేశ్వరుడు మమ్ము సర్వసంసార నివర్తకము కాన శోభనమయిన బ్రహ్మ తత్త్వాను స్మృతితో కలుపుగాక! (105).

ఏ బ్రహ్మతత్త్వముకన్న గుణములవలన ఉత్కృష్టమయినదిగాని, నికృష్టమయినదిగాని లేదో, పరిమాణమున పెద్దదికాని, చిన్నదిగాని లేదో, వృక్షమేరీతిగా గమనాగమన రహితమయి స్తబ్ధమయియుండునో, అద్వితీయ

దయిన పరమేశ్వరుడు స్వప్రకాశ స్వరూపమున ఉన్నాడో, పూర్ణుడు చిదేకరసుడునగు ఆ పురుషునిచే ఆ పరమాత్మచే ఈ జగత్తంతయు నిండియున్నది. బ్రహ్మతత్త్వమే ఉన్నదిదాని జగదాకారమే లేదని భావము. (106)

సహస్ర సంవత్సర సత్రాదికమయిన అగ్నిహోత్రాది కర్మలచే అమృతత్వము పొందబడదు. పుత్రాది రూప పూజచేతగాని, దానకారణమయిన ధనముచేగాని అమృతత్త్వము పొందబడదు. ఇక, కర్మ ప్రజాది సర్వవైదిక లౌకిక వ్యాపార త్యాగముచే కొందరంతర్ముఖులు అమృతత్త్వమును పొందగలిగిరి. ఏ అమృతత్త్వమును ఇంద్రియ నియమన శీలురు పొందుదురో, అది స్వర్గముకన్న ఉత్కృష్టమయి ఏకాగ్రమయిన తన బుద్ధియందే ఉండి విశేషముగా ప్రకాశించుచున్నది; అంతర్ముఖులచే అనుభవింపబడుచున్నది. (107)

మం.శ్లో॥ వేదాంత విజ్ఞాన సునిశ్చితార్థా స్సన్న్యాసయోగా ద్యతయ శ్శుద్ధసత్త్వాః; తే బ్రహ్మలోకేషు పరాంతకాలే పరామృతా త్పరిముచ్యన్తి సర్వే [108] దహ్రం విపాపం పరమేఽశ్మభూతం యత్పుండరీకం పురమధ్యసగ్ంస్థమ్, తత్రాపి దహ్రం గగనం విశోక స్తస్మిన్యదం తస్త దుపాసితవ్యమ్ [109] యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతేచ ప్రతిష్ఠితః, తస్య ప్రకృతి లీనస్య యః పర స్స మహేశ్వరః [110] సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్, విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదమ్[111] విశ్వతః పరమా న్నిత్యం విశ్వం నారాయణం హరిమ్, విశ్వ మేవేదం పురుష స్తద్విశ్వ ముపజీవతి [112] పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతమ్, నారాయణం మహజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్ [113] నారాయణపరోజ్యోతి రాత్మా నారాయణః పరః నారాయణపరం బ్రహ్మ తత్త్వం నారాయణః పరః నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః [114]

తా:. పై మంత్రమున త్యాగము మోక్షసాధనమని చెప్పబడినది. శ్రుతి స్మృతులందు జ్ఞానమునకే మోక్ష హేతుత్వము చెప్పబడినది. ఆ విరోధము పోవుటకై ఇందు జ్ఞాన సన్న్యాసములకు మోక్షమున వేర్వేరుగా ఉపయోగము చెప్పబడుచున్నది - ఉపనిషద్వాక్యముచే కల్గిన సర్వసంసార నివర్తకమయిన విశిష్టమయిన జ్ఞానముచే నిశ్చితమయిన జీవబ్రహ్మైక్యముకల పురుషులచే ప్రజాదిత్యాగమను సన్న్యాసము, తత్పూర్వకమయిన ప్రమాణ విపర్యయ వికల్ప నిద్రాస్మృతులను, పంచచిత్తవృత్తి నిరోధమను యోగమువలన విషయభోగమునుండి మరలిన మనస్సు కలవారగు నియమన శీలురు, - దీనిచే జ్ఞానము తత్త్వ ప్రకాశనముచే అవిద్యానివర్తకమని, త్యాగము విషయభోగ నివృత్తిద్వారా చిత్తశుద్ధి హేతువని వేర్వేరు ఉపయోగములు తెలిసినవి. బ్రహ్మసాక్షాత్కారముకాగా సంసారులు విలక్షణులై అందగును ముక్తులగుదురు. జ్ఞానుల విషయమున దేవమనుష్యాదికృతమయిన ఉత్తమాధమ భావములేదని తెలియదగినది. సత్య జ్ఞానము కలగగా దేహపాతమయినది అపరాంతకాలము. అప్పుడు మరల దేహము కల్గును. అజ్ఞానముపోయిన పిదప

దేహపాతమయిన, అది పరాంత కాలము. అప్పుడిక దేహధారణ ముండదు. అప్పుడు సంసారబంధమునుండి ముక్తులగుదురు.

ప్రళయకాలమున అజ్ఞానులు సైతము స్థూల సూక్ష్మ శరీరములు నష్టమయి ముక్తులగుదురు కదా అన్నచో- అవ్యాకృతుని నుండి అజ్ఞానులు ప్రళయకాలమందును ముక్తులుకారు. జ్ఞానులు దేహపాతముననే అవ్యాకృతునినుండి ముక్తులగుదురన్నది విశేషము. (108)

తత్త్వము తెలిసికొనుట కసమర్థుని కుపాసన చెప్పబడుచున్నది - అష్టదళ మయినది, అంగుష్ఠమాత్ర పరిమితము, పాపరహితము, పరమాత్మకు గృహమువంటిది, దేహమధ్యమున ఉన్నదగు హృదయకమలమున - అక్కడ కూడ అల్ప ప్రదేశమున, ఆకాశమువలె ఏ బ్రహ్మరూపమున్నదో, ఆ పుండరీకమధ్యమున ఏ బ్రహ్మతత్త్వమున్నదో అది ఉపాసింపదగినది. (109)

వేదములకాదియందు ఏ ప్రణవమున్నదో, ఉపనిషత్తులందే స్వరమున్నదో, ఆ ప్రణవము ధ్యానకాలమున ప్రకృతి యందు అవ్యాకృత జగత్కారణమందు లీనమగును. ఆ యీ మహేశ్వరుడు తెలియదగినవాడు (110) (ఇది ద్వాదశాను వాకము)

అనంత శిరస్సులు కల్గినట్టియు, అనంత నేత్రములు కలట్టియు, జగత్తునకు సుఖము నిచ్చునట్టియు, జగదాత్మకుడైన జగత్కారణమైన పంచభూతములందు ఉన్నట్టియు, ఇంద్రమిత్రాది రూపుడును, నాశము లేనివాడు, జ్ఞానులచే పొందబడువాడునైన పూర్వోక్త మహేశ్వరుని ధ్యానించవలెను. (111)

జడమైన జగత్తుకన్న ఉత్కృష్టుడు, వినాశరహితుడు, సర్వాత్మకుడు, పంచభూతాత్మకుడు, అజ్ఞానహారి, అజ్ఞానదృష్ట్యా కనిపించు జగత్తు తత్వ దృష్ట్యా పరమాత్మయే అతడే విశ్వమును తనకు వ్యవహార నిర్వహణకై ఆశ్రయించియున్నాడు. (112)

జగత్తునకు ప్రభువు, జీవులకు ఈశ్వరుడు, నిరంతరముగా ఉన్నవాడు, మంగళుడు, నాశనివాడు, పంచభూతాత్మకుడు, జ్ఞేయములలో గొప్పవాడు, జగదాత్మకుడు, ఉత్కృష్టమైన ఆధారుడు. (118)

పురాణములలో నారాయణుడని చెప్పబడు పరమేశ్వరుడే బ్రహ్మతత్త్వము. అతడే పరుడైన ఆత్మ, ఉత్కృష్టమైన జ్యోతి, పరమాత్మ, పరబ్రహ్మ, వేదాంత వేద్యము, చిద్వస్తుతత్వము. అబాధితమైన యథార్థవస్తువు, సర్వోత్కృష్టుడు, వేదాంతాధికారి, ధ్యానము, పాపులకు శత్రువునైన నారాయణుడు ధ్యానింపదగినవాడు. (114)

మం.శ్లో॥ యచ్చ కించి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపివా, అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థితః [115] అనన్తమవ్యయం కవిగ్ం సముద్రేఽంతం విశ్వ శంభువమ్, పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చా ప్యధోముఖమ్ [116] అథోనిష్ట్యా విత స్త్యాంతే నాభ్యాముపరి తిష్ఠతి, జ్వాలమాలాకులం భాతి విశ్వస్యాయతనం మహత్ [117]

సంతతగ్ం శిలాభిస్తు లంబత్యాకోశసన్నిభమ్ తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్సర్వం ప్రతిష్ఠితమ్ [118] తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతోముఖః, సోఽగ్రభు గ్విభజన్ తిష్ఠ న్నాహార మజరః కవిః [119] తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయ స్తస్య సంతతా, సంతాపయతి స్వం దేహ మాపాద తలమస్తకః [120] తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితా, నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా [121] నీవారశూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా, తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః సబ్రహ్మ సశివ స్సహరిస్సేంద్ర స్సోఽక్షరః పరమ స్స్వరాట్ [122]

తా:- ఈ జగత్తులో సమీపమున కనిపించునది, దూరస్థమై వినబడునది, ఆ సర్వమును నారాయణుడే, లోపల, వెలుపల వ్యాపించియున్నాడు. దేశపరిచ్ఛేదరహితుడు, చిద్రూపుడుగా సర్వజ్ఞుడు, సముద్రమువంటి సంసారమున అవసాన రూపుడు, - నారాయణ స్వరూపము తెలియుటతో సంసారము క్షీణించునని అర్థము: జగత్తునకు సుఖకరుడు, అగు నారాయణుని ఉపాసించవలెను. (115)

అనంతుడై అవ్యయుడైన దేవుడు సముద్రమువంటి ఈ సంసారమందు విరక్తి నిచ్చుచున్నాడు. అష్టదళ కమలము యొక్క మొగ్గవలె అధోముఖముగా ఉన్నది హృదయకోశము. (116)

కంఠపుముడికి క్రింద - నాభికి పైన 12 అంగుళముల దూరమున (నాలుగు బెత్తలు) హృదయ కోశ మున్నది. దాని యందు బ్రహ్మాండమున కాధారభూతుడు, జ్వాలామాలా వ్యాకులుడునగు పరబ్రహ్మ ప్రకాశించు చుండును. (117)

తామర మొగ్గవలెనున్న హృదయ కమలము హృదయమధ్యమున అధో ముఖముగా వ్రేలాడుచున్నది. అది నాడులచే అంతట వ్యాప్తమైనది. ఆ హృదయ సమీపమున సుషుమ్నా నాడీ నాశము సూక్ష్మరంధ్రమున్నది. ఆ రంధ్రమున సర్వజగత్తు ఆశ్రయించియున్నది. అక్కడికి మనస్సు ప్రవేశించినచో సర్వజగదాధారుడగు బ్రహ్మ స్పష్టమగును కనుక. (118)

ఆ సుషుమ్నా నాడి మధ్యమున గొప్ప అగ్ని ఉన్నది. అది ఎన్నో జ్వాలలతో కూడినది, విశ్వతో ముఖము, అదే మనము తిన్న ఆహారమును ముందుగా తినునది: తిన్న ఆహారమును శరీరమున సర్వావయవములకు పంపు చుండును. అన్నమును జీర్ణింపజేయునేకాని అది జీర్ణముకాదు. నేర్పుగలది, దాని కిరణములు అడ్డముగా, పైకి క్రిందికి వ్యాపించియున్నవి. (119)

అది పాదము మొదలు తలవరకు దేహమును వ్యాపించి, ఎల్లప్పుడును తపింపజేయును. ఈ శరీరగతమైన తాపము (వేడి) లోపల అగ్ని యున్నదనుటకు తార్కాణము, ఆ జ్వాలలలో ఒక జ్వాల అత్యంత సూక్ష్మమై సుషుమ్నా నాడీ నాశమునకు పైకి బ్రహ్మ రంధ్ర పర్యంతము వ్యాపించి ఉన్నది. (120)

అది నల్లని మబ్బు మధ్యన ఉన్న మెరుపుతీగవలె ప్రకాశించుచున్నది. నెవ్వరివరి ముల్లువలె సూక్ష్మమైనది, పీతవర్ణమయి ప్రకాశము కల్గియున్నది. చాల సూక్ష్మమయినది. (121)

ఆ వహ్నిశిఖ యొక్క మధ్యన జగత్కారణుడైన పరమాత్మ విశేషముగా ఉన్నాడు. అతడే చతుర్ముఖుడు, శివుడు, విష్ణువు, ఇంద్రుడు, జగద్హేతువు, మాయా విశిష్టుడు, అంతర్యామి, మాయా రహితుడు. శుద్ధ చిద్రూపుడు, స్వయముగా రాజు, ఆ పరమాత్మను హృదయకోశమున ధ్యానించవలెనవి తాత్పర్యార్థము. (122) (ఇది త్రయోదశాను వాకము.)

మం.శ్లో॥ ఆదిత్యోవా ఏష ఏతన్మండలం తపతి తత్రతా ఋచ స్తదృచా మండలగ్ం సఋచాం లోకోథ య ఏష ఏతస్మి న్మండలేఽర్చిర్దీప్యతే తాని సామాని స సామ్నాం లోకోఽథ య ఏష ఏతస్మిన్మండలేఽర్చిషి పురుష స్తాని యజూగ్ంషి సయజుషా మండలగ్ం సయజుషాం లోకస్సైషా త్రయ్యేవ విద్యా తపతి య ఏషోఽంతరాదిత్యే హిరణ్మయః పురుషః (123)

ఆదిత్యోవై తేజ ఓజో బలం యశ శ్చక్షుః శ్రోత్ర మాత్మా మనో మన్యుర్మనుః మృత్యుస్సత్యో మిత్రో వాయు రాకాశః ప్రాణో లోకపాలః కః కిం కం తత్సత్య మన్న మమృతో జీవో విశ్వః కతమః స్వయంభుః బ్రహ్మైత దమృత ఏష పురుష ఏషభూతానా మధిపతి ర్బ్రహ్మణ స్సాయుజ్యగ్ం సలోకతా మాప్నో త్యేతాసా మేవ దేవతానాగ్ం సాయుజ్యగ్ం సార్ష్టితాగ్ం సమానలోకతా మాప్నోతి య ఏవం వేదేత్యుపనిషత్ (124)

తా:- నారాయణుడనబడు పరమేశ్వరుడు సోపాధికుడై ఆదిత్య రూపమున ఉన్నాడు. ఆ ఆదిత్యునియొక్క మనకి కనబడు మండలము తాపము కల్గించుచున్నది. ఆ మండలమున "అగ్నిమీళే" ఇత్యాది ఋక్కులున్నవి. కాన ఆ మండలము ఋక్కుచే నిష్పన్నమయినది. ఆ మండల భాగము ఋఙ్నిష్పన్నమయినది. ఋగభిమాన దేవతలకు స్థానము. ఇట్లు ఋగాత్మకతయా ధ్యానించి, సామాత్మకముగా ధ్యానించవలెను. ఎట్లనగా - ఈ మండలమున ఏ జ్వాల ప్రకాశించుచున్నదో ఆ అర్చిస్స్వరూపము బృహద్రథంతరాది సామలనుగా ధ్యానించవలెను. ఆ అర్చిర్భాగము సామాభి మాన దేవతల యొక్క నివాసస్థానము. సామధ్యానానంతరము యజురాత్మకముగా ధ్యానించవలెను. ఎట్లనగా - ఈ కని పించు మండలమున కాంతి యందు శాస్త్ర ప్రసిద్ధమయిన దేవతాత్మకయగు పురుషుడున్నాడే, ఆ దేవతా స్వరూపములు "ఇషేత్వే" త్యాదియజుస్సులుగా ధ్యానించవలెను. ఆ యజురాత్మక పురుషుడు యజుస్సులచే నిష్పన్నమయిన మండల ముగా ధ్యానించవలెను. ఆ యజుర్భాగము యజురభిమాని దేవతలకు నివాసస్థానము. ఆనిత్య మండల మధ్యవర్తియైన హిరణ్మయ పురుషుడే ఇక్కడ చెప్పబడిన పురుషుడు. (123) (ఇది చతుర్ద శానువాకము)

ఆదిత్య పురుషుడు సర్వాత్మకుడని చెప్పుచున్నాడు - ఆయీ ఆదిత్యుడే సర్వజగదాత్మకుడు, దీప్తి బల కారణము, శరీర శక్తి, కీర్తి, బాహ్యేంద్రియములు, దేహము, అంతఃకరణము, కోపము, స్వాయంభువాది మనువులు, యముడు, సత్యవచనాభిమానిదేవత, మిత్రుడు, వాయువు, ఆకాశము, ప్రాణము, లోకపాలురు, ప్రజాపతి, నిర్దేశ్యముకాని వస్తువులు, సూక్ష్మము, పరోక్షవస్తువు, సత్యము, వ్రీహి యవా ద్యన్నము, ఆయువు, అమృతుడు, విదాత్మ, సుఖము, స్వయంభువు. ప్రజాపతి - ఇత్యాది సర్వమున్ను అనేక విధములైన ఈ సర్వాత్మక పురుషుడే సర్వప్రాణులకున్ను అధిపతి.

ఎవడీరీతిగా ఆదిత్యుని ఉపాసించునో - ఆ ఉపాసన రెండు విధములు - 1. హిరణ్యగర్భోపాసన, 2. తదవయవభూత దేవతోపాసనము - అని. అందు హిరణ్యగర్భోపాసనలో భావనాధిక్యమున హిరణ్యగర్భుని తాదాత్మ్యమును పొందును. భావనా మాంద్యమున హిరణ్యగర్భునితో సహలోక నివాసము నందును. దేవతోపాసనలో కూడ భావనాధిక్యమును ఇంద్రాది దేవతల సాయుజ్యము-తాదాత్మ్యము. భావనామధ్యమమున సమానైశ్వర్యత్వమును, భావనా మాంద్యమున సమానలోకత్వమును పొందును. ఇది ఉపనిషత్ (124). (ఇది పంచ దశాను వాకము)

మం.శ్లో॥ నిధనపతయేనమః, నిధనపతాంతికాయ నమః ఊర్ధ్వాయ నమః, ఊర్ధ్వలింగాయ నమః, హిరణ్యాయ నమః, హిరణ్యలింగాయ నమః, సువర్ణాయనమః, సువర్ణలింగాయ నమః, దివ్యాయ నమః దివ్యలింగాయ నమః, భవాయ నమః భవలింగాయ నమః, శర్వాయ నమః శర్వలింగాయ నమః, శివాయ నమః శివలింగాయ నమః, జ్వలాయ నమః జ్వలలింగాయ నమః, ఆత్మాయనమః ఆత్మలింగాయనమః, పరమాయ నమః పరమలింగాయ నమః, ఏతత్సోమస్య సూర్యస సర్వలింగగ్గ్‌ం స్థాపయతి పాణి మంత్రం పవిత్రం(125)

తా:- నూతన శివాలయమున లింగ ప్రతిష్ఠ చేయునపుడును, ప్రతిదినము పార్థివ లింగ ప్రతిష్ఠలోను, వినియుక్తములు; జపమాత్రముచే పాపక్షయముచేయు శివ నమస్కార మంత్రములు చెప్పబడుచున్నవి. కుబేరరూపము ఐహధనపతికి, ధనపొందుడు భక్తులకు దగ్గరవానికి. ఊర్ధ్వ లోకములందు దేవతా స్వరూపునికి, దేవతలచే లింగరూపమున పూజింపబడువాడు, స్వర్ణరూపుడు, స్వర్ణలింగరూపుడు, రజితరూపుడు, రజితలింగాకారుడు, ద్యులోక సుఖరూపుడు, ఇంద్రాది స్థాపిత దివ్య లింగాకారుడు, సంసారరూపుడు, మనుష్య స్థాపిత లింగాకారుడు, సుఖమిచ్చువాడు, జ్యోతిర్మయుడు, ద్వాదశ జ్యోతిర్లింగరూపుడు, నిఖిల జగదాత్మకుడు, గొప్పమైన బ్రహ్మకు జ్ఞాపకుడు తనకన్న గొప్పవాడు లేనివాడు, విలీనమైన దానిని తెలిసికొనువాడు, పరముడు, అయిన శివునకు నమస్కారవ ఈ మంత్రములచే రస సువర్ణాది నిర్మిత లింగమును త్రైవర్ణికులు లోకమున స్థాపింతురు. లింగము సర్వదేవతా కారణము. సర్వావయవములగు వేదవాక్యములు కలది, పాపులను స్మరణ మాత్రమున పవిత్రము చేయునదియును (125). (ఇది పదారవ అనువాకము)

మం.శ్లో॥ సద్యోజాతం ప్రపద్యామి సద్యో జాతాయ వై నమోనమః, భవేభవేనాతిభవే భవస్వ మామ్, భవోద్భవాయ నమః (126) వామదేవాయ నమో జ్యేష్ఠాయ నమః శ్రేష్ఠాయ నమో రుద్రాయ నమః కాలాయ నమః కలవికరణాయ నమో బలవికరణాయ నమో బలాయ నమో బలప్రమథనాయనమః సర్వభూతదమనాయ నమో మనోన్మనాయ నమః (127)

తా:- శాస్త్రాధికారులగు త్రైవర్ణికులకు జ్ఞానోత్పాదనకై మహాదేవ సంబంధి పంచముఖములలోను పశ్చిమ ముఖ ప్రతిపాదక మంత్రము - సద్యోజాతమను పేరుకల పశ్చిమ వక్త్రరూపుడగు పరమేశ్వరుని పొందుదును. ఆ సద్యోజాతునకు నమస్సు. ఓ సద్యోజాతుడా! నన్ను జన్మనిమిత్తునిగా ప్రేరేపించవలదు. మరి జన్మ రాహిత్య నిమిత్తమైన తత్త్వజ్ఞానమునకు ప్రేరేపించుము. సంసారోద్ధారకునికి నమస్కారము (126). (ఇది సప్తదశాను వాకము)

ఉత్తరవక్త్ర ప్రతిపాదక మంత్రము - సుందరము, ప్రకాశమానమును, సర్వజగదుత్పత్తికి మున్నున్నది, శ్రేష్ఠము, ప్రళయమున రోదనహేతువు, సర్వప్రాణి ఆయుఃక్షయహేతువు, సుఖము నిచ్చునది, జగత్కర్త, రాక్షసుల బలక్షయము చేయునది, సర్వభూతములను శిక్షించునది. సర్వజ్ఞము, ఉత్కృష్టమునైన ఉత్తరవక్త్రమునకు నమస్కారము (127). (ఇది అష్టాదశాను వాకము)

మం.శ్లో॥ అఘోరేభ్యోఽథ ఘోరేభ్యో ఘోరఘోర తరేభ్యః, సర్వేభ్య స్సర్వశర్వేభ్యో నమస్తే అస్తు రుద్రరూపేభ్యః (128) తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్ (129) ఈశాన స్సర్వవిద్యానా మీశ్వర స్సర్వభూతానాం బ్రహ్మాధిపతి ర్బ్రహ్మణోఽధిపతి. ర్బ్రహ్మ శివో మే అస్తు సదా శివోమ్ (130) నమో హిరణ్యబాహవే హిరణ్యవర్ణాయ హిరణ్యరూపాయ హిరణ్యపతయేఽంబికాపతయ ఉమా పతయే పశుపతయే నమోనమః (131) ఋతగ్ం సత్యం పరం బ్రహ్మపురుషం కృష్ణ పింగళమ్, ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై నమోనమః (132)

తా:- దక్షిణ వక్త్ర ప్రతిపాదక మంత్రము- సాత్త్వికము కాన శాన్తములు, రాజసములు కాన ఉగ్రములు, తామసములు కాన ఘోరతరములు, అగు దక్షిణ వక్త్రరూప దేవతావిగ్రహములకు నమస్కారము. ఓ పరమేశ్వరా! నీ మూడు రకములైన రుద్రరూపములకు అన్ని దేశములందు, అన్ని కాలములందును నమస్కారము (128) (ఇది ఏకోనవింశాను వాకము)

ప్రాగ్వక్త్ర ప్రతిపాదక మంత్రము - తత్పురుషనామకుడగు ప్రాగ్వక్త్ర దేవుని గురుశాస్త్ర ముఖమున తెలిసికొందుము. తెలిసికొని, ఈ మహాదేవుని ధ్యానింతుము.' అందువలన రుద్రదేవుడు మమ్ము ధ్యానజ్ఞానముల నిమిత్తము ప్రేరేపించుగాక (129). (ఇది వింశాను వాకము)

ఊర్ధ్వవక్త్ర ప్రతిపాదక మంత్రము - ఊర్ధ్వవక్త్రుడగు మహాదేవుడు సర్వవిద్యలకు నియామకుడు, అఖిల ప్రాణులకు నియామకుడు, వేదములకు పాలకుడు, హిరణ్యగర్భునికధిపతి, అట్టి బ్రహ్మయైన పరమాత్మ నన్ను సంగ్రహించుటకు శాంతుడగుగాక! ఆ సదాశివుడే నేనగుదును (180). (ఇది ఏకవింశాను వాకము)

బ్రహ్మ మొదలు స్తంబపర్యంతమునున్న పశువులకు (ప్రాణులకు) పతియు పార్వతీపతి, అంబికాపతి, నవనిధిపతి, తేజోమయుడు, వేదాక్షరోత్పాదకుడు, కనకాయమాన సర్వావయవుడునగు శివునకు దండము (181) (ఇది ద్వావింశాను వాకము)

పరబ్రహ్మ సత్యము. సత్యత్వము రెండు విధములు - వ్యావహారికము, పారమార్థికము - అని. హిరణ్యగర్భరూపమైన బ్రహ్మ వ్యావహారిక సత్యము. ఈ బ్రహ్మ పారమార్థిక సత్యము. ఆ బ్రహ్మ భక్తానుగ్రహమునకై ఉమామహేశ్వర రూపమున ఉన్నది. దక్షిణమున మహేశ్వరభాగము కృష్ణవర్ణము. వామభాగము ఉమారూపము పింగళ వర్ణమును. అతడు యోగశక్తిచే రేతస్సును బ్రహ్మరంధ్రమున ధారణచేసినందున ఊర్ధ్వరేతుడు, త్రినయనుడు కాన విరూపాక్షుడు, సర్వజగదాత్మకుడైన ఆ పురుషునికి నమస్కారము (182). (ఇది త్రయోవింశాను వాకము)

మం.శ్లో॥ సర్వోవై రుద్ర స్తస్మై రుద్రాయ నమో అస్తు, పురుషో వై రుద్ర స్సన్మహో నమో నమః, విశ్వం భూతం భువనం చిత్రం బహుధా జాతం జాయమానంచ యత్, సర్వో హ్యేష రుద్ర స్తస్మై రుద్రాయ నమో అస్తు (183) కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయ తవ్యసే, వోచేమ శంతమగ్ం హృదే, సర్వో హ్యేషరుద్ర స్తస్మై రుద్రాయ నమో అస్తు (184) యస్య వైకఙ్కత్యగ్ని హోత్ర హవణీ భవతి ప్రత్యేవాస్యాహుతయ స్తిష్ఠం త్యథో ప్రతిష్ఠిత్యై (185) కృణుష్వపాజ ఇతిపంచ (186) అదితి ర్దేవా గంధర్వా మనుష్యాః పితరో సురా స్తేషాగ్ం సర్వ భూతానాం మాతా మేదినీ మహతా మహీ సావిత్రీ జగతుర్వీ పృథ్వీ బహులా విశ్వా భూతా కతమాకాయా సా సత్యే త్యమృతేతి వసిష్ఠః (187)

తా:- ఏ పార్వతీపతియైన రుద్రుడున్నాడో అతడే జీవరూపమున సర్వ శరీరములందు ప్రవేశించి యున్నాడు. ఆ సర్వాత్మకుడగు రుద్రునకు నమస్కారము. ప్రకృతి పురుషులలో జడాత్మికయైన ప్రకృతిని వదలి చిదాత్మకుడగు పురుషుడున్నాడే అతడే భక్తానుగ్రహమునకై రుద్రమూర్తి రూపమున ఉన్నాడు. ఆ సద్రూపమైన తేజస్సునకు మరి మరి నమస్కారము. ఏ జడమైన విశ్వమున్నదో, చేతనమైన ప్రాణిజాతమున్నదో - చేతనా చేతన రూపమున విచిత్రమైన ఏ జగత్తున్నదో, అందును పుట్టినది, పుట్టుచున్నది, అగునీ ప్రపంచ మంతయు రుద్రుడే. తద్వ్యతిరిక్తముగా వాస్తవజగత్తు నిరూపించలేము. అట్టి సర్వాత్మకుడగు రుద్రునకు నమస్కారము (188). (ఇది చతుర్వింశాను వాకము.)

ప్రశస్తుడైన రుద్రునికి, ప్రకృష్టమైన జ్ఞానయుక్తునికి, భక్తులకు కోరికలిచ్చువానికి, స్తుతియోగ్యునికి, హృదయవర్తియైన రుద్రునికి స్తుతిని పల్కుదుము. ఈ సర్వమును రుద్రుడే, అతనికి నమస్కారము అగుగాక! (184). (ఇది పంచవింశాను వాకము)

ఎవనికి వికంకతవృక్ష సంబంధమైన స్రుక్కుండునో, ఆ అగ్నిహోత్రి హోమములు ఆ స్రుక్కుతో చేయబడినవై ఫలప్రదములగును. మరియు అనుష్ఠాతకు చిత్తశుద్ధి ద్వారా తత్వజ్ఞాన ప్రతిష్ఠ కుపయోగించును. ముముక్షువునకు చిత్తశుద్ధిద్వారా వేదోక్తమైన కర్మలన్నిటికి మోక్షసాధనత్వమును తెలుపుటకై కర్మాంగ భూతమైన వికంకత వృక్షము విహితమైనది (185). (ఇది షడ్వింశాను వాకము)

సంహితలో ప్రథమకాండలో ద్వితీయ ప్రపాఠకమున "కృణుష్వపాజః" ఇత్యాది పంచఋక్కులు జపింపతగినవి. అవి వామదేవ్యములు, అగ్ని దేవతాకములు. వీనిలో అగ్నిస్తుతి చేయబడినది (186).

భూమి, దేవతలు, గంధర్వులు, మనుష్యులు, పితరులు, అసురులు - వీరికి సర్వభూతములకు తల్లి. మధుకైటభ మేదస్సుచే అయినది, గుణాధిక, అంతర్యామి సంబంధిని, ఉపాసకులను రక్షించునది, జగదాశ్రయభూత, అనేక సస్యాఢ్య, విస్తారమైనది, నిబిడమైన అవయవములు కలది, సర్వాత్మిక, ప్రాణిదేహోత్పత్తికి పూర్వమున్నది. సుఖరూప, సర్వప్రాణి దేహములుగా పరిణతమయినది, వ్యావహారిక సత్య అని, అమృత అని వసిష్ఠముని చెప్పెను. (187). (ఇది అష్టావింశాను వాకము)

మం.శ్లో॥ ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతా న్యాపః ప్రాణావా ఆపః పశవ ఆపోఽన్న
మాపోఽమృత మాపస్సమ్రా డాపో విరాడాపః స్వరాడాప శ్ఛందాగ్ం స్యాపో జ్యోతీగ్ం
ష్యాపో యజూగ్ంష్యాప స్సత్యమాప స్సర్వా దేవతా ఆపో భూర్భువస్సువ రాప ఓమ్
(188) ఆపః పునన్తు పృథివీం పృథివీ పూతా పునాతుమామ్, పునన్తు బ్రహ్మణస్పతిః
బ్రహ్మ పూతా పునాతుమామ్, యదుచ్ఛిష్ట మభోజ్యం యద్వా దుశ్చరితం మమ, సర్వం
పునన్తు మా మాపోఽసతాంచ ప్రతిగ్రహగ్గం స్వాహా (189)

తా:- ఈ సర్వజగత్తున్ను ఉదకమే. సర్వ శరీరములు, ప్రాణములు, గవాది పశువులు, వ్రీహి యవాద్యన్నము, అమృతము, హిరణ్యగర్భుడు, బ్రహ్మాండ దేహుడగు పురుషుడు, అవ్యాకృతాభిమానియను ఈశ్వరుడు గాయత్ర్యాది ఛందస్సులు, అనియతాక్షర మంత్రములు కల యజుస్సులు, యథార్థ కథనము, ఇంద్రాది దేవతలు, భూర్భువ స్సువర్లోకములు అన్నీ ఉదకములే. అవి పరమాత్మ రూపముగా ప్రణవ ప్రతిపాద్యములు (188) (ఇది ఏకోనత్రింశాను వాకము)

మాధ్యాహ్నిక సంధ్యలో జలాభిమంత్రణ మంత్రము - ఉదకములు పృథివిని ప్రక్షాళనచే శోధించుగాక! శుద్ధమైన పృథివి నన్ను పవిత్రము చేయుగాక! వేదపాలకుడగు ఆచార్యుని శోధింతురుగాక! ఆచార్యోపదిష్టమైన వేద స్వరూపమయిన బ్రహ్మ స్వయముగా పూతమై నన్ను పునీతుని చేయుగాక! ఉచ్ఛిష్టముకాని, తినకూడనిదికాని,

దేనినైనా నేను తిన్నచో ఇంకా ఏదైనా ప్రతిషిద్ధాచరణము చేసినా దాని కంతను శూద్రాది పరిగ్రహమును చేసినా దానివలన నన్ను పవిత్రుని చేయుగాక (139) (ఇది త్రింశానువాకము.)

మం.శ్లో॥ అగ్నిశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః పాపేభ్యో రక్షంతామ్, యదహ్నా పాప మకార్షమ్, మనసా వాచా హస్తాభ్యామ్, పద్భ్యా ముదరేణ శిశ్నా, అహ స్తదవ లుంపతు యత్కించ దురితం మయి, ఇదమహం మామమృతయోనౌ సత్యే జ్యోతిషి జుహోమి స్వాహా (140) సూర్యశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః, పాపేభ్యో రక్షం తామ్, యద్రాత్రియా పాపమకార్షమ్, మనసా వాచా హస్తాభ్యామ్, పద్భ్యాముదరేణ శిశ్నా, రాత్రి స్తదవలుంపతు, యత్కించ దురితం మయి, ఇదమహం మా మమృతయోనౌ, సూర్యే జ్యోతిషి జుహోమి స్వాహా (141) ఓమిత్యేకాక్షరం బ్రహ్మ, అగ్ని ర్దేవతా బ్రహ్మ ఇత్యార్షమ్, గాయత్రం ఛందం పరమాత్మం సరూపమ్, సాయుజ్యం వినియోగమ్ (142) ఆయాతు వరదా దేవీ అక్షరం బ్రహ్మసమ్మితమ్, గాయత్రీం ఛందసాం మాతేదం బ్రహ్మ జుషస్వమే. యదహ్నా త్కురుతే పాపం తదహ్నాత్ ప్రతిముచ్యతే, యద్రాత్రియా త్కురుతే పాపం తద్రాత్రియాత్ ప్రతిముచ్యతే, సర్వవర్ణే మహాదేవి సన్ధ్యావిద్యే సరస్వతి (143)

తా:- సాయంసంధ్యలో జలపానార్థ మంత్రము - అగ్ని, క్రోధాభిమాని దేవుడు, క్రోధనియామక దేవతలు నా కోపమువలన కల్గిన పాపములనుండి రక్షింతురుగాక! ఈ పగటివేళ నేనేదైనా పాపము చేసియున్నచో మనస్సుచే వాక్కుచే హస్తములచే, పాదములచే, శిశ్నముచే చేసియున్న - దానినంతను అహరభిమాని దేవత నశింపచేయుగాక! ఇంకా ఏదైనా నాయందు పాపమున్న ఆ పాపమును, లింగ శరీర రూపమయిన నన్ను మరణరహితమయి జగత్కారణమయిన స్వయంప్రకాశ వస్తువునందు హోమము చేయుచున్నాను. ఈ హోమముచే అదంతయు భస్మమగును. దానికై అభిమంత్రితమయిన జలము నా ముఖాగ్నియందు స్వాహాతమగుగాక (140). (ఇది ఏకత్రింశాను వాకము)

ప్రాతస్సంధ్యలో జలపాన మంత్రము - సూర్యుడు క్రోధాదులు నన్ను మన్యుకృత పాపము నుండి రక్షింతురు. రాత్రి మనోవాక్కాయకర్మలచే ఏ పాపమాచరించినను సూర్యజ్యోతిస్సునందు హోమము చేయుచున్నాను (141). (ఇది ద్వాత్రింశాను వాకము)

ప్రాణాయామాదులలో సర్వత్ర అవశ్యకమయిన ఓంకారమునకు ఋష్యాదికమును చెప్పుచున్నాడు - ఓం అన్న ఒక్క అక్షరము బ్రహ్మ. దానికి పరమాత్మ దేవత. బ్రహ్మఋషి - మంత్రము, ఋషి, దేవత అన్నియు స్వయముగా బ్రహ్మయే. దైవీ గాయత్రి ఛందస్సు. పరమాత్మ, సర్వజగత్స్వమాన రూపము సాయుజ్యము - పరబ్రహ్మ ప్రాప్తి వినియోగము (142). (ఇది త్రయస్త్రింశాను వాకము)

మూడు సంధ్యలలోను గాయత్రి ఆవాహన మంత్రము - వరముల నిచ్చునది, గాయత్రి చందోభిమానిని దేవత నిరాకరహితము, వేదాంతప్రమాణ నిశ్చితమునైన పరబ్రహ్మ తత్త్వమును బోధించుటకు వచ్చుగాక! వేదమాత, గాయత్రి వేదాంత ప్రతిపాద్యమైన బ్రహ్మతత్త్వము నుపదేశించుగాక! ఓ సాయం ప్రాత స్సంధ్యా దేవతలారా! ఓ సరస్వతీ! నేను పగలు చేసిన పాపమును పగటివేళను, రాత్రి చేసిన పాపమును రాత్రివేళను నశింపజేసి శుద్ధుని చేయుడు! (143). (ఇది చతుస్త్రింశాను వాకము)

మం.శ్లో॥ ఓజోఽసి సహోఽసి బలమసి భ్రాజోఽసి దేవానాం ధామ నామాసి విశ్వమసి విశ్వాయుః సర్వమసి సర్వాయు రభిభూరోం గాయత్రీ మావాహయామి, సావిత్రీ మావాహయామి, సరస్వతీ మావాహయామి ఛన్దర్షీ నావాహయామి శ్రియ మావాహయామి గాయత్ర్యా గాయత్రీచ్ఛందో విశ్వామిత్ర ఋషి స్సవితాదేవతాఽగ్నిర్ముఖం బ్రహ్మ శిరో విష్ణుర్హృదయగ్ం రుద్ర శ్శిఖా పృథివీ యోనిః ప్రాణాపానవ్యానోదాన సమానా స్స ప్రాణా శ్శ్వేతవర్ణా సాంఖ్యాయనసగోత్రా గాయత్రీ చతుర్వింగ్ంశత్యక్షరా త్రిపదా షట్కుక్షిః పంచశీర్షోపనయనే వినియోగః ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్, ఓ మాపో జ్యోతీ రసోఽమృతమ్ బ్రహ్మ భూ ర్భువ స్సువరోమ్ (144)

తా:. ఓ గాయత్రి! నీవు ఓజస్సువు శక్తివి, బలమవు, దీప్తివి, అగ్నీంద్రాది దేవతల తేజోనామికవు; సర్వజగద్రూపమవు, సంపూర్ణాయు స్స్వరూపవు, పాపమును పోగొట్టుదానవు, ఆత్మవు, అట్టి గాయత్రి నావాహన చేయుచున్నాను. సావిత్రిని, సరస్వతిని, ఛందఋషులను, లక్ష్మిని, ఆవాహన చేయుచున్నాను. గాయత్రి మంత్రమునకు గాయత్రి ఛందస్సు, విశ్వామిత్రుడు ఋషి, పరమాత్మ దేవత, - ఇక ధ్యానము - అగ్ని ముఖము, చతుర్ముఖుడు శిరస్సు, విష్ణువు హృదయము, రుద్రుడు శిఖ, పృథివి యోని, ప్రాణాపాన వ్యానోదాన సమానములు కలది, ఇంద్రియములు కలది, తెల్లనిది, సాంఖ్యాయనస గోత్ర, ఇరువదినాల్గు అక్షరములు కలది, మూడు పాదములు కలది, షడ్వేదాంగములు కుక్షిగా కలది, నాల్గు వేదములు, ఇతిహాస పురాణములు పంచశిరస్సులు కలదిగా ధ్యానించి వటువును దగ్గరగా తీసికొనుట వినియోగము అని గాయత్రిని జపించవలెను.

గాయత్రి ఆవాహనము తర్వాత ప్రాణాయామమునకై మంత్రము - భూరాది సప్తలోక ప్రతిపాదక వ్యాహృతులు, తత్సవితురిత్యాది గాయత్రి మంత్రము - ప్రేరకుడగు అంతర్యామియగు దేవునియొక్క శ్రేష్ఠమయిన తేజస్సును ధ్యానింతుము. ఏ పరమేశ్వరుడు మా బుద్ధి వృత్తులను తత్త్వబోధకు ప్రేరేపించునో - ఆ తేజస్సును ధ్యానింతుము. ఏ ఉదకములు, ఏ ఆదిత్యాది జ్యోతిస్సు, ఏ మధురామ్లాది రసము, ఏ అమృతము ఉన్నదో, అదంతయు బ్రహ్మమే (144). (ఇది పంచత్రింశాను వాకము)

మం.శ్లో॥ ఉత్తమే శిఖరే జాతే భూమ్యాం పర్వతమూర్ధని, బ్రాహ్మణేభ్యో భ్యనుజ్ఞాతా గచ్ఛ దేవి యథాసుఖమ్, స్తుతో మయా వరదా వేద మాతా ప్రచోదయంతీ పవనే ద్విజాతా, ఆయుః పృథివ్యాం ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యం దత్వా ప్రజాతుం బ్రహ్మలోకమ్ (145) ఘృణి స్సూర్య ఆదిత్యో న ప్రభావాత్యక్షరమ్, మధు క్షరంతి తద్రసం సత్యం వై తద్ర సమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూ ర్భువ స్సువ రోమ్ (146)

తా:- గాయత్రీ విసర్జన మంత్రము - భూమియందున్న మేరుపర్వత శిఖరమున నున్న గాయత్రీదేవీ! నీ ఉపాసకులగు బ్రాహ్మణులనుండి అనుజ్ఞను తీసికొని సుఖముగా స్వస్థానమున కేగుము.

త్రైవర్ణికులచే ఉపాస్యమానయు, అంతర్యామిగా ప్రాణులను ప్రాణవాయువు ప్రేరేపించునదియు, వేద మాతయు, వరదయు, నాచే స్తుతింపబడిన గాయత్రీదేవి ఆయుస్సును, ధనమును, బ్రహ్మవర్చస్సును, పృథివిలోనున్న వాటిచ్చి, పరమాత్మ నుండి ఉత్పన్నమయిన బ్రహ్మ లోకమునకు వెళ్ళుగాక! (145). (ఇది షట్త్రింశాను వాకము)

జగత్ప్రసవహేతువు, దీప్తిమంతుడు, నిత్యుడునగు ఆదిత్యుడు, తన ప్రభవలె ఆకాశమార్గమున రేయిం బవళ్ళు తిరుగుచున్నాడు. ఆ సూర్యుని వలన కల్గిన ఉదకమును మధురముగా నదులు వహించుచున్నవి. ఆ ఆదిత్యుడను బ్రహ్మ సత్యము, మధురాదిరసము, ఉదకము, చంద్రాగ్న్యాది జ్యోతిస్సు, పదార్థమాత్రసారము, అమృతము. వేద త్రయము, భూర్భువ స్సువర్లోకములు, ఓంకారము - అన్నియు ఆదిత్యుడే అని భావించవలెను (146). (ఇది సప్త త్రింశానువాకము)

మం.శ్లో॥ బ్రహ్మ మేతు మాం, మధు మేతు మాం, బ్రహ్మమేవ మధుమేతుమామ్, యాస్తే సోమ ప్రజావత్సోభి సోఅహమ్, దుస్స్వప్నహం దురుష్షహ, యాస్తే సోమ ప్రాణాగ్ంస్తాం జుహోమి, త్రిసువర్ణమయాచితం బ్రాహ్మణాయ దద్యాత్, బ్రహ్మహత్యాంవా ఏతే ఘ్నంతి, యే బ్రాహ్మణా స్త్రిసువర్ణం పఠంతి, తే సోమం ప్రాప్నువంతి, ఆ సహస్రాత్పంక్తిం పునంతి, ఓమ్ (147) బ్రహ్మ మేధయా, మధు మేధయా, బ్రహ్మ మేవ మధు మేధయా, అద్యానో దేవసవితః ప్రజావత్సావీ స్సౌభగమ్, పరాదుష్ష్వప్నియగ్ం సువ, విశ్వాని దేవసవిత ర్దురితాని పరాసువ, యద్భద్రం తన్మ ఆసువ (148) మధువాతా ఋతాయతే మధు క్షరంతి సిన్ధవః, మాధ్వీర్నః స్సన్త్వోషధీః, మధునక్త ముతోషసి మధుమత్పార్థివగ్ం రజః, మధుద్యౌరస్తు నః పితా, మధుమా న్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః మాధ్వీ ర్గావో భవన్తు నః, యఇమం త్రిసువర్ణ మయాచితమ్ బ్రాహ్మణాయ దద్యాత్,

భ్రూణహత్యాం వా ఏతే ఘ్నంతి, యే బ్రాహ్మణా స్త్రిసుపర్ణం పఠంతి, తేసోమం ప్రాప్ను వంతి ఆసహస్రా త్పంక్తిం పునంతి ఓమ్ (149)

తా:- జ్ఞాన ప్రతిబంధకమైన బ్రహ్మహత్యాది పాపనివృత్తి హేతువులైన త్రిసుపర్ణ మంత్రములు - పరబ్రహ్మతత్త్వము నన్ను పొందుగాక! ఓ పరమాత్మా! నీ ప్రజలు దేవమనుష్యాదులున్నారే వారిలో నీ సేవకుడగు బాలకుడను నేను, నీదయా పాత్రుడను. కాన ఓ సంసారనాశక పరమేశ్వరా! దుస్సహమైన సంసారము నశింపజేయుము. ఓ పరమాత్మా! నా ప్రాణములు నీచే నిర్మితములు! కాన వాటిని నీ యందే ఉపసంహరింతును. ఇంద్రియములను విషయములను నిరోధించి త్వదేక చిత్తుడనగుదును. త్రిసుపర్ణమహిమను చెప్పుచున్నాడు - ఈ త్రిసుపర్ణమును అడుగకుండగనే శిష్యునికి ఉపదేశించవలెను. ఆ ఉపదేశముతో ఏ బ్రాహ్మణులు జపింతురో, వారు బ్రహ్మహత్యను నశింపజేయుదురు. వారు సోమయాగ ఫలమును పొందుదురు. వారేపంక్తిలో భుజింతురో, ఆ పంక్తిలో వెయ్యి మంది వరకు పవిత్రను చేయుదురు. ప్రణవ ప్రతిపాద్యుడగు పరమాత్మయే త్రిసుపర్ణమునకు దేవత (147). (ఇది అష్టాత్రింశాను వాకము)

సర్వజగత్కారణము, సర్వవేదాంత వేద్యమునగు బ్రహ్మ గురూపదిష్ట మహావాక్య, తదర్థధారణచే లభించుగాక! మధురమైన బ్రహ్మ లభించుగాక! ప్రేరకుడవైన ఓ దేవా! ఈ దినమున విద్యార్థులమగు మాకు శిష్యప్రశిష్యాది త్రయోపేతమగు ఆచార్య రూపమగు భాగ్యమును ఇమ్ము, ద్వైత ప్రతిభాసమును పోగొట్టుము. జ్ఞాన ప్రతిబంధకములైన పాపములను అన్నిటిని పోగొట్టుము. కళ్యాణ ప్రదమైన అసంభావనా, విపరీత భావనారహితమైన తత్త్వజ్ఞానమును ఉపాసకుడనగు నాకు పూర్తిగా ఇమ్ము. (148)

పరబ్రహ్మను కోరునాకు వాయువులు మధురమైన సుఖము కల్గునట్లుగా వీచుగాక! నదులు మధురము - ఆరోగ్యకరమైన ఉదకమును ఇచ్చుగాక! వ్రీహి యవాదులు మాకు పథ్యములగుగాక! రాత్రి, పగలును విద్యార్థినైన నాకు అనుకూలసుఖమగుగాక! శయనాది స్థానగతమైన ధూళి కంటక పాషాణాది రహితమై అనుకూలమగుగాక! ఆకాశము అతివృష్ట్యాది రహితము, చూత పనసాది వృక్షములు మధురఫలోపేతములు, సూర్యుడు సంతాపముచేయక అనుకూల ప్రకాశమిచ్చుగాక! గోవులును జీవన హేతువులైన మధురక్షీరోపేతములగుగాక!

దీని మహిమను చెప్పుచున్నాడు - ఎవరీ త్రిసుపర్ణమును అయాచితముగా బ్రాహ్మణున కుపదేశింతురో వారు భ్రూణహత్యాపాతకమును నశింపజేయుదురు. ఏ బ్రాహ్మణులీ త్రిసుపర్ణమును పఠింతురో వారు సోమయాగ ఫలము పొందుదురు. వెయ్యి మంది వరకు పంక్తిలోని వారిని పవిత్రము చేయుదురు. త్రిసుపర్ణ దేవత పరమాత్మయే (149). (ఇది ఏకోనచత్వారింశానువాకము)

మం.శ్లో॥ బ్రహ్మ మేధవా, మధు మేధవా, బ్రహ్మ మేవ మధుమేధవా, బ్రహ్మ దేవానాం పదవీః కవీనా మృషి ర్విప్రాణాం మహిషో మృగాణామ్, శ్యేనో గృధ్రాణాగ్ం స్వధి తి ర్వనానాగ్ం సోమః పవిత్ర మత్యేతి రేభన్, హగ్ంస శ్శుచిష ద్వసురంతరిక్షస ద్ధోతా

వేదిష దతిథి ర్దురోణ సత్, నృషద్వర సదృతస ద్వ్యోమ స దబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్, ఋచేత్వా ఋచేత్వా సమిత్ స్రవంతి సరితో నధేనాః, అంతర్హృదా మనసా పూయమానాః, ఘృతస్య ధారా అభిచాకశీమి, హిరణ్మయో వేతసో మధ్య ఆసామ్, తస్మిం త్సుపర్ణో మధుకృత్కులాయీ భజన్నాస్తే మధు దేవతాభ్యః, తస్యాసతే హరయ స్సప్తతీరే స్వధాం దుహానా అమృతస్య ధారామ్, య ఇదం త్రిసుపర్ణ మయాచితమ్ బ్రాహ్మణాయ దద్యాత్, వీరహత్యాం వా ఏతే ఘ్నంతి. యే బ్రాహ్మణా స్త్రిసువర్ణం పఠంతి, తే సోమం ప్రాప్నువన్తి, ఆ సహస్రాత్పంక్తిం పునంతి ఓమ్ (150)

తా:- యజ్ఞదానాది సాధ్యమైన వివిదిషా పూర్వక జ్ఞానలాభము కల్గుగాక! మధురమైనదగుగాక! (ప్రక్కన రెండు మంత్రములు పూర్వమే వ్రాయబడినవి.) ఈ మూడు పక్షి స్థానీయములైన త్రిసుపర్ణములు, బ్రహ్మవిష్ణు మహేశ్వరులు, విశ్వతైజస ప్రాజ్ఞులు, విరాట్ హిరణ్యగర్భ ఈశ్వరులుగాని, ఈ సర్వదేవతాస్వరూపుడు పరమాత్మ. దాని మహిమను చెప్పెడి ఈ గ్రంథము త్రిసుపర్ణము ఋగ్వేదరూపుడవైన నీకి సమిధను హోమము చేయుచున్నాను. నిన్ను గురించి వేదత్రయ ప్రాప్తార్థము అగ్నిలో నాచే హుతములైన ఘృతధారలు నీవద్దకు దేవతలచే గ్రాగబడు నవై పవిత్రములై స్రవించుచున్నవి. వాది నందరు దేవతలకు ఇచ్చుచున్నారు.

పూర్వోక్త ఆజ్యధారల మధ్యభాగమున ఆహవనీయమున, సర్వదేవతలకు మధురమైన హవిస్సును విభజించి యిచ్చుచు, జ్యోతిర్మయుడు, బహుద్రవ్యవంతుడు, స్వర్గాది సుఖము నిచ్చువాడు, సర్వప్రాణి దేహనివాసయుడునగు త్రిసుపర్ణుడున్నాడు. ఆ పరమాత్మకు చుట్టున సప్తమహర్షులు, స్మరణమాత్రాన పాపమును హరించువారు అమృత ధారవంటి హవ్యద్రవ్య పరంపరను ఆయా దేవతల కందిచ్చువారువై యున్నారు. వారి మధ్యలో పరమాత్మ ఉన్నాడు.

ఎవరి త్రిసుపర్ణమును అయాచితముగా బ్రాహ్మణున కుపదేశింతురో వారు వీరహత్యను పశింపజేయుదురు. దీనిని పఠించువారు సోమపానము నందుదురు. సహస్రము వరకు పంక్తి వారిని పునీతుల జేయుదురు [150] [ఇది చత్వారింశాను వాకము]

మం.శ్లో॥ మేధా దేవీ జుషమాణా న ఆగా ద్విశ్వాచీ భద్రా సుమనస్య మానా త్వయా జుష్టా నుదమానా దురుక్తాన్ బృహద్వధేమవిదధే సువీరాః (151) త్వయాజుష్ట ఋషి ర్భవతి దేవి త్వయా బ్రహ్మగతశ్రీ ఋతత్వయా, త్వయా జుష్ట శ్చిత్రం విందతే వసు సానో జుషస్వ ద్రవిణో నమేధే (152) మేధాం మ ఇంద్రో దదాతు మేధాం దేవీ సరస్వతీ, మేధాం మే అశ్వినా వుభావాధత్తాం పుష్కర స్రజా (153) అప్సరాసుచ యా మేధా

గంధర్వేషుచ యన్మనః, దైవీం మేధాసరస్వతీ సామాం మేధా సురభి ర్జుషతాగ్ం స్వాహా (154)

తా:- మేధాభిమాని దేవతను ప్రార్థించు మంత్రము చెప్పబడుచున్నది— గ్రంథమును దాని అర్థమును ధారణచేయు శక్తి మేధ, తదభిమానినియగు దేవి ప్రీతిచెందినదై, సర్వావగాహన క్షమ, కల్యాణి, మంచి మనస్సును కలుగజేయునదియై మాకు సన్నిధి చేయుగాక! ఓ దేవీ! నీచే అనుగ్రహింపబడిన మేము పురుషార్థమున కుపయోగించని వేదబాహ్య శబ్దములను త్రోసివేసి, వైదిక నిష్ఠులమై మంచి పుత్రశిష్యాదికము కల్గి, యాగములుచేసి, శుద్ధాంతఃకరణులమై పరబ్రహ్మ తత్త్వము చెప్పుదుము [151].

ఓ మేధాదేవీ! నీచే అనుగ్రహింపబడినవాడు అతీంద్రియదర్శియగును. హిరణ్యగర్భుడగును, సంపదకలవాడగును, నీ వనుగ్రహించినవాడు చిత్రమయిన గవాశ్వ హిరణ్య ధాన్యాదికమును పొందును. ఓ మేధాదేవీ! అట్టి నీవు ధనాధిపతివలె మమ్మనుగ్రహించుము. ధనపతి అనుగ్రహించిన దరిద్రుడు భాగ్యవంతుడైనట్లు నీ వనుగ్రహించిన నేనును మేధాశాలి నగుదునని భావము [152]. [ఇది ఏకచత్వారింశాను వాకము]

మేధాదాయకులగు ఇంద్రాదులను ప్రార్థించు మంత్రము - ఇంద్రుడు, సరస్వతి, పద్మమాలాయుక్తులగు అశ్వినీ దేవతలున్ను నాకు మేధను ఇత్తురుగాక! [153].

ఏ మేధ అప్సరసలందున్నదో, దేవగాయకులందు హిరణ్యగర్భాది దేవతలందు ఏ మేధ ఉన్నదో, వేదశాస్త్రరూపయగు ఏ సరస్వతి యున్నదో, ఆ సర్వమైన మేధ సర్వకామముల నిచ్చునదై నన్ను సేవించుగాక [154]. [ఇది ద్విచత్వారింశానువాకము]

మం.శ్లో॥ ఆమాం మేధా సురభి ర్విశ్వరూపా హిరణ్యవర్ణా జగతీ జగమ్యా, ఊర్జస్వతీ పయసా పిన్వమానా సామాం మేధా సుప్రతీకా జుషన్తామ్ (155) మయి మేధాం మయి ప్రజాం మయ్యగ్ని స్తేజో దధాతు మయి మేధాం మయి ప్రజాం మయీంద్ర ఇంద్రియం దధాతు మయి మేధాం మయిప్రజాం మయి సూర్యో భ్రాజో దధాతు (156) అపైతు మృత్యు రమృత న్న ఆగన్వైవస్వతో నో అభయం కృణోతు, పర్ణం వనస్పతే రివాభిన శ్శీయతాగ్ం రయి స్సచతా న్న శ్శచీపతిః (157) పరం మృత్యో అనుపరేహి పంథాం యస్తే స్వ ఇతరో దేవయానాత్, చక్షుష్మతే శృణ్వతే తే బ్రవీమి మానః ప్రజాగ్ం రీరిషో మోతవీరాన్ (158) వాతం ప్రాణం మనసా న్వారభామహే ప్రజాపతిం యో భువనస్య గోపాః, సనో మృత్యో స్త్రాయతాం పాత్వగ్ం హసో జ్యోగ్జీవా జరా మశీమహి (159) అముత్ర భూయా దధ య ద్యమస్య బృహస్పతే అభిశస్తే రముంచః, ప్రత్యౌహతా మశ్వినా మృత్యు మస్మా ద్దేవానా మగ్నే భిషజా శచీభిః (160)

తా:- కోరికలను పితుకునది, సకలశాస్త్రధారణ క్షమమైనది, బంగారురంగు కలది, జగదాత్మిక, పురుషార్థకాములచే పొందదగినది, బలవతి, గోక్షీరాదిరసముచే మమ్ము ప్రీతిపొందించునది యగు మేధాదేవి సుఖముకలదై నన్ను చేరుగాక! (155). (ఇది త్రిచత్వారింశానువాకము)

అగ్ని, వేదశాస్త్ర గ్రహణధారణ పటుత్వమును, బ్రహ్మతేజస్సును, అవిచ్ఛిన్న పుత్రపౌత్రాది సంతతిని కల్గజేయుగాక! ఇంద్రుడు మేధను, వీర్యపుష్టిని, సూర్యుడు చూచుటతోడనే శత్రువులకు భీతికల్గించు ముఖతేజస్సును నాయందు కల్గజేయుగాక! (156). (ఇది చతుశ్చత్వారింశానువాకము)

పరమాత్మను స్వాభీష్టము కోరుచున్నాడు - ఓ పరమాత్మా! మృత్యువు నాకు దూరమగుగాక! మాకు మోక్షము వచ్చుగాక! యముడు మాకు నరకదుఃఖము లేకుండా చేయుగాక! మా పాపము, పండిన రావి ఆకులవలె రాలిపోవుగాక! ఇంద్రోపభోగ్యమైన ఐశ్వర్యము మాకు కల్గుగాక! (157). (ఇది పంచచత్వారింశానువాకము)

ఓ మృత్యుదేవతా! నీవు దేవయాన, పితృయాన మార్గములకన్న ఇతరమైన మార్గమున వెళ్ళుము. మా సంతానమును, భృత్యులను హింసింపకుము. కన్నులున్న, వినుచున్న నీకు చెప్పుచున్నాను. నన్ను చూడుము. నా ప్రార్థనను విని సఫలము చేయుము (158). (ఇది షట్చత్వారింశానువాకము)

సమస్త పిండాండస్థ ప్రాణాపానాది రూపుడు, అంతరిక్షస్థ వాయురూపుడునైన పరమాత్మను మేము మనస్సుచే తలంతుము. ఏ ప్రజాపతి పరమాత్మ బ్రహ్మాండ రక్షకుడో, అతడు మమ్ము మృత్యువునుండి రక్షించుగాక! పాపమునుండి రక్షించుగాక! మేము చిరంజీవులమై వార్థకావస్థను పొందుదుము (159). (ఇది సప్తచత్వారింశానువాకము)

ఓ పరమాత్మా! నన్ను యమభయము నుండి విడిపింపుము. అపకీర్తి నుండి విడిపింపుము. తరువాత పరలోకసుఖము కల్గజేయుము. దేవవైద్యులగు అశ్వినీ దేవతలు నాకు మృత్యువును దూరము చేయుదురుగాక! ఓ అగ్నీ! దేవవైద్యుడవగు నీచే నేను రక్షింపదగినవాడను. ఇంద్రపత్నులతో నన్ను చేర్చుము (160). (ఇది అష్టచత్వారింశానువాకము.)

మం.శ్లో॥ హరిగ్ం హరన్త మమయంతి దేవా విశ్వస్యేశానం వృషభం మతీనామ్, బ్రహ్మ సరూప మనుమేద మాగా దయనం మావివధీ ర్విక్రమస్వ (161) శల్కై రగ్ని మింధాన ఉభౌ లోకౌ సనేమహమ్, ఉభయో ర్లోకయో రృధ్వా ఽతి మృత్యుం తరామ్యహమ్ (162) మా చ్ఛిదో మృత్యోమావధీ ర్మా మే బలం వివృహో మా ప్రమోషీః ప్రజాం మామే రీరిష ఆయు రుగ్ర నృచక్షసం (163) త్వా హవిషా విధేమ మానో మహాంత ముతమానో అర్భకం మాన ఉక్షంత ముతమాన ఉక్షితమ్, మానోఽవధీః పితరం మోత మాతరం

ప్రియామాన స్తమనో రుద్రరీరిషః (164) మానస్తోకే తనయే మాన ఆయుషి మానో గోషు మానో అశ్వేషు రీరిషః, వీరాన్మానో రుద్ర భామితోఽవధీ ర్హవిష్మంతో నమసా విధేమతే (165)

తా:- ఓ పరమాత్మా! నిన్ను సర్వదేవతలు భృత్యభావముతో అనుసరింతురు. నీవు విష్ణురూపుడవు, భక్తుల పాపములను హరించువాడవు, జగత్తునకు ప్రభువవు, సర్వప్రాణిబుద్ధులకు నియంతవు. నీ అనుగ్రహమువలన వేద చతుష్టయము నన్ను అనుసరించుగాక! సరూపమైనవి, త్రైవర్ణికులచే చదువబడునవి వేదము. మేము సంపాదించిన మోక్షమార్గమును పాడుచేయకుము. మా కిచ్చుటకు పరాక్రమింపుము (161). (ఇది ఏకోనపంచాశానువాకము)

హే భగవన్! సమిధలచే ఆహవనీయాగ్నిని ప్రజ్వలింపజేసి, ఇహ పరలోకముల రెంటిని నీ అనుగ్రహమున పొందుదును. పొంది, అమృతుడనగుదును. యావజ్జీవము ఐహికభోగము లనుభవించి, అంతమున దేవుడనగుదు నని భావము (162). (ఇది పంచాశానువాకము)

ఓ ఉగ్రరూప మృత్యువా! నా జ్ఞానము విచ్ఛిత్తి చేయకుము. నాసత్కర్మానుష్ఠానము చెడగొట్టకు. నా శరీర బలమును పీడించకు. నా పరలోకసాధనమును దొంగిలించకు. నా సంతానమును, ఆయువును హింసింపకు. తదర్థమై నిన్ను హవిర్ప్రదానములచే పరిచరింతును. నీవు ప్రాణుల పుణ్యపాపపరీక్ష చేయువాడవు (163). (ఇది ఏకపంచాశానువాకము)

దుష్టశిక్షణముచేయు రుద్రుడా! మా గురువర్గమును, చంటి పిల్లలను, యువకులను, గర్భస్థ పిండమును, తల్లిదండ్రులను, హింసింపకుము, మాకు ప్రియమైన శరీరములను బాధింపకు. మమ్ములనందరిని సుఖపెట్టుము [164]. [ఇది ద్విపంచాశానువాకము]

ఓ మహారుద్రుడా! అర్భకుని, తరుణుని, ఆయుస్సును, గవాది పశువులను, హింసింపకు, మా అపరాధము లచే కోపించినవాడవు కాన యథావిధిగా హోమములుచేసి, నమస్కారముతో నీకు యాగము చేయుదుము [165] [ఇది త్రిపంచాశానువాకము]

మం.శ్లో॥ ప్రజాపతే నత్వదేతా న్యన్యో విశ్వాజాతాని పరితాబభూవ, యత్కామాస్తే జుహుమ స్తన్నో అస్తువయగ్గ్ స్యామ పతయోరయీణామ్ (166) స్వస్తిదా విశస్పతిర్వృత్రహా విమృధోవశీ, వృషేంద్రః పుర ఏతు నః స్వస్తిదా అభయంకరః (167) త్రియంబకం * యజామహే సుగంధిం పుష్టివర్ధనమ్, ఉర్వారుకమివబంధనా న్మృత్యోర్ముక్షీయ మామృతాత్ (168) ఏతే సహస్ర మయుతం పాశా మృత్యో మర్త్యాయ హంతవే, తాన్యజ్ఞస్య మాయయా సర్వా నవ యజామహే (169) మృత్యవే స్వాహా మృత్యవే స్వాహా (170)

(* త్ర్యంబకమిత్యో త్తరాహహారః.)

తా:- ఓ పార్వతీ వల్లభా! బ్రహ్మా! ఈ కనిపించు సుర నర తిర్యగాది లక్షణ పంచభూతములున్న చతుర్దశ భువనములు, నానావిధ బ్రహ్మాండ పిండాంతములును నీవలన పుట్టినవే. ఒక్కటియు సృష్టింపబడుటలేదు, ఉపసంహరింపబడుటలేదు. కాన నిఖిలజగదుత్పత్తి స్థితి లయ కర్తవగు నీకు శ్రౌతస్మార్తానుష్ఠానోపయోగి హవిస్త్యాగము చేయుదుము. మేమేదికోరి చేయుదుమో ఆ మా కోరిన వస్తువు మాకు కల్గుగాక! ఇక నీ కరుణా కటాక్షముచే మేము విద్యావినయ ఇహ పరోప భోగసంపదలకు అధిపతులమగుదుము. (ఈ మంత్రము బ్రాహ్మణ భోజనాదులలో పార్వతీ పతి ప్రీతి కృదుదక దానమున వినియోగింపబడుచున్నది. ఆ పక్షమున - బ్రాహ్మణ ముఖాగ్నియందు మృష్టాన్న రూహవ్య త్యాగరూప హోమము చేయుదుమని సమన్వయించవలెను. [166] [ఇది చతుష్పంచాశానువాకము]

భూలోక సుఖమును, ఆముష్మిక సుఖమును కల్గజేయువాడు, అందరు ప్రజలకు ప్రభువు, పృత్రాసురహంత, రక్షోజాతిని మట్టుపెట్టువాడు, త్రైలోక్యవశీకారుడు, వృష్ట్యుదక సేచకుడు, స్వాత్రితుల కభయంకరుడగు ఇంద్రుడు ఇటునిటుపోవు మాకు దశదిశలందును రక్షించుటకు వచ్చుగాక! [167]. [ఇది పంచ పంచాశానువాకము]

త్రినేత్రుడు, పరిమళించు దేహముకలవాడు, లౌకికవైదికపుష్టిచేయువాడునైన పార్వతీ పతిని పూజింతుము. హే భగవాన్! నిన్ను సత్కర్మలచే పూజించినందున దోసపండు ముచికినుండి అనాయాసముగా ఊడిపోవునట్లు మృత్యువు నుండి విడిపోవుదుముగాక ! మోక్షము నుండి మమ్ము విడిపోవునట్లు చేయకుము [168] [ఇది షట్పంచాశానువాకము]

ఓ మృత్యు దేవతా! ప్రాణులను చంపుటకై నీకు ఏ వేయి పాశములున్నవో, వానినన్నిటిని సత్కర్మానుష్ఠానము యొక్క శక్తిచే నివారించుము [169]. [ఇది సప్తపంచాశానువాకము]

దేనిచే ప్రాణులు చనిపోవునో అదే మృత్యువు. సత్యద్గృహీతమైన ఆజ్యము సుహుతమగునుగాక. ఈ ఆహుతి ద్వయము మృత్యు దైవత్యము [170]. [ఇది అష్టపంచాశానువాకము]

మం.శ్లో॥ దేవకృత స్యైనసోవయజనమసి స్వాహా, మనుష్యకృత స్యైనసోవయజన మసి స్వాహా, పితృకృత స్యైనసోవయజనమసి స్వాహా, ఆత్మకృత స్యైనసోవయజనమసి స్వాహా, అన్యకృత స్యైనసోవయజనమసి స్వాహా, అస్మత్కృత స్యైనసోవయజనమసి స్వాహా, యద్దివాచ నక్తంచైనశ్చ కృమతస్యావ యజనమసి స్వాహా, యత్స్వపంతశ్చ జాగ్రత శ్చైనశ్చ కృమతస్యావయజనమసి స్వాహా, యత్సుషుప్తశ్చ జాగ్రత శ్చైనశ్చ కృమత స్యావయజనమసి స్వాహా, యద్విద్వాగ్ం శ్చైనశ్చకృమతస్యావయజనమసి స్వాహా, ఏనసఏనసోవ యజనమసి స్వాహా (171) యద్వో దేవాశ్చకృమజిహ్వయా గురుమనసోవా ప్రయుతీ దేవహేడనమ్, అరా వాయో నో అభీదుచ్ఛునాయతే తస్మిం తదేనోవసవో నిధేతన స్వాహా (172)

తా:- ఓ అగ్ని! నీవు దేవకృతమైన పాపమునకు నివారకుడవు. దాని నిమిత్తమీ ఆజ్యము నీకు సుహుతమగుగాక! దేవకృతము, మనుష్యకృతము, ధిక్కార అన్న ప్రదానాభావరూపము, పైతృక కర్మలందు వైకల్యము, స్వయం కృతము - అగమ్యాగమనాది, అన్యకృతము - భార్యాదికృతము, స్వప్నమునగాని, జాగరూకతలోగాని, నానావిధపాపము చేయుదును, నిద్రించుచుగాని, జాగ్రదవస్థలోగాని, తెలిసిగాని, తెలియకగాని, ఉపపాతక మహాపాతకాదులేమున్నా అన్నిటిని నివారించుగాక! [171] [ఇది ఏకోనషష్టితమానువాకము]

గొప్ప మనస్సుకల ఓ దేవతలారా! నేను మిమ్ముల నుద్దేశించి ఇతడు గొప్ప - ఇక్కడ తక్కువ ఇత్యాది దేవహేడనము అనేక సంఖ్యాకము వాదాచేసి యున్నచో దానిని మీలోనే ఉంచుకొనుడు. ఓ సప్తమరుత్తులారా! మా పాపము దుష్టజనకమువలె అపవిత్రమైనది, మరణ నివర్తకము, దానికై యీ ఆజ్యము మీకు సుహుతమగుగాక! [172]. [ఇది షష్టితమానువాకము]

మం.శ్లో॥ కామోకార్షీన్నమోనమః, కామోకార్షీత్కామః కరోతి నాహంకరోమి కామః కర్తా నాహం
కర్తా కామః కారయితా నాహం కారయితా ఏషతేకామ కామాయ స్వాహా (173) మన్యు
రకార్షీన్నమోనమః, మన్యురకార్షీన్మన్యుః కరోతి నాహంకరోమి మన్యుః కర్తా నాహం
కర్తా మన్యుః కారయితా నాహంకారయితా ఏషతే మన్యోమన్యవే స్వాహా (174) తిలాం
జుహోమి సరసాగ్ం సపిష్టాన్గంధారమమచిత్తే రమంతు స్వాహా (175) గావో హిరణ్యం
ధన మన్నపానగ్ం సర్వేషాగ్ం శ్రియై స్వాహా (176) శ్రియఞ్చ లక్ష్మీఞ్చ పుష్టిఞ్చ కీర్తిం
వానృణ్యతామ్, బ్రహ్మణ్యం బహుపుత్రతాం, శ్రద్ధా మేధే ప్రజా స్సన్దదాతు స్వాహా(177)

తా:- ఓ త్రయస్త్రింశత్కోటి దేవతలారా! మీకందరకు నమస్కారములు. పూర్వోక్త పాపము మన్మథుడే చేసెను. కాముడే చేసెను. నేనుకాదు. కాముడేకర్త, నేనుకాదు, కాముడే చేయించువాడు, నేన స్వతంత్రుడను. ఓ కాముడా! కమనీయ విగ్రహుడవైన నీకు సుహుతమగుగాక! [178]. [ఇది ఏక షష్టితమానువాకము]

ఓ దేవతలారా! కోపాభిమాని దేవత చేసెను. నేనుకాదు, మన్యువే కర్త; మన్యువే కారయిత, నేనుకాదు; ఓ మన్యువా! క్రోధరూపుడవగు నీకు సుహుతమగుగాక! [174] [ఇది ద్విషష్టితమానువాకము]

సర్వపాప నిర్హరణ ద్వారా సన్న్యాసము స్వీకరింపగోరువాడు స్వగృహ్యోక్త విధితో ఆజ్యసంస్కారాన్తము చేసి, చెప్పబోవు మంత్రములతో ప్రధానాహుతులు చేయవలెను. ఇందు దేవత పరమాత్మయే. ఇవి విరజాహోమములు. ఓ పరమాత్మా! శుష్కములుకానివి సరసములు, సపిష్టములునైన తిలలను నీ నిమిత్తమై హోమము చేయుచున్నాను. పరమపావనమైన నీ గుణములు నాయందు రమించుగాక! (175).

ఓ పరమాత్మా! నీ ప్రసాదమువలన గోవులు, ధనము, అన్నపానములు నాకు సిద్ధించుగాక! భోగ్య పదార్థములన్నియు దొరకుగాక! గజాంతలక్ష్మి సిద్ధ్యర్థమై యీ హవిస్సు నీకొరకు సుహుతమగుగాక! (176).

రాజ్యలక్ష్మిని, మోక్షలక్ష్మిని, శరీరాదిపుష్టిని, కీర్తిని, ఋణత్రయ విముక్తిని, సర్వబ్రాహ్మణోత్త మత్వమును, బహుపుత్రత్వమును, శ్రద్ధామేధలను సంతానమును పరమాత్మ నా కొసగుగాక (177). (ఇది త్రిషష్టితమానువాకము)

మం.॥ తిలాః కృష్ణా స్తిలా శ్వేతా స్తిలా స్సౌమ్యా వశానుగాః, తిలాః పునంతు మేపాపం యత్కించి ద్దురితం మయి స్వాహా (178) చోరస్యాన్నం నవశ్రాద్ధం బ్రహ్మహా గురు తల్పగః, గో స్తేయగ్ం సురాపానం భ్రూణహత్యా తిలాశాంతిగ్ం శమయంతు స్వాహా (179) శ్రీశ్చ లక్ష్మీశ్చ పుష్టీశ్చ కీర్తించానృణ్యతామ్, బ్రహ్మణ్యం బహుపుత్రతాం, శ్రద్ధా మేధే ప్రజ్ఞాతు జాతవేద స్సందదాతు స్వాహా (180) ప్రాణాపాన వ్యానోదాన సమానా మే శుధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (181) వాఙ్మన శ్చక్షు శ్శ్రోత్ర జిహ్వా ఘ్రాణ రేతో బుధ్యాకూతి స్సంకల్పా మే శుధ్యన్తాం జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (182) త్వక్చర్మమాగ్ంస రుధిరమేదో మజ్జా స్నాయవో ఽస్థీని మే శుధ్యన్తాం జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసగ్గ్ స్వాహా (183) శిరః పాణి పాద పార్శ్వ పృష్ఠోరూదర జంఘ శిశ్నోపస్థ పాయవో మేశుధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (124) ఉత్తిష్ఠ పురుష హరిత పింగల లోహితాక్షి దేహిదేహి దదాపయితా మేశుద్ధ్యంతాం జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసగ్గ్ స్వాహా (185)

తా:. ఓ పరమాత్మా! నల్లనివి, తెల్లనివి, రోగాద్యుపద్రవము చేయునివి, స్వధర్మోపార్జిత ద్రవ్యము విచ్చి కొన్న వియనగు తిలలు నీ యాజ్ఞచే నా పాపమును దూరముచేసి నన్ను పవిత్రుని చేయుగాక! (178)

చోరాన్నము, ఏకోద్దిష్టాన్నము, బ్రహ్మహత్య, భ్రూణహత్య, గురుతల్పము, గోచౌర్యము, సురాపానము - ఈ పాపములను తిలలు శాంతి కల్గించుగాక! (179).

ఓ పరమాత్మా! రాజ్యలక్ష్మి, మోక్షలక్ష్మి, పుష్టి, కీర్తి, ఋణత్రయ విముక్తి, బ్రహ్మణ్యము, బహు పుత్రతను, శ్రద్ధామేధలను, ప్రజ్ఞను నాకు కల్గించుము (180). (ఇది చతుష్షష్టితమానువాకము)

నేను పాతక రహితుడను, పాపకారణ రజోగుణరహితుడనై జగత్కారణ బ్రహ్మవస్తువు నగుదును కనుక నా ప్రాణాది పంచవాయువులు శుద్ధములగుగాక! (181).

నేను జ్యోతిరూపుడను, విరజస్కుడను, విపాపుడను, కాన నా వాగాది సంకల్పాంతములు శుద్ధములగుగాక! (182)

నేను జ్యోతిరాది రూపుడను కాన నా యొక్క త్వక్కు, చర్మము, మాంసము, రక్తము, మేదస్సు, మజ్జ, స్నాయువు, ఎముకలు శుద్ధములగుగాక! (183).

నేను జ్యోతిని, విరజుడను, అపాపుడను కాన నా శిరః పాణ్యాది కర్మేంద్రియములు శుద్ధములగుగాక(184).

ఓ పరమాత్మా! ప్రతిబంధహరణ కుశలా! పింగళవర్ణ, రక్తనయనా! ఔదాసీన్యము వదలి, నన్ను కరుణించుటకై లెమ్ము. నాకు శుద్ధినిమ్ము. ఆచార్య ముఖమున తత్త్వజ్ఞానము నిప్పించువాడవగుము. నా చిత్తవృత్తులు శుద్ధములగుగాక! నేను జ్యోతిరూపుడను, విరజస్కుడను, విపాపుడను (185). (ఇది పంచషష్టితమానువాకము.)

మం.శ్లో॥ పృథివ్యాపస్తేజో వాయురాకాశా మే శుద్ధ్యంతాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాగ్ం స్వాహా (186) శబ్ద స్పర్శ రూప రస గంధా మే శుద్ధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (187) మనోవాక్కాయకర్మాణి మే శుద్ధ్యంతాం జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (188) అవ్యక్తభావై రహంకారై ర్జ్యోతిరహం విరజావిపాప్మా భూయాగ్ం స్వాహా (189) ఆత్మా మే శుద్ధ్యంతాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (190) అంతరాత్మా మే శుద్ధ్యంతాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (191) పరమాత్మా మే శుద్ధ్యంతాం జ్యోతి రహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (192) క్షుధే స్వాహా (193) క్షుత్పిపాసాయ స్వాహా (194) వివిట్యై స్వాహా (195) ఋగ్విధానాయ స్వాహా (196) కషోత్కాయ స్వాహా (197) క్షుత్పిపాసామలాం జ్యేష్ఠా మలక్ష్మీర్నాశయామ్యహమ్, అభూతి మసమృద్ధించ సర్వాన్నిర్ణుదమే పాప్మానగ్ం స్వాహా (198) అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానందమయ మాత్మా మే శుద్ధ్యన్తాం జ్యోతిరహం విరజా విపాప్మా భూయాసగ్ం స్వాహా (199)

తా:- నేను జ్యోతిరూపుడను కాన నా శరీరోపాదాన కారణములగు పృథివ్యాది పంచభూతములు శుద్ధములగుగాక! (186).

నేను జ్యోతిని కాన నా శరీరకారణ పంచభూత గుణములు శబ్దస్పర్శాదులు శుద్ధములగుగాక! (187).

నేను జ్యోతిస్సును కనుక నా మనోవాక్కాయకర్మలు శుద్ధములగుగాక! (188).

ఓ పరమాత్మా! నీ అనుగ్రహమువలన అవ్యక్త భావములైన అహంకారములచే విముక్తుడనగుదును. నేనే జ్యోతిరాది అగుదును (189).

నేను జ్యోతిరాదిని. నా శరీరము శుద్ధియగుగాక! (190).

నేను జ్యోతిని నా అంతరాత్మ - అంతఃకరణము శుద్ధమగుగాక! (191)

నేను జ్యోతిస్సును నా పరమాత్మ శుద్ధమగుగాక! నిత్యశుద్ధుడగు పరమాత్మకు శుద్ధియేమిటనగా - అవిద్యా దోషవశమున పరమాత్మ భాసించకపోవుటయే అశుద్ధి, స్వాత్మగా భాసించుట శుద్ధి అని తెలియదగినది (192).

ఈ మంత్రములందు మంత్రోక్త దేవతలే హవిర్భుక్కులు. క్షుదధిష్ఠాన దేవతకు సుహుతమగుగాక! (193 - 194).

ఆకలి - దప్పికల అధిష్ఠాన దేవతలకు సుహుతమగును. విశేష వ్యాప్తికల బ్రహ్మకు సుహుతము (195).

ఋక్కులకు కర్తయగు పరమాత్మకు సుహుతము (196).

సృష్ట్యాద్యన్ముఖుడగు పరమేశ్వరునకు సుహుతమగును (197).

ఓ పరమాత్మా! నేనును నీ అనుగ్రహమున క్షుత్పిపాసారూప మలమును, జ్యేష్ఠయగు అలక్ష్మిని, అ భూతిని, అసమృద్ధిని, అంతను నశింపజేయుదును. నీవు నా పాపమును నశింపజేయుము. దానికై నీకు సుహుతమగుగాక! (198).

నేను జ్యోతిని విరజస్కుడను, విపాపుడను. నాయొక్క అన్నమయ ప్రాణమయ, మనోమయ విజ్ఞాన మయ, ఆనందమయ కోశములు శుద్ధములగుగాక! (199). (ఇది షట్షష్టితమానువాకము)

మం.శ్లో॥ అగ్నయే స్వాహా, విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా, ధ్రువాయ భూమాయ స్వాహా, ధ్రువక్షితయే స్వాహా, అచ్యుతక్షితయే స్వాహా, అగ్నయే స్విష్ట కృతే స్వాహా [200] ధర్మాయ స్వాహా, అధర్మాయస్వాహా, అద్భ్యః స్వాహా, ఓషధివనస్పతిభ్యః స్వాహా. రక్షో దేవ జనేభ్యఃస్వాహా, గృహ్యాభ్యఃస్వాహా, అవసానేభ్యః స్వాహా, అవసానపతిభ్యః స్వాహా, సర్వభూతేభ్యః స్వాహా, కామాయ స్వాహా, అంతరిక్షాయ స్వాహా, యదేజతి జగతి యచ్చ చేష్టతి నామ్నో భాగో యన్నామ్నే స్వాహా, పృథివ్యై స్వాహా, అంతరిక్షాయ స్వాహా, దివే స్వాహా, సూర్యాయ స్వాహా, చంద్రమసే స్వాహా, నక్షత్రేభ్యః స్వాహా, ఇంద్రాయ స్వాహా, బృహస్పతయే స్వాహా, ప్రజాపతయే స్వాహా, బ్రహ్మణే స్వాహా, స్వధాపితృభ్యః స్వాహా, నమో రుద్రాయ పశుపతయే స్వాహా, దేవేభ్యః స్వాహా, పితృభ్యః స్వధాస్తు, భూతేభ్యో నమః,మనుష్యేభ్యో హన్తా, ప్రజాపతయే స్వాహా, పరమేష్ఠినే స్వాహా [201]

యథాకూపశ్శతధార స్సహస్రధారో అక్షితః, ఏవామే అస్తుధాన్యగ్ం సహస్రధారో అక్షితమ్, ధనధాన్యై స్వాహా [202] యే భూతాః ప్రచరన్తి దివా నక్తం బలి మిచ్ఛన్తో వితుదస్య ప్రేష్యాః, తేభ్యో బలిం పుష్టికామో హరామి మయి పుష్టిం పుష్టిపతి ర్దధాతు స్వాహా. [203]

తా:- ఇది వైశ్వదేవమున వినియుక్తములగు మంత్రములు - అగ్ని, విశ్వేదేవతలు, ధ్రువుడు, ధ్రువక్షితి అచ్యుతస్థితి, దురిష్టమైన కర్మను సైతము స్విష్టముగ - బాగా ఇష్టమైనదానినిగా చేయు అగ్ని - వీరికి సుహుతమగు గాక (200).

బలిహరణమున వినియుక్తములగు మంత్రములు - ధర్మాధర్మములు, ఉదకము, ఓషధి వనస్పతులు, దేవభృత్యులు, రక్షస్సులు, గృహ్యామైన కులదేవతలు, గృహప్రాంతవర్తి దేవతలు, పంచభూతములు, మన్మథుడు, వాయువు, మధ్యమ లోకాధిష్ఠానదేవత, పరమాత్మ, బ్రహ్మాండమునయిన ఏ వృక్షాదులు గాలిచే కదలుచున్నవో, మనుష్యాదులు గమనాగమనాదికము చేయుచున్నారో. ఈ సర్వము పరమాత్మ భాగము. ఆ పరమాత్మకు, బలిహరణాది రూపమైన ఈ అన్నము భూమియందు దత్తమగుగాక!

భూమ్యాకాశములు, సూర్య, చంద్ర, నక్షత్ర, ఇంద్ర, బృహస్పతులు, ప్రజాపతి, బ్రహ్మలు, అగ్ని ష్వాత్తాది పితరులు, రుద్రుడు, పశుపతి ఇంద్రాది దేవతలు, పితరులు, దేవతావిశేషమైన భూతములు, వీరికి అన్నము దత్తము. స్వాహా, స్వధా, నమో, హంత - అను వాక్యములతో దేవ, పితృ, భూత, మనుష్యులకు, అన్నమియ్యవగినది. ప్రజాపతి, చతుర్ముఖబ్రహ్మ - వీరికి బలినిచ్చితిని. (201)

ఏ రీతిగా నూయి, శత ధారలుగా సహస్రధారలుగా బయటికి నీరు తోడినను అక్షయమై ఉండునో అట్లే నాకు పరమాత్మ ప్రసాదమున ధాన్యమక్షయమగుగాక! భక్తులకు ధనమునిచ్చు దేవతకు సుహుతమగుగాక! (202).

ఏ భూతము లాహారమును కోరి రేయింబవళ్ళు, శ్మశానవాసియగు కాలాగ్ని రుద్రునికి భృత్యులై తిరుగు చుందురో, వాటికై బలిని భూమియందుంచుచున్నాను. నేను పుష్టికాముడనై బలిహరణము చేయుచున్నాను. పుష్టిపతి నాకు ధనధాన్యాది పుష్టిని కల్గజేయుగాక! (203) (ఇది సప్తషష్టితమానువాకము)

మం.శ్లో॥ ఓం తద్బ్రహ్మ, ఓం త ద్వాయుః, ఓం తదాత్మా, ఓం తత్సత్యం, ఓం తత్సర్వమ్, ఓం తత్పురో ర్నమః, అంత శ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు, త్వం యజ్ఞ స్త్వం వషట్కార స్త్వ మిన్ద్ర స్త్వగ్ం రుద్ర స్త్వం విష్ణు స్త్వం బ్రహ్మ త్వం ప్రజాపతిః, త్వం తదాప ఆపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్ [204]

తా:- వేదాంతవేద్యమైన వస్తువు బ్రహ్మ, అదే వాయువు, జీవుడు, సత్యము చరాచర జగత్తు, బ్రహ్మాండ కారణమున్ను - దానికి నమస్కారము. ఆ బ్రహ్మ నానావిధ శరీరములందు, ప్రాణులందు, హృదయ పుండరీక మధ్యమున ఉన్నది. ఓ భగవంతుడా! నీవే యజ్ఞమవు, వషట్కారమవు, ఇంద్ర, రుద్ర, విష్ణు, బ్రహ్మరూపుడవు, విరాట్టువు, బ్రహ్మాండమవు. నద్యాదిగత జలము, సముద్రగత జలము, సూర్యాది జ్యోతిస్సు, మధురాదిరసము, అమృతము, వేదములు, భూర్భువస్సువర్లోక త్రయము, ఓంకార శబ్దబ్రహ్మవు నీవే (204).

(ఇది అష్టషష్టితమానువాకము)

మం.శ్లో॥ శ్రద్ధాయాం ప్రాణేనివిష్టోఽమృతం జుహోమి, శ్రద్ధాయా మపానే నివిష్టోఽమృతం జుహోమి, శ్రద్ధాయాం వ్యానే నివిష్టోఽమృతం జుహోమి. శ్రద్ధాయా ముదానేనివిష్టోఽమృతం జుహోమి, శ్రద్ధాయాగ్ం సమానే నివిష్టోఽమృతం జుహోమి, బ్రహ్మణిమ ఆత్మాఽమృతత్వాయ [205] అమృతోపస్తరణమసి [206] శ్రద్ధాయాం ప్రాణే నివిష్టోఽమృతం జుహోమి శివోమావిశా ప్రదాహాయ, ప్రాణాయస్వాహా, శ్రద్ధాయా మపానే నివిష్టోఽమృతం జుహోమి, శివో మావిశా ప్రదాహాయ, అపానాయస్వాహా, శ్రద్ధాయాంవ్యానే నివిష్టోఽమృతం జుహోమి, శివోమా విశా ప్రదాహాయ, వ్యానాయ స్వాహా, శ్రద్ధాయా ముదానే నివిష్టోఽమృతం జుహోమి, శివోమావిశాప్రదాహాయ, ఉదానాయ స్వాహా, శ్రద్ధాయాగ్ం సమానే నివిష్టోఽమృతం జుహోమి, శివోమా విశా ప్రదాహాయ సమానాయ స్వాహా, బ్రహ్మణిమ ఆత్మామృతత్వాయ [207] అమృతా పిధా నమసి [208]

తా:- ప్రాణాహుతి మంత్రములు - వైదిక కర్మలందు నమ్మిక యుండగా, శరీరగత పంచవాయువులలో ప్రాణవాయువునందు ఆదరయుక్తుడనై నేను స్వాదువైన యీ హవిస్సును హోమము చేయుచున్నాను. ఇట్లే అపానాదులతోను. ఈ పంచ ఆహుతులతో మోక్షమునకై నా ఆత్మ పరమాత్మయందైక్యమగు గాక! (205).

భోజనాదియందు జలపానమున మంత్రము - ఓ జలమా! నీవు వినాశరహితమై ప్రాణదేవతకు ఉపస్తరణమైతివి (206).

ప్రాణహుతులకు వికల్పమున మంత్రాంతరములు - శ్రద్ధ కలిగి, ప్రాణవాయువునందు నివిష్టుడనై అమృతమును వ్రేల్చుదును (ఉదరమునవైతును). ఓ హోమము చేయబడు ద్రవ్యమా! నీవుశాంతమై నాలో ప్రవేశించుము. ఆకలిచే కల్గిన తాపమును చల్లార్చుము. ఇట్లే అపానాదులున్ను. నా ఆత్మ అమృతత్వమునకై బ్రహ్మయందైక్యమగుగాక! (207)

ఓ త్రాగబడు జలమా! నీవు ప్రాణదేవతకు నశింపని ఆచ్ఛాదనమైతివి (208).
(ఇది ఏకోనసప్తతితమానువాకము).

మం.శ్లో॥ శ్రద్ధాయాం ప్రాణే నివిశ్యామృతగ్ం హుతమ్, ప్రాణమన్నేనాప్యాయస్వ శ్రద్ధాయామపానే నివిశ్యామృతగ్ం హుతమ్, అపాన మన్నే నాప్యాయస్వ, శ్రద్ధాయాం వ్యానే నివిశ్యామృతగ్ం హుతమ్, వ్యాన మన్నేనాప్యాయస్వ, శ్రద్ధాయా ముదానే నివిశ్యామృతగ్ం హుతమ్, ఉదాన మన్నే నాప్యాయస్వ, శ్రద్ధాయాగ్ం సమానే నివిశ్యామృతగ్ం హుతమ్, సమాన మన్నే నాప్యాయస్వ [209] అంగుష్ఠమాత్రః పురుషోఽఙ్గుష్ఠఞ్చ సమాశ్రితః, ఈశ స్సర్వస్యజగతః ప్రభుః ప్రీణాతి విశ్వభుక్ [210]

తా:- తిన్న అన్నము నభిమంత్రించు మంత్రము - శ్రద్ధ కల్గగా నేను ప్రాణవాయువు నందాదరాతిశయము కల్గి అనశ్వరమై స్వాదువైన ఈ హవిస్సును హుతముచేసితిని. ఓ ప్రాణాభిమానిదేవీ! నీవు ప్రాణవాయువును నాచే హుతమగు అన్నముచే వృద్ధిపొందించుము. ఇట్లే అపానాదులు (209). (ఇది సప్తతితమానువాకము)

ఆకలిచే కల్గిన చిత్తవిక్షేపము శాంతించగా, శ్రోత్రియగు జీవునకు పరమేశ్వర స్వరూపానుసంధాన హేతువైన మంత్రము - హృదయ మధ్య గతమైన ఆకాశము అంగుష్ఠ పరిమాణముకలది, అక్కడ ఉన్న బుద్ధియు అంతే. తద్బుద్ధి విశిష్టుడైన జీవాత్మయునంతే. అతడు జ్ఞానక్రియాశక్తిచే అంగుష్ఠము నాశ్రయించియుండెను. అపాదమస్తక వ్యాపి. అతడు తన వాస్తవరూపమున సర్వజగన్నియంత కాననే విశ్వభుక్కు. అట్టి ప్రభువు, ఈశ్వరుడు, ఈ భోజనముచే ప్రీతిచెందుగాక! (210). (ఇది ఏకసప్తతితమానువాకము)

మం.శ్లో॥ వాఙ్మ ఆసన్, నసోః ప్రాణః, అక్ష్యో శ్చక్షుః, కర్ణయోః శ్రోత్రమ్, బాహువో ర్బలమ్, ఊరువోరోజః, అరిష్టా విశ్వాన్యఙ్గాని తనూః, తనువా మే సహ, నమస్తే అస్తు మామాహిగ్ంసీః [211] వయ స్సుపర్ణా ఉపసేదు రింద్రం ప్రియమేధా ఋషయో నాధమానాః, అపధ్వాన్త మూర్ణుహి పూర్ధిచక్షు ర్ముముగ్ధ్యస్మా న్నిధయేవ బద్ధాన్ [212] ప్రాణానాం గ్రంథిరసి రుద్రో మా విశాంతకః, తేనాన్నే నాప్యాయస్వ [213] నమో రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి [214] త్వ మగ్నే ద్యుభి స్త్వమాశుశుక్షణి స్త్వమద్భ్య స్త్వమశ్మన స్పరి, త్వం వనేభ్య స్త్వమోషధీభ్య స్త్వం నృణాం నృపతే జాయసే శుచిః [215] శివేన మే సన్తిష్ఠస్వ స్యోనేన మే సన్తిష్ఠస్వ సుభూతేన మే సన్తిష్ఠస్వ బ్రహ్మవర్చసేన మే సన్తిష్ఠస్వ యజ్ఞస్యర్ధి మనుసంతిష్ఠస్వోపతే యజ్ఞఉపతేనమ ఉపతేనమః [216]

తా:- భోజనానంతరము భోక్తకు అన్ని అవయవములకు స్వాస్థ్యము చేకూరు మంత్రము - ఓ భగవంతుడా! షడ్రసోపేత భోజనమును కంఠపూర్తిగా తిన్న నాకు వాగింద్రియము దానిగోళమైన నోటియందును, ప్రాణము ముక్కులందును, చక్షురింద్రియ శక్తి నేత్రగోళములందును, శ్రోత్రేంద్రియము కర్ణములందును, కుదురుపడినవి. భోజనాత్పూర్వమాకలి బాధచే వికలములైనవి. కావుననే, బాహువులకు బలము, తొడలకు గమనసామర్థ్యము, అన్ని అవయవములును స్వస్థములైనవి. నాలింగ శరీరముతో స్థూలశరీరము స్వస్థమైనది. ఓ భగవన్! నీ కృపచే మృష్టాన్నము తిని, నేను తృప్తుడనైతిని. నీకు నమస్కారము. ఇట్లే ప్రతిదినము సకుటుంబముగా నాకు తృప్తి కల్గించి, సకుటుంబుడనైన నన్ను పీడించకు, సుఖపెట్టుము. ఈ మంత్రము భోజనానంతరము ప్రతిదినము పరమేశ్వర కృప ఉపకార స్మరణముగా బ్రాహ్మణులచే అర్థానుసంధాన పూర్వకముగా పఠింపదగినది రహస్యము (211). (ఇది ద్వాసప్తతితమానువాకము)

సర్వపాపక్షయార్థము, ఉత్తరోత్తర ధన ప్రాప్త్యర్థము జప్యమంత్రము - ఏదో యాచింపగోరిన, సర్వ ప్రాణులకు ప్రియముచేయు బుద్ధికల, మంచి రెక్కలుకల పక్షులవలె శీఘ్రగమనులైన సప్తర్షు లొకప్పుడు భూలోకము నుండి స్వర్గమునకేగి హృదయాంధకార రహితుడగు ఇంద్రుని సమీపించి, "ఓ భగవన్! ఇంద్రా! మాకుదివ్యదుకూలములిమ్ము, అందమైన వస్తువులనిచ్చి మాకు కన్నుల పండువు చేయుము" అనిరి. అప్పుడింద్రుడు వారు కోరినవియ్యగా వారు సంతసించి, భూమికివచ్చి సుఖముండిరి. అని కథ (212). (ఇది త్రిసప్తతితమానువాకము)

ఆ జపము తర్వాత, హృదయముపై చెయ్యివేసి జపించతగిన మంత్రము - ఓ హృదయవర్తి అహంకారమా! నీవు వాయురూపములు, ఇంద్రియ రూపములునైన ప్రాణములకు ముడివి (గ్రంథి), నీవు రుద్రుడవు, దుఃఖ వినాశకుడవై నా శరీరమున ప్రవేశింపుము. నేను తిన్న అన్నముతో నన్ను వృద్ధి పొందించుము (213) (ఇది చతుస్సప్తతితమానువాకము)

యావజ్జీవము మృత్యుపరిహారమునకై దేవతాప్రీతి చేయు మంత్రము - పార్వతీపతికి నమస్కారము. లక్ష్మీపతికి నమస్కారము, ఓ రుద్రుడా! ఓ విష్ణువా! నీవు మృత్యువు సహాశమునుండి నన్ను రక్షింపుము (214). (ఇది పంచసప్తతితమానువాకము)

ఓ అగ్నీ! నీవు ఉత్తమ కాంతులతో కూడినవాడవై మాకు మృత్యువును నివారింపుము. నీవు శీఘ్రముగా భక్తుల పాపముల నాశింపజేయువాడవు. నీవు పీఠపైన కారణముగా నుందువు. నీవు మహామేరు పర్వతముపైన ఉన్నావు. నందన వనాదులందు విహరింతువు. సోమలతాదులందు వ్యాపించి యుందువు. యజమాన రూపమునష్టాదిపతి! నీవు యజమానుల మధ్యలో పూజ్యుడవు. నీవు వైదిక లౌకిక శ్మశానాదిసర్వ పదార్థ భుక్కువైనను పవిత్రుడవు. అట్టి నీవు మమ్ము మృత్యువు నుండి రక్షింపుము (215). (ఇది షట్సప్తతితమానువాకము)

పరమాత్మను స్వాభీష్టమును కోరుచున్నాడు - సర్వయజ్ఞ స్వరూపుడవైన ఓ పరమాత్మా! నీకు నమస్కారము. మరిన్ని నమస్కారము. నీవు మంగళ ప్రదుడవై మాయింటనుండుము. ఐహిక సుఖప్రదుడవై, మహైశ్వర్య

ప్రదుడవై, బ్రహ్మ వర్చస్సుతో మాయింటనుండుము. నీ ప్రీతికై చేయు సత్కర్మానుష్ఠానమునకు సమృద్ధి అగుగాక! తర్వాత దాని ఫలమిచ్చుటకై నా సమీపమున నుండుము (216). (ఇది సప్త సప్తతి తమానువాకము)

మం.శ్లో॥ సత్యం పరంపరగ్ం సత్యగ్ం సత్యేన నసువర్గాల్లోకా చ్చ్యవన్తే కదాచన సతాగ్ంహి సత్యం తస్మా త్సత్యే రమన్తే [217] తపఇతి తపో నానశనాత్పరం యద్ధి పరంత వస్త ద్దుర్ధర్షం తద్దురాధర్షం తస్మాత్తపసి రమన్తే [218] దమ ఇతి నియతం బ్రహ్మచారిణ స్తస్మాద్దమే రమన్తే [219] శమ ఇత్యరణ్యే మునయ స్తస్మా చ్ఛమే రమన్తే [220] దానమితి సర్వాణి భూతాని ప్రశగ్ంసంతి దానాన్నాతి దుశ్చరం తస్మా ద్దానే రమన్తే [221] ధర్మఇతి ధర్మేణ సర్వమిదం పరిగృహీతం ధర్మా న్నాతిదుష్కరం తస్మా ద్ధర్మే రమంతే [222] ప్రజననఇతి A భూయాగ్ం సంత స్తస్మాద్భూయిష్ఠాః ప్రజాయంతే తస్మా ద్భూయిష్ఠాః ప్రజననే రమంతే [223] అగ్నయ ఇత్యాహ తస్మా దగ్నయ ఆధాతవ్యాః [224] అగ్నిహోత్ర మిత్యాహ తస్మా దగ్నిహోత్రే రమంతే [225] యజ్ఞ ఇతి యజ్ఞో హి దేవా B స్తస్మాద్యజ్ఞే రమంతే [226] మానస మితి విద్వాగ్ంస ఏవ మానసే రమంతే [227] న్యాస ఇతి బ్రహ్మ బ్రహ్మహి పరః పరోహి బ్రహ్మ తానివా ఏతాన్య వరాణి పరాగ్ంసి న్యాస ఏవాత్యరేచయత్ [228] య ఏవం వేదేత్యుపనిషత్ [229]

(A ప్రజననఇతి భాష్యపాఠః.) (B యజ్ఞేనహి దేవాఇతి భాష్యపాఠః.)

తా:- లోకిన ప్రకరణము, కర్మ ప్రకరణము పూర్తియైనది. సంసార బీజ దాహార్థమైన సన్యాస ప్రకరణము ఆరంభింపబడుచున్నది - జ్ఞానసాధనములలో సన్యాసము ఉత్కృష్టమని చెప్పుటకై సత్యాది పదునొకండు సాధనము లను చెప్పుచున్నారు - ప్రమాణపూర్వకముగా తెలిసిన దానిని ఉన్నదున్నట్లు చెప్పుట సత్యము. అది పురుషార్థ సాధనములలో ఉత్కృష్టము. అది గొప్పది. పరబ్రహ్మవలె సత్యముకూడ బాధరహితము. యావజ్జీవము యథార్థకథ నముచే స్వర్గము నుండి ఎప్పుడును భ్రష్టులుకారు. అసత్యవాదులు ఏదైనా పుణ్యముచే స్వర్గమును పొందినా అసత్య దోషముచే స్వర్గభ్రష్టులగుదురు. ఋష్యులు సత్యవాదులు కనుక సత్యము వ్యుత్పత్త్యర్థమును బట్టి పరమ మోక్షసాధన మని మహాత్ములు చెప్పుచు, సత్యమందే క్రీడింతురు (217).

తపస్సు మోక్షసాధనమని కొందరి మతము. తీర్థయాత్రా జప హోమాదులెన్నో తపస్సులున్నవి. కాని ఉపవాసము, ఏకభుక్తములకన్న ఉత్కృష్టమైన తపస్సులేదు. కృచ్ఛ్ర చాంద్రాయణాదికము పరమ తపస్సు. సహింప శక్యముకానిది, సర్వప్రాణులకు అది చేయశక్యముకానిది, కాన కొందరు శ్రద్ధాళువులు కృచ్ఛ్ర చాంద్రాయణాది తపస్సు నందే రమింతురు (అనగా ఆనంద మనుభవింతురు) (218).

వాక్చక్షురాది బహిరింద్రియములను నిషిద్ధ విషయముల నుండి మరలించుట దమము. అదే ఉత్తమమోక్ష హేతువని తలచి, నైష్ఠిక బ్రహ్మచారులు చెప్పుదురు. కాన దమమందు రమింతురు (219).

అంతఃకరణమునకు క్రోధాదిరాహిత్యమే శమము. అదే ఉత్తమమోక్ష హేతువని అరణ్యమున ఉన్న మునులు. వానప్రస్థులు తలంతురు. కాన శమమందు రమింతురు (220).

గో భూ హిరణ్యాదులను శాస్త్రోక్తరీతిగా దానము చేయుట ఉత్తమమోక్ష సాధనమని సర్వప్రాణులు ప్రశంసింతురు. దానముకన్న దుష్కరములేదు. ధనమును రక్షించుటకై ప్రాణములను కూడ వదలుదురే. దానమిచ్చుట అన్న మాటలా? కాన దానమున కొందరు రమింతురు (221).

స్మృతి పురాణాది ప్రతిపాద్యమైన వాపీ కూప తటాకాది నిర్మాణమను ధర్మము ఉత్తమ మోక్షహేతువని రాజులు, మంత్రులు, తలతురు. ఆ ధర్మముచే సర్వజగత్తు గ్రహింపబడినది. మనుష్య పశ్వాదులన్నియు స్నానపానాదులచే తృప్తిపడుదురు. దానికన్న దుష్కరములేదు. కాన ప్రభువులు ధర్మమున రమింతురు (222).

చాలమంది సంతానము కనుటయే ఉత్తమ సాధనమని తలంతురు. ధనికులు, దరిద్రులు, శిష్టులు-అందరును పుత్రోత్పాదనకై ప్రయత్నింతురుకదా. కాన ఒక్కొక్కరికి ఇద్దరు, ముగ్గురు, ఐదుగురు, ఆర్గురు - ఎక్కువ మంది సంతానము పుట్టుచున్నారు. కాన చాల మంది సంతానోత్పాదన యందే రమింతురు (223).

గార్హపత్యాది అగ్నులు ఉత్తమ ముక్తిహేతువులని ఒకానొక వేదార్థ పరునిమాట. కాన గృహస్థులచే అగ్నులు ప్రేల్వదగినవి (224).

ఆహుతమైన అగ్నులందు ప్రొద్దున - సాయంకాలమున చేయు హోమము అగ్నిహోత్రము, అది ఉత్తమ మోక్షసాధనమని మరొక వేదార్థపరునిమాట. కాన కొందరు అగ్నిహోత్రమున రమింతురు (225).

దర్శ పూర్ణమాస జ్యోతిష్టోమాది యజ్ఞము ఉత్తమ మోక్షసాధనమని కొందరు వేదార్థ పరులందురు. కారణమేమన - యజ్ఞముచే ఇంద్రాది దేవతలు స్వర్గమును పొందిరి. కాన కొందరు వైదికులు యజ్ఞమున ఆసక్తచిత్తులై యుందురు (226).

మానసోపాసన ఉత్తమ మోక్షసాధనమని సగుణ బ్రహ్మ వేత్తలగు విద్వాంసులు అనుకొందురు. కాన కొందరు పండితులు మానసికోపాసన యందు రమింతురు (227).

పూర్వకాండలో చెప్పిన అగ్నిహోత్రాదులను ఆరుణి. జాబాలాద్యుపనిషదుక్త ప్రకారమున పరిత్యాగము న్యాసము. ఇది ఉత్తమ మోక్షసాధనమని హిరణ్యగర్భుడు తలచును. అతడు పరమాత్మరూపుడు కదా. పూర్వోక్త మతానుసారులవలె సామాన్యజీవుడుకాడు. ఇతడును దేహధారియేకాని పరమాత్మయే. హిరణ్యగర్భుడని చెప్పబడును.

పరమాత్మకు మరుగాన ఆయనతో సమాన జ్ఞానము కలవాడు పూర్వోక్తములైన సత్యాదులు గొప్పవే కాని సన్యాసముకన్న తక్కువవే సన్యాసమొక్కటే అన్నిటిని మించినది ఉత్తమములలో గొప్పది

ఎవడిట్లు సన్యాసమును తక్కినవాటికన్న గొప్పదిగా తెలిసికొనునో వానికి విద్య రహస్యమైనది 8 229

ఇది అష్టసప్తతితమానువాకము

మం శ్లో॥ ప్రజాపత్యో హారుణి స్సుపర్ణేయ ప్రజాపతిం పితర ముపససార కిం భగవన్త పరమం వదంతీతి తస్మై ప్రోవాచ [230] సత్యేన వాయు రావాతి సత్యేనాదిత్యో రోచతే దివి సత్యం వాచ ప్రతిష్ఠా సత్యే సర్వం ప్రతిష్ఠితం తస్మా త్సత్యం పరమం వదంతి [231] తపసా దేవా దేవతా మగ్ర ఆయన్ తపసర్ష యస్సువ రన్వవిందన్తపసా సపత్నాన్ ప్రణుదామారాతీ స్తపసి సర్వం ప్రతిష్ఠితం తస్మా త్తప పరమం వదంతి [232] దమేన దాన్తా కిల్బిష మవధూన్వంతి దమేన బ్రహ్మచారిణ స్సువరగచ్ఛన్ దమో భూతానాం దురా ధర్షం దమే సర్వం ప్రతిష్ఠితం తస్మా ద్దమ పరమం వదంతి [233]

తా॥ పూర్వోక్త మోక్షసాధన సమూహము నుపాదించుటకు కథను చెప్పుచున్నాడు ప్రజాపతి పుత్రుడు ఆరుణికి సుపర్ణుకు కొడుకు తన తండ్రివద్ద కేగెను హే ప్రజాపతీ పూజ్యులగు మహర్షులు మోక్షసాధనములలో దేని నుత్తమ సాధనముగా చెప్పుదురు అని అడిగెను ప్రజాపతి ఆరుణికిట్లు చెప్పెను 230

అంతరిక్షమున వీచు వాయువు పూర్వజన్మలో మనుష్యుడై సత్యవాదిత్వమును పాటించినందున ఆ సత్యముచే వాయుదేవతయై లోకానుగ్రహమునకై అంతరిక్షమున వీచుచున్నాడు అట్లే సూర్యుడును పూర్వజన్మానుష్ఠితమైన సత్యముచే ఆకాశమున ప్రకాశించుచున్నాడు ఈ సత్యము వాగింద్రియమునకు స్థిరస్థానము సత్యభాషణమున ప్రామాణిక వ్యవహారము ప్రతిష్ఠితము కాన సత్యమే పరమ సాధనమని కొందరు అనుష్ఠాతలు చెప్పుదురు 23

ఇది చెప్పిన దానికి ఆరుణి ముఖము వికసించలేదు అతనికి తృప్తికల్గలేదని రెండవ సాధనమును చెప్పెను ఇప్పుడు స్వర్గమున ఉన్న అగ్నీంద్రాది దేవతలు పూర్వజన్మలో అనుష్ఠించిన కృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సుచే దేవతాత్వమును పొందిరి అట్లే వసిష్ఠాది మహర్షులు పూర్వానుష్ఠితమైన తపస్సుచే స్వర్గలోకమును పొందిరి మనము కూడ ఇప్పుడు అభిచార రూపమైన తపస్సుచే శత్రువులను నిరాకరించుచున్నాము సమస్త ఫలమును తపస్సున నున్నది కాన అనశనరూప తపస్సు మోక్షసాధనమందురు 232

ఆరుణి ముఖము విప్పారలేదు మూడవది చెప్పుచున్నాడు దమయుక్తులై తమ పాపమును పోగొట్టుకొనుచున్నారు నైష్ఠిక బ్రహ్మచారులు దమముచే స్వర్గము పొందిరి దమము ప్రాణులకు దుస్సహము ఆ దమమందు సర్వఫలము ప్రతిష్ఠితము కాన దమము ముక్తిసాధనమని కొందరందురు 233

మం శ్లో॥ శమేన శాంతా శ్శివ మాచరంతి శమేన నాకం మునయో వ్యవిన్దం భమో భూతానాం దురాధర్షం శమే సర్వం ప్రతిష్ఠితం తస్మా చ్ఛమః పరమం వదంతి [234] దానం యజ్ఞానాం వరూథం దక్షిణా లోకే దాతారగ్‌ం సర్వభూతాన్యుపజీవంతి దానేనారాతీ రపానుదంత దానేన ద్విషంతో మిత్రాభవంతి దానే సర్వం ప్రతిష్ఠితం తస్మా ద్దానం వరమం వదంతి [235] ధర్మో విశ్వస్య జగతః ప్రతిష్ఠా లోకే ధర్మిష్ఠం ప్రజా ఉపసర్పంతి ధర్మేణ పాప మపమదతి ధర్మే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్ధర్మం వరమం వదంతి [236] ప్రజననం వై ప్రతిష్ఠా లోకే సాధు ప్రజాయా స్తంతుం తన్వానః పితౄణా మనృణో భవతి తదేవ తస్యా అనృణం తస్మా త్ప్రజననం పరమం వదంతి [237] అగ్నయో వై త్రయీ విద్యా దేవయానః పంథా గార్హపత్య ఋక్పృథివీ రథన్తర మన్వాహార్య పచనం యజు రంతరిక్షం వామదేవ్య మాహవనీయ స్సామ సువర్గో లోకో బృహ త్తస్మా దగ్నీ న్పరమం వదంతి [238]

తా - నాల్గవది శమము శంవారై శమముచే మంగళమైన పురుషార్థము నాచరింతురు నారదాది మునులు శమముచే స్వర్గముపొందిరి శమము ప్రాణులకు దుస్సహము శమమందు సర్వము ప్రతిష్ఠితము కాన శమమును గొప్పదిగా చెప్పుదురు (284).

అయిదవది - గో హిరణ్యాది దానము యజ్ఞములకు దక్షిణ కాన శ్రేష్ఠము లోకములో వేదశాస్త్ర వేత్తలు మూఢులు అందరును దాతనుచేరి జీవింతురు రాజులు భటులకు ధనదానముచే శత్రువులను మట్టుపెట్టెదరు ప్రబల మైన శత్రువులుకూడ ధనదానముచే మిత్రులగుదురు దానమువ సర్వము ఉన్నది కాన దానము గొప్పదందురు (285)

ఆరవది - వాపీ కూప తటాకాది నిర్మాణరూపమైన ధర్మము జగత్తునకు సర్వప్రాణులకు ఆశ్రయము ధర్మిష్ఠుడైన పురుషుని లోకులందరు ధర్మాధర్మ నిర్ణయమునకై చేరుదురు ప్రాయశ్చిత్తరూపమైన ధర్మముతో పాపము నశించును ధర్మమందు సర్వము ఉన్నది కాన ధర్మమును గొప్పదని చెప్పుదురు (286)

ఏడవది - పుత్రుడు గృహకృత్య నిర్వాహకుడు కనుక గృహస్థులకు పుత్రోత్పాదనము ప్రతిష్ఠ పుత్ర పౌత్రాదిరూప పరంపరను శాస్త్రీయ మార్గమున విస్తరింపజేయుచు చనిపోయిన పితృపితామహాదులకు ఋణము తీర్చిన వాడగును అదే పుత్రవంతునికి ఆనృణ్యము. కాన పుత్రోత్పాదనమును గొప్పదిగా చెప్పుదురు (287

ఎనిమిదవది - సోమయాగము చేసినవారికి త్రేతాగ్నులు - గార్హపత్యము 2 ఆహవనీయము 3 దక్షిణాగ్ని - ఉండును అవే వేదత్రయాత్మకములు వేదత్రయోక్త కర్మసాధనములు వేదవిహితములు కనుక యాగము ద్వారా దేవత్వప్రాపకమైన మార్గము ఆ అగ్నులలో గార్హపత్యము ఋగ్వేదాత్మకము పృథివీలోక రూపము

రథంతర సామాత్మకమున్ను. దక్షిణాగ్ని యజుర్వేదాత్మకము, అంతరిక్ష లోకము, వామదేవ్యసామాత్మకము, ఆహవనీయము. సామవేద, స్వర్గలోక, బృహద్రథంతర సామాత్మకము. కాన త్రేతాగ్నులను పరమసాధనమందురు (238).

మం.శ్లో॥ అగ్నిహోత్రగ్ం సాయం ప్రాతర్గృహాణాం నిష్కృతిః స్విష్టగ్ం సుహుతం యజ్ఞక్రతూనాం ప్రాయణగ్ం సువర్గస్య లోకస్య జ్యోతి స్తస్మా దగ్నిహోత్రం పరమం వదంతి [239] యజ్ఞ ఇతి యజ్ఞేన హి దేవా దివం గతా యజ్ఞే నాసురా నపానుదన్త యజ్ఞేన ద్విషన్తో మిత్రా భవంతి యజ్ఞే సర్వం ప్రతిష్ఠితం తస్మా ద్యజ్ఞం పరమం వదంతి [240] మానసం వై ప్రాజాపత్యం పవిత్రం మానసేన మనసా సాధు పశ్యతి మానసా ఋషయః ప్రజా అసృజన్త మానసే సర్వం ప్రతిష్ఠితం తస్మా న్మానసం పరమం వదంతి [241]

తా:- తొమ్మిదవది - సాయంకాలము, ప్రాతఃకాలములందు అగ్నిహోత్రము చేయుట గృహములకు క్రయ సాధనమైన మూల్యము. అగ్నిహోత్రము లేనిచో ఋదిరుదైన అగ్ని గృహమును దహించును. అగ్నిహోత్రము శోభన యాగరూపము, శోభనహోమరూపమును. దేవతల నుద్దేశించి, ద్రవ్యత్యాగము యాగము. ద్రవ్యము నగ్నిలో వ్రేల్చుట హోమము. అగ్న్యాధేయము, అగ్నిహోత్రము, దర్శపూర్ణ మాసములు, ఆగ్రయణము, చాతుర్మాస్యలు, నిరూఢ పశుబంధము, సౌత్రామణి - అని ఏడు హవిర్యజ్ఞములు. యూపముకలవి క్రతువులు = అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, ఉక్థ్యము, షోడశి, వాజపేయము, అతిరాత్రము, అప్తోర్యామము - ఈ ఏడు సోమసంస్థలైన క్రతువులు ఆ యజ్ఞ క్రతువులకన్నిటికి ప్రారంభక అగ్నిహోత్రము, కాన స్వర్గలోక ప్రకాశకము. అందుచే అగ్నిహోత్రమును గొప్పదిగా చెప్పుదురు (239).

పదవది - యజ్ఞముత్తమ సాధనమని కొందరందురు. దేవతలు పూర్వానుష్ఠితమైన యజ్ఞముచేతనే స్వర్గమును పొందిరి. యజ్ఞముచేతనే రాక్షసులను నశింపజేసిరి. యజ్ఞముచేత శత్రువులుకూడ మిత్రులగుదురు. యజ్ఞమున సర్వము ప్రతిష్ఠితము. కాన యజ్ఞమును గొప్పదందురు (240).

పదునొకండవది - మానసికోపాసనము ప్రజాపతి ప్రాప్తి సాధనము, చిత్తశుద్ధి కారణము, మానసికోపాసనతో కూడిన అంతఃకరణముచే ఏకాగ్రతచే అతీతానాగతాది వస్తువులను యోగి చూడగల్గుచున్నాడు. ఏకాగ్రత కల్గిన విశ్వామిత్రాది ఋషులు సంకల్పమాత్రముతో చాలమంది ప్రజలను సృష్టించిరి. మానసమందు సర్వము ప్రతిష్ఠితము. కాన మానసమే ఉత్తమమందురు. (241).

మం.శ్లో॥ న్యాస ఇత్యాహుర్మనీషిణో బ్రహ్మాణం [242] బ్రహ్మ విశ్వః కతమః స్వయంభుః ప్రజాపతి స్సంవత్సర ఇతి [243] సంవత్సరోఽసావాదిత్యో య ఏష ఆదిత్యే పురుష స్స పరమేష్ఠీ బ్రహ్మాత్మా [244] యాభి రాదిత్య స్తపతి రశ్మిభి స్తాభిః పర్జన్యో

వర్షతి పర్జన్యేనౌషధి వనస్పతయః ప్రజాయన్త ఓషధివనస్పతిభి రన్నం భవత్యన్నేన ప్రాణాః ప్రాణైర్బలం బలేన తపస్తపసా శ్రద్ధా శ్రద్ధయా మేధా మేధయా మనీషా మనీషయా మనో మనసా శాంతిశ్శాన్త్యా చిత్తం చిత్తేన స్మృతిః స్మృత్యా స్మారగ్ం స్మారేణ విజ్ఞానం విజ్ఞానేనాత్మానం వేదయతి తస్మా దన్నం దదంత్సర్వాణ్యేతాని దదాత్యన్నాత్ ప్రాణా భవంతి భూతానాం ప్రాణైర్మనో మనసశ్చ విజ్ఞానం విజ్ఞానా దానందో బ్రహ్మయోనిః [245]

తా:- పంద్రెండవది - సన్యాసమను మోక్షహేతువును హిరణ్యగర్భ రూపముగా బుద్ధిమంతులైన మహర్షులు స్మృతి కర్తలు చెప్పుదురు (242).

బ్రహ్మయగు ఏ హిరణ్యగర్భుడున్నాడో అతడు సర్వజగదాత్మకుడు, సుఖ స్వరూపుడు, తల్లిదండ్రులు లేకుండ స్వయముగా పుట్టినవాడు, ప్రజాపాలకుడు, కాలాత్మకుడును (243).

ఈ సంవత్సరమను కాలమున్నదే అది ఆదిత్య స్వరూపము, ఆదిత్య మండలములోని పురుషుడు హిరణ్య గర్భరూపుడు. ఆదిత్యమండలముద్వారా హిరణ్యగర్భుడు పొందదగినవాడు. ఆ పరమేష్ఠియే జగత్కారణము. అద్దే అందరికి ప్రత్యగాత్మ - జీవాత్మ (244).

ఈ ఆదిత్యుడే ఉష్ణకిరణములచే తపించుచున్నాడో, వానిచే భూమి గతమైన జలమును గ్రహించి మేఘమై వర్షించుచున్నాడు. ఆ వర్షోదకముచే వ్రీహి యవాది ఓషధులు, అశ్వత్థ పనసాది వనస్పతులు పుట్టుచున్నవి. ఆ ఓషధి వనస్పతులచే భోజ్యమగు అన్నము కల్గుచున్నది. అన్నముచే ప్రాణము పోషింపబడుచున్నది. పుష్టములైన ప్రాణములచే శరీరమున బలము కల్గుచున్నది. ఆ బలముతో కృచ్ఛ్ర చాంద్రాయణాది తపస్సు కుదురుచున్నది. ఆ తపస్సుచే శుద్ధమైన చిత్తము కలవానికి శ్రద్ధ కల్గును. శ్రద్ధచే ఏకాగ్రచిత్తుడైన పురుషునికి మేధ - ధారణశక్తి కల్గును. మేధచే బుద్ధి, బుద్ధిచే నిరంతరము తత్త్వ విషయ మననము, మననముచే క్రోధాది దోషశాంతి, శాంతిచే విక్షేప రహితునికి తత్త్వవిషయ ప్రమాణజనిత జ్ఞానము కల్గును. దానిచే నిద్రాది వ్యవధానమందును తత్త్వవిషయక స్మృతి, దానిచే విజాతీయ వ్యవధాన రాహిత్యముచే సంతతజ్ఞానము, దానిచే పరమాత్మను సర్వదా అనుభవించును. అన్నము ప్రాణ బలాది పరంపరయా పరమాత్మానుభవమునకు కారణము కనుక అన్నదానము చేసిన పురుషుడు ఈ సర్వమును దానము చేసినట్లే. అన్నమువలన ప్రాణములగుచున్నవి. ప్రాణాది పరంపరయా కల్గిన విజ్ఞానమువలన ఆనందము - పరమానందమై వేదాంత ప్రతిపాద్యమగు బ్రహ్మ, జగత్కారణ రూపము స్వయముగా అగును [245].

మం.శ్లో॥ సవా ఏష పురుషః పంచధా పంచాత్మా యేన సర్వమిదం ప్రోతం పృథివీ చాంత రిక్షంచ ద్యౌశ్చ దిశశ్చావాన్తర దిశాశ్చ సవై సర్వమిదం జగత్ ససభూతం సభవ్యం జిజ్ఞాసక్లప్తఋతజా రయిష్ఠా శ్రద్ధాసత్యో మహస్వాన్తపసో వరిష్ఠాత్ (246) జ్ఞాత్వా

తమేవం మనసా (247) హృదాచ భూయోన మృత్యు ముపయాహి విద్వాన్ తస్మా న్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుః (248) వసురణ్వో విభూ రసి ప్రాణేత్వ మసి సంధాతా బ్రహ్మన్ త్వమసి విశ్వసృక్ తేజో దా స్త్వమ స్యగ్నిరసి వర్చోదా స్త్వమసి సూర్యస్య ద్యుమ్నోదా స్త్వమసి చన్ద్రమస ఉపయామ గృహీతోఽసి బ్రహ్మణే త్వా మహసే (249) ఓమిత్యాత్మానం యుంజీత (250) ఏతద్వై మహోపనిషదం దేవానాం గుహ్యం (251) య ఏవం వేద బ్రహ్మణో మహిమాన మాప్నోతి తస్మాద్బ్రహ్మణో మహిమాన మిత్యుపనిషత్ (252)

తా:- సన్న్యాసమును పొగడుటకై సన్న్యాసముచే తత్త్వజ్ఞానమందిన పురుషుని ప్రశంసించుచున్నాడు - ఎవడు సన్న్యాస పురస్సరముగా తత్త్వజ్ఞానము సంపాదించునో, ఆ యీ పురుషుడు సర్వాత్మకుడు. పంచ ప్రకారములచే పంచాత్మ - పంచవింశతి వస్తుస్వరూపుడు. శబ్ద స్పర్శాదికము గుణపంచకము, పృథివ్యాది భూతపంచకము, చక్షురాది జ్ఞానేంద్రియ పంచకము, వాక్పాణ్యాది కర్మేంద్రియ పంచకము, ప్రాణాదివాయు పంచకము- వీటి స్వరూపుడు - లేదా పంచాత్మలచే కూడినవాడు- భూతాత్మ, ఇంద్రియాత్మ, ప్రధానాత్మ, ఆత్మ, పరమాత్మయు. ఏ బ్రహ్మచే ఈ సర్వ జగత్తు మణులు సూత్రమందువలె వ్యాప్తమైనదో, అతడే యీ జగత్తంతయును. తత్త్వ దృష్టిలో బ్రహ్మకుమించి ఏదిలేదు కనుక జరిగినది, జరగబోవునది అంత జగత్తు అతడే. వేదాంత విచారణచే సర్వాత్మకత్వము నిశ్చితమగును. సత్య జ్ఞానముచే సర్వాత్మః అతడు గురూపదేశమున ఉన్నాడు. శ్రద్ధచే లభ్యుడుకాన, శ్రద్ధారూపుడు, సత్యరూపుడు, తేజస్వంతుడు - స్వయంప్రకాశకుడు, సంసారకారణమైన అజ్ఞానము లేనివాడు కనుక దానికి పైన ఉన్నాడు [246].

ఓ ఆరుణీ! నీవా పరమాత్మను హృదయ పుండరీక నివాసి కనుక హృదయము చేతను, సన్న్యాసరూప సాధనముచేతను తెలిసికొని, మరల మృత్యువును పొందవు. జ్ఞానికి ఇప్పుడున్న దేహము పోగానే ముక్తియే కనుక ఇక మరణముండదు.

కాన సత్యాది తపస్సులలో సన్న్యాసము ఉత్కృష్టమైన సాధనమని విద్వాంసులందురు [247-248].

అంతర్యామిస్తుతి - ఓ అంతర్యామీ! నీవు వస్తు తత్త్వమును నాకుపదేశించువాడవు. హిరణ్యగర్భ విరాడాది రూపుడవు, వాయురూప ప్రాణమున జీవాత్మను సంధానము చేయువాడవు, బ్రహ్మాండ ధారకుడవు. భూలోకవర్తియగు అగ్నికి ప్రకాశము నిచ్చువాడవు. ద్యులోకవర్తి సూర్యునికి ప్రకాశము నిచ్చువాడవు. చంద్రునకు ప్రకాశకుడవు, యాగములందు సోమరూపుడవై మృణ్మయ, దారుమయ పాత్రంతో గ్రహింపబడుచున్నావు. సర్వకర్తవై అంతర్యామివైన నిన్ను జ్యోతిరూప బ్రహ్మతత్త్వాభి వ్యక్తికై సేవింతును [249].

త్రిమాత్ర ప్రణవము నుచ్చరించుచు సర్వవేదాంత నిర్ణీతమైన బ్రహ్మను స్వాత్మరూపునిగా సమాధి చేయవలెను [250].

ప్రణవ స్వరూపము అన్ని ఉపనిషత్తులును ప్రతిపాదించినదే. నిర్గుణతత్వ ప్రతిపాదకమైన ప్రణవరూపము ఇంద్రాది దేవతలకును గోప్యము. వారుకూడ అనధికారికి ప్రణవము నుపదేశింపరు [251].

ఎవడు సన్యాసము తర్వాత ప్రణవముచే బ్రహ్మతత్త్వ సమాధిని చేయుచు వేదాంత మహావాక్యోక్త ప్రకారముగా బ్రహ్మతత్త్వమును తెలిసికొనునో, ఆ జ్ఞాని, తనయందవిద్యాకల్పితమైన జీవత్వాపాదకమైన మాయను తొలగించి, దేశకాల వస్తు పరిచ్ఛేద శూన్యుడైన బ్రహ్మయొక్క మహత్త్వము నందును. తత్త్వజ్ఞానముచే జీవత్వ భ్రమ తొలగి, బ్రహ్మస్వభావము తేటపడును. దానితో జీవన్ముక్తుడగును. అది విదేహముక్తి అని అర్థము. ఇది రహస్య విద్య (252). (ఇది ఏకోనాశీతితమానువాకము)

మం.శ్లో॥ తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానః శ్రద్ధా పత్నీ శరీర మిధ్మమురో వేది· ర్లోమాని బర్హిర్వేదశ్శిఖా హృదయం యూపః కామ ఆజ్యం మన్యుః పశు స్తపోఽగ్నిర్దమ శ్శమయితా దక్షిణా వాగ్ఘోతా ప్రాణ ఉద్గాతా చక్షురధ్వర్యు ర్మనో బ్రహ్మ శ్రోత్ర మగ్నీ ద్యావద్ధ్రియతే సా దీక్షా యదశ్నాతి తద్ధవిర్యత్పిబతి తదస్య సోమపానం యద్రమతే తదుపసదో యత్సంచరత్యుపవిశత్యుత్తిష్ఠతే చ స ప్రవర్గ్యో యన్ముఖం తదాహవనీయో యావ్యాహృతి రాహుతి ర్యదస్య విజ్ఞానం తజ్జుహోతి యత్సాయం ప్రాత రత్తి తత్స మిధం యత్ప్రాత ర్మధ్యం దినగ్ం సాయం చ తాని సవనాని యే అహోరాత్రే తే దర్శ పూర్ణమాసౌ యేఽర్ధమాసాశ్చ మాసాశ్చ తే చాతుర్మాస్యాని య ఋతవ స్తే పశుబంధా యే సంవత్సరాశ్చ తేఽహర్గణా స్సర్వవేదసం వా ఏతత్సత్రం యన్మరణం తదవభృథ ఏతద్వై జరామర్యమగ్నిహోత్రగ్ం సత్రం య ఏవం విద్వా నుదగయనే ప్రమీయతే దేవానామేవ మహిమానం గత్వాదిత్యస్య సాయుజ్యం గచ్ఛత్యథ యో దక్షిణే ప్రమీయతే పితృణామేవ మహిమానం గత్వా చంద్రమసస్సాయుజ్యగ్ం సలోకతా మాప్నోత్యేతౌ వై సూర్యా చంద్రమసో ర్మహిమానౌ బ్రాహ్మణో విద్వానభిజయతి తస్మాత్ బ్రహ్మణో మహిమాన మాప్నోతి తస్మాత్ బ్రహ్మణో మహిమానమ్ [253] (నారాయణీయా యాజ్ఞికీ ఖిలోపనిషత్సమాప్తా)

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తా:- పూర్వోక్త సన్యాసికి పూర్వోక్త ప్రకారముగా బ్రహ్మమహత్త్వము సాక్షాత్కరించుకొన్న జీవన్ముక్తునికి సంబంధించిన యజ్ఞమునకు - దేహేంద్రియాది సాక్షియగు ఆత్మయే యజమానుడు, శ్రద్ధయే పత్ని, శరీరము ఇధ్మము, వక్షస్థలము వేది, రోమములు బర్హిస్సు, శిఖ వేదము, హృదయము యూపము, కామము ఆజ్యము, మన్యువు. క్రోధము పశువు, తపస్సు అగ్ని, దమము శమింపజేయు దక్షిణ, వాక్కు హోత, ప్రాణము ఉద్గాత, చక్షస్సు అధ్వర్యుడు, మనస్సు బ్రహ్మ, శ్రోత్రము అగ్నీధ్రుడు.

ఇందు యోగి వ్యవహారమును జ్యోతిష్టోమావయవక్రియారూపము చూపుచున్నాడు - ఎన్నళ్ళు భోజనము లేకుండ ఉండెనో అది దీక్ష, భుజించినది హవిస్సు, త్రాగినది సోమపానము, రమించునది ఉపసత్తు, సంచరించుట, కూర్చుండుట, లేచుటలు ప్రవర్గ్యలు, నోరు ఆహవనీయము, వ్యాహృతి ఆహుతి, విజ్ఞానముచే హోమము చేయును. సాయంప్రాతఃకాల భోజనము సమిధలు, ప్రాతఃకాలము మధ్యాహ్న సాయంకాలములు త్రిషవణములు.

జీవన్ముక్తుని కాలవిశేషములు యాగరూపములనుచున్నాడు - అహోరాత్రములు దర్శపూర్ణ మాసములు, పక్షములు, మాసములును చాతుర్మాస్యలు, ఋతువులు పశుబంధములు, సంవత్సరములు, పరివత్సరాదులు అహర్గణములు, అది సర్వస్వదక్షిణాకమైన సత్రము - యాగము. మరణము అవభృథము.

యోగికి ఫలము- ఈ జరామరణావధికమైన సత్రమును ఎవరు తెలిసికొనునో అతడు ఉత్తరాయణమున చనిపోయినచో ఇంద్రాదిదేవతల యైశ్వర్యము పొంది తర్వాత ఆదిత్యుని సాయుజ్యమును - తాదాత్మ్యమును పొందును. దక్షిణాయమున చనిపోయినచో అగ్నిష్వాత్తాది పితరుల యైశ్వర్యముపొంది, చంద్రుని సాయుజ్యము కాని, సాలోక్యమును కాని పొందును. ఇట్లీ సూర్యచంద్రుల మహత్త్వము పొంది, సగుణబ్రహ్మరూపుడగు హిరణ్యగర్భుని ఉపాసించి హిరణ్యగర్భ సాక్షాత్కారము నందును. ఈ లోకమున దేహపాతము తర్వాత హిరణ్యగర్భలోకమునకేగి, హిరణ్యగర్భుని యైశ్వర్యమునందును. అక్కడ బ్రహ్మతత్త్వ సాక్షాత్కారము కలవాడై ఆ జ్ఞానమువలన సత్యజ్ఞానాది లక్షణుడగు బ్రహ్మయొక్క మహత్తత్వము నందును (258). (అశీతితమానువాకము)

ఇది కృష్ణయజుర్వేదీయ తైత్తిరీయారణ్యకమున దశమ ప్రపాఠకమునకు, శ్రీమత్సాయన మాధవీయ వేదార్థ ప్రకాశాద్యనుసారిగా, కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి విరచితమైన ఆంధ్రతాత్పర్యమున అశీతితమానువాకము, దశమ ప్రపాఠకము, నారాయణీయ-యాజ్ఞికి - ఖిలోపనిషత్తు - మహానారాయణము సంపూర్ణము.



మహావాక్య భాగ్యరత్నావళిః

(మహావాక్యాన్యష్టోత్తర సహస్రమ్ - 1008)

1. సార్వత్రిక విధివాక్యాని :- సర్వం ఖల్విదం బ్రహ్మ. తజ్జలానితి శాన్త ఉపాసీత, ఆత్మాన మేవ వేదాహం బ్రహ్మాస్మీతి, ఆత్మా వాఽరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః, మహత్పదం జ్ఞాత్వా వృక్షమూలే వసేత్, సచ్చిదానన్దాత్మాన మద్వితీయం బ్రహ్మ భావయేత్, అహం బ్రహ్మాస్మీత్యనుసన్ధానం కుర్యాత్, స తత్‌జ్ఞో బాలోన్మత్త పిశాచ వత్ జడవృత్త్యా లోక మాచరేత్, బ్రాహ్మణ స్నేహహితో భూత్వా తత్త్వం పదైక్యమేవ సదా కుర్యాత్, సర్వత్రాద్వైత బ్రహ్మబుద్ధిం కుర్యాత్, ఆశాంబరో న నమస్కారో న స్వాహాకారో న స్వధాకారో న నిన్దాస్తుతిర్యాదృచ్ఛికో భవేత్, సర్వతః స్వరూప మేవ పశ్యన్ జీవన్ముక్తి మవాప్య ప్రారబ్ధ ప్రతిభాస నాశపర్యంతం స్వరూపానుసంధానేన వసేత్. స్వరూపానుసంధానం వినాన్యథాచారపరో న భవేత్, వేదాన్తశ్రవణం కుర్వ న్యోగం సమారభేత, ఆకుంచనేన కుండలిన్యాః కపాటముద్ఘాట్య మోక్షద్వారం విభేదయేత్, యచ్ఛే ద్వాఙ్మనసీ ప్రాజ్ఞ స్తద్యచ్ఛేజ్జ్ఞానమాత్మని, జ్ఞానమాత్మని మహతి నియచ్ఛే త్తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని. ఆత్మానం చే ద్విజానీయా దయ మస్మీతి పూరుషః, కి మిచ్ఛన్కస్య కామాయ శరీర మనుసంజ్వరేత్, తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః, నానుధ్యాయా ద్బహూఞ్ఛబ్దా న్వాచో విగ్లాపనం హి తత్, యతో నిర్విషయ స్యాస్య మనసో ముక్తి రిష్యతే, అతో నిర్విషయం నిత్యం మనః కార్యం ముముక్షుణా. చిత్త మేవ హి సంసార స్తత్ప్రయత్నేన శోధయేత్, దృశ్యం హ్యదృశ్యతాం నీత్వా బ్రహ్మాకారేణ చిన్తయేత్, మాయా కార్య మిదం భేద మస్తి చేత్ బ్రహ్మభావనం. దేహోఽహ మితి దుఃఖీచే ద్బ్రహ్మాహ మితి నిశ్చయః, హృదయగ్రంథి రస్తిత్వే ఛేదనే బ్రహ్మచక్రకం, సంశయే సమనుప్రాప్తే బ్రహ్మ నిశ్చయ మాప్నుయాత్, విజ్ఞే యోఽక్షరతన్మాత్రం జీవితం చాపి చంచలం, విహాయ శాస్త్ర జాలాని యత్సత్యం తదుపాస్యతాం, యస్య స్త్రీ తస్య భోగేచ్ఛా నిస్త్రీకస్య క్వ భోగభూః, స్త్రియం త్యక్త్వా జగత్త్యక్తం జగత్త్యక్త్వా సుఖీభవేత్. చిత్తం కారణ మర్థానాం తస్మి న్సతి జగత్త్రయం, తస్మి న్క్షీణే జగత్క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః, సుప్తే రుత్థాయ సుప్త్యన్తం

బ్రహ్మైకం పరిచిన్త్యతాం, గచ్ఛం స్తిష్ఠ న్నుపవిశన్ శయానోవాన్యథాపి వా, యథేచ్ఛయా వసేద్విద్వా నాత్మారామ స్సదామునిః, జ్యోతిర్లింగం భ్రువో ర్మధ్యే నిత్యం ధ్యాయే త్సదాయతిః, ఆత్మాన మాత్మనః సాక్షా ద్బ్రహ్మ బుధ్వా సునిశ్చలం, దేహజాత్యాది సంబంధా న్వర్ణాశ్రమ సమన్వితాన్, వేదశాస్త్రపురాణాని పదపాంసుమివ త్యజేత్, ఏకాకి నిస్స్పృహ స్తిష్ఠేన్నహి కేన సహాలపేత్, దద్యా న్నారాయణేత్యేవం ప్రతివాక్యం సదా యతిః, మునిః కౌపీనవాసా స్స్యాన్నగ్నో వా ధ్యానతత్పరః, అధ్యాత్మరతిరాసీనో నిరపేక్షో నిరాశిషః, ఆత్మనైవ సహాయేన సుఖార్థీ విచరే దిహ, సందిగ్ధ స్సర్వభూతానాం వర్ణాశ్రమ వివర్జితః, అంధవ జ్జడవ చ్చాపి మూకవచ్చ మహీం చరేత్, యద్య త్పశ్యతి చక్షుర్భ్యాం త త్త దాత్మేతి భావయేత్, యద్యత్ శృణోతి కర్ణాభ్యాం త త్త దాత్మేతి భావయేత్, లభతే నాసయా యద్య త్త త్తదాత్మేతి భావయేత్, జిహ్వయా యద్రసం హ్యత్తి త త్త దాత్మేతి భావయేత్, త్వచా యద్యత్ స్పృ శే ద్యోగీ త త్త దాత్మేతి భావయేత్, దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యే ద్బ్రహ్మమయం జగత్, ద్రష్టృ దర్శన దృశ్యానాం విరామో యత్ర వా భవేత్, దృష్టి స్తత్రైవ కర్తవ్యా న నాసాగ్రావలోకినీ.

దేవాగ్న్యగారే తరుమూలే గుహాయాం వసే దసంగోఽలక్షిత శీలవృత్తః, నిరింధనం జ్యోతి రివోపశాంతో న చోద్విజే దుద్విజే ద్యత్రకుత్ర, శాంతోదాంత ఉపరత స్తితిక్షు ర్యోమాచ నోహ్యభిజౌ సమానః, త్యక్తేషణో హ్యనృణ స్తం విదిత్వా మౌనీ వసే దాశ్రమే యత్ర కుత్ర. యమై శ్చ నియమై శ్చైవ ధ్యానై శ్చైవ సుసంయుతః, నాడీశుద్ధిం చ కృత్వాదౌ ప్రాణాయామం సమాచరేత్, సర్వచింతాం పరిత్యజ్య సావధానేన చేతసా, నిర్వి కల్పః ప్రసన్నాత్మా ప్రాణాయామం సమాచరేత్, మరు దభ్యసనం సర్వం మనోయుక్తం సమభ్యసేత్, ఇతరత్ర న కర్తవ్యా మనోవృత్తి ర్మనీషిణా. ఇతి సార్థాంతిక విధివాక్యాని షట్షష్టిః [66]

2. అథ సార్థాంతిక బంధమోక్ష వాక్యాని :- దేహాదీనాత్మ త్వేనాభిమన్యతే సోఽభిమాన ఆత్మనో బంధః తన్నివృత్తి ర్మోక్షః, దేవ మనుష్యాద్యుపాసనా కామ సంకల్పో బంధః, కర్తృత్వా ద్యహంకారసఙ్కల్పో బంధః, అణిమాద్యష్టైశ్వర్యాశా సిద్ధి సంకల్పో బంధః, యమాద్యష్టాంగయోగసంకల్పో బంధః, కేవలం మోక్షాపేక్షా సంకల్పో బంధః, సంకల్పమాత్రసంభవో బంధః, నిత్యానిత్యవస్తువిచారా దనిత్యసంసార సుఖదుఃఖ

విషయ సమస్త క్షేత్రమమతా బంధక్షయో మోక్షః, మనఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః, బంధనం విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతమ్, మమేతి బధ్యతే జంతు ర్నిర్మమేతి విముచ్యతే, మమత్వేన భవే జ్జీవో నిర్మమత్వేన కేవలః, స్వసంకల్పవశా ద్బద్ధో నిస్సంకల్పా ద్విముచ్యతే.

ద్రష్టా దృశ్యవశాద్బద్ధో దృశ్యాభావే విముచ్యతే, ఇచ్ఛామాత్ర మవిద్యేయం మోక్ష ఉచ్యతే, భోగేచ్ఛామాత్రకో బంధ స్తత్త్యాగో మోక్ష ఉచ్యతే, చిచ్చైత్య కలితో బంధ స్తన్ముక్తి ర్ముక్తి రుచ్యతే, అనాస్థైవ హి నిర్వాణం దుఃఖ మాస్థా పరిగ్రహః, కర్మణా బధ్యతేజంతు ర్విద్యయాచ విముచ్యతే, స్వరూపావస్థితి ర్ముక్తి స్తద్భ్రంశో హం త్వవేదనమ్, చిత్తే చలతి సంసారో నిశ్చలే మోక్ష ఉచ్యతే, బంధో హి వాసనాబంధో మోక్ష స్స్యా ద్వాసనాక్షయః, పదార్థభావనా దార్ఢ్యం బంధ ఇత్యభిధీయతే, వాసనాతానవం బ్రహ్మన్ మోక్ష ఇత్యభిధీయతే, న మోక్షో నభసః పృష్ఠే నపాతాళే న భూతలే, సర్వాశాసంక్షయే చేతః క్షయో మోక్ష ఇతీష్యతే, మోక్షో మేఽస్త్వితి చింతాంతర్గతా చే దుత్థితం మనః, మననోత్థే మనస్యేష బంధ స్సాంసారికో మతః, తదమార్జనమాత్రం హి మహాసంసారతాం గతం, తత్ప్రమార్జనమాత్రం తు మోక్ష ఇత్యభిధీయతే. ఇతి సార్థాంతిక బంధమోక్ష వాక్యాని త్రయస్త్రింశత్[33](ఇంతవరకు 66+33=99)

3. అథ సార్థాంతికావిద్వన్నిందావాక్యాని :- అథ యోన్యాం దేవతా ముపాసతేఽన్యోఽసావన్యోఽహ మస్మీతి న స వేద యథా పశుః. అత్ర భిదా మివ మన్యమాన శ్శతధా సహస్రధా భిన్నో మృత్యోస్స మృత్యు మాప్నోతి య ఇహ నానేవ పశ్యతి, కర్తృత్వా ద్యహంకార భావనారూఢో మూఢః, మృత్యో స్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి, అనుభూతిం వినా మూఢో వృథా బ్రహ్మణి మోదతే, ప్రతిబింబిత శాఖాగ్రఫలాస్వాదనమోదవత్, అష్టాంగం చ చతుష్పాదం త్రిస్థానం పంచదైవతమ్, ఓంకారం యో నజానాతి బ్రాహ్మణో నభవేత్తు సః, అతివర్ణాశ్రమం రూపం సచ్చిదానందలక్షణం, యో నజానాతి సో విద్వా న్కదా ముక్తో భవిష్యతి, కుశలా బ్రహ్మవార్తాయాం వృత్తిహీనా స్సురాగిణః, తేఽప్యజ్ఞానతయా నూనం పునరాయాన్తి యాంతిచ, కాష్ఠదండో ధృతో యేన సర్వాశీ జ్ఞానవర్జితః, స్వాయత్త మేకాంతహితం స్వేప్సితం త్యాగవేదనం, యస్య దుష్కరతాం యాతం ధిక్తం పురుషకీటకం, అద్వితీయబ్రహ్మతత్త్వం నజానన్తి యదా తదా, భ్రాంతావివాహితా స్తేషాం క్వ ముక్తిః

క్వేహ వా సుఖమ్, అజ్ఞానోపహతో బాల్యే యౌవనే వనితాహతః, శేషే కళత్రచింతార్తః కిం కరోతి నరాధమః, ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన జంతవః, ధరావివరమగ్నానాం కీటానాం సమతాంగతాః. ఇతి సార్థాంతికా విద్వన్నిందావాక్యాన్యేకవింశతిః [21] (ఇంతవరకు 99 + 21 = 120)

4. అథ సార్థాంతిక జగన్మిథ్యా వాక్యాని :- నాన్య త్కించన మిషతః వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవసత్యమ్ అతోఽన్యదార్తం నతు తత్ ద్వితీయ మస్తి, నాత్ర కాచన భిదాస్తి, నైవ తత్రకాచన భిదాస్తి, సర్వం వికారజాతం మాయామాత్రమ్, సర్వత్ర న హ్యస్తి ద్వైతసిద్ధిః, నాస్తి ద్వైతం కుతో మర్త్యమ్, ప్రపంచో యది విద్యేత నివర్తేత నసంశయః, మాయామాత్రమిదం ద్వైతమద్వైతం పరమార్థతః, వికల్పో వినివర్తేత కల్పితో యది కేనచిత్, ఉపదేశా దయం వాదో జ్ఞాతే ద్వైతం న విద్యతే, ద్వితీయ కారణాభావా దనుత్పన్న మిదం జగత్. యథైవేదం నభ శ్శూన్యం జగచ్ఛూన్యం తథైవహి, ఇదం ప్రపంచం యత్కించి ద్యద్యజ్జగతి వీక్ష్యతే, దృశ్యరూపం చ దృగ్రూపం సర్వం శశవిషాణవత్, అయం ప్రపంచో నాస్త్యేవ నోత్పన్నం నోత్థితం జగత్, చిత్తం ప్రపంచ ఇత్యాహు ర్నాస్తి నాస్త్యేవ సర్వదా, మాయాకార్యమిదం నాస్తి మాయా నాస్తి భయం నహి. పరం బ్రహ్మాహ మస్మీతి స్మరణస్య మనో నహి, వంధ్యాకుమారవచనే భీతిశ్చేదస్త్విదం జగత్, శశశృంగేణ నాగేంద్రో మృతశ్చే జ్జగదస్తి తత్, మృగతృష్ణా జలం పీత్వా తృప్తశ్చే ద్వస్త్విదం జగత్, గంధర్వనగరే సత్యే జగద్భవతి సర్వదా, గగనే నీలిమానత్వే జగ త్సత్యం భవిష్యతి, మాసాత్పూర్వం మృతోమర్త్యో హ్యాగత శ్చే జ్జగద్భవేత్. గోస్తనా దుద్భవం క్షీరం పున రారోపణే జగత్, జ్వాలాగ్నిమండలే పద్మవృద్ధి శ్చే జ్జగ దస్త్విదమ్, జ్ఞానినో హృదయం మూఢైర్జ్ఞాతంచే దస్త్విదం జగత్, అజకుక్షౌ జగన్నాస్తి హ్యాత్మకుక్షౌ జగ న్నహి, సర్వదా భేదకలనం ద్వైతాద్వైతం నవిద్యతే, నాస్తినాస్తి జగత్సర్వం గురుశిష్యాదికం నహి, సచ్చిదానందమాత్రోఽహ మనుత్పన్నమిదం జగత్. ఇతి సార్థాంతిక జగన్మిథ్యావాక్యాని త్రయస్త్రింశత్ [౩౩] (ఇంత వరకు 120 + 33 = 153)

5. అథ సార్థాంకోతిపదేశ వాక్యాని :- స ఏషోఽణిమైత దాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో, అభయం వై జనక ప్రాప్తోఽసి, బ్రహ్మ

చర్య మహింసాం చాపరిగ్రహం చ సత్యం చాయత్నేన హేరక్షతో హేరక్షతో హేరక్షత ఇతి, తత్త్వమసి త్వం తదసి, యన్మనసా న మనుతే యేనాహు ర్మనో మతమ్, తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిద ముపాసతే, యత్పరం బ్రహ్మసర్వాత్మా విశ్వస్యాయతనం మహత్, సూక్ష్మాత్సూక్ష్మతరం నిత్యం తత్త్వ మేవ త్వమేవ తత్, అంతః పూర్ణో బహిఃపూర్ణః పూర్ణకుంభ ఇవాంబరే, అంతశ్శూన్యో బహిశ్శూన్య శ్శూన్యకుంభ ఇవాంబరే, మాభవ గ్రాహ్యబాహ్యాత్మా గ్రాహకాత్మాచ మాభవ, భావనా మఖిలాం త్యక్త్వా యచ్ఛేషం తన్మయోభవ, ద్రష్టృ దర్శన దృశ్యాని త్యక్త్వా వాసనయా సహ, దర్శనప్రథమా భాస మాత్మానం కేవలం భజ, చిత్తాకాశం చిదాకాశ మాకాశంచ తృతీయకమ్, ద్వాభ్యాం శూన్యతరం విద్ధి చిదాకాశం మహామునే, ధ్యానతో హృదయాకాశే చితిచిచ్చక్ర ధారయా, మనో మారయ నిశ్శంకం త్వాం ప్రబధ్నంతి నారయః, భోగైకవాసనాం త్యక్త్వా త్యజ త్వం భేదవాసనామ్, భావాభావౌ తత స్త్యక్త్వా నిర్వికల్పః స్థిరోభవ, త్యజ ధర్మ మధర్మం చ ఉభే సత్యానృతే త్యజ, ఉభేసత్యానృతే త్యక్త్వా యేన త్యజసి తత్త్యజ, ఆత్మన్యతీత్య సర్వస్మాత్ సర్వరూపేఽథవాతతే, కో బంధః కస్యవా మోక్ష నిర్మూలం మననం కురు, కురు ఆశా యాతు నిరాశత్వ మభావం యాతు భావనా,అమన స్త్వం మనోయాతు తవాసంగేన జీవతః, ఏకమాద్యంత రహితం చిన్మాత్ర మమలం తతమ్, ఖాదప్యతితరాం సూక్ష్మం తద్బ్రహ్మాసి నసంశయః, రక్షకో విష్ణు రిత్యాది బ్రహ్మ సృష్టేస్తు కారణం, సంహారే రుద్ర ఇత్యేవం సర్వం మిథ్యేతి నిశ్చిను, మత్త్యక్తం నాస్తి కించి ద్వా మత్త్యక్తా పృథివీతు వా, మయాతిరిక్తం యద్యద్వా తత్తన్నాస్తీతి నిశ్చిను, అనాత్మేతి ప్రసంగోవా అనాత్మేతి మనోఽపివా, అనాత్మేతి జగద్వాపి నాస్త్యనాత్మేతి నిశ్చిను, ఆది మధ్యావసానేషు దుఃఖం సర్వమిదం యతః, తస్మాత్సర్వం పరిత్యజ్య తత్వనిష్ఠో భవానఘ, నిద్రాయా లోకవార్తాయాః శబ్దాదే రాత్మవిస్మృతేః, క్వచి న్నావసరం దత్వా చింతయాత్మాన మాత్మని, సర్వవ్యాపార ముత్సృజ్య అహం బ్రహ్మేతి భావయ, అహం బ్రహ్మేతి నిశ్చిత్య

అహం భావం పరిత్యజ, ఘటాకాశం మహాకాశ ఇవాత్మానం పరమాత్మని, విలాప్యాఖండభావేన తూష్ణీం భవ సదామునే, చిదిహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయ మేవ చ, చిత్త్వం చిదహ మేతే చ లోకా శ్చిదితి భావయ.

సత్యచిద్ఘన మఖండ మద్వయం సర్వదృశ్య రహితం నిరామయం యత్పదం విమల మద్వయం శివం తత్సదాహ మితి మౌనమాశ్రయ, జన్మ మృత్యు సుఖదుఃఖ వర్జితం జాతి నీతి కులగోత్ర దూరగం,చిద్వివర్తజగతోఽస్య కారణం తత్సదాహ మితి మౌనమాశ్రయ, పూర్ణ మద్వయ మఖండచేతనం విశ్వభేదకలనాది వర్జితం, అద్వితీయ పరసంవిదాత్మకం తత్స దాహమితి మౌనమాశ్రయ. స్వాత్మనోఽన్యతయా భాతం చరాచరమిదం జగత్, స్వాత్మమాత్ర తయా బుద్ధ్వా తదస్మీతి విభావయ. విలాప్య వికృతిం కృత్స్నాం సంభవ వ్యత్యయ క్రమాత్, పరిశిష్టం చ చిన్మాత్రం చిదానందం విచింతయ. ఇతి సార్థాంతికోపదేశవాక్యాని చతుఃపంచాశత్. [45] (ఇంతవరకు 153 + 45 = 198)

6. అథ సార్థాంతిక జీవబ్రహ్మైక్యవాక్యాని:-

స యశ్చాయం పురుషే, య శ్చాసావాదిత్యే స ఏకః, సత్యమాత్మా బ్రహ్మైవ బ్రహ్మాత్మైవాత్ర హ్యేవ న విచికిత్స్యమ్, త్వం బ్రహ్మాసి, అహం బ్రహ్మాస్మి, ఆవయో రంతరం న విద్యతే, త్వ మేవాహ మహ మేవ త్వం, గతాః కలాః పంచదశ ప్రతిష్ఠా దేవాశ్చ సర్వే ప్రతిదేవతాసు, కర్మాణి విజ్ఞానమయ శ్చ ఆత్మా పరేఽవ్యయే సర్వ ఏకీభవంతి, యేనేక్షతే శృణో తీదం జిఘ్రతి వ్యా కరోతి చ, స్వాద్వస్వాదు విజానాతి తత్ప్రజ్ఞాన ముదీరితం. చతుర్ముఖేంద్రదేవేషు మనుష్యా శ్వగవాదిషు, చైతన్య మేకం బ్రహ్మాంతః ప్రజ్ఞానం బ్రహ్మ మయ్యపి, పరిపూర్ణః పరాత్మా స్మిన్ దేహే విద్యాధికారిణి, బుద్ధే స్సాక్షితయా స్థిత్వా స్ఫుర న్నహ మితీర్యతే, స్వతః పూర్ణః పరాత్మాత్ర బ్రహ్మశబ్దేన వర్ణితః, అస్మీ త్యైక్య పరామర్శా త్తేన బ్రహ్మ భవామ్యహం, ఏక

మేవా ద్వితీయం స న్నామ రూప వివర్జితం, సృష్టేః పురాధునాప్యస్య తాదృక్త్వం తదితీర్యతే, శ్రోతుర్దేహేంద్రియాతీతం వస్త్వత్ర త్వంపదేరితం, ఏకదా గ్రాహ్యతేఽసీతి తదైక్య మనుభూయతాం, స్వప్రకాశా పరోక్షత్వ మయమిత్యుక్తితో మతం, అహంకారాది దేహాంతాత్ ప్రత్యగాత్మేతి గీయతే, దృశ్యమానస్య సర్వస్య జగత స్తత్వమీర్యతే, బ్రహ్మ శబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మరూపకం, మాయా విద్యే విహాయైవ ఉపాధీ పరజీవయోః అఖండం సచ్చిదానందం పరం బ్రహ్మ విలక్ష్యతే, హకారః ఖేచరీప్రోక్తః త్వంపదంచేతి నిశ్చితం, సకారః పరమేశస్స్యా త్తత్పదంచేతి నిశ్చితం, సకారో ధ్యాయతే జంతు ర్హకారో హి భవేద్ధ్రువమ్, ఆద్యోరా తత్పదార్థస్స్యా న్మకార స్త్వంపదార్థవాన్, తయో స్సంయోజన మసీ త్యర్థే తత్త్వవిదోవిదుః, సమస్త్వ మర్థో విజ్ఞే యో రామ స్తత్పద ముచ్యతే ఆసీత్యర్థే చతుర్థీస్యా దేవం మంత్రేషు యోజయేత్, క్షీరం క్షీరే యథా క్షిప్తం తైలం తైలే జలం జలే, సంయుక్త మేకతాం యాతి తథాత్మన్యాత్మవిన్మునిః, ఘటే నష్టే యథా వ్యోమ వ్యోమైవ భవతి స్వయం, తథై వో పాధివిలయే బ్రహ్మైవ బ్రహ్మవిత్ స్వయం. ఇతి సార్థాంతిక జీవబ్రహ్మైక్యవాక్యాన్యేకోన చత్వారింశత్ [39] (ఇంతవరకు 198 + 39=237)

7. అథ సార్థాంతిక మనన వాక్యాని :-

అహ మన్న మహ మన్న మహ మన్నం అహ మన్నాదోఽహ మన్నాదోఽహమన్నాదః, అహం మను రభవం సూర్యశ్చ అహ మే వేదం సర్వ మస్మి, యథా ఫేనతరంగాది సముద్రా దుత్థితం పునః, సముద్రే లీయతే తద్వ జ్జగన్మయ్యనులీయతే, అనాత్మదృష్టే రవివేకనిద్రా మహం మమ స్వప్న గతిం గతోఽహమ్, స్వరూపసూర్యేఽభ్యుదితే స్ఫుటోక్తైర్గురో ర్మహావాక్యపదైః ప్రబుద్ధః, ప్రాజ్ఞా శ్చలంతు తద్ధర్మైః కామై ర్వా హన్యతాం మనః, ఆనందబుద్ధిపూర్ణస్య మమ దుఃఖం కథం భవేత్, నమే బంధో న మే ముక్తిర్న మే శాస్త్రం న మే గురుః, మాయా మాత్రవిలాసత్వా న్మాయాతీతోఽహ మద్వయః, అజ్ఞానమంజసా వేద్మి త్వాపప్య జ్ఞానం పలాయితమ్, కర్తృత్వ మపి మే నష్టం కర్తవ్యం వాపి న క్వచిత్, బ్రాహ్మణ్యం కులగోత్రేచ

నామసౌందర్యజాతయః స్థూలదేహగతా హ్యేతే స్థూలాద్భిన్నస్య మే నహి, క్షుత్పిపాసాంధ్య బాధిర్య కామక్రోధాదయోఽఖిలాః, లింగదేహగతా ఏతే హ్యలింగస్య న విద్యతే, జడత్వ ప్రియమోదత్వ ధర్మాః కారణదేహగాః, న సంతి మమ నిత్యస్య నిర్వికారస్వరూపిణః, చిద్రూపత్వా న్న మే జాడ్యం సత్యత్వా న్నానృతం మమ, ఆనందత్వా న్న మే దుఃఖ మజ్ఞానా ద్భాతి సత్యవత్. నాహం దేహో జన్మమృత్యూ కుతో మే నాహం ప్రాణః క్షుత్పిపాసే కుతో మే, నాహం చేతశ్శోక మోహౌ కుతో మే నాహం కర్తా బంధమోక్షౌ కుతో మే, ఆనంద మంతర్నిజమాశ్రయంత మాశాపిశాచీ మవమానయంతమ్, ఆలోకయంతం జగదింద్ర జాల మాపత్కథం మాం ప్రవిశేదసంగం. దేవార్చన స్నాన శౌచ భిక్షాదౌ వర్తతాం వపుః, తారం జపతు వాక్తద్వత్ పఠత్వామ్నాయమస్తకమ్, విష్ణుం ధ్యాయతు ధీర్యద్వా బ్రహ్మానందే విలీయతాం, సాక్ష్యహం కించి దప్యత్ర న కుర్వే నాపి కారయే, జ్ఞాతం జ్ఞాతవ్య మధునా దృష్టం ద్రష్టవ్య మద్భుతం, విశ్రాంతోఽస్మి చిరం శ్రాంత శ్చిన్మాత్రా న్నాస్మి కించన. నభూతం నభవిష్యం చ చింతయామి కదాచన, నస్తౌమి నచ నిందామిహ్యాత్మనోఽన్యం న హి క్వచిత్, అలేపకోఽహ మజరో నిరాగ శ్శాంతవాసనః, స్వపూర్ణాత్మాతిరేకేణ జగజ్జీవేశ్వరాదయః, న సంతి నాస్తి మాయాచ తేభ్య శ్చాహం విలక్షణః, కింకరోమి క్వ గచ్ఛామి కిం గృహ్ణామి త్యజామి కిం, యన్మయా పూరితం విశ్వం మహాకల్పాంబునా యథా. ఇతి సార్థాంతిక మనన వాక్యాని చత్వారింశత్ [40] (ఇంతవరకు 237+40=277)

8. అథ సార్థాంతిక జీవన్ముక్తి వాక్యాని:- స తత్ర పర్యేతి జక్షన్ క్రీడ న్రమమాణః స్త్రీభిర్వా యానైర్వా వయస్యైర్వాఽవయస్యైర్వా నోపజనం స్మర న్నిదం శరీరం. సవా ఏష ఏవం పశ్య న్నేవం మన్వాన ఏవం విజానన్నాత్మరతి రాత్మక్రీడః ఆత్మమిథున ఆత్మానంద స్స స్వరా డ్భవతి. తే దేవాః పుత్రైషణాయాశ్చ విత్తైషణాయా శ్చ లోకైషణాయా శ్చ ససాధనేభ్యోఽప్యుత్థాయ నిరాగారా నిష్పరిగ్రహా అశిఖాః అయజ్ఞోపవీతా అంధా బధిరా ముగ్ధాః క్లీబా మూకా ఉన్మత్తా ఇవ పరివర్తమానా శ్శాంతా

దాంతా ఉపరతా స్తితిక్షవ స్సమాహితా ఆత్మరతయ ఆత్మక్రీడా ఆత్మమిథునా ఆత్మానందాః ప్రణవమేవ పరం బ్రహ్మాత్మ ప్రకాశం శూన్యం జానంత స్తత్రైవ పరిసమాప్తాః. కుచేలోఽసహాయ ఏకాకీ సమాధిస్థ ఆత్మకామ ఆప్తకామో నిష్కామో జీర్ణకామః హస్తిని సింహే దంశే మశకే నకులే సర్పరాక్షస గంధర్వే మృత్యోః రూపాణి విదిత్వా నబిభేతి కుతశ్చ నేతి. సర్వ ధర్మా న్పరిత్యజ్య నిర్మమో నిరహంకారో భూత్వా బ్రహ్మనిష్ఠం శరణ ముపగమ్య తత్త్వమసి సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించనేత్యాది మహావాక్యార్థానుభవజ్ఞానాత్ బ్రహ్మై వాహ మస్మీతి నిశ్చిత్య నిర్వికల్పసమాధినా తంత్రోయతిశ్చరతి ససన్న్యాసీ సముక్త స్సపూజ్య స్సయోగీ స పరమహంస సోఽవధూత స్సబ్రాహ్మణ ఇతి. జీవః పంచవింశతికః స్వకల్పిత చతుర్వింశతితత్త్వం పరిత్యజ్య షడ్వింశకః పరమాత్మా అహ మితి నిశ్చయా జ్జీవన్ముక్తో భవతి. తురీయ మక్షరమితి జ్ఞాత్వా జాగరితే సుషుప్త్యవస్థాపన్న ఇవ యద్యత్ శ్రుతం యద్యత్ దృష్టం తత్సర్వ మవిజ్ఞాత మివ యోవసే త్తస్య స్వప్నావస్థాయా మపి తాదృగవస్థా భవతి స జీవన్ముక్తో భవతి, సకృద్విభాత వందానందానుభవైకగోచరో బ్రహ్మవిత్తద్వాంశ్చక్షురాది బాహ్యప్రపంచోపరత స్సర్వం జగదాత్మత్వేన పశ్యన్నాత్మేతి భావయన్ కృతకృత్యో భవతి. నిర్ద్వంద్వ స్సదాఽచంచలగాత్రః పరమ శాంతిం స్వీకృత్య నిత్య శుద్ధః పరమాత్మాహమేవేత్యఖండానందపూర్ణః కృతార్థః పరిపూర్ణః పరమాకాశ మగ్నమానాః ప్రాప్తోన్మత్తావస్థ స్సన్న్యస్త సర్వేంద్రియ వర్గోఽనేకజన్మార్జిత పుణ్య పుంజ పరిపక్వ కైవల్యఫలోఽఖండానంద నిరస్త సర్వక్లేశ కశ్మలో బ్రహ్మాహ మస్మీతి కృతకృత్యో భవతి. బ్రహ్మైవాహ మస్మీత్యనవరతం బ్రహ్మ ప్రణవానుసంధానేన యః కృతకృత్యో భవతి స పరమహంస పరివ్రాట్.

భావాభావకలావినిర్ముక్త స్సర్వసంశయధ్వంసకః పూర్ణాహంభావః కృతకృత్యో భవతి, ప్రాణోహ్యేష సర్వభూతై ర్విభాతి విజానన్ విద్వాన్ భవతేనాతివాదీ, ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియా వానేష బ్రహ్మవిదాం వరిష్ఠః. నిమిషార్ధం న తిష్ఠంతి వృత్తిం బ్రహ్మ

మయీూం వినా యథా తిష్ఠంతి బ్రహ్మాద్యా స్సనకాద్యా శ్శుకాదయః అధ్యాత్మరతిరాసీనో నిరపేక్షో నిరాశిషః సర్వ ద్వంద్వై ర్వినిర్ముక్తో బ్రహ్మణ్యేవావతిష్ఠతే, కపాలం వృక్ష మూలాని కుచేలాన్యసహాయతా, సమతా చైవ సర్వస్మి న్నేత న్ముక్తస్య లక్షణం స్వప్నేఽపి యో హి యుక్తస్స్యా జ్జాగ్రతీవ విశేషతః ఈదృక్చేష్టః స్మృత శ్రేష్ఠో వరిష్ఠో బ్రహ్మ వాదినాం, నిర్మానశ్చానహంకారో నిర్ద్వంద్వ శ్ఛిన్న సంశయః, ఆత్మక్రీడ ఆత్మరతి రాత్మవా న్సమదర్శనః, స్మృత్వా స్పృష్ట్వాచ భుక్త్వా చ దృష్ట్వా జ్ఞాత్వా శుభాశుభం న హృష్యతి గ్లాయతి య స్స శాంత ఇతి కథ్యతే అప్రాప్తం హి పరిత్యజ్య సంప్రాప్తే సమతాం గతః అదృష్టఖేదాఖేదో యః సంతుష్ట ఇతి కథ్యతే, నాకృతేన కృతేనార్థో న శ్రుతి స్మృతివిభ్రమైః నిర్మంథన ఇవాంభోధి స్సతిష్ఠతి యథాస్థితః సమ్యక్ జ్ఞానావరోధేన నిత్యమేకసమాధినా సాంఖ్య ఏవావబుద్ధా యే తే సాంఖ్యాయోగినః స్మృతాః, ప్రాణాద్య నిలసంశాంతౌ యుక్తా యే పదమాగతాః అనామయ మనాద్యంతం తే స్మృతా యోగయోగినః సుఖదుఃఖదశాధీరం సామ్యా న్న ప్రోద్ధరంతియం నిశ్వాసా ఇవ శైలేంద్రం చిత్తం తస్య మృతం విదుః వాచామతీతవిషయో విషయాశాదశో జ్ఝితః పరానందరసాక్షుబ్ధో రమతే స్వాత్మ న్యాత్మని నిర్గ్రంథి శ్శాంతసందేహో జీవన్ముక్తో విభావనః, అనిర్వాణోఽపి నిర్వాణ శ్చిత్రదీప ఇవస్థితః నిర్ధనోఽపి సదా తుష్టోవ్యసహాయో మహాబలః నిత్యతృప్తోఽవ్యభుంజానోఽవ్యసమ స్సమదర్శనః కుర్వన్నపి నకుర్వాణ శ్చాభోక్తా ఫలభాగ్యపి శరీర వ్యశరీరోఽసౌ పరిచ్ఛి న్నోఽపి సర్వగః అధ్యాత్మరతి రాసీనః పూర పావనమానసః నైష్కర్మ్యేణ నతస్యార్థ స్తస్యార్థోఽస్తి న కర్మభిః న సమాధానజాడ్యాభ్యా మస్య నిర్వాసనం మనః జగజ్జీవాది రూపేణ పశ్యన్నపి పరాత్మవిత్ నతత్పశ్యతి చిద్రూపం బ్రహ్మవస్త్వేవ పశ్యతి, అహ మన్నం సదాన్నాద ఇతి హి బ్రహ్మవేదనం [50]

బ్రహ్మవిద్గ్రసతి జ్ఞానా త్సర్వం బ్రహ్మాత్మనైవతు, సమాధి మధ కర్మాణి మాకరోతు కరోతు వా హృదయేనాత్త సర్వేహో ముక్తఏవోత్తమాశయః అక్షరత్వా ద్వరేణ్యత్వాత్ ధ్వస్త సంసారబంధనాత్ తత్త్వమస్యాది లక్ష్యత్వా దవధూత ఇతీర్యతే యోవిలంఘ్యా

శ్రమా న్వర్ణానాత్మన్యేవ స్థితః పుమాన్, అతివర్ణాశ్రమీ యోగీ అవధూత స్స కథ్యతే, యథా రవి స్సర్వరసాన్ ప్రభుక్త్వా హుతా శనశ్చాపి హి సర్వభక్షః, తథైవ యోగీ విషయా న్స్రభుక్త్వా న లిప్యతే పుణ్యపాపై శ్చ శుద్ధః, కేవలం సుసమః స్వచ్ఛో మౌనీ ముదిత మానసః [60]

సంతోషామృతపానేన యే శాంతాః తృప్తి మాగతాః, ఆత్మారామా మహాత్మాన స్తే మహాపద మాగతాః, హర్షామర్ష భయ క్రోధ కామ కార్పణ్య దృష్టిభిః నహృష్యతిగ్లాయతి యః సజీవన్ముక్త ఉచ్యతే, అహంకారమయీం త్యక్త్వా వాసనాం లీలయైవ యః తిష్ఠతి ధ్యేయ సంత్యాగీ సజీవన్ముక్త ఉచ్యతే, మౌనవాన్నిరహంభావో నిర్మానో ముక్త మత్సరః, యః కరోతి గతోద్వేగ స్స జీవన్ముక్త ఉచ్యతే, యావతీ దృశ్యకలనా సకలేయం విలోక్యతే సా యేన సుష్ఠు సంత్యక్తా స జీవన్ముక్త ఉచ్యతే, ఉద్వేగానందరహిత స్సమయా స్వచ్ఛయా ధియా [70]

న శోచతే న చోదేతి స జీవన్ముక్త ఉచ్యతే, సర్వాశా స్సకలా శ్శంకా స్సర్వేహా స్సర్వ నిశ్చయాః, ధియా యేన పరిత్యక్తా స్సజీవన్ముక్త ఉచ్యతే, జన్మస్థితి వినాశేషు సోదయా స్త మయేషుచ, సమమేవ మనో యస్య సజీవన్ముక్త ఉచ్యతే, సర్వాధిష్ఠాన చిన్మాత్రే నిర్వికల్పే చిదాత్మని, యో జీవతి గతస్నేహ స్స జీవన్ముక్త ఉచ్యతే, క్రియానాశా ద్భవే చ్చింతా నాశోఽస్మా ద్వాసనాక్షయః, వాసనా ప్రక్షయో మోక్ష స్సజీవన్ముక్త ఉచ్యతే, నిర్వికల్పాచ చిన్మాత్రా వృత్తిః ప్రజ్ఞేతి కథ్యతే [80]

సా సర్వదా భవే ద్యస్య స జీవన్ముక్త ఉచ్యతే, దేహేంద్రియే ష్వహంభావ ఇదం భావ స్తదన్యకే, యస్య నో భవతః క్వాపి స జీవన్ముక్త ఉచ్యతే, న ప్రత్యగ్బ్రహ్మణో ర్భేదం కదాపి బ్రహ్మసర్గయోః ప్రజ్ఞయా యో విజానాతి స జీవన్ముక్త ఉచ్యతే, సాధుభిః పూజ్యమానోఽపి పీడ్యమానోఽపి దుర్జనైః సమమేవ భవే ద్యస్య స జీవన్ముక్త ఉచ్యతే, యథా స్థిత మిదం యస్య వ్యవహారవతోఽపి చ అస్తంగతం స్థితం చిత్తం స జీవన్ముక్త

ఉచ్యతే, నోదేతి నాస్తమాయాతి సుఖే దుఃఖే మనః ప్రభా, యథా ప్రాప్తస్థితి ర్యస్య స జీవన్ముక్త ఉచ్యతే, యోజాగర్తి సుషుప్తిస్థో యస్య జాగ్ర న్న విద్యతే యస్య నిర్వాసనో బోధ స్స జీవన్ముక్త ఉచ్యతే, రాగద్వేషభయాదీనా మనురూప ఞ్చరన్నపి యోఽంతర్వ్యో మవదత్యచ్ఛ స్స జీవన్ముక్త ఉచ్యతే, యస్య నాహంకృతో భావో బుద్ధి ర్యస్య న లిప్యతే కుర్వతోఽకుర్వతో వాపి స జీవన్ముక్త ఉచ్యతే, యస్మా న్నో ద్విజతే లోకో లోకా న్నో ద్విజతే చ యః హర్షామర్ష భయాన్ముక్త స్సజీవన్ముక్త ఉచ్యతే, య సమస్తార్థ జాలేషు వ్యవహార్యపి శీతలః పరార్థేష్వివ పూర్ణాత్మా సజీవన్ముక్త ఉచ్యతే. (100).

ప్రజహాతి యదాకామాన్ సర్వాంశ్చిత్త తాన్మవే మయి సర్వాత్మకే తుష్ట స్సజీవన్ముక్త ఉచ్యతే, చైత్య పరివర్జిత చిన్మాత్రేపదే పరమ పావనే అక్షుబ్ధచిత్తో విశ్రాంత స్స జీవన్ముక్త ఉచ్యతే, ఇదం జగదయం సోఽయం దృశ్యజాత మవాస్తవం యస్య చిత్తే న స్ఫురతి సజీవన్ముక్త ఉచ్యతే, శాంత సంసార కలనః కలావానపి నిష్కలః య స్స చిత్తోఽపి నిశ్చిత్త స్స జీవన్ముక్త ఉచ్యతే, చిదాత్మాహం పరాత్మాహం నిర్గుణోఽహం పరాత్పరః ఆత్మమాత్రేణ యస్తిష్ఠే త్సజీవన్ముక్త ఉచ్యతే, దేహత్రయా తిరిక్తోఽహం శుద్ధ చైతన్య మస్మ్యహం బ్రహ్మ హ మితి యస్యాస్తి సజీవన్ముక్త ఉచ్యతే, యస్య దేహాదికం నాస్తి యస్య బ్రహ్మేతి నిశ్చయః పరమానందపూర్ణోయ స్సజీవన్ముక్త వుచ్యతే, నిత్యానంద ప్రసన్నాత్మాహ్యన్య చింతావివర్జితః, కించి దస్తిత్వ హీనో య స్సజీవన్ముక్త ఉచ్యతే, అహం బ్రహ్మ స్మ్యహం బ్రహ్మ స్మ్యహం బ్రహ్మేతి నిశ్చయః చిదహం చిదహం చేతి సజీవన్ముక్త ఉచ్యతే. ఇతి సార్థాంతిక జీవన్ముక్తి వాక్యాన్యే కోనవింశ త్యధికశతమ్ [119] (ఇంతవరకు 277 + 119 = 396).

9. అథ సార్థాంతిక స్వానుభవాతి వాక్యాని :- యోఽసావసౌ

పురుష స్సోఽహమస్మి తద్యోఽహం సోఽసౌ యోఽసౌ సోఽహం తం శాంత మచలమద్వయానంద చిద్ఘన ఏవాస్మి, త త్పూర్ణానందైకబోధః తద్బ్రహ్మైవాహ మస్మి,

త్వంవాహ మస్మి భగవన్ దేవతే హం వై త్వ మసి, సచ్చిదానందాత్మకోఽహ మజోహం పరిపూర్ణోఽహ మస్మి శుద్ధా ద్వైతబ్రహ్మాహమ్, వాచామగోచర నిరాకార పరబ్రహ్మ స్వరూపోఽహమేవ, సదోజ్వలోఽవిద్యాతత్కార్యహీనః స్వాత్మబన్ధహరః స్సర్వదా ద్వైత రహిత ఆనందరూప సర్వాధిష్ఠాన చిన్మాత్రో నిరస్తావిద్యాతమో మోహోఽహమేవాహమోర తద్య. త్పరంబ్రహ్మ రామచంద్ర శ్చిదాత్మక స్సోఽహ మోం తద్రామభద్ర పరంజ్యోతి స్సోఽహ మోం తత్పరః పరమపురుషః పురాణపురుషో త్తమో నిత్య శుద్ధ బుద్ధముక్త స్సత్య పరమానందానంతాద్వయ పరిపూర్ణః పరమాత్మా బ్రహ్మైవాహం రామోఽస్మి [10]

త్రిషుధామసు మద్భోజ్యం భోక్తా భోగశ్చ యద్భవేత్, తేభ్యో విలక్షణ స్సాక్షి చిన్మాత్రోఽహం సదాశివః, మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితమ్, మయి సర్వం లయం యాతి తద్బ్రహ్మాద్వయ మస్మ్యహం, నిర్వాణోఽస్మి నిరీహోఽస్మి నిరంశోఽస్మి నిరీప్సితః, చిదాత్మాఽస్మి నిరంశోస్మి పరాపర వివర్జితః, బ్రహ్మైవాహం సర్వవేదాన్త వేద్యం నాహం వేద్యం వ్యోమవాతాది రూపం, రూపం నాహం నామ నాహం నకర్మ బ్రహ్మైవాహం సచ్చిదానందరూపం, నిత్య శుద్ధో బుద్ధ ముక్తః స్వభావ స్సత్య సూక్ష్మ స్స న్విభు శ్చా ద్వితీయః, ఆనందాబ్ధి ర్యత్పరస్సోఽహ మస్మి ప్రత్యగ్ధాతు ర్నాత్ర సంశీతి రస్తి [20]

సోఽహ మర్కః పరంజ్యోతి రర్కజ్యోతి రహం శివః, ఆత్మజ్యోతి రహం శుక్ర స్సర్వజ్యోతీ రసావహః, ద్వైతభావ విముక్తోఽస్మి సచ్చిదానందలక్షణః, శుద్ధబోధ స్వరూపోఽహం కేవలోఽహం సదాశివః, నిష్క్రియోఽస్మ్యవికారోఽస్మి నిర్గుణోఽస్మి నిరాకృతిః, నిర్వికల్పోఽస్మి నిత్యోఽస్మి నిరాలంబోఽస్మి నిర్ద్వయః, కేవలాఖండబోధోఽహం స్వానందోఽహం నిరంతరః, సత్యం జ్ఞాన మనంతం య త్పరం బ్రహ్మాహ మేవ తత్, కేవలం చిత్సదానందబ్రహ్మై వాహం జనార్దనః, అశుభ శ్శుభ సంకల్ప స్స శాంతోఽస్మి నిరామయః [30]

నష్టేష్టానిష్టకలన స్పచ్చిన్మాత్ర వరోఽస్మ్యహమ్ అంతార్యామ్యహ మగ్రాహ్యో నిర్దేశ్యోఽహ మలక్షణః అద్వైతోఽహ మపూర్ణోఽహ మబాహ్యోఽహ మనంతరః, అద్వయానంద విజ్ఞాన ఘనోఽస్మ్యహ మవిక్రియః, అవిద్యా కార్యహీనోఽహ మవాఙ్మానస గోచరః అత్మ చైతన్యరూపోఽహ మహ మానంద చిద్ఘనః, ఆ ప్తకామోఽహ మాశా శా త్పరమాత్మేశ్వరో ఽస్మ్యహం చిదానందోఽస్మ్యహం ఛేత్తా చిద్ఘన శ్చిన్మయోఽస్మ్యహమ్ జ్యోతిర్మయో ఽస్మ్యహం జ్యాయాన్ జ్యోతిషాం జ్యోతిరస్మ్యహమ్ నిత్యోఽహం నిరవద్యోఽహం నిష్క్రియోఽస్మి నిరంజనః [40]

నిర్మలో నిర్వికల్పోఽస్మి నిరాఖ్యాతోఽస్మి నిశ్చలః, నిర్వికారో నిత్యపూతో నిర్గుణో నిస్పృహోఽస్మ్యహం నిరింద్రియో నియంతాహం నిరపేక్షోఽస్మి నిష్కలః పురుషః పరమాత్మాహం పురాణః పరమోఽస్మ్యహమ్ పూర్ణానందైకబోధోఽహం ప్రత్యగేకరసో ఽస్మహమ్ ప్రజ్ఞాతోఽహం ప్రశాంతోఽహం ప్రకాశః పరమేశ్వరః ఏకధా చింత్యమానోఽహం ద్వైతాద్వైతవిలక్షణః శుద్ధోఽస్మి శుక్ర శ్శాన్తోఽస్మి శాశ్వతోఽస్మి శివోఽస్మ్యహం అహం సత్ప్రద్విభాతోఽస్మి స్వమహిమ్ని సదాస్థితః, సచ్చిదానందమాత్రోఽం స్వ ప్రకాశోస్మి చిద్ఘనః [50]

మానావమానహీనోఽస్మి నిర్గుణోఽస్మి శివోఽస్మ్యహమ్ ద్వైతాద్వైతవిహీనోఽస్మి ద్వంద్వహీనోఽస్మి సోఽస్మ్యహమ్ భావాభావవిహీనోఽస్మి భాషాహీనోఽస్మి భాస్మ్యహమ్, శూన్యాశూన్యవిహీనోఽస్మి శోభనాశోభనోఽస్మ్యహమ్, సదస ద్భేదహీనోఽస్మి సంకల్పరహితో ఽస్మ్యహమ్, నానాత్మ భేదహీనోఽస్మి హ్యఖండానందవిగ్రహః, బంధమోక్షవిహీనోఽస్మి శుద్ధం బ్రహ్మాస్మి సోఽస్మ్యహమ్ చిత్తాది సర్వహీనోస్మి పరమోఽస్మి పరాత్పరః సదా విచార రూపోఽస్మి నిర్విచారోఽస్మి సోఽస్మ్యహమ్ [60]

ధ్యాతృ ధ్యానవిహీనోఽస్మి ధ్యేయహీనోఽస్మి సోఽస్మ్యహమ్ లక్ష్యాలక్ష్యవిహీనోఽస్మి లయహీనరసోఽస్మ్యహమ్ మాతృమానవిహీనోఽస్మి సర్వకర్మ కృద వ్యహమ్ ముదితా ముదితాఖ్యోఽస్మి సర్వమౌనఫలోఽస్మ్యహమ్ షడ్వికారవిహీనోఽస్మి షడ్కోశ రహితో ఽస్మ్యహం దేశకాలవిముక్తోఽస్మి దిగంబరసుఖోఽస్మ్యహం అఖండాకాశరూపోఽస్మి హ్యఖండాకారరూపధృత్, ప్రపంచముక్తచిత్తోస్మి ప్రపంచరహితోఽస్మ్యహం సర్వప్రకాశ రూపోఽస్మి చిన్మాత్రజ్యోతి రస్మ్యహం [౭౦]

కాలత్రయ విముక్తోఽస్మి కామాదిరహితోఽస్మ్యహం, ముక్తిహీనోఽస్మి ముక్తోఽస్మి మోక్షహీనోఽస్మ్యహం సదా గంతవ్యదేశహీనోఽస్మి గమనాది వివర్జితః సర్వదా సమరూపో ఽస్మి శాంతోఽస్మి పురుషోత్తమః చిదక్షరోఽహం సత్యోఽహం వాసుదేవోఽజరోఽమరః అహమేకాక్షరం బ్రహ్మ వాసుదేవాఖ్యమద్వయం పరబ్రహ్మస్వరూపోఽహం పరమానంద మస్మ్యహం, కేవలం జ్ఞానరూపోఽహం కేవలం పరమోఽస్మ్యహం కేవలం శాంతరూపోఽహం కేవలం చిన్మయోస్మ్యహం కేవలం నిత్యరూపోఽహం కేవలం శాశ్వతోఽస్మ్యహమ్ [౮౦]

కేవలం సత్యరూపోఽహ మహం త్యక్త్వాహమస్మ్యహం కేవలం తుర్యరూపోఽస్మి తుర్యాతీతోఽస్మి కేవలః కేవలాకారరూపోఽస్మి శుద్ధరూపోస్మ్యహం సదా నిర్వికల్పస్వరూపో ఽస్మి నిరీహోఽస్మి నిరామయః అపరిచ్ఛిన్న రూపోఽస్మి హ్యనంతానందరూపవాన్ ఆత్మా రామ స్వరూపోఽస్మి హ్యహమాత్మా సదాశివః ఆదిమధ్యాన్తశూన్యోఽస్మి హ్యాకాశసదృశోఽ స్మ్యహం నిత్యశుద్ధచిదానన్ద సత్తామాత్రోఽహమవ్యయః నిత్యశుద్ధవిశుద్ధైక సచ్చిదానందమ స్మ్యహం భూమానంద స్వరూపోఽహం భాషాహీనోఽస్మ్యహం సదా [౯౦]

సర్వాధిష్ఠానరూపోఽస్మి సర్వదా చిద్ఘనోఽస్మ్యహం చిత్తవృత్తివిహీనోఽహం చిదాత్మైకరసోఽస్మ్యహం అహం బ్రహ్మైవ సర్వం స్యాదహం చైతన్య మేవ హి, అహమేవాహ మేవాస్మి భూమాకారస్వరూపవాన్, అహ మేవ మహానాత్మా హ్యహమేవ పరాత్పరః అహ

మన్యవదాభామి హ్యహమేవ శరీరవాన్, అహం శిష్యవదాభామి హ్యహం లోకత్రయాశ్రయః, అహం కాలత్రయాతీత అహం వేదై రుపాసితః, అహం శాస్త్రేణ నిర్ణీతః అహం చిత్తే వ్యవస్థితః. ఆనంద ఘన ఏవాహ మహం బ్రహ్మాస్మి కేవలమ్ [100]

ఆత్మా నాత్మని తృప్తోఽస్మి హ్యరూపోఽహ్యహ మవ్యయః, ఆకాశాదపి సూక్ష్మోఽహ మాద్యంతాభావవా నహం, సత్తామాత్రస్వరూపోఽహం శుద్ధమోక్షస్వరూపవాన్, సత్యానంద స్వరూపోఽహం జ్ఞానానందఘనోఽస్మ్యహం, నామరూపవిముక్తోఽహ మహ మానందవిగ్రహః, ఆదిచైతన్యమాత్రోఽహ మఖండైకరసోఽస్మ్యహం,సర్వత్ర పూర్ణరూపోఽహం పరామృతరసో ఽస్మ్యహం, ఏకమేవాద్వితీయం సత్ బ్రహ్మైవాహం న సంశయః, అహమేవ పరం బ్రహ్మ హ్యహమేవ గురో ర్గురుః, సర్వజ్ఞాన ప్రకాశోఽస్మి ముఖ్యవిజ్ఞానవిగ్రహః, తుర్యాతుర్య ప్రకాశోఽస్మి తుర్యాతుర్యాదివర్జితః, దృశిస్వరూపం గగనోపమం పరం సకృద్విభాతం త్వజమేకమక్షరం, అలేపకం సర్వగతం యదద్వయం తదేవ చాహం సకలం విముక్తం, అహం బ్రహ్మాస్మి మన్త్రోఽయం జన్మ పాపం వినాశయేత్, అహం బ్రహ్మాస్మి మన్త్రోయం భేదబుద్ధిం వినాశయేత్, అహం బ్రహ్మాస్మి మన్త్రోఽయం కోటిదోషా న్వినాశయేత్, అహం బ్రహ్మాస్మి మన్త్రోఽయం జ్ఞానానందం ప్రయచ్ఛతి, సర్వమంత్రా న్పముత్సృజ్య ఏతన్మంత్రం సమభ్య సేత్, సద్యో మోక్ష మవాప్నోతి నాస్తి సందేహ అణ్వపి. ఇతి సార్థాంతిక స్వానుభూతి వాక్యాన్యేకోన వింశత్యధిక శతమ్ [119] (ఇంతవరకు 396 + 119=515)

10. అథ సార్థాంతిక సమాధి వాక్యాని :- జీవాత్మ పరమాత్మై క్యావస్థా త్రిపుటి రహితా పరమానన్దస్వరూపా శుద్ధచైతన్యాత్మికా సమాధిః, ధ్యాతృధ్యానే విహాయ నివాతస్థితదీపవద్ధ్యేయైకగోచరం చిత్తం సమాధిః, మనః ప్రచారశూన్యం పరమాత్మని లీనం భవతి,ప్రాప్తే జ్ఞానేనవిజ్ఞానే జ్ఞేయే పరమాత్మని హృది సంస్థితే దేహే లబ్ధశాంతిపదం గతే తదా ప్రభా మనో బుద్ధిశూన్యం భవతి,ప్రాణాపానయో రైక్యం కృత్వా ధృతకుంభకో నాసాగ్రదర్శన దృఢ భావనయా ద్వికరాంగులిభి ష్షణ్ముఖీ కరణేన ప్రణవధ్వనిం నిశమ్య మనస్తత్ర లీనం భవతి,

పయః ప్రస్రవానంతరం ధేను స్తనక్షీర మివ సర్వేంద్రియవర్గే పరినష్టే మనోనాశో భవతి, యదా పంచావతిష్ఠంతే జ్ఞానాని మనసా సహ బుద్ధి శ్చ న విచేష్టతి తమాహుః పరమాం గతిం, సంశాంత స్సర్వ సంకల్పా యా శిలావదవస్థితిః జాగ్ర న్నిద్రా వినిర్ముక్తా సా స్వ స్వరూప స్థితిః పరా [10]

మారుతే మధ్యసంచారే మనఃస్థైర్యం ప్రజాయతే, యో మన స్సుస్థిరీభావః సైవావస్థా మనోన్మనీ సరూపోఽసౌ మనోనాశో జీవన్ముక్తస్య విద్యతే, నిద్రాద్యరూపనాశస్తు వర్తతే దేహముక్తికే చిత్తే చైత్యదశాహీనే యాస్థితిః క్షీణచేతసామ్ సోచ్యతే శాంతకలనా జాగ్రత్యేవ సుషుప్తతా నైత జ్జాగ్ర న్నవై స్వప్న స్సంకల్పానామభావనాత్ సుషుప్తభావో నోప్యేతద భావా జ్జడతాస్థితేః సత్యావబోధ ఏవాసౌ వాసనాతృణపావకః ప్రోక్త స్సమాధిశబ్దేన నతు తూష్ణీ మవస్థితిః [20]

నిర్వికారతయా వృత్త్యా బ్రహ్మాకారతయా పునః వృత్తివిస్మరణం సమ్యక్సమాధిరభి ధీయతే దృశ్యసంభవబోధేన రాగద్వేషాదితానవే, రతి ర్బలోదితా యా సా సమాధి రభి ధీయతే అహ మేవ పరం బ్రహ్మ బ్రహ్మాహమితి సంస్థితి సమాధి స్సతు విజ్ఞేయ స్సర్వ వృత్తి నిరోధకః సమాధి స్సంవిదుత్పత్తిః పరజీవైకతాం ప్రతి ధ్యానస్య విస్మృతి స్సమ్య క్సమాధి రభిధీయతే సమాహితా నిత్యతృప్తా యథాభూతార్థదర్శినీ బ్రహ్మన్సమాధిశబ్దేన పరా ప్రజ్ఞోచ్యతే బుధైః [30]

అక్షుబ్ధా నిరహంకార ద్వంద్వేష్వననుపాతినీ బ్రహ్మన్సమాధిశబ్దేన మేరోః స్థిరతరా స్థితిః నిశ్చితా విగతాభీష్టా హేయోపాదేయవర్జితా బ్రహ్మన్సమాధిశబ్దేన పరిపూర్ణ మనోగతిః, సలిలే సైంధవం యద్వ త్సామ్యం భజతి యోగతః తథాత్మ మనసో రైక్యం సమాధిరభి ధీయతే యత్సమత్వం తయో రత్ర జీవాత్మ పరమాత్మనోః సమస్త నష్టసంకల్ప స్సమాధి రభిధీయతే ప్రభాశూన్యం మన శ్శూన్యం బుద్ధిశూన్యం నిరామయం సర్వశూన్యం నిరా భాసం సమాధి రభిధీయతే [40]

బ్రహ్మాకార మనోవృత్తి ప్రవాహోఽహం కృతింవినా, సంప్రజ్ఞాతసమాధిస్స్యా ద్ధ్యానాభ్యాస ప్రయత్నతః, ప్రశాంతవృత్తికం చిత్తం పరమానందదీపకం, అసంప్రజ్ఞాత నామాయం సమాధి ర్యోగినాం ప్రియః స్వానుభూతి రసావేశా ద్దృశ్యశబ్దా వుపేక్ష్యతు, నిర్వి కల్ప సమాధిస్స్యా న్నివాతస్థితదీపవత్, ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యం చిదాత్మకం, అంతర్వ్యావృత్తి రూపోఽసౌ సమాధి ర్మునిభావితః, ఊర్ధ్వపూర్ణ మధఃపూర్ణం మధ్యపూర్ణం శివాత్మకం, సాక్షా ద్విధి ముఖో హ్యేష సమాధిః పారమార్థికః. ఇతి సార్ధాం తిక సమాధి వాక్యాని పంచాశత్ [50] (ఇంతవరకు 515 + 50 = 565)

11. అథ సార్ధాంతికాష్ట విధ స్వరూపవాక్యేషు నానాలింగ స్వరూప వాక్యాని :-

శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో యద్వాచో హ వాచం స ఉ ప్రాణస్య ప్రాణః యో వై భూమా తత్సుఖం, యో వై భూమా తదమృతం నేతి నేతి, నహ్యే తస్మా దితి నే త్యన్యత్పరమ స్త్యథ నామధేయం, సత్యస్య సత్యమితి ప్రాణావై సత్యం తేషా మేవ సత్యం, రాతి ర్దాతుః పరాయణం, సపర్యగాచ్ఛుక్ర మకాయమ వ్రణ మస్నా విరగ్ం శుద్ధ మపాప విద్ధం, ప్రభవోహి పరంబ్రహ్మ ప్రణవశ్చ పరః స్మృతః, నవిరోధో నచోత్పత్తి ర్న బద్ధో న చ సాధకః, న ముముక్షు ర్నవై ముక్త ఇత్యేషా పర మార్థతా, అఖండైకరసం శాస్త్రమఖండైక రసాత్రయీ [10]

అఖండైకరసో దేహ అఖండైక రసం మనః, అఖండైకరసం సూత్రం అఖండైక రసం విరాట్, అఖండైక రసా విద్యా అఖండైకరసోఽవ్యయః, అఖండైకరసం గోవ్య మఖండైకరసశ్శశీ, అఖండైక రసం క్షేత్రం అఖండైక రసా క్షమా అఖండైకరసా స్తారాః అఖండైకరసో రవిః, అఖండైకరసో జ్ఞాతా అఖండైకరసా స్థితిః, అఖండైకరసా మాతా అఖండైకరసః పితా అఖండైకరసో రాజా అఖండైకరసం పురం, అఖండైక రసం తారమ ఖండైక రసో జపః [20]

సర్వవర్జిత చిన్మాత్రం త్వత్తామత్తాచ చిన్మయమ్, ఆదిరంతం చ చిన్మాత్రం గురుశిష్యాది చిన్మయమ్, దృగ్దృశ్యం యది చిన్మాత్ర మస్తిచేచ్చిన్మయం సదా, సర్వాశ్చర్యం చ చిన్మాత్రం దేహశ్చిన్మాత్ర మేవహి, అహం త్వం చైవ చిన్మాత్రం మూర్తామూర్తాది చిన్మయం, పుణ్యం పాపం చ చిన్మాత్రం జీవశ్చిన్మాత్ర విగ్రహః, దేహత్రయ విహీనత్వా త్కాలత్రయ వివర్జనాత్, జీవత్రయగుణాభావా త్తాపత్రయవివర్జనాత్, లోకత్రయ విహీనత్వా త్సర్వ మాత్మేతి శాసనాత్, చిన్తాభావా చ్చింతనీయం దేహాభావా జ్జరా న చ (౩0) నాదాభావ ద్గతి ర్నాస్తి హస్తాభావాత్ క్రియా చ న, మృత్యు ర్నాస్తి జన్మభావా ద్బుద్ధ్యభావా త్సుఖాదికం. ఇతి సార్థాంతిక నానా లింగస్వరూప వాక్యాని త్రయస్త్రింశత్ [౩౩] (ఇంత వరకు ౩65 + ౩౩ = ౩98).

12. అథ సార్థాంతిక పుల్లింగ స్వరూపవాక్యాని:-

స ఏషోఽకలోఽమృతః, నాంతః ప్రజ్ఞం న బహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం ప్రజ్ఞానఘనం న ప్రజ్ఞం నా ప్రజ్ఞ మదృశ్య మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్యమైకాత్మ్య ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివ మద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః, అమాత్ర శ్చతుర్థోఽవ్యవహార్యః ప్రపంచోపశమ శ్శివోఽద్వైతః, యత్రనాన్య త్పశ్యతి నాన్యత్ శృణోతి నాన్య ద్విజానాతి స భూమా, స ఏష నేతి నేత్యాత్మా, అగృహ్యో నహి గృహ్యతేఽశీర్యోఽవశీర్యతేఽసంగో నహి సజ్జతేఽశితో నవ్యథతే న హృష్యతి, రసఘనఏవైవం వా అరేఽయమాత్మానంతరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ, తస్మాన్మనోవిలీనే మనసి గతే సంకల్పే వికల్పే దగ్ధే పుణ్యపాపే సదాశివః ఓం శక్త్యాత్మక స్సర్వత్రావస్థితః స్వయం జ్యోతి శ్శుద్ధో నిత్యో నిరంజన శ్శాంతతమః ప్రకాశయతి, ఏష శుద్ధః పూతశ్శూన్య శ్శాంతో ప్రాణోఽనీ శాత్మానంతోఽ క్షయ్యః స్థిర శ్శాశ్వతోఽజః స్వతంత్రః స్వే మహిమ్ని తిష్ఠతి, చక్షుషో ద్రష్టా శ్రోత్రస్య ద్రష్టా మానసో ద్రష్టా వాచో ద్రష్టా బుద్ధే ర్ద్రష్టా ప్రాణస్య ద్రష్టా

తమసో ద్రష్టా సర్వస్య ద్రష్టా తత స్సర్వస్మా దన్యో విలక్షణః సద్ఘనో౽యం చిద్ఘన ఆనంద ఘన ఎవైక రసో౽వ్యవహార్యః [10]

సన్మాత్రో నిత్యశ్శుద్ధో బుద్ధ స్సత్యో ముక్తో నిరంజనః, విభు రద్వయానందః పరః ప్రత్యగేకరసః అదృష్టో వ్యవహార్యో వ్యల్పోనాల్పః సాక్ష్యవిశేషః సర్వజ్ఞో౽నంతో౽భిన్నో౽ద్వయో విదితా విదితా త్పరః అద్వైతపరమానందో విభు ర్నిత్యో నిష్కళంకో నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాత శ్శుద్ధో దేవ ఏకో నారాయణో నద్వితీయో౽స్తి కశ్చిత్ అచక్షు ర్విశ్వ తశ్చక్షు రకర్ణో విశ్వతః కర్ణ అపాదో విశ్వతః పాద అపాణి ర్విశ్వతః పాణి రహమశిరా విశ్వతశ్శిరా విద్యామాత్రైకసంశ్రయో విద్యారూపః దివ్యో హ్యమూర్తః పురుష స్సబాహ్యాభ్యంతరో హ్యజః అప్రాణో హ్యమనా శ్శుభ్రో హ్యక్షరాత్పరతః పరః, అద్వైత స్సర్వభావానాం దేవస్తుర్యో విభుః స్మృతః అపూర్వో౽నంతరో౽బాహ్యో న పరః ప్రణవో౽వ్యయః అమాత్రో౽నంతమాత్ర శ్చ ద్వైతస్యోపశమ శ్శివః కర్మాధ్యక్ష స్సర్వ భూతా వాస స్సాక్షీచేతా కేవలో నిర్గుణ శ్చ [20]

సర్వసంకల్పరహిత స్సర్వనాదమయ శ్శివః స్సర్వవర్జిత చిన్మాత్ర స్సర్వానంద మయః పరః సర్వానుభవ నిర్ముక్త స్సర్వధ్యాన వివర్జితః ఆత్మానాత్మవివేకాది భేదాభేద వివర్జితః మహావాక్యార్థతో దూరో బ్రహ్మాస్మీ త్యతిదూరతః తచ్ఛబ్దవర్జ్య స్త్వంశబ్దహీనో వాక్యార్థవర్జితః క్షరాక్షర విహీనో యో నాదాంతర్జ్యోతిరేవ సః అఖండైక రసో వాహ మానందో౽స్మీతి వర్జితః దృశ్యదర్శన నిర్ముక్తః కేవలామలరూపవాన్ నిత్యోదితో నిరాభాసో ద్రష్టా సాక్షీ చిదాత్మకః స ఏవ విదితాదన్య స్తథైవావిదితాదపి ఇతి సార్థాంతికపుల్లింగస్వరూపవాక్యాని ద్వాత్రింశత్ [32] (ఇంతవరకు ౫౯౮+౩౨=630)

13 అథ సార్థాంతిక స్త్రీలింగస్వరూపవాక్యాని :-

అలౌకిక పరమానందలక్షణాఖండామితతేజోరాశిః భావాభావకలా వినిర్ముక్తా చిద్విద్యా ద్వితీయ బ్రహ్మ సంవిత్తిః, సచ్చిదానందలహరీ మహాత్రిపురసుందరీ బహిరంతరమనుప్రవిశ్య స్వయ

మేకై వ భాతి, సర్వ సంకల్పరహితా సర్వసంజ్ఞా వివర్జితా, సైషా చిదవినాశాత్మా స్వాత్మే త్యాది కృతాభిధా, ఆకాశశతభాగాద్భాచ్ఛేషు నిష్కలరూపిణీ, నాస్తమేతి నచోదేతి నోత్తిష్ఠతి నతిష్ఠతి, నచయాతి నచాయాతి నచనేహ నచేహచిత్, సైషా చిదమలాకారా నిర్వికల్పా నిరాస్పదా, మహాచిదేకైవేహాస్తి మహాసత్తేతి యోచ్యతే, నిష్కలంకా సమా శుద్ధా నిరహం కార రూపిణీ, సకృద్విభాతా విమలా నిత్యోదయవతీ సమా, సా బ్రహ్మ పరమాత్మేతి నామభిః పరిగీయతే. ఇతి సార్ధాంతిక స్త్రీలింగ స్వరూపవాక్యాని ద్వాదశ [12]
(ఇంతవరకు 630 + 12 = 642).

14. అథ సార్ధాంతిక నపుంసకలింగస్వరూప వాక్యానిః-

అన్యదేవ తద్విదితాదథో అవిదితాదధి, యత్తదద్రేశ్యమగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుః శ్రోత్రం తదపాణి పాదం, సదేవ సోమ్యేదమగ్ర ఆసీ దేకమేవాద్వితీయం, అస్థూల మనణ్వ హ్రస్వ మదీర్ఘ మలోహిత మస్నేహ మచ్ఛాయ మతమోఽవాయ్వనాకాశ మసంగ మరస మగంధ మచక్షుష్క మశ్రోత్ర మవాఙ్మనో తేజస్క మప్రాణ మముఖ మమాత్ర మనంతర మబాహ్యం నిత్యం శుద్ధం బుద్ధం ముక్తం సత్యం సూక్ష్మం పరిపూర్ణ మద్వయం సదానంద చిన్మాత్రం పురతస్సువిభాతం, అవిభాత మద్వైత మచింత్య మలింగం స్వప్రకాశ మానంద ఘనం, ఏతద్ధ్యశబ్ద మస్పర్శ మరూప మరస మగంధ మవక్తవ్య మదాతవ్య మగంతవ్య మవిసర్జయితవ్య మనానంద యితవ్య మమన్తవ్య మబోద్ధవ్య మనహంకర్తయితవ్య మచేతయి తవ్య మప్రాణయితవ్య మనపానయితవ్య మవ్యానయితవ్య మనుదానయితవ్య మసమానయి తవ్య మనింద్రియ మవిషయ మకరణ మలక్షణ మసంగ మగుణ మవిక్రియ మవ్యపదేశ్య మసత్వ మరజస్క మతమస్కమమాయ మభయ మప్యుపనిషదమేవ సువిభాతం సకృద్విభాతం పురతోఽస్మా త్సర్వస్మాత్సువిభాత మద్వయ మనిర్వచనీయ జ్యోతి స్సర్వవ్యాపకం నిరతి శయానంద లక్షణం పరమాకాశం, తద్బ్రహ్మ తావత్రయాతీతం షట్కోశవినిర్ముక్తం షడూర్మి వర్జితం పంచకోశాతీతం షడ్భావవికారశూన్య మేవమాది సర్వవిలక్షణం, నిర్గుణం, నిరుపప్లవం

జ్యోతిరాభ్యంతరం సర్వమాయాతీతం ప్రత్యేకరస మద్వితీయం తజ్జ్యోతిరేక మద్వితీయం సర్వకల్పనాతీతం ధ్రువ మక్షర మేకం సదా చకాస్తి సచ్చిదానందం [19]

యత్తత్సత్యం విజ్ఞాన మానందం నిష్క్రియం నిరంజనం సర్వగతం సుసూక్ష్మం సర్వతోముఖ మనిర్దేశ్య మమృతం నిష్కళం, ఏక మద్వైతం నిష్కళం నిష్క్రియం శాంతం నిరతిశయ మనావయ మద్వైతం చతుర్థం బ్రహ్మవిష్ణురుద్రాతీత మేకమాకాశ్యం అద్వయ మనాద్యంత మశేషవేదవేదాంతవేద్య మనిర్దేశ్య మనిరుక్త మప్రవ్యవ హూశాస్య మద్వైతం చతుర్థం సర్వాధార మనాధార మనిరీక్ష్యం అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథా రసం నిత్య మగంధవచ్చ యత్ పరం విజ్ఞానాద్యద్వరిష్ఠం ప్రజానాం యదర్చ్చిమద్యదణుభ్యోఽణు య చ్చ, బృహచ్చ తద్దివ్య మంచిత్యరూపం సూక్ష్మాచ్చ తత్సూక్ష్మతరం విభాతి ఏతజ్జ్ఞేయం నిత్యమేవాత్మ సంస్థం నాతఃపరం వేదితవ్యం హి కించిత్ అఘోష మవ్యంజన మస్వరం చ యత్తాలు కంఠోష్ఠ మనాసికంచ యత్ అరేఖజాత మూర్ధయోష్మ వర్జితం యదక్షరం నక్షరతే కథంచిత్ అగోచరం మనోవాచామపథూతాది సంప్లవం [20]

సత్తామాత్రప్రకాశైక ప్రకాశం భావనాతిగం, అహేయ మనుపాదేయ మసామాన్య విశేషణం ధ్రువం స్తిమితగంభీరం నతేజో నతమస్తతం నిష్కలం నిర్మలం శాంతం సర్వాతీతం నిరామయం న శూన్యం నాపిచాకారి నదృశ్యం నాపి దర్శనం చిన్మాత్రం చైత్యరహిత మనంత మజరం శివం, చైత్యానుపాతరహితం సామాన్యేన చ సర్వగం అనామయ మనాభాస మనామిక మకారణం, మనోవాచోభి రగ్రాహ్యం పూర్ణాత్పూర్ణం సుఖా త్సుఖం ద్రష్టృ దర్శన దృశ్యాది వర్జితం తదిదం పదం [20]

శుద్ధం సూక్ష్మం నిరాకారం నిర్వికారం నిరంజనం, అప్రమాణ మనిర్దేశ్య మప్రమేయ మతీంద్రియం నిర్లేపకం నిరాపాయం కూటస్థ మచలం ధ్రువం సద్ఘనం చిద్ఘనం నిత్యమానంద ఘన మద్వయం ప్రత్యగేకరసం పూర్ణ మనంతం విశ్వతోముఖం అహేయ మను

పాదేయ మనాదేయ మనాశ్రయం, శుద్ధం బుద్ధం సదాముక్త మనామక మరూపకం, సంకల్ప సంక్షయవశాద్గళితేతు చిత్తే సంసారమోహ మిహికాగళితా భవంతి, స్వచ్ఛం విభాతి శరదీవ ఖమాగతాయాం చిన్మాత్ర మేకమజమాద్య మనంత మంతః ఇతి సార్ధాంతిక నపుంసకలింగ స్వరూపవాక్యాని చత్వారింశత్ [40] (ఇంతవరకు 642 + 40 = 682).

15. అథ సార్ధాంతికాత్మ స్వరూపవాక్యాని :-

ఆకాశో హ వై నామ నామ రూపయో ర్నిర్వహితా తే యదంతరా తత్ బ్రహ్మ తదమృతం స ఆత్మా, ఇదం సర్వం య దయ మాత్మా, చిదేకరసో హ్యయ మాత్మా, అతో హ్యయ మాత్మా, అనుజ్ఞాతా హ్యయ మాత్మా, అనుజ్ఞైకరసో హ్యయ మాత్మా, అవికల్పో హ్యయమాత్మా, దేహాదేః పర తరత్వాత్ బ్రహ్మైవ పరమాత్మా, అఖండైకరసో హ్యయ మాత్మా, నిర్గుణ స్సాక్షిభూతో నిష్క్రియో నిరవయవో౽యమాత్మా [10]

విరజః పర ఆకాశా దజ ఆత్మా మహాన్ ధ్రువః, ఏకో దేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా, నిశ్శబ్దం పరమం బ్రహ్మ పరమాత్మా సమీర్యతే, సకలే నిష్కలే భావే సర్వత్రాత్మా వ్యవస్థితః, సర్వదా సర్వకృ త్సర్వః పరమాత్మే త్యుదాహృతః, అనాద్యంతావభాసాత్మా పరమాత్మేహ విద్యతే, నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోష వర్జితః, తత్పరం పరమాత్మాచ శ్రీరామః పురుషోత్తమః, సర్వకారణకార్యాత్మా కార్యకారణ వర్జితః, సర్వాతీతః స్వభావాత్మా నాదాంత ర్జ్యోతి రేవ సః [20]

నిర్వికల్ప స్వరూపాత్మా సవికల్ప వివర్జితః, సదా సమాధిశూన్యాత్మా ఆది మధ్యాంత వర్జితః, ప్రజ్ఞానవాక్యహీనాత్మా అహం బ్రహ్మాస్మి వర్జితః, తత్త్వమస్యాదిహీనాత్మా అయ మాత్మేత్యభావకః, ఓంకారవాచ్యహీనాత్మా సర్వవాచ్యవివర్జితః, సర్వత్ర పూర్ణ రూపాత్మా సర్వత్రాత్మావశేషకః, శుద్ధచైతన్యరూపాత్మా సర్వసిద్ధి వివర్జితః, ఆనందాత్మా ప్రియో హ్యాత్మా మోక్షాత్మా బంధవర్జితః, శూన్యాత్మా సూక్ష్మరూపాత్మా విశ్వాత్మా విశ్వ హీనకః, సత్తామాత్ర స్వరూపాత్మా నాన్యత్కించి జ్జగ ద్భయం [30]

అపరిచ్ఛిన్నరూపాత్మా అణుస్థూలాదివర్జితః, నామరూపవిహీనాత్మా పరసంవిత్సుఖాత్మకః, సాక్ష్యసాక్షివిహీనాత్మా కించి త్కించి న్నకించన, ముక్తాముక్త స్వరూపాత్మా ముక్తాముక్త వివర్జితః, ద్వైతాద్వైతస్వరూపాత్మా ద్వైతాద్వైతాది వర్జితః, నిష్కలాత్మా నిర్మలాత్మ బుద్ధాత్మా పురుషాత్మకః, ఆత్మేతిశబ్దహీనోఽయ మాత్మశబ్దార్థవర్జితః, సచ్చిదానందహీనోయ ఏషైవాత్మా సనాతనః, యస్య కించి ద్బహిర్నాస్తి కించి దంతః కియచ్చన, యస్య లింగం ప్రపంచం వా బ్రహ్మైవాత్మా నసంశయః. ఇతి సార్థాంతికాత్మస్వరూపవాక్యాని చత్వారింశత్ [40] (ఇంతవరకు 682 + 40 = 722)

16. అథ సార్థాంతిక సర్వవాక్యాని :-

ఓంకార ఏవేదం సర్వం, స ఏవాధస్తా త్స ఉపరిష్టా త్స పశ్చా త్స పూర్వస్తా ద్దక్షిణతః స ఉత్తరతః స ఏ వేదం సర్వం, అహమేవాధస్తా దహ ముపరిష్టా దహం పశ్చా దహం పురస్తా దహం దక్షిణతః అహ ముత్తరత అహమేవేదం సర్వం ఆత్మైవాధస్తాదాత్మోపరిష్టా దాత్మా పశ్చాదాత్మా పురస్తా దాత్మా దక్షిణత ఆత్మోత్తరత ఆత్మైవేదం సర్వః ఆత్మైవేద మమృతమిదం బ్రహ్మేదం సర్వం, ఏతద్బ్రహ్మైతత్సర్వం నారాయణ ఏ వేదం సర్వం, సచ్చిదానందరూపమిదం సర్వం సత్తామాత్రం హిదం సర్వం, సత్ స్వరూపమే వేదం సర్వం యద్భూతం యచ్చ భవ్యం సనాతనం, స్వయం బ్రహ్మ స్వయం విష్ణుః స్వయ మింద్రః స్వయం శివః, స్వయం విశ్వమిదం సర్వం స్వస్మా దన్య న్న కించన.

మరుభూమౌ జలం సర్వం మరుభూమాత్ర మేవ తత్, జగత్త్రయ మిదం సర్వం చిన్మాత్రం స్వవిచారతః, భావవర్జిత చిన్మాత్రం సర్వం చిన్మాత్ర మేవ హి, యత్కించి ద్యన్నకించిచ్చ సత్వం చిన్మాత్ర మేవహి, అఖండైకరసం సర్వం యద్య చ్చిన్మాత్ర మేవ హి, భూతం భవ్యం భవిష్య చ్చ సర్వం చిన్మాత్ర మేవ హి, జ్ఞాతా చిన్మాత్రరూపశ్చ సర్వం చిన్మాత్ర మేవహి, యచ్చ యావచ్చ దూరస్థం సర్వం చిన్మాత్ర మేవహి, చిన్మాత్రా న్నాస్తి లక్ష్యం చ సర్వం చిన్మాత్ర మేవ హి, ఆత్మనోఽన్యగతి ర్నాస్తి సర్వమాత్మ మయం జగత్,

ఆత్మనోఽన్యత్తు యన్నాస్తి సర్వమాత్మమయం జగత్, సర్వమాత్మైవ శుద్ధాత్మా సర్వం చిన్మాత్ర మద్వయం సర్వంచ ఖల్విదం బ్రహ్మ నిత్యం చిద్ఘన మక్షరం సమస్తం ఖల్విదం బ్రహ్మ సర్వమాత్మేద మాతతం నత్వం నాహం చ నాన్యద్వా సర్వం బ్రహ్మైవ కేవలం, నకిదస్తి న యత్రాహం న తదస్తి నతన్మయం కిమన్యమభివాంఛామి సర్వం సచ్చిన్మయం తతం [30]

భ్రాంతి రభ్రాంతి ర్నాస్త్యేవ సర్వం బ్రహ్మైవ కేవలం, నదేహో న చ కర్మాణి సర్వం బ్రహ్మైవ కేవలం, లక్షణాత్రయ విజ్ఞానం సర్వం బ్రహ్మైవ కేవలం జగన్నామ్నా చిదాభాతి సర్వం బ్రహ్మైవ కేవలం బ్రహ్మమాత్ర మిదం సర్వం బ్రహ్మమాత్ర మస న్న హి, బ్రహ్మమాత్రం వ్రతం సర్వం బ్రహ్మమాత్రం రసం సుఖం, బ్రహ్మమాత్రం శ్రుతం సర్వం స్వయం బ్రహ్మైవ కేవలం బ్రహ్మైవ సర్వం చిన్మాత్రం బ్రహ్మమాత్రం జగ త్త్రియం, సర్వం ప్రశాంత మజమేక మనాదిమధ్య మాభాస్వరం స్వదనమాత్ర మచైత్య చిహ్నం సర్వం ప్రశాంతమితి శబ్దమయీ చ దృష్టిర్భోధార్థమేవహి ముధైవ అదోమి కీదం ఇతి సార్థాంతిక సర్వవాక్యాని చత్వారింశత్ [40] (ఇంతవరకు 722+40=762)

17. అథ సార్థాంతిక బ్రహ్మవాక్యాని :-

సర్వం హ్యేతద్బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ తదేతద్బ్రహ్మ పూర్వ మనవరమనంతర మబాహ్య మయ మాత్మా బ్రహ్మ సర్వానుభూః, విజ్ఞాన మానందం బ్రహ్మ, అజరో ఽమరో ఽమృతోఽభయో బ్రహ్మాభయం సర్వభూతస్థ మేకం నారాయణం కారణపురుషమకారణం పరం బ్రహ్మోమ్, స్వయం ప్రకాశః స్వయం బ్రహ్మ తదేతదద్వయం స్వయంప్రకాశ మహానందమాత్మైవై తదభయ మమృత మేత ద్బ్రహ్మ సదేవ పురస్తా త్సిద్ధం బ్రహ్మ, ఆకాశవ త్సూక్ష్మం కేవలసత్తా మాత్రస్వభావం పరం బ్రహ్మ అద్వితీయ మఖిలోపాధివినిర్ముక్తం తత్సకలశక్త్యుప బృంహిత మనాద్యంతం

నిత్యం శివం శాంతం నిర్గుణమిత్యాది వాచ్య మనిర్వాచ్యం చైతన్యం బ్రహ్మ, ఏక మేవా ద్వితీయం బ్రహ్మ సర్వదాఽనవచ్ఛిన్నం పరం బ్రహ్మ సచ్చిదానందతేజః కూటస్థరూపం తారకం బ్రహ్మ తన్నిత్యముక్త మవిక్రియం సత్యజ్ఞానానందానంద పరిపూర్ణం సనాతన మేకమేవా ద్వితీయం బ్రహ్మ అఖండార్థం పరం నిరంజనం పరంబ్రహ్మ తత్త్వం పదలక్ష్యం ప్రత్యగ భిన్నం బ్రహ్మ అఖండార్థం పరం బ్రహ్మ [20]

సర్వకాలాబాధితం బ్రహ్మ సగుణ నిర్గుణ స్వరూపకం బ్రహ్మ ఆదిమధ్యాంత శూన్యం బ్రహ్మ మాయాతీతం గుణాతీతం బ్రహ్మ, అనంతమప్రమేయాఖండ పరిపూర్ణం బ్రహ్మ, అద్వితీయ పరమానంద నిత్య శుద్ధ బుద్ధ ముక్త సత్యస్వరూప వ్యాపకా భిన్నా పరిచ్ఛిన్నం బ్రహ్మ సచ్చిదానంద స్వప్రకాశం బ్రహ్మ మనోవాచామగోచరం బ్రహ్మ, అఖిలప్రమాణాగోచరం బ్రహ్మ దేశతః కాలతో వస్తుతః పరిచ్ఛేదరహితం బ్రహ్మ [30]

తురీయం నిరాకారమేకం బ్రహ్మ అద్వైత మనిర్వాచ్యం బ్రహ్మ, శివం ప్రశాంత మమృతం పరం బ్రహ్మ యదేక మక్షరం నిష్క్రియం శివం సన్మాత్రం పరం బ్రహ్మ అసావాదిత్యో బ్రహ్మ ఓమిత్యేతదక్షరం పరం బ్రహ్మ బ్రహ్మైవేద మమృతం పురస్తా ద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ దక్షిణత శ్చోత్తరేణ, అధశ్చోర్ధ్వం చ ప్రసృతం బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠం తదేవ నిష్కలం బ్రహ్మ నిర్వికల్పం నిరంజనం చైతన్య మేవం బ్రహ్మతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మ రూపకం[40]

ఏతద్భావవినిర్ముక్తం తద్బ్రహ్మ బ్రహ్మతత్పరం చిన్మాత్రా త్పరమం బ్రహ్మ చిన్మాత్రా న్నాస్తి కోపి హి, అఖండైకరసం బ్రహ్మ చిన్మాత్రాన్న హి విద్యతే సదోదితం పరంబ్రహ్మ జ్యోతిషాముదయో యతః యస్మిన్ సంలీయతే శబ్ద స్తత్పరం బ్రహ్మ గీయతే, సర్వశక్తిపరం బ్రహ్మ నిత్యమాపూర్ణ మద్వయం సత్తా సర్వపదార్థానాం గమ్యం బ్రహ్మ భిదం పరం పరంబ్రహ్మ పరంతత్వం సచ్చిదానందలక్షణం, అక్షరం పరమం బ్రహ్మ నిర్విశేషం నిరంజనం [50]

బ్రహ్మైవైక మనాద్యంత మబ్ధివత్ప్రవిజృంభతే నకించి ద్భావనాకారం యత్త ద్బ్రహ్మ పరం విదుః ఏకమేవాద్వయం బ్రహ్మ నేహ నానాసి కించన బ్రహ్మైవ విద్యతే సాక్షాద్వస్తుతోఽవస్తుతోఽపి చ తద్విద్యా విషయం బ్రహ్మ సత్యజ్ఞాన సుఖాద్వయం శాంతం చ తదతీతం చ వరం బ్రహ్మ తదుచ్యతే అనుభూతి వరం తస్మాత్సారం బ్రహ్మేతి కథ్యతే, యదిదం బ్రహ్మపుచ్ఛాఖ్య సత్యజ్ఞానాద్వయాత్మకం సద్రూపం పరమం బ్రహ్మ త్రిపరిచ్ఛేద వర్జితం తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనం [60]

సర్వాధిష్ఠాన మద్వంద్వం పరం బ్రహ్మ సనాతనం ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్య ప్రజ్ఞానలక్షణం అస్తీత్యుక్తే జగత్సర్వం సద్రూపం బ్రహ్మ తద్భవేత్ భాతీత్యుక్తే జగ త్సర్వం భాసం బ్రహ్మైవ కేవలం, బ్రహ్మమాత్ర చిదాకాశం సచ్చిదానంద మద్వయమ్ బ్రహ్మణోఽన్య త్పరంనాస్తి బ్రహ్మణోఽన్య జ్జగన్న చ బ్రహ్మణోఽన్య దహం నాస్తి బ్రహ్మణోఽన్య త్ఫలంనహి బ్రహ్మణోఽన్యత్ తృణం నాస్తి బ్రహ్మణోఽన్య త్పదం నహి, బ్రహ్మణోఽన్యో గురుర్నాస్తి బ్రహ్మణోఽన్యదసద్వపుః విద్యానందమయం బ్రహ్మ కేవలం సర్వదా స్వయం బీజ మాయా వినిర్ముక్తం పరం బ్రహ్మేతి కీర్త్యతే మద్రూప మద్వయం బ్రహ్మ ఆదిమధ్యాన్తవర్జితం సర్వత్రావస్థితం శాంతం చి ద్బ్రహ్మేత్యభిధీయతే సిద్ధాన్తోఽధ్యాత్మ శాస్త్రాణాం సర్వాపహ్నవ ఏవహి నావిద్యాస్తీహ నో మాయా శాంతం బ్రహ్మేదమక్లమం స్వాత్మ న్యారోపితాశేషా భాసవస్తు నిరాసతః స్వయమేవ పరం బ్రహ్మ పూర్ణమద్వయ మక్రియం రామ ఏవ పరం బ్రహ్మ రామ ఏవ పరంతపః రామ ఏవ పరంతత్త్వం శ్రీరామో బ్రహ్మతారకం చిద్రూపమాత్రం బ్రహ్మైవ సచ్చిదానంద మద్వయం ఋతం సత్యం పరం బ్రహ్మ సర్వసంసారభేషజం [70]

బ్రహ్మచి ద్బ్రహ్మభవనం బ్రహ్మభూతపరంపరా బ్రహ్మాహం బ్రహ్మచిచ్ఛత్రు ర్బ్రహ్మ చిన్మాత్రబాంధవాః, బ్రహ్మరూపతయా బ్రహ్మ కేవలం ప్రతిభాసతే జగద్రూపం తథాప్యేతత్ బ్రహ్మైవ ప్రతిభాసతే విద్యావిద్యా విభేదేన భావాభావాదిభేదతః గురుశిష్యాది

భేదేన బ్రహ్మైవ ప్రతిభాసతే, ఇదం బ్రహ్మ పరం బ్రహ్మ సత్యం బ్రహ్మ ప్రభుర్హి సః కాలో బ్రహ్మ కలా బ్రహ్మ సుఖం బ్రహ్మ స్వయం ప్రభం ఏకం బ్రహ్మ ద్వయం బ్రహ్మ మోహో బ్రహ్మ శమాదికం దోషో బ్రహ్మ గుణో బ్రహ్మ దమశ్శాంతం విభుః ప్రభుః, లోకో బ్రహ్మ గురుర్బ్రహ్మ శిష్యో బ్రహ్మ సదాశివః పూర్ణం బ్రహ్మ పరం బ్రహ్మ శుద్ధ బ్రహ్మ శుభాశుభం జీవ ఏవ సదా బ్రహ్మ స్వయం బ్రహ్మ సనాతనం ఇతి సార్ధాంతిక బ్రహ్మస్వరూపవాక్యాని త్రినవతిః [93] (ఇంతవరకు 762 + 93 = 855)

18. అథ సార్ధాంతికావశిష్ట వాక్యాని:-

సర్వవిశేషం నేతినేతీతి విహాయ యదవశిష్యతే తదద్వయం బ్రహ్మ జీవభావ జగద్భావ బాధే ప్రత్యగభిన్నం బ్రహ్మైవావ శిష్యతే పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణ మేవావశిష్యతే కార్యోపాధి రయం జీవః కారణోపాధి రీశ్వరః కార్యకారణ తాం హిత్వా పూర్ణబోధోఽవశిష్యతే, తతః స్తిమితగంభీరం న తేజో నతమస్తతం, అనాఖ్య మనభివ్యక్తం సత్కించి దవశిష్యతే సంకల్పమనసి భిన్నే నకదాచన కేనచిత్ సంకల్పజాతే గళితే స్వరూప మవశిష్యతే [10]

మహాప్రళయసంవర్తా హ్యసత్తాం సముపాగతే, అశేషదృశ్యే సర్గాదౌ శాంతమేవావశిష్యతే భేదోల్లాసవిలాసేషు స్వాత్మ కర్తృతయా నయా స్వసంకల్పే క్షయం యాతే సమతైవా వశిష్యతే, సమతా సర్వభావేషు యాసౌ సత్యపరాస్థితిః పరమామృతనామ్నీసా సమతైవావశిష్యతే, కాలత్రయ ముపేక్షిత్ర్యా హీనాయా శ్చైత్యబంధనైః చిత్త శ్చైత్య ముపేక్షిత్ర్యాః సమతైవావశిష్యతే, సా హి వాచామగమ్యత్వా దసత్తామివ శాశ్వతీం నైరాత్మ్య సిద్ధాంత దశా ముపయాతే వశిష్యతే యావద్యావన్మునిశ్రేష్ఠ స్వయం సంత్యజ్యతేఽఖిలమ్, తావత్తావ త్పరోలోకః పరమాత్మైవశిష్యతే అభ్యాసేన పరిస్పందే ప్రాణానాం క్షయమాగతే, మనః ప్రశమమాయాతి నిర్వాణ మవశిష్యతే జ్ఞేయవస్తుపరిత్యాగే విలయం యాతి మానసం మానసే విలయం యాతే కైవల్యమవశిష్యతే యతో వాచో నివర్తంతే వికల్పకలనాన్వితాః వికల్పస్య క్షయాజ్జంతోః పదం తదవశిష్యతే చిద్వ్యోమైకకలా స్తీహ పరాపరవివర్జితం, సర్వత్రాసంభవాచ్చైత్యం యత్కల్పాంతేఽవశిష్యతే [20]

పంచరూపపరిత్యాగా దర్థరూపప్రహాణతః, అధిష్ఠానపరంతత్త్వ మేకం సచ్ఛిష్యతే మహత్ సర్వవేదాంతసిద్ధాంత సారం వచ్మి యథార్థతః స్వయం మృత్వా స్వయం భూత్వా స్వయ మేవావశిష్యతే అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్య మగంధవచ్చ యత్, అనాద్యనంతం మహతః పరం ధ్రువం తదేవ శిష్యత్యమలం నిరామయం ఇతి సార్థాంతికావశిష్ట వాక్యాని షట్త్రింశత్ [౩౬] (ఇంతవరకు ౮౫౫+౩౬=౮౯౧)

19 అథ సార్థాంతిక ఫలవాక్యాని:- సర్వో హవై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి బ్రహ్మ విదాప్నోతి పరం, బ్రహ్మసంస్థో ఽమృతత్వమేతి తరతి శోక మాత్మవిత్ య ఏవం వేదాహం బ్రహ్మాస్మీతి స ఇదగ్ం సర్వం భవతి స ఏష విసుకృతో విదుష్కృతో బ్రహ్మవిద్వాన్ బ్రహ్మైవాభిప్రైతి, య ఏవం నిర్బీజం వేదనిర్బీజ ఏవ స భవతి, తద్బ్రహ్మైవాహ మస్మీతి బ్రహ్మప్రణవ మనుస్మరన్, భ్రమరకీటన్యాయేన శరీరత్రయ ముత్సృజ్య సన్న్యాసేనైవ దేహత్యాగం కరోతి సకృతకృత్యో భవతి తమేవం జ్ఞాత్వా విద్వాన్ మృత్యుముఖాత్ ప్రముచ్యతే తదైవం విద్వాంస ఇహైవా మృతా భవంతి [10]

అనాద్యనంతం మహతః పరం ధ్రువం నిచాయ్య తన్మృత్యుముఖాత్ ప్రముచ్యతే యద్ జ్ఞాత్వా ముచ్యతే జంతు రమృతత్వం చ గచ్ఛతి యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తార మీశం పురుషం బ్రహ్మయోనిం తదావిద్వాన్పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి, ఏతద్యో వేద నిహితం గుహాయామవిద్యావిగ్రంథి వికిరతీహ సౌమ్య, భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయాః క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే యథా నద్యఃస్పందమానాః సముద్రేఽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ తదా విద్వా న్నామరూపా ద్విముక్తః పరాత్పరం పురుష ముపైతి దివ్యం జ్ఞాత్వా తం మృత్యు మత్యేతి నాన్యః పంథా విముక్తయే [20]

తద్బ్రహ్మాహ మితి జ్ఞాత్వా బ్రహ్మ సంపద్యతే ధ్రువం, యత్రయత్ర మృతోజ్ఞానీ పరమాదరఎత్పదా పరబ్రహ్మణి లీయేత న తస్యోత్క్రాంతి రిష్యతే, యద్యత్స్వాభిమతం వస్తుతత్త్యజన్ భేద మశ్నుతే అసంకల్పన శస్త్రేణ ఛిన్నం విత్తమదం యదా సర్వం సర్వ గతం శాంతం బ్రహ్మ సంపద్యతే తదా ప్రియేషు స్వేషు సుకృత మప్రియేషు చ దుష్కృతం విసృజ్య ధ్యానయోగేన బ్రహ్మప్యేతి సనాతనం ఘటాకాశ మివాత్మానం విలయం వేత్తి తత్త్వతః, సగచ్ఛతి నిరాలంబం జ్ఞానాలోకం సనాతనమ్ [30]

తృణాగ్రేష్వంబరే భానౌ నరనాగామరేషు చ యస్తిష్ఠతి తదేవాహ మితి మత్వా న శోచతి సర్వసాక్షిణ మాత్మానం వర్ణాశ్రమ వివర్జితం బ్రహ్మ రూపతయా పశ్యన్ బ్రహ్మైవ భవతి స్వయం తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్య చిద్ఘనం విదిత్వా స్వాత్మనో రూపం నబిభేతి కుతశ్చన, వాసనాం సంపరిత్యజ్య మయి చిన్మాత్ర విగ్రహే యస్తిష్ఠతి గతస్నేహః సోఽహం సచ్చి త్సుఖాత్మకః దర్శనాదర్శనే హిత్వా స్వయం కేవలరూపతః, య ఆస్తే కపిశార్దూల బ్రహ్మ నబ్రహ్మవిత్స్వయం ఇతి సార్థాంతిక ఫలవాక్యాని చత్వా రింశత్ [40] (ఇంతవరకు 891 + 40 = 9౦)

20. అథ సార్థాంతిక విదేహముక్తి వాక్యానిః- విముక్తశ్చ

విముచ్యతే, గుహాగ్రంథిభ్యో విముక్తోఽమృతో భవతి అథాకామయమానో నిష్కామ ఆత్మ కామ ఆప్తకామో న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్రైవ సమవలీయంతే బ్రహ్మైవ సద్బ్రహ్మా ప్యేతి తద్యథా అహి నిర్ల్వయినీ వల్మీకే మృతా ప్రత్యస్తాశయీా తైవ మేవేదం శరీరం శేతే థాయమ శరీరోఽమృతః బ్రహ్మైవ తేజ ఏవ అశరీరో నిరింద్రియోఽ ప్రాణోఽతమాః, సచ్చిదానంద మాత్ర స్స స్వరా డ్భవతి, పృధివ్యప్సు ప్రలీయతే ఆపో జ్యోతిషి ప్రలీయంతే, జ్యోతి ర్వాయౌ విలీయతే వాయు రాకాశే ఆకాశమింద్రియే ష్వింద్రియాణి తన్మాత్రేషు తన్మా త్రాణి భూతాదౌ విలీయంతే, భూతాది ర్మహతి విలీయతే మహానవ్యక్తే విలీయతే వ్యక్తమక్షరే విలీయతే, క్షరం తమసి విలీయతే తమః పరేదేవ ఏకీభవతి పరస్తా న్నసన్నాసన్నస దసత్

బ్రహ్మాండం తద్గతం లోకాన్ కార్యరూపాంశ్చ కారణత్వం ప్రాపయిత్వా తతః సూక్ష్మాంగం కర్మేంద్రియాణి ప్రాణాశ్చ జ్ఞానేంద్రియాణ్యంతఃకరణచతుష్టయం చైకీకృత్య సర్వాణి భౌతికాని కారణే భూతపంచకే సంయోజ్య భూమిం జలే జలం వహ్నౌ వహ్నిం వాయౌ వాయు మాకాశే చాకాశ మహంకారే చాహంకారం మహతి మహదవ్యక్తే అవ్యక్తం పురుషే క్రమేణ విలీయతే, విరాడ్ఢిరణ్యగర్భేశ్వరా ఉపాధివిలయా త్పరమాత్మని లీయంతే, ప్రారబ్ధక్షయవశాత్ దేహ త్రయ భంగం ప్రాప్యోపాధి వినిర్ముక్తఘటాకాశవత్ పరిపూర్ణతా విదేహముక్తిః, యదా సర్వే ప్రముచ్యంతే కామాయేఽస్య హృది శ్రితాః అథ మర్త్యోఽమృతోభవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే [10]

వేదాంతవిజ్ఞాన సునిశ్చితార్థా స్సన్న్యాసయోగాద్యతయశ్శుద్ధసత్వాః, తే బ్రహ్మ లోకేషు పరాంతకాలే పరామృతా త్పరిముచ్యంతి సర్వే, తస్యాభిధ్యానా ద్యోజనా త్తత్వ భావాత్, భూయశ్చాంతే విశ్వమాయా నివృత్తిః జీవన్ముక్తపదం త్యక్త్వా స్వదేహే కాలసా త్కృతే, విశత్యదేహ ముక్తత్వం పవనోఽస్పందతా మిహ, తతస్సత్సంబభూవాసౌ యద్గిరా మప్యగోచరం, యచ్ఛూన్యవాదినాం శూన్యం బ్రహ్మ బ్రహ్మ విదాం చ యత్, విజ్ఞానమాత్రం విజ్ఞానవిదాం యదమలాత్మకమ్, పురుషస్సాంఖ్యదృష్టీనా మీశ్వరో యోగవాదినామ్, శివశ్శై వాగమస్థానాం కాలః కాలైక వాదినామ్ [20]

యత్సర్వశాస్త్ర సిద్ధాంతం యత్సర్వం హృదయానుగం, యత్సర్వం సర్వగం వస్తు య త్తత్వం తదసౌస్థితః, తదనుత్తమ నిష్పందం దీపకం తేజసా మపి, స్వానుభూత్యైక మానం చ యత్తత్వం తదసౌ స్థితః, యదేకం చాప్యనేకం చ సాంజనం చ నిరంజనం, యత్సర్వం చాప్య సర్వంచ యత్తత్వం తదసౌ స్థితః, నిరానందోఽపి సానంద స్సచ్చా సచ్చ బభూవ సః, నచేతనో నచజడో, నచైవాస న్నసన్మయః, అజ మజర మనాద్య మాద్యమేకం పదమమలం సకలం చ నిష్కలంచ, స్థిత ఇతి స తదా నభస్స్వరూపాదపి విమల స్థితి రీశ్వరః క్షణేన [30]

వ్యపగతకలనాకలంకశుద్ధః స్వయ మమలాత్మని పావనే పదేఽసౌ, సలిలకణ ఇవాం బుధౌ మహాత్మా విగళితవాసనమేకతాం జగామ, సంశాంతదుఃఖ మజడాత్మక మేకముప్త మానంద మంథర మపేత రజస్తమో యత్, ఆకాశకోశతనవోఽతనవో మహాంత స్తస్మి న్పదే గళితచిత్త లవాభవంతి, విదేహముక్త ఏవాసౌ విద్యతే నిష్కలాత్మకః, సమగ్రాగ్ర్యగుణాధార మపి సత్వం ప్రలీయతే, విదేహముక్తౌ విమలే పదే పరమపావనే, విదేహముక్తివిషయే తస్మిన్ సత్వం ప్రలీయతే, విదేహముక్తౌ విమలే సాంఖ్యే నకించి దిహ విద్యతే, నగుణానాగుణా స్తత్ర నశ్రీ ర్నా శ్రీ ర్న చైకతా [40]

జీవన్నేవ సదా ముక్తః కృతార్థో బ్రహ్మవిత్తమః ఉపాధినాశాద్బ్రహ్మైవ సద్బ్రహ్మా ప్యేతి నిర్భయమ్ శాస్త్రేణ నశ్యేత్పరమార్థదృష్టిః కార్యక్షమం నశ్యతి నాపరోక్షాత్, ప్రారబ్ధ నాశాత్ప్రతిభాసనాశ ఏవం త్రిధా నశ్యతి చాత్మమాయా, అహినిర్ల్వయినీసర్ప నిర్మోకో జీవవర్జితః వల్మీకే పతితస్తిష్ఠేత్తం సర్పో నాభిమన్యతే, ఏవం స్థూలంచ సూక్ష్మం చ శరీరం వాభిమన్యతే ప్రత్యక్ జ్ఞానశిఖిధ్వస్తే మిథ్యాజ్ఞానే సహేతుకే నేతి నేతీతి రూపత్వా దశరీరో భవత్యయం విశ్వశ్చ తైజసశ్చైవ ప్రాజ్ఞశ్చేతి చ తే త్రయం [50]

విరాడ్ఢిరణ్యగర్భశ్చ ఈశ్వరశ్చేతి తే త్రయః బ్రహ్మాండం చైవ పిండాండం లోకా భూరాదయః క్రమాత్ స్వస్వోపాధిలయాదేవ లీయంతే ప్రత్యగాత్మని, తూష్ణీ మేవ స్థిత స్తూష్ణీం తూష్ణీం సత్యం న కించన, కాలభేదం వస్తుభేదం దేశభేదం స్వభేదదం కించి ద్భేదం న తస్యాస్తి కించిద్వాపి న విద్యతే, జీవేశ్వరేతి వాక్యేతి వేదశాస్త్రైః కథం త్వితి ఇదం చైతన్య మేవేతి అహం చైతన్య మిత్యపి ఇతి నిశ్చయశూన్యో యో వైదేహీ ముక్త ఏవ సః బ్రహ్మ భూతః ప్రశాంతాత్మా బ్రహ్మానందమయ స్సుఖీ [60]

స్వచ్ఛరూపో మహామౌనీ వైదేహీ ముక్త ఏవ సః బ్రహ్మైవాహం చిదేవాహ మేవం వాపి నచింత్యతే చిన్మాత్రేణైవ యస్తిష్ఠే ద్వైదేహీ ముక్త ఏవ సః చైతన్యమాత్ర సంసిద్ధః స్వాత్మారామ స్సుఖాసనః తుర్యతుర్యః పరానందో వైదేహీ ముక్త ఏవ సః యస్య ప్రపంచ భానం న బ్రహ్మాకారం న చాపి హి అతీతాతీతభావో యో వైదేహీ ముక్త ఏవ సః చిత్త వృత్తే రతీతో యశ్చిత్తవృత్త్యవభాసకః, సర్వవృత్తి విహీనాత్మా వైదేహీ ముక్త ఏవసః సర్వమాత్మాహమాత్మాసి పరమాత్మా పరాత్పరః [70]

నిత్యానందస్వరూపాత్మా వైదేహీముక్త ఏవ సః, జీవాత్మ పరమాత్మేతి చింతా సర్వ స్వవర్జితః సర్వసంకల్పహీనాత్మా వైదేహీ ముక్త ఏవ సః ఆత్మజ్ఞేయాదిహీనాత్మా యత్కించి దిదమాత్మకః భావాభావ విహీనాత్మ వైదేహీ ముక్త ఏవ సః ఓంకారవాచ్య హీనాత్మా సర్వవాచ్య వివర్జితః అవస్థాత్రయహీనాత్మా వైదేహీ ముక్త ఏవ సః ఇతి సార్థాంతిక విదేహముక్తివాక్యాని సప్తసప్తతిః [77] (931 + 77 = 1008) (ఉపనిషత్తులలోగల మహావాక్యములు మొత్తము 1008)


సార్థాంతికవిద్యాది విదేహకైవల్యాంత మహావాక్యాన్యష్టోత్తర సహస్రమ్ 1008.

ఓం తత్సదితి పంచశాంతీః పఠేత్ ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు

మహా యంత్రముల (చక్రముల) చిత్రపటములు

1. శ్రీ చక్రము

[1 త్రిపురతాపని (80) 2 త్రిపురోపనిషత్ (82) భావనోపనిషత్ (84) ఉపనిషత్తుల
ముఖ్య మంత్రములలో పూర్తి వివరములు కలవు]



శ్లో॥ బిందు త్రికోణ వసుకోణ దశారయుగ్మ మన్వస్త్ర నాగదళ సంయుత షోడశారం
వృత్తత్రయంచ ధరణీ సదన త్రయంచ శ్రీచక్రమేత దుదితం పరదేవతాయాః

త్రిపురతాపినిలో చెప్పబడినది, త్రిపురోపనిషత్తులలో నున్నది భావనోపనిషత్తులో నున్నదియు నైన శ్రీచక్రమిట వ్రాయబడుచున్నది కల్యాణపుర సిద్ధాన్తి సుబ్రహ్మణ్య మనీషిచే మంత్రశాస్త్రములాలోడనచేసి ఒకానొక అర్ధమిట చెప్పబడుచున్నది బిందువు త్రికోణము అష్టకోణము దశకోణములు రెండు చతుర్దశకోణము నాగదళము షోడశపత్రము వృత్తత్రయము, భూపుర త్రయము కలది శ్రీ చక్రరాజము గృహస్థులకు మేరుప్రస్తారము పూజాయోగ్యము.

భూ ప్రస్తారము బీజాక్షరములు లేనిది పూజించిన ఫలప్రదము శక్తి స్వరూపము కలది సవయోన్యాత్మకమైన చక్రమును వ్రాసిన మానవుడు ధన్యుడగును శుద్ధకాలము లందు పరిశుద్ధ మనస్కుడై భూర్జపత్రమునగాని బంగారు రేకునందుగాని రాగిరేకుపైగాని కుంకుమాదులందుగాని వ్రాసి శ్రీపత్రాదులతో పూజించవలెను చక్రరాజముయొక్క పూజచే సమస్త ఇష్టార్థములను పొందును శ్రీచక్రరాజ సాన్నిధ్యము గ్రహదోష నివారకము అన్ని అరిష్టములను పోగొట్టునది సర్వ సౌభాగ్యములు కల్గజేయునది సర్వాపవర్గముల నిచ్చునది దీనిని శరీరమందైనా భావించుకొన వచ్చును దీనియందు బీజవిన్యాసముచే సర్వదేవమయ మగును


శ్రీ చక్రమున బీజాక్షర విన్యాసము ఎట్లనిన - ఓం ఈం ఈం నమః - అనుబీజ పంచకమును శ్రీచక్ర భూప్రస్తారమున త్రికోణాంతర్గత బిందుమధ్యన ప్రతిష్ఠించవలెను

సమయమతానుసారముగా అగస్త్యకారిక-చక్రమధ్య త్రికోణాంతర్గత వృత్తమందు- ఓం ఈం ఈం నమః-అను పంచాక్షరముల నుంచవలెను అగ్రత్రికోణములందు మూల, మంత్రమును పంచదశాక్షరీ శ్రీవిద్యా ఖండత్రయమును — 1 క ఏ ఈల హ్రీం 2 హసక హల హ్రీం, 3 సకల హ్రీం-అని క్రమముగా ఉంచవలెను అష్టకోణములందు వశిన్యాద్యష్ట బీజములను, అంతర్దశార బహిర్దశార, చతుర్దశారములందు, అష్టదళమధ్యన అష్టదళము లందును క్రమముగా యాదులను, కాదులను, టాదులను కాద్యష్టవర్గులను - అట్లే అంత ర్దశారమున యాదిక్షాంత దశకమును, బహిర్దశారమున కాది ఞాంత దశకమును చతుర్దశార మున టాది భాంత చతుర్దశకమును, అష్టదళములందు కం ఖం, చం ఛం, టం ఠం తం థం, పం ఫం, యం రం శం సం ళం క్షం - అను ఎన్మిది జంటలను షోడశదళములందు సబిందుకములైన అకారాది షోడశ స్వరములను భూపురములందు ద్రాం మున్నగు ముద్రావర్ణములను, తదుచిత బీజముకను ఉంచవలెనని శ్లోకార్థము వృత్తము వెలుపల, త్రికోణము లోపలను ఐం క్లీం సౌః అని ఉంచవలెను ఇత్యాది శ్రీ చక్రరాజ బీజ విన్యాస విస్తారము శ్రీ విద్యా మహోదధిలో చూడనగును ఓమ్

(శ్రీ చక్రము యొక్క ప్రభావమును సమగ్రముగా తెలిసికొనుటకె ఈనాడు అమెరికావంటి ఇతరదేశములలో గూడ గొప్ప పరిశోధనలు జరుచున్నవి)

2. శ్రీ నృసింహ మహాయంత్రము


[నృసింహ పూర్వతాపిని నృసింహోత్తర తాపని(27)ఉపనిషత్తులలో పూర్తి వివరములుకలవు]





శ్రీ నృసింహ మహా యంత్రము

3. బ్రహ్మదండము

[1 యోగతత్త్వోపనిషత్ (41) 2 యోగచూడామణ్యుపనిషత్ (46) 3 మండల బ్రాహ్మణోపనిషత్ (48) 4 శాండిల్యోపనిషత్ (58) 5 యోగశిఖోపనిషత్ (63) 6 యోగకుండల్యుపనిషత్ (86) 7 దర్శనోపనిషత్ (90) . ఈ ఉపనిషత్తులలో బ్రహ్మదండమును గురించిన పూర్తి వివరములు కలవు]








A—At as bone A to B—Ce v ca reg on - B to C. — —— - -
Do sa eg on C to D—Lumba eg on D to E.
Sac a reg on E to the end—Coccygea eg on

ASCENT OF KU'DAL NI
కుండలినీ గమనము


4. షట్ చక్రములు (కమలములు) సహస్రార కమలము

[హంస (15) 2 అమృత బిందు (20) 3 అమృతనాద (2) 4 క్షురిక (8) 5 నాదబిందు (33 6 ధ్యానబిందు (39) 7 యోగతత్త్వ (41) 8 త్రిశిఖి బ్రాహ్మణ (44) 9 యోగచూడామణి (46 0 మండల బ్రాహ్మణ (48) 11 అద్వయతారక (53) 2 శాండిల్య (58 13 యోగశిఖ (63) 14 యోగకుండలి (86) 5 దర్శన (90) 16 వరాహ (98)— ఈ ఉపనిషత్తులలో పూర్తి వివరములు కలవు.]


మూలాధార కమలము [చక్రము] – 1



స్వాధిష్ఠాన కమలము [చక్రము] – 2




స్వాధిష్ఠానము




6 దళములు
6లం – మాతృకలు
పీత వర్ణము
వం = బీజాత్మ
దేవత = బ్రహ్మ (శ్రీమన్నారాయణ)
జల స్థానము

మణిపూరక కమలము [చక్రము] – 3





మణిపూరకము



10 దళములు
10 – మాతృకలు
నీల వర్ణము
రం = బీజాత్మ
దేవత – విష్ణువు ([illegible])
అగ్ని స్థానము

అనాహత కమలము [చక్రము] - 4







12 దళములు
6000 హంసలు
ధూమ్రవర్ణము
యం- బీజాత్మ
దేవత- రుద్రుడు
వాయుస్థానము

అనాహతము

విశుద్ధ కమలము [చక్రము] - 5







16 దళములు
1000 హంసలు
నీలమేఘ వర్ణము
హం– బీజాత్మ
దేవత – ఈశ్వరుడు
ఆకాశస్థానము

విశుద్ధము


ఆజ్ఞాకమలము [చక్రము] - 6






ప్రకృతిస్థానము
2 దళములు
1000 హంసలు
శుక్లవర్ణము
హ్రీం- బీజాత్మ
దేవత- సదాశివుడు

సహస్రార కమలము [చక్రము] - 7






1000 దళములు
1000 హంసలు
బహుచిత్రవర్ణములు
ఓం- బీజాత్మ
దేవత-పరబ్రహ్మము(సద్గురువు)
పరమాత్మస్థానము

5. సప్తభూమికలు (స్థానములు)

[1. యోగతత్త్వోపనిషత్ (41); 2. యోగ చూడామణ్యుపనిషత్ (46); 3. మండల బ్రాహ్మణోపనిషత్ (48); 4. శాండిల్యోపనిషత్ (58); 5. యోగశిఖోపనిషత్ (63); 6. యోగకుండల్యుపనిషత్ (86); 7. దర్శనోపనిషత్ (90) - ఈ ఉపనిషత్తులలో పూర్తి వివరములు కలవు.]



ఉపనిషత్ కల్పతరువు సమాప్తము

ఓం తత్ సత్ బ్రహ్మార్పణమస్తు.



ఈ ఉపనిషత్ కల్పతరువు గ్రంథమును గురించి

108 ఉపనిషత్తులను సంపూర్ణముగా సమగ్రముగా, మూల మంత్రములతో తాత్పర్యములతో 3 సంపుటములలో ప్రచురించియున్నాము. ఈ గ్రంథములను పలువురు పండితులచే పరిష్కరింపించియున్నాము. పలు ప్రాంతములలో ఇంతవరకు ప్రచురింపబడిన అన్ని ఉపనిషత్ గ్రంథములను తెప్పించి, పరిశీలించి, పురాతన గ్రంథములను పరిశోధించి పాఠాంతరములను పరీక్షించి, ప్రమాణ గ్రంథముగా రూపొందించి, ప్రచురించియున్నాము. పెక్కు శ్రమలకోర్చి యీ గ్రంథములను ముద్రించియున్నాము. స్టాకు కొద్దిగా ఉన్నవి. అవసరమని భావించినవారు వెంటనే తెప్పించుకొనవలెను. పూర్తి సొమ్ముగాని రు. 100-00 లు అడ్వాన్సుగాని పంపవలెను.

పోస్టేజి ఉచితము :- ఈ ఉపనిషత్ కల్పతరువు (3 సంపుటములు) గ్రంథములకు పోస్టు ఖర్చులు మేమే భరించెదము. రిజిష్టరు పోస్టులోనే గ్రంథములను పంపెదము. పూర్తి సొమ్ము పంపినవారు ఏ విధమైన పోస్టు ఖర్చులు భరించనక్కరలేదు. (అడ్వాన్సు పంపిన వారు M. O. V. P. చార్జీ మాత్రము చెల్లించవలసియుండును.)

గ్రంథాలయములకు, దేవాలయములకు, ఆధ్యాత్మిక సమాజములకు, ఆశ్రమములకు 10 శాతము (10%) తగ్గింపు గలదు. తగ్గింపు కోరువారు, అడ్రసు గల లెటరు పేపరులో వ్రాయవలెను.

ప్రథమ సంపుటము వెల రు. 210-00
ద్వితీయ సంపుటము వెల రు. 220-00
తృతీయ సంపుటము వెల రు. 250-00

అన్ని వివరములకు అడ్రసు :-

ప్రార్థనాగాన ప్రచార సంఘము

23-27-19, రాణా ప్రతాప్ వీధి Phone : 432085
సత్యనారాయణపురం : : విజయవాడ - 520 011

విజ్ఞప్తి :-

ఈ ఉపనిషత్ కల్పతరువు గ్రంథము 3 సంపుటములూ ఒకేసారి లభించకపోవచ్చును, ఎప్పటికప్పుడు లభ్యమైన సంపుటము(ల)ను వెంటనే తెప్పించుకొనవలెనని కోరుచున్నాము. ఈసారి ప్రింటు చేసినప్పుడు వెల కూడా పెరగవచ్చును. శుభమ్.

ఈ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు

1. పైంగలోపనిషత్ 2. భిక్షుకోపనిషత్ 3. మహోపనిషత్ 4. శారీరకోపనిషత్ 5. యోగశిఖోపనిషత్ 6. తురీయాతీత 7. సన్న్యాస 8. పరమహంస పరివ్రాజక 9. అక్షమాలిక 10. అవ్యక్తోపనిషత్ 11. ఏకాక్షర 12. అన్నపూర్ణ 13. సూర్యోపనిషత్ 14. అక్ష్యుపనిషత్ 15. అధ్యాత్మ 16. కుండికోపనిషత్ 17. సావిత్రి 18. ఆత్మోపనిషత్ 19. పాశుపతబ్రహ్మ 20. పరబ్రహ్మ 21. అవధూతోపనిషత్ 22. త్రిపురతాపిని 23. శ్రీదేవ్యుపనిషత్ 24. త్రిపురోపనిషత్ 25. కఠశ్రుతి 26. భావనోపనిషత్ 27. రుద్రహృదయ 28. యోగకుండలి 29. భస్మజాబాల 30. రుద్రాక్షజాబాల 31. గణపతి 32. దర్శనోపనిషత్ 33. తారసార 34. మహావాక్య 35. పంచబ్రహ్మ 36. ప్రాణాగ్నిహోత్ర 37. గోపాలతాపిని 38. కృష్ణోపనిషత్ 39. యాజ్ఞవల్క్య 40. వరాహోపనిషత్ 41. శాట్యాయనోపనిషత్ 42. హయగ్రీవ 43. దత్తాత్రేయ 44. గారుడోపనిషత్ 45. కలిసంతారణ 46. జాబాలి 47. సౌభాగ్యలక్ష్మి 48. సరస్వతీ రహస్య 49. బహ్వృచ 50. ముక్తికోపనిషత్.



వెల రూ. 250-00